
౮

సంస్కృత వాఙ్మయ చరిత్ర

ద్వితీయ సంపుటము

లౌకిక వాఙ్మయము

బ్రహ్మశ్రీ
మహోపాధ్యాయ, అభినవ వాగనుశాసన
మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు



ఆంధ్రసారస్వతపరిషత్తు
తిలక్‌రోడ్డు — హైద్రాబాదు

C'

సంస్కృత వాఙ్మయ చరిత్ర

ద్వితీయ సంపుటము

లౌకిక వాఙ్మయము

బ్రహ్మశ్రీ

మహోపాధ్యాయ, అభినవ వాగనుశాసన

మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు

విశ్రాంత సంస్కృతాంధ్రాధ్యాపకులు

ఆంధ్ర విశ్వకలాపరిషత్కళాశాల, వాల్తేరు.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11396

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11396

ఆంధ్ర సారస్వత పరిషత్తు

తిలక్‌రోడ్డు — హైద్రాబాద్

8. 8. 1961

891.209
SUR

ద్వి తీ య ము ద్ర ణ ము

మూల్యము : రూ. 8_00

ము ద్ర ణ ము :
శి వా జి ప్రె స్ - సి కిం ద్రా బా ద్.

PREFACE

Of the galaxy of teachers of orthodox Indian schools, Sri Malladi Suryanarayana Sastri Garu is a lingering luminary. Before the end of the last century, the traditional mode of schooling had almost vanished and the introduction of varied curricula in the Universities for Degrees of Oriental Learning gave an official sanction to its suppression. The star that destined our Sastri Garu to take up his profession in colleges and the University has not however marred his regard for the beliefs of his forefathers and that interest forms the background of his literary works. In two volumes of lucid Telugu he gives an impressive exposition of Sanskrit Literature, Vedic and Post Vedic, and presents a historical panorama of an extensive tree of Indian lore, with its branches and blossoms as they appeared over the course of myriads of years. His ideas of chronology have been coloured to an appreciable degree by the environment of modern 'orientalists', but his veneration for the Vedic Rishis and their glossators has manifested itself in a pleasant narrative of the evolution of philosophic thought. He is rightly conscious that an attempt to tread on detail and to cover the whole catalogue of writings will be too indiscreet for the purpose of his work, and his wisdom in the choice of works and authors for notice has saved him from the folly of 'falling between two stools'. He has reviewed modern theories and researches in a critical and dignified way and to a reader that is neither crazy nor indolent, these two volumes give an idea of what Sanskrit Literature is, be it metaphysical, theological, scientific or literary. His summary of the tenets of Darsanas and Prasthanas, as atheistic and theistic, dualistic and non-dualistic, will be much appreciated as a new orientation of their fundamentals. His presentation of the progress of Alankara Literature, with its unconscious alliance with the sciences (darsanas) is an illuminating literary criticism. Everywhere his views have been well documented and he makes the reader pause at several steps to ponder over the grace and serenity of Sanskrit Literature.

VIZAGAPATAM
21—4—36.

M. KRISHNAMACHARIAR
M. A., M. L., Ph. D., M. R. A. S.
Subordinate Judge.

భూ మి క

భరతఖండమంచలి ప్రాచీన వాఙ్మయమునఁ జరిత్ర గ్రంథములు లేవనియు, హిందువులకుఁ జరిత్ర లేక పోవుటయే తదభావమునకుఁ గారణమనియుఁ బాశ్చాత్య లను చున్నారు. "దేశమున మహాసంక్షోభములు జరిగినఁగాని ప్రజలు తమ భూత వర్తమాన స్థితిగతులను బరిశీలింపరు. అట్లు పరిశీలింపఁగాఁ దేలిన ఫలితము చరిత్ర యగును. కాని, ప్రాచీన హిందూదేశమున నట్టి సంక్షోభములు జరుగలేదు" అని వారి యాశయము. కాని, వారి వాదము సరిగాదు. ఋగ్వేదమం దార్యానార్యుల ఘోర కలహములు వర్ణింపఁబడినవి. పురాణములందు వసిష్ఠ విశ్వామిత్రులకును, క్షత్రియ పరశురాములకును, మహాభారతమునఁ గౌరవ పాండవులకును, రామాయణమున రామరావణులకును జరిగిన మహాసంగ్రామములు వర్ణింపఁబడినవి. ఈ విషయమునే చరిత్రకారులగు బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రుల వారిట్లు తెలిపి యున్నారు. "చరిత్ర కథనము గీర్వాణ వాఙ్మయమునఁ గ్రొత్తకాదు. సంహితాబ్రాహ్మణములం దట్టి వెన్నో కలవు. చరిత్రదృష్టితోఁ జూచిన రామాయణ మహాభారతములు చరిత్రలే యగును.... రామాయణమందలి సూర్యవంశ రాజక్రమ వర్ణనమును భారతమందలి చంద్రవంశ రాజక్రమ వర్ణనమును వాయు పురాణాదుల లోని వివిధవంశ రాజక్రమ వర్ణనములును చరిత్రలగును. కాని, వానిని మనము చరిత్రదృష్టితోఁ జూచుట లేదు."

మనపూర్వులు చరిత్రలే కాదు, అన్ని శాస్త్రములను గూడ, ఐహికా ముష్మిక ఫలదాయకమగు కావ్యరూపముననే వ్రాసిరి. ఇదియే హైందవ పాశ్చాత్య చరిత్రల భేదము. ఈ భేద మాలోచింపక వారు హిందువులకుఁ జరిత్ర గ్రంథములు లేవనియు, ఇటీవల తమ సంసర్గముచేఁ జరిత్రలు వ్రాయుట యారంభించి రనియు వారందురు గాక. రఘువంశ కిరాతార్జునీయ శిశుపాలవధ హర్షనైషధాది కావ్యములు చరిత్రలు కావా! హర్షచరిత్రవంటి చరిత్రకావ్యము లెన్ని లేవు? ఈ గ్రంథమందలి సప్త మాధ్యాయము చదివినచో, చరిత్రకావ్య స్వరూపము తేటపడును. అట్టివానికిఁ గావ్యలక్షణ మెక్కువందురా? అట్లయినఁ బాశ్చాత్యులు చరిత్ర గ్రంథ మని యంగీకరించిన రాజతరంగిణీవంటి కాశ్మీరరాజ చరిత్ర మాత్రము కావ్యము కాదా?—దేశచరిత్రమే మృగ్య మనువారు మన యార్య వాఙ్మయమున శాస్త్ర చరిత్రలు కలవని యంగీకరింతురా? సత్యమాలోచించినయెడ పాణినీయము భాషా

చరిత్ర యగును గాని కేవల వ్యాకరణ మనిపించు కొనదు. సర్వదర్శన సంగ్ర హాదులు శాస్త్రచరిత్రలనుట కభ్యంతరముండునా ? అందుచే మనవారు పాశ్చాత్యుల వలనఁ జరిత్రరచనము నేర్చుకొని రనుటకంటెఁ గొన్ని నూతన శాస్త్రములు నేర్చు కొని రనిన యుక్తి యుక్తముగా నుండును. కాని, చరిత్రరచనలోఁ బాశ్చాత్య భారతీయుల మార్గములందు కొంతభేదము లేకపోలేదు. అందుచేఁ గేవల వాఙ్మయ చరిత్రమును, కొంతవఱకు భాషా చరిత్రమును, పాశ్చాత్యోపజ్ఞములని యొక విధ ముగా నంగీకరింపవలసి యున్నది. ఐనను సంస్కృతవాఙ్మయ చరిత్ర రచనాస్వరూప మెట్లు పరిణమించుచు వచ్చినదో కొంత చూతము.

పాశ్చాత్యులు మన సారస్వత మంతయుఁ జక్కఁగా నెఱుఁగని వారగుటచేఁ దమకుఁ దెలిసిన గ్రంథవిషయక జ్ఞానమును గ్రంథస్థము చేసి తొలుత నొక విధమైన వాఙ్మయచరిత్ర నుద్భవింపఁజేసిరి. అట్టివారు వీబరు మేక్సుముల్లరు మొదలగు పండితులు. వారి చరిత్రలో నుండు వైషమ్యములే వారి సారస్వత విజ్ఞానమందలి తారతమ్యమును దెలుపఁగలవు.

ఏ విషయమందేని విజ్ఞానము సార్వజనీనము కానపుడే తద్విషయక గ్రంథ ముదయించును. శబ్దజ్ఞానము తగ్గినపుడు వ్యాకరణము, శబ్దార్థజ్ఞానము కొఱవడి నపుడు నిఘంటువు, కర్మాచరణజ్ఞానము కలఁతపడినపుడు కల్పము, అట్లే వర్ణా శ్రమాచార మత గ్రంథములును బుట్టినట్లు మనకుఁ దెలియకపోదు. కాని, అవిధ ముగాఁ గేవలవాఙ్మయచరిత్ర మాత్రము తొల్లి పుట్టి యుండలేదు.

ఏ విషయమందైనను మానవుని విజ్ఞానము ప్రాథమికావస్థలో సూక్ష్మముగా నుండి క్రమక్రమముగా వికసించుననుట యనుభవసిద్ధము. వాఙ్మయచరిత్ర జ్ఞాన మట్లే మొదట స్వల్పమై ప్రమాదభూయిష్ఠమై యుండెడిది. తరువాతి రచయితలు తమ పూర్వులకు లభింపని గ్రంథములు బయటఁ బడుటచేఁ బూర్వులు రచియిం చిన వానికన్న విషయాధిక్యముగల చరిత్రలను వ్రాయుచు వచ్చిరి. ఇట్లు ప్రమాదము లను దొలఁగించుచు నూతనవిషయము లాకర్షించుచు నొకవిధముగా సంతృప్తి కలిగించు వాఙ్మయచరిత్ర మిప్పటికి సిద్ధించినది. కాని, యిప్పటికిని సమగ్రమైన సారస్వత చరిత్ర సిద్ధమైనదని చెప్పుటకు వీలులేదు. ఇందుకు సంస్కృత వాఙ్మయము బహువిధశాఖోపశాఖావృతము నపార మమేయము నగుటయే ముఖ్యకారణము. రచయితలకుఁ దగినప్రోత్సాహము లేకుండుట మఱియొక కారణము.

ఇంతవఱకును సంస్కృతవాఙ్మయ చరిత్ర గ్రంథములు ఖండాంతరభాషల లోనే యుదయించినవి. అవియన్నియు నసమగ్రములుగానే యున్నవి. ఆ యన్నిటి

A00A105B(5)

లోని విషయము క్రోడీకరించుట, ఆ భాషలన్నియు వచ్చినవారికిఁ గాని సాధ్య పడదు. అది యటులుండ, సంస్కృతమున నుద్భవించిన గ్రంథములన్నియు మనకు లభించుటలేదు. నామావశిష్టములైన వానిమాట యటుండఁ బ్రాణావశిష్టములై యందందు పుస్తకభాండాగారములఁ బడియున్న వానినెల్ల సంపాదించుకొను శక్తి రచయితలకు లేదు. మఱియు నింతవఱకు లభించిన సంస్కృత వాఙ్మయచరిత్ర సాధనసామగ్రి యంతయు నొకచోట సంగ్రహింపఁబడి యుండలేదు. ఈ దృశ్యమైన హేతువులనుబట్టి శ్రీశాస్త్రిలవారు చెప్పిన "సంస్కృత వాఙ్మయచరిత్ర మామూలాగ్రముగా సక్రమముగా సమగ్రముగాఁ బరిశీలించుట యన నక్షత్రములు లెక్కపెట్టుటయు, సముద్రమున కేతామెత్తుటయు నగు" నన్న మాట నిజమగు చున్నది. ఇది యిట్టి కష్టమైన పని యగుటచేతనే హైందవదేశభాషలలో నిదివఱకు సంస్కృత వాఙ్మయచరిత్ర రచియింపఁ బూనిన వారేదో యొక భాషలోనున్న యట్టి గ్రంథమును స్వీకరించి భాషాంతరీకరించిరి గాని స్వతంత్రగ్రంథము వ్రాయలేరి. ఇప్పటికి స్వతంత్రమార్గము క్రొక్కి యీమూలాగ్రముగా సంస్కృత వాఙ్మయచరిత్ర రచియించిన వారు శ్రీ శాస్త్రిలవా రొక్కరే కనఁబడుచున్నారు.

శ్రీ సూర్యనారాయణశాస్త్రిగా రీ కార్యమునకు మిక్కిలి సమర్థులు. వీరనేక సంవత్సరములనుండి యీ విషయమునఁ బరిశ్రమ చేయుచున్నారు. ఉభయభాషా కోవిదులు. ఆంగ్లమందలి చరిత్ర గ్రంథములలోని విషయము గ్రహింపఁదగిన యాంగ్లభాషాజ్ఞానము సంపాదించినవారు. చిరకాలముగా నుపాధ్యాయవృత్తి నవలంబించి యుభయ వాఙ్మయసేవ చేసినవారు—ఏవిషయమందైన నవిమర్శముగాఁ బూర్వుల యభిప్రాయములను గ్రహించుట యుక్తముకాదు. అది విజ్ఞానాభివృద్ధికి భంజకమై విమర్శకుల కపకారము గావించును. తగిన సాధనసంపత్తి గలిగిన యధికారి యేవిషయము నట్లు గ్రహింపఁడు. శ్రీ శాస్త్రులవారు తమ యీ గ్రంథమున ననేక సందర్భములఁ దమ పూర్వచరిత్రకారుల మతములను విశ్వసింపక స్వయముగా విమర్శించి సిద్ధాంతమునకు వచ్చియున్నారు. అందుకుఁ దగిన కారణములను జూపియున్నారు. నిష్పక్షపాతబుద్ధితో వీరి విమర్శనములు చదివినవారికి వీరి యభిప్రాయములు సముచితములని తోఁచకపోదు. ఇట్టి విమర్శనమే మన దేశమున నిపు డావశ్యకము. పూర్వశాస్త్రకర్తలు సకల శాస్త్రములలోను గొప్ప విమర్శనచేసి తమపూర్వుల యభిప్రాయములు సరిగా లేనపుడు వానిని ఖండించి యున్నారు గాని, వానినే యవిమర్శముగా నంగీకరించి యుండలేదు. మహాకవి కాళిదాసు మనపూర్వుల యట్టి యాదర్శమును జక్కఁగా నిట్లు వక్కాణించి యున్నాఁడు.

"పురాణ మిత్యేవ న సాధు సర్వం,
నచాపి కావ్యం నవ మిత్యవద్యం,
సన్తః పరీ క్ష్యాన్యతర ద్భజన్తే
మూఢః పరప్రత్యయనేయబుద్ధిః"

ఈ కారణము చేతనే పూర్వకాలమున నొక్కొక్క విషయమున భిన్నభిన్న మతము లుత్పన్నము లైనవి. ఇందుకు, శారీరకవిషయమున ద్వైతాద్వైత విశిష్టాద్వైతములు, ధర్మవిషయమున భాట్టప్రాభాకరాది మతములు, న్యాయమునఁ బ్రాచీన నవీన తార్కిక మతములు, వ్యాకరణమున మునిత్రయ దీక్షిత నాగేశాది మతములు మొదలయిన వుదాహరణములు. ఇటీవల నవనాగరికత హెచ్చుచున్న కొలఁది నెవరో పేరు సంపాదించిన యొకరు చెప్పినమాటయే వేద వాక్యముగా నమ్మి బహువిషయముల స్వాతంత్ర్యము విమర్శనము వదలుట కారణముగా విజ్ఞానాభివృద్ధియు సదాచారసంపదయు నడుగంటుచున్నవి గాని పూర్వులలో నిట్టి యాంధ్యము కనరాదు.

ఇపుడు మనశాస్త్రిల వారు వాఙ్మయచరిత్ర విషయమున నెల్లయంశములు స్వయముగాఁ బరిశీలించి విమర్శించి యిదమిత్థ మని నిరూపించుటకుఁ బ్రయత్నించిరి గాని పూర్వులత్రోవనే నడవలేదు. అందుచే నీ గ్రంథము జ్ఞానాభివృద్ధికిఁ దోడ్పడుచుఁ బాఠకుల విమర్శన శీలమును బ్రోత్సహించున దైనది. ఇట్టి గ్రంథములే మనదేశమునఁ బ్రస్తుత మవసరము. శ్రీ శాస్త్రిలవారి స్వతంత్రరీతి వారి యీచరిత్ర యొక్క ప్రథమభాగమగు వైదిక వాఙ్మయ చరిత్రయందే విశదమైనది. ఈ ద్వితీయ భాగమున నంతకన్న స్పష్టమైనది. వీ రీ లౌకి వాఙ్మయమును బూర్వులవలెఁ గావ్యములతోఁ గాక శాస్త్రములతో నారంభించిరి.

ద్వితీయాధ్యాయమున శ్రీశాస్త్రిలవారు భారతరచనముకంటె రామాయణ రచనమే పూర్వమని సయుక్తికముగా నిర్ణయించి యున్నారు.

శ్రీ శాస్త్రిలుగారు భర్తృభట్టిపదము లేక పురుషద్యోతకము లనియు భట్టి కావ్యకర్త భర్తృహరియే యనియు సయుక్తికముగా నిరూపించి యున్నారు. సంస్కృతమందలి యనేక శబ్దములును సంజ్ఞలును, ప్రాకృతములోనికి వ్యవహారమున మాటి స్థిరపడినట్లు (కహ్లణ) కల్హణ బిల్హణ బాహట (వాగ్భట) బల్లాలాది (వల్లభ) సంజ్ఞ లుదాహరణములు.

భాసుని రూపకములు పదుమూఁడను విషయమున మతభేదము లున్నవి. భోజదేవ శారదా తనయాదులు స్వప్నవాసవదత్తను మాత్రమే పేర్కొన్నారు.

కాళిదాసాదులు భాసునిఁ బేర్కొన్నారు. కవిని గావ్యములను గలిపి స్మరించిన వారు రామచంద్ర గుణచంద్రులు మాత్రమే. కాని, వా రుదాహరించిన శ్లోకములు ముద్రిత స్వప్నవాసవదత్తలోఁ గనఁబడవు. సుభాషితములలో భాసునివన్న శ్లోకము లేవియు ముద్రిత భాసనాటకములలోఁ గనరావు. భాసునిఁ గాని యతని కావ్యములను గాని పేర్కొనక దండి భామహ వామనాదు లుదాహరించిన శ్లోకములను బట్టి మనమేమి యును నిర్ణయింపలేము. ఈ త్ర యోదశరూపకములలో నేది భాసకృతమని నిశ్చిత మైనను, అన్నియును భాసకృతము లనవచ్చును. ఈ విషయమున శ్రీగణపతిశాస్త్రి శ్రీ పరంజపేపండితులవలె శ్రీ శాస్త్రిలవారును నిశ్చయమునకు వచ్చిరి.

శ్రీహర్షుఁడు నాగానందాది రూపకత్రయకర్త యను విషయము సముచితమే. బాణుఁడామాట చెప్పకున్నను, శ్రీహర్షుఁడు గొప్ప కవియని చెప్పియున్నాఁడు. కాదంబరిలోని మాటలు నాగానందమునఁ గనఁబడుటను బట్టి బాణుని గ్రంథము కంటె నతని రూపకత్రయము పరమనవచ్చును—ముద్రితమైన కుందమాల ప్రాచీ నముగాఁ గనరాదు. భవభూతి యుత్తరరామ చరిత్రకంటె నిదిపర మనియు దీనికర్త ధీరనాగుఁడనియు శ్రీ శాస్త్రిలుగారు భావించుట సరియని తోఁచుచున్నది. అపరిచిత మగు ధీరనాగపదము పరిచితమైన దిఙ్నాగపదముగా లేఖకదోషమున మాఱియుం డును. దీనికర్త దిఙ్నాగుఁడే యన్నచో, అతఁడు ప్రాచీనదిఙ్నాగుఁడు కానేరఁడు. దిఙ్నాగుఁడు బౌద్ధుఁడని ప్రతీతి. అతఁడు రామచరితము నాటకముగా వ్రాయునా ?

ఈ సంస్కృత వాఙ్మయచరిత్ర గ్రంథరచనమును శ్రీ సూర్యనారాయణ శాస్త్రిలుగారు సుమారెనిమిది సంవత్సరములు శ్రమించి పూర్తిచేసి, వైదిక లౌకిక వాఙ్మయ చరిత్రలను పేర రెండు సంపుటములుగాఁ బ్రకటించి, ఆంధ్రవాణికి నూతనా లంకారము సమకూర్చిరి. చక్కని విమర్శనములతోను మనోహరములైన చర్చల తోను నిండిన యిట్టి యపూర్వ గ్రంథము నిర్మించిన శ్రీ శాస్త్రిలవారికిని, వీరి యీ చరిత్రసంపుటములను సమాదరణమునఁ బ్రకటించిన యాంధ్రసారస్వత పరిషత్తువారికిని ఆంధ్ర లోకము కృతజ్ఞత చూపవలసియున్నది.

కృతికర్మ విజ్ఞప్తి

ఆర్యులారా!

సంస్కృత వాఙ్మయ మపారము. అందు వైదిక భాగముకన్న లౌకిక భాగము మిక్కిలి పెద్దది. ఈ చరిత్ర తొమ్మిదధ్యాయములందు పరామర్శింపఁబడిన యుప వేదాది బహువిధ విషయములలో, ఒక్కొక్క విషయమునకు సంబంధించి కనవిన వచ్చు ముద్రితా ముద్రిత గ్రంథములు బండ్ల కెత్తవచ్చు నన్నంత బహుళముగా నున్నవి. అట్టి యొకవిషయమును గ్రహించి యైనను ససాకల్యముగా వ్రాయుట సముద్రమున కేతా మెత్తుట యన నిఁక నన్నిటింగూర్చి చెప్పనేల? సర్వవిష యములకు సంబంధించిన వుస్తకముల నామములు మాత్రము పేర్కొన్నను. ఈ సంపుటము వంటి సంపుటములు నాలు గగును. అట్టియెడ లౌకిక వాఙ్మయచరిత్ర సర్వంకషముగా రచియించుట నాతరమా? ఐనను, వైదిక వాఙ్మయచరిత్ర రచి యించిన నాఁటికృషి కొంత సహాయముగాఁ గడచిన నాలుగేండ్లు శక్తి వంచన చేయక నిరంతరకృషి సలిపి, నేఁటిదనుక లభించుచు వచ్చిన నూతన చరిత్రాంశములు సంగ్రహించి ప్రతివిషయమందును సుప్రసిద్ధ గ్రంథము లనేకములు స్వతంత్ర మార్గమునఁ బరిశోధించి రచియించి, యీ చరిత్ర ద్వితీయభాగ మిప్పటికిఁ బ్రాజ్ఞ లోకమునకు సమర్పింపఁ గలిగితిని కాని, ఇందు పరిత్యక్తాంశ రూపమైన లోప ములు లేక పోలేదు. అట్టిలోపము లెవ రెంత వ్రాసిన నుండితీరునవే. పరమాత్మకుఁ దప్పఁ బరిపూర్ణత మఱిదేనికిని లేదు.

లౌకికసారస్వతము, వాల్మీకిమహర్షి మొదలుగా జగన్నాథ పండితరాజు వంటి మహాకవులవఱకుఁ గల రమారమి మూఁడువేల సంవత్సరములలో శాఖోప శాఖలుగా స్వేచ్ఛగాఁ బెరిఁగి జగ మెల్ల నావరించినది. కాని, భాషామార్పుతోడి విషయైక్యము గల గ్రంథము లుదయించు చుండుటయు, కాలక్రమమున దేశవిప్ల వాదులు సంభవించు చుండుటయు, సంస్కృతభాషావ్యాప్తి తగ్గుచుండుటయు, కారణములుగా నిం దెడ నెడఁ గొంత యడుగంటినది; కొంత యంతరించినది; కొంత సజీవ మైనది. దానంజేసియు, కర్తలు తెలియని గ్రంథములు, గ్రంథములు పోయినకవులు, కాల మెఱుకపడని మునీంద్ర కవీంద్రులు, పౌర్వాపర్యము తేలని శాస్త్రీదులు, వివాదగ్రస్తము లైన రాజకాల రాజ్యకాల శాసనకాల శకకాలములు, సామ్యదోషమున నిశ్చితములు గాని కవుల నామములు, గ్రంథపాతములు, ప్రక్షిప్త

భాగములు, వ్యాఖ్యాతల వేఱుత్రోవలు, పరిశోధకుల భిన్నవాదములు, మొదలగు కారణములం బట్టియు; నేతచ్చరిత్రము నిర్దుష్టముగా యథోచితముగా రచియించు టయు నశక్య మనక తప్పదు. అందుచే నిందు కొన్ని దోషములు నుండక పోవు అందు కొకటే ప్రార్థన—

"దృష్టం కిమపి లోకేఽస్మి న్న నిర్దోషం న నిర్గుణమ్,
ఆవృణుధ్వ మతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః"

నే నీచరిత్ర రచియించు నుద్దేశమును బ్రోత్సహించినది నాసంస్కృత కవి జీవితము. దానిని నాచే రచియింపఁజేసి నన్నాదరించినవారు శ్రీవెంకటగిరి సంస్థానాధీశ్వరులును, కీర్తిశేషులు నగు శ్రీమహారాజా వెలుగోటి రాజగోపాలకృష్ణయాచేంద్రబహదరు జి. సి. ఐ. ఇ. వారు. పదిసంవత్సరములు నన్నుఁ దమ యాస్థాన విద్వత్కవిఁగా మన్నించి నాచేఁ బెక్కుకృతులు రచియింపఁజేసి పోషించిన యా మహారాజును ముందుగా స్మరించి, ఈ కృతికి దయతోఁ బీఠిక సంతరించిన వారును సంస్కృత వాఙ్మయచరిత్ర మాంగ్లమున రచియించిన విద్వత్పరిశోధకులు నగు డాక్టరు యమ్. కృష్ణమాచార్యులవారికిని, భూమిక రచియించిన వాఙ్మయ కోవిదులు మిత్రులు శ్రీమాన్ పరవస్తు రామానుజస్వామి గారికిని, నాకుఁ గావలసిన ముద్రితాముద్రిత గ్రంథము లాదరముతోఁ దమయార్ష పుస్తకాలయమునుండి యొసఁగుచు వచ్చిన ప్రియమిత్రులు శ్రీమాన్ పరవస్తు లక్ష్మీనరసింహ అయ్యవార్లంగారికిని, ఈ ద్వితీయ ముద్రణము నచ్ఛొత్తించి ప్రకటించిన హైదరాబాదు నగరమందలి ఆంధ్ర సారస్వత పరిషత్తువారికిని కృతజ్ఞతా పూర్వక వందనము లాచరించుచు, సహృదయు లగువా రీగ్రంథము చదివి యిందలి గుణము గ్రహించుటయే నాశ్రమకుఁ దగినఫల మని విన్నవించు చున్నాను.

మల్లాది సూర్యనారాయణశాస్త్రి
విశ్రాంత సంస్కృతాంధ్రభాషాధ్యాపకుఁడు
ఆంధ్రవిశ్వకలాపరిషత్కళాశాల

అగ్రహారము
దవశేశ్వరము
1-2-61

ఏతచ్చరిత్రరచనోపయుక్త గ్రంథపట్టిక

సంస్కృత గ్రంథములు, సభాష్యములు సవ్యాఖ్యానములు

వైదికములు

1. అథర్వసంహిత
2. ఋగ్వేదసంహిత
3. ఐతరేయబ్రాహ్మణము
4. ఐతరేయారణ్యకము
5. చరణవ్యూహము, శౌనకుఁడు
6. ఛాందోగ్యోపనిషత్తు
7. తైత్తిరీయసంహిత
8. తైత్తిరీయబ్రాహ్మణము
9. తైత్తిరీయారణ్యకము
10. నిరుక్తము, యాస్కుఁడు
11. బృహదారణ్యకము
12. శతపథబ్రాహ్మణకము

లౌకికములు—దర్శనములు

1. తంత్రవార్తికము, కుమారిలభట్టు
2. న్యాయసూత్రములు, గౌతముఁడు
3. పూర్వమీమాంస, జైమిని
4. బ్రహ్మసూత్రములు, బాదరాయణుఁడు.
5. యోగసూత్రములు, పతంజలి
6. వైశేషికసూత్రములు, కణాదుఁడు
7. సంకర్షణకాండము
8. సర్వదర్శనసంగ్రహము, మాధవాచార్యుఁడు
9. సాంఖ్యసూత్రములు, కపిలుఁడు
10. సాంఖ్యసూత్రవృత్తి పీఠిక

శాస్త్రములు

1. అర్థశాస్త్రము, కౌటిల్యుఁడు
2. అష్టాధ్యాయి, పాణిని
3. అష్టాంగహృదయము, వాగ్భటుడు
4. ఆర్యభటసిద్ధాంతము
5. చాంద్రవ్యాకరణము
6. బృహజ్జాతకము, వరాహమిహిరుఁడు
7. బృహత్సంహిత
8. మనుస్మృతి
9. మహాభాష్యము, పతంజలి
10. లీలావతి, భాస్కరుఁడు
11. సూర్యసిద్ధాంతము
12. శాకటాయనసూత్రములు
13. సిద్ధాన్తకౌముది, భట్టోజీదీక్షితుఁడు
14. సిద్ధాంతశిరోమణి
15. సూర్యసిద్ధాంతము

ఆలంకారికములు

1. అభిధానచింతామణివ్యాఖ్య హేమచంద్రుఁడు
2. అభిధావృత్తిమాతృక, ముకుళపండితుఁడు
3. అలంకారసర్వస్వము, రుయ్యకుఁడు
4. ఔచిత్యవిచారచర్చ, క్షేమేంద్రుఁడు
5. కావ్యాదర్శము, దండి
6. కావ్యప్రకాశము, మమ్మటుఁడు
7. కావ్యప్రకాశసంకేతాదివ్యాఖ్యలు
8. కావ్యమీమాంస, రాజశేఖరుఁడు
9. కావ్యాలంకారము, భామహుఁడు
10. కావ్యాలంకారసూత్రవృత్తి, వామనుఁడు
11. దశరూపకము, ధనంజయుఁడు
12. ధనికవ్యాఖ్య
13. ధ్వన్యాలోకము, ఆనందవర్ధనుఁడు
14. ధ్వన్యాలోకలోచనము, అభినవగుప్తుఁడు
15. నాట్యచూడామణి, సోమనార్యుఁడు
16. నాట్యశాస్త్రము, భరతముని
17. ప్రతాపరుద్రీయము, విద్యానాథుఁడు
18. భట్టికావ్యము
19. భావప్రకాశనము. శారదాతనయుఁడు
20. రసగంగాధరము. పండితరాజు

21. రుద్రటాలంకారము
22 వాగ్భటాలంకారము
23. వ్యక్తివివేకము, మహిమభట్టు
24. సరస్వతీకంఠాభరణము, భోజరాజు
24. సాహిత్యరత్నాకరము, ధర్మసూరి
26. సాహిత్యదర్పణము, విశ్వనాథకవిరాజు

పురాణాదులు.

1. అగ్నిపురాణము
2. అమరకోశము, క్షీరస్వామ్యాదివ్యాఖ్య [లతో—
3. అర్యమంజు శ్రీకల్పము
4, ఉదయసుందరీ పీఠిక
5. కావ్యమాలాసంపుటములు
6. కావ్యములు, నాటకములు
7. జయాఖ్యసంహిత
8. పంచతంత్రము, విష్ణుశర్మ
9. పద్మపురాణము
10. పరశురామకల్పము
11. భవిష్యత్పురాణము
12. భారతము, వ్యాసప్రోక్తము.
13. మత్స్యపురాణము
14. రాగసాగరము
15. రాజతరంగిణి కల్హణుడు
16. రామాయణము, వాల్మీకి
17, వాచస్పత్యము, నిఘంటువు
18. వాయుపురాణము
19. విష్ణుపురాణము
20. వృత్తరత్నాకరము, కేదారభట్టు,
21. శంకరవిజయము, మాధవాచార్యులు
22. శబ్దకల్పద్రుకోశము, (నిఘంటువు)
23. శబ్దరత్న సమన్వయకోశపీఠిక
24. స్వప్నవాసవదత్త, భాసుడు.
25, హర్ష చరిత్ర, భట్టబాణుడు

ఆంధ్ర గ్రంథములు

1. ఆంధ్రదశరూపకపీఠిక, మదీయము
2. ప్రేమతత్త్వము.
3, బౌద్ధమహాయుగము, వేలూరి సత్యనారా [యణగారు
4. శాసనపద్యమంజరి,ఆంధ్రసాహిత్యపరిషత్తు
5. సంస్కృతకవిజీవితము, మదీయము
6. సంస్కృతవాఙ్మయచరిత్ర వైదికభాగము
7. హిందూదేశ కథాసంగ్రహము, కొ. లక్ష్మ [ణరావుగారు

ఆంగ్లగ్రంథములు

1. ఏ, బి. కీతుపండితుని Classical Sanskrit Literature.
2. ,, ,, Sanskrit Drama.
3. ఎపిగ్రాఫియాఇండికా, Cambridge History of India
4. మాగ్డోనలు పండితుని The History of Sanskrit literature.
5. వాష్‌బర్నుహాప్కిన్ పండితుని The great Epic of India.
6. వీబరు పండితుని History of Indian Literature.
7. సి. వి. వైద్యాపండితునిభరతఖండపటము.
8. ,, ,, The Mahabharata A Criticism.
9. సెండరుపండితుని History of world civilization.
10. ఇండియన్ ఏంటిక్వరీ.
11. చక్రవర్తిపండితుని A short History of Sanskrit Literature.
12. మహామహోపాధ్యాయ గంగానాథఝా గారి ఆంగ్లీకృత తంత్రవార్తిక పీఠిక.
13 ,, ఆంగ్లప్రభాకరమీమాంస
14. The Proceedings of the Second Oriental conference held at Calcutta,
15. గస్టమ్ ఆపర్ట పండితుని శాకటాయన వ్యాకరణ పీఠిక
16. పండిత భాష్యాచార్యుని The Age of Patanjali.
17. Catalogues catalogorum by Theodor Aufrecht.
18. గణపతిశాస్త్రిగారి భాసనాటక పీఠికలు
19. పి. వి. కాణేపండితుని సాహిత్యదర్పణ పీఠిక

20. కమలాశంకర పాణిశంకర త్రివేదిగారి భట్టికావ్య పీఠిక
21. ,, ప్రతాపరుద్రీయ పీఠిక
22. యస్. కే. డే పండితుని Sanskrit Poetics 2 Vols.
23. డాక్టరు భాండారుకారు మాలతీమాధవ పీఠిక
24. మహామహోధ్యాయ కుప్పుస్వామి శాస్త్రి గారి ఆశ్చర్యచూడామణి పీఠిక
25. మానవిల్లి రామకృష్ణకవిగారి చతుర్భాణీ భరతనాట్య శాస్త్రపీఠికలు
26. L. H. గ్రేపండితుని వాసవదత్తా పీఠిక
27. చింతాహరణచక్రవర్తి పండితుని భారతీ యేతిహాస త్రైమాసిక పత్రికలు
28. శివరామమహాదేవ పరంజపేగారి ప్రతిమా నాటక పీఠిక
29. రమేశమోహన్ బోసుగారి శాకుంతల నాటక పీఠిక.
30. విల్సను పండితుని Hindu Theatre.
31. ,, ఆంగ్లరత్నావళీ పీఠిక.
32. M. R. కాలేపండితుని, ఉత్తరరామ చరిత్ర పీఠిక
33. కాశీనాథత్ర్యంబక తిలాంగు పండితుని ముద్రారాక్షస పీఠిక
34. పేటర్సను రిపోర్టులు
35. కల్పద్రుకోశ పీఠిక, బరోడా

లిఖితగ్రంథ పట్టికలు.

1. లండన్ ఇండియా ఆఫీసు లైబ్రరీ
2. తంజావూరు లైబ్రరీ
3. మద్రాసు ఓరియంటల్ లైబ్రరీ

[ఈపట్టికలోఁజేరని గ్రంథము లింకనుగలవు. అవి పుస్తక పఠనసందర్భమునఁదెలియఁగలవు.]

అంకితము

సీ. కడియెద్ద జన్మించి కాశికాపురి కేగి
శబ్దాదిశాస్త్రముల్ సంతరించి,
ధవళేశ్వరము చేరి ధర్మసత్రము నిల్పి
విద్యాన్న దానముల్ విస్తరించి,
దాత విద్వన్మణి ధర్మనిష్ఠుఁడు బోధ
కాగ్రణి యనుకీర్తి యలవరించి,
దేశమాతకుఁ బేరు దేఁజాలినట్టి వి
ద్యావంశసంతతి నప్పగించి,

గీ. దీనబంధుండు బ్రహ్మవిజ్ఞాని యగుట
నైహికాముష్మిక సుఖంబు లందినట్టి
చర్ల బ్రహ్మయశాస్త్రి కస్మద్గురునకు
నంకితం బగు నీకృతి యాత్మభక్తి.



బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు

గ్రంథకర్త జీవితచరిత్ర సంగ్రహము

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు రాజమండ్రి తాలూకా చినకడియపు లంకలో క్రీ. శ. 1880-వ సంవత్సరము ఫిబ్రవరి 20-వ తేదీని జన్మించిరి. ప్రాథమిక విద్యాభ్యాసమైనపిమ్మట ధవళేశ్వరములోని శ్రీచర్ల బ్రహ్మయ్యశాస్త్రిలుగారి పాఠశాలలో పది సంవత్సరములు సంస్కృతమును, వ్యాకరణశాస్త్రమును అభ్యసించిరి. తరువాత అమలాపురమునందలి బోర్డుహైస్కూలులోను అప్పుడు మద్రాసుననుండిన ఆంధ్రసాహిత్య పరిషత్తులోను, రాజమండ్రి బోధనాభ్యసన కళాశాలలోను, ప్రభుత్వకళాశాలలోను (1919—31 వఱకు) పిమ్మట వాల్తేరునందలి ఆంధ్ర నిశ్వకళాపరిషత్ కళాశాలలోను పండితులుగా పనిచేసి 1941-వ సంవత్సరము జూలైనెలలో విశ్రాంతిగైకొని అప్పటినుండియు ధవళేశ్వరములో స్వగృహమున నివసించుచున్నారు. క్రీ. శ. 1941-వ సంవత్సరముననే వారికి షష్టిపూర్తి మహోత్సవము జరిగినది.

క్రీ. శ. 1909—18 సంవత్సరములమధ్య శ్రీ శాస్త్రిలుగారికి వెంకటగిరి, జటప్రోలు సంస్థానాధీశ్వరులు వార్షికసత్కారము జరిపెడివారు. అట్లే 1911 నుండి 1918 వఱకును నూజివీడు సంస్థానమువారును 1910-వ సంవత్సరమునుండి శ్రీ జయపురాధీశ్వరులును వీరికి వార్షిక సత్కారములొసంగియుండిరి. పిఠాపుర సంస్థానముకూడ వీరిని బలుసార్లు సత్కరించియుండెను.

క్రీ. శ. 1927-వ సంవత్సరమున శ్రీ శాస్త్రిలవారు పాఠశాలా కళాశాలలలోని వివిధభాషాపండితుల అభివృద్ధికిఁగారణమైన ఉపాధ్యాయ పండితపరిషత్తును స్థాపించి 1948-వ సంవత్సరము వఱకును దానికిఁ దామే అధ్యక్షులుగానుండి పండితుల అభ్యుదయమునకుఁ బాటుపడియుండిరి.

శ్రీ శాస్త్రిలుగారు సుమారిరువది ఆంధ్ర గ్రంథములు మూడు సంస్కృత గ్రంథములు రచించియుండిరి. వీరి ఆంధ్రకృతులలో 1. ఆంధ్ర భాషానుశాసనము (చరిత్రాత్మక వ్యాకరణము) 2. సంస్కృతవాఙ్మయచరిత్ర (రెండు భాగములు)

3. భవభూతి నాటకానువాదములు 4. భీష్మప్రతిజ్ఞ, సత్యకీర్తి, విక్రమోర్వశీయము మున్నగు స్వతంత్రనాటకములు 5. దశరూపకాంధ్రానువాదము 6. సంస్కృత కవి జీవితములు ముఖ్యములైనవి. సంస్కృతమున వీరు రచించిన సంస్కృత కవిజీవితములను ఉస్మానియా విశ్వవిద్యాలయమందలి సంస్కృత అకాడమీవారు ముద్రించుచున్నారు. ఇదిగాక వీరు రచించిన సౌరతత్త్వవివేకాదులగు సంస్కృత కృతులు వీరి బహుముఖపాండిత్యమునకును, వైధిక విజ్ఞానమునకును, బరిశోధన పాటవమునకును దార్కాణములుగా నున్నవి. వారి యుపన్యాసధోరణి దివిజగంగా సదృశమై మిక్కిలి రసవంతముగానుండును.

శ్రీ శాస్త్రిలుగారు పవిత్రశీలురు; స్వతంత్రులు పట్టుదలకలవారు; వారి శిష్యవాత్సల్య మపారమైనది. సారస్వతవిషయములందే కాక లౌకిక వ్యవహారము లందును వారికిగల నేర్పపారమైనది. వారు పాండిత్య ప్రవర్తనలచే బండిత లోకమున కనేకవిధముల బ్రతిష్ఠకలిగించినవారు.

విషయసూచిక

	పుట
Preface	3
భూమిక	5
కృతికర్తృ విజ్ఞప్తి	10
ఏతచ్చరిత్రరచనోపయుక్త గ్రంథపట్టిక	12
అంకితము	15
గ్రంథకర్త జీవితచరిత్ర సంగ్రహము	17

ప్రథమాధ్యాయము

గ్రన్థావతారిక	1
ఉపవేదములు	2
ఆయుర్వేదము	2
ధనుర్వేదము	7
గాంధర్వవేదము	8
శిల్పవేదము	20

ద్వితీయాధ్యాయము.

రామాయణమహాభారతములు	24
రామాయణభారతములకాలము	30
రామాయణము	37
ప్రక్షిప్తభాగవిచారణ	39
కథాసంవిధానము	43
పాత్రౌచితి	46
రామాయణవిశేషములు	51
మహాభారతము	56
గ్రన్థస్థితి	58
గ్రన్థపరిమితి	61
మహాభారతవిషయపరిశీలన	61
కథాపాత్రౌచిత్యాదులు	65

తృతీయాధ్యాయము.

పురాణములు	69
ఉపపురాణములు	79
తాంత్రికవిద్య	80
బౌద్ధతంత్రములు	83
ఆస్తికతంత్రములు	86

చతుర్థాధ్యాయము

దర్శనములు	100
న్యాయదర్శనము	103
వైశేషికము	104
సాంఖ్యము	105
యోగము	105
చార్వాకము	109
ఆర్హతము	111
బౌద్ధము	113
పూర్వమీమాంస	116
న్యాయము	127
వైశేషికము	129
సాంఖ్యము	129
యోగము	131
ఉత్తరమీమాంస	132
వాచస్పతిమిశ్రుఁడు	136
రామానుజీయము	137
మాధ్వము	139
శైవము	140
పాణినీయదర్శనము	144
ఈశ్వరవాదభేదములు	145

పంచమాధ్యాయము.

శాస్త్రములు	148
శాకటాయనము	148
పాణినీయము	152
జైనేంద్రవ్యాకరణము	160
కాతంత్రవ్యాకరణము	160

			పుట
సారస్వతవ్యాకరణము	....	....	161
చాంద్రవ్యాకరణము	....	....	162
జ్యోతిశ్శాస్త్రము	....	....	163
ఆర్యభటసిద్ధాంతము	....	....	166
బ్రహ్మసిద్ధాంతము	....	....	167
సిద్ధాంతశిరోమణి	....	....	167
జాతకసంహితాస్కంధములు	....	....	171
అర్థశాస్త్రము	....	....	178
నీతిప్రకాశిక	....	..	187
నీతికావ్యామృతము	....	....	187
శుక్రనీతిసారము	....	....	187
నీతిసారము	....	....	188
కామశాస్త్రము	....	....	190

షష్ఠాధ్యాయము.

అలఙ్కారశాస్త్రము	....	....	199

సప్తమాధ్యాయము

కావ్యములు	....	....	268
కావ్యప్రశంస	....	....	269
పాఠ్యములు	....	....	269
పద్యకావ్యములు	....	—	270
చరిత్రకావ్యములు	....	....	277
నైషధము	....	....	277
విజయపురకథ	....	....	289
కథాకావ్యములు	....	....	294
బృహత్కథ	....	....	294
పంచతంత్రము	....	....	299
వేతాలపంచవింశతి	....	....	301
కల్పితకావ్యములు	....	....	302
విక్రమార్కచరితము		....	302
పౌరాణికకావ్యములు		....	304
సందేశకావ్యములు	....	....	320
కల్పితకావ్యములు	....	....	329
నీతికావ్యములు	....	....	339
గద్యకావ్యములు	....	....	346
చంపూకావ్యములు	....	....	354

అష్టమాధ్యాయము

రూపకములు	....	....	366

నవమాధ్యాయము

(కోశాదులు) నిఘంటువులు		....	428
ఛందశ్శాస్త్రము	....	....	449
[అంతర్విషయము, అకారాదిపట్టిక వలన దెలియనగును.]			
అకారాదిపట్టిక	....	....	454

श्रीरस्तु

ॐ नमः परब्रह्मणे

సంస్కృత వాఙ్మయ చరిత్ర

ద్వితీయ భాగము

లౌకిక వాఙ్మయము

ప్రథమాధ్యాయము

గ్రన్థావతారిక

శ్లో॥ ఓన్నమ స్సచ్చిదానన్దరూపిణే సర్వసాక్షిణే,
మునీన్ద్రేభ్యః కవీన్ద్రేభ్యో వాగ్దేవ్యై గురవే నమః. ౧
సంస్కృతవాఙ్మయచరితే, సర్వార్థజ్ఞానసాధనీభూతే,
వైదికభాగః పూర్వః, పరస్త్వయం లౌకికో భాగః. ౨
ఏకైక సాధుశాస్త్ర ని, షేవణ మేకైక సద్గుణాధానమ్,
బహుసద్గుణ సంధానం, సారస్వత సచ్చరిత్ర విజ్ఞానమ్. ౩
దేశం కాలం పాత్రం, ప్రాక్తన మానీయ పాఠకస్య పురః,
ప్రత్యక్షం దర్శయితుం, దక్షస్యా ద్వాఙ్మ యోదన్తః. ౪
శిక్షతి ధర్మం, రక్షతి శీలం, పరిహరతి మానసం తాపమ్,
విభజతి సత్యాసత్యే సత్యం సారస్వతీ సేవా. ౫

ఇంతవఱకు వైదిక వాఙ్మయమును యథాశక్తి పరిశీలించిన మన దృష్టి నింక లౌకిక వాఙ్మయమువంక, ద్రిప్పుదము. బహువిధ శాఖోపశాఖాశోభితమై యైహికా ముష్మిక జ్ఞానములను గూలంకషముగా, బ్రతిపాదించు నిది యమృతవారాశికరణి నపార మతిగంభీరము. ఇం దుపాదేయములగు బహువిధ విషయములలో, గొన్ని విజ్ఞానమున, బ్రాచీనము లయ్యు గ్రంథరూపమునం దర్వాచీనము లగుటంజేసియు,

పురాణాదులలోని ప్రక్షిప్తవాక్యములు భ్రాంతి కలిగించుటం జేసియు, సమాన నామధేయులగు మునులు కొందఱు కనవచ్చుటంజేసియు, ఇంతదనుక జరిత్రకారు లెవరికిఁ దోఁచినట్లు వారు చర్చించిన వీని పౌర్వాపర్యము స్థిరముగాక యడుసులోఁ బాఁతిన కంబ మట్లూఁగులాడుటం జేసియు, దీని చరిత్ర మామూలాగ్రము సక్రమముగా సమగ్రముగాఁ బరిశీలించుట యన నక్షత్రములు లెక్కపెట్టుటయు సముద్రమున కేతా మెత్తుటయు నగును. ఐనను శక్తి కొలఁది దీని బహిస్స్వరూపమైన దర్శింప యత్నింతము. ఇందుకు ముందుగా వేదశబ్ద ముండుటం బట్టి గ్రహింపఁదగినవి—

ఉ ప వే ద ము లు

ఆయుర్వేదము ధనుర్వేదము గాంధర్వవేదము శిల్పవేదము నను నాల్గును గ్రమముగా ఋగ్యజుస్సామాథర్వవేదముల కనుబంధములైన యుపవేదము లని చరణవ్యూహము చెప్పుచున్నది[1]. ఆయుర్వేద మథర్వవేదమున కుపాంగ మని సుశ్రుత మతము. అష్టాదశ విద్యాపరిగణనమునఁ గడపటిదానికి బదులుగా నర్థశాస్త్రమును గొందఱును, తుది రెంటికి బదులుగా నీత్యర్థశాస్త్రములను గొందఱును బఠించిరి. ఛాందోగ్యోపనిషత్తు పదునెనిమిది విద్యలు పఠించుచు నిపుడు చెప్పిన మతభేదముల కైక్యము గలుగునట్లుగాఁ గొన్ని సంజ్ఞ లేర్పఱిచినది[2]. అందుచేఁ బ్రాచీన సంప్రదాయము ననుసరించి గాంధర్వశిల్పము లుపవేదములను మతమంగీకరింతము. సంహితాబ్రాహ్మణారణ్యకాదులందు వైద్యధనుర్బాణగాన శిల్పముల ప్రసక్తి యందందు కనవచ్చుటయు రామాయణ భారత సంహితాదులం దాయుర్వేదాది సంజ్ఞలు కనవచ్చుటయు విదితము. కావున మానవ సంఘముతోఁ బుట్టి పెరిగిన వైద్యవిద్యలు నవీనము లని యెవ్వరును జెప్ప సాహసింపఁ జాలరు గాని, వీని యందలి విజ్ఞాన మెపుడు గ్రంథరూపము దాల్చిన దనునదియే యిపుడు విచారణీయము. అందు—

ఆ యు ర్వే ద ము

పూర్వకాలమందు పంచాల దేశమునఁ బంచనదక్షేత్రమున నొకనాఁడు మహర్షులందఱు సమావిష్టులై సంఘపాలనకృషి గోరక్షణారోగ్యాది విషయము లాలోచించి యొక్కొక్క విషయము నిర్వహింప నొక్కొక్క రధ్యక్షులుగా నేర్పడి రనియు,

---

1. చూ. శౌనక చరణ వ్యూహము.
2. చూ. సంస్కృత వాఙ్మయ చరిత్ర. ప్రథమ భాగము. పుట 271-272.

వారిలో భరద్వాజుఁ డారోగ్యవిషయ నిర్వహణమునకుఁ బూనుకొని సంఘహితార్థము స్వర్లోకమునుండి యాయుర్వేదము తెచ్చె ననియు నైతరేయ బ్రాహ్మణము చెప్పుచున్నది. ఆయుర్వేదమును బ్రహ్మ, ప్రజాపతికిని, అతఁ డాశ్వినులకును, వారు శక్రునికిని, అతఁడు భరద్వాజునికిని, అతఁ డాత్రేయ పునర్వసునకును, అతఁ డగ్ని వేశభేలజతూకర్ణపరాశరహారీతక్షీరపాణి లను నార్గురు శిష్యులకును గ్రమముగా నుప దేశించుచు వచ్చినట్లును; అగ్నివేశుఁడే తొలుత నాయుర్వేద సంబంధి యగు తంత్రము నిర్మించినట్లును; అదియే చరకుని వలనఁ బ్రతిసంస్కరణము గాంచి వెలసినట్లును; చరకసంహిత తెల్పుచున్నది. ఆత్రేయ భాషితమునే హారీతుఁడు సంహితగా రచియించినట్లు హారీతసంహిత వక్కాణించుచున్నది. కాశిరాజదివో దాసుఁ డనఁబడు పూజ్యుఁడైన ధన్వంతరి మహర్షి[1] నౌపధేనవ వైతరణౌరభ్ర పౌష్కలావత కరవీర్య గోపుర రక్షిత సుశ్రుతాదు లాశ్రయించి ప్రజాహితహేతు వయిన యాయుర్వేద ముపదేశింపఁ గోరినట్లును, అతఁడు చెప్పిన తంత్రము ననుస రించి సుశ్రుతుఁడు తనపేర సంహిత రచియించినట్లును సుశ్రుతసంహిత చెప్పు చున్నది. పై యార్ష గ్రంథములు చూచి తా నష్టాంగహృదయమ్ము నిర్మించినట్లుగా వాగ్భటుఁడు చెప్పుచున్నాఁడు. ఇట్లే యాయుర్వేదోత్పత్తిని విష్ణుబ్రహ్మవైవర్త పురాణాదులుగూడఁ బ్రశంసించినవి కాని, యెట్లయిన దీనికి మూలపురుషు లాత్రే యాగ్నివేశు లనుమతమే యధికముగా నున్నది. ధన్వంతరి కృతమయిన లక్ష శ్లోకముల యాయుర్వేదములోని యాఱవదియగు గదాతంత్రమును దొలుత నాత్రేయుఁ డభ్యసించి యగ్నివేశుని కుపదేశించినట్లు భావప్రకాశము చెప్పిన దానిని బట్టి ధన్వంతరి యాయుర్వేదమునకు మూలకర్త యను సుశ్రుతమతము బలపడుచున్నది గాని, యీ మతభేదములను బరిశీలింపఁగా నౌషధ సంప్రదాయమున కధికముగా నాత్రేయ పునర్వసువును, శస్త్రసంప్రదాయమున కధికముగా ధన్వంతరియుఁ బ్రధా నోపదేష్టలని తోఁచుచున్నది. ఇంతకును "ధన్వంతరి" యనునది బిరుదనామము గాని యొక ఋషి నామధేయము కాదనుట నిజమగుటచే నేమని ధన్వంతరి యని యపుడు వ్యవహరింపఁబడెనో తెలియ నవకాశము లేకున్నది. ఇది యేమైనఁ గానిండు. ఇప్పటికిఁ దెలిసిన దానినిబట్టి యాయుర్వేద విషయక విజ్ఞానము మిక్కిలి పురాతనమని విదితమైనది.

ఆర్యులు యాగీయపశువులను, కొంతకాల మాచరణములో నున్న నరపశు వులను వధించి ఛేదించునపుడు ప్రాణుల దేహములలోని వివిధావయవ సన్నివేశ

---

1. ధన్వంతరి పౌత్రుఁడు దివోదాసుఁ డని విష్ణుపురాణము.

మును, తత్పరస్పర సహకార సంబంధములను, మానవుల హృదయకోశ శ్వాసకోశ గర్భకోశములను, యకృత్ప్లీహాదులను, వివిధనాడుల సంచలనములను, దదుపయోగములను, తత్ప్రవృత్తినివృత్తులం గలుగు ఫలములను సవిమర్శముగాఁ బరీక్షించి శారీరక విజ్ఞానమును బూర్తిగా నలవఱిచికొని రనుట నిర్వివాదము. ఈ విషయమంతయుఁ దంత్రశాస్త్రమునఁ గరతలామలకముగాఁ బ్రత్యక్షమగును. మఱియు శీతవాతాతపములయు నాహారవిహారాదులయు వైషమ్యముల నుత్పన్నము లగు వాతపిత్తశ్లేష్మముల వికృతులను దన్మూలకములైన వివిధ జ్వరాదులను వ్రణాయక్ష్మాదులను స్వానుభవ లోకానుభవ పూర్వకముగా నెఱుంగఁజొచ్చి రనుటయు నిర్వివాదము. అట్టియెడ వారు తత్తద్రోగనివారణమున కర్హములైన యుపాయములు కనుఁగొని రనిన నాక్షేప మేమి? వారి వస్తుగుణదోష విజ్ఞానమును, ఓషధీరసవిషలోహాది వివేకమును ఋగాదిసంహితలందును బ్రాహ్మణములందును సర్వత్రగోచరించుచునే యున్నవి[1]. ఋషిసంప్రదాయ సిద్ధమును రోగనిదానతన్నివారణరూపకమునైనయాయుర్విజ్ఞానమే తంత్రమై క్రమముగా గ్రంథరూపము దాల్చినదని తెలియనయ్యెడి, కాని, ఆరూపము చరకాదులు వర్ణించినంతటి ప్రాచీనము మాత్రము కాఁజాలదు.

అత్రి భరద్వా జాత్రేయ గౌతమాదు లాయుర్వేద విజ్ఞాన ప్రవర్తకులుగానే వర్ణింపఁబడిరి గాని వైద్యగ్రంథకర్తలుగా నెందును జెప్పఁబడియుండలేదు. అగ్నివేశాదుల కుపదేష్టయైన యాత్రేయపునర్వసువు భరద్వాజ శిష్యుఁడైనట్టు లాయుర్వేద పురాతనత్వ ప్రశంసాపరముగాఁ గొన్ని యవతారికలు చెప్పుచున్నవే కాని, అత్రిగోత్రము వారిలో నొకఁడైన యతఁడు ఋగ్వేదీయాత్రి భరద్వాజులనాఁటి వాఁడనుట కాధారములు లభింపకున్నవి. అయినను, అష్టాధ్యాయిలోఁ బేర్కొనఁబడిన యగ్నివేశాదులకు గురువైన యతఁడు పాణినికంటె మిక్కిలి పూర్వుఁడనుటకు సందేహము లేదు[2]. అందుచేఁ దంత్రకర్త యగు నగ్నివేశుఁడును, అతని తంత్రమును సంస్కరించినచరకుఁడును, పాణినికిఁ బూర్వులని తెలియవచ్చుచున్నది. అట్లే వరరుచికాత్యాయనుఁడు పేర్కొన్న సుశ్రుతుఁడతనికిఁ బూర్వుఁడనుటయు సంగత మగుచున్నది. హారీతసుశ్రుతసంజ్ఞలు పాణీనీయములోఁ గూడ సూచింపఁ

---

1. ఋగ్వే. 1. 34, 81—2. 38—3. 36—6. 53—10. 163, 184, మొద—
   అథర్వ. 1. 29, 55—2. 2—4. 6—6. 26— 8. 5—9. 31—19. 34, మొద—
   ఐ. బ్రా. 3. 6, 7—2. 1, 17—8. 15, 22—7. 1, 15, మొద—
   తై. బ్రా. 2. 5, 6—8. 6—3. 9, 19—ఇత్యాదులు.
2. అష్టా. 2. 4–68—4. 1–105—4. 4–102—5. 1–11—6, 2–37, గణపాఠములు.

బడియే యున్నవి. దీనినిబట్టి చూడఁగాఁ బాణిన్యష్టాధ్యాయికిఁ బూర్వము చరకమును, దాని తరువాత హారీతసుశ్రుతసంహితలును, పుట్టియున్నవని తెలియుచున్నది. ఇందుకుఁ జరకసుశ్రుత ప్రముఖులను ఋషులనుగాఁ బ్రణుతించినవాఁడును సింహగుప్త పుత్రుఁడును, అష్టాంగహృదయ కర్తయు నైన వాగ్భటాచార్యుఁడు క్రీ. పూ. రెండవ శతాబ్దిలోనివాఁ డగుట కూడ నొక యాధారము కాఁగలదు[1]. వీరేకాక, నకులసహదేవ యమరాజ జాజలి జాబాలి జాకకోపిద మనోరమాది మును లాయుర్వేద గ్రంథము లనేకములు రచియించినట్లు బ్రహ్మవైవర్త పురాణము చెప్పుచున్నదిగాని, ఆ గ్రంథములు లభింపమింజేసి వారిని గూర్చి వ్రాయుట కవకాశము గలుగకున్నది. ఇఁకనో, అష్టాంగ హృదయము తరువాత, భావమిశ్రిమాధవనాగనాధవ్యంద విజయరక్షితహేరంబసేనాది విద్వాంసులు సుమా రేఁబది మంది భావప్రకాశమాధవనిదానాది గ్రంథములు కాలక్రమమునఁ గ్రీ. శ. పదునాఱవ శతాబ్ది వఱకుఁ గూడ రచియించుచు వచ్చినట్లుగాఁ దత్తద్గ్రింథ పరిశోధనవల్లఁ దెలియుచున్నది[2]. అం దనేకములు దేశమున వ్యాపించి యున్నవి.

మానవులకు రోగ శాంతిసాధనము లుపదేశించుచుఁ దన్మార్గమున నాయుర్దాయమును వృద్ధి నొందింప నాధారమగు చున్నది గావున నిది యాయుర్వేదమనఁబడుచున్నది. ఇందు వెలువడిన వానిలో మొదటిదియు నగ్నివేశతంత్ర సంస్కరణ రూపము నగు చరకసంహిత వ్రణాది శస్త్రచికిత్సకంటె నౌషధ చికిత్స నెక్కువగా బోధించుచున్నది. సుశ్రుతసంహిత యౌషధ విద్యకంటె శస్త్రవిద్య నెక్కువగాఁ దెలుపుచున్నది. సూత్ర నిదాన విమాన శారీరేంద్రియ చికిత్సిత కల్పసిద్ధి సంజ్ఞలుకల యెనిమిది స్థానము లను ప్రకరణముల వెలయుచరకము, కాయచికిత్స శాలాక్యము శల్యాపహర్తకము విషగరవైరోధికప్రశమనము భూతవిద్య కౌమారభృత్యకము రసాయనము వాజీకరణము, అను నెనిమిదియు నాయుర్వేదమున కంగము లనియు, దీనిని బ్రాణిలోకానుగ్రహార్థము బ్రాహ్మణులును, ఆత్మరక్షణార్థము క్షత్రియులును, వృత్త్యర్థము వైశ్యులును, సామాన్యముగా ధర్మార్థకామ ప్రతిగ్రహార్థ మందఱును బఠింపఁదగు ననియు బోధించుచున్నది. సుశ్రుతము నిట్లే సూత్రాదిస్థానములతోను, అష్టాంగ వివరణముతోను విరాజిల్లుచు, వ్యాధిగ్రస్తునికి వ్యాధిమోక్షణమును, స్వస్థునికి వ్యాధి సోఁకకుండ సంరక్షణమును గావించుటయే యాయుర్వేద ప్రయోజన మనియు, ఎనిమిది యంగములలోను శల్యాంగ ముత్తమ మనియు వర్ణించుచు

---

1. చూ. అష్టాంగహృదయేశ్వరకుంటేగారి యష్టాంగ హృదయ పీఠిక.
2. చూ. ఇండియా ఆఫీసు లండన్ లైబ్రరీ సంస్కృత గ్రంథ పట్టిక. Part V.

ముందుగా వివిధరూపమైన శస్త్రవైద్యము నారంభించినది. హారీతసంహితయు వీనిని బోలి యెల్ల విషయములను స్పృశించినదిగాని పరిమాణమున వీనికంటె జిన్నది యగుటచే విషయవివరణమున వీనికి దీసిపోవుచున్నది. అష్టాంగహృదయ మట్లుగాక చరకసుశ్రుతములలోని సకల విషయములను దననాటి లోకానుభవము నకు సరిపుచ్చుచు సర్వాంగసుందరమై దేశము నలుగడల నలంకరించియున్నది. తరువాత వెలసిన యెల్ల వైద్యగ్రంథములకు నిది తల్లి యనుట యతిశయోక్తికాదు. దీనితరువాత గణింపదగిన శార్ఙ్గధర సంహిత భావప్రకాశము మొద లగుననేకము లలో దేశమంతట ఖ్యాతి కెక్కినది మాధవనిదానము. దీని కెందఱో వ్యాఖ్యలు రచియించిరి. వారిలో విజయరక్షితు డను నతడు, బ్రహ్మవైవర్త పురాణము పేర్కొన్న వారికి వేఱగు ముప్పదియైదుగురు వైద్యగ్రంథకర్తలను బేర్కొని యున్నాడు. వారి గ్రంథము లన్నియు గూడ సజీవములై యున్నవి. వానికిని బూర్వోక్త గ్రంథములకును గూడ నొకటి రెండు మూడు చొప్పున వ్యాఖ్యానములు గూడ గలవు. కాని వానిలో మూడువంతు లిపుడు భారతీయుల చెవి సోకకుండ గనే మఱుగుపడియున్న వనుట నిజము. ఇట్లు లెక్కకు వచ్చు సుమా రేబదిమంది గ్రంథములే కాక మఱి నూఱు గ్రంథములైనను శాస్త్రజ్ఞులు రచియించినవి కలవు. అందు, లోలంబరాజీయము వైద్యచింతామణి మొదలైనవి ప్రసిద్ధములు. భోజ మహారాజు పేర, చారుచర్య యను వైద్యగ్రంథము కూడ గనబడుచున్నది. మఱియు నేత్రవైద్యము పశువైద్యము హయచికిత్స మొదలగు వానికి గూడ బ్రత్యేక గ్రంథములు కలవు. గ్రంథవిస్తరభీతిచే నీసారస్వతమును గూర్చి యింత కంటె విపులముగా దెలుప వీలుగాకున్నది. పూర్వోక్త వివరణమునుబట్టి చూచి నచో నాయుర్వేద వైద్యము సకలజనానురంజకమై చిరకాల మాసేతుహిమాచలము వ్యవహారమున నుండెడిదని మాత్రము చెప్పక తప్పదు. ఈ విధముగా రోగనిదాన మునకును, చికిత్సకును బెట్టినదిపేరై కొన్నివేల సంవత్సరములు భరతఖండమును సంరక్షించిన యీ వేద మిపుడు కాలకర్మ వశమున భారతీయుల దృఢభక్తికి దూర మైనను, నేటికైన నితరవైద్యములకు లొంగని పెక్కు దీర్ఘరోగములను గుదుర్చు నది యాయుర్వేదౌషధమే యని లోక మెఱుగక పోలేదు. కాని, సుశ్రుతాదులు బోధించిన శస్త్రచికిత్స యిపుడు రాజావలంబనము లేక నామమాత్రావశిష్టమైన దనుట వాస్తవము. అయినను, ఆయుర్వేద మిపు డందందు పఠనపాఠ వ్యవహార మున జొచ్చుచుండుట దాని మంచి కాలమునకు సూచకమని విశ్వసింతము.

ధనుర్వేదము

తొల్లి యార్యజాతి కంగరక్షయై మహాసంగ్రామముల విజయము గూర్చిన యీ క్షత్రవిద్య పూర్వమెంత పేరు మోసినదో యిపుడంత పేరు లేకుండఁ బోయినది. విల్లమ్ములు మాత్రమే ధనుర్వేదోక్తములు కావు. వివిధములైన యుద్ధపరికరము లన్నియు దీనిలోనివే. రామాయణాదులందు వర్ణింపఁబడిన శస్త్రాస్త్ర సంఘాతమే కాదు, సంహితాబ్రాహ్మణాదులందు వర్ణింపఁబడిన-అష్టి వజ్రి శతఘ్ని ప్రముఖ సంగ్రామసాధనము లవలోకించినచో నార్యుల కీ విద్యయందుఁ గల శ్రద్ధాభక్తులు విశదమగును. బ్రహ్మ యీ వేదమును దొలుతఁ గనిపెట్టినవాఁడని శ్రుతి స్మృతీతిహాసములు చెప్పుచున్నవి. బ్రహ్మాదులు ఘోరతప మాచరించి స్వీయతేజోమయములైన దివ్యాస్త్రశస్త్రము లవలోకించి రని పూర్వకవులు ప్రశంసించి యున్నారు. ఋగ్వేదమున బాణములు చేయుట వానికి తెక్కలు కట్టుట బాణాగ్రములు నూఱుకొను ఱాళ్ళు చెక్కుట విండ్లు చేయుట, వర్ణింపఁబడినవి[1]. ఇంద్రాగ్ని రుద్ర వరుణాది దేవవీరులు మహాధానుష్కులుగా సంహితాదులందు వర్ణింపఁబడియున్నారు. కాని ధనుర్వేదోత్పత్తిక్రమము మాత్ర మెందును విశదముగా లేదు. ఛాందోగ్యాదులందు క్షత్రవిద్యగాఁ బేర్కొనఁబడిన యిది బ్రాహ్మణుల వలననే వ్యాప్తికి వచ్చిన దని మాత్రము రామాయణ భారతాదులవల్లఁ దెలియనయ్యెడి. రామాయణములో, శస్త్రాస్త్ర సంపన్నుఁడు నర్థశాస్త్రవేత్తయు నగు సుధన్వుఁడను నుపాధ్యాయుని ప్రశంస కలదు[2]. మహాభారతమునం దగ్నివేశుఁడు ద్రోణాచార్యుని కాగ్నేయాస్త్ర ముపదేశించినట్లును, జామదగ్న్యరాముఁడు ద్రోణునికి సప్రయోగ సంహారములు సరహస్యములు నగు సకలాస్త్రము లిచ్చినట్లును గలదు[3]. ఇది యిట్లుండ, రామాయణాదులందు శస్త్రాస్త్ర రహస్య వేత్తలలో నగ్రగణ్యుఁడు విశ్వామిత్రుఁ డని యున్నది. బ్రహ్మాదులు వేలకొలఁది సంవత్సరములు మహాస్త్ర సంపాదనమున కధికపరిశోధనము గావించి జృంభకాస్త్రములు కనుఁగొనినట్లును, వారి వలనఁ గృశాశ్వుఁడు వాని నార్జించినట్లును, అతనియొద్ద విశ్వామిత్రుఁ డా యస్త్రవిద్య నేర్చినట్లును, అతఁడు శ్రీరాముని కావిద్య యుపదేశించినట్లును మఱియొక సంప్రదాయము కలదు. ఎట్లయిన నిది తొలుత బ్రహ్మర్షివల్లను, పిదప భృగువంశ్యుల వల్లను వెలసి యనంతరము

---

1. ఋగ్వే. 9-112.
2. ఇష్వస్త్రవరసంపన్న మర్థశాస్త్ర విశారదం,
   సుధన్వాన ముపాధ్యాయం కచ్చి త్త్వం తాత మన్యసే, అయో. 100 సర్గ, 14.
3. ఆదిప—130 సర్గ.

పాలకులగు రాజన్యుల నాశ్రయించి క్షత్రవిద్య యనుపేరు గాంచిన దనుట నిజము. ఇట్లు శస్త్రాస్త్ర సంపత్ప్రశంస వైదిక లౌకిక వాఙ్మయములు రెంటను సర్వత్ర కన వచ్చుచున్నను, ఆర్యులకు బట్టుగొమ్మయైన యీ వేదము బహుపురాతనమైనను, ఇందలి విషయ మితిహాసపురాణాది ప్రసిద్ధమైనను, ప్రత్యేకముగా దీనిని దెల్పు సంస్కృతగ్రంథ మింతవఱకు లభింపలేదు. తెలుగున గనవచ్చు ధనుర్విద్యావిలాస మునకు మాత్రక యగు గీర్వాణభాషా గ్రంథ మొకటి యుండియుండు నని యూహించుట కవకాశము కలదు గాని, దానికర్త యగు కృష్ణమాచార్యు డామాట లేవియు జెప్పియుండలేదు. క్రీ. శ. ౧౮౪౬ ప్రాంతమున రాచూరుమండల మేలిన తిరుపతిరాయల యానతిచే గుంటూరు మండలవాసి యగుకవి యీ గ్రంథము రచియించి, ఈమని గ్రామమందలి కోదండరామస్వామి కంకిత మొనర్చెను[1].

ఆంజనేయో పాసకుడును మాధ్వుడు నగు కృష్ణమాచార్యు డవతారికలో "కోదండదీక్ష గురుండగు రఘుపతి కటాక్షంబునం జేసి సద్గురులాభంబున నిద్ధను శాస్త్రము మాకు నధీతం బయ్యె. తత్తల్లక్షణంబులు శాస్త్రసమ్మతంబులుగా నుపన్యసించెదను" అని వ్రాసిన మాటలను బట్టి సంస్కృతమున నున్న ధనుశ్శాస్త్ర గ్రంథము లితడు చూచినట్లు గోచరించు చున్నది. నాచిన్నతనమున మాయింట నుండు తాటాకు పుస్తకముల పెట్టెలో "ధనుశ్శాస్త్రం, సస్యానందం" అను రెండు శీర్షికలుగల సుమారిరువది పత్రముల తాటాకు పుస్తక మొకటి నాకంటబడినది. కాని, అది యేమైనదో, యిపుడు కనబడలేదు. అందలిభాష సంస్కృతమో తెలుగో, యిపుడు జ్ఞప్తిలేదు. ఎట్లయిన నేమి? ఇపుడు సంస్కృత ధనుశ్శాస్త్ర కృతి మృగ్యము. కృష్ణమాచార్యుని కృతిలో మూడాశ్వాసములందు, ధనుర్నిర్మాణము తత్పరిమాణము మార్గణపరిగణనము, శరవిధానమాన ప్రశంస, పుంఖోపసంఖ్యానము - ధనుర్బాణ గోపనార్హనిచోళనిషంగ రచనము, మౌర్వీవిధానము, అంగుళిత్రాణ విధానము, జ్యారోపణము, లక్ష్యశుద్ధి మొదలగు పెక్కువిషయములు వర్ణింపబడినవి. ఇదియు ముద్రిత మైనట్లు కనబడదు. ఇక—

గాంధర్వవేదము

దీనికి సంబంధించిన విజ్ఞానము సామవేదముతోనే యుదయించి వికసించిన దనుటకు దాని యనుక్రమణికలం గనవచ్చు సామగాన ప్రవర్తకుల పట్టికలే నిదర్శ

---

1. చూ. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక తృతీయ సంపుటములో నేను వ్రాసిన వ్యాసము.

నము[1], రాణాయని మొదలుగా జైమిని వటుకును గల పదుముగ్గు రాచార్యులవల్ల సామగానవిద్య తొలుత దేశమునందు తలచూపినది. తరువాత జైమిని మహర్షి సంతతివారును, తచ్ఛిష్య ప్రశిష్యులును దీని నభివృద్ధికిఁ దెచ్చిరి. ఇట్లతి ప్రాచీనముగాఁ గనవచ్చు సామగానమే భరతవర్షీయ గాన విద్యకు నిదాన మైనట్లు నారద శిక్ష యీ క్రింది విధముగాఁ దెలుపుచున్నది.

"య స్సామగానాం ప్రథమ స్స వేణో ర్మధ్యమ స్సమ్మతః
యోఽసౌద్వితీయో గాంధార స్తృతీయ స్త్వృషభ స్సమ్మతః
చతుర్థ షడ్జ ఇత్యాహుః పఞ్చమో ధైవత స్సమ్మతః
షష్ఠో నిషాదో విజ్ఞేయ స్సప్తమః పఞ్చమ స్సమ్మతః."

ఈ శ్లోకములనుబట్టి సామగాన భారతగాన స్వరములును, సంగీతశాస్త్ర విహితము లైన సప్తస్వరముల గుర్తులు నిట్లుండును.

సామస్వరములు	భారతగానస్వరములు	వీనిగుర్తులు
ప్రథమము	మధ్యమస్వరము	మ
ద్వితీయము	గాంధారస్వరము	గ
తృతీయము	ఋషభస్వరము	రి
చతుర్థము	షడ్జస్వరము	స
పంచమము	ధైవతస్వరము	ధ
షష్ఠము	నిషాదస్వరము	ని
సప్తమము	పంచమస్వరము	ప

దీనినిబట్టి సామగానములోని ప్రథమాది సప్తస్వరముల వల్లనే భారతగానము లోని మధ్యమ గాంధారాది సప్తస్వరము లేర్పడినట్లును, ఆ స్వరముల యాద్యక్షరములే 'స రి గ మ ప ధ ని' యను స్వరసంజ్ఞ లైనట్లును విదిత మగును[2]. మఱియుఁ దన నాఁటికి వ్యాప్తిలో నున్న ప్రాచీన సంప్రదాయమును బట్టి దత్తిల నారద సంవాద రూపమున నున్న రాగసాగర మను సంగీత శాస్త్రగ్రంథము రాగోత్పత్తిని నిర్ణయించుచు, "భైరవ భూపాలరాగములు విప్రజాతివి, అవి సామవేద జన్యములు. మంజరీ శ్రీరాగములు క్షత్రియజాతివి, అవి యజుర్వేదజములు. వసన్తమాలవ

---

1. చూ. సం, వా. చ. సంపుట. 1. 170, 174
2. సం. వా. చ. ప్ర. 175, 275, 276.

రాగములు వైశ్యజాతివి, అవి ఋగ్వేద సంజాతములు. నాటబంగాల రాగములు శూద్రజాతివి, అవి యథర్వవేద సంభూతములు" అని ప్రశంసించుటను బట్టియు[1], ఛాందోగ్యోపనిషత్తు దేవజనవిద్య యనుపేర గాంధర్వవిద్య నుదాహరించుటను బట్టియు, గర్భోపనిషత్తు గావించిన గాన విద్యాప్రసంగమును బట్టియు, తొలుత గంధర్వులవలన వ్యాప్తికి వచ్చి గాంధర్వ మను పేరుగాంచిన యీ విద్యకు వేద సంబంధము కలదని స్పష్టమగును, అట్టి దీని ప్రాచీన స్వరూపమును దెలుపు పురాతన గ్రంథము లేవియు లభింపకున్నవి కాని, గాంధర్వవేద మనియు నాట్యవేద మనియు రెండుశబ్దములు మాత్రము వైదిక లౌకిక వాఙ్మయముల నందందుఁ గన వచ్చు చున్నవి. అందు—

"గాంధర్వవేదము ముప్పదియాఱువేల గ్రంథము. అందు సప్తస్వరోత్పత్తి వీణాకలారాగ మేలతాల మిశ్రగీతికాలాసికోల్లాసికాది బహుతంత్రములును, జాతిగ్రహలయస్థానములు మార్గాంగప్రక్రియ కాలజ్ఞానము వాద్యజ్ఞానము మొదలగు నసంఖ్యాక విషయములును వర్ణింపఁబడినవి" అనుచు యామలాష్టక తంత్రము చెప్పిన మాటనుబట్టి[2], గాంధర్వవేద మనుపేర నొక ప్రాచీనగ్రంథ ముండెడి దని తెలియవచ్చును గాని, యది యిపుడు మృగ్యము. ఇంక, శారదాతనయ విరచితమైన భావప్రకాశన మను గ్రంథము—

"నాట్యవేదా చ్చ భరతాఃసార ముద్ధృత్య సర్వతఃసంగ్రహం సంపర్యోగార్హం మనునా ప్రార్థితా వ్యధుఃఏకం ద్వాదశసాహస్రైర్శ్లోకై రేకం తదర్థతఃషడ్భిఃశ్లోకసహస్రైర్యో నాట్యవేదస్య సంభవఃఁ"[3].

అని చెప్పిన మాటలనుబట్టి భరతులు రచియించిన ద్వాదశ సహస్రీరూప షట్సహస్రీరూపములైన నాట్యశాస్త్ర గ్రంథములు రెంటికిని మూలాధార మైన నాట్యవేద మొకటి యుండెడి దనవలసి వచ్చుచున్నది గాని, గాంధర్వవేద స్వరూపమువలె దానిస్వరూప మెందును వర్ణింపఁబడి యుండలేదు. అందుచేఁ బూర్వగురుపరంపరా ప్రాప్తమైన ప్రాచీననాట్య సంప్రదాయమే యర్వాచీనులకు నాట్యవేద మైనదనియు, అది యాధారముగా వృద్ధభరతుఁడు తొలుతఁ బండ్రెండువేల

---

1. విప్రా భైరవభూపాలా కీర్తితా సామవేదజా. ఇత్యాది.
2. గాంధర్వవేదఃషట్త్రింశ త్సహస్ర గ్రంథసమ్మితఃఇత్యాది.
3. దశమాధికారము. 34, 35, శ్లోకములు.

గ్రంథముతో నొక నాట్యశాస్త్రము రచియించె ననియు, బిదప భరతముని దానిని సంగ్రహించి యాఱువేల గ్రంథముతో మఱియొక నాట్యశాస్త్రము నిర్మించె ననియు, 'భరతాః' అను బహువచన ప్రయోగము[1] పూజ్యార్థకమై వృద్ధభరత భరతమును లిడ్డఱినిమాత్రమే తెల్పునది యనియు, బై శ్లోకముల భావము గ్రహింప వలసి యున్నది. కాని, ఆ ప్రకరణము మాత్ర మీభావమున కవకాశమిచ్చుటలేదు. ఇంతకును, నాట్యవేదము ధనుర్వేదమువలె నాదిని సంప్రదాయరూపమే కాని, గ్రంథరూపము కా దనియే తోచుచున్నది. పోనీ; గాంధర్వ వేదమునే కొందఱు నాట్యవేద మని వ్యవహరించి రంద మన్నను, ఇందొకదాని కొకటి నామాంతర మనుటకు బ్రమాణము లభింపదు. ఉపవేదగణనమున సర్వత్ర గాంధర్వవేద శబ్దమే కాని నాట్యవేదశబ్దము కనబడదు. దానంజేసి రెండు నొకటే యనుటకు సాహసము చాల కున్నది, అయినను, అందలి విషయము కొంత గాంధర్వ విద్యకు సంబంధించినది కావున నీసందర్భమందే నాట్యశాస్త్ర సంగీతశాస్త్ర గ్రంథము లను గూర్చి ప్రసంగింతము.

వేదములందు వేదాన్తములందు రామాయణ మహాభారతాదు లందును నటనాట్య నృత్యనర్తనాది శబ్దములు కనబడుచున్నను నటధర్మములను దెలుపు శాస్త్ర మెపు డుదయించిన దని విచారింపగా, పాణినికి బూర్వమే యది యుదయించి నట్లు గోచరించినది. శిలాలిప్రోక్త మైననటసూత్రము లధ్యయనము చేయునటులు శైలాలు లనియు, కృశాశ్వప్రోక్త నటసూత్రములు చదువునటులు కృశాశ్వులనియు, ద్వివిధనటులను నిరూపించుచు, పాణిన్యాచార్యులు తనకు మున్ను శిలాలియు, గృశాశ్వుడు ననువారు నటసూత్రములు రచియించి యున్నట్లు తెలిపియున్నాడు. మఱియు నటులధర్మము గాని, ఆమ్నాయము గాని నాట్య మగు ననియు రూప నిష్పత్తి గావించియున్నాడు[2]. ఆ సూత్రము లిపుడు లభింపకున్నను, అవియే తరు వాత వెలువడిన నాట్యశాస్త్ర గ్రంథముల కాధారము లని నిశ్వసింపవచ్చును. ఈ విషయ మింత విస్పష్టముగా నుండగా, పాణిని ధాతుపాఠమున నటధాతువు నాలుగుచోట్ల[3] దృగ్గోచర మగుచుండగా, పాణినినాడు నాట్యశబ్దము నృత్య

---

1. ఇది యింకను విచారణీయము
2. పారాశర్య శిలాలిభ్యాం భిక్షునటసూత్రయోః. అష్టా. 4. 3-110.
   కర్మన్ద కృశాశ్వాదినిః. 4, 3-111.
   ఛన్దోగౌక్థిక యాజ్ఞిక బహ్వృచనటాఙ్ ఞ్యః. 4.3-129.
3. నటనృత్తౌ. నట అవస్కన్దనే. ఇత్యాది.

పరమేకాని నాటకాభినయపరము కాదని స్వాభిప్రాయము తెలిపిన దెలుపునుగాక, అంతేకాని, క్రింద నుదాహరించిన పాణిని సూత్రములు మూడును మహాభాష్యమున వ్యాఖ్యాతము లైనట్లు తనకు గనబడ లేదని యీ సూత్రములు పతంజలి తరువాతికాలమం దష్టాధ్యాయిలో జేరియుండు నన్నవీబరు పండితుని సాహసము మాత్ర మీపట్టున విస్మయము గలిగింపకపోదు[1]. పాశ్చాత్య విమర్శకుల సాహసోక్తుల కిట్టి వెన్నేని యుదాహరణములు కలవు. ఇపుడు వానిమాట యటుండ నిండు.

పాణిని పేర్కొన్న పైనటసూత్రములకు బిదప జెప్పదగిన గ్రంథము ద్వాదశ సహస్రియగు నాట్యశాస్త్రమే. ఇది వృద్ధభరతుడు రచియించిన దని ప్రతీతి. ఇందలి కొంత గ్రంథము మాత్రమే యిపుడు సజీవమై యున్నదని తెలియవచ్చు చున్నది గాని, పూర్వ మీగ్రంథము ప్రచారములో నున్నట్లుగా, దశరూపవ్యాఖ్యాత యగు బహురూప మిశ్రుడు మొదలగువారు ద్వాదశసహస్రీకారమత మెత్తి యిందలి వాక్యము లుదాహరించుటయే చెప్పుచున్నది[2]. వృద్ధభరతుడు క్రీ. పూ. నాల్గవ శతాబ్దిలోనివాడు. అందుచే పాణిని చూచిన శిలాలికృశాశ్వనట సూత్ర ములు తరువాత సుమారు మఱి మూడువందల యేండ్లు ప్రచారములో నుండెననుట యాశ్చర్యకరము కాదు కావునను, ఆ మధ్యకాలమునసే యాధారము లేక నాట్యకళ ప్రవృత్తమయ్యె ననుట యసూహ్యము కావునను, తననాటికి నాట్య వేదముగా బ్రశంసింపబడుచు వచ్చిన యా సూత్రముల సారమునే శ్లోకరూపముగా నాట్యశాస్త్ర మనుపేర వృద్ధభరతుడు ద్వాదశ సహస్రగ్రంథము నిర్మించెనని విశ్వ సింపవలసి యున్నది.

ద్వాదశ సహస్రికి బిదప మఱి నూఱేండ్లకు షట్సహస్రి యువయించినది. దానికర్త భరతముని యని ప్రతీతి. అతడు క్రీ. పూ. మూడువందల యేళ్లనాటి వాడు[3]. వృద్ధభరతుడు నాట్యవేదోత్పత్తి నెట్లు వర్ణించెనో, తన గ్రంథమున కాధారముగా దేనిని బ్రశంసించెనో తెలియరాదు గాని, భరతముని మాత్రము తన నాట్యశాస్త్రము ద్వాదశసహస్రికి సంగ్రహ మని చెప్పలేదు సరిగదా! పైగా

---

1. వీఱు H. I. L 197 P.

2. సమాప్యతే హి నాట్యజ్ఞై రజ్ఞావతార ఇష్యతే-ఇతిద్వాదశ సహస్రీకారః-

3. వృద్ధభరతభరతమునులను గూర్చియు వారికాలములను గూర్చియు గొందఱు సంశయించుట కలదు. భరతాచార్యుడు క్రీ. మూడవశతాబ్దికి బూర్వుడని పి. వి. కాణేపండితుడు మొదలగు వారనిరిగాని, అది యూహయేకాని సిద్ధాంతముకాదు.

నాట్యవేదము బ్రహ్మ నిర్మించి తన కిచ్చినట్లుగా గ్రంథమహత్త్వ ప్రశంసాపరమైన ప్రాచీన శ్లోకమిట్టి "నాట్యశాస్త్రం ప్రవక్ష్యామి బ్రహ్మణా యదుదాహృత" మ్మని యారంభించి, ఆత్రేయాదిమునులు తన్నుపాసించి "నీవు సమకూర్చిన వేదసమ్మిత మైన నాట్యవేద మెట్లుత్పన్న మయ్యె" ననియడుగఁగా, వారికిఁ బ్రత్యుత్తర మిచ్చి నట్లుగా నాట్యవేద కథను బ్రథమాధ్యాయమున విపులముగా వర్ణించి యున్నాఁడు. దానిసార మిందు సంగ్రహించి చూపుచున్నాను.

"వైవస్వత మన్వంతరమందు త్రేతాయుగమున లోకము గ్రామ్యధర్మప్రవృత్తమై కామలోభపరవశమై సుఖదుఃఖ సమాకులమై యున్నపు డింద్రాదిదేవతలు బ్రహ్మను సమీపించి—మేము దృశ్యము శ్రవ్యము నైన క్రీడనీయకము కోరుచున్నాము. శూద్రజాతులయందు వేదవ్యవహారము శ్రవ్యము కాదు కావున సార్వవర్ణిక మైన పంచమవేదము సృజింపుము—అని వేఁడుకొనిరి. అంతఁ బితామహుఁడు సర్వశ్రావ్యమైన వేదము నిర్మింతునని ప్రతిజ్ఞచేసి, ఋగ్వేదమునుండి పాఠ్యమును సామవేదమునుండి గీతమును యజుర్వేదమునుండి యభినయములను, అథర్వవేదమునుండి రసములను గ్రహించి చతుర్వేదాఙ్గ సంభవముగా నాట్యవేదము నిర్మించి...ప్రక్కనున్న నన్ను (భరతమునిని) ఉద్దేశించి—నీవు పుత్రశతయుక్తుఁడవై యీ వేదమునకుఁ బ్రయోక్తవు కమ్మని పలికెను. నేనును బ్రహ్మవలన నాట్యవేదము తెలిసికొని, శాండిల్యవాత్స్య కోహలతండుదత్తిలాదు లగు నానూర్వురు పుత్రులకు దానిని సప్రయోగముగా నేర్పి, స్త్రీలు తప్పుఁ బురుషులు కైశికీవృత్తి ప్రయోగింపఁ జాలరని నేను మనవి చేయఁగా స్వయంభువు దయాళువై యప్పుడ మనస్సున సంకల్పించి నాట్యాలంకారచతుర లైన మంజుకేశీసుకేశీ సులోచనా మనోరమాది సంజ్ఞలు గల యిరువది నలుగు రప్సరసలను సృజించి నాకిచ్చియు, గీతాతోద్యములందు సశిష్యుఁడైన స్వాతినామకఋషిని, గానయోగమునందు నారదాది గంధర్వులను నాకు సహాయులను గా నియోగించెను. అంత నేను నాట్యసంపూర్ణత గాంచి కృతాంజలినై నే నేమిచేయవలెనో సెల విమ్మని లోకేశునిఁ బ్రార్థింపఁగా నతఁడు 'ఇది ప్రయోగమునకు మంచిసమయము. మహేంద్ర పర్వతముపై జరుగు విజయోత్సవమునం దీనాట్యవేదము ప్రయోగింపు' మని శాసించెను. నేను నట్లే యచ్చట నాంది గావించితిని. అట్టి సర్వాతిశాయి యైన దీనాట్య వేదము."

ఈ శాస్త్రమునందు భరతశబ్దము నటనాట్య నాట్యప్రవర్తకపరముగాఁగూడ నున్నను, భరతసంజ్ఞ కలయొకముని ద్వాదశ సహస్రియు, ఇంకొకముని షట్సహ

స్రియు రచియించిరను లోకప్రసిద్ధి విశ్వసనీయము కాకపోదు. కాని, విషయ విచారణనుబట్టి పైకథ యిందు కేవలము కల్పిత మనక తప్పదు. అయినను, ఇట్టికల్పనము లాకాలమందలి కొన్ని స్మృతులలో గూడ గనవచ్చుటంజేసి గ్రంథమహత్త్వ వాప్తికై యిట్టి యపూర్వ కల్పనములు గావించుట యానాటి కొందటి శైలి యనియు, అందుచేతనే యీముని తనకు మున్నున్న నాట్యసూత్రములను గాని ద్వాదశ సహస్రినిగాని పేర్కొనక బ్రహ్మనోట బుట్టిన నాట్యవేదమే యీ నాట్యశాస్త్ర మనుభావము ప్రకటించె ననియు, అభినవ గుప్తాచార్యుడు చెప్పినట్లు మొదటి యధ్యాయమందలి కొంతభాగము గూడ దచ్ఛిష్యప్రక్షిప్తముగాక యంతయు మునిప్రణీతమే యనియు నొకవిధముగా మనస్సమాధానము గావించుకొన వలసి యున్నది.

ఈ నాట్యశాస్త్రము ముప్పదియే డధ్యాయముల గ్రంథమని కూడ నొక ప్రతీతి కలదుగాని, అభినవ గుప్తాచార్యుడు వ్యాఖ్యానావతారికలో 'షట్త్రింశకం భరతసూత్ర మిదం వివృణ్వన్' అని చెప్పిన దానినిబట్టి యిది ముప్పదియా ఱధ్యాయముల గ్రంథమే యని నమ్మదగును[1], బంగారమునకు బరిమళ మబ్బినట్లుగా నితని యభినవ భారతీవ్యాఖ్య దీనికి మఱింత ఖ్యాతి తెచ్చినది. ఇది రూపక ప్రదర్శనము ప్రధాన ప్రయోజనముగా నుదయించిన దైనను, సాహిత్యము పాలిటి కల్పద్రుమ మనదగియున్నది. రసభావనాయకాది లక్షణముల దీనిమాట వేదవాక్కు. ఇందు నిరూపింపబడిన విషయములు విధులు నసంఖ్యాకము లమోఘము లపూర్వములు. తరువాత బయలుదేఱిన వివిధరూపకా లంకార నాట్యాది లక్షణముల కెల్లనిది పెట్టినది భిక్ష. దేశకాల పాత్రముల మార్పులనుబట్టి రుచి మాఱుటచే నిందలి రూపక ప్రదర్శనవిధు లీకాలమున రుచింపకున్నను, చిరకాలము దీనిమాటయే శాసన మైనది. ఈ శాస్త్రమందు ముఖ్యముగా నిరువది యెనిమిదవ యధ్యాయము మొదలుగా ముప్పది నాల్గవ యధ్యాయము తుదవఱకును సప్తస్వరములు గాత్రగాన తంత్రీగానాదులు విశదీకరింపఁ బడినని. ఇంక—

పూర్వోక్త మైననాట్య వేదోత్పత్తికథ పేర్కొన్న నూర్వురను భరతముని పుత్త్ర లన్నను, కొందఱు భావించి నట్లతని శిష్యులన్నను, అతనికి సమకాలికు లనవలెనుగదా! వారిలో, కోహలుడు సంగీత మేరువును నఖకుట్టకు డొక నాట్యశాస్త్రమును దత్తిలుడు గాంధర్వ వేదసారమును రచియించినట్లు తెలియుచున్నది.

---

1. కడపటి యధ్యాయమును లేఖకు లెవరో రెండుగా విభజించుటచే 37 అధ్యాయముల ప్రతీతి వచ్చినట్లు కనబడుచున్నది.

తండు వను నతనికి నంది యను నామాంతర మున్నట్లుగా 'తండుమునిశబ్దా నన్దిభర తయో రపరనామనీ' అను నభినవగుప్త వచనమునఁ దెలియుచున్నది. ఈ నన్దియే నందికేశ్వరుఁ డైనచో నందికేశ్వరభరత మనఁబడెడి యభినయ దర్పణమును, భర తార్ణవము నితని వనవలసివచ్చును. ఇట్లింక నెన్నేని గ్రంథములు వారు వారు రచియించి యుందురు గాని, నాట్యవేదోత్పత్తికథ చూపిన భరతపుత్ర నామావళి సత్య మని నమ్మి యీ గ్రంథము లన్నియు భరతనాట్య శాస్త్రమునకు సమకాలికము లనుటకు మాత్రము మన సొప్పకున్నది. అయినను, క్రీ. ౧౦౦-౨౦౦ నడుమనున్న మతంగముని బృహద్దేశి యను తన సంగీత గ్రంథమున దత్తిలుని స్మరించుటచేతను, అర్వాచీన గ్రంథము లనేకములు కోహలదత్తిల (దంతిల) నంది నారదాదులను బూర్వకవులను గా స్తుతించుటచేతను, వారు క్రీ. పూ. ప్రథమశతాబ్ది కించుక యీవలివారై యుందురని తోఁచుచున్నది.

వీరిలో దత్తిలుఁడు రచియించినదిగా దత్తిల మను నొకగ్రంథ మనంత శయనమున ముద్రిత మైనది. బృహద్దేశీకర్త యగు మతంగముని పలెనే, సంగీత సమయసారకర్త యగు పార్శ్వదేవుఁడును, సంగీత సుధాకారుఁ డగు రఘునాథ భూపుఁడును, అభినవ భారతీవ్యాఖ్యా కర్తయైన యభినవ గుప్తాచార్యుఁడును, దత్తిల మతము నుద్ఘాటించుటంబట్టి యిది దత్తిలమునికృతమే యని తత్ప్రకాశకులు సమర్థించియున్నారు. ఇది ౨౪౩ శ్లోకముల చిన్నగ్రంథము. సప్తస్వరూప మైనగీత జాతము సామవేదమునుండి పుట్టిన దని యిది యిట్లు చెప్పుచున్నది.

"ఇత్యేవ మృషిభి ర్గీతం సామవేద సముద్భవమ్,
సప్తరూప మతో జాతం గీతజాతం పురా కిల"

అమరకోశ వ్యాఖ్యాత యగు క్షీరస్వామి నాట్యవర్గలో నుదాహరించిన స్వరస్థానవిషయక మైన యీ క్రిందిశ్లోక మిందలిదే.

"నృణా మురసి మంద్ర స్తు ద్వావింశతివిధో ధ్వనిః
స ఏవ కంఠే మధ్యః స్యా త్తారః శిరసి గీయతే"

దీనిని బట్టికూడ నీ గ్రంథము దత్తిలమునికృతమే యని విశ్వసింపఁదగి యున్నది. ఇందు, స్వరగ్రామ మూర్ఛనాస్థాన వృత్తిజాతి వర్ణాదులగు బహువిధ సంగీతశాస్త్ర విషయములు విశదీకరింపఁ బడినవి.

'గీతం వాద్యం తథా నృత్యం త్రయం సంగీతముచ్యతే' అనునది సంగీత లక్షణము[1]. ఇందు నృత్యము వాద్యానుగము, వాద్యము గీతానువృత్తి. అందుచే గీతము ప్రధాన మగుచున్న దని సంగీత రత్నాకర కారాదుల నిర్ణయము. పితామహుఁడు సామవేదమునుండి తొలుత గీతమును గ్రహించెనని వారి విశ్వాసము. గీత మనాదిగా నెల్లలోకముల వారిచేఁ గూడఁ బ్రేమింపఁబడుచు వచ్చినదని పౌరాణిక మతము. బ్రహ్మయు నాది విష్ణువును సామగానలోలురు. పార్వతీపతి గీతనృత్య ప్రియుఁడు. రాధాకృష్ణుఁడు వేణుగానరతుఁడు. సరస్వతి వీణాసక్త. ఇంతయేల? అజ్ఞాతవిషయాస్వాదు లయ్యు ఫణిమృగబాలురుగూడ గీతము శ్రుతిగోచర మైనం తనే తన్మయచిత్తులై పరవశత్వమున నానందింతురుగదా! ఇఁక నట్టి సంగీతము మహిమ వేఱ పొగడవలెనా? 'ధర్మార్థ కామమోక్షణా మిద మే వైకసాధన' మ్మనుశార్ఙ్గ దేవునివచన మెంతయు నియ్యెడ సముచితము. లోకములో నాదము నుండి వర్ణమును దానినుండి పదమును దానినుండి వాక్యమును దానివలన వ్యవహారమును సిద్ధము లగుచున్న వనుట యనుభవసిద్ధమే కావున, జగ మంతయు నాదాధీన మనుట స్పష్టము. అట్లే గీతము నాదాత్మకము, నాదవ్యక్తియే వాద్యమునకు మూలము. ఈ గీత వాద్యములు రెంటిని నృత్య మనుగమించును. అందుచే నీ మూఁడును నాదాధీనము లనుటయు విదితము. అట్టి యీనాదము, ఆహతము అనాహతము నని ద్వివిధము. దీనివలన శ్రుతియు దానివలన స్వరమును దాని వలన రాగమును దానివలన గీతము నుత్పన్నము లగును గావున గీతమునకు నాదమే యాత్మ యనియు, మూలాధార మనియుఁ దఁపఁబడు చున్నది. తదాత్మక మైన గీతము నధికరించియే సంగీతశాస్త్ర మావిర్భవించినది. ఆ గీతమునకు వాద్య నృత్తములు సహకారులు, అందుచే నీ మూఁడును సంగీతశాస్త్రమున కవలంబనము లైనని.

సంగీతము, మార్గము దేశి యని ద్వివిధము. విరించిప్రోక్తమై సదాశివుని యెదుట భరతాది ప్రయుక్త మైనది మార్గమనియు, ఆయా దేశముల జనులకు హృదయరంజకమై వ్యాపించినది దేశి యనియు సంగీతలక్షణ కర్తలమతము. గీత వాద్య నృత్తాత్మకమైన యీ సంగీతమున గీతము ప్రధానముగా, రాగవర్ణనిరూపణము రాగసాగరము సంగీత దర్పణము సంగీతవిషయము మొదలుగా బహు గ్రంథము లుత్పన్నము లైనవిగాని, వానిలో సంగీత రత్నాకరమునకు భరతఖండ మంతటను

---

1. గాంధర్వం త్రివిధం గీతవాద్యనర్తనభేదతః. నాట్యచూడామణి. సోమనార్యమతము.

ప్రాచుర్యము హెచ్చినది. దీనికర్త శార్ఙ్గదేవుఁడు. ఇతఁడు కాశ్మీరదేశమునుండి దక్షిణాపథమునకు వలసవచ్చిన భాస్కర పండితుని పౌత్రుఁడు. సోఢలదేవుని పుత్రుఁడు. సింఘణ భూపాలుని యాస్థానములోని వాఁడు. యాదవ వంశీయుఁడైన యీ రాజు దౌలతాబాదను దేవగిరి నగరము రాజధానిగా శాలివాహనశకము ౧౧౩౨–౧౧౬౮ నడుమ రాజ్యము చేసినవాఁ డగుటచే శార్ఙ్గదేవుఁ డతని సమకాలి కుఁడై క్రీ. శ. ౧౨౧౦ ప్రాంతమున నీగ్రంథము రచియించె నని విశద మగు చున్నది.ఇది,స్వరరాగ వివేక ప్రకీర్ణక ప్రబంధ తాల వాద్య నర్తననామకములైన యేడ ధ్యాయముల మహాగ్రంథము. చతురకల్లినాథ విరచిత కలానిధి వ్యాఖ్యతో, పూనా నగరమున ముద్రిత మైన దీనికి, సింహభూపాలుఁడు కుంభకర్ణ నరేం|దుఁడు గంగా రాముఁడు హంసభూపాలుఁడు నను నలుగురును సంస్కృతవ్యాఖ్యలు రచియించి నట్లు తెలియుచున్నది. మఱియు హిందీభాషలో నొకవ్యాఖ్యయు, తెలుఁగున రెండు వ్యాఖ్యలు నున్నవని యందురు. ఒక తెలుఁగు వ్యాఖ్యతోడి యీ పుస్తకము మద రాసు ప్రాచ్య పుస్తకాలయ పట్టికలోఁ గనవచ్చుచున్నది. దీనినిబట్టి యీ గ్రంథము సార్వ|తికమై సకలరసిక హృదయాహ్లాదకారి యైనదని స్పష్టమగును.

శార్ఙ్గదేవుఁడు, సంగీతవిశారదులగు పూర్వుల మతపయోనిధిని మథించి యందలి సారమునే యీ గ్రంథముగా రచియించు చున్నానని ప్రతిజ్ఞచేయుచు, శివాసదాశివ బ్రహ్మ రంభార్జున నారద తుంబురు విశ్వావసు ప్రముఖులను బేర్కొనుట యెటున్నను, భరత కశ్యప మతంగ యాష్టిక శార్దూల కోహల విశాఖిల దన్తి ల కంబల మాతృగుప్త స్వాతి గుణ బిందురాజ క్షేత్రరాజ రాహల రుద్రట భోజరాజ పరమర్ది సోమేశ జగదేక మహేశ్వరాదుల ననేకులఁ బేర్కొనుట చూడ సంగీత విషయమున వీరి మతములు కల వని తెల్ల మగుచున్నది. మఱియు, రుద్రభట్టు (క్రీ. ౬౦౦) రచియించిన యెనిమిదివేల గ్రంథముతోడి స్వరనిర్ణయమును, చాళుక్య వంశ్యుఁడైన ప్రతాప చక్రవర్తి (క్రీ. ౧౦౦౦) నిర్మించిన సంగీత చూడామణియు, నాన్యదేవుఁడు మిథిలాపురరాజు (క్రీ. ౧౧౦౦) రచించిన సరస్వతీ హృదయాలం కారమును, బెల్లాముని వాసియు జైనపండితుఁడు నగుపార్శ్వదేవుఁడు (క్రీ. ౧౨౬౦) వ్రాసిన సంగీత సమయ సారమును, నారదుఁడను నొక కవి (క్రీ. ౧౩౦౦) కల్పించిన సంగీత మకరందమును, మీవాఁడు దేశ మేలిన కుంభకర్ణుని (క్రీ. ౧౪౬౦) యొక సంగీత కృతియు, అళియరామరాజు సేనా నాయకుఁడైన బయకారరామామాత్యుఁడు (క్రీ. ౧౫౫౦) రచియించిన స్వరమేలకలానిధియు, రఘునాథరాయని గురువైన గోవింద దీక్షితుని (క్రీ. ౧౫౮౦) కృతియు, ఇట్లే యింక ననేకములును

సజీవములై యున్నవి, పై వారిలో సంగీతాకర సూరి బిరుదాఙ్కితుఁడగు పార్శ్వ దేవుఁడు "మీ మాంసాది సకల శాస్త్రములచేఁ గూడ గమ్యుఁడు కాని శంకరుఁడు గీతముచే గమ్యుఁ డగును. పారాశర్యాది సకలస్మృతి కర్తలు గూడ గీతమే మోక్షద మనిరి" అనుచు సంగీతము సర్వోత్తమ మని ప్రశంసించి యున్నాఁడు. పది యధికారములతోడి యితని గ్రంథమున స్వరరాగనృత్తవాద్యతాలాది విషయ ములు సవిమర్శముగా నిరూపింపఁబడినవి.

రెండవది యగువాద్యము ప్రధానముగా మృదంగలక్షణ తాల లక్షణ తాలాధ్యాయ తాలవిషయ తాలప్రకరణ తాలదశప్రాణ ప్రకరణాది గ్రంథములు పెక్కు పుట్టినవి. ఇందు తాలలక్షణము కోహలుఁడు రచియించినట్లుగా దాని వ్యాఖ్యాత యీ క్రింది విధముగాఁ జెప్పియున్నాఁడు.

"ఇహ ఖలు సకలభరత పండిత మండలా ఖండల సకలభరత ప్రవర్తక శిఖా మణిః కోహలాచార్యనామకః... తౌర్యత్రికోపకారాయ...తాలస్వరూపం ప్రతిపాద యితుకామః చికీర్షితం ప్రతిజానీతే" ఇత్యాది. ఇది గాక మఱియొక తాలలక్షణము గూడ నర్వాచీన మైనది కలదు.

తాలము వాద్యముకంటె భిన్నమై తౌర్యత్రికమున సహాయకారి యని తాల శాస్త్ర వేత్తల మతము. నృత్తగీత వాద్యములు తాలము లేక శోభింపవు. కావునఁ దాలస్వరూపము ముందెఱుఁగవలె నని వారందురు. ఇది నిజమైనను దీనిని ప్రకరణ వశమున వాద్యమునఁ జేర్చితిని.

మూఁడవది యగునృత్తము సంగీత గ్రంథములం దంతటను ప్రశంసింపఁ బడినను దానింగూర్చి కూడ, అభినయ దర్పణము అభినయ శాస్త్రము నాట్యచూడా మణి నాట్యకలానిధి నృత్తతాల లక్షణము భరతార్ణవము భరతార్థచంద్రిక మొద లగు ననేక గ్రంథము లుదయించినవి. ఇవి యన్నియు భరతనాట్య శాస్త్రము ననుస రించినవే కాని స్వతంత్రములు కావు. శార్జదేవుఁడు నృత్తతాలకపూర్తన మను గ్రంథమును గూడ రచియించినట్లు కనఁబడుచున్నది. నర్తనము, నాట్యనృత్య నృత్తభేదమునఁ ద్రివిధ మని తల్లక్షణవేత్తల మతము. దశరూపక కర్తకూడ 'అవ స్థానుకృతి ర్నాట్య' మిత్యాదిగా నీమూఁడింటికి వేఱుగా లక్షణములు నిర్వచించి యున్నాఁడు. మఱియు,

ఆంగి కాహార్యక వాచిక సాత్త్విక భేదమున నభినయము చతుర్విధమను విషయమున నాట్య గ్రంథకర్తల మతము లేకీభవించు చున్నవి గాని, సంయుతా

సంయుత సంకర హస్తములను జూపుటలో నభినయశాస్త్ర భరతార్ణవాదులకు మత భేదములు కలవు. ఆభేదము లన్నియుఁ గాలక్రమమున నభినయకల వృద్ధి గాంచు టలో దేశభేదమునుబట్టి వచ్చిన వని తెలియఁగలదు. ఇట్లు గాంధర్వవిద్య భరత ఖండ మంతట ననాదిగా వ్యాపించి పరమాత్మ జ్ఞానమునకు సంగీతము సాధన మనెడిఖ్యాతి వహించుటయే కాక దేశభేదమును బట్టి రాగస్వరకల్పన తాలలయాదు లందు శాఖోపశాఖలుగా విజృంభించినది. సంగీతవిషయ మను గ్రంథము రాగములు ౭౨ అని మాత్రమే నిరూపించి కనకాంగీ రత్నాంగీ ప్రముఖములైన వాని నామము లెల్లఁ బేర్కొన్నది కాని, సంగీత రత్నాకరము ద్వితీయాధ్యాయమున రాగభేదము లపారముగాఁ జూపి వాని లక్షణములు విశదీకరించియున్నది. అందు నిందును గూడఁ బేర్కొనఁబడిన యనేక రాగములు దక్షిణ కర్ణాటాంధ్రదేశములలో వినఁ బడవు. దీనినిబట్టి రాగము లాయా దేశీయులు ప్రేమించు గీతముల నాశ్రయించి వాడుకలోఁ బెరిఁగిన వని తెలియవచ్చును. ఇఁక భావప్రకాశనమును గూర్చి రెండు మాటలు,

"అర్యావర్త్త దక్షిణభాగమున మేరూత్తరమను జనపదమున మాతరపూజ్య గ్రామమున నివసించునట్టి యష్టాదశ విద్యాపారంగతుఁడగు భట్టగోపాలుఁడు సంతా నార్థియై శారదాదేవి నారాధింపఁగా నొకపుత్రుఁ డుదయించెను, అతనిపేరు శారదా తనయుఁడు, అతఁడు వేదవేదాఙ్గవిద్యలు నేర్చి యొకచైత్ర మాసోత్సవమున శారదా లయమున కేఁగి యామెచెంతఁ గూర్చుండి భావాభినయకోవిదు లగునటు లభిన యించు ముప్పది విధముల రూపకములను జూచి 'అమ్మా· నాకు నాట్యవేదము దయచేయు' మని యాచించెను. అపుడా దేవి నియోగమున నాట్యశాలాపతి యగు దివాకరుఁ డనువిప్రుఁడు, గౌరీశంకర వాణీ బ్రహ్మ వ్యాసాగస్త్య నారద భరతాదుల నాట్యమతము లన్నియు నుపదేశించెను. అంత శారదాతనయుఁడు నాట్యవేదుల హితార్థమై భావభావ భేదనాయికానాయక భేదశబ్దార్థసంబంధ భేదనాట్య భేదనాట్య ప్రయోగభేదాదిరూపమున దశాధికారములుగా భావప్రకాశన మనుమహాగ్రంథము రచియించెను" అని భావప్రకాశావతారిక చెప్పుచున్నది. చాలవఱ కభినవ గుప్తా చార్యుని మార్గ మవలంబించి నాట్యవేదమునకు సంబంధించిన యెల్లవిషయములు విశదీకరించిన యీ శారదాతనయుఁడు క్రీ. శ. పన్నెండవ శతాబ్ది మొదటిభాగములోని వాఁడని తలపఁబడుచున్నది. నాట్యవేదవేత్త యుత్తరదేశమున ఖ్యాతి వహించిన యుత్తమాలంకారికుఁడైన యీ శారదాతనయున కీడై తరువాత దక్షిణదేశమున శారదామూర్తిగా నవతరించి దక్షిణాపథమును సంగీత రసామృతమున ముంచిన

మహనీయుఁడు త్యాగరాజే. ఇతనికృతు లాంధ్రము లయ్యు ద్రవిడ కర్ణాట త్రిలింగాది దేశములలో సంగీత సారస్వతమున నగ్రస్థాన మధిష్ఠించి యున్నవి.

శిల్ప వేదము

గాంధర్వ వేదమువలె నిది యిపుడు చతుష్షష్టికలలలోఁ బరిగణింపఁబడు చున్నను, తొల్లి యుపవేదముగా నే గణన కెక్కినది, దీనికి స్థాపత్యవేద మను నామాంతరము కలదు, ప్రాచీనుల శిల్పకల మిక్కిలి శాస్త్రసమ్మతమై హృదయంగ మముగా నుండెడి దనుటకుఁ బురాణాదులఁ గనఁబడు పురగ్రామతటాకా రామదేవాల యాది నిర్మాణ వర్ణనలే కాక, మహింజోదారో మొదలగు పురాతన భ్రష్టపురాదుల లోని విచిత్రవస్తు సంతతియు సాక్ష్యమిచ్చు చున్నది. ఇంత యేల? తొమ్మిది యద్భుతములలో నొకటిగాఁ బ్రశంసింపఁబడుచు నేఁటికిని సకల ప్రపంచమున కచ్చెరువు గొలుపుచున్న తాజ్‌మహలు శిల్పము, ప్రాచీనుల నిరుపమాన నిర్దిద్ర నిర్దుష్ట శిల్పకలా కౌశలమున కంతోదాహరణమై ప్రత్యక్ష మగుచుండ నిఁక బురాత నార్యులశిల్ప విజ్ఞానము సర్వాతిశాయి యనుట కెవ్వరు శంకింతురు? అట్టియిది ఛాందోగ్యోప నిషత్తునం దష్టాదశవిద్యలలో, దేవజనవిద్య యనుపేర నృత్తగీత వాద్యములతోఁ దుల్యముగాఁ బ్రశంస కెక్కినను, ఈ విజ్ఞానముతోడి ప్రాచీన గ్రంథములు మాత్రము కనరావు. దృగ్గోచరము లగుచున్న కొన్ని గ్రంథములు ప్రాచీనమని నిర్మితములుగా భ్రాంతి కొలుపుచున్నను, అవి పూర్వులపేర నర్వాచీనులు రచియించినవి గాని పురాతనములు గావని వాని స్థితిగతులే తెలుపుచున్నవి. అందుచే శిల్పసారస్వతము నం దేగ్రంథ మాద్యమో నిర్ణయింప వీలుపడ కున్నది. అయినను, దొరకిన ప్రమాణ వచనములను బట్టి దీని యుత్పత్తి మార్గము లవలోకింతము.

"పూర్వము త్రేతాయుగమున మహోన్నతము మహావిశాలము నగు శరీర ముతో నొక మహాభూత మావిర్భవించి తిరుగఁజొచ్చెను. దానిని జూచి దేవతలు భయపడి బ్రహ్మదేవుని శరణుచొచ్చి ప్రార్థించిరి. అతఁడు వారి కభయమిచ్చి, ఈ పురుషుని బట్టుకొని తలక్రిందుగాఁ బడవేయుఁడనెను. వారట్లు గావించిరి. వాఁడే వాస్తుపురుషుఁడు. బ్రహ్మసృష్టుఁడు. అతఁడు భాద్రపదకృష్ణ తృతీయాశనివాస రమునందు కృత్తికా నక్షత్రమున జన్మించినవాఁడు. వాఁడట్లు దేవతలచేఁ బీడింపఁ బడి బ్రహ్మను స్తుతించుచు, నిరపరాధుఁడను రక్షింపు మని కోరెను. అపుడు బ్రహ్మ ప్రసన్నుఁడై నిన్నుఁబూజింపక యెవరు గ్రామపురగృహారామదుర్గాద్యారం భము గావింతురో వారికి సిరి యబ్బదు. వారియుద్యమము కొనసాగదు. నిన్నుఁ బూజించినవారియత్నము ఫలించును. అని వర మిచ్చెను. అట్టి వాస్తుపురుషుని

గూర్చి తెల్పునది వాస్తుశాస్త్రము. ఈ శాస్త్రము బ్రహ్మవల్లనే తొలుత వెలసినది. పురాతనమైన దీనిని శంభువు పరాశరునికి, అతఁడు బృహద్రథునికి, అతఁడు విశ్వకర్మకుఁ గ్రమముగా నుపదేశించిరి. బహుభేదయుత మైన యీ శాస్త్రమును లోకహితార్థమై విశ్వకర్మ ప్రకాశింపఁ జేసెను. అదే విశ్వకర్మ ప్రకాశము, లేక వాస్తుశాస్త్రము" అని విశ్వకర్మ ప్రకాశావతారిక చెప్పుచున్నది. ఆ గ్రంథమునందే త్రయోదశాధ్యాయము తుద "గర్గుఁడు పరాశరునికి, అతఁడు బృహద్రథునికి, అతఁడు విశ్వకర్మకును గ్రమముగా నీ శాస్త్ర ముపదేశించినట్లు కనఁబడుచున్నది. ఇది యిట్లుండ—

వివిధశిల్ప విద్యారహస్యములను శివుఁడు కాశ్యపుని కుపదేశించినట్లుగా, కాశ్యపీయ మనఁబడెడి యంశుమద్భేద మను గ్రంథము తెలుపుచున్నది. ఇది గాక, మయమత మనుపేర వాస్తు శాస్త్రమును మయుఁడు రచించినట్లుగా ముప్పది యాఱధ్యాయముల గ్రంథమును, మను నిర్మితముగా నొక వాస్తులక్షణమును, మానసార రచితముగా నొకవాస్తుశాస్త్రమును, అగస్త్య విరచితముగా నొక శిల్పశాస్త్రమును, గనవచ్చుచున్నవి. సనత్కుమారుఁడు తనపేర గృహ వాస్తువు నిర్మించినట్లుగా సనత్కుమారసంహిత యను చిన్నపుస్తక మొకటి కనఁబడుచున్నది. ఇది గాక, పరాశరమునికృత కృషిపద్ధతి, నీలకంఠభట్టువిరచిత కుండోద్యోతము, విశ్వనాథదేవ నిర్మితకుండమండపకౌముది. నరహరిభట్టవిరచిత మండపకుండమండనము, వితలదీక్షిత ప్రణీతకుండసిద్ధి, విశ్వనాథ ద్వివేదిరచిత కుండరత్నాకరము మొదలగు శిల్పశాస్త్ర గ్రంథము లింకను గలవు. వీనిలో నర్వాచీన కృతులనుగూర్చి యాలోచింపఁ బనిలేదు కాని, విశ్వకర్మాది నిర్మితములుగాఁగనవచ్చునవి తత్తన్నిర్మితములా యనునది మాత్రము సందిగ్ధముగా నున్నది. కానిండు. ఈ గ్రంథముల ప్రాచీనత యెట్టి దైనను, వీనియంతలి వాస్తుశిల్ప విజ్ఞానము మాత్ర మతిప్రాచీన మని, ఆరుణకేతుకచిత్యమందలి పురీరథాదివర్ణనములును, వాల్మీకి రామాయణమందలి మను నిర్మితాయోధ్యావర్ణనాదులును, మహాభారతమందలి మయసభాది వర్ణనలును, విష్ణుపురాణాదులలోని వివిధశిల్పవర్ణనలు నేకగ్రీవముగా సాక్ష్య మిచ్చుచున్నవి. అందుచే శిల్పవేద మథర్వసంహిత కుపవేదమనెడి చరణవ్యూహాదులయభిప్రాయము సముచితమే యనవచ్చును. ఇట్లు పురాతనమైన యీ వాస్తుశిల్పవిజ్ఞానమునుగూర్చి పైగ్రంథములవల్లఁగొన్ని విశేషవిషయము లీ క్రిందివిధముగా దెలియవచ్చుచున్నవి.

వాస్తుశిల్ప విజ్ఞాన విషయమునఁ బురాతనసంప్రదాయసిద్ధమై తొలుత గర్గమత ముదయించినది. దానినిబట్టి విశ్వకర్మ మతమును మానసార మతమును

బుట్టినవి. ఇందు మానసారమత మతివిశాలము. ఇవియును వీనింబోలియు నభినవ లక్షణములు కొన్నికలదియు నగు మానవ మతమును దొల్లి యుత్తరహిందూదేశ మున నెక్కువగా వ్యాపించినవి. పైవాని కించుక భిన్నమార్గములు త్రొక్కిన మయమతాగస్త్య మతములు సంపూర్ణ లక్షణ లక్షితములై దక్షిణ హిందూ దేశ మున హెచ్చుగా వ్యాపించినవి.

మానసారము ౭౨ అధ్యాయముల గొప్ప గ్రంథము. మానసారుడను ముని రచియించిన దగుట నీ వాస్తు గ్రంథమున కీ పే రబ్బినది. భూ పరీక్షా శంకు స్థాపన గృహరాజగృహగ్రామపురదేవాలయాది నిర్మాణ విధాన మితరగ్రంథములందు వలెనే యిందు నున్నది గాని, యిందలి విషయవివరణ మసామాన్యము. బౌద్ధజైన లక్షణ వర్ణములనుబట్టి యిది యర్వాచీన మనఁదగియున్నను, ఋషి దేవ రాజ మానవాది లక్షణ విశేషములను విశదీకరించుచుఁ బ్రపంచ విజ్ఞానమున కాకరముగా నున్న దనుటయే దీని మహత్త్వమునకు గుర్తు. ఇది గాక, సమరాంగణ సూత్రధార మను మఱియొక మహాగ్రంథము క్రీ. ౧౦౫౪ లో బరోడా సంస్థానమువారు ప్రకటించినది కనవచ్చు చున్నది. అధ్యాయాంతముల నున్న "మహారాజాధిరాజశ్రీ భోజదేవ విరచితే సమరాఙ్గణసూత్రధారాపరనామ్ని వాస్తుశాస్త్రే —" ఇత్యాది గద్యము లనుబట్టి ౮౩ అధ్యాయముల యీ గ్రంథమును[1] ధారానగరాధీశుఁడును సరస్వతీ కంఠాభరణాది బహు గ్రంథకర్తయు నగు భోజమహారాజు రచించినట్లు తెలియు చున్నది. ఇది. మొన్నటివఱకును లోకముకంటఁ బడకుండుటచేతను, భోజుని యితరగ్రంథములందు పేర్కొనఁబడకపోవుటచేతను, ఇతరకవు లేసందర్భమందును దీనిని స్మరింపకపోవుటచేతను, ఇది భోజునిది కాదేమో యనియు, పై గద్యమును గ్రంథ ప్రశస్తికై లేఖకు లెవరో కల్పించియుందు రనియుఁ గొంతటికిఁ దోఁచ వచ్చును గాని, పై కారణాభాసములు తప్పఁ బ్రబల మైన కారణము లేవియు నిది యితనిది కా దనుటకుఁ గనరావు. కావున నిప్పటి కిది యితనిదే యని విశ్వసింప వలసియున్నది. అది గాక విద్వత్కవియు విద్వత్కవి శేఖరాశ్రయుఁడు నగునితఁ డీకృతి రచియించె ననుటయు నబ్బురము కాదు. విశ్వకర్మ ప్రకాశము ననుసరించిన యీ కృతి యన్నివిధముల మానసారమునుగూడ మించిన దనవచ్చును. ఇందు రమారమి రెండువేల విషయము లున్నవి. భాష మిక్కిలి మృదువు నిర్దుష్టము. శైలి సరళము. మొదటి యేడధ్యాయము లందును ఖగోళ భూగోళ విజ్ఞాన ముపదే శింపఁబడినది. అచ్చటినుండి భూపరీక్షాది వాస్తు విషయములు సంపూర్ణముగా

---

1. అచ్చుపడినది. ఇంకను గొన్ని యధ్యాయములు మిగిలియున్నట్లు తెలియుచున్నది.

వివరింపఁబడినవి, ఇంత యేల? ఇందు తెలుపఁబడనివాస్తు శిల్పవిషయము లేదను కంటె దీని సర్వంకషత్వమును వేఱుగాఁ జెప్ప నక్కఱ లేదు. పూర్వోక్తము లయిన మహాగ్రంథములలోని యాయాభాగములను దీసి శిల్పరత్న మనుపేర ఁగ అధ్యాయముల గ్రంథమును, కేరళ దేశీయుఁడగు కుమారకవి సమకూర్చెను. ఇవి గాక, కీ॥ ౧౪౧౯-౧౪౬౯ నడుమ మేదపాటపురము పాలించిన కుంభకర్ణ (కుంభో) రాజు నాస్థానములోని వాఁడగు మండనుఁ డనుకవి ప్రాసాదాది నిర్మాణము నధికరించి నిర్మించిన రాజవల్లభ మండన మనువాస్తుశాస్త్ర గ్రంథ మొకటి కలదు. అది విశ్వకర్మ మతము ననుసరించినదే. ఆంధ్రులలో, కనుపర్తి బసవాచార్యుఁడు రచించిన విశ్వవిద్యా భరణము శిల్పకారువిధులను, విశ్వకర్మకులజుల రథకారాది శాఖలను విశదీకరించుచు శిల్పశాస్త్ర గ్రంథములలో గణన గాంచినది. ఇది గాక గన్నమాచార్యుఁడు పెద్దనాచార్యుడుఁ గార్లపాట లక్ష్మణాచార్యుఁడు మొదలగువారు మయమతము ననుసరించిన వాస్తుగ్రంథములు కొన్నిటికిఁ దెలుఁగుటీకలు నిర్మించిరి. దీనిని బట్టి, మయమత మాంధ్రదేశమున నెక్కువగా వ్యాపించిన దని తెలియఁగలదు.

ఇట్లు గ్రామపుర దుర్గారామాది నిర్మాణమున భరతఖండమునకు సౌందర్యము తెచ్చిన యీ శిల్పవాస్తువిద్య యీ కాలమున వాడుకలో లేనిమాట వాస్తవమే కాని, దానివాసన నేఁటికిగూడఁ గొంచె మేని హైందవుల హృదయముల నంటి యుండక పోలేదు. అయిన నేమి? రాజావలంబనమును, ప్రజాదరణమును లేక దీనికిఁ జెందిన గ్రంథములు గూడ నెన్నో స్వదేశమునకు దూరములై విదేశపుస్తకాలయముల నిద్రించుచున్న వనుట విచారకరము. ఇఁక వీనిని విడిచి సంస్కృత కవితాకల్పలతా మూలము లనఁదగి జగదేకపూజ్యము లైన రామాయణ మహాభారతము లవలోకింతము.

ఇది శ్రీహరితసగోత్ర పవిత్ర మల్లాది వెంకమాంబా స్త్రీరామావధానిపుత్ర సూర్యనారాయణశాస్త్రి పరిణీతమైన
సంస్కృత వాఙ్మయచరిత్ర ద్వితీయభాగమగు
లౌకిక వాఙ్మయ చరిత్ర యందు
ప్రథమాధ్యాయము,

ద్వి తీ యా ధ్యా యము

రా మా య ణ మ హా భా ర త ము లు

ఇవి యెప్పటివి ? వీనిలో నేది ముందు ? ఏది వెనుక ? అను విషయముల ననేక లనేకవిధములఁ జర్చించి వారివారికిఁ దోఁచినట్లు సిద్ధాంతీకరించి యున్నారు. అందుఁ గారణ మిదమిత్థ మనఁదగిన ప్రబలప్రమాణములు లేకపోవుటయే. ఇపుడు వారిచర్చ లన్నియు గ్రహించి పరామర్శించుట యనావశ్యకము. మనకు లభించిన యాధారములనుబట్టి వీని పౌర్వాపర్యాది విషయములు తెలిసికొందము.

ఇతిహాసము సంహిత ఆఖ్యానము, అను నామము లీరెంటికిని వీనియందే లభించుచున్నవి. జయ మనుపేరు రామాయణమున లేదుకాని, భారతమువలెనే యిదియును, అష్టాదశ పురాణములుఁగూడ జయసంజ్ఞకల వని భవిష్యత్పురాణము చెప్పుచున్నది[1]. విశేషించి రామాయణ మాదికావ్య మార్షము వేదసమ్మితము. భారత మార్షము పంచమవేదము. ఏకనాయక మగు రామాయణము పరిక్రియ యనెడి యితిహాసము. బహునాయక మైన భారతము పురాకల్ప మనెడి యితిహాసము[2]. ఆ కథ త్రేతాయుగములోనిది. అందలి నాయకుఁ డవతారపురుషుఁ డైన శ్రీరాముఁడు. ఈ కథ ద్వాపరాంతమునాఁటిది. కలియుగమున ౬౫౩ సంవత్సరములు గడచినంతఁ గురుపాండవు లుదయించిరని రాజతరంగిణీమతము. ఇందలి కథా ప్రవర్తకుఁడు శ్రీరాముని తరువాతి యవతారపురుషుఁ డగు రామకృష్ణుఁడు. ఇది, యిట్లుండ, సప్తమహర్షులలోని అత్రి భరద్వాజ వసిష్ఠ విశ్వామిత్రులకు రామ కథతో సంబంధము కలదు గాని, ఆ ప్రాచీన మహర్షులలో నొకరిని భారత ప్రధాన కథతో సంబంధములేదు. మఱియు, ఉత్పత్తిక్రమమునుబట్టి యేకనాయక కావ్యము ముందు పుట్టుటయు, బహునాయక కావ్యము దానిమీఁదిపెంపుగాఁ దరువాతఁ బుట్టుటయు సహజము. అట్లే మొట్టమొదటికథ సరళముగా నుండుటయు, తరు

---

1. అష్టాదశ పురాణాని రామస్య చరితం తథా,
   కార్ష్ణో వేదఃపంచమ శ్చ యం మహాభారతం విదుఃఁ,
   జయేతినామ్నా త్వేతాం స్తు ప్రవదంతి మనీషిణఃఁ.
2. పరిక్రియా పురాకల్ప ఇతిహాసగతి ర్ద్విధా.
   స్యాదేక నాయకా పూర్వా, ద్వితీయాబహునాయకా ; కా. మీ

వాతికథ తికమకలుగా నుండుటయుఁగూడ సాజమే. దీనికిఁ దగినట్లుగా శ్రీరాముఁడు ధర్మనిష్ఠయే కాని, తనచర్యయందు రాజనీతిజ్ఞత చూపినవాఁడు కాఁడు. ధర్మరాజు ధర్మవర్తనుఁడయ్యు రాజనీతి పారంగతుఁడై కార్యము నడపినవాఁడు. సీత అయోనిజ, పతియేతక్క నన్యమెఱుఁగని యమాయకురాలు. ద్రౌపదియు నయోనిజ. కాని, పతులకు సమరోత్సాహము కలిగించిన లోకజ్ఞురాలు ధీరురాలు. భరతలక్ష్మణులు మిన్ను విఱిగి మీఁదఁ బడినను, అన్నగారిమాట కడుగుదాఁటని వినయమూర్తులు. భీమార్జునులుగూడ నట్టివారే యైనను, అపు డపుడు కార్యవేగమున మైమఱచి యన్నను దూఱిన మత్సరగ్రస్తులు. అందు ప్రతినాయకుఁడైన రావణునిమూర్ఖత్వము సీతను గొనిపోయి బెదరించుటతో సరిపోయినది. ఇందు దుర్యోధనుని మొఱకుఁదనమో ।ద్రౌపదిని గొప్పువట్టి సభ కీడ్పించి భర్తలయెదుట నామెచీర లొలిపించువఱకును బోయినది. సంగ్రామనియమములు సమయములు వ్యూహాములు రామరావణరంగమున నంతగా లేవు. అవి యన్నియుఁ గురుక్షేత్రమునఁ దలచూపినవి. దానినాఁడు కొంచె మెచ్చుతక్కువగా గాధారణ్యమైన దక్షిణహిందూదేశమున దీనినాఁడు కొంచెము నాగరికతగాంచిన జనపదము లేర్పడినవి. ఇంత యేల ? రామాయణమున నద్భుతవర్ణన లెక్కువ. భారతమున నవి తక్కువ. రామునిది వానరసేన. కురుపాండవులది మానవసేన. అక్కడలేని చతురంగబల మిక్కడ నున్నది. దీనినంతనుబట్టి రామాయణకథ ముం దనియు భారతకథ వెనుక యనియుఁ దెలియకపోవునా ? అయినా, రామకథ పూర్వమే కావచ్చును గాని, రామాయణరచనముకంటె భారతరచనము పూర్వమనెడిమతము మాత్ర మొకటి యున్నది. ఈయభిప్రాయ మావిష్కరించినవారు మఱికొందఱు కూడఁ గలరుగాని, యిం దెక్కువపట్టుదల చూపినవాఁడు వాష్‌బర్న్‌హాప్కిను పండితుఁడు. (E. Wash Burn Hopkin)[1]. కావున నీవిషయము పరామర్శించి యీమత మెంతవఱకు నిలచునో చూతము.

భారతమున రామోపాఖ్యానము కనఁబడుచున్నది కాని, రామాయణమున నేసందర్భమందును భారతప్రధానకథలోని యొకపాత్రము పే రైనఁ గనరాదు. రామచరితమును వాల్మీకిని బేర్కొని యందలి కొన్నిశ్లోకములను భారత ముదాహరించినది గాని, భారతమును గాని తత్కర్తను గాని రామాయణ మెందును స్మరింపలేదు. ఇందుకుఁ గొన్ని యుదాహరణములు :—

---

1. See The Great Epic of India. ch. II.

"భీష్మద్రోణులు ధర్మమునందు దాశరథిరామునికిఁ దీసిపోరు" అని విదురుఁ డనును. [1].

"సర్వే క్షయాన్తా నిచయాఃపతనాన్తా స్సముచ్ఛ్రయాఃసంయోగా విప్రయోగాన్తా మరణాన్తం చ జీవితమ్."

అను రామాయణశ్లోకము భారతమున సరిగా నిట్లే యున్నది [2].

మరియు—

"యథా కాష్ఠం చ కాష్ఠం చ సమేయాతాం మహార్ణవే,
సమేత్య చ వ్యపేయాతాం కాల మాసాద్య కంచన." [3].

"ఆసన్ వర్షసహస్రాణి తథా పుత్రసహస్రిణఃనిరామయా విశోకా శ్చ రామే రాజ్యం ప్రశాసతి." [4].

"దశవర్షసహస్రాణి దశవర్షశతాని చ,
భ్రాతృభి స్సహిత శ్శ్రీమాన్ రామో రాజ్య మకారయత్" [5].

అను రామాయణశ్లోకము లొకటిరెండు మాటలమార్పుతో భారతమునఁ గనఁబడుచున్నవి. "సరే కాని, భారతములోని రామోపాఖ్యానమునే వాల్మీకి తీసికొని విస్తరింపఁజేసి రామాయణము రచియించెననియు, పైశ్లోకములను భారతము నుండియే రామాయణము గ్రహించె ననియు నేల తలంపరాదు" అనెడి యాక్షేప మిక్కడ గలుగవచ్చును. అందుకు సమాధానము :—

స్త్రీవధ యుచితము కా దని రామాయణము చెప్పిన యీక్రింది మాటలను వాల్మీకిపేరెత్తి భారతము గ్రహించియున్నది.

"నహన్తవ్యాఃస్త్రియ ఇతి యద్రబ్రవీషి ప్లవంగమ!"

రా.యు. 81. 29.

"అపి చా యం పురాగీతఃశ్లోకో వాల్మీకినా భువి,
న హన్తవ్యాఃస్త్రియ ఇతి య ద్రబ్రవీషి ప్లవంగమ!"

భా. ద్రో. 143. 68.

---

1. భార, ఆది. 205 అధ్యా.
2. రా. అయో. 105. 16—భా. శాం. 27. 31.
3. రా. అయో. 105. 26—భా. శాం. 28. 37.
4. రా. యు. 131. 103—భా. శాం. 29. 58.
5. రా. యు. 131. 108—భా. శాం. 29. 64.

మఱియు నయోధ్యాకాండములోని యఱువదియేడవ సర్గయందలి 'నారాజకే జనపదే' అనుపాద మారంభముగాఁగల శ్లోకములవిషయము శాంతి పర్వమున ఓఁ, ఓఁ, సర్గలయందు 'యది రాజా న పాలయేత్' అనుపాదము మఱుటముగాఁ గల శ్లోకములఁ గనవచ్చుచున్నది. మఱియు "అరాజకే ధనం నాస్తి నాస్తి భార్యా ప్యరాజకే" ఇత్యాదిరామాయణశ్లోకముల[1]" యర్థమును భారతము గ్రహించి విశదీక రించుచు—

"శ్లోక శ్చాయం పురాగీతో భార్గవేణ మహాత్మనా,
ఆఖ్యానే రామచరితే నృపతిం ప్రతి భారత...
రాజ్య న్యసతి లోకస్య కుతో భార్యా కుతో ధనమ్"[2].

అని రామాఖ్యానమును భార్గవుఁ డైన వాల్మీకిని బేర్కొనెను. ఇంకొకచో రామాయణమును[3] పెక్కుచోట్ల వాల్మీకిని[4] పేర్కొనెను. ఇట్లు భారతార్వాచీ నత్వము తెలియవచ్చుచున్నను, ఈ శ్లోకము లన్నియుఁ బ్రక్షిప్తము లని యెవ రైన ననవచ్చును. కాని, అరణ్యపర్వమునఁ గొంత యర్వాచీన మనియు శాంత్యాది పర్వములు కొన్ని తరువాతఁ జేరిన వనియుఁ గొంద ఱూహించినమాట సత్యమే కాని, ద్రోణపర్వము ప్రక్షిప్త మన్నవారు లేరు. అందుచే వాల్మీకిని బేర్కొన్న యందలిశ్లోకము ప్రక్షిప్తమగుట పొసఁగదు. ఇఁక దీని నిట్లుంచి పురాణసాక్ష్యము గైకొందము.

పురాణములు పూర్వపూర్వ మహాయుగ వృత్తాన్త జ్ఞాపకములు స్థలజల మహాపురుషాది మహత్త్వబోధకములు నై యతిశయోక్తి భూయిష్ఠము లైనట్లు కనఁ బడుచున్న వని కొందఱు తలంచుట కలదు కాని, ఆ యతిశయోక్తుల నించుక తొలఁగించుకొని, యందు చొచ్చి నిదానించి పరీక్షించినచో నందు మఱుఁగుపడి యున్న సత్యము కొంత బయటఁ బడకపోదు.

వాఙ్మయ సంబంధముగల వాల్మీకు లిద్దఱుమ్గు రున్నట్లు ప్రబల ప్రమాణ మెందును గనరాదు. అట్లే వాల్మీకికి వేదవిభజనముతో సంబంధ మున్నదనుటకుఁ

---

1. రా. అయో. 67. 11.
2. భా. శాం. 57. 40.
3. రామాయణేఽతివిఖ్యాతః శ్రీమాన్ వానరపుంగవః. భా. అర. 147-11
4. ....వాల్మీకిశ్చ మహాతపాఃశమీక స్సత్యవాక్—భా. సభా. 7-16.
ఋషి ముఖ్యా స్సదా యత్ర వాల్మీకి స్త్వథ కశ్యపః. భా. అర. 85-120
అసితో దేవల స్తాత వాల్మీకి శ్చ మహాతపాఃభా. శాం. 207-4

బురాణవచనములు తప్ప రామాయణమం దేమియు నాధారము కనరాదు. కాని, వాల్మీకియే రామాయణకర్త యనుటమాత్రము నిర్వివాదము.

పరాశరులుముగ్గురు నలుగురును వ్యాసులు పెక్కండ్రును గల రనుటకు వైదిక లౌకిక వాఙ్మయముల ననేకాధారములు కలవు. వేదవ్యాసునికి వేదవిభజనముతో సంబంధ మున్న దని పురాణములు చెప్పుచున్నవి. అతడే పంచమవేదము రచియించె నని భారతావతారిక చెప్పుచున్నది. కాని, వేదవ్యాసుడు లేక వ్యాసుడనునది బిరుదము కాని, యొక ఋషి నామధేయము కా దనియు బురాణములు చెప్పుచున్నవి. ఇపు డే పరాశరుని పుత్రుడైన యే వేదవ్యాసుడు భారతము రచియించెనుప్రశ్న మటుంచి, కృష్ణద్వైపాయనుడనబరగు పారాశర్యవ్యాసుడు భారతము రచియించె నన్న యితరపురాణవచనములను భారతవచనమును గ్రహించి రామాయణ భారతముల పౌర్వాపర్య మవలోకింతము.

పురాణములలో వాయు విష్ణు పురాణములు ప్రాచీనములని కొందఱి మతము. అందు, వేదములను విభజించిన మునులను బేర్కొనుచు, ఇరువదినాల్గవ వేదవ్యాసుడు ఋషుడనియు, ఇరువది యెనిమిదవ వేదవ్యాసుడు ద్వైపాయనుడనియు వాయుపురాణము చెప్పినది[1]. ప్రతిద్వాపర మేకరాశిగా నున్న వేదములను విభజించు మహర్షి వేదవ్యాసబిరుదము వహించు ననియు. ఈవైవస్వతమన్వంతరమున గడచిన యిరువై యెనిమిది ద్వాపరములందు నిరవై యెనమండుగురు ఋషులు వేదవ్యాసబిరుదము గాంచి రనియు జెప్పుచు, ఇరవైనాల్గవ వేదవ్యాసుడు భార్గవుడైన వాల్మీకియనుఋషుడనియు, ఇరువై యెనిమిదవ వ్యాసుడుకృష్ణద్వైపాయనుడనియు, విష్ణుపురాణము చెప్పినది[2]. కూర్మపురాణాదులు కొన్ని ఋషిభార్గవనామములకు బదులుగా వాల్మీకి పేరే చెప్పినవి[3]. ఈ పురాణసంప్రదాయమునుబట్టియు, 'భృగుర్వై వారుణిః' అనుతైత్తిరీయోపనిషద్వాక్యమునుబట్టియు, వరుణవంశమువాడు భృగువంశమువాడు నైనవాల్మీకి యొకడే యనియు, అతడు వేదవ్యాసుడు కూడనై

---

1. పరివర్తే చతుర్వింశే ఋషో వ్యాసో భవిష్యతి....
   అష్టావింశే పునఃప్రాప్తే పరివర్తే క్రమాగతే....
   యదా భవిష్యతి వ్యాసః, నామ్నా ద్వైపాయనః ప్రభుః. పూర్వా. 23. అధ్యా.

2. ఋషోఽభూ ద్భార్గవ స్తస్మా ద్వాల్మీకి ర్యోఽభిధీయతే,
   తస్మా దస్మత్పితా శక్తి ర్వ్యాస, స్తస్మా దహం మునే (పరాశరః)
   జాతుకర్ణో ఽభవన్మ త్తః, కృష్ణద్వైపాయన స్తతః. 3. 3. 11-19.

3. తృణబిందు స్త్రయోవింశే, వాల్మీకి స్తు తతః పరః—

యుండె ననియుఁ దెలియుచున్నది. కృష్ణద్వైపాయనుఁ డను నొక ఋషియు వేద వ్యాసుఁ డైనట్లు తెలియుచున్నది. "ఇఁక వీరే రామాయణ మహాభారతకర్త లనెడిప్రతీతినిబట్టి రామాయణము భారతముకంటెఁ బూర్వమనుట కాక్షేపమేమి?" అని మన మొకవిధముగా వీని పౌర్వాపర్యము నిర్ణయించుకొనుటకు ముందుగా గ్రాంథికమైన ప్రబల ప్రమాణ మొకటి యరయుదము.

శ్రీరాముఁడు రావణుని సంహరించి లంకారాజ్యమున విభీషణునికిఁ బట్టము గట్టినట్లు రామాయణము వర్ణించినదిగదా! సహదేవుఁడు దక్షిణదిగ్విజయ యాత్రకు వెళ్ళినపుడు లంకేశ్వరుఁడు పౌలస్త్యుఁడు నగు విభీషణునివద్దకు దూతను బంపి యతనివల్ల రత్నాదులు కానుకగాఁ బుచ్చుకొనెనని భారతము వర్ణించినది [1]. విభీషణుఁడు పాండవులనాఁటికి లంకాపాలకుఁడుగా నుండెనోలేదో, అది యన్యవిష యము. వర్ణితాంశక్రమమునుబట్టి చూచినను భారతకథ కంటెను దాని రచనము కంటెను రామాయణకథయు దానిరచనమును బూర్వము లని విదిత మగుచున్నది. ఇఁక భారత పూర్వత్వవాదుల ముఖ్యాక్షేపములు కొన్నిటికి మనము సమాధానము చెప్పవలసి యున్నది.

రామాయణము, జనమేజయుని — కురుపాంచాలములను — హస్తినాపుర మును పేర్కొన్నమాటసత్యము [2]. కాని, కురుపాంచాలములు బ్రాహ్మణారణ్యకము లందు కనవచ్చుచుండ, నివి భారతమునాఁడే వెలసినవని కాని, ఈపేళ్ళను భారత మునుండియే రామాయణము గ్రహించిన దని కాని యూహించుట యసంగతము కదా! పోనీ! హస్తినపురస్మరణ మందుమా, కౌరవపాండవులకుఁ బదుమూఁడుతర ములు పూర్వుఁడైన హస్తి యమరాజు నిర్మించిన హస్తి పురమును వాల్మీకి యెఱుఁ గుటకు భారతమే గతి యయ్యెనని తలంచుటకంటె వింత వేఱుండునా? ఇఁక జనమే జయశబ్దప్రయోగ మున్నది. ఈజనమేజయుఁడు కురువంశమువాఁ డని కాని, హస్తి నాపుర రాజని కాని, రామాయణము చెప్పలేదు. దశరథబాణవిద్ధుఁడై మృతుఁ డైన తనపుత్రునిగూర్చి యంధముని విలపించుచు "నాయనా! సగర శైబ్య దిలీప జనమేజయ నహుష దుంధుమారులు పొందినసద్గతిని జెందుము" అని పలికిన

---

4. ప్రేషయామాస రాజేంద్ర: పౌలస్త్యాయ మహాత్మనే.
విభీషణాయ ధర్మాత్మా ప్రీతిపూర్వ మరిందమ:. సభా. 31-75.

1. తే హస్తినపురే గంగాం తీర్త్వా ప్రత్యఙ్ముఖా యయు:,
పాంచాలదేశ మాసాద్య మధ్యేన కురుజాఙ్గలమ్. అయో. 68-13.
యాంగతిం సగరశ్శైబ్యో దిలీపో జనమేజయ:—అయో. 64-43.

సందర్భమున నున్న జనమేజయుఁడు, తక్కిన సగరాదులకుఁ గొంచెము దగ్గఱగా నున్నపురూరవునితరువాత నైదవపురుషుఁడగు జనమేజయుఁడని చెప్పుట యుచితము గాని, ఎపుడో తరువాతఁ గొన్ని వంశలయేండ్లకుఁ బుట్టిన పాండవప్రపౌత్ర జనమేయుఁడని యూహించుట యెంతమాత్ర ముచితము కాదు. కావున నాక్షేపకులయాక్షేపములు పరిహరించుటతో భారతరచనముకంటె రామాయణ రచనమే పూర్వ మని విశ్వసించుచు దీనిని విద్వల్లోకమునకు విడుచుచున్నాను. ఇఁక—

రామాయణభారతముల కాలము

వీనికాలమునుగూర్చి పెక్కండ్రు వ్రాసియున్నారు. నేఁటికిని వ్రాయుచున్నారు. వారిలోఁ గొందఱు వీని నెంతోమీఁదికి లాగిరి. కొందఱు మిక్కిలి దిగలాగిరి. వేదములే మొన్న మొన్నటి వన్న పాశ్చాత్యులివి నిన్నటి వనుట వింత కాదు కాని, జాకోబీ వీబరు మొదలగువారి యభిప్రాయముల నీవిషయమునఁ జర్చించిన మాగ్డోనలు పండితుఁడు, రామాయణము క్రీ. పూ. ఐదవశతాబ్ది కించుక ముందు రచియింపఁబడిన దనియు, భారతము క్రీ. పూ. మూడవశతాబ్దికిని మొదటిశతాబ్దికిని నడుమ రచియింపఁబడి యుండుననియు[1] సిద్ధాంతీకరించుటకుఁ గలహేతువుల నించుక విమర్శింతము.

"క్రీ. పూ. ౩౨౬ లో నుత్తరహిందూదేశముపై దాడి సలిపిన యలెగ్జాండరనుగ్రీకువీరునితో గ్రీకుసైనికులు వచ్చిరి. వారే భారతమున వర్ణింపఁబడిన యవనులు. శకులు పహ్లవులు కూడఁ దత్ప్రాంతముననే హిందూదేశమునకు వచ్చిరి. శకయవనవర్ణనము రామాయణములోఁ గూడఁ గనఁబడును గాని, అది ప్రక్షిప్త మని జాకోబీపండితుఁ డనెను. భారతప్రధానకథలో దుర్యోధనునికి సహాయు లైనట్లున్న యవనుల వర్ణనము ప్రక్షిప్తము కాఁజాలదు. కావున రామాయణ మలెగ్జాండరు దండయాత్ర కావలిది. భారతము దాని కీవలిది." అనునది యితని సిద్ధాంతమందలి సారాంశము. దీనినిబట్టి, అలెగ్జాండరుతో వచ్చి యుత్తరమున నిలిచిన సైనికులకు సంబంధించిన గ్రీకులే భారతములో వర్ణింపఁబడినయవను లని వాదమున కంగీకరించినను, అలెగ్జాండరుతో నే కాక గ్రీకు లంతకు ముందే హిందూదేశమునకు వచ్చినట్లు కనఁబడుచున్నది. క్రీ. పూ. ౫౦౦ ప్రాంతమున డెరయస్ (Darius) అనుపారసీకరాజు దాడివచ్చి పంజాబులోఁ గొంతభాగ

---

2. Sansk. Lit. Ch. X.

మాక్రమించె ననియు, అతనిసేనలో, అయోనియా (Ionia) ద్వీపవాసులు (గ్రీకులు) కొందఱు కల రనియు నొకచరిత్రకారుఁడు వ్రాసియున్నాఁడు [1]. దీనిని బట్టి మేగ్దోనలు తలంపునకు విరుద్ధముగా గ్రీకులరాక, అలెగ్జాండరు దాడిని దాఁటి డెరయస్సుదాఁటివఱకును రెండు శతాబ్దులువెనుకకుఁ బోయినను, భారతములో వర్ణింపఁబడినయవనుఁ లాగ్రీకులైనఁ గావచ్చు ననుట కవకాశము లేకపోలేదు. అందుచే, క్రీ. పూ. పంచమశతాబ్దికి మున్నే యవనశబ్దము వాఙ్మయములోనున్నట్లు చూపించినఁ గాని మేగ్దోనలువాదము పూర్తిగాఁ బ్రతిహతము కాఁజాలదు.

పాణినీయవార్తికకారుఁ డగు వరుచికాత్యాయనుఁడు యవనశబ్ద ముదాహరించి యవనులలిపి యవనాని యని చెప్పియున్నాఁడుగాని [2] అతఁడు పంచమ శతాబ్దిలోనివాఁడే యని యందురు. కాని, క్రీ. పూ. సప్తమశతాబ్ది కావలివాఁడని బహుపరిశోధకులు నిర్ణయించిన పాణిన్యాచార్యులు యవనశబ్ద ముదాహరించి యున్నాఁడు [3]. అతనికిఁ బూర్వుఁడయినశాకటాయనుఁడును యవనశబ్దము వక్కాణించియున్నాఁడు [4]. దీనినిబట్టి డెరయస్సునకు మిక్కిలి పూర్వమే, ఉత్తరహిందూదేశమున యవనజాతి యొకటి యున్నట్లును, దానిలిపి యవనాని యనఁబడినట్లును విదిత మగును. కావున భారతములోనియవనులు, పాశ్చాత్యులు తలంచినట్లు, డెరయస్సుతోఁ గాని, అలెగ్జాండరుతోఁ గాని వచ్చిన అయోనియనులును గ్రీకులును గా రనుట నిజము. కాని, యిక్కడ నొక్కమాట. పూర్వమందు హిందూదేశమున నున్నయవనులను బోలి యుండుటచేతనో మఱెందుచేతనో కాని, అలెగ్జాండరుతో వచ్చి యిందు నిలిచిన గ్రీకులను మనపూర్వులు యవను లనుపేర వ్యవహరించి రనిమాత్ర మంగీకరించవచ్చును. ఇందు కాంగ్లేయులను మొన్న మొన్నటి వరకును మనవారు హూణులని వ్యవహరించుటయే యొక నిదర్శనము. కావున, కాళిదాసాదులు గ్రీకులను యవను లని వాడినను, ఆ గ్రీకులే శాకటాయనాదులు సూచించిన యవనులని భ్రాంతి పడరాదు. అయితే. శాకటాయనాదులు పేర్కొన్న యవను లెవరు? ఎక్కడివారు?

---

1. Cambridge History of India - Vol. I P. 540.

2. యవనా ల్లిప్యామ్.

3. ఇంద్రవరుణ.... యవనమాతులాచార్యాణామానుక్. అష్టా. 4, 1. 49—1. 175.

4, యవనయవాల్లిపిదుష్టే. శా. వ్యా. 1. 3. 56—గణపాఠములో-యవన-శక-చోళ—

భారతకాలమున నుత్తరమందును దక్షిణమందును గూడ యవనుల జాతి నివసించియున్నట్లు కనఁబడుచున్నది[1]. కార్యమునుబట్టి యవి యట్లు పరిగణింపఁబడెనేమో చెప్పఁజాలముగాని, శకజాతి తప్పఁ దక్కినహూణ పారసీక పహ్లవ యవన చీన కాంభోజ చీనకళింగాదిజాతులు కొన్ని మ్లేచ్ఛజాతులుగాఁ జెప్పఁబడినవి. కాని, మ్లేచ్ఛపదమున కపశబ్ద మర్థ మైనట్లు "మ్లేచ్ఛో హ వా ఏష యదపశబ్దః" అని భగవత్పతంజలి వాక్యమునఁ దెలియుచున్నది. దీనినిబట్టి తొల్లి, అపశబ్దము లుచ్చరించువారు మ్లేచ్ఛజాతులుగా గణింపఁబడిరనియు భాషచేతను లిపిచేతను గూడ యవను లట్టి మ్లేచ్ఛజాతులతోఁ జేరినవారనియుఁ జెప్పవచ్చును. ఇందుకు, జుగుప్సార్థకమైన యుధాతువునుండి యవనశబ్దము నిష్పన్నమైనట్లుచెప్పిన పాణిన్యాచార్యుల నిర్వచనముగూడఁ దోడ్పడుచున్నది[2]. ఇది యిట్లుండ, రామాయణము హూణ పారసీక పహ్లవజాతులపే రెత్తలేదు గాని, కాంభోజ యవనశకాదిదేశము లుత్తర దిశలోని వని చెప్పినది[3]. మఱియు, సీత నన్వేషింపఁదగిన పూర్వదిశలోనినదీగిరి పురజనపదాదులు కొన్ని పేర్కొని తరువాత యవద్వీపశోణసముద్రాదులను వర్ణించినది[4]. దీనినంతను బట్టి యవను లను నొకజాతివారు, యవద్వీపమునుండి కాని, మఱియొక ద్వీపమునుండికాని-అది దేశచరిత్రవేత్తలు నిర్ణయింపవలసినమాట[5].. క్రీ. పూ. వెయ్యేండ్లకు మున్నే యుత్తరహిందూదేశమునకు వచ్చి నిలిచినవారనవలెనుగాని, గ్రీకు పారసీక వీరులతో వచ్చి యిందు స్థిరపడిన వారనిమాత్రము

---

1. యవనా శ్చీనకాంభోజా దారుణా మ్లేచ్ఛజాతయః।
   సకృద్గ్రాహాః కులత్థాశ్చ హూణాః పారసికై స్సహ। భీ. పర్వ. 9 అధ్యా.
   అటవీం చ పురీం రమ్యాం యవనానాం పురం తథా. సభా. 31 అధ్యా.

2. యు జుగుప్సాయామ్. చురాది-నన్దిగ్రహిపచాదిభ్యోల్యుణిన్యచః. అష్టా. 3.1.134.
   గణపాఠే. యవనః—

3. కాంభోజా న్యవనాంశ్చైవ శకా నారట్టకా నపి. కిష్కిం. 43 సర్గ.

4. రత్నవంతం యవద్వీపం సప్తరాజ్యోప శోభితమ్
   సువర్ణరూప్యకం చైవ సువర్ణాకరమండితమ్.
   యవద్వీప మతిక్రమ్య శిరోనామ పర్వతః
   తతో రక్తజలం శోణ మగాధం శీఘ్రగామినమ్. కిష్కిం. 40 స.

5. సి. వి. వైద్యాపండితులు చూపిన భరతఖండపటమును బట్టియు, వారి యభిప్రాయమును బట్టియు, గాంధారదేశమునకును, కుభానదికి నుత్తరముగా నున్న యవనదేశమునుండి యవనులు వచ్చినట్లు తెలియవచ్చును. అది సత్యమైనను, వారు, పాణినికాకటాయనులకుఁ బూర్వ మిక్కడికి వచ్చినవారే కాని క్రీ. పూ. 326 ప్రాంతమున వచ్చినవా రనిమాత్రము తలంచుటకు వీలులేదు.

తలంచుట సరి గా దని తేలుచున్నది. కావునఁ బాశ్చాత్యులు నిర్ణయించిన రామాయణ భారతకాల మీ హేతువునుబట్టి యుక్తము కాదనుట నిశ్చయము. ఇంక-అష్టాధ్యాయిలో భారతకథకు సంబంధించిన పరిధానపాత్రముల నామములు కానరావు. కనవచ్చినవాని యర్థ మచ్చట వేఱుగా నున్నది. కావున నిది దానితరు వాతిదే-అన్న యాక్షేప మొకటి యున్నది. కాని, యిది యనాలోచితము. కొన్ని శబ్దములయర్థము వారి కట్లు కనఁబడినదేమో కాని, అనేక సూత్రములందును గణ పాఠములందును గూడ భారతరామాయణములలోని స్త్రీపురుషదేశసంజ్ఞ లనేకములు కనవచ్చుచునే యున్నవి[1]. అదిగాక, రామాయణ భారతములు పాణినీయము తరువాతివే యైనచో దానికి విరుద్ధము లయిన బహు పరియోగములు వాని యందుండియుండవు. వానికాలమున వాడుకలోనున్న కొన్ని శబ్దముల రూపములు పాణినినాఁటికి మాఱి యనుశాసనము గాంచినవి. వానిలో నున్న వట్లే యుండి యాక్షము లనుపేరు గాంచినవి. అందుచే నీవాదము నిలుచునది కాదు. ఇఁక నివి మనుస్మృతికిఁ బూర్వములా పరములా? యనుట విచారణీయము.

రామాయణములో మనువు పే రుండుటయు[2] మనుగీతములుగా రెండు శ్లోకములు కనఁబడుటయు[6] ఆ శ్లోకములు మనుస్మృతిలో నుండుటయు, నిజమే కాని, శరవిద్ధుఁడై తన్ను గర్హించుచున్న వాలికి రాముఁడు రాజధర్మములు తెలుపు సందర్భమున నున్న యాశ్లోకముల స్థితిగతులు పరిశీలింపఁగా నవి వాల్మీకి మనుస్మృతినుండి గ్రహించినవి కా వనుటకుఁ గొన్ని హేతువు లగపడుచున్నవి.

౧. మనుస్మృతికర్త యితర గ్రంథములనుండి కొన్నిశ్లోకములు గ్రహించె ననుటకు నిదర్శనములు కనఁబడుచున్నవి. పెక్కండ్రు పరిశోధకులు నట్లు భావించిరి

---

1. అష్టా. 3. 1. 134, 162,—4. 1. 96, 105, 114, 168—175, 178—
   4. 2, 80, 127, 138, 196,—4. 3. 93, 104,—6. 2. 38. మొద—

2. అయోధ్యాం మనునా రాజ్ఞా నిర్మితాం స దదర్శ హ. అయో. 71–18.

3. శ్రూయతే మనునా గీతౌ శ్లోకౌ చారిత్రవత్సలౌ.
   గృహీతౌ ధర్మకుశలై స్తత్తథా చరితం హరే. కిష్కిం. 18–31.
   రాజభి ర్ధృతదండా స్తు కృత్వా పాపాని మానవాః
   నిర్మలాః స్వర్గ మాయాన్తి సన్త స్సుకృతినో యథా.
   శాసనా ద్వా విమోక్షా ద్వా స్తేనః స్తేయా ద్విముచ్యతే.
   రాజా త్వశాస త్వాపస్య త దవాప్నోతి కిల్బిషమ్.
   రా. కిష్కిం. 18–32, 33,-మనుస్మృతి. అధ్యా 318, 316.

కాని, వాల్మీకి తన రామాయణమున నితరలౌకిక గ్రంథములలోనిశ్లోకములను గూర్చి నట్లు కనఁబడదు. పరిశోధకు లెవ్వరు నట్లు భావించి యుండలేదు.

౨. రామాయణములో రాజధర్మవర్ణనమునం దున్న 'రాజభి ర్ధృత దండా స్తు' ఇత్యాదిశ్లోకములు రెంటిని మనుస్మృతి గ్రహించి యుండఁగా, ఈ విషయము పరామర్శింపని మనుస్మృత్యభిమాని యొకఁడు పైశ్లోకములను మను స్మృతినుండియే రామాయణము గ్రహించిన దని భ్రమపడి "శ్రూయతే మనునా గీతా" అనుశ్లోకము కల్పించి రామాయణమునఁ బైశ్లోకములమొదట నతికి యుండవలెను. లేదా ?

౩. అయోధ్యానిర్మాత యగు మనువు పఠించినవిగాఁ జాటువులై తననాఁటికి వినవచ్చిన పైశ్లోకములను మాత్రము పూజ్యస్మృతికై వాల్మీకి రామాయణమునఁ గూర్చియుండ దానినుండి వాటిని మనుస్మృతి సేకరించి యుండవలెను.

౪. అయోధ్యానిర్మాత యగు మనువుగాని, సప్తమనువులలో నొకఁడుగాని, ఋగ్వేదద్రష్టలలోనిమనువుగాని, మనుస్మృతి రచియించె ననుట సప్రమాణము కాఁజాలదు [1]. కావున వాల్మీకి రామాయణమునఁ బేర్కొన్న మనువే మనుస్మృతి కర్త యనుట పొసఁగదు.

పై కారణములనుబట్టి రామాయణము మనుస్మృతికంటెఁ బరము కా దనుట విశ్వసనీయము. ఇఁక భారతము —

ఇందును రెండుమూఁడుచోట్ల మనువు పేరును, మనుప్రోక్తములుగా రెండు శ్లోకములును గనవచ్చుట సత్యమేకాని[2] అవి ముద్రిత మనుస్మృతిలోఁ గనరావు. అందలివిషయ మైనను సరిగా మనుస్మృతిలోని రాజధర్మవచనములలోఁ గనఁబడదు. మఱియు "ష డేతాన్ పురుషో జహ్యా" దిత్యాదితత్పద్యములు సరిగా నట్లే

---

1. చూ. సంస్కృతవాఙ్మయచరిత్ర, ప్రథమభాగము. అధ్యా. ౫. 'స్మృతులు'

2. అపి చైత త్పురా రాజ్ఞా మనునా ప్రోక్త మాదితః. శాంతి. 121. 10.
యథోక్త మేత ద్వచనం ప్రా గేవ మనునా పురా. శాం. 121. 12.
ష డేతాన్ పురుషో జహ్యా ద్భిన్నాం నావ మి వార్ణవే,
అప్రవక్తార మాచార్య మనధీయాన మృత్విజమ్,
అరక్షితారం రాజానం భార్యాం చాప్రియవాదినీం
గ్రామకామంచ గోపాలం వనకామం చ నాపితమ్.
ఉద్యో. 32. 84, 85 —శాంతి. 57. 44, 45.

యుద్యోగపర్వమున఼ గూడ఼ గలవు గాని, అక్కడ మనువుస్మరణమే లేదు. అందుచే వీనిస్థితియు నవిశ్వాస్య మగుచున్నది సరిగదా, ఉద్యోగపర్వములోని వీనిసందర్భము పరిశీలింప఼గా నివి తప్పక భారతకర్తవే యని తో఼చుచున్నది. ఏ మన఼గా ? శాంతిపర్వ మర్వాచీనరచిత మన్నవారు కలరు కాని, ఉద్యోగము ప్రక్షిప్త మన్నవారు కనరారు. ఇంతకు నివి మనుస్మృతిలో లేకపోయినా మను స్మృతిలోనివే యని యంగీకరింత మన్నను, భారతప్రధాన కథారచనము మను స్మృతికం౦టె఼ బర మనుట కివి చాలవు. అదిగాక, భారతమునుండి కొన్నిశ్లోకము లను మనుస్మృతి గ్రహించిన దనుట నిజ మగును గాని, మనుస్మృతినుండి భారత సంహిత గ్రహించిన దనుట సప్రమాణము కా఼జాలదు. కావున భారతసంహిత మనుస్మృతికం౦టె఼ బూర్వ మనుట కాక్షేప మేమి ? ఇ఼కనో, తైత్తిరీయారణ్యక మున఼ బేర్కొన఼బడిన పారాశర్య వ్యాస వైశంపాయనులు [1] భారతరచనప్రవచన కర్తలై యుందురా యనువిషయ మాలోచింతము[2]. సంహితాబ్రాహ్మణాదుల లోని పురుషులసంజ్ఞలు కొన్ని పురాణములలో఼ గనవచ్చుటచే వారే వీ రనువిషయ మందును, వారు వీరు కారనువిషయమందును గూడ విమర్శకులు తబ్బిబ్బుపడు చునే సాహసించి యేదో యొకమార్గము త్రొక్కుచువచ్చిరి. దీని కంతకును, పురా తనగాథ లెత్తుకొని తమనా఼టివిషయములు కూడ నందు చేర్చుచువచ్చిన గ్రంథ కర్తలరచనలును, నడుమ నడుమ వానియందు చేరిన ప్రక్షిప్తభాగములును గార ణము. అందుచే఼ బ్రస్తుత మీ వ్యాస వైశంపాయనవిషయము సందిగ్ధ మైనది.

ఇంతకు మున్ను మనము తెలిసికొన్నపరాశర పారాశర్య వ్యాస వేదవ్యాస ద్వైపాయన కృష్ణద్వైపాయన సంజ్ఞలనుగూర్చి వాయువిష్ణుపురాణాదులు చెప్పిన మాటలు చూచినచో నిరువదియాఱవ ద్వాపరమందు పరాశరు఼డు, ఇరువది యేడవద్వాపరమందు జాతూకర్ణ్య఼డు, ఇరువై యెనిమిదవద్వాపరమందు ద్వైపా యను఼డు[3] క్రమముగా వేదవ్యాసు లైనట్లు కన఼బడును. ఇపు డీపరాశరుని కొడు కీద్వైపాయనవ్యాసు఼ డందు మేని, యిత఼డు మూ఼డు ద్వాపరము లొక్కజన్మ

---

1. స హోవాచ వ్యాసః పారాశర్యః. విద్యుద్వ్యధ మే వాహం మృత్యు మైచ్ఛ మితి. ప్రశ్న 1. అను. 9.
   ఏత యైవాఽఽవృతాఽఽసహస్రసూర్యతాయా ఇతి వైశంపాయనః. ప్రశ్న 1. అను. 7.
2. వీఁడు, వారే భారతకర్త లని భావించెను. చూ. H. I. Lit P. 184
3. కొన్నిటిలో, "కృష్ణద్వైపాయనః" అని యున్నది.

ములో నెఱిఁగినవాఁ డనవలెను. పోనీ : ఇతఁడు పరాశరునిగోత్రాపత్య మందుమేని భారతాదుల నర్వత్ర కృష్ణద్వైపాయనుఁడు పరాశరాత్మజుఁ డని యున్నది. ఇరువై యెనిమిదవ ద్వాపరములోని మఱియొక పరాశరునికొడు కీకృష్ణద్వైపాయనుఁడు, ఇతఁడే పై యారణ్యకమునఁ బేర్కొనఁబడినవాఁ డని తలంతు మేని, అందు పారాశర్యవ్యాసుఁ డనియే యున్నది గాని, కృష్ణద్వైపాయనసంజ్ఞ కనరాదు. కనఁబడకున్న నితఁడే యతఁ డని యంగీకరింత మన్నను, అందు తెలుపఁ బడిన విద్యుద్ధ్వధ విషయము వైదికశాఖా సంబంధము గాని భారత సంహితా సంబంధి కాదు. ఇఁక వైశంపాయన విషయము—ఇతఁడు యజుశ్శాఖతో సంబంధము కల వాఁడుగాఁ బురాణములలోను, చరణవ్యూహాదులలోను గనవచ్చును[1]. పైయారణ్యకమునఁ జెప్పఁబడిన సూర్యవిషయముగూడ వైదికశాఖకుఁ జేరినదే కాని, భారతమునకు సంబంధించినవి కాదు. అందుచేఁ తైత్తిరీయారణ్యకములోఁ బేర్కొనఁబడిన వీరు భారతసంహితా రచన ప్రవచనకర్త లని విశ్వసించి, భారతసంహిత తైత్తిరీయారణ్యకముకంటెఁ బ్రాచీన మనుట సంగతముకాదు. విషయ మిట్లున్నను, సి. వి. వైద్యాపండితులు, డిక్సిట్టుపండితుని యభిప్రాయమునుబట్టి మూలకథ యగుభారత సంహిత క్రీ. పూ. ౧౪౦౦ ప్రాంతములోని దని భావించుచుఁ తైత్తిరీయారణ్యకములోఁ బేర్కొనఁబడిన పారాశర్యవ్యాసుఁడే తత్కర్త యనియు, అందలివైశంపాయనుఁడే జనమేజయునికిఁ గథ చెప్పినవాఁ డనియు నభిప్రాయము తెలిపిరి[2]. కాని, భారతకథ యెప్పటిది? కౌరవవంశము నిలిపి నట్లున్న యితనికి మూలకథతోఁ గనవచ్చు ముఖ్యసంబంధముమాట యేమి? కథా కాలమునకును గ్రంథరచనకాలమునకు నంతర మున్నదా లేదా? తైత్తిరీయారణ్యక మెప్పటిది? అనువిషయము లాలోచించినట్లు కనఁబడదు. ఈ యారణ్యక మందలి పారాశర్యుఁడు మత్స్యగంధిపరాశరులకు జన్మించి కౌరవవంశము నిలిపిన కృష్ణద్వైపాయనుఁ డని మనము విశ్వసించిన విశ్వసించవచ్చును గాని, యితఁడే భారతసంహితా రచయిత యన వీలులేదు. ఇందలి వైశంపాయనుఁడుకూడ నీపారాశర్యుని శిష్యుఁడై యితఁ డుపదేశించిన భారతకథను లోకమునఁ బ్రవర్తింపఁజేసెనేమోయని నమ్మవచ్చును గాన, యితఁడే భారతసంహితా గ్రంథమును జనమేజయునికి వినిపించినవాఁ డన వీలులేదు[3]. ఇందుకుఁ తైత్తిరీయారణ్యకము క్రీ. పూ. పదునాల్గవ శతాబ్ది కీవలిది కాకపోవుటయే కారణము. ఇఁకనో, బృహదారణ్యాచ్ఛాం

---

1. చూ. సం, వా. ప్రథ. పుటలు. 177—184.
2. The Mahabharata. A Criticism P. 16, 17.
3. అతఁడు మఱియొక వైశంపాయనుఁడు కావచ్చును.

దోగ్యాదులందు కనవచ్చు రామ భారతకథలలోని కొన్ని ముఖ్యపాత్రల పేళ్లనుబట్టి వానికంటెను, తైత్తిరీయారణ్యకముకంటెను గూడ నీకథలు ప్రాచీనము లని చెప్పవచ్చును. కావున వీనికాల మిట్లు తెలిసికొందము.

పాణిని క్రీ. పూ. సప్తమశతాబ్ది కావలివాఁడు కాని యీవలివాఁడు కాఁడు. అతని యష్టాధ్యాయికంటె నాపస్తంబసూత్రమును దానికంటె మనుస్మృతియుఁ బూర్వములు[1]. మనుస్మృతి దశమశతాబ్దిని దాఁటి యీవలికి రాదు. కావున దానికిఁ బూర్వము భారతసంహితయు దానికిఁ బూర్వము రామాయణమును జనియించి యుండును. ఆకాలము వెనుకకుఁ గ్రమముగాఁ గ్రీ. పూ. ౧౧,౧౨ శతాబ్దులు కావచ్చును. ఇందుకు విద్వల్లోకమే పరిమాణము. వాషబర్ను హాప్కిన్సు పండితుఁడు. "రామాయణము పన్నెండు లేక పదమూఁడగు శతాబ్దిలోని దని కొందఱు హైందవ పండితులును బాశ్చాత్య పండితులును గూడ హాస్యాస్పదముగా భావించిరి" అనుచు వ్రాసెను[2]. కాని, అతనిమాట యాదరణీయము కాదు. అయిన నిక్కడ నొక్కమాట. ఇపుడు మనకంటికి గోచరించుచున్న లక్ష గ్రంథమగు మహాభారతము పదునొకండవ శతాబ్దిలోఁ బుట్టిన దని నాయభిప్రాయము కాదు. ఇరువదినాలుగువేల భారతసంహితాగ్రంథము మాత్రము నాఁటి దనియుఁ దరువాతఁ గొందఱు విమర్శకు లూహించినట్లు క్రీ. పూ, మూఁడవశతాబ్ది కించుక యీవలి వఱకుఁ గూడ నడుమనడుమఁ గొంతకొంత గ్రంథము చేరుచు వచ్చె ననియు విశ్వసింపవచ్చును. ఇఁక నొక్కొక్కదానినే పరిశీలింతము.

రామాయణము

ఇది వాల్మీకిమహర్షి కృత మను విషయమున వివాదము లేదు. సకల పురాణేతిహాసము లాదికావ్య మని ప్రశంసించుటనుబట్టి యిది లౌకికభాషలో మొట్ట మొదట నుదయించినకావ్య మనువిషయమునఁ గూడ సంశయము గలుగరాదు.

"మానిషాద! ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌఞ్చమిథునా దేక మవధీ: కామమోహితమ్"

అను శ్లోకము వేదముల తరువాత నవతరించిన నూతనచ్ఛందస్సని భవభూతి రాజశేఖరాది కవీంద్రులు పలికియున్నారు. అయితే, బాలకాండ ద్వితీయసర్గలోని

---

1. చూ. సం. వా. ప్రథ. 291,—309–319.
2. The great Epic of India, Ch. II. P. 61.

యీ శ్లోకము చూచి వారట్లు ప్రశంసించినంత మాత్రమున నిదియే మొదటి దని విశ్వసింప నగునా? అని సంశయము కలుగవచ్చును. సత్యమే. దీనినిబట్టి, ఇట్లు వర్ణించుట ప్రాచీనుల శైలియా? లేక, వాల్మీకి తనకావ్య మాద్యము కాకపోయినను, ఇట్లు వర్ణించి లోకప్రతారణము కావించెనా? లేక, మ ఱెవరయిన నిట్లు వర్ణించి యీ శ్లోకముతోడికథను రామాయణమున< జొనిపిరా? అని యిచ్చట మూఁడు ప్రశ్న లుదయించు చున్నవి.

విషయము ప్రౌఢముగా నుండుటకై పూర్వగ్రంథకర్తలు, కొంద ఱితరులు చెప్పినట్లు ప్రథమపురుషక్రియ లుపయోగించి వర్ణించుట కలదు గాని, స్వవిషయమున ని ట్లసత్య మైనదానిని వర్ణించుట కనరాదు. అది గాక ప్రాచీనగ్రంథకర్త యెవ్వఁడును, తాను గనిపెట్టినివిషయము తానే నూతనముగా< గనిపెట్టినట్లుగా వర్ణించుకొన్న ట్లైందును గన<బడదు. తుదకు< గొందఱిమతమున నాద్యమైనభారతసంహితలో< గాని, మఱి యేయితరలౌకిక భాషాగ్రంథములో< గాని, లౌకిక కవిత్వము నాతోనే పుట్టిన దని చెప్పెడియిట్టిమాటలు కన<బడవు. కావున నిది ప్రాచీనులశైలి యన వీలులేదు. ఇంక, వానప్రస్థు<డై నిష్కాము<డై లోకాను గ్రహాకాంక్షియై తనవిజ్ఞానమును బ్రసాదించి లోకమును దరింప< జేయ నెంచిన ప్రాచేతసమహర్షి యైహికాముష్మికములు రెంటికిని గాని యిట్టిమాటలు చెప్పి లోకవంచన మాచరించె ననుట కలలో నైన స్మరింపరానిది. అ ట్లననేల? కథాభాగములు కల్పించినట్లే కవిత్వోత్పత్తికథను గల్పించియుండు నందురేని, పాఠకప్రరోచనార్థమయిన కథాభాగకల్పనమునకును, ఆత్మమహత్త్వప్రశంసాపర మైన యేతత్కథాకల్పనమునకు నెంతేనివాసి కలదు. కావున నతని కట్టిదోష మంట< గట్టుటకంటె< గృతఘ్నత వేఱుండ<బోదు. ఇ<కనో, ఈ భాగము ప్రక్షిప్త మనునది యున్నది. బాలకాండములోని కొన్నిభాగము లర్వాచీనులు రచియించిన వనెడి యొకవాదమునుబట్టి యెవ రేని రామకథకు సంబంధించిన మొదటిభాగము కల్పించి రనవలెను గాని, గురుపరంపరాగతమైన యీకవిత్వోత్పత్తిసంప్రదాయము నెఱు<గకయే స్వప్రతిభచేతనే యీ కథకూడ< గల్పించియుందు రనుట యుచిత మగునా? కావున బ్రహ్మ ప్రత్యక్షమై తన్ను రామచరితము వర్ణింప< బ్రోత్సహించె నన్నయతిశయోక్తి యించుక యున్నను, క్రౌంచపక్షి కథతోడిమానిషాదేత్యాదిశ్లోకము వాల్మీకి నోటనుండి వచ్చినదే కాని యన్యులది కా దనుట నమ్మి, రామాయణ మాదికావ్య మని విశ్వసించుటయే సరియగును. ఇ<క నిందు ప్రక్షిప్తభాగములు కల వనువాద మెంతవఱకు సత్యమో పరిశీలింతము.

ప్రక్షిప్తభాగవిచారణ

రామాయణము శతకోటిశ్లోకపరిమిత మనియు, ఆయాదేవగంధర్వాది లోకములం దేఁబదికోట్లు పదికోట్లు కోటిగా వ్యాపించిన దనియుఁ జెప్పుచు, మానవలోకమందు విస్తరించిన దిరువదినాలుగువేల శ్లోకములగ్రంథమే యని బ్రహ్మాండపారశర్యోపపురాణాదులు నిర్ణయించినవి. ఇది చతుర్వింశత్సాహస్రిక సంహిత యని దీనికాండాంతగద్యములు వక్కాణించినవి. గాయత్రీమంత్రము లోనియిరువదినాలు గక్షరములు క్రమముగా నొక్కొక్కశ్లోకసహస్రము మొదట నున్న వని గాయత్రీరామాయణము నిరూపించినది. వీటినిబట్టి రామాయణ మాఱుకాండము లిరువదినాలుగువేలశ్లోకము లని లోకప్రసిద్ధి కలిగినది. కాని, బాలకాండచతుర్థసర్గలోని యీ క్రింది శ్లోకము—

"చతుర్వింశత్సహస్రాణి శ్లోకానా ముక్తవా నృషిః,
తథా సర్గశతా న్షఞ్చ షట్కాణ్డాని తథోత్తరమ్,
కృత్వాపి తన్మహాప్రాజ్ఞ స్సభవిష్యం సహోత్తరమ్"

వాల్మీకి వర్ణించిన రామచరిత మిరువదినాలుగువేలశ్లోకము లయిదువందల సర్గ లాఱుకాండములు, మఱియు భవిష్యదుత్తరభాగముతోడి యుత్తరకాండము." అని చెప్పుచున్నది. దీనిని సరిచూచుటకు నేను గణింపఁగా వచ్చిన మొత్తము లివి[1].

షడ్కాండ సర్గలు,	శ్లోకములు సుమారు,	అధికపాఠ శ్లోకములు సుమారు,	ఉత్తరకాండ సర్గలు	శ్లోకములు సుమారు,	అధికపాఠ సర్గలు,	శ్లోకములు సుమారు,
౫౩౭	౨౦౭౦౦	౫౦౦	౧౧౧	౪౫౦౦	౧౩	౧౨౭౮

చూచితిరా మొత్తములు? సర్గలందుమా, ఆఱుకాండములలోనే ౩౭ ఎక్కువ. ఉత్తరకాండసర్గలు కలిపినచో ౬౪౮ అగును. శ్లోకము లందుమా, షట్కాండములలో ౨౪ వేలకు మిక్కిలి తక్కువ. ఉత్తరకాండశ్లోకములు కలిపినచో సుమారు ౨౫ వేలగును. రెంటియందును గూడ నధికపాఠశ్లోకములు నిజముగా నధికములే. అవి కలుపఁదగినవి కావు. అందుచేఁ బైశ్లోకము చూపిన లెక్క లెట్లున్నను, అవి యాఱుకాండముల నుద్దేశించినవే కాని, ఏడుకాండముల నాశ్రయించినవి కా వనుట నిజము. అయితే పూర్వోక్తసాక్ష్యములగతి యేమి? అందలిసర్గశ్లోకసంఖ్యల భేదములకు గతి యేమి?—ఇందు కూహయే గతి. వేద

1. శ్లోకముల మొత్తము లేప్రతినిబట్టి చూచినను, ఒకటిరెండువందల తేడాతో సరిపడును

మంత్రములలెక్కల కనుక్రమణికలు నిర్ణయించినవారివలెనే, దీనిలెక్కలు చూపిన వారు గూడ నన్యులే కాని, వాల్మీకియే యీలెక్కలు చూపినా డనుటకు వీలు లేదు. తరువాత నెవరో సర్గలు శ్లోకములు గణించునాటి కిది పైలెక్కలకు సరిపడి యుండు ననియు, బిదప మఱియొకకాలమునకు 36 సర్గలు పెరుగుటయు నింకొక కాలమునకు సుమారు మూడువేలశ్లోకములు తఱుగుటయు సంభవించియుండు ననియు నూహింపవలసియున్నది. ఇందుకు షట్కాండములలోని యధికపాఠములే నిదర్శనము. కావున షట్కాండములలోఁ దెలియని లుప్తభాగముల మాట యేమైనను[1] తెలియుచున్నయధికపాఠములు ప్రక్షిప్తము లనుట స్పష్ట మనియు, కుండలీకృతములై ముద్రితపుస్తకములఁ గనవచ్చుశ్లోకములే కాక, బాలకాండము మొదటిసర్గలలోఁ గుండలీకృతములు గాని కొన్ని భాగములుకూడనట్టివే యనియు, ఉత్తరకాండ మంతయుఁ గూడ వాల్మీకి రచించినది గా దనియు విశ్వసింప వలసి యున్నది. ఇపు డీ మూడు విషయములు నిశ్చయింప నించుక యత్నింతము.

కైకేయి రామప్రవాసాది వృత్తాంతము చెప్పిన పిదప—భరతుఁ డా మాటలు విని దుఃఖితుఁడై యిట్లు పలికెను—అనుసర్థముగల మాటలతోఁ దరువాతి సర్గయా రంభమగును[2]. అట్లగుటయే యచ్చోట సముచితము. కాని, పై మాటలకు ముందు పదిశ్లోకములు చేరినవి. అవి కుండలీకృతములే కాని, కాకున్నను, అందలి విషయము భరతుని కుచితము గాక తప్పక ప్రక్షిప్తమే యనిపించుకొనును. ఇట్లు కుండలీకృతము లైన వన్నియు[3] పునరుక్తములో యసంగతములో యనుచితములో యై కనవచ్చుట పాఠకలోక మెఱుఁగనిది కాదు. ఇంక—

బాలకాండము మొదటి సర్గలో, సకలసద్గుణపరిపూర్ణుఁడైన మహావీరుఁ డెవఁ డన్న వాల్మీకిప్రశ్నకు శ్రీరాముఁ డట్టివాఁ డని నారదుఁడు సమాధాన మిచ్చుట, దశరథుఁ డతనిని యౌవరాజ్యాభిషిక్తునిఁ జేయ నెంచుట మొదలుగా రావణవధా

---

1. ఇపు డధికపాఠశ్లోకములు లేని సుమారు 20 పేలగ్రంథమే వాల్మీకికృత మని యూహించుటయు నసమంజసము కాదు.

2. "తత్పుత్రశీఘ్రంవిధినా....ఆత్మాన మభిషేచయస్వ. అయో. 72 చివర—
శ్రుత్వాతుపితరం వృత్తం భ్రాతరౌ చ వివాసితౌ, భరతో దుఃఖిత స్తప్త ఇదం వచన మబ్రవీత్, అయో. 73—11 శ్లో.

3. ఈ కుండలీకరణము కూడ నియతముగా లేదు. వావిళ్లవారి యాంధ్రాక్షర పుస్తకములోని కుండలీకరణములు కలకత్తా నాగరాక్షరప్రతిలోఁ గొన్నిచోట్లఁ గనరావు. అందలివి యిందలివి గూడఁ గొన్ని బొంబాయి పత్రిలోఁ గనఁబడవు. లిఖిత పుస్తకములలోఁ గుండలీకరణములే కనఁబడవు. అందుచే నిది యవ్యవస్థమై యనియతముగా నున్నను బ్రక్షిప్తములే లే వని యూహింపరాదు.

నంతర మతఁడు వచ్చి రాజ్యము స్వీకరించి ప్రజారంజకముగాఁ బరిపాలన మొనర్చె నన్నంతవఱకుఁ గల రామచరితములోని విషయముల నెల్ల వివరించు నొక విషయ సూచిక వర్ణింపఁబడినది. రెండవసర్గలో, క్రౌంచపక్షికథ 'మానిషాద' శ్లోకా విర్భావము బ్రహ్మసాక్షాత్కారము మొదలగు విశేషవిషయములు వర్ణింపఁబడినవి. సర్వవిధముల గ్రంథావతారికగా నున్న యీ రెండు సర్గలు రామాయణమునకుఁ బునాదులై యెంతయు నొప్పుచున్నవి. ద్వితీయసర్గాంతమందలి—

"రఘువరచరితం మునిప్రణీతం దశశిరసశ్చ వధం నిశామయధ్వమ్"

అను వాక్యముతోఁ బంచమసర్గ మొదట నున్న—

సర్వా పూర్వ మియం యేషా మాసీ త్కృత్స్నా వసుంధరా"

ఇత్యాదికథారంభ శ్లోకములు సరిగా నతుకుచున్నవి. ఇట్లుండఁగా మూఁడవ సర్గయంతయు మరల విషయసూచికయై కథ కడ్డమైనది. రెండవ సర్గలోని విషయ సూచికలో లేనియక్కఱమాలిన చిన్నవిషయము లేవో నాలుగున్నను, మొత్తము మీఁద నీ రెండవ విషయసూచిక మొదటివిషయసూచికకు భంగ్యంతరముగాఁ గల్పింపఁబడినదే కాని యన్యము కాదు. కాని దీనిచివర—

"వై దేహ్యాశ్చవిసర్జనమ్, అనాగతంచ యత్కించి ద్రామస్య వసుధాతలే,
త చ్చకారో త్తరే కావ్యే వాల్మీకి ర్భగవా నృషిః"

సీతను విడిచిపెట్టుట రామునిసంబంధ మగుననాగతము ననునవి యుత్తర కాండమునఁ గవి వర్ణించె నను క్రొత్తమాటలు మాత్రము చేరినవి. దీనివలెనే నాల్గవ సర్గయుఁ కథ కడ్డము వచ్చినది. అందు షట్కాండలసర్గశ్లోక సంఖ్యలు చూపఁ బడినవి. ఉత్తరకాండము గూడ వాల్మీకి రచియించె నని చెప్పఁబడినది. మఱియు, కుశలవులు రామాయణకావ్య మందందు గానముచేయుచు నయోధ్యాపురమున వీథులలోఁ దిరుగుచుండ రాముఁడు వారిని జూచి పిలిపించి వారిచే రామచరితము పాడించె నని వర్ణింపఁబడినది. ఇట్లున్న దీనిలో మరల నాఱుశ్లోకము లధిక పాఠముగాఁ గుండలీకృతము లైనవి. ఇట్టి యీసర్గలసంగతి సందర్భములు పరిశీ లించినచో నవి రెండును బ్రక్షిప్తము లని తోఁచకపోదు. ఇందు కుత్తరకాండము వెలసినపిదప నీసర్గలు రెండు నిందు చేరినట్లు కనవచ్చుటయే తార్కాణము. కావున నుత్తర కాండముమూట యొకింత చూతము.

'ప్రాప్తరాజ్యస్య రామస్య[1]' ఇత్యాది శ్లోకముతో నుత్తరకాండ మారంభమైనది. శ్రీరాము నభినందించుట కన్న దిక్కులనుండివచ్చిన ఋషివర్యులింద్రజిద్రావణాదిరాక్షస వీరుల యుదంతములను హనుమదాదిశూరుల వృత్తాంతములను వర్ణించుటతో ౪౦ సర్గలు గడచినవి. అట్టివీరుల నీవణఁగించితి వని రాముని స్తుతించుటకుఁ దప్ప ఆరాక్షసుల వర్ణనల కుత్తరకథతో నెట్టిసంబంధమును లేదు. అయినా. సగముగ్రంథము దానికే వినియుక్తమైనది. తరువాత సీతావిసర్జన కథాబీజ మంకురించినది. దానికి ౧౨ సర్గలు పట్టినవి. అంత నృగనిమ్యాదుల కథలతోఁ గొన్ని గతించినవి. ఇట్లఱువదియైదు సర్గలు వెళ్ళిన తరువాత, కుశలవ జన్మవృత్తాంత ముదయించినది. తరువాత నేవో కథలు. పిదప ర్వ, సర్గనుండి భవిష్య దుత్తరకథ. వీనినడుమ నడుమ నధికపాఠ సర్గలు. ఈ విధముగాఁ బూర్వ రామాయణ కథారచనముతో నెట్టిపోలికయు లేని డొంకతిరుగుడు రచనయు, అందలికవిత్వప్రౌఢశైలి కేరీతి నీడుగాని సామాన్యశైలియు, అందలి మాధుర్యములో నావగింజం తైనలేని వర్ణనలును గలిగిన యుత్తరకాండము వాల్మీకిమహర్షి కృత మని రెండును జక్కఁగాఁ బఠించిన విమర్శకు లెవ్వరును జెప్పసాహసింపఁ జాలరు. అట్లెవరైనఁ జెప్పిరా, వారు చిరకాలముగా వచ్చు పురాణప్రసిద్ధికి విరుద్ధముగాఁ జెప్ప జడియుటయే యందుకుఁ గారణ మగును గాని వేఱు కాఁబోదు. కావున రామాయణమహాభారతములు దేశమున బాగా వ్యాపించినపిదప వానిం జదివినయొక విద్వాంసుఁడు, భారతకథతోఁ గృష్ణద్వైపాయనునికిఁగల సంబంధము చూచి రామకథతో వాల్మీకికి సంబంధము కలిగించుటకై యుత్తరకాండ కథ కల్పించివర్ణించి యుండునని యు, పూర్వరామాయణము నుత్తరకాండమును జదివిన తరువాతిపండితుఁ డొకఁడు, ఉత్తరకాండకథాప్రసక్తి కలుగునట్లు బాలకాండమునఁ దృతీయచతుర్థసర్గలుకల్పించి చేర్చి యుండు నని యు నమ్మవచ్చును. ఈ విశ్వాసము నకుఁబలేని విషయసూచికతోడి తృతీయసర్గ తుదిశ్లోకములును, అసంగతముగా నున్న చతుర్థసర్గోపక్రమోపసంహారములును బలపఱచును గావున దీనిని గూర్చి యింతకంటె వ్రాయఁబనిలేదు. ఈవిషయమున జర్మనీభాషలో రామాయణ విమర్శనమువ్రాసిన జాకోబీపండితుఁడు వ్రాసినహేతువు లేమో తెలియరావు గాని, అతఁడుత్తరకాండము సుతరాము వాల్మీకి వ్రాసినది గా దనియు, బాలకాండము గాక తక్కినయైదుకాండము లొక్కసారి యువయించిన వనియు, బాలకాండములోని పెక్కుభాగములు తక్కిన కాండములవిషయమునకు సరిగాఁ

---

1. సరిగా నీభాగముతోనే బాలకాండ చతుర్థసర్గాదిమశ్లోక మారంభమైనది.

బొసఁగకున్న వనియు వ్రాసినట్లు మాగ్దోనలుపంపితుఁడు చెప్పియున్నాఁడు [2]. కాని బాలకాండ మంతయుఁ బ్రక్షిప్త మనుట శక్యము గాదు. ఇఁక గథను గూర్చి యాలోచింతము.

క థా స ం వి ధా న ము

ఇక్ష్వాకురాజవంశమునకు సంబంధించిన యీ రామాఖ్యానము బహుపురాతన మైనది. సరయూనదీతీరమందలి యయోధ్యాపురము రాజధానిగాఁ గోసల దేశము పరిపాలించిన దశరథమహారాజునింటఁ బుట్టినది—దశరథునిపెద్దకొడు కగు శ్రీరాముఁడు మిథిలాపురరా జగుజనకునికూఁతు రగుసీతాదేవిని బెండ్లాడి, సవతి తల్లికోరికనుబట్టి పదునాలుగేండ్లు రాజ్యము విడువ నిష్టపడి పితృవాక్యపరిపాలన మాచరింప ధర్మపత్నీసమేతుఁడై తమ్ముఁ డైనసౌమిత్రి వెంట రా నడవుల కేగి యందు వసియించుచు, రావణుఁ డనురక్కసుఁడు తనభార్య నపహరింప సుగ్రీవుఁ డనుకపిరాజుతో మైత్రిచేసి వానరసేన సహాయముగా రావణుని సంహరించి తన సాధ్విని దోడ్కొని యయోధ్య కేతెంచి మూర్ధాభిషిక్తుఁడై ప్రజారంజకముగాఁ జిరకాలము పరిపాలన మొనరించెను—అనునది యీయాఖ్యానమునకు మూలము. ఈ మూలకథ వాల్మీకినాఁటికిఁ బెద్దలవల్లఁ గర్ణాకర్ణికగా వచ్చినదే కాని, అతని నాఁటిది కా దని యతఁడు రచియించిన బాలకాండపంచమసర్గావతారికవల్లను, అతఁడే యం దం దుపయోగించినయితిహాసాఖ్యానశబ్దములవల్లను గూడఁ జక్కఁగా సూచింపఁబడుచున్నది. రామాయణ మితిహాస మని వివిధపురాణాదులును వక్కాణించియున్నవి. ఇతిహాస మనఁగాఁ బురావృత్తము కదా! అయిన నిది సత్యమా లేక కల్పితమా? అని కొందఱు శంకింపవచ్చును. కాని, సుశీలుఁడు శూరుఁడు నగునొకయుత్తమక్షత్త్రియునికృత్యములను దెల్పుచున్న యీమూలకథ మానవాతీతముగామిం జేసి సత్య మని భరతఖండమున కస్థిగత విశ్వాసము నకు విరుద్ధముగా నిది కల్పిత మని యూహింపవలసినంతప్రబలహేతు మేమియు గనఁబడదు. వాల్మీకియు—

"ఇక్ష్వాకూణా మిదం తేషాం రాజ్ఞాం వంశే మహాత్మనాం
మహ దుత్పన్న మాఖ్యానం రామాయణ మితిశ్రుతమ్"

ఈ రామాయణమహాఖ్యాన మిక్ష్వాకురాజవంశమం దుత్పన్న మైనదిగా వినవచ్చుచున్న దనుచు నిది సత్యమైన పురావృత్త మనెడివిశ్వాసమునే వెల్లడించి

---

1. See, Sansk. Lit. P. 304.

యున్నాఁడు. ఇది గాక, ఇక్ష్వాకులచరితములు ఋగ్వేదాదులందును, ఆ వంశము వారిరాజధాని యైన యయోధ్య యుత్తరదేశమందును ప్రత్యక్ష మగుచుండ నవి కల్పితము లనఁజాలముగదా! ఇఁక నావంశమందు శ్రీరాముఁ డనుమహావీరుఁ డవతరించి లోకోత్తరవర్తనుఁడై కీర్తనీయుఁడయ్యె ననునది మాత్రము కల్పిత మనఁదగునా? ఇంత యేల? ఆపూర్వకాలమహర్షులు కేవలకల్పితవృత్తములను వర్ణించినవారు కా రనుట విశ్వసనీయ మగుచుండ, నీరామాయణమూలకథ సత్య మనువిషయమున మనకు సంశయ మెందుకు? ఇఁకనో, గ్రంథమందలికొన్ని యద్భుతవర్ణన లట్టిసందేహమున కెడ మిచ్చుచున్న వందురేని వానిని సమర్థించు కొందముగాక.

శుద్ధసత్త్వప్రసన్న మయ్యుఁ బ్రచండశౌర్యభాసురమైన శ్రీరాముని చరిత మపూర్వ మసాధారణ మాశ్చర్యానందదాయక మచింత్య మతిపావనమునై యాదినుండియుఁ బ్రాజ్ఞులహృదయ మాకర్షించుచు వచ్చి క్రమముగా వాల్మీకి నాఁటికి మహామహిమాభిరామ మైనపరమేశ్వరచరితమై ప్రత్యక్ష మైనది. కావు ననే యట్టిమహానాయకుఁ డవతారపురుషుఁడు కానోపు నని భావించి, శిష్టరక్షణ దుష్టశిక్షణార్థమై శ్రీమహావిష్ణువే దశరథునియింట శ్రీరాముఁడై యవతరించె నని వాల్మీకి కథారంభము గావించెను. అది సముచితమే. ఏదోయొక్కొక్కఘన కార్యము గావించిన మహాపురుషు లెల్ల నీశ్వరాంశసంభూతు లని కొనియాడఁ బడియుండ సకలసద్గుణపుంజము సచ్చిదానందమూర్తియు నైన శ్రీరాముఁ డీశ్వరావతార మని భావింపఁబడుట కబ్బుర మేమి? అందుకే పరమేశ్వరాను గ్రహపాత్రు లైనఋషులజ్ఞాననేత్రములనుండి ధర్మాధర్మబోధకము లైనవేదము లావిర్భవించినట్లే వేదవేద్యుఁ డైనపరమపురుషుఁ డవతరించినంత వేదతుల్య మైనరామాయణము ప్రాచేతసునినోట నావిర్భవించె నని తత్త్వజ్ఞులు తలంచిరి. ఇదియును సముచితమే. ఒకవిశేషప్రతిభాశాలిబుద్ధి కైన నూహింప నలవిగాని యామహావతారపురుషుల యామానుషాతీతకృత్యములే కదా, భగవంతుఁ డొకఁ డున్నాఁ డని యనుమానప్రమాణముచే సాధించినవిషయమును ప్రత్యక్షప్రమా ణముచే స్థిరపఱిచెడియాస్తికుల కాధారములై యితిహాస పురాణాదిరూపమున నీజగ మెల్ల నాక్రమించినవి! లేదేని, ఆస్తికమత మేమైయుండునో!—ఇట్లు తొలుదొల్త గథానాయకుఁ డీశ్వరావతార మని నిరూపింపఁబడినపిదప నిఁక గథలో భగవద్విలాసములుగా నహల్యా శాపవిమోచనాదు లగు నద్భుత విషయ ములు కొన్ని వర్ణింపఁబడిన వన్న నసంగత మేమి? అది గాక, కావ్యదృష్టితోఁ జూచినను, అద్భుతవర్ణన లాకాలమునఁ బాఠకరంజకము లగుట కవితాసృష్టిలోని

విశేషయమేకదా! కావున నిష్కాముఁడును లోకానుగ్రహకాంక్షియు నైన వాల్మీకిమహర్షి, ధర్మాధర్మ విజ్ఞానమున లోకము తరించుఁగాక యని సంకల్పించి నిర్మించిన రామాయణేతిహాసము కథానాయక మహామహిమ చిహ్నము లయిన కొన్ని యద్భుత వర్ణనలతో విలసిల్లినను, అంచలిమూలకథ కల్పితము గాక సత్య మనియే విశ్వసింపనగును. ఇఁక నాంతరవిషయము లించుక పరిశీలింతము.

పర్యవసానమునుబట్టి దుష్టనిగ్రహముతోడి శిష్టపరిపాలనమే యీ కథము ఫల మని తెలియవచ్చునుగాని, కథా సంవిధాన దృష్టితోఁ బరిశీలించినచోఁ గైకే యీవర మీకథకు బీజ మని చెప్పకతప్పదు. దాని కంగములుగా నెన్నేని కార ణము లుండుఁగాక; ఆవరమే లేనిచో రామకథ సీతాకల్యాణముతో సమాప్తము కావలసినదే. కైకేయీ పాత్రవృత్తము చూచుట కిసుమంతయైనను, నీళ్ళమీఁది నూనెచుక్కవలెఁ గథయంతటఁ బ్రాఁకినది. మూర్ధాభిషేకవార్త విన్నపుడును బదునాలుగేం డ్లడవుల నివసింపు మనుమాట విన్నపుడును గూడ హర్షవిషాదము లించుకేని లేక యొక్కతీరున నున్న శ్రీరామునంతటి మహానుభావుఁడుగూడ మానవస్వభావమునకు లోనై వనవాసము చేసిననాళ్ళు నెడనెడ సవతితల్లి మూల ముగా సంభవించిన మనసులోనినొవ్వు వెలిపుచ్చక మానలే దనుటయే యిందుకు నిదర్శనము.

సుఖ మున్నదోలేదో, దానిమాట యటుండనీ! లోకములోఁ గలహామునకుఁ గాని కష్టమునకుఁగాని స్త్రీయే మూలమనెడి సిద్ధాంతము నెలకొల్పుటకో యన రామమూర్ధాభిషేక సమయమున మెల్లగాఁ గైకేయీ పాత్రము రంగముఁ జొచ్చి దేవాసుర యుద్ధమున దేవతలకు సహాయుఁడై కీర్తి గాంచిన దశరథునివంటి రాజాధిరాజునుగూడ నోరు మూయించినది. రాము నడవికిఁ బంపినది. కౌసల్య కడుపునఁ జిచ్చు పెట్టినది. వసిష్ఠ వామదేవులవంటి మహర్షులనుగూడ నిశ్చేష్టులను గావించినది. ఇంత యేల? ఆదిని రాజును మ్రింగినది, అంతమున రావణుని నిర్మూ లము గావించినది. దీనిమహిమ యింతేనా? బంగారమువంటి భరతుని బైరాగిని జేసినది. సీతారామలక్ష్మణులను మెల్లమెల్లగా జనస్థానమువఱకు గెంటుకొనిపోయి యక్కడఁ జేయూఁతయిచ్చి పంచవటీ ఘట్టమును లేవనెత్తి తాను మఱుఁగున నుండి చూచినది.—అది కిష్కింధమీఁదుగా, బైకెగఁబ్రాకినది. అట్టి యఘటన ఘటనాచతుర మైన యీవరముగాక కథాబీజము మఱేదగునో చూడుఁడు. కైకేయీ వరమే లేనిచో నయోధ్యాకాండమున కాధార మేది? అరణ్యకాండమున కవలంబన మెక్కడిది? కిష్కింధా కాండకుఁ గీర్తి యేమి? సుందరకాండకు సొగ

సెక్కడ? యుద్ధకాండము పద్ధతి యెట్లు? ఆహా, ఆద్యమహాకవి చతురాస్యుని కథా సంవిధానవై చిత్రి! ఇంక—

పాత్రోచితి

నవరసముల కాటపట్టయిన యీమహేతిహాసమందలి పాత్రము లొక్కొక్కటి యొక్కొక్క గుణవిశేషమున దీర్చి దిద్దిన ట్లున్నవి. అందు కొన్ని—

దశరథుడు—ప్రేమపాశసత్యపాశములు కంఠమున కురులై చెలియొక ప్రక్క లాగుచుండ నేమిచేయుటకు దోచక యూపి రాడక గిజగిజలాడి తుదకు ప్రేమపాశమునకు ప్రాణమర్పింప నిశ్చయించుకొని నోరుమూసికొని ముందుగా సత్యపాశమునకు సౌశీల్యము సమర్పించెను. ఈగుణ మెవరో మెచ్చుకొనుట యాశ్చర్యకరము కాదు పుత్రవియోగ దుఃఖితయై మై మఱచి పతిని నిందించి కొంతవడికి దెలివి తెచ్చుకొని "దేవా! పుత్రశోకార్తనై నేనెదో ప్రేలితిని. అకటా! శోక మెంతటి యకృత్యమైన జేయించునుగదా? కాని, ధర్మమెఱుగుదును. ధర్మజ్ఞుడ వైననీవు సత్యవాది వనియు నెఱుగుదును" అనుచు రామమాత యైన కౌసల్య మెచ్చుకొనుటయే విశేషము.

కైకేయి—ఈపాత్రము రామాయణములోని యితరపాత్రములకును లోకమునకును గూడ నిందాపాత్ర మైనమాటనిజము. ఇందుకు గనబడు ముఖ్య కారణము రాజ్యలోభమే. కాని, కైక యుత్తమక్షత్రియాంగన. తనపుత్రునికంటె గూడ రాము నెక్కువగా ప్రేమించిన యుదారహృదయ. తాను జేసి కెక్కడనురాగభాజనమైనను, కౌసల్యయెడ గౌరవము చూపిన వివేకిని. శ్రీరాముని యభిషేక వార్త తెలిపిన మంథర కతిహర్షముతో మణిభూషణ మిచ్చిన సుశీల. రామ భరతులలో నెవడు రాజైనను సమానమే యని సంతోషము చూపిన సమదర్శిని. అయిన నేమి? ఇట్లు చిత్రింపబడిన యీపాత్రము మంథరాదుర్బోధలపాలై యొక్కమాఱు తలక్రిందైనది. వెనుక భర్తయిచ్చిన రెండువరము లప్పు డడిగి పుచ్చుకొనుటకు నిశ్చయించినది. మనసు మాఱుటతో వెనుకటి వివేక మంతయు మటుమాయ మైనది. ముందువెనుక లాలోచింపక పట్టినపట్టు సాధించినది. స్త్రీ సాహసమున కడ్డ ముండునా యన్న సామెత స్థాపించి రాజ్యలోభమున నకృత్య మాచరించె నన్న నిందకు గురియైనది. ఇందులో మంథర దుర్బోధ కాని, భర్త యిచ్చినవరము లడిగిపుచ్చుకొనుట కామెకుగల హక్కుగాని పైకి రావు. కులక్రమాగత మైనమూర్ధాభిషేకమున కోర్వక విఘ్నము కలిగించి సుకుమారుడును

సుశీలుఁడు నైనరాము నడవిపాలు గావించుటమాత్రమే పైకిఁ గనఁబడును. మహర్షికూడ నీపాత్రము కేవలనింద్యముగాఁ గనరాకుండుట కేవో హేతువులు చూపియుఁ దుదకు నిందకే పట్టము కట్టెను. కథాప్రవర్తనదృష్టి కది యుక్తమే కదా ! చూడుఁడు.

వరములనుగూర్చి తీవ్రసంవాదము జరిగినపిదప దశరథుఁడు ప్రాణమువిసిగి "ఓసీ ! నేను ధర్మపాశబద్ధుఁడ నైతిని. నాచేతన మడుగంటినది. ఇఁక ధార్మికుఁ డైననాపెద్దకొడుకును మాత్రము చూడఁగోరుచున్నాను" అనెను. సరే యని కైక రాముని రప్పించినది. అతఁడు వచ్చి నమస్కరించినంత రాజు 'నాయనా రామా' అని, కన్నులనీరు గ్రమ్మఁ గంఠము స్తంభింప మఱి చూడలేదు,పలుకలేదు. ఆయవస్థలోని తండ్రినిజూచి రాముఁడు భయవిషాదకంపితాంతరంగుఁడై "అమ్మా! మానాయనగారియీయపూర్వవికారమునకుఁ గారణ మే"మని గ్రుచ్చి గ్రుచ్చి యడిగెను. అట్లు దీనావస్థలో నున్నతండ్రికొడుకులను జూచి యించుకైన జాలి పడక కైక నిర్లజ్జయై "కుమారా ! నీ వనుకొన్న కారణ మేమీ కాదు. మీ తండ్రి తన మనసులోని యొకమాట నీతోఁ జెప్ప జంకుచుండెను. మున్ను నాకిచ్చిన వాగ్దానమున కిపుడు పశ్చాత్తాపపడుచున్నటేఁడు నీతో నని చెప్పఁజాలక యిట్లుం డెను. ఆమాట నేనే చెప్పెదను వినుము" అని తనవరములు రెండును వెడలఁ గ్రక్కెను. భర్తప్రాణ మైన సరకుగొనక లోకనింద కొడి యొగ్గి స్త్రీజాతికి సహజ మైన కుసుమసుకుమారహృదయము నల్లరాయి గాఁగ వినయమూర్తియు సుగుణ రాశియు నైన కుమారరామునితో నీ వడవికి లేచిపొ మ్మని నిర్దాక్షిణ్యముగాఁ బలికిన యీపాత్ర మిఁక నింద్య మెట్లు కాకపోవును? ఈ ఘట్ట మిట్లుండ కున్నఁ గథ యెట్లు నడచును? కావునఁ గైకేయీపాత్రము లోభగుణమున కాద్య నివర్తనమై సముచితముగాఁ బోషింపఁబడిన దనియే తలంపవచ్చును.

శ్రీరాముఁడు [1]—తాతపాదుల కసత్యదోషము తగులకుండుటకై రాజ్యము విడిచినస్వార్థత్యాగియు సాధుబాధకులును లోకకంటకులు నగుదుష్టులను సంహరించినవీరాతివీరుఁడును సచ్చరిత్రమున లోకము నాకర్షించినసుగుణరాశియు నైన యీపాత్రము లోకోత్తరమై, యాద్యంత మొక్కరీతి నెట్లు పోషించవలెనో యట్లు పోషించిన మహర్షి వాక్కునం బడి, యాసేతుహిమాచల మాబాలగోపాలము నిరంతరకీర్తనీయ మగుటయే దీనియౌచిత్యపారంగతత్వమునకుఁ దార్కాణము. మహిమపక్షమున విష్ణునియవతారముగా నందందు చూపించినను, కథాపక్షమున

---

1. ఇతఁడు, ఈజిప్టుదేశ చక్రవర్తి యనుమత మొకటి క్రొత్తగాఁ బుట్టినది.

సర్వత్ర ధీరోదాత్తుఁ డగునుత్తమక్షత్త్రియునిఁ గావించి దానదయాయుద్ధవీరముల నితని కితఁడే సాటి యనునట్లు వర్ణించినవాల్మీకిమాటలనుబట్టియే యితనిపితృభక్తిని మాత్ర మొకింత తరచి చూతము.

శ్రీరామదశరథులభక్తివాత్సల్యము లింతంత యని నిర్ణయింప నలవిగా నంతగా బాలాయోధ్యాకాండముల వెల్లివిరిసినవి గాని, "సూర్యుఁడు లేకుండ లోక మైన నిలచును గాని రాముఁడు లేకుండ నాప్రాణము నిలవఁ జాల"దని కైకే యిచెంత విలపించిన దశరథుని పుత్రవాత్సల్యముకంటె, "మాతండ్రినిమిత్తము నే నేమి చేయవలసిన జేయుదును. అతఁడు చెప్పకున్నను నీమాటనుబట్టియే నే నడ వికిఁ బోవుదును. మాజనకునిప్రతిజ్ఞ నెరవేర్చుటకంటె నాకు ధర్మాచరణము వేఱేమి యుండును?" అని కైకతో నెట్టిసంకోచమును లేక పలికి, మూర్ధాభి షేకమండపమునఁ బెట్టనున్న కాలు గాఢారణ్యమునఁ బెట్టినరాముని పితృభక్తి వేయిరె ట్లెక్కు డని క్రియనుబట్టి చెప్పవచ్చును. ఇది యిట్టి దైనను, రాముఁడు గంగానది దాఁటి వెళ్ళిననాఁటిరాత్రి సౌమిత్రితో నన్నమాట లి ట్లున్నవి.

"ధ్రువ మద్య మహారాజో దుఃఖం స్వపితి లక్ష్మణ!
కృతకామా హి కైకేయీ తుష్టా భవితు మర్హతి
సా హి దేవీ మహారాజం కైకేయీ రాజ్యకారణాత్
అపి న చ్యావయే త్ప్రాణాన్ దృష్ట్వా భరత మాగతమ్
అనాథ శ్చైవ వృద్ధశ్చ మయా చైవ వినాకృతః
కింకరిష్యతి కామాత్మా కైకేయీవశ మాగతః
ఇదం వ్యసన మాలోక్య రాజ్ఞశ్చ మతివిభ్రమమ్
కామ ఏవార్థధర్మాభ్యాం గరీయా నితి మే మతిః
కో హ్య విద్వా నపి పుమాన్ ప్రమదాయాః కృతే త్యజేత్
ఛందానువర్తినం పుత్రం తాతో మా మివ లక్ష్మణ!"

ఈమాటలు తనతండ్రి వార్ధకదశలోఁ దన్ను విడిచి దుఃఖింపవలసి వచ్చినదిగదా యని జాలిపడి యన్నవే యైనను "కామాత్ముఁడై కైకేయీవశుఁడైన వాఁ డేమిచేయును? అతనివ్యసనము చూడఁగా నర్థకామములకంటెఁ గామమే గొప్ప దని తోఁచినది. ఎంతతెలివిమాలినవాఁ డైనను ఆఁడుదానికొఱకు మన తండ్రివలె వశవర్తి యైనపుత్రుని విడుచునా?" అనుమాటలలో నించుక నింద

స్ఫురింపకపోదు. ఇది యుద్దేశపూర్వక మైననిందయై రాముని పితృభక్తి కేమేని కలంక మాపాదించునా యనుటయే విచారణీయము.

దశరథుఁడు సత్యబద్ధుఁడై తన్ను విడిచెనో కైకేయీవశుఁడై తన్ను విడిచెనో రాముఁ డెఱుఁగకపోలేదు. కాని, దేవాసురరణరంగమునకుఁ బోవునపుడు గూడఁ గైకేయిని విడువకుండుటయు, ప్రభు వయినవాఁ డందు దూరదృష్టి లేకుండ రెండువరము లిచ్చితి ననుటయు, అనిర్దిష్టములైన యావరములయుద్దేశమిది గాక పోయినను వాని నీవిధమునఁ దీర్చు మని కైక కోపాగారమున భూశయ్యనుండి కోరినపు డెంతయు విచారించియుఁ దుదకు సమ్మతించి యూరకుండుటయు, కామార్తుఁడయిన యతని కైకేయీ వశ్యతను దెలుపుచున్న వని యాయవస్థలో మానవస్వభావమునుబట్టి రాముఁ డూహించుట యసంగతము కాఁజాలదు. ఇంతకును గవీంద్రుఁ డీపట్టునఁ గైకేయీ వరములకుఁ గాను దెచ్చి యతికినయతి మానుషమైన దేవాసురసంగ్రామ సాహాయ్యకథ యించుక యడ్డపడినది గాని లేకున్న దశరథపాత్ర మెట్టినిందపాలై యుండునో! కావున దశరథుని కైకేయీ వశ్యత్వ మిరుతెఱఁగుల సూచించిన కవివశమున రాముఁ డన్న పైమాటలు తండ్రి పుత్రవిరహదురవస్థకుఁ బరితాపము తెలుపునవే కాని నిందను సూచించునవి కావని సంతసింపవచ్చును. అందుచే రాముని పితృభక్తి యెంతమాత్రము కలంకితము కాఁజాలదు. ఇఁకనో—'రాజ్యముకోస మింకఁ గైకేయి మహారాజు ప్రాణము తీయకుండుఁగాక'యని యిక్కడను, 'కైకేయికోరిక ఫలించిన'దని సీతావియోగసందర్భమందును, రాముఁడు కైక నుద్దేశించి రెండుమాట లన్నను, ఇవి యెంతటి యుదారహృదయునినోట నైనను గష్టదశలో నపర్యత్నముగా సహజముగా నాత్మదుఃఖము వెల్లడింప వచ్చునవేకాని యుపాలంభపరములు కా వనుట లోకానుభవసిద్ధము. కావున వీనినిబట్టి రాముని మాతృభక్తినిగూడ శంకింపఁ బనిలేదు. సకల సద్గుణపుంజమైన రామునిశీల మెవరికిఁ గ్రొత్త?

సీత—మహావిష్ణువు నాశ్రయింప భూదేవి కవతరించిన లక్ష్మి యైన యామె కావ్యవశమునఁ బ్రాణము పోసిన పాతివ్రత్యరాశియై యయోనిజ యయ్యెను. చచ్చినా బ్రతికినా సతికిఁ బతియే గతి యఁట. భర్త కెట్టికష్టము కలిగింపక యతని నీడయై యడవుల నుండునఁట. మగనితో నున్నవనమే మగువకుఁ బుట్టిల్లఁట. భర్తలేని స్వర్గమైనను బాడుకొంపయఁట. అర్ధాంగియైన భార్య భర్త సుఖదుఃఖభాగిని యఁట. వీరుఁడైన పురుషుఁడు తన పెండ్లామును బోషింప నన్యుల కప్పగించఁగూడ దఁట. ఆహా! అసూర్యంపశ్యయైన రాజకుమారి యరణ్యావాసదీక్ష:

ఏమి సౌశీల్యము! తనపెనిమిటి యభిషేకమున కంతరాయము కలిగించిన సవతి యత్తచర్య నైన స్మరింపలేదు. మామమాట యెత్తలేదు. కలిమి విడువఁ గలఁత పడలేదు. బంధువులకు దూర మగుదు నని పరితపింపలేదు. పతి ననుగమించుట తప్ప రెండవది యీమె డెందమునలేదు. పరనింద యీమె పాతముననే లేదు. తన్నాదరించి మాటాడిన యనసూయతోఁ దనజన్మవృత్తమును వివాహోదంతమును జెప్పినది గాని లోకములోని యాఁడుదానివలెఁ దమవనసంచారమునకు మూల మైన యప్పటిమాట లేమైన నెత్తెనా? భరతునిరాక చూచి లక్ష్మణుఁ డైన మతి చెడినమాట లనెను గాని యీమె ముఖమున నసూయాచిహ్నమైన నగపడెనా? అట్టి యీ సతీమతల్లి మారీచమాయాసమయమునఁ గాఁగల కర్మమును బట్టి సౌమిత్రి నుద్దేశించి యించుక పరుషభాషణము గావించినది. ఆమాట లన రానివే కాని, తనభర్త నిజముగా నాపదపా లయ్యే నని నమ్మి దుఃఖమగ్నమానస యైన యీమె కెన్ని చెప్పినను విననిలక్ష్మణుఁ డిల్లు కదలి వెళ్లుట కంతకంటె వేఱుగతి కనఁబడలేదు. లోకములో నట్టియవస్థలో నున్నయెట్టి సుశీల హృదయమం దైనను సహజముగాఁ బుట్టఁదగిన యట్టిభావమునే పుట్టించి కవిచంద్రుఁ డీమెచే నట్లు పలికించెను. సీత లక్ష్మణునిభావ మెఱుఁగనిది కాదు. అతని సత్ప్రవర్తనము తెలియనిది కాదు. అయిననేమి? అతనిఁ బంపకున్న నీమె మనసులోని సంతాపము చల్లారదు. ఆమాట యన్నఁగాని యతఁడు కదలఁడు, అందుచే నీసందర్భ మంచలి సీత నిష్ఠురోక్తు లనుచితములు కా వనియే భావింప నగును. ఇంతకంటె నీమె సౌశీల్యమున శంకింపఁదగిన విషయమే కనఁబడదు.

భరత లక్ష్మణ శత్రుఘ్నులు—సౌభ్రాత్రము సాకారమైన పాత్రము లివి. అన్నతోడిదే లోక మని భార్య నింట విడిచి బ్రహ్మచారియై సీతారాముల పాద సేవయే జీవితఫల మని వానప్రస్థుఁ డైన భక్తిమూర్తి లక్ష్మణుఁడు. లోకాపవాద ముపాలై తల్లి సంపాదించిన రాజ్య మొల్లక వానప్రస్థునివలె జటావల్కలధారియై ఫలమూలాశనుఁడై శత్రుఘ్నునింగూడి శ్రీరామపాదుకలు సేవించిన భక్తియోగి భరతుఁడు. ఇద్దఱు నిర్మలభక్తులే కాని, సౌమిత్రికంటె భరతుఁ డించుక యెక్కువ భక్తుఁ డని కథాస్థితిని బట్టియు "భరతుండు నీకంటె భక్తుండు నాకు" అని రామునిచేతనిపించిన రంగనాథుని పరిశీలనమునుబట్టియు నమ్మవచ్చును. ఇరువురును సహృదయులే కాని, కైకను జంపెదను, భరతునిఁ బరిమార్చెద ననుచుఁ దాత్కాలికావేశమున నావేగము చూపిన సౌమిత్రికంటె, అపకీర్తిలజ్జితుఁడై యమ్మను నిందించినను; జరిగినదానికిఁ బ్రతిక్రియ చేయఁజాలక రామపాదుకలచే రాజ్యము చేయించిన భరతుఁ డెక్కువ దీర్ఘదర్శి. ఇట్టు లీషద్భేద మున్నను, వీర లన్నకుఁ

దగిన తమ్ము లనఁదగిన సుశీలు రనుట స్పష్టము. ఇఁక గవితాగురుఁ డప్రతిమాన ప్రతిభచే నడపించిన పాత్రములయౌచితిని బరామర్శింపఁ గాలహరణము గావింపక గ్రంథవిశేషము లొకింత కనుఁగొందము.

రామాయణవిశేషములు

రాజవంశములు:—నేఁటికిని వివాహములందుఁ గనవచ్చు కన్యావరగోత్ర ప్రవరకథనరూపమైన సనాతన వైదికాచారమునుబట్టి జనకుని కన్యలను రామలక్ష్మణులకుఁ గోరిన విశ్వామిత్రుఁడు సూర్యవంశ పురుషక్రమమునుదెలిపెను. జనకుఁడు నిమివంశ పురుషక్రమము తెలిపెను. ఈసందర్భమునందును, వసిష్ఠుఁడుఁ శ్రీరాముని కి సనాతన కులధర్మ ముపదేశించిన సందర్భమందునుగూడ సూర్యవంశ మందలి జ్యేష్ఠపురుషులక్రమము చూపఁబడినది[1]. కాని మొదటి క్రమమునన్న యయాతి రెండవక్రమమున లేఁడు. అంబరీషునికి నహుషుఁడు నతనికి యయాతి యతనికి నాభాగుఁడు పుట్టినట్లు మొదటిపాఠమును, నహుషుని కొడుకు నాభాగుఁడని రెండవపాఠమును జెప్పుచున్నవి. వాల్మీకియే యిట్లు రెండువిధములఁ జెప్పి యుండఁడు గావున నిందేదో యొకపాఠము ప్రక్షిప్త మనవలసి వచ్చుచున్నది[1]. అ దేదో నిర్ణయించుట కష్టసాధ్యమే కాని రెండవపాఠమే ప్రామాదిక మని తోఁచుచున్నది. ఇది యిట్లుండ, దిలీపునికొడుకు భగీరథుఁడు—అతని కుమారుడు కకుత్స్థుఁడు అతనికొడుకు రఘుమహారాజు—అని రామాయణములో నాలుగైదు చోట్లఁ గనవచ్చుచుండఁగా భాసమహాకవిప్రతిమానాటకమందును, మహాకవికాళిదాసు రఘువంశమునందును, దిలీపుని కొడుకు రఘువు. అతని కొడుకు అజుడు—అతని కొడుకు దశరథుఁడు—అనుక్రమము కనఁబడుచున్నది[3]. ఇట్టి విరోధములు పౌరాణిక రాజవంశక్రమములందు సర్వత్రకనవచ్చునవే కావున గ్రంథవిస్తరభీతిచే నిందేది సముచితమో నిర్ణయింపక యీవిషయము పాఠకలోకమునకు విడుచుచున్నాను.

సీతారామవయోవిచారము :— రాముఁడు విశ్వామిత్రునితో యాగసంరక్షణార్థము వెడలునాఁటి కీనషోడశవర్షుఁడు[4]. స్వయంవరకాలమునకు సీత పతి

---

1. బాలకాం. 70–71 అయో. 110.
2. చంద్రవంశమందలి నహుష యయాతు లాయువుపుత్ర పౌత్రులు.
3. దిలీపరఘువుల నడుమ నిద్దఱును, రఘువునకు నజునికి నడుమఁ బదునొకండుగురును, పురుషులుగలరు. మొత్తము బ్రహ్మ మొదలుగా శ్రీరామునివఱకు 40 తరములు, మనువు మొదలుగా 36 తరములు, రామాయణమునఁ గనఁబడును.
4. బాల. 20.

సంయోగసులభవయస్క[1]. అక్క డక్కడ మున్యాశ్రమములో గొంతకొంత కాలము నివఫించుచు సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణాశ్రమము చేరునాటికి వనవాస సంవత్సరములు పది గతించినవి[2]. జనస్థానమున సీత రావణునితో జెప్పిన వృత్తాంతమునుబట్టి చూచినచో, ఆమె యత్తవారింట సకలభోగము లనుభవించిన కాలము పన్నెండు సంవత్సరములు. రాము డడవికి బయలుదేఱునాటి కతని వయస్సు, ఇరువదియైదు వత్సరములు. అప్పటికిసీతవయస్సు పదునెనిమిదియేండ్లు[3].

ఎట్లు చూచినను బైమాటలు వీరివయస్సువిషయమున బరస్పరవిరుద్ధములే. ఇవి ఋషివాక్యము లనుటకు మన సొప్పదు. ప్రక్షిప్తము లనుటకు వీలుకన బడదు. కావున వీనిం గూర్చి చర్చింపక విడుచుటయే యుచితము.

రామాయణరచననాటిభాష :— అగస్త్య భ్రాత యాశ్రమమున బ్రాహ్మణ వేషధారులై యిల్వల వాతాపులనెడి యసురు లుండెడివారు. వారిలో నిల్వలుడు సంస్కృతమున మాటలాడుచు బ్రాహ్మణులను శ్రాద్ధభోజనమునకు బిలుచుచు మేషరూపు డైనవాతాపిని జంపి వానిమాంసము వండి వారికి బెట్టి పిదప వాతాపి! ర మ్మని పిలువ వాడు బ్రాహ్మణుల పొట్టలు చీల్చుకొని యావలికి వచ్చెడి వాడు[4]. సుగ్రీవసచివు డగుహనుమంతుని సంభాషణమునకు సంతోషించి రాముడు సౌమిత్రితో "వేదత్రయము చదువని వా డిట్లు మాటలాడజాలడు. ఇతనికి వ్యాకరణజ్ఞానము పూర్తిగా గలదు. ఇంతసేపు మాట లాడెనుగాని యొకయపశబ్ద మైన రాలేదు." అని పలికెను[5]. అశోకవృక్షముమీద నున్న యాంజనేయుడు క్రింద దుఃఖించుచున్నసీత నాశ్వాసింప నుద్యుక్తుడై "నేను వానరుడను. ద్విజాతివారివలె సంస్కృతవాక్కున మాటలాడిన యెడల నన్ను రావణునిగా భావించి సీతాదేవి భయపడునేమో! అయినను సంస్కృతమునన్నే నేను దప్పక మాటలాడవలసియున్నది" ఆని తలంచెను[6]. ఇట్లున్న వాక్యములను బట్టి చూడగా నాకాలమున ద్విజాతివారు సంస్కృతభాషలో మాటలాడుచుం డెడివా రనియు, దక్కినవారు ప్రాకృతమున మాట లాడెడివా రనియు, దెలియక

---

1. అయో. 118.
2. అర. 11.
3. అర. 47.
4. అర. 11.
5. కిష్కిం. 3.
6. సుంద. 30.

పోదు. ఈ విషయము ప్రథమసంపుటమున విశదీకరింపఁడి యున్నది గావున నిందీ సూచనము చాలును[1].

నాఁటిభరతఖండస్థితి :— ఈవిషయము మొదట నించుక సూచింపఁబడినది. వేదములందు గనరాని కొన్ని జనపదములును బురములును ద్వీపములును నదులును బర్వతములును రామాయణమునఁ గనవచ్చుచున్నవి. కిష్కింధాకాండములోని వీనివర్ణనములనుబట్టి చూచిన[2]. రామాయణకాలమునాఁటి కార్యులు భరతఖండ మంతట నాక్రమించిన సూచనలు కనవచ్చును. ఇందు వర్ణింపఁబడిన జనపదాదులు చాలవఱకు, భరతఖండమునందును దీనిచుట్టుపట్టులను గన విన వచ్చుచున్నవి గాని, యందలికొన్నిటి పేళ్ళు మాఱిపోయినవి. కొన్ని రూపుమాసినవి. ఇందు కొక యుదాహరణము. పశ్చిమ సముద్రవేలాతటమునందు "మురచి–జటి–అవంతి–అంగలోప–" అనునగరము లున్నట్లు వర్ణన కలదు[3]. ఈపురము లిపు డున్నట్లు తెలియరాదు. అవంతి యుజ్జయిని యనఁ బరగిన దనవచ్చుఁగాని యిది పశ్చిమ సముద్రతీరమున లేదు. కిష్కింధాకాండము చదివినవారి కిట్టి యుదాహరణము లెన్నేని కనఁబడును. హిందూదేశము నలుదెసల నున్న జనపదాదులనే కాక, శాంత మహాసముద్రము లోహితసాగరము, ఆమమీనాశన మన్తర్జలచరమునై నరవ్యాఘ్రు మనఁబడు కిరాతజాతి, లోహముఖమై యతిజవనమైన యేకపాదజాతి, మొదలుగాఁ గల దేశాంతర ద్వీపాంతర ఖండాంతర విషయములను వర్ణించిన వాల్మీకి భూగోళ విజ్ఞాన మత్యాశ్చర్యకరమై కిష్కింధాకాండమునఁ బ్రతిఫలించుచున్న దనుట సత్యము. అరణ్యకాండమునం దానాఁటి యుత్తరదక్షిణహిందూదేశములు కన్నులకుఁ గట్టినట్లు వర్ణింపఁబడినవి. అంతకుమున్ను నిర్మనుష్యము నిర్మృగము తరుగుల్మ లతాహీనము తాపసహితము నైనవింధ్యపాదదక్షిణభాగ మగుదండకావనిలోఁ దరువాత దారుణకాంతార మేర్పడినది. అగస్త్యుఁ డచ్చటికి వచ్చునాఁటి కందు వానలు లేవు. సుఖప్రద మైనగాలి లేదు. హిమవచ్ఛిఖరమునుండి యతఁడు వచ్చిన పిదప సకృత్తుగా వాన కురియుట మొదలుపెట్టినది [4].

ఇత్యాదిబహువర్ణనలతో నిండియున్న రామాయణము కేవలము కావ్యముగానే కాక దేశభూగోళచరిత్రముగాఁ గూడ నుపయోగించుచున్న దనవచ్చును.

---

1. సం. వా. చ. ప్ర. పుట. 61–64.
2. కిష్కిం. 40–43 సర్గలు.
3. కిష్కిం. 42-13, 14.
4. అరణ్య. 13.

రాజధర్మములు :—వీనిని జక్కఁగా వివరించినది కచ్చిత్సర్గ [1]. బహువిధ మైనలోకజ్ఞానమును సకల మైనశాస్త్రజ్ఞానమును సంపూర్ణ మైనరాజనీతిని స్వచ్ఛ మైనశీలమును బోధించుచున్న యిందలివిషయ మానాఁటినాగరికత కాదర్శమై యతిమనోహరముగా నున్నది. ఇందు గనవచ్చులోకాయతికనిందనుబట్టి వాల్మీకి నాఁటికే స్వభావవాదమత మంకురించినట్లు కనవచ్చును.

సాంఘికాచారములు :—సీత సహగమనమును బ్రశంసించుటనుబట్టి యా కాలమున నది యున్న దని యూహింప నగునుగాని, కౌసల్యాదులు దాని నాచ రింపకపోవుటనుబట్టి యది యైచ్ఛికముగా నుండెనేమో యని తోఁచుచున్నది. కాని, మృతకశేబరముతో స్త్రీలు శ్మశానవాటికకుఁ బోవుటమాత్రము నాఁటి యాచార మని కౌసల్యాదులయనుగమనమునఁ దెలియుచున్నది. ఋశ్యశృంగుఁడు శాంతను బరిణయమగుటనుబట్టియు, దశరథవిద్ధుఁ డైనమునిబాలుఁడు వైశ్యునకు శూద్రస్త్రీయందు జన్మించినవాఁ డగుటనుబట్టియు వేదములనాఁటి యనులోమ వివాహము లానాఁ డాచరణములో నున్న వనుట విదితము. ఆనాఁటికిఁ జతుర్వర్ణ ములును స్వస్వవిహితవృత్తుల స్థిరపడినవి. ఆవృత్తులే తరువాత స్మృతులలో విధింపఁబడినవి.

విద్యాజ్ఞానము :—మంత్రబ్రాహ్మణారణ్యకోపనిషత్తులనుండి యుద్ధృత మైన వివిధవిద్యాజ్ఞాన మాకాలమున ద్విజాతులయందు విస్తరించినట్లుగా, ఆయుర్వేద ధనుర్వేద గాంధర్వ ధర్మశాస్త్ర వ్యాకర ణాన్వీక్షకీ వార్తా దండనీ త్యాదిసం జ్ఞలవల్లఁ దెలియనయ్యెడి. అపు డీవిజ్ఞాన మేరూపమున నుండెడిదో చెప్పఁజాలము కాని తరువాత నీపేళ్ళ వెలసినగ్రంథములలోనివిషయముల కప్పటికి వెనుకటినుం డియు నాఁటినుండియుఁ బారంపర్యోపదేశమున వచ్చునిదియే యాధారమని చెప్ప వచ్చును. అట్లే జాబాల్యాదిమహర్షులమాటలలోనితత్త్వజ్ఞానమే తరువాత వెలసిన వివిధమతసూత్రములకు మూల మని విశ్వసింపవచ్చును. ఇంత యేల ? భాసకాళి దాసాదిమహాకవులకావ్యములలోనివివిధవర్ణనలకును శబ్దార్థాలంకారములకును రస పాత్రపోషణాదిపద్ధతులకును రామాయణమే గురు వనియు దీని ననుసరించి బహు విధ కావ్యము లావిర్భవించినవనియుఁ బాఠకలోక మెఱుఁగక పోలేదు. ఇఁక దేవతారాధనము.

---

1. అయో. 100.

భారతీయుల కిది క్రొత్త కాదు. ఈశ్వరునికి రూపము కల్పించి స్తుతించుట వేదములనాఁటియాచార మని మున్ను చదివియుంటిమి 1. అట్లే, బ్రహ్మ విష్ణు రుద్రులు సృష్టి స్థితి లయ కర్తలుగా వర్ణింపఁబడుట రామాయణమందును గనఁబడును. ఈ యారాధనము కేవలస్తుతిరూపము గాక విగ్రహారాధనపరముగా మాఱె ననుటకు రామాయణములోని—

"కచ్చి చ్చైత్యశతై ర్జుష స్సునివిష్ట జనాకులఃదేవస్థానైఃప్రపాభిశ్చ తటాకై శ్చోపశోభితః" 2.

అనుశ్లోక మొకటి కనఁబడుచున్నది. ఇందలిచైత్యశబ్దమునకు, యజ్ఞశాల రచ్చమ్రాను గుడి యనునర్థము లగును గాని, అప్పటికి బౌద్ధమతప్రసక్తి లేదు కావున బౌద్ధాలయ మర్థము కానేరదు. దేవస్థానశబ్దము వేఱుగా నుండుటచే గ్రామములోనిపదిమంది యొకచోటఁ జేరి ముచ్చట లాడుచుఁ గూర్చుండురచ్చమ్రా ననెడియర్థమే దీనికి సముచిత మగును. ఇఁక దేవస్థానము ప్రతిష్ఠించినవిగ్రహముల యాలయమా ? లేక యీశ్వరుని ధ్యానించుపవిత్రస్థలమా ? అనువిషయ మజ్ఞేయముగా నున్నది. ఈశ్వరునికి రూపకల్పన మానాఁటి కెంతో పూర్వమే యున్నది గావున నిది విగ్రహస్థానపర మని చెప్పినను దోషము కాదు. ఇట్లే బాలకాండమున—

"వధూనాటకసంఘైశ్చ సంయుక్తాం సర్వతఃపురీమ్" 3.

అనుమాట యున్నది. ఇవి, రంగస్థలములరూపకములఁ బ్రదర్శించుసంఘములు గాక, నాట్యము లేక నృత్యము సలుపునట్టి స్త్రీసంఘము లని భావింప వలసియున్నది. ఛాందోగ్యోపనిషదాదులందు దేవజనవిద్య యనుపేర గాంధర్వ విద్య విదితమై యుండ రామాయణమునాఁడు నృత్యకల విస్తరించి యుండు ననుట కాక్షేపము లేదు. కాని, యా వధూనాటకసంఘస్వరూపముమాత్ర మిట్టిదని నిరూపింప శక్యము గాకున్నది. ఆవధువులు సంసారిణులో గణికలో ! ఆసంఘములు పాడెడివో లేక యాడెడివో ! 4.

ఇట్లు సర్వలక్షణసంపూర్ణ మైనయిది పుట్టిననాఁటనుండి నేఁటిదనుక నొక్కరీతి నార్యజాతికి భజనీయమై వెలయుచున్నది. కావుననే బ్రహ్మాండపారాశర్యపురా

---

1. చూ. సం. వా. ప్ర. భా. 120—124. 208. పుటలు.
2. రామా. అయో. 100—43.
3. బాల. 5—12.
4. ఈవిషయమింకను విచారణీయము.

ణాదులు దీనిమహిమను వేనోళ్ళ బొగడినవి. అట్టిమహిమ కలది కావుననే తత్త్వ సంగ్రహరామాయణము, పఠనశ్రవణంబుల నొక్కొక్కకాండమునకు నొక్కొక్క ఫలము కల దని నిరూపించినది. అట్టిఫలము కలిగించునది కావునినే షట్కాండము కాని సుందరకాండము గాని నియమ పూర్వకముగా బారాయణము గావించి యిష్టార్థసిద్ధిని బడయుచున్న భక్తులు నేడు గూడ గనబడుచున్నారు. అట్టి పరమపావనము వేదతుల్యము నైన దీని మహిమ నెంతని పొగడగలము? కావున నేతాదృశ మైన మహేతిహాసము రచియించిన వాల్మీకి మహర్షిని—

"కూజన్తం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వన్దే వాల్మీకికోకిలమ్"

అని స్మరించి, దీనివ్యాఖ్యానముల నించుక యవలోకింతము.

రామాయణవ్యాఖ్యలలో బ్రసిద్ధి గాంచినది తత్వదీపిక. నారాయణ తీర్థుల శిష్యుడగు మహేశ్వరతీర్థులు రచియించిన యిది తీర్థీయ మనబడును. ఈ యతీంద్రునికి బూర్వము కొందఱు టీకలు రచియించినట్లుగా నవతారికలోని "నానాటీకాస్తవాక్యాని లిఖ్యన్తేఽత్రయథామతి" అను దానివల్ల దెలియును. దీని తరువాత గోవిందరాజకృతములయిన, మణిమంజీర—పీతాంబర—మణిమేఖల—అను వ్యాఖ్యలు విఖ్యాతములు. ఇతడు శఠకోపదేశికుని శిష్యుడు. ఇవి గాక, కందాళ రామానుజకృత రామానుజీయవ్యాఖ్య, వనము భవానీ నృసింహులపుత్రుడగు బ్రహ్మవిద్యాధ్వరిరచించిన విరోధభంజని, అహోబలసూరికృత వాల్మీకిహృదయము, విద్యానాధదీక్షితకృతదీపిక, వాదిహంసవలాహ కావ్యయ గోపాలగురు శిష్యరంగాచార్యకృత రామాయణాన్వయి, వెంకటసూరికృతార్థప్రకాశిక, అను వ్యాఖ్యలును, చతురర్థీ విద్వన్మనోరంజ న్యమృతకతక టీకలును గన విన వచ్చుచున్నవి. ఇంక నజ్ఞాతము లైన వెన్నికలవో! ఇట్లు విద్వజ్జనహృదయాకర్షకము సకలజనరంజకము నైన వాల్మీకి రామాయణము మహత్త్వము చెప్పెడి దేమి? ఇంక—

మహాభారతము

దీని కర్తృత్వము మిక్కిలిసందిగ్ధముగానున్నది. వైయాసికీసంహిత యనెడి ప్రసిద్ధినిబట్టి దీనికర్త వ్యాసుడందుమేని, వ్యాసుడనునది బిరుదనామమై పెక్కండ్రకు గనవచ్చుచున్నది. అట్టిబిరుదు గలపరాశరపుత్రుడందుమేని, పరాశరులు ముగ్గురు నలుగురున్నారు. సత్యవతియందు పరాశరుడనునొక

మహర్షికి కృష్ణద్వైపాయనుఁడను వ్యాసుఁ డని నిశ్చయింత మన్న భారత కథావతారికనుబట్టి యతఁడు కురువంశము నిలిపిన వంశకర్త కావచ్చును గాని, యతఁడే భారత గ్రంథకర్త యనుటకు వీలు గాకున్నది. అట్లు చెప్పినచోఁ గథా కాలమునకును గ్రంథకాలమునకు మహాంతరము కనవచ్చును. కొందఱిమత మునుబట్టి యీయంతర మెంత తగ్గినను, అతఁడు రమారమి వెయ్యేండ్లు జీవించి యుండె నని చెప్పవలసివచ్చును. అయితే, తనపుత్రుఁ డైన పాండురాజు మొద లుగా జనమేజయునివఱకు నైదుతరములు గడపినట్లువర్ణింపబఁడిన చిరకాలజీవియు మహాయోగియు నైన యీ సాత్యవతేయుఁడు తరువాతఁగూడఁ గొంతకాలము జీవించి హిమాలయగుహలలో యోగనిష్ఠనుండి భారతము రచియించె ననుట యబ్బురమా యని కొందఱికిఁ దోఁచవచ్చును గాని, అంతకంటె వర్ణితగ్రంథపద్ధ తినిబట్టి, యీపారాశర్యవ్యాసుఁ డొకానొక శిష్యునికిఁ గౌరవపాండవసంగ్రామో దంతము చెప్పియుండఁ దచ్ఛిష్యపరంపరనుండి వ్యాసప్రోక్తముగా వచ్చినయీయు దంతమునే యొకశిష్యుఁడు వ్యాసప్రణీత మైనట్లే భారతసంహితఁగా రచియించి యుండు నని యూహించుట యెక్కువ సమంజస మగు నని పూర్వోక్త భారత కాలచర్చనుబట్టి నే నభిప్రాయ పడుచున్నాను. ఇందుకు, భారతయుద్ధకాలము ననేకు లనేకవిధములుగాఁ జర్చించి యిచ్చిన యభిప్రాయములనుబట్టి యెంతక్రిందికిఁ జూచి నను, ఆకాలము క్రీ. పూ. పదునాఱవశతాబ్దిని దాఁటి యీవలికి రాకుండుట యొక కారణము. వైశంపాయనుఁడును [1] సౌతియు రచియించిన భాగము లనేకములు మహాభారతమునఁ గల వని పరిశోధకులు నిర్ణయించి యుండుట మఱియొక కార ణము. ఇదేకాక, మిక్కిలి యర్వాచీనము లయిన యుపపురాణములలోఁ గూడఁ గొన్ని పరాశరునిపేరను గొన్నిపారాశర్యునిపేర నుండుట యింకొకకారణము.

జయ మనుపేరఁ జతుర్వింశతిసాహస్రిక వ్యాసరచిత మని కొందఱువిమర్శకు లని యున్నారుకాని, మనమొదటి పరిశీలనమునుబట్టి యదియు నుపపన్నముగాఁ గనఁబడదు. కాని, భారతకథాప్రవచన కర్తమాత్రము కృష్ణద్వైపాయనుఁ డని విశ్వసింపవచ్చును. అందుచే నతని శిష్యపరంపరలోనివా రెవరు రచియించినను, భారత సంహిత వ్యాసప్రణీతముగా వెలయుట సముచితమే యగును. ఇదే కాదు, పురాణము లన్నియు వ్యాసనిర్మితము లనెడి పౌరాణిక సంప్రదాయము సమర్థనీయ మగుటకుఁ బ్రధాన పురాణకథ లన్నియు వ్యాసోపజ్ఞము లన్నను సముచితమే.

---

1. పారాశర్యవ్యాసుని శిష్యపరంపరలోని యొక వైశంపాయనుఁడు భారత రచనము కొంత గావించి యుండును గాని, అతఁడు తైత్తిరీయారణ్యకములోని వైశంపాయనుఁడు మాత్రముకాఁడు.

భారతసంహితా కాలము క్రీ. పూ. దశమశతాబ్దిని దాఁటి యీవలికి రా దన్న చక్రవర్తి పండితులుగూడ భారతకర్తృత్వము వ్యాసుని కారోపింపఁబడిన దను భావమే సూచించిరి[1]. కావున వ్యాసునికర్తృత్వము మూలకథోపదేశరూప మనెడి నాయభిప్రాయమును బాతకలోకమునకు విడుచుచున్నాను. ఇంక—

గ్రంథస్థితి

ఇది మిక్కిలి యవ్యవస్థముగా నున్నది. గ్రంథవిషయమున భరతఖండ మందలియొకదేశములోనిప్రతితో మఱియొకదేశములోనిప్రతి పోలకపోవుటయే కాదు, ఒకదేశమందలియొకమండలములోనిప్రతితో మఱియొకమండలములోని ప్రతి పోల దని కూడఁ జెప్పవచ్చును. భారత మాంధ్రీకరించిన నన్నయ తిక్కనల నాఁటికిని దరువాతను గూడ దీనిస్థితి యవ్యవస్థముగానే యున్న దనుట కనేక నిదర్శనములు కనవచ్చును. భారతము వ్యాసవైశంపాయనసౌతికృతము లైనత్రివిధ భాగములతోఁ గలసియున్న దని యనుక్రమణికాధ్యాయములోనికొన్నిశ్లోకము లనుబట్టి విమర్శకులు కొంద ఱూహించిరి. ఇందుకు—

"మన్వాదిభారతం కేచి దాస్తికాది త థాపరే
త థోపరిచరా ద్యన్యే విప్రా స్సమ్య గధీయతే[2]."

అనుశ్లోకమును వా రుదాహరించి యున్నారు. వ్యాఖ్యాత వ్రాసినయర్థ మునుబట్టి 'మన్వాది' యనుదాని కీపుడు గ్రంథాదిని సర్వత్ర కనవచ్చు "నారా యణంసమస్కృ"త్యాదిశ్లోకము భారతారంభ మనియు, ఆస్తీకమునికథ కలి గిన 'కిమర్థం రాజశార్దూ' లేత్యాదిత్రయోదశాధ్యాయప్రథమశ్లోకము భారతా రంభ మనియు, ఉపరిచరకథగల 'రాజోపరిచరోనా' మేత్యాదిత్రిషష్టితమాధ్యాయ ప్రథమశ్లోకము భారతారంభ మనియు, పైశ్లోకమునర్థము తెలియవచ్చును[3]. ఇ ట్లఱువదిమూఁడధ్యాయములలో మూఁడువిధములయిన యారంభము లున్నట్లు తెలియఁజేసెడిపైశ్లోకమునుబట్టి భారతారంభ మవ్యవస్థ మని తలంపనగును గాని, ఇందు మొదటియారంభము సౌతి దనియు, రెండవయారంభము వైశంపాయనుని దనియు, మూఁడవయారంభము వ్యాసుని దనియుఁ బైశ్లోకము సూచించు

---

1. చక్రవర్తిగారి S. H. S. Lit. P. 112.
2. ఆదిప. 1–59.
3. ఇవి మూఁడును, ఆదిపర్వములోనివే.

చున్నదని వారు తలంచుటమాత్ర ముచితము కాదు. ఏ మయిన నేమి ? అనేక ప్రతులలో(గనవచ్చుపైళ్లోకమునుబట్టి[1]. భారతారంభము చిరకాలము క్రిందటనే యవ్యవస్థితి గాంచిన దని చెప్పవచ్చును. ఇది యిట్లుండ—

"నాలేఖిని యా(ప నక్క–ఱ లేకుండ(గా జెప్పినచో నేను లేఖకు(డుగా నుందు"నని గణేశు(డంటే, 'అర్థము తెలియకుండ వ్రాయవ'ద్దని వ్యాసు(డు పలికి, అందుకై కుతూహలముతో గూఢార్థ మైనగ్రంథగ్రంథిగా నెనిమిదివేలయెనిమిది వందలశ్లోకములను జెప్పె ననియు ; పూజ్యు(డైనవ్యాసమహర్షి యుపాఖ్యానము లతో(గూడ నూఱువేలశ్లోకముల యుత్తమభారతము (మహాభారతము) రచి యించె ననియు ; ఉపాఖ్యానములు గాక యిరువదినాలుగువేలశ్లోకములతో భారతసంహిత రచియించె ననియు, ఏ(బదిశ్లోకములతో సర్వపర్వములయనుక్రమ ణికను సంగ్రహముగా రచియించె ననియు ; మొదటియధ్యాయము చెప్పుచు న్నది. ఆదిపర్వాది స్వర్గారోహణికాంతము లయినపదునెనిమిదిపర్వముల తరువాత హరివంశ–విష్ణు–భవిష్యము లనెడిమూ(డు పర్వములు రచియించెననియు ; ఈ మూ(డును ఖిలసంజ్ఞితము లనియు,[2] అవాంతరపర్వములతోడిపదునెనిమిదిపర్వములు నవియు(గలసి మొత్తము నూఱుపర్వములు వ్యాసప్రోక్తము లనియు ; సూత పుత్రు(డైనరోమహర్షణి నైమిశారణ్యమున(జెప్పినవి పదునెనిమిదిపర్వములే యనియు ; ద్వితీయాధ్యాయము చెప్పుచున్నది [2]. ఇందు లాంఛం వ్యాసుని

---

1. ఈశ్లోక మొకప్రతిలో ఆదిప. 1–59, ఇంకొకదానిలో 1–63. మఱియొకదానిలో 11–52. ఇంక వేఱుప్రతులలో నెక్క–డ నున్నదో !

2. పురాణం ప్రాక్ప్రవృత్తం. శాఖాంతరస్థంశాఖా న్తరేయత్
అపేక్షావశాత్ప్రత్యే తత్ఖిలమితి-వైదికీప్రసిద్ధిరితి నీలకంఠబుధః
విద్యారణ్యా స్త్వేవముక్తవా యధా-కర్మోపాసనబ్రహ్మకాండేషు త్రిష్వపి
యద్యద్వ్యక్తవ్యమవశిష్టంతస్య సర్వస్యాభిధానేన ప్రకీర్ణకత్వరూపం ఖిలత్వం.

3. ....గ్రంథగ్రంథిం తదా చక్రే ముని ర్గూఢం కుతూహలాత్ ....
అష్టా శ్లోకసహస్రాణి హ్యష్టా శ్లోకశతాని చ....
ఇదం శత సహస్రాఖ్యం శ్లోకానాం పుణ్యకర్మణామ్
ఉపాఖ్యానై స్సహ జ్ఞేయం శ్రావ్యం భారత ముత్తమమ్....
చతుర్వింశతిసాహస్రీం చక్రే భారతసంహితామ్,
ఉపాఖ్యానై ర్వి నైతావ ద్భారతం ప్రోచ్యతే బుధైః....
తతోధ్యర్ధశతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః
అనుక్రమణికాధ్యాయం వృత్తానాం సర్వపర్వణామ్....
హరివంశ స్తతఃపర్వ పురాణం ఖిలసంజ్ఞితమ్.
విష్ణుపర్వ శిశో శ్చర్యా విష్ణోః కంసవధ స్తథా
భవిష్యం పర్వ చాప్యుక్తం ఖిలే ష్వే వాద్భుతం మహత్.
ఏతత్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తంమహర్షి ణా
యథావ త్సూతపుత్రేణ రోమహర్ష ణీనా తతః
ఉక్తాని నైమిశారణ్యే పర్వా ణ్యష్టాదశైవతు.....

వనియు, ఎళ వేలు వైశంపాయనుని వనియు, తక్కినవి సౌతి వనియుఁ గొందఱి యూహ. ఈయూహ నిజ మంద మన్నను, ఆ భాగములు విడఁదీసి చూపువారు లేరు. ఇది యిట్లుండ——

వేదములను విడఁదీసి (విభ్యాసవేదాన్) వేదవ్యాసుఁ డనుబిరుదు గాంచిన పారాశర్యుఁడు పైల జైమిని వైశంపాయన సుమంతు లనుశిష్యులకుఁ గ్రమముగా ఋ క్సామ యజు రథర్వ సంహితలను బంచి యిచ్చెనని భాగవతాదిపురాణములు చెప్పుచున్నవి [1]. సుమంతు జైమిని పైల శుక వైశంపాయను లనువారికి మహా భారతపంచమము లైనవేదముల నుపదేశించె ననియు, వారు భారతసంహితలను వేఱువేఱుగాఁ బ్రకాశింపఁ జేసి రనియు నీభారతము చెప్పుచున్నది [2]. ఇట్లు పరస్పరవిరుద్ధములుగా నున్న వీనిమాటలనుబట్టి విషయము సందిగ్ధముగా నున్నను, కొంచఱు భారత సంహితలే యైదుండె ననియు వానికి వీ రైదుగురు ప్రకాశకులుగా నుండి రనియు భావించుచున్నారు. ఇందుకుఁ గారణము జైమినిభారత మనుపేర నశ్వమేధపర్వ మొకటి మహాభారతాశ్వమేధ పర్వముకంటె వేఱుగాఁ గనవచ్చుటయే. సుమంతుఁడు మొద లగువారి భారతసంహితలు నశించిన వఁట. జైమినిభారత సంహిత యంతయు, బోఁగా నశ్వమేధపర్వము మాత్రము మిగిలె నఁట, మన కిపుడు లభించిన మహాభారతసంహిత వైశంపాయనుఁడు ప్రకాశింపఁ జేసినదఁట. ఈ యభిప్రాయ మంగీకరింత మన్న మొదటఁ బారాశర్యుఁ డైదు భారతసంహితలను వేఱువేఱుగా రచియించె నని సపరిమాణముగా నిర్ణయింపవలెను. కాని, యది శక్యము కాదు. తరువాత సామసంహితా ప్రవర్తకుఁడైన జైమినియే భారతసంహితా ప్రకాశకుఁ డని నిశ్చయింపవలెను. అదియు

---

1. చూ. సం. వా. ప్రథ. 177 పుట.

2. వేదా నధ్యాపయామాస మహాభారత పంచమాన్,
సుమంతుం జైమినిం పైలం శుకం చైవ స్వమాత్మజమ్,
ప్రభు ర్వరిష్ఠో వరదో వైశంపాయన మేవచ
సంహితా స్తైః పృథ క్త్వేన భారతస్య ప్రకాశితాఃఆది. 63–89, 90.

శక్యము కాదు. పిదప నిపు డున్న మహాభారత మంతయు వైశంపాయనుని నోటనే లోకమునఁ బ్రచారమునకు వచ్చె నని నిరూపించవలెను. రౌమహర్షణి యగు నుగ్రశ్రవసుఁడుకూడఁ గర్త యైనట్లును బ్రవక్త యైనట్లును గనవచ్చుటం జేసి యదియు శక్యము కాదు. ఎట్లయిన నేమి? మహాభారత గ్రంథ మంతయు నొకనోట వచ్చినది కాదు. ఒకకాలమునఁ బుట్టినదికాదు. అందుచేతనే గ్రంథ కర్తృత్వమును గ్రంథస్థితియుఁ గూడ నవ్యవస్థములుగా నున్న వని తలంప వలసి వచ్చినది. ఇఁక—

గ్రంథపరిమితి

అనుక్రమణికాధ్యాయములోని శ్లోకము లొక ప్రతిలో నున్న ట్లొంకొక ప్రతిలోఁ గనఁబడవు. దీనినిబట్టి యీయాకాలములందు తమలెక్కకు వచ్చినపర్వ శ్లోకసంఖ్యనుబట్టి యనుక్రమణిలోని శ్లోకములను సవరించుచు వచ్చి రని స్పష్ట మగును. అ ట్లగుటచేతనే వావిళ్లవారి ప్రాచీనముద్రితప్రతినిబట్టి యష్టాదశపర్వశ్లోక సంఖ్య ౮౪౭౭౦, వచ్చినది. ఆంధ్ర సాహిత్య పరిషత్తులోని తాళపత్రప్రతినిబట్టి ౯౯౦౫౭ వచ్చినది. నన్నయభట్టారకుఁడాదిపర్వమునఁ జూపిన లెక్కనుబట్టి ౧౦౦౭౦౦ వచ్చినది. ఒకతెలుఁగుదేశములోని పుస్తుల నిట్లుండ నితరదేశములలోని ప్రతులలో శ్లోకసంఖ్య యె ట్లుండునో కదా! ఇం దేది సత్య మన్నను లక్షశ్లోక సంఖ్య సరిపడదు. హరివంశాది పర్వత్రయితోడి శతపర్వములశ్లోకసంఖ్య లక్ష యేమో యంద మన్న, ఆమూఁడుపర్వములలోని శ్లోకములు ౧౨ వే లని యొక పాఠము. సుమారు ౧౮ వే లని యొకపాఠము, కనవచ్చుటచే[1] అపుడును లెక్క సరిపడదు. నిజముగా ననుక్రమణీయభిప్రాయము పదునెనిమిది పర్వముల లోని శ్లోకములు లక్ష యనియే. అయితే నేమి? లెక్క లిట్లు సిద్ధ మైనవి. దీనిని బట్టి గ్రంథపరిమితి గూడ నవ్యవస్థ మనియుఁ బర్వశ్లోకానుక్రమణి యసంగత మనియు విదిత మగుచున్నది. ఇఁక—

మహాభారతవిషయపరిశీలనము

పదార్థానుక్రమణి యర్వాచీన మైనను దానం దెలియవచ్చు బహువిషయ ములలో సంప్రదాయ సిద్ధములై ముఖ్యము లైనవి సత్యవతి నియోగమునఁ గృష్ణ

---

1. దశశ్లోక సహస్రాణి వింశచ్ఛ్లోకశతాని చ
ఖిలేషు హరివంశేచ సంఖ్యాతాని మహర్షి ణా
అష్టాదశ సహస్రాణి శ్లోకానాం చ శతం తథా
ఖిలేషు హరివంశే చ సంఖ్యాతాని మహర్షిణా.

ద్వైపాయనుఁడు గావించిన కురువంశప్రతిష్ఠ పాండవుల సత్యశీలము ధార్తరాష్ట్రుల దుర్వృత్తము వాసుదేవుని మహాత్మ్యము, అనునవి. దానినిబట్టియు గ్రంథస్థితిని బట్టియుఁ బరిశీలించినచో భారతకథ కౌరవపాండవ మహాసంగ్రామముతో ముగిసి నట్లు తెలియకపోదు. ఇందుకు స్త్రీపర్వాంతమున నున్న భారతఫలశ్రుతియే నిదర్శనము, స్వర్గారోహణపర్వము కడపటియధ్యాయములు విశేషఫలశ్రుతిపరము లైనను, అవి యర్వాచీనము లని తెలియకపోదు. స్త్రీపర్వముతుద నున్న—

ఇమం మహాయుద్ధమఖం మహాత్మనాం
శృణోతి నూనం పఠతే చ యః పుమాన్
స సమ్య గిష్టస్య మఖస్య యత్ఫలం
త దాప్ను యా ద్వంశవివృద్ధి మాత్మనః
మఖో హి విష్ణు ర్భగవాన్ సనాతనో
వహంతి తం చా గ్న్యనిలేందుభానవః
త ద్దివ్యచారిత్ర మిదం హి యః పఠేత్
సంప్రా ప్తసంప త్స సుఖీ భవే దిహ.

అను శ్లోకములు భారతము మహాసంగ్రామరూపయాగ మని తెలుపుచుండ, నట్టియజ్ఞము సమా ప్త మైన వెనుక నింకఁ గథాశేషమున కవకాశ మెక్కడిది? శాంత్యాదిపర్వములలోని విషయమునకు భారతప్రధానకథతోఁ గలయిక యెక్కడిది? కావున శాంతి మొదలుగా నేడుపర్వములును మహాభారతమున నధికముగాఁ దరువాతఁ జేరిన వనుట నిజము. ఈ పక్షమున మొదటిపదునొకండుపర్వములలోని యుపాఖ్యానములును భగవద్గీత మొదలుగాఁ గల ప్రధానకథాసంబంధము లేని విషయములును గాక తక్కినగ్రంథ మిరువదినాలుగువేలకు సరిపడి భారతసంహిత యగును. అనుక్రమణిలోని వాక్యములయభిప్రాయమును దీనికి సరిపడును. కాని, ఒకటిమాత్రము సత్యము కేవలకురుపాండవకథయే యైనచో దీని కింతయశస్సు రాదు. ఏవి ప్రక్షిప్తభాగము లని యూహింపఁబడుచున్నవో వానికి సంబంధించిన డెబ్బదియాఱువేలగ్రంథము చేరుటచేతనే యిది ధర్మశాస్త్రమై వేదాంతమై పురాణసముచ్చయమై నీతిశాస్త్రమై మహాకావ్యమై యితిహాసమై వేదపఠనాధికారము లేనివారికి శ్రవణపఠనంబులఁ దరణోపాయమై పంచమవేదమై జగద్వంద్యమై మహాభారత మనుప్రసిద్ధి వహించినది. తరువాత వెలువడినబహువిధకావ్యములకుఁ దల్లియైనది. వర్ణాశ్రమాచారధర్మము లుపదేశింపఁ బరమ గురువైనది.

తించే గారెలే తినవలెను, వించే భారతమే వినవలె నన్నసామెతకు గుఱి యైనది, సకలప్రపంచ మావరించినది. కావున నిది యెట్లు పుట్టిన దేమి ? ఎట్లు పెరిగిన దేమి ? ఈపంచమామ్నాయ మందలిపావనవిషయమే యాస్తికలోకమునకు బెట్టి నది భిక్ష. ఇందలిప్రధాన విషయము లోకమున కాబాలగోపాల ముగ్గుపాలతో బెట్టి నదే కావున దానిని గూర్చి వివరింప బని లేదు. అయినను గొంత—

కథాప్రరోచనార్థమై యిందలి కొన్ని ప్రధానపాత్రములజన్మవృత్తాంతము మహత్త్వబోధకముగా నున్నను. వాని తరువాతిచర్య యంతయు మానవాతీతము గాదు. భారతయుద్ధము నిజముగా జరిగినదే యని యెల్లవిమర్శకులు నంగీకరించు టయే యిందలిమూలకథ మానవోచితమై సత్యమైన దనుటకు దార్ఢ్యము. కురుపాంచాలదేశములకు రాజకీయ మైనసహజవైర మంతరంగముల నంకురించి యున్నది. అది ద్రుపదునిచే దిరస్కృతుడైనద్రోణుడు, ద్రుపదుని బట్టి కట్టి తెండని శిష్యులను బంపుటతో రేగినది. అది తరువాత గౌరవపాండవుల యంతఃకలహమున బుట్టి మహాసంగ్రామములో లీన మైనది. తుద కిటు కౌరవులు నటు పాంచాలురును నశించిరి. పంచపాండవులు మిగిలిరి. పరీక్షిత్తుతో నర్జున వంశము భూమిపై నిలచినది. ఇదికథాసారము. ఇక గౌరవపాండవదాయ భాగము.

"ధృతరాష్ట్రుడు పుట్టుగ్రుడ్డి. విదురుడు పారశవుడు. అందుచే వారికి రాజ్యము లభించలేదు. కావున బాండురాజు రాజయ్యెను—ధృతరాష్ట్రునకు మొదటనే రాజ్యము రాలేదు, అతడిపు డెట్లు రాజగును ? పూర్వము రాజ్యము వదలుకొన్న భీష్ముడు మరల దానిని గైకొనడు కదా ! కావున బాండవజ్యేష్ఠుని మూర్ధాభిషిక్తుని జేయుదము — నీవుజాత్యంధుడవగుటచే మీతండ్రి రాజ్యము నీకు రాలేదు. పాండురాజునకు వచ్చినది. ఇపుడు దానిని ధర్మరాజు పొందె నేని క్రమముగా రాజ్య మతని వంశములోనివారికే లభించుచుండును. మేమును మావంశమువారును బరపిండోపజీవులమై యుండవలసివచ్చును— పాండు రాజు ధర్మపరాయణుడు నన్ను మన్నించుచుండెడివాడు. ధర్మరాజు నట్టివాడే. పితృపైతామహ మైనరాజ్యమునుండి యతని దొలగించుట యెట్లు శక్య మగును—" [1].

అనెడిపైశంపాయన పౌరజన దుర్యోధన ధృతరాష్ట్రులమాటలనుబట్టి పైతృక రాజ్యము పాండురాజునకు సంక్రమించినట్లు తెలియుచున్నది గాని, యత డెంతో

---

1. ఆది. 109. 141, 142. అధ్యా.

కాలము రాజ్యము చేయలేదు. రా జయినవెంటనే జైత్రయాత్ర వెడలి ధనరా సులు గొనివచ్చి యొకనెలమాత్రము రాజధానిలో నుండి పిదప భార్యలతో వేఁట నెపమున నడవులకుఁ బోయెను. అతఁడు మరల రాలేదు. అతని కొడుకులు వచ్చు నాఁటికి ధృతరాష్ట్రుఁడు రాజుగా స్థిరపడియుండెను. ప్రకృతిరంజను లైనపాండవు లను జూచి యతఁడు నంతకంటె నెక్కువగా దుర్యోధనుఁడు నసూయాగ్రస్తులైరి. అందుచేతనే వారిని జంపించునుపాయములు గావించిరి. ఇందుకుఁ గారణము పైతృ కరాజ్యమునఁ బాండవులకు హక్కు కల దనెడిచింతయే కదా! పాండవులు ద్రౌప దిని బెండ్లాడి పాంచాలరాజు నింట సుఖులై యున్నా రని విన్నంతనే దుర్యోధ నునిదుఃఖము దురంత మైనది. వారిని యుద్ధమునఁ జంపి రాజ్యము స్థిరముగా స్వాయత్తము గావించుకొనఁ గర్ణునియాలోచనంబున నిశ్చయించెను. అది తెలిసి భీష్ముఁడు "దుర్యోధనా! ఇది నీతండ్రిరాజ్య మని నీవు తలఁచునట్లే తమతండ్రి రాజ్య మని పాండవులును దలంతురు. నీతండ్రి యిపుడు రాజుగా నుండుటచే నీకు రాజ్యము వచ్చిన దని నీయభిప్రాయము గాని, కులక్రమాగత మైనయీరాజ్య మును బాండవులు పూర్వమే పొంది రని నాయభిప్రాయము. వారి కీరాజ్యము రా దేని నీకుమాత్ర మెట్లు వచ్చును? కావున నపకీర్తికర మైనదురాలోచనము చేయక వారి కర్ధరాజ్య మిచ్చుట శ్రేయస్కరము" అని ధృతరాష్ట్రునిసమక్షమున హిత ముపదేశించెను. ద్రోణవిదురులు గూడ నిది మే లని తేనికిని గొడుకునకును జెప్పిరి. అంబికేయుఁడును వారిమాట కెదురాడ లేక పాండవులను రావించి యర్ధ రాజ్య మిచ్చి వారిని ఖాండవప్రస్థమున నుండఁ బనిచెను [1]. పైమాటలనుబట్టి, పెద్దవాఁ డైనను అనర్హుఁ డగుటచే నాంబికేయునకు రాజ్యము సంక్రమింపనట్లును, రాజై రాజ్యము దృఢపఱిచిన పాండురాజునకు రాజ్యమున హక్కు వచ్చినట్లును, అతఁ డడవికి వెళ్ళిన తరువాత భీష్మవిదురులసాహాయ్యమునఁ బుడమికి నేలికయైన ధృతరాష్ట్రునకుఁ దాత్కాలిక మైనహక్కేర్పడినట్లును, దానిని స్థిరపఱుచుకొన దుర్యోధనుఁడు కర్ణాదులతోఁ గలసి చేయుదురాలోచనములకు వగచి కురుపితా మహుఁడు వంశహాని కలుగకుండుటకై రాజ్యము చెఱిసగ మనుభవింప నిర్ణయము గావించినట్లును, ఆనిర్ణయమే పాండవుల యర్ధరాజ్యప్రాప్తికిఁ బ్రమాణ మైనట్లును విదిత మగు. కావున నీవిషయము తరువాతి ధర్మశాస్త్రాదులనుబట్టి నిర్ణయింపఁ దగదు, ఇక్కడ భీష్మవచనమే ధర్మశాస్త్రము. ఇదియే కౌరవపాండవులదాయ భాగమునకు మూలము. ఇంక—

---

1. ఆది. 202. 203. 207.

కథాపాత్రచిత్రణములు

భారతయుద్ధమునకుఁ బ్రధానకారణము దుర్యోధనుని రాజ్యకాంక్షయే యైనను, దానికంగములై యనేక కారణములు కథాపోషణమున నౌచిత్యపారము గాంచినవి. ఈవిషయమున గ్రంథకర్త యేపాత్రమును నెట్లు లేవనెత్తెనో, యట్లే యెందును దడఁబాటు లేకుండఁ దుదముట్ట నొక్కరీతిని నడపె ననుటయే యీ మహేతిహాసరచనలోని మహాద్భుత మైన విశేషము. రాజ్యమునుగూర్చి దుర్యోధనునికిఁ బాండవులయెడ నసహనము. విలువిద్యను గూర్చి కర్ణున కర్జునునెడ నసూయ. అట్టి యిద్దటికిఁ గుమారాస్త్రవిద్యాసందర్శన సమయమున గాఢమైత్రి. దురభిమాను లగుటచే ద్రుపదానయనమున కేగి యోడివచ్చిన వీరిహృదయము మాఱలేదు. అర్జునుఁడు దుష్పదుని బంధించుటయే పాంచాలపాండవుల బాంధవమునకు మూలమైనది, మత్స్యయంత్ర మేయలేక తిరిగివచ్చియుఁ బార్థుఁ డాపని చేసెనని విన్నంతనే వీరిరువురి యీసును మితిమీఱినది. రాజసూయమునఁ బాండవేయుల విభవము చూచిన గాంధారేయుని హృదయము భగ్గు మన్నది. దానిపై ద్రౌపది నవ్వు నెయ్యి పోసినది. ఇఁక జెప్పెడి దేమి? అది జూదము కల్పించినది. అది కౌంతేయుల రాజ్యలక్ష్మి నపహరించుటతోఁ బాంచాలిని సభ కీడ్పించి ఫలించినది. అపుడు భీమార్జునుల హృదయమున శౌర్యాగ్ని రగులుకొన్నది. కాని, ధర్మజుని సత్యమున నది నివుఱుగప్పినట్లయినది. అంతటితో వారిచల ముడిగినదా? పునర్ద్యూతమునఁ బాండవుల నడవులకుఁదఱిమినది. ఘోషయాత్ర నెపమున వారిని బరిహసింపఁ గడంగినది. అందు గర్వభంగ మైనను వారియసహనము చల్లారినదా? అపుడు గాకున్న మానె. ఉత్తరగోగ్రహణమందు గాని తుదకు శ్రీకృష్ణుని రాయబారమందుగాని యుపశమించెనా? అసహనము తొట్టలోనినిప్పు. అది తా నాశ్రయించినవారిని నశింపఁజేయకుండఁ దాను నశించునా? కడ కంతే యైనది. ఈవిషయమున నిట్లు పోషింపఁబడిన యీపాత్రములు త్యాగభోగ పరాక్రమంబులందు నెంతయు సముచితముగాఁ బోషింపఁబడిన వనుట విదితము. ఇంతయేల? పితృభక్తి పరాక్రమప్రతిజ్ఞాపరిపాలనంబుల భీష్ముఁడును సత్యధర్మపరిపాలనంబున ధర్మరాజును బలశౌర్యసౌశీల్యముల భీమార్జునాదులును రాజనీతిని శ్రీకృష్ణుఁడును నిరుపమాన విక్రమంబున నభిమన్యుఁడును, ఇంకను, వివిధగుణంబుల ద్రోణాదులును ప్రవర్తించినవిధ మెఱిఁగిన పాఠకలోకమునకు భారతకవి పాత్రపోషణవిధానము పట్టిచూపవలెనా? ఇతనిపాత్రపోషణకల కాద్యుదాహరణ మనఁదగినది ద్రౌపదీపాత్రము. పంచపాండవులలో నెవ్వరిమనసు నొవ్వకుండ మెలఁగునపుడును ద్యూతసభకుఁ బోయి

ధర్మసందేహము తీర్చుకొని రమ్మని ప్రాతికామిని బంపునపుడును సభ కీడ్వఁబడి మానరక్షణార్థము గోవిందుని స్మరించుతఱిని వనములో సైంధవు నుద్రేకమణఁగించు తఱిని సుధేష్ణయింట సైరంధ్రియై యున్నపట్టున సింహబలునిచేత భంగపాటు తప్పించుకొనుపట్టున భర్తలకు వీరావేశము గలిగించుచు మనసులోని దుఃఖము వెడలఁగ్రక్కుఁ గృష్ణునితో మాటలాడునెడఁ బాతివ్రత్యము ధర్మజ్ఞత ధైర్యము చిత్తస్థైర్యము పరేంగితజ్ఞానము సమయస్ఫూర్తి లోకజ్ఞత రాజనీతిజ్ఞత యను సుగుణములు మూర్తీభవించినట్లుగాఁ బాంచాలీపాత్రమును బోషించిన భారత కవిది గాక పాత్రపోషణము మఱెవరిసొమ్ము? ఇది యిట్టి దని విద్వల్లోకప్రసిద్ధమై యుండ, సెండర్ (Sehneider) అను పాశ్చాత్య విమర్శకుఁ డొకఁడు "మహాభారతము ముఖ్యోద్దేశ మేదో యొకవిధమున శత్రువులను సంహరించుటయే యనియు, ఇందలి పాత్రములు కొంతవఱకు బాగుగాఁ బోషింపఁబడినను, మొత్తముమీఁద మానవశీలమున కుచితములుగా లేవనియు"[1] విమర్శించుట యెట్టిదో యూహింపుఁడు.

ఇందలి యష్టాదశ సంఖ్యానియమ మెందుకు వచ్చినదో సరిగాఁ దెలియ రాదు గాని, అష్టాదశద్వీపములకును, అష్టాదశ విద్యలకు నిది స్మారక మేమో యని తోఁచుచున్నది. ఈమహాకథలో యుద్ధము పదునెనిమిది దినములు జరిగినట్లు వర్ణింపఁబడినది. అందుకుఁ దగినట్లు రెండుపక్షములలోని సేనలమొత్తము పదు నెనిమిదియక్షౌహిణులు. ఈసంఖ్యలకు సాటిగాఁ బర్వములు పదునెనిమిది. ఈమూఁడింటిని సమర్థించుటకో యన సకలవేదాంతసారమైన భగవద్గీతోపనిషత్తు పదునెనిమిదియధ్యాయము లైనది. ఇది యెపుడు పుట్టిననేమి? నిజముగా నీశ్వరుని నోటనే వచ్చినదేమో యనునట్లుగా ముముక్షువులకు జీవేశ్వరతత్వమును గరతలా మలకము గావించు దీనివంటి యుత్తమమత గ్రంథము వేఱొండు లే దనుట సాహ సముకాదు. దీనితరువాత నెన్నఁదగినది సనత్సుజాతీయము, ఐహిక జ్ఞానమున కాకరమైనది విదురనీతి. ఐహికా ముష్మికములు రెంటిని సోదాహరణముగా బోధిం చునది శాంతిపర్వము. సుమారు పదునాలుగువేలగ్రంథ మయినశాంతివలెఁ జిత్త శాంతిని గలిగించుసాధనము మఱొకటి కానరాదు. ఏతాదృశమహత్త్వంబునఁ బరిఢవిల్లుపంచమవేదము వెలయుట భరతఖండముపాలిటి భాగ్యముగాక మఱేమి? ఇట్టిమహాభారతమున కనుబంధము వెలసినది హరివంశము. మూఁడుపర్వము లతో విలసిల్లునిది శ్రీకృష్ణునిమహామహిమను దెలుపుచున్నది. దీనితోఁ గలసి మహాభారతము శతపర్వసంజ్ఞను గాంచిన దగుటచే నిది, యది వెలసినవెంటనే

---

1. The History of World Civilization Vol. II. P. 736.

యుదయించిన దనితోఁచుచున్నది. ఇందు భగవదవతారకథలు వర్ణింపఁబడినవి. భారతమందలి యుత్తమోపాఖ్యానములంబోలిన యుపాఖ్యానములు నిందు గలవు. ఇఁక —

"ధర్మార్థకామమోక్షార్థై స్సమాసవ్యాసకీర్తనైఃr,
తథా భారతసూర్యేణ నృణాంవినిహతం తమఃr
ఇతిహాసప్రదీపేన మోహావరణఘాతినాr
లోకగర్భగృహం కృత్స్నం యథా వత్సంప్రకాశితమ్"

అనుచును, 'య దిహాస్తి త దన్యత్ర య న్నేహాస్తి న తత్క్వచిత్' అనుచును భారతమహిమను మనసార స్మరించి దీనివ్యాఖ్యానములను గూర్చి యించుక తెలిసికొందము.

దీనివ్యాఖ్యలలో సర్వజగద్వ్యాప్త మైనది భావదీపము. దీనికి నీలకంఠీయమనియుఁ బేరు కలదు. గోవిందసూరితనయుఁ డగునీలకంఠపండితుఁడు దీనికర్త. గోదావరికిఁ బశ్చిమమున మహారాష్ట్రదేశమం దున్నకూర్పరమను గ్రామమున నితఁడు నివసించినవాఁ డనితెలియవచ్చినది. అర్జునమిశ్రుఁ డితనికిఁ బూర్వము భారతమునకు వ్యాఖ్య రచియించిన ట్లితనిరచనలో నందందు గనవచ్చును. అభయానందపూజ్యపాదుని శిష్యుఁడును, విద్యాసాగరనామాంతరుఁడు నగునానంద పూర్ణమునీంద్రుఁడు రచియించిన వ్యాఖ్యానరత్న మను మఱియొకవ్యాఖ్యయు, లక్షాభరణ మను నింకొకటీకయుఁ గలవు. మఱియు, సర్వజ్ఞనారాయణకృత మైన మహాభారతవ్యాఖ్య యొకటి కలకత్తాపుస్తకభాండాగారమున నున్నట్లును, అది నీలకంఠీయమువలెనే యుత్తమవ్యాఖ్య యైనట్లును దెలియవచ్చును. ఇంక నెన్ని యెందెందు కలవో!

మహాభారతము శతపర్వ మనెకి దృఢవిశ్వాసముతోనే, అర్జునమిశ్రుఁడు హరివంశమునూఁడుపర్వములకుఁ గూడ వ్యాఖ్యానము రచియించెను గాని, కేవలము శ్రీకృష్ణచరితము బోధించుదానికి భారతముతో నెట్టిసంబంధమును లేదు. అయినను మహాభారతకథలో ధర్మపక్ష మవలంబించి దానికి జయముకలిగించిన శ్రీకృష్ణునిమహత్త్వము హరివంశరూపమున మహాభారతమున కనుబంధముగా దానివెంటనే యుదయించి యుండు నని భావింపవచ్చును గాని జైమినిభారత మట్టిది కాదు. ఇది రామాయణము నుత్తరకాండ ముదయించినతరువాతఁ బుట్టిన

దని యిందలి కుశలవవృత్తాంతమే తెలుపుచున్నది. అందుచే నర్వాచీనకాలమున నుత్పన్న మైన యిది జైమినిపేర బ్రసిద్ధి కెక్కినను భారతసంహితాసమకాలిక మని తలంపరాదు. అట్టి యూహెంటికర్తృత్వముగూడ సందిగ్ధముగానే యున్నది. వీనిదే కాదు, తక్కినపురాణముల కర్తృత్వము నిట్టిదే. ఇక బురాణములు.

ఇది, ఆంధ్రమహావీరచరిత ఉత్తరరామచరిత మాలతీమాధవ భీష్మప్రతిజ్ఞా
సత్యకీర్త్యాది రూపకకర్తయగు మల్లాది సూర్యనారాయణశాస్త్రి
నిర్మించిన సంస్కృతవాఙ్మయచరిత్ర ద్వితీయ
భాగమగు లౌకికవాఙ్మయచరిత్రయందు
ద్వితీయాధ్యాయము.

తృతీయాధ్యాయము

పురాణములు

చతుర్దశ విద్యలలో గణనకెక్కిన యివి జన్మచే నర్వాచీనము లయ్యును మిక్కిలి పురాతనము లయిన బహు విషయములను వర్ణించిన వగుటచే బురాణము లైనవి. రామాయణ మహాభారతములవలె శ్రవణపఠన వ్యవహారమున సార్వజనీన ములై భరతఖండమంతట వ్యాప్తిగాంచిన యివి మిత్రసమ్మితము లని విఖ్యాతికెక్కినవి. సర్గ ప్రతిసర్గ వంశ మన్వంతర వంశానుచరితము లెందు వర్ణింపఁబడునో యది పురాణమను లక్షణమునకుఁ దగినట్లుగాఁ బురాణములందు పూర్వసృష్టి స్థితిలయములు పునస్సృష్టి దేవతా వంశక్రమము బ్రహ్మర్షిరాజర్షి గోత్రక్రమములు మన్వంతరములు సూర్యచంద్రవంశ రాజుల చరితములు మొదలగు బహువిషయములే కాక సంహితా బ్రాహ్మణారణ్య కోపనిషత్తులందును రామ భారతాఖ్యానములందును బీజరూపమునన్నవి విధేతిహాసములును సవిస్తరముగా వర్ణింపఁబడియున్నవి. అట్లని, యన్నిటియందును బై విషయము లన్నియు సక్రమముగా సంపూర్ణముగా వర్ణింపఁబడిన వని భావింపరాదు. ఒకదానియందు సంగ్రహముగా నున్నది మఱియొకదానియందు వివరముగా నుండును. ఒకచో లేనిది మఱొక్కచో నుండును. ఒకటనొకమార్గమున నున్నది మఱొకట వేఱొకత్రోవ నుండును. అయినను బౌరాణిక సంప్రదాయమున నట్టివెల్ల సమన్వయైక్యము గాంచు ననుటయే యించలి విశేషము. ఇది వాయుప్రోక్తము, ఇది పరాశరప్రోక్తమిత్యాద్యవాంతరమతములతో నివియన్నియు వ్యాసప్రోక్తములనెడి మతము సుప్రసిద్ధమై యున్నదిగాని, ఇవియొకకాలమందు పుట్టినవియు నొకనోటఁ బుట్టినవియుఁ గావనుట స్పష్టము గావున వీనికర్తృత్వమజ్ఞేయ మనవచ్చును. ఇఁక, స్మృతులవలె దేని కదే యాద్య మని భ్రాంతి గొలుపుచున్న వీనికాలమందుమా, అది మఱియు దుర్గమగాహముగా నున్నది. బ్రాహ్మణారణ్యకములందు పురాణశబ్ద మున్నది గాని, అం దదిప్రాచీన గాథాపర మని కొంచఱు తలంచిరి. భారతమున నీ పదమున్నది. అదికూడఁ బురాణశబ్దవాచ్యమయినట్లు నందేయున్నది. ఆపస్తంబ ధర్మసూత్రము భవిష్యత్పురాణమును బేర్కొన్నది[1], అష్టాదశ పురాణములసారము సంగ్రహించి కృష్ణద్వైపాయనుఁడు భారత

---

1. ఇపుడు కనవచ్చునది యంత ప్రాచీనము గాదు. దీనికంటె నది వేఱై యుండును.

సంహిత రచియించె నని పారాశర్యోపపురాణము చెప్పినది. పదునెనిమిది పురాణములను వ్యాసుఁడే నిర్మించెనని సకల పురాణములు చెప్పినవి. పాద్మవారాహ్యే తాదికల్పములందు బ్రాహ్మ పాద్మ వాయవ్యాది పురాణము లుత్పన్నములైన వని మాత్స్యాది పురాణములు చెప్పినవి. ఎట్లు చూచినను బురాణముల కాలము క్రీ. శ. ఆఱవ శతాబ్దినిదాఁటి యావలికిఁ బోఁజాల దని కొందఱు పాశ్చాత్య పరిశోధకులు వక్కాణించిరి. ఇట్లొకటి యేటికిఁ దీసిన నొకటి కోటికిఁ దీయుచున్నది. ఈ రీతి నిద మిత్థమనుటకు వీలు గాకున్న వీనికాలమునుగూర్చి చర్చించిన లాభము లేదు గావున నాకుఁ దోఁచిన యభిప్రాయ మిచ్చెదను.

రామ భారతాఖ్యానముల లోనివే కాక హరివంశములో వర్ణితము లైన విషయములు కూడఁ గొన్ని వాయు విష్ణు భాగవతాదులందు కనవచ్చుచున్నవి. కావునఁ బురాణముల మాటలను బట్టి యివి భారతాదులకుఁ బూర్వము లనుటకు వీలు లేదు. వైదిక గ్రంథములందు పురాణేతిహాస సంజ్ఞలుండుటను, ఆపస్తంబాదులందు కొన్ని పురాణముల పేళ్లుండుటను జూచినచో, వ్యాసోపజ్ఞములైన వివిధ పురాణగాథ లిప్పటి పేళ్లతోనే తొల్లివ్యవహారమున నుండెడివని తోఁచక పోదు. వీని యుదంతము వేదాంగముల వృత్తాంతమువంటిది [1]. మఱియు, అమరసింహుని నాఁటికిఁ బురాణము పంచలక్షణ మని నిర్ణీత మగుటను భాసకాళిదాసాశ్వఘోషాదులు పురాణముల నెఱిఁగియుండుటను దెలిసికొన్నచో నివి క్రీస్తు శకారంభమున కీవలి వని చెప్పుట కవకాశము కనఁబడదు. కావునఁ గర్మ భక్తి జ్ఞానమార్గములను సులభముగ నుపదేశించుచు నడుమ నడుమ నాస్తిక మతముల నణఁగఁద్రొక్కుచు శైవవైష్ణవ మతములను విగ్రహారాధనమును విస్తరింపఁజేయుచు వచ్చినయివి హరివంశమునకును గ్రీస్తుశకారంభమునకును మధ్యకాలమున నుదయించియుండు నని తోఁచుచున్నది. తరువాత శైవవైష్ణవాది మతములు పరస్పరము ప్రతిఘటించు కాలమం దనగాఁ గ్రీస్తు శక మాఱేడు శతాబ్దుల లోపల నుపపురాణములును, ఆగ్నేయము స్కాందము మొదలగు పెక్కుపురాణములలోని యనేక భాగములును వెలసియుండును. ఈ విషయ మింకను బాఠకలోకము పరిశీలించుఁగాక.

పురాణములు, మహా పురాణము లని యుపపురాణము లని రెండు విధముల నున్నవి. ఇవి పదునెనిమిదేసి యని సర్వత్ర కనవచ్చునుగాని, లెక్కింపనంత కెక్కువగానే కనఁబడుచున్నవి. ఒక పట్టికలోని బ్రహ్మాండ పురాణమునకు

---

1. చూ. సం. వా. ప్రథ. పుట. 271, 272.

బదులుగా మటియొక పట్టికలో వాయుపురాణ మున్నది. మహా పురాణములలో దేవీ భాగవతమును గొందఱు, భాగవతమును మఱికొందఱు పరిగణించిరి. ఒక చోటఁ జేరిన నారదీయ మింకొక చోటఁ జేరలేదు. ఇఁక నుపపురాణము లందుమా, వానికి లెక్కయే లేదు. ఇట్లవ్యవస్థముగా నున్న వీని లెక్కలను గూర్చి చర్చింపక విష్ణు పురాణమును బట్టి ముందుగా మహాపురాణములను జూపుచున్నాను.

౧	౨	౩
వైష్ణవము	బ్రహ్మాండము	మాత్స్యము
నారదీయము *	బ్రహ్మవైవర్తము *	కౌర్మము
భాగవతము	మార్కండేయము	లైంగము
గారుడము	భవిష్యము	శైవము
పాద్మము	వామనము *	స్కాందము
వారాహము	బ్రాహ్మము	ఆగ్నేయము

ఇందు ౧ గుర్తుకలవి శ్రీమన్నారాయణుని బ్రశంసించునవి కావున సాత్త్వికములు మోక్షప్రదములు. ౨ గుర్తుకలవి సరస్వతీ చతుర్ముఖ కృశానులను స్తుతించునవి కావున రాజసములు, స్వర్గప్రదములు. ౩ గుర్తుకలవి దుర్గా శివలింగ విఘ్నేశ కుమారులను జెప్పునవి కావునఁ దామసములు దుర్గతిదాయకములు. వీనిని గలలోనైనఁ జూడఁగూడదు. వీనిని విన్నవారికి మతిపోవును. అని పారాశర్యోప పురాణము నిర్ణయించినది. వీనిలో * పువ్వుగుర్తుగల వానికి బదులుగా వాయవ్య బ్రహ్మవైవర్త [1]. మహా (దేవీ) భాగవతములను బృహద్ధర్మ పురాణము చేర్చినది. నారసింహ పురాణమును మఱికొన్ని చేర్చినవి. ఇట్లు మహా పురాణము లిరువది రెండైనవి [2]. వీని వృత్తాంతము తెలుప నివియే గతి కావున మత్స్యవిష్ణు పురాణాదులనుబట్టి దాని నిందు సంగ్రహముగాఁ జూపెదను.

"కృతయుగమునందు బ్రహ్మ శతకోటి ప్రవిస్తరము బ్రాహ్మసంజ్ఞము నైన పురాణసంహితా స్కంధము నిర్మించెను. దాని సారమును వేదవ్యాసుఁడు నాల్గుగ

---

1. దీనినిగూర్చి ముందుతెలిపెదను.
2. కాని, వాయు పురాణము శైవపురాణముకంటె వేఱుకాదు.

లక్షల శ్లోకముల పరిమితిగల యష్టాదశ పురాణసంహితనుగా రచియించి సూతుఁ డైనరోమహర్షణునికిఁజెప్పెను. అతఁడు తనకొడుకైనయుగ్రశ్రవసునికిబోధించెను. ఆ రౌమహర్షణి నైమిశారణ్యమందలి శౌనకాది మహర్షులకుఁ దెలియఁ జెప్పెను. అన్ని పురాణములలోను బ్రాహ్మము మొదటిది. మరీచికి బ్రహ్మ యుపదేశించిన యా గ్రంథము పదివేలు. పద్మపురాణగ్రంథ మేఁబదియైదువేలు. సకల ధర్మముల నుపదేశించు విష్ణుపురాణములోని శ్లోకసంఖ్య, ఆఱు–ఎనిమిది–తొమ్మిది–పది–ఇరువదినాలుగు–వే లని పాఠాంతరములు కలవు. కాని, లోకములో శ్రీధరీయ విష్ణుచిత్తీయ వ్యాఖ్యలతో ముద్రితమైన యిందలి గ్రంథ మాఱువేలు మాత్రమే. రుద్రమాహాత్మ్యబోధకమై వాయుప్రోక్తముగా ఖ్యాతి గాంచిన శైవ పురాణ మిరువదినాలుగువేల శ్లోకములు కలది. ఇందు గాయత్రి నధికరించి ధర్మవిస్తరము వర్ణింపఁబడినది. వృత్రాసురవధ వర్ణింపఁబడినభాగవతము పదునెనిమిదివేలగ్రంథము. నారదుఁడు బృహత్కల్పాశ్రయములైన ధర్మము లుపదేశించిన నారదీయగ్రంథ మిరువదియైదువేలు. జైమిని మార్కండేయ సంవాదరూపమైన మార్కండేయములోని శ్లోక సంఖ్య ముప్పదిరెండువేలు. భృగుమహర్షి, చయనములయుత్పత్తియు నిష్టకాగణనము మొదలగు క్రతువిషయములు తెలిపిన యాగ్నేయ మష్టసాహస్రము. వ్యాస శిష్యుఁడైన సుమంతుఁడు శతానీకున కుపదేశించిన ధర్మసారముతోడి భవిష్యమున ముప్పదియొక్కవేయి గ్రంథము కలదు. వసిష్ఠుఁ డంబరీషునకు వైష్ణవ ధర్మములును బ్రాహ్మసర్గము నుపదేశించినబ్రహ్మకైవర్తము ద్వాదశసాహస్రకము. నంది చెప్పిన యీశానకల్పవృత్తాంతముతోడిలైంగ మేకాదశ సహస్రకము. విష్ణుమూర్తి భూదేవికిఁ జెప్పిన వరాహావతార మాహాత్మ్యముగల వరాహ పురాణ మిరువదినాలుగువేలగ్రంథము. షణ్ముఖుఁడు చెప్పినమాహేశ్వరధర్మములు రుద్రచరితములు గలస్కాందము లక్షగ్రంథము. చతుర్ముఖుఁడు త్రివిక్రమమహత్త్వమును, త్రివర్గమును త్రిమూర్తులను వర్ణించిన వామనము చతుర్దశ సహస్రశ్లోకము. కూర్మరూపియగు జనార్దనుఁడు దేవేంద్ర సన్నిధిని ఋషులకు ధర్మార్థకామమోక్షములు బోధించిన కూర్మపురాణము షట్సహస్రశ్లోకము. మత్స్యరూపియగు మాధవుఁడు మనువునకు నకసింహోపవర్ణనముంగూర్చి చెప్పిన మత్స్య పురాణము చతుర్దశ సహస్రశ్లోకము. గారుడకల్పమున వింధ్యాండ మంతయు గారుడోద్భవ మని విష్ణువు చెప్పిన గారుడపురాణము షోడశసహస్ర గ్రంథపరిమితము. బ్రహ్మ,యజాండమహా

త్వము వర్ణించినబ్రహ్మాండపురాణమందలి శ్లోకములు పన్నెండువేలరెండువందలు [1]. ఇందు రాబోవు కల్పముల వృత్తాంతము వర్ణింపబడినది. అన్ని పురాణము లందును సర్గ ప్రతిసర్గాదికర్త శ్రీవిష్ణు వనియే చెప్పబడినది. యతోవా ఇమాని భూతా నీత్యాది శ్రుతివాక్యముల తాత్పర్యము నట్టిదే. విష్ణువే బ్రహ్మ, విష్ణువే శివుడు, విష్ణువే యాదిత్యుడు. సర్వము విష్ణుమయము. ఇదే పౌరాణిక వాక్కు. అష్టాదశ పురాణములందు నట్టియేకాద్వితీయ పురుషునే భావింపవలసినది. దీని నతిక్రమించినవారు నారకు లగుదురు."

ఇత్యాదిగా దెలియవచ్చు పురాణ వృత్తాంత మందలి గ్రంథసంఖ్యలు సరిగా నిల్లే లేవు. అన్నిటిలోను బ్రక్షిప్తగ్రంథము చేరియున్నది. మటికొన్ని విశేషములు.

వాయుపురాణము, శైవపురాణము:—ఇవి రెండును వేఱని కొన్ని యుప పురాణములలోని పురాణనామ పట్టికలు భ్రాంతి కలిగించినమాట సత్యము. దానిని బట్టి మహా పురాణములలోనిది శైవపురాణ మనెడి ప్రతీతి కలిగినది. ప్రాచీనముగా గనవచ్చు వాయుపురాణము మహాపురాణములలో గణింప బడక పోవుటకు గారణ మేమని పెక్కండ్రకు సంశయమును గలిగినది. ఇందలివాస్తవ మరయగా నీరెండు నొకటే కాని వేఱుకా వని—

---

1. ఇట్లు మత్స్యపురాణ మిచ్చిన పురాణగ్రంథ సంఖ్యలు సరియని కాని, దాని నాటికే పదునెనిమిది పురాణములు సిద్ధమైన వని కాని తలంపరాదు. ఇట్టిలెక్కలును, అష్టాదశపురాణ నామములను గొంచె మెచ్చుతక్కువగా నన్నిపురాణములందును గనపచ్చుటనుబట్టి యర్వాచీను లెవరో తమనాటికి గనవచ్చిన గ్రంథసంఖ్యలతో బురాణముల పేళ్లను బ్రతిపురాణమందును జేర్చుచు వచ్చి రని విశ్వసింపనగును. ఇందుకు వాయుపురాణము చూపిన యీక్రింది లెక్కలు పైవానిని బోలకుండుటయే నిదర్శనము.

పురాణము.	శ్లోకసంఖ్య.	పురాణము.	శ్లోకసంఖ్య.	పురాణము.	శ్లోకసంఖ్య.
మాత్స్యము.	౧౪౦౦౦	బ్రాహ్మము.	౧౦౦౦౦	పాద్మము.	౫౫౦౦౦
భవిష్యము.	౧౪౫౦౦	వామనము.	౧౦౦౦౦	కౌర్మము.	౧౭౦౦౦
మార్కండేయము.	౯౦౦౦	ఆగ్నేయము	౧౦౬౦౦	వారాహము.	౨౪౦౦౦
బ్రహ్మవైవర్తము.	౧౮౦౦౦	వాయవ్యము.	౨౩౦౦౦	స్కాందము.	౮౧౦౦౦
బ్రహ్మాండము.	౧౨౧౦౦	నారదీయము	౨౫౦౦౦		
భాగవతము.	౧౮౦౦౦	గారుడము.	౧౯౦౦౦		

ఇది, అష్టాదశపురాణగ్రంథ సంఖ్యలుచెప్పు ప్రతిజ్ఞచేసినదిగాని, విష్ణులింగ పురాణముల పేళ్లే ముద్రిత పుస్తకములో లేవు.

"యత్ర త ద్వాయవీయం స్యా ద్రుద్రమాహాత్మ్య సంయుతమ్
చతుర్వింశ త్సహస్రాణి పురాణం శై వ ముచ్యతే"

అను మత్స్యపురాణవచనము వల్ల దెలియ వచ్చినది. బొంబాయినగర మున ముద్రిత మైన వాయుపురాణములోని గ్రంథ సంఖ్య పండ్రెండువేలుమాత్రమే. అందు శైవసంజ్ఞ కనరాదు గాని వ్రాత ప్రతులందు—

"ఇతి శ్రీవాయుపురాణం శివాపరాహ్వయం సమాప్తమ్"
"ఇతి శ్రీవాయూక్త చతుర్వింశతి సాహస్ర్యాం శివసం
హితాయా ముత్తరఖండే శ్రీనర్మదా మాహాత్మ్యే—"
"ఇతి శ్రీవాయుపురాణే లక్ష్మీసంహితాయా మానందకాననమాహాత్మ్యే"
"ఇతి శ్రీమహాపురాణే వాయుప్రోక్తే ద్వాదశసాహస్ర్యాం
సంహితాయాం బ్రహ్మాండావర్తం సమాప్తమ్"
"పంచదశ సహస్రాణి ఖండేఽ స్మిన్మునినా పురా,
గ్రంథసంఖ్యాని గదితా—ఇతి శ్రీవాయుపురాణం శివా
పరాహ్వయం సమాప్తమ్"

ఇత్యాదిగా భిన్నభిన్న దేశలిఖిత వాయవ్య గ్రంథాంతగద్య లనేకములు కన బడుచున్నవి [1]. వీనిని బట్టియు, గ్రంథవిషయ వివరణాదులను బట్టియు జూడగా, పూర్వోత్తర ఖండములతో ముద్రితమైన వాయు పురాణములోని గ్రంథ సంఖ్య పన్నెండువేలు మాత్రమే యనియు, తక్కిన పండ్రెండువేల గ్రంథము ముద్రితము కాలేదనియు, తొలుత నిది యిరువదినాలుగువేలే యైనను మఱీమూడు వేల గ్రంథ ముత్తరఖండమున బ్రక్షిప్తమైన దనియు, వాయుప్రోక్త మనెడి మాటను బట్టి యిది వాయుపురాణముగా బ్రసిద్ధి గాంచినది గాని విషయమును బట్టి యిది శివపురాణమే యనియు, మత్స్యపురాణము చెప్పిన వాయు శైవ పురాణములు రెండు నొకటే యనియు దేలినది. కాని, కొన్ని యుపపురాణములును మాగ్డోనలు మొదలగు కొందఱు విమర్శకులును వీనిని వేఱుగా గణించుటకు శివపురాణ సంజ్ఞ కల మఱియొక పురాణము కనవచ్చుటయే కారణము. ఎట్లయినను, అనేకములైన నదీవర్ణనములును బహుతీర్థవర్ణనలును ముద్రిత వాయుపురాణమున లేక లిఖిత

---

1. లండన్, ఇండియా ఆఫీసు సంస్కృత గ్రంథ విషయ వివరణ పట్టిక. Vol. VI

పుస్తకములం దుండుటయు, ప్రక్రియాపాదము – అనుషంగపాదము – ఉపోద్ఘాత పాదము–ఉపసంహారపాదము–అనుభాగములు క్రమముగా నుండవలసినట్లు సర్వత్ర కనవచ్చుచుండ ముద్రిత పుస్తకమనుషంగపాదమందలి సృష్టివర్ణనముతో సమాప్తి గాంచుటయు వాయవీయ సంహితయను పేర ముప్పది యధ్యాయముల గ్రంథము దీని కధికముగా, శైవాపర నామమున, జేరుటయు, జూచినచో ముద్రిత గ్రంథ మసంపూర్ణ మనియు శివా పరాహ్వయ వాయు పురాణము తొల్లి యిరువది నాలుగు వేల గ్రంథ మనియు, దెలియకపోదు. ఇంక—

భాగవత దేవీ (మహా) భాగవతములలో నేది మహాపురాణములలోని దను విషయమును గూర్చి రెండు శతాబ్దుల క్రిందటనే యుత్తరహిందూదేశమున వివాద ముదయించి గ్రంథరూపముదాల్చి యచ్చటనే యణగినది కాని, దాని వాసన దక్షిణహిందూదేశమునకు గూడ రాకపోలేదు. ఈ రెండునుగూడ ఖ్యాతి కెక్కినవే యైనను. భాగవత మీ రెంటిలో నెక్కువ ప్రసిద్ధి గాంచినదను విషయము నెవరును మఱుగుపఱుప జాలరు. అయితే నేమి ? మతాభినివేశము కారణముగా భాగవత మనార్ష మంటే దేవీభాగవత మనార్ష మనెడి కలహము పుట్టినది. అందలి కారణములను జర్చించుచు గాశీనివాసియు దక్షిణాచార ప్రవర్తకుడు నైనగదా కాశీనాధభట్టు, 'దేవీభాగవతమే ప్రమాణము, అదే మహా పురాణముల లోనిది, భాగవత మార్షమే కాదు,' అని నిర్ణయించుచు, దుర్జనముఖచపేటిక యను గ్రంథము రచియించి భాగవత పక్షవాదులను నిరసించెను. దాని కుపోద్బలకముగా "భాగవతము వ్యాసునిపేర వోపదేవుడు రచియించినది గాని వ్యాసుడు నిర్మించినది కాదనువాదము పుట్టినది. ఆ వాదమును నిరసించుచు భట్టోజీదీక్షితుల శిష్యుడగు రామాశ్రమ పండితుడు "భాగవతము వోపదేవ రచితము గాదు, అది యార్షమే, దేవీభాగవత మార్షము కాదు" అనుచు దుర్జనముఖచపేటికయను మఱియొక ఖండన గ్రంథము రచియించి దేవీభాగవత పక్షవాదులను ధిక్కరించెను. అంతట మఱి యొక పండితుడు దానిని ఖండించుచు దేవీభాగవతార్షత్వము స్థిరపఱుచుచు దుర్జనముఖపద్మపాదుకయను ఖండన గ్రంథము రచియించెను. దీనిని బట్టి మనదేశములో గూడ నీరెంటిలో నేది యార్షమనియు, భాగవతము వోపదేవ నిర్మితమా యనియు గొందఱు సంశయించుట కలదు. ఈ పెద్దచర్చ కిం దవకాశము తక్కువ గావున నా యభిప్రాయము సంగ్రహముగా దెలిపెదను.

బృహద్ధర్మ పురాణాదులు కొన్ని యీ రెంటినిగూడ నష్టాదశపురాణములలో జేర్చియుండ వీని మహాపురాణత్వము మనము చర్చింప బనిలేదు. తక్కున

పురాణములవలె నివియు నార్షములే యని బహుకాలముగా విద్వల్లోక మెల్లను విశ్వసించినది గావున వీని యార్షత్వమును మనకు జర్చనీయము కాదు. ఇక భాగవతము వోపదేవనిర్మిత మనెడి నవీన సిద్ధాన్తము మాత్రమే మన కిపుడు విమర్శనీయము.

క్రీ. ౧౨౭౧–౧౩౦౯ నడుమ యదువంశ సంజాతుడును రామచంద్రాపరనాముడు నగు రామరాజు దేవగిరిరాజ్యము పాలించెను. అతని యాస్థానమున మహామంత్రి హేమాద్రియను ద్విజవరుడు. అతడు కటకపుర నివాసియు, కామదేవనామాంతరుడు నగు కామరాజ పుత్రుడు. స్మృతీతిహాసపురాణవేత్త, గణకాగ్రణి, వదాన్యుడు. అతని పండిత మిత్రుడు వోపదేవుడు. ఇతడు సకలశాస్త్రవేత్తయగు ధనేశపండితుని శిష్యుడు, భిషగ్వరకేశవుని పుత్రుడు. వ్యాకరణ వైద్య సాహిత్య జ్యోతి ర్విషయకములైన బహు గ్రంథములు రచియించిన మహాకవి, విద్వద్వరిష్ఠుడు. ఈమహాపండితుడు భాగవతమునెల్లస్కంధములలోని విష్ణులక్షణ విష్ణుభక్తి విష్ణుతత్త్వ ప్రతిపాదకము లైన పద్యముల నుద్ధరించి ముక్తాఫల మను పద్యాత్మక గ్రంథమును దానికి గైవల్యదీపిక యను వ్యాఖ్యానమును రచియించి హేమాద్రి పేరు పెట్టెను. ఈ విషయము మూల వ్యాఖ్యలలోని యీ క్రింది మాటల వల్ల స్పష్ట మగుచున్నది.

"విద్వద్ధనేశశిష్యేణ బిషక్కేశవసూనునా
హేమాద్రి ర్వోపదేవేన ముక్తాఫల మచీకరత్"
"చతురేణ చతుర్వర్గ చింతామణి వణిజ్యయా
హేమాద్రి ణార్జితం ముక్తాఫలం పశ్యత కౌతుకాత్"
"తేన ముక్తాఫలం తేనే యల్లోక మనుగృహ్ణతా
తత్ర టీకాం యథాబుద్ధి కుర్వే కైవల్యదీపికామ్"
"ఇహచ స్వకర్తృకేఽపి యదురాజమహామంత్రిణాఽభ్యర్థిత ఆచార్యః (వోపదేవః) తత్కర్తృకత్వం(హేమాద్రికర్తృకత్వం)ఖ్యాపితవాన్"
"ఇతి శ్రీవోపదేవకృతా ముక్తాఫలటీకా సమాప్తా"
"ఇతి శ్రీహేమాద్రికృతా ముక్తాఫలటీకా కైవల్యదీపికా సమాప్తా"

ఇట్లీవటి పేళ్లను రెండు గ్రంథములు కనబడుచున్నను రెంటికర్త వోపదేవుడనుట స్పష్టము. దీనినిబట్టి భాగవతముతో వోపదేవునికి గల సంబంధ మందలి

పద్యము లుద్ధరించి వానితో ముక్తాఫల ప్రకరణము రచియించుట తప్ప వేఱే యేమియు లే దని విదిత మగుచున్నను, ఇత డే భాగవతముకూడ రచియించి వ్యాసునిపేరు పెట్టె ననెడివాదము లేవనెత్తుట యెట్టిదో యూహింప వలసినదే. ఇతరుల పేర గ్రంథములు రచియించు స్వభావము వోపదేవునికిఁ గలదు గదా యనియు, నితని కేదో కొంత భాగవతముతో సంబంధము కలదుగదా యనియు నూహించి, భాగవతమును గాదని దేవీ భాగవతమునకు మాత్రమే యార్షత్వము దృఢపఱుప నిది శాక్తేయు లెత్తినయెత్తు గాక, యిందే మయిన నౌచిత్య మున్నదా? భాగవత పురాణ మహత్త్వము బహువిధముల గరుడమత్స్యస్కంద పురాణములు పరిశంసించి యున్నమాట యటుండ, క్రీ. శ. ఎనిమిదవశతాబ్ది కడపటనున్న శంకర భగవత్పాదులు భాగవతమునకు వ్యాఖ్య రచియించి యున్నారని, దీనికి ద్వైతవ్యాఖ్య రచించిన విజయధ్వజాచార్యులు చెప్పుచుండ నేఁటి కొఱువందల యేళ్ళ క్రిందటి వోపదేవుఁడు భాగవతము రచియించె ననుట కంటె నసంగత మయినమాట వేఱుండునా? కావున బహువిధముల హరివంశ విష్ణు పురాణముల ననుసరించిన యిదికొన్ని యితర పురాణములవలెఁ బ్రాచీనమే కాని మొన్న మొన్నటిది కాదని విశ్వసింపవచ్చును. ఇఁక దీనిఘనత యందుమా, నిరుపమానము. రామాయణ మహాభారతముల తరువాతఁ వ్రేలు మడఁచి చెప్పఁదగిన యుత్తమ గ్రంథము భాగవత మని భరతఖండ మంతయు నెఱుఁగును. త్రిమతముల వారికి నవలంబనమై బ్రహ్మసూత్రములవలె జీవేశ్వరతత్త్వ మావిష్కరించు పద్య గ్రంథము దీనిని బోలినది లేదనుట యతిశయోక్తి కాదు. ఇపుడు ముద్రితములై లభించుచున్న త్రిమతవ్యాఖ్యలే కాక, సారార్థదర్శిని – వైష్ణవతోషణి – సుబోధిని – భాగవత ప్రకాశము – మొదలగు మఱికొన్ని వ్యాఖ్యానములు గూడ దీని సర్వాతిశాయిత్వమును దెలుపుచున్నవి. ఇఁక నిది యాధారముగా జన్మించిన భాగవతామృత భాగవత సందర్భాది గ్రంథము లందుమా, అసంఖ్యములుగా నున్నవి. ఇట్టి సుగుణసంపద కాకరమైన భాగవతము నెంతని పొగడఁగలము? వ్యుత్పత్తి వధాశ్రయ మైన దీనివలెనే కుంభవధాశ్రియ మైనదీభాగవతము గూడఁ బిర కాలమునుండి పరిశంస కెక్కినదే కాని వేఱుగాదు. దీనివలెనదియును ద్వాదశ స్కంధము, అష్టాదశ సహస్ర గ్రంథము. మఱికి శ్రీ కారవున్నది. దానికి దేవీ శబ్దము. ఇది భాగవతము, అది మహాభాగవతము, ఈ కృష్ణలీలా ప్రధానము, అది పార్వతీ పరమేశ్వర విలాసాశ్రయము. ఈదృశమైన పోలికలను జూడఁగా భాగవతమును జూచి మహా (దేవీ) భాగవతము ముష్టియోలచిన దని తోఁచుచున్నది. ఇఁకఁ దక్కిన వానినిగూర్చి యొకింత.

V.R. NARLA MEMORIAL LIBRARY D.R. Nagar Accession No.

ఆంధ్రీకృతములు ప్రసిద్ధములు నైన విష్ణు పద్మ వరాహ మార్కండేయాదులను గూర్చి వ్రాయఁదగినది లేదు. వానిలో, సృష్టి భూమ్యాది పంచఖండముల విలసిల్లు పద్మపురాణమున నపూర్వము లైన యుపాఖ్యానములును దీర్థమాహాత్మ్యములును గొన్ని కలవు. తక్కిన మాత్స్యాదులు కొన్ని భగవదవతారపరములు. శైవ పురాణములలో నుత్తమము స్కాందము. ప్రసిద్ధము లైన కాశీ భీమాది ఖండములు దాని యేఁబది ఖండములలోనివే. అందలి బ్రహ్మోత్తర ఖండాదులును సూతసంహితాదులును ప్రత్యేక పురాణములవలెనే దేశమున ఖ్యాతి కెక్కి యున్నవి. భవిష్య భవిష్యత్పురాణములు రెండు నొకటే కాని వేఱుకావు. ఇందు బ్రాహ్మ వైష్ణవ శైవ త్వాష్ట్ర ప్రతిసర్గము లనుపేరఁ దత్తద్వర్ణనలతోడి పంచపర్వములు గలవు. సౌరమత ప్రవర్తకుఁడగు భోజకునిమహత్తు వర్ణించు నిందలి తుది యధ్యాయము ప్రక్షిప్త మేమోయని తోఁచుచున్నది. బ్రహ్మపురాణ మాద్య మనెడి ప్రశంస కొన్నిటఁ గనవచ్చును గాని విషయమును బట్టి యది యర్వాచీనముగానే యున్నది. నదీతీర్థ మాహాత్మ్య వర్ణనముల నిండియున్న యందలి మణిమండప వర్ణనము కాశీ క్షేత్రము కంటె సత్యభామా శ్రీకృష్ణుల కావాసమైన మణిమండప మెక్కువ యని తెలుపుచున్నది.

బ్రహ్మవైవర్త బ్రహ్మకైవర్తములు రెండునొకటే కాని వేఱుకావు. కాని, వైవర్త మని యుత్తర దేశీయులును, కైవర్త మని దక్షిణ దేశీయులును వ్యవహరింపఁ జొచ్చిరి. కొన్ని వ్రాఁతప్రతులను బట్టి చూడఁగాఁ గడపటి ఖండమునఁ గొంత గ్రంథము దక్షిణదేశ పుస్తకముల నధికముగాఁ జేరినట్లు కనఁబడును. బ్రహ్మ–ప్రకృతి–గణేశ–కృష్ణ–సంజ్ఞలుగల నాలుగు ఖండముల విలసిల్లు నీ పురాణము విష్ణుపద్మ పురాణముల సమకాలికమని తోచుచున్నది. ఇఁక నీవిషయము ముగించుటకు ముందుగాఁ బురాణములను గూర్చి స్కాందమిచ్చిన యభిప్రాయము నిక్కిందఁ జూపుచున్నాను.

శైవ–భవిష్య–మార్కండేయ–లైంగ–వారాహ–స్కాంద–మాత్స్య–కౌర్మ–వామన–బ్రహ్మాండ–సంజ్ఞలుగల పదియును శివునే ప్రశంసించు చున్నవి. శివుఁడే యందు ప్రకాశించు చున్నాఁడు. ఈ పది పురాణముల గ్రంథసంఖ్య మూడులక్షలు. వైష్ణవ–భాగవత–నారదీయ–గారుడములు నాలుగును విష్ణుని బ్రశంసించు చున్నవి. బ్రాహ్మ పాద్మములు రెండును బ్రహ్మను, ఆగ్నేయ మగ్నిని, బ్రహ్మవైవర్తము సవితను జెప్పుచున్నవి. ఈ యెనిమిదింటి గ్రంథ సంఖ్యలక్ష. మొత్తము పురాణ గ్రంథ సంఖ్య నాలుగులక్షలు" ఇట్టివానిం గూర్చి లోకమున వ్యాప్తమై యున్న యాఖ్యోక్తి యిది—

"అష్టాదశ పురాణేషు వ్యాసేన కథితం ద్వయమ్
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్"

ఉపపురాణములు

ఇవి పదునెనిమిది యని ప్రతీతియే కాని, కొన్ని పురాణములలోని పట్టిక లను బట్టి చూడ లెక్కకు మిక్కిలిగానే కనఁబడుచున్నవి. వీనిలోఁ గొన్ని నామ మాత్రావశేషములే కాని, అనేకములు ముద్రితములు గాక లిఖితపుస్తక భాండా గారములఁ బడియున్నవి. కొన్ని, మహాపురాణముల పేళ్ళతో నున్నవి. వీనిలో శైవవైష్ణవ మతప్రతిపాదకములే కాదు, సౌర శాక్త గాణాపత్యాది మతప్రవర్త కము లైనవియుఁ గలవు. మొత్తమిని యన్నియు నర్వాచీనము లనుట స్పష్టము. తెలిసినంతవఱకు వీనినామము లిందు చూపుచున్నాను.

నారదీయ	దేవీ	ధర్మ	ఆది
బృహన్నారదీయ	కాళికా	శివధర్మ	ఆదిత్య (సౌర)
నందీశ్వర	చండికా	బృహద్ధర్మ	నాంద
బృహన్నందీశ్వర	వాసిష్ఠ	విష్ణుధర్మ	దౌర్వాస
శివ	మారీచ	విష్ణుధర్మోత్తర	కాపిల
సాంబ	వారుణ	నారసింహ	మానవ
గణేశ	పారాశర్య	భార్గవ	జౌశనస
లైంగ	వామన	బ్రహ్మాండ	భవిష్యోత్తర–
కల్కి	సనత్కుమారీయ		

సంజ్ఞలు కలవి ముప్పదినాలుగు. ఇంక నెన్ని యెం దెం దఱఁగి యున్నవో! ఇట్లు పురాణవాఙ్మయము సమృద్ధిగా విస్తరించినది. భరతఖండమంతలి యెల్ల దివ్య క్షేత్రముల మాహాత్మ్యములను దెల్పు స్థలపురాణము లన్నియుఁ జాలావఱకు స్కాందాదులలోనివే కాని, కొన్ని స్వతంత్రములుగా నుపయించినవియుఁ గలవు. ఉపపురాణముల గ్రంథసంఖ్య యంతయు నొక లక్ష యని స్కాందము చెప్పుచున్నది.

శ్రుతులు స్మృతులు పురాణేతిహాసములు, అనునవి క్రమముగా ధర్మనిర్ణ యమునఁ బ్రమాణము లని యార్యులు విశ్వసించిరి. సార్వజనీనోప యోగపరములు పురాణేతిహాసములు అట్టివాని ననుసరించి యివి దేవతాభక్తి విజృంభింపఁజేయ

నవతరించినవి. ఇం దనేకములు పంచాశత్ఖండ మండితమైన స్కాందమునందలి సనత్కుమార–సూత–శాంకరీ–వైష్ణవీ–బ్రాహ్మీ – సౌరసంహితలలోని వివిధోపాఖ్యానస్థల మహత్త్వతత్తద్దేవతా మాహాత్మ్యము లాధారములుగా నావిర్భంచి భరత ఖండ మంతయు నావరించినవి. కొన్ని రామాయణ మహాభారత బ్రాహ్మ భాగవతాదులలోని గాథ లాధారముగాఁ బుట్టినవి. వీనిలోఁ గల్కిపురాణ మను భాగవత భవిష్య మనఁబడును. ఇది ముప్పదియైదధ్యాయముల గ్రంథము. కలియుగాంతమున శ్రీవిష్ణువు శంభలగ్రామమున సుమతీవిష్ణుయశుల పుత్త్రుఁడై యుదయించి జగము నుద్ధరించు విషయ మిందు వర్ణింపఁబడినది. ఇసుక పాఁతఅవంటి యీ పురాణ వాఙ్మయమున కిఁక స్వస్తిచెప్పి యీ సందర్భముననే తంత్రాగమాదులించుక పరిశీలింతము.

తాంత్రిక విద్య

భరతఖండమున వ్యాపించిన మత విద్యలలో నొకటై సనాతన సంప్రదాయసిద్ధమయ్యుఁ గొన్ని పురాణముల కించుక సమకాలికముగా సారస్వతరూపము దాల్చి నారంభించి క్రీ. పదునేడవశతాబ్ది కడపటివఱకును గూడ శాఖోపశాఖలుగా విస్తరిల్లుచు వచ్చిన దీనికి సంబంధించిన గ్రంథములు సంహితాగమయామల తంత్ర సంజ్ఞలతో నున్నను, తంత్రసంజ్ఞ కలవి యెక్కువగా నుండుటంబట్టియు విషయైక్యమును బట్టియు నిది యిందు తాంత్రికవిద్య యనఁబడినది. లోకమున మంత్రశాస్త్రమని ప్రసిద్ధి కెక్కినది యిం దంతర్భూతమే కాని యన్యము కాదు. తంత్రశబ్దమున కెందును సరియైన వ్యుత్పత్తి కనఁబడలేదు కాని, ఉద్దిష్టార్థము సాధింప నద్భుతములైన వివిధోపాయము లిందు వర్ణింపఁబడుటచే నిది తంత్ర మనఁబడె ననవచ్చును.

వేదోపదిష్టము లైన కర్మజ్ఞానోపాసనా కాండములలో నిది కడపటిదాని ననుసరించినది. కాని, వేదప్రతిపాదిత మైన దానికంటె నిందలి యుపాసనవిధాన మత్యంతము భిన్నము సవిస్తరము. మంత్రతంత్రవిద్య కథర్వవేద మాధార మను మతము కలదు గాని, అందలి మంత్రము లట్లే యిందు కనరావు సరిగదా! యీ రెండింటి మార్గములే వేఱు. అయినను, వేదవిహితమైన గాయత్రీ విష్ణు రుద్రాది దేవతారాధన విధాన మిందు సవిశేషముగాఁ గనవచ్చుటం బట్టియు, ఉపాసన మాత్మతత్త్వజ్ఞానమునకు హేతువై పరమ పురుషార్థసాధన మగు నని యిది యుపదేశించుటం బట్టియు, ఇది వైదికమతమునకు సన్నిహిత మనవలసివచ్చినది గాని, నిజముగా వేదవేదాంతముల కనుకూలమును బ్రతికూలమును గాని

యిది యొకస్వతంత్రవిద్య యనియే చెప్పవచ్చును. అందుచేతనే యిది ప్రమాణము, శ్రద్ధేయ మని కొందఱును, అప్రమాణ మశ్రద్ధేయ మని కొందఱును భావించిరి. ఈ మతములు రెండును బూర్వములే కాని నేఁటివి కావు.

వేదమార్గము విడిచి వేఱుత్రోవ పట్టినవాఁడు చేతిలోని పాయసము విడిచి మోచేతిని నాకినవాఁ డగు ననిసూతసంహిత. వైదికమార్గము విడిచి లోభోప హతచిత్తులమై తంత్రదీక్ష నవలంబించుటచే నీగతిపాలైతి మని నరకవాసులు విచారించినట్లుగా నగ్నిపురాణము. పాషండులకును, తాంత్రికులకును, నాస్తికుల కును, ఈ తీర్థము దుర్లభ మని పద్మపురాణము, సాంఖ్యయోగముల మాడ్కిఁ దంత్రవిద్యయుఁ బ్రమాణము కాదని కుమారిల భట్టాది వైదిక కర్మవాదులు. ఇట్లే తంత్రనింద బహుళముగాఁ గనవచ్చుమాట సత్యము కాని, తంత్రస్తుతియుఁ గొన్ని చోటులఁ గనఁబడుచున్నది.

శక్తిపూజ బాహ్యాభ్యంతర భేదమున ద్వివిధము. బాహ్యపూజ వైదిక తాంత్రికీ భేదమున ద్వివిధము. పాంచరాత్రాది తంత్రములలోని యే యంశము వేద విరుద్ధము కాదో, అది ప్రమాణమే యగును. కాని, వైదికుల కవ్యవధానము గాను, తాంత్రికులకు వ్యవధానముగాను, పరమేశ్వరానుగ్రహము లభించునని మఱియొకచోట సూతసంహిత. తంత్రవిద్య గోప్యము ప్రమాణ మని బ్రహ్మాండ పురాణము. తాంత్రిక మార్గము ననుసరించి బ్రాహ్మణ క్షత్రియ పుత్రులకుఁ బ్రదోష పూజ యుపదేశించినది బ్రహ్మోత్తర ఖండము. 'సర్వాగమామ్నాయ మహార్ణ వాయ' యని సర్వేశ్వరుఁడు తంత్రాగమప్రియుఁ డని చెప్పినది భాగవతము. "ఆమ్నాయాగమ వేద్యాయ శుద్ధబుద్ధాయతే నమః" యని భగవంతుఁడు వేద వేద్యుఁ డైనట్లే తంత్రాగమవేద్యుఁ డని వక్కాణించినది భారతము. వైదికతాంత్రిక మంత్రములు రెంటికిని—

'మంత్రాం స్తాంత్రిక వైదికాఁ పరిపఠఁ సానన్ద మత్యాదరాత్
స్నానం తే పరికల్పయామి జనని స్నేహా త్త్వ మఙ్గీకురు'

అని సమత్వ మిచ్చినది శంకర భగవత్పాదుల మానసపూజ. ఇట్లున్న స్తుతి నిందా వచనములను బరిశీలింపఁగాఁ గేవల వైదిక కర్మవాదులు కాని వారిమతము నందు తంత్రవిద్య యుపాదేయ మగుననున్న భావము విదిత మగుచున్నది గావున బహువిధములైన ముక్తిసాధన శాస్త్రములలో నిది యొకటి యని పూర్వాచార్యుల మాటలను బట్టియే విశ్వసింతము.

తాంత్రిక గ్రంథరచనారంభ మెపుడో నిర్ణయింప వీలు గాకున్నది. పాంచ రాత్ర రుద్రయామలాది ప్రధానతంత్ర గ్రంథములు భగవంతుఁడు నారదునికిని, శివుఁడు పార్వతికి నుపదేశించి నట్లుండుటచే వీనికర్తృత్వము దురవగాహముగా నున్నది. కాని, కొన్ని పురాణములలోఁ దంత్రప్రసక్తియుఁ గొన్ని తంత్రములలోఁ బురాణ ప్రసక్తియుఁ గనవచ్చుచుండుటచేఁ గొన్ని యర్వాచీన పురాణములును గొన్ని పూర్వతంత్ర గ్రంథములును సమకాలికము లగునని తోఁచుచున్నది. మఱియు సాంఖ్యయోగ మతముల ప్రశంస ముఖ్యతాంత్రిక గ్రంథములందుఁ గూడ వచ్చుటంజేసి సాంఖ్యయోగ సూత్రములకు దీనిరచనారంభ మర్వాచీన మని తేట పడుచున్నది. అందుచే నిది క్రీ. పూ. మూఁడవశతాబ్ది పర్యంతమున మెల్లమెల్లగా నారంభమై యుండుననియు, తాంత్రిక విజ్ఞానము మాత్రము మిక్కిలి పురాతన మనియు, నొకవిధముగా నిప్పటికి నిర్ణయించుకొందము.

పరమపురుషార్థసాధన మగు మంత్రదీక్ష లేని యుపాసనము నిరర్థక మని యెల్లతంత్రములును, ముక్తి సౌధమునకుఁ ప్రథమ సోపానము మంత్రదీక్షణమే యని పరమానంద తంత్రమును ఘోషించుటం బట్టి తంత్రమంత్రవిద్య యాముష్మికానంద పర్యాయోజన మనుట నిశ్చిత మైనను, కాలక్రమమున నిది యైహికలాభ పరము గూడ నగుచు వచ్చె ననుటకుఁ బ్రమాణములు లేక పోలేదు. శత్రువులకు హాని కలిగింపఁ బ్రయోగము గావించుటయు, వారు చేసిన ప్రయోగము త్రిప్పు కొనుటయు పురాణేతిహాసములఁ బెక్కుసందర్భములఁ గనవచ్చును. రాజ్యమున కాపదలు రాకుండఁ జూచుటకై తాంత్రికుల సాహాయ్య మావశ్యక మని యర్థ శాస్త్రమునఁ గౌటిల్యుఁడు చెప్పియున్నాఁడు. అతఁడు విషకన్యను ప్రయోగించి పర్వతరాజును జంపించుట తన్మూలక మనుట స్పష్టము. శుక్రుఁడు మృత సంజీవనిఁ బంపి యసురహతుఁడైన కచుని బ్రతికించుట, వైభ్యుఁడు కృత్తిని రక్కసుని ప్రయోగించి యవక్రీతుని జంపుట, వామదేవుఁడు తనయశ్వముల నపహరించిన శలుని జంపి తలునిచేతులు స్తంభింపఁజేయుట, మొదలగు మంత్రతంత్ర ప్రయోగ వర్ణన లనేకములు భారతాదులఁ గలవు. అథర్వవేదమునఁ ప్రయోగములు శపథములు పెక్కు కనవచ్చును [1]. రాజపురోహితుఁ డథర్వవేదజ్ఞుఁడు కావలెనని విధి వచన మున్నది[2]. ఇఁక మంత్రబలమున మహర్షులు గావించిన యద్భుత

---

1. చూ. సం. వా. చ. ప్రథ. 225—229 పుటలు

2. పురోహితం తథాధర్వమంత్ర బ్రాహ్మణ పారగమ్. మత్స్యపు.

కార్యము లందుమా, ఋగ్యజుస్సుల ననేకములు గోచరించును. వీటినిబట్టి యీ విజ్ఞానము సనాతన మనుట యసంశయము. ఏతాదృశ విజ్ఞానమున నిబద్ధము లైనవే తంత్రాగమయామలములు. ఇవి స్త్రీ పురుష దేవతోపాసనార్థము లైన మంత్రములను, తత్తద్దేవతా రాధన విధానములను దెల్పునవి మాత్రమే కావు. ఇందు విశేష గుణములు కలవు.

సర్గ ప్రతిసర్గ మంత్రనిర్ణయ దేవతాసన్నివేశ తీర్థ వర్ణాశ్రమ యుగధర్మ రాజధర్మ పుణ్య నరక లోకవాస దేవతా చక్ర యంత్రలక్షణ స్త్రీ పురుష లక్షణ బ్రాహ్మణసంసేవన వ్రత జ్యోతిర్విజ్ఞానాది బహువిషయములను బోధించునది తంత్ర మనియు, సృష్టి ప్రలయ దేవతారాధన మంత్ర పురశ్చరణ షట్కర్మసాధన ధ్యాన యోగాది విషయములను దెల్పున దాగమ మనియు, సృష్టి గ్రహ తారాదివిజ్ఞాన వర్ణజాతిభేద దేవతారాధన యుగధర్మ నిత్యకృత్య నిర్ణయాది విషయములు విశదీకరించునది యామల మనియు [1] వీని లక్షణములు కలవు. ధాతు కల్పవల్ల్యాదులగు కొన్ని తంత్రములందు పూర్వోక్త విషయములు విశేషించి కనరావు కాని, అందు, రసవాద (పెండి బంగారములు చేయుట) వైద్య ప్రశ్నశకున భావి ఫలకథనాదులగు నద్భుత విషయములు మటికొన్ని కనవచ్చును. ఏతాదృశమైన యాస్తిక తాంత్రిక సారస్వతము ననుకరించి బౌద్ధతాంత్రిక గ్రంథములు కొన్ని యుదయించినవి. ముందు వానిని గూర్చి యించుక—

బౌద్ధమతము నిరీశ్వర మైనను, అర్వాచీన బౌద్ధులు కొందఱు తమయభీష్టముల నిర్వహింప దేవతారాధన మారంభించిరని తెలియుచున్నది. బౌద్ధతాంత్రిక మతమందు యోగాచారులు మాధ్యమికులు మొదలగు తెగలు కలవు. వారి యుపాసన భేదముల ననుసరించి వజ్రయాన సహజయాన కాలచక్రయాన రూపమైన సారస్వత ముదయించినది. ఈ యానములందు మహాయాన భద్రయా నాద్యవాంతర భేదములు కలవు. 'ధర్మం శరణం గచ్ఛామి సమగ్రం మహాయానమ్' అని మహాయానవాదము, 'అస్తి నాస్తి తదుభయానుభయచతుష్కోటి వినిర్ముక్తం శూన్యరూపమ్' అని మాధ్యమిక వాదము. శూన్యరూపమే నిర్వాణ మని వీరి మతము. ఇట్లే బోధిసత్త్వులు కొంచెకొంచెము భేదములతో నిర్వాణము నిర్వచించియు, ఇష్టదేవతా మంత్రజప హోమ తర్పణార్చనాదులు గూడ నాచరింపఁగడంగిరని సాధన మాలాది గ్రంథములవల్లఁ దెలియుచున్నది. ఈ మతమునఁ

---

1. చూ. శబ్దకల్పద్రుమము—తంత్ర నిర్వచనము.

దొలుత నుదయించిన తంత్ర గ్రంథములు కనరావు గాని, వాని టిబిటన్భాషాను వాదములు తంజావూరు లైబ్రరీలో నున్నట్లు సాధనమాలా ప్రకాశకులు చెప్పు చున్నారు. ఆ గ్రంథములను బరిశోధించిన భట్టాచార్యులుగారు బౌద్ధతాంత్రిక సార స్వతము క్రీ. శ. ఏడెనిమిది శతాబ్దులలో నుత్పన్నమై యుండునని యభిప్రాయ పడిరి.

సాధనమాలలో, త్రిసమయరాజ సాధనము మొదలుగా షోడశభుజమహా కాలసాధనము వఱకు ౩౧౨ సాధనములు వివరింప బడినవి. శైలినిబట్టి యీ ప్రక రణము లన్నియు నొకకవి రచియించిన వని చెప్పవచ్చును గాని ఒక్కొక్క సాధనము కడపట 'కృతి రియం పండిత కుముదాకర మతిపాదానామ్' అను రీతిని, సహజవిలాస–సుమతిభద్ర–కుక్కురిపాద–ధర్మాకరమతి–చింతామణిదత్త–నాగార్జున పాద–ప్రభాకరకీర్తి–స్థవిరానుపమ రక్షితాది నామధేయము లుండుటంబట్టి యిది పెక్కండ్రు రచియించినదిగా భ్రాంతి కలుగుచున్నది. సాధనవిషయ మీ యీ పండితులకు సంబంధించిన దైనను, భాషమాత్రము వారి తరువాతి వాడగు నొక కవిదే యని విశ్వసింపవచ్చును. లేదా, బౌద్ధతాంత్రికులు ప్రాకృతములో వేర్వేఱుగా రచియించిన యీ సాధనముల నర్వాచీనుడొకడు సంస్కృతభాషకు మార్చి వారిపేళ్ళట్లే యుంచెనని యైనను జెప్పవచ్చును.

ఇందలి మంత్ర జపహోమ విధానము విలక్షణము. ఇందు తారా వజ్రతారా మారీచీ జ్వాలాముఖీ మంజుశ్రీ జాంగులీ లోకనాథ మహాకాలాది స్త్రీ పురుష దేవతా సాధనములు సమంత్రికములై యున్నవి. కురుకుల్లా దేవీసాధన విధాన మిం దిరువది విధముల నున్నది. 'ఓమ్ కురుకుల్లేహ్రీః హుం స్వాహా' అను మంత్ర మీఱు మాసములు నిరంతరము జపించినచో ఖడ్గాంజన పాదలేప రసరసాయనా ంతర్ధాన ఖేచరాది సిద్ధులు లభించును. ఇట్లే కొన్ని బీజాక్షరముల మార్పులతోడి మంత్రములను సాధనోక్త విధానములనుబట్టి జపించినయెడల మంత్రి రాజ స్త్రీ పురుషులు వశ్యులగుదురు. ఇత్యాదిగా జపధ్యాన భావనా ముద్రా బలి ఫలాదులు నిరూపింప బడినవి. దీనినిబట్టి బౌద్ధతాంత్రిక సారస్వత స్వరూపము తెలియ నగును. ఇట్లే శ్రీగుహ్యసమాజ తంత్రము శ్రీచక్రిసంభారము మొదలుగా మూడు నాలుగు బౌద్ధతంత్రములు సంస్కృతమున గనబడుచున్నవి. అం దొకటి మహా చీనక్రమాచార తంత్రము. పేరును బట్టియే యిది చీనాదేశములోని బౌద్ధు లాచ రించిన తాంత్రికాచార విషయక మని తెలియగలదు. బుద్ధరూప జనార్దనుని యాచా రము ననుసరించి యారాధించినగాని నేను బ్రిసన్నురాలను గా నని సంసార తారిణి యగు తారాదేవి పలుకగా, తదాచారము తెలిసికొనుటకు వసిష్ఠమహర్షి

చీనాదేశమునకు వెళ్ళి హిమవత్పార్శ్వమునందు సాధకేశ్వర సేవితుఁడును మది రాపానమత్తమత్తకామినీసహస్ర పరివేష్టితుఁడునగు బుద్ధరూప జనార్దనుని సేవించి నంత నతఁ డమ్ముని కుపదేశించినట్లుగా నిది పార్వతికి శివుఁడు చెప్పినట్లున్నది[1]. దీనిని బట్టియే యీ గ్రంథ మత్యంత మర్వాచీన మని బోధపడఁగలదు. ఇఁక నుపదిష్ట విషయమందుమా, వినుటకుఁ జెప్పుటకుఁ గూడ నలవికానిది. పూజలలో మానసికపూజ శ్రేష్ఠ మనియు దానికి సమయ నియమము గాని స్నానాది నియమములు గాని యక్కఱలేదనియు ముందు మంచిమాట చెప్పి, తరువాత బహిఃపూజావిధాన మిట్లు నిర్వచించినది.

బహిఃపూజకు రాత్రి ముఖ్యము. దేవీపూజ కితర పీఠములకంటె యోనిపీఠ ముత్తమము. ఏజాతికన్య నైనను, లేక సిగ్గులేని యేజాతి యువతి నైనను దీసికొని వచ్చి దిగంబరఁ గావించి దాని గుహ్యావయవ పీఠము మీఁద దేవి నావాహనచేసి పూజింపవలెను. పూజాకాలమందు మాత్రము మదిరాపానము యుక్తము. ఈ సందర్భ మందలి మాటలు తెలిగించుటకన్న వానినే వ్రాయుట మంచిది.

"పీత్వా పీత్వా పునఃపీత్వా యావ త్పతతి భూతలే
ఉత్థాయచ పునఃపీత్వా పునర్జన్మ న విద్యతే
పీత్వా లింగ్య కులాచారే ప్రమాదాం యౌవనోన్మదామ్
కోటిజన్మార్జితం పాపం తత్ క్షణా దేవ నాశయేత్"

దీనినిబట్టి బౌద్ధ కాలాచార మెంత ఘోరరూపమునఁ జీనాదేశమందు వ్యాపించెనో తెలియఁగలదు. ఇది యిట్లున్నను, సాధన మాలాదులు విధించిన పూజాదికము సౌమ్యముగానే కన్పట్టును. ఆర్యమంజుశ్రీ మూలకల్ప మను మఱియొక గ్రంథము ముద్రితమై యున్నది. అది ఁ అధ్యాయముల పెద్ద గ్రంథము. దానికి బోధిసత్త్వ పిటకావతంస మను నామాంతరము కలదు. కుమారీ భూతబోధి

---

1. తతో గత్వా మహాదేశే చీనే స మునిపుంగవః
దదర్శ హిమవత్పార్శ్వే సాధకేశ్వర సేవితమ్....
కామినీనాం సహస్రేణ పరివేష్టిత మీశ్వరి.

సత్త్వుఁడే మంజుశ్రీ యనఁబడును. అం దుపాసనావిధులు సౌమ్యముగాఁ గనఁబడు చున్నవి[1]. ఇట్లున్న బౌద్ధతాంత్రిక గ్రంథములలో, మత్స్యమాంసములు పూజా ద్రవ్యములుగాఁ గనరావనుట యొక విశేషము. ఇఁక వీని నిట్లుంచి, ఆస్తిక తంత్ర విద్యను బరిశీలింతము.

వేదాన్త శాస్త్రములవలె నిదియును ముక్తిమార్గ మన్వేషింప నుద్దేశించిన దనుట విదితము. ఇందు శ్రీమన్నారాయణుఁడు పరమేశ్వరుఁడని వైష్ణవతంత్ర ములును, పరమశివుఁడు పరబ్రహ్మ మని శైవతంత్రములును, పరాశక్తియే జగదా ధార మని శాక్తతంత్రములును భిన్నమార్గములు త్రొక్కినవి. ఆత్మ విద్యా శివులను మూఁడే జగత్తత్త్వము లనియు, పృథివ్యాది మహాభూతము లైదే తత్త్వము లనియు, చతుర్వింశతి తత్త్వము లనియు, పంచవింశతి తత్త్వము లనియు, మత భేదములు కలవు. కాని, తాంత్రికులు కొందఱు మూప్పదియాఱు తత్త్వములు నిర్వ చించిరి. వానిలోఁ బరమశివుఁడు సిసృక్షాశక్తి జగదహంభావముతోడి సదా శివుఁడు జగద్భేదవృత్తితోడి యీశ్వరుఁడు విద్యారూపమైన జగదాత్మక సదాశివుని వృత్తి జగత్తు వేఱనెడి యీశ్వరుని మాయారూప వృత్తి జ్ఞానావరకమైనయవిద్య కలా రూపమైన జీవుని కర్తృత్వము రాగరూపమైన జీవుని నిత్యతృప్తి కాలపద వాచ్యమైన జీవుని నిత్యత్వము జీవపర శివభేదరూపమైన యవిద్యకు మూలకారణమగు నియతి కలారాగ కాలనియత్య విద్యాశ్రయుఁడైన జీవుఁడు నను పంద్రెండు తత్త్వములిం దధి కము లని శక్తిత్రియ పరీక్షా పరశురామ కల్పాదులు చెప్పుచున్నవి. 'షట్త్రింశద్విధ మేతద్వైత తత్త్వచక్రం సమీరితమ్' అని పరమానంద తంత్రము. దీనిని 'షట్త్రింశ త్తత్త్వప్రాసాద భూనాథాయ నమః' అను స్కాంద వచనము బలపఱుచు చున్నది. దీనినిబట్టి సాంఖ్యయోగ సూత్రములను జూచియే తాంత్రికులు తత్త్వనిర్ణయము గావించి రనియు స్కాందాదులలోని కొన్ని భాగములకంటె ముందే శక్తిత్రయ పరీ క్షాది తంత్రములు కొన్ని యుపయించిన వనియుఁ దెల్లమగు చున్నది. ఏతాదృశ తత్త్వవివేకమున జీవుఁడవిద్యకుఁ దొలఁగి నైజమైన కేవల పరమ శివత్వమును గాంచు ననియు నదియే ముక్తి యనియు వీని యుద్దేశము. 'శరీరకంచుకితుఁడైన శివుఁడు జీవుఁడు. నిష్కంచుకావస్థలో నతఁడే పరమశివుఁడు' అని చెప్పు కల్ప సూత్రము నుద్దేశము గూడ నద్వైతమునకు భిన్నముగాదు. వైష్ణవశాక్త తంత్ర ములు నిట్లే విష్ణునకును శక్తికిని గ్రమముఁ బ్రాధాన్య మిచ్చినవి. కావున వీని ప్రథమోద్దేశము జీవేశ్వరతత్త్వ వివేకపరమే యనుట సిద్ధము.

---

1. ఈ గ్రంథ మనంతశయనమున లభించును.

తాంత్రిక వాఙ్మయములో, అహిర్బుధ్న్య–ఈశ్వర–విష్ణు–కపింజల జయాఖ్య–పరాశర–బృహద్బ్రహ్మ–భారద్వాజ–శ్రీప్రశ్న–సాత్త్వతాది సంహితలును; లక్ష్మీ–కాళీ–విష్ణుతిలక–కామకలావిలాస–తంత్రాభిధాన – షట్చక్రినిరూపణ – కాలార్ణవ–ప్రపంచసార–కాళీవిలాస–తంత్రాభిధాన–తంత్రరాజ–శారదాతిలక–మహానిర్వాణాది తంత్రములును, ఆనందలహరీ కర్పూరాది స్తోత్రములును, మొదలుగా సుమారేఁబది గ్రంథములు ముద్రితము లైనవి. అగస్త్య–అనిరుద్ధ–ఉపేంద్ర–కాశ్యప–కాశ్యపోత్తర–నారదీయ–పరమాదిసంహితలు సుమారు నలువది యముద్రితములై యున్నట్లు తెలియుచున్నది. సర్ జాన్ వుడ్రాఫ్ పండితుఁ డీ శాస్త్రము చక్కఁగాఁ బఠించి యిందలిసారము సంగ్రహించి, 'శక్తి–శాక్తము' అను పేరను వర్ణమాల యను పేరను రెండు మహాగ్రంథములు ప్రకటించి యున్నాఁడు. అతఁడే, ఆర్థర్ ఎవెలన్, అను పేరు పెట్టుకొని ప్రాచ్య విజ్ఞానమును మెచ్చుకొని, తంత్రరాజ మహా తంత్ర నిర్వాణాదికములు సుమా రిరువది గ్రంథము లాంగ్లభాషలో ననువదించి దీని గొప్ప తనమును పాశ్చాత్యఖండములఁ జాటియున్నాఁడు. బరోడా సంస్థాన సంస్కృత గ్రంథాలయ ద్రష్టలగు కృష్ణమాచార్యులు గారును, భట్టాచార్యులుగారును, మూల మూలల నణఁగియున్న తాంత్రిక గ్రంథముల నుద్ధరించి భరతఖండమందీ విద్యకుఁ బునర్వ్యాప్తిని గలిగించుచున్నారు. ఇట్లు మూలములును వ్యాఖ్యలును భాషాంతరీ కరణములును ప్రయోగాది గ్రంథములును వెలయ వెలసిల్లు నీ విద్య తొలుత హిందూదేశమంతట వ్యాపించిన దనుటకు నేఁటికిఁ గూడ నుత్తర దక్షిణ దేశముల సజీవములై యున్న దేవతాపీఠములే సాక్షులు. ఇట్లు చిరకాలముగా నిది హెచ్చుదశలో నున్నను, కశ్యప భరద్వాజ మహర్షుల పేళ్ళనుబట్టి వారు సంప్రదాయ కర్తలై యుందురని యూహింపవలెనే కాని, వారే సంహితాదికర్తలని మాత్రము భ్రాంతి పడరాదు. పెక్కు స్మృతులవలెనే యివియును వారిపేళ్ళ వెలసినవి గాని తత్కృతములు కావు. ఇందు కొక దృష్టాంతము.

పరశురామ కల్పసూత్ర మను నొక తంత్ర గ్రంథము పరశురాముఁడు నిర్మించి నట్లుగా 'ఇతి దుష్టక్షత్రియాన్తక రేణుకాగర్భ సంభూత మహాదేవప్రధాన శిష్యపరశురామ శ్రీభార్గవ మహోపాధ్యాయ శ్రీమత్కౌలాచార్య విరచిత కల్పసూత్రే' ఇత్యాది ఖండాన్త గద్యములు చెప్పుచున్నవి. ఋగ్వేదదర్శిష్టలలోని భార్గవుఁడైన జమదగ్ని పుత్రుఁడగు పరశురాముఁడు దేవతోపాసన విధానమున నొక సంప్రదాయకర్తయై యుండునేమో కాని, పురాణములలో మహేశ్వర శిష్య క్షత్రియాన్తకావతార పురుషుఁడుగా మాటిన యతఁడే పై కల్ప సూత్రము రచియించిన వాఁడనుటకు వీలులేదు. శైవతాంత్రిక గ్రంథము లెన్నో పుట్టిన పిదప వానికిఁ గల్పముగాఁ గ్రీస్తు

శకారంభ కాలమున నుదయించిన యీ సూత్రమును గ్రీ. పూ. సుమారు నాలుగైదు వేల సంవత్సరముల నాఁటి జామదగ్న్యుఁడు రచియించె ననుట యసంభవము. కావున నర్వాచీన తాంత్రికుఁ డొకఁడు దీనిని రచియించి గ్రంథప్రశస్తికై యతని పేరు పెట్టెనని గ్రంథవిషయమును బట్టియుఁ బై గద్యమును బట్టియుఁ గూడఁ దెలియవచ్చును. ఇట్లే తక్కిన మహర్షులపేళ్ళ నున్న తంత్రముల కర్తృత్వము గూడ నూహ్యము. అనేక తంత్రముల కర్తృత్వ మిట్టిదేయైననుఁ క్రోధీశభైరవ–విద్యాపతి–కృష్ణానంద భట్టాచార్యాదులు రచియించిన భూతభైరవ–దుర్గాభక్తి తరంగిణీ–తంత్ర సారాదిగ్రంథముల కర్తృత్వము వారివారి పేళ్ళనుబట్టి విశద మగుచునే యుండును.

ఈ వాఙ్మయమందు పాంచరాత్ర మను పేరధికముగా వినవచ్చును. నారాయణము ఖోఢీతము చతుర్వేద సమన్వితము సాంఖ్యయోగ కృతము నైన పాంచరాత్ర మహోపనిషత్తును నారదుఁడు ఋషులకు వినిపించె ననిభారత శాంతిపర్వము. వేదముల యుత్తమాంగ మేకాయనవేదము. తదర్థకమైన పాంచరాత్రము మోక్షప్రద మని శ్రీప్రశ్న సంహిత. పాంచరాత్రశ్రుతి పాంచరాత్రోపనిషత్తు పాంచరాత్ర సంహిత యని స్పందప్రదీపము. శ్రీవిష్ణువు తన పంచాయుధముల యంశముల వల్ల జనించిన యౌపగాయన శాండిల్య మౌంజాయన కౌశిక భారద్వాజులకు వేర్వే ఱుగా నైదురాత్రి లీశాస్త్ర ముపదేశించుటంజేసి యిది పంచరాత్రియైన దని యీశ్వరసంహిత. ఇతర శాస్త్రము లైదు గొప్పవైనను, దీనివద్ద రాత్రిలవలెఁ బ్రకాశహీనము లగుటచే నిది పాంచరాత్రమైనదని పద్మసంహిత. శబ్దాదిపంచ విషయములో లేక పంచమహా భూతములో యనఁబడు నైదురాత్రిలు దేని తేజస్సున నణఁగునో యట్టి యజ్ఞాననాశక మైనది పాంచరాత్రమని విష్ణుసంహిత. అయిదు రాత్రులు విష్ణువ్రత మాచరించు భక్తులు పంచరాత్రులు. వారికి విహితమైన శాస్త్రము పాంచరాత్ర మని శక్తి సంగమ తంత్రము. ఇట్లెన్నేని నిర్వచనములు కలవు. ఆ గమ మంత్ర తంత్ర తంత్రాంతరము లన నాలుగు సిద్ధాంతభాగము లిందు గల వనియు, వాసుదేవ ప్రోక్తమై బ్రహ్మాదులవలన దివ్యలోకముల వ్యాపించిన యిది దివ్యమనియు, ఋషీశ్వరుల స్వయముగా నిర్మించిన పాంచరాత్రము మునిభాషిత మనియు, సాత్వత పౌష్కర జయాఖ్య సంహితలు దివ్య పాంచరాత్రభాగము లనియు, దీని మహత్త్వము నీశ్వరసంహిత పొగడుచున్నది. దీనినిబట్టి దివ్యపాంచరాత్ర మెంతో ప్రాచీనమై యుండునని తెలియవచ్చును గాని, జయాఖ్యసంహితను బ్రకటించిన భట్టాచార్యులుగారీ మూఁడు సంహితలు క్రీ. పంచమ శతాబ్దిలోనివై

యుండునని యూహించిరి. అది యూహయేకాని సిద్ధాంతము కాదు[1]. పై సంహితలు పాంచరాత్ర భాగములుగాక స్వతంత్రము లైనచో నివి వారు చెప్పినకాలములోని వైనఁ గావచ్చును గాని, ఎంతప్రక్షిప్త మన్నను, క్రీ. పూ. రెండవ శతాబ్దిని దాఁటి యీవలికిరాని భారత శాంతిపర్వము స్తుతించిన దివ్యపాంచరాత్ర మంతకుమున్నే యున్న దనక తప్పదుగదా! ఇది యిట్లుండ నిండు——

విష్ణు రుద్రభేదము వేదములనాఁడే యున్నదని కొన్ని ఋగ్వేద సూక్తము లును, తైత్తిరీయములోని రుద్రాధ్యాయ నారాయణములును దెలుపుచున్నవి. తరువాత విష్ణువు వాసుదేవుఁ డైనాఁడు. రుద్రుఁడు శివుఁ డైనాఁడు. వాసుదేవార్చ నము పాణిన్యాచార్యుల నాఁడున్నది. పాంచరాత్రుల మతమునకు వాసుదేవ పూజయే మూలము. క్రీ. పూ. పంచమ శతాబ్దిలోనిదగు భారత భగవద్గీత వాసుదేవ మహత్త్వమునే చాటుచున్నది. పాంచరాత్రులకు సాత్వతులు భాగవతులు వాసుదేవు లనియు సంజ్ఞలు కలవు. ఇందు సాత్వతసంజ్ఞ, ఐతరేయశతపథ బ్రాహ్మణములఁ గనవచ్చును[2]. దీని నంతను బట్టి చూచినచోఁ బాంచరాత్ర మతశాఖ క్రీ. పూ. పదు నాల్గవ శతాబ్దివఱకును బోవుచున్నది. శైవశాఖ దానిని దాఁటుచున్నది. ఈ విషయ మిట్లు సప్రమాణమై గోచరించుచుండ, క్రీ. శ. పంచమ శతాబ్దివఱకును బదు నెనిమిది వందల యేఁట్ల తాంత్రికవిద్య గ్రంథము లేకయే యున్నదనుట సముచితము కా నేరదు. కావున నిది క్రీ. పూ. మూఁడవశతాబ్ది కీవల గ్రంథరచనా రంభదశ గాంచిన దనరాదు.

వైష్ణవ తంత్రమైన జయాఖ్యసంహిత పాంచరాత్ర మహాతంత్ర భాగమైనట్లు 'ఇతి శ్రీపాంచరాత్రే జయాఖ్యసంహితాయాం' మిత్యాది పరికరణాంత గద్యలవల్లనే తెలియుచున్నది. ఇందు ముప్పదిమూఁడు పటలములు కలవు. మొదటి పటలము కడపట నధికపాఠ మను పేర ౧౬౩ శ్లోకము లున్నవి. ఇందు స్వయంవ్యక్తము లైన యష్టోత్తర శతదివ్య క్షేత్రములలో శ్రీరంగాదులతో వేంకటాద్రి (తిరుమల) కూడఁ జేరినది. రామానుజాచార్యులు విష్ణుస్థలముగా మార్చిన వెంకటాద్రిని జేర్చిన యీ భాగము తప్పక ప్రక్షిప్త మర్వాచీనము నగుచున్నది. ఈ గ్రంథమున సృష్టిప్ర క్రియ బ్రహ్మజ్ఞానము మానసికయాగ బాహ్యయాగములు మంత్ర దీక్షాదులు వర్ణింపఁ

---

1. చూ. బరోడాప్రతి, జయాఖ్య సంహిత పీఠిక.
2. ఐ- బ్రా, 2. 25. 6; 8. 14. 3.
   శ. బ్రా. 13. 5, 4, 21.

బడినవి. కడపటి పటలములలో ముద్రలు వాసుదేవానిరుద్ధాది మంత్ర సాధనములును దెలుప(బడినవి. ఇట్లే, నారద పాంచరాత్రమునకు సంబంధించినవిగా(గనవచ్చు ౪౩ పటలముల పౌష్కర సంహితయు, నాలుగుపాదముల పాద్మసంహితయు, ౬౫ పటలముల పరమాగమ చూడామణియు మొదలుగా వైష్ణవ తంత్రములు షడ్గుణైశ్వర్య సంపన్ను(డగు వాసుదేవుని పూజావిధులు వివరించుచున్నవి. పాద్మ సంహితలో ౧౦౮ వైష్ణవ తంత్రములు పేర్కొన(బడినవి. వానిలో ననేకములు సజీవములు. దీనినిబట్టి వైష్ణవ తాంత్రికవిద్య యెంతవఱకు విస్తరించెనో తెలియ(గలదు.

శైవతంత్రము లఱువదినాలు గని కాదిమతతంత్రము చెప్పుచు, వానిలో రుద్రయామల మహాతంత్రమును ముందు పేర్కొన్నది. ఇందు పరమశివారాధనమే కాదు, శక్తిగణపత్యాది పూజావిధులును బహువిధములైన వరివస్యారహస్యములును వర్ణింప(బడినవి. దీని పరిమితి యెంతో తెలియకున్నది. కాని, దేవీరహస్య–కల్పవల్లీ–శారికాకవచ – భగవతీపంచాఙ్గ–ధాతుకల్పాది తంత్రములు దీనిభాగములుగా(గన(బడుచున్నవి. ఇవి గాక, భూతడామర–ఆనందతంత్ర–భూతభైరవ–రహస్యార్ణవ–శివరహస్య–మహాతంత్రాదు లనేకములు స్వతంత్రములై శైవారాధనవిశేషములను బోధించుచున్నవి. మంత్రజప హోమ తర్పణార్చనాది విధానము లన్నిటియందును సాధారణముగా నుండును గాని, కొన్నిట మఱికొన్ని విశేషవిషయములు కలవు. ధాతుకల్పము రసవాదవిద్యను, కల్పవల్లి యౌషధరసాయనములను భూతడామర మణిమాది సిద్ధులను, భూతభైరవ మష్టనాయికా సాధనములను, అకులాగమము షడ్విధయోగములను, మహామేరుతంత్రము వామమార్గ దక్షిణ మార్గలక్షణములను, బీజవ్యాకరణము బీజాక్షర మహత్త్వమును, కులార్ణవతంత్రము కులధర్మాదులను, ఇట్లే మఱికొన్ని యితర విశేషములను వివరించినవి. ఈశైవము నందే గాణాపత్యకాపాలికము లవాంతరము లయ్యు మతాంతర వ్యవహారము గాంచినవి. ఇంక—

శాక్తమతమును బోధించు తంత్రములు రుద్రయామల భాగములే కాక, శక్తి సంగమ మహానిర్వాణాదు లసంఖ్యాకములు కలవు. శైవ వైష్ణవములను మించి భరతఖండ మంతట నెక్కువగా వ్యాపించినయిది ఋగ్వేదములోని శ్రీసూక్తము మార్గదర్శకముగా నుదయించి కొంతవఱకు వేదాన్తములను, కొంతవఱకు సాంఖ్య యోగముల ననుసరించి నూతనమార్గము క్రొక్కినది. దుర్గా చండీ భైరవీ భద్రకాళీ త్రిపురసుందరీ బాలా శ్యామలా మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వత్యాది

సంజ్ఞలతో నారాధింప(బడు పరాశక్తి యీ మతమునకు మూలము. కొల్లాపురాద్య ష్టాదశ పీఠముల నాచరింప(బడు మహాలక్ష్మీపూజయు సవిశేషముగా వంగదేశమున నొనర్ప(బడు కాళీపూజయు, ఎల్ల దేశముల దేవీ నవరాత్రముల(గావింప(బడు దుర్గా శారదా పూజలును శాక్తేయములు. జగద్గురు శంకరాచార్య లాచరించిన శ్రీచక్ర పూజనము శాక్తము. ఇంతయేల? పర్తిస్థానత్రయము పఠించు మహాపండితులు గూడ ననేకులు శ్రీవిద్యోపాసనము ముక్తికి సులభమార్గ మని దీని నాచరింప(జొచ్చి రనుటకంటె దీని మహత్త్వమును, దీని వ్యాప్తిని వేఱుగా(బ్రశంసింప(బనిలేదు. ఈ శాక్త మాధారముగా హిందూదేశ మంతట వివిధనామ రూపములతో గ్రామదేవతలు వెలసిరనుట కంటె నిది సర్వవర్ణ సాధారణమైన దనుటకు వేఱొక్క నిదర్శన మక్కఱలేదు.

"పరబ్రహ్మ ప్రతిబింబమైన మూల ప్రకృతియే పరాశక్తి. సర్వాద్యయు బ్రహ్మ రూప చిదానందయు(బరబ్రహ్మరూపయు నైన యా ప్రకృతినుండి మహత్తత్త్వ మును, దానినుండి యహంకారమును, దానివల్ల నాకాశమును దరువాత(గ్రిమ కగ్రిమముగా వాయ్వగ్ని జలపృథివ్యోషధ్యన్న ప్రాణములును, ప్రాణమునుండి జీవు(డును బుట్టిరి. కావున(బరబ్రహ్మమే యీ చరాచరజగము. తత్ప్రతిబింబమైన పరాశక్తి యక్షర రూపిణి యవినాశిని. అది లేక శివునికి నామధామములు లేవు. మూలప్రకృతి యగు దానివికృతులు మహాకాళీ సుందరీ రక్తవర్ణా బాలభైరవీ విద్యలను వారు. ప్రపంచమూల మా పరాశక్తి రూపప్రకృతి. తన్మాయా రూపధారి ప్రపంచాత్మ యగు శివు(డు. అత(డు త్రిగుణాత్ము(డు, అతని కృపాలేశమువల్ల సదాశివు(డుదయించెను." ఇత్యాదిగా శక్తిసంగమతంత్రము సృష్టిక్రిమ ముప దేశించు చున్నది. జగదుత్పత్తిస్థితి వినాశములకు మూలము పరాశక్తిరూపప్రకృతి యనియు, పురుషు(డవలంబనముగా(గ్రీడించుదాని లీలయే జగద్వ్యాపార మనియు నిట్లే శాక్తతంత్రము లన్నియు(జెప్పుచున్నవి. జీవు(డు నిజస్వరూపము తెలిసి కొనుటయే ముక్తియని యెల్ల శాక్తతంత్రము లేకగ్రీవముగా(తెలుపుటంబట్టి యద్వైత మతమును, మూలప్రకృతి నంగీకరించుటం బట్టి సాంఖ్యయోగములను, ఇది యనుసరించె ననుట విదితము.

నవద్వీపనివాసి యగు కృష్ణవిద్యా వాగీశభట్టాచార్యు(డు ప్రాచీన పర్తిధాన తంత్రములలోని ముఖ్యవిషయక శ్లోకములు సంగ్రహించి తంత్రరత్నమను గ్రంథము సమకూర్చెను. అది, వైదిక మార్గావలంబనము లయిన శాక్తశైవ వైష్ణవగాణాపత్య సౌరము లాచరణీయము లని వక్కాణించుచు, చార్వాక జిన జైమిని కపిలాక్ష

పాప సుగతు లార్హరును హేతువాదులని హయశీర్ష శ్లోకమున నిరసించినది [1]. శక్తిసంగమ తంత్రములోని కాళీఖండము, బౌద్ధపాషండ మతనాశనార్థమును సంప్రదాయసాంకర్య మణఁచుటకును, సత్సంప్రదాయము స్థాపించుటకును బ్రాహ్మణ్య రక్షణార్థమును, కాళీ తారా సుందరీ ఛిన్నమస్తా ఖండము లనెడి యుత్తమ తంత్రభాగములు కలియుగమున ననుసరణీయము లని బౌద్ధాదివైదికేతరమతనిరసనముతో బ్రాహ్మణ మతప్రశంస గావించినది. "కలియుగమున మానవులు వర్ణాశ్రమధర్మదూరులై పాపకర్ములై దురాచారులై యజ్ఞానాంధకారమున నణఁగుచున్నారు. వారు వేదోక్తకర్మ లాచరింప సమర్థులు గారు. శాస్త్రజ్ఞానమున ముక్తి గాంచజాలరు. వారికిఁ దరణోపాయ మేమి?" అని యడిగిన యాదిశక్తి రూపయగు పార్వతికి "సకలవేద వేదాంగ తంత్రాగమాదుల సారమైన యీ తంత్రము పఠించి దీని ననుసరించినవారు వేదోక్తకర్మ లాచరింపక పోయినను, స్మృతీతిహాస పురాణముల ననుసరింపక పోయినను, వారికి నిర్వాణము సులభసాధ్య మగు" నని శివుఁడు చెప్పినట్లుగా మహానిర్వాణ తంత్రము చెప్పుచు, వైదిక కర్మాలసులగు వారి ముక్తికిఁ దాంత్రికవిధి మార్గాంతర మను భావము వెల్లడించినది. పై తంత్రాభిప్రాయములను బట్టి తాంత్రిక విద్యాచరణము వైదికము కాక పోయినను, దానికి సన్నిహితమై వైదికేతర మతములకు విరోధియై యొప్పుచున్న దని తెలియనగును.

శాక్తేయ తంత్రములలో నెల్ల నుత్తమ మైనది మహానిర్వాణ తంత్ర మని కొందఱందురు, ఇది పదునాలు గుల్లాసముల మహాగ్రంథము. శక్తి శివుల ప్రశ్నోత్తర రూపమైన యిందు చర్చింపఁబడని తాంత్రిక విషయము లేదనుట సత్యము. మఱియు, సర్వవర్ణాశ్రమాచార విషయములను జక్కఁగ విమర్శించి సరియైన సిద్ధాంతములు చూపిన యిది శ్రుతి స్మృతీతిహాస పురాణాదుల సారమనుట యతిశయోక్తి కాదని యిందలి యెల్ల ప్రకరణములఁ దెలియవచ్చును. పంచతత్త్వ సంస్కారాదుల కిది విధించిన వేద మంత్రములే దీని వైదికమార్గ సన్నిహితత్వమునకు నిదర్శనము. దీనికర్తగాని కాలముగాని తెలియరాకున్నను, 'వేదానా మాగమానా మృషయస్తత్రాణా మృషివిశేషతః, సార ముద్ధృత్య' ఇత్యాది శ్లోకములను బట్టియుఁ బూర్వతంత్రము లందు గజిబిజిగానున్న విషయము లిందు సక్రమముగా గోచరించుటను బట్టియు, శక్తిపూజా విధాన సంస్కార నిర్ణయాదులను బట్టియు నిది, శాక్తము దురాచారా క్రాంత మగుచున్న యర్వాచీన కాలమున దానిని సదాచార మార్గమునకుఁ

---

1. జైమిని స్సుగత శ్చైవ నాస్తికో నగ్న ఏవచ
కపిల శ్చాక్షపాదశ్చ షడేతే హేతువాదినః

ద్రిప్పు నుద్దేశమున నుత్పన్నమైనదని కొందఱి యభిప్రాయము. దీని నాంగ్లీకరించిన ఎవెలన్ పండితుని యుద్దేశము నిట్టిదే. ఇందు—జీవనిస్తరోపాయప్రశ్నలు, పర బ్రహ్మోప దేశ పరాప్రకృతి సాధనరూప సమాధానములు మంత్రోద్ధారము కలశ స్థాపనము పంచతత్త్వ సంస్కారములు పాత్రస్థాపన హోమ చక్రానుష్ఠానములు స్తోత్రకవచకుల తత్త్వలక్షణములు వర్ణాశ్రమాచార ధర్మములు దశవిధ సంస్కార ములు పూర్ణాభిషేకము ప్రాయశ్చిత్తవిధులు సనాతన వ్యవహారము కాళీ ప్రతిష్ఠాను ష్ఠానము శివలింగ స్థాపనము చతుర్విధావధూతవిధులు మొదలగు బహువిధ విష యములు వర్ణింపఁబడినవి. విప్రాదిచండాలాంత మానవు లందఱును, కులాచారమం దధికారులు. కులవిహిత మగుటచే శాక్తము కౌల మనఁబడుచున్నది. కౌల మాచరింపని కౌలుఁ డధమీగతి పాలగును. కౌలాచరణము జీవన్ముక్తి హేతువు. ఇత్యాదిగా నిది శాక్తమును బ్రశంసించు చున్నది. కాని.

మద్య, మాంస, మత్స్య, ముద్రా, మైథునము లనెడి పంచతత్త్వములు లేని శక్తిపూజ ఫలదాయకము కా దనియు, అట్టిది యభిచారవిధి యగు ననియుఁ జెప్పుచు, తదాచరణమును సంస్కార విశేషములచే మిక్కిలి నియమితముఁ గావించినను, సురాపాన మాంస భక్షణాదికము మితిమీఱినచో రోగహేతు వగు ననెడి యభిప్రాయముతోఁ బరిశోధన సంస్కరనియమవిశేషములను గావించినను, వామాచార విహితమైన శాక్తమున కిది ప్రాధాన్య మిచ్చిన మాట సత్యము. బెల్లమునుండి కాని, పిండినుండిగాని, ఇప్పపువ్వులనుండిగాని తీసిన మద్యము సుర యనఁబడును. అదే దేవీ నివేదనకు శ్రేష్ఠమని చెప్పుచు, తాళఖర్జూరాది వృక్షముల నుండి పుట్టిన సుర గూడఁ జక్కఁగాఁ బరిశోధించి యుపయోగించ వచ్చునని సెల విచ్చినది. ఇది బోధించిన పరిశోధనములు మద్యమాంసాదులందలి రోగ బీజములు నశించుటకే కాని, వాని యుద్రేక మణగించుటకుఁ బనికిరావు.

ఇది దేవీయాగమునకు విధించిన పురుష పశుబలి, జ్యోతిష్టోమాదులలోని పశ్వాలంభము వంటిదే యని శాక్తేయులు సమర్థింపవచ్చును గాని, దానివలె నిది వేదవిహితమా? కావుననే యవైదిక మైన శాక్తమప్రమాణ మని వైదిక కర్మ వాదులు దీని నిరసించిరి. అయినను, శక్తి బలిపూజా విధానమునకు వేదమే మార దర్శక మైన దని మాత్ర మంగీకరింపక తప్పదు. ఇట్టి మద్యమాంసాది నివేదనిషే వణములు దూష్యము లనెడి వైదిక వాదము హెచ్చగుటచేతనే కాఁబోలు నిది—

"సర్వం మూలేన సంశోధ్య మహాదేవ్యై నివేదయేత్,
నచాత్ర ప్రత్యవాయోఽస్తి నాజ్ఞవైగుణ్యదూషణమ్.
సత్యం సత్యం పున స్సత్య మితి శంకర శాసనమ్"

అనుచు గొంతెత్తి ముమ్మ్రాయు ఘోషించినది. ఈ యాచారమున కిష్టపడని కొందఱు రాగిపాత్రములో(బోసిన గుడోదకముకాని, పాలుగాని మద్యతుల్య మనుచు దానినే దేవికి సమర్పించుట కలదు కాని, మొత్తముమీ(ద శాక్త తంత్రము లన్నియు మకార పంచక మంగీకరించిన వనియే చెప్పవచ్చును, ఈ యైదింటి మొదట మకార ముండుటంబట్టి వీనికి మకార పంచక సంజ్ఞ శాక్త సమ్మత మైనది. ఇందు ముద్రలనఁగా శాలి యవ గోధూ మాది చూర్ణముతో(జేసిన ఘృత పక్వము లైన చక్కిలాలు అప్పాలు మొదలగు భక్ష్యములని యర్థము. ఈ యైదు తత్త్వము లును గ్రమముగా, తేజఃపవనజలపృథివ్యాకాశస్థానీయములని వీని యభిప్రాయము. ఈ మతము గూడ(బూర్వ సంప్రదాయసిద్ధ మగుటకే నీతత్త్వము లెట్లో సమర్థ నీయములై నను, మొదటి మూ(డును జుగుప్సాకరములును, కడపటిది దేవీపూజాం గమై లజ్జా కరమును. పశుబలి విధానము భయంకర మగుట చేతనే పూర్వ విద్వాంసులును శాస్త్రికర్తలును గొందఱు మకార పంచక నిరసనము గావించి రన వచ్చును. అయిన నేమి? ఇదియే శాక్త వ్యాప్తికి హేతు వైనది. శాక్తు లంద ఱును నిగ్రహానుగ్రహసమర్థులై కేవల పరాశక్తి తత్త్వ విజ్ఞానమున(బరమ పురు షార్థసిద్ధి గాంచినవా రనవచ్చునా? కాని వారందఱును మకార పంచకాసక్తులే కదా! కావున నిది త్రా(చుతోడి చెలగాటమువంటిది. వశ్య మైన సరే. కాకున్న నెదురు తిరిగి మాంత్రికు నధోగతి పాలుచేయును. ఈ భావమునే—

"ఆనందం బ్రహ్మణో రూపం తచ్చ దేహే వ్యవస్థిరం తస్యాభి
వ్యంజకాః పంచమకారాః తై రర్చనం గుప్త్యా, ప్రాకట్యాన్నరయః"

ఇత్యాది వాక్యముల(బరశురామ కల్పాదులు తెల్పుచు, ఒడలు తెలియ కుండ(ద్రాగినచో నరకప్రాప్తి తప్ప దని శాక్తులను మేలుకొల్పుచు, అయిదు తులముల యెత్తు మద్యమున కధికార మిచ్చినవి. ఈ విషయమై కాశీఖండ మిట్లు చెప్పుచున్నది.

"పూజాద్రవ్య కల్పము కాశ్మీరము గౌడము కైరళము నని త్రివిధము. పాలు వంకాయ కందగడ్డ పాలమీ(గడ కుమారి (కన్య) అనునవి పంచతత్త్వ

ములు. కాశ్మీరమందు వీనిలో గొన్నిటి కనుకల్పములు కల్పించి, రాగి పళ్లెము లోని పాలు నువ్వులపిండి గుంజనము క్షీరాన్నము మైథునమునను వానిని శాక్తులు పంచతత్త్వములనుగా గ్రహించుచున్నారు. ఉగ్రగౌడులు ప్రత్యక్షము లయిన మద్యమాంసాదులనే స్వీకరించుచున్నారు. పరిశుద్ధమైన పాలే కేరళదేశీయు లనుమ తించుచున్నారు. శుద్ధ కేరళులు కేవల జలముతోను, చైతన్య కేరళులు శీతలజలము తోను, ఋక్కేరళులు సుగంధి జలముతోను, గుప్తకేరళులు పాలతోను బూజ గావించుట యాచారము. మద్యమాంసాదులను దామ్రపాత్ర క్షీరాదులందు భావన చేయుట శుద్ధ కాశ్మీరాచారము. అల్లపురసముతోడి గుడోదక ముపయోగిం చుట గుప్తకాశ్మీర మార్గము. గోక్షీర నివేదనమే శుద్ధ గౌడమతము. ఋగ్గౌడులు పాలలో దేనె కలుపుదురు. ఇతర వర్ణములవారు మద్యాదులు నివేదించినను, బ్రాహ్మణుడు మాత్రము వానిని నివేదించి భక్షింపరాదు. 'తామ్రేగవ్యం మధు సమం ధైవే పిత్రే న దుష్యతి' అను వచనమును బ్రాహ్మణు డాశ్రయింప దగును" ఇత్యాదిగా మకారపంచకము నెడ నొక్కొక్క దేశమందును వేఱు వేఱాచారములు కనవచ్చు చున్నవి. "సామాన్యముగా గౌడకాశ్మీర దేశము లందు, నేయి పాలు వెన్న మజ్జిగ పెరుగు విఱుగుడుపాలు తేనె నీళ్లు కలిపినతేనె నూనె అల్లపురసము కలిపిన పానకము, అనువానిని బూజాద్రవ్యములను గా విని యోగింతురు" అని కాశీఖండము చెప్పుచున్నది గాని మద్యమాంసాది నివేదనమే తరువాత నెక్కువగా నంబలి శాక్తుల యభీష్టమైనట్లు తెలియ వచ్చు చున్నది. ఎట్లయిన నేమి ? మకార పంచకము మొదటి కల్పమనియు, దాని కిష్టపడనివారు ప్రత్యామ్నాయ పద్ధది కల్పించుకొని రనియు స్పష్టము. ఇక—

మంత్రములందుమా, "సప్తకోటి మహామంత్రా శ్శివవక్త్రవినిర్గతాః" అను స్కాందవచనమున నేడుకోట్లని తెలియుచున్నది. ఇందొకటియు వేదములోనిది కాదు. వీనిలో, అకారాది క్షకారాంత వర్ణము లన్నియు అం—కం—క్షం—ఇత్యాదిగా బీజములగును. కొన్ని హ్రీం, క్లీ—ఇత్యాదిగా సంయుక్తాక్షర బీజము లగును. కొన్ని మంత్రములలో దేవతల పేళ్ళుండును. కొన్నింట, తత్తద్దేవతాకము లైన బీజాక్ష రములు మాత్రమే యుండును. పరమేశ్వరీ మంత్రబీజములు-హ్రీం, శ్రీం, క్రీం—అను నవి మూడు. వీనితో దేవతపేళ్లు కలుపుటచే బండ్రెడుమంత్రము లేర్పడును. అందు కడపటిది పదియేడక్షరముల సప్తదశీమంత్ర మగును. ఇత్యాదిగా మంత్రో ద్ధారము బహుముఖముగా నిష్టదేవత పేళ్ళతోను వివిధము లైన బీజాక్షరముల కలయికతోను గనవచ్చును. అపారమైన మంత్రవిషయ మిట్లుండ, దేవీపూజ కాధారమైన శ్రీచక్రము తంత్రములందు మహోత్కృష్టముగా వర్ణింపబడినది.

కామకలావిలాస మను తంత్రము దానింగూర్చి కావించిన యద్భుత వర్ణనము చదివి తెలిసికొనఁ దగినదే కాని, రెండుమాటలతోఁ దేలునది కాదు. అయిన నించుక —

ఆద్యశక్త్యగు పరాభట్టారిక శివాదిభూమ్యంత షట్త్రింశత్తత్త్వమైన సర్వ ప్రపంచాత్మక—స్వానందమయ నిత్యనిరుపమాకార. త్రి = మూఁడు తేజస్సులకంఁటె, పురా = పూర్వ మున్నదగుటచే నామె త్రిపుర, లేక త్రిపురసుందరి యనఁబడు చున్నది. ఆ దేవియే సకల చరాచర బీజము. అహంకార వాచ్యుఁడు జ్ఞానరూపుఁడు నైన శివుఁడు ప్రతిఫలించు నిర్మలదర్పణము. చిదానందేచ్ఛా జ్ఞానక్రియారూప.

'యదా సా పరమాశక్తిః స్వేచ్ఛయా విశ్వరూపిణీ'
'న శివేన వినా దేవీ న దేవ్యా చ వినా శివః'

అని, ఆగమములు చెప్పుచున్నవి. జ్ఞానరూపశివుఁడును, క్రియారూప శక్తియుఁ, గలియుటచే, బీజమునుండి యంకురము, అంకురమునుండి బీజము పుట్టునట్లుగా శివాదిక్షిత్యంతము లైనతత్త్వము లుత్తరోత్తర క్రమమున హేతువు లగుచుఁ బుట్టుచున్నవి. తాదృశతత్త్వములకుఁ బ్రధానకారణమును, తత్త్వరూపయు, చిదానందరూపయు, ఇచ్ఛారూపము నైనది యాదిశక్తి. శివశక్తి సమాగమమే ప్రపంచోత్పత్తికి మూలము.

'శివశక్తి రితి హ్యేకం తత్త్వ మాహు ర్మనీషిణః'

అనెడి వచనమునుబట్టి శివశక్తులు వేఱు గారనియు, శివరూప ప్రకాశము విమర్శరూప శక్తియుఁ గలసి పరస్పరాశ్లిష్టమును మిథునరూపమును దివ్యము నైన యొక్కముద్ద యనియుఁ దెలియఁదగును [1]. కోరుచున్నాను, తెలియుచున్నాను, చేయుచున్నాను, అనెడి యుత్తమ పురుషక్రియలలో స్ఫురించెడి యహమే ప్రకాశము [2]. అందుచేతనే సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వకర్తృత్వ పూర్ణత్వ వ్యాపకత్వ రూపపంచశక్తుల కాశ్రయమైన యది పరబ్రహ్మ మని చెప్పఁబడుచున్నది. ఆ శివ శక్తియే 'అహ' మ్మనుచో, అకాదిహకారాంత పంచాశదక్షరరూపిణి, వర్ణపద మంత్రకలాతత్త్వ భువనాత్మక సర్వప్రపంచ జనయిత్రి, పరాశక్తి, అనఁగా అంతర్గర్భిత సమస్తవర్ణ మయిన 'అహ' మ్మనెడి ప్రకాశమును, తత్ప్రతిఫలన దర్పణమైన విమర్శ రూపశక్తియు ననుసంపుటమే, శబ్దార్థరూప సకల ప్రపంచవికాస మగుచున్నదని భావము. ఇందుకు శ్రుతిప్రమాణము —

---

1. శివశక్తి మిథునపిణ్డః కబలీకృత భువనమణ్డలో జయతి, కామకలా,
2. ప్రకాశ స్యాత్మ విశ్రాన్తి రహంభావే హి కీర్తితా.

"ఏకో వర్ణో బహుధాశక్తియోగా ద్వర్ణా ననేకాన్ నిహితార్థో దధాతి"
"క స్త్వ మిత్యహ మితి హోవాచ, అహ మే వేదంసర్వమ్. తస్మాదేవా
హ మితి సర్వాభిధానమ్.—"

ఆ శివశక్తిరూప మైన శుక్లబిందుయుగళమే పరా పశ్యన్తి మధ్యమా వైఖరీరూప సమస్త శబ్దార్థ సృష్టికిని, ముప్పదియాఱుతత్త్వముల సృష్టికిని మూలకారణము. తద్బిందుద్వయమిశ్రరూపమే సర్వతేజోమయ మైన పరమాత్మ స్వరూపమని పరమార్థము. వికాసావస్థయందు, ఆ మిశ్రబిందు వహంకారాత్మక మయిన సూర్య తేజస్సు, అదే ప్రకాశము, కామశబ్దవాచ్యము. విమర్శశక్తి కల యనఁబడును. అది, అగ్నిచంద్రాకారబిందుద్వయాత్మిక. తాదృశబిందుత్రయ సమష్టిరూపయగు మహాత్రిపురసుందరి కామకల యనఁబడుచున్నది. దేవీచక్రాత్మికయగు నదియే కామకలావిద్య. ఏతాదృశతేజస్త్రయమునకుఁ బురాభూత కావుననే శక్తి త్రిపుర యనఁ బడినది.

'పరం ధామ త్రైపురం చావిశన్తి'

'బ్రహ్మ విద్బ్రహ్మైవ భవతి. సవా ఏష ఏవం పశ్య న్నేవం మన్వాన
ఏవం జానఁ ఆత్మరతి రాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానన్ద స్స ఏవ భవతి'

ఇత్యాది శ్రుతివచనములు పైయర్థమును స్థిరపఱుచుచున్నవి. ఈ విధముగా శివశక్తిపరాశక్తిని వర్ణించి, ఆ శక్తియే సకల జగదావిర్భావ తిరోభావములకుఁ గారణ మని వర్ణించి, ఆమె రూపమే శ్రీ చక్రమని యిట్లు నిరూపించినది.

శ్రీచక్రమునకును, పరాశక్తికిని భేదలేశ మైన లేదు. నవయోన్యాత్మక మైన శ్రీచక్రము యొక్క మధ్యభాగమైన బిందుతత్త్వము పరాశక్తి స్వరూపము. ఈ బిందుతత్త్వమే, ఆనందేచ్ఛాశృంగాటక రూపమునఁ బరిణత మై త్రికోణాకృతిని బొందుచున్నది.

'శృంగాటరూప మాపన్న మిచ్ఛాజ్ఞాన క్రియాత్మకమ్' అని తంత్రవచనము. ఈ త్రికోణచక్రమునుండి, ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తుల పరిణామరూపములైన పశ్యన్తి మధ్యమా వైఖరీ శక్తు లుదయించును. ఇవే వాక్శక్తు లనఁబడును. 'వామా– జ్యేష్ఠా– రౌద్రీ– అమ్బికా –పరా–' అనెడిశక్తు లైదుగురు శ్రీచక్రాంతర్గతములు నధోముఖములు నైనపంచత్రికోణము లగుదురు. ఇచ్ఛా – జ్ఞాన - క్రియా -

శాంతా - శక్తులు నలుగురును, శ్రీచక్రములోని యూర్ధ్వముఖములైన నాలుగు త్రికోణము లగుదురు. అనఁగా, పరాశక్తి విలసనరూపములే తక్కిన యెనిమిదిశక్తుల యాకృతులు. ఏతాదృశ నవశక్తిమయమై నవత్రికోణమై నవయోన్యాత్మక మనఁ బడునది శ్రీచక్రము. 'ఆత్మనః స్ఫురణం పశ్యే ద్యదా సా పరమాకలా' ఇత్యాది వాక్యముల వామకేశ్వర తంత్రమును, ఇట్లే శ్రీచక్రమును నిరూపించినది. ఈ విధముగా శుక్లరక్తమిశ్రబిందుత్రయాత్మకయు, ప్రణవాత్మకయు, సకలామ్నాయసార భూతయు, సత్త్వరజస్తమోరూపిణియు, జగన్నిర్మాత్రియు నైన యాద్యపరాశక్తి త్రికోణచక్రరూపిణియై భజనీయు రాలగుచున్న దనుచు, శ్రీచక్రమందలి నవ త్రికోణముల రూపములను వసుకోణదశారాదులను సవిశేషముగాఁ దంత్రములు వర్ణించి యున్నవి. దీనినిబట్టి పరమశివ పరాశక్తుల యభేదరూపమే పరబ్రహ్మ మని తెలియవచ్చును. ఇదే శ్రీచక్రనిరూపణమందలి ముఖ్య తాత్పర్యము.

ఏతాదృశ శ్రీవిద్యోపాసనమునకు దీక్ష యావశ్యకము. దీక్షారహితుఁ డిందు కధికారి కాఁడు. గురువర్యుని నిర్వ్యాజకృపామాత్ర సాధ్య మైన యా దీక్ష, ఆణవ శాక్త శాంభవ భేదమునఁ ద్రివిధము. శాస్త్రవిహితమైన సకల పూజా ద్రవ్య సమర్పణముతోడి పరదేవతా తర్పణ ధ్యానముల యందలి యత్యాసక్తి. ఆణవ దీక్ష యనఁ బడును. శక్తికొలఁది సంపాదించిన ద్రవ్యములతోడి పరదేవతాపూజ యందలి యాసక్తి శాక్తేయి. పూజాదర్వ్య సంపాదన సామర్థ్య మెంతమాత్రము లేనిచో, ఆచార్యానుగ్రహము కారణముగాఁ గలిగిన దేవీపూజాసక్తి శాంభవి. దీనిని బట్టి పరదేవతా సంతర్పణ సాధ్యము దీక్షయని తేలినది. ఆ సంతర్పణము ద్రవద్రవ్య సాధ్యము. ఆ ద్రవ్యము పరమామృతరూపమైన మధువు. అగ్నిష్టోమము సోమరస సాధ్య మైనట్లే పరదేవతా యాగము మధురస సాధ్యము. దీక్షితుఁ డగు వానికి మధుసేవనము నిషిద్ధము కాదని ఋగ్వేదీయ శాఖలలో నొకటి యగు సాంఖ్యాయన శాఖ. ఆది సుందరీవరివస్యాముఖమున దేవతా సామ్రాజ్యము సాధించుటకు మధురసము నిదాన మని పుణ్యానందయోగి విరచిత కామకలావిలాసము గూడ మద్యప్రాధాన్యమును సమర్థించుచున్నది. ఇట్లైన్నేని తంత్రములు దేవతారాధన విధానముల నెన్నేని భంగుల నిరూపించినవి. ఈ విషయ మిసుకపాఁతఅవంటిది. ఎంత తీసినను, తఱుఁగదు. శైవశాక్తవైష్ణవ భేదమున నున్న యాగమములు మకార పంచక విషయము ప్రధానమను భావము ప్రకటింప లేదుగాని, అర్చనమందును విశేష నియమబద్ధమై యున్నది. ఆగమవిధానము గూడ వైదికేతర మైనను వైదిక విధాన సన్నిహితమై వేదోక్తమంత్రముల కలయికతో దేవాలయములందాచ

రింపఁబడుచున్నది. యంత్రములు విగ్రహములు ధ్వజస్తంభములు తత్ప్రతిష్ఠలు మొదలగున వన్నియు నాగమోక్త విధానముననే జరుగుచున్నవి. వైదికు లాచరించు పార్థివలింగపూజ యాగమోక్తమయ్యు వైదికమై వెలయుచున్నది. ఆరాధ్య బ్రాహ్మణుల వీరశైవపూజ సర్వవిధముల నాగమవిహితము. వైష్ణవాలయములందలి పూజాతంత్ర మంతయు నాగమోక్తమే. ఇంతయేల ? ఆగమములే దేవతాపూజా విధాన విశేషములను దేశమున వెదచల్లిన వనుట నిర్వివాదము. దేవతా భక్తియు విగ్రహరూప దేవతారాధనము ననునవి రెండే యీయపారమయిన తాంత్రిక విద్యావ్యాప్తికిఁ బరమకారణము, శక్తి యామలమును, పౌష్కరాగమమును, రుద్ర యామలమును గూడ భక్తిమార్గముతోడి యిష్టదేవతా పూజనమును ముందు నిరూపించుచు, తరువాత జ్ఞానోపదేశమునను, యోగమార్గోప దేశమునను భక్తులకుఁ బై మెట్టు చూపఁ గడంగినవి. నిష్కామ భక్తియే మోక్షసాధన మని వీని పరమోద్దేశము, "ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనమ్: ఆత్మతత్త్వాను సంధానం భక్తి రిత్యభిధీయతే" అనెడి యాచార్యోక్తులు పైయభిప్రాయమునే స్థిరపఱుచు చున్నవి. అద్వైతాచార్యులగు శంకర భగవత్పాదులు గూడ సౌందర్యల హరీ శివానందలహరీ నఖీమ్నృసింహస్తవాదులు నిర్మించి శక్తి శివ విష్ణు భక్తి మార్గమునకు మార్గదర్శకు లైరనుటకంటె నిష్కామ భక్తిమార్గ ముత్తమ మనుటకు వేఱొక్కదృష్టాంత మక్కఱలేదు. ఇఁక నీభక్తిని విస్తరింపఁజేసిన మహాత్ముల యష్టకములు శతకములు సహస్రనామావళులు మొదలగు స్తుతికావ్యము లందుమా, అనంతములు. ఇచంతయుఁ దాంత్రికవిద్యా పరిణామమే యనుట నిజము. ఇఁక దర్శనములు.

ఇది, ఆంధ్ర విశ్వకలా పరిషత్కళాశాలా సంస్కృతాంధ్రాధ్యాపకుఁ
డగు మల్లాది సూర్యనారాయణశాస్త్రి రచియించిన
సంస్కృత వాఙ్మయ చరిత్ర ద్వితీయభాగమగు
లౌకిక వాఙ్మయ చరిత్రయందలి
తృతీయాధ్యాయము.

చతుర్థాధ్యాయము

దర్శనములు

సంస్కృత వాఙ్మయమున వివిధ విషయకము లైన శాస్త్రము లనేకములు కలవు. వానిలో, సంహితా బ్రాహ్మణములందలి పరమార్థ బోధకము లైన వాక్యము లాధారముగా వెలసిన యూశావాస్యాది వేదాన్తములు విస్తరిల్లినపిదప బయలు దేఱిన వేదప్రామాణ్యా ప్రామాణ్య వాదములు, జీవేశ్వర భేదాభేదవాదములు, ఈశ్వరాస్తిత్వ నాస్తిత్వవాదములు ఊఁతగాఁ దత్త్వ మన్వేషింపఁ గడంగి పూర్వ మునులు రచియించిన విషయకశాస్త్రములు దర్శనము లనఁబడినవి. ఇచ్చట దర్శన మనఁగాఁ దత్త్వనిరీక్షణ రూపజ్ఞాన మని యర్థము. దానిని ప్రతిపాదించుటం జేసి శాస్త్రము దర్శన మైనది. ఈ నిరీక్షణజ్ఞానము చేతనాచేతన వస్తుమూల తత్త్వాను సంధానరూపము. ఈయనుసంధానమునకుఁ బ్రమాణము లనేకము లున్నను, అందు ప్రత్యక్షము అనుమానము శబ్దము, అనుమూఁడును ప్రధానములు. అక్షిగోచరమైన ప్రత్యక్ష మధ్యక్ష మనియు, ఊహారూప మైన యనుమానము తర్క మనియు, వర్ణాత్మకమైన వేదశబ్దము శ్రుతి యనియుఁ జెప్పఁబడును. దీనిని బట్టి, ఆధ్యక్షికము తార్కికము శ్రౌతము నని దర్శనములకును; ఆధ్యక్షికులు తార్కికులు శ్రౌతులునని దర్శనకారులకును వ్యవహారము వచ్చినది.

దర్శనము లాఱే యని శిష్టపరీతి కలదు కాని, అవి లెక్కకుఁ బదు నాఱున్నవి. ఈమతములవా రందఱును, నాస్తికులు–ఆస్తికులు నని రెండు తెఱఁగు లగుదురు. ప్రత్యక్షపరిమాణము వీరి కందఱికి నభిమత మైనను, అది యొకటియే పరిమాణ మని విశ్వసించువా రాధ్యక్షికులు. వారికి వేదము పరిమాణము కాదు, పరోక్ష మనునదిలేదు. అందుచే వారు రెండువిధముల నాస్తికు లైరి; వారు చార్వాకులు. అనుమానము పరిధాన పరిమాణ మనువారిలో తర్కమునుబట్టి జగద్వస్తుస్వరూప మిట్టిది యని నిశ్చయించుకొని పరోక్షార్థ మన్వేషించువారు తార్కికులు. వారిలో సర్వం దుఃఖ మిత్యాది తత్త్వచతుష్టయ ముపదేశించిన బుద్ధముని మతమువా రైకాన్తికులు [1] బౌద్ధులు క్షణికవాదులు. తర్కసహాయమునసే

---

1. ఏకాన్త మనఁగా నిశ్చయము.

వస్తుస్వరూప మన్వేషింపఁ గడంగియు నెందును నిశ్చితబుద్ధిలేక స్యా ద్దుఃఖం స్యా త్సుఖ మిత్యాదిగానేమైనఁ గానిమ్మను జినమునిమతము వా రనై కా న్తికులు జైనులు స్యాద్వాదులు. ఈరెండు తెగలవారును బర మున్న దనుచున్నను శ్రుతి ప్రామాణ్య మంగీకరింపమిచే నా స్తికు లనఁబడిరి. దీనినిబట్టి అవైదిక మతములు నా స్తికము లనఁబడిన వనుట విదితము.

తక్కినవానికన్న శ్రుతినే ప్రధాన ప్రమాణముఁగా నంగీకరించువారు శ్రౌతులు. వారిలో, కర్మకాండము ముఖ్య మనువారు పూర్వ మీమాంసకులు. జ్ఞాన కాండము ప్రధాన మనువా రుత్తర మీమాంసకులు. ఈభేదమున్నను, వీ రిరు వురుగూడ వేదము ప్రత్యక్షరము విశ్వసించునట్టి వైదికులు. కొంచము తార్కికులు తత్త్వాన్వేషణమున శ్రుతికంటె ననుమానమునే మిక్కిలి యాదరించువారైనను, చార్వాకాదులవలె శ్రుతినింద చేయక, యెందేని తర్కమునకుఁ దోడ్పడు శ్రుతివచన ముద్ఘాటించుటంబట్టి యా స్తికు లైరి. కాని, వారు శ్రుతినే నమ్మినట్టి శ్రౌతులవంటి యా స్తికులు కారు. ఇట్లున్న యా స్తిక ప్రభేదముల నీ క్రింది విధ మునఁ దెలియఁ దగును.

ప్రచ్ఛన్నద్వైతులై విశిష్టాద్వైతు లనఁబడు రామానుజీయులును, స్పష్టద్వైతు లగు మాధ్వులును, కర్మాపేక్ష లేని యీశ్వరవాదు లగు నకులీశ పాశుపతులును, కర్మాపేక్షగల యీశ్వరవాదులైన శైవులును, అద్వైక్యవాదులగు ప్రత్యభిజ్ఞాధర్మ్యు లును, జీవన్ముక్తి వాదులగు రసేశ్వరులును, శబ్దము పరిమాణాంతరముగా నంగీక రింపని వైశేషికులును, శబ్ద ప్రామాణ్య మంగీకరించెడి నైయాయికులును, సగు ణాత్మవాదులు తార్కికులు నైన యా స్తికులు.

వాక్యార్థ విజ్ఞానవాదు లైన పూర్వ మీమాంసకులును, పదార్థవిజ్ఞాన వాదులైన పాణినీయులును, సగుణాత్మవాదులు శ్రౌతులు నైన యా స్తికులు.

నిరీశ్వరు లైన సాంఖ్యులును, సేశ్వరు లైన పాతంజలులును, నిర్గుణాత్మ వాదులు తార్కికులు నైన యా స్తికులు.

శుద్ధాద్వైతవాదులు, నిర్గుణాత్మవాదులు శ్రౌతులునైన యా స్తికులు. వీరే, ఉత్తర మీమాంసకులు బ్రహ్మవాదులు శారీరక మీమాంసకులు శాంకరులు. ఇట్లాస్తి కులు పదుమూఁడు తెఱఁగుల నున్నారు. వీరివాదముల కాధారము లయిన దర్శనము లలో వేదవేదా న్తర్గత మై సంప్రదాయసిద్ధ మైన తత్తద్విషయక విజ్ఞానము మూల ముగా నపతరించిన షడ్దర్శనములు విఖ్యాతములు. అవి, పూర్వమీమాంస ఉత్తర మీమాంస న్యాయము వైశేషికము సాంఖ్యము యోగము, అనునవి.

ధర్మసూత్రములను జైమినియు బ్రహ్మసూత్రములను బాదరాయణుఁడును నిర్మించిరి. ఈ బాదరాయణుఁడు, పరాశరపుత్రుఁడు కృష్ణద్వైపాయనుఁడు భారత కర్తయు నైన వేదవ్యాసుఁ డనియు, ఇతని శిష్యుఁ డీ జైమిని యనియు భారతభాగ వతాదులు చెప్పినవి. వ్యాఖ్యానకారులు విశ్వసించిరి. ఇదుకుఁ దగినట్లుగా జైమిని బాదరాయణమతమును బాదరాయణుఁడు జైమినిమతము నుల్లేఖించుటయుఁ బ్రమాణ మగుచున్నది[1]. దీనినిబట్టి వీ రిరువురును సమకాలమువారై యొకరిరచన మొక రెఱిఁగి యొకమాఱుగానే ధర్మబ్రహ్మసూత్రములు రచియించి రని యంగీక రింపక తప్పదుగాని, వీరిగురుశిష్యసంబంధ మెంతవఱకు సత్యమో, ఈజై మినిబాద రాయణు లెవరో విచారింతము,

పరాశరులు ముగ్గురు నలుగురు, వేదవ్యాసులు సుమా దిరువదియెనమండు గురు నున్నారు. వేదవ్యాసుఁ డనునదిబిరుదు గాని, యేమునికిని సంజ్ఞ కాదు. సత్యవతీపరాశరపుత్రకృష్ణద్వైపాయన వేదవ్యాసుఁడు భారతకథోపదేష్ట గాని, యతఁడు భారతసంహితాకర్త కాఁడు. సుమంతు జైమిని పైల వైశంపాయనులు సంహితాప్రవర్తకులు గావచ్చును గాని, యతనిసాక్షిచ్ఛిష్యులుగారు. ఈవిషయ ములు వెనుకఁ జదివి యున్నాము. ఇది యిట్లుండ, సామాగాచార్యులలో రాణా యనికిఁ బిదపఁ బదుమూఁడవపురుషుఁడును సామగానప్రవచనకర్తలలో నొకఁ డగుసుమంతునికిఁ దండ్రియు, అందలిసుమన్వంతునికిఁ బితామహుఁడును, సామ వేదీయగృహ్యసూత్రాదికర్తయు సామశాఖీయకర్మకాండప్రవర్తకుఁడు నై, సామ వేదముతో నత్యంతసంబంధము గలవాఁడు గా జైమిని కనఁబడుచున్నాఁడు. ఇతఁడే ధర్మసూత్రకర్త యై నట్లుగా జైమినిసూత్రనవమాధ్యాయ ద్వితీయపాదారంభ మందు 'సామములు ప్రగీతమంత్రములా లేక గీతులా' అనువిషయ మెత్తుకొని నిర్ణయించుచు నన్యులమతములు గూడ నుద్ఘాటించుచుఁ దుదకు "అధికఞ్చ వివర్ణఞ్చ జైమినిఃస్తోభశబ్దత్వాత్" అని స్వమతావిష్కరణమున సామవేదీయ సంపూర్ణజ్ఞానము విశదీకరించుటకో యనఁ దనపేరు చెప్పికొనుటయే నిదర్శనము జైమినిభారతకర్త యగుజైమిని యితఁ డనుటకుఁదగినప్రమాణము లేవియుఁ గనరావు. ఒకవేళ నితఁడే యైనను, జనమేజయునికి భారతకథ వినిపించినవైశంపా యనుఁ డెట్లు భారతసంహితాకర్త యని లోకము తలంచెడివేదవ్యాసునిసాక్షి చ్ఛిష్యుఁడు కాఁడో, అట్లే యితఁడును గాఁ డని మున్నే తెలిసికొంటిమి. మహా భారతాదిపర్వములో సుమంతుజైమిన్యాదు లతనిశిష్యు లనెడిశ్లోకములు ప్రక్షి ప్తము లనుట విదితము. ఇంక—

---

1. జై. సూ. 1. 1-5 — బ్ర. సూ. 1. 2-28, 31, —3, 2-40, ఇత్యాదులు.

కొన్నిపురాణములలో, కృష్ణద్వైపాయనుఁ డనువేదవ్యాసునికి బాదరాయణ సంజ్ఞ కనవచ్చుటచే వ్యాఖ్యాతలును బండితలోకమును, ఆబాదరాయణుఁడే బ్రహ్మ సూత్రకర్త యని భావించుట తప్పు కాదు గాని, వైదికవాఙ్మయమం దాలేద వ్యాసుని కపరనామముగా బాదరాయణసంజ్ఞ కనరాదు. అథర్వవేదసప్తమకాండ ములో రెండుసూక్తములు దర్శించినబాదరాయణి యొకఁడు కలఁడు గాని, అతఁ డీతనిపుత్రుఁ డైనట్లును గనరాదు. ఇది యిట్లుండ, బ్రహ్మసూత్రకర్త స్వపక్ష ప్రతిజ్ఞ చేయుపట్టుల నాలుగైదుచోట్ల[1] బాదరాయణసంజ్ఞనే వ్యవహరించుకొనెను గాని వేదవ్యాసపారాశర్యకృష్ణద్వైపాయనాదిసంజ్ఞలలో నొకదానినే నొకచోట నైన వాడుకొనలేదు. తుదకు, జైమినిగాని శంకరాచార్యాదిభాష్య కర్తలుగాని బ్రహ్మసూత్రప్రసక్తి వచ్చినపుడు బాదరాయణనామమే యుచ్చరించిరి గాని మాఱు పేరెత్తలేదు. ఇంతకును నిజముగా జైమిని బాదరాయణశిష్యుడే యైతే పూజ్య వాచకము లైన భగవదాచార్యాదిశబ్దము లుపయోగింపక ప్రాచీనసంప్రదాయ విరుద్ధముగా 'బాదరాయణస్య' అని ప్రయోగించి యుండునా? కావున నీబాద రాయణుఁడు పారాశర్యకృష్ణద్వైపాయనవేదవ్యాసుఁడు కాఁడు, జైమినిగురువును గాఁడు. మఱి యెవరు?—

బాదరాయణసంజ్ఞ గలవారును ముగ్గురు కనవచ్చుచున్నారు. ఇంతకు మున్ను చెప్పినయాథర్వణసూక్తదర్శి యగుబాదరాయణితండ్రి యొకఁడు. పరా శరపుత్రకృష్ణద్వైపాయనుఁ డొకఁడు. ఉభయమీమాంసాసూత్రకర్తలు సగౌరవ ముగాఁ దమసూత్రములఁ బేర్కొన్నబాదరిమునిసంతతివాఁ డొకఁడు[2]. కర్మబ్రహ్మ జ్ఞానములు రెంటియందును బ్రామాణికుఁ డైనయాబాదరిముని గోత్రాపత్యమే బ్రహ్మసూత్రకర్త యగునీబాదరాయణుఁ డైయుండు నని తోఁచుచున్నది. సర్వ సమర్థుఁ డైనయితనికిఁ గూడ వేదవ్యాసవిరుద ముండె నేమో! అది యసంభవము కాదు. కావునఁ బైజైమినియు నీబాదరాయణుఁడును గూడఁ బలుకుకొని వైదిక ధర్మముల కనర్థము సంభవించినతఱి వేదప్రామాణ్యము నిలువఁబెట్టుటకై కర్మ జ్ఞానకాండములు విశదీకరించుచు నొకరు ధర్మమీమాంసను మఱియొకరు బ్రహ్మ మీమాంసను సమానకాలమున రచియించియున్నా రని విశ్వసింతము.

న్యాయదర్శనము; న్యాయసూత్రకర్త గౌతముఁడు. ఇతని కక్షిపాదుఁ డనినామాం తరము. సప్తర్షులలోనివాఁ డగుగోతముఁడే న్యాయదర్శనకర్త యని గ్రంథ గౌరవ

---

1. బ్ర. సూ. 1. 3–33; 3. 4–1, 19. 41; 4. 4–7.
2. వర్ణేతు బాదరి ర్యథా ద్రవ్యం ద్రవ్యవ్యతిరేకాత్. జై. సూ. 9. 2-33
   అను స్మృతే ర్బాదరిః. బ్ర. సూ. 1. 2.30.

బుద్ధితో నాధునికులు కొందఱుతలంచిరికాని, తద్గోత్రజాతుఁడగుగౌతముఁడే దీనికర్త యనుట సముచితము. ఇతనిఁగూర్చి యొకకథ గలదు — వేదవ్యాసుఁ డొకప్పుడితనిని సమీపించి, నీవు తర్కమున జీవేశ్వరులకు భేదము సాధించితివి కావున నీమొగము చూడననె నఁట. అయితే పాదమే చూడు మని యితఁ డతనిపై పుకాలు చాపె నఁట. అంత దాని కొకకన్నుపుట్టిన దఁట. ఇతనిమాహాత్మ్యమునకు వ్యాసుఁడు విస్మయపడి యితని కక్షపాదుఁ డనుబిరు దిచ్చెనఁట—ఈకథ సత్యము గాకున్నను, ఇతని కక్ష పాదనామమెట్లు వచ్చెనో మఱియొక కారణము తెలియ రాకున్నను, దర్శన కర్తలలో నితఁడు మహాప్రతిభాశాలియై తన కాలమున విజయము గాంచెనని మాత్ర మూహింపవచ్చును. ఇతని న్యాయమునకుఁ బ్రాచీనతర్కమను వాడుక కలదు. తర్కశాస్త్రగ్రంథము లన్నిటియందు గౌతమాక్ష పాదసంజ్ఞలు కనవచ్చుటం జేసి యితఁ డీదర్శనము రచియించె నను విషయమున భిన్నాభిప్రాయములు కనరావు. కాని —

"ఆర్షం ధర్మోపదేశంచ వేదశాస్త్రావిరోధినా
యస్తర్కేణానుసంధత్తే సధర్మం వేద నేతరః" (12. ౧౦౬)

అను మనుస్మృతి శ్లోకములోని తర్కశబ్దము గౌతమన్యాయపరమే యని యొకరు వ్రాసినది మాత్రము విశ్వసనీయము కాదు[1]. అం దది యూహార్థకమే. కొన్ని పూర్వ పురాణములలోఁ గూడ దీనికిఁ దర్కనామము కనరాదు. ఛాందోగ్యోపనిషత్తులో నేది వాకోవాక్య మనఁబడినదో, అదే న్యాయ మనుపేర నితిహాస పురాణములలోఁ బేర్కొనఁబడినది. చతుర్దశ విద్యలలో న్యాయ మనుపేరే యున్నది. విద్యలు నాలు గనుపక్షమం దీన్యాయము త్రయీవార్తాదండనీతుల తరువాత, ఆన్వీక్షికి యనుపేర గణింపఁబడినది. భాష్యకర్త దీని నాన్వీక్షికీ యని వక్కాణించి యున్నాఁడు. తరువాత నెపుడు న్యాయము తర్కశబ్దవాచ్య మయ్యెనో కాని, అమరసింహుఁడు 'ఆన్వీక్షకీ దండనీతి స్తర్కవి ద్యార్థశాస్త్రయోః' అని చెప్పి యున్నాఁడు.

వైశేషికము.—వైశేషికదర్శనము కణాదుఁడు నిర్మించిన దని వాఙ్మయప్రసిద్ధి. ఈమునికపోతవృత్తి నవలంబించి వీథులలోఁ బడి యుండెడి గింజ లేఱుకొని తిని జీవించు వాఁ డగుటచేఁ గణాదుఁ డనఁబరఁగెననియు, కశ్యపగోత్రుఁడైన యులూక మహర్షి పుత్రుఁడగుటచే నౌలుక్యుఁడైన యితని కీశ్వరుఁ డులూకరూపమున వచ్చి

---

1. చూ. 1928 కాశీముద్రణము. న్యాయభాష్యపీఠిక.

షట్పదార్థ విజ్ఞాన ముపదేశించె ననియు నైతిహ్యములు కలవు. కణభు క్కణభక్ష నామములతో శాస్త్రములందు సర్వత్ర కనవచ్చు నితఁ డీదర్శనము రచియించె ననుట కాక్షేపములేదు. ఇది పదార్థము, ఇవి దీనిగుణము లనుచు విస్పష్టముగా షట్పదార్థవిజ్ఞానము విశదీకరించుట యను విశేషమునుబట్టి యితని దర్శనము వైశేషిక మైనది.

సాంఖ్యము:—సాంఖ్యసూత్రములు కపిలమునిప్రణీతములు. సమ్యూర్వకఖ్యాధాతువునుండి పుట్టిన సంఖ్యాశబ్దమునకు సమ్యగ్వివేకమున నాత్మనుదెలియఁజెప్పుట యని యర్థము. అట్టిసమ్యగాత్మకథన మిందు కలదు గావున నీదర్శనము సాంఖ్యమును దీని ననుసరించువారు సాంఖ్యులు నైరి. సాంఖ్యప్రవచన మనెడి యీశాస్త్రమునకు మూలపురుషుఁడు కపిలుఁ డనుట నిర్వివాదము. కాని, భారత భాగవతాదులలోని కపిలవృత్తాంతములనుబట్టి సాంఖ్యయోగ ప్రవర్తకుఁ డయిన కపిలుఁ డగ్ని యవతారమనియు విష్ణువు నవతార మనియు దేవహూతిపుత్రుఁ డనియు బ్రహ్మ పుత్రుఁ డనియు సాంఖ్య సూత్రాది వ్యాఖ్యాత లెవరికిఁ దోఁచినట్లు వారు వ్రాసి యున్నారు. అందుకు భారతాదులలోని కపిలమహత్త్వ ప్రశంసాపరము లైన వాక్యములే ప్రమాణ మైనను, సాంఖ్యకర్త యైన యొక కపిలుఁ డిందఱి యవతార మగుట సంభవింపదు కావున నవి ప్రక్షిప్తము లనవలసి యున్నది. వీనినిబట్టి మిక్కిలి ప్రాచీనకాలమందే కపిలాచార్యుఁడు ప్రఖ్యాతి కెక్కె ననిమాత్రము విశ్వసింపవచ్చును. మఱియు బ్రహ్మపుత్ర కపిలుఁ డిరువదినాలుగు తత్త్వముల విషయ మంతయు సూచించుచు నిరువదినాలుగు సాంఖ్య సూత్రములు తొలుత రచియించె ననియు, తరువాత వైశ్వానరావతార కపిలుఁ డాఱధ్యాయముల కపిల సూత్రములు రచియించెననియు నింకొక వ్యాఖ్యాత తెలిపియున్నాఁడు, తత్త్వసమాసాఖ్యము లైన చతుర్వింశతిసూత్రములు సంక్షేపరూపములు, షడధ్యాయి విస్తరరూపము, రెంటికర్త యొకఁడే యని విజ్ఞానభిక్షువు సమర్థించియున్నాఁడు. కాని, చతుర్వింశతి సూత్రము లాదిసాంఖ్య మను తలంపునే సర్వోపకారిణీటీక యావిష్కరించినది. అయినను విజ్ఞానభిక్షువుమాట విశ్వసనీయము కాకపోదు.

యోగము:—యోగ శాస్త్రమునకు సేశ్వరసాంఖ్య ప్రవచన మనియు, పాతఞ్జల దర్శన మనియు నామాంతరములు కలవు. దీనికర్త మహాభాష్యకారుఁ డగు పతంజలి యని—

"యోగేన చిత్తస్య పదేన వాచాం మలం శరీరస్య తు వైద్యకేన
యోఽపాకరోత్తం ప్రవరంమునీనాంపతఞ్జలిం ప్రాఞ్జలి రానతోఽస్మి"[1]

అను శ్లోకమునుబట్టి కొంద అనుచున్నారు. మటికొందఱు, కపిపుత్రుఁడును బతంజలిగోత్ర ప్రవర్తకుఁడు నైనయాద్యపతంజలి యోగసూత్రమునిర్మించెననియు, దానినే పారాశర్యుఁడు "ఏతేన యోగః ప్రత్యుక్తః" అని, తన భిక్షుసూత్రమునఁ బ్రత్యాఖ్యానము గావించె ననియు, భిక్షుసూత్రకర్త యైన పారాశర్యుఁడు[2] పాణినికిఁ బూర్వుఁ డనియు. ఆయాద్యపతంజలి దీనికర్త యనియు భావించు చున్నారు. పారాశర్య ప్రతుక్తమైన యోగము యోగాభ్యాసపరము గాక యోగ శాస్త్రపరమే యని నిశ్చయింపఁ గలిగినచో నాద్యపతంజలి యొకఁ డుండె ననియు దీని నతఁడు రచియించె ననియు నమ్మవచ్చును గాని, అది సాధ్యముకాదు. ఇఁక మొదటిమతమునకు విరుద్ధము లైనప్రబలకారణములు కనఁబడినచో దానిని ద్రోసివేయవచ్చును గాని, అవియుఁ గనఁబడవు. కాన నిది మహాభాష్యకారప్రణీ తమే యనుట సముచిత మని తోఁచుచున్నది. ఇఁక వీనియుత్పత్తిక్రమమును, కాలమును శక్య మైనంతవఱకుఁ దెలిసికొందము.

లోకములో మంచికానీ చెడ్డకానీ అది సంఘముతో పంబంధించినపుడు సంఘమునఁ గొంద అయినను దానికిఁ బ్రతిపక్షు లుండక పోరు. అట్లే సంహితా బ్రాహ్మణోక్తము లైనయజ్ఞాదికర్మలు పారంపర్యముగా వచ్చుచున్నను, అవి బహు ముఖముల దేశమున విస్తరించుకాలమునఁ గొంఱఱు వైదికకర్మలు నిరసింప నారంభించిరి. వారిలో నగ్రేసరుఁడు బృహస్పతి యనువాఁడు. "వేదములు పొరు షేయములు, తదుక్తకర్మము లాచరించిన లాభము లేదు. పుణ్యపాపములు లేవు. పునర్జన్మములేదు, పరలోకము లేదు, ఈశ్వరుఁడు లేఁడు" అనునాస్తికశిరోమణి. వానిశిష్యుఁడు చార్వాకుఁడు. వానిమొదటి పేరేమో తెలియరాదు గాని "బ్రతికి నన్నాళ్ళు సుఖముగాఁ దిని యథేచ్ఛముగా విహరింపుము. పరలోక మున్న దని భ్రాంతిపడకు. పుణ్యపాపము లున్న వని పొరపడకు. చావు తప్పదు. చచ్చి భస్మ మైన దేహము మరలి రాదు. దేహముకంటె వేఱే యాత్మ లేదు" అనుచు వాఁడు లోకులకు బృహస్పతిమతము హృదయరంజకముగా నుపదేశించుమృదుమధుర భాషణఁ డగుటచే, చార్వాకుఁ డనఁబడెను. చారుః=రమణీయమైన వాకఃమాట

---

1. ఈశ్లోకము భోజరాజు శబ్దానుశాసనములోనిదేమో యని మహాభాష్య పీఠిక.
2. పారాశర్యశిలాలిభ్యాం భిక్షునట సూత్రయోఃః. అష్టాధ్యాయి. 4. 3. 110.

గలవాఁడు (ఉకారలోపము) చార్వాకుఁడు. ఈమత మనాయాసముగా నాచరింపఁదగిన దగుటచేతను సుఖప్రదముగా నుండుటచేతను లోకులలో వ్యాపింపఁజొచ్చి లోకాయత మనుపేరు గాంచినది. అందుచే నీనాస్తికమతమువారు లోకాయతికులైరి. వీరిని రామాయణకర్త యగువాల్మీకి యెఱుఁగును. ఆకాలమునం దాస్తికులు వీరి నెక్కువగా గర్హించుచువచ్చిరి. అయోధ్యాకాండమున, శ్రీరాముఁడు భరతునిఁ బ్రశ్నించినట్లుగా నున్నయావాక్యము లివి :—

"కచ్చి న్న లోకాయతికాన్ బ్రాహ్మణాం స్తాత సేవసే,
అనర్థకుశలా హ్యేతే బాలాః పండితమానినః.
ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః,
బుద్ధి మాన్వీక్షికీం ప్రాప్య నిరర్థం ప్రవదన్తి తే"

దీనినిబట్టి క్రీ. పూ. పండ్రెండవశతాబ్దికి మున్నే యీమత ముదయించిన దని విదిత మగును. దీనితరువాత దీనివలెనే వేదప్రామాణ్యము నంగీకరింపక, దీని కంటె నధికముగాఁ బుణ్యపాపములను బూర్వోత్తరజన్మముల నంగీకరించిన యార్హత మనెడిజైనమత మావిర్భవించినది. దీనిని రామాయణము పేర్కొనకపోవుటచే దానికాలమున నిది యుండెనో లేదో సందిగ్ధముగా నున్నది గాని, పాణిని స్మరించినశాకటాయనుఁడు జైనుఁడగుటచే నతనికి మున్నే యిది యుదయించె ననుట కవకాశ మెక్కువ కలదు. దీనినిగూర్చి యార్హతదర్శనచరిత్రమునఁ జదువుదము.

ఇట్లు కేవలము వేదనిందకములై వైదికకర్మవిరుద్ధము లైన వీని నణఁగించుటకుఁ గేవలము కర్మమే నిశ్రేయససాధనము నిత్య మైనవేదమే శరణ మనెడి ధర్మజిజ్ఞాసామతమును, వేద ముత్తమప్రమాణ మనుచు నాత్మైక్యజ్ఞానమే ముక్తిదాయక మనెడిబ్రహ్మజిజ్ఞాసామతము నుదయింపవలసివచ్చినది. అవియే జైమిని బాదరాయణులపూర్వోత్తరమీమాంసలు. ఇవి తా ముదయించిన ప్రయోజనము నిర్వహించుచున్నతఱిని, వేదశబ్దమే జగన్మూల మనెడి ధర్మమీమాంస యీశ్వరుని మాటయే యెత్తకున్న దనియు, ఈశ్వరు నెత్తినబ్రహ్మమీమాంస జగత్తే యసత్య మనుచున్న దనియుఁ గనిపెట్టి, గౌతముఁడు ప్రమాణప్రమేయాదితత్త్వజ్ఞానమున నీశ్వరప్రసాదమును దానివల్ల నభీష్టసిద్ధియు నగు ననుచు జీవేశ్వరభేదముతోడి న్యాయదర్శనమును లేవనెత్తెను. తరువాతఁ బరమాణువులు జగన్మూలకారణ మను వాద మంగీకరించువాఁ డైనను, న్యాయమందలిశబ్దప్రామాణ్యము షోడశపదార్థ

తత్త్వజ్ఞానము మొద లగుకొన్నివిషయము లంగీకరింపక, శ్రుతిని బ్రమాణా న్తర ముగా నంగీకరింపక, దాని ననుమానప్రమాణసాధనమాత్రముగా గ్రహించుచు, ద్రవ్యగుణాదిషట్పదార్థతత్త్వజ్ఞానమునసే పరమేశ్వరసాక్షాత్కార మగు నని కణాదుడు వైశేషికమత మావిష్కరించెను. ఈదృశభేద మున్నను. ఇదియును న్యాయమువలెనే యారంభవాదముతోడితార్కిక మైనద్వైత మనుట స్పష్టము.

ఇట్టిమతములు విజృంభించుచుండ, పరమాణువులు జగత్కారణ మనుట కిష్టపడక, న్యాయవైశేషికము లాత్మ జడరూపమనుట కంగీకరింపక, సత్త్వరజస్త మోరూప మైన ప్రధానము జగత్కారణ మనియు, ఆత్మ, జ్ఞానస్వరూప మనియు నిర్ణయించుచు, బరిణామవాదము లేవనెత్తి, చతుర్వింశతితత్త్వజ్ఞానమున సంభ వించుతాపత్రయనివృత్తిచే, బురుషునికి, బరమపురుషార్థము సిద్ధించు నని కపిలా చార్యుడు నిరీశ్వర మైనసాంఖ్య ముపదేశించెను. తరువాత, నీశ్వరుడు లేడనుట సరి గా దని సాంఖ్యమున కీశ్వరుని జేర్చి, పతంజలి సాంఖ్యప్రవచనయోగదర్శ నము నిర్మించెను. కాని; ఇక్కడ నొక్కమాట. ఒకదర్శనములో నింకొకదర్శ నములోనివిషయము స్మరింపబడినట్లు కనవచ్చును గావున నిం దేది ముందు? ఏది వెనుక? అనువిషయమున, బరిశోధకులు భ్రాంతిపడుచున్నా రనుట సత్యము. ముఖ్య ముగా నుత్తరమీమాంసలో న్యాయవైశేషికసాంఖ్యయోగ సంప్రదాయము లుద్ఘాటితము లగుటంజేసి వానికంటె నిది పర మని తలచెడివారును గొంద ఱున్నారు. కాని, బ్రహ్మమీమాంసలో నెత్తబడినయావిషయములు వేదవేదా న్తాంతర్గతములై సంప్రదాయసిద్ధ తత్తన్మత విజ్ఞానమూలకములే యని భావించినచో నట్టి భ్రాంతి కలుగదు. ప్రతిదర్శనమునకు నాధారములైన బీజము లుపనిషత్తులలో, గనవచ్చుచునే యున్నవి. కావున నింతకంటె సరియైన యాధారములు లభింపమిచే నాబుద్ధికి గోచరించిన జ్ఞేర్పఱచిన పైదర్శన క్రమమం దేదేని పొరపా టున్నచో, బ్రాజ్ఞులు సవరింతురుగాక. ఇది యిట్టిదైనను గొన్ని దర్శనములు కొన్నిదర్శనము లను గంతోక్తిగా, బేర్కొనక పోలేదు. ఇందుకు, గొన్ని యుదాహరణములు.

పూర్వోత్తర మీమాంసలు జైమినిబాదరాయణులను బరస్పరము పేర్కొన్న వని మున్నే చదివితిమి. పరమాణువాద ప్రధానవాదఖండన ముత్తర మీమాంస గావించినది గాని, ఆఖండనము నాటికి సంప్రదాయసిద్ధము లైన వాదములకు సంబంధించినది గాని న్యాయవైశేషిక సాంఖ్యదర్శనములనుజూచి కావించినది గా దని తెలియనగును. శంకరాచార్యులు న్యాయవైశేషికాదిశబ్దము లుచ్చరించుట తమనాటి కావాదములు దర్శనరూపము తాల్చుటచేతనే కాని, అవి ప్రత్యక్ష

ముగా బ్రహ్మసూత్రోక్తము లగుటచేత నని తపంపరాదు. ఇఁక వైశేషికమును బేర్కొన్న కపిలసాంఖ్యము దానికంఁటె బరమనుట విదితము[1]. బ్రహ్మసూత్రము లకు బోధాయనుఁడు వృత్తి రచియించినట్లు శ్రీభాష్యావతారికలో రామానుజా చార్యులు చెప్పియున్నారు గావున, క్రీ. పూ. ఆఱవశతాబ్ది కావలివాఁ డైన యతనికిఁ బూర్వమే బ్రహ్మసూత్రము లుదయించిన వనియు పాణిన్యాచార్యులు మీమాంస నుదాహరించుటచే[2] నతని కివి రెండును గూడఁ బూర్వము లనియు విశద మగుచున్నది. కావున నివి యైదును రామాయణము తరువాత బుద్ధునికిఁ బూర్వము పుట్టినవని నమ్మవచ్చును.

ఇందు సూచితమైన నాస్తికమతఖండనము చార్వాక జైనపరము గాని బౌద్ధపరము గాదు. భాష్యమున శంకరాచార్యులు దాని నెత్తుటకుఁ గారణము వారికాలమున బౌద్ధమతము వ్యాప్తిలో నుండుటయే. ఆ స్మరణము ప్రాసంగికము. ఇఁక, పతంజలి గౌతమబుద్ధుని స్మరించుటచేఁ బాతంజలదర్శన మతనికిఁ బర మగుట స్పష్టము. గౌతమబుద్ధుఁడు క్రీ. పూ. ౫౦౦ లకుఁబై వాఁడు. అందుచేఁ బాతం జలము క్రీ. పూ. నాల్గవ శతాబ్దిలోని దగుట తెల్లము. దీనినిబట్టి, ధర్మకీర్తి మొదలగు వారివల్ల వెలసిన బౌద్ధదర్శనమున కాధారములైన గౌతమబుద్ధుని యుప దేశములు క్రీ. పూ. ౫౦౦ లకుఁ బైవని విశదమైనది. ఇఁక, ముందు నాస్తిక దర్శనములను, పదపడి యాస్తికదర్శనములను గ్రహించి వాని యుపసంహము సంగ్ర హముగాఁ దెలిసికొందము.

చార్వాకము :— ఈమతమును బ్రతిపాదించు గ్రంథమిపు డున్నట్లు తెలియ రాదు. సర్వదర్శన సంగ్రహమున మాధవాచార్యులు చార్వాకుల యభిప్రాయములను దెల్పు కొన్ని శ్లోకము లుదాహరించి యున్నారు కాని, అవి వారి యుపదేశము లను విశదీకరించెడి యితరులశ్లోకములు గాఁ గనఁబడుచున్నవి. చిరకాలము దేశ మున వ్యాపించిన యీలోకాయతమునకు గ్రంథ ముండక పోదుగాని కాలక్రమమున నది మఱుఁగుపడి యుండును.

ఈమతమున భూమి తేజస్సు వాయువు ననెడి నాలుగే తత్త్వములు. ఆకాశము దృగ్గోచర మగునది కాదు కావునఁ జార్వాకులు దాని నంగీకరింపలేదు. సురాబీజము లైన ద్రవ్యములు సురగాఁ బరిణమించునపుడు మదశక్తి పుట్టునట్లే,

---

1. సాం. సూ. 1. 25.
2. క్రమాదిభ్యోవున్. అష్టా. 4. 2. 61. మిమాంసా, మీమాంసకః. గణపాఠే.

నాలుగు భూతములును శరీరముగాఁ బరిణమించునపు డందు చైతన్యము పుట్టు ననియు, శరీరము నశించుటతోనే యదియును నశించు ననియు, చైతన్యముతోఁ గూడిన దేహమే యాత్మ యనియుఁ జెప్పుచు, ఇందుకు బృహదారణ్యకములోఁ బూర్వపక్షరూపమునన్న యొక వాక్యమును ప్రమాణముగాఁ జూపుదురు[1]. అంగనాలింగనజన్యమైన సుఖమే పురుషార్థము, కంటకాదిబాధాజన్యమైన దుఃఖమే నరకము, పరిపాలించురాజే పరమేశ్వరుఁడు, దేహనాశమే ముక్తి. ఇత్యాదులు వారి సిద్ధాంతములు. ఇందుకుఁ గొన్ని పద్యములు[2].

గీ. స్వర్గ మనునది లే దపవర్గ మనుట
కల్ల, వేదంబు శాస్త్రంబు కల్పితంబు,
కర్మకాండంబు ఫలదాయకంబు కాదు,
పారలౌకిక మాత్మ నా భ్రాంతి వలదు.

పరుల కష్టంబు తొలఁగింప వలయుఁగాని
జీవహింస యొకప్పుడుఁ జేయరాదు
త్రోసికొనివచ్చు దుఃఖంబు తొలఁచి వైచి
సౌఖ్య మందుట యొక్కటే జన్మఫలము.

ఈ నాస్తికుల వేదాదినింద యపార మైనది. "వేదములు శాస్త్రములు అగ్నిహోత్రములు బుద్ధి పౌరుషహీను లగువారు జీవికార్థము కల్పించు కొన్నని. యాగమందుచంపిన మేఁకకు స్వర్గములభించునేని, యజమానుఁడు తనతండ్రినిజంపి యజ్ఞ మేల చేయరాదు? చచ్చినవారికి శ్రాద్ధము తృప్తికారణ మగునేని, ఆఱి పోయినదీపమును, చమురు వెలిఁగింప దేమి? శ్రాద్ధకర్మ బ్రాహ్మణులజీవనోపాయము గాని వే ఱేమియుఁ గాదు. భండ ధూర్త నిశాచరులు వేదకర్తలు." ఇత్యాది నిందావాక్యములతోడిశ్లోకము లనేకములు గలవు. మాధవు లుదాహరించినశ్లోకముల భావము గలయితరశ్లోకములు కొన్ని విష్ణుపురాణమందుఁగూడఁ గనవచ్చుచున్నవి. అవి ప్రక్షిప్తములే యనఁదగినను, చిరకాలముక్రిందటనే యాస్తికులు

---

1. బృ. ఆ. 2. 4–12. స యథా సైంధవఖిల్య ఉదకే ప్రాస్త' ఇత్యాది

2. ఇవి నేను రచియించిన ప్రేమతత్త్వములోనివి. ఇఁకముం దుదాహరించునవియు నందలివే

చార్వాకులయుపన్యాసములను గ్రంథముగాఁ గూర్చి రని వానినిబట్టి తెలియ గలదు[1].

ఆర్హతము:—ఈదర్శనమునకు సంబంధించిన గ్రంథము లనేకములు కలవు. ఈమతమునకుఁ బ్రధానప్రవచనకర్త క్రీ. పూ. ఆఱవశతాబ్దికడపటివాఁ డగు వర్ధమానమహావీరుఁ డని పాశ్చాత్యవిమర్శకులు దారి తీసిరి కాని, అది సరికాదు. పాణినిసూత్రములు[2] అర్హన్-జిన-శబ్దములను సాధించినవి. ఈరెండును, ఆర్హత జైనమతస్థాపకపరము లని తెలియవచ్చును. ఇందు మొదటిదాని కర్థాంతరము చెప్పవచ్చును గాని, రెండవది[3] జినమునిని దప్ప మఱెవరిని గాని దేనిని గాని చెప్పినట్లుగా సంస్కృతవాఙ్మయమున గోచరింపదు. కావునఁ జైసంజ్ఞలు గలయొక మహాపురుషుఁడు పాణినికిఁ బూర్వమే ప్రసిద్ధుఁ డగుట నిర్వివాదము. అతని మతమే, ఆర్హతము లేక జైనము. పాణిని క్రీ. పూ. సప్తమశతాబ్ది కావలివాఁడు గాని పరుఁడు గాఁడు. ఇది యిట్లుండ—పాణిన్యుదాహృతుఁడును, వ్యాకరణకర్తయు నైనశాకటాయనుఁడు జైనుఁ డైనట్లు కొన్ని హేతువు లగపడుచున్నవి. ఇతని వ్యాకరణమున నధ్యాయాంతగద్యములందు "ఇతిశ్రుతకేవలిదేశీయాచార్యస్య శాకటాయనస్య కృతౌ శబ్దానుశాసనే" అనుమాట లున్నవి. ఈవ్యాకరణమునకుఁ జింతామణి యనుపేర వృత్తి రచియించిన యక్షవర్మ—

"స్వస్తి శ్రీసకలజ్ఞానసామ్రాజ్యపద మాప్తవాన్
మహాశ్రమణసంఘాధిపతి ర్య శ్శాకటాయనః"

అని స్తుతించి యున్నాఁడు. దీనియింకొకవ్యాఖ్యలో 'మహాశ్రమణ సంఘాధిపతే శ్రుతకేవలిదేశీయాచార్యస్య' అని యున్నట్లు తెలియుచున్నది. దీనినిబట్టి శాకటాయనుఁడు జైనసంఘమున కాచార్యుఁడు గాఁ బ్రసిద్ధి గాంచినట్లు తెలియుచున్నది. కావునఁ బాణినికిఁ బూర్వుఁడై క్రీ. పూ. ఎనిమిదవశతాబ్ది

---

1. ఈచార్వాకమతమువా రిప్పటికి నందందుఁ గలరు. నేను విద్యార్థిగా నున్నపు డనఁగా ముప్పదియైదేండ్లక్రిందట నొకఁడు మాపాఠశాలకు వచ్చి చార్వాకుఁ డ నని చెప్పి పైవిధముఁగానే మాతో వాదించెను.
2. అర్హ్ణ ప్రశంసాయామ్. అష్టా. 3. 3—133. "అర్హన్"
ఇణ్ సి ఞ్ జి దీ జుష్య వి భ్యోనక్. ఉణాదిసూత్రము. తృతీయపాదములోనిది. 'జినః'—
3. జినశబ్దమును బుద్ధపర్యాయములలో నమరసింహుడు చేర్చెను. పాణినినాఁటికి బుద్ధుఁడు లేఁడు గనుక నిందలిజినశబ్ద మర్హదీశ్వరపరమేయగును.

కావలివాఁ డనఁదగునీజైనాచార్యునిబట్టి యెంతక్రిందికిఁ జూచినను, ఆర్హత మతోత్పత్తి క్రీ. పూ. పదిపదకొండుశతాబ్దులమధ్యకాలము దాఁటి యీవలికి రా దనుట విశ్వసనీయము. జైనచరిత్రనుబట్టి మతప్రవర్తకు లిరువదియిద్ద అయిన తఱువాత, పార్శ్వనాథుఁడును, అతని పిదప నిరువదినాల్గవప్రవచనకర్తగా వర్ధమాన మహావీరుఁడు నుదయించినట్లును, పార్శ్వనాథుఁడు కాశీపురమునందు క్రీ. పూ. ౮౧౭ లోఁ బుట్టినట్లును జైనగ్రంథములనుబట్టి యూహింపఁబడినది. మహావీరుఁడు మగధరాజ్యములోనివైశాలిపట్టణ పాలకు లయిన యుత్తమ క్షత్రియనాయకులలో నొకనికిఁ ద్రిశాల యనుసాధ్వియందు క్రీ. పూ. ౯౯౯ ప్రాంతమునఁ బుట్టియుండు నని కొంద ఱూహించిరి కాని, ఇతఁడు పార్శ్వనాథు నెఱుఁగు ననెడిమతమును బట్టి క్రీ. పూ. ౭౩౦ ప్రాంతముననే జనించెనేమో యని తోఁచుచున్నది.

జైనులకు నిర్గ్రంథు లని తొలుత వాఁడుక. వేదాదులు వీరికిఁ బ్రమాణ గ్రంథములు కా వనియు, వట్టిమాటలే కాక వీరిమతమునకు గ్రంథము లే దనియుఁ గూడ దీని కర్థ మగును. ఈలోపము మహావీరునితరువాతఁ బూర్తిగాఁ దీఱినది. వీరిదర్శనమున కాద్యగ్రంథ మేదో చెప్పఁజాలము గాని, పరమాగమసార మను పేరఁ గూర్పఁబడినయర్హన్ముఖనిప్రవచనములసంగ్రహమే దీనికిఁ బరమప్రమాణము, దీనితరువాత, ఉమాస్వాతివాచకాచార్యులు రచియించిన తత్త్వార్థాధిగమసూత్ర ములు, స్యాద్వాదమంజరియు ; హేమచంద్రసూరికృత మైనయోగ్యవ్యవచ్ఛేదద్వాత్రింశికయు ; వీతరాగస్తుతియు ; మొదలైనవి గణనీయములు. మఱియు, ప్రమా చంద్రుఁడు పద్మనంది జినదత్తసూరి అనంతవీర్యుఁడు మొదలగువారు రచియించిన ప్రమేయకమలమార్తాండము స్వరూపసంబోధనము మొదలగుగ్రంథములు గూడ జైనసారస్వతమునఁ బ్రసిద్ధములు. కాని, ఈగ్రంథము లన్నియు మహావీరుఁడు నిర్వాణము చెందినతరువాత నవు డవుడు పుట్టుచు వచ్చినవి. బౌద్ధమతమును ఖండించినయోగ్యవ్యవచ్ఛేదాలంకారాదులు తదర్వాచీనము లగుట స్పష్టము.

ఈమతము తొలుత నుత్తరహిందూదేశమందును బిమ్మట దక్షిణహిందూ దేశమందును వ్యాపించినది. క్రీ. శ. తొమ్మిదవశతాబ్దిలో నిది మైసూరు మధుర రాజ్యములందు విస్తరిల్లినది. అకలంకుఁ డనుజైనాచార్యుఁడు కాంచీపట్టణమున బౌద్ధుల నోడించె నఁట. ద్రవిడకర్ణాటభాషలలోఁ గూడ జైనమతగ్రంథములు కలవు. క్రీ.శ. పన్నెండవశతాబ్దివఱకుఁ గూడ నిది యితరమతములతోఁ బోరాడుచు వచ్చెను గాని తరువాత నిది సన్నగిల్లినది. ఐనను బౌద్ధమతమువలె నిది దేశము పరిత్యజించి పోలేదు. ఇప్పటికిని హిందూదేశమునసుమారు పదమూఁడులక్షల జైను లున్నారఁట.

అహింస సత్యము బ్రహ్మచర్యము మొదలగు సుగుణములవల్ల నలవడిన సమ్యక్చరిత్రమును, అర్హదీశ్వరుఁ డుపదేశించిన జీవతత్త్వము తెలియుట యను సమ్యగ్దర్శనమును, ఆతత్త్వమందలి సత్యము చక్కఁగా నెఱుఁగుట యనుసమ్యగ్జ్ఞానమును, అనుమూఁడును గలసి జీవునకు ముక్తి కలిగించును. ఇందేది లేకున్నను ముక్తిలేదు. సృష్టి కొక కర్త లేఁడు. అది యనాది. జీవుఁడు అజీవుఁడు పుణ్యము పాపము బంధము నిర్జరము ముక్తి, అనునవి తత్త్వములు. వీని నెఱింగిన ముక్తి సిద్ధము. ఇందు ప్రతితత్త్వమును-స్యాదస్తి-స్యాన్నాస్తి-స్యాదస్తిచనాస్తిచ-స్యా దవక్తవ్యః-స్యా దస్తివక్తవ్యః-స్యా న్నాస్తివక్తవ్యః- స్యా దస్తిచనాస్తిచా వక్తవ్యఃఅని సప్తభంగినయమున విచారింపఁ దగును. నున్నగాఁ దలగొఱిగించు కొనుటయు దుమ్ము తుడుచుకొనుటకై పిచ్ఛిక చేతిలో నుంచుకొనుటయు భిక్షాశ నమును జైనసన్యాసుల సామాన్యలక్షణము. వీరిలో శ్వేతాంబరులు, క్షమాశీలురు నిస్సంగులు. కరతలమే పాత్రముగా నుపయోగించువారు దిగంబరులు. కేవలి యైనవాఁడు భోజనము చేయఁడు. స్త్రీకి ముక్తి లేదు. మరల మగవాఁడై పుట్టిన పిదప ముక్తి చెందును. ఇది జైనమతసారము.

బౌద్ధము:— ఈదర్శనమునకు మూలాధారము గౌతమబుద్ధుని ప్రవచన ములు. భరతఖండమునందే కాదు, ఇతర ఖండములందును బుద్ధుని చరిత్రము విఖ్యాత మైనది. పూర్వ మతకర్తలలో నుత్తమ ఖ్యాతి గడించిన యితని మహత్త్వ మును జగద్గురు శంకరాచార్యులవంటివారు గూడ 'భగవాన్ బుద్ధః' అనుచుఁ బ్రశం సించి యున్నారు. సకలభాషలలోను విలసిల్లు నితనిచరిత్ర మిందు సవిస్తరముగాఁ దెలుపుట యనావశ్యకము, కపిలవస్తునగర మితనిజన్మభూమి. అది కోసలదేశమునఁ గాశీనగరమున కుత్తరముగా హిమాలయ ప్రాంతమున రోహిణీనదీతీరముననున్నది. అందు శాక్యరా జగు శుద్ధోదనునికి మాయాదేవియం దితఁడు క్రీ. పూ. ౫౫౭ ప్రాంతమున జన్మించెనని పాశ్చాత్యపరిశోధకులు తీసినదారియే వ్యాప్త మైనది కాని, బౌద్ధగ్రంథములను బట్టియు గయాశాసనమునుబట్టియుఁ దెలియుచున్న యితని నిర్వాణకాలము క్రీ. పూ. ౪౪౩ అగుటచే నెనుబదిసంవత్సరములు జీవించిన యితని జన్మకాలము ౬౨౩ అనుట సముచిత మగు నని కొందఱియభిప్రాయము[1]. సంసార విరక్తుఁడును భూతదయాళువు నైన యీ మహాత్ముఁడు ముప్పదియేండ్లు నిండక మున్నే యువతీమణి యగు యశోధర యనుభార్యను ముద్దులొలుకు రాహులుఁడను పసిపిల్లవానిని రాజ్యమును జననీజనకులను బరిత్యజించి తత్త్వాన్వేషణతత్పరుఁడై

1. వేలూరి సత్యనారాయణగారి బౌద్ధమహాయుగము. పీఠిక.

యిల్లు వెడలిపోయెను. పూర్వమతముల ననుసరించి ముక్తిమార్గము తెలిసికొనఁ గొంతకాలము యత్నించెను గాని, అవి యతనికి సత్యము గనుఁగొన సాధనములు కాకపోయెను. తుదకతఁడు గయలో నొకరావిచెట్టుక్రింద నిశ్చలచిత్తుఁడై కూర్చుండి తదేకనిష్ఠతోఁ బరతత్త్వగవేషణము గావింపఁగాఁ గొంతకాలమున కది లభ్యమైనది. ఆ తత్త్వ బోధచే నతఁడు బుద్ధుఁడయ్యెను. ఆ గయ బుద్ధగయ యైనది. ఆ రావి బోధివృక్ష మైనది. ఇతని ప్రవచనము లన్నియు, పిటకము లనుపేరఁ బ్రాకృత భాషలోఁ గూర్చఁబడినవి. పిటక మనఁగా బేటిక. సూత్రపేటిక వినయపేటిక అభిధర్మపేటిక యను మూఁడే బౌద్ధుల మతమునకును బౌద్ధదర్శనమునకును బరమాధారము. ఈమత ముత్తరహిందూదేశమం దాకాలమున మిక్కిలి చుఱుకుగా వ్యాపించినది. బుద్ధుఁడు నిర్వాణము చెందినపుడు రాజగృహమునొద్ద ౫౦౦ మంది బౌద్ధాచార్యులు కూడి పై పిటకములు సంగ్రహించి రనియు, తరువాత నూఱేం డ్లకు వైశాలి నగరమున ౭౦౦ మంది పరిషత్తుగాఁ జేరి మతములోని శాఖా భేదములు విమర్శించి రనియుఁ జరిత్రములు చెప్పుచున్నవి. ఇట్లు లోకప్రసిద్ధుఁడైన యితని చరిత్రము నశ్వఘోషుఁడుసంస్కృతమునఁ జక్కఁగా వర్ణించియున్నాఁడు. క్రీ. శ. నాల్గవశతాబ్ది మొదలుగా నేడవశతాబ్దిలోపల నితనిమతము భరతఖండ మంతటనే కాక, చీనా జపాను మంగోలియా సైబీరియా సయాం జావా సుమిత్రా మొదలగు నితర దేశములందును జక్కఁగా వ్యాపించినది. నేఁటికిని బైదేశముల వారు నామమాత్రమున బౌద్ధులైనను, అహింసా భూతదయాది ప్రధాన మత లక్షణ ములు వారిలోఁ గనరావు. ఎట్లయిననేమి? కుమారిల శంకరాచార్యుల యుపదేశ ములు భరత ఖండమున వ్యాపించిన పిదప బౌద్ధమతమున కిందు తావులేకపోయిన దనుమాట మాత్రము సత్యము.

మిక్కిలి యభివృద్ధి చెందిన బౌద్ధ వాఙ్మయములోఁ గేవలము మతమును బోధించు గ్రంథములు ననేకములు కలవు. తొలుతఁ బ్రాకృతమందును దరువాత సంస్కృతమునందుఁ గూడ నవి యుదయించినవి. ధర్మకీర్తి జ్ఞానశ్రీ బుద్ధఘో షుఁడు మొదలగువారు బౌద్ధసంప్రదాయము విస్తరింపఁ బాటుపడినవారు. న్యాయ బిందువు బోధిచిత్తవివరణము బౌద్ధనయము వివేకవిలాసము మొదలగు పెక్కు గ్రంథము లీమతమునకుఁ బ్రమాణములు. బుద్ధఘోషుఁ డనునాచార్యుఁడు బౌద్ధ ధర్మ సూత్రములకు భాష్యము రచియించెను.

సర్వము దుఃఖము, సర్వము క్షణికము, నర్వము స్వలక్షణము, సర్వము శూన్యము, అనునవి భావన లనఁబడును. బుద్ధుఁడు, దుఃఖ సముదాయ నిరోధ మార్గములను నాలుగు తత్త్వము లుపదేశించెను. సంసార మంతయు దుఃఖమయ

మగుటయే దుఃఖము. దానికిఁ గారణము సముదాయ మనఁబడును. ఆరెంటిని నిరాకరించుట నిరోధము. తరువాత నయ్యెడివిమలజ్ఞానమే ముక్తి. అదే నిరోధోపాయ మైనమార్గము. ఈమతమునఁ బ్రత్యక్షానుమానములు రెండే ప్రధాన ప్రమాణములు. ఇది వేదమును విశ్వసింపదు. ఈశ్వరాస్తిత్వము నిరూపింపదు. ఆకాశమును దత్త్వాంతరముఁగా నొప్పుకొనదు. పుణ్యాపాపములను బూర్వోత్తర జన్మల నంగీకరించును. అహింసా భూతదయా సత్యములు దీని కవలంబనములు. సంస్కారము లన్నియు క్షణికము లనెడివాసన స్థిరపడుటయే మార్గ మదే మోక్ష మని దీనిపరమసిద్ధాంతము. ఈమతమునందు, మాధ్యమిక యోగాచార్య సౌత్రాంతిక వైభాషికము లనునాలుగుభేదములు కలవు. ఈమతములవారిలో నీషద్భేదము లున్నను, రాగద్వేషాదిసంస్కారవినాశమున సంభవించువిమలజ్ఞానమేముక్తి మార్గ మనువిషయమున నందఱు నేకీభవింతురు. దీనిసారము దెల్ప నొకపద్యము:-

చ. పరహితవర్తనంబు మృదుపావనభాషణమున్ విరాగసం
చరణ మహింస సర్వసమసమ్మతి భూతదయోపకారముల్
నరున కవశ్యకార్యము లనందగు వీనినిబట్టి ముక్తికిన్
దెరు వగుతత్త్వబోధము జనించు నటంచును గౌతముం డనెన్.

ఇట్లు బౌద్ధభేదములతో నాస్తికమతము లా లైనవి. ఆస్తికమతములలోని భేదము లందుమా ? మిక్కిలి యెక్కువ. అవి జీవేశ్వరులనుగూర్చి వచ్చినవి. నైయాయికులు వైశేషికులు మాధ్వులు మాహేశ్వరులు ననునలుగురును, జగత్తున కీశ్వరుఁడు నిమిత్తకారణమే కాని, ఉపాదానకారణము కాఁ డందురు. అతఁడు కర్మఫల మిచ్చువాఁ డనివారిమతము. కాని, మాహేశ్వరులలో నకులీశ పాశుపతులును ప్రత్యభిజ్ఞావాదులును, ఈశ్వరుఁడు జీవులు చేసికొన్న కర్మనుబట్టి ఫల మిచ్చుననువిషయ మంగీకరింపరు. వారు, జీవులు చేసికొన్న కర్మమే స్వతంత్రముగా నుత్పత్త్యాదివిషయముల నిమిత్తకారణ మగు నందురు. యోగమతమందును, ఈశ్వరుఁడు జీవునికంటె భిన్నుఁడే కాని, అతఁడు నిర్లిప్తుఁడు నిర్గుణుఁడు నిర్విశేషుఁ డనియు జగత్తునకు నిమిత్తకారణము నుపాదానకారణముఁ గూడఁగాఁ డనియు నది చెప్పును. అద్వైతమతమందో, "జగత్తునకుఁ బారమార్థిక మైన సత్తయే లేదు. ఉన్న దనుకొనుచున్నది వ్యావహారికసత్త. జీవుఁ డీశ్వరునికి వేఱు కాఁడు. మాయాప్రతిబింబితచైతన్యమే జీవుఁడు. మాయాశ్రయుఁడు మాయావిశిష్టుఁడు కేవలుఁడు నైనపరమాత్మయే వ్యావహారికజగత్తున కుపాదాననిమిత్తోభయకారణ మగుచున్నాఁడు. పరమార్థదృష్టిలో, జగత్తు పరమాత్మయం దధ్య

త్తము కాని సత్యము కాదు. అందుచే బరిణామము కూడ లేదు. అంతయు వివర్తమే." ఇందు చేతనే, అద్వైతము వివర్తవాదాశ్రయ మైనది. ఇట్లు వాద భేదమున శాఖోపశాఖ లైనయాస్తికదర్శనములలో—

పూర్వమీమాంస—కర్మమీమాంస లేక ధర్మమీమాంస యనునామాంతర ములు గలదీనికర్త జైమిని. దీని కుపవర్షుడు తొలుత వృత్తి రచియించెను. ఇతడు జైమినిగురు వగువర్షోపాధ్యాయునితమ్ముడని వైదికప్రతీతి. ఇది సంప్ర దాయసిద్ధ మగుట విశ్వాస్యము కావున, జైమిని వేదవ్యాసునిశిష్యుడనెడిపౌరా ణికప్రతీతి కల్పితము కాక పోదు. ఉపవర్షునివృత్తి యాధారముగా శబరస్వామి ధర్మసూత్రములకు గొప్పభాష్యము నిర్మించెను. ఇతడు క్రీస్తుశకమున కించుక పూర్వుడని కొందఱును, క్రీ. పూ. ౫౭ లోని విక్రమాదిత్యునిగురు వని కొంద ఱును, భావించిరి [1]. బౌధాయనకల్పవివరణకర్త యగుభవస్వామి కూడ జైమిని సూత్రములకు భాష్యము రచియించె నని తెలియును గాని[2] యది కనరాకున్నది. పైసూత్రములను శాబరభాష్యమును గైకొని భట్టకుమారిలస్వామి రచియించిన తంత్రవార్తిక మీ శాస్త్రమున కలంకారముగా నున్నది. క్రీ. శ. ఏడవ శతాబ్ది రెండవభాగములోనిబౌద్ధమతగ్రంథకర్త యగుధర్మకీర్తి నెఱిగినవాడును ౭౩౦ ప్రాంతమున నున్న మహాకవిభవభూతికి గురువుగా జెప్పబడువాడు నగుకుమారి లుడు ౬౫౦-౭౩౦ నడుమ దీనిని రచియించె నని చెప్పవచ్చును. ఇది సూత్ర ములకును శాబరభాష్యమునకును గూడ భాష్య మయ్యు స్వతంత్ర మైనమహా గ్రంథముగా గనవచ్చును. ఇది శ్లోకవార్తికము తంత్రవార్తికము టుప్టీక యన ద్రివిధముగా నున్నది. మీమాంసాసూత్ర ప్రథమాధ్యాయములోని తర్కపాద మనెడిమొదటిపాదమునకు శ్లోకరూపముగా నున్న వ్యాఖ్య శ్లోకవార్తిక మనియు, అందలిరెండవపాదము మొదలుగా మూడవయధ్యాయముచివరవఱకు గద్య రూపముగా నున్నది తంత్రవార్తికమనియు, అక్కడినుండి పండ్రెండవయధ్యా యము కడపటివఱకును మిక్కిలి సంగ్రహముగా నున్నగచ్ఛద్వ్యాఖ్య టుప్టీక యనియు జెప్పబడును. కృష్ణదేవునితంత్రచూడామణి, కుమారిలుడు శాబర భాష్యమునకు బృహట్టీక మధ్యమటీక యనునామముల మఱిరెండు టీకలు రచి యించె ననియు, లభ్యమైన తంత్రవార్తిక మాబృహట్టీక సంగ్రహ మనియు జెప్పెను [3]. కాని, ఆటీక లిపుడు కనరావు. లోకవ్యాప్తమైన తంత్రవార్తికమునకు

---

1. విద్యాపతి తాకూరుపండితుడు పురుషపరీక్షయను గ్రంథమున జెప్పినట్లు, ఆంగ్లప్రభా కర మీమాంస. 127 పుట.
2. సం. వా. చ. ప్ర పుటలు, 297, 335,
3. మహా, గంగానాథఝాగారి యాంగ్లీకృత తంత్రవార్తిక పీఠిక,

భట్టసోమేశ్వరుని న్యాయసుధ, భట్టభవదేవుని తౌతాతితమతతిలకము, గంగాధర మిశ్రునిన్యాయపారాయణము, అన్నంభట్టుసుబోధిని, గోపాలభట్టుమితాక్షర, పరితోషమిశ్రునియజిత, పార్థసారధిమిశ్రునితంత్రరత్నము, అనువ్యాఖ్యలు కలవు. దీని ననుసరించిన వింకను గొన్ని కలవని తెలియుచున్నది. ఇవియన్నియు గుమారిలభట్టు మతము ననుసరించిన వగుట మీమాంసాశాస్త్రమున భాట్ట మనుపేర నొక మత మేర్పడినది. దీని కించుక వేఱుగా ప్రాభాకరమత మేర్పడినది. ఈరెంటిలో నేది ముం దను విషయమున మతభేదములు కలవు.

ప్రభాకరుడు కుమారిల శిష్యుడని పండితలోక ప్రసిద్ధి కలదు. ఇందుకు శంకరాచార్యకృతముగా జెప్పబడు సర్వసిద్ధాన్తసంగ్రహమందును మాధవాచార్య కృత శంకరవిజయమందును, ప్రభాకరమిశ్రుడు కుమారిలభట్టు శిష్యుడుగావర్ణింప బడుటయే కారణము[1]. ఇందు మొదటిది జగద్గురు శంకరాచార్యకృతము గాక మఱి యే శంకరునిదో యని పెద్ద లూహించుచున్నారు. ఇక, శంకర విజయము జగద్గురు మహాత్వమును దెల్ప గడంగినది కాని చరిత్రము దెలుప బూనినది కాకపోవుటచే నందలికొన్ని చారిత్రికవిషయములు విశ్వసనీయములు గాజాలవు. అందు పేర్కొనబడిన గ్రంథకర్తలును బండితులును వాఙ్మయప్రసిద్ధులే కాని, వా రందఱును శంకరాచార్యులకు సమకాలమువారు కారు. అందుచే నుత్తమకావ్యముగా గణింపదగిన శంకరవిజయములోని చరిత్రాంశములు సత్యములని నమ్మి ప్రభాక రుడు కుమారిలశిష్యు డనుట కవకాశములేదని కొంద ఱందురు. డాక్టరుకీతు, ప్రభా కరుడు క్రీ. శ. ౬౦౦–౬౫౦ నడుమ నున్నవాడని వ్రాసెను గాని, అందుకు దగిన యాధారములు మాత్రము చూపలేదు. ఉపవర్షవృత్తిని శాబరభాష్యము ననుస రించిన ప్రభాకరుని బృహతియు, కుమారిలుని తంత్రవార్తికమునుగూడ 'వార్తిక కార, వార్తిక' శబ్దములను బ్రయోగించుటచే, బృహతి తంత్రవార్తికకారు నుద్దే శించి వార్తికకారశబ్దము ప్రయోగించి యుండు ననుటకును వీలులేదు. ఈరెండు గ్రంథములునుగూడ నొకదానిలోని విషయము నెంతమాత్రము మఱియొకటి యెందును స్పృశించినట్లును గనరాదు. కాని, ప్రభాకరుని బృహతి, వృత్తిశాబర భాష్యములకు విరుద్ధముగాక సరిగా వాని ననుసరించె ననియు; కుమారిలుని వార్తికము పెక్కుచోట్ల వానికి వేఱై స్వాభిప్రాయ మావిష్కరించె ననియు[2]

---

1. శం. వి. 7-77.

2. చూ. తంత్రవార్తికము. 1. 2-1 అధికరణము, 1. 3-1, 4, 5, 7, 10,—1. 4-1. మొద—

కొంద అందురు. మహామహోపాధ్యాయ గంగానాధఝూగారి యభిప్రాయము నిదియే[1]. అయిన నీవిషయ మింతటితో సమాప్తము కాలేదు, విద్వల్లోక వ్యాప్తమై యర్వాచీన గ్రంథములకుఁగూడ నెక్కిన మఱియొక కథ కలదు. అది కుమారిలు నికి 'తుతాత' బిరుదమును, ప్రభాకరునికి 'గురు' బిరుదమును బ్రతిపాదించు చున్నది. ఇట్లది ద్వివిధ మగుటచేతనే కల్పిత మని తెలియుచున్నది. గాని ప్రభాక రుని కుమారిల శిష్యత్వమును మాత్రము విడువకున్నది, ఆ కథ యిది:—

"కుమారిలభట్టు గురువునొద్దఁ జదువుచుండఁగా మీమాంసలో నొక చోట "అత్రాపి నోక్తం తత్రతు నోక్త మితి ద్విరుక్తమ్" అనుమాట వచ్చినది. ఇక్క డను జెప్పఁబడలేదు, అక్కడను జెప్పఁబడలే దనుచు, రెండుసార్లు చెప్పఁ బడిన దనుట యెట్లు సంగత మగు నని గురు వాలోచించి, అర్థము కుదురక పాఠము విడిచి యాలోచించుచు నూరివెలుపలికిఁ బోయెను. తరువాత, కుమారిల భట్టు విచారణచేసి, "అత్ర = ఇక్కడ, అపినా = అపిశబ్దముచేఁ జెప్పఁబడినది, తత్ర = అక్కడ, తునా = తుశబ్దముచేఁ జెప్పఁబడినది. కావున రెండుసార్లు చెప్పఁ బడినది" అనునర్థము సాధించి తాటాకుమీఁద వ్రాసి గురువుగారిభార్య కిచ్చి వెళ్ళెను. పిదప గురు వింటికి వచ్చినంత నామె కుమారిలుఁ డిచ్చినపత్ర మిచ్చెను. అది గురువు చూచి యతని తెలివికి మెచ్చుకొని, తుశబ్దార్థము చక్కగా సాధించి నందుకు 'తుతాత' బిరుద మిచ్చెను" —తుశబ్దార్థము సాధించుటచే దానికిఁ దండ్రి యని దానియర్థము—ఇది యొక పాఠము.

"ప్రభాకరుఁడు కుమారిలభట్టునొద్ద మీమాంస చదువుచుండఁగా 'అత్రాపినో క్తమిత్యాది వాక్యము రాగా, కుమారిలుఁడు దానియర్థము కుదురక యాలోచించు చుండెను. అపుడు ప్రభాకరుఁడు-అపినా-తునా-అని పదవిభాగముచేసి యర్థము కుదిర్చెను. అంత నతఁడానందించి ప్రభాకరునికి 'గురు' బిరుద మిచ్చెను" అని మఱియొక పాఠము.

పైకథా పాఠములనుబట్టి కుమారిలభట్టు మతము భాట్ట మనునట్లే తౌతా తికము లేక తౌతాతితముకూడ నయినట్లును, ప్రభాకరుఁడు గురుశబ్దవాచ్యుఁడైన

---

1. చూ. ఆంగ్లీకృతతంత్ర వార్తిక పీఠిక.

ట్లును నవీనములైన గ్రాంథిక ప్రమాణములు కనఁబడుచున్నవి[1]. బాలవలభీ భుజంగుఁడను మాఱుపేరుగల భట్టభవదేవుఁడు కుమారిలవార్తికమునకు వ్యాఖ్యగా, తౌతాతితమతతిలకము రచియించె నని చదివియున్నాము. ఇందలియీప్రయోగము కుమారిలమతపర మనుట స్పష్టము. కాని, మాధవాచార్యు లీశబ్దమును బౌద్ధపరముగాఁ బ్రయోగించిరి [2]. బౌద్ధులలోఁ గూడ, 'తుతాత' యున్నాఁడేమో తెలియదు. ఏది యెట్లయినను, వీరి కీ బిరుదు లిచ్చిన పై కథలు సత్యముకాకపోయినను, పూర్వోక్తగ్రంథప్రమాణములనుబట్టి వీరి కీబిరుదు లెట్లోవచ్చినవని మాత్రము నమ్మవలసియున్నది. ఇంక, ప్రభాకరుఁడు కుమారిలునిశిష్యుఁ డనెడి పండితజనశ్రుతియందుమా?—మహామహోపాధ్యాయ యస్. కుప్పుస్వామిశాస్త్రిగా రీ వదంతినే సమర్థించుచుఁ జక్కనివ్యాసము వ్రాసియున్నారు [3]. సర్వసిద్ధాన్తరహస్యకారాదులుకొందఱు, కుమారిలభట్టశిష్యుఁడైన ప్రభాకరుఁడు శాబరభాష్యమునకు స్వల్పభేదముతో మతాంతరము కల్పించి ప్రాభాకరమతము లేవనెత్తెనని యిట్లు నిరూపించియున్నారు.

"తస్యతు భాష్యవార్తికకర్తుః భట్టాచార్యస్య శిష్యః ప్రభాకరగురుః భాట్టమతాత్, ఉపాదానగ్రాహకగ్రహణాదిరూపప్రమాణాన్తరనియోగశబ్ద బలవాదార్థబలవాదాదిరూపషడ్భేదస్వీకారేణ శాబరస్య భాష్యస్య మతాన్తరం ప్రాభాకరన్నామ గ్రన్థభేదం కృతవాన్"

కుమారిలుఁడే శాబరభాష్యమునకుఁ గొన్నిచోట్ల వేఱై స్వమతము నిరూపించుచు నర్థభేదకల్పనము గావించెనుగాని ప్రభాకరుఁ డట్లు గావింప లేదని గంగానాథఝూపండితు లనుచున్నారు [4]. ఇట్లువివాదగ్రస్తమైనకుమారిలప్రభాకరగురు

---

1. అస్యాం సూత్రం జైమినీయం శాబరం భాష్య మస్య తు
మీమాంసావార్తికం భాట్టం భట్టాచార్య కృతం హి తత్,
తచ్ఛిష్యోఽప్యల్పభేదేన శాబరస్య మతాన్తరమ్,
ప్రభాకరగురు శ్చక్రే తద్ధి ప్రాభాకర మ్మతమ్.
ఇట్లు, శేషపండితుని సర్వసిద్ధాన్తరహస్యము, గోవిందునివ్యాఖ్య,
"నైవాక్షావి గురో ర్మతం విదితం తౌతాతితం దర్శనమ్"
ఇత్యాది—ప్రబోధ చంద్రోదయనాటకము. అంకము 2. శ్లో. 2.
దీనివ్యాఖ్య గురువు ప్రభాకరుఁ డనియు, తుతాత కుమారిలుఁ డనియు విశదీకరించినది.
ప్రభాకరగురో ర్దృష్ట్యా మీమాంసారంభసిద్ధయే" ప్రకరణ పంచిక.

2. చూ. స. ద. సం. ఆర్హతదర్శనము.

3. The Proceedinge of the second oriental conference held at Calcutta P. P. 407. 412.

4. see Prabhakara mimansa. P. P. 131. 133.

శిష్యత్వనిరూపణము గ్రంథవిస్తరభీతిని గలిగించుచున్నది గావునను, కీతుపండితుఁడు చెప్పినప్రభాకరకాలమునకును బ్రసిద్ధమైనకుమారిలకాలమునకును జెప్పఁదగినయంతరమే కనఁబడదు కావునను, ప్రభాకరుఁడు కుమారిలునిశిష్యుఁడైనను గాకపోయినను, అప్పటికి వృద్ధుఁడై యున్నను లేక యౌవనదశకు వచ్చినవాఁడై యున్నను, భాట్టమత మెఱిఁగియే శాబరభాష్యమునకుఁ గొంచెము వేఱుగా షడ్భేదస్వీకారముతోఁ దనపేరఁ బ్రాభాకరమత మావిష్కరించియుండు నని యిప్పటికి విశ్వసింతము. అది యట్టిది కావుననే భాట్టమత మనుసరించి తరువాతఁ బుట్టిన గ్రంథములలో దశాంశ మైనను ప్రాభాకరమత మనుసరించి పుట్టినవి కనరావు. దాని కున్నవ్యాప్తిలో శతాంశ మైనను దీనికిఁ గనరాదు.

ఇట్లు మీమాంసాచర్యనమును జగత్ప్రసిద్ధము గావించినకుమారిలభట్టు శ్లోకవార్తికారంభమునందు శివుని ధ్యానించి, మీమాంసాశాస్త్ర తేజస్సులచే నుజ్జ్వలించువేదార్థజ్ఞానరత్నమున నా కాశ విజృంభించుచున్న దని చెప్పుచు నిట్లనెను.

"ప్రాయేణైవ హి మీమాంసా లోకే లోకాయతీ కృతా
తా మాస్తికపథే కర్తు మయం యత్నః కృతో మయా"

కొంచె మెచ్చుతక్కువగా మీమాంస లోకాయత (నాస్తిక) ముగా మాటినది. దానిని, ఆస్తికమార్గమునకుఁ ద్రిప్పుటకై నే నీయత్నము చేయుచున్నాను. అన్నమాటలనుబట్టి కుమారిలునికాలమునం దాస్తిక మైనమీమాంసామతము క్రిందికిని, నాస్తికమతములు పైకిని వచ్చినట్లు తెలియుచున్నది. ఇతని నాఁడు నలాందలో బౌద్ధమతవిద్యామఠము సుప్రసిద్ధమై వర్ధమానదశలో నున్నది. అందలిబౌద్ధాచార్యులు దేశమంతట సంచరించి హైందవమత మణఁగించుచు బౌద్ధమతము నెలకొల్పఁ బాటుపడుచున్నారు. పార్థసారథిమిశ్రుఁడు తెలిపినట్లుగా, భర్తృమిత్రుఁడు మొద లగువారు మీమాంసామతమును లోకాయతమతముఁ గావించుచున్నారు.

"ద్విజన్మనా జైమినినా పూర్వం వేదమయార్థతః
నిరీశ్వరేణ వాదేన కృతం శాస్త్రం మహత్తరమ్"

ఇత్యాదిగా సాంఖ్యేతరమతనిందతోడిశ్లోకములు పద్మపురాణమున కెక్కి మీమాంస నిరీశ్వరవాదదర్శన మని చాటుచున్నవి. కొందఱు బౌద్ధసన్యాసులందఱలిమండలేశ్వరుల నాశ్రయించి వారియానతిని బ్రజలను బౌద్ధమతావలం

బులను గావించుచున్నారు. హిందూబౌద్ధమతములకు గొప్పపోరాటము సిద్ధ మైనది. ఆసమయమున వైదికమతమును బునరుద్ధారణముగావింప గంకణము కట్టుకొని కుమారిలభట్టు మీమాంసాభాష్యము ననుసరించి గ్రంథము రచియించి దానిని లోకమున వ్యాప్తికి దెచ్చి ధర్మమీమాంసను నిలువ ద్రొక్కెను. ఇతని శ్లోకవార్తికములో నెక్కువగా గమనించుబౌద్ధమతనిరాసమే యిత డు బౌద్ధమత మణగ ద్రొక్క బూనినపట్టుదలను దెలియజేయును. ఇత డు మాఱువేషముతో నొకబౌద్ధాచార్యునివద్ద దన్మతరహస్యము లెఱిగి పిదప వానిని ఖండించినందున గురుద్రోహి యైనయితనికన్ను పోయిన దనియు, ఇత డు గురుద్రోహదోషము శాంతించుటకై తుషాగ్నిలో ప్రవేశించె ననియు, జైనవేషముతో నిత డు జైనా చార్యుని శిష్యుడై తన్మతధర్మములు తెలిసికొని తరువాత జైనమతము ఖండించె ననియు, మేదినీపుర రాజైనసుధన్వ నాశ్రయించి యతనిని వశపఱచుకొని యతనిచే బౌద్ధులను జైనులను జంపించె ననియు, శంకరాచార్యులు తనభాష్య మునకు వార్తికము వ్రాయవలసిన దని తుషాగ్ని జొచ్చిన యితనిని గోరెననియు, ఇంక నేవేవో యీ మహాపురుషునిగూర్చి పెక్కు కథలు కలవు[1]. ఇవి యన్నియు విశ్వసనీయములు కాకున్నను, వీనినిబట్టి యిత డు బౌద్ధజైనమతములను చక్కగా దెలిసికొని యందలిదోషములు గ్రహించి యవి యవలంబనీయములు కా వని నిశ్చయించి వానిని నిర్మూలింప యత్నించె ననుటమాత్రము సత్య మని నమ్మ వచ్చును. ఇతని పూనికవల్లనే యీనాస్తికమంతములు రెండును దమయున్నతస్థితి నుండి జాఱి క్షీణదశకు వచ్చె ననుట వాస్తవము. ఇత డారంభించిన పరమతవిదళన కృత్యమును పిదప శంకరాచార్యులు తుదముట్టించిరి. అట్టివైదికమతవీరు డు మన కుమారిలభట్టు. వైదికమతపునస్థ్సాపకు డైన యితని మీమాంసామత మే భాట్టమత మనుపేర మీమాంసాదర్శనమునకు జీవ మైనది. ఇత డు బౌద్ధజైనమత ఖండన మునకు హిందూదేశమునలు గడల యాత్ర సలిపిన కారణమున నుత్తరదేశీయు డనియు, దాక్షిణాత్యు డనియు, ఆంధ్రద్రవిడ బ్రాహ్మణు డనియు, కుమారస్వామి యవతారమనియు, జన్మచే బౌద్ధు డై తరువాత వైదికమతము స్వీకరించినవా డనియు, వారు వారు తలంచిరి. ఈ యూహల కాధారము లైనకథ లెంతవఱకు సత్యములో కాని, జినవిజయ మనెడి గ్రంథములో నిత డిట్లు వర్ణింపఁబడి యున్నా డు.

---

1. చూ. జినవిజయ. శంకరవిజయాదులు.

"ఆంధ్రో తక్రలానాం సంయోగే పవిత్రే జయమంగలే
గ్రామేఽన్తికే నహానద్యా భట్టాచార్యః కుమారిలః
ఆంధ్రజాతి స్థితిరికో మాతా చంద్రగుణా సతీ
యజ్ఞేశ్వరః పితా యస్య.....
మహావాదీ మహాన్ ఘోరః శ్రుతీనాం చాభిమానవాన్
జినానా మంతక స్సాక్షా ద్గురు ద్వేష్టా ఽతిపాపవాన్"[1]

జినవిజయము నాకు లభింపలేదు కాని, ఈశ్లోకములలో నవిశ్వసనీయ విషయ మేమియుఁ గనరాదు. అసాధారణ ప్రజ్ఞాధురంధరుఁడును జైనమత కంటకుఁడు నైన యితని శీలమును జినవిజయము సరిగా వర్ణించిన దనియే చెప్పవచ్చును. ఇతఁడు జైనులను జంపించకపోయినను, జైనాచార్యునొద్దఁ దన్మతరహస్యము లెఱిఁగి జైన మతము నణఁగింపఁబూనుటచే గురుద్రోహి యనియు జైనాంతకుఁ డనియుఁ గసి తీఱఁ బైగ్రంథ మితని నిందించుటయు సముచితమే యగుచున్నది. ఇంతకును బై శ్లోకములలోఁ బరమతమువాఁడు కావించిననిందయే కనఁబడుచున్నది గాని, ఆంధ్రుఁ డెవఁడో కుమారిల గౌరవమునఁ జేసిన స్తవ మేమియుఁ గనఁబడదు. కావునఁ బరమతగ్రంథమందలి పైవర్ణననుబట్టి, ఇప్పటి గంజాముజిల్లాలో జయమం గల గ్రామమునందు కుమారిలభట్టు చంద్రగుణాయజ్ఞేశ్వరుల గర్భమున జన్మించె ననియు, తైత్తిరీయశాఖాధ్యేత యగునితఁడు వేదపరిమాణ్యావాదమున గెలు పొందిన యాంధ్రబ్రాహ్మణుఁ డనియు విశ్వసింతము.

ఇతనిమత మనుసరించినవానిలో మండనమిశ్రుని విధిభావనావిభ్రమవివేకము లును, వాచస్పతిమిశ్రునిన్యాయకణికయు, పార్థసారథిమిశ్రుని శాస్త్రదీపికాన్యాయ రత్నమాలాదులును, రామానుజాచార్యుని న్యాయరత్నమాలావ్యాఖ్యయగు నయ రత్నమాలయు, మాధవాచార్యుని జైమినీయన్యాయమాలావిస్తరమును, ఖండదేవుని భాట్టదీపికా భాట్టరహస్యాదులును, అప్పయదీక్షితుని మయూఖావల్యాదులును, కృష్ణయజ్వమీమాంసాపరిభాషయు, ఆపదేవుని మీమాంసాన్యాయ ప్రకాశమును మీమాంసకుల పొగడ్త గాంచియున్నవి. వీరిలో స్వతంత్రగ్రంథకర్త యగు పార్థసారథిమిశ్రుఁడు భాట్టమతమునకు మధ్యకాలమున మఱియు మెఱుఁగుతెచ్చిన మహావిద్వాంసుఁడు. ఇతఁడు క్రీ. శ. దశమశతాబ్దిలోనివాఁడు. పదునేడవ శతాబ్ది లోని ఖండదేవుఁడు కడపట మీమాంసాశాస్త్రమునకు వన్నె దెచ్చిన ఘనుఁడు.

---

2. హిందూదేశ కథా సంగ్రహము. పుట. 177 లో నున్నవి.

ఇతని మీమాంసా కౌస్తుభము మీమాంస ప్రాచీన స్వరూపమును గరతలామలకము గావించును. ఇంకను దుదియుగమున శాస్త్రదీపికాదులకు వ్యాఖ్యానములు రచి యించిన శంకర మిశ్రాదు లనేకులు కలరు[1]. ఇంక, ప్రభాకరుఁడు జైమినిసూత్ర భాష్యము ననుసరించి వ్రాసిన లఘ్వీబృహతీవ్యాఖ్య లాధారముగాను స్వతంత్రము గాను గూడ వెలసిన ప్రాభాకరమత మీమాంసా గ్రంథములలో శాలికనాథ మిశ్రుని ఋజువిమలా ప్రకరణపంచికలు ప్రధానములని తెలియుచున్నది. ఇట్లపారముగాఁ బెరిఁగిపోయిన యీశాస్త్రమందలి గ్రంథముల నైనఁ బేర్కొనుట కిందు తావు చాలదు. ఇకఁ బ్రాచీన గ్రంథకర్తలు కొందఱినిగూర్చి వెలసిన పుక్కిటి పురాణ గాథలు విశ్వాస్యములు గా వనుటకుఁ బండితలోక ప్రసిద్ధమైన యొక శ్లోకమును, ఒక కథయు :—

"బ్రాహ్మణ్యా మథవ ద్వరాహమిహిరో జ్యోతిర్విదా మగ్రణీఃr
రాజా భర్తృహరి శ్చ విక్రమనృపః క్షత్త్రియాత్మజాయా మభూత్,
వైశ్యాయాం హరిచంద్రవైద్యతిలకో జాతశ్చ శంకుఃr కృతీ,
శూద్రాయా మమరఃr షడేవ శబరస్వామిద్విజ స్యాత్మజాఃr"

శబరస్వామి యను బ్రాహ్మణునకు బ్రాహ్మణస్త్రీయందు వరాహమిహిరుఁడు, క్షత్త్రియకాంతయందు భర్తృహరి విక్రమాదిత్యులు వైశ్యవనితయందు హరిచంద్ర శంకువులు, శూద్రభామినియందు, అమరసింహుఁడు ననునార్వురుపుత్రు లుదయిం చిరఁట. శబరస్వామి మొదటిపే రాదిత్యదేవుఁడు. అతఁడు జైనులతో వాదించి యోడిపోయి వారు హింసింతు రన్నభయముచే నడవులకుఁ బాటిపోయి యాట విఱు లైన శబరులకు నాయకుఁడై శబరస్వామి యనుపేరు గాంచెనఁట. ఇఁక పీనిని విమర్శింపక సంకర్షకాండమునాట చూతము,

"జైమినిముని రచియించిన పూర్వమీమాంసాసూత్రము ద్వాదశాధ్యాయి మాత్రమే కాదు. అది పదునాఱధ్యాయములగ్రంథము. కడపటినాలుగును సంకీర్ణార్థ నిరూపణపరము లగుటచే వానికి సంకర్షకాండ మనుపేరు వచ్చినది. ఆనాలు గధ్యాయములకుఁ గూడ శబరస్వామి భాష్యమురచియించినట్లుగా నందంచలియుల్లే ఖనములవల్లఁ దెలియుచున్నది. జగన్నాధపండితరాయలమీమాంసాగురు వగు ఖండదేవుఁడు సంకర్షకాండమునకు రచియించిన భాట్టదీపికలోఁ గొన్నిలోపములు కనిపెట్టి గంభీరపండితపుత్రుఁడగుభాస్కరభట్టు సంకర్షకాండాధ్యాయములు నాల్గిం

---

1. చూ. ఇండియా ఆఫీసు లైబ్రరీ కేటలాగు నాల్గవసంపుటము.

టికిని భాట్టచంద్రిక యనుపేర వ్యాఖ్య రచియించినట్లు గ్రంథాంతశ్లోకములవల్ల తెలియుచున్నది. కావున నీనాలుగధ్యాయములు కూడ జైమినివే" అని సంకర్ష కాండప్రకాశకులు పీఠికలోవ్రాసిరి[1]. కాని, సూత్రములు ద్వాదశాధ్యాయిలోని సూత్రములవలె స్పష్టార్థములు గాక-అనుయజతీతి-యోఽగ్నియ్-అభితఃఅను రీతిని వ్యాఖ్యానప్రతీకలవలె నుండుట చూచినను, వానిశైలి చూచినను, అందలి విషయము చూచినను, అవి యెంతమాత్రముజైమినికృతములు కావని తెలియక పోదు. భట్టభాస్కరుడు ద్వాదశాధ్యాయికి సంగ్రహవ్యాఖ్య రచియించియు, మీమాంసాశాస్త్రమందలి యాదరాతిశయమునను, భాట్టదీపికవంటిగ్రంథము రచియించునభిలాషను, కల్పసూత్రభాష్యశాబరభాష్యాదులలోనియందందలి యాగాది పరములైన కొన్నివిశేషవిషయములను సూత్రవ్యాజమున సంగ్రహించి సంకర్ష కాండ మనుపేరు పెట్టి దానికి భాట్టచంద్రిక యనువ్యాఖ్యానము రచియించెనేమో యని తోచుచున్నది, లేదా? అట్టిసూత్రము లెవరో రచియించినవి లభింపగానితడు వ్యాఖ్య వ్రాసి తనకు లభించినసంప్రదాయమునుబట్టి యవి జైమిని వని భ్రాంతి పడియుండవచ్చును. అంతేకాని, అవి జైమిని వనుటకు మాత్రము సరియైనయితరప్రమాణ మేమియు దొరకలేదు. దొరకునన్నయాశయు లేదు. ఇందుకు దీనియాద్యంతవాక్యములు పరిశీలింతము.

౧. "ప్రణమ్య జైమినిమునిం ఖండదేవకృతా విహ,
అనుగ్రహాయ మందానాం సంగ్రహో ఽయం విధీయతే"

౨. "ఏవం ద్వాదశభి రధ్యాయైఃప్రకృతివికృతిభేదేన కతిపయాన్ న్యాయాన్ సంశోధ్య తై రేవ న్యాయై రిత స్తతో విప్రకీర్ణా న్వేదవాక్యార్థా నైదం పర్యేణ సమ్య గిషక్రమ్య నిర్ణేతు మేషా చతురధ్యా య్యారభ్యతే"

౩. "జైమినే ర్వివిమలసూక్తితటిన్యాం మగ్న మాప ఖచితాం మమ చేతఃతేన ఖేలతు పినాకిపదాబ్జే యేన జన్మనివహో న పున స్స్యాత్,
ఖండదేవకృతభాట్టదీపికా లక్షణైఃకతిపయై రసంభృతా
ఇ త్యుదీక్ష్య బుధభాస్కరాగ్నిచి ద్భారతీ బరిభరామ్బభూవ తామ్,
అద్యావధి కృతి రేషా ఽఽద్యన్తవిహీ నేతి దీపి కాఖ్యాసీత్
షోడశకలాభి రధునా పరిపూర్ణా భాట్టచంద్రికాత్వ మగాత్,

---

1. కాశీముద్రణము. క్రీ. 1864 సం.

ఆసీత్ షోడశలక్షణీ శ్రుతిపదా యా ధర్మ్మమీమాంసికా
సంకర్షాఖ్యచతుర్థ భాగవిధురా కాలేన సా ఽజాయత
గాయత్రీ త్రిపదాత్మి కేవ విబుధై రద్యాపి పాపఠ్యతే
తాం పూర్ణా మతనో చ్ఛ్రమేణ మహతా గంభీరజో భాస్కరః"

ఇందు, మొదటిశ్లోకములో ఖండదేవునిసంకర్ష కాండవ్యాఖ్య యగుభాట్ట దీపికకు సంగ్రహము రచియించుచున్నట్లు భాస్కరుఁడు సూచించియున్నాఁడు. రెండవదగు నవతారికలో, అక్కడక్కడ నున్న వేదవాక్యార్థములను దీనిపరముగా నిర్ణయింపఁ జతురధ్యాయి యారంభింపఁబడుచున్న దని చెప్పినాఁడు ఈయారంభము జైమినిది గా నితఁడవతారికచే సూచించె ననుట విదితము. ఇఁక మూఁడవదానిలో రెండవశ్లోకమున, ఖండదేవునిభాట్టదీపిక (ఇక్కడసంకర్ష కాండవ్యాఖ్య) యసంపూర్ణ మగుటచేఁ దా నాలోపము పూరించినట్లు చెప్పినాఁడు. మూఁడవశ్లోకములో నింతవఱకు నిది భాట్టదీపిక యనఁబడినది గాని, ఇపు డిది భాట్టచంద్రిక యైన దన్నాఁడు. నాల్గవశ్లోకములో 'ధర్మమీమాంస పదునాఱధ్యాయములదే, కాలవశమున నందలికడపటినాలుగధ్యాయములును దానినుండి విడిపోయినవి. నేఁటివఱకును (తాను భాట్టచంద్రిక రచియించువఱకును) మూఁడుపాదముల గాయత్రీ మంత్రమువలెనే సంకర్షకాండము లేని పన్నెండధ్యాయముల మీమాంసాసూత్రములనే పండితులు చదువుచున్నారు, ఇప్పుడు భాస్కరభట్టు దానిని సంకర్షకాండముతోఁ గలిపి సంపూర్ణము గావించెను' అని తా నతికష్టము మీఁద సంకర్షకాండమును దనవ్యాఖ్యతో బయటఁ బెట్టినట్లు తెలిపినాఁడు. చూచితిరా ? ఖండదేవుఁ డీయధ్యాయములకు వ్యాఖ్య రచియించెనఁట. కాని, తననాఁటిదాఁక నెవరును వీని నెఱుఁగ రఁట. దేశములోనిపండితు లందఱును మూఁడువంతులే చదువుచున్నా రఁట. తా నిపుడు నాల్గవవంతు లోకమున కిచ్చె నఁట. ఈయసంగతవాక్యములే జైమినిసంకర్షకాండ మనునాలుగధ్యాయములు రచియింపలే దనియు, ఖండదేవుఁడు వీనికి వ్యాఖ్యయే వ్రాయలే దనియు, ఈయల్లిక యంతయు భట్టభాస్కరుని తలనుండి పుట్టినదే యనియుఁ దెలుపుచుండ నింతకంటె నితనిమాటలు వేఱుగా విమర్శింపనేల? అయిన నీవిషయ మింకను బరిశోధకులు విమర్శింతురుగాక.

జైమినిమత మిట్లు చిరకాలముగా బ్రాహ్మణాశ్రయమై వచ్చినను, దీని సిద్ధాంతములు కొన్ని నచ్చకపోవుటచేతనే యితరమతములు తలచూపిన వనుట నిక్కము. "వేదము స్వతఃప్రకాశము. దానికిఁ గర్త లేఁడు. విధ్యర్థవాద మంత్రరూప

మయిన వేదశబ్దరాశి నిత్యము. దాని కెన్నఁడును నాశములేదు. సృష్టి యంతయు శబ్ద మూలకమే. వేదము ననుసరించియే ప్రజాపతి స్థావరజంగమాత్మకమైన సకలజగము సృజించుచుండును, ఉత్తరసృష్టి పూర్వసృష్టిని బోలియుండును. ధర్మాచరణమే యిష్టార్థసిద్ధికి మూలకారణము. వేదము విధించినదే ధర్మము. యజ్ఞాదిక్రతువులే యజమానికి ఫలము నిచ్చునుగాని ఫలదాతయైన యీశ్వరుఁడు వేఱుగా లేఁడు. జ్యోతిష్టోమాదులు స్వర్గాదిలోక సుఖము నొసఁగును." ఇత్యాదులు దీని సిద్ధాన్తములు. దీనిత త్త్వము పరామర్శించెనచో, 'వేదము ప్రమాణముకాదు, దేహాతిరిక్తమైన యాత్మలేదు' అని చెప్పెడి లోకాయతమత మణఁచుటకై, 'వేదమే ప్రమాణము. దేహాతిరిక్తమై జ్ఞానాశ్రయమైన యాత్మ కలదు. అది కర్మ జన్య మైనస్వర్గాదిసుఖ మనుభవించును' అనునిశ్చితాభిప్రాయమును వేదార్థ విచార మూలకముగా నావిష్కరించుటకే యిది యుదయించె నని విశదము కాఁగలదు. కర్మఫలదాత వేఱుగా లేఁ డనియు, ఆత్మ జ్ఞానాశ్రయమే కాని జ్ఞాన స్వరూపము కా దనియుఁ జెప్పుటచే నిదియును నిరీశ్వరమతమే యని తక్కినవారు కొంద అనిరి. సూత్రిములం దెందును, ఆత్మ విజ్ఞాన స్వరూప మనెడి భావము సూచితము కా దనుటయు నిజము. శంకరభగవత్పాదులు గూడ, జైమిని మతమం దాత్మ జ్ఞానాశ్రయమను భావమే వెల్లడించిరి. కాని, శబరస్వామి నాస్తికత్వనిరాసకై విజ్ఞానాత్మాస్తిత్వ మొకచో సూచించెను. ఈవిషయ మెఱిఁగియే భట్టపాదులు శ్లోకవార్తికమున నిట్లనిరి.

"ఇత్యాహ నాస్తిక్య నిరాకరిష్ణు రాత్మాస్తితాం భాష్యకృ దత్ర యుక్త్యా,
దృఢత్వ మేతద్విషయః ప్రబోధః ప్రయాతి వేదాన్తనిషేవణేన"

దీనినిబట్టి జైమినిమతమం దాత్మ విజ్ఞానస్వరూపము కాదనెడి యభిప్రాయము స్పష్టమగును. కాని, సూచనగా భాష్యకర్తయుఁ బైని జెప్పినవిధముగా వార్తిక కారుఁడును, వీరి ననుసరించి తక్కినవారును, విజ్ఞానాత్మత్వ మంగీకరించినట్లు కనఁబడును, శ్లోకవార్తికము మొదల నున్న—

"విశుద్ధజ్ఞాన దేహాయ త్రివేదీదివ్యచక్షుషే
శ్రేయః ప్రాప్తి నిమిత్తాయ నమ సోమార్ధధారిణే"

అను శ్లోకము కుమారిలుఁ డీశ్వరుని స్తుతించుటను విస్పష్టముగాఁ దెలుపుచున్నది. కొంద ఱీది యీశ్వరస్తుతిపరము కా దని వాదింతురు కాని, వాసుదేవ

దీక్షితుని కుతూహలవృత్తి కుమారిలుఁ డీశ్వరవాది యనుభావమునే వెల్లడించెను[1]. ఇది సత్య మైనను, ఇతని శ్లోకవార్తిక మీశ్వరుఁడు జగత్కారణ మనుమాట యెందును జెప్పియుండ లేదు. అందుచేఁ బూర్వ మీమాంస నిరీశ్వరమే యని చెప్పఁదగియున్నది. ఇఁకఁ గ్రీమభంగ మైనను, ఉత్తర మీమాంసను జివర కుంచి తక్కినవాని నవలోకింతము.

న్యాయము :—గౌతమ సూత్రము దీనికి బీజము. అయిదధ్యాయముల యీగ్రంథమున ఈవిధ సూత్రము లున్నవి. వానికి వాత్స్యాయనుఁడు తొలుత గొప్ప భాష్యము నిర్మించెను. అదే తరువాత వెలసిన న్యాయతర్క గ్రంథములకు మూలము. ఈశాస్త్రము మహాసముద్రమువలె నపారముగా నున్నది. ఇందలి వ్యాఖ్యాతరంగములను లెక్కింపఁ దరము కాదు. అయినను గొన్నిటి నిందు స్మరింతము. న్యాయభాష్యము చూచియే విశ్వనాథభట్టు వృత్తిని, ఉద్యోతకరుఁడు వార్తికమును సూత్రవ్యాఖ్యలుగా రచియించిరి. ఈమూఁడును గాక గౌతమభాష్య మనుపేర మఱియొక వ్యాఖ్య సజీవమై యున్నట్లు తెలియుచున్నదిగాని[2] అది వాత్స్యాయన భాష్యవ్యాఖ్యయే యని దాని యవతారిక చెప్పుచున్నది. తరువాతఁ బైవార్తికమునకు వాచస్పతి మిశ్రుఁడు టీకయు, దాని కుదయనాచార్యుఁడు తాత్పర్యపరిశుద్ధి యనుపేర న్యాయనిబంధనమును, దానిలోని కొంతభాగమునకు వర్ధమానపండితుఁడు త్రిసూత్రీప్రకాశమును వ్యాఖ్యలుగా రచియించిరి. ఇట్లు పెరిఁగిన న్యాయశాస్త్రము ప్రౌఢమై సుఖబోధ్యము గా కున్న దని కేశవమిశ్రుఁడు సూత్రభాష్యముల ననుసరించి తర్క భాష యనుపేరఁ బ్రత్యక్షాది చతుఃప్రమాణములను విశదీకరించుచు నుత్తమకృతి నిర్మించెను. దానికి గోవర్ధనుఁడు గౌరీకాంతుఁడు మాధవదేవుఁడు చెన్నుభట్టు రామలింగపండితుఁడు మొద లగుతార్కికాచార్యులు వ్యాఖ్యలు రచియించిరి. భాష్యాదు లవలోకించియే వాచస్పతి మిశ్రుఁడు న్యాయతత్త్వాలోకమును భాసర్వజ్ఞుఁడు న్యాయసారమును స్వతంత్రముగా నిర్మించిరి. కడపటిదానికిఁ బిదప జయసింహసూరి యనుజైనుఁడును రాఘవభట్టును, టీకలు వ్రాసిరి. ఇవి యిట్లుండ గంగేశపండితుఁడు తర్కశాస్త్రమునకు శిరోమణిగాఁ దత్త్వచింతామణి యనుమహాగ్రంథము రచియించెను. ప్రత్యక్షానుమానోపమాన శబ్దము లనెడినాలుగుప్రమాణములనుగూర్చి నాలుగుఖండములతో విలసిల్లుదీనికి వ్యాఖ్యలుగా జయదేవుఁ డాలోకమును, అతనిశిష్యుఁడు టీకను, రాజచూడామణి

---

1. ప్రథమ సంపుటము పుట 47.
2. చూ. ఇండియా ఆఫీసు లైబ్రరీ కేటలాగు Vol. IV.

దర్పణమును, రఘుదేవుఁడు దీపికను, రుచిదత్తుఁడు ప్రకాశమును, మధురాంతకుఁడు ఫక్కికను, జగదీశుఁడు మయూఖమును, రఘునాథతార్కికశిరోమణి దీధితిని రచియించిరి. దీధితికిఁ బ్రకాశిక యనుపేర గదాధరభట్టాచార్యుఁడు గొప్పవ్యాఖ్యవ్రాసెను. గౌడదేశీయుఁడైనయితఁడు తార్కికచక్రవర్తి యన ఖ్యాతి కెక్కెను. ఇతనిప్రకాశిక ననుసరించి భవానందుఁడు జయరాముఁడు దినకరుఁడు జగదీశుఁడు మొద లగుమహాతార్కికాచార్యు లనేకగ్రంథములు రచియించిరి. వానిలోఁ గొన్ని నేఁటికిని బఠనపాఠవ్యవహారమున నున్నవి. ఇంకఁ బైన్యాయతర్కగ్రంథముల ననుసరించి మహాపండితులు రచియించినమూలములు వ్యాఖ్య లనువ్యాఖ్యలుగా నున్న కారికావళి ముక్తావళి దినకరభట్టీయము ప్రభ మంజూష, మొదలైన యుద్గ్రంథములెన్నేని మొన్న మొన్నటివఱకు నుదయించుచునే వచ్చినవి, వానిలోఁ బందొమ్మిదవ శతాబ్దికడపటివారును విజయనగరసంస్థానపండితులు నాంధ్రులు నగు సంగమేశ్వరశాస్త్రిగారు రచియించినసంగమేశ్వరక్రోడ మనుగ్రంథము జగదీశపండితుని సిద్ధాంతలక్షణమీఁదిక్రోడపత్రమై తార్కికులమెప్పు గాంచియున్నది[1]. ఇట్లు తర్కశాస్త్రముసహప్రముఖముల వ్యాపించినను, దీనిపేరెత్తినంతనే స్మృతికివచ్చునది తర్కసంగ్రహము. దీనికర్త అన్నంభట్టు. న్యాయవైశేషికములు రెంటి ననుసరించినయీచిన్నగ్రంథము జన్మించిన దాదిగాఁ దర్కశాస్త్రప్రపఠనమునఁ బ్రథమప్రకరణముగా లోకమున వ్యాపించుచు వచ్చుచున్నది. ఇతఁడును, తర్కభాషాప్రకాశకర్త యగుచెన్నుభట్టునుగూడ నాంధ్రదేశీయపండితు లని ప్రసిద్ధి. అన్నంభట్టు తనసంగ్రహమునకుఁ దానే దీపిక యనువ్యాఖ్య రచియించెను. దానికినీలకంఠనరసింహ గోవర్ధన సుధీ పట్టాభిరామప్రభృతిపండితులు వ్యాఖ్యలు రచియించిరి. వానిలో న్యాయబోధిని కెక్కువ ప్రచారము కలదు. ఇఁక నీశాస్త్రమందు వెలసిన వాదగ్రంథములు క్రోడపత్రము లందుమా! వంచలు. అందుగదాధరభట్టాచార్యుల శక్తివాదవ్యుత్పత్తివాదములు తార్కికలోకము నెక్కువగా నాకర్షించినవి. ఓళ వాదగ్రంథములు నిర్మించినయీవిద్వద్రాజు క్రీ. ౧౬౬౦ ప్రాంతమున నవద్వీపమున నవీనతర్కము ప్రతిష్ఠించి కీర్తి గాంచెను. యాదవపండితునిసర్వసిద్ధాంతసంగ్రహమును, ఉదయనాచార్యుని న్యాయకుసుమాంజలియు న్యాయవైశేషికములు రెంటి ననుసరించిన వయ్యు న్యాయశాస్త్రమునఁ బ్రామాణికములై వెలయుచున్నవి. ఇట్లు వటవృక్షమువలె శాఖోపశాఖలుగాఁ బెరిఁగిన యీశాస్త్రము తొలుత నెందు పుట్టి యెందు సంచరించినను, తరువాత దీనికి నవద్వీపము ముఖ్యాశ్రయ మైనది.

---

1. ఇదియు హరిశాస్త్రిలవారి చిత్రప్రభయు. ఆంధ్రవిశ్వకలాపరిషత్తువారిచే నిపుడు ప్రకటింపఁబడినవి.

వైశేషికము—దీనికి మూలము కణాదసూత్రము. ఇది పదియధ్యాయ ములగ్రంథము. ఇంచలిసూత్రములు ౩౬౯. దీనికిఁ బ్రశస్తపాదులు రచియిం చినపదార్థధర్మసంగ్రహ మనుభాష్య మొకటి కలదు. ఇది ప్రతిసూత్రవ్యాఖ్య గాక షట్పదార్థనిర్ణయపర మైన దని పేరునబట్టియు గ్రంథసరణినిబట్టియు విదిత మగును. ఈప్రశస్తపాదుఁడు వాత్స్యాయనునివలెఁ బ్రాచీనుఁ డని కొందటిమతము. వైభాష్యమునకు వ్యాఖ్యలు రచియించినవారిలో నొకఁ డగుశ్రీధరపండితుఁడు శా. శ. ౯౧౩ లోనివాఁ డని డాక్టరుబుహ్లరువ్రాసియున్నాఁడు. ఇతనినాఁటికే మిక్కిలిపూర్వమని ప్రశంసింపఁబడుధర్మసంగ్రహమునురచియించినప్రశస్తపాదుఁడు మిక్కిలి ప్రాచీనుఁ డనుట కాక్షేపమురాఁబోదు. కణాదసూత్రములకు వ్యాఖ్యగా భవనాథమిశ్రునికొడుకు శంకరమిశ్రుఁడు వైశేషికసూత్రోపస్కార మనుగ్రంథము రచియించెను గాని, అది ధర్మసంగ్రహమునెదుట వన్నె గాంచినట్లు కనఁబడదు.

ఈశాస్త్రమున వాత్స్యాయనభాష్యము మిక్కిలి ప్రాచీనము. అత్యంతము ప్రశస్తము. దీని కెనిమిదివృత్తులు పుట్టినవి. వానిలో, వ్యోమశివాచార్యుని వ్యోమవతియు, శ్రీధరాచార్యునికందళియు, ఉదయనాచార్యుని కిరణావళియు, శ్రీవత్సాచార్యునిలీలావతియుఁ బూర్వములు. జగదీశతర్కాలంకారుని భాష్యసూ క్తియు, పద్మనాభమిశ్రునిసేతువును, మల్లినాథసూరిభాష్యనికరమును, శంకరమిశ్ర నికాణాదరహస్యమును బరములు. ఇందు మొదటిమూఁడును సూత్రముల ననుసరించి నవి. నాల్గవది భాష్యమునుమాత్రమే యనుగమించినది. ఇవిగాక జయనారాయణ తర్కపంచాననవిరచిత మైనసూత్రవివృతి యొకటి కలదు. ఇన్ని యున్నను, భాష్య మువలెఁ గీర్తి కెక్కినది కిరణావళియొకటియే యని దానివ్యాఖ్యలవల్లఁ దెలియు చున్నది. మఱియు సర్వదేవసూరి ప్రత్యక్షాదిప్రమాణములనుగూర్చి ప్రమాణ మంజరియు, ఉదయనాచార్యుఁడు సప్తపదార్థాంగీకారముతో లక్షణావళియు, శివా దిత్యుఁడు సప్తపదార్థియు, స్వతంత్రముగా నిర్మించిరి. ఇందు ప్రతిదానికిని వ్యాఖ్యలు కలవు. ఇవి గాక శిరోమణిభట్టాచార్యులు మొద లనుకొన్నవేములు రచియించిన పదార్థతత్త్వాదులు పెక్కు కలవు. వీనిలోఁ గొన్నిటికి గ్రంథకర్తలే కర్తలుగా నున్నారు. వారు వర్ధమానాదులు.

సాంఖ్యము :—దీని కాధారము కపిలసూత్రము. షడధ్యాయియగుటందు ౫౫౬ సూత్రము లున్నవి. దీనివ్యాఖ్యాతలలో నీశ్వరకృష్ణుఁడు మాఠరు డనుం బడ్డనువిషయమును నిర్ణ యింపఁ గష్టముగా నున్నది. ఈశ్వరకృష్ణభట్టు రచియించినసాంఖ్యకారిక సాంఖ్య సూత్రముల మొదటిశ్లోకరూపవ్యాఖ్య యనియు, దానికి భాష్యము వ్రాసిన గౌర

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

పాదుఁడు శంకరుల గురువుగురు వైన గౌడపాదుఁడే యనియు నొక రభిప్రాయ పడిరి గాని యది సంగతము కాదు. వాచస్పతిమిశ్రుని సాంఖ్యతత్త్వ కౌముది ప్రథమ వ్యాఖ్యాన మనెడి మఱియొకరి యుద్దేశమును సముచితముగా లేదు. విజ్ఞానభిక్షువు నిర్మించిన సాంఖ్యప్రవచనభాష్యము మొదటి దని పెక్కండ్రు భావించుచున్నారు. కాని, యతనిని వాచస్పతి మిశ్రుని తరువాతివాఁ డగుననిరుద్ధుని కర్వాచీనునిగా సాంఖ్యవృత్తి ప్రకాశకులు తలఁచుచున్నారు. అయినను, పైభాష్యమే నిలిచియున్న సూత్రవ్యాఖ్యలలో మొదటి దనుట కవకాశ మెక్కువగా నున్నది. విజ్ఞాన భిక్షువు భాష్యావతారికలో—

"కాలార్కభక్షితం సాంఖ్యశాస్త్రం జ్ఞానసుధాకరమ్
కలావశిష్టం భూయోఽపి పూరయిష్యే వచోఽమృతైః"

అనుచుఁ బ్రాచీనములైన సాంఖ్యశాస్త్ర గ్రంథము లనేకములు పేరు లేకుండఁగఁ బోయినట్లు వక్కాణించి యున్నాఁడు, అతనినాఁ డేవేనిసూత్రవ్యాఖ్యలున్నచో వాని నెందు నేవిధముగాను స్మరింపకయే నిష్కాముఁడైన భిక్షు వట్లు చెప్పియుండు ననుట సాహసము కావున నతనినాఁటికి సూత్రములు తప్ప మఱేమియు నిలచియుండ లేదనియే భావింపవలెను. అతఁడు భాష్యములోఁ గొన్ని పాఠాంతరము లెత్తుటయు 'యత్తు కశ్చి దవివేకీ' ఇత్యాదిగా విరుద్ధమతనింద గావించుటయు సత్యమే కాని, యాప్రసంగ మనిరుద్ధునిగూర్చి కావించిన దని తలంచుటమాత్ర మర్హము కాదు[1]. భాష్యకర్తల నించలకుఁ బాల్పడిన వారందును గ్రంథకర్తలే యని భావింపరాదు. తమమతమునకు విరుద్ధాభిప్రాయము గలయితరులమాట లెత్తుకొని యావిధముగాఁ జర్చ సలుపుట భాష్యకర్తల శైలి యనుట ప్రసిద్ధము. ఇఁక భాఠాంతరము లందుమా? అతనికి లభించిన ప్రతులలో నవి యుండవచ్చునుగదా! కావున నిప్పటికి లభించిన యాధారములనుబట్టి విజ్ఞాన భిక్షువు భాష్యమే మొదటి దనవచ్చును. వాచస్పతిమిశ్రుఁడు దశమ శతాబ్దిమధ్యభాగములోనివాఁడు గావున భిక్షు వంతకుఁ బూర్వుఁ డగును. అతఁడు సాంఖ్యసార మనుమఱియొక పుస్తకము వ్రాసెను, వాచస్పతితత్త్వ కౌముదికి వ్యాఖ్యగా రామకృష్ణభట్టు సాంఖ్యకౌముదిని, దానికి వ్యాఖ్యగా రాఘవేంద్రసరస్వతి తత్త్వామృత ప్రకాశినిని వేదాంతిమహాదేవుఁ డనిరుద్ధుని సాంఖ్య సూత్రవృత్తికి వ్యాఖ్యగా వృత్తిసారమును, స్వతంత్రముగా గోవిందభట్టు సదసత్ఖ్యాతి విచారమును నిర్మించిరి. ఇట్టి వేవో మఱికొన్ని కలవు గాని చాలవఱ కీశాస్త్ర గ్రంథము లర్వాచీనములే.

---

1. చూ. సాంఖ్యసూత్రవృత్తి పీఠిక.

"అజా మేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజాః సృజమానా' మిత్యాది శ్రుతినిబట్టి సత్వరజస్తమోగుణముల సామ్యావస్థయు మహదాదులకు మూల మైనదియునగు ప్రధాన మనఁబడు మూలప్రకృతియే జగత్కారణము. దీనికంటె వేఱుగా జగత్కారణ మేదియు లేదు. మూలప్రకృతి యగు ప్రధానమునకు మఱి యొకమూలము లేదు. పృథివ్యాది మహాభూతములును, ఏకాదశేంద్రియములును, శబ్దస్పర్శాదిపంచతన్మాత్రలును, తత్త్వములనఁబడును. పురుషుఁడు కూటస్థనిత్యుఁడు. అపరిణామి. ప్రకృతియు వికృతియుఁ గానియతఁడే జీవాత్మ. ఈప్రకృతిపురుషుల సంబంధమువల్లనే సృష్టి యగుచున్నది. వీరి సంయోగము పంగ్వంధసంయోగము వంటిది. పరిణామరూప క్రియాసహిత మయ్యు నచేతన మగుటచేఁ బ్రధానము గుర్డ్డిది, చేతనుఁ డయ్యుఁ గ్రియారహితుఁ డగుటచేఁ బురుషుఁడు కుంటివాఁడు. కుంటివాఁడు గ్రుడ్డివాని బుజ మెక్కియు, గుర్డ్డివాఁడు వానిని బుజములమీఁద నెక్కించుకొనియు నెట్లు తమయభీష్టములు నెఱవేర్చుకొందురో, అట్లే భోగ్యమైన ప్రకృతి భోక్తయగు పురుషు నపేక్షించి తత్సహాయమునఁ బ్రవర్తించుచున్నది. పురుషుఁడును బ్రకృతిసంబంధమునఁ దద్గత దుఃఖత్రయము నివారించుకొని కైవల్య మపేక్షించుచున్నాఁడు. ఇక్కడఁ బ్రవృత్తమైన ప్రకృతి నివర్తించునా యని సంశయింప నక్కఱలేదు. తప్పుచేసిన భార్య భర్తకు మరలఁ గనఁబడకుండఁ బోవునట్లును, రంగస్థలమున నృత్యము సలిపినన ర్తకి యానృత్యమునుండి నివర్తించునట్లును బ్రకృతి నివర్తించును. తత్త్వాన్వేషణమున సంభవించుదుఃఖత్రయ నివృత్తియే కైవల్యమూలము. అదే పరమపురుషార్థము." అనుచు సాంఖ్యసమమైన జ్ఞానము లే దని యిది సిద్ధాంతీకరించును.

యోగము:—దీనిమూలము పాతంజలసూత్రము. ఇది, సమాధి-సాధన-నిర్దేశ-విభూతి-కైవల్య-సంజ్ఞలుగల నాలుగు పాదముల గ్రంథము. దీనికి సాంఖ్య ప్రవచననామమున నొక భాష్యమున్నది. అది యెపుడు పుట్టెనో తెలియదు గాని దానికర్త వేదవ్యాసుఁడను ప్రతీతి మాత్రము చిరకాలము క్రిందటనే సిద్ధమైనది. ఈ ప్రతీతిని విశ్వసించియే కొందఱు భగవత్పతంజలి వ్యాసునికిఁ బూర్వుఁ డనియుఁ గొందఱు వ్యాసుని సమకాలికుఁడైన మఱియొక పతంజలి సూత్రకర్త యనియు భావించిరి కాని యిది యంతయు నసమంజసము. భాష్యకర్తపేరు తెలియక పోవుటచే నెవరో యతఁడు వ్యాసుఁ డనఁగా, ఆమాటయే పండితలోకమున వ్యాపించి యుండును. లేదా, అన్యు లెవరో తొల్లి భాష్యము రచియించి వ్యాసుని పేరు పెట్టియుందురు. కాదేని వ్యాసుఁ డనుపేరుగల యొక విద్వాంసుఁడు భాష్యము

వాగ్విసియుండ నతఁడు వేదవ్యాసుఁడే యని తరువాతివారు భావించి యుందురు. అంతేకాని వేదవ్యాసుఁ డనుకృష్ణద్వైపాయనుఁడు మాత్రము భాష్యకర్త కాఁడనుట స్పష్టము. ఐనను ఈ ప్రతీతిమాత్రము భాష్యమునకు వ్యాఖ్యానములు వ్రాసినవాచస్పతిమిశ్రుఁడు నాగోజీభట్టు రామానందసరస్వతి మొదలగువారు విశ్వసించి రని వారిగ్రంథారంభశ్లోకములు చెప్పుచున్నవి.

యోగసూత్రములకు రాజమార్తాండ మనుపేర భోజరాజు రచియించిన వ్యాఖ్యయు, సూత్రార్థచంద్రిక యనుపేర ననంతాచార్యునివ్యాఖ్యయుఁ గనవచ్చు చున్నవి. ఆత్మారామయోగీంద్రునిహఠప్రదీపికయు, గోరక్షనాథునిసిద్ధసిద్ధాంత పద్ధతియు నీశాస్త్రమున స్వతంత్రములై యున్నవి. ఇంక నేవేని కలవేమో ! ఇది యీశ్వరాస్తిత్వ మంగీకరించినసాంఖ్యము. దీనితత్త్వముం దెల్పు పద్య మిది.

సీ. "అపరిగ్రహము సత్య మస్తేయము నహింస బ్రహ్మచర్యం బనఁబరఁగుయమము,
స్వాధ్యాయసంతోషశౌచతపోబ్రహ్మనిరతచిత్తత లన నియమ మగును,
పద్మాదిదశవిధభవ్యాసనంబుల నాచరించుట యగు నాసనంబు,
వాయుపూరకము కుంభకము రేచక మనఁబరగుఁ బ్రాణాయామ ముగుణంబు
చక్షురాదీంద్రియసన్నిరోధంబె ప్రత్యాహార మనెడియుత్తమగుణంబు,
బంధించి చిత్త మీశ్వరునిపైఁ దిరముగాఁ దగులంగఁజేయుట ధారణ యగు,
అఖిలంబు మఱచి యేకాగ్రచిత్తత నీశు ననయంబు తలఁచుట ధ్యాన మగును,
ప్రత్యగాత్మకుఁ బరబ్రహ్మంబునందు నైక్యము గల్గుట సమాధి యనఁగఁ జెల్లు,

గీ. వీనియాచరణమునఁ బ్రధానమునకుఁ దొలఁగి జీవుం డవిద్యచేఁ గలిగినట్టి
దుఃఖసంసారమునకును దొలఁగి యిష్టసిద్ధి గనఁ జాలు నిదియె నిశ్రేయసంబు."

ఉత్తరమీమాంస :—ఇదియే నిజమైనవేదాన్త మతము. ఇదే బ్రహ్మ విద్య. శరీరనివాసి యగుజీవునితత్త్వ మావిష్కరించుటం జేసి యిది శారీరక మీమాంస యెనది. ఉపనిషత్తు లాధారముగా బాదరాయణుఁడు రచియించిన బ్రహ్మసూత్రములు దీనికిఁ బునాది. కర్మ, జ్ఞానమునకు సాధన మనెడియాచార్యోక్తినిబట్టి పూర్వ మైనకర్మను దెల్పునది పూర్వమీమాంస యనియు, ఉత్తర మైనబ్రహ్మజ్ఞానమును దెల్పునది యుత్తరమీమాంస యనియు విద్వల్లోకమున వ్యవహారము వచ్చినది గాని యిది దీనిమొదటిపేరు గాదు. శంకరులు దీనిని వేదాంతమీమాంసాశాస్త్ర మని పేర్కొని యున్నారు. ప్రతిసూత్రమందు నుపనిషద్వ్యాఖ్యార్థ మిమిడి యుండుటంజేసి దీని కాపేరు తగును.

బ్రహ్మసూత్రములు నాలుగేసిపాదములు గలనాలుగధ్యాయములుగా నున్నవి. ఇందు ౫౫౨ సూత్రము లున్నవి. వీనికి శంకరరామానుజపూర్ణప్రజ్ఞులు క్రమముగా భాష్యములు వ్రాయుటంజేసి యీదర్శనము శాంకర రామానుజీయ మాధ్వసంజ్ఞలఁ ద్రివిధ మైనది. ఇందు, శంకరభాష్య మాధారముగా వెలసిన యద్వైతమతగ్రంథము లనంతములు. శంకరులు క్రీ. శ. ౭౫౦ ప్రాంతమున బౌద్ధజైనమతము లణఁగించుటకును వైదికమత ముద్ధరించుటకును భూమి నవత రించినశంకరుఁడే యని విశ్వసింతురు. శంకరవిజయము కొంతయద్భుతము నతిశ యోక్తి భూయిష్ఠము నైనను, అందలియితనిజన్మవృత్తాంతము కొంత విశ్వసనీయ ముగానే యున్నది. దానినిబట్టియు, దేశచరిత్రలనుబట్టియు నితనిచరిత్ర మీక్రింది విధముగాఁ దెలియుచున్నది.

కేరళదేశమున, పూర్ణానదీతీరమున వృషాద్రి కలదు. అందు శంభువు లింగరూపమున నావిర్భవించెను. ఆకొండకు దగ్గఱగా నొకయగ్రహార మున్నది, దానిపేరు కాలటి. అందు విద్వద్వర్యుఁ డైనవిద్యాధిరాజనుబ్రాహ్మణునికి శివగురు వను పుత్రుఁడు కలఁడు. అతనితనయుఁడు శంకరాచార్యుఁడు. ఇతనిజీవితకాలము ముప్పదిరెండేం డ్లని కొందఱును ముప్పదియా ఱేండ్లని కొందఱును వ్రాసిరి. ఎట్ల యిన నల్పాయుర్దాయమే. ఈస్వల్పకాలములో నుపనీతుఁడై వేదవేదాంగాది విద్య లభ్యసించి శతాధికగ్రంథములు రచియించి హిందూదేశ మంతటఁ బర మతజైత్రయాత్రసలిపి వైదికమతస్థాపనము గావించి పెక్కండ్రు శిష్యులకు బ్రహ్మ విద్య బోధించి, బ్రహ్మీభూతుఁ డయ్యె నన్న చరిత్రాంశము లన్నియు సత్యము లైనట్లు తెలియుచుండ నితఁడు మహామహిమసంపన్నుఁ డైనయీశ్వరతేజోఽంశ సంభూతుఁ డని నిశ్వసించుట కబ్బుర మేమి? ధర్మపరిపాలకుఁడై జగద్గురు వను బిరుదొందిన యీమహాపురుషుఁడు మతరక్షణమునకై తూర్పున జగన్నాథమం దును, దక్షిణమున శృంగేరియందును, పశ్చిమమున ద్వారకలోను, ఉత్తరమున బదరీకేదారములోను, తనపేర మఠములు స్థాపించెను. ఈజ్ఞానీంద్రుఁడు బదరీ కేదారమందే శరీరము పరిత్యజించి బ్రహ్మ మయ్యెను.

ఈజగదేకపూజ్యుఁడు జీవేశ్వరైక్యవాదము సమర్థించుచు వ్రాసినభాష్యాది గ్రంథము లసంఖ్యములు. అందు మహాగ్రంథము లన్నిటికిని వ్యాఖ్య లను వ్యాఖ్యలు టిప్పణులు వృత్తులు కారికలు సహప్రముఖముల నుదయించినవి. అద్వైతమతస్థాపనపరముగా నీమహాత్ముఁడు రచియించిన [1] బ్రహ్మసూత్రభాష్య

---

1. ఇతనిభాష్యమందు బోధాయనుఁడు నిర్మించిన బ్రహ్మసూత్రవృత్తి మాట యెందును గనరాదు. దానిని బేరొక్కన్నవాఁడు రామానుజుఁ డొకఁడే యని తెలియుచున్నది.

మున కుపపర్షనిబ్రహ్మసూత్రవృత్తి పూర్వ మని శంకరు లతనిని స్మరించుటవల్లనే విశద మగును[1]. శంకరాచార్యగురువగు గోవిందయోగీంద్రునిగురువుగా జెప్పబడు గౌడపాదు లుపనిషదర్థమును జక్కగా గూర్చి కారిక రచియించియున్నారు. అందలిశ్లోకములును శంకరభాష్యమున గనవచ్చును. ఇవి శంకరుల కాధారములై యుండును. ఇక బ్రహ్మసూత్రములకు శంకరభాష్యమే కాక, బ్రహ్మానందసరస్వతి వేదాన్తముక్తావళియు, రంగనాథుని విద్వజ్జనమనోహరమును, రామానంద సరస్వతి బ్రహ్మామృతవర్షిణియు, రంగనాథుని విద్వజ్జన మనోహరమును, సదానంద సరస్వతి బ్రహ్మసూత్ర పదయోజనమును, నిర్మలకృష్ణుని నిర్మలకృష్ణభాష్యమును, గంగాధర భక్తకింకరుని సుబోధినియు మొదలుగా బహువ్యాఖ్య లద్వైతపరముగా నవతరించి నవి. వీనిలో గొన్నిటి కనువ్యాఖ్యలు మరల బుట్టినవి. ఇవి యిట్లుండ శ్రీశంకర భాష్య మాధారముగా బుట్టిన వ్యాఖ్యలలో, గోవిందానందుని రత్నప్రభయు వాచస్పతిమిశ్రుని భామతియు, ఆనందగిరియానందగిరీయయు, పద్మపాదాచార్యుని పంచపాదికయు, అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమును మొదలుగా సుమారు పది కనవచ్చుచున్నవి. ఈవ్యాఖ్యలకును మరల వ్యాఖ్యలు వెలసినవి. వానిలో భామతికి అమలానందుని వేదాంతకల్పద్రుమము, దాని కప్పయదీక్షితుని పరిమళము, దానికి వైద్యనాథుని వేదాంతకల్పతరు మంజరియు వరుసగా జన్మించినవి. పంచపాది కాదులకు బ్రకాశాత్ముని వివరణాదులు వెలసినవి. ఇంక, ప్రత్యధికరణమందలి సూత్రముల తాత్పర్యమును సంగ్రహించి వేదాంతాధికరణమాల యనుపేర భారతీతీర్థముని శ్లోకములు రచియించెను, భావగర్భితములు మనోహరములునై నయవి భాష్యముతో ముద్రితములై యున్నవి. తరువాత—

ఈ యద్వైతమూర్తి దశోపనిషత్తులకును భగవద్గీతకును దివ్యమైన భాష్యములు రచియించెను. ఈరెంటికి నానందగిర్యాదుల వ్యాఖ్యలు కలవు. ఇవి గాక శ్రీశంకరులు నిర్మించినవి గద్యాత్మకపద్యాత్మక భాగములతో సకలోపనిషత్సారోపదేశసహస్రి, పంచీకరణ మను ప్రకరణము, దశశ్లోకి, ద్వాదశ మహావాక్య వివరణము, ఆత్మబోధ అధ్యాత్మవిద్యోపదేశవిధి, ఆత్మషట్కభాష్యము, అపరోక్షానుభూతి, బాలబోధిని, ద్యువాక్యవృత్తి, స్వరూపనిరూపణము, స్తవము లష్టకములు, మొదలయినవి శతాధిక మున్నవి. వీని కన్నిటికిని వ్యాఖ్యలు కలవు[2]. ఒక యుపదేశసహస్రిమీద వెలసిన టీకలే యాఱు కలవు. కాని, ఈసహస్రి

---

1. బ్ర. సూ. ఏకఆత్మనః శరీరేభావాత్. 3. 3–53 భాష్యమున....

2. లండన్ లైబ్రరీలోని వేదాంత గ్రంథరాశిలో నిపుడు మనవా రెఱుగని వనేకము లున్నవి.

యిపుడు వ్యాప్తిలో నున్నట్లు కనరాదు. విదేశపుస్తకాలయములందు వ్యాఖ్యల తోడి యీగ్రంథ మున్నట్లు తెలియుచున్నది. ఇక నీశాంకరమతము ననుసరించి యుత్పన్నము లైన యద్వైత వేదాంత గ్రంథము లందుమా, లెక్కింప శక్యము కాదు. అందు ప్రసిద్ధము లైనవి, సురేశ్వరాచార్యుని నైష్కర్మ్యసిద్ధి, సర్వజ్ఞాత్మ మహాముని సంక్షేపశారీరకము, విద్యారణ్యుల వేదాన్తపంచదశి, ప్రకాశానందుని సిద్ధాన్తముక్తావళి, ముకుందమునివివేకసింధువు. ధర్మరాజాధ్వరీంద్రుని వేదాన్తపరిభాష, సదానంద యోగీంద్రుని వేదాన్తసారము, సదానందుని ప్రత్యక్తత్వ చింతామణి, మధుసూదన సరస్వతి యద్వైతసిద్ధి, శ్రీహర్షుని ఖండనఖండఖాద్యము, (వాల్మీకికృతమనెడి) యోగవాసిష్ఠము, అప్పయదీక్షితుల సిద్ధాంతలేశ సంగ్రహము, మొదలైనవి. ఇం దద్వైసిద్ధ్యాదులు కొన్ని గౌడ బ్రహ్మానందీయాదివ్యాఖ్యలతో వేదాన్త శాస్త్రప్రపఠనమున నుత్తమపఠనీయములుగా నున్నవి. ఇట్లు శరపరంపరగా బయలు వెడలిన గద్యపద్యాత్మక వేదాంతగ్రంథములను బేర్కొనుట కైన నిందు తావు లేదు. ఇ ట్లెన్నేని మొన్నమొన్నటి వఱకును గ్రంథము లుత్పన్నము లగుచునే వచ్చినవి కాని, ఈశాస్త్రమున నాఁటినుంటి నేఁటివఱకు నుత్తమ ప్రమాణమై జగదేక పూజ్యత గాంచిన శంకరభాష్యత్రయమువంటి గ్రంథము మాత్రము మఱియొకటి కా దనుట ముమ్మాటికి సత్యము. ఇందు బ్రహ్మసూత్ర భాష్యము సర్వసమదర్శియైన న్యాయాధికారివంటిది. ఇది సకల మతములవారిని బిలిచి విచారించి వారి మతములను వారి మాటల చేతనే కా దనిపించి తత్త్వము బయటఁ బెట్టిన సత్యపరిశీలకాగ్రణి. "దృశ్య మంతయు నశ్యమే, దృశ్యమానమైన జగము శుక్తియందు రజతమువలెనే బ్రహ్మమం దధ్యస్త మైనది గాని సత్యము గాదు. అవిద్యావశమున నుపాధివిశిష్టుఁడైన ప్రత్యగాత్మ యాత్మజ్ఞానమున దేహాది బంధవిముక్తుఁడై స్వస్వరూప సంధానమునఁ బరబ్రహ్మ మగును. అదియే ముక్తి యనఁబడును. త్రికాలాబాధ్యమును సత్యజ్ఞానానంతరూపమును శుద్ధ బుద్ధ ముక్త స్వభావమును స్వప్రకాశమునగు పరబ్రహ్మ మొకఁడే నిత్యము, తక్కిన దంతయు ననిత్యము. ఈసత్యము తెలియుటకు బ్రహ్మజిజ్ఞాస కర్తవ్యము. దానిని నిత్యానిత్య వస్తువివేకాది సాధన చతుష్టయసంపత్తి యావశ్యకము" అని దీని పరమోపదేశము[1].

---

1. బ్రహ్మసూత్రములకును, శాంకరభాష్యమునకును, అపరిమితము లయిన వ్యాఖ్యలు కలవని యెఱిఁగియు, రత్నప్రభాభామత్యానందగిరీయవ్యాఖ్యలతో సూత్రభాష్యము గురుముఖమునఁ జదువుకాలమం దీ గ్రంథములమీఁది గౌరవాదరాతిశయములనుబట్టి బ్రహ్మసూత్రార్థదీపిక యనుపేర సంస్కృతమున సూత్రితాత్పర్యము విశదీకరించుచుఁ జిన్న గ్రంథము నీ చరిత్రకర్తనగు నేనును రచియించి యున్నాను.

ఇక, రామానుజీయాది దర్శనములను బరిశీలించుటకు ముందుగా నింతకు మున్నాఱుదర్శనములందును గూడ గనవచ్చిన వాచస్పతిమిశ్రుని స్వరూప మించుక తెలిసికొందము.

వాచస్పతిమిశ్రుడు :— ఆఱుదర్శనములకును దివ్యము లైనటీకలు రచియించి షడ్దర్శనటీకాకారు డనుఖ్యాతి వహించిన యితడు మైథిల దేశీయుడు. మిశ్రకుటుంబములకు జేరిన మండనమిశ్ర మురారిమిశ్రాదిమహావిద్వాంసులలో నొకడు. వాచస్పతి నామము గల గ్రంథకర్తలు ముగ్గురు నలుగు రున్నారు కాని, పూర్వోక్తములైనదర్శనవ్యాఖ్యలకర్త యైనవా డొకవాచస్పతిమిశ్రుడే కాని, యందు మఱియొకడు లే డని, యొకగ్రంథమునందు స్వవిరచిత మైనమఱియొక గ్రంథము నితడు పేర్కొనుటచేతనే విశదమగుచున్నది. ఇతడు సాంఖ్యతత్త్వకౌముదిలో న్యాయవార్తికతాత్పర్యటీకను, అందు బ్రహ్మతత్త్వసమీక్షాన్యాయకణి(లి) కలను, తత్త్వబిందువులో మరల న్యాయకణికను, భామతిలో బ్రహ్మతత్త్వ సమీక్షను, ఇట్లే తన గ్రంథములను బేర్కొని యున్నాడు. మఱియు, భామతి కడపట—

"య న్న్యాయకణికాతత్త్వసమీక్షా తత్త్వబిందుభిః
య న్న్యాయసాంఖ్యయోగానాం వేదాన్తానాం నిబంధనైః
సమచైషం మహా త్పుణ్యం తత్ఫలం పుష్కలం మయా
సమర్పిత మథైతేన ప్రీయతాం పరమేశ్వరః
నరేశ్వరా యచ్చరితానుకార మిచ్ఛన్తి కర్తుం నచ పారయన్తి
తస్మి న్మహీపే మహనీయకీర్తౌ శ్రీమన్నృగే ఒకారి మయా నిబన్ధః"

ఇత్యాది శ్లోకములనుబట్టి మీమాంసాదిసకలదర్శనముల కితడు టీకలు వ్రాసినట్లు స్పష్ట మగుటయే కాక నృగమహారాజునాస్థానములోనివా డనికూడ విదిత మగుచున్నది. ఈరా జెపు డేదేశ మేలినవా డనుటకు ప్రత్యక్ష మైన గ్రాంథికనిదర్శనము లభింపలేదు కాని, వాచస్పతిమిశ్రుడు న్యాయసూచీనిబంధము తుద వ్రాసికొన్న—

"న్యాయసూచీనిబంధో ఒసా వకారి సుధియాం ముదే,
శ్రీవాచస్పతిమిశ్రేణ వస్వబ్ధవసువత్సరే"

అనుశ్లోకమునుబట్టి శా. శ. లలల అనఁగా, కీ. శ౬౬ లోఁ బైగ్రంథము రచియించినట్లు కనఁబడుచున్నది. సూచీనిబంధక ర్త మటియొకవాచస్పతి యనెడి యనుమానము కలుగకుండుటకు మటియొకప్రమాణము కూడఁ గలదు. శా. శ. ౧౦౧౨ లో యాదవాచలముపై విష్ణుప్రతిష్ఠ గావించినరామానుజాచార్యులు శ్రీభాష్యములో భామతిని ఖండనఖండఖాద్యమును గూడఁ బేర్కొని యున్నాఁడు, ఖాద్యకర్త యగుశ్రీహర్షునికిఁ బూర్వుఁ డైనయుదయనాచార్యులు, శా. శ౦౬ లోనివాఁడు. ఇతనితాత్పర్యపరిశుద్ధిలోఁ బేర్కొనఁబడినవాచస్పతి మిశ్రుఁడు శా. లలల లోనున్నాఁ డనుట కాక్షేప మేమి? మటియు, క్రీ. శ. ౧౦లల లోనికీర్తివర్మవిభునకు సమకాలికుఁ డైనకృష్ణమిశ్రుడు ప్రబోధచంద్రోదయములో—

"నైవాగ్రాహి గురోర్మతం నవిదితం తౌతాతితం దర్శనమ్,
తత్త్వం జ్ఞాత మహో న శాలికగిరాం వాచస్పతేః కా కథా"

అనిపూర్వమీమాంసాప్రసక్తితో వాచస్పతిమిశ్రుని బేర్కొనియున్నాఁడు. ఇది కూడ మనమిశ్రుఁడు పూర్వోక్తకాలములోనివాఁ డనుటకుఁ బ్రమాణము కాక పోదు. ఇతఁడు తన బ్రహ్మవిద్యాగురు వగుమార్తాండతిలకస్వామిని భామతి మొదలను, శాస్త్రగురు వగుత్రిలోచనపండితుని న్యాయతాత్పర్యటీకయందును బ్రశంసించియున్నాఁడు. కాని, స్వామి సుప్రసిద్ధుఁ డైనపూర్వాచార్యుఁడు గాని యితనిగురువు కాఁ డని కొంద అనుచున్నారు.

రామానుజీయము:—విశిష్టాద్వైత మనఁబడెడిద్వైతభేద మగునీమత ముగూడఁ బ్రాచీన మైనను, రామానుజాచార్యులు దీని నుద్ధరించుటంజేసి యిది రామానుజీయ మైనది. ఈమహనీయుఁ డర్వాచీనమతసంస్కర్తలలో నగ్రగణ్యుఁ డనఁదగినవాఁడు. ఇతఁడు చెన్నపురికి దగ్గరగా నున్న పరమత్తూ రనుగ్రామమునఁ గాంతిమతీకేశవభట్టు లనుసత్కులీనులగర్భమున నుదయించెను. ఇతని మొదటిపేరు. ఎంబెరుమానారు. ఉపనీతుఁ డైనపిదప నితఁడు కాంచీపురమున వేదవేదాంగాదు లభ్యసించి మతగ్రంథములు పరిశోధించి, శాంకరమతము నిరాకరించుచుఁ దన మతమును జనులకు బోధింపఁ గడంగెను. కాని, అం దున్నచోళరాజు శాంకర మతనిరాకరణమున కంగీకరింపక యితని నూరినుండి వెడలఁగొట్టించెను. అంత నితఁడు మైసూరు వెళ్ళి జైనరాజైన వెల్లాలరాయనికూఁతురి రోగమును గుదిర్చి యతని వశ్యుని జేసికొని యతని వైష్ణవునిగా మార్చి యారాజుసాయమున వైష్ణవ

మతాభివృద్ధి గావింప సంచార మొనర్చి పదునొకండవశతాబ్దికడపట, తిరుపతిసిం హాచలము మొద లగుచోట్ల నున్నశైవాలయములను వైష్ణవాలయములను గా మార్చి తూర్పున జగన్నాథమువఱకును వైష్ణవమతోపన్యాసము లిచ్చుచు నందందు ప్రజలను స్వమతమునకుఁ ద్రిప్పుచు మరలి వచ్చి కడపట శ్రీరంగ క్షేత్రముచేరి సన్యసించి యచ్చటనే దేహము పరిత్యజించి విష్ణుసారూప్యము నొంది నట్లు చరిత్రవల్లఁ దెలిసియున్నది.

ఈమహావిద్వాంసుఁడును, బ్రహ్మసూత్రములకును భగవద్గీతోపనిషత్తు లకును భాష్యములు రచించియు, వేదాంతదీపము వేదాంతతత్త్వసారము మొద లగుపెక్కుగ్రంథములు నిర్మించియు విశిష్టాద్వైతమునకు గట్టిపునాది వేసెను. తరు వాత సాయణమాధవుల కించుక పూర్వుఁడై క్రీ. పదుమూఁడవశతాబ్దికడపటి వాఁ డయినవేదాంతదేశికులనఁబడు వేంకటనాథాచార్యులు తత్త్వముక్తాకలాపము న్యాయసిద్ధాంజనము రహస్యత్రయసారము మొద లగుమతగ్రంథములు నిర్మించి విశిష్టాద్వైతమతమున కెక్కువవిఖ్యాతి తెచ్చెను. కవితార్కికసింహుఁడు సర్వ తంత్రస్వతంత్రుఁడు నని ప్రసిద్ధిగాంచిన యీవిద్వన్మణి తర్కవేదాంతశాస్త్రము లం దెన్నేని గ్రంథములు రచియించి యున్నాఁడు. ఇతనిన్యాయబిందువు న్యాయ భాస్కరము ననునవి విద్వల్లోకమునాదరము గాంచినవి. ఇతనితరువాతఁ బూర్ణా నందుఁడు మొద లగువారు తత్త్వముక్తావళ్యాదులు రచియించియు, రంగరామాను జాదులు భాష్యాదుల కనువ్యాఖ్యలు నిర్మించియు రామానుజీయమున కించుక వ్యాప్తి తెచ్చిరి. ఈమతమును సవిస్తరముగా వర్ణించిన గ్రంథములు ద్రవిడ భాషలోఁ గలవు.

రామానుజునిసూత్రభాష్యము శ్రీభాష్య మనఁబడును. దీనికి బోధాయన వృత్తి యాధార మైనట్లుగా భాష్యకర్త యిట్లు వ్రాసియున్నాఁడు.

"భగవద్బోధాయనకృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్రవృత్తిం పూర్వాచార్యా స్సంచిక్షిపు స్తన్మతానుసారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యన్తే" కాని, పూర్వా చార్యు లెవరును దాము సంక్షేపించినయావృత్తిని బేర్కొన లేదు. అది యిపుడు లభ్యము కాదు. అందుచే నది విశిష్టాద్వైతానుకూలముగా నున్న దేమో మన మూహింపఁజాలము. "జగత్కారణ మీశ్వరుఁడే. అతఁడే కర్మఫల మిచ్చు వాఁడు. దృశ్య మైనజగత్తు భోగ్యము. జీవుఁడు భోక్త. తన్నియంత పరమేశ్వ రుఁడు. ఈవిషయ మెఱిఁగి బంధహేతు వగుసంసారమున సక్తుఁడు గాక భక్తి

ప్రపత్తులతో శ్రీవిష్ణువు నారాధించు జీవుడు ముక్తికాలమున శరీరము విడిచి శంఖచక్రగదాదులు ధరియించి విష్ణుసారూప్యము గాంచి విష్ణులోకమున నివసించును. కాని, యాజీవుని కీశ్వరుని కున్నకర్తృత్వము మాత్రము కలుగదు" అని రామానుజీయసిద్ధాన్తము. అందుచేతనే, జీవేశ్వరభేదవిశిష్ట మయ్యు నీశ్వర సారూప్యరూప మైనయద్వైతమును బోధించునిది విశిష్టాద్వైత మని తన్మతాను యాయులయాశయము.

మాధ్వము :—పూర్ణప్రజ్ఞుఁడు, ఆనందతీర్థుఁడు ననునామాంతరములు గల మధ్వాచార్యు లుద్ధరించుటం జేసి దీనికి మాధ్వ మనుపేరు వచ్చినది. నైయాయికాదితార్కికు లందఱు జీవేశ్వరభేదముసాటించు ద్వైతు లైనను, తక్కినమత చిహ్నములనుబట్టి ద్వైతు లనుపే రీమతమువారికే వ్యవహారమున స్థిరపడినది. ఇతఁడు కర్ణాటదేశమందలియుడిపిగ్రామమున వేనవేదీమధ్య గేహభట్టులకు జన్మించి, అచ్యుతప్రేక్షుఁ డనుగురువునొద్ద విద్య లభ్యసించిన ఘనవిద్వాంసుఁడు. ద్వైతమత స్థాపనాచార్యుఁడు. ఇతనిజన్మభూమి యగుటచే నేఁటికిని మాధ్యుల కుడిపిగ్రామము పుణ్యక్షేత్రముగా నున్నది. మతసంరక్షణమునకై యితఁడు ద్వైతమతపీఠ మొకటి నెలకొల్పి క్రీ. శ. ౧౧౯౭ లో సిద్ధి పొందెను. ఈయన పుట్టుపేరు వాసుదేవాచార్యులు.

ఆనందతీర్థులకు మాయావాద మన్న మహాద్వేషము. ఇందు కొకకథ కలదు. "ఒకసభలో మాయావాదద్వైతవాదములకుఁ బరీక్ష సంభవించినది. ఆనందతీర్థులు సశిష్యుఁడై యచ్చటికి వెళ్ళెను. అతనిని జూచి నంతనే సభ్యులును సభాపతియుఁ గూడ నిశ్చేష్టప్రతిమ లైరి. అద్వైతవాదమునకుఁ బూని వచ్చిన పుండరీకుఁడు నో రెత్తక యూరకుండెను. అపుడు మధ్వాచార్యుఁడు మాయావాదము ఖండించుచు మహోపన్యాస మిచ్చెను. అది విని ప్రతివాది పాటిపోయెను. అంత నాచార్యశిష్యు లీవృత్తాంతము వర్ణించుచు శ్లోకములు రచించిరి" అనుకథ గలశ్లోకము లతనిగ్రంథమునందొక వ్రాతప్రతిచివర నున్నవి. ఈకథ నిజ మైనను గాకపోయినను, పైత్రిమతములవారికిఁ గూడ నొక రన్నమాటకిఁ గట్టి దమ్ముట సత్యము. వీ రంచఱు గూడ మతములయుద్దేశ మేమో తెలియకయే మతాంధ

---

1. ఆనందతీర్థపుంసింహో మాయావాదిదితే స్సుతాన్
విదార్య యుక్తినఖరై ర్ప్రతీతో ఒభిభాసతే.
పలాయధ్వం పలాయధ్వం త్వరయా మాయిదానవాః
సర్వజ్ఞ హరి రాయాతి తర్కాగమదరారిధృత్. ఇత్యాది.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

పద్ధతులే ప్రధానముగా జూచుకొని యంతఃకలహములపా లగుట నాటినుండియు బరిపాటి యైనది. దేశమునకు సంభవించిన యనర్థములలో మతవైషమ్య మొకటి యనుట చరిత్రప్రసిద్ధము కదా!

ఆనందతీర్థులు పూర్వోక్తాచార్యులవలెనే సూత్రభగవద్గీతోపనిషత్తులకు భాష్యములు రచియించెను. ఇతనిబ్రహ్మసూత్రభాష్యమున కక్షోభ్యతీర్థునిశిష్యు డగుజయతీర్థుడు తత్త్వప్రకాశిక యనువ్యాఖ్య వ్రాసెను. ద్వైతమతగురువులలో నీతీర్థు డాఱవపురుషుడు. ఇతడు క్రీ. శ. ౧౩౫౮ లో బరమపదించినట్లు తెలియుచున్నది. మఱియు నానందతీర్థులు, తత్త్వోద్యోతము ప్రపంచమిథ్యాత్వానుమానఖండనము కృష్ణామృతమహార్ణవము మొద లగుగద్యపద్యరూపగ్రంథములు పెక్కు రచియించిరి. ఇందు మొదటిరెంటికిని జయతీర్థభిక్షువే వ్యాఖ్యలు నిర్మించెను. రఘూత్తమయతి యానందతీర్థునిబృహదారణ్యకభాష్యమునకు వ్యాఖ్య (పరబ్రహ్మప్రకాశిక) రచియించుచు జయతీర్థాదులను బ్రశంసించియున్నాడు. విజ్ఞానేంద్రుడు మధ్వగురుమత మావిష్కరించుచు బరతత్త్వప్రకాశికను, వ్యాసయతి తర్కతాండవమును, త్రివిక్రమాచార్యుడు వాయుస్తుతిని, వేదాంగభిక్షువు దానివ్యాఖ్యను, నిర్మలాచార్యుడు ద్వైతసిద్ధిని, వ్యాసతీర్థుడు ద్వైతవేదాంతభాష్యటీకను రచియించిరి. ఈవిధముగా ద్వైతసారస్వత మభివృద్ధి గాంచినది. ఆకాలమున నద్వైతమును వీరు ద్వేషించినట్లే ద్వైతము నద్వైతులును ద్వేషించుచు వచ్చిరి. వారిలో గణనీయు డప్పయదీక్షితులు మధ్వతంత్రముఖమర్దనమును, మధ్వముఖభంగమునకు వ్యాఖ్యగా మధ్వవిధ్వంసనమును రచియించెను. ఇట్టి ఖండనములు సకలమతములందును గనిపించును. జగత్తు మిథ్య కాదని వాదించెడి యీవైష్ణవమతమందలి సారమిది,

"సత్యము జీవాత్మండును, సత్యం బీశ్వరుడు సకలసద్గుణుడ తడౌ,
సత్యము వీరికి భేదము, సత్యము భేదంబు జీవజడముల కరయన్.
జీవుడ దస్వతంత్రభావుండు, విష్ణువు సుస్వతంత్రుడ దతనిసుగుణములను.
పొగడి యతనికరుణ బొందినజీవుండు, హరిసమీపమేగు నదియెముక్తి."

శైవము :—ఇది విష్ణువుస్థానమున శివుని నిలిపినది. ఇందు, పాశుపతము శైవము నని రెండుశాఖలు కలవు. "వైష్ణవమతమున ముక్తి స్వతంత్రము కాదు. కావున దుఃఖమున కత్యంతవినాశము కలుగదు. ముక్తులయ్యును జీవులు నిరంతరము విష్ణుసేవకు లగుటయే యందలిదుఃఖము" అనుచు వైష్ణవమతమును

నిరసించి, పరమైశ్వర్యయుక్తమైన మోక్షమునకుఁ బాశుపతమే మూల మని యిది వక్కాణించినది. ఈమతమునందు ముక్తుఁడైన జీవుఁడు పరమేశ్వరునివలె సకల సద్గుణపూర్ణుఁడై స్వతంత్రుఁడైయుండును. ఆ యవస్థలో నీశ్వరుని సేవకుఁడు కాఁడు. పాశుపత వైష్ణవముల కిదియే భేదము. శైవమువలెనే యిదియును లింగ స్కాంద శివపురాణము లాధారముగా వెలసిన యర్వాచీన మతము. దీని కర్తలలో నగ్రగణ్యుఁడు నకులీశుఁడు. బ్రహ్మాదిస్థావరాంతములైన జీవులు పశువు లనియు, మహేశ్వరుఁడు పశుపతి యనియు నిది చెప్పును.

"అథాతః పశుపతేః పాశుపతయోగ విధిం వ్యాఖ్యాస్ష్యామ్యః" అనుసూత్రము మొదలుగాఁగల పాశుపత సూత్రములు దీనికి మూలము. కార్యము కారణము యోగము విధి దుఃఖాంతము, అనెడి పంచపదార్థముల తత్త్వము విశదీకరించు నీసూత్రము, ఆధ్యాత్మికాది దుఃఖత్రయ వినాశమే ముక్తి యని బోధించును. ఈసూత్ర మాధారముగాఁ బంచార్థభాష్యము దీపిక గణకారిక మొదలగు గ్రంథము లుదయించినవి.

'కర్మాదినిరపేక్షుఁడైన పరమేశ్వరుఁడు జగత్కారణ' మనెడి పైపక్షమును నిరసించుచు మఱికొందఱు మాహేశ్వరులు, కర్మాదిసాపేక్షుఁడైన పరమేశ్వరుఁడే కారణమని నిరూపించుచు, పశువు పశుపతి పాశము ననుమూఁడు పదార్థము లేర్పఱిచి తద్వివేకమున జీవుఁడు ముక్తిగాంచునని శైవతంత్రము లేవనెత్తిరి. దీని కర్తలలోఁ బ్రధానుఁడు బృహస్పతి. మృగేంద్రుఁడు భోజరాజు[1] సోమశంభువు మొదలగువారు తదనుయాయులైన మతప్రవర్తకులు. శైవతంత్రము పౌష్కరము కరణము తత్త్వప్రకాశము బహుదైవత్యము తత్త్వసంగ్రహము కాలోత్తరము సౌరభేయము కిరణము మొదలైన వీతంత్రమును బోధించు విశేషగ్రంథములు.

సృష్టి స్థితి సంహార తిరోభా వానుగ్రహ కరణము లనెడి యైదు కృత్యము లకుఁ గర్తయు సర్వజ్ఞుఁడునైన పరమేశ్వరుఁడు పతి. అణువు కానివాఁడును[2] క్షేత్రజ్ఞాదిపదవాచ్యుఁడునైన జీవాత్మ పశువు. అవిద్యాప్రాప్తమైన పాపము ఫలాపేక్షతోఁజేయు ధర్మాధర్మాత్మకమైన కర్మము మొదలగు బంధహేతువులు పాశము. ఈతత్త్వము లెఱిఁగి పాశవిమోచనము గావించుకొను జీవుఁడు శివసారూప్య ముక్తి చెందునని జ్ఞానరత్నావళ్యాది గ్రంథములు చెప్పుచున్నవి.

---

1. ఇతఁడు ధారానగరాధీశుఁడు కాఁడేమో!

2. ఇక్కడ రేణువు కానివాఁ డనియర్థము, పశువు లణువు లని మఱియొకచోట నున్నది. అక్కడ జీవులు సూక్ష్మరూపులని యర్థము.

ఏతాదృశమైన శైవదర్శనమును నిరాకరించుచు గొందఱు మాహేశ్వరులు ప్రత్యభిజ్ఞాదర్శనమును లేవనెత్తిరి. దీని యుత్పత్తి స్థానము కాశ్మీరము. కాశ్మీరదేశ శైవదర్శనమును బ్రతిపాదించు గ్రంథము లనేకములు కలవు.

"సూత్రం వృత్తి ర్వివృతి ర్లఘ్వీ బృహతీ త్యుభే విమర్శిన్యౌ,
ప్రకరణవివరణపంచక మితి శాస్త్రం ప్రత్యభిజ్ఞాయాఃʼʼ

అనురీతి నీశాస్త్రము సిద్ధమైనది. ఈదర్శనము నుద్ధరించినవారిలో నగ్ర గణ్యులు సోమానందనాథుడు ఉత్పలాచార్యుడు ఉదయాకర సూనుడు మొదలగు వారు. మాధవాచార్యులవారీ దర్శనమును సంగ్రహించి వ్రాయుచు బూర్వోక్తులను మాత్రమే పేర్కొనిరి కాని, కాశ్మీరశైవ సారస్వత మవలోకింప ననేకులింకను గనవచ్చుచున్నారు.

"ఈశ్వరుడు కర్మసాపేక్షుడు కాడు. స్వేచ్ఛావశముననే యతడు ప్రపంచము సృజించుచున్నాడు. అతడు సర్వస్వతంత్రుడు. ఈజగ మంతయు వేఱు కాదు. తదంతర్గతమే. ఒకచెట్టుకొమ్మలు చెట్టుకంటె భిన్నములుగా వాడబడుచున్నను యథార్థదృష్టిలో నవి చెట్టుకంటె నెట్లు వేఱు కావో, అట్లే జీవులు భిన్నులుగా వ్యావహారిక దృష్టిలో గనవచ్చుచున్నను, వారు పరమేశ్వరునికి భిన్నులుకారు. పరమేశ్వరుడు జీవతాదాత్మ్యము నొందెనన్న విషయము స్వానుభవము చేతను, అనుమానముచేతను శైవాగమముచేతను దెలియగలదు. నేనీశ్వరుడనే కాని యన్యుడనుగా ననెడి నిశ్చయజ్ఞానముచే నయ్యెడి యాత్మసాక్షాత్కారమే ప్రత్యభిజ్ఞ. అది పరాపరసిద్ధికి హేతువు. దానికై బ్రహ్మచర్యాదికము గాని ప్రాణాయామాదికముగాని యావశ్యకములు కావు. పరసిద్ధి ముక్తి. అపరసిద్ధి దేవలోకప్రాప్తిను రూపమైన యభ్యుదయము. ఇం దేదైనను సాక్షాత్కారమునుబట్టి యుండును" ఇత్యాదికము వీరి సిద్ధాంతసారము. ఈ మతమును బ్రతిపాదించు గ్రంథములు పూర్వోక్తములు గాక యింకను గలవు.

స్పందసూత్ర మనుపేర వసుగుప్తుడు రచియించిన శైవసూత్రముల కతని శిష్యుడయినభట్టకల్లటుడు కారికయు, దానికి రాజానకరాముడు పృత్తియు రచియించిరి. భట్టకల్లటుడు కాశ్మీరరాజైన యవంతివర్మ యాస్థానములోనివాడగుటచే, క్రీ. శ. ౮౩౦ ప్రాంతమున నుండె ననుట విదితము.

"యో నారాయణ ఇత్యభూ చ్ఛ్రుతనిధిః శ్రీకాన్యకుబ్జే ద్విజ,
స్తద్వంశే స్వగుణప్రకర్షఖచితే ముక్తాకణాఖ్యోఽభవత్,
త స్యైషా సదృ శానుజేన రచితా రామేణ విద్వజ్జన
శ్లాఘ్యత్వా త్సఫలశ్రమేణ భగవద్గీతాపదార్థప్రథా"

అను భగవద్గీతావ్యాఖ్యంత శ్లోకమునుబట్టియు, నరేశ్వరపరీక్షా ప్రకాశమను గ్రంథమందలి 'నారాయణకంఠ సూనురామకం' తేత్యాది వాక్యమునుబట్టియు, అవంతీవర్మ యాస్థానకవులలో ముక్తాకణకవినామము కనవచ్చుటనుబట్టియు, కాన్య కుబ్జనివాసి యగు నారాయణ పండితుని పుత్రుఁడును (సంతతివాఁడు) ముక్తాకణుని తమ్ముఁడును రాజానకోత్పలదేవునిశిష్యుఁడును భగవద్గీతావ్యాఖ్యాతయు నగురాజా నకరామకంఠుఁడే భట్టకల్లట కారికకు వ్యాఖ్యరచియించినట్లును, అవంతివర్మకాల మువాఁ డయినట్లును దెలియుచున్నది. కాని బుహ్లరుపండితుఁడు మాత్రము కారణము తెలుపకయే యితఁడు దశమశతాబ్దిలోనివాఁ డని వ్రాసెను.

ఇతని గురువైన యుత్పలదేవుఁడు ప్రత్యభిజ్ఞ యను గ్రంథము రచియించె నని తెలియవచ్చును. ఇతనిమఱియొకశిష్యుఁడైన రాజానకాభినవగుప్తుఁడు కాశ్మీర శైవదర్శనమైనత్రింశికకు,తత్త్వవివరణ మనువాఖ్య రచియించెను. ఇతఁడు గ్రంథావ తారికలో వ్రాసినశ్లోకములనుబట్టి యీక్రింది విషయము తెలియనయ్యెడి.

"కాశ్మీర పాలకుఁడైన యశస్కరనృపతిమంత్రియు బ్రాహ్మణోత్తముఁడు నగువల్లభునికి శౌరి యను పుత్రుఁడుదయించెను. శివధ్యానపరతంత్రుఁడైన యత నికి శంకరధ్యానార్చాపరిచింతనైకరసికుఁడైనకర్ణుఁ డనుకొడుకు పుట్టెను. అతఁ డాబాల్యముగా సుఖవిముఖుఁడై యౌవనమున విషయాసక్తుఁడు కాక సర్వదా శివతత్త్వజ్ఞానరతుఁడై సంసారనిర్మూలనవిమర్శనపటవి నాశ్రయించి శైవతత్త్వము బోధించుచుండెను. అతని యుపదేశములచే బవిత్రమైనకాశ్మీరమున కనేక బ్రాహ్మణులు వచ్చిరి. వారిలో నంతర్వేదినుండి వచ్చిన మాతృగుప్తనివంశమున జన్మించిన రాహగుప్తని పుత్రుఁడు చుఖలపండితుఁడు. సంసారవృత్తాంతవిముఖుఁ డైనయామహామహానిశిష్యుఁడ నే నభినవగుప్తుఁడను. నాయన్న యగు మనో రథగుప్తుఁడును శివశాస్త్రరసికుఁడై పదవాక్య ప్రమాణజ్ఞుఁడైన రామదేవపండితుఁ డును సంతోషింపఁ ద్రింశికాతత్త్వవివరణము రచియింపఁ బూనితిని"

దీనినిబట్టి ప్రత్యభిజ్ఞానామకమైన యీశైవము తొలుతఁ గాశ్మీరరాజ మంత్రివంశమున నుదయించిన దని స్పష్ట మగుచున్నది. ఈ యభినవగుప్తుఁడు

పరమార్థసార సంగ్రహము. స్వచ్ఛందనయము ననుమటి రెండు గ్రంథములు నిర్మించెను. మొదటిదానికి వితస్తాపురీనివాసుఁడగు రాజానకయోగరాజు వ్యాఖ్యవ్రాసెను. ఇవి గాక రాజానకక్షేమరాజపండితుఁ డీశ్వర ప్రత్యభిజ్ఞాహృదయ మను తత్త్వవిమర్శన గ్రంథమును స్వచ్ఛందోద్యోత మనుపేర స్వచ్ఛందనయవ్యాఖ్యను రచించెను. ఈపైగ్రంథకర్తల పేళ్ళనుబట్టి చూడఁగా రాజానకవంశమునకుఁ జేరిన వారే యెక్కువగా నీదర్శనమున శ్రద్ధ వహించి దీనివ్యాప్తికై పాటుపడి రని తోఁచుచున్నది. ఇట్లు వ్యాప్తమైన యీమతమందును గొందఱు మాహేశ్వరులు దోషము లెంచి రసేశ్వరమతము స్థాపించిరి.

"పరమేశ్వరతాదాత్మ్యవాది యైనశైవమునకును శరీరస్థితికాలమందే జీవన్ముక్తి యభిమత మైనట్లు తెలియుచున్నది గావున శరీరస్థైర్యమునకై పారదాది శబ్దవాచ్య మైనరస మావశ్యక" మనుచు రసేశ్వరమతదర్శనము వీరారంభించిరి. "జీవన్ముక్తి కోరునట్టియోగి ముందుగా దేహమును దివ్యముఁ గావించుకొనవలెను. దానికి హరగౌరీసంయోగజనిత మైనరసము ముఖ్యము. రస మీశ్వరబీజము, అభ్రకము గౌరీబీజము. ఈ రెంటిని గలిపి యథోక్తముగా సేవించువారికి మృత్యువు లేదు. దేవ దైత్య ముని మానవాదులలోఁ గొందఱు రససామర్థ్యమువల్లనే దివ్యదేహులై జీవన్ముక్తి నాశ్రయించిరి, మహేశ శుక్ర వాలఖిల్య గోవిందభగవత్పాదాచార్యాదు లట్టివారే." అనుచు రసేశ్వరసిద్ధాంతాది గ్రంథములు చాటుచున్నవి. "రసో వై సః రసం హ్యే వాయం లబ్ధ్వా నందీభవతి" అను తైత్తిరీయ శ్రుతి చెప్పినది సంసారదైన్యదుఃఖ తరణోపాయమైన యీరసమే యనుట సిద్ధము గావునఁ బరబ్రహ్మతుల్యమైన రసమును నిందింపరాదు." అనుచు రసహృదయాది గ్రంథములు ఘోషించుచున్నవి. కాశ్యాదులలో సర్వలింగముల నర్చించుటకన్న రసలింగార్చనమే శ్రేయస్కరము, భోగారోగ్యామృతప్రద మని మఱియొక కృతి సమర్థించుచున్నది. రసకల్పన విశేష మొకటి యున్నను, తక్కిన విషయములందిది ప్రత్యభిజ్ఞామతమును బోలియున్నది. ఇవి రెండును జీవేశ్వరైక్యవాదమున శాంకరమతమును సమీపించుచున్నవిగాని వేదోక్తకర్మాచరణము నివిప్రశంసింపవు.

పాణినీయదర్శనము :— పాణినికాత్యాయన పతంజలికృతములైన యష్టాధ్యాయీవార్తిక మహాభాష్యములే పాణినీయదర్శనము. ఇదే పరమపురుషార్థసాధన మని తదభినివిష్టుల మతము. దీనిని స్ఫోటవాద మందురు. ఇది ప్రాచీనవాదమే యనుటకు బాదరాయణులు దీనిని 'శబ్దఇతి చేన్నాతః ప్రభావా'దిత్యాది సూత్రమున[1]

---

1. బ్ర. సూ. 1. 3-28

గ్రహించుటయే నిదర్శనము. ఇట్లు సంప్రదాయసిద్ధమైన దీనిని హరికృతవాక్యప దీయము మొదలయిన యర్వాచీన గ్రంథములు బలపఱిచినవి. నికవయవము నిత్యము నైనస్ఫోట మనెడిశబ్దమే పరబ్రహ్మ మని యిది యిట్లు చెప్పెను.

"అనాదినిధనం బ్రహ్మ శబ్దత త్త్వం తదక్షరమ్
వివ ర్తతేఽర్థభావేన ప్రక్రియా జగతో యతః"

ఇ ట్లున్న పదునాఱుదర్శనముల సారాంశము గా నీశ్వరవిషయమున నేది యెట్లు చెప్పినదో, అదియంతయు నిచ్చట సంక్షేపించి చూతము.

ఈ శ్వ ర వా ద భే ద ము లు

చార్వాకమం దీశ్వరుఁడేలేఁడు. ఆర్హతమందు సర్వజ్ఞుఁడైన యర్హన్ముని యు, బౌద్ధమునందు సర్వజ్ఞుఁడైన గౌతమబుద్ధుఁడును దప్ప వేఱే యీశ్వరుఁ డనుకర్త లేఁడు. కాని, బుద్ధుని యుపదేశము లీశ్వరా స్తిత్వమున మూకీభావము వహించినవి కాని కంఠో క్తిగా నీశ్వరుఁడు లేఁ డన లే దని తన్మతరహస్యవేత్త లందురు. సాంఖ్యము జీవునికంటె వేఱే యొక పురుషుఁ డున్నాఁ డని యంగీకరింపదు. పూర్వ మీమాంస వేదో క్తకర్మకంటె నితర మేదియు ఫల మిచ్చునది లే దని చెప్పు చున్నది. అర్వాచీనులైన మీమాంసకవిశేషులు కొంద ఱీశ్వరుని భావించినను, ఈ మతమున నీశ్వరుఁ డనువాఁడు లేఁ డనియే స్పష్ట మగును. పాణినీయము పరా పశ్యన్తీ మధ్యమా వైఖరులలో, పరారూపశబ్దమే యీశ్వరుఁ డనును. అందుచే విస్పష్టముగా నైతే నేమి? అస్పష్టముగా నైతేనేమి? ఈ యాఱు మతములును వేద వేదా న్తప్రతిపాద్యుఁడైన పరమేశ్వరు నంగీకరింపని నిరీశ్వరము లని తేలుచున్నది.

రామానుజీయము, జీవనియంతయై జీవాంతర్యామియై జీవకృతకర్మముల కర్తయైన ఫల మిచ్చు నీశ్వరుఁడు జీవునికంటె వేఱుగా నున్నాఁ డని విశ్వసించును. నైయాయికము వైశేషికము మాధ్వము పాశుపతము శైవము ప్రత్యభిజ్ఞ రసేశ్వ రము నను నేడును, ఈశ్వరుఁ డున్నాఁడు కాని, అతఁడు జగత్తున కుపాదానకార ణము కాఁడు, కేవలము నిమిత్తకారణ మని నమ్ముచున్నవి. కాని పాశుపతమును బ్రత్యభిజ్ఞయు నీశ్వరునికిఁ గర్మాపేక్షిత్వ మంగీకరింపవు. తక్కినయైదును, కర్మసా పేక్షుఁ డగుచునే యీశ్వరుఁడు జగత్తు నిర్మించుచున్నాఁ డని చెప్పును. అయినా, మొత్త మీయేడును జీవుఁ డీశ్వరునికంటె వే ఱని విశ్వసించినవి, అందుచే నివి ద్వైతము లనుట విదితము, విశిష్టాద్వైత మనెడి రామానుజీయమును, ఈశ్వర

సారూప్య మంగీకరించి ద్వైతమే యగుచున్నది. జగత్తున కీశ్వరుడు నిమిత్తకారణ ముపాదానకారణము గూడ గా డనుయోగమును జీవునికి వేఱుగా నతడుండె నని యంగీకరించుటంబట్టి ద్వైతమే యగుచున్నది. దీనిని బట్టి పైతొమ్మిది మతములును సేశ్వరములు ద్వైతములు నని తేలినది. నిరీశ్వరము లాఁటే గావున సేశ్వరము లైన తొమ్మిదియు నీశ్వరాస్తిత్వవాదమున గెలిచిన వనవచ్చును గాని, మొత్త మీ పదియేనింటి నద్వైత మెట్లు గెలుచు నని యిచ్చట సంశయింప బనిలేదు.

"పరమార్థ దృష్టిలో నిర్విశేష నిర్లిప్త నిర్గుణుడైన పరమాత్మ యొక్కడే యున్నాడు. అతనికి వేఱేమియు లేదు. వ్యవహారదృష్టిలో మాయోపాధి విశిష్టుడైన యాపరమాత్మ, స్వప్రాధాన్యమున జగత్తునకు నిమిత్తకారణమును మాయా ప్రాధాన్యమున నుపాదానకారణము నగుచున్నాడు. మాయాశ్రితుడై శరీరోపాధివిశిష్టుడై జీవాత్మ యనబడునతడే విజ్ఞానమున స్వస్వరూప మెఱిగి బంధ విముక్తుడగుచున్నాడు. అదే ముక్తి యనబడును" అని సర్వమత విమర్శన పూర్వకముగా నఖిలమతసారముగా సత్యము బయట బెట్టిన యద్వైత సౌధమున కితరమతము లన్నియు మెట్లు గాని వేఱుగావు. సముద్రజల మావిరియై పై కెగసి మేఘమై వర్షరూపమున భూమిపై బడి నదీసంజ్ఞ చెందుచున్నది. ఆనదియే మరల సముద్రమునబడి సముద్రమే యగుచున్నది. అట్లే జీవుని విషయమును, దీనినే మహిమ్నస్తోత్ర మిట్లు వర్ణించినది.

"త్రయీ సాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవ మితి
ప్రభిన్నే ప్రస్థానే పర మిద మదః పథ్య మితిచ
రుచీనాం వైచిత్ర్యా దృజుకుటిలనానాపథ జుషాం
నృణా మేకో గమ్య స్త్వ మసి పయసా మర్ణవ ఇవ"

శుక్తియందు రజతమును మరుమరీచికలయందు జలము నెట్లాభాసించు చున్నవో, పరమాత్మయందు జగము నట్లాభాసించుచున్నది గాని సత్యముకాదు. ఘటాకాశము మహాకాశమున కెట్లు భిన్నము కాదో, అట్లే జీవాత్మయుఁ బరమాత్మకు వేఱుకాదు. అనునదియే దీనితత్త్వము.

"అఖిలవేదా స్తవాక్యసమన్వయంబు, సకలమతభేదవా దైక్య సాధనంబు,
నైనయద్వైతమును దెల్పు నఖిలగురుఁడు, శంకరాచార్యులకు నమస్కారశతము.
ఆత్మత త్త్వంబుగాంచ మహానుభావు, లెంద తెన్నేని మార్గంబు నెఱుఁగఁజేసి,
రైన నవియెల్ల నెప్పటికైనఁ దుదకు, ఘనతమా ద్వైతమార్గంబు కలసితీరు.
అపరిణామియుసన్మయుఁ డవ్యయుండు, నై నపరమాత్మునివివర్తమగునుగాని,
కానవచ్చెడి జగము నిక్కంబుగాదు, తలఁప జీవేశ్వరులకు భేదంబులేదు."

ఇఁక దర్శనముల కంజలి ఘటించి తక్కిన శాస్త్రములు పరిశీలింతము.

ఇది, శ్రీమంథా చెన్నయశాస్త్రి గురువర కరుణాధీతోత్తర మీమాంసా
దర్శనుండును, బ్రహ్మసూత్రార్థదీపికారజోఽనస్తరవివాహ సంస్కృత
భాషాస్వరూపాది సంస్కృత గ్రంథక ర్తయునైన మల్లాది
సూర్యనారాయణశాస్త్రి రచియించిన సంస్కృత
వాఙ్మయ చరిత్ర ద్వితీయభాగమగు
లౌకిక వాఙ్మయ చరిత్ర యందు
చతుర్థాధ్యాయము.

పఞ్చమాధ్యాయము

శాస్త్రములు

వ్యాకరణములు :— ప్రాతిశాఖ్య లను పేరుగల కేవలవేదవ్యాకరణములను గూర్చి యీ చరిత్రము ప్రథమభాగమునఁ జదివియున్నాము. ఇపుడు ప్రధానముగా లౌకిక శబ్దముల కనుశాసనములయిన వ్యాకరణ గ్రంథములనుగూర్చి ప్రసంగింతము. శబ్దశాస్త్రకర్తలుగా నెనమండుగురు ప్రసిద్ధి కెక్కియున్నారు. పోపదేవునికవికల్ప ద్రుమ మనెడి ధాతుపాఠమునందు వారిని దెలుపు శ్లోక మిట్లున్నది.

"ఇన్ద్రశ్చన్ద్రఃకాశకృత్స్నాపిశలీ శాకటాయనః
పాణి న్యమర జైనేన్ద్రాజయ న్త్యష్టాదిశాబ్దికాఃʺ

వీరిలో నింద్రుఁడు శాకటాయనమునఁ బేర్కొనఁబడెనుగాని, అతని వ్యాకరణ మిపుడు కనరాదు. చంద్రుఁడు పూర్వ వ్యాకరణములఁ గనరాఁడు కాని, చాంద్ర వ్యాకరణ మున్నది. ఆపిశలి కాశకృత్స్న లష్టాధ్యాయిలోఁ గనవత్తురు. వారి గ్రంథములు లేవు. అమరుఁడు నామలింగాను శాదిసనమను శబ్దకోశమునుబట్టి, పైశ్లోకములోని శాబ్దికులలోఁ జేరెనేమో ! అది గాకున్న, నమరకృత వ్యాకరణ మెందును గనరాదు. జైనేంద్ర వ్యాకరణము ముద్రితమై యున్నది. పైశ్లోకము వీరిని మాత్రమే పేర్కొన్నది గాని, శాకటాయనమున నుదాహృతులైన - ఆర్య వజ్రిఁడు—సిద్ధనందియు, పాణినీయమునఁ బేర్కొన బడిన— శాకల్య - గార్గ్య - గాలవ - కాశ్యప - స్ఫోటాయన - చాక్రవర్మణ - భారద్వాజ - ప్రభృతులును ప్రాచీన శాబ్దికులే. వారి మతములును వైవ్యాకరణములం దుదాహృతము లైయున్నవి. కాని, వారి గ్రంథములు లేవు. పూర్వోక్త వ్యాకరణములు గాక, అర్వాచీనము లైన కాతంత్ర సారస్వత వ్యాకరణములును లోకమునఁ గలవు. దీనిని బట్టి శబ్ద శాస్త్రము కొన్నివేల సంవత్సరములుగా భరతఖండమున బహుముఖముల వ్యాపించి వచ్చుచున్నదని తెలియఁగలదు. ఇఁక లభించిన శాకటాయనాదుల యుదంతము—

శాకటాయనము :— శబ్దానుశాసన మనఁబడు దీని కర్తయగు శాకటాయనుఁడు జైనాచార్యుఁడైన మహా పండితుఁడనియు, క్రీ. పూ. తొమ్మిదవ శతాబ్ది

లోనివాఁడైయుండు ననియు నార్హత దర్శన సందర్భమునఁ జదివి యున్నాము. ఈ వ్యాకరణమునఁ దక్కిన యెల్లవిషయములుండియు, స్వరవైదికవిషయములులేక పోవుటకూడ నితఁడు తప్పక జైనుఁడని వెనుకఁ జూపిన కారణములకుఁ దోడ్పడు చున్నది. ఇది సత్యము కావుననే, సర్వలక్షణ సంపూర్ణమైన యీ వ్యాకరణము పుట్టుకలోనే బ్రాహ్మణ సంఘ బహిష్కృతమై మూలమూలల నణఁగి పోవుటయు, తరువాత దీనిని జూచి యింతకన్న మనోహరరూపముతోఁ బయలుదేఱిన పాణినీయము వాయు వేగమున దేశము నలుఁగడల వ్యాపించుటయు. సంభవించె ననివిశ్వసింప వచ్చును. అయిన నిదికూడ జైనమత మభివృద్ధిలోనున్న కాలమున జైన సంఘమందు మాత్రము పఠనపాఠ వ్యవహారము గాంచకపోలేదు. ఇందుకు దీని వ్యాఖ్యాత లందఱు నించుమించుగా జైన పండితు లగుటయే నిదర్శనము. ఈ విషయముగూడ మన విశ్వాసమును స్థిరపఱుచుచున్న దనుటకు సందేహము లేదు. జైన మత మణఁగి పోయిన నాఁటినుండియు ననఁగా సుమారు వెయ్యేండ్లుగా నేమాత్రము పరిచారము లేక యిది యందందు పుస్తకాలయములలో నిద్రించుచు, మొన్న మొన్న ముద్రణవశమున మరల లోకముకంటఁ బడినది. అయిన నేమి లాభము ? స్థితి మాఱీనను గతి యట్లే యున్నది. ఇందుకుఁ బాణినీయము సహస్ర ముఖముల విజృంభించుటయే కారణము.

శాకటాయనకృతి చతురధ్యాయి. ఇందలి సూత్రములు, ౩౭౩౬. దీనికి సూత్రపాఠ క్రమము ననుసరించి కాశికావృత్తివంటి యయోఘవృత్తియు, చింతామణి యను లఘువృత్తియు, వ్యాఖ్యలుగా నుదయించినవి. ఇం దమోఘవృత్తికి న్యాస మను వ్యాఖ్యానమున, చింతామణికి మణిప్రకాశిక యను నదియుఁ దరువాతఁ బుట్టినవి. అటు పిదప సిద్ధాన్తకౌముదివంటి ప్రక్రియా సంగ్రహమును, లఘుకౌముది వంటి రూపసిద్ధియు నుత్పన్నము లైనవి. వీనిలో నభయచంద్రసూరికృత మైన ప్రక్రియా సంగ్రహముతో నీ వ్యాకరణము సర్వాంగ సుందరముగాఁ దొలుత, క్రీ. పూ. ౧౮౯౩ లోఁ బ్రకటింపఁబడినది[1]. ౧౯౨౧ లో, యక్షవర్మకృత చింతామణితో, కాశీపురమునఁ బ్రకటిత మైనది[2]. సూత్రపాఠము రెంటియందును గలదుగాని, రెండవదానిలో గణపాఠధాతుపాఠములు గూడఁ గలవు. ఇందలి ధాతువులు ౮౭౦౦. పాణినిధాతుపాఠమున సుమారు ౯౯౦౦. ఇంతే భేదము. ధాతువులును, వాని క్రమమును, అర్థములును, చాలవఱకిందున్నట్లే యందున్నవి.

1: ప్రకాశకుఁడు Guston oppert చెన్నపురి ప్రెసిడెన్సీ కాలేజీ సంస్కృతాధ్యాపకుఁడు.
2. ప్రకాశకుఁడు డాక్టరు జగన్నాథ పరిసాదు.

ఏధి - ఏధ - అనురీతి నిందలి యికారాంతములు కొన్ని, అకారాంతములుగా నందు కనఁబడును. కొన్నియర్థములిందలి వందు కొంచెము మాఱినవి. అంతేకాని, ఇందలి ధాతుపాఠమునందలి ధాతుపాఠము నెదుటఁ బెట్టుకొని సరిచూచువారికి గణింపఁ దగిన భేదమే కనఁబడదు. దీనినిబట్టి పాణినీయధాతుపాఠముగా మనము చదువు చున్నది శాకటాయన ధాతుపాఠమే యని తెలియనగును. అందుకే, పాణిన్యా చార్యు లీమాట చెప్పకపోయినను, భగత్పతంజలి, వైయాకరణు లందఱికిని నామము ధాతుజన్య మని చెప్పినవాఁడు శాకటాయనుఁడే యని చెప్పుచు; ధాతుపాఠము శాకటాయనోపజ్ఞ మనుభావము సూచించియున్నాఁడు [1]. మఱియు నిందలి సూత్రపాఠములోని ౭౨ సూత్రములు సరిగా నట్లే యష్టాధ్యాయిలోఁ బఠితములైనవి[2]. సుమారు రెండువంద లించుక భేదముతో నందున్నవి. ఇంక గణపాఠములో నిందున్నశబ్దజాలమెంతేని యందు కనఁబడును. ఇందలి 'అఇఉణ్' ఇత్యాది త్రయోదశ సూత్రములే చిన్న చిన్న మార్పులతో నందు ప్రత్యాహార సూత్రములనుపేరఁ బదునాలుగైనవి. ఇంతయేల? దీనిని జక్కఁగాఁజూచి బయలు దేఱిన దగుటచే సూత్రసన్నివేశము విషయప్రదర్శనము మొద లగున వష్టాధ్యా యిలో సులభపద్ధతి ననుసరించినట్లు కనఁబడును గాని, దాని కంతకును మార్గదర్శ కము శాకటాయనమే యనుటకు సంశయము కలుగఁబోదు. వార్తికకారవరరుచి తన ప్రాతిశాఖ్యమునఁ బెక్కుచోట్ల శాకటాయనమతము పేర్కొనియుండుటకూడ దీని గొప్పతనమును దెల్పును. ఇట్లిదియును, చూచి చెప్పెనో లేక కర్ణాకర్ణికగా విని చెప్పెనో, అమోఘవృత్తికారుఁడు చెప్పినట్లు[3] మూఁడధ్యాయముల కాశకృత్స్న వ్యాకరణమును, ఎనిమిదధ్యాయములయాపిశలి వ్యాకరణమును, పూర్వ మున్నను, గార్గ్య శాకల్య భారద్వాజాదులు వ్యాకరణ కర్తలుగాఁ దెలియవచ్చు చున్నను, వ్యాకరణనిర్మాణయశస్సు భగవత్పాణినికి దక్కినది. అందు కతఁడర్హుఁ డనుటకు సందేహము లేదు గాని, ఈ విషయమున శాకటాయనుఁడు గూడ మఱువఁ దగిన వాఁడు కాఁడు.

శాకటాయన సూత్రపాఠమందలి యన్ని సూత్రములకును, చింతామణిలో నర్థము కనఁబడుచున్నది. ప్రక్రియా సంగ్రహములో సుమారు వేయి సూత్రముల

---

1. ఉణాదయో బహులమ్. అష్టా. 3. 3-1, భాష్యమున—

2. శాక. 1. 2-187, 189, 190 — పాణి. 7. 2-94, 95, 96. ఇత్యాదులు.

3. ''అష్టకాఆపిశలపాణినీయాః త్రికాః కాశకృత్స్నాః చతుష్కాశ్శాకటాయనీయాః''

కర్థము కనరాదు. ఆపర్టుపండితుఁ డాసూత్రములకు గుర్తుపెట్టి విడిచెను గాని కారణ మేమియుఁ జెప్పలేదు. పరిశీలింపఁగా లఘువృత్తి యైన చింతామణి పెద్దది యైన యమోఘవృత్తికి [1] సంగ్రహ మని యక్షవర్మ మాటలవల్లనే విశదమగు చున్నది [2]. అట్టిలఘువృత్తియందే సూత్రపాఠములోని సకల సూత్రముల కర్థము కనవచ్చుచుండ గురువృత్తియం దుండు ననుటకు సంశయ మేమి? అం దున్న యాసూత్రములు శాకటాయనునివి గాక మఱెవరి వగును? కావున, బ్రక్రియా సంగ్రహ మనెడినామము సార్థక మగునట్లుగా, అభయచంద్రసూరి గ్రంథవిస్తర భీతిచే, గొన్ని సూత్రముల కర్థముల్రాయక విడిచెనని యూహింపవలసి యున్నది. లేదా, అతనికి దొరకిన సూత్రపాఠ మసమగ్రమైన దైనఁ గావచ్చును. ఇది యిట్లుండ, ఉణాది సూత్రములు శాకటాయనుఁడు రచియించినట్లును, వాని కుజ్జ్వల దత్తుఁడు మాధవుఁడు మొదలగు వైయాకరణులు టీకలు వ్రాసినట్లును దెలియు చున్నది. దీనిని, చింతామణి కర్తయగు యక్షవర్మ, అవతారికలో నిట్లు ధ్రువ పఱుచుచున్నాఁడు.

"ఇంద్రచంద్రాదిభి శ్శాబ్దై ర్యదుక్తం శబ్దలక్షణమ్,
త ది హాస్తి సమస్తం చ య న్నే హా స్తి న తత్, క్వచిత్
గణధాతుపాఠయో ర్గణధాతూన్, లిఙ్గానుశాసనే లిఙ్గగతమ్,
ఉణాదికా నుణాదౌ శేషం నిశ్శేష మత్రివృత్తౌ విద్యాత్"

ఇ ట్లితఁడు కంతోక్తిగాఁ జెప్పినను, గ్రంథవిస్తర భీతిని గాఁబోలును, ప్రకా శకు లుణాదిభాగము ముద్రింపక పోవుటచే సరిచూచుట కవి లభించినవి కావు. అయినను, సూత్రకర్త యుణాది సూత్రములు గూడ రచియించె ననుట సత్యము. దీనికిఁ దోడుగాఁ బాణిన్యాచార్యు లుణాది సూత్రములు నిర్మింప లేదని ప్రతీతి యొకటి యున్నది. 'ఉణాదయో బహులమ్' అను సూత్రమునకు భాష్యము వ్రాయు సందర్భమందే భగవత్పతంజలి, నామము ధాతుజన్య మని తొలుతఁ జెప్పినవాఁడు

---

1. ఆపర్టుపండితుఁ డమోఘవృత్తిని రెండవ సంపుటముగాఁ బ్రకటింపఁదలఁచితి నని వ్రాసెను గాని, ఆభాగ్యము భాషకుఁ బట్టినది కాదు. అం దన్ని సూత్రముల కర్థ ముండుటచేతనే, ఆపర్టుపండితుఁడు సంశయింప లే దని తోఁచుచున్నది.
2. యస్య శబ్దానుశాసనే-తస్యాతిమహతీం వృత్తిం సంహృ త్యేయం లఘీయసీ, సంపూర్ణ లక్షణా వృత్తి ర్వక్ష్యతే యక్షవర్మణా.

శాకటాయనుఁ డని కావించిన ప్రశంస కనఁబడుచున్నది. దీని నంతను బట్టి చూడఁగా, సిద్ధాంతకౌముదిలో ముద్రితము లైన యైదు పాదముల యుణాది సూత్రములు శాకటాయన కృతములే యని విశ్వసింపవలసి యున్నది. అయిన నీ విషయ మింకను విచారణీయము.

కాశీప్రతిలో, జైనవర్ధమాన స్తవాదికముతోడి నాలుగు శ్లోకములు శాకటాయనకృతములుగాఁ గనవచ్చు చున్నవి గాని, అవి వ్యాఖ్యాతవని తోఁచుచున్నది. అందొక శ్లోకము—సంజ్ఞ—నియమము—అపవాదము — విధి—పరిభాష — అతిదేశము—నిషేధము—అధికారము—నిత్యము — వికల్పము—అనునవి శబ్దానుశాసన సూత్రముల పదిగతులని తెలుపుచున్నది. ఇట్లు సర్వలక్షణ సంపూర్ణమైన దీనిమహత్త్వమును దెల్పు చింతామణిస్తవ మిది.

"సర్వశాస్త్రాబ్ధిం బుద్ధి మన్దరేణ ప్రమథ్య యః,
సయశశ్శ్రి సముద్రధే విశ్వం వ్యాకరణామృతమ్,
స్వల్పగ్రన్థం సుఖోపాయం సంపూర్ణం యదుపక్రమమ్,
శబ్దానుశాసనం సార్వ మర్హచ్ఛాసనవ త్పరమ్"

పాణినీయము:—ఖండ ఖండాంతరములందు ప్రసిద్ధమై జగ మెఱిఁగిన బ్రాహ్మణుఁడైన యీవ్యాకరణమును గూర్చి విశేషించి వ్రాయవలసిన పనిలేదు. తనకుఁ బూర్వ మున్న మహావైయాకరణుల మతములనుగూడ గ్రహించి లౌకిక శబ్దజాలమునకును వైదిక శబ్దములకుఁ గూడ ననుశాసనమైన యీవ్యాకరణము పాణిన్యుపజ్ఞమై పాణినీయ మన్న పేరుగాంచినను, పాణిని కాత్యాయన పతంజలి మునులు ముగ్గురుకూడ దీనికిఁ గారకు లగుదు రనుట సుప్రసిద్ధము. ఇందు, పాణిని కృతము లైన యష్టాధ్యాయీ సూత్రములు ౩౯౯౧. అందలి లోపములను బూరించిన వరరుచి వార్తికములు ౧౪౬. వీనిమీఁద లేచిన దివ్యసౌధము మహాభాష్యము. అందు విధిరూపము లైన యిష్టులును నిషేధరూపము లైన యనిష్టులును వందల కొలఁదిగా నున్నవి. అవియును దరువాతి వ్యాఖ్యాతలకు సూత్రవార్తికముల వలెనే ప్రమాణము లైనవి. పాణిని క్రీ. పూ. ౭౦౦ లకుఁ బైవాఁడనియు, వరరుచి కాత్యాయనుఁడు ౫౦౦ లకుఁ బైవాఁడనియు, పతంజలి ౩౫౦ ప్రాంతమువాఁడనియు, ప్రథమ భాగమందు నిందునుగూడఁ బెక్కుచోట్లఁ జదివియున్నాము గావున నిఁక వీరికాలముం గూర్చి చర్చింపఁ బనిలేదు. అయిన నించుక—

పండిత భాష్యాచార్యులు పతంజలి క్రీ. పూ. తప్పక దశమ శతాబ్దిలోనివాఁడని వ్రాసిరి [1]. మహామహోపాధ్యాయ శివదత్త శర్మగారు రాజతరంగిణీ విష్ణువాయు పురాణములలోని పుష్పమిత్ర ప్రశంసగల శ్లోకములను బరిశీలించి చంద్రగుప్త పుష్పమిత్ర సభలను బేర్కొన్న పతంజలి క్రీ. పూ. ౬౦౦ ప్రాంతమువాఁడని నిరూపించిరి [2]. చంద్రగుప్తుఁడు క్రీ. పూ. ౩౨౧ లో సింహాసన మెక్కెను గావున నతనిని బేర్కొన్న పతంజలి యంతకుఁ దరువాతివాఁడై యుండునని కొందఱనిరి. పాశ్చాత్యులు కొందఱు క్రీ. పూ. ౧౫౦ ప్రాంతము వాఁడనిరి. ఎట్లయినను సరియైన కాల మింతవఱకుఁ దెలియరాలే దనుట స్పష్టము. కాని, రాజతరంగిణినిబట్టి చూచినను, శాక్యసింహుని తరువాత ౧౫౦ సంవత్సరముల కనఁగా, క్రీ. పూ. ౩౩౬లో రాజైన యభిమన్యుఁడు పతంజలి మహాభాష్య పుస్తకమును గాశ్మీరమునకుఁ దెప్పించినట్లు తెలియుచున్నది గావున [3]. మన మింతకు మున్ను తలఁచినట్లు మహాభాష్యము ౩౫౦ ప్రాంతమునఁ బుట్టిన దనుట కవరోధ మేమియు లేదు. ఇట్లయినచోఁ బూర్వోక్తము లైన పాణిని కాత్యాయన గౌతమబుద్ధాదుల కాలములకును గణింపఁదగిన విరోధము సంభవింపదు. ఇఁక హరచరిత చింతామణ్యాదులు [4], వర్ణించిన మునిత్రయచరిత మతిశయోక్తి భూయిష్ఠముగా నున్నను, అందలి కొన్ని విషయములు సంప్రదాయ సిద్ధములు గాఁ గనవచ్చు చున్నవి గావునఁ బాఠక రంజనమునకై వాని నిందు చూపుచున్నాను.

"ఇపుడు లాహోరనఁ బడుచున్న 'శలాతుర' మను గ్రామము పాణిని జన్మ భూమి. దాక్షీశలంకు లితని తల్లిదండ్రులు. ఇతనిపే రాహికుఁడు. పాణిని యనునది

---

1. The Age of Patanjali, P. 33.
2. బొంబాయి ప్రతి 1917. మహాభాష్య పీఠిక. దీని కాధారము.
"శతేషు షట్సు సార్ధేషు త్ర్యధికేషు చ భూతలే, కలే ర్గతేషు వర్షాణా మభవన్ కురు పాండవాః" రాజతరంగిణి 1-51. దీనియర్థమున మతభేదము లున్నవి — 653 అనియు — 903 — అనియు.
3. తదా భగవతః శాక్యసింహస్య పరనిర్వృతేః, అస్మిఞ్ మహీలోకధాతౌ సార్ధం వర్ష శతం హ్యగాత్, పరార్ధ్యవిభవం శ్రీమా నభిమన్యుపురం వ్యధాత్, ప్రవర్తితం మహాభాష్యం స్వంచ వ్యాకరణం కృతమ్" ఇత్యాది. రాజత. ౧. ౧౭౧—౧౭౬. కలియుగమున శాక్యసింహ నిర్వాణకాలము ౩౬౧౫. అనఁగాఁ క్రీ. పూ. ౪౮౬ అగుచున్నది. ఈ సమయమును గొందఱు చూపిరి.
4. బయభ్రభవిరచితమైన హరచింతామణిలోని 27 వ, సర్గ శబ్దశాస్త్రావతారమును వర్ణించినది. చూ. నవాహ్నికభాష్యము. శివదత్తశర్మగారి పీఠిక.

గోత్రనామము. ఇతఁడు నందరాజ రాజధానియగు పాటలీపుత్రమున నివసించిన శంకరస్వామికిఁ బుత్రుఁడును, పూర్వోత్తర మీమాంసా సూత్రములకు వృత్తులు రచియించిన విద్వాంసుఁడు నైన యుపవర్షుని జ్యేష్ఠ సోదరుఁడగు వర్షోపాధ్యాయుని ప్రియశిష్యుఁడు. కౌశాంబీ నివాసియు వసుదత్తా సోమదత్తుల తనయుఁడును, కాత్యాయన గోత్రుఁడును శ్రుతధర నామాంతరుఁడు నగువరరుచియు; వేతసీ తీర్థవాసుఁడును నందినీ కరంబవాడవుల కొడుకును వ్యాడిగోత్ర సంభూతుఁడై వ్యాడి యను పేరఁ బిలువఁబడు వాఁడును పాణినికి సతీర్థ్యులైన వర్షోపాధ్యాయుని శిష్యులు [1]. వారిలో వరరుచి పాణినీయ వార్తికకారుఁడు. పాణినికి మేనత్త కొడుకైన వ్యాడి, పాణిని సూత్రములకు లక్షశ్లోకాత్మకమైన సంగ్రహ మనెడి వ్యాఖ్యానము రచియించెను [2]. తరువాత, కుణి మొదలగు కొందఱాచార్యు లష్టాధ్యాయికి వృత్తులు నిర్మించిరి [3]. అవియును సంపూర్ణవ్యాఖ్యలు గాకపోవుట యెఱింగి భగవత్పతంజలి, పాణినిసూత్ర వ్యాఖ్యగా మహాభాష్యము నిర్మించెను."

మహాభాష్యమునకు బహువ్యాఖ్యలుదయించినవి. అందలి కొన్నిటి కాలమజ్ఞేయముగా నున్నది. కొన్నిటికర్తలు తెలియ రాకున్నారు. కొన్నిటి నామములు గూడఁ దెలియకున్నవి. ఐనను, లభించిన యాధారములను బట్టి వానివిషయము సాధ్యమైనంత తెలిసికొందము.

భర్తృహరిపేరు జగత్ప్రసిద్ధము. తక్కిన యన్నిటికంటె నితనికీర్తికి మూల కారణము సుభాషితత్రిశతి. ఈ మహనీయుఁడు పాణినీయమున నపారపరిశ్రమ చేసి. పాతంజలమునకు మహాభాష్యత్రిపది మహాభాష్యదీపిక యనుపేళ్ళ రెండు వ్యాఖ్యలను, సాంగవైయాకరణసిద్ధాంతనిరూపణ మనఁబడు కారికాత్మకమైన వాక్యపదీయమును నిర్మించి, యంతటితోఁ దనిని తీఱక లక్ష్యలక్షణాత్మకముగా శ్రీరామ కథాశ్రయమైన భట్టికావ్యము రచియించెను. ఇతని వ్యాకరణ గ్రంథము లవలోకించి వాని ననుసరించి మహాభాష్యమునకుఁ బ్రదీపవ్యాఖ్య రచియించిన కైయటుఁ డవతారికలో నిట్లు చెప్పియున్నాఁడు.

---

1. 2. ఈ విషయములు సందిగ్ధములు. సంగ్రహము పే రెవ్వరు నెత్తలేదు.

3. కుణి మొదలగువారి కొన్ని వృత్తులను, కైయటనాగేశాదులు స్మరించిరి.

"భాష్యాబ్ధిః క్వాఽతిగమ్భీరః క్వాఽహం మన్దమతి స్తతః
భ్రాత్రాణా ముపహాస్యత్వం యాస్యామి పిశునాత్మనామ్,
తథాపి హరిబద్ధేన సారేణ గ్రన్థసేతునా
క్రమమాణః శనైః పారం తస్య ప్రాప్తాస్మి పఙ్గువత్"

కాశ్మీర రాజగు ముక్తాపీడుని మంత్రియైన లక్ష్మణుని వంశములోని వాఁడును భూపతిరాజు పుత్రుఁడునైన హేలరాజు హేలరాజీయ మను పేర వాక్యపదీయమునకు వ్యాఖ్య వ్రాయుచు, అవతారికలో భర్తృహరి నిట్లు స్తుతించి యున్నాఁడు.

"త్రైలోక్యగామినీ యేన త్రికాణ్డీ త్రిపదీ కృతా,
తస్మై సమస్తవిద్యా శ్రీకాన్తాయ హరయే నమః!
సూక్తిశ్రియః స్ఫుటా ఏతా జయన్తి జగతాం గురోః,
హరేర్భాష్యాబ్ధిపీయూషచ్ఛటాచ్ఛురితవిగ్రహాः"

ఇందలి హరిశబ్దము భర్తృహరినామైక దేశ మనుట వైయాకరణలోక ప్రసిద్ధము. దీనినిబట్టి కైయట హేలరాజులవంటి మహావిద్వాంసుల స్తుతికిఁ బాత్రము లై వారికి సహాయము లైనట్లు తెలియవచ్చెడి భర్తృహరి వ్యాఖ్యలు తరువాత మఱుఁగు పడిపోయిన వనుట మిక్కిలి విచారకరము. అట్టి యాతని కాలమును గూర్చియు భట్టి కావ్యకర్తృత్వమును గూర్చియు మతభేదములు కలవు. వాని నలంకారశాస్త్ర సందర్భమునఁ బరిశీలింతము—మహాభాష్యమున కిట్లు తెలియవచ్చిన మూఁడు వ్యాఖ్యలు గాక, నారాయణశేషుని ప్రకాశమును, కృష్ణాత్మజ నారాయణశేషుని సూక్తి సారమును, జీవదేవపుత్ర నృసింహుని మఱియొక సూక్తిసారమును, మురారి పుత్రలక్ష్మణుని యాదర్శమును, శివరామేంద్రసరస్వతి సిద్ధాంతరత్నప్రకాశమును, సదాశివుని గూఢార్థ దర్శినియు, వినవచ్చు చున్నవి. ఇట్లు మహా భాష్యమునకుఁ బది వ్యాఖ్యానము లుదయించినను, కైయటుని ప్రదీపమే లోకమున బహువ్యాప్తిని గాంచిన దనుట సుప్రసిద్ధము.

కైయటులును ఉవటులును, ఇద్దఱు చొప్పున వాఙ్మయమునఁ గనవచ్చుటచే, ప్రదీపకర్త యగు కైయటుని కాలమును గూర్చి పరిశోధకులు సందేహించుట కలదు. కాని యితఁడు క్రీ. శ. ౧౦౭౦—౧౧౪౦ నడుమ వాఁడని నిశ్చయింపవచ్చును [1].

---

1. చూ. మదీయ సంస్కృత కవిజీవితము. మమ్మటచరిత్ర. పుటలు 200, 201. ప్ర. ముద్ర.

ఈకైయటుఁడు జైయటపుత్రుఁడు కాశ్మీర దేశీయుఁడు మమ్మటుని తమ్ముఁడు ఉవ్వటుని యన్న. ఈ విషయము భీమసేన పండితుని మమ్మట కావ్యప్రకాశ వ్యాఖ్యలో నిట్లున్నది.

"అయం మమ్మటః కాశ్మీరదేశీయో జైయటపుత్రః వారణాసీ మాగ త్యాధీతశాస్త్రః, అస్యచ మమ్మటస్య పతంజలి ప్రణీత మహాభాష్యటీకా కర్తా కైయటః, వేదచతుష్టయ భాష్యకర్తా ఉవటాపరనామా జౌవటశ్చేతిద్వా వపి కనిష్ఠ భ్రాతరౌ"

ఈ భీమసేనుఁడు క్రీ. ౧౭౨౨ లోని వాఁడు. ఇతఁడు పై మాటలు వినికినిబట్టి వ్రాసినవిగాని గ్రంథాంతరములు పరిశీలించి వ్రాసినవి కావు. అందుచేఁ దక్కినది సరియైనను, కైయట సోదరుఁడైన ఉవటుఁడు వేదచతుష్టయ భాష్యకర్త యను మాట మాత్రము పొరపాటైనది. ఈ విశేషణము నితఁడు వేయుటచేఁ గైయట మమ్మటకాల నిరూపణము విమర్శకులకుఁ గష్టమైనది. ఈ యువటుఁడు గూడ గొప్ప పండితుఁడై గ్రంథములు రచియించి యుండవచ్చును గాని, ఋగాదివేదముల ప్రాతిశాఖ్యభాష్యాదులు రచియించిన వాఁడితఁడు కాఁడు. అతఁడు వజ్రటపుత్రుఁడు, అవంతీపుర నివాసుఁడు, భోజమహారాజు కాలములోని వాఁడు [1].

"ఆనన్ద పురవాస్తవ్య వజ్రిటాఖ్యస్య సూనునా....
మంత్రభాష్య మిదం చక్రే భోజేరాజ్యం పశాసతి"

కావున భోజమహారాజునకుఁ బరుఁడును, కావ్య ప్రకాశమునకు సంకేతాఖ్య వ్యాఖ్య వ్రాసిన చూణిక్య చంఁదునికి (క్రీ. ౧౧౬౦) పూర్వుఁడు నైనమమ్మటభట్టునకు సోదరుఁడైన మహాభాష్యప్రదీప కర్తయగు కైయటుఁడు [2]. క్రీ. శ. ౧౦౭౦-౧౧౪౦ నడిమి వాఁడనుట విశ్వసనీయము. ఇతని ప్రదీపమునకు, అనంతభట్టు—ఈశ్వరా నందుఁడు — నారాయణుఁడు — అను పండితులు వేఱువేఱుగా వేఱుకాలములందు ప్రదీపవివరణ మనుపేర వ్యాఖ్యలు వ్రాసిరి. హరిరాముఁ డను మఱియొక విద్వాం సుఁడు ప్రదీపటీక యనుపేరను, నాగేశభట్టు ప్రదీపోద్యోతమను పేరను వ్యాఖ్యలు రచించిరి వీనిలో నుద్యోతము మాత్రమే వ్యాప్తికి వచ్చినది. ఈ నాగేశభట్టు సతీ

---

1. చూ. సం. వా. చ. ప్ర. 103, 279, 278, 280, 336, పుటలు.
2. ఆనందవర్ధనాచార్యుని దేవీశతకమునకు వ్యాఖ్య వ్రాసినకైయటుఁడు చంద్రాదిత్య పుత్రుఁడు, భీమగుప్త నరపతి రాజ్యములో క్రీ. శ. ౯౭౮ లో జన్మించినవాఁడు.

శివభట్టుల పుత్రుఁడు, భట్టోజీ దీక్షితుని పౌత్రుఁడగు హరిదీక్షితుని యంతేవాసి, శృంగబేర పురాధీశుఁడగు రామభూపాలుని యాస్థానములోని వాఁడు, క్రీ. ౧౬౦౦ ప్రాంతము వాఁడు సకలశాస్త్ర సమర్థుఁడైన యీ విద్వన్మణి వ్యాకరణమున, అష్టాధ్యా యీ పాఠము–తిజన్త సంగ్రహము–ధాతుపాఠవృత్తి–బృహతీలఘ్వీ భేదమునవైయా కరణసిద్ధాన్త మంజూషలు–పరమలఘుమంజూష – గురులఘు భేదమునశబ్దేన్దుశేఖ రములు–శబ్దరత్నము–వైయాకరణకారిక – స్ఫోటవాదము–పరిభాషేన్దు శేఖరము–మొదలగు గ్రంథములు నిర్మించెను. వైయాకరణ భూషణము, నేరణీ వాదార్థము నితని వని కొందఱందురు గాని, యది సందిగ్ధముగా నున్నది. ఇతని పరిభాషేన్దు శేఖరమునకు, భైరవమిశ్ర–రాఘవేంద్రాచార్య–బ్రహ్మానంద సరస్వతీ–శంకరభట్ట–హరిరామాదులు సుమా రిరువదిమంది వాఖ్యలు రచియించుటను బట్టియు, ఇతని మంజూషకు, కృష్ణమిత్ర – దుర్బలాచార్య – రాజారామదీక్షిత – హరిరామ–రామ నాథాదులు టీకలు నిర్మించుటను బట్టియు, అర్వాచీనులలో వ్యాకరణ శాస్త్రమున నితనికిఁగల యున్నత స్థానము విదిత మగుచున్నది. మఱియు నితఁడు, పాతంజల సూత్ర–తర్క–భాషా – శబ్దకౌస్తుభ – వేదసూక్త – రామాయణ – కువలయానంద–రసగంగాధర–రపతరంగిణీ–రసమంజరీ–కావ్యప్రదీపాదుల టీకలను, ఇష్టికాలనిర్ణ యాశౌచ నిర్ణయములను, ఆచారేందుశేఖర – తిథీన్దుశేఖరతీర్థేందు–శేఖర–వ్యాస సూత్రేన్దు శేఖరాదులను, ప్రయోగసరణీ – కాత్యాయనీ తంత్రాదులను, రచియించు టను బట్టి యితని సర్వతంత్ర స్వతంత్రత స్పష్టమగును. ఇట్టి మహావిద్వాంసుని శిష్యులలో, పాయగుండం వేణీ మహాదేవుల పుత్రుఁడగు వైద్యనాథుఁడు బహు గ్రంథకర్తృత్వమునఁ గీర్తిగన్నవాఁడు. అతఁడు, గురువుగారి యుద్యోతమునకును, మంజూషాపరిభాషేందుశేఖరలఘుశబ్దేందుశేఖర శబ్దరత్నములకును; శబ్దకౌస్తు భాదులకును, టీకలు రచియించి, వృద్ధశబ్దరత్నశేఖర పరిభాషేన్దు శేఖరసంగ్రహాది బహుకృతులు నిర్మించెను. ఇఁక—

మహాభాష్యము కంఠస్థము గావించినవారును, క్రీ. ౬౫౦ ప్రాంతమువారు నగు వామనజయాదిత్య పండితులిరువురు పాణిని సూత్రముల యర్థము సులభముగా వివరింపఁబూని కాశిక యనుపేర నొకవృత్తి రచియించిరి. ఇంతకు మున్నున్న వృత్తులు, నామపారాయణ ధాతుపారాయణాదుల సంగ్రహరూపమైన యిది యుద యించిన పిదప మఱుఁగుపడినవి. వానిలో ధాతుపారాయణము రచియించిన పూర్ణ చంద్రుఁడు జ్వలదత్తసాయణ మాధవాదుల పొగడ్తగాంచినవాఁడు. అయిన నేమి? అతని ధాతుపారాయణము పఠనపాఠ వ్యవహారమునకుఁ దొలఁగినది. కాశికావృత్తికి

వ్యాప్తి వచ్చినది. ఈవృత్తికి వ్యాఖ్యలుగా, ఉపమన్యు పండితుఁడు తత్త్వవిమర్శినియు, జినేంద్రబుద్ధి న్యాసమును, హరదత్తుఁడు పదమంజరియు, మఱియొకరు చికిత్సయు నిర్మించినట్లు కనఁబడుచున్నది. ఇందు న్యాసమునకు వ్యాఖ్యలుగా మైత్రేయ రక్షితుఁడు తంత్రప్రదీపమును, మల్లినాథుఁడు న్యాసోద్యోతమును; పదమంజరికి వ్యాఖ్యలుగా శివభట్టు కుంకుమ వికాసమును, రఘునాథుఁడు మకరందమును రచియించినట్లు తెలియుచున్నది. ఇట్లు పెక్కండ్రు పండితుల నాకర్షించిన కాశికావృత్తి వ్యవహారములో నుండఁగా, విద్యార్థుల కెక్కువ యుపయోగపడు పద్ధతిని క్రీ. గళశం ప్రాంతమున రామచంద్రాచార్యుఁడు ప్రక్రియాకౌముది నిర్మించెను. ఈ రెంటిని జదివియు మహాభాష్యము పెక్కుసార్లు పఠించియు, కాశికావృత్తి విడిచిన ధాతూణాది ఫిట్సూత్ర పాఠ లింగాను శాసనాదులను గూడ గ్రహించి, అష్టాధ్యాయీక్రమమున ముందు శబ్ద కౌస్తుభమును, తరువాత శబ్దరూపనిష్పత్తి కనుగుణముగా సూత్రక్రమము మార్చి పన్నెండువేల గ్రంథముగా సిద్ధాన్తకౌముదిని, భట్టోజి దీక్షితులు నిర్మించెను. విద్యార్థుల పుణ్యమో యన నితని కౌముది చల్లగా వ్యాపించిన పిదపనే వ్యాకరణాభిలాషులకు శబ్దప్రక్రియ సుఖముగా గోచరించిన దనుటకంటె పాణినీయమున నితనికిఁ గల యభిమానమును వేఱుగా నిరూపింప నక్కఅలేదు, క్రీ. గఒళం ప్రాంతము వాఁడయిన యీఘనుఁడు తన కౌముదికి, ప్రౌఢమనోరమావ్యాఖ్య నిర్మించి, అద్వైత – తంత్ర–ఆగమ–ధర్మ–జ్యోతిరాది విషయకము లైన ముప్పది యితర గ్రంథములు రచియించెను.

రామచంద్రాచార్యుని ప్రక్రియా కౌముదికి, అమృతస్మృతి తత్త్వచంద్ర–ప్రకాశ – ప్రక్రియాంజన–సత్ప్రక్రియా వ్యాకృతి – ప్రసాదము లను నాలువ్యాఖ్యలు పుట్టినవి. వీనిలోఁ గడపటిది రామచంద్రాచార్యుని పౌత్రుఁడగు విఠల పండితునిది. దీక్షితుల సిద్ధాంత కౌముదికి, తత్త్వబోధినీ–దధిమథీ–ఫక్కికాప్రకాశ – బాలబోధ–బాలమనోరమా – మానసరంజినీ – రత్నాకర[1]. – రత్నార్ణవ–విలాస – శబ్దేన్దు శేఖర[2]. –శబ్దసాగర–సుబోధినీ–సుమనోరమాదులు రమారమి యిరువదివ్యాఖ్యలు పెలసినవి. వీనిలో వాసుదేవ దీక్షితుని బాలమనోరమయు, నాగేశభట్టులఘు శబ్దేన్దు శేఖరమును, జ్ఞానేంద్ర సరస్వతి తత్త్వబోధినియు, మూలకర్త ప్రౌఢమనోరమయు నెక్కువవ్యాప్తి గాంచినవి. ప్రౌఢమనోరమకుఁ గృష్ణమిత్ర పండితుఁడును, హరిదీక్షితుఁడు ననుకూలవ్యాఖ్యలు రచియించిరి. మౌనికృష్ణ చక్రపాణ్యాదులు

---

1. ఈ పేర, రామకృష్ణుఁడు, శివరామేంద్ర సరస్వతియు రచియించినవి రెండు,

2. గురు-లఘు భేదముగల యివి రెండు నాగేశభట్టువి,

కొందఱు ఖండనములు వ్రాసిరి. పండితరాజ జగన్నాథుఁడు మనోరమాకుచమర్దన మనుపేర నిర్మించిన ఖండనము భట్టోజీ దీక్షితకాలమందే వెలువడెను. దీక్షితుల శబ్దకౌస్తుభము సమగ్ర మేమో కాని, యందలి ప్రథమాధ్యాయ ప్రథమ పాదము మాత్రమే నిలచియున్నది. దానికి, నాగేశ వైద్యనాథాదు లుద్యోతప్రభాభావ ప్రదీపాది వ్యాఖ్యలు నిర్మించిరి. భాస్కర పండితుఁడు శబ్దకౌస్తుభ దూషణము రచించెను. భట్టోజీ దీక్షితుని కొడుకు భానుజీ దీక్షితుఁడు రచియించిన యమరకోశవ్యాఖ్య తప్ప వ్యాకరణ గ్రంథ మేదియుఁ గనరాదుగాని, పౌత్రుఁడనేక గ్రంథముల కర్తయై వన్నెగాంచెనని యింతకు మున్ను చదివి యున్నాము. దీక్షితుని యన్న కుమారుఁడు కౌండభట్టు వైయాకరణభూషణ–భూషణసార – లఘుసార – సిద్ధాన్తదీపికా–స్ఫోట వాదాది గ్రంథములు నిర్మించెను.

భట్టోజీ దీక్షితుని సిద్ధాన్త కౌముదిగూడ దురవధేయముగా నున్నదని తలఁచి, ఇతని శిష్యుఁడగు వరదరాజ పండితుఁడు – సారకౌముదీ – మధ్యకౌముదీ – లఘు కౌముదీ–నామముల దానిసారము సంగ్రహించియు, గీర్వాణపదమంజరి యను పేర స్వతంత్ర గ్రంథము రచియించియుఁ బాణినీయసేవ యొనరించెను. ఇందు మధ్య కౌముదికి మధ్యమనోరమా మధ్యకౌముదీ విలాసములను వ్యాఖ్యలును, లఘుకౌము దికిఁ బ్రకాశ–వైయాకరణసిద్ధాన్త చంద్రోదయ వ్యాఖ్యలును జనించినవి.

మఱియు, ధారానగరాధీశుఁడగు భోజమహారాజు కాశికావృత్తి మహాభాష్య ముల ననుసరించి శబ్దాను శాసనమును, విద్యానగరాధీశ బుక్క–భూపతి మంత్రియగు మాధవాచార్యులు ధాతువృత్తియు నిర్మించిరి. కాని, ఇవియు వ్యవహారమున లేవు. ఇట్లు మహావటవృక్షముగా వర్ధిల్లిన పాణినీయమున కష్టాధ్యాయి బీజము. ఇందుపయించిన గ్రంథములు వానివ్యాఖ్యలు, అనువ్యాఖ్యలు ననంతములు [1]. ఇపుడు హెచ్చుగాఁ బఠనపాఠ వ్యవహారమున నున్నవేయిరువదియో కాని, తక్కిన వంపల కొలఁది పుస్తకములు చూచెడి దిక్కులేక స్వదేశ విదేశ పుస్తకాలయ ములలో నణఁగి యున్నవి. ఇందే కాదు, తర్క–వేదాన్త శాస్త్రములందును మంచి పాండిత్య మార్జించిన పండితు లెల్లరు నేదోయొక గ్రంథము వ్రాయుచునే వచ్చిరి. అందుచే విషయభేద మిసుమంత యైనను గ్రంథసంఖ్య మాత్రము మేరువంత యైనది. తక్కిన కొన్ని శాస్త్రములందు వలెనే వ్యాకరణమందును, ఇద్ద ఆంధ్రులు గ్రంథములు రచియించి ఖ్యాతి గాంచిరి. వారిలో దండిభట్ట విశ్వనాథశాస్త్రిగా

---

1. See Catalogus Catalogorum by Theodor Aufrecht.

రమలాపుర ప్రాంతవాసులు. సుప్రసిద్ధ కాశీపండితులగు వీరు వాక్యార్థ చంద్రిక నిర్మించి క్రీ. ౧౮౯౦ ప్రాంతమున దివంగతులైరి. రెండవవారు భాగవతుల హరిశాస్త్రిగారు. వీరు కోటిఫలి నివాసులు కాశీపండితులు, విజయనగర సంస్థాన పోషితులు. హరిదీక్షితుని లఘుశబ్దరత్నమునకు చిత్రప్రభ[1]. యను పేర వ్యాఖ్య నిర్మించిన యీ పండితుఁడు క్రీ. ౧౮౯౯ లో స్వర్గస్థుఁడయ్యెను. వీరిద్దఱే కాక మఱి కొందఱు పూర్వ్వ లాంధ్రులు వ్యాకరణ గ్రంథములు రచియించినట్లు వినికి కలదుగాని, అవి లభింపకున్నవి. వారిలో కాశీ సంస్కృత కలాశాలా ప్రధానాచార్యుఁడైన మానవల్లి గంగాధర శాస్త్రిగారు సుప్రసిద్ధులు.

జైనేన్ద్రి వ్యాకరణము:—దీనికర్త దేవనందిముని. ఇతఁడెప్పటివాఁడో చెప్పఁజాలము గాని, అష్టాధ్యాయిలోని పెక్కుసూత్రము లిందుండుటచే[2]. నిది దాని కర్వాచీన మగుట స్పష్టము. ఇది పూర్వ్వైయాకరణుల నెవ్వరిని బేర్కొనలేదు. జైనుఁడగుటచే శాకటాయనుని మతమైన నెత్తవలసి యుండెను గాని, దీని కాలమున నతని శబ్దానుశాసన మణఁగియుండి దీనికి గోచరింపక యుండవచ్చును. ఈ వ్యాకరణ పద్ధతి చూడఁగా మిక్కిలి యర్వాచీనమై మహాభాష్యము గూడ నవతరించిన పిదపనే పుట్టినట్లు తోఁచుచున్నది. ఇది రెండధ్యాయముల గ్రంథము. ఇందు ౧౦౩౯ సూత్రము లున్నవి. దీనికి సూత్రక్రమ మనుసరించి, అభయనందిముని మహావృత్తి రచియించెను. ఈ పేరే దీనికి ముందొకవృత్తి యున్నట్లు తెలుపుచున్నది గాని యది కనఁబడదు. ఈ వృత్తితోడి యీ వ్యాకరణము లోకము కంటఁబడక నామమాత్రావ శేషమై యుండఁగాఁ గాశీనివాసులగు మహామహోపాధ్యాయ వింధ్యేశ్వరీ ప్రసాదుగారు క్రీ. 1918 లో దీనిప్రతి యొకటి సంపాదించి ప్రకటించిరి. దీనివ్యాఖ్యాత యగు నభయనంది పాణినీయము చదివిన వాఁడని యతని వాక్యరచన వల్లనే విశదమగు చున్నది.

కాతంత్ర వ్యాకరణము:—దీని కనేకులు వృత్తులు టీకలు రచియించిరి కాని, ఒకఁడును దీనికర్త యితఁడని నిర్దేశించి చెప్పలేదు. కాతంత్ర చంద్రికా కారుఁడు "నను కాతన్త్ర శబ్దః కౌమార వ్యాకరణే రూఢః శాస్త్రాన్తరే దృష్టత్వాత్" అనుచు నిది కుమారస్వామి రచియించిన దని చెప్పియున్నాఁడు. వ్యాఖ్యాసార కర్తయగు హరిరామ పండితుఁడు 'కాతంత్రస్య కరోపసూత్రస్య' అన్నాఁడు కాని, కలాపుఁ

---

1. దీనిని, ఆంధ్ర విశ్వకలా పరిషత్తువారు ప్రకటించిరి.
2. జై. 1. 3-1, 43, 89. 90, సమర్థః పదవిధిః ఇత్యాదులు సుమారువంద

దెవఁడో వివరింపలేదు. వృత్తికారులు పెక్కండ్రు, "తంత్ర మనఁగా సూత్రాత్మక వ్యాకరణము. అది చిన్నది యగుటచే, కాతంత్ర మైనది" అని కాశబ్ద మల్పార్థక మని మాత్రము దెలిపిరి. లోకములో, కుమారస్వామి, ఆంజనేయుఁడు మొదలగు వారు వ్యాకరణములు రచియించిన వారని కింవదంతి గలదు. ప్రాచీనమైన యీ వదంతియే యీశ్వర పుత్రుఁడైన కుమారస్వామి కీ వ్యాకరణము నంటఁగట్టిన దని తోఁచు చున్నది. అందుచే దీ నికర్తృత్వ మనిర్దేశ్య మగుచున్నది.

ఇది నాలుగధ్యాయములకృతి. ఇందు ౧౩౯౭ సూత్రము లున్నవి. సంజ్ఞా దికృదంతము లైన వివిధ ప్రకరణములు కలవు. ధాతుపాఠ గణపాఠము లుణాదులు లేవు. దీనికి శర్వవర్మ దుర్గసింహుఁడు త్రిలోచనదాసుఁడు కవిరాజు హరిరాముఁడు మొదలగువారు వ్యాఖ్యలు రచియించిరి. దీనినిబట్టి వెనుకఁ గొంతకాల మిది వాడుకలో నుండెనని తెలియనయ్యెడి. అష్టాధ్యాయిలోని బహుసూత్రము లిందుండు టంబట్టి యిది యర్వాచీన మని తెలియుచున్నది. ఇంతకంటె దీనికాలము తెలియ నాధారములు లేవు. ఇది తనకు మున్నున్న వ్యాకరణములను గాని తత్కర్తలను గాని మఱియే గ్రంథములను గాని పేర్కొనలేదు.

సారస్వత వ్యాకరణము:—ఇది, అనుభూతి స్వరూపాచార్య ప్రణీతము. దీని యుత్పత్తిని గూర్చి యొక చిన్నకథ కలదు. "ఈయాచార్యుఁ డొకనాఁడు విద్వత్సభ కేఁగి సంభాషించుచుఁ బ్రమాద వశమున 'పుంఙు' అని ప్రయోగించెను. అది విని తక్కిన పండితు లపశబ్దము ప్రయోగించితివి 'పుంసు' అనునది సప్తమీ బహువచన రూపము, అనుచుఁ బరిహసించి, నీవు ప్రయోగించిన దెట్లు సాధువగునో చూపు మనిరి. అంత నతఁడు రేపు చెప్పెదనని యింటికిఁ బోయి యారాత్రి సరస్వతీ దేవిని ప్రార్థించెను. ఆమె ప్రత్యక్షమై యతనికి వరమిచ్చెను. అంత నతఁడు దేవి పేరనే సారస్వత వ్యాకరణము రచియించెను."

ఈకథ, యిందు 'పుంస్' శబ్దమునకు సాధింపఁబడిన సప్తమీ బహువచన రూపమగు పుంఙు ప్రయోగమును బట్టి[1]. యెవరో కల్పించినదై యుండును. ౧౪౯౩ సూత్రములతోడి దీనియందు సంజ్ఞాది దిక్త్వా ప్రత్యయాంత ప్రకరణములు పెక్కు కలవు. దీని రచనము సిద్ధాన్తకౌముదీ రచనమువలెఁ గనిపించును గాని దాని కంటె నిదే పూర్వము. ఇందష్టాధ్యాయిలోని సూత్రములు వంద లున్నవి.

---

1. అసంభవే పుంసః క క్సౌ. సూ. 300,

చాంద్ర వ్యాకరణము [1].—ఇది చంద్రగోమి యను బౌద్ధపండితుఁడు నిర్మించినది. ఇది సూత్రములు ధాతుపాఠము ఉణాది, అను మూఁడు భాగములుగా నున్నది. సూత్రముల సంఖ్య ౩౦౮౦. అధ్యాయమునకు నాలుగు పాదముల చొప్పున నివి యాఅధ్యాయములుగా నున్నవి. ఇందలి మొదటి పదునాలుగు సూత్రములును, పాణినీయములోని మాహేశ్వర చతుర్దశ సూత్రములే. ఇందలి ధాతువులసంఖ్య ౧౦౫౪. భూసత్తాయా మిత్యాదిగా నిందలి ధాతువులు కొన్ని వందలు పాణినీయ ధాతు పాఠములో నున్నట్లే యున్నవి. మూఁడు పాదముల యుణాదిలో ౩౨౮ సూత్రములున్నవి. ఈ గ్రంథము మూలము మాత్రము ముద్రిత మైనది. వ్యాఖ్యానము లున్నట్లు వినవచ్చును గాని కనఁబడవు. ప్రధాన గ్రంథమందలి సూత్రములలోఁ గొన్నివందలు పాణిని సూత్రముల ననుకరించినవే కాని వేఱుకావు. 'ఆది రన్త్యేన సహేతా' అను పాణిని సూత్ర మిందు 'ఆది రితా స మధ్యఃʼ అను విధమున మాఱినది. అర్థము రెంటికి నొకటే. 'జాయాయా నిఙ్' ఇత్యాదులు సరిగాఁ పాణినీయము లోనివే యిందున్నవి.

దీని కర్త యైన చంద్రగోమి క్రీ. శ. ౫౦౦ ప్రాంతమువాఁడు. ఇతఁడు వాగీశ్వర మంజుఘోష బుద్ధ ప్రార్థనము గావించుటయు,

"సిద్ధం ప్రణమ్య సర్వజ్ఞం సర్వీయం జగతో గురుమ్,
లఘు విస్పష్టసంపూర్ణ ముచ్యతే శబ్దలక్షణమ్,

అని మంగళాచరణ మొనర్చుటయు నితని బౌద్ధత్వమును దెలుపుచున్నవి. ఇట్లొంకను గొన్ని వ్యాకరణ గ్రంథములు కలవు. ఇట్టి వన్నియుఁ పాణినీయము సాధింపని కొన్ని శబ్దములు సాధించుటకును, దానిచే సాధువులు కానిది కొన్ని శబ్దము లకు సాధుత్వము సమకూర్చుటకు నుద్యమించిన వయ్యు; ఆపని చేసి విడువక, పాణినీయము చేసినపని గూడ యథాశక్తి మరలఁ జేసినవి. అందుచే వీనియందు కొంచెము నూతనత్వ మున్నను, పాణినీయము నెదుట వీనికిఁ బ్రామాణ్యము సిద్ధించినది కాదు. ఐనను భాషలోఁ గలిగిన మార్పుల కనుశాసనము చేయుట యనెడి వీనిగుణము శ్లాఘ్యమే,

---

1. ఇది జర్మనీదేశమున నచ్చుపడినది.

జ్యోతిశ్శాస్త్రము

వేదచక్షువైన దీని ప్రాచీనత యెంతయు ప్రథమభాగమునఁది జూపఁబడినది [1]. త్రొల్లి, రాశి దైవ నక్షత్ర విద్యలని వ్యవహరింపఁబడిన దీనికి లగధముని నిర్మితమైన వేదాంగ జ్యోతిష మాద్య గ్రంథముగాఁ గనఁబడుచున్నది. ఋగ్యజుస్సులు రెంటికి సంగమైన యది సోమాకర సుధాకరుల భాష్యములతో ముద్రిత మైనది [2]. వృద్ధ వసిష్ఠాదుల పేరఁ గూడఁ గొన్ని గ్రంథము లున్నవి కాని, యవి వారి సంప్రదాయ మాధారముగాఁ దరువాత వెలసిన వని యందలి విషయమును శైలియుఁ గూడఁ జెప్పుచున్నవి.

జ్యోతిర్విజ్ఞాన మంతయు సిద్ధాంత (గణిత) జాతక సంహితాస్కంధము లనఁద్రివిధముగా నావిర్భవించినది. గ్రహముల మధ్యమ స్ఫుట భుక్తులు దిక్సంధి లగ్నకాలములు సూర్య చంద్ర గ్రహణములు గ్రహసమాగమము యుద్ధభేదములు భగ్రహములయుతులు ఉదయాస్తమయములు పాతవైధృతములు భూగోళము యంత్రములు మానక్రియ తద్భేదములు మొదలగు గణితసాధ్యము లైన విషయము లన్నియు సిద్ధాంతభాగమునకు సంబంధించినవి. రాశిభేదము ఖేటయోని వియోని జన్మలక్షణము నిషేకజననాదులు ఆయుర్దాయము దశాంతర్దశాదులు అష్టకవర్గము కర్మజీవము రాజయోగములు ద్విగ్రహాది యోగములు రాశీలము భావఫలము మొదలగు మానవాదృష్టఫల వాచకము లయిన బహువిషయములు జాతకస్కంధమునకుఁ జేరినవి. శాస్త్రోపనయనము గ్రహముల చారములు అబ్దలక్షణము తిథివాసర నక్షత్రయోగ కరణాదులు ముహూర్తము అవగ్రహము సూర్యసంక్రాంతి గోచారక్రమము చంద్ర తారాబలములు ఉత్పాత లక్షణములు వాని శాంతులు షోడశకర్మక్రియలు యాత్ర సద్మలక్షణము మొదలగు ననేక విషయములు సంహితాస్కంధమునకు సంబంధించినవి. ఏతాదృశ లక్షణ లక్షితమైన యీ శాస్త్రమునకు, సూర్యుఁడు, పితామహుఁడు, వ్యాసుఁడు, వసిష్ఠుఁడు, శాకల్యుఁడు, అత్రి, పరాశరుఁడు, కశ్యపుఁడు, నారదుఁడు, గర్గుఁడు, మరీచి, మనువు, అంగిరసుఁడు, లోమశుఁడు, పులహుఁడు, చ్యవనుఁడు, యవనుఁడు, భృగువు, శౌనకుఁడు, అనపందొమ్మండుగురు పర్యవర్తకులని దైవజ్ఞ విలాసము చెప్పుచున్నది, పౌలిశ రోమక వాసిష్ఠ సౌర పైతామహము లనెడి యైదు సిద్ధాంతములు పూర్వము లని వరాహ

---

1. సం. వా. ప్రథ. 272-286 పుటలు.
2. సం. వా. ప్రథ. 287 పుట.

మిహిరాదులు చెప్పుచున్నారు. మఱియు వరాహమిహిరాచార్యులు బృహ జ్జాతకమున సంహితాస్కంధ కర్తలగు పరాశర సత్యాచార్య మయ యవన మణిత్థ విష్ణుగుప్త దేవస్వామి సిద్ధసేన జీవశర్మల మతముల నుదాహరించి యున్నాఁడు. ఇందు, పౌలిశాది సిద్ధాంతములను, పరాశరాదుల కృతులను వరాహ మిహిరుఁ డెఱిఁగియున్నాఁ డనుటకు సంశయము లేదు. దైవజ్ఞవిలాసము పేర్కొన్న శాస్త్రప్రవర్తకు లందఱును శాస్త్రగ్రంథకర్త లనుటకు వీలులేదు గాని వారి పేరను గొన్ని గ్రంథము లుండియుండు ననవచ్చును. ఎట్లయిన నేమి? ఆ పూర్వ గ్రంథములలోఁ గొన్ని మాత్రమే యిపుడు సజీవములై యున్నవి. వరాహమిహి రుని కాలము మొదలుగా మొన్న మొన్నటివఱకు నుత్పన్నము లైన జ్యోతిష గ్రంథములకు లెక్కలేదు. కాని యిందును వ్యాప్తికి వచ్చినవి తక్కువ. పుస్తక భాండాగారములలో నణఁగిపోయినవి యెక్కువ. అయిన నేమి? ఈశాస్త్రము చిర కాలము రాజావలంబనమును బ్రిజాదరమును గూడఁ గాంచి మిక్కిలి యభివృద్ధికి వచ్చి సర్వతోముఖముగా భరతఖండమంతట వ్యాపించిన దనుట నిరాక్షేపము. ఈ కాలమందువలె ఖగోళపరిశీలనమునకు సుఖసాధనములు లేని యా కాలమునం దా మునీశ్వరులు విశేష పరిశ్రమ చేసి గ్రహ నక్షత్రాదుల గతులు పరిశీలించి కావించిన యా సిద్ధాంతములు నేఁటి నాగరిక ఖగోళవిజ్ఞాతల సిద్ధాంతములకు సరిపోవు చున్న వనుటకంటె జ్యోతిర్విజ్ఞానమందలిభారతీయ విద్వాంసుల యుపజ్ఞను వేఱుగాఁ బ్రశంసింప నక్కఱలేదు. అట్టి పురాతన జ్యోతిర్విజ్ఞాన ఖనియగు నీ శాస్త్రమందలి సిద్ధాంతస్కంధ గ్రంథములనుగూర్చి ముందుగాఁ గొంత తెలిసికొందము.

ఇపుడు కనఁబడుచున్న ప్రాచీన గ్రంథములలోఁ బంచ సిద్ధాన్తములలోని విగాఁ బూర్వులు గణించినవి సూర్యసిద్ధాంతము వసిష్ఠ సిద్ధాంతము. ఇందు మొద టిది[1] మయుని తపస్సునకు మెచ్చి సూర్యుఁడు స్వాంశపురుషు నాజ్ఞాపింపఁగా నతఁడు మయునికిఁ జెప్పినట్లున్నది. రెండవదాని నామాంతరము విశ్వప్రకాశము. ఇది వామదేవుఁడు ప్రార్థింపఁగా వృద్ధవసిష్ఠుఁడు రచియించిన ట్లవతారిక చెప్పు చున్నది. కొన్ని స్మృతులు ప్రాచీన మహర్షులపేర వెలసినట్లే యిదియును వసిష్ఠుని పేర వెలసినదిగా దీనిశైలియు నిందలివిషయమును జెప్పుచున్నవి. అయినను, ఇది

---

1. దీని కర్తృత్వ మజ్ఞేయము. కాని, యిది మిక్కిలి ప్రాచీనము. భూగోళగతిని తొలుతఁ దెలిపిన దిదే.

"మధ్యేసమన్తాదణ్డస్య, భూగోళో వ్యోమ్నిగచ్ఛతి,
బిభ్రాణః పరమాం శక్తిం బ్రహ్మణోధారణాత్మికామ్."

కూడ గ్రీస్తుశకమునకు మున్నే యువయించియుండును. ఈ రెండును గూడ మూడు స్కంధములను బూర్తిగా వివరించిన మహాగ్రంథములు. ఇందు సూర్య సిద్ధాంతము ముద్రిత మైనదిగాని రెండవది ముద్రిత మైనట్లు కనబడదు. అందలి గణిత స్కంధము సజీవమై దృగ్గోచర మగుచున్నది.

సూర్యసిద్ధాంతమే సౌరసిద్ధాంత మనబడును. ఇది పదునాలుగధికారముల గ్రంథము. దీని పూర్వవ్యాఖ్య లేవియు గనరావు గాని, ఇది దేశము నలుగడల వ్యాపించిన దని మాత్రము తరువాతి గ్రంథములన్నియు దీనిని బ్రశంసించుటచేతనే తెలియుచున్నది. దీని యర్వాచీన వ్యాఖ్యలలో భూధరుడు (క్రీ. ౧౫౭౨) రచియించిన వివరణమును, గోజీదేవీబల్లాలపుత్రుడగు రంగనాథుని(౧౬౧౩) గూఢార్థప్రకాశకమును, నృసింహగణకుని (౧౬౨౦) వాసనాభాష్యమును, దాదాబాయి (౧౭౧౯) పండితుని సౌరసారచంద్రకీరణావళియు చోళసూరి యల్లయార్యుడు అమరేడ్యుడు భైరవుడు మొదలగువారు రచియించిన వ్యాఖ్యలును గనబడుచున్నవి. గ్రహస్ఫుటాదికమున సిద్ధాంతులు దీని నెక్కువ ప్రమాణముగా గ్రహించుచు వచ్చి రనుటయే దీని మహత్త్వమునకు దార్ఢ్యము. ఇట్టి యీ రెండుసిద్ధాంతములకును బూర్వమో పరమో నిర్ణయింప నాధారములులేవు గాని, బ్రహ్మ పైతామహ నామముల మఱియొక ప్రాచీన సిద్ధాంత గ్రంథము కలదు. శాకల్య సంహితలోని రెండవ ప్రశ్నమే బ్రహ్మసిద్ధాంత మనబడుచున్నట్లుగా నధ్యాయాంత గద్యల వల్ల దెలియుచున్నది. దీనినిబట్టి సంహితాకర్త శాకల్యు డనవచ్చును. ఈ శాకల్యుడు జ్యోతిశ్శాస్త్ర ప్రవర్తకులలో గణింపబడియున్నాడు. అందుచే శాకల్యుడను ముని దీనికర్త యని చెప్పవలసి యున్నది గాని, ఈ శాకల్యు డేశాకల్యుడో నిర్ణయింప వీలులేదు. ఇం దేడధ్యాయముల గ్రంథము మాత్రము కనబడుచున్నది. బ్రహ్మ నారదుని కుపదేశించిన దని యవతారిక చెప్పుచున్నది. ఇందు కాలాశ్రయమైన వివిధజ్యోతిస్సుల చరితము వర్ణింపబడినది. ఇంక బంచసిద్ధాంతములలోని పౌలిశరోమకములను బూర్వులైన వరాహమిహిరాదులు మొదలుగా, క్రీ. శ. ౧౬౩౮ లోని హాయనరత్నకర్త యగు బలభద్రపండితుని వఱకు గలపెక్కండ్రు గ్రంథకర్తలు ప్రశంసించుటనుబట్టి యవి చిరకాలము లోకమున వ్యాపించిన వని తెలియ వచ్చును. తన్మతములును బహుగ్రంథముల వక్కాణింపబడియున్నవి. కాని, ఆ గ్రంథము లిపు డెంచయిన నున్నవో లేవో తెలియరాకున్నది. ఇట్టి పంచసిద్ధాంతములకు వెనుక వెలసిన మహాసిద్ధాంతములలో గణింపదగినవి కొన్ని—

ఆర్యభటసిద్ధాంతము— విశ్వవిఖ్యాతమైన దీనికర్త మహామహుఁ డైన యర్యభటుఁడు. ఇతనిపేర నిది యార్యభటీయ మని ప్రసిద్ధి కెక్కినది. ఇందు దశగీతికా పాదము పూర్వ ప్రబంధముగాను, గణితకాల క్రియా గోళ పాదములు మూఁడు నుత్తర ప్రబంధముగాను వ్యవహరింపఁ బడుచున్నవి. ఆర్యావృత్తరూప సూత్రబద్ధమైన యిందు ౧౨౧ సూత్రములు కలవు. పరమాదీశ్వరుని వ్యాఖ్య యగు భటదీపికతో నిది ముద్రితమైనది. ఈ సిద్ధాంతమునకు భటప్రకాశ మను మహావ్యాఖ్య రచియించిన సూర్యదేవ పండితుని యుపోద్ఘాత మిట్లు చెప్పుచున్నది.

"బ్రహ్మ వద్ద వృద్ధగర్గుఁడు జ్యోతిశ్శాస్త్ర మభ్యసించి యొక గ్రంథము నిర్మించెను. అతని వలన జ్యోతిర్విద్యామర్మము లెఱింగిన పరాశరాదులు వేఱు వేఱు పుస్తకములు రచియించిరి. అట్లు సిద్ధములైన గ్రంథములలోఁ గొన్ని కొన్ని భాగములు చిరకాలము గడచుటచేతను సంప్రదాయము విచ్ఛిన్న మగుట చేతను మృగ్యములైనవి. అట్టియెడ నార్యభటాచార్యుఁడు పూర్వశాస్త్రము లన్నియుఁ బరిశోధించి యంచలి లోపములు పరిశీలించి కలియుగాదిగా ౩౬౦౦ సంవత్సరములు గతించిన తఱిఁ దన యిరువదిమూఁడవయేట నీ సమగ్రగణిత జ్యోతిశ్శాస్త్రము రచియించెను"[1]. దీనినిబట్టి ఆర్యభటాచార్యులు క్రీ. శ. ౪౭౬ జన్మించి ౫౨౨ లో నీ గ్రంథము రచియించినట్లు విశదమగుచున్నది. సూర్యదేవుఁడు సంక్షేపించి వ్రాసిన యార్యాసూత్రముల యర్థము చక్కఁగా వివరించి యనువ్యాఖ్య రచియించిన బాలాదిత్యతనూజ సూర్యాచార్య శిష్యుఁడును శ్రీధరాచార్యపుత్రుఁడు నయిన యల్లయార్యుఁడు (ఇతఁ డాంధ్రుఁడు) దీని మహత్త్వ మిట్లు తెలిపియున్నాఁడు.

"ఆర్యభటీయసూత్రము లతీంద్రియార్థములు. వీనిలో నొక్కొక్క సూత్రమునకు వేయిగ్రంథ మగునట్లు వ్యాఖ్య రచియించినను, అది దానిభావము పూర్తిగాఁ దెలుపఁ జాలదు. అందుకే సర్వజ్ఞుఁడైన సూర్యదేవయజ్వ "అతీంద్రి యార్థప్రతిపాదకాని సూత్రాణ్యమూ న్యార్యభటోదితాని" అని వక్కాణించి యున్నాఁడు. అట్టి సూత్రములకుఁ గించిత్తాత్పర్య వ్యాఖ్యానము నేను యథామతి రచియించితిని" పూర్వ గ్రంథముల లోపములు పూరించినదియుఁ దరువాతి గ్రంథ

---

1. షష్ట్యబ్దానాం షష్ఠి ర్యదా వ్యతీతా స్త్రయశ్చ యుగపాదాః
త్ర్యధికా వింశతి రబ్దా స్తదేహ మమ జన్మనోఽతీతాః-ఆర్యభటీయే.
తత్ర వరాహకల్పస్య సప్తమే మన్వంతరేఽష్టావింశచ్చతుర్యుగే అస్య కల్యాదేః ప్రభృత ఖ ఖ ష ద్వ్యర్గ మితే సౌరాబ్దేగతే త్రయో వింశతివర్షే ఆచార్యార్యభటః—సమగ్రగణిత జ్యోతిశ్శాస్త్రం చికీర్షన్. ఇత్యాది. సూర్యదేవయజ్వవ్యాఖ్యాయామ్.

ములకు మార్గదర్శక మైనదియు నగు నీసిద్ధాంతము జ్యోతిశ్శాస్త్రాభి లాషుల కారాధ్యమైన యిష్టదైవముగా నున్నది. అట్టి దీనివెనుక నొక శతాబ్ది గడచినంత నుదయించినది—

బ్రహ్మసిద్ధాంతము — దీనికి బ్రహ్మస్ఫుట సిద్ధాంత మను మాఱుపేరు కలదు. స్ఫుటము గోళము గణితము బీజగణితము మొదలగు ప్రధాన విషయములను విశదీకరించిన యిది యిరువదియై దధికారముల గ్రంథము. ఆర్యాఛందో బద్ధమైన యిందు ౧౦౮౬ శ్లోకము లున్నవి. దీనికర్త బ్రహ్మగుప్తుఁడు. ఇతని తండ్రి జిష్ణుగుప్తుఁడు. ఇతఁడు చాపవంశరాజైన వ్యాఘ్రముఖుని కాలములోనివాఁడు. శా. శ. ౫౫౦ సంవత్సరములగుతఱిఁ దన ముప్పదవయేట నితఁడీ గ్రంథము రచియించెనని తెలియుచున్నది. అనఁగా దీనికాలము క్రీ. ఱొ॥. ఇతఁడు పదునాల్గవ యధ్యాయము చివర, ఆర్యభటుఁడు విడిచిన నక్షత్రానయనము తాను వివరించినట్లు చెప్పుకొని యున్నాఁడు.

"పౌలిశ రోమక వాసిష్ఠ సౌర పైతామహోషు య త్రోక్తం,
త న్నక్షత్రానయనం నార్యభటోక్తం, తదుక్తరతః"

దీనికి భట్టమధుసూదన పుత్రుఁడైన చతుర్వేద పృథూదకస్వామి వాసనా భాష్య మనుపేర గొప్పవ్యాఖ్య రచియించి యున్నాఁడు. కొన్ని వందలయేండ్లు దేశమునఁ బ్రామాణిక గ్రంథమై వ్యాపించినయిది ముద్రిత మైనట్లు కనఁబడదు. ఇంకఁ బూర్వోక్తము లైన గ్రంథము లాధారముగా నుత్పన్నము లైన సిద్ధాంతము లలో లోకోత్తర మైనది—

సిద్ధాంతశిరోమణి—దీనికర్త సిద్ధాంతి శిరోరత్నమైన భాస్కరాచార్యుఁడు. ఇది ముద్రితమై వ్యాపించియున్నది. ఇందలి గోళాధ్యాయము కడపట నితఁడు వ్రాసికొన్న స్వవిషయ మిట్లున్నది.

దక్షిణమున సహ్యాద్రికి దగ్గఱగా నున్న విజ్జలవిడ మనుగ్రామ మితనిజన్మ భూమి. శాండిల్యగోత్రుఁడు సకలవిద్యానిధి యగు మహేశ్వరోపాధ్యాయుఁ డితని తండ్రి విద్యాగురువును. ఇతఁడు శా. శ. ౧౦౩౬ లో జన్మించిన తన ముప్పది యాఱవ యేట నీకృతి నిర్మించెను[1]. అఱువది యాఱవ యేటఁ గరణకుతూహలము

---

1. రస గుణ పూర్ణ మహీసమ శకనృపసమయేఽభవ న్మ మోత్పత్తిః
రసగుణవర్షేణ మయా సిద్ధాంతశిరోమణీ రచితః.

రచియించె నని దానినిబట్టి తెలియుచున్నది. కావున శ్రీస్తుశకము ౧౧ శం లో సిద్ధాంత శిరోమణి పుట్టిన దనుట స్పష్టము. ఇతని లీలావతికి గణితామృత సాగరీ వ్యాఖ్య రచియించిన గంగాధర పండితుడు (క్రీ. శ. ౧౪౨౦) ఇట్లు ప్రశంసించి యున్నాడు.

"బ్రహ్మాది ర్భగదాదికాలకలనా పంచప్రకారా గతిః
ఖేటానాం చ సవాసనా చ వినియద్గోళ ప్రపంచస్థితిః
యంత్రాణి ద్వివిధం చ యత్ర గణితం తేన క్రమా ద్వ్యస్తృతం
సచ్ఛిద్ధాంత శిరోమణౌ సుకవినా శ్రీభాస్కరేణ స్ఫుటమ్"

ఇతని బీజ గణితమునకు గల్పలతా వివరణ మనువ్యాఖ్య రచించిన బల్లాల పండిత తనయుడగు కృష్ణగణకు డిట్లు కీర్తించి యున్నాడు.

"అత్ర శాండిల్యగోత్ర మునివర వంశావతంస జడవిడనగరనివాసి...
మహేశ్వరోపాధ్యాయ తనయ నిఖిల విద్యావాచసత్వి గణితవిద్యా
చతురానన ధరణి తరణి శ్రీభాస్కరాచార్యః ఖగగణిత రూపం
సిద్ధాంత శిరోమణిం చికీర్షుః..."

ఈ మహాగణకుడు గణితాధ్యాయము మొదట బ్రహ్మగుప్తుని వరాహమిహిరుని బేరొక్కని తక్కిన పూర్వులను స్మరించి వారికృతు లవలోకించి తాను గృతి రచియించినట్లు చెప్పుకొని యున్నాడు[1]. ఇతడు స్వయముగా సిద్ధాంత శిరోమణికి రచియించిన మితాక్షరి యను వాసనాభాష్య మాధారముగా దరువాత లెక్కలేనన్ని వ్యాఖ్యలు వెలసినవి. లీలావతి, ఆంగ్లమునకు బరివర్తిత మైనది. ఈ గణితమునకు సంస్కృతమునసే కాక దేశభాషలందును బెక్కుటీకలు వెలసినవి. సంస్కృతవ్యాఖ్యలలో రామకృష్ణ గణకుని (క్రీ. ౧౩౩౮) గణితామృతలహరి, లక్ష్మీదాసు గణిత తత్త్వ చింతామణి, సూర్యదాసుని (క్రీ. ౧౫౪౧) గణితామృత కూపికా సూర్యప్రకాశములు, గణేశపండితుని (క్రీ. ౧౫౪౫) బుద్ధివిలాసిని, నృసింహ దైవజ్ఞసూనుగణక

---

1. కృతీ జయతి జిష్ణుజో గణకచక్ర చూడామణిః,
జయన్తి లలితోక్తయః పరిధితతంత్రి సద్యుక్తయః
వరాహమిహిరాదయ స్సమవలోక్య యేషాం కృతీః
కృతీ భవతి మాదృశోఽప్యతనుతంత్రబంధేఽల్పధీః,

సార్వభౌమరంగనాథుని (క్రీ. శ. ౧౬౩౦) మితభాషిణి, రామకృష్ణదేవుని మనోరంజనము, వీరేశ్వరపండితుని లీలావత్యుదాహరణము, మొదలైనవి పెక్కు-సజీవములైయున్నవి. కాని, యన్నిటికంటెను ప్రశస్తమైనదిగా గనవచ్చునది మరీచివ్యాఖ్య. దీనికర్త మునీశ్వరుడనబడు విశ్వరూపపండితుడు. ఇతడు జహంగీరు సంస్థానమున బండితుడై ఖ్యాతిగన్న కృష్ణపండితుని సోదరపౌత్రుడు. బల్లాలదైవజ్ఞునిపౌత్రుడు. సూర్యసిద్ధాంతవ్యాఖ్య రచియించిన రంగనాథగణకునిపుత్రుడు. క్రీ. శ. ౧౬౩౦ ప్రాంతమువాడు. ఈ వ్యాఖ్య గణిత గోళాధ్యాయములు రెంటికి మాత్రమే కనబడుచున్నది. దీనివలె గణింపదగినది భాస్కరుని వాసనాభాష్య మనుసరించిన వాసనావార్తికము. దీనికర్త కోంకణదేశీయుడగు నృసింహ పండితుడు. ఇతడు తనవార్తిక విశేషమున నిట్లు చెప్పియున్నాడు.

"న యా వరాహేణచ జిష్ణుజేన, పృథూదకే నార్యభటేన జుష్టాఃఅసంస్తుతా భాస్కరదర్శనేన, తా వాసనావార్తిక ఏవ లభ్యాఃఇంక నిట్టి వెన్నేని కలపు. సిద్ధాంతశిరోమణి జ్యోతిషికులపాలిటి కల్పతరువనుటకు దీని వ్యాఖ్యాన బాహుళ్యమే నిదర్శనము. పూర్వపూర్వ గ్రంథములలోని లోపములు పూరించుటకును, తాము స్వయముగా గనిపెట్టిన నూతన విషయములు బోధించుటకును భాస్కరాచార్యుల తరువాత గూడ బెక్కండ్రు సిద్ధాంత స్కంధమునకు సంబంధించిన గ్రంథములు రచియించియున్నారు. వానిలో గొన్నిటిని బరిశీలింతము.

ముద్గలగోత్రుడైన ఆశాధరగణకుడు గ్రహజ్ఞానమును[1] అతని పుత్రుడో లేక శిష్యుడో హరిహరగణకుడు గణితచూడామణిని రచియించియున్నారు. వీరిరువురును భాస్కరాచార్యుల సమకాలికులుగా గనవచ్చుచున్నారు. కాని, ఈ గ్రంథములు వ్యాప్తికి వచ్చినట్లు కనరాదు, భాస్కరాచార్యుల కించుక పరుడగు శ్రీధరాచార్యుడు, గణితసారము లఘుఖేచరసిద్ధి గ్రహసారణి మొదలగు సిద్ధాంత గ్రంథములను రచియించియున్నాడు. ఖేచరసిద్ధిలో వ్రాసికొన్న దానినిబట్టి క్రీ. శ. ౧౬౩౭ లో నితడా గ్రంథము రచియించినట్లును[2] ఇతనికి గణకచక్ర చూడా

---

1. శాకేఽబ్ధిబాణదశభిఃశా. ౧౦౫౪. ఈ సంఖ్య నొకలెక్కలో జూపుటచే నీకాలము వాడని యూహింపబడుచున్నది.
2. నందాబ్ధిరుద్రోనశకోఽర్క....శా.౧౧౪౮. ఈ సంఖ్య నొక లెక్కలో జూపుటచే నీ కాలమువాడని యూహింపబడినది.

మణిబిరుద మున్నట్లును గనఁబడుచున్నది. భాస్కరాచార్యులు పన్నెండవ శతాబ్ది కడపటివఱకు జీవించియున్నట్లు తెలియవచ్చుచున్నది గావున నతని వార్ధక దశలో శ్రీధరుఁడు బాలుఁడై యుండవచ్చును. భాస్కరాచార్యుల కించుక పూర్వుఁడైన మఱియొక శ్రీధరుఁడున్నట్లు సూచనలు కలవుగాని యితఁడతఁడు కాఁడు. ఇతఁడు, గణితవిద్యాచతురాననేత్యాది బిరుదములతో భాస్కరుఁడు స్వకాలమున విఖ్యాతుఁడగుట యెఱిఁగియే తా నందఱిని మించినవాఁడ నన్నంతటి యహంకారముతోఁ దన గ్రంథముల నిట్లాత్మప్రశంస కావించికొని యున్నాఁడు.

"ఉత్తరత స్సురనిలయం దక్షిణతో మలయపర్వతం యావత్,
ప్రాగపరాంబుధిమధ్యే నో గణకః శ్రీధరా దన్యః"
"పాటీకుట్టకబీజగోళసహితాన్ పైతామహాదీన్ వయం,
సిద్ధాంతా నపి మన్మహే ప్రతిదినం ఖేటా న్నతు ప్రస్ఫుటాన్,
ఇ త్యాకర్ణ్య విదాం వచాంసి కృపయా శ్రీశ్రీధరః ప్రస్ఫుటాం
చక్రే ఖేచరసిద్ధి మిందుధవళాం సత్కీర్తివల్లీ మివ"

అయిననేమి ? సిద్ధాంతశిరోమణిని మించి యితని కృతులు పైకిరాలేదనుట విదితము. ఇవియే కాదు, భాస్కరాచార్యుల కించుక పూర్వము క్రీ. ౧౦౯౬ లో మధురావాసియగు బ్రహ్మదేవగణకుఁడు నిర్మించిన ప్రకారమును, పురుషోత్తమ గ్రామవాసియగు సదానందుఁడు క్రీ. ౧౦౯౯ లో రచియించిన భాస్వతీ కరణము కూడఁబైకి రాలేదు. ఇట్లు దశమ శతాబ్ది మొదలుగాఁ బందొమ్మిదవ శతాబ్ది కటపటి వఱకుఁ గూడ వందలకొలది జ్యోతిశ్శాస్త్రగ్రంథము లుదయించుచునే వచ్చినవి గాని యిట్టివన్నియుఁ బ్రచారములోనికి రాకపోవుట కొకటియే కారణము, అది, మాటలు వేఱగుటయే కాని విషయము వేఱు గాకపోవుటయే. గ్రహస్ఫుటాదిక బహువిషయములందు సూర్యసిద్ధాంతార్యభటీయ సిద్ధాంత శిరోమణ్యాది ప్రసిద్ధ గ్రంథములు గావించిన పరిశోధన పరిశీలనములకు భిన్నములైన నూతన పరిశీలనములు గావించిన గ్రంథము లేవియు నర్వాచీనములలో లేవు. క్లిష్టములుగా నున్న యందలికొన్ని కొన్ని విషయములను వానివ్యాఖ్యాతలు వివరించియే యుండిరి. అట్టి యెడ విషయభేదములేని యర్వాచీన కృతులకుఁ బ్రసిద్ధి యెట్లు వచ్చును ? అట్లని వీనిలో గుణము కలవి లే వని తలంపరాదు.

శ్రీపతిపండితుఁడు తనకు మున్నున్న యెల్లసిద్ధాంతము లవలోకించి సిద్ధాంత శేఖర మనుపేర వివిధఖగోళ విషయములు విచారించుచు నిరువది యధ్యా

యముల గ్రంథము రచియించెను. ఉత్తరదేశీయుఁ డైన మంజులాచార్యుఁడు తొలుత బృహన్మానసము రచియించి దానికి సంగ్రహముగా లఘుమానసము రచించెను. దానికి శ్రీధరార్యపుత్రుఁడైన యల్లయార్యుఁడు కల్పలత యనుపేర వాఖ్య వ్రాయుచు—

'ఆర్యభటో గ్రహగణితం గోళం దామోదరో విజానాతి,
యంత్రజ్ఞో జిష్ణుసుత స్సర్వం జానాతి మంజులాచార్యః'

అనుచు నతఁడు సర్వజ్ఞుఁడని నిరూపించి యున్నాఁడు. విఖ్యాత సిద్ధాంతి యగు పద్మనాభ గణకుని శిష్యుఁడును, వ్యాకరణాచార్యుఁడగు నారాయణపండితుని పుత్రుఁడును, హాయనరత్నకర్త యగు (కీ. గఒ౩౮) బలభద్ర పండితుని తండ్రియు నగు పై దామోదర సిద్ధాంతి కరణప్రకాశము మొదలగు బహుగ్రంథములకు వ్యాఖ్యలు సవిశేషముగా రచియించి గోళజ్ఞుఁడన్న ఖ్యాతి గాంచియుండెను. లఘు మానసమునకు వ్యాఖ్య రచియించిన యాంధ్రి దేశీయుఁడగు యల్లయార్యుఁడు ప్రసిద్ధము లైన పూర్వసిద్ధాంతము లన్నిటికి వ్యాఖ్యానములు రచియించి స్వకృత పరిశోధనములుచూపి విఖ్యాతి కెక్కెను. సిద్ధాంత విషయమునఁ బ్రాచీన మతముల వలె యల్లయార్య మతమును బ్రమాణ మయినది. లొల్లలక్ష్మణార్యుఁడను మఱి యొక యాంధ్రుఁడు సకల సిద్ధాంత విషయములు పరామర్శించి గంభీర ఉల్లాసములతో దైవజ్ఞ విలాసమను మహాగ్రంథము నిర్మించెను[1]. ఇట్టివి కొన్ని యొక్కొక్క విషయము విశేషము చూపినను, అనేకములు పూర్వ సిద్ధాంతముల పుత్రికలే యనఁ దగి యున్నవి. ఇఁక—

జాతక సంహితాస్కంధములు—ఈ రెండును ఫలాభిధాయకము లైన భాగములు. ఇందు జాతకభాగము హోరాశాస్త్ర మనఁబడును, 'అహోరాత్ర' శబ్దమునఁ బ్రథమాంతిమ వర్ణలోపముచే హోరాశబ్దము సిద్ధించిన దను కొందఱి మతమును వరాహమిహిరుఁడు చూపెను. ఇది పూర్వజన్మార్జితము ప్రాబల్యరూపము నైన కర్మయొక్క ఫలమును వ్యక్తపఱుచును. ఇందు లగ్నహోరాద్రేక్కాణనవాంశక ద్వాదశభాగత్రింశద్భాగ బలాబలములు, గ్రహములదిక్ స్థానముల చేష్ట

---

1. మదరాసు, తంజావూరు, లండన్, నగరములలోని పుస్తకాలయములలోనివ్వటిలో మెఱుఁగని జ్యోతిష గ్రంథములు లెక్క లేక దిక్కు లేక వందలు వందలుగా బడి యున్నవి.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.N.M.L.
P.R.I.
ACC. NO.

దుల బలాబలములు, ఆయుర్దాయ రాజయోగాదులు, తన్వాది ద్వాదశ భావములు మహాదశాంతర్దశా విదశాదులు మొదలగు వాని ఫలములును నిర్ణయింపఁ బడును. రెండవ దానిలో సూర్యాది గ్రహముల చారములు సప్తర్షిచారములు నక్షత్రగతులు గ్రహముల ప్రకృతి వికృతి ప్రమాణవర్ణాదులు శుభాశుభ నిమిత్తములు వర్షదిగ్దాహ భూకంపాదులు మొదలగు వానికి సహేతుకము లైన ఫలములు నిర్ణయింపఁబడును. ఇట్టి యీ శాస్త్రములు రెండును గూడ గ్రహగణిత శాస్త్రముతో సంబంధము కలవి యై జ్యోతిశ్శాస్త్రమున నంతర్భూతము లైనవి. వీనికి సంబంధించిన ప్రాచీన గ్రంథములు కొన్ని కలవని వరాహమిహిరుఁడు పేర్కొన్న మయ గర్గ గార్గి పరాశర విష్ణుగుప్త మణిత్థ యవన శ్రుతకీర్తి సత్యాచార్య జీవశర్మ దేవస్వామి సిద్ధసేనాదుల మతములను బట్టి తెలియుచున్నది.

వృద్ధవసిష్ఠ సంహిత యను నొక గ్రంథ మున్నది. అది బ్రహ్మర్షి వసిష్ఠ నిర్మిత మని గద్య చెప్పుచున్నది. అది యెవరు రచియించిన దైనను, వాసిష్ఠ సిద్ధాంతము వలె వరాహమిహిరునికిఁ బూర్వమా కాదా యని సందేహము కలుగుచున్నది. వృద్ధయవన జాతకము లేక, మీనరాజ జాతక మను నొక గ్రంథమును మీనరాజ యవనాచార్యుఁడు రచియించినట్లు కనఁబడు చున్నది. అందు మొదట "పూర్వముని యొకఁడు లక్షగ్రంథపరిమిత మైన హోరాశాస్త్రమును మయునికిఁ జెప్పె ననియు, దానినే మీనరా జెనిమిదివేల గ్రంథమగునట్లు సంగ్రహించి రచియించె ననియుఁ జెప్పెడి యొక శ్లోకము కలదు. వరాహమిహిరుఁడు పేర్కొన్న యవనేశ్వరుఁ డితఁడే యైనచో నీగ్రంథ మితని దనవచ్చును. బృహత్సంహిత —

"మ్లేచ్ఛాహి యవనా స్తేషు సమ్యక్ శాస్త్ర మిదం స్థితమ్
ఋషివత్తేఽపి పూజ్యన్తే కింపున ర్దైవవి ద్ద్విజాః"

అనుచు యవనులు జ్యోతిశ్శాస్త్ర నిష్ణాతులై ఋషులవలెఁ బూజింపఁబడు చుండిరని ప్రశంసించినది. బృహజ్జాతకము పేర్కొన్న యవనశబ్దము బహువచనాంతముగా నున్నచోఁ బురాతన యవను లనియు, ఏకవచనాంత మైనచో యవనేశ్వరుఁడనియు, మ్లేచ్ఛ దేశాధిపతి యనియు మూఁడువిధము లైన యర్థములను వ్యాఖ్యాతలు తెలిపియున్నారు. అందుచే నీగ్రంథము కడపటి యిద్దఱిలో నెవరిదో తెలియకున్నది. యవనహోర యని మఱియొక జాతక గ్రంథము పదమూఁడ ధ్యాయములది కలదు. అది యవనేశ్వరునిదేమో యని తోఁచుచున్నది. అందు ద్వాదశ భావములు

స్త్రీజాతకమును విచారింప బడినవి. అర్థశాస్త్ర కర్తయగు విష్ణుగుప్తుడు శ్రుతకీర్తి మొదలగు వారు రచియించిన జాతక గ్రంథములు సజీవములై యున్నట్లు తెలియ వచ్చును. వరాహమిహిరుడు పేర్కొన్న పై వారిమతములను దెలుపు శ్లోకము లను బృహజ్జాతక వ్యాఖ్యాత యుదాహరించి యున్నాడు కాని, వారి గ్రంథము లను బేర్కొనలేదు. పారాశరీహోర యిపుడు లోకమున వ్యాపించి యున్నది. బృహజ్జాతకము పేర్కొనక పోయినను జైమిని సూత్రములు గూడ బ్రాచీనము లగుటకు సంశయము లేదు. కావున వరాహమిహిరునికి బూర్వము జాతకసంహి తాస్కంధసంబంధము లగు పెక్కు గ్రంథము లుండెనని నిశ్చయింపవచ్చును. అయినను, అతని గ్రంథములే దేశమున నెక్కువగా వ్యాపించి యవియే యాద్యము లనుసంతటి కీర్తి గణించినవి.

వరాహమిహిరుడు తనపంచ సిద్ధాంతికలో వక్కాణించిన "శక కాల ప్రసక్తి వేఱు[1], అతడు శా, శ. ౪౦౯, క్రీ. ౪౮౭ లో దివంగతుడయ్యెనని ఖండఖాద్య వ్యాఖ్యలోని యొక వచనము వల్ల దెలియుచున్నది[2]. దీనిని బట్టి యితడార్యభటుని వార్ధకదశలో జన్మించియుండు నని విదిత మగుచున్నది. ఇతడు డవంతీ నివాసి, కాపిష్ఠల గోత్రుడు, ఆదిత్యదాసతనయుడు. జ్యోతిస్సంబంధము లైన వివిధ విషయములను విశదీకరించిన యితని బృహత్సంహిత విశ్వవ్యాప్తమై ఖండాంతర భాషలోనికి గూడ ననువదింప బడినది. ఇందు, శాస్త్రోపనయ సంవత్సర సూత్ర రవిచారాది నక్షత్రపురుష వ్రతాంతము లైన నూటైదు విషయ ములు గలవు. ఒక్కొక్క విషయమున కొక్కొక్క యధ్యాయము చొప్పున నుపసంహారాధ్యాయముతో నిది నూటాఅధ్యాయముల గ్రంథము. ఇది తరువాతి వారి సిద్ధాంతాది వివిధ గ్రంథరచనకు దోడ్పడిన దని వారు వారు గావించిన ప్రశంసల వల్లనే వ్యక్తమగుచున్నది. దీనికి సంహితా వివృతి యనుపేర భట్టోత్పలుడు క్రీ. ౯౬౬ లో, గొప్పవ్యాఖ్య నిర్మించెను[3]. ఇతని పద్యమయవ్యాఖ్య ననుసరించి

---

1. వరాహమిహిరః స్వకీయ పంచసిద్ధాంతికాయామ్—
   సప్తాశ్వివేదసంఖ్యం 427 శకకాల మపాస్య చైత్ర శుక్లాదౌ ఇత్యుక్తవాన్.
2. నవాధికపంచశతసంఖ్యేశాకే వరాహమిహిరో దివంగతః. (యామరాజు)
3. వస్వష్టాష్ట రరార మితే శాకే కృ తేయం వివృతి ర్మయా,
   చతుర్వింశతిసాహస్రం మాన మస్యా హ్యనుష్టుభామ్,

వార్షగణ్యకులజుఁడు కుమార పండిత తనయుఁడు నైనయోగియను దైవజ్ఞుఁడు[1] ఉత్పలపరిమళ మను గద్యమయవ్యాఖ్య నిర్మించెను.

ఇతని హోరాశాస్త్ర మగు బృహజ్జాతక మిరువది యైదధ్యాయముల గ్రంథము. ఇదియును జగద్వ్యాప్తమే. దీనికే సంగ్రహముగా నితఁడు లఘుజాతక మనఁ బదమూఁడధ్యాయముల కృతిని, యోగయాత్ర యనెడి మఱియొక గ్రంథమును రచియించెను. ఈ కృతులన్నిటికిని భట్టోత్పలుఁడు టీకలు రచియించెను. కాని, మూలవ్యాఖ్యలు రెండునుగూడ మనదేశమున వ్యాపించినట్లు కనఁబడదు. తొమ్మిదియధ్యాయముల జర్మనీభాషానువాదముతోడి దీనిని, కెర్నుపండితుఁడు(Prof. H. Kern) ప్రకటించియున్నాఁడనియు, రాజేంద్రలాల్‌మిత్ర గావించిన పరిశోధనలను బట్టి యిది బృహద్యోగయాత్రయై యుండు ననియు గైక్వారను గ్రంథపరిశోధకుఁడు వ్రాయుచున్నాఁడు[2]. లండన్ పుస్తకాలయమం దున్న దీని ప్రతిలోఁ బదునాలుగధ్యాయముల గ్రంథ మున్నట్లును, ఇంకను గొంత గ్రంథముండియుండు ననితోఁచుచున్నట్లును, అతఁడభిప్రాయపడియున్నాఁడు. ఇది సేనలజైత్రయాత్రకు సంబంధించిన భవిష్యత్తును దెలుపునట్టి గ్రంథము. ఇందు రమారమి ౫౦ శ్లోకములుండు నఁట. ఎవరో లేఖకులు బృహజ్జాతకము చివర నున్న 'ఆదిత్యదాసతనయ, ఇత్యాది శ్లోకములను గ్రంథాంతమందు చేర్చుటచే దైవజ్ఞవల్లభ యనుహోరాగ్రంథము కూడ వరాహమిహిరునిదే యనెడిభ్రాంతి కొంచటికిఁ గలుగవచ్చును గాని, అది యితనిది గాదు. శ్రీపతి పండితుఁడో లేక నీలకంఠ పండితుఁడో దానిని రచించి యుండునని రాజేంద్రలాల్‌మిత్ర పండితుఁడభిప్రాయబడి యున్నాఁడు.

వరాహమిహిరుని పుత్రుఁడగు పృథుయశుఁడు హోరాషట్పంచాశిక యను కృతి నిర్మించెను. దీనికిని భట్టోత్పలుఁడు వ్యాఖ్యానము రచియించెను.

రోమక సిద్ధాంతమను పేర షవాయణ మను నొక గ్రంథము కలదు. దీని మొదట నున్న "ధూమ్రం పుత్రం పృతి రోమకాచార్యో వదతి, పున రేవ ప్రవక్ష్యామి శృణు పుత్ర పృయత్నతః" ఇత్యాది వాక్యములను బట్టి యిది రోమకాచార్య ప్రణీత మనెడిభ్రాంతి కలుగును గాని, విషయ వివరణమును బట్టి యిది యర్వాచీన

---

1. ఒక ప్రతిలో నితఁడు భాస్కరుఁడనుపేరను, నైధ్రువకాశ్యపగోత్రుఁడు గాఁ గన వచ్చుచున్నాఁడు. ఇం దేలేఖకుని పాఠము తప్పో :
2. చూ. లండను లైబ్రరీ కేటలాగు సంపుటము 5.

కల్పిత మని తెలియవచ్చును. ఇట్లే జ్యోతిర్విదాభరణ మనుకృతి కాళిదాస కృత ముగాఁ గనఁబడుచు, ధన్వంతరి క్షపణాకమరసింహాది నవరత్నములను శ్రీహర్ష విక్రమాదిత్యునికిఁ జేర్చి ప్రసిద్ధికెక్కి యున్నది. అది కూడ నర్వాచీన మని యందలి విషయమే విశదీకరించు చున్నది. మఱియు సోమసిద్ధాంత మను నొక కృతి సిద్ధాంతసంజ్ఞచే గణితస్కంధమునకుఁ జేరినదిగా భ్రాంతి కొలుపును గాని, జాతక సంహితలకు సంబంధించిన యది యెవరు నిర్మించినదో తెలియరాదు. ఒక లేఖకుఁడు సిద్ధాంతభట్టాచార్య నిర్మిత మనెను గాని, అది పేరో బిరుదో తెలియ రాదు. ఇంక జాతక సంహితాస్కంధములకు సంబంధించిన యర్వాచీన గ్రంథములు వందలుగా నున్నవి. వాని నెల్ల నిందు పేర్కొనుట కైన నలవికాదు, కాశీ నివాసి యగు నీలకంఠ పండితుఁడు క్రీ. ౧౫౮౭ లో, తాజిక మను గొప్ప గ్రంథము నిర్మిం చెను. ఇది జ్యోతిర్విషయముల కెల్ల సంబంధించినది. సంజ్ఞాతంత్ర వర్షతంత్రము లనెడు రెండు భాగముల విలసిల్లు దీని కెందఱో వ్యాఖ్యలు రచియించి వ్యాప్తికిఁ దెచ్చియున్నారు. ఇఁక ముహూర్తభాగమునకుఁ జేరినవానిలో ముహూర్త దర్పణము ముహూర్త దీపకము మార్తాండము కల్పద్రుమము మొదలుగా ననేకములు వ్యాప్తములై యున్నవి. శకున భాగమునకుఁ జేరి, అద్భుతసాగరము సర్వార్థ చింతామణి శకునార్ణవము మొదలుగా బహుగ్రంథము లుత్పన్నము లైనవి. ప్రశ్నభాగమునఁ బ్రశ్నశాస్త్రము ప్రశ్నలక్షణము ప్రశ్నవిషయము ప్రశ్నజ్ఞానము ప్రశ్నార్ణవప్లవము మొదలగు బహు గ్రంథములు కలవు. ఇందు, పద్మనాభ కృతలంపాక ముత్తమముగా నున్నది. స్వప్న ఫలములను దెల్పు స్వప్నాధ్యా యాది గ్రంథములు మఱికొన్ని యున్నవి. ఇట్లు సంహితా స్కంధము బహు ముఖముల వ్యాపించి యిప్పటికిని లోకమున వ్యవహారములో నున్న దనుటయే దీని విశేషము. జాతకస్కంధము గూడ పరాహమిహిరునికిఁ బూర్వము నుండి నేఁటివఱకుఁ గూడఁ బ్రజాదరణము గాంచుచునే వచ్చుచున్నది గాని, యీ భాగ మందుదయించినవి వందలకొలఁది గ్రంథము లున్నను బఠనపాఠ వ్యవహారములో నున్నవి మాత్ర మల్ప సంఖ్యాకములే. అందును, పారాశరీ జైమినీయములు రెండే గణనీయములై యున్నవి. వీనికున్న వ్యాప్తి యిపుడు బృహజ్జాతకమునకు లేదు. పారాశరీహోర ననుసరించి, యజ్ఞనారాయణ యజ్వపుత్రుఁడు నాధునికుఁడు నైన వేంకటేశ్వర పండితుఁడు రచియించిన జాతక చంద్రిక యన్నిటిని మించి ఫల కథనమున నుత్తమ ప్రమాణ మగుచున్నది. సవ్యాఖ్యము లైన జైమిని సూత్రములు భరతఖండ మంతట వ్యాపించియున్నవి. జాతక భాగమున నిదియు నుత్తమ ప్రమాణ మనుట నిర్వివాదము. ఈ సూత్రములు రచియించిన యతఁడే

జైమినియో నిరూపింప వీలు గాకున్నది. వృద్ధపారాశరీ లఘుపారాశరీ కర్తల విషయము నట్టిదే. కాని, యీ గ్రంథములు ప్రాచీనము లనుట నిరాక్షేపము. ధుంధి రాజకృత మగు జాతకాభరణము, భట్ట జయరాముని జాతక కామధేనువు, కంచం యల్లయ్య రచియించిన జ్యోతిష దర్పణము, మహాదేవశర్మ జాతకార్ణవము, ధుంధి రాజపుత్రుఁడగు శివపండితుని జాతకము కుటావళీపద్ధతి, మొదలైనవి కూడఁ బ్రమాణ గ్రంథములు గాఁ గనవచ్చు చున్నవి కాని యెందుచేతనో వీనికి వ్యాప్తి రాలేదు. జాత కార్ణవ మనునాఅధ్యాయముల గ్రంథము వరాహమిహిరీయముగాఁ గనవచ్చు చున్నది గాని, చంద్ర సూర్యగ్రహణ విషయము పూర్ణముగా వివరించునది సిద్ధాంతమునకుఁ జెందినదిగాని జాతకమునకుఁ జేరినది కాదు. అది వరాహమిహిరుని మతము ననుసరించి యన్యుఁడు రచియించినది కాని యతఁడు నిర్మించినది కాదు. పాణినాధ మిశ్రుఁడు రచించిన మఱియొక జాతక చంద్రికయు, మాధవ పండితుని జాతక దర్పణమును, కేశవపండితుని జాతకపద్ధతియు మొదలైనవి కొన్ని ద్వాదశభావము లను జక్కఁగ విశదీకరించి యున్నవి. ఇంక నిట్టివెన్నేని కలవు. జాతసస్కంధము విస్తరించు కాలమున దాని ననుసరించి ప్రశ్నశాస్త్రము, కేరళి పంచపక్షి ఛప్పన్నము మొదలగు నామముల భావి ఫలాభిధాయకమై యుదయించి విస్తరిల్లినవి. అట్లు బయలుదేఱిన దానికృతులలో, కేరళాచార్యుని చూడామణి కేరళి బహువిధ ప్రశ్న ఫలనిరూపణపరమై కనఁబడుచున్నది. కేరళ చంద్రికా కేరళ జ్యోతిషములు నట్టివే.

రమలశాస్త్రము గూడ నిట్టిదే. ఇది తొలుత, టర్కీదేశమునుండి వచ్చినది. ఈ శాస్త్రము మహమ్మదీయ సంఘమున నెక్కువగా వ్యాపించినట్లు హాజీకాల్ఫ అను గ్రంథమువల్లఁ దెలియుచున్నది. ఇది హిందూదేశమున కెప్పుడు వచ్చెనో కాని, క్రీ. శ. ౧౭౦౦ ప్రాంతమున, త్రిపాఠి రుద్రముని రమలేందుప్రకాశ మను పదునాఱుల్లాసముల సంస్కృత గ్రంథము రచియించెను. తరువాత, చింతామణి పండితుఁడు రమల ప్రశ్న సంగ్రహమును, రామపండితుఁడు రమలతంత్రమును నిర్మించిరి. ఇతఁడు గ్రంథాంతమున—

"చక్రే రమల వైచిత్ర్యం బద్ధం శకలషోడశైః
దృష్ట్వా యవనశాస్త్రో క్త బద్ధం గీర్వాణభాషయా"

అనుచుఁ దా నీగ్రంథము యవనశాస్త్రము ననుసరించి రచియించినట్లు తెలిపియున్నాఁడు. ఇంక సాముద్రికము—

ఇది శరీరావయవములను బట్టియు హస్తములందలి రేఖలను బట్టియు ఫలము చెప్పునట్టి శాస్త్రము. శ్రీవిష్ణువు నారదుని కుపదేశించినట్లుగా నారదీయ మను పేర సాముద్రిక శాస్త్రము గోచర మగుచున్నది. ఇందు స్త్రీపురుషాయుష—అంగుళి—నాసా—పార్ష్ణి జంఘా—గతి—జాను — గంధ — లక్షణము లనుపేర నే డధ్యాయముల గ్రంథము మాత్రము కనఁబడుచున్నది. దీనికి లక్షణదీపిక యను పెద్దవ్యాఖ్య కలదు. ఈ శాస్త్రము కొంతకాలము వ్యాప్తిలో నుండి తరువాతఁ గొంచెము విశ్వాసదూరమై మఱుఁగుపడినది. కాని, విదేశీయుల సాముద్రిక గ్రంథములు మన దేశమున వ్యాపించుట చూచినతరువాత మనవారికిఁ గూడ నిపుడు సాముద్రిక విశ్వాసము కుదురుచున్నది. ఇందు చక్కని పరిశ్రమ చేసినచో, వివర్శకుఁ డగు దైవజ్ఞుఁడు సరియైన జాతక ఫలములు చెప్పునట్లే, గతాగత ఫలములు చెప్పవచ్చు ననియీశాస్త్ర పద్ధతిని బట్టి తెలియుచున్నది. భృగుసంహిత మొదలగు కొన్ని గ్రంథము లున్నవి. అవి, ఈ యీరాసులం దీయీ గ్రహము లున్నపు డిట్టి ఫలము సంభవించు ననికూర్చిన జాతక చక్రముల ప్రోగులు కాని, స్వతంత్ర శాస్త్రగ్రంథములు కావు. ఆ గ్రంథములం దంగటి జాతకములు నుండును. వారివారిజాతకములను బట్టి యందు వ్రాసిన ఫలములను దెలిసికొనవచ్చును. అందు, కొన్ని నాడీగ్రంథములు ముద్రితములు గాక కొందటివద్ద మాత్రమే యున్నవి. ఇఁక నీవిషయమిటుంచి దక్షిణోత్తరాయణముల యెడఁ బూర్వమతము లెట్లున్నవో కొంచెము తెలిసి కొందము.

వేదాంగ జ్యోతిష మను గ్రంథమిట్లు తెలిపి యున్నది.

"ప్రపద్యేతే శ్రవిష్ఠాదౌ సూర్యాచంద్రమసా వుదక్
సార్పార్ధే దక్షిణార్కస్తు మాఘశ్రావణయో స్సదా"

సూర్యుఁడు ధనిష్ఠా ప్రథమ పాదగతుఁ డగుటచే మాఘమాసమున నుత్తరాయణమును, ఆశ్లేషార్ధగతుఁ డగుటచే శ్రావణమాసమున దక్షిణాయనమును సంభవించుచుండు నని దీనిభావమును సుధాకరభాష్యము చెప్పుచున్నది. వరాహమిహిరుఁ డీభావము దెలుపుచుఁ దననాఁటి యయనస్థితి నిట్లు నిరూపించి యున్నాఁడు.

"ఆశ్లేషార్ధా ద్దక్షిణ ముత్తరమయనం ధనిష్ఠాద్యమ్
నూనం కదాచి దాసీత్, యే నోక్తం పూర్వశాస్త్రేషు.
సాంప్రత మయనం సవితుః కర్కటకాద్యం మృగాదిత శ్చాన్యత్"

సూర్యుఁ డాశ్లేషార్ధగతుఁ డగుటచే దక్షిణాయనమును, ధనిష్ఠాద్యగతుఁ డగుటచే నుత్తరాయణమును బూర్వ మొకప్పుడు సంభవించెడి దనుట నిశ్చయము. ఇపుడు సూర్యుని కర్కటకరాశి ప్రవేశమున దక్షిణాయనమును, మకరరాశి ప్రవేశమున నుత్తరాయణమును గలుగుచున్నది—దీనినిబట్టి పునర్వసు చతుర్థపాదమున రవి ప్రవేశించినపుడు దక్షిణాయనమును, ఉత్తరాషాఢా ద్వితీయపాదమునఁ బ్రవేశించినపు డుత్తరాయణమును గలుగుచున్న దని విదిత మైనది. ఈ భేదము పరిశీలింపఁగా దక్షిణోత్తరాయణములకు సూచక మైన సూర్యుని నక్షత్రప్రవేశము వేదాంగ జ్యోతిషము నాఁటికంటె బృహత్సంహితనాఁ డాఱు పాదములు వెనుకకు వెళ్ళినట్లు స్పష్ట మగును. ఇది ౧౩౦౦ సంవత్సరముల నాఁటిమాట. అనఁగాఁ బూర్వకాలమున శ్రావణమాఘ మాసములలో వచ్చెడి దక్షిణోత్తరాయణములు వరాహమిహిరుని నాఁ డాషాఢ పుష్య మాసములలో వచ్చుచుండెడి వనుట. అప్పటికి నిప్పటికిఁ గల యంతరము నిరీక్షించినచో సూర్యుని నక్షత్ర ప్రవేశము మఱికొంత వెనుకకు వెళ్ళి యుండునని తెలియకపోదు. వరాహమిహిరునివలెఁ బ్రత్యక్ష పరీక్షణము గావించినయెడ నెంత వెనుకకు వెళ్ళెనో తేలును. ఈ విషయము గణిత సిద్ధాంతవేత్తలు పరిశీలింతురుగాక.

అర్థశాస్త్రము

కొందఱు దీనితో నీతిశాస్త్రమును వేఱుగాఁ బఠించిరి కాని, పృథ్వీలాభ తత్పాలనములకు సంబంధించిన యెల్లవిషయములను విశదీకరించు నర్థశాస్త్రమునఁ జతుర్విద్యలలో నొకటి యగు దండనీతి యనెడి రాజనీతి యంతర్భూతమే కాని వేఱు కాదనుట వాస్తవము. ఇందలి విషయము మిక్కిలి పురాతనమై యార్యసంఘ నాగరికతతోనే యంకురించిన దని వేదములఁ గనఁబడు వర్ణాశ్రమ వృత్తి ప్రజాపాలన సంగ్రామవిజయాది వర్ణనలే చెప్పుచున్నవి. అదియే రామాయణములోని కచ్చిత్సర్గాదులందును భారతసంహితలో విదురనీతి శ్రీకృష్ణ యాన పర్వాదులందును తరువాత శాంతిపర్వమందును మనుయాజ్ఞవల్క్యాది స్మృతులం దాచార వ్యవహార కాండములలోను రూప మేర్పడఁ గొంత పెరిఁగినది. అట్టి యీ యర్థశాస్త్ర విజ్ఞానమునకును, మనువు–బృహస్పతి–శుక్రుఁడు–పరాశరుఁడు–భారద్వాజుఁడు (ద్రోణాచార్యుఁడు) – కౌణపదంతుఁడు (భీష్ముఁడు) పిశునుఁడు (నారదుఁడు)–వాతవ్యాధి (ఉద్ధవుఁడు) బాహుదంతీ పుత్రుఁడు (ఇంద్రుఁడు) విశాలాక్షుఁడు–ఖరపట్టుఁడు–ఆచార్యులు (కౌటిల్యుని గురువు)–అనువారు పరివర్తకులని కౌటిల్యార్థ శాస్త్రము తెలిపినది, పురాణములలోని వర్ణనలను బట్టి వీరిలోఁ

గొందఱు దేవత లనుకొనుట కవకాశ మున్నది గాని, వా రా పేళ్ళతోడి మానవ మును లనియే యిందుఁ దలంతము. అట్టి యీ ప్రవర్తకులలో బృహస్పతి శుక్రుఁడు విశాలాక్షుఁడు ననువా రర్థశాస్త్ర విషయక గ్రంథములు రచియించినట్లు, విశ్వ రూపాచార్యుఁ డనఁబడు శంకరభగవత్పాద శిష్యుఁడగు సురేశ్వరాచార్యుఁడు తాను రచియించిన యాజ్ఞవల్క్య స్మృతివ్యాఖ్య యగు బాలక్రీడలో—యథాహ బృహస్పతిః—ఏవం చ విశాలాక్షః—అనుచు వారి మతము లుద్ఘాటించుట చేతను, బార్హస్పత్యము శుక్ర నీతిసార మను గ్రంథము లుండుటచేతను జెప్పవలసి వచ్చుచున్నది. కౌటిల్యుఁడు "ఓన్నమః శుక్ర బృహస్పతిభ్యామ్" అను మంగళాచరణ వాక్యముతో గ్రంథరచన మారంభించుటంబట్టియుఁ జెప్పవలసి యున్నది. కాని, బాలక్రీడ యుదాహరించిన బృహస్పతి వచనములు మొన్న మొన్న లాహోరులో ముద్రింపఁబడిన బార్హస్పత్య సూత్రమునందు కనవచ్చుట లేదనియు, ఆగ్రంథ మర్థశాస్త్రముగా గణింపఁ దగినట్లు లేదనియు దానిని బరిశీలించిన గణపతి శాస్త్రిగారు తెలిపియున్నారు [1]. ఇది యిట్లుండ, క్రీస్తుశకారంభమున కించుక పూర్వమో లేకపరమో యవన జ్యోతిషము నుండి మన దేశమునకు వచ్చిన కొన్ని పారిభాషిక పదములలో నొకటి యగు హోరాశబ్దమును బేర్కొన్న శుక్రనీతిసారము [2] కౌటిల్యునికిఁ బూర్వమనుట పొసఁగదు. ఈ శుక్రనీతిసారము పురాతన మైన శుక్రనీతికి సంక్షేపమని కొంద ఱందురు గాని యదియును సరిగాదు. ఇందుకు దాని మొదటి శ్లోకములే ప్రమాణము.

"పరిణమ్య జగదాధారం సర్గస్థిత్యంత కారణం
సంపూజ్య భార్గవః పృష్టో వందితః పూజిత స్తుతః
పూర్వదేవై ర్యథాన్యాయం నీతిసార మువాచ తాన్
శతలక్ష శ్లోకమితం నీతిశాస్త్ర మథోక్తవాన్
స్వయంభూ ర్భగవాన్ లోకహితార్థం సంగ్రహేణవై
తత్సారంతు వసిష్ఠాద్యై రస్మాభి ర్వ్యుద్ధిహేతవే"

వీటినిబట్టి బ్రహ్మ యుపదేశించిన కోటిశ్లోకముల నీతిశాస్త్రమును వసిష్ఠాదులు సంగ్రహించి రనియు, శుక్రుఁడు దానవులకుఁ జెప్పినది నీతిసారమే యనియుఁ దెలియుచుండ, నింక శుక్రుఁడు వేఱుగాఁ జెప్పిన పెద్ద నీతి యేదో తెలియ కున్నది.

---

1. అనంతశయన ముద్రణము. కౌటిల్యార్థ శాస్త్రపీఠిక.

2. సంహితాం చ తథా హోరాం గణితం వేత్తి తత్త్వతః 2. 182.

కావున ముద్రిత మైన బార్హస్పత్య సూత్రముకంటె వేఱై బాలక్రీడ యుదాహరించిన వచనములతో బృహస్పతి పేర నొక యర్థశాస్త్ర గ్రంథమును, అట్లే విశాలాక్షుని పేర నొకటియుఁ బూర్వ ముండెడి వన్నమాట సత్యమే కాని యవి యిపుడు లభించుట లేదనియు, లభించిన శుక్రనీతిసారము ప్రాచీనము కాక, శుక్రుని పేర నర్వాచీను లెవరో నిర్మించిన దనియు విశ్వసింప వలసి యున్నది. అందుచే నిపుడు లభ్యమైనంతలో నర్థశాస్త్ర విషయకమైన మొదటి గ్రంథము కౌటల్యార్థ శాస్త్రమే యన వలసివచ్చినది.

ఈ గ్రంథము నిర్మించిన లోకజ్ఞుఁడు కౌటల్యుఁడు. కుటలగోత్రమున జన్మించిన వాఁడగుటచే నీపేరు వచ్చినది [1], ఇతని మొదటిపేరు విష్ణుగుప్తుఁడు. చణకదేశమునఁ బుట్టిన వాఁ డగుటచేఁ జాణక్యుఁ డనియు వ్యవహారము కలిగివది [2]. రాజకీయ వ్యవహార కౌటిల్య ముండుటచే నితఁడు కౌటిల్యుఁ డయ్యెనని కొంద అందురు. లోకమున ఇకారమధ్యముగానే యీ పేరెట్లో వ్యాప్త మైనది. కాని, అర్థశాస్త్ర మూలవ్యాఖ్యానముల వ్రాఁతప్రతు లన్నిటి యందును, కౌటల్యశబ్దమే కనఁబడిన దని వానిని బరిశీలించిన గ్రంథప్రకాశకులు తెలుపుచున్నారు. వరాహమిహిరాదు లితని విష్ణుగుప్తుఁ డనియే వ్యవహరించిరి. జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధుఁడైన మఱియొక చాణక్యుఁ డర్వాచీనుఁ డుండుటచే బృహజ్జాతక వ్యాఖ్యాతయగు భట్టోత్పలుఁ డొకచోట 'విష్ణుగుప్తచాణక్యా వాహతుఃʼ అని యిరువుర మతములను దెల్పి, యింకొకచోట 'విష్ణుగుప్తేన చాణక్యాపరనా మ్నైవ ముక్తమ్ʼ అని రెండు సంజ్ఞలతో నితని మతము మాత్రమే యుదాహరించెను. కౌటల్యుని యర్థశాస్త్రమును బురస్కరించుకొని నీతి వాక్యామృతము రచియించిన జైన పండితుఁడగు సోమదేవసూరి "శ్రూయతే హి కిల చాణక్య స్తీక్ష్ణదూతప్రయోగే ణైకం నందం జఘానేతి" అనుచుఁ గౌటల్యుని జాణక్య నామమున వ్యవహరించెను. ఇ ట్లీమూఁడుపేళ్ళు నితనికి సమన్వయించుచున్న ట్లింకను బ్రమాణములు కలవు కాని, కాటల్యుఁడే గ్రంథాంతమునఁ దనవిష్ణుగుప్త నామము దెలిపియుండ నింకఁ బెక్కులఁ

"దృష్ట్వా విప్రతిపత్తిం బహుధా శాస్త్రేషు భాష్యకారాణామ్
స్వయ మేవ విష్ణుగుప్త శ్చకార సూత్రం చ భాష్యంచ"

---

1. అథ స్యా త్కుటలో గోత్రకృ త్క్యృషా. నానార్థార్ణవ సంక్షేపే. కేశవస్వామీ
2. కౌటల్య శ్చణకాత్మజఃʼ. హేమచంద్ర నామమాలిక. చణక పుత్రుఁడని దీనినుతము.

ఈ చాణక్యుఁడు, కుసుమపురము రాజధానిగా మగధరాజ్య మేలిన నంద రాజుల నున్మూలించి మౌర్యుఁడగు చంద్రగుప్తుని వారి సింహాసనముపై నెక్కించిన వాఁడగుటచే, క్రీ. పూ. ౩౨౧ లో నున్న వాఁడని కొందఱును, చంద్రగుప్తుఁడు రాజైన కాలమంత కీంకను గొంచెము పూర్వమే యని కొందఱును భావించి యున్నారు. ఈ భేదమిటు లుండఁగా వింటర్నిట్జ్ (winternitz) మొదలగు పాశ్చాత్యులు కొందఱు, చాణక్యుఁడు క్రీ. శ. మూఁడవ శతాబ్దిలోని వాఁడని తలంచిరి. వారి వ్రాఁతలనుగూడఁ బ్రమాణముగా గ్రహించుచు నర్థశాస్త్రము ప్రకటించిన జర్మనీ పండితుఁడగు జే. జాల్లీ (J. Jolly) యను నతఁడు దాని పీఠికలో, మౌర్యులను, జంద్రగుప్త సభను బేర్కొన్న భగవత్పతంజలి తన భాష్యములో, గౌటల్యునిఁ బేర్కొనలేదు గావునను, గ్రంథరచనా పద్ధతిని బట్టి కౌటల్యుఁ డితరశాస్త్ర కర్తలవలెఁ బండితుఁడుగాఁ గనఁబడుచున్నాఁడు గాని, గొప్ప రాజకార్య ధురంధరునివలెఁ గనవచ్చుటలేదు గావునను, ఇతఁడు క్రీ. పూ. నాల్గవ శతాబ్దిలోని వాఁడనుట యంగీకార్యము కాకున్న దనుచు వ్రాసెను [1]. మహా భాష్య కర్త యితని పేరెత్తక పోవుటయే యితఁడు చంద్రగుప్తుని రాజుఁ గావించిన వాఁడు కాఁ డనుట కాధార మయ్యెనేని క్రీ. శ. ఎనిమిదవ శతాబ్దిలోని వాఁడగు విశ్వరూపా చార్యుఁడును దన బాలక్రీడలో బృహస్పతివిశాలాక్షులను బేర్కొని యర్థశాస్త్ర విషయ సందర్భమున నితని పేరెత్తక పోవుటంబట్టి కౌటల్యుఁ డతని కంటెను గూడఁ బరుఁ డన వలసినదేనా? కావునఁ బూర్వ గ్రంథకర్తను బరగ్రంథకర్త పేర్కొనుటయుఁ బేర్కొనక పోవుటయుఁ గాల నిర్ణయమునఁ బ్రధానాధారము లనుట హాస్యాస్పదము. ఇది యిటులుండ, అశోకుని శాసనములలో నతని రాజ్య కాలమును దెలుపుమాట లేవియు లేకున్నను, ఇతరులు వ్రాసిన యేవో వ్రాఁతలను బురస్కరించుకొని పాశ్చాత్యులు నిర్ణయించిన చంద్రగుప్త కాలము కూడ సరిగా దనియు, అంతకంటె వాయుపురాణమును రాజ తరంగిణియుఁ దెలిపినదే యుచిత మనియు రెండుమతములను బరిశీలించిన హైందవ విద్వాంసులు భావించుచున్నారు.

రాజతరంగిణిలోని [2] శ్లోకమును బట్టి కలియుగమున ౬౫౩ సంవత్సరములు గడచినంత, కౌరవ పాండవ యుద్ధము జరిగిన దని కొందఱును, ఆ శ్లోకములో

---

1. లాహోరు ముద్రణము. 1923,

2. కతేషు షట్సు సార్ధేషు త్ర్యధికేషు చ భూతలే
కలే ర్గతేషు వర్షా ణామభవన్ కురుపాండవాఃరాజ, 1-51.

'సార్ధేషు' అను పదమునకు 'మూఁడువందలతోఁ గూడిన' యనెడి యర్థము చెప్పి ౯౦౩ సంవత్సరము లైన పిదప జరిగిన దని కొందఱును జెప్పుచున్నారు. ఇందు మొదటిది ప్రాచీనమతము. రెండవది నవీనమతము. ఇందు మొదటిసమన్వయమే సంప్రదాయసిద్ధము. కాని, కొందఱీ కాలములను సరిపుచ్చుటకై రెండవమత మెక్కువ సహాయపడుచున్నది. ఆ భారతయుద్ధమున బడిపోయిన సహదేవుఁడనురాజు పిదప నతని కొడుకగు సోమాపి యను రాజపుత్రుఁడు రాజ్యమునకు వచ్చి గిరివ్రజ మేలిన కాలము మొదలుగాఁ బుష్పమిత్రుని వఱకును బరిపాలకు లైన పెక్కండ్రు రాజుల రాజ్యకాలములను వాయుపురాణము వక్కాణించియున్నది[1]. ఇది యిచ్చిన లెక్కలనుబట్టి చూడఁగా, క్రీ. పూ. ౫౯౨ లో, కౌటల్యుఁడు చంద్రగుప్తుని రాజుఁ గావించినట్లును, అది మొదలుగా ౧౩౮ సంవత్సరము లతని వంశమువారు పాలకులైనట్లును, అటుపిదప వారిరాజ్య మపహరించి సేనాని యగు పుష్పమిత్రుఁడు క్రీ. పూ. ౪౦౧ వఱకు నేలినట్లును దెలియుచున్నది. పాశ్చాత్యులిచ్చిన చంద్రగుప్తకాలమునకును, ఇది యిచ్చిన కాలమునకును సుమారు ౨౫౦ సంవత్సరముల యంతరమున్నది. గణపతిశాస్త్రిగారు మొదలగు కొందఱు దేనిని బట్టి నిశ్చయించిరో తెలియరాదుగాని వారు చంద్రగుప్తకౌటిల్యులను, క్రీ. పూ. నాలవ శతాబ్దికిఁ జేర్చిరి. ఈ భేదములను బట్టి వీరి కాలము విస్పష్టముగాఁ దెలియరాలేదని చెప్పక తప్పదు గాని, యెట్లయినను, పుష్పమిత్రుని నెరొక్కన్న పతంజలి (క్రీ. పూ. ౨౫౦ ప్రాంతము) కంటె వీరు పూర్వు లని మాత్ర మూహింపవచ్చును[2]. ఈ సందర్భమున మఱొక్క విశేషము.

ఇందలి దశమాధికరణతృతీయాధ్యాయములో 'అపీహ శ్లోకా భవతః' అను మాటతో రెండు శ్లోకము లుదాహరింపఁబడినవి. 'యాన్ యజ్ఞసంస్థి స్తపసా చ విప్రాః' ఇత్యాదియు, "నవం శరావం సలిలస్య పూర్ణ" మిత్యాదియు నైన యీ శ్లోకములు భాసుని ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని వనుట స్పష్టము. 'వీని నుదా

---

1. సంగ్రామే భారతే తస్మిన్ సహదేవో నిపాతితః
   సోమాపి స్తస్య తనయో రాజర్షిః స గిరివ్రజే.....
   ....పుష్పమిత్రస్తు సేనాని రుద్ధృత్య వైబృహద్రథమ్
   కారయిష్యతి వై రాజ్యం సమాః షష్టిం సదైవతు. వాయు. ఉత్తరభం. 37 అధ్యా.

2. పాశ్చాత్యులు చంద్రగుప్తుని కాలము క్రిందికి దింపుటచేతనే పతంజలి కాలమును గ్రిందికి దిగి క్రీ. పూ. ౧౫౦ అయినది. వారికి సిద్ధాంతము సందిగ్ధమే.

హరించుకొన్న కౌటల్యుఁడు భాసమహాకవి కర్వాచీనుఁ' డనుటకుఁ గొంచము సాహసింపకపోరు కావున నీ విషయము విచారణీయము.

అర్థశాస్త్రము పదియే నధికరణములందును గొన్నివందల శ్లోకము లున్నవి. అవి యన్నియుఁగౌటల్యరచితములే కాని యన్యులవి కా వని పరిశీలకులకుఁ దెలియనిది కాదు. కౌటల్యుఁడు స్వగ్రంథమందు పరశ్లోకము లుదాహరించుట కిష్టపడని వాఁ డనుటకు నొకగొప్ప నిదర్శనము కలదు. దశమాధికరణము కడపట.

'ఏకం హన్యా న్నవా హన్యా దిషుఃక్షిప్తో ధనుష్మతా
ప్రాజ్ఞేనతు మతిఃక్షిప్తా హన్యా ద్గర్భగతా నపి'

అను శ్లోకమున్నది. ప్రకరణోద్దిష్టమైన యిందలి భావమును శ్లోకముగా రచియించు చాణక్యుఁ డిట్టి భావముగల భారతోద్యోగ ప్రజాగర పర్వములోని—

ఏకం హన్యా న్నవా హన్యా దిషు ర్ముక్తో ధనుష్మతా
బుద్ధి ర్బుద్ధిమ తోత్సృష్టా హన్యా ద్రాష్ట్రం సరాజకమ్"

అను శ్లోక మెటిఁగియే కొన్నిమాటలు మార్చుకొని స్వకీయ శ్లోకముఁ గావించు కొనెనుగాని దానినే స్వీకరింపలేదు. ఇట్లే 'కాలశ్చ సక్కదభ్యేతి" ఇత్యాదిక మైన యిందలి యింకొక శ్లోకము పంచతంత్రములో నున్నది. ఈ రెండు చోట్లను 'అపీహ శ్లోకశ్చ భవతి' అను మాటలేదు. ఇక్కడనే కాదు, పూర్వోక్తస్థలమునఁ దప్ప మఱెక్కడను గూడఁ బర శ్లోకోదాహరణసూచక మైన యిట్టి మాట నాకుఁ గనఁబడలేదు. కావున భాసుని శ్లోకములు ప్రకరణమునకు సముచితములు గానుండుట కనిపెట్టి యర్వాచీన పాఠకు లెవరో వాని నర్థశాస్త్రమునఁ జేర్చి రనియు; ఇందలి శ్లోకమే పంచతంత్రమునఁ జేరె ననియు విశ్వసింపవలెను గాని, ఆ శ్లోకములను గౌటల్యుఁడే స్వయముగా స్వీకరించె నని మాత్రము చెప్పరాదు. దీనిని బట్టి కౌటల్యుఁడు భాసుని తరువాతి వాఁడని కలలో నైనఁ దలంపరాదు[1].

ఈ యర్థశాస్త్రమునఁ బదియే నధికరణము లున్నవి. అందు మొత్తము ౧౫౦ అధ్యాయము లున్నవి. దండిమహాకవి 'అధీష్వ దండనీతిమ్. ఇయ మిదానీ మాచార్య విష్ణుగుప్తేన మౌర్యార్థే షడ్భిఃశ్లోకసహస్రైఃసంక్షిప్తా" అనుచు

1. కౌటల్యకాలనిర్ణయమునుగూర్చి విశేషములు గణపతిశాస్త్రిగారి పీఠికలలోఁ జూడఁదగును.

వ్రాసినదాని కిది యనుష్టుప్ఛందస్సున నాఱువేల గ్రంథముతోడి శాస్త్ర మగు నని భావము కాని, యీ గ్రంథము శ్లోకాత్మక మని కాదు. ఇందు కొన్ని వందల శ్లోకములు కలవు కాని సూత్రాత్మకము భాష్యాత్మకము నైన యిది వాక్య గ్రంథమే యనుట విదితము. ఇం దింతకు మున్ను తెలుపఁబడిన యర్థశాస్త్ర ప్రవర్తకులే కాక, మఱికొందఱు రాజులును విద్వాంసులును గూడ నాయా సందర్భములఁ బేర్కొనఁబడిరి. వారు, భద్రసేన – కారూశ – కాశిరాజ – వైరంత్య – సౌవీర – జూలూథ – విడూరథ – సుయాత్ర – ఉదయన – జయత్సేన – దుర్యోధన – నల – యుధిష్ఠిర – మాండవ్య – కాత్యాయన – కణింక – దీర్ఘచారాయణ – ఘోటముఖ – కింజల్క – పిశున – పిశునపుత్రాదులు – ఇందలి కాత్యాయనుఁ డేకాత్యాయనుఁడో యూహింప నలవి కాదు. రాజ్యతంత్రజ్ఞుఁ డొకఁ డీపేర నుండె నేమో !

దీనికి భట్టస్వామి ప్రతిపదపంచికాఖ్య వాఖ్యయు, మాధవయజ్వ నయ చంద్రిక యను వ్యాఖ్యానమును రచియించిరి. మహామహోపాధ్యాయ గణపతి శాస్త్రిగారు స్వవిరచిత శ్రీమూలావ్యాఖ్యతో దీని ననంతశయనమునఁ బ్రక టించిరి: మైసూరు ప్రాచ్య పుస్తకాలయాధ్యక్షు లగు శ్యామాశాస్త్రిగారు దీని నాంగ్ల మున ననువదించి ప్రకటించిరి, వీరిద్దఱి యభినివేశముననే లోకజ్ఞానఖని యగు నీ గ్రంథము దేశదేశముల వ్యాప్తమైన దనుట వాస్తవము. ఈ గ్రంథమునం దపాణినీయములైన ప్రయోగములు కొన్నియున్నవి. దీనిశైలి మిక్కిలి కఠిన మగుటయే కాక దుర్బోధములైన పారిభాషిక పదములతోఁ గూడ నిండియున్నది. ఇందుకు, తత్పురుషః = సేవకుఁడు, పరిధి = పన్ను, యుక్తః = రాజకీయాధికారి, ఇత్యాదు లుదాహరణము. పై వ్యాఖ్యానములే లేనియెడల నీ గ్రంథ మీకాలమున నెవరికి నర్థము కా దనునంతటి క్లిష్టముగా నున్నను, ఈ యర్థశాస్త్రము సర్వార్థ సాధక మైన దని మాత్రము చెప్పక తప్పదు. ఈ గ్రంథమునఁ గడపటి శ్లోకమునఁ దప్పఁ దక్కిన యెల్లచోట్లను గ్రంథకర్త కౌటల్యనామమునే వ్యవహరించుకొనెను. పూర్వమతము లెత్తుకొని యవి సముచితములు కా వని తోఁచినపు డెల్ల "నేతి కౌటల్యః" అనుచు స్వమత మావిష్కరించిన స్థలములు కొన్ని వంద లున్నవి. ఇతఁడు తన యాచార్యులు చెప్పిన విషయములు గూడఁ గొన్ని తన కిష్టములు కామించేసి 'ఇత్యాచార్యాః – నేతి కౌటల్యః' అనుచు, అష్టమాధికరణ చతుర్థా ధ్యాయ మంతటను గురుమతమునకు వ్యతిరిక్తమైన స్వమతము నావిష్కరించుచు వచ్చెను. దీనినిబట్టి యితఁడు గురునిందకుఁ డని భావింపరాదు. ఆయా విషయముల నితఁ డతనికంటె సూక్ష్మబుద్ధితోఁ బరిశీలించినవాఁ డని భావింపఁదగును. ఇతఁడు కావించిన యితర మతఖండనమున కొక యుదాహరణము.

శత్రురాజు ప్రబలుఁడై యెదుర్కొనఁ బోవునపుడు హీనబలుఁ డైన రాజేమి చేయవలె నన్న విషయమున – ప్రవాహవేగమున కణఁగియుండు వేతస వృక్షము వలె నమ్రు డగుచుండుటయే కర్తవ్య మని భారద్వాజుఁడును, జయము రానీ, అపజయము రానీ, తనకున్న యావద్బలముతో నెదురేఁగి పోరుటయే క్షత్రియ ధర్మ మని విశాలాక్షుఁడును జెప్పిన మాటలను నిషేధించుచు "శత్రు వెదిరించు నపుడెల్ల వినతుఁ డగుచుండునా, అట్టివాఁడు సాధు వైన గొట్టెవలె నిరాశుఁడై వ్యర్థజీవనుఁ డగును. అల్పసైన్యముతోఁ బోయి పోరాడునా, నావ లేక సముద్రముఁ జొచ్చినవానివలె నశించును. కావున బలవంతుఁడైన మఱియొక రాజు సాహాయ్యము సంపాదించుట గాని శత్రుభేద్యము కాని గొప్ప దుర్గమాశ్రయించుట గాని యట్టి సమయమునఁ గర్తవ్యము" [1]. అని యితఁడు స్వమతముతెలిపెను. ఇట్లే, రాజుల కెట్టివా రమాత్యులు కాఁ దగు రన్న విషయమునఁ బూర్వాచార్య మతములు వక్కాణించి స్వమత మిట్లు దెలిపి యున్నాఁడు [2].

నిష్కల్మష హృదయుఁడును రాజకార్య నిపుణుఁడునైన సహాధ్యాయి నృపున కమాత్యుఁడు కాఁ దగు నని భారద్వాజుఁడు. కలసి మెలసి యాడుకొన్న యట్టి వాఁడు పేనిని బరిభవించును గావున సహాధ్యాయి పనికిరాఁడు. గుహ్యకార్యములందు రాజునకు సమానుఁడై సమశీల వ్యసనములు గలవాఁడు, ప్రభువు తన మర్మము తెలిసికొనునేమో యనుభయముచేఁ దప్పుచేయకుండును గావున నట్టివాఁడు మంత్రి కాఁదగు నని విశాలాక్షుఁడు. దుశ్శీలత్వ మనునది రాజులకును దదధికారులకును గూడ సాధారణ మైనది. అపుడు తన ప్రవర్తనదోషము నమాత్యుఁ డధిక్షేపింపకుండ నతని దోషమును రా జను వర్తించును గావున గుహ్యసధర్మ్మఁడు కాఁదగఁడు. ఎవఁడు సత్యమైన యనురాగము చూపి రాజు నాపదలనుండి రక్షించునో యట్టి వాఁ డమాత్యుఁడు కాఁ దగు నని పరాశరుఁడు. తన ప్రాణ మిచ్చి యైనను రాజును రక్షించుట యనునది భక్తిరూప మైన సేవాధర్మము గాని బుద్ధిగుణము కాదు. అందుచేఁ గేవల మట్టివాఁడు తగఁడు. ఎవఁడు ద్రవ్యోత్పత్తి విషయకము లైన కృత్యములందు నియుక్తుఁడై యర్థమును సవిశేషముఁ గావించునో యట్టివాఁడు సచివుఁడు కాఁ దగు నని పిఱునుఁడు. కేవలధనాభివృద్ధిపరునకు మిగిలిన యమాత్య గుణము లుండనేరవు. కావున నట్టివాఁడు యోగ్యుఁడు కాఁడు. ఎవఁడు తండ్రి తాతలనాఁటినుండి వచ్చు సుగుణములు కలవాఁడో, అట్టివాఁడు తన కొకప్పు డపకారము

---

1. అబలీయస మను ద్వాదశాధికరణము మొదట—
2. అధికరణము 1. అధ్యాయము 8, 9.

చారము గావించినను రాజును బరిత్యజింపఁడు, అతనిని ద్వేషింపఁడు కావున నున్నత వంశము లోనివాఁడును గులక్రమాగతుఁడు నగువాఁ డమాత్యుఁడు కాఁదగు నని కౌణపదంతుఁడు. కులక్రమాగతుఁడు రాజును గాదని తానే రాజువలెఁ బ్రవర్తించును గావున నతఁడు తగఁడు. రాజనీతివేత్తయగు క్రొత్తవానిఁ జేర్పఁదగును. అట్టివాఁడు పేని కపరాధము చేయఁబోఁడు, అని వాతవ్యాధి. కేవలము నీతి శాస్త్ర మెఱిఁగినంతనే కార్యము లేదు. తదర్థానుష్ఠాన పరిచయము కావలెను. అది లేని నూతన పురుషుఁడు స్వకార్యములందు వికలుఁ డగును. అందుచే సద్వంశజుఁడు ప్రాజ్ఞుఁడు శుచి శూరుఁడు రాజానురక్తుఁడు నగు బుద్ధిశాలి యమాత్యుఁడు కా నర్హుఁడని బాహుదంతీ పుత్రుఁడు. ఈ మతము లన్నియుఁ జూపి, "ఇవి యన్నియును సముచితములే. కార్యసామర్థ్యమును బట్టి పురుష సామర్థ్యము కల్పింపఁబడుచున్నది కావున సహోధ్యాయి మొద లగు వారందఱు నయ్యాకార్యముల సమర్థులే యగుదురు గాని పరిత్యాజ్యులు కారు. కావున నేగుణ మెవని కెక్కువగాఁ గలదో వాని నట్టికార్యమున నమాత్యుని గావింపవచ్చును. కాని, పూర్వోక్తులు మంత్రులు మాత్రము కాఁ దగరు. మంత్రియుఁ బురోహితుఁడును బ్రత్యేకగుణములు కలవారు. అందు మంత్రి ప్రధానామాత్యుఁ డనఁబడును. అతఁడు, విజిగీషు రాష్ట్రమున మంచి వంశమునఁ బుట్టి విద్యలు చదివి కళ లెఱింగి నీతిజ్ఞుఁడై ప్రతిభాశాలియై వాగ్మియై ప్రగల్భుఁడు దక్షుండునై మఱపు లేక రాజకీయ వ్యవహారములు జరుపువాఁడై రాజునందు భక్తికలిగి క్లేశమైనను సహించుచు స్థిరుఁడు ధీరుఁడునై శీలబలారోగ్య సత్త్వ సంపన్నుఁడై సౌమ్య దర్శనుఁడును రాజకార్య మృదువునై వైరములు కల్పింపక చుఱుకుగా రాజకీయకృత్యముల నిర్వహింపఁ గలవాఁడు కావలెను. ఇది మంత్రి గుణసంపద. సత్కుల జన్మము సౌశీల్యము సాంగవేదాధ్యయనము దండనీతిజ్ఞత యను గుణములు కలిగి దైవికములు మానుషములు నైన యాపదల నథర్వమంత్ర ప్రయోగమునఁ బరిహరింపఁ గలసమర్థుఁడు పురోహితుఁడు కాఁదగును" అనుచు నమాత్య పురోహిత లక్షణము లభివర్ణించెను. ప్రపంచ జ్ఞానమున కాకరమైన దీనినుండి యొకటి రెండుమాట లిట్లుదాహరించి నంతఁ దనివి తీఱదు. ఈ కాలమునఁ దప్పక కలాశాలలలో నీగ్రంథము పఠనీయ మగుట కర్హ మనుటకంటె దీని ప్రయోజనమును వేఱుగాఁ జెప్పఁజాలను. ఇఁక దీని ననుసరించి యుదయించిన యితర గ్రంథములు.

చాణక్య నీతిసార సంగ్రహము — ఈ పేర ౧౦౮ శ్లోకముల కావ్య మొకటి యున్నది. ఇది చిన్నదై యర్వాచీన మైన, చక్కని శైలిలో సుబోధకముగా నున్నది. ఇందలి విషయము గ్రంథనామమే తెల్పుచున్నది. గ్రంథకర్త ప్రతిజ్ఞ యిట్లున్నది.

"మూలసూత్రం ప్రవక్ష్యామి చాణక్యేన యథోచితమ్
యేన విజ్ఞానమాత్రేణ మూర్ఖో భవతి పండితః"

నీతిప్రకాశిక—ఇది జనమేజయునికి వైశంపాయను డుపదేశించి నట్లున్నదని యీ క్రింది పద్యమువల్ల దెలియును.

"నీతిశాస్త్ర మిదం ప్రోక్తం మయా తే జనమేజయ;
సంక్షేపేణ, గమిష్యామి యత్ర వ్యాసో గురు ర్మమ"

ఇది యెనిమిది సర్గల కావ్యము. ఇందు రాజధర్మ—ధనుర్వేద వివేక—ఖడ్గో త్పత్తి—ముక్తాయుధ—సేనానయన—సైన్యయోగ—రాజవ్యాపారములు వర్ణింప బడి నవి. ఇదియును బైదానివలె నర్వాచీనమే. ఈ రెంటికర్తలును గూడ దెలియరారు. కాని, ఇది తత్త్వవివృతి యనువ్యాఖ్యతో దేశమున వ్యాపించినది. వ్యాఖ్యాత నంజుండ బుధుని కుమారుడు సీతారామపండితుడు. పేరునుబట్టి కర్ణాటకు డని తోచుచున్నది.

నీతివాక్యామృతము—జైన పండితుడగు సోమదేవసూరి నిర్మించిన యిది సముద్దేశము లనెడి ప్రకరణములతో సుప్రసిద్ధమై యున్నది. ఇతని గురుడు సోమ దేవముని యని యీ క్రిందిపద్యమున దోచుచున్నది.

సోమం సోమసమాకారం సోమాభం సోమసంభవమ్
సోమదేవమునిం నత్వా నీతివాక్యామృతం బ్రువే"

వచనరూప మైన యీ గ్రంథము కౌటల్యార్థము ననుసరించియు రాజకీయ మైన లౌకిక శాస్త్రీయ విజ్ఞానమును విశదీకరించిన స్వతంత్ర గ్రంథము. 'అథ ధర్మార్థ కామఫలాయ రాజ్యాయ నమః' అను మొదటి వాక్యమే గ్రంథోద్దిష్ట విషయమును సూచించు చున్నది. విషయ వివరణమును బట్టి యిది పై రెంటి కంటెను బూర్వ మనదగి యున్నది. అట్టిదీనిని బాశ్చాత్యులు కొందఱు క్రీ. శ. ఎనిమిదవ శతాబ్దికి జేర్చిరి కాని, అంత యర్వాచీనమై యుండదు. ఇది యశోధర రాజు కాలమున నావిర్భవించినది. యశోధరుని కాలము సునిశ్చితము గాకపోవుటచే సూరికాలము సందిగ్ధ మైనది.

శుక్రనీతిసారము—పద్యాత్మక మైన యీ గ్రంథమున దొలుత నాలుగు ప్రకరణములే యుదయించినవి. తరువాత ౬౬ శ్లోకములతోడి పంచమాధ్యాయ

మిందు చేరినది. ఇందుకు—"నీతిశేషం ఖిలే వక్ష్యే హ్యఖిలం శాస్త్రసమ్మతమ్' అను మొదటి వాక్యమే ప్రమాణము. ఈ గ్రంథ మెక్కువగా రాజధర్మములకు సంబంధించినది. ఇందు ప్రథమాధ్యాయమున రాజకృత్యములు ద్వితీయమున యువరాజాది లక్షణములు తృతీయమున నృపరాష్ట్ర సామాన్య లక్షణములు చతుర్థమున సేనా నిరూపణమును వివరింపఁబడినవి. ఇది, చతుర్దశవిద్యలు త్రయి యనియు, కుసీద కృషి వాణిజ్య గోరక్షలు వార్త యనియు, నిర్ణయించి—

'దమో దండ ఇతి ఖ్యాత స్తస్మా ద్దండో మహీపతిః
తస్య నీతి ర్దండనీతి ర్నయనా న్నీతి రుచ్యతే'

అని దండనీతి శబ్దమును నిర్వచించినది. అజ్ఞాతకర్తృక మైన యీ గ్రంథము కౌటల్యము ననుసరించిన దనుట స్పష్టము. కాని, యిది దాని పేరెత్తలేదు. గ్రంథ శైలి మిక్కిలి మృదువై సుబోధక మగును, దేశమునఁ జక్కఁగా వ్యాపించిన యిదియు బహువిధమైన లోకజ్ఞాన ముపదేశింపఁ జాలియున్నది.

నీతిసారము—అది పూర్వోక్తము లైన నాలుగు గ్రంథములకును బూర్వమై కౌటల్యము ననుసరించి యుద్భవించిన యుత్తమ గ్రంథము. మల్లినాథాది మహా వ్యాఖ్యాత లందఱును దీనిని స్మరించినవారే. కౌటల్యము తొలుత లోకమున లిఖిత రూపమున విస్తరిల్లియుఁ దరువాతఁ బ్రచారము లేక చిరకాల మణఁగి యుండి మొన్న మొన్న ముద్రితమై దేశ విదేశముల వ్యాపించినది. ఇది యట్లు గాక పుట్టిన నాఁటనుండియుఁ బండిత సంప్రదాయమునఁ బఠనపాఠవ్యవహారసిద్ధమై వచ్చినట్లు కనఁబడును. దీనికర్త కామందకుఁడు. ఇతఁ డేదేశమువాఁడో, ఏకాలమువాఁడో నిర్ణయింపఁ దగిన యాధారములు లభింపలేదు. శ్లోకాత్మక మైన యిది యిరువది సర్గల యుద్గ్రంథము. కౌటలీయమును సంపూర్ణముగా ననుసరించిన యీకామంద కీయము విష్ణుగుప్త నిట్లు ప్రశంసించినది.

"య స్యాభిచారవజ్రేణ వజ్రజ్వలన తేజసః
పపా తామూలతః శ్రీమా సుపర్వా నందపర్వతః
ఏకాకీ మంత్రశక్త్యా య శ్శక్త్యా శక్తిధరోపమః
ఆజహార నృచంద్రాయ చంద్రగుప్తాయ మేదినీమ్
నీతిశాస్త్రామృతం శ్రీమా నర్థశాస్త్రమహోదధేః
య ఉద్ధద్ధ్రే నమ స్తస్మై విష్ణుగుప్తాయ వేధసే"

దీని కుపాధ్యాయనిరపేక్ష, నయప్రకాశము, నను రెండువ్యాఖ్యలు కలవు. ఇందు మొదటిది చిక్క-దేవరాజ మంత్రియగు లక్ష్మీపతిచే గర్ణాటభాషలో ననువదింపఁబడినది. ఈ గ్రంథమందు, ఇంద్రియజయము—విద్యావృద్ధ సంయోగము—విద్యావిభాగము – దండమాహాత్మ్యము – ప్రకృతిసంపద – రాజపుత్రరక్షణము – ఆత్మరక్షణము – మండలయోగము – సైన్యము – సంగ్రామము – మొదలగు బహువిధము లైన విషయములు వర్ణింపఁబడినవి. ఇట్లు కామందకుఁడును (కామందకియని కొన్ని గ్రంథముల నున్నది) సోమదేవసూరియుఁ గొలఁదిగాఁ గొన్ని నూతన విషయములు వివరించినను, వీరికిఁ జాణక్యనీతియే ప్రధానాధారము అర్థశాస్త్రము లేక రాజనీతి యనుపేరఁ బెక్క-గ్రంథము లుదయింపలేదు గాని, కామందకుఁడు వర్ణించినట్లుగా—

"జాతవేదా ఇ వార్చిష్మాఁ వేదాన్ వేదవిదాం వరః
యో గీతవాఁ సుచతుర శ్చతురోఽప్యేకవేదవత్"

విష్ణుగుప్తుఁడు నాలుగువేదములసార మొక్క-వేద మగునట్లు రచియించిన యర్థశాస్త్ర మొకటే కలకాలము చాలును. ఇఁక నీసందర్భమున దండవివేకమును గూర్చి రెండుమాటలు—

ఈపేర నొక గ్రంథమును గ్రొత్తగా బరోడా సంస్థానమువారు ప్రకటించిరి. ఇదియు నొకవిధముగా రాజనీతియే. కాని, ఎక్కు-వగా నిది శిక్షాస్మృతి యనఁ దగి యున్నది. దీనికర్తయైన వర్ధమానోపాధ్యాయుఁడు బిల్వపంచ వంశీయుఁడైన భవేశుని పుత్రుఁడు. ఇతఁడు మైథిలరాజైన భైరవుని యాస్థానమున ధర్మాధికారి పదవి నధిష్ఠించిన వాఁడగుటచే, క్రీ. పదునాఱవ శతాబ్ది మధ్యభాగమున నున్నవాఁడని తెలియుచున్నది.

ఈ గ్రంథము, కల్పతరు కామధేను హలాయుధ ధర్మకోశ స్మృతిసార కృత్యసాగర రత్నాకర పారిజాత మను యాజ్ఞవల్క్య సంహితా తట్టీకా తిలక పర్యాదీపికా ప్రదీపాది గ్రంథముల ననుసరించిన నిబంధనము. ఏడు పరిచ్ఛేదముల యీ మహా గ్రంథమునఁ గొంచె మెచ్చుతక్కు-వగాఁ బ్రాచీన ధర్మశాస్త్రకర్త లందఱి మతములు సందర్భానుసారముగా నుదాహరింపఁ బడినవి. ఇందు మనుష్యమారణ దండము స్తేయదండము కన్యాదూషణ దండము దండపారుష్య దండము పరిహరణ దండము వాక్పారుష్య దండము బంధక్యాద్యభిగమ దండము మొదలగు బహువిధ శిక్షలు తెలుపఁబడినవి. పదిమంది కలసి యొక్కనిఁ గొట్టినపు డెట్లు శిక్షింప

వలెనో, ఏజాతివారి కెట్టి శిక్ష విధింపవలెనో, ఏవిధమైన దొంగతనమున కెట్టి శిక్ష చేయవలెనో చక్కఁగా నిరూపింపఁ బడినవి. సాహస మైదువిధము లని యీక్రింది విధముగాఁ జెప్పుచు వీనికిఁ దగిన శిక్షలు చూపుట యెంతయు సముచితముగాఁ గనవచ్చును.

"మనుష్యమారణం స్తేయం పరదారాభి మర్షణమ్,
పారుష్య (వాగ్దండ) ముభయం చైవ సాహసం పంచధా స్మృతమ్"

ఈ గ్రంథము, ప్రస్తుత శిక్షావిధానము నంతను దెలుపునదియే కాక ప్రాచీన విధానమును గరతలామలకము గావించుచు శాస్త్రసమ్మతము జనసమ్మతము నైన శిక్షలను విధించుచు సంఘము దుర్నీతిపాలు గాకుండ రక్షించునదిగా నున్నది.

కా మ శా స్త్ర ము.

వెనుకటి వానివలె నిదియు నొక ప్రాచీన శాస్త్రము, దీని యుత్పత్తిని వాత్స్యాయనకామసూత్ర మిట్లు వక్కాణించినది.

"ప్రజాపతి ప్రజలను సృజించి, ధర్మార్థకామములకు సాధనమై వారిసుఖ జీవనమునకు హేతు వగునట్టి లక్షాధ్యాయపరిమిత మైన శాస్త్రమును బ్రవచించెను. అం దేకదేశ మైన ధర్మమును వేఱుగా గ్రహించి వైవస్వతమనువు ధర్మాధికారిక మైన శాస్త్రము నిర్మించెను. అర్థమును వేఱుగాఁ దీసికొని బృహస్పతి యర్థాధి కారిక శాస్త్రము రచించెను. మహాదేవునియనుచరుఁ డగునంది, కామమును వేఱుగాఁ గైకొని సహస్రాధ్యాయ మైన కామసూత్రము నుడివెను. దానినే, ఔద్దాలకియైన శ్వేతకేతువు సంగ్రహించి యైదువందల యధ్యాయముల కామ శాస్త్రము రచియించెను. దానిని సంక్షేపించి పాంచాలుఁ డైన బాభ్రవ్యుఁడు, సాధారణము సాంప్రయోగికము కన్యాసంప్రయుక్తకము భార్యాధికారికము పార దారికము వైశికము ఔపనిషదికము, అనునేడధికరణములతో నూటయేఁబది యధ్యాయముల శాస్త్రము సంతరించెను. అం దాఱవది యగు వేశ్యాధికరణమును దత్తకుఁడు పాటలీపుత్రమందలి వేశ్యల ప్రార్థనమునుబట్టి ప్రత్యేక గ్రంథము గాఁ జేసెను. అది తెలిసికొని, చారాయణుఁడు సాధారణాధికరణమును, సువర్ణనాభుఁడు సాంప్రయోగికమును, ఘోటకముఖుఁడు కన్యాసంప్రయుక్తకమును, గోనర్దీయుఁడు భార్యాధికారికమును, గోణికాపుత్రుఁడు పారదారికమును, కుచుమారుఁ డౌపనిషదిక మును, వేఱువేఱు గ్రంథములుగా నొనరించిరి. ఇట్లు పూర్వాచార్యు లనేకులు

ఖండఖండములుగా నిర్మించిన శాస్త్రము కాలవశమున న్నుతన్ను కల్పమైనది. అందు, బాభ్రవీయనిర్మిత మైనది సంపూర్ణ మయ్యును మిక్కిలి పెద్దది యగుటచే జదువుటకు శక్యము గాని దగుటచేతను, దత్తకాదు లేడుగురు రచియించినవి శాస్త్రభాగములై యసంపూర్ణము లగుటచేతను, పూర్వులు నిర్మించినవాని యందలి యెల్లవిషయమును సంక్షేపించి పఠనయోగ్యమైన యల్పగ్రంథముగా వాత్స్యాయనుఁడు కామసూత్ర మనుపేర నీ శాస్త్రిము నిర్మించెను''

దీనిని బట్టి శ్వేతకేతువు మొదలుగా, కుచుమారుని వఱకును గల పూర్వ మును లాయాసమయములఁ గామపురుషార్థ విషయకములైన గ్రంథములు రచి యించుచు వచ్చిరనియు, అవి నష్టప్రాయము లైనందున వాత్స్యాయనుఁడు లభించిన శాస్త్రిభాగము లవలోకించియుఁ, గామసూత్రము తుదనున్న—

''బాభ్రవీయాంశ్చ సూత్రార్థా నాగమయ్య విమృశ్యచ
వాత్స్యాయన శ్చకా రేదం కామసూత్రం యథావిధి''

అను శ్లోకము చెప్పునట్లు ప్రధానముగా బాభ్రవీయమైన కామశాస్త్రి మనుసరించియుఁ గామసూత్రము నిర్మించె నని విశదమగుచున్నది. కావున నిపుడు గోచరించు కామశాస్త్రి గ్రంథములలో నిది మొదటి దైనను, ఇది పూర్వ గ్రంథముల సంక్షేపమే కాని కేవలము వాత్స్యాయనోపజ్ఞము కా దని తెలియఁ దగును.

ఈ కామసూత్రకర్త, అర్థశాస్త్రిము రచియించిన కౌటల్యాపరనామముఁ డగు వాత్స్యాయనుఁ డని కొందఱును, న్యాయభాష్యకర్త యగు వాత్స్యాయనుఁడ డని కొందఱును, చెప్పుచున్నారు గాని, యీ రెండు మతములు గూడ విశ్వాస్యములు గావు. అర్థశాస్త్రిము కామసూత్రమునుగాని, యిది దానిని గాని స్మరింపలేదు.

దాని వ్యాఖ్యాతలు కౌటల్యునికి వాత్స్యాయన సంజ్ఞను వాడలేదు. చాణక్యవిష్ణు గుప్తనామములు పేర్కొన్న యితర గ్రంథకర్తలు కూడ నతని నీపేరఁబిలువలేదు. కామసూత్రమందు గాని దీని వ్యాఖ్యానములందు గాని వాత్స్యాయన నామము తప్ప మఱియొకపేరు కనఁబడదు. ఇది యిట్లుండ, న్యాయభాష్య కర్త కామ సూత్రము తనదని యెందును జెప్పలేదు, కామసూత్ర కర్త తాను న్యాయ భాష్యము వ్రాసినట్లు తెలుపలేదు. ఈ రెంటి వ్యాఖ్యాతలైనను వీరిద్దఱు నొకరే యనెడి భావ మెందును సూచింపలేదు. కాని, యాదవప్రకాశ హేమచంద్రులు, అర్థశాస్త్ర కామ

సూత్ర కర్త లిద్దఱు నొకరే యను నట్లోక్రింది విధముగా బర్ణ్యాయపదము లిచ్చి యున్నారు.

"వాత్స్యాయనస్తు కౌటల్యో విష్ణుగుప్తో వరాణకః,
ద్రమిళః పక్షిలః స్వామీ మల్లనాగోఽఙ్గుళో ఽపిచ"

"వాత్స్యాయనో మల్లనాగః కౌటల్య శ్చణకాత్మజః,
ద్రామిళః పక్షిలః స్వామీ విష్ణుగుప్తోఽఙ్గుళశ్చ సః"

విమర్శకులకు మోహము గలిగించెడి యీ శ్లోకముల యుత్పత్తి యద్భుత మైనది. ఇవి న్యాయభాష్యకర్తనుద్దేశించి పుట్టినట్లు తోచునుగాని, అతనికి గౌటల్య చాణక్యనామము లంటగట్టినవి. పోనీ! అర్థశాస్త్రికర్త నుద్దేశించినవే యందుమేని, యతనికి వాత్స్యాయనాది సంజ్ఞలు తెచ్చిపెట్టినవి. కామసూత్ర కర్త నుద్దేశించిన వందుమా, పక్షిలాదిసంజ్ఞలు బాధించుచున్నవి. కాబట్టి కలగాపులగముగా నున్న యీ పేళ్ళపట్టికలు భ్రాంతిమూలకము లనుటకంటె వేఱుగతి కనబడదు. ఈసందర్భ మున నర్థశాస్త్రకర్తకుగూడ వాత్స్యాయన సంజ్ఞయున్నదని యంగీకరించినను, ఒక్కొక్క వాత్స్యాయనుడు క్రమముగా, అర్థశాస్త్ర, న్యాయభాష్య, కామసూత్రము లను గ్రంథములలో నొక్కొకటి రచియించిన వాడే కాని రెండవది నిర్మించిన వాడు మాత్రము కాడు. వీరిలో గామసూత్ర కర్త వాత్స్యాయనుడు క్రీ. పూ. ప్రథమశతాబ్ది కావలివాడని యొక మతము కలదు. ఇతని కాలము సందిగ్ధము. కాని, కీతుపండితుడు మొదలగు కొందఱీతడు వాత్స్యాయన మల్లనాగుడనియు క్రీ. శ. మూడవ శతాబ్దిలోనివాడనియు నభిప్రాయపడిరి.

కామ సూత్రము, సాధారణ – సాంప్రయోగిక – కన్యాసంప్రయుక్తక – భార్యాధికారిక - పారిదారిక - వైశిక - ఔపనిషదిక - నామము లైన యేడధికరణ ముల గ్రంథము. ఇందు మొత్తము ౧౭౦౦ సూత్రములతో ముప్పదియా అధ్యా యములు కలవు. సూత్రరచనా పద్ధతియుఁ బ్రకరణాది విభాగరీతియు సరిగా నర్థ శాస్త్రము ననుసరించినవి గాని, అందలి సూత్రములవలె నిందలివి క్లిష్టములు కావు. లోకజ్ఞానమున కది సాధన మగునట్లే లోకయాత్ర కిది సాధన మగు చున్నది. అయినను, కేవలము విషయ సుఖోపాయములను మీదు మిక్కిలి పరదారసమాగమోపాయములను బోధించుటచే నిందలి విషయము గర్హ్యా మని యిటీవలివారు కొందఱు తలంచుచు వచ్చిరి కాని, యీ గ్రంథము పూర్వకాలమునఁ దక్కిన శాస్త్రములవలెఁ జిరకాలము పండితలోక వ్యవహారమునఁ బ్రసిద్ధము కాక

పోలేదు. పూర్వకవు లందఱును గామశాస్త్రము పఠించినవారే యనుటకు వారి వారి కావ్యములలో వర్ణింపఁబడిన నాయికా నాయక శీలాదులే ప్రమాణము. మహా కవి కాళిదాసు శకుంతల నత్తవారింటికిఁ బంపునపుడు కణ్వునిచేఁ బలికించిన 'శుశ్రూషస్వగురూ' నిత్యాది శ్లోకములోని నీతులే కాక, యందలి పెక్కుమాట లును, కామసూత్ర మందలి యేకచారిణీ వృత్తములోని వగుటయే యిందు కాద్య నిదర్శనము. దండిమహాకవి యిందలి కన్యాసంప్రయుక్తాధి కరణములోని యనేక వాక్యముల నట్లే దశకుమార చరిత్రమునఁ గూర్చియున్నాఁడు. మహాకవి భవభూతి మాలతీ మాధవము సప్తమాంకమున 'ఏవంహి కామసూత్రకారా ఆమనంతి' యనుచు నిందలి వచనము లుదాహరించి యున్నాఁడు. ఇట్లే, అనేక కవులును వ్యాఖ్యాతలును గూడఁ దమరచనలకుఁ గామసూత్రమును సందర్భోచితముగాఁ బ్రమాణముఁ గ్రహించి రనుటయే దీనియర్హతను జాటుచుండ దీనింగూర్చి చర్చయేల? కాని, ఇం దొక్కమాట. పారదారికాధికరణమున దూతీకర్మాధ్యాయములో, దూతిక నాయికకుఁ గథలు చెప్పి ప్రవృత్తి గలిగింపవలసిన దను సందర్భమున 'అహల్యాద్యవిమారక శాకుంతలాదీ న్యన్యా న్యపి లౌకికాని చ కథయేత్' అని యొక వాక్య మున్నది. దీనినిబట్టి, అవి మారక శాకుంతల నాటకములు వ్రాసినభాస కాళిదాసులకంటె వాత్స్యాయనుఁడు పరుఁడని మాత్రము భ్రాంతి పడరాదు. శకుంతలకథ భారత ప్రసిద్ధమై యుండఁ గాళిదాసనాటకమే దీని కాధార మయ్యె ననుట యుచితము కాదు కదా! జయమంగళ వ్యాఖ్యలో నుదాహృత మైన యవిమారక కథ భాసనాటకములోని కథ కించుక భిన్నముగా నుండుటయే యిందలి యుద్ఘాటనమున కది యాధారము కాదని స్పష్టమగు చున్నది. అందుచే భాసునికంటె ముందే వాత్స్యాయనుఁ డవిమారకకథ లోకమునకు సూచించె ననుట విశ్వాస్యము[1]. ఈహేతువును బట్టి కూడ వాత్స్యాయనుఁడు భాసునికంటెఁ బూర్వుఁడై మన మనుకొన్న కాలమున నున్నవాఁడని భావింపవచ్చును. అయిన నితనికాల మింకను విచారణీయము.

సూత్రకారుఁ డీశాస్త్రము ధర్మార్థ కామసాధనమను దృఢ విశ్వాసముతో 'ధర్మార్థ కామేభ్యోనమః' అను సూత్రము మొదటఁ గూర్చి, గ్రంథాంతమందు—

"త దేత ద్బ్రహ్మచర్యేణ పరేణ చ సమాధినా,
విహితం లోకయాత్రార్థం న రాగార్థో ఽస్య సంవిధిః,

---

1. అవిమారకకథకు మూలాధార మేదో తెలియకున్నది.

రక్షన్ ధర్మార్థకామానాం స్థితిం స్వాం లోకవర్త్తినీమ్,
అస్య శాస్త్రస్య తత్త్వజ్ఞో భవ త్యేవ జితేంద్రియః"

అనుచు శాస్త్రఫలము వక్కాణించి యున్నాఁడు. దీనిని బట్టి, ఈ శాస్త్రము సకలవర్ణముల వారును దమతమ గృహస్థ ధర్మములను జక్కఁగా జరుపుకొనుట కుద్దేశింపఁ బడినది గాని కేవలము రాగార్థము గాదనియు, దీనిని జక్కఁగాఁ దెలిసి కొన్నవాఁడు ధర్మార్థ కామములకుఁ బరస్పర వైషమ్యము కలుగకుండ జితేంద్రి యుఁడై యైహికాముష్మిక సాధన మగునట్లు తన జీవయాత్రను సాగించు ననియు విదిత మగుచున్నది. కావునఁ గామశాస్త్రము నీతిబాహ్యము గాక త్రివర్గసాధన మనుట సత్యము. అయితే, పారదారిక ప్రకరణ మెట్లు సముచిత మగును? అను విషయ మించుక చర్చింతము.

ఈశాస్త్ర మాద్యంతము సవిమర్శముగాఁ జదివినచో సద్బ్రహ్మచారియు లోకహితాభిలాషియు నగు వాత్స్యాయనముని యీ ప్రకరణమును బరదారసమా గమ ప్రవృత్తికిఁ గాక తన్నివృత్తికే యుద్దేశించినట్లు తెలియును.[1] లోకమునఁ గామాంధులై పరభార్యల నభిలషించువారు చేయునట్టి వివిధము లైన యుపాయ ములను వారిచేష్టలను జూపించిన యీ భాగము చదివిన వారికిఁ బరదారసమా గమాభిలాషకంటె స్వభార్యా సంరక్షణాభిలాషమే యధికము కాకపోదు. అదిగాక, యేశాస్త్ర మైనను మంచిని బోధించుటకుఁ బ్రవృత్త మైనదిగాని చెడ్డను బోధించు టకుఁ గాదు. అట్టియెడఁ, బ్రాణికోటికి సహజమైన కామము ధనాధికార బల మత్తులయెడ దారితప్పి యందందు విజృంభించుట యను దోషము లోకమున సృష్ట్యాది సిద్ధమై వచ్చుచుండ, గార్హస్థ్యము త్రివర్గసాధనము గా నుపదేశింపఁ బూనిన వాత్స్యాయనముని, దోషవివరణమున నట్టిచెడ్డ నణఁగించుట కుద్దేశించె ననవలెనుగాని, ప్రత్యక్షమైన యాదోషమునే గుణముఁగా పర్ణించె ననవచ్చునా? అట్లయిన స్త్రీపురుష శీలములను భావపరీక్షను భార్యాధికారికమును ద్రివర్గప్రతి పత్తిని వర్ణించిన యీ ముని యభిప్రాయ మేమై యుండును? అందుచేఁ గామము నకు సంబంధించిన యెల్ల విషయములను విశదీకరించు నీశాస్త్రమందలి యీ పరికర

---

1. సందృశ్య శాస్త్రతో యోగాత్ పారదారికక్షీతాత్, న యాతి చ్ఛలనాం కశ్చిత్ స్వదారాన్ పరితి శాస్త్రవిత్. త దేత ద్దారగుప్త్యర్థ మారబ్ధం శ్రేయసే నృణామ్, ప్రజానాం దూషణా యైవ న విజ్ఞేయోఽహ్యయం విధిః. అధి. 5.

ణము సందర్భోచితమై లోకజ్ఞానదాయక మగుచున్న దనియే విశ్వసింపనగును. అయినా, ఈ శాస్త్రము లౌకికవిద్యానిష్ణాతు లగు విద్వాంసు లెవరికి వారు చదువు కొనఁదగియున్నది గాని, శిష్యులకుఁ బాఠము చెప్పఁదగినది కా దని మాత్రము నా యభిప్రాయము. విశదీకరించి చెప్పుటకు సిగ్గు కలిగించు సందర్భము లిందుంటయే యందుకుఁ గారణము.

దీని కుదయించిన వ్యాఖ్యలలో యశోధరుని జయమంగళ వ్యాఖ్యయు, వీర భద్రుని కందర్పచూడామణియు[1]. భాస్కరనరసింహశాస్త్రికృతవృత్తియు దృగ్గో చరము లగుచున్నవి. "వాత్స్యాయనీయం కిల కామసూత్రం వ్యాఖ్యాయి తత్రైశ్చి దిహా న్యథైవ" అను వాక్యమునుబట్టి యశోధరునికిఁ బూర్వము దీనికిఁ గొన్ని వ్యాఖ్యానము లున్నట్లు తెలియును గాని యవి కనరావు. యశోధరుఁడు క్రీ. శ. అష్టమ శతాబ్దివాఁ డనియు దశమ శతాబ్దిలోనివాఁ డనియు రెండుమతములు కలవు. ఇతఁ డొక సామంత ప్రభువనియు, గురుదత్తమైన యిందపదుఁ డను బిరుదము కలవాఁడనియుఁ దెలియవచ్చును. ఈ శాస్త్రి మవశ్యపఠనీయ మని యితఁడు వ్యాఖ్యావతారికయందు చక్కఁగా సమర్థించియున్నాఁడు. భాస్కర వంశ మున జన్మించిన నరసింహశాస్త్రి కాశీనివాసుఁడు, సర్వేశ్వరశాస్త్రి శిష్యుఁడు. ఇతఁడు వ్యాఖ్యావతారికలోని 'వత్సోపరి వాత్సల్యా ద్వాత్స్యాయన నామకామశాస్త్రిం యః' అనువాక్యమున వత్సరాజుమీఁది ప్రేమచే వాత్స్యాయనుఁడు కామసూత్రము రచియించె నని సూచించి యున్నాఁడు కాని, యీ వత్సుఁడు వత్సదేశరాజో, ఈ పేరుగల మఱియొక దేశపు రాజో తెలియఁదగిన మాట లేవియుఁ జెప్పియుండ లేదు. కామసూత్రములకుఁ గందర్పచూడామణి యనుపేర శ్లోకరూపవ్యాఖ్య రచి యించిన వీరభద్రుని స్మరించిన నరసింహశాస్త్రి వృత్తి జయమంగళకంటె నర్వాచీన మగుట నిదితము. వీరభద్రుఁడు ౧౬౩౩ లోఁ దన గ్రంథము పూర్తిచేసినట్లు వ్రాసికొనియున్నాఁడు. ఇది విక్రమ శకమో శాలివాహన శకమో తెలుపలేదు. ఎట్లయిన నితనికిఁ బరుఁడగు నరసింహశాస్త్రి పదునెనిమిదవ శతాబ్దిమొదటిభాగము లోనివాఁ డగును. ఇతఁ డజ్ఞాతానంద మయిన మోక్షముకంటె జ్ఞాతానందమగు కామమే యుత్తమ పురుషార్థమను భావము వెల్లడించుచు, కామశాస్త్రమును సమ ర్థించెను. భాస్కర యను నింటిపే రితఁ డాంధ్రజాతీయుఁడని తెలుపుచున్నది.

---

1. ఇది కామసూత్రము ననుసరించినది గాని సరియైన వ్యాఖ్య కాదని తోఁచుచున్నది.

ఏతాదృశమైన కామసూత్రము ననుసరించి తరువాత నుదయించిన కామ శాస్త్ర గ్రంథములలో మొదట గణింప దగినది రతిరహస్యము. దీనికర్త కొక్కోక కవి యగుటచే నిది కొక్కోక మనియు బిలువబడుచున్నది. కొన్ని ప్రతులలోని కడపటి పద్యగద్యము లిట్లు, సింహలపాటలీయు డనియు భారిభద్రు డనియు సింహలీయు డనియు వేఱువిధముగా జెప్పుచున్నవి. ఎట్లయిన నిట్లు సింహళీయు డగుట సత్యము. ఇతని ముత్తాత విఖ్యాత పండితుడగు తేజోకుడు. ఇతని తండ్రి గద్యవిద్యాధరకవి. ఇది బిరుదై యుండును. మల్లినాథుడు పేర్కొన్న యీ కవి క్రీ. పదియేనవ శతాబ్దిలోనివాడై యుండును. ఇతడు గ్రంథావతారికలో దన్నిట్లు వర్ణించుకొని యున్నాడు.

"కొక్కోకనామ్నా కృతినా కృతోఽయం శ్రీవైన్యదత్తస్య కుతూహలేన...సకలకలాకలాప నిష్ణాతో వాగ్విలాసజిత బృహస్పతిః కొక్కోనామా కవిః నందికేశ్వర శ్వేతకేతు పాంచాల దత్తక చారాయణ సువర్ణనాభ ఘోటకముఖ గోనర్ద గోణికాపుత్ర కూచిమార వాత్స్యాయన ప్రభృతిభిః కృతేభ్య శ్శాస్త్రేభ్యస్సార మాదాయ రతిరహస్యాఖ్యం గ్రంథ మారభమాణః——"

ఈ వైన్యదత్తు డెవడో తెలియరాదు. ఇతడు, కామసూత్రకర్త పేర్కొన్న పూర్వుల నందఱిని బేర్కొనుచు వారి శాస్త్రములు చూచినట్లు తెలిపెను గాని, వారి గ్రంథములలో ననేకము లుత్సన్నము లైనట్లు వాత్స్యాయనుడు చెప్పియుండ నితని కాగ్రంథము లెట్లు లభించెనో తెలియకున్నది. పరిశీలింపగా నిది ప్రాచీన కామశాస్త్ర గ్రంథకర్తలను సగౌరవముగా స్మరించుట గాని, వారి గ్రంథములను బ్రత్యక్షముగా సందర్శించుట కాదని తోచుచున్నది. కావున నితని కృతికి మూలాధారము వాత్స్యాయనీయసూత్రమే యని విశ్వసింపవచ్చును.

కొక్కోకము పది పరిచ్ఛేదముల పద్యగ్రంథము. కాంచీనాథుడు దీపిక యను పేరను, రామచంద్ర బుధేంద్రుడు ప్రకాశిక యనుపేరను దీనికి వ్యాఖ్యలు నిర్మించిరి. ఇది కామసూత్రము ననుసరించి పుట్టిన దైనను దానికంటె నెక్కువగా లోకమున వ్యాపించి ఖ్యాతి గాంచిన దనుట విదితము. తరువాత దీని నెక్కువగా ననుకరించి హరిహర పండితుడు శృంగారదీపిక యను నామాంతరముగల మఱి యొక రతిరహస్యమును, కల్యాణమల్లు డనంగరంగమును రచియించిరి. 'నాకావ్యము

చదివిన యోగుల మనస్సుగూడఁ జలించుననఁ దక్కినవారి మాట చెప్పనేల?' యని ప్రతిజ్ఞ చేసిన హరిహరుఁడు పూర్వులను మించి కొన్ని భాగములు మిక్కిలి పచ్చిగా వర్ణించి యున్నాఁడు. 'లోడీఖాన్' అను మహమ్మదీయ నాయకుని సంతుష్టికై రచియింపఁబడిన యనంగరంగమును 'భోగసుఖము పరాత్మ పరమానందముతో సమాన' మనుచుఁ గేవల తుచ్ఛసుఖమునకే ప్రాధాన్య మిచ్చినది. జ్యోతీశ్వరా చార్యుఁ డెక్కువగాఁ గామసూత్రమునే యనుసరించి పంచసాయక మను గ్రంథము నిర్మించి యున్నాఁడు. అది వీనికంటెఁ గొంత మృదువై విశేషాంశముల నలరారు చున్నది. ఇట్లే యింకను రుద్రకవి నిర్మితస్మరదీపికయు, మీననాథకృత రతిరత్న ప్రదీపికయు, రతిదేవవిరచిత యోగాధికారమును, నాగార్జునకృత వశీకరణతంత్ర మును, సౌమదత్తినిర్మితవిటవృత్తమును, మొదలగునవి కామపురుషార్థ ప్రధానములై యవతరించినవి గాని వీనికి వ్యాప్తి లేదు. క్షేమేంద్రుఁడు కామశాస్త్ర గ్రంథము కూడ నిర్మించినట్లు 'శ్రీనందీశ్వర రంతిదేవ ఫణితం క్షేమేంద్ర విద్యాగమమ్' ఇత్యాది జ్యోతీశ్వర వాక్యమునఁ దెలియును గాని, అది కలావిలాసకుట్టనీమతము లలో నేదైన నొకటి యగునేమో యని తోఁచుచున్నది. వీనికి వేఱుగాఁ గామ సూత్రసార మతఁడు నిర్మించెనని కొంద ఱంమరు గాని యది కనరాదు. ఇవి యిట్లుండ—

దత్తకసూత్రము కూచిమారతంత్రము, అని మఱి రెండు గ్రంథములు కనఁ బడు చున్నవి. పేళ్ళనుబట్టి యివి కామసూత్రకర్త పేర్కొన్న పూర్వాచార్యులు నిర్మించిన వని భ్రాంతి కలుగవచ్చును గాని యివి వారివి కావు.

"యద్దత్తకేన ప్రథమదాహితార్థం కాంతానువృత్తం కథితం స్వతంత్రే,
తస్మాత్సమాహృత్య సమస్త మన్యం వేశ్యాంగనావృత్త మహం ప్రవక్ష్యే"

అను శ్లోకమును బట్టి, దత్తకుని వైశికాధికరణములోని శయనోపచారి కాది భాగములను సంగ్రహించి యన్యు లెవరో దత్తకుని పేర నీసూత్రము నిర్మించి నట్లు విశదమగును. కాని, వాత్స్యాయని నాఁటికే యుత్సన్న కల్పమైన దత్తకుని వేశ్యాధి కరణ మన్యులెవరికో లభించియుండు ననుటయు విశ్వాస్యము కాదు. అందుచే నెవరో వేశ్యాంగనావృత్తము రచియింపఁ బూని దానిని దొలుత రచియించి ప్రసిద్ధిగన్న దత్తకాచార్యుని పేర నీసూత్రము వెలయించి యుందురని యూహింప వలసి వచ్చినది. అట్లే, కూచిమారునిపేర నెవరో యీతంత్రము రచియించి యుందురని యిందలి—

"కూచిమారేణ తపసా యత్కృతం క్రీడనం పురా,
త త్ప్రివక్ష్యామి చిత్రార్థం నానార్థ పదనిశ్చితమ్"

అను మాటలవల్లనే స్పష్టమగు చున్నది. మూఁడు పటలముల యీతంత్ర మందు వృష్యయోగము లధికముగాఁ జూపఁబడినవి. ఇవి గాక, వీరణారాధ్యుఁడు మొదలగు మఱికొందఱు పంచరత్నము మొదలగు స్వతంత్రము లైన కామశాస్త్ర గ్రంథములు రచియించినట్లు తెలియుచున్నది. కాని యిట్టి వన్నియు లోకమున నిపుడు విస్మృతప్రాయము లైనవి.

ఇది శ్రీచర్ల బ్రహ్మయశాస్త్రి గురువర కరుణాధీత పాణినీయుఁడును,
ఆంధ్ర భాషానుశాస నాంధ్రవశరూప కాంధ్రభాషావాఙ్మయ
చరిత్ర ప్రయోగచింతామణ్యాది కృతికర్త్రయు నైన
మల్లాది సూర్యనారాయణశాస్త్రి సంతరించిన
సంస్కృతవాఙ్మయ చరిత్ర ద్వితీయభాగ
మగులౌకిక వాఙ్మయ చరిత్రయందు
పఞ్చమాధ్యాయము.

షష్ఠాధ్యాయము

అలఙ్కారశాస్త్రిము

ఇందలంకారశబ్దము శబ్దార్థాలంకారమాత్రపరము కాదు. విద్వల్లోక ప్రతీతినిబట్టి యీ ప్రకరణమున కీపేరు పెట్టఁబడినను, సాహిత్యలక్షణకర్తలయభిప్రాయములనుబట్టి కావ్యమునకు శోభను గలిగించునట్టి రీతి వృత్తి శయ్యా పాక ధ్వని భావ రస ప్రసాద యమ కోపమా కథాపాత్రౌచిత్యాదిసకలకావ్యధర్మములును, అలంకారశబ్దవాచ్యములే యని భావింపఁదగును. సాహిత్యవిషయము లైన పై కావ్యధర్మములను గొంచె మెచ్చుతక్కువగాఁ బరామర్శించిన లాక్షణికులందఱును దమగ్రంథముల కేదో యొక పేరు పెట్టుచు వచ్చినను, అందనేక గ్రంథముల నలంకారవిషయ మెక్కువగా నుండుటనుబట్టి వాని కలంకారగ్రంథములనియు వారి కాలంకారికు లనియు వ్యవహారము వ్యాప్త మైనది. దానంజేసి యిది యలంకారశాస్త్ర మనఁబడినను దీనికి సాహిత్యశాస్త్ర మనుపేరే సముచిత మగును.

అలంకారశాస్త్రము తరువాతఁ బుట్టి క్రమముగా సహస్రముఖముల విస్తరించినది గాని, అందలిబీజములమాత్ర మనాదు లనఁదగినంత ప్రాచీనములు. సర్వప్రపంచవాఙ్మయముల కోఙ్కారమైన ఋగ్వేదమందు కావ్యధర్మబీజము లెన్నో మొలకెత్తిన వనుటకంటె వానిసనాతనత్వమునకు వేఱొక నిదర్శన మక్కఱలేదు. ఈసందర్భమున ఋగ్వేదమును బహువిధఖండకావ్యముల సంపుట మనియు మహేతిహాస మనియుఁ జెప్పవచ్చును. అందు చిన్న చిన్న యితిహాసములును వివిధములైన వర్ణనలును లెక్కలేనన్ని యున్నవి. అందు, అపాల ఊర్వశీపురూరవులు భుజ్యుఁడు వృషఁడు మొదలగువారి కథలు శృంగారవీరాద్భుతాదిరసప్రధానములై వెలయుచున్నవి. ఉషస్సింధు సరస్వత్యాదివర్ణన లుపమోత్ప్రేక్షారూపకాద్యలంకారముల విరాజిల్లుచున్నవి. ఈవిషయము ప్రథమభాగమున విశదీకరింపఁబడినది[1].

వేదములలోని యితిహాసములు కొన్ని బ్రాహ్మణారణ్యకోపనిషత్తులందు పెద్దవైనవి. అందు లేని కొన్ని మృదుమధురభాషలోఁ గ్రొత్తగా నుదయించినవి[2]. అట్లు

---

1. చూ. సం. వా. చ. ప్రథ—పంచమాధ్యాయము.
2. చూ. ,, ,, సప్తమాధ్యాయము.

వైదికవాఙ్మయమున, గనవచ్చుమొలకలే రామాయణ భారతసంహితాదులందు శాఖోపశాఖలుగా, బెరిగినవి. ఇందు లేని కావ్యధర్మములే లే వనియు, అందును లౌలికావ్యమైన శ్రీమద్రామాయణము సర్వలక్షణసంపన్న యగుకావ్యేందిర పుట్టిల్లనియు, బాలకలోక మెఱుగక పోలేదు. భరతముని యిందలిశ్లోకము లుదాహరింపకపోయినను, అతనినాట్యశాస్త్రమందలికావ్యధర్మలక్షణములకు, బ్రమాణము రామాయణమే యని యంగీకరింపక తప్పదు. అందుచే ఋగ్వేదాదులందలి కావ్యధర్మములను సేకరించి పెంచి యలంకరించుకొన్న రామాయణము సాహిత్యశాస్త్రమునకు లక్ష్యము లక్షణము నైనయాద్యగ్రంథ మనుట నిర్వివాదము. తరువాత దీనిని నాట్యశాస్త్రమును జూచి భాసకాళిదాసాదుల కావ్యములు బయలు దేఱినవి. వీని నన్నిటి నవలోకించి నవనవవేషములతో దండ్యాదులకావ్యలక్షణములు తల లెత్త నారంభించినవి. ఇది యిప్పటికి దృగ్గోచర మగుచున్నయలంకారశాస్త్రోత్పత్తిమార్గము. దీనినిబట్టి కావ్యధర్మములే ప్రాచీనము లనియు వానిసంజ్ఞలర్వాచీనము లనియు భ్రాంతిపడరాదు. ప్రస్తక్తి లేకపోవుటచే వేదరామాయణాదులందు రీతి వృత్తి పాక గుణాదులసంజ్ఞ లుండుట కవకాశము లేదు గాని, కొన్నిటిపేర్లు భరతనాట్యశాస్త్రమునకు మున్ను లేకపోలేదు. రామాయణబాలకాండచతుర్థ సర్గ ప్రక్షిప్త మనుమాట నిజమే కాని[1] అది యెంత ప్రక్షిప్తమైనను నాట్యశాస్త్రమునకు, దరువాతిది కాదు. కావున నంచలిశృంగారాదిరస సంజ్ఞలు[2] భరతాచార్యునికి, బూర్వమే సారస్వతమున నున్న వనుట విదితము. భగవత్పాణిని, ఆఱుసూత్రములం దుపమానశబ్దమును బేర్కొని మఱియొక సూత్రమం దుపమానోపమేయ సాధారణధర్మములను సూచించియున్నాడు[3]. యాస్కుడు, ఉపమాశబ్దమును నిర్వచించియున్నాడు[4] బాదరాయణుడు రూపకశబ్దమును బేర్కొనియున్నాడు[5]. ఈశబ్దము లీగ్రంథములం దలంకారపరములు కాకపోయినను, ప్రతిపాదించిన విషయములనుబట్టియు నిర్వచనములనుబట్టియు నలంకారజ్ఞాపకము లైనయివియే యలంకారసంజ్ఞలని తెలియరాకపోదు.

---

1. చూ. ద్వితీయాధ్యాయ. పుట ౬8
2. రసైః శృంగార కారుణ్య హాస్య వీర భయానకైః
   రౌద్రాదిభిశ్చ సంయుక్తం కావ్య మేత దగాయతామ్. రా. 1. 4–9.
3. అష్టా—6. 2–80; 3. 1–10; 2. 1–55; 5. 4–97, 137; 3. 4–15, —2. 1.56.
4. నిరు. 3.
5. బ్ర. సూ. 1. 4–1.

కావున నాట్యశాస్త్రమునకుఁ బూర్వమే యాలంకారికసంజ్ఞ లన్నియుఁ గాకున్నఁ గొన్ని యైన నున్న వని నమ్మవచ్చును.

ఏతాదృశకావ్యధర్మములను విశదీకరింపఁ బూని కనవచ్చినవానిలో మొదటిది భరతనాట్యశాస్త్ర మనుట పునరుక్తము. దీనింగూర్చి ప్రథమాధ్యాయమునఁ గొంత తెలిసికొనియున్నాము. ఇందలి ౫, ౬, ౭, ౧౬, ౧౮—౩౬ అధ్యాయములు, పూర్వరంగనాందీప్రస్తావనాదులను, శృంగారాద్యష్టరసములను శాంతరసస్వరూపమును, విభావాదిబహుభావభేదములను, కావ్యలక్షణకావ్యగుణదోషాదులను, దశవిధరూపకలక్షణములు భారత్యాదివృత్తులు దూతీపరిచారికానాయికాదిలక్షణములు నటసూత్రధారవిదూషకాదిధర్మములు మొదలగువానిని క్రమముగా వివరించుచున్నవి. తరువాతి లాక్షణికులు నిర్వచించిన యలంకారప్రభేదములలోఁ గొన్ని యైనను, దీనికిఁ బూర్వమును దీనినాఁడును సారస్వతమం దున్నను, ఇది—

"ఉపమా దీపకం చైవ రూపకం చుమకం తథా
కావ్య స్యైతే హ్యలంకారా శ్చత్వారః పరికీర్తితాఃఁ,

అనుచు, ఉపమాదులు నాలుగే యలంకారము లని నిరూపించినది. ఇట్లు పెక్కు-కావ్యధర్మములను బోధించిన యీనాట్యశాస్త్రమే తరువాతి యాలంకారిక లక్షణములకు సర్వవిధముల నాధార మయ్యె ననియు, ఈచతురలంకారనిరూపణము గూడ సాహిత్యలక్షణములలో నిది యాద్య మనెడియభిప్రాయము స్థిరపఱుచునొకహేతు వనియుఁ దెలియనగును. ఈవిషయమున నెల్లవిమర్శకు లేకీభవించుచున్నారు గాని, కొందఱు కాళిదాసకాలమును, క్రీ. పంచమశతాబ్దివఱకు దిగలాగుచు నాట్యశాస్త్రము క్రీ. తృతీయశతాబ్దిప్రాంతమందలి దని యూహించుచున్నారు. భరతకాళిదాసాది ప్రాచీనుల కాలములనుగూర్చి విమర్శకు లెల్లరు గావించిన నిర్ణయము లూహలమీఁద నాధారపడినవే కాని ప్రబల ప్రమాణబద్ధములు కావు, కానేరవు. కావున గాంధర్వవేదసందర్భమునఁ జదివినట్లుగా నాట్యశాస్త్రము క్రీ. పూ. తృతీయశతాబ్ది ప్రాంతమందలిదే యని మనము భావింతము. అట్టి యీనాట్యశాస్త్రమునుగూర్చియు, తక్కిన యాలంకారిక లక్షణములను గుఱించియు, తత్కర్తలను గూర్చియు, పరిభాషలు కొందఱు విపులముగాఁ జర్చించుచు గ్రంథములను వ్యాసములను వ్రాసి యాంగ్లమునఁ బ్రకటించియున్నారు. వారివ్రాఁత లన్నియు నేకగ్రీవము కావు కాని, సందర్భానుసారముగా వారియభిప్రాయములు గూడఁ దీసికొనుచు గ్రంథవిస్తరము గాకుండ దీనిని బరిశీలింతము.

భరతాచార్యునికిని దండిభామహులకును మధ్యకాలమందును, భరతముని నాఁడును, అతనికిఁ బూర్వమును, కొందఱు సాహిత్యలక్షణకర్త లున్నట్లు గ్రంథాంతరవచనములవల్లఁ దెలియుచున్నది గాని, వారికృతులు మాత్ర మెవ్వరి కిని గోచరింప కున్నవి. కావ్యాలంకారలక్షణసూచనలు భరతునికి మున్నే యున్న వని మన మింతకు ము న్నొకవిధముగాఁ దెలిసికొనియున్నాము కాని, రాజ శేఖరుఁ డీమార్గమును గాక, తక్కిన పెక్కువిద్యల కున్నట్లే కావ్యవిద్యకును దేవతా సంబంధ మున్నట్లు నిరూపించి, అందలివివిధశాఖలయుత్పత్తిమార్గముల నీక్రింది విధమున వేఱుగాఁ జూపియున్నాఁడు.

శ్రీకంఠుఁడు, పరమేష్ఠివైకుం ఠాదిచతుష్షష్టిశిష్యులకును; భగవానుఁ డైనయాస్వయంభువు, నిజేచ్ఛాసంజాతు లైన తనశిష్యులకును; ఉపదేశించిన రీతిని మేము కావ్యమీమాంస గావించుచున్నాము. బ్రహ్మశిష్యులలో సరస్వతీపుత్రుఁడు కావ్యపురుషుఁడు. ప్రజాహితకాముఁడైన ప్రజాపతి, కావ్యవిద్యా ప్రవర్తనమున కతని నియోగించెను. అతఁ డష్టాదశాధికరణములతోడియావిద్యను దివ్యులకుఁ జెప్పెను. వారిలో సహస్రాక్షుఁడు కవిరహస్యమును, ఉక్తిగర్భుఁ డౌక్తికమును, సువర్ణనాభుఁడు రీతినిర్ణయములు, ప్రచేతాయనుఁ డానుప్రాసికమును, చిత్రాంగ దుఁడు చిత్రమును యమకములను, శేషుఁడు శబ్దశ్లేషను, పులస్త్యుఁడు వాస్తవ మును, ఔపకాయనుఁ డౌపమ్యమును, పారాశరుఁ డతిశయమును, ఉతథ్యుఁ డర్థ శ్లేషను, కుబేరుఁ డుభయాలంకారికమును, కామదేవుఁడు వైనోదికమును, భర తుఁడు రూపకనిరూపణీయమును, నందికేశ్వరుఁడు రసాధికారికమును, ధిషణుఁడు దోషాధికరణమును, ఉపమన్యుఁడు గుణౌపాదానికమును, కుచమారుఁ డౌపనిషది కమును జదివిరి. తరువాత వారు తమ చదివిన భాగములను వేఱువేఱు శాస్త్రములుగా రచియించిరి. ఇ ట్లొనరింపఁబడిన కావ్యవిద్య ప్రకీర్ణ మగుటంజేసి కొంత యుచ్చిన్న మైనది, అందుచే సర్వాధికరణార్థము సంక్షేపించి యల్పగ్రంథమున నీయష్టా దశాధికరణి యగుకావ్యమీమాంసను రచియింపఁ బూనితిమి."

రాజశేఖరుఁడు, తాను నిర్మింప నుద్దేశించిన కావ్యమీమాంసలోని కవిరహ స్యాదులగు పదునెనిమిది యధికరణములను ముల్లోకములలోని పదియేడుగురు పెద్దల కంటఁగట్టుచు వ్రాసిన యీయవతారిక కొన్నిస్మృతీతిహాసపురాణాదులలోని యవ తారికల ననుకరించి గ్రంథమహత్త్వప్రశంసాపరముగా నున్న దనుట స్పష్టము. అయినా, అంతా కల్ల గాకుండ నొకవీస మిందు సత్యమున్నది. ఇతఁడు పేర్కొన్న వారిలో భరతుఁడు 'రూపకనిరూపణీయమునే' నాట్యశాస్త్ర మనుపేర రచియిం

చినమాట వాస్తవము. సువర్ణనాభుఁడు కుచుమారుఁడు ననువారు క్రమముగాఁ గామశాస్త్ర సంబంధములైన సాంప్రయోగికము–జౌపనిషదికము–అనెడి ప్రకరణములు రచియించినవా రని వాత్స్యాయనకామసూత్రము చెప్పుచున్నది. కాని, వారు కావ్యవిద్యాసంబంధము లైనరీతినిర్ణయము – జౌపనిషదికము – అనుభాగములు రచియించినవా రనుట కీతనిమాట తప్ప వేఱొకప్రమాణము కనరాదు. తక్కిన మానవలోకములోని పెద్దలు కొందఱిపేళ్ళు పురాణాలలోఁ గనవచ్చినను, వారు కావ్యమీమాంసా భాగములు రచియించినవా రనుట కేయాధారములు దొరకనప్పుడు, స్వర్గపాతాళాదులలోనివారు నిర్మించిన గ్రంథములు గగనకుసుమము లనుట కాక్షేప మేమి ?—ఇంక, దండికావ్యాదర్శములోని—[1]

"పూర్వశాస్త్రాణి సంహృత్య ప్రయోగా నుపలక్ష్య చ"
"ఇతి వాచా మలంకారా దర్శితాః పూర్వసూరిభిః"

అనుచోట, హృదయంగమావ్యాఖ్యాత, కాశ్యపవరరుచిప్రభృతులు నిర్మించినశాస్త్రము లని యర్థము వ్రాసెను గాని, ఆగ్రంథములపేళ్ళు చెప్పలేదు. కావ్యాదర్శ వ్రుతపాలినీ వ్యాఖ్యాకర్త, పైస్థలములందు కాశ్యప బ్రహ్మదత్త నన్ది స్వాములను బేర్కొనెను గాని వారి గ్రంథములను జెప్పలేదు. వీరిలోని వరరుచి వాక్యకారవరరుచి యనుట కాధారము లేదు గావున, వీ రందఱును దండికిఁ బూర్వులై యుందురుగాని భరతునికిఁ బూర్వులు కాఁజాల రని చెప్పవచ్చును. ఇది యిట్లుండ, కావ్యప్రకాశమున కాదర్శవ్యాఖ్య రచియించినమహేశ్వరుఁడును, సాహిత్యకౌముదికిఁ గృష్ణానందినీవ్యాఖ్య నిర్మించిన విద్యాభూషణుఁడును, భరతాచార్యుఁ డగ్నిపురాణములోని యలంకారసాహిత్యశాస్త్రవిషయములను సంగ్రహించి కారికలుగా నిర్మించె నని చెప్పుచున్నారు. అందలి ౩౩౬–౩౪౬ వటుకును గలపదునొకండధ్యాయములందు దృశ్యకావ్యసంబంధము లైన వివిధవిషయములును వర్ణింపఁబడియున్న మాటనిజము. కాని, భరతేన ప్రణీతత్వా ద్భారతీ రీతి రుచ్యతే, అనుచు వృత్తికి బదులుగా రీతిని బ్రయోగించి భరతాచార్యుని బేర్కొన్న యగ్నిపురాణ మతని నాట్యశాస్త్రమునకుఁ బూర్వము గాక పర మని విదిత మగుటచే మహేశ్వరవిద్యాభూషణు లీవిషయమునఁ బ్రమాదపడి రని భావింపవలసియున్నది. మఱియు, సాహిత్యదర్పణకర్త యగు విశ్వనాథకవిరాజు, కావ్య ముపాదేయ మనుటకుఁ బ్రమాణముగా,—

---

1. 1–2, 2–7,

"నరత్వం దుర్లభం లోకే విద్యా తత్ర సుదుర్లభా
కవిత్వం దుర్లభం తత్ర శక్తి స్తత్ర సుదుర్లభా"

అనెడి యగ్నిపురాణశ్లోక ముదాహరించియున్నాఁడు. అద్భుతసారకర్త యగుబల్లాలసేనుఁడు మొదలగు నిద్దఱుమగ్గురు నగ్నిపురాణమును బ్రమాణముగా స్వీకరించియున్నారు. కాని, వీరు మిక్కిలి యర్వాచీను లగుటచే వీరిమాటలనుబట్టి యది యలంకారశాస్త్రమునఁ బ్రమాణగ్రంథ మని కాని యాచ్య మని కాని భ్రాంతిపడరాదు. సుప్రసిద్ధులు ప్రాచీనులునగు దండిభామహాదు లెవరును దమ గ్రంథములం దగ్ని పురాణములోని కావ్యాలంకార విషయములను గైకొనలేదు. దానిపేరెత్తలేదు. అందుచేతనే కావ్యాదర్శ కావ్యాలంకార ధ్వన్యాలోకములలోని కొన్ని యలంకారనిర్వచనములు, అగ్నిపురాణములోని తల్లక్షణములును సరిగా నేకీభవించుచున్నను, ఈవిషయమున నది వీని ననుసరించినది గాని, యివి దాని ననుసరింప లేదని విమర్శకులూహింపవలసివచ్చినది. ఈయంశమును పి. వి. కాణే పండితుఁడు చక్కఁగా జర్చించి సిద్ధాంతీకరించెను[1]. అగ్నిపురాణము వీనిపే రెత్తక పోవుటనుబట్టి యివి యే దాని ననుసరించిన ట్లేల యూహింపరా దని యీ విషయమునఁ గొందఱికిఁ దోఁచవచ్చునుగాని, అది. తా నన్నివిధముల మొదటి దాన ననెడి యుద్దేశముతో బయలుదేఱినపురాణ మగుటచే నిట్టిసంశయమున కవకాశమే లేదు. ఇంతకును, పురాణ చరిత్ర సందర్భమున జదివినట్లుగా, అగ్ని స్కాందాది పురాణములలోని పెక్కుభాగములు పరిక్షిప్తములైన యర్వాచీనము లనుట నిజము. కావున విషయ విమర్శనమునుబట్టి క్రీ. తొమ్మిదవశతాబ్ది ప్రాంతమున నగ్నిపురాణమందు ప్రవేశించిన పూర్వోక్తాధ్యాయములు కావ్యాదర్శాదులకుఁ బూర్వములు కా వనవచ్చును. ఇది యిట్లుండ—

భామహుఁడు తనకావ్యాలంకారములో 'త ఏత ఉపమాదోషాः సప్త మేధా వినోదితాः' అనుచు మేధావి యనునొక యాలంకారికునిమతము క్రోడీకరించి యున్నాఁడు. రుద్రటుని కావ్యాలంకారమునకు వ్యాఖ్య వ్రాసిననమిసాధువు 'గూఢ మేధావిరుద్రప్రభృతిభిः' అనుచు నతనిఁ బేర్కొనియున్నాఁడు. అయినను, ఆమేధావి, లేక మేధావిరుద్రునిగ్రంథము కనరాదు. అశ్వఘోషుఁ డొక యాలం కారిక గ్రంథము నిర్మించె నని దాని చీనా భాషానువాదమువల్లఁ దెలియుచున్నది గాని, ఆ సంస్కృత గ్రంథము మృగ్యము. ధర్మకీర్తి యనునొకకవి యాలంకారికుఁ

---

1. చూ. P. V. Kane, M. A. గారి సాహిత్యదర్పణాంగ్ల పీఠిక.

డందురు గాని, అతని కృతియులేదు. దీనినిబట్టి భరతాచార్యునికిఁ బూర్వమును, అతనికిని దండిభామహులకును నడుమనుగొన్ని కావ్యాలంకారలక్షణములు పుట్టినట్లు సూచన లున్నను, అవి చిరకాలము క్రిందటనే యంతర్ధాన మైనట్లు తేలినది. కాని, భట్టికావ్యములోని కావ్యాలంకార లక్షణరూపమైన ప్రసన్న కాండము దండి భామహులకృతులకుఁ బూర్వ మని విమర్శకులు కొంద ఱనుచున్నారు. అందుకు భట్టికావ్యకర్త యెవఁడు? ఏకాలమవాఁడు? అను విషయములు పరిశీలింపవలసి యున్నది. పెక్కండ్రు పెక్కువిధములఁ జర్చించినదీని నిందు సంగ్రహముగా ముచ్చటింతము.

పతంజలి మహాభాష్యవ్యాఖ్య లగు త్రిపదీ దీపికలును వాక్యపదీయమును సుభాషిత త్రిశతియు భట్టికావ్యమును రచియించిన మహావిద్వాంసుఁడు మహాకవి భర్తృహరి యని ప్రాచీనమైన పాఠకలోక సంప్రదాయము. ఇందు భట్టికావ్యము మాత్రము భట్టియను నతఁడు రచియించినదే కాని భర్తృహరి నిర్మించినది కాదని కతిపయవిమర్శకమతము. తక్కినవానికర్త యగు భర్తృహరికంటె సుభాషిత త్రిశతికర్త యగు భర్తృహరి వే అనియేకదేశిమతము[1]. మహాభాష్య వ్యాఖ్యాత యగు భర్తృహరియే పాణినీయసిద్ధశబ్దరూపములకు లక్ష్యలక్షణరూప మైన భట్టి కావ్యము నిర్మించి యున్నాఁడని మనము పాణినీయ వ్యాకరణసందర్భమున వెనుకఁ జదివియున్నాము. భాష్యవ్యాఖ్య లిపుడు కనరాక పోవుటచే వానియందు భర్తృ హరి స్వవిషయ మేమైనఁ దెల్పెనో లేదో తెలియదుగాని, వాక్యపదీయమునందు గాని భట్టికావ్యాదులందుగని యితఁడు నిజవిషయ మేమియుఁ జెప్పియుండలేదు. ఇపు డితని గ్రంథములఁ గనవచ్చెడి గద్యలు లేఖకులును వ్యాఖ్యాతలును జేర్చినవి గాని, యితనివి గా వని వానివైవిధ్యమే చెప్పుచున్నది. అయినను, వారు తమ నాఁటికిఁ దెలియవచ్చినకృత్తికర్తృత్వ విషయకసంప్రదాయము ననుసరించియే యట్లు గద్యలు వ్రాసి రని మనమంగీకరింపవలసియున్నది గాని, మూలగ్రంథకాలమున కును వ్యాఖ్యానకాలమునకును, అంతరము మిక్కిలి హెచ్చుటచేఁ గొంత కింవదంతి యందు చేరకపో దని మాత్రము నమ్మవలసి యున్నది. ఇందు కితనిఁ గూర్చి లోకమున విస్తరించిన పుక్కిటి పురాణగాథలే నిదర్శనము.

భర్తృహరిని భట్టి విక్రమార్కులతోఁ జేర్చియు, విక్రమార్కుని సోదరుని గావించియు, ఒకానొక దేశమునకు రాజుఁ గావించియు, భార్య దుశ్శీలము కారణ ముగా నితని సంసారవిరక్తుని జేసియు, ఏవేవో కొన్ని కథలు వ్యాపించినవని మన

---

1. ఈవిషయము నీతికావ్య సందర్భమున విచారింపఁబడినది

మెఱుఁగుదుము. అందు, తనచెవిని బడిన యొకకథ నమ్మియే సుభాషిత త్రిశతికి వ్యాఖ్య రచియించిన ఆవంచ రామచంద్రపండితుఁడు సహృదయానందినీ వ్యాఖ్యావతారికలో "విప్రే ణాభూతపూర్వం ఫల మధితప సాలమ్భి సూర్యప్రసాదాత్" ఇత్యాది శ్లోకమున భర్తృహరి వైరాగ్యమును వర్ణించియున్నాఁడు. కథ లిట్లుండ, వ్యాఖ్యాతలును, లేఖకులును వ్రాసిన యవతారికలు గద్యలు నెట్లున్నవో చూతము.

౧, త్రిపదీ-దీపికా-వ్యాఖ్యలు (భర్తృ) హరి నిర్మితము లని కైయటుఁడు.

౨. వాక్యపదీయమును, త్రిపదీదీపికావ్యాఖ్యలును (భర్తృ) హరి ప్రణీతములని, కాశ్మీరరా జగు ముక్తాపీడునిమంత్రియైన లక్ష్మణుని వంశములోని వాఁడును భూపతిరాజపుత్రుఁడు నగు హేలరాజు వాక్యపదీయవ్యాఖ్య యగు హేలరాజీయమునఁ జెప్పియున్నాఁడు[1].

౩. క్రీ. ౧౮౮౮ లోని పుణ్యరాజు తనవాక్యపదీయ టీకాంతమునందు, గురు ప్రశంసయు, మూలవ్యాఖ్యాన ప్రశంసయుఁ గావించుచు నిట్లు చెప్పి యున్నాఁడు.

"శశాఙ్కశిష్యా ద్ధ్రువ తైవ్రత ద్వాక్యకాణ్డం, సమాసతః,
పుణ్యరాజేన త స్యోక్తా సద్గతిః కారికాశ్రితా.
గురవే భర్తృహరయే శబ్దబ్రహ్మవిదే నమః,
సర్వసిద్ధాన్తసన్దోహసారామృతమయాయ చ"

౪. సుభాషితత్రిశతీవ్యాఖ్య యగుసహృదయానందినితుద,

"ఇతి...శ్రీభర్తృహరియోగీన్ద్రవిరచితా సుభాషితత్రిశతీ సంపూర్ణా"

౫. పురుషార్థదశకము తుద —

"ఇత్యాచార్య భర్తృహరి ప్రణీతం పురుషార్థ దశకం సంపూర్ణమ్"

౬. భట్టికావ్యమునకు మనోహరాఖ్యవాఖ్య వ్రాసిన శ్రీధరపండితుఁడు సర్గాంత ములం దిట్లు వ్రాసెను.

"వ్యాఖ్యానే భట్టికావ్యస్య శ్రీధరీయే మనోహరే"

---

1. కైయట హేలరాజుల శ్లోకములు పాణినీయ సందర్భమున నుదాహరింపఁబడినవి.

౭. ఒక వ్రాతప్రతిలో—

"శ్రీమద్గోవిందదీక్షితసూను విక్రమావరజభట్టి మహాకవి విరచితే మహాకావ్యే" ఇత్యాది—[1].

౮. ముగ్ధబోధినీ కర్తయగు భరతపండితుని మాట లిట్లున్నవి—

"భర్తృహరి ర్నామ కవిః శ్రీరామకథాశ్రయం మహాకావ్యం చకార—ముగ్ధబోధిన్యాం భట్టిటీకాయామ్."

"భట్టిటీకాం పరికురుతే భరతో ముగ్ధబోధినీమ్" ఇత్యాది—[2]

౯. ఇం కొక వ్రాత పుస్తకములో—

"ఇతి భర్తృకావ్యటీకాయాం జయమంగళాయామ్"[3]

౧౦. ఇంకొక ప్రతిలో జయమఙ్గళా న్తగద్యమున—

"వలభీవాస్తవ్యస్య శ్రీస్వామి సూనో ర్భట్టి మహాబ్రాహ్మణస్య మహావైయాకరణస్య—"ఇత్యాది-[4].

౧౧. ఇంకొక లిఖిత మూలమాత్ర పుస్తకము తుదనున్న శ్లోకము, దానితరువాతి గద్య, ఇట్లున్నవి. [5].

"ప్రవిధాయ ధృతిం పరాం జనానాం,
యువరాజం భరతం తతోఽభిషిచ్య,
జిఘుటే తురగాధ్వరేణ యష్టుం
కృతసమ్భారవిధిఃపతిః ప్రజానామ్. ౩౧
ఇతి భట్టి కావ్యే తిజన్తకాణ్డే లుగ్విలసితం నామాదితః ద్వావింశస్సర్గః,"

౧౨. జటీశ్వర-జయదేవ-నామాంతరుడగు జయమంగళుడు, వ్యాఖ్యారంభమున నిట్లు వ్రాసెను.

---

1. తంజావూరు లైబ్రరీ కేటలాగు. సం. VI నంబరు-3712.
2. తం. లై. కే. సం VI
3. తం. లై. కే. సం VI నంబరు-3715.
4. ఈప్రతి నేను సంస్కృతకవి జీవితమువ్రాసిన కాలమున 1909లో చూచినది.
5. తంజావూరు లైబ్రరీ. నంబరు-3707.

"శ్రీస్వామిసూనుః కవి ర్భట్టినామా రామకథాశ్రయం మహాకావ్యం చకార-"

ఇతని వాఖ్యతోడి గ్రంథముతుద నీ క్రింది శ్లోకము లున్నవి.

1. ఇద మధిగతము క్తి మార్గచిత్రం, వివదిషతాం వదతాం చ సన్నిబంధాత్,
జనయతి విజయం సదా జనానాం, యుధి సుసమాహిత మైశ్వరం యథాస్త్రమ్.

2. దీపతుల్యః ప్రబన్ధో ఒయం, శబ్దలక్షణచక్షుషామ్,
హస్తామర్ష ఇ వాన్ధానాం, భవే ద్వ్యాకరణా దృతే.

3. వ్యాఖ్యాగమ్య మిదం కావ్య, ముత్సవ స్సుధియా మలమ్,
హతా దుర్మేధస శ్చాస్మిన్, విద్వత్ప్రియతయా మయా.

4. కావ్య మిదం విహితం మయా వలభ్యామ్.
శ్రీధరసేననరేన్ద్రపాలితాయామ్,
క్తి రతో భవతా న్నృపస్య తస్య,
ప్రేమకరః క్షితిపో యతః పరిజానామ్.
ఇతి భట్టికావ్యే ద్వావింశతితమ స్సర్గః.

కావ్య మిత్యాది-మ యేదం కావ్యం విహితం కృతమ్. శ్రీధర సూనునా నరేన్ద్రనామ్నా నృపేణ పాలితాయామ్...వలభీనామక పుర్యామ్. అత ఏవకావ్య విధానాయ యాక్తిః సాతస్యైవ రాజ్ఞో భవతాత్...—[1].

ఇంకను గలవు కాని, ఈపండ్రెండువిధముల నున్నవానికి సామరస్యము కుదురునో కుదురదో చూతము. ఇందు మొదటి రెండును జెప్పినహరి భర్తృహరియే యని నామైకదేశన్యాయము స్మరింపఁజేయుచు మూఁడవది స్థిరపఱుచుచున్నది. ఇది చెప్పిన శబ్దబ్రహ్మవేత్త యగుమహావైయాకరణుఁడును, నాల్గవది చెప్పినపాతం

---

1. ఇది, బొంబాయి నిర్ణయసాగర ప్రెస్సులో-1928-అచ్చుపడినది.

జలయోగవేత్త యగుయోగీంద్రుఁడును, ఐదవది చెప్పిన యాచార్యుఁడును భర్తృ హరియే యని తప్పకవిశ్వసింపఁదగియున్నది. ఒకకావ్యమునే, ఆఱు, పదునొకండ్లు భట్టికావ్య మన్నవి. తొమ్మిదవది భర్తృకావ్య మన్నది. ఈరెంటికి నాధారము నామైకదేశన్యాయ మని తెలియఁగలదు. ఏడు, పది, పండ్రెండులు భట్టి కవి యన్నవి. ఎనిమిదవది భర్తృహరి కవియనియు భట్టికావ్య మనియుఁ జెప్పినది. పదునొకండవదానిలో లేనట్లే, మూలసూత్రమున్న వేఱు వ్రాఁతపుస్తకములలోను ముగ్ధబోధిన్యాది టీకలతోడి లిఖితపుస్తకములలోను గూడ, పండ్రెండవదానితుదఁ గనవచ్చు గ్రంథాంతశ్లోకములు లేవు సరిగదా! అట్టి వ్రాతప్రతులలోఁ గొన్నిటి యందు భట్టికావ్యకర్త భర్తృహరి యని కనఁబడుచున్నది. తంజావూరులిఖిత పుస్తకపట్టిక ప్రకటించినవా రీవిషయ మిట్లే తెలుపుచున్నారు [1]. ఒక జయమంగ ళావ్యాఖ్యతోడి పుస్తకములములలోఁ బెక్కింట నీశ్లోకము లున్నవి. అట్టి పుస్తకమే నిర్ణయసాగరముద్రణమునకు లభించినది. అందలి శ్లోకము లాధారముగా నాధునిక విమర్శకులు కొందఱు 'భట్టికావ్యము భర్తృహరి రచించినది కాదు.' అను వాదము లేవ నెత్తిరి [2]. అంతే కాని, యీశ్లోకములు భట్టికావ్యమూలకర్తవా? వ్యాఖ్యా తవా? అనువిషయ మాలోచింప లేరి. మఱియు, మూలములో 'శ్రీధరసేన' యనియు, వ్యాఖ్యలో 'శ్రీధరసూను' అనియు, రెండువిధముల నున్న పాఠములకు గతి యేమో యూహింప లేరి. మూలపాఠమును వలభీపురపాలకులగుధరసేనులకు సరిపుచ్చుచు భట్టికావ్యకాల నిర్ణయమునకు మాత్రము గడంగిరి. కావున వివాదకారణ మైన యీశ్లోక చతుష్టయ మెవరిదో ముందు కనుఁగొందము.

గ్రంథ ప్రశంసాపరములైన ప్రథమద్వితీయ శ్లోకములను గూర్చి యంతగా విచారింపఁ బనిలేదు. ఇఁక మూఁడవశ్లోకము—"ఈకావ్యము వ్యాఖ్యానము లేకుండఁ దెలియరాదు. దీనిని జదివి గొప్పవిద్వాంసులు సంతోషించినఁ జాలును. నేను గొప్పపండితులకుఁ బ్రియుఁడనై శబ్దశాస్త్రజ్ఞానము లేనిదుర్మేధసుల నిం దణఁచి వైచితిని" అనుభావము వెల్లడించుచున్నది. ఆహా! ఏమిభావము! కవి యెవఁ డైనఁ గానిండు. ఈయాలోచన మెంతయుదార మైనదో చూడుఁడు. తాను రచియించిన కావ్యమున కిట్టిప్రయోజనము ప్రకటించినకవి లోకములో

---

1. తంజావూరు కేటలాగు 3707 నంబరు. The name of the author apppears in some Mss. as Bhartrhari.
2. చూ. పి. వి. కాణేపండితుని సాహిత్యదర్పణాంగ్లపీఠిక.

నుండునా ? నిజముగా దురాశయగర్భితమైన యీశ్లోకము మూలకర్తది కాదను టకుఁ బ్రబలమైన హేతు వొకటి కలదు చిత్తగింపుఁడు.

భామహుఁడు తన కావ్యాలంకార ద్వితీయపరిచ్ఛేదములో, కావ్యప్రసంగము కావించుచు, నానాధాత్వర్థగంభీరయు యమకవ్యపదేశినియు నగు ప్రహేళిక సుఖ బోధ్యము గా దనుతలంపుతో, ఇట్టి కావ్యములు కూడ శాస్త్రములవలె వ్యాఖ్యా గమ్యము లైతే, వీనివల్ల మంచివిద్వాంసులు సంతోషింతురు కాని, ప్రజ్ఞ చాల నివా రణఁగిపోవుదురుగదా, అయ్యో ! అనుభావము వెల్లడించుచు—

"కావ్యా న్యపి య దీమాని వ్యాఖ్యాగమ్యాని శాస్త్రవత్,
ఉత్సవ స్సుధియా మేవ హ న్త దుర్మేధసో హతాఃఁ"

అనుశ్లోకము చెప్పెను. ప్రహేళికాసందర్భ మవకాశముగా నుదయించిన యీశ్లోకము శాబ్దికజ్ఞానప్రయోజనమును. క్లిష్టార్థము నైనభట్టికావ్యమున కన్ని విధముల సరిపడుట యెఱింగినజయమంగళుఁడు తా నట్టికావ్యమునకు వ్యాఖ్య వ్రాసి వన్నె తెచ్చితి నన్నయుత్కర్ష ప్రకటించుకొనుటకై దీనియర్థమే వచ్చునట్లు 'వ్యాఖ్యాగమ్య మిదంకావ్య' మిత్యాదిగాఁ బూర్వోదాహృత మైనమూఁడవ శ్లోకము కల్పించె ననుట విస్పష్టముగా గోచరించుచుండ నది మూలకర్తది కా దనుట కింకను సందేహ మేల ? ఆతృతీయశ్లోకము మూలకర్త దని యెఱిఁగియే భామహుఁడు భట్టికావ్యనిరసనపరముగా నిట్లుచెప్పిన ట్లేల భావింప రాదని కొంద అడుగవచ్చును గాని, ప్రాచీనగ్రంథకర్త లెవరు నట్లు తమకృతులఁబ్రయోజనమును వర్ణించిన జాడయే కనఁబడదు. ఇఁక నాల్గవశ్లోకము చూతము. మూలమును బట్టి శ్రీధరసేనరాజుపాలించు—వ్యాఖ్యనుబట్టి, శ్రీధరునిపుత్రుఁడైన నరేంద్రుఁడనుపేరు గలరాజుపాలించు—వలభీపురమున నే నీకావ్యము రచియించితిని.—నే ననఁగా భట్టియే యందము—అందుచే నీకావ్యరచనమువలనికీర్తి యారాజున కగుఁగాక— అనుభావము తెలుపుచున్నది. ఇది చరిత్రవిషయకము గావున శ్రద్ధగాఁ బరిశో ధింపఁదగియున్నది. 'శ్రీధరునిపుత్రుఁ డైననరేంద్రుఁ డనురాజు' అనెడియర్థము వ్యాఖ్యానమున విస్పష్టముగా నున్నది గావున మూలములో 'సేన' పదమునకు బదులుగా 'సూను' పదమే యుండవలె నని విదిత మగుచున్నది. ఆపక్షమున విమ ర్శకు లాలోచించినట్లు శ్రీధరసేనులనెడివారు రారు. నరేంద్రుఁడనెడిరాజు వచ్చును. వలభీశాసనములలో శ్రీధరసేను లున్నారు కాని, నరేంద్రాహ్వయుఁడు లేఁడు. సేన—భట్ట—అనుపదములు వలభీరాజుల పేళ్ళ తుద గౌరవార్థకములై చేరుటకలదు.

కావున శ్రీధరుఁ డనువాఁడు శ్రీధరసేనుఁ డనఁ దగును గాని, అతఁడు నరేంద్ర సంజ్ఞుఁడు కాఁజాలఁడు. వలభీరాజ వంశమునం దాపేరుగల రాజొకఁడుండు నేమో కాని, మొదటిధరసేనుఁడు మొదలుగా నాల్గవధరసేనునివఱకుఁ గల మధ్యకాల మందు-క్రీ.శం౦-౬శం నడుమ-భట్టియనువాఁ డతని కంకితముగా భట్టికావ్యము రచియించి యుండు ననెఱి విమర్శకుల యాశయము మాత్రము సరికా దని దీని వల్ల దేలుచున్నది. ఇంక—

"శ్రీధరపుత్రుఁడైన నరేంద్రుఁడు పాలించు వలభీపురమున నే నీకావ్యము నిర్మించితిని, ఈకావ్యరచనకీర్తి యా నరేంద్రరాజున కగుఁగాక" యనెడి కవియా శయము విమర్శింతము, నరేంద్రునికి యశ స్సెట్లు వచ్చును? గ్రంథమున కతని పేరు పెట్టుటచేతనో, అవతారికలో నతనిగుణములు వర్ణించుటచేతనో. అట్టి యవ తారిక లేదు. పేరు కనఁబడదు. కవి భట్టి, కావ్యము భట్టికావ్యము. ఇఁక నరేంద్రునిపే రేది? 'కీర్తి రతో భవతా న్నృపస్య తస్య' అనుపాదము, నరేంద్రునికినిఁ గావ్యకర్తృత్వ మారోపించి యతనికిఁ గీర్తితెచ్చునట్లు చెప్పుచున్నది గాని, క్రియ కనఁబడదు. అతనికిఁ గీర్తి తెచ్చుట కవియాశయ మైనచో నిది నరేంద్రికావ్యము కావలెను గాని భట్టికావ్యము కాఁగూడదు. అందుచే భట్టి యనెడి యొకకవి నరేంద్రుఁ డనెడి వలభీరాజున కీకావ్యమునఁ గీర్తి తెచ్చె ననెడి యర్థము పొసఁగదు. కావున నీ నాలుగు శ్లోకములును మూలకర్తవి కా వనియు, వాఖ్యాత యగు జయమంగళుఁడు కల్పించిన వనియు స్పష్ట మగుచున్నది. ఇందుకుఁ గొన్ని కారణములు పైని జూపఁబడినవి. వానినే యొక్కచో సంగ్ర హింతము.

౧. ముగ్ధబోధిన్యాది వ్యాఖ్యానకర్త లీశ్లోకము లెఱుఁగరు.

౨. మూలముమాత్రమున్న పుస్తకములలో నివి కనరావు.

౩. కావ్యకర్త యెవఁడును మూఁడవ శ్లోకములో నున్నరీతిని గర్వముతోడి యనుచితోక్తులు పలుకఁడు.

౪. చతుర్థశ్లోక భావమునుబట్టి యీకావ్యము నరేంద్రునిపేర లేదు.

౫. ఆ నరేంద్రునికి భట్టియను వ్యవహార మున్నదని యూహింత మన్న గద్యలో 'శ్రీస్వామిసూనో ర్భట్టిమహాబ్రాహ్మణస్య' అను విశేషణము లుండుటం

బట్టి కవిభట్టి వే అనవలెను. ఇంతకును వలభీశాసనములలో శ్రీధరపుత్రుఁడైన నరేంద్రనామకరాజు కానరాఁడు[1].

ఈ. భట్టి యనుకవి వలభీపురమున నీకావ్యము రచియించి యొకరాజునకుఁ గీర్తియే యభిలషించెనేని, వలభీశాసనములలోని రాజవర్ణనములం దీవిషయము తప్పక యుండును. కాని, అట్లులేదు.

ఈ హేతువులనుబట్టి, ఈ శ్లోకములలో మొదటి మూఁడింటిని, కావ్యమహత్త్వముతోడి తన వ్యాఖ్యానమహిమ ప్రకటించుకొనుటకును, కడపటి శ్లోకమును దా నేదో విన్న చరిత్రాంశము చేర్చుటకును మిక్కిలి యర్వాచీనుఁడైన జయమంగళుఁడు కల్పించిన వని తప్పక చెప్పవచ్చును; నమ్మవచ్చును. పూర్వోదాహృతము లైన యెదిమిది, పండ్రెండు సంఖ్యలుగల యవతారికలతోనిగ్రంథారంభవచనములు పోలి యుండుట చూడఁగా, ముగ్ధబోధినీవ్యాఖ్యను జూచియే జయమంగళావ్యాఖ్య పుట్టిన దనవచ్చును. దీనినే యది చూచి పుట్టినచో నీశ్లోకములనది గ్రహించి యుండును. ముగ్ధబోధిని క్రీ. ౧౪౨౫ లో జనియించినది. దాని తరువాతి లైన జయమంగళ చేర్చిన పుక్కిటి పురాణ మెట్లు విశ్వసనీయ మగును? అయితే భట్టికావ్యకర్త యెవఁడు? భట్టియే. భర్తృ భట్టిశబ్దముల సంబంధముపై దృష్టి పెట్టక తొలుత జయమంగళుఁడును, అతనినిబట్టి యిప్పటి విమర్శకులును, పొరపడిరిగాని, భర్తృహరియు భట్టియు నొకఁడే.

కాత్యాయనుని కృతికి, 'కాతీయ'మనియు, కుమారిలభట్టుమతమునకు 'భట్టమత' మనియు వాడుక వచ్చినట్లే భర్తృహరి కావ్యమునకుఁ దొలుత 'భర్తృకావ్య' మనువాడుక కలిగినది. నిజముగా నీవాడుక యున్న దనుటకు ముగ్ధబోధిని మాటలే ప్రమాణము. అది, ధర్తృహరి ర్నామకవిః శ్రీరామకథాశ్రయం మహాకావ్యం చకార' అని మొదటఁ జెప్పి, తుదను, కావ్యమును భట్టికావ్య మన్నది. తొమ్మిదవ సంఖ్య వ్రాఁతపుస్తకము నిజమైన వ్యవహారమునుబట్టి 'భర్తృకావ్యటీకాయామ్' అన్నది. నామైక దేశన్యాయమునుబట్టి కైయటాదులు భర్తృహరిని 'హరి' యని వ్యవహరించినట్లే, అతని యీకావ్యమును 'భర్తృకావ్య'మని తొలుతఁ బాఠకులు వ్యవహరించినట్లు విశ్వసింపవచ్చునుగదా: ఈకావ్యము మొదటిపేరు రావణవధ యని జయమంగళాంత గద్యములోని 'భట్టి మహాబ్రాహ్మణస్య....కృతౌ రావణవధే....' అనుమాటలే చెప్పుచున్నవి. నిజమైనపే రిది యైనను, కవినిబట్టి పాఠక

1. చూ. ఇండియన్ ఏంటిక్వరీ-సం. 10.

లోకము దీనిని భర్తృహరి కావ్యమని వాడుచుండ, దాని సంగ్రహరూప మైన భర్తృకావ్య మనుసంజ్ఞ స్థిరపడినది. ఆదేశమునం దాకాలమునఁ బ్రాకృత మెక్కు వగా వాడుకలో నున్నందున నిందలి భర్తృశబ్దమునకుఁ బ్రాకృతరూప మైనభట్టి శబ్ద మాదేశమైనది. దానితో భట్టికావ్యసంజ్ఞ లోక మావరించినది. ఇది నిజమైన భట్టికావ్య సంజ్ఞాస్వరూపము. ఇట్లు మాఱుచు వచ్చిన దీనిస్వరూపము తెలిసిన కొంద ఱర్వాచీనులు దీనిని భర్తృకావ్య మనుట కూడఁ బైయభిప్రాయమును సమర్థించుచున్నది. ఇంక, ఇందలి భర్తృ' భట్టియగుటకుఁ బ్రాకృతవ్యాకరణములే కాదు, పూర్వకవిప్రయోగములును బ్రమాణము లగుచున్నవి[1]. ఇట్లుసిద్ధమైన యీభట్టి పదము భట్టియనెడియొకవేఱుకవి కలఁ డనెడిభ్రాంతికి మూల మయినది. ఈ భ్రాంతికి భర్తృహరి భట్టివిక్రమార్కులపుక్కిటిగాథలు సాధకము లైనవి. భట్టి యను మఱియొకపురుషుఁ డున్నాఁడో లేఁడో, ఆవిషయ మిపుడు విచారింపఁ బని లేదు గాని, భట్టికావ్యములోని భట్టిశబ్దము భర్తృహరిపరమే యని మాత్రము చెప్ప వచ్చును. సర్ మోనియర్ విలియమ్స్ పండితుఁడుగూడ నిట్లే యభిప్రాయపడుచు భట్టిశబ్దమున కర్థముగ్రాయుసందర్భమున "భట్టి, భర్తృస్వామి–హరి–భట్టిస్వామి–స్వామిభట్ట–అనుపేళ్ళ వ్యవహరింపఁబడెను. ఇతఁడు,మహావైయాకరణుఁడు. వాక్యపదీయము మొదలగువ్యాకరణగ్రంథములు భట్టికావ్యము సుభాషితత్రిశతి, అనువానిని రచియించెను" అని విశదీకరించెను. కావున భర్తృహరియే భట్టికావ్యకర్తయనెడి ప్రాచీన పాఠకమతమే నిజమగుచున్నది. ఇఁక నేఁడు పండ్రెండుగద్యలలోని యితని తండ్రిమాట. గోవింద శ్రీస్వామిశబ్దములు సమానార్థకములు పర్యాయపదములు నగుట నిం దేదో యొకటి యితని తండ్రిపే రగునేమో! కాని, ఇందుకితరప్రమాణము లభింపలేదు. ఇట్లే, ఇతనిభ్రాత విక్రముఁ డనుటకును, ఇతని నివాసము వలభీపుర మనుటకును గూడ నితరాధారములు లేవు. కావున నివి సందిగ్ధములు. ఇఁక బ్రస్తుత విషయమైన యితని కాలము.

భట్టికావ్యాంత శ్లోకము జయమంగళ కల్పితమని యింతకు మున్నే విదితమైనది గావున, అది యాధారముగా, త్రివేదిపండితుఁడు[illegible]పండితుఁడును మొద లగువారు, వలభీపురరాజు లగు ధరసేనుల కాలమునందు[illegible]ం–శం నడుమ భట్టికావ్యము పుట్టియుండు ననుచుఁ బ్రకటించినయూహయు; యాఁడవ ధ్రువసేనుని శాసనమునుబట్టి భట్టికావ్యకర్త బప్పఁ డనువానిమేనల్లుఁడు భట్టియు డనియు నతఁడాకాలమువాఁడనియుఁ గొందఱు భేసనయూహయు, బరాసము

V. R. NARLA MEMORIAL LIBRARY D. P. R. I. Acc. No.

---

1. భర్తృదారకః = భట్టిదారజీ, భర్తుః = భట్టిణో, ఇత్యాదులు

లగుచున్నవి. ఇఁక, మందసారసూర్యదేవాలయశాసనములోని శ్లోకములు భట్టి కావ్యద్వితీయసర్గలోని శరదృతువర్ణనశ్లోకములకు సరిపడుచున్న వని చెప్పుచు, క్రీ. శ. ౪౭౩ సంవత్సరమున్ం దాశాసనమందలి శ్లోకములు రచియించినవత్సభట్టియే భట్టి కావ్యకర్త యని తలంచిన బి. సి. ముజుందారు పండితునియూహ సమంజసము గా దని ఏ. బి. కీతుపండితుఁడు పరామర్శించియున్నాఁడు. వత్సభట్టి భట్టికావ్య కర్త యనుట నిరాధారము గావున దానితోఁ దన్నిర్ణీతకాలమును బ్రమాణ బద్ధము గా దనుట తెల్లము. ఏ. బి. కీతుపండితుఁడు పూర్వవాదము లంగీకరింప కున్నను, భట్టికావ్యము వాక్యపదీయకర్తయగు భర్తృహరి వ్రాసినది గా దనుచు, అది దండిభారవికవులకంటెఁ బూర్వ ముదయించిన దని చెప్పెను[1]. ఇది యైనను, ఊహయే కాని సిద్ధాంతము కాదు. అందుచే నితనికాలము సందిగ్ధముగా నున్న మాట సత్యమేకాని, నేను సంస్కృతకవిజీవితము రచియించిన నాఁటియభిప్రాయము మార్చుకొనఁ దగినప్రమాణము లభింపమిచే, క్రీ. శ. ౫౨౦ ప్రాంతములోని భారవి కితఁడు పూర్వుఁ డనియే యభిప్రాయపడుచున్నాను. భట్టికావ్యమితనిది కా దనెడి వాదము ప్రబలముగా నున్నది గాని, అది భారవికిఁ పూర్వ మనువిషయమున వివాదము లేదు గావున, అందలి కావ్యాలంకారవిషయకమైన ప్రసన్నకాండము దండికావ్యాదర్శమునకుఁ బూర్వ మనుట విశ్వసనీయమే యగుచున్నది. ఇఁక దీని నిట్లుంచి దండిభామహుల పౌర్వాపర్యము నించుక పరిశీలింతము.

దండికావ్యాదర్శమందును భామహుని కావ్యాలంకార మందును సుమారు పదిశ్లోకముల కొనికొన్ని భాగములు "సర్గబంధో మహాకావ్యమ్—తద్భావికమితి ప్రాహుఃప్రబంధవిషయంగుణమ్—ఆక్షేపోఽర్థాన్తరన్యాసో వ్యతిరేకో విభావనా—" ఇత్యాదులు సమానముగాఁ గనవచ్చుటంజేసి, వీరిపౌర్వాపర్యనిర్ణయము విమర్శక లోకమును గలఁతపెట్టుచున్నది. ఈశ్లోకసామ్యమున కేవో కొన్ని హేతువులు తోడుచేసి కొందఱు పాశ్చాత్యులు భారతీయులు గూడ భామహుఁడు పూర్వుఁ డని నిర్ణయింప, మఱికొంద ఱట్టివారే తద్భిన్నము లైనకొన్ని యుపపత్తులు తోడు చేసి దండి పూర్వుఁ డని నిర్ణయించిరి. అక్కడక్కడ నున్న యుభయపక్షీయవాద ములను సంగ్రహించి యొక్కచోఁ జేర్చి పి. వి. కాణేపండితులు చక్కనిచర్చ యొనర్చి తుదకు దండియే పూర్వుఁ డని యభిప్రాయము తేల్చిరి కావున గ్రంథ విస్తరము కాకుండ, వారివిమర్శనమునుండి ముఖ్యమైన కొన్నియుపపత్తు లిందు సంగ్రహింతము[2].

---

1. చూ. కమలాశంకరప్రాణశంకరత్రివేదీగారి భట్టికావ్యపీఠిక. పి. వి. కాణేగారి సాహిత్య దర్పణపీఠిక.
2. చూ—పి. వి. కాణేపండితుని సాహిత్యదర్పణాంగ్లపీఠిక.

ఉద్భటాదులు కొందఱు భామహుని ప్రాచీనునిగా గణింప లోచనకారాదులు కొందఱు దండిమతము ప్రాచీనముగా గణించిరి. అర్వాచీనలాక్షణికులు తమ కిష్టమైన పూర్వమతము గ్రహించినంత మాత్రమున, ఆపూర్వులలో నతఁడు గాని యితఁడు గాని పూర్వుఁడని నిర్ణయించుట సముచితము కాదు.

ఉపమాలంకార శబ్దాలంకారయమకభేదములను భామహునికంటె దండి యెక్కువసూక్ష్మదృష్టితో నిరూపించియున్నాఁడు కావున నతనికంటె నితఁడు పరుఁడనెడియభిప్రాయ మొకటి కలదు గాని, అదియును సముచితము గాదు. భామహుఁ డైదు యమకభేదములు మాత్రమే చూపెను. భరతాచార్యుఁడు పది యమకదభేములు చెప్పియున్నాఁడు. ఎక్కువ సూక్ష్మదృష్టితో యమకభేదములు నిరూపించిన భరతుఁడు భామహునికిఁ బరుఁడనఁ గలమా? కావున లక్షణనిర్వచనములయందలి హెచ్చుతగ్గులుకూడ వీరి పౌర్వాపర్యనిర్ణయమున కుపకరింపవు.

కావ్యాదర్శ వ్యాఖ్యాత యగు తరుణవాచస్పతి కొన్నిచోట్ల[1] దండి భామహుని మతమును విమర్శించినట్లు చెప్పుటనుబట్టి, దండి యతనికిఁ దరువాతివాఁడనుటకవకాశము కలిగినది గాని, మిక్కిలి యర్వాచీనుఁడైన తరుణవాచస్పతి వారి పౌర్వాపర్య మెఱిఁగి యట్లు చెప్పె ననుటకుఁ బ్రమాణ మేదియు లేదు. 'సర్గబంధో మహాకావ్య' మిత్యాదిగాఁ బద్యగద్య కావ్యలక్షణములు నిరూపించు సందర్భమున దండిమతము భామహమతముకంటె సవిమర్శముగా నుండుట చూచి తరుణవాచస్పతి, అది భామహమత ఖండనపరముగా నుండె ననెను గాని వేఱుగాదు. కావున మిక్కిలి తరువాతివా రయిన వ్యాఖ్యాతలు సందర్భమునుబట్టి, ఆమతమున కీమతము విరుద్ధముగా నున్న దని గాని, దాని నిది ఖండించుచున్న దని గాని చెప్పినంతమాత్రమున, వారిమాటలు కాలనిర్ణయమున కాధారము లని తలంపరాదు.

భామహుఁడు, కథకును-ఆఖ్యాయికకును భేదము పాటించి లక్షణములు ప్రాసెను. దండి, పేళ్ళు వే ఱయినను, కథాఖ్యాయికలు రెండు నొకజాతివే యనెను. దీనినిబట్టి భామహమతమును దండిఖండించె ననవచ్చునా? పేళ్ళుగల యీ కావ్యములు వీరికాలములోనే పుట్టినవైనచో నట్లు చెప్పవచ్చును గాని, కథాఖ్యాయికా సంజ్ఞలు పతంజలి కాలమునఁ గూడఁ గలవు. కథానాయకుఁడే కథ చెప్పువాఁడుగాను, అన్యుఁడు కథ చెప్పువాఁడుగాను వారికిఁ గనవచ్చినయట్టి కావ్యములను

---

1. కావ్యాదర్శములో 1-23:—1-29; – 2-235;—శ్లోకవ్యాఖ్యలు.

బట్టియు, వారి యభిరుని బట్టియు, ఈకావ్యముల లక్షణములు వారు చెప్పియుం దురు గాని, ఒకరిలక్షణ మొకరు ఖండింప నిట్లు చెప్పియుండరు. కావున వీరి ముందువెనుకల కిది యొక హేతువు కాఁజాలదు. ఇట్లే, ఉభయపక్షములవారును, భామహుఁడు పూర్వుఁ డనుటకును దండిపూర్వుఁ డనుటకు నేవో హేతువులు చూపిరి గాని, అవి యంత ప్రబలములు కావు. కాని, వీ రిద్దటిలో దండి పూర్వుఁ డనుట కుభయుల గ్రంథములలోనికొన్ని లక్షణనిర్వచనములు తోడ్పడకపోవు. అట్టి వానికిఁ గొన్ని యుదాహరణములు.

" న లిఙ్గవచనే భిన్నే నహీనాధికతాపి వా
ఉపమాదూషణా యాలం యత్రోద్వేగో న ధీమతామ్...
స్త్రీవ గచ్ఛతి షణ్ఢోఽయం వక్త్యేషా స్త్రీ పుమా నివ...
ఇత్యేవ మాదిసౌభాగ్యం న జహా త్యేవ జాతుచిత్.
అస్తి చ క్వచి దుద్వేగః ప్రయోగే వాగ్విదాం యథా
హంసీవ ధవళ శ్చన్ద్రిః సరాం సీ వామలం నభః....."

అనుచు, దండ్యాచార్యుఁ డుపమానోపమేయముల లింగభేదవచన భేదము లును హీనత్వాధికత్వములు ననునాల్గును, సరసుల కుద్వేగము కలిగింపవేని యుప మాదోషములు కావనియు, ఉద్వేగము కలగించెనేని యుపమాదోషము లగు ననియు సోదాహరణముగా లక్షణములు నిర్మించియున్నాఁడు మేధావి యను లాక్షణికుఁడు పైనాల్గింటికి మఱిమూఁటిని జేర్చి, ఉపమాదోషము లే డని చెప్పెను. అతనిమాటనుబట్టి భామహుఁడు—

"హీనతా సంభవో లిఙ్గవచోభేదో విపర్యయః
తఏత ఉపమాదోషాః సప్త మేధావి నోదితాః...
యదుప్రవీరః పరిగృహీతశార్ఙ్గః సేన్ద్రాయుధో మేఘ ఇ వాబభా సే."[2]

అనుచు దండివలెనే, ఉద్వేగము కలిగించువాని నుదాహరించి యున్నాఁడు. ఇత్ని తరువాతివాఁ డైన వామునుఁ డాఱుదోషములనే పేర్కొనెను గాని, ఎట్లయిన నుపమాదోష బరిగణనమున మార్గదర్శి దండి యని తోఁచకపోదు. అందుచే

---

1. కావ్యాద—2-51—54
2. కావ్యాలం—2-39, 40—

మేధావిభామహు లిద్దఱికినిగూడ దండి పూర్వు డనవలసియున్నది. అయితే, మేధావిని రామశర్మను బేర్కొన్న భామహుఁడు, వారికిఁ బూర్వుఁడైన దండి నెందుకుఁ బేర్కొనఁడు? ఇందుకు సరి యైనకారణము చెప్పఁజాలము గాని, దండి మతమును ఖండించుట భామహుని కిష్టమని మాత్రము చెప్పఁగలము, ఎట్లనఁగా?

'గతోఽస్త మర్కో భా తీన్దు ర్యాన్తి వాసాయ పక్షిణః'

అనెడియొక ప్రాచీనశ్లోకము పూర్వార్ధ మెత్తుకొని దండి 'కాలావస్థానివేద నమం దిది కూడ సాధువే'యగు నని చెప్పియుండ, భామహుఁడును బైపూర్వార్ధమే యెత్తుకొని ఇది యేమికావ్యము? దీనిని వార్తయందు, రనుచు నిరసించెను[1]. వార్తకూడ నొక యలంకార మని భట్టికావ్యము నిరూపించినది[2]. కాన్త మనెడి కావ్యగుణము వార్తాదులందు గనవచ్చు నని దండి మఱియొకచోటఁ జెప్పి యున్నాడు[3] అయిన నేమి? భామహునికిఁ బైకవిత్వము సమ్మతము కాలేదు. "అగుఁగాక. దీనినిబట్టి, దండి యీ నన్నదానిని భామహుఁడు కాదనె నని యెట్లు చెప్పనగును? భామహుఁడు కా దన్నదానినే దండి యీ నని చెప్పెనేమో?" అని కొంద ఱడుగవచ్చును. సత్యమే. కాని, ఉపమాదోష కావ్యదోష పరిగణన మున దండిమార్గదర్శకుఁ డయ్యె ననుట విశ్వాస్య మగుచున్నది గావున నిచ్చట దండిమతమునే భామహుఁడు విమర్శించె ననుటయు విశ్వాసపాత్రము కాఁగలదు.

నాట్యశాస్త్రకర్త గణించినరీతినే దండి "అపార్థం వ్యర్థ మేకార్థ' మిత్యా దిగా దశవిధకావ్యదోషములను గణించి, ప్రతిజ్ఞా హేతు దృష్టాన్త హాని, దోష మగునా కాదా యని విమర్శించుట నిష్ప్రయోజన మని చెప్పియున్నాఁడు[4]. భామహుఁడు కావ్యదోషనిర్ణయమున సరిగా దండిచెప్పినశ్లోకములే[3] చెప్పుచు, దండి కావ్యదోషముగాఁ బరిశీలింపరా దన్న ప్రజ్ఞాతిహేతుదృష్టాన్తహాని కావ్యదో షమే యని సాధించుటకై —

"అథ ప్రతిజ్ఞా హేత్వాదిహీనం దుష్టంచ వర్ణ్యతే"

---

1. కావ్యాద. 2-244—కావ్యాలం. 2-87—
2. భట్టి. 10-46—
3. కావ్యాద. 1–85,
4. కావ్యాద. 3–125,126,127—

అనుచుఁ బంచమపరిచ్ఛేద మారంభించి పట్టుదలతో దానిని సమర్థించి యున్నాఁడు. ఈసందర్భమందలి యితని పూనిక తప్పక దండిమత ఖండనమునకే యని పాఠకులకుఁ దోఁచకపోదు. మఱియు, దండి హేతుసూక్ష్మలేశములు మూఁడు నలంకారము లని చెప్పియుండ, భామహుఁ డివి యలంకారములు కా వని చెప్పెను[1]. ఇట్లే, ఉపమాలంకా రకావ్యగుణాది నిరూపణమున దండిమతమునకు విరుద్ధముగా భామహుఁడు గావించినచర్చ యగపడుచున్నది. ఇది యిట్లుండ —

"విజితాత్మభవద్వేషిగురుపాదహతో జనః
హిమాపహామిత్రధరై ర్వ్యాప్తం వ్యో మాభినందతి"

అనుశ్లోకమును[2] దండిప్రహేళికా భేదమున కుదాహరించి యున్నాఁడు. భామహుఁ డిందలియుత్తరార్ధభాగ మెత్తుకొని 'హిమాపహామిత్రధరైర్వ్యాప్తం వ్యోమేత్యవాచకమ్' అనుచు దానిని, అవాచక మనెడిదోషముఁ గా గణించెను[3]. పైశ్లోకము దండికృత మని శార్ఙ్గధరుఁడు చెప్పుచున్నాఁడు. అందుచేఁ బైశ్లోకముగాని దాని భాగముగాని దండిభామహ లితరకృతినుండి గ్రహించియుందు రనుటకు వీలు లే దనియు, దండిశ్లోకమునుండియే భామహుఁడు పైభాగము గ్రహించి యవా చకమున కుదాహరించె ననియు విదిత మగుచున్నది. మఱియు భామహుఁడు గౌడీ వైదర్భీ రీతులకు భేదము పాటించుటను దూషించి యున్నాఁడు[4]. వైదర్భీ రీతి మంచి దన్నవారిలో నగ్రిముఁడు దండి యనవచ్చును. "అస్త్యనేకో గిరాం మార్గఃʼ ఇత్యాదిగా రీతులు పెక్కు కల వనిచెప్పుచు, అందు గౌడీ వైదర్భీ రీతు లను ముఖ్యముగా వివరించి వైదర్భి ప్రాశస్త్యమును దండివర్ణించియుండ[5] దానిని గా దనుచు భామహుఁడు విమర్శించుటయే దండిమతము భామహుని కిష్టము గాదనుటకుఁ బ్రమాణము గాఁగలదు. ఇంక నిట్టి వెన్నేనిదృష్టాంతములు కలవు కాని దండికి భామహుఁ డర్వాచీనుఁడని యూహించుట కివి చాలును. త్రివేదీ

---

1. కావ్యాద. 2–235 — కావ్యాలం. 2–86.
2. కావ్యాద. 3-120 —
3. కావ్యాలం. 1–41,
4. కావ్యాలం. 4-1,2.
5. కావ్యాలం. 1. 30–32.
6. కావ్యాద. 1. 40–46.

జాకోబీ మొద లగుపండితులు వీనిని, ఇట్టివానిని బ్రమాణములనుగా గ్రహించి భామహుఁడే పూర్వు(డని సమర్థింపఁ జూచిరి గాని, ఆసమర్థన మంత యుచితముగా లే దని, పేథక్ నరసింహయ్యంగారు కాణే మొద లగుపండితులవిమర్శన పద్ధతులే చెప్పుచున్నవి. దండికాలమును గూర్చి యీషద్భేదములు కలవు గాని, ఎట్లయిన నతఁడు క్రీ. శ. ఆఱవశతాబ్దిలోనివాఁ డనుట యందఱికిని సమ్మతమే. కావున క్రీ. శ. ౫౫౦—౬౫౦ నడుమ దండిభామహులుండిరనియు, వీరిలో దండి పూర్వు(డనియు మనము విశ్వసింతము.

ఇంతదనుక(గావించిన ప్రసంగమునుబట్టి నాట్యశాస్త్రమునకును భట్టి కావ్యమందలి ప్రసన్నకాండమునకును దరువాత గోచర మగునాలంకారిక గ్రంథము దండికావ్యాదర్శమే యని తేలినది. ఇఁక నిది మొదలుగా(గావ్యాలంకారలక్షణము లెట్లు వికసించినవో చూతము.

దండి రచియించిన కావ్యాదర్శనము ౬౬౩ శ్లోకములతోడి మూఁడుపరిచ్ఛేదములగ్రంథము[1]. ఇందలి 'పూర్వశాస్త్రాణి సంహృత్య—దర్శితాః పూర్వసూరిభిః' ఇత్యాదివాక్యములనుబట్టి యితఁడు భరతనాట్యశాస్త్రాదుల ననుసరించి యీకృతి నిర్మించె నని విదిత మగును. ఇందు నాటకాదులలక్షణములు తప్ప(దక్క—నకావ్యాలంకారభేదములలక్షణము లన్నియు నిరూపింప(బడినవి. "కావ్యము, పద్యము—గద్యము—మిశ్రము అని త్రివిధము. సర్గబంధము మహాకావ్యము. కథ—ఆఖ్యాయిక—అని గద్యము ద్వివిధము కాని రెండు నొకచే జాతి. గద్యపద్యమయి చంపువు. వాఙ్మయ మంతయు సంస్కృతము ప్రాకృతము అపభ్రంశము మిశ్రము నని చతుర్విధము. కావ్యమార్గ మనేకవిధము—మార్గ మన(గా నిచ్చట రీతి యని యర్థము—అందు వైదర్భి గౌడి యనునవి ముఖ్యములు. శ్లేష ప్రసాద సమతాది ప్రాణప్రాయములైన పదిగుణములతో(గూడినది వైదర్భి. గౌడి తఱచుగా దీనికి విపరీతముగా నుండును. ఈరెండు మార్గములలో వైదర్భమునే పెక్క—ం డ్రాదరింతురు. నిర్మలమైన వైదుష్యమును సహజసిద్ధమైన ప్రతిభయు దృఢమైన పూనికయు(గావ్యసంపదకు హేతువులు" ఇత్యాదిబహువిషయములు ప్రథమపరిచ్ఛేదమున వర్ణింప(బడినవి. కావ్యశోభాకరములైన ధర్మము లలంకారము లనెడి సామాన్యలక్షణమున కనుగుణముగా, ఉపమాది భావికాంతములైన ముప్పదియై దలంకారములు లక్ష్యలక్షణ సమన్వయరూపమున ద్వితీయ పరిచ్ఛేదమందును,

---

1. శ్లోకసంఖ్య—బొంబాయి ప్రతి 662—కలకత్తా ప్రతి 660—మదరాసు ప్రతి 663.

యమకభేదములు ప్రహేళికాభేదములు కావ్యదోషములు చిత్రకవిత్వమార్గములు మొదలయినవి తృతీయపరిచ్ఛేదమందును జూపఁబడినవి.

ఇతఁడు గ్రంథారంభమందు 'పూర్వవిద్వాంసులు కావ్యమున కలంకారములు శరీర మని' రని చెప్పుచు, 'శరీరం తావదిష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళీ' యనుచు, ఇష్టార్థసహితమైన శబ్దావళి కావ్యశరీర మని స్వాభిప్రాయము తెలిపెను. దీనినిబట్టి ప్రాచీనులకంటె మఱికొంత ముందుకు వచ్చినయితనిమతమే శబ్దార్థములు కావ్య మనెడితరువాతి లాక్షణికులకుఁ జేయూఁత యిచ్చినదని తెలియుచున్నది. మఱియు, కావ్యమన కాత్మ యేది యనెడిసాహిత్యమీమాంసావిషయక మైన సూక్ష్మపరిశీలనమునకు దారి చూపినవాఁడు నితఁడే. "పరస్పరసూక్ష్మభేదములు గలవాఙ్మార్గము లనేకములుకలవు కాని, వానిలో వైదర్భగౌడీయమార్గములు ప్రస్ఫుటాన్తరము" లనుచు వాని నెక్కువగాఁ జర్చించి, అందువైదర్భమార్గమున కెక్కువ ప్రాశస్త్యప్రాముఖ్యములను నిర్దేశించెను[1]. ఇతఁడు దేనిని మార్గసంజ్ఞతో వ్యవహరించెనో దానినే వామనుఁడు రీతి యని పేర్కొని 'రీతిరాత్మా కావ్యస్య' ఇత్యాదిసూత్రముల వైదర్భీగౌడీయాపాంచాలీరూపరీతిభేదములను నిరూపించుచు, ఓజఃకాంతియుత మగుగౌడికంటెను మాధుర్యసౌకుమార్యయుత మగుపాంచాలికంటెను, ఓజఃప్రసాదాదిసర్వగుణసంపూర్ణ మగువైదర్భి గ్రాహ్య మని నిర్దేశించెను. దండి, మార్గసంజ్ఞతో వైదర్భగౌడీయభేదములను, ఆయాదేశీయులకవిత్వములనుబట్టియుఁ బూర్వసంప్రదాయమునుబట్టియుఁ జెప్పియుండును. కాని, కావ్యగుణములు నిరూపించినభరతాచార్యుఁడీభేదములను గాని మార్గరీతిసంజ్ఞలను గాని యెత్తలేదు. భామహుఁడు—

"వైదర్భ మన్య దస్తీతి మన్యన్తేసుధియో ఽపరే
తదేవచ కిల జ్యాయఃసదర్థ మపి నాపరమ్,
గౌడీయ మిద, మేతత్తు వైదర్భ మితి కిం పృథక్
గతానుగతికన్యాయా న్నానాఖ్యేయ మమేధసామ్...
అలంకారవ దగ్రామ్య మర్థ్యం న్యాయ్య మనాకులమ్,
గౌడీయ మపి సాధీయో వైదర్భ మితి నాన్యథా."

---

1. అస్త్యనేకో గిరాంమార్గఃఇత్యాది, కావ్యాద. 1. 40–101,
2. కావ్యాలం–1. 31–35—

అనుచు 'మార్గము–రీతి' యనుమాటలు లేకుండ గా వైదర్భగౌడీయసం జ్ఞలు రెండుమాత్రమే యెత్తి, ఈరెండును వే ఱనుట యుచితముకా దని నిరసిం చుచు, సాలంకార మగ్రామ్య మర్థయు క్త మనాకులము నైనది గౌడీయ మైనను సాధువే యని వైదర్భగౌడీయభేద మెత్తినపూర్వులమతము విమర్శించెనే కాని యివి దేశీయభేదమున వచ్చినకావ్యభేదసంజ్ఞ లనుభావ మైనను సూచింపలేదు. వామను డు మాత్రము "వైదర్భాదిషు దృష్టత్వా త్తత్సమాఖ్యా"[1] అనుసూత్ర మునర్థము వివరించుచు, "విదర్భగౌడపాంచాలదేశములం దున్నకవులకావ్యరచన లనుబట్టి వైదర్భ్యాదిసంజ్ఞలు నిర్దేశింప బడినవి కాని, కావ్యములకు దేశముల వలని ప్రయోజన మేమియు లేదు" అని చెప్పెను. బాణభట్టుకూడ,

"శ్లేషప్రాయ ముదీచ్యేషు ప్రతీచ్యే ష్వర్థమాత్రకమ్,
ఉత్ప్రేక్షా దాక్షిణాత్యేషు గౌడే ష్వక్షరడమ్బరః"[2].

అనుచు నాయాదేశీయుల యభిమత కవిత్వమార్గము లావిష్కరించియు న్నాడు, దీనినిబట్టి మనదండి, ఆయాదేశముల నుదయించిన కవిత్వపద్ధతు లెఱిగియే వైదర్భగౌడీయాదినామములతో గావ్యరచనకు మార్గ మనెడిపేరు పెట్టి వామనాదులకు మార్గదర్శకు డయ్యెనని చెప్పనగును. తరువాతివారు ధ్వన్యలంకార రసములలో నొక్కొక్కటి కావ్యాత్మ యనెడిలక్షణములు నిర్వచించుటకు, మార్గము కావ్యాత్మ యనుభావము ప్రకటించినదండియే మార్గదర్శి యనుట భావ్యము. ఇతని మార్గమతమును రీతియనుపేర రుద్రటాదులుకూడ బ్రశంసించుటనుబట్టి పేళ్ళు వేఱైనను మార్గరీతులు రెండు నొకటే యనుటయు నిరాక్షేపము.

శ్లేషము ప్రసాదము సమత మాధుర్యము సుకుమారత అర్థవ్యక్తి ఉదారత ఓజస్సు కాన్తి సమాధి[3] అను పదిగుణములును బ్రాణము లైన కావ్యమునకు శోభ కలిగించున వలంకారము లని చెప్పుచు దండి, "బహువిధముగా నున్నయలం కారవిభాగముల నన్నిటిని జెప్పుట శక్యము కాదు. అలంకారవికల్పబీజమును బూర్వాచార్యులు ప్రదర్శించియున్నారు. దానినే నేను బ్రతిసంస్కార పూర్వకముగా విశదీకరింప యత్నించెదను" అని ప్రతిజ్ఞ గావించి ముప్పదియై దలంకారములను మాత్రమే చూపినను,

---

1. కా. సూ. 1. 2–10.
2 హర్ష, అవతా. శ్లో. 7.
3. స్వభావస్పష్టం విచారగహనం వచః శ్లేషమ్, విభక్త వాచ్యవాచకయోగా దనుక్తయో రపి శబ్దార్థయోః ప్రతిపత్తిః ప్రసాదః, ఇత్యాది భరతాచార్య లక్షణములు చూడదగును.

"న పర్యన్తో వికల్పానాం రూపకోపమయో రతః
దిఙ్మాత్రం దర్శితం ధీరై రనుక్త మనుమీయతామ్"

ఇత్యాదిగా, ఉపమారూపకదీపకాదిచక్రములతుదలఁజెప్పినమాటలనుబట్టి, ఇతని నాఁటికే యలంకారభేదము లసంఖ్యముగా విద్వల్లోక వ్యవహారమునఁ గలవని తెలియును. ఇతఁడు కావ్యగుణ దోషసంజ్ఞలయెడఁ జాలవఱకు భరతాచార్యు ననుసరించెను గాని, అలంకార భేదములందును, తత్సంజ్ఞలయందును స్వతంత్రించి తననాఁడు గనవచ్చిన యుదాహరణములనుబట్టి వాని నేర్పఱిచెనని తెలియవచ్చును. ఇందుకొక యుదాహరణము;—

భరతుఁడు, ప్రశంసోపమ–నిన్దోపమ–కల్పితోపమ–సదృశ్యోపమ–అసదృశ్యోపమ–అని యైదుపమాభేదములు పేర్కొనియుండ నితఁడు,

"యథాకథం చి త్సాదృశ్యం యత్రోద్భూతం ప్రతీయతే,
ఉపమా నామ సా తస్యాఃప్రపఞ్చో ఽయం ప్రదర్శ్యతే"

అనుచు, ధర్మోపమ–వస్తూపమ–విపర్యాసోపమ–ఇత్యాదిగా ముప్పదినాలుగుపమాభేదములను బేర్కొనెను. ఇట్లే రూపకాదిభేదములును గలవు. ఇతఁడు పేర్కొనిన యలంకారభేదములనే తరువాతియాలంకారికులు గ్రహించుచువచ్చిరనుట విదితము. మఱియు నితఁడు కావ్యదోషవివరణ సందర్భమున సత్కావ్య స్వరూపము చక్కఁగఁ దెలియఁజేయుచు—

"జాతే జగతి వాల్మీకౌ కవి రిత్యభిధాఽభవత్
కవీ ఇతి తతో వ్యాసే కవయ స్త్వయి దండిని"

అనెడి యార్యోక్తిని సార్థకము గావించెను. ఇతఁడు నర్మదానదీ దక్షిణతీరవాసి యనియు, చోళకళింగావన్తీకావేర్యాదిసంజ్ఞ లుచ్చరించుటంబట్టి దక్షిణదేశీయుఁడనియు, భారవికవికి మునిమనుమఁడనియు, నేవో కొన్ని హేతువులు కొందఱు చెప్పుదురు గాని, అవి యంత విశ్వసనీయములు గావు. ఇతని నిజమైన నివాసాదికము తెలియరాదు. ఈకవి తన గ్రంథమందు పూర్వమతము లావిష్కరించెనే కాని వారిపే ళ్ళెత్తలేదు. కవులను బేర్కొనక పోయినను-ఛందోవిచితి

బృహత్కథ సేతుబంధము కలాపరిచ్ఛేదము అను గ్రంథములను వక్కాణించెను[1]. ఇందు కడపటిది దండికృత మని కొందఱు భావింతురు గాని యాగ్రంథము మృగ్య మగుటచే నిద మిత్థ మన వీలులేదు-పూర్వసూరిభిః పూర్వాచార్యైః కేషాంచిత్- ఇత్యాది పదములచేఁ బూర్వగ్రంథకర్తలమతము లెత్తి యాయా విషయములు విపరించిన సందర్భములందలి శ్లోకము లితనివే కాని యన్యులవి కా వనుట నత్యమే యైనను, చర్చకై యితరుల శ్లోకములు గూడ నొకటిరెం డితఁడు గ్రహిం పకపోలేదు.

"లిమ్పా తీవ తమోఽఙ్గాని వర్షతీ వాఞ్జనం నభః
అసత్పురుషసే వేవ దృష్టి ర్విఫలతాం గతా"[2].

ఈశ్లోకము భాసుని చారుదత్తమందును బాలచరితమునందును గూడఁ గలదు. చారుదత్తములోని కథను పెంపుచేసిన మృచ్ఛకటిక మందున్నది. అందుచే నిది భాసుని దనక తప్పదు. ఇందలి పూర్వార్ధము మాత్ర మెత్తుకొని దండి, ఇది యుత్ప్రేక్షాలక్షణముకలదైనను, ఇవశబ్దమునుబట్టి యుపమాభ్రాంతి కొంద టికిఁ గలిగించుచున్నది. అనుచు దీనిపైఁ గావించిన చర్చనుబట్టి కూడ నిది యితనిది గా దనుట కవకాశము కలదు.

"త్రయో ఽగ్నయ స్త్రయో వేదా స్త్రయో దేవా స్త్రయోగుణాఃత్రయో దండిప్రబంధాశ్చ త్రిషు లోకేషు విశ్రుతాఃత్రయో"

అనెడి యభియుక్తోక్తిని బట్టి దండి మూఁడు గ్రంథములు నిర్మించె ననుట విశ్వాస్యమే కాని దశకుమారిచరిత కావ్యాదర్శములవలె మూఁడవదిగోచరించుటలేదు. త్రివేదీ ఆగాషీ మొదలగు పండితులు కొందఱు, దశకుమార చరితము కావ్యాదర్శ కర్తయగు దండి వ్రాసినది కాదను భావము ప్రకటించిరి. ఈ రెండు నొక దండివే యనెడి కొందఱు విమర్శకుల మతములలో మూఁడవదిగా నేను నే ననుచు ఛందో విచితి మృచ్ఛకటికము కలాపరిచ్ఛేదము కవిహృదయము ననెడికృతులు తలలెత్తి నవి. ఈ తృతీయగ్రంథవిషయకము లైనవాదము లన్నియు నిస్సారములుగాఁ గన వచ్చుటం జేసి వానిని జర్చింపఁ బనిలేదు. కావున దండిమూఁడవకృతి మృగ్య

---

1. కావ్యాద– 1. 12; 38; 34;—3. 171.
2. కావ్యాద. 2. 226-ఈశ్లోకము మూఁడవ పరిచ్ఛేదమున 362 శ్లోకముగా, కుండలీకృతమై పూనాప్రతిలోఁ గనఁబడును.

మనియు దశకుమారచరితకావ్యాదర్శము లితనివే యనియు నొక్కమాటచెప్పి, అలంకార శాస్త్రముపే రెత్తినంతనే విద్వాంసుల హృదయపీఠమందు కావ్యాదర్శము ముందు ప్రత్యక్షమగు ననెడి ప్రశంసతో నిప్పటి కీ ప్రసంగము చాలింతము. తరుణ వాచస్పతి మల్లినాథుఁడు మొదలగు పదముగ్గురు దీనికి వ్యాఖ్యలు నిర్మించి రనుటయే దీని ఘనతకు నిదర్శనము.

భామహుని కావ్యాలంకారము—పరిమాణమునఁ గావ్యాదర్శము కంటెఁ జిన్న దైన యీగ్రంథమునందు, ఒకానొక లేఖకుఁడు కడపటఁ జేర్చిన ట్లున్న రెండు శ్లోకములనుబట్టి ౪౦౦ శ్లోకము లుండవలసియుండగా[1] ముద్రిత పుస్తకమున ౩౯౬ శ్లోకములు కనఁబడుచున్నవి. ఈ గ్రంథమందలి కొన్నిలక్షణములు చిరకాల మునుండి యాలంకారికులహృదయ మాకర్షించుచు వచ్చినను, పెక్కండ్రు పూర్వ వ్యాఖ్యాత లీతని మతమును బ్రశంసించుచు వచ్చినను, ఈకృతిమాత్రము చాల కాల మెందో యణఁగియుండి, మొన్నమొన్న బెంగుళూరు నివాసులగు ఆర్. నరసింహాచార్యులుగారి ప్రయత్నమునకు ఫలముగా విద్వల్లోకము కంటఁ బడినది. ఇది బయటఁ బడినపిదప దీని ప్రాచీనతను దీనికవిని గూర్చి వచ్చినచర్చలసంఖ్యకములు[2]. అం దనేకము లకాండతాండవములు. వాని నెల్ల నిందు గ్రహించుట నిరుప యోగము కావున ముఖ్యమైన విషయములు ముచ్చటింతము. వారిచర్చ లన్నియుఁ జూచిన పిదపనే భామహుఁడు దండి కించుక పరుఁడు కాని పూర్వుఁడు కాఁ డని యింతకు మున్నే తెలిసికొంటిమి గావున నిఁక గాలమును గూర్చి చర్చింపఁ బనిలేదు.

భామహుఁడు బౌద్ధుఁ డని 'ప్రణమ్య సార్వం సర్వజ్ఞమ్' అనెడి మంగళా చరణశ్లోకములోని వాక్య మాధారముగా నిర్ణయించుచు నతఁడు దండి తరువాతివాఁ డని వ్రాసిన నరసింహయ్యంగారి యభిప్రాయ మంగీకరించుచు బర్నెట్ పండితుఁ

---

1. షష్ట్యా శరీరం నిర్ణీతం శతషష్ట్యా త్వలంకృతిః,
పఞ్చాశతా దోషదృష్టిః సప్తత్యా న్యాయనిర్ణయః,
షష్ట్యా శబ్దస్య శుద్ధిః స్యా దిత్యే వం వస్తుపఞ్చకమ్.
ఉక్తం షడ్భిః పరిచ్ఛేదై ర్భామహేన క్రమేణ వః.

2. చూ. కే. వి త్రివేది పండితుని ప్రతాపరుద్రీయ పీఠిక; పి. వి. కాణేపండితుని సాహిత్య దర్పణ పీఠిక; యస్. కే. డే పండితుని Sanskrit Poetics Vols. I and II, M. T. నరసింహయ్యగారు, Dr. Barnet, Prof. రంగాచార్య, K. B. Pathak మొదలగువారి వ్యాసములు.

డొక వ్యాపము వ్రాసెను. భామహుఁడు దండి కర్వాచీనుఁ డనుట కంగీకరించుచు, అతఁడు బౌద్ధుఁడు గాఁ డని కాణేపండితుఁడు నిర్ణయించెను. అతఁడు దండికిఁ బూర్వుఁడే యని వాదించిన త్రివేదీ పండితుఁడు గూడ నతఁడు బౌద్ధుఁ డనుట కంగీకరింపలేదు. పరమేశ్వరునికీ బుద్ధునికిని గూడ సమన్వయించెడి యీసార్వ సర్వజ్ఞశబ్దములను విడిచినచో, గ్రంథమం దెల్లెడ వేదశాస్త్రాదుల ప్రశంసయు బ్రాహ్మణ యాగాదుల స్తుతియుఁ గనవచ్చునుగాని[1] బౌద్ధమత బుద్ధదేవప్రశంసా వాక్య మొకటియుఁ గనఁబడదు సరిగదా, ఒకచో బౌద్ధుల యన్యాపోహవాద ఖండ నమే కనుపట్టుచున్నది[2]. ఇంతకును, భామహుఁడే సార్వశబ్దమును సర్వప్రపంచ హితకరపరముగా సమన్వయించి యుండ సర్వజ్ఞశబ్దము పరమశివపర మనుట కాటంక మేది?[3]. కావున భామహుఁడు పరిశుద్ధుఁడైన వైదిక బ్రాహ్మణుఁ డనుట నిజము. ఇతఁడు రఁకిలగోమి యను పండితుని తనయుఁడని గ్రంథాంతశ్లోకమువల్లఁ దెలియుచున్నది. గోమిన్‌శబ్దము పూజ్యార్థక మని చాంద్రవ్యాకరణమునఁ దెలియు చున్నది[4]. అయినను రక్రిల సంజ్ఞ రాహుల పోతలాది బౌద్ధాభిధానములను బోలి యుండుటచే నితఁడు బౌద్ధుఁ డనెడివాదము నరసింహయ్యంగారు లేవనెత్తిరి[5]. నిజముగా నిది యిట్టిదే యైనను, చిరకాలము సహవాసము చేసిన బౌద్ధులను హిందువులు నొకరిపే శ్లోకరు పెట్టు కొనుచుండెడి వా రనుట యాశ్చర్యకరము కాదు కావునఁ బేరునుబట్టి యితఁడు బౌద్ధుఁ డని భ్రాంతిపడుట సరికాదు. భామహుఁడు తన గ్రంథమం దెచ్చటను బౌద్ధమత ప్రశంసావాక్య మైన నుడువలేదు సరిగదా, ఆస్తికుల వేదశాస్త్రపురాణాదులను శ్రీరామయుధిష్ఠిరాదిప్రసిద్ధపాత్రములను సగౌరముగాఁ బ్రశంసించియున్నాఁడు. కావునఁ బ్రబల ప్రమాణము లభించువఱకు నితఁడాస్తిక హైందవుఁ డనియే విశ్వసింతము. స్వవిషయ మిసుమంతేని చెప్పనిదండివలెఁ గాక యితఁడు తండ్రిపేరును దనపేరును దుదిపద్యమునఁ జేర్చెనే కాని తక్కినివాసాదికవిషయము లేవియుఁ దెలుపలేదు. ఇతఁడు కావ్యశరీరము[6]

---

1. కావ్యాలం—2-55: 3-36-4. 21, 27, 48, 49-5. 37, 41, ఇత్యాదులు.
2. కావ్యాలం. 6-16, 17,
3. కావ్యాలం. హితప్రకరణేఽణంచ సర్వశబ్దా త్ప్రియుజ్ఞతే, —6-53.
   ఇది 'సర్వపురుషాభ్యాం ణధఞౌ (5-1-10) అను పాణినిసూత్రమునకు,
   సర్వా ణ్ణో, వేతి వక్తవ్యమ్, అనుకాత్యాయనవార్తికమునకును సరిపడుచున్నది.
4. గోమిన్‌పూజ్యే, గోమా నన్యఃచాం, వ్యా. 4. 2-144
5. J. R. A. S. 1905. PP. 535—545.
6. శబ్దార్థౌ సహితౌ కావ్యం గద్యం పద్యంచ తద్విధా. 1—16.

అలంకారములు కావ్యదోషములు న్యాయనిర్ణయము శబ్దశుద్ధి యనెడివైదు ప్రధాన విషయములను లక్ష్యలక్షణ సమన్వయపూర్వకముగా బరిశీలించుచు నాఱు పరిచ్ఛేదములుగా నీగ్రంథము నిర్మించెను.

ఇందు, పాణిని కణభక్ష న్యాసకారమతములేకాక, అశ్మకవంశము–రామ శర్మకృతాచ్యుతోత్తరము– మేధావికృతరత్నాహరణము– రాజమిత్రము– అను గ్రంథములు పేర్కొనబడినవి. గ్రంథముపేరులేదు గాని, శాఖవర్ధనకృత మైన శ్లోక మొకటి యుదాహరింపబడినది. అచ్యుతోత్తరరత్నాహరణరాజమిత్రముల నుండి కొన్నిశ్లోకము లుదాహరింపబడినవి. దీనినిబట్టి యీగ్రంథములను భామహుడెఱిగియున్నట్లు చెప్పవలెనుగాని, యివి యిపు డెందును గనరావు. మఱియు భరతాదిప్రాచీనలాక్షణికులమతము లిం దెన్నో సందర్భములందు "అన్యైఃకేషాంచిత్" ఇత్యాదిపదముల సూచింపబడినవిగాని వారిపేళ్ళు లేవు. భామహుడు, దండనీతి న్యాయశాస్త్రాదుల నందందు స్మరించుచు, 'శ్రద్ధేయం జగతి మతం హి పాణినీయమ్' అనుచు పాణినీయవ్యాకరణము నెక్కువగా గౌరవించి,

"శపథైరపి చాదేయం వచో న స్ఫోటవాదినామ్,
నభః కుసుమ మస్తీతి శ్రద్దధ్యా త్కస్సచేతనః"

అనుచు స్ఫోటవాదము నెక్కువగా నిరసించియున్నాడు. ఇట్లు సకల శాస్త్రనిష్ణాతుడును సాహిత్యవిమర్శకుడునైన యీమహాపండితుని దరువాతి యాలంకారికు లెంతో గౌరవమున బ్రశంసించుట యబ్బురమా? కావ్యాలంకార విషయమున వ్యాప్తికి వచ్చుచున్న యితని మతమునకు మిగుల వన్నె తెచ్చిన వాడు భట్టోద్భటుడు.

కాశ్మీరదేశీయుడైన యుద్భటుడు భామహునికావ్యాలంకారమునకు భామహవివరణ మనుపేర వ్యాఖ్య వ్రాయుటయే కాక, కావ్యాలంకారసార సంగ్రహ మనుపేర స్వతంత్రలక్షణ మొకటి రచియించి యలంకారశాస్త్రమున నుత్తమస్థానము గడించెను.

"విద్వాన్ దీనారలక్షేణ ప్రత్యహం కృతవేతనః
భట్టో ఽభూ దుద్భట స్తస్య భూమిభర్తు స్సభాపతిః"[1]

---

1. రాజత. 4–495.

అనురాజతరంగిణీ శ్లోకమునుబట్టి, ఉద్భటుఁడు క్రీ. ౭౭౯-౮౧౩ నడుమఁ గాశ్మీర మేలినజయాపీడునియాస్థానమున దినమునకు లక్షదీనారములవేతనము గ్రహించుచు సభాపతియై యుండెనని తెలియుచున్నది. ప్రతిదినము లక్షవరహాల జీతముమాట యతిశయోక్తియైనను, ఇతఁడతనివిద్వత్సభ కధ్యక్షుఁడై యుత్తమ సత్కార మందుచుండెడివాఁడన్న చరిత్రాంశము మాత్రము సత్యమే. ఈయుద్భటుని సగౌరవముగాఁ బేర్కొన్నయానందవర్ధనుఁడు[1] క్రీ. ౮౫౫-౮౮౪ నడుమఁ గోశ్మీరము పరిపాలించినయవంతివర్మ భూపాలుని సంస్థానము నలంకరించినపండితోత్తముఁడని రాజతరంగిణియే చెప్పుచున్నది[2]. కావున నుద్భటుఁడతనికించుక పూర్వుఁడై క్రీ. ౮౦౦ ప్రాంతమున నుండె ననుట యసంశయము.

ఇతఁడు భామహాలంకారవివరణము రచియించినట్లుగా నితని కావ్యాలంకార సారసంగ్రహమునకు లఘువృత్తి నిర్మించిన ప్రతీహారేందురాజు, ధ్వన్యాలోక లోచనకారుఁడు మొదలుగాఁ గలలాక్షణికులు చెప్పుచున్నారు గాని, ఆ గ్రంథమిపుడు లభ్యము గాకున్నది. మఱియు నితఁడు కుమారసంభవ మనెడియొక కావ్యము రచించినట్లుగా, నితని యలంకారగ్రంథమం దుదాహరింపఁబడినశ్లోకము లనుబట్టియు, ప్రతీహారేందురాజుమాటనుబట్టియు విదిత మగుచున్నది[3]. కాని, ఈకుమారసంభవము కాళిదాసకుమారసంభవము నెదుట నిలవలేక పోయిన దనుట స్పష్టము. ఇతని కావ్యాలంకారసారసంగ్రహము కేవలము శబ్దార్థాలంకారముల నిర్వచించి లక్ష్యసమన్వయము చేయుటతోనే గతార్థ మైనది గాని యితర విషయములను బ్రసంగించలేదు. అయినను, అలంకారశాస్త్రమందు దీని కర్వాస్థానము గల దని యర్వాచీనలాక్షణికుల ప్రశంసయే చాటుచున్నది.

ఇది యాఱువర్గములుగా విభజింపఁబడినది. ప్రథమవర్గమం దనుప్రాస రూపకదీపకోపమా భేదములును, రెండవదానిలో ఆక్షేపార్థాన్తర న్యాసవ్యతిరేక విభావనాసమాసోక్త్యతిశయోక్తి భేదములును, మూఁడవదానిలో యథాసంఖ్యో త్ప్రేక్షా స్వభావోక్తులును, నాల్గవదానిలో ప్రేయో రసవ దూర్జస్వి పర్యాయోక్త సమాహితోదాత్త శ్లేషాలంకారములును, అయిదవదానిలో అపహ్నుతి విశేషోక్తి విరోధ తుల్యయోగి తాప్రస్తుతప్రశంసా వ్యాజస్తుతి నిదర్శ నోపమే యోపమా సమాసోక్తిసంకరపరివృత్తులును, కడపటిదానిలో అనన్వయ సందేహ సంసృష్టి భావిక

---

1. ధ్వన్యా. 2–27 శ్లోకము క్రింద—ప్రదర్శిత స్తత్రభవద్భి ర్భట్టోద్భటాదిభిః—
2. రాజత. 5–34,
3. అనేక గ్రంథకృతా స్మోపరచితకుమారసంభవైకదేశోఽత్ర, ఉదాహరణత్వే నోపన్యస్తః.

కావ్యలింగ దృష్టాన్తములును లక్ష్యలక్షణసమన్వయము గావింపఁబడినవి. ఇందు మొత్తము నలువదియొక్క యలంకారములు ప్రతిపాదింపఁబడినవి. ఉదాహరణ శ్లోకములు గాక యిందు డెబ్బదియైదు కారికలు కలవు.

ఉద్భటుఁడు భామహునియెడ గౌరవము కలవాఁడైనను, అలంకారలక్షణ నిర్వచనమునఁ బెక్కుచోట్ల నతనిమతమునకు విరుద్ధముగా వర్తించెను. అనుప్రాస భేదములు నిరూపించుపట్టునఁ బరుషానుప్రాసాదుల నితఁ డెక్కువగాఁ జూపి యున్నాఁడు. అతఁడు ప్రేయోఽలంకారము గురుదేవపుత్రాదివిషయక మని యుండ నితఁ డది భావాలంకారమే యనెను. విశేషించి శ్లేషాలంకార సందర్భమునందు, అర్థభేదమునుబట్టి శబ్దములు భేదించు ననెడినూతనసిద్ధాంతము నెలకొల్పి దాని నర్థాలంకారమునఁ జేర్చెను. ఈమత మర్వాచీనులకు నచ్చలేదు, కావుననే మమ్మట భట్టు, శబ్దశ్లేష యని చెప్పుచు దాని నర్థాలంకారములలోఁ జేర్చుట యెట్టి న్యాయమని ఖండించెను. ఇట్టి భేదములు కొన్ని యున్నను, చాలావఱ కితఁడు భామహాది పూర్వులనే యనుసరించి తమ యభిప్రాయముగూడ నిస్సంశయముగాఁ జూపినట్టి స్వతంత్రుఁడు. కావుననే, అలంకార సర్వస్వకార వ్యక్తి వివేకటీకా కారాదు లలంకార చర్చయం దుద్భటుని మతమును సగౌరవముగా నెత్తుచువచ్చిరి. ఇతని గ్రంథము పండిత హృదయాకర్షక మగుటకుఁ బ్రతీహారేందు రాజులఘువృత్తి కూడఁ బ్రధానకారణ మని తప్పక చెప్పవలసియున్నది. ఈటీక పేరుచే లఘువైనను విషయవివరణమున గురువే. మూలము నభిప్రాయమును గూలంకషముగా నితరా లంకారికుల మతములతోఁ బోల్చి చర్చించి యావిష్కరించిన యీలఘువృత్తి మూలమునకు మెఱుఁగు పెట్టిన దనుట మఱువరానిది.

దండి భామహ వామన రుద్రటాదులను లఘువృత్తిలోఁ బేర్కొన్న యీ ప్రతీహారేందురాజు ముకులకపండితునిశిష్యుఁడు. అభిధావృత్తిమాత్రకాకర్తయైన ముకులకుఁడు కల్లటుని పుత్రుఁడు. కల్లటుఁడు కాశ్మీరరాజైన యవంతివర్మ కాలము లోనివాఁ డని రాజతరంగిణి చెప్పుచున్నది[1]. కావునఁ బ్రతీహారేందురాజు క్రీ. శ౭౦ ప్రాంతమున లఘువృత్తి రచియించి యుండు నని చెప్పవచ్చును. ఇది గాక యుద్భటునియలంకార గ్రంథమునకు రాజానకతిలకుఁ డనుకాశ్మీరపండితుఁ డుద్భట వివేక మనుపేర మఱియొకటీక రచియించినట్లుగా, రాజానకరుయ్యకునియలంకార సర్వస్వమునకు విమర్శినీవ్యాఖ్య నిర్మించిన జయరథుఁ డుద్ఘాటించిన వాక్యమువల్ల

---

1. అనుగ్రహాయ లోకానాం భట్టాఃశ్రీకల్లటాదయఃఅవన్తివర్మణఃకాలే సిద్ధా భువ మవాతరన్. రాజత. 5-66.

దెలియుచున్నది. కాని యది యలభ్యము. ఉద్భటాలంకార వివృతి యనుపేర మఱి యొకటి యర్వాచీన మైనది కలదు కాని దాని కర్త యెవరో తెలియరాదు. ఏతాదృశమైన యుద్భటాలంకారముకన్న నలంకారశాస్త్రమం దాకాలమునందే యుత్తమఖ్యాతి కెక్కినది కావ్యాలంకార సూత్రవృత్తి.

కావ్యాలంకారసూత్రము లనుపేర నొకలక్షణ గ్రంథమును వామనాచార్యుఁడు రచియించి దానికి స్వయముగా వృత్తి రచియించినట్లు—

'కావ్యాలంకార సూత్రాణాం స్వేషాం వృత్తి ర్విధీయతే'

అనెడి మొదటిశ్లోకముననే తెలియుచున్నది. దండి మార్గమతమును రీతి మతముపేర వన్నెకుఁదెచ్చిన యీ మహావిమర్శకుఁ డర్వాచీనాలంకారిక శిరోమణుల పొగడ్త గాంచిన సాహిత్యనిధి. ఇతని గ్రంథ మొక్కొక్క యధికరణము రెండేసి మూఁడేసి యధ్యాయములుగా నైదధికరణముల వెలయుచున్నది. వృత్తిలో నితఁడు తనకుఁ బూర్వులు రచియించిన పెక్కుగ్రంథములనుండి శ్లోకము లుదాహరించి యున్నాఁడు. ఇందు కామందకము కామశాస్త్రము ఛందోవిచితి నామమాల హరిప్రబోధము అమరుకము ఉత్తరరామ చరితము మహావీరచరితము కుమార సంభవము మేఘదూత రఘువంశము శాకుంతలము మృచ్ఛకటికము వేణీసంహారము శిశుపాలవధ కాదంబరి మొదలగు మహాగ్రంథములు పేర్కొనఁబడలేదు గాని, ఏకే — కేచిత్ — కేషాంచిత్ — అనుచుఁ బూర్వులమతము లుద్ఘాటించుట కలదు. ఇది, శారీరము దోషదర్శనము గుణవివేచనము ఆలంకారికము ప్రాయోగికము అనెడి యైదధికరణముల గ్రంథము. ఇందు ౩౧౯ సూత్రములతోడి పన్నెండధ్యాయములు కలవు. అన్నిటిలోను మొదటిది మిక్కిలి చిన్నది, కడపటిది మిక్కిలి పెద్దది. వీనిలోఁ బ్రథమాధ్యాయమునందు కావ్యప్రయోజనమును వర్ణించుచు, 'అత్ర శ్లోకాఃʼ అని సత్కవిత్వము స్వర్గఫలదాయకమైన సత్కీర్తికి హేతువు గావునఁ గవిపుంగవులు కావ్యాలంకారశాస్త్రార్థము ప్రసాదింపఁ దగు ననెడి భావముగల మూఁడు శ్లోకము లుదాహరించి యున్నాఁడు. ఇవి వామనునివో పూర్వులవో నిర్ణయింప శక్యముకాదు. ద్వితీయాధ్యాయమునం దరోచకి సత్యణాభ్యవహారి భేదమున నధికారి విచారమును, వైదర్భీ గౌడీ పాంచాలీ భేదమున రీతినిశ్చయమును గావింపఁబడినవి. తృతీయమునఁ గావ్యాంగములు కావ్యభేదములు నిరూపింపఁబడినవి. ఇందు, వృత్తగంధి చూర్ణము ఉత్కలికాప్రాయము ననుభేదముల గద్యము త్రివిధముగా నుండు ననుచు లక్షణములు నిర్వచించి, దండి భామహాదులు చెప్పిన

కథాఖ్యాయికా లక్షణములు సమ్మతములు గామించేసి కాఁబోలు, వామనుఁడు "య దుత కథాఖ్యాయికే మహాకావ్య మితి, తల్లక్షణంచ నాతీవ హృదయంగమ మిత్యుపేక్షిత మస్మాభిఃత దన్యతో గ్రాహ్యమ్' అనుచు వానిలక్షణముల నుపేక్ష చూపియున్నాఁడు. చతుర్థమున పదపదార్థదోష వివేచనమును; పంచమమున వాక్యవాక్యార్థదోషవివేచనమును; షష్ఠమున శబ్దగుణవిచారమును; సప్తమమున నర్థగుణవిచారమును; అష్టమమున శబ్దాలంకారవివేకమును; నవమమున నుపమా ప్రస్తావమును; దశమమున నుపమాప్రపంచమును; ఏకాదశమునఁ గావ్యసమ యములును; ద్వాదశమున శబ్దశుద్ధియు నిరూపింపఁబడినవి.

వామనుని సాహిత్యపరిశోధనము సవిమర్శము స్వతంత్రము. ఇతని సిద్ధాంత ములు కొన్నిటిని మమ్మట జగన్నాథపండితరాజాదు లాక్షేపించినను, మొత్తము మీఁద నాలంకారికలోకమున నితని మాటకుఁ జెల్లుబడి కల దనుట నిరాక్షేపము. అర్థాలంకారము లన్నిటికి నుపమాలంకారము మూల మనుచు నితఁడు గావించిన చర్చయు, ఉపమాలంకారషడ్దోషనిరూపణమును, ఉపమాలంకారాంతర్భూతము లుగా సమాసోక్తి రూపకాద్యలంకారముల సమన్వయమును మొద లగువిశేషవిష యములం దితని ప్రతిభయు సాహిత్యవిమర్శనశక్తియు గోచరించుచుండును. అట్టి యితని యాకృతి కాలకర్మవశమున నొకప్పుడు మఱుఁగుపడిపోఁగా ముకుళపండి తుఁడు మరల దీని నుద్ధరించినట్లు దీనికిఁ దొలుత వ్యాఖ్య రచియించిన సహదేవ పండితుని యీక్రింది మాటలవల్లఁ దెలియుచున్నది.

"వేదితా సర్వశాస్త్రాణాం భట్టో ఽభూ న్ముకుళాభిధఃత
లబ్ధ్వా కుత శ్చిదాదర్శం భ్రష్టామ్నాయం సముద్ధృతమ్,
కావ్యాలంకారశాస్త్రం యత్తే నైత ద్వామనోదితమ్,
అసూయా త న్న కర్తవ్యా విశేషాలోకిభిఃత క్వచిత్,
ఆకర్ణ్య భవత స్తస్మా ద్ధయితస్య విధియతే,
వివృతి స్సహదేవేన వామనీయస్య సంప్రతి"

దీనికి, క్రీ. ౧౫౦౦ ప్రాంతమున గోపేంద్రత్రిపురహరభూపాలుఁడు రచియిం చినకామధేను వనెడివ్యాఖ్య ముద్రితమై యున్నది[1]. మూలమునకు సముచిత మైనవ్యాఖ్యగాఁ బరిగణింపఁదగిన యీకామధేనువులో భామహునివిగా నుదాహ

1. శ్రీరంగము. వాణీవిలాసముద్రణము.

రింపఁబడిన కొన్నిశ్లోకము లిపుడు ముద్రిత మైనభామహాలంకారములోఁ గనరావు. అందలి గ్రంథము సంపూర్ణముగా ముద్రణమునకు లభింపలే దంద మన్న గ్రంథాంతశ్లోకము చెప్పినసంఖ్యలను గ్రంథములోనిశ్లోకసంఖ్య సరిపడుచున్నది. దానంజేసి కామధేనువు భామహోక్తములు గా నుదాహరించిన వన్నియు నతనివి కావని చెప్పవలసినవచ్చినది.

వామనసంజ్ఞగల గ్రంథకర్త లిద్దఱు ముగ్గు రుండుటచేఁ గావ్యాలంకార సూత్రకర్త యగువామనుఁడెవఁ డెప్పటివాఁ డనువిషయమున విమర్శకులు సందేహించుట కలదు. అయినా, ఇతనికాల మజ్ఞేయము కాదు. క్రీ. ఱఁం ప్రాంతమున వామనజయాదిత్యులు పాణినిసూత్రములకుఁ గాశికావృత్తి రచియించి రని పాణినీయసందర్భమునఁ జదివియున్నాము. ఆవృత్తికి, క్రీ. ౭౦౦ ప్రాంతమున జినేంద్రబుద్ధి యనుపండితుఁడు న్యాస మనుపేరు గలపంచికావ్యాఖ్య నిర్మించి యున్నాఁడు. (ఆన్యాసమునుశిశుపాలవధనిర్మించినమాఘుఁడు స్మరించియున్నాఁడు[1].) ఆమాఘునిశ్లోకములు కావ్యాలంకారసూత్రవృత్తిలో నుదాహరింపఁబడినవి[2]. దీనినిబట్టి కాశికావృత్తికారుఁ డైనవామనుఁడు కావ్యాలంకారసూత్రకారవామనుఁడు కాఁ డని స్పష్ట మైనది. ఇఁక-రాజతరంగిణిలో జయాపీడనరపాలునిచరిత్ర సందర్భమం దున్న—

మనోరథఃశంఖదత్తశ్చటకఃసంధిమాంస్తథా
బభూవుఃకవయస్తస్యవామనాద్యాశ్చమంత్రిణఃⁿ[3]

అనుశ్లోకమునుబట్టి వామనపండితుఁడు కవియును మంత్రియునై జయాపీడునియాస్థానమున నున్నవాఁ డనెడివిషయ మున్నది. బుహ్లరుపండితుఁడు మొదలగుకొందఱు రాజతరంగిణీశ్లోకమును విశ్వసించి కావ్యాలంకారసూత్రకారవామనుఁడు జయాపీడునిసమకాలికుఁ డని భావించిరి కాని, ఉద్భటవామను లిద్దఱు నొకరి నొకరు తమగ్రంథముల స్మరింపకపోవుటనుబట్టి మంత్రివామనుఁడు కావ్యాలంకారసూత్రకర్త కాఁ డనుభావమును పి. వి. కాణేపండితుఁడు తెలిపియుండెను. కాని, ఈభావ మంత సముచితము గాలేదు. సూత్రవృత్తికర్త యుద్భటునకుఁ బరుఁడే యందము. అపుడు మాత్ర ముద్భటుని సూత్రవృత్తికారుఁడు స్మరింప లే

---

1. శిశుపా. 2–112 అనుత్సూత్రపదన్యాసా సద్వృత్తిఃసన్నిబన్ధనా.
2 ఉభౌ యది వ్యోమ్ని—శిశుపా. 3–8. కావ్యాద—4. 3–10 ఇత్యాది;
3. రాజత. 4–497,

దనెడియాక్షేప ముండదా ? సమకాలికులు పరస్పరమును, పూర్వుని బరుఁడును స్మరింపకపోవుట కూడ నొకయాక్షేప మేనా ? నిజము చెప్పవలసివచ్చినచో సహ వాసు లగువారు పరస్పరము గ్రంథములలో స్మరింపకపోవుటయే హెచ్చుగా సమర్థనీయ మగు నని చెప్పవచ్చును. పైశ్లోకములో మనోరథాదులు కవులనియు వామనాదులు మంత్రు లనియుఁ గనఁబడుటచే వామనుఁడు మంత్రియే కాని కవి గాఁ డని వ్యాఖ్యానము చేయవచ్చును గాని, చకారసముచ్చయమునుబట్టి వామ నాదులు కవులును మంత్రులు నని యర్థము రాకపోదు. కావునఁ గావ్యాలంకార సూత్రకారవామనుఁడు జయాపీడుని మంత్రియై క్రీ. ౭౭౯–౮౧౩ నడుమ నుండెడి వాఁ డనుటకు ముఖ్యకారణ మితఁడు భవభూత్యానందవర్ధనులమధ్యకాలమువాఁ డగుటయే. ఉజ్జయినీరా జయినయశోవర్మయాస్థానములోనివాఁడై క్రీ. ౭౦౦–౭౪౦ నడుమ నున్నభవభూతినాటకములోని శ్లోకములు కొన్ని కావ్యాలంకారసూత్ర వృత్తిలో నుదాహరింపఁబడినవి[2]. క్రీ. ౮౫౫–౮౮౪ నడుమఁ గాశ్మీర మేలిన యవంతివర్మసంస్థానములోని యానందవర్ధనుఁడు తనధ్వనికారికలలో వామనుని రీతిమతమును బ్రశంసించియున్నాఁడు[2]. కావున వామనుఁడు క్రీ. ౮౦౦ ప్రాంత మువాఁ డనుట నిరాక్షేపము. ఇతని సూత్రవృత్తి తరువాత గణింపఁబడినది రుద్రటుని వాక్యాలంకారము.

పేరునుబట్టి రుద్రటుఁడు కాశ్మీరదేశీయుఁ డని యూహింపఁబడుచున్నది. ఇతఁడు తనగ్రంథము నైదవయధ్యాయమున ఖడ్గ ముసల ధను శ్శర శూల శక్తి హల బంధములతోడి యెనిమిదిశ్లోకముల యష్టారచక్రము కూర్చుచు[3] నందు స్వవిషయ మంతర్భావిత మగున ట్లేక్రిందిశ్లోక మిమిడ్చియున్నాఁడు.

"శతానన్దాపరాఖ్యేన భట్టవాముకసూనునా,
సాధితం రుద్రటే నేదం సామాజా ధీమతాం హి తమ్"

దీనినిబట్టి శతానందుఁ డనుమాఱుపేరు గలయితఁడు వాముకభట్టు పుత్రుఁ డనియు సామవేదీయుఁ డనియుఁ దెలియుచున్నది. ఇతని కావ్యాలంకారమునకుఁ డిప్పణము రచించినవాఁడును, శ్వేతాంబరజైనుఁ డగుశాలిభద్రసూరిశిష్యుఁడు నగునమిసాధువు తనటిప్పణముతుదను—

1, డాక్టరు భాండారుకారుమాలతీమాధవపీఠిక.
స్మిత్ పండితుని వ్యాసము. J. R. A. S. 1908. పేజి 793.

2. ధ్వన్యా. 3–52.

3. రుద్ర. కా. 5. 6— 13. మారారిశక్రరామేభ —ఇత్యాది—

"పఞ్చవింశతిసంయుక్తై రేకాదశసమాశతైః,
విక్రమా త్సమతిక్రాన్తైః ప్రావృషీ దం సమర్థితమ్"

అనిచెప్పిన శ్లోకమునుబట్టి, అతఁడు క్రీ. గంఁటా లోనివాఁ డని విదిత మగుచున్నది. క్రీ. తొమ్మిదవశతాబ్ధియుత్తర భాగములోనివాఁ డయిన యానంద వర్ధనునిధ్వనిమతమును రుద్రటుఁ డెఱిఁగినట్లుగాఁ గనరాదు. మఱియు ద్వితీయా ధ్యాయమున రుద్రటుఁడు, పాంచాలీ లాటీయా గౌడీయా వైదర్భీ రీతులను గూర్చి యించుక ప్రసంగించుటనుబట్టి, యితఁడు వామనునిరీతిమతము నెఱిఁగి నట్లు కనఁబడుచున్నది. కావున నితఁడు, వామనాచార్యునికీ సమకాలికుఁడు నించుక తరువాతివాఁడు గూడ నగుచు, క్రీ. శం౦-శాఁ నడుమ నున్నవాఁ డని చెప్పవచ్చును.

రుద్రటాలంకారము పదునాఱధ్యాయములగ్రంథము. ఇందు మొత్తము ౭౩౪ శ్లోకములు కలవు. రెండుమూఁ డధ్యాయాంతశ్లోకములు తప్పఁ దక్కిన వన్నియు నార్యావృత్తములే. లక్ష్యలక్షణరూపమున నున్న యివియన్నియు రుద్రట కృతములే. ఇం దితరులశ్లోక మొకటియు లేదు. రుద్రటుడు, దండిభామహాదుల లక్షణములు పూర్తిగా నెఱిఁగినవాఁ డగుటచే వానికంటెఁ దనలక్షణమునఁ గొంతవిశేషము చూపించియున్నాఁడు. మొదటియధ్యాయమున నలంకారశాస్త్ర మునకును, కావ్యరచనమునకును బ్రయోజనము నిరూపించి రెండవదానిలోఁ గావ్యలక్షణము రీతిలక్షణము షడ్భాషాస్వరూపము మొదలగు వానిని సంగ్ర హించి వక్రోక్త్యను ప్రాసయమకాదులను నిర్వచించి, మూఁడవదానిలోఁ బూర్తిగా యమకభేదములను వక్కాణించెను. నాలు గైదాఱధ్యాయములలో, శ్లేషవర్ణపద లింగాదులభేదములు చక్రబంధప్రహేళికాదులు పదవాక్యదోషాదులు నిరూపింపఁ బడినవి. ఏడవది మొదలుగా నైదధ్యాయములలో నర్థాలంకారభేదములు శ్లేష భేదములు అర్థదోషములు ఉపమాదోషములు మొదలైనవి వర్ణింపఁబడినవి. పండ్రెండవది మొదలుగా నాలుగధ్యాయములలో దశవిధరసములు నాయికా నాయకలక్షణములు సంభోగవిప్రలంభ శృంగారస్వరూపములు వీరాదులవిశేష ములు విశదీకరింపఁబడినవి. కడపటిదానిలో, కథాఖ్యాయికాదికావ్యభేదలక్షణ ములు చెప్పఁబడినవి. ఇందు—

"అర్థ స్యాలంకారా వాస్తవ మౌపమ్య మతిశయః శ్లేషః
ఏషా మేవ విశేషా అన్యేతు భవన్తి నిశ్శేషాః"

అనులక్షణమునుబట్టి రూపకాద్యలంకారము లన్నియు, వాస్తవౌపమ్యాతిశయశ్లేషాలంకారములభేదములు గా నిరూపింపఁబడుట యొక నూతనవిశేషము. వ్యాఖ్యాత యగునమిసాధువుగూడ నీమతమును సమర్థించుచుఁ బ్రాచీనగ్రంథములనుండి యనేక శ్లోకముల నుదాహరించి లక్షణసమన్వయము గావించుచు వచ్చెను. ఇతని వ్యాఖ్యానమున, పాణిని పింగళ భరత భర్తృహరి దండి భామహోద్భట మేధావిరుద్ర వామనాదులు పేర్కొనఁబడిరి. పాతాళవిజయ నామమాలా బృహత్కథా కిరాతార్జునీయ శిశుపాలవధ రత్నావళీ కాదంబర్యర్జున చరిత మేఘదూత మృచ్ఛకటిక మాలతీమాధవ వేణీసంహారాదులు పేర్కొనఁబడినవి. రుద్రటాలంకారమున కాశాధరుఁడు వ్రాసినవ్యాఖ్య యొకటియు, వనతరంగిణి యను మఱియొక వ్యాఖ్యయుఁ గల వని తెలియుచున్నది. ఈసందర్భమున రుద్రభట్ట కృతముగాఁ గావ్యమాలలోఁ బ్రకటింపఁబడిన శృంగార తిలకము నించుక పరిశీలింతము,

కావ్యరసాలంకారమను నామాంతరము గల శృంగారతిలకము రచియించిన వాఁడు రుద్రుఁడనియు, ఇతఁడు త్రిపురవధ యను మఱియొక కావ్యము గూడ రచియించె ననియు, ఈక్రింది గ్రంథాంతశ్లోకము చెప్పుచున్నది.

"త్రిపురవధా దేవ గతా ముల్లాస ముమాం సమస్త దేవనుతామ్,
శృంగార తిలకవిధినా పునరపి రుద్రః ప్రసాదయతి"

రసతరంగిణి యనుపేర దీనికి వ్యాఖ్య నిర్మించిన గోపాలభట్టు 'ఆశీరూపం మఙ్గళం నిబధ్నాతి రుద్రకవిః' అని యాదిని వ్రాసియున్నాఁడు. ఈ రెంటినిబట్టి శృంగారతిలకకర్త రుద్రుఁడే కాని రుద్రటుఁడు కాఁడని విదిత మగుచున్నది. ఒకటిరెండు శృంగార తిలకము వ్రాఁతప్రతులలోఁ బైగ్రంథాంతశ్లోకము లేకపోవుటయు, లేఖకులు పొరపాటున 'రుద్రటకృతే' యనుటయుఁ గారణములుగా వీబరు మొదలగు కొందఱు, రుద్రరుద్రటు లిరువురు నొకరే యని వ్రాసిరి కాని, అది భ్రాంతిమూలకము ప్రామాదిక మని యిపు డందఱును జెప్పుచున్నారు.

ఇది సంభోగశృంగారము విప్రలంభశృంగారము హాస్యాదిరస నిరూపణము ననుమూఁడు పరిచ్ఛేదముల గ్రంథము. దీని రచించు నుద్దేశమును రుద్రభట్టే క్రింది విధమునఁ దెలిపెను.

"పార్థివో నాట్యం పరితి ప్రోక్తా భరతాద్యై రసస్థితిః
యథామతి నుయా ప్యేషా కావ్యం ప్రతినిగద్యతే"

దీనినిబట్టి యిది కావ్యరసప్రతిపాదక మని స్పష్టపడుచున్నది. ఇందు మొదటిపరిచ్ఛేదమున శృంగారాదినవరసములు రత్యాదిస్థాయిభావములు నిర్వేదాది వ్యభిచారిభావములు స్తంభాదిసాత్త్విక భావములు కైశిక్యాదివృత్తులు అనుకూలాది నాయకులు పీఠమర్దాదినర్మసచివులు స్వీయాది నాయికలు ముగ్ధాదిభేదములు ధీరాధీరాది భేదములు మొదలుగా బహువిషయములు వర్ణింపఁబడినవి. రెండవ దానిలో విప్రలంభ శృంగారభేదములు మదనావస్థలు మొదలైనవియు, మూఁడవ దానిలో హాస్యాదిరసములు రసముల సంబంధములు ఆయారసముల భావ విశేష ములు మొదలైనవియు నిరూపింపఁబడినవి. ఇందలి లక్షణ శ్లోకములు ౨౨౩. ఉదా హరణ శ్లోకము లన్నియు గ్రంథకర్తవే కాని యన్యులవి కావు. అవి కొన్నివంద లుండును. కవిత్వము మిక్కిలి మృదుమధురముగా నున్నది. గ్రంథ మిట్టిదైనను, తరువాతి యాలంకారికులదృష్టి నాకర్షించినట్లు మాత్రము కనఁబడదు. ప్రధానముగాఁ గావ్యలక్షణము నలంకార లక్షణమును నిర్వచించువారికి దీని ప్రసక్తి లేకపోవుట యందుకుఁ గారణ మనవచ్చును గాని, రసప్రసంగము గావించుపట్టునం దైనను శృంగారతిలకమును ప్రమాణముఁగా నర్వాచీనలాక్షణికు లాదరింపలే దనక తప్పదు.

రుద్రభట్టు దేశకాలములను దెలుపు ప్రత్యక్ష ప్రమాణములు లేవు కాని, విష్ణుశర్మ పంచతంత్రములో నితనిశృంగార తిలకములోని శ్లోకమును[1] దామోదర గుప్తుని కుట్టనీమతములోని యొక శ్లోకమును[2] కనఁబడుచున్నవి. దీనినిబట్టి వీ రిద్దఱు విష్ణుశర్మకుఁ బూర్వు లనుట కవకాశ మేర్పడుచున్నది. విష్ణుశర్మ. ఆఱవ శతాబ్దిలోనివాఁ డనెడి నిర్ణయ మొకటి లోకవ్యాప్తమై యుండుటచేఁ బై యవకాశ మున కవరోధము సిద్ధ మగుచున్నది. ఇది యిటులుండ, రుద్రటాలంకారము చూచియే శృంగారతిలకము క్రీ. శ-౯౦ శతాబ్దుల నడుమఁ బుట్టియుండు నని కాణేపండితాదులు కొంద ఱూహించుచున్నారు. పదియవ శతాబ్దిలోని లక్షణకర్త లెవరును శృంగారతిలకమునూట యెత్తలే దనుట వారు చెప్పిన కారణములలో నొకటి. ఇది యంతగాఁ బరిగణనీయము కాదుకాని, విష్ణుశర్మ పంచతంత్రమున దామోదర రుద్రభట్టుల శ్లోకములు ప్రక్షిప్తము లగుట విశ్వసనీయ మగుటంబట్టి

---

1. సార్థంమనోరథశతై రిత్యాది-పంచతం-4 ప్రక-
2. పర్యఙ్కఃస్వాస్తరణఃపతిరనుకూల ఇత్యాది-పంచతం-1 ప్రక-

రుద్రభట్టు రుద్రటునికిఁ బరు డగు ననుమతమే యిప్పటికి సముచిత మగుచున్నది. రుద్రటుని కించుక తరువాతివాఁడై యాలంకారికులలో నెక్కువ ప్రసిద్ధి కాంచిన వాఁ డానందవర్ధనుఁడు.

అవంతివర్మ భూపాలుని కాలములోనివాఁడై కాశ్మీర దేశీయుఁడైన యానంద వర్ధనుఁడు క్రీ. శ. ౮౫౦-౮౮౫ నడుమ నున్నవాఁ డనుట ప్రసిద్ధము. కావ్యమున కాత్మ ధ్వని యనెడి మతము నావిష్కరించిన ధ్వన్యాలోక మితనికృతి. ఇది నాలు గుద్యోతముల గ్రంథము. ఇందు ౧౪౬ కారికలును, తదర్థవివరణపర మయిన వృత్తియును మధురశైలీనిబద్ధములై యున్నవి. కారికామాత్ర గ్రంథము ధ్వని, లేక ధ్వనికారిక యనియు, వృత్తి యవలోక మనియు, ఈరెండును గలిసి ధ్వన్యా లోక మయిన దనియు, కారికాకర్త యెపరో తెలియ దనియు, అవలోకకర్త మాత్ర మానందవర్ధనుఁ డనియుఁ గొంద ఱూహించుచున్నారు. ఇందుకు, ధ్వన్యా లోకమునకు లోచనాఖ్యవ్యాఖ్య నిర్మించిన యభినవగుప్తాచార్యుఁడు పెక్కుచోట్ల ధ్వనికారికాకారుఁడు వృత్తికారుఁ డైనయానందవర్ధనునికంటె వే అనెడిభావము ప్రకటించుటయే ముఖ్యకారణము[1]. కాని, ఈభావము ప్రకటించుటలో నతఁడు వహించినశ్రద్ధ చూడఁగా, కారికలను వృత్తిని గూడ రచియించినవాఁ డానంద వర్ధనుఁడే యన్నప్రతీతి యతఁ డెటిఁగినట్లును, అది యతని కిష్టము కానట్లును దెలియుచున్నది[2]. కాని, కారికాకర్త యితఁ డని యతనిపే రెంటైనఁ దెల్పెనా? లేదు. పోనిండు. "కేచి ద్వాచాం స్థిత" మిత్యాదిప్రథమకారిక క్రిందివృత్తిలోని "సహృదయానా మానన్దో మనసి లభతాం ప్రతిష్ఠా మితిప్రకాశ్యతే" అను వాక్యమందలి 'ఆనంద' శబ్దము నానందవర్ధనపరముగాఁ గూడ సమన్వయించిన లోచనకారుఁ డందే యున్నసహృదయశబ్దమును మూలగ్రంథకారపరముఁగా నూహింప నైన నూహించెనా? లేదు. వృత్తిలోనే కాదు, రెండవకారికలో నున్న సహృదయశబ్దమును గారికాకర్తృపరముగా సమన్వయింపఁ జూచెనా? లేదు. దీనినిబట్టి యభినవగుప్తుఁడు ధ్వనికారికాకర్త పే రెఱుఁగనివాఁ డని స్పష్టపడు చుండఁగా, లోచనావతారికలోని రెండవశ్లోకమందలి 'సరస్వత్యా స్తత్త్వం కవి సహృదయాఖ్యం విజయతామ్' అనుపాదమం దున్నసహృదయశబ్దము ధ్వనికా

---

1. ధ్వన్యా. నిర్ణయసాగరముద్రణము. పుటలు. 59. 60. 122. 123. 130. మొద–

2. తత శ్చేదం కృత మిదం క్రియత ఇతికర్తృభేదే కా సఙ్గతిః, పు. 123.
దర్శిత మే వేతి కారికాకారే ణేతి భూతప్రత్యయః. పు. 138.
ప్రతిపాదిత మేవేతి, అస్మన్మూల గ్రంథకృ తేత్యర్థః పు. 135.

రికాకర్తృపర మనుచు, మూలగ్రంథకర్త సహృదయుఁ డని సోవనీపండితుఁడు (Prof. Sovani) చెప్పినమాట యెట్లు విశ్వసనీయమో తెలియకున్నది[1]. పి. వి. కాణేపండితుఁడు, సహృదయశబ్దప్రయోగములయౌచిత్యమును జర్చించి, ఇది మూలగ్రంథకర్తృసంజ్ఞగా సమన్వయించుట యంత తృప్తికరముగా లే దని సంశయించుచును, ఆనందవర్ధనుఁడే ధ్వనికారికలుగూడ రచియించెననుటకుఁ గల యితరాధారములు చూపుచునుగూడ, సహృదయుఁడు ధ్వనికారికాకారుఁ డైనచో బా గుండు నన్నట్లుగా సూచించి, యానందవర్ధనుఁడు మాత్రము కారికాకర్త కాఁ జాలఁ డనుమతమునే యవలంబించెను[2]. సుశీలకుమారదేపండితుఁ డీవిషయమును మొదటి సంపుటమునఁ జర్చించియు, సోవనీపండితుని సహృదయవాదమును సమ్మతింపక, ధ్వనికారికాకర్తృత్వ మింకను విచారణీయ మని విడిచెను [3]. ఉత్తమపరిశోధకు లిట్లు నిర్ణయింపక విడుచుటచేతనే యీవిషయము దురవగాహముగానున్న దని స్పష్టపడుచున్నది. కావలసినవారు పూర్వోక్తవిమర్శకులగ్రంథములు చూడవచ్చును గావున నిందు వారు గావించినచర్చలు సంగ్రహించి వ్రాయుట గూడ ననావశ్యకము. అందుచే ధ్వనికారికలును, అవలోక మనువృత్తియుఁ గూడ నిర్మించినవాఁ డానందవర్ధనుడే యనుటకుఁ గలహేతువులు కొన్ని ముందు చూతము.

౧. వామనరుద్రటులు గ్రంథరూపము దాల్చినధ్వనిమత మెటిఁగినట్లు కనరాదు. 'రీతి రాత్మా కావ్యస్య' అనెడివామనునిసూత్రము చూచియే 'కావ్య స్మాత్మా ధ్వని రితి బుధై' రిత్యాది ప్రథమ ధ్వనికారిక పుట్టినట్లు కనఁబడుచున్నది. కావున నిది, క్రీ. శం పూర్వము లే దనవచ్చును. ఆనందవర్ధనుఁడు ప్రథమ కారికావృత్తి సందర్భమున "తథా చాన్యేన కృత ఏవాత్ర శ్లోకః" అని యుదాహరించిన శ్లోకము[4] గ్రంథకృత్సమానకాలభావి యగుమనోరథకవి రచియించిన దని యభినవగుప్తుఁ డన్నమాటను బట్టి ధ్వనికారిక క్రీ. శం—శం నడుమఁ బుట్టియుండు నని కాణేపండితుఁడు సందేహించుచుఁ జెప్పెనుగాని, ప్రమాణాంతరబద్ధము గాని యట్టి

---

1. J. R. A. S. 1910. P. P. 164–167.
2. సాహిత్యదర్పణపీఠిక. P. P. LX–LXIV.
3. See Sanskrit Poetics Vol II P. 175. Vol I. P. P. 114–115.
4. కావ్యం తద్ధ్వనినా సమన్విత మితి ప్రీత్యా ప్రశంసఞ్జడో
నో విద్మో ఽభిదధాతి కిం సుమతినా పృష్టః స్వరూపం ధ్వనేః. ధ్వన్యా. పే. 9.

మాట విశ్వసనీయము కాఁజాలదు. ఈమనోరథుఁడు క్రీ. శఁం ప్రాంత మందలి జయాపీడుని సమకాలికుఁడైన మనోరథుఁ డనుటకుఁ బ్రమాణము కనరాదు.

౨. క్రీ. శఁం తరువాతఁ బుట్టినధ్వని కారికలకర్తపేరు క్రీ. శఁం ప్రాంతమున నున్నయానందవర్ధనునికిఁ దెలియకపోయె ననుట యసంగతము.

౩. అట్లు గాక, నిజముగా ధ్వనికారిక తనకు మిక్కిలి ప్రాచీనమై తత్కర్త పేరు తనకుఁ దెలియరాకున్నచో, వృత్త్యారంభమునఁ గావ్యాత్మవిచారము గావించుచు ధ్వనిప్రశంస చేయుసందర్భమునఁ గృతజ్ఞతతో నీకారికలు పూర్వాచార్యప్రణీతము లని చెప్పియుండును, అట్లు గాక. కొంద ఱూహించి నట్లు ధ్వనికర్త గురువే యైనచో నాచార్యపూజ్యపాదప్రయోగమున నతని స్మరించియుండును. అతడు సమకాలికుడు మిత్రుడునైనచో నతనిపేరు చెప్పి యుండును. సహృదయ చక్రవర్తియైన యానందవర్ధనుఁ డివి యేవియుఁ జేయలేదు.

౪. ఆనందవర్ధనుఁడు కారికల కవతారికలు వ్రాయుపట్టుల గ్రంథముసర్వత్ర—ఇద ముచ్యతే—దర్శయిష్యతే-తత్ప్రతిసమాధీయతే - ఇత్యాదిగాఁ గర్మార్థక క్రియలే ప్రయోగించెనుగాని, ఆహ—దర్శయతి-ఇత్యాదిగా నన్యశంకా నివారణార్థకము లైన కర్తృకక్రియలు ప్రయోగించలేదు. తానే మూల కర్తయుఁ దానే వ్యాఖ్యాతయు నైనపుడే యీ విధానము సముచిత మగును. అన్యుఁడు మూలకర్త యైనచో నొకచోట నైనను, "ఇదం కారికాకారఆహ" అనక పోయినను, ఇదంకారికాకారే ణోక్త' మని యైనను జెప్పకుండునా? అన్యుల యశస్సును మఱుఁగుపఱుచునట్టి వంచకుఁడా, ఆనంద వర్ధనుఁడు?

౫. కావ్యధ్వని కారికలకు, కావ్యధ్వని, లేక ధ్వని యనెడినామము లభినవగుప్తాద్యాలంకారికు లందఱు నుపయోగించియున్నారు, ఇందు ధ్వని సంజ్ఞ యెత్తి క్రీ. శఁం ప్రాంత మం దున్న రాజశేఖరుఁడు—

"ధ్వని ర్నాతిగభీరేణ కావ్యతత్త్వనివేశినా
ఆనన్దవర్ధనః కస్య నాసీ దానన్దవర్ధనః"

అనుచు ధ్వనికర్త యానందవర్ధనుఁ డైనట్లు ప్రశంసించి యున్నాఁడు[1]. వక్రోక్తిజీవితకర్తయగు కుంతకుఁడు ధ్వనికారుఁ డానందవర్ధనుఁ డని యతనిమాట లెత్తియున్నాఁడు, క్రీ. ౧౦౦౦-౧౦౫౦ లోని వ్యక్తి వివేకకర్త యగు మహిమ భట్టును[2] క్రీ. ౧౦౨౦-౧౦౮౦ లోని యౌచిత్య విచారకర్త యైన క్షేమేంద్రుఁడును[3] ధ్వనికారికలును వృత్తియుఁ గూడ నానందవర్ధన కృతము లనియే పెక్కుచోట్ల నతనిమాటలు గ్రహించి యున్నారు. క్రీ. ౧౧౫౦ ప్రాంతములోని కావ్యానుశాసనకర్తయగు హేమచంద్రుఁడు ధ్వనికారికలు రెండానందవర్ధనునివిగా గ్రహించి యున్నాఁడు[4]. ప్రతీహారేన్దురాజు, ఉద్భటాలంకారవృత్తిలో, ఆనందవర్ధనుని వృత్తిలోనిమాట లుద్ఘాటించుచు, సహృదయుఁ డానందవర్ధనుఁ డైనట్లు తెలిపి యున్నాఁడు[5]. ఇది సహృదయుఁ డనువాఁడు వేఱు, అతఁడు కారికాకర్త యనెడి వాదమునకు భంజకము. ఇంక నిట్టి ప్రమాణవచనములు కలవు కాని, పూర్వోక్త పరిమాణములనుబట్టి, ఆనందవర్ధనుఁడే కారికలు రచియించి, అతఁడే వానిని వృత్తి రచియించె ననెడి పూర్వప్రతీతి విశ్వసనీయ మనుట కివి చాలకపోవు. ఈరెంటిని రచియించినవారు వే అనుటకుఁ బ్రబలమైన ప్రమాణము లభించునంతవఱకు నీ రెంటి కర్త యానందవర్ధనుఁడే యని విశ్వసింతము.

అసాధారణ ప్రతిభాశాలియైన యీవిద్వన్మణి, యివి గాక దేవీ శతకము అర్జునచరిత మహాకావ్యము విషమబాణలీల యనెడి ప్రాకృతగ్రంథము ధర్మోత్తమ యనెడి నిశ్చయటీకకు వివరణము రచియించినట్లు కనఁబడునుగాని; దేవీశతకము తప్పఁ దక్కినవి యిపుడు గోచరింపకున్నవి. అర్జునచరితవిషమబాణలీలలనుండి యుదాహరింపఁబడినకొన్ని శ్లోకములు ధ్వన్యాలోకమునఁ గలవు[6]. ఇతఁడు పూర్వలక్షణకర్తలలో భరతభామహోద్భటులను బేర్కొనెను. పూర్వకవులలోఁ గాళిదాస శ్రీహర్షభవభూతి భట్ట బాణాదులకృతులనుండి కొన్ని శ్లోకము లుదాహరించెను. ఇతని ధ్వన్యాలోకమునకుఁ జంద్రిక యను మఱియొక వ్యాఖ్య

---

1. ఈశ్లోకము రాజశేఖరకృతముగా సూక్తిముక్తావళిలో నున్నది.
2. వ్యక్తివి. పుట 29, 34.
3. ఔచిత్య. శ్లో 18. క్రిందివ్యాఖ్యలో. తదుక్త మానంద వర్ధనేన-విరోధీ వా విరోధీవా రసోఽ ఙ్గిని రసాన్తరే-ఇది, ధ్వన్యా-3–24, అవిరోధీ విరోధీవా-ఇత్యాదిగా నున్నది.
4. ధ్వన్యా. 3-30, 39-కావ్యాను. పుట 113, 235.
5. ఉ. వృ. పుట. 79-85. త్రైఃసహృదయైఃసహృదయై ర్వ్యంజకత్వముక్తమ్....
6. మదీయే-మమైన. అనుచు-62-152-148. మొద. పుటలలో నున్నవి,

యున్నట్లు తెలియును గాని, అది లభింప కున్నది. మహిమభట్టు భట్టనాయకుఁడు మొదలగు కొందఱు ధ్వనిమతమును మిక్కిలి నిరసించి విమర్శించినను[1] ఇది యుదయించినది మొదలుగాఁ బెక్కండ్ర యాదరణమునకుఁ బాత్రమైనట్లు రాజాన కరుయ్యకాదులు గావించిన ధ్వని ప్రశంసయే చెప్పుచున్నది. ఇదియిట్టి ఖ్యాతిగడించు టకు శ్రీమదభినవగుప్తాచార్యుని లోచనముగూడఁ దోడ్పటిన దనుట సత్యేతరము కాఁజాలదు. అభినవగుప్తుఁడు సర్వతంత్రస్వతంత్రుఁడు, బహుగ్రంథకర్త, విమర్శ కాగ్రణి. ఇతఁడు, క్రీ. శ. ౯౧౦ లో, క్రమస్తోత్రమును ౧౦౧౫ లోఁ బ్రత్యభిజ్ఞా విమ ర్శినియు[2] రచియించినట్లు వాని కడపటి శ్లోకములవల్లఁ దెలియుటంబట్టి, యితఁడు క్రీ. శ. ౯౫౦.౧౦౩౦ నడుమ నున్నవాఁడని విదిత మగుచున్నది. ఈమహా విద్వాం సుఁడు, భరతనాట్య శాస్త్రటీక, కావ్యకౌతుకనివరము తంత్రసారము తంత్రా లోకము నాట్యలోచనము పరమార్థసారము మొదలుగా నిరువదియైదు కృతులు నిర్మించినట్లు తెలియుచున్నది, అట్టి యీ పండితుఁడు చేపట్టినధ్వని యన్న నాశ్చర్యమేమి? కాని, కడపటియుద్యోతమున కితనిలోచనవ్యాఖ్య లభింపక పోవుట విచారకరము. చంద్రికావ్యాఖ్య నితఁడు చూచియే, అది సముచితముగా లే దను భావమునఁ దా నీలోచనము రచియించినట్లుగా మూఁడవ యుద్యోతము కడపట నిట్లు చెప్పియున్నాఁడు.

"కిం లోచనం వినా లోకో భాతి చంద్రికయా పి హి
తే నాభినవగుప్తో ఒత్ర లోచనోన్మీలనం వ్యధాత్"

మఱియు, "ఇ త్యలం పూర్వవంశ్యై స్సహ వివాదేన "ఇత్యాదిగా, చంద్రి కాకారమతమును బెక్కుచోట్ల ఖండించియున్నాఁడు.

"కావ్య స్యాత్మా ధ్వని రితి బుధై ర్య స్సమామ్నాతపూర్వః" ఇత్యాది మొదటికారికయు, దానివృత్తియు లోచనమునుగూడ ధ్వనిమతము పూర్వము నుండి వచ్చుచున్న దనుభావము తెలిపినవి గాని, గు ణాలంకార రీతి రస మతముల వలె నిది వాక్యబద్ధము కా దని లోచనకారుని మాటలవల్లనే తెలియుచున్నది. [3].

---

1. వ్యక్తివివేకము, హృదయదర్పణము, మొదలగువానిలో—
2. ఇతి నవతితమేఽస్మి న్వత్సరా న్త్యే యుగాంశే తిథిశశిబలధ్వంసే—కలి-4115-లౌకికాబ్దములు 90-క్రీ. 1015.
3. పరమ్పరయా య స్సమామ్నాతః = వినాపి విశిష్టపుస్తకేషు వివేచనా దిత్యభిప్రాయః. ధ్వన్యా.

కావుననే వామనరుద్రటులకాలమందుఁ గూడ ధ్వనిమతము లే దని యింతకు మున్ను మనము తెలిసికొనియున్నాము. గ్రంథాదియం దానందవర్ధనుఁడు, ధ్వనిని సమర్థించుటకు ముందుగా ధ్వన్యభావవాదులమతము లాశంకించుటలో "తద్వ్యతిరిక్తః కో ఽయం ధ్వని ర్నామ–నాస్త్యేవ ధ్వనిః–న సంభవ త్యేవ ధ్వనిర్నామాపూర్వ్యః కశ్చిత్" అని చెప్పిన మాటలవల్లఁ గూడ నిది యంతకుఁ బూర్వము సిద్ధమై గ్రంథస్థ మైనది కాదని సూచిత మగుచున్నది. "తత్ప్రధా వేవ శబ్దార్థా" అనుకారికక్రిందివృత్తివల్ల[1] ప్రాచీనతమమైన వైయాకరణ (స్ఫోట) ధ్వనివాదము ననుకరించి యుదయించినట్లు గోచరించుచున్న యీధ్వనిమతము నవీన మైన దని ఆనందవర్ధనునకు వెనువెంటనే క్రీ. ౯౨౫ ప్రాంత మందున్న ముకుళపండితుఁడు తనయభిధావృత్తిమాతృకలోఁ జెప్పియున్నాడు[2]. కాశ్మీరరాజైన యనంతభూవరుని కాలములోని క్షేమేంద్రుఁడు (క్రీ. ౧౦౨౦–౧౦౮౦) తనయౌచిత్యవిచారచర్చలో 'తదుక్త మానన్దవర్ధనేన' అనుచు, అవిరోధీ విరోధీ వేత్యాదికారిక నుదాహరించి యున్నాడు[3]. క్రీ. ౧౦౮౮–౧౧౩౨ లోని హేమచంద్రుఁడు తనకావ్యానుశాసనమువ్యాఖ్య యగు నలంకారచూడామణివివేకములో "ప్రతీయమానం పున రన్యదే"వేత్యాదికారిక యానన్దవర్ధనునిది గా గ్రహించియున్నాఁడు[4]. ఇట్లే యింకను బెక్కండ్రు పూర్వులు ధ్వనికారికలును వృత్తియుఁ గూడ నానందవర్ధనుఁడే రచియించినట్లు చెప్పుచుండ ధ్వనిమతము నవీన మనుట కాక్షేప మేమి? ఇది యిట్టిదైనను, ధ్వన్యాలోకలోచనముల కలంకారశాస్త్రమున నుత్తమస్థానము గలదనుట నిర్వివాదము. తరువాత వెడలినవానిలోఁ గేవల మాలంకారికములు కాకున్నను, కొన్ని గుణములనుబట్టి యీ సందర్భమున గ్రహింపఁదగినవి కావ్యమీమాంసా దశరూపకములు. అందు—

---

1. ప్రథమేహి.... వైయాకరణాః.... శ్రూయమాణేషు వర్ణేషు ధ్వని రితి వ్యవహరన్తి.
   త ఖైవాన్యే స్తన్మతానుసారిణః కావ్యతత్త్వార్థదర్శిభి ర్వాచ్యవాచక
   మిశ్రః శబ్దాత్మా కావ్య మితి వ్యపదేశ్యో వ్యంజకత్వసామ్యా ద్ధ్వని రిత్యుక్తః-
   శబ్దబ్రహ్మణాం వివక్షితాం మత మాశ్రిత్యైవ ప్రవృత్తో ఽయం ధ్వనివ్యపహారః—
   పు. 47-199 ధ్వన్యాలోకము.
2. లక్షణా మార్గావగాహిత్వం తు ధ్వనేః సహృదయై ర్నూతనత యోపవర్ణితస్య విద్యుత
   ఇది—అభి· పుట. 21—
3. ధ్వన్యా. 3-24—జాచి-18 శ్లో. క్రిందివృత్తిలో—
4. ధ్వన్యా. 1–4 అ. వివే. పు. 113.

కావ్యమీమాంస, అపూర్వమైన స్వతంత్రగ్రంథ మని దానిప్రథమా ధ్యాయమువల్లనే తెలియును. "శివుఁడు పరమేష్ఠివైకుంఠాదు లగు నఱువదినలు గురుశిష్యుల కుపదేశించినరీతిని, స్వయంభువు శిష్యులకుఁ గావ్యవిద్య నుపదేశించి, వారిలో సారస్వతేయుఁడగు కావ్యపురుషు నీవిద్యను ముల్లోకములఁ బ్రవర్తింపఁ జేయుటకై నియమించెను. అతఁడు పదునెనిమిదియధికరణముల కావ్యవిద్యను దివ్యు లకుఁ జెప్పెను. వారిలో సహస్రాక్షుఁడు కవిరహస్యమును, ఉక్తిగర్భుఁ డౌక్తిక మును, సువర్ణనాభుఁడు రీతినిర్ణయమును, ప్రచేతనాయనుఁ డానుప్రాసికమును, చిత్రాంగదుఁడు చిత్రయమకములను, శేషుఁడు శబ్దశ్లేషను, పులస్త్యుఁడు వాస్తవ మును, ఔపకాయనుఁ డౌపమ్యమును, పారాశరుఁ డతిశయమును, ఉతథ్యుఁ డర్థ శ్లేషను, కుబేరుఁ డుభయాలంకారికమును, కామదేవుఁడు వైనోదికమును, భర తుఁడు రూపకనిరూపణీయమును, నందికేశ్వరుఁడు రసాధికారికమును, ధిషణుఁడు దోషాధికరణమును, ఉపమన్యువు గుణౌపాదానికమును, కుచుమారుఁ డౌపనిషది కమును, పఠించి, యీయావిషయములను విశదీకరించుచు శాస్త్రములు నిర్మించిరి. ఏతాదృశమైన యీవిద్య ప్రకీర్ణ మగుటచేతను, ఆయాశాస్త్రములందు కొంత కొంత యుచ్ఛిన్న మగుటచేతను, అందలియెల్లవిషయములకు సంగ్రహముగాఁ బదు నెనిమిది యధికరణముల యీకావ్యమీమాంసా గ్రంథము రచియింపఁ బడినది[1]." ఇత్యాదిగా మొదటియధ్యాయము చెప్పినదానినిబట్టి రాజశేఖరుఁడు పదునెని మిదియధికరణములు నిర్మించె నని తెలియవచ్చును గాని, అందు కవిరహస్య మనెడి ప్రథమాధికరణముమాత్రమే ముద్రణమునకు లభించినది. శాస్త్రసంగ్రహ మనెడి యీప్రథమాధ్యాయ మెల్లవిధముల వాత్స్యాయనకామసూత్ర ప్రథమా ధ్యాయమైన శాస్త్రసంగ్రహము ననుకరించినది. ఇందలి కుచుమారుఁ డం దౌపని షదికకర్తగాఁ బేర్కొనఁబడినవాఁడే. ఇందలి సువర్ణనాభుఁ డందు సాంప్రయోగిక కర్త. ఇందలి భరతుఁడే నాట్యశాస్త్రకర్త. ఇంతకు మించి పూర్వోక్త మునులు నిర్మిం చిన గ్రంథములజాడ యెందును గనరాదు, వినరాదు. అందుచే రాజశేఖరుఁడు కావ్యమీమాంసాప్రాచీనతను దానిఘనతను బ్రశంసించుటకై యిందలి యీయా భాగముల నయ్యామునుల కంటఁగట్టినట్లు భావింపవచ్చును గాని, యితఁడు ప్రతిజ్ఞ చేసినట్లుగాఁ బదునెనిమిది యధికరణములను రచియించె నని మాత్రము చెప్పక తప్పకున్నది. ఇందుకు, చతుర్థాధ్యాయమున నితఁడు "యది సారస్వతో ఽనుభావః ప్రసాదయతి త మౌపనిషదికే వక్ష్యామః" అని చెప్పుటయు, అలం

---

1. ఇ తీయం ప్రయోజకాఙ్గవతీ సంక్షిప్య సర్వ మర్థ మల్పగ్రన్థేన, అష్టాదశాధికరణీ ప్రణీతా—

కారశేఖరమనులక్షణము పదునొకండవమరీచిలో నుపమాలంకార ప్రశంసాసందర్భమున రాజశేఖరునిదిగా—

"అలంకారశిరోరత్నం సర్వస్వం కావ్యసమ్పదామ్,
ఉపమా కవివంశస్య మా తై వేతి మతి ర్మమ"

అనుశ్లోకము నుద్ఘాటించుటయు నిదర్శనము లగుచున్నవి. అయిన నేమి? శాస్త్రసంగ్రహము మొదలుగాఁ గాలవిభాగము వఱకుఁగల పదునెనిమిదిచిన్న యధ్యాయములతోడి మొదటి యధికరణము మాత్రమే లభించుచున్నది. బహు విషయవిమర్శక మైనయిది సాహిత్యమునకు భూషణ మనఁదగి యున్నది. ఇట్టి యుత్తమశాస్త్రగ్రంథము నిర్మించిన రాజశేఖరుఁడు యాయావరవంశోత్పన్నుఁడు. ఇతఁడు తనపేరుకు బదులుగా నీగ్రంథమందు యాయావరీయసంజ్ఞనే వాడుకొని యున్నాఁడు. ఉదయసుందరీతిలకమంజర్యాదికర్త లితని యాయావరకవినామమునఁనే ప్రశంసించిరి. ఇతఁడు తనబాలభారతాదినాటకములలో, కాన్యకుబ్జము పాలించిన మహేంద్రపాలుని నతనిసుతుఁడగుమహీపాలుని వర్ణించుటనుబట్టి ౯౦౩, ౯౧౭ సంవత్సరములలో[2] పరిపాలకులుగా నుండినవారికి సమకాలికుఁడగు రాజశేఖరుఁడు క్రీ. ౮౭౫–౯౨౫ నడుమ నున్నవాఁడని తెలియుచున్నది. ఇతని కించుక తరువాతివాఁడై క్రీ. ౯౪౦ ప్రాంతమువాఁడైనముకుళభట్టు రచియించిన—

అభిధావృత్తి మాత్రకయనులక్షణము పదియేను శ్లోకములతోడిదై యతని వృత్తితోనే ముద్రిత మైనది. ఇది శబ్దముఖ్యార్థలాక్షణికార్థముల వివరించుచుఁ బ్రాధాన్యము వహించినది. ప్రతీహారేందురాజునకు గురు వయిన యితఁడు భట్ట కల్లటుని పుత్రుఁడు. అతఁడవంతివర్మకాలములోనివాఁడని—

"అనుగ్రహాయ లోకానాం భట్టాః శ్రీకల్లటాదయః,
అవన్తివర్మణః కాలే సిద్ధా భువ మవాతరన్."

---

1. ఇది, ఔపమ్యాధికరణములో నుండియుండును.
2. ఇండియన్ ఏంటిక్వరీ. సంపు. 16. 34—ఎపిగ్రాఫియాఇండికా—సంపు. 1—171. శాసనములు—

అనురాజతరంగిణీశ్లోకమున‌ దెలియుచున్నది[1]. కావున ముకుళునిపూర్వోక్త కాలము సరి యగును. ఇతని కింకుకపరు‌ డైన భట్టతౌతు‌డు నిర్మించిన—

కావ్యకౌతుకము లభింపకున్నది గాని, అది యుత్తమలక్షణ మైనట్లుగా నర్వాచీనులు గావించిన ప్రశంసలవల్ల‌ గన‌బడుచున్నది 'యదుక్త మస్మదు పాధ్యాయభట్టతౌతేన'[2]. అనెడి యభినవగుప్తవచనమునుబట్టి యతనిగురు వైనట్లు తెలియ‌బడుచున్న యిత‌డు క్రీ. శ. ౯౫౦ ప్రాంతమువా‌ డనుట విదితము. అభినవ గుప్తు‌డు శాంతరసమునుగూర్చి ప్రసంగించుచు "మోక్షహేతు వైనశాంతము సర్వరసములకంటె‌ బ్రధానతమ" మని తమయుపాధ్యాయులు కావ్యకౌతుకమున‌ జెప్పినట్లును, ఆగ్రంథమునకు‌ దాను వివరణము వ్రాసినట్లును, తెలిపియున్నా‌డు[3] హేమచంద్రు‌డు తనకావ్యానుశాసనములో భట్టతౌతునివని యీక్రింది శ్లోకము లుదాహరించియున్నా‌డు[4].

"నానృషిః కవి రిత్యుక్త మృషిశ్చ కిల దర్శనాత్,
విచిత్రభావధర్మాంశతత్త్వప్రఖ్యా చ దర్శనమ్,
స తత్త్వదర్శనా దేవ శాస్త్రేషు పఠితః కవిః,
దర్శనా ద్వర్ణనా చ్చాథ రూఢా లోకే కవిశ్రుతిః .
తథాహి దర్శనే స్వచ్ఛే నిత్యే ప్యాదికవే ర్మునేః
నోదితా కవితా లోకే యావ జ్జ్ఞాతా న వర్ణనా."

ఈశ్లోకములను సోమేశ్వరు‌డు కావ్యప్రకాశటీకలో‌ గూడ నుదాహరించి యున్నా‌డు. మాణిక్యచంద్రు‌డు సంకేతవ్యాఖ్యలో భట్టతౌతకృతముగా నీక్రింది శ్లోకము గ్రహించెను[5].

"ప్రజ్ఞా నవనవోన్మేషశాలినీ ప్రతిభా మతా,
తదనుప్రాణనాజీవద్వర్ణనానిపుణః కనిః, తస్య కర్మస్మృతం కావ్యమ్"

---

1. రాజత. 5–66—
2. ధ్వ. లోచ. పుట 29—
3. ధ్వ. లోచ. పుట 178.
4. హేమ. కావ్యా–పు. 316 —
5. కావ్య ప్ర. సంకే—మైసూరుముద్రణము. పుట 7.

ఈపైప్రమాణములనుబట్టి యుత్తమ సాహిత్యలక్షణముగాఁ గనిపించెడి కావ్యకౌతుకము మృగ్య మయ్యేఁగదా యని విచారింపక తప్పదు. ఇతని కించుక పరుఁడై రసవిచారమున భుక్తివాదము లేవనెత్తిన భట్టనాయకుఁడు నిర్మించిన—

హృదయదర్పణముగూడ నదృశ్య మగుట సాహిత్యవిద్యకుఁ దీఱనిలోప మనవచ్చును. ఇది భరతనాట్యశాస్త్రమునకు వ్యాఖ్య యని కొందఱీయభిప్రాయము[1]. కాని గ్రంథము కనరాకపోవుటచే నిద మిత్థ మన వీలు లేకున్నది. అభినవగుప్తాచార్యుఁడు లోచనములో హృదయదర్పణముపే రెత్తియు భట్టనాయకునిపే రెత్తియుఁ గొన్నిమాటలను గొన్నిశ్లోకములను గూడ స్వీకరించియున్నాఁడు[2]. ఆశ్లోకములనే హేమచంద్రుఁడు కావ్యానుశాసనమున నుదాహరించియున్నాఁడు[3]. ఆశ్లోకము లివి—

"శబ్దప్రాధాన్య మాశ్రిత్య తత్ర శాస్త్రం పృథ గ్విదుః,
అర్థతత్త్వేన యుక్తంతు వద న్త్యాఖ్యాన మేతయోః.
ద్వయో ర్గుణత్వే వ్యాపారప్రాధాన్యే కావ్యధీ ర్భవేత్"

రుయ్యకుఁ డలంకారసర్వస్వమున భట్టనాయకుని బేర్కొని వ్యంగ్యవ్యాపార విచారణ కావించెను. జయరథుఁడు దానివ్యాఖ్యలో భట్టనాయకుని హృదయదర్పణకారునిగాఁ బేర్కొనియున్నాఁడు[4]. ధ్వనిమత మణఁగింప వ్యక్తివివేకము నిర్మింపఁబ్రతిన పూనినమహిమభట్టు నీక్రిందిశ్లోకమునకు—

"సహసా యశో ఽభిసర్తుం సముద్యతా దృష్టదర్పణా మమ ధీఃస్వాలఙ్కారవికల్పనే వేత్తి కథ మి వావద్యమ్"[5].

రుయ్యకుఁ డర్థముగ్రాయుచు, "దర్పణోహృదయ దర్పణాఖ్యోధ్వనిధ్వంసగ్రన్థోఽపి" అనుచు నిందలిదర్పణశబ్దమున కద్ద మనియు హృదయదర్పణగ్రంథమనియు రెండర్థములు తెల్పెను. దీనికి ధ్వనిధ్వంసవ్యవహార మున్నట్లుగా,

---

1. చూ. S. K. De పండితుని Sanskrit poetics Part II. P. 24.
2. ధ్వన్యా. లోచ. పుట 27.—
3. హే. కా, పు. 3.
4. అలం— పు. 9. 12,—
5. వ్య. వి— పుట. 1.

"కించ వస్తుధ్వనిం దూషయతా రసధ్వని స్తదనుగ్రాహకః సమర్థ్యత ఇతి సుష్ఠతరాం ధ్వనిధ్వంసో ఽయమ్"[1] అనెడియభినవగుప్తనిమాటవల్ల గూడ స్పష్టపడుచున్నది. ఇత్యాదిబహుప్రమాణములనుబట్టి, ఆనందవర్ధనునికిని, అభినవగుప్తునికిని నడుమ నున్నట్లు తెలియవచ్చెడి భట్టనాయకుడు క్రీ. శ. ౯౫౦–౧౦౦౦ నడుమవాడై ధ్వనివాదమును ఖండించుచు, కావ్యాత్మ రస మనెడి వాదమును సమర్థించుచు సాహిత్యలక్షణమైన హృదయదర్పణము రచియించినట్లు విదితమగుచున్నది. ఇతని భుక్తివాదమునకు మూలమైన యీక్రిందిలక్షణ శ్లోకములను జయరథుడలంకారసర్వస్వవ్యాఖ్యలో నుదాహరించెను[2],

"అభిధా భావనా చాన్యా తదోభగీకృతి రేవచ,
అభిధా ధామతాం యాతే శబ్దార్థాలజ్కృతీ తతః,
భావనాభావ్య ఏషోఽపి శృఙ్గారాదిగణో మతః
తదోభగీకృతిరూపేణ వ్యాప్యతే సిద్ధిమా న్నరః"

వీనిభావమునే రసనిర్వచనమున మమ్మటభట్టు "నతాటస్థ్యే" నేతివచనమున జూపి యున్నాడు[3]. ధ్వనిమతముతో లోల్లటశంకుకులరసనిర్వచనములనిరాకరించిన యీనాయకుని మాణిక్యచంద్రుడిట్లు ప్రశంసించియున్నాడు.

"న వేత్తి యస్య గామ్భీర్యం గిరి తుఙ్గోఽపి లోల్లటః,
త త్తస్య రసపాథోధేః కథం జానాతు శంకుకః ?
భోగే రత్యాదిభావానాం భోగం స్వ స్యోచితం బ్రువన్,
సర్వథా రససర్వస్వ మభాంక్షీ ద్భట్టనాయకః"[4]

దీనినిబట్టి యతనికాలమున హృదయదర్పణము వ్యాప్తిలో నున్నట్లును, రసనిర్వచనమున భట్టనాయకమతమున కాదరణ మున్నట్లును గనబడుచున్నది. ఈభట్టనాయకుడభినవగుప్తుని కించుకపూర్వుడో లేక సమకాలికుడో యై యుండు ననుట నిశ్చయము గావున, రాజతరంగిణిలో బేర్కొనబడిన శంకరవర్మకాలము (క్రీ. శ. ౮౮౩–౯౦౨) లోని భట్టనాయకుడు కాడనువిషయమున[5]

---

1. ధ్వ. లో—పుట. 20.
2. అలం. స. విమ. పుట. 9,
3. కావ్యప్రకా. పుట, 110.
4. కావ్య. సంకే. పుట. 147.
5. రాజత, 5–59 సాహిత్యదర్పణపీఠిక 79,

పి. వి. కాణేపండితుఁడు సంశయించెనుగాని యితఁడతఁడు కాఁడనుటయే యుచితము. ఇంక దీని కించుక తరువాతిదై—

క్రీ. ౧౦౨౦ ప్రాంతమున నుదయించినవక్రోక్తిజీవితమూట యొకింత. దీనికర్త యగుకుంతకుఁడు ప్రాచీనాలంకారికులలో గణన కెక్కి యర్వాచీనులచేఁ బెక్కుసందర్భముల స్మరింపఁబడినవాఁడు. కారికావృత్త్యాత్మకమై పూర్వకవుల యుదాహరణశ్లోకములతో వెలయుచున్నయిది నాలు గున్మేషములగ్రంథము. మొదటి యున్మేషము నారంభించుచు, కావ్యలక్షణము చెప్పి, శబ్దార్థరూప మైన కావ్యమునకు, కవీశ్వరుని వైదగ్ధ్యభంగీభణితిరూపమైన వక్రోక్తియే యలంకృతి యని కవి యిట్లు చెప్పియున్నాఁడు.

"శబ్దో వివక్షితార్థైకవాచకో ఽన్యేషు సత్స్వపి,
అర్థ స్సహృదయాహ్లాదకారీ స్వస్పన్దసున్దరః,
ఉభా వేతా వలఙ్కార్యౌ తయోః పున రలఙ్కృతిః,
వక్రోక్తి రేవ వైదగ్ధ్యభఙ్గీ భణితి రుచ్యతే."

దీనినిబట్టి యీలక్షణము వక్రోక్తి జీవితమైనది. వక్రోక్తి వైచిత్ర్యమే కావ్యజీవిత మని యితనిమతము. సహృదయుల కాహ్లాదము కలిగించునది చమత్కారకారియైన వక్రోక్తియే యని యితని సిద్ధాంతము. దీనికి వైచిత్ర్య మార్గము సుకుమారమార్గము మధ్యమమార్గ మని మూఁడు మార్గములు చూపఁబడెను. ఇందు మధ్యమమార్గము వైచిత్ర్య సౌకుమార్యములతోఁ గూడి మనోహర మగునని యిట్లు వర్ణింపఁబడినది.

"మార్గో ఽసౌ మధ్యమో నామ నానారుచి మనోహరః,
స్పర్ధయా యత్ర వర్ధన్తే మార్గద్వితయసమ్పదః"

ఇందు మొదటి యున్మేషమునఁ గవిత్వవైచిత్ర్యము లావణ్యాదుల లక్షణములు మొదలైనవియు, ద్వితీయమున వర్ణవిన్యాసవక్రత్వాదులు, తృతీయమున వాక్యవైచిత్ర్య వక్రతాదులు, చతుర్థమునఁ బ్రకరణ వక్రతా ప్రబంధ వక్రతాదులు వర్ణింపఁబడినవి. ప్రకరణవక్రతకు శాకుంతలాదులలోని దుర్వాసోముని ప్రవేశాదులుదాహరింపఁబడినవి. కుంతకుఁడు స్వభావోక్తి నలంకారముగా నిరూపించుట యనర్హ మనుచు నిట్లాక్షేపించి యున్నాఁడు.

"అలఙ్కారకృతాం యేషాం స్వభావోక్తి రలఙ్కృతిః,
అలఙ్కారతయా తేషాం కి మన్య దవతిష్ఠతే"

మఱియు దండిభామహాదులు పేర్కొన్న రసవదూర్జస్వ్రిప్రేయోఽలంకారము లలంకారములు కావని నిరూపించి యున్నాఁడు. ఈవిధముగాఁ గావ్యమెట్లు సహృదయరంజక మగు ననువిషయమున నితఁడు కావించిన చర్చలును విమర్శనములును నిర్వచనములు నితనిప్రతిభాచాతుర్యమును దెలుపుచు నితని యీకృతికి సాహిత్యమున నుత్తమస్థాన మొసఁగుచున్నవి. ఇందలి పెక్కు లక్షణము లర్వాచీను లైన సోమేశ్వరుఁడు కుమారస్వామి మొదలగువారు సగౌరవముగా స్వీకరించియున్నారు. అట్టి యీకృతి చెన్నపురి రాజకీయ పుస్తకాలయమున సజీవమై యున్నది. దీనికి ముద్రణభాగ్య మెప్పుడు గల్గునో! దీని తరువాత గణింపఁదగినది దశరూపకము.

దశరూపకకర్త యగుధనంజయుఁడు ధారానగర పాలకుఁడును వాక్పతిరాజ నామాంతరుఁడు నగు ముంజమహీపాలుని యాస్థానములోనివాఁడై యతనికి సమకాలికుఁ డని దశరూపకాంతిమశ్లోకము చెప్పుచున్నది. అందుచే నితఁడు క్రీ. శ. ప్రాంతమం దీకృతి రయించె ననవచ్చును. ఇందలి నాలుగు ప్రకాశములలో రెండవది నాయికానాయకలక్షణములను నాల్గవది యష్టవిధరస లక్షణములను దెల్పుచున్నవి. దానంజేసి యిది యలంకార శాస్త్రగణనీయ మైనది. ఇది భరతనాట్యశాస్త్ర మాధారముగా జనియించిన దయ్యు రూపకలక్షణవివరణమునఁ గొంత స్వాతంత్ర్యమును నవీనతను జూపి ప్రామాణ్యము గడించినది. దీని వ్యాఖ్యాతయగు ధనికుఁడు మూలకర్తవలెనే విష్ణుసుతుఁడనని వ్రాసికొన్నాఁడు. దీనినిబట్టి ధనంజయుఁడే తన గ్రంథమునకుఁ దాను వ్యాఖ్యవ్రాయుచు ధనికనామ ముపయోగించుకొనెనో, లేక ధనికుఁ డనువాఁడు ధనంజయుని సోదరుఁడో నిర్ణయింప నలవి గాకున్నది[1]. ఈ కృతికి వెమవెంటనే యుదయించిన యుత్తమ లక్షణము,

సరస్వతీ కంఠాభరణము. అయిదు పరిచ్ఛేదముల యీగ్రంథము నిర్మించిన భోజదేవుఁడు సుప్రసిద్ధుఁడైన ధారానగరాధీశ్వరుఁడగు భోజమహారాజు. అలంకారశాస్త్రమందు గొప్పఖ్యాతి గడించిన వానిలో నిది లెక్కకు రాకపోవుటకుఁ గారణమిద మిత్థ మనఁ జాలము గానిఁ యిది చాలావఱకు సంకలన గ్రంథ మగుటయొక కారణ మనవచ్చును. ఇందు, పద వాక్య వాక్యార్థదోషములు, శబ్దవాక్యార్థ

---

1. చూ. మదీయాంధ్ర దశరూపక పీఠిక.

గుణములు, శబ్దార్థాలంకారములు, రసభావములు మొదలగు బహువిషయములు వివరింపఁబడినవి. ఇందు విశేషముగా దండి కావ్యాదర్శములోని కారికలు కన వచ్చును. వామనాదీతరాలంకారికుల లక్షణము లందందు గ్రహింపఁబడినవి. కాళి దాసభవ భూత్యాది పూర్వ మహాకవుల శ్లోకము లసంఖ్యముగా నిం దుదాహృతము లై నవి. ఇతని తరువాతి యాలంకారికులగు హేమచంద్ర జయరథాదు లనేక లితని మతమును దమకృతుల స్వీకరించుటనుబట్టి యీగ్రంథ మాకాలమున విద్వల్లోకము నుతి గాంచిన దని విదిత మగును.

భోజుఁడు, వామనుఁడు కావ్యాత్మగాఁ బేర్కొన్నరీతులకు ఆవన్తికా లాటీయా మాగధీ రీతులను జేర్చి యీ యాటింటిని శబ్దాలంకారములలోఁ జేర్చెను[1], మఱియు, జైమిని మునీంద్రుఁడు పేర్కొన్న ప్రత్యక్షాదిషట్ప్రమాణముల నర్థాలం కారములలోఁ జేర్చెను[2], ఇట్టి విశేషవిషయము లిం దనేకములు కనవచ్చును. ఇట్టివానిని మాణిక్యచంద్రహేమచంద్రాదులు తమ గ్రంథముల గ్రహించి యుండిరి[3].

భోజుఁడు శృంగారప్రకాశ మనురసలక్షణ గ్రంథముకూడ రచియించినట్లుగా, ఏకావళియు, దానివ్యాఖ్యాన మగుమల్లినాథకృతతరళయు, కుమారస్వామికృత రత్నాపణమును మొదలగువానివల్లఁ దెలియుచున్నది. అందలిశ్లోకములును గొన్ని లభించుచున్నవి. కాని, ఆగ్రంథము ముద్రితమై వ్యాప్తికి వచ్చినట్లు కనఁబడదు. అందలివిగాఁ దెలియవచ్చిన శ్లోకములు—

"వీరాద్భుతాదిషు రసేషు రసప్రసిద్ధి స్సిద్ధాకుతోఽపి వటయక్ష వదావిభాతి,
లోకే గతానుగతికత్వవశా దుపేతా మేతాం నివర్తయితు మేష పరిశ్రమోనఃశృంగారవీరకరుణాద్భుతహాస్యరౌద్రబీభత్సవత్సలభయానకశాన్తనామ్నఃఆమ్నాసిషు ర్దశరసా నపరే వయంతు శృంగారమేవరసనాద్రసమామనామః"

"శృంగార ఏక ఏవ రసః"

---

1. షోఢా రీతి ర్నిగద్యతే. సర. 27, 28.
2. భావః ప్రత్యక్షపూర్వాణి ప్రమాణానిచ జైమినేః 3, 3.
3. శ్రీభోజేన జైమిన్యుక్తషట్ప్రమాణాని సంభవ శ్చాలంకారత యోక్తాని. కా. సం. పు. 469.
సంభవప్రత్యక్షిగమోపమానార్థాప త్త్యభావలక్షణా శ్చార్థాలంకారా యేభోజరాజేన ప్రతిపాదితాఃకావ్యా. వివే. పు. 295.

వీటినిబట్టి, వీరాదిరసములకు రసత్వము గతానుగతికన్యాయమున వచ్చి నదేకాని సహజము కాదనియు, ఎంద చేవేవి రసము లన్నను మా మతమున శృంగార మొక్కటియే రస మనియు భోజుఁడు కంఠోక్తిగాఁ జెప్పినట్లుఁ దెలియఁ గలదు. ఇట్లు పెక్కుసందర్భముల స్వాతంత్ర్యము వహించి లక్షణములు నిర్వ చించిన యీమహారాజు గావించినసాహిత్యసేవ పండితప్రకాండుల ప్రశంసకుఁ బాత్ర మై వెలయుచున్న దనుట ప్రసిద్ధము. ఇతని గ్రంథములకు సమకాలికమై యీకాల మందే ఘనత గాంచినది—

వ్యక్తివివేకము. దీనికర్త యైనమహిమభట్టు రాజానకవంశమునకుఁ జేరిన కాశ్మీరదేశీయుఁడు క్రీ. గం౨గ-గం౬ం నడుమ నీకృతి రచియించియుండు నని కాణేపండితుఁడు మొద లగువారభిప్రాయపడిరి. గంలం ప్రాంతమందలి మమ్మటభ ట్టితని మతముస్వీకరించుటనుబట్టి యితఁడు తత్పూర్వుఁ డగును గావునఁ బైకా లము సరియగు ననవచ్చును. ఇతఁడు ముఖ్యముగా ధ్వన్యాలోకమతమును ఖండించు టకు మూఁడు విమర్శము లనుప్రకరణములుగల యీకృతిని నిర్మించినట్లుగా,

"అనుమానాంతర్భావం సర్వస్యైవ ధ్వనేః ప్రకాశయితుమ్,
వ్యక్తివివేకం కురుతే ప్రణమ్య మహిమా పరాం వాచమ్"

అనుమొదటిశ్లోకమే చెప్పుచున్నది. మొదటి విమర్శమంతయు ధ్వనికార మతము విమర్శించుటకే వినియోగపడినది. ధ్వనిలక్షణమందు, అర్థవిశిష్టత్వాది కము లైనపదిదోషములు చూపినది. 'మతిమంతుఁడైన ధ్వనికారుఁడు కావ్యలక్ష ణమును పామాన్యముగాఁ జెప్పకయే ధ్వని యనియు గుణీభూతవ్యంగ్య మనియుఁ బ్రకారద్వయమును జెప్పుట యప్రయోజక' మనుచు ధ్వనికారు నాక్షేపించినది[1]. ద్వితీయవిమర్శము, శబ్దార్థముల యనౌచిత్యములు, విభావాది భావములతోడి తద్భేదములు; పౌనరుక్త్యాదులు మొద లగువానిని జూపుచు శబ్దశక్తిమూలధ్వని మతమును నిరాకరించుచున్నది. తృతీయవిమర్శనము, ధ్వన్యాలోకము చూపిన యనేకధ్వన్యుదాహరణములను విమర్శించుచు వాని ననుమానపక్షమున సమన్వ యించుచు, విభావానుభావవ్యభిచారిభావప్రతీతి రసాదిప్రతీతికి సాధన మనియు,

---

1. కిఞ్చ, కావ్యస్య స్వరూపం వ్యుత్పాదయితుకామేన మతిమతా.... తదనాఖ్యాయైవ తయోఃప్రధానేతరభావకల్పనేన ప్రకారద్వయ ముక్తం తద ప్రయోజక మేవ— వ్యక్తి. పుట. 32.

తాదృశరసప్రతీతి యనుమానమున నంతర్భూత మగుచున్న దనియు నిరూపించు చున్నది. దీనినిబట్టి యిది యనుమానమతము నుద్ధరింప సమకట్టి ధ్వనిమత మును నిరసించినట్లు విశద మగును. కాని, దీనికి వ్యక్తివివేకవిచార మనుపేర వ్యాఖ్య నిర్మించిన రాజానకరుయ్యకుఁడు[1]. మూలకర్తమతమునెడ ననాదరము చూపుచు ధ్వనిమతమునే యాదరించియున్నాఁడు. దీనినిబట్టి ధ్వన్యనుమానవాద ములు పరస్పరవిరుద్ధములై యాకాలమున విజృంభించె నని తెలియఁగలదు. దీని తరువాత —

క్షేమేంద్రుఁడు (క్రీ గం౨ం–గంలం) అలంకారశాస్త్రమునకు సంబం ధించిన యౌచిత్యవిచారచర్చ, కవికంఠాభరణము, అనెడిరెండు గ్రంథములు నిర్మిం చెను గాని, అవి విశేషవ్యాప్తిని గాంచలేదు. 'అట్లని యవి యనాదరణీయములు కావు. కావ్యమున కౌచిత్యమే జీవిత మనెడి నూతనమతము లేవనెత్తి[2]. గుణా లంకారరసాద్యౌచిత్యముల లక్షణములు నిర్వచించి వానికిఁ బూర్వమహాకవుల గ్రంథములనుండి యుదాహరణములు చూపుచు నితఁడు రచియించిన యౌచిత్య విచారచర్చ మృదుమధుర భాషానిబద్ధమై సహృదయరంజకముగా నున్న దని, యిది కావ్యమాలలోఁ బ్రకటిత మైనపిదప విద్వాంసు లందఱును దీనిని బ్రశం సించుట మన మెఱుఁగుదుము. కాశ్మీరదేశీయుఁడగు నీమహాకవి సుమారు నలువది గ్రంథములు రచియించి, అవంతివర్మ యాస్థానము నలంకరించినవాఁడని యిందలి కడపటి శ్లోకమువల్లఁ దెలియుచున్నది[3]. ఇందలి లక్షణశ్లోకము లన్నియుఁ గలసి ముప్పదియైదే కాని, ఇవి చక్కని యౌచిత్యవిచారము గావించిన వనుట స్పష్టము. ఇందలి యొక యవతారికా శ్లోకములోని "కృత్వాపి కావ్యాలంకారాం క్షేమేంద్రఃకవికర్ణికామ్" అనుమాటనుబట్టి యితఁడు కవికర్ణిక యను మఱియొక యాలంకారిక గ్రంథముగూడ రచియించె నని తెలియుచున్నది గాని, అది కనఁబడదు. కవికంఠా భరణముగూడ నేఁబదియైదు శ్లోకముల చిన్న గ్రంథమే కాని, అందలి—

---

1. వ్యాఖ్యాతపేరు లేకుండ ననంతశయనమున నసమగ్రముగా ముద్రితమైన యిది రుయ్యక కృతమే యని కాణేపండితుఁడు సమర్థించెను. చూ. సా ద. పీఠిక.

2. అలఙ్కారా స్త్వలఙ్కారా గుణా పవ గుణాఃసదా,
   ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్. ఔచి. 5 శ్లో.

3. ....తస్యశ్రీమదనన్తరాజనృపతేః కాలే కిలాయం కృతఃం.

"అతాత్పికవేః కవిత్వాప్తిః, శిక్షా పాత్పగిరః కవేః,
చమత్కృతిశ్చ శిక్షాప్తా, గుణదోషోద్గతి స్తతః,
పఠాచ్చ పరిచయపాత్పిత్తి, రిత్యేతే పఞ్చసన్ధయః"

అను శ్లోకమునుబట్టి పై యెదు విధములె న సంధులు విశదీకరింపఁబడిన వని తెలియనగును. తరువాత నప్పటికి నిప్పటికిఁ గూడ గణింపఁదగిన మహాగ్రంథము—

కావ్యప్రకాశము. దీని కర్తయగు మమ్మటుఁడు కాశ్మీరదేశీయుఁడు జైయట పుత్రుఁడు. క్రీ. ౧౦౭౦-౧౧౪౦ నడుమవాఁడు. ఇతఁడు దశమోల్లాసమునందు దాత్తాలంకారమునకు భోజరాజవర్ణనము గల "ముక్తాః కేళివిహారసూత్ర గళితాః" ఇత్యాదిశ్లోక ముదాహరించుటచేతను, క్రీ. ౧౧౬౦ లో, మాణిక్యచంద్రుఁ డీతని యాకృతికి వ్యాఖ్య వ్రాయుట చేతను బైకాలము విశ్వసనీయ మగుచున్నది.

అలంకార శాస్త్రమున కీకృతి యుత్తమాలంకారమై వేదమునకు సాయణ భాష్యమువలెను, వ్యాకరణమునకు మహాభాష్యమువలెను, బ్రహ్మసూత్రములకు శంకరభాష్యమువలెను జగత్ప్రసిద్ధి గాంచినది. ఈప్రకాశ మాకాలమున సాహిత్య జిజ్ఞాసువుల సందేహాంధకార మణఁచుటయే గాక, సాహితీచణులగు విద్వాంసుల హృదయముల నాకర్షించి వ్యాఖ్యానములను గాంచినట్లుగా—

"కావ్యప్రకాశస్య కృతాగృహే గృహే, టీకా తథాప్యేషతథైవ దుర్గమః"

అనెడియొక వ్యాఖ్యాత మాటవల్లనే తెలియుచున్నది. దీనికిఁ బూర్వమింతకు మున్ను మనము పరిశీలించిన గ్రంథము లనేకము లుత్పన్నము లైనను, ఇది వాని నన్నిటిని జూచియే యుదయించినను, ఇది తల యెత్తిన పిదప నవి యన్నియు దివటీదగ్గఱ దీపము లైనవి. ఇందు, 'కావ్యం యశసే ఽర్థకృతే' ఇత్యాదిగాఁ గావ్యప్రయోజనములతోడి యుత్తమమధ్యమాధమ కావ్యములు, వాచ్యలక్ష్య వ్యంగ్యాదులు, విభావాది భావములు. శబ్దార్థ చిత్రములు, పదవాక్యార్థములు, రసము, మాధుర్యాదిగుణములు, శబ్దార్థాలంకారములు, ఇవి యవి యననేల? రూపకలక్షణములు దక్కఁ దక్కినయెల్లసాహిత్యవిషయముల లక్షణములును సరసముగాఁ బరిష్కరింపఁబడినవి. ఇందలి పదియుల్లాసములలోను గడపటిది పెద్దది. అర్థాలంకారములను నిరూపించుదానిలోఁ బరికరాలంకారమువఱకే మమ్మటా చార్యుఁడు రచించె ననియుఁ దక్కిన వ్యాజోక్తలంకారాది గ్రంథశేష మల్లట

సూరి పూరించె ననియు, దీనివ్యాఖ్యలలో నిదర్శనాఖ్యవాఖ్య నిర్మించిన యానందకవి చెప్పిన యీ క్రింది శ్లోకమువల్లఁ దెలియనయ్యెడి.

"కృతః శ్రీమమ్మటాచార్యవర్య్యైః పరికరావధిః,
పరిబద్ధః పూరిత శ్శేషో విధా యాల్లటసూరిణా"

కాని, ముద్రితములైన సాహిత్యచూడామణి సంప్రదాయ ప్రకాశిన్యాదులలోఁ బైవిషయము కనరాదు. ఈమాట యీవ్యాఖ్యాతలకుఁ దెలియదో, కాక. ఈస్వల్పగ్రంథ మల్లటసూరికృత మనకపోయిన నేమి యని యూరకుండిరో! ఏమైనను, ఆనంధకవి యసత్యము చెప్పె ననుట సముచితము కాదు కావున మమ్మటాచార్యులు కావ్యప్రకాశము సమాప్తి నొందుచున్న కాలమున స్వర్గ మలంకరించియుందు రని మాత్ర మూహింపనగును.

ఈమహాపురుషుఁడు తనగ్రంథమున లక్ష్యములుగా నుదాహరించిన శ్లోకములు సుమా రాఱువంద లుండును. ఇవి యన్నియుఁగాళిదాసాది పూర్వ మహాకవుల కావ్యములలోనివి. ఇతఁడు పూర్వాలంకారికులమతములను నిష్పక్షపాత బుద్ధితో విమర్శించిన స్వతంత్రుఁడు. పూర్వాలంకారగ్రంథముల నెల్లఁ గూలంకషముగా సవిమర్శముగాఁ జదివినమనీషి. మహాకవుల కావ్యములలోని మంచిచెడ్డ లేర్పఱిచిన కవిరాజహంస. అట్టి యితని కృతి లోకోత్తరమై పఠనపాఠవ్యవహారమునఁ బ్రపంచమంతట వ్యాపించిన దన్న నాశ్చర్యమేమి? దీనికి క్రీ. ౧౧౫౦ ప్రాంతమందలి మాణిక్యచంద్రుఁడు మొదలుగా, క్రీ. ౧౮౦౦ ప్రాంతమందలి శ్రీనివాస పండితుని వఱకును, అలంకారశాస్త్రనిష్ణాతులగు సుమారు డెబ్బదిమంది విద్వాంసులు వ్యాఖ్యలు నిర్మించినా రనుటకంటె దీని మహిమను దీనివ్యాప్తిని వేఱుగా వర్ణింపనక్కఱలేదు. ఇఁక దీని తరువాత గణింపఁదగినది—

అలంకారసర్వస్వము. ఏతత్కర్తయుఁ గాశ్మీరదేశ పండితుఁడు,నగురాజానక రుయ్యకుఁడు[1] ౧౧౭౦–౧౧౯౦ నడుమ సారస్వతసేవ సలిపినయుత్తమాలంకారికుఁడు. ఇతఁడు, కావ్యప్రకాశసంకేతవ్యాఖ్య–వ్యక్తివివేకవ్యాఖ్య – అలంకారానుసారిణి–సాహిత్యమీమాంస– నాటకమీమాంస– బృహతి– అలంకారమంజరి–అలంకారవార్తికము–సహృదయలీల– మఱితొమ్మిదిసాహిత్యవిషయకగ్రంథములు నిర్మించెను. వీనిలో సర్వస్వతంత్రమై సహృదయహృదయంగమమై వన్నె గాంచిన దలంకారసర్వస్వ మనుట పునరుక్తము. ఈపేర నలంకారశేఖరకర్త యైన కేశవ

---

1. రత్నాపణకారాదు లితనిని 'రుచక' నామమున వ్యవహరించిరి.

మిశ్రుఁడును, పేళ్ళు తెలియని మఱియిద్దఱును గ్రంథములు రచియించి రని తెలియుచున్నది గాని[1] లోకమున వ్యాపించిన యలంకారసర్వస్వ మిదియే. ఇందు భామహ రుద్రటాదులమతము లుద్ఘాటింపఁబడినవి. ఇది ధ్వనిమతమును సమర్థించినది. పునరుక్తవదాభాసాది శబ్దాలంకారములకును, ఉపమాద్యర్థాలంకారములకును లక్షణములు నిర్వచించుచు, పరిణామాదు లగుకొన్ని యలంకారములకుఁ గావ్య ప్రకాశమును మించి చక్కని వివరణము చూపుచు, అందు లేనివిచిత్రవికల్పా లంకారములను గ్రొత్తగాఁ జేర్చుచు, అలంకారసర్వస్వ మనునామమును సార్థకము గావించుకొన్నది. దీనికి, జయరథుఁడు సముద్రబంధుఁడు విద్యాచక్రవర్తి యను వారు క్రమముగా విమర్శిని శబ్దనిబంధనము సంజీవని యనువ్యాఖ్యలు నిర్మించి దీనిమహిమ నింకను విస్తరింపఁ జేసియున్నారు.

ఇది సూత్రము వృత్తి ఉదాహరణము, అని త్రివిధముగా నున్నది. ఇందు, అలంకారసూత్రములు మాత్రమే రుయ్యకుఁడు నిర్మించె ననియు, ఉదాహరణ సహిత మైనవృత్తి నలంకారసర్వస్వ మనుపేర రుయ్యకశిష్యుఁ డగుమంఖుకపండితుఁడు నిర్మించె ననియు, అనంతశయనముద్రిత గ్రంథాద్యన్తశ్లోకముల నిట్లు తెలియుచున్నది.

నమస్కృత్య పరాం వాచం దేవీం త్రివిధవిగ్రహామ్,
గుర్వలఙ్కారసూత్రాణాం వృత్త్యా తాత్పర్య ముచ్యతే,[2].
ఇతి మఙ్ఖుకో వితేనే కాశ్మీరక్షితిపసాన్ధివిగ్రహికః,
సుకవిముఖాలఙ్కారం త దిద మలఙ్కారసర్వస్వమ్"

మఱియు నీయనంతశయనప్రతి యందే ముద్రితమైన శబ్దనిబంధనవ్యాఖ్యావతారికలో సముద్రబంధుఁడు, మంఖుకోపజ్ఞమైన యలంకారసర్వస్వమునకుఁ దాను నిబంధనవ్యాఖ్య నిర్మించినట్లు చెప్పియున్నాఁడు[3]. కాని, "గుర్వలంకారసూత్రాణా"

---

1. చూ. పి. వి. కాణేగారి సా, ద. పీఠిక.
2. కొన్ని వ్రాతప్రతులలో 'నిజాలఙ్కారసూత్రాణా' మని యున్న ట్లీగ్రంథమే చెప్పుచున్నది.
3. కదాచి న్మంఖుకోపజ్ఞం కావ్యాలఙ్కారలక్షణమ్....
గంభీరం న స్తితీర్షూణాం మంఖుకగ్రన్థసాగరమ్....
బుధపరిషదలఙ్కారో వ్యాఖ్యా దలఙ్కారసర్వస్వమ్....

మనుపదమునకు వ్యాఖ్య వ్రాయునపుడు మంఖుకగురు వైసరుయ్యకుఁ డనెడి యర్థము వ్రాయలేదు. నిజముగాఁ బైపాఠము మంఖుకునిదే యైనచో, అతఁడు గురుశబ్దమును రుయ్యకపరముఁగానే ప్రయోగించి యుండు ననుట నిరాక్షేపము. క్రీ. ౧౩౦౦ ప్రాంతమువాఁడైన యాసముద్రబంధుఁడు రుయ్యకునికి సుమారు నూటయేఁబదియేండ్ల తరువాతివాఁడు. క్రీ. ౧౨౨౦ ప్రాంతమువాఁడైన జయరథుఁడు, అలంకారసర్వస్వవిమర్శినీవ్యాఖ్యలో సూత్రములు వృత్తియుఁ గూడ రుయ్యకునివనియే తెలిపియున్నాఁడు. రత్నాపణకర్త యగు కుమారస్వామి రెండు మూఁడుచోట్ల "తదుక్తం రుచకేన" ఆనుచు సర్వస్వవృత్తిలోని మాటలు గ్రహించి యున్నాఁడు. అట్లు జయరథుఁడును ఇట్లర్వాచీనులుగూడ సూత్రవృత్తులు రెండును రుయ్యకుని వని చెప్పుచుండ, సముద్రబంధునివ్యాఖ్యతోడి ప్రతులలో మాత్రము కనవచ్చెడి గుర్వలంకారేతిపాఠ మర్వాచీనలేఖకకల్పిత మనియు, పెక్కువ్రాతప్రతులం దున్నట్లు కావ్యమాలాముద్రితప్రతిలో నున్న 'నిజాలఙ్కార సూత్రాణా' మనుపాఠమే సరి యైన దనియుఁ బాఠకలోకమునకుఁ దోఁచక పోదు. అయినను, రెండుపక్షములకుఁ గూడ గ్రంథస్థవాక్యములు ప్రమాణ మగుటంజేసి యీవిషయము విమర్శకులకు సందిగ్ధముగానే యున్నది. కాశ్మీరరాజగు జయసింహుని యాస్థానమున సంధివిగ్రహమంత్రియైన మంఖుకుఁడు నిర్మించిన శ్రీకంఠచరితములోని కొన్నిశ్లోకములు వృత్తిలో నుదాహరింపఁబడి కనవచ్చుట సముద్రబంధునిమాటకుఁ గొంతయూఁత యిచ్చి యీసందేహమునకుఁ గారణ మైనను, నిజాలంకారేతిపాఠ మున్న పెక్కువ్రాతప్రతులును జయరథాదులును జెప్పెడు మాటలనుబట్టి వృత్తికూడ రుయ్యకుఁడే నిర్మించె ననఁదగి యున్నది. ఇట్లే మంఖుక పక్షమును గొందఱు సమర్థింపఁజూచినను, వృత్తిలోని ప్రతివాక్యము గూడ గురుముఖమున వచ్చినట్లే శిష్యుఁడు వ్రాసె నని యంగీకరింపక తప్పదు కావున, ఆపక్షమునఁ గూడ రుయ్యకుఁడే వృత్తి నిర్మించె నన వచ్చును. లేకున్న సూత్రముల గూఢార్థము గురువు చెప్పకుండ శిష్యుని కెట్లు తెలియును? ఇంతకును అల్పసంఖ్యాకములు బహ్వర్థభూయిష్ఠములు సాహిత్యసర్వంకషములు నైన ౨౨౪ సూత్రములకు, వామనాచార్యుఁడు తనసూత్రములకు వృత్తి రచియించినట్లే రుయ్యకుఁడు గూడ రచియించె ననియు, ఆ ట్లతఁడే రచింపకున్న నిట్టివృత్తి పుట్టియుండ దనియు గోచరించుచుండ వృత్తికర్తృత్వమున కాశంక యేల? తరువాత క్రీ. ౧౧౨౩–౧౧౫౬ లోని జైనపండితుఁ డగువాగ్భటునివాగ్భటా లంకార మైదు పరిచ్ఛేదముల విలసిల్లుచు, కవిత్వమూల మైనప్రతిభ, సంస్కృతప్రాకృతాపభ్రంశభూతభాషామయకావ్యశరీరములు, కావ్యగుణములు, అలంకారములు, రస

ములు మొద లగువిషయములను జక్కఁగా విశదీకరించినది. క్రీ. పదుమూఁడవ శతాబ్దిలో, సూత్రవృత్త్యాత్మక మైన కావ్యానుశాసన మనెడియైదధ్యాయముల కావ్యాలంకారరసాదిలక్షణము నిర్మించిన వాగ్భటుఁడు నేమి కుమారపుత్రుఁడు. అతఁడు వేఱు. మనవాగ్భటాలంకారకర్త సోమపుత్రుఁడు. ఇతనికృతికి, ఆదినాథుఁడు జినవర్ధనుఁడు మొదలుగా నెనమండుగురు వ్యాఖ్యానములు నిర్మించి రనుటయే దీని వ్యాప్తిని దెలుపును. క్రీ. ౧౦౮౮-౧౧౭౨ లోని హేమచంద్రుఁ డెనిమిదధ్యాయ ముల సూత్రాత్మకమైన కావ్యానుశాసనము నిర్మించెను. కాని, ఇది, రాజశేఖర మమ్మటానందవర్ధనాదుల కృతులనుండి పెక్కువిషయములు సేకరించు కొన్నది. క్రీ. ౧౩౦౦ ప్రాంతమందలి జయదేవుని చంద్రాలోకము లోకమున మిక్కిలి వ్యాప్తి కెక్కిన చక్కని గ్రంథము. శ్లోకాత్మకమైన యిందలి లక్షణములు లక్ష్యములుగూడ సుగమములై పాఠకలోకరంజకము లైన వనుట విదితము. క్రీ. ౧౫౫౦-౧౬౨౦ లోని యాలంకారిక శేఖరుడైన యప్పయదీక్షితు లితనిశ్లోకముల నెక్కువగా స్వీకరించి కువలయానందము రచియించిన ట్లీ క్రిందిశ్లోకము చెప్పుచున్నది.

"యేషాం చంద్రాలోకే దృశ్యన్తే లక్ష్యలక్షణశ్లోకాః,
ప్రాయస్త ఏవ తేషా మితరేషా మభినవా విరచ్యన్తే"

క్రీ. ౧౩౧౫ ప్రాంతమందలి విద్యాధరపండితుఁ డెనిమిది యున్మేషములగ్రంథ మగునేకావళి నిర్మించెను. కారికాత్మకమైన యీకృతికి వృత్తియు నుదాహరణ శ్లోకములు గూడ నితఁడే నిర్మించియున్నాఁడు. ఉత్కలదేశీయుడైన యితఁడు, కేసరి నరసింహుఁడు లేక ప్రతాపనరసింహుఁడు పోషకుఁడుగా నీకృతి నిర్మించెనని యీ క్రింది శ్లోకమునుబట్టి త్రివేది పండితుఁ డూహించెను.

"ఏష విద్యాధర స్తేషు కాంతాసమ్మిత లక్షణమ్,
కరోమి నరసింహస్య చాటుశ్లోకా నుదాహరన్"

దీనికి జగద్విఖ్యాతుఁడగు మల్లినాథుఁడు తరల యనుపేర వ్యాఖ్య నిర్మించి వన్నెదెచ్చెను.

క్రీ. ౧౩౨౦ ప్రాంతమువాఁడును విదేహదేశీయుఁడును గణేశ్వర పుత్రుఁడు నగు భానుదత్తుఁడు తొలుత నాయికానాయక భేదలక్షణ మగు రసమంజరి నిర్మించి పిదప నెనిమిదితరంగములతోడిరసతరంగిణి రచియించెను. వివిధరసవిషయములను గరతలామలకము గావించునిది మనోహరమైన శైలి నొప్పుచున్నది. క్రీ. ౧౩౨౩

లో, ఏకశిలానగరపాలకుఁడుగా నున్న కాకతిప్రభువైన ప్రతాపరుద్ర భూపాలుని కంకితముగా నిర్మింపఁబడిన ప్రతాపరుద్ర యశోభూషణము, లేక ప్రతాపరుద్రీయ మనెడి మహాలక్షణగ్రంథ మర్వాచీనకృతు లన్నిటిలో మేటియై జగద్వ్యాప్త మైనది. దీనికర్త విద్యానాథ పండితుఁడు. ఇతని యశఃకాయము శాశ్వతము గావించుట కిది చాలును, ఇది సర్వవిధములఁ గావ్యప్రకాశము ననుకరించినను, నాటక ప్రకరణ మధికముగా వెలసిన యీ గ్రంథము పాఠకుల కుత్సాహము పుట్టించుచు హృదయరంజకమైన శైలి విరాజిల్లుచు సర్వాంగసౌష్ఠవముతో వెలయుచున్నది. తొమ్మిది ప్రకరణములతోడి యీలక్షణమునఁ గావ్యనాటక దోషగుణ శబ్దార్థాలంకార నాయకాది లక్షణములు సలక్ష్యములుగా నితర గ్రంథములందు వలెనే నిరూపింపఁబడినవి గాని, పద్ధతి మిక్కిలిసుగమమగుటయే యిందలి విశేషము. దీనికి జగత్ప్రసిద్ధమల్లినాథసూరి పుత్రుఁడును, పెద్దయార్యుని తమ్ముఁడును విఖ్యాతపండితుఁడు నగు కుమారస్వామియజ్వ రత్నాపణమను వ్యాఖ్యను కీ॥. పదియేనవశతాబ్దిలో రచియించెను. దీనితోడి మూలము భరతఖండమంతట నేఁటికి గూడఁ గీర్తిడించుచుండ నిఁక నీ కృతుల యోగ్యత వేఱుగా వర్ణింపనేల? కాని విద్యానాథుని యుద్దేశముం దెల్పు నవతారికలోని రెండుశ్లోకములు మాత్ర మిం దుదాహరింతును.

"రసపరిధానా శ్శబ్దార్థ గుణాలఙ్కారవృత్తయః,
రీతయ శ్చేయతీ శాస్త్ర ప్రమేయం కావ్యపద్ధతిః
యద్య ప్యసౌ ప్రబన్ధేషు పారిచాం సాధు నిరూపితా,
తథా ప్యస్యా స్సమం నేతు ర్నోదాహరణ మాదృతమ్,"

ఇట్టి యుత్తమములైన మూలవ్యాఖ్యానముల కర్త లిద్దఱుగూడ నాంధ్రులగుట యొక విశేషము. ఇఁక దక్షిణహిందూ దేశమున కలంకార మయిన యీకృతి కీడగుచుఁ గొంచెము తరువాత ననఁగా, కీ॥. శ॥ం ప్రాంతమున నుత్తర హిందూ దేశమునం దుదయించిన సాహిత్య దర్పణము ప్రశంసనీయము. దీనికర్త విశ్వనాథ కవిరాజు. ఉత్కలదేశీయుఁడనియుఁ బార్శ్వంగదేశీయుఁడనియుఁ దలంపఁబడు నీకవిరాజు పదునెనిమిదిభాష లెఱిఁగినట్లును (ఒకానొక కళింగభూపాలునిమంత్రియై) సాంధివిగ్రహిక మహాపాత్ర బిరుదాంకితుఁడైనట్లును, పరిచ్ఛేదాదిగద్యములు దెల్పు చున్నవి. పదిపరిచ్ఛేదముల యీ మహాగ్రంథమునఁ గావ్యశబ్దార్థములకు గుణాదుల వ్యుత్పత్తి రస భావ ద్విదాలంకారాది సకలసాహిత్య విషయములు ప్రతిపాదింపఁబడినవి. దేశమునఁ జక్కఁగా వ్యాపించిన యిదియు నలంకారశాస్త్రమునఁ బ్రామాణ్యము గాంచినది.

V.R. NARLA MEMORIAL LIBRARY D. NO. ADDANKI

వేంకటగిరి సంస్థానరాజుల మూలపురుషుఁడును రేచర్లగోత్రసంజాతుఁడును, అన్నమాంబానంతులపుత్రుఁడును, రాజాచలము రాజధానిగా వింధ్యశ్రీశైల మధ్యభాగ మేలినవాఁడు నగుసింగభూపాలుఁడు క్రీ. ౧౪౦౮–౧౪౨౮ నడుమ రసార్ణవసుధాకర మనెడిమూఁడువిలాసముల గ్రంథము నిర్మించెను. భరతకోహలదత్తిలాదులు నిర్మించిన నాట్యశాస్త్రము లతిగభీరము లగుటచేతను, వాని నెఱిఁగినవారు తక్కువగుటచేతను నాట్యసంప్రదాయము విచ్ఛిన్న మగుటచేతను, అపరిస్ఫుటముగా నున్ననాట్యపద్ధతిని జక్కఁబఱచుటకై తా నీగ్రంథము రచియించినట్లు రాజకవి యవతారికలోఁ జెప్పియున్నాఁడు. కాని, ఈగ్రంథము పెక్కువిధముల దశరూపకము ననుకరించి యనుసరించి విస్తరిల్లిన దని యీరెంటిని బోల్చి చదివినవారికిఁ దెలియక పోదు. అయినను, సరసముగా లేక పోలేదు కాని, దీనికి విశేషవ్యాప్తిమాత్రము రాలేదు. దీనివలెనే మహారాజాధిరాజ ధర్మ్మరాత్మజ శ్రీ మదల్లరాజప్రణీతమైన రసరత్నదీపిక భీమేశ్వరభట్టవిరచితమైన రససర్వస్వము మొదలుగా నేఁబదిగ్రంథములు రసవిషయమున నుద్భవించినట్లు తెలియుచున్నది కాని అవి ముద్రితములు గాక మూలలఁ బడియున్నవి. ఇట్లు శాఖోపశాఖలుగా వెలసినరసగ్రంథములలో నర్వాచీన మయ్యు నగ్రగణ్య మైనది—

రసగంగాధరము. కాశీనవద్వీపాదివిద్యాస్థానములందు శబ్దతర్క మీమాంసాదిశాస్త్రములు పఠించి మనదేశమునకుఁ బేరు తెచ్చినవిద్వాంసు లనేకులు కలరు కాని వారిలోఁ దమయభిమానశాస్త్రముల గ్రంథములు నిర్మించి యాంధ్రదేశమునకు విఖ్యాతి తెచ్చినవారు కొందఱు మాత్రమే. అందును, సకలశాస్త్రపారదృశ్వయై సాహితీసార్వభౌముఁడై కవిశేఖరుఁడై విమర్శకాగ్రణియై పండితరాజబిరుదమే పేరుగా జగద్విఖ్యాతి గాంచిన జగన్నాధపండితునివంటి విద్వత్కవీంద్రుఁ డాంధ్రులలోనే కాదు, ఇతరదేశీయులలోఁ గూడ లేఁడనుట యతిశయోక్తి కాదు. అటు వైయాకరణశిరోమణి యగు భట్టోజీదీక్షితుల మనోరమను, ఇటు సకలశాస్త్రనిధి యగునప్పయదీక్షితుల చిత్రమీమాంసను విమర్శించి సమకాలిక పండితోత్తములమెప్పు గడించిన యీవిద్వల్లోకవంద్యుని రసగంగాధరమణి సాహిత్యసారస్వతమును దివ్యతేజస్సులఁ బ్రకాశింపఁజేయుచు 'నభూతో న భవిష్యతి' యనునార్యోక్తి నన్వర్థముఁ జేయుచున్నది.

జ్ఞానేంద్రభిక్షు మహేంద్ర ఖండదేవ వీరేశ్వర పండితులశిష్యుఁడును; దనతండ్రియు నయిన ఉపద్రష్ట పేరుభట్టునొద్ద సకలవిద్య లభ్యసించిన యతఁడు నైన యీకవీంద్రుఁడు క్రీ. ౧౬౮౦–౧౭౬౦ నడుమవాఁడై ఢిల్లీపాదుషాలయాస్థాన

కవియై శహజాను ఫాదుషావల్ల బండితరాజబిరుద మందినవాడై భామినీవిలాసాది బహుగ్రంథములు రచియించి, చరమవయస్సులో దీనిని రచియింప నారంభించుట చేత గాబోలు నిది రెండవయాననము సమాప్తినొందు సమయమున నాగిపోయినది. ఇది పంచానన గ్రంథమనియు దక్కిన గ్రంథము నష్టమైన దనియు నొకకిం వదంతి కలదు గాని నేటికిని దక్కిన గ్రంథము లభింపలేదు. పండితరాజు శిష్యుడైన నాగేశభట్టు దీనికి రచియించిన గురుమర్మప్రకాశవ్యాఖ్య గూడ నింతే లభించుట చేతను, వ్రాతప్రతులలో కేవలము మూలము, మూలముతోడివ్యాఖ్యయు గూడ నింతవఱకే కనవచ్చుటచేతను, దీనిని బ్రకటించినవారిలో నొకరగు మహామహోపాధ్యాయగంగాధరశాస్త్రిగారుకూడ గొంచెము తక్కువగా ద్వితీయాననమువఱకే పండితరాజీగ్రంథము రచియించె నని భావించియున్నారు. ఇతడు తరువాతి గ్రంథము నిర్మింప కున్న నంతగా విచారింప బనిలేదు గాని, నిజముగా నిర్మించి యున్నచో నది నష్ట మగుట యలంకారశాస్త్రమునకు దీఱనిలోపమే యని పరితపింపక తప్పదు.

ఇది రసగంగాధర మైనను, ఇందు రస మొక్కటే ప్రధాన విషయము కాదు. ముద్రితమైన సుమారేడువందలపుటలలో బ్రథమాననము నూటడెబ్బది పుటలలోను గనవచ్చుకావ్యశబ్దగుణధ్వనివిభావాదులలో రసవిషయ మెక్కువగా జర్చింపబడినది. ద్వితీయాననమున వ్యంజనాలక్షణాభిధాస్వరూపములు తద్భేదములు ఉపమాద్యర్థాలంకారములు నిర్వచింపబడినవి. పూర్వోక్తవిషయములు పరిశీలించుసందర్భములందు పూర్వాచార్యులైన యానందవర్ధనమమ్మటరుయ్యకాదులమతములు నిర్దాక్షిణ్యముగా విమర్శింపబడినవి. "అదోషౌ సగుణౌ సాలఙ్కారౌ శబ్దార్థౌ కావ్య" మ్మనెడిపాఠీనుల కావ్యలక్షణ మెత్తుకొని విమర్శించుచు, కావ్యము పైకి బఠింపబడునది. అర్థము దానినుండి తెలిసికొనబడునది. కావున శబ్దార్థములు రెండును గావ్య మనుట పొసగ దని యాక్షేపించుచు, పెద్దచర్చ యొనర్చి 'రమణీయార్థప్రతిపాదక శ్శబ్దః కావ్య' మ్మనెడిస్వలక్షణము సిద్ధాంతీకరించు నీపండితరాజు గ్రంథారంభమే యితని ప్రతిభావిశేషముతోడి శాస్త్రరచనా ప్రాగల్భ్యమును జాటుచున్నది. మఱియు, 'విభావానుభావవ్యభిచారిసంయోగాద్రసనిష్పత్తిః' అను భరతమునిసూత్రము మూలముగా బ్రాచీనాలంకారికులు గావించిన యెనిమిదివిధములగు రసనిర్వచనముల నాశంకించి పరామర్శించి, విభావాదులలో నొక్కొక్కటి నియతరసవ్యంజకము కాదని యాక్షేపించి, పరమాహ్లాదమున కవినాభావియై ప్రతీయమాన మగురసము రమణీయత నావహించు ననుట నిర్వివాద మనుసిద్ధాంతమును బురస్కరించుకొని "రసో వై సః రసగ్ హ్యే

వాయం లబ్ధ్వా ఒఒనన్దీ భవతి" అను శ్రుతిని ప్రమాణము గావించుకొని, భగ్న వరణచిద్రూప మైనరత్యాదిస్థాయియే రస మను స్వమత మావిష్కరించుపట్టున నితఁడు గావించిన పరిశీలన మద్భుతానందదాయక మగుచున్నది.

రసమును, అందు విశేషించి నాట్యరసమును గూర్చి విశేషచర్చ గావించిన వారిలో నగ్రిముఁడు భరతముని. తరువాతివారిలో గణింపఁదగినవారు, తదనుయాయు లైనభట్టలోల్లటుఁడు శంకుకుఁడు అభినవగుప్తుఁడు ధనంజయుఁడు మమ్మటుఁడు మొదలగువారు. శారదాతనయుఁడు భావప్రకాశనమున రసవిచార మత్యంతము గావించినవాఁ డైనను, దాని కెందుచేతనో లోకమున వ్యాప్తి తక్కువ యైనది. అందు సామాన్యముగా నన్నియధికారములును, విశేషించి మొదటి మూఁడధికారములును భావరసస్వరూపనిరూపణపరములై వృద్ధభరత భరతముని వాసుక్యాదిపూర్వాచార్యులమతము లావిష్కరించుచు రసజ్ఞానమున కాధారములై వెలయుచున్న మాట సత్యము. ప్రాచీనమతము లెల్ల నుదాహరించుచుఁ దాను భరతమునిమతము ననుసరించుచున్నా నని చెప్పుచు భావరస తాదాత్మ్య మంగీకరించినయతని మతమును సంగ్రహించి మనరసగంగాధరకర్త చర్చించినట్లు కన రాదు గాని యితనిచర్చయం దతని మతముగూడ గోచరించుచునే యున్నది. అయిన నేమి? భరతముని రససూత్రవిచారణయందు పండితరాజు పైచేయి యయ్యె ననక తప్పదు. ఇందు భావప్రకాశనమునుబట్టియుఁ, దక్కిన కొన్ని గ్రంథములనుబట్టియుఁ, బ్రాచీన ప్రామాణికలాక్షణికు లొనర్చినరసనిర్వచనముల నొక్కచోఁ జేర్చిచూతము.

భరతవృద్ధుఁడు—

"యథా నానాప్రకారౌషధై ర్వ్యఞ్జనౌషధైః పాకవిశేషైశ్చ సంస్కృతాని వ్యఞ్జనాని మధురాదిరసానా మన్యతమే నాత్మనా పరిణమన్తి తద్భోక్తౄణాం మనోభి స్తాదృశా త్మతయా స్వాద్యన్తే, తథా నానాప్రకారై ర్విభావాదిభావై రభినయై స్సహ యథార్హ మభివర్ధితాః స్థాయినో భావాః సామాజికానాం మనసి రసాత్మనా పరిణమన్త స్తేషాం తాదాత్వికమనోవృత్తిభేదభిన్నా స్తత్తద్రూపేణ తై రస్యన్తే" [1].

---

1. భావప్ర—అధ్యా. 2. పు. 36, 37,

వాసుకి :—

"నానాద్ర వ్యౌషధైః పాకై ర్వ్యఞ్జనం భావ్యతే యథా,
ఏవం భావా భావయన్తి రసా నభినయై స్సహ,
ఇతి వాసుకినా ప్యుక్తో భావేభ్యో రససమ్భవః" [1].

భరతముని :—

"విభావానుభావవ్యభిచారిసంయోగా ద్రసనిష్పత్తిః"
"యథా నానావ్యఞ్జనౌషధిద్రవ్యసంయోగా ద్రసనిష్పత్తిః,
తథానానాభావోపగమాద్రసనిష్పత్తిః"
"యథాహి నానావ్యఞ్జనసంస్కృత మన్నం భుఞ్జానా
రసా నాస్వాదయన్తి సుమనసః
పురుషా హర్షాదీం శ్చాప్యధిగచ్ఛన్తి తథా నానాభావాభినయవ్యఞ్జితాన్
వాగఙ్గసత్త్వోపేతాన్స్థాయిభావా నాస్వాదయన్తి సుమనసః
ప్రేక్షకాః, తస్మా న్నాట్యరసాః—"
"యథా బీజా ద్భవే ద్వృక్షః, వృక్షా త్పుష్ప ఫలం యథా,
తథా మూలం రసా స్సర్వే తేషు భావా వ్యవస్థితాః,
న భావహీనో ఽస్తి రసః, నభావో భావవర్జితః" [2].

ఆనందవర్ధనుఁడు :—

"నహి విభానుభావవ్యభిచారిణ ఏవ రసా ఇతి కస్య చిదవగమః, అత ఏవచ విభావాదిప్రతీత్యవినాభావినీ రసాదీనాం ప్రతీతి రితి తత్ర్పతీత్యోః కార్యకారణభావేన వ్యవస్థానా త్ర్కమో ఽవశ్యం భావీ స తు లాఘవా న్నప్రకాశ్యతే ఇ త్యలక్ష్యక్రమా ఏవ సన్తో వ్యఞ్జ్యా రసాదయః"[3].

---

1. భావప్ర.అధ్యా. 2. పు. 36, 37.
2. నాట్యశా—6—71, 72, పుటలు
3. ధ్వన్యా—పుట. 183.

ధనంజయుఁడు :—

"విభావై రనుభావై శ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః,
ఆనీయమాన స్స్వాద్యత్వం స్థాయీ భావో రసః స్మృతః" [1].

మమ్మటుఁడు :—

"వ్యక్తః సతై ర్విభావాద్యైః స్థాయీ భావో రసః స్మృతః"[2].

భోజరాజు :—

"చిరం చిత్తే ఽవతిష్ఠన్తే సంబధ్యన్తే ఽనుబన్ధిభిః,
రసత్వం ప్రతిపద్యన్తే ప్రవృద్ధాః స్థాయినో ఽత్రతే" [3].

రుద్రటుఁడు :—

"విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావై రుపనీయమానః
పరిపూర్ణః స్థాయిభావో రస్యమానో రసః" [4]

రాజానకరుయ్యకుఁడు :—

"విభావానుభావవ్యభిచారిభిఃప్రకాశితోరత్యాదిశ్చిత్తవృత్తివిశేషోరసః"[5]

వాగ్భటుఁడు :—

"విభావై రనుభావై శ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః
ఆరోప్యమాణ ఉత్కర్షం స్థాయీ భావః స్మృతో రసః" [6]

---

1. దశరూ. 4. 1–, ప్రతాపరు–రసప్ర–ర సార్ణవ. 1–59
2. కావ్యప్ర–4. 5–కావ్యప్రదీ–4. 5
3. సర. కం. 5. 13–19.
4. రుద్రటా. 12–4
5. అలంకారసర్వస్వము. పుట. 208.
6. వాగ్భ. 5. 2

వాగ్భటుఁడు నేమి కుమార తనయుఁడు :—

"విభావానుభావై ర్వ్యభిచారిభి శ్చాభివ్యక్తా రతిహాస...శమాఃస్థాయినో భావాః, క్రమేణ శృఙ్గారహాస.... శాన్తానవ రసా భవన్తి"[1].

భట్టలోల్లటాది పండితుల ఉత్పత్తి పక్షమును, శంకుకమతానుసారియైన యనుమితిపక్షమును, నిరాకరించి, భరతధనంజయమమ్మటపక్షము నాదరించిన ధర్మసూరి:—

"విభావానుభావవ్యభిచారిసామగ్రీసముల్లసిత స్థాన్యా భావో రసః"[2].

దండిభామహోద్భటులు—

"రస వద్రసపేశలమ్, రసవద్దర్శితస్పష్ట శృంగారాదిరసం యథా"

అనుచు శ్వంగారాది రసవదలంకారములను బేర్కొనిరి గాని, రసనిర్వచనము గావింపలేదు. వా రలంకారప్రధానులు[3]. కాని, వారు కావ్యము రసభావసమన్వితము కావలె ననువారే,

వామనుఁడు—'దీప్తరసత్వం కాన్తిః' అనుచు శృంగారాదిరసములు కలది కాంతిగుణ మనెను గాని[4] రసమును నిర్వచింపలేదు. అతఁడు గుణప్రధానుఁడు, కావున వారికి భరతమని సూత్రములోఁ బ్రస క్తియే లేక పోయినవి. ప్రతీహారేందురా జుద్భటుని రసవదాది శ్లోకములకు వ్యాఖ్య వ్రాయుసందర్భమున, శృంగారాది నవరసములు రత్యాదినవస్థాయిభావపరిపోషాత్మకము లగుటఁ దద్రూపమున నాస్వాద్యము లగుచు, ఆస్వాదభేదనిబంధన మగు తాంత్రికమైన రసశబ్దమునఁ జెప్పఁబడుచున్న వనెను గాని స్థాయిభావము రస మనెడి యభిప్రాయము తెలుపలేదు. ఇంక—

పూర్వోదాహృతలక్షణములలో, వ్యంగ్యము రస మనెడిధ్వని లక్షణము తప్పఁ దక్కినవన్నియు భరతమునిసూత్రము నాశ్రయించినవనుట విదితము. కాని, ఆసూత్రమందలి సంయోగనిష్పత్తిశబ్దముల యర్థములను బూర్వలాక్షణికు లిష్టము వచ్చినట్లు విఱిచి రసస్వరూపమును బహువిధముగా నిర్వచించియున్నారు. అందు నాలుగు భేదములను మమ్మటుఁడు పరిశీలించెను. అతని వ్యక్త స్సతై' రిత్యాదిలక్ష

---

1. కావ్యా. 5.
2. సా. ర. 10
3. కా. ద. 2. 275—భా. కా. 3, 6—ఉ. కా. 4. 3. 4,
4. కా. సూ. 3. 15.

ణము విమర్శించుటతో మఱినాలుగు భేదములు చూపి పండితరాయలు పరిశీలించి యున్నారు, ఇట్లు రసనిర్వచనములు మొత్త మెనిమి దైనవి[1]. కావ్యప్రకాశరస గంగాధరాదులందు సంగ్రహముగాఁ గ్రోడీకరింపఁబడినయవి శాస్త్రఫక్కిని బ్రౌఢములు పారిభాషికపద భూయిష్ఠములు నగుట మక్కికిమక్కిగాఁ దెలిఁగించుట ప్రయోజనకారి కా దని యందలి కొన్నిటి ముఖ్యభావము తెలుపుచున్నాను. అందుకు ముందుగా, కథానాయికా నాయకాదులును, ఉద్యానమలయానిల చంద్రి కాదులును, ఆలంబనోద్దీపనభేదమున విభావము లనియు, చూపు చిఱునవ్వు మొద లయిన వనుభావము లనియు, తలఁపు మోహము మొదలయినవి వ్యభిచారిభావము లనియు, రత్యుత్సాహాదులు స్థాయిభావము లనియు, ఈవిభావాదులు శృంగార వీరాదిరసములనుబట్టి వేఱువేఱుగా నుండు ననియుఁ దెలియనగును.

విభావములు కారణముగాఁ బుట్టి, అనుభావముల మూలముగాఁ దెలియఁబడి వ్యభిచారి భావములవల్లఁ బెరిఁగి కథానాయకులైన రామాదులందును, వారి వేషములు ధరించినటుల యందును, తెలియఁబడుచున్న రత్యాదికస్థాయి భావము రస మని భట్టలోల్లటాదు లనిరి. ఇట్టివా రుత్పత్తివాదులు.

రంగస్థలమందలి నటుని జూచి, "రాముఁడే వీఁడు, రాముఁడు కాఁడు వీఁడు, రాముఁడా కాఁడాꣳ రామునివంటివాఁడు" అని పలువిధములఁ దలంచుచు, చిత్తరువు లోని గుఱ్ఱమును గుఱ్ఱ మనుకొనునట్లు రాముఁ డనుకొన్న నటునియందు నిజముగా లేకున్నను, వానియం దున్నట్లుగా ననుమానింపఁబడెడి రత్యాదిక స్థాయిభావము ద్రష్టలైన సామాజికులచే ననుభవింపఁబడుచు రస మగుచున్న దని శంకుకుఁడనెను. ఈమతము ననుసరించిన వా రనుమితివాదులు.

కావ్యపాఠకులకును నాట్యద్రష్టలకును, భావనావ్యాపారమునఁ దమ్ముఁ దాము మఱచునట్లుగా విభావాదులను బ్రత్యక్షము గావించుచు, భోగాఖ్యవ్యాపారమున నిశ్చల సమాధియం దనుభవింపఁబడెడి బ్రహ్మానందముమాడ్కి వారిచే ననుభవింపఁ బడునట్టి రత్యాదికస్థాయి రస మగు నని భట్టనాయకమతము. దీని ననుసరించినవారు భుక్తివాదులు.

పైమూఁడు మతములను జర్చించి వానియందలి లోపములనుజూచి వానికంటె నుత్తమముగా, అభివ్యక్తివాదము ప్రతిపాదించినవాఁ డభినవగుప్తుఁడు. ఇతఁడు

---

1. చూ. రసగం, పు. 48, 49.

ధ్వన్యాలోకలోచన మందును, నాట్యశాస్త్ర వ్యాఖ్యయైన యభినవభారతి యందును గూడ రసస్వరూప నిరూపణము గావించి మమ్మటాదులకు మార్గదర్శి యయ్యెను. సాహిత్యరత్నాకరకారాదు లితని మతమే యవలంబించిరి, పండితరాజు తనచర్చలో మొదట గైకొనిన దితనిమతమే. అందుచే నభివ్యక్తి వాదము బహు సమ్మతమైన దని తెలియఁ గలదు. ఇతని మతమున—

సహృదయులచిత్తముల నంటి యణఁగియున్న రత్యాదికస్థాయి, కావ్యనాట్య శ్రవణదర్శనసమయములందు విభావాదులవల్ల నుద్రిక్తమై యభివ్యక్త మగుచు, నెదుట నున్నట్లు హృదయమునఁ బ్రవేశించినట్లు సర్వాంగములఁ గౌఁగిలించినట్లు తన్మయత్వము గలిగించి తక్కినసర్వప్రపంచము మఱపునకుఁ దెచ్చుచు, వారిచే బ్రహ్మానందము మాడ్కి నాస్వాదింపఁబడెడి యలౌకిక చమత్కారకారియైన శృంగారాదికరస మగుచున్న దని ముఖ్యభావము. దీని ననుసరించినవా రభివ్యక్తి వాదులు. ధ్వనివాదము బీజముగా విస్తరించిన యీవాద మెత్తుకొని పండితరాయలు, రస చర్చలో "భగ్నావరణచిద్విశిష్ట మైన రత్యాదిస్థాయిభావము రసమని యభినవగుప్త మమ్మట భట్టాదుల మాటలవల్లఁ దెలియుచున్నది. కాని, రసోవై స ఇత్యాది శ్రుతి స్వారస్యమునుబట్టి రత్యాది స్థాయివిశిష్ట మగు భగ్నావర్ణ చిదానందమే రస మగు" నని స్వమత మావిష్కరించెను. కడపటికిఁ దేలిన యీరెంటిలో నేది యుచితతర మనువిషయ మిప్పటికి నట్లే నిర్ణీతముగాక విమర్శకుల చర్చలఁ గనిపించుచున్నది గాని, రస మానందస్వరూప మను శ్రుతిప్రమాణమును బట్టి రత్యాదిస్థాయితోఁ గూడినచిదానందమే రస మనుట యుచిత మని నాయభిప్రాయము.

ఇట్లు 'రసోవై స' ఇత్యాది శ్రుతియం దజ్ఞాతరూపమై భరతనాట్యశాస్త్రమున రూపము దాల్చిన రసము నడుమ వెడలిన యలంకారము రీతి ధ్వని మొదలగు వాని నణఁగఁద్రొక్కి కావ్యమున కాత్మ లేక జీవితమై సాహిత్య విద్యాంబుధి యందమృతముమాడ్కి నాస్వాద్య మగుచున్నది. అట్టి రసమును గూర్చియు, అలంకారములను గూర్చియు, కావ్యనాట్య స్వరూపమును గూర్చియు, క్రీ. ఆఱవ శతాబ్ది మొదలుగాఁ బందొమ్మిదవ శతాబ్దివఱకును గొప్ప విద్వాంసులు రచియించిన సాహిత్యవిద్యావిషయక గ్రంథములును వానివ్యాఖ్యలును గలసి సుమారై దాఱువంద లైన నుండు నని, అముద్రిత గ్రంథపట్టికలను బట్టి పి. వి. కాణేపండితుఁడు సమకూర్చిన గ్రంథపట్టికవల్లఁ దెలియుచుండ[1] నెన్ని యని మన మిందు పరిశీలింపఁ

---

1. చూ. 1923 బొంబాయి ముద్రణము. సాహిత్యదర్పణాంగ్లపీఠిక.

గలము? ఇం దచ్చుపడనివానిమాట య టుండ నచ్చు పడినవి సుమారొక వంద యుండును. వీనిలో(బఠనపాఠవ్యవహారము గాంచినవి నలువదియైన నుండవు. వీనిలో(బూర్వోదాహృతములవలె హృదయంగమము లైనవి మఱికొన్ని లేక పోలేదు, కాని గ్రంథవిస్తరభీతిచే నీప్రకరణమునకు స్వస్తిచెప్పుచు సాహిత్య రత్నా కరమును గూర్చి మాత్ర మించుక పర్యాలోచింతము.

క్రీ. ౧౭౦౦ ప్రాంతమందు కాశీనగరమున బహుశాస్త్రము లభ్యసించి విద్వ త్కవియై పేరుగాంచిన యాంధ్ర(డైన వారణాసి ధర్మసూరి యను మహాపండి తు(డు స్వీయము లైన యుదాహరణములతో నిర్మించిన పది తరంగముల సాహిత్య రత్నాకరము విద్వద్విదితము. ఇందు, అభిధా లక్షణా వ్యంజనా గుణ శబ్దార్థా లంకార దోష ధ్వని రసము లనువిషయములు సవిమర్శముగా నిరూపింప(బడినవి. మొదటి గ్రంథారంభ సమర్థనతరంగము గ్రంథారంభపద్ధతిని శాస్త్రీయముగా(దెలుపుచున్నది. ఆంధ్రదేశమం దుదయించిన దాదిగా(బఠనపాఠవ్యవహారమున వ్యాప్త మగుచు వచ్చుచున్న దీనిని గూర్చి విశేషించి వ్రాయుట యనావశ్యకము. ఈధర్మసూరియే సన్యసించి గోవిందానంద భగవత్పాదు(డై శంకరాచార్యుల శారీరక మీమాంసాభాష్యమునకు రత్నప్రభ యను పేర దివ్యమైన వ్యాఖ్య రచియించుటయు, అది సకలదేశముల(బ్రశంస కెక్కుటయు విదితము.

సాహిత్య రత్నాకరమునకు మందర నౌక యనెడు రెండు వ్యాఖ్య లుదయించి నవి. ఇందు వేంకటార్యుని నౌకకంటె మల్లాది లక్ష్మణసూరి మందరావ్యాఖ్య ముం దుగా ముద్రితమై దేశమున వ్యాప్తి గాంచినది.

ఇది, ఆంధ్రభవిష్యపర్వ ప్రేమతత్త్వ భవభూతి భాస నాటక
వచనాది కర్తయైన మల్లాది సూర్యనారాయణశాస్త్రి
రచియించినసంస్కృతవాఙ్మయచరిత్ర ద్వితీయ
భాగ లౌకికవాఙ్మయచరిత్రయందు
షష్ఠా ధ్యా యము

స ప్త మా ధ్యా య ము

కా వ్య ము లు

కవిశబ్దము మిక్కిలి సనాతనము. వేదములందు మంత్రద్రష్టలు లేక మంత్ర కృత్తులనెడి యర్థమును దెల్పుఋషి సూరి కవి ధీర శబ్దములు సమానార్థకములుగాఁ గనఁబడు చున్నవి. దీనిని బట్టి కవిశబ్ద మానాఁడే కలదని తెలియనయ్యెడి. 'నానృషిఃకురుతే కావ్య' మ్మను నభియుక్తోక్తియు ఋషి కానివాఁడు కావ్యకర్త (కవి) కాఁజాలఁ డనుచు ఋషికవి శబ్దములు సమానార్థకము లని బోధించు చున్నది.

విచిత్ర భావములతోడి ధర్మాంశముల తత్త్వమును జ్ఞాననేత్రమునఁ జూచుట దర్శనము. అట్లు సందర్శించినవాఁడు ఋషి. అతఁడే శాస్త్రములఁ గవి యనఁబడెను. అనఁగా అతీంద్రియ మైన ధర్మతత్త్వమును జ్ఞానదృష్టిచేఁ గనుఁగొని దాని నట్లే చెప్పినవాఁడు ఋషి లేక కవి యని మంత్రకృత్పరమైన యర్థము. దానిని బట్టి, అసాధారణ మైన యొక విచిత్రవిషయమును గనిపెట్టి దానిని జక్కఁగా వర్ణించినవాఁడు కవి యనెడి ప్రతీతి లోకమున వ్యాపించినది. అట్టిప్రతీతి కాదో దాహరణము వాల్మీకి యని భవభూతి భట్టతౌత రాజశేఖరాదులు ప్రశంసించి యున్నారు. తరువాతి వారు భారతసంహితాది కర్తలు. ఇట్లు, వారు లౌకిక కవులలోఁ జేరఁదగిన వారైనను, వారికి ఋషులనియు వారికృతుల కార్షము లనియు నాఁటి నుండి నేఁటిదనుకఁ బ్రసిద్ధి.

కవృవర్ణే–కవతే చాతుర్యే ణేతి కవిః–కవేః కర్మ కావ్యమ్–జీవద్వర్ణనా నిపుణః కవిః–ఇత్యాది నిర్వచనములను బట్టి చమత్కారకారి యైన విషయము నేర్పుతో వర్ణించినవాఁడు కవి యనియు, సహృదయ హృదయాహ్లాదకారి యైన యతని పద్యమో గద్యమో లేక మిశ్రమో యగుకృతి కావ్య మనియుఁ దెలియ నగును. లోక ప్రసిద్ధము లైన రఘువంశాది మహా కావ్యములకుఁ బూర్వము లౌకిక భాషలో నట్టికావ్యము లుదయింపలేక పోలేదు గాని యవి యిపుడు మృగ్యము లైనవి. రుద్రటాలంకార వ్యాఖ్యాత యగునమిసాధువు, సాణిని పాతాళవిజయ

కావ్యము నిర్మించినట్లును, అందు కొన్ని యపప్రయోగము లున్నట్లును జెప్పి యున్నాఁడు [1]. పాణిని కుపజాతిచ్ఛందస్సునం దభిరుచి యెక్కువ యని క్షేమేంద్రుఁ డన్నాఁడు [2]. సుభాషిత రత్నావళి కూర్చిన వల్లభదేవుఁడు పాణిని కృతము లని కొన్ని శ్లోకములు చూపియున్నాఁడు [3]. అమరకోశ వ్యాఖ్యాత యగు రాయము కుటుఁడు పాణిని జాంబవతీ పరిణయములోని దని యొక శ్లోక ముదాహరించి యున్నాఁడు [4]. సదుక్తి కర్ణామృత కర్తయగు శ్రీధరదాసు పాణిని జాంబవతీ పరిణయము రచియించి నట్లు ప్రశంసించి యున్నాఁడు [5]. వీటినిబట్టి పాణిని పై రెండు కావ్యములు నిర్మించె నన వచ్చునుగాని, వ్యాకరణ మూర్తియైన యతఁడు స్వసూత్రములకు విరుద్ధముగా–గృహ్య–అపశ్యతీ–అని ప్రయోగించి యుండఁడు కావునఁ బాతాళ విజయకర్తయైన పాణిని మఱియొకఁడై యుండునని కొందఅభిప్రాయ పడుచున్నారు. అయితే, జాంబవతీ పరిణయకర్తవై యాకరణపాణిని యే యన్న శ్రీధరదాసు సాక్ష్యము మాట యే మని మఱికొంద అడుగుచున్నారు. ఎందుకును మఱి యితర ప్రమాణములు కనరావు. ఇది యిట్లుండ, పాణిన్యాచార్యులు శిశుక్రన్దీయ యమసభీయాదికావ్య సంజ్ఞారూపములు సాధించుటయు [6]. కాత్యాయనుఁ డాఖ్యాయికాశబ్దము పేర్కొనుటయు [7]. భగవత్పతంజలి, మహాభాష్యమున 'వార రుచంకావ్య' మనుచు వararuchikృత కావ్యమును స్మరించి, వాసవదత్తా భైమరథీ సుమనోత్తరాద్యాఖ్యాయికల నుచ్చరించుటయు [8]. అందందు శ్లోకము లుదాహరించుటయు, నటులను నాట్యరంగ మందలి స్త్రీలను బేర్కొనుటయు [9]. చూడఁగా మని

---

1. తథాహి పాణినేః పాతాళవిజయే—సన్ధ్యావధూం గృహ్య కరేణ–అపశ్యతీ వత్స మి వేన్దు బిమ్బమ్—రుద్రటా. 2–8.
2. స్పృహణీయత్వ చరితం పాణినే రుపజాతిభిః, సువృత్తతిలకే, 3–30.
3. ఋద్ధస్వభావా న్యపి సంహతాని—ఉపోఢరాగేణ విలోలతారకమ్—ఐన్ద్రిం ధనుః పాణ్డుప యోధరేణ—ఇత్యాదులు.
4. పయఃపృషన్తిభిః స్పృష్టా వాన్తి వాతాః శనై శ్శనైః ఇత్యాది.
5. "స్వస్తి పాణినయే తస్మై యస్య రుద్ర ప్రసాదతః,
   ఆదౌ వ్యాకరణం కావ్య మనుజామ్బవతీజయమ్"
6. అధికృత్య కృతే గ్రన్థే—శిశుక్రన్దయమసభేన్ద్రజననాదిభ్యశ్ఛఃఁ. 4-3-87, 88.
7. లుబాఖ్యాయికాభ్యో బహుళమ్—వార్తికము.
8. యత్తేన కృతం నచ తేన ప్రోక్తం వారరుచం కావ్యమ్· మ. భా. సంపు. 2. పుట. 315
9. నటానాం స్త్రియో రఙ్గంగతా యో యః పృచ్ఛతి కస్య యూయం
   కస్య యూయ మితి తం తం తవ త వే త్యాహుఃఁ. మ.భా. సంపు. 3. పుట. 7.

త్రయ కాలములందు పద్య గద్య కావ్యములే కాక, విశేషించి పతంజలినాఁడు దృశ్య కావ్యములు గూడ నున్నట్లు విశదము కాగలదు. అయిన నేమి? అవి యన్నియు నడుగంటినవి. క్రీ. పూ. ప్రథమ శతాబ్దినుండి మాత్రమే మన మిపుడు వివక్షించు చున్న కావ్యములు దృగ్గోచర మగుచున్నవి.

కావ్య ప్రశంస

"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యఃపరనిర్వృతయే కాన్తాసమ్మితత యోపదేశయుజే"

అనుచు లాక్షణికులు కావ్యమును బ్రశంసించిరి. ఇందు, కీర్తి అర్థము అనర్థప్రతీకారము వ్యవహారజ్ఞానము పరసుఖము ఉపదేశము అనెడి యీయు ప్రయోజనములు చూపఁబడినవి. కవికిని సహృదయునికిని గావ్య మీ ప్రయోజనములను యథాయోగముగా సమకూర్చునని కావ్యప్రకాశకార మతము. వీనిలో మొదటి మూఁడును బరసుఖమును గవిపాఠకులకు సమానము లనియుఁ దక్కిన రెండును గ్రంథరచనకుఁ బూర్వము కవికిని, తరువాతఁ బాఠకునికిని గలుగు ననియు నొక వ్యాఖ్యాత విద్యాచక్రవర్తి మతము. ఇందు మొదటి మూఁడును గవికిని దరువాతి మూఁడును సహృదయునికిని సమన్వయించు నని మఱియొక వ్యాఖ్యాత భట్టగోపాలుని మతము. ఇట్టి యీషద్భేదముల కేమి? వీటినిబట్టి సాధుకావ్యరచన సత్కావ్య నిషేవణములు ధనార్జన వ్యవహార జ్ఞానపరమార్థ జ్ఞానాదిసాధనములై యైహికాముష్మికానంద హేతువు లగుచున్న వనుట నిజము. మఱియు, ప్రభుసమ్మితములై శబ్ద ప్రధానము లైన వేదములకంటెను మిత్రసమ్మితములై యర్థతాత్పర్య వంతము లైన యితిహాస పురాణాదుల కంటెను రసమున కంగమైన వ్యంజన వ్యాపారము ప్రధానముగాఁ గలది యగుట వానికంటె విలక్షణమై రమణీయ వస్తువర్ణనమున సరసతా పాదక మైన కావ్యము కాంతాసమ్మితమై రామాదులవలెఁ బ్రవర్తింపఁదగును రావణాదులవలెఁ బ్రవర్తింప రాదనుచుఁ గవిసహృదయుల కుపదేశించునది కావున సాధుకావ్యనిషేవణ మవశ్యాచరణీయ మగుటయు విదితము. ఇట్లుభయతారకము లైన కావ్యములలో—

పాఠ్యములు—వీనిని, పద్య గద్య మిశ్రభేదమునఁ ద్రివిధముగాఁ బూర్వులు విభజించిరి. కాని, ఒక్కొక్క విభాగమందును విషయాది భేదములను బట్టి యవాంతర విభాగము లెన్నేని కనుపట్టును. రామాయణ భారత భాగవతాదులలోని కథలు

గల రఘువంశ కుమారసంభవ కిరాతార్జునీయ శిశుపాలవధ నైషధాదికావ్యములు పౌరాణికము లనఁదగి యున్నవి. బృహత్కథాదులలోని కథలు గల కాదంబరీవాసవ దత్తాదులు కథా కావ్యములు. రాజావళీ రాజతరంగిణ్యాదులు చారిత్రకములు. పంచ తంత్ర హితోపదేశాదులు నైతికములు, రసికరంజన శృంగార శతకామరు శత కాదులు వైనోదికములు. మేఘసందేశ దశకుమారచరిత విశ్వగుణాదర్శాధులు కల్పిత ములు. ఆర్యాసప్తశతీగీతగోవిందాదులు దైవతములు. భట్టికావ్యప్రాసభారతాదులు లాక్షణికములు. ఇట్లు శాఖోపశాఖలుగాఁ బెరిఁగిన వానిలో ముందు—

పద్య కావ్యములు

లోక ప్రఖ్యాతినిబట్టి వీనిలో ముందు గ్రహింపఁ దగినవి పంచకావ్యములు. ఆధునిక విమర్శకు లనేకు లనేక విధములఁ గావించిన నిర్ణయములను బట్టి కాళిదాస కాలము క్రీ. పూ. ఎనిమిదవ శతాబ్ది మొదలుగా, క్రీ. పన్నెండవ శతాబ్దివఱకుఁ గల మధ్యకాలమున నూఁగులాడుచున్న మాట సత్యమేకాని, చక్కని పరిశీలనము నొనర్చిన నలుగురైదుగు రేకీభవించుట కారణముగా నది క్రీ. ప్రూ. ౫౭ అని విశ్వసింపవలసి యున్నది. లభించినంతవఱకుఁ గవులకాలము సప్రమాణముగా నాసంస్కృతకవి జీవితమునఁ దెలిపియున్నాను. కావున నిం దాచర్చ విడిచి కాలము మాత్రము సూచించు చుందును. నాయభిప్రాయము గూడఁ గాళిదాసు క్రీ. పూ. ౫౭ లోని వాఁడనియే. అందుచే నతని కావ్యత్రయమే యీ ప్రకరణమునకు శ్రీకార మగుచున్నది. భరతఖండమందే కాదు, ఖండాంతరములందును, కాళిదాస కావ్య త్రయము పేళ్ళఱిఁగనివా రుండరు. సంస్కృతభాష నభ్యసించువా రందఱును, పంచకావ్యము లని ప్రసిద్ధి కెక్కినవానిలోఁ గ్రమముగాఁ జేతఁ బట్టునవి రఘువంశ కుమార సంభవ మేఘసందేశములే. వీనిలో నేది ముందేది వెనుక యని కొందఱు చర్చింతురుగాని, వాగర్థరూప పార్వతీపరమేశ్వర స్తుతియు, అహంకార నిరాసముఁ గారణములుగా వీనిలో మొదటిది రఘువంశ మనియే నమ్మవచ్చును. ఇందుకు మఱియొక కారణము. కాళిదాసునకు వాల్మీకి మహాముని యెడఁ గల భక్తి తాత్పర్య ములు మెండు. ఇతని సత్కవిత్వమునకు మార్గదర్శక మతని రామాయణమే. ప్రసాదము మాధుర్యము వైదర్భీరీతి పాత్రపోషణ విధానము ఉపమౌచిత్యము మొదలగు సత్కవిత్వ విశేషముల యభ్యాసమునందు కాళిదాసు వాల్మీకిరామా యణ శిష్యుఁడు. ఇందు కీతని రఘువంశమం దెన్నేని యుదాహరణములు కన వచ్చును. కావున రామాయణ పారాయణమందలి తనివిదీఱ నితఁడు ముందు రఘు వంశము నిర్మించె ననుట యసంగతము కానేరదు. ఒక యుదాహరణము.

రామాయణమున సీతావివాహ ఘట్టమందలి "పతివ్రతా మహాభాగా ఛాయే వానుగతా సదా" అను శ్లోకమందలి యుపమానము గ్రహించి "ఛాయేవ తాం భూపతి రన్వగచ్ఛత్" అనుచు గాళిదాసు నందినీధేనువు ననుసరించినదిలీ పుని వర్ణించియున్నాడు. ఈ యుపమానము రామాయణమున సముచితము గాని, రఘువంశమున లింగభేదముచే ననుచిత మగుచున్న దనెడిమత మపుడు బయలు దేఱుటచే గాబోలు వామనాచార్యుడు కావ్యాలంకార సూత్రవృత్తి యందుపమా విచార సందర్భమున లౌకిక్యుపమాదులందు లింగభేదము దోషావహము కాదని సమర్థించెను [1]. రఘువంశ వ్యాఖ్యాతలలో నొకడగు చారిత్రవర్ధనుడా సమర్థన మాధారముగా గాళిదాసును సమర్థించి యున్నాడు. ఇట్టి దానిని లింగభేద మైన గణింపక యానాడు కాళిదాసు గ్రహించుటకు గారణము రామాయణ మందలి యభిరుచి గాక వే ఱేమగును. ఇట్టి సందర్భము లింకను గలవు. అయినను, రఘువంశము వాల్మీకి రామాయణమునకు సంగ్రహరూపము గాని దానినే యనుస రించినది గాని కాదు. ఇది కొన్ని సర్గలందు రామాయణకథ ననుసరించియు, మఱికొన్నిట నుత్తర రామాయణమును బరిశీలించియు; ఇంక గొన్నిట నితర పౌరాణిక కథాంశము లవలోకించియు, రఘువంశ పురుషులను నాయకులనుగా గ్రహించి, వివిధకావ్య ధర్మముల లోకహిత మగు స్వాతంత్ర్య మలవఱచుకొని సత్కావ్యరచనకు రాచబాట చూపిన మహాకావ్యము. సహృదయ రంజకము లగు పాత్రౌచిత్యరసౌచిత్యములకు బుట్టినిల్లు. గీర్వాణభాషాపిపాసువుల కమృతము. పందొమ్మిది సర్గల యీ ప్రబంధము దిలీపుడు మొదలుగా నగ్నివర్ణుని వఱకు గల యిరువది తొమ్మండుగురు సూర్యవంశ రాజుల చరిత్రములు దెలుపుచున్నది. కాళి దాసు కన్నులార గాంచి వర్ణించెనో లేక చూచిన వారివల్ల విని వర్ణించెనో కాని, యిందలి నాల్గవ సర్గలోని రఘుమహారాజు దిగ్విజయ యాత్రావర్ణనము నాటి భరత ఖండమును మనకన్నుల గట్టుచు ముద్దు లొలుకుచున్నది. పదునాల్గవ సర్గలోని సీతాపరిత్యాగవర్ణనము కటికవాని నైన గంట నీరు పెట్టించుచున్నది. నందినీ ధేనువునకు బదులుగా సింహమునకు దిలీపుడు తనదేహ మర్పింపబూనుట, ఇంద్రునితో బోరాడి రఘువు తనతండ్రి కశ్వమేధ ఫల మార్జించుట మొదలగు పెక్కు సందర్భములందు పాత్రౌచితీ సుధారసమును బాఠకులకు బంచిపెట్టు చున్నది. ఇట్టి నవరస నిధానమైన యీకావ్య మాస్వాదించిన గాని యిట్లు వర్ణించి నంత మాత్రమున దనివి తీఱునా?

---

1. లౌకిక్యాం సమాసాభిహితాయా ముపమాప్రవఙ్ఞేచ. 4.–2–24.

దీనికి భరతసేనుఁడు బృహస్పతిమిశ్రుఁడు చారిత్రవర్ధనుఁడు మొదలగు వారు రచియించిన వ్యాఖ్యలు సుమారు నలువది యని సంఖ్యామాత్రము తెలియు చున్నది. అందు కొన్ని యముద్రిత గ్రంథాలయముల నున్నట్లు కనఁబడుచున్నది. అరుణగిరి నాథుని ప్రకాశికయు, నారాయణ పండితుని వివరణమును, ఈమధ్య, అనంత పురమున ముద్రింపఁబడినవి. కాని, మహోపాధ్యాయుఁ డైన మల్లినాథ సూరి సంజీవిని పుట్టినపిదప నవి యన్నియు మటుమాయ మైనవి. కాళిదా సెక్కడి వాఁడు? ఎప్పటివాఁడు—మల్లినాథుఁ డెక్కడివాఁడు? ఎప్పటివాఁడు? కాళిదాసకావ్య సంజీవినీ వ్యాఖ్యానముల సంయోగ మేమి? ఈ రెండును గలసి జగ మెల్ల నావరించి భాషాభిమానుల హృదయమున నిల్లుగట్టుకొనుట యేమి? సెబాసు! మల్లినాథా! నిజముగా నీవ్యాఖ్య కావ్యముల పాలిటి సంజీవినియే. నిజముగా నీపే రాంధ్ర దేశమునకు దివ్యజ్యోతియే. అకవికిఁ దగిన వ్యాఖ్యాతను గన్న భాషాదేవి భాగ్యమే భాగ్యము.

పార్వతీ జననము పార్వతీ పరమేశ్వర పరిణయము కుమారస్వామి యుద్భవము తారకాసుర సంహారము మొదలగు కథాంశములను శివపద్మ పురాణముల నుండి గ్రహించిన కుమారసంభవము పదునేడు సర్గల మహాకావ్యము. ఇందు, కాళిదాసు ప్రకృతి సౌందర్య వర్ణనమందలి చాతుర్యమును బూర్తిగాఁ జూపుటయే కాక, శృంగార రసపరమావధిని జాలావఱకు మృదువుగా వ్యంగ్యప్రధానముగానే చూపించి యున్నాఁడు. కాని, శృంగారప్రియుఁడైన యితఁడు, నవనవోన్మేష యౌవనమున వ్రాయుటచేతనో, కావ్యమునఁ బార్వతీ పరమేశ్వరులు కల్పితాలంబన విభావములను బుద్ధితో లౌకిక శృంగారము మొదలంటఁ జూపు యత్నము చేతనో కాని, యిందష్టమసర్గలో సంభోగ శృంగారమును మిక్కిలి పచ్చిగా వర్ణించి యున్నాఁడు. అందలి యొకటి రెండు శ్లోకములు—

"ఊరుమూల నఖమార్గరాజిభి స్తత్ క్షణే హృతవిలోచనో హరః,
వాససః ప్రశిథిలస్య సంయమం కుర్వతీం ప్రియతమా మవారయత్"

ఇందలి శ్లోకములను బెక్కుచోట్ల రసౌచిత్యాలు కుదాహరించిన క్షేమేంద్రుఁ డీశ్లోకమును, ప్రబంధార్థా నౌచిత్యమున కుదాహరించుచు, అంబికా సంభోగ వర్ణన మున, పామరస్త్రీ సముచిత నిర్లజ్జసజ్జనఖక్షతరాజివిరాజితోరు మూలమునఁ ద్రిజగద్గురుఁడగు త్రిలోచనుని దృష్టి యాకర్షింపఁబడిన దని వ్రాయుట యనుచిత మనెను. మఱియు, దివ్యులయెడ రతిహాసాదులు వర్ణింపవచ్చును గాని సంభోగ రూపరతి

మాత్రము వర్ణింపరాదు, అది జననీజనకుల సంభోగవర్ణనమువలె ననుచితమని మమ్మటాదులు వ్రాసియున్నారు. భట్టవామనుఁడిందుకు, ఆసర్గలోని—

"దష్టముక్త మధరోష్ఠ మంబికా వేదనావిధుత పాణివల్లవా,
శీతలేన నిరవాప తత్క్షణం మౌళిచంద్రశకలేన శూలినః"

అను మఱియొక శ్లోక ముదాహరించి యున్నాఁడు. ఆలంకారికు లిట్టివర్ణన ముత్తమదేవతా విషయక మగుటచే ననుచిత మన్నారు గాని, ఇది మానుషవిషయక మయినచో వారికి నిష్టమే. మననాఁడిది పామరస్త్రీ పురుషవిషయక మైన ననుచితమే యగుచున్నది. దీనినిబట్టి యీవర్ణన మందలి ప్రీతి క్రమక్రమముగా మాఱుచు వచ్చె ననుట విదితము గావున, నాఁటి యభిరుచినిబట్టి కావించిన కాళిదాసు శృంగారవర్ణన మును మనము విమర్శింప నర్హులము కాఁజాలము.

మేఘసందేశము. ఇది యొక యపూర్వ మమూల్యము నైన కావ్యరత్నము. సీతనుగూర్చి రాముఁడు పంపిన హనుమత్సందేశమును మనస్సునఁ దలఁచి కాళిదాసీ సందేశము గూర్చినట్లు పెద్ద లందురు. అది నిజ మైనను, ఇది కేవలకల్పిత కవితాకల్పలత కాద్యఫల మనవచ్చును. ఇందలి విషయము శాపహతుఁడై గిరి కాననములఁ దిరుగుచున్న యక్షుఁడు తనప్రియకు మేఘునిచే సందేశ మంపుట. ఆ సందేశము. "ప్రేయసీ! నీవు ప్రణయకుపిత వైనట్లు రాగద్రవ్యములతో నీరూపము రాతిపలకమీఁదఁ జిత్రించి, నీపాదములమీఁదఁ బడినట్లు నారూపము చిత్రించు నంతలోఁ బొంగివచ్చు కన్నీళ్ళచే నాదృష్టి యీవరింపఁబడినది. అకటా! పాడు దైవము చిత్తరువులోఁ గూడ మన సమాగమము సహింపకుండెను గదా!" అనెడి 'త్వామాలిఖ్య ప్రణయకుపితా' మిత్యాది శ్లోకార్థము. ఇందలిరసము విప్రలంభము. అందు నున్మాదావస్థ. అయిన నేమి? వర్ణనము జగదేక హ్యాద్యము. ఇందు, పూర్వ మేఘమునఁ గాళిదాసు, చిత్రకూటమునుండి యలకాపురికి మేఘుఁడు పోవు మార్గము వర్ణించుపట్టున నుత్తర హిందూదేశ మందలి ముఖ్యము లైన నదీగిరి దేశ క్షేత్ర విశేషములను జక్కఁగాఁ బ్రత్యక్షము గావించెను, ఇది ౧౧౫ శ్లోకముల చిన్నగ్రంథ మైనను గుణమునందు కావ్యప్రపంచమున నగ్రస్థాన మలంకరించు చున్నది. ఇందలి వృత్తము గూడఁ దీఁగ సాగినట్లు పఠనసులభమై మనోహర మైన మందాక్రాంత. ఈ కావ్యమును గూడ సుమా రేఁబది వ్యాఖ్యలు కామించినవి గాని, ఇది సంజీవినిఁ బ్రేమించియే లోకవిఖ్యాతి గాంచినది. దీనివిమర్శనము సందేశ కావ్య సందర్భమునఁ గాననగును.

ఇఁక, వక్ష్యమాణ మైన రూపకత్రయము గాక, ఋతుసంహారము శ్రుత బోధ శృంగారతిలకము శృంగార రసాష్టకము సేతుబంధము జ్యోతిర్విదాభరణము కర్పూరమంజరి శ్యామలాదండకము పుష్పబాణవిలాసము కాళిదాస ప్రహసనము ప్రశ్నోత్తరమాల కుంతేశ్వరదౌత్యము రాక్షసకావ్యము నవరత్నమాల మొదలగు ననేకకృతులు కాళిదాసు పేరఁ గనవచ్చునుగాని, యిందొకటియు నిజముగా రఘు వంశాది కర్తది కాదు. ఋతుసంహార మితనిదని కొంద అందురు. నేనును దొలుత సంస్కృతకవి జీవితమున నట్టి యభిప్రాయమే చూపితిని. కాని, పునఃపరిశీలనము గావింపఁగా నదియు నితనిది కాదని తోఁచినది.

కాళిదాస త్రయమునకుఁ దరువాతఁ బంచకావ్యముల గణనకెక్కిన మహా కావ్యము కిరాతార్జునీయము. ఇది క్రీ. శ॥౨ం ప్రాంతమున భారవి మహాకవి రచి యించినది. అరణ్యవాసకాలమం దర్జునుఁడు మహాస్త్ర సంపాదనమునకు వెడలి కిరాత వేషధారియైన శివునితోఁ బోరాడి పాశుపతము సంపాదించుట యను భారత కథాభాగ మిందలి వృత్తము. లోకజ్ఞ శిరోరత్నమైన భారవి యీ కథాంశము నతి మనోహరముగాఁ బెంచి పదునెనిమిది సర్గల వర్ణించెను. ఇందు దుర్యోధనుని రాజ్య పద్ధతిని వర్ణించు సందర్భమునఁ దెలుపఁబడిన రాజనీతి కౌటిల్యార్థ శాస్త్రాదులను విస్మరింపఁ జేయునంతటి ప్రౌఢమై సుగమమై హృదయంగమ మగుచున్నది. ఇందలి మొదటి మూఁడుసర్గలకుఁ బాషాత్రయ మను పేరు వాడుక కెక్కినది. కవిత్వము నారికేళపాకము నర్థగంభీరము నని మల్లినాథ సూరివంటి పండితశేఖరుఁడే భావించి యుండ నిఁక దీనిని గూర్చి యితరు లెట్లు భావింతురో చెప్ప నక్కఱలేదు. అయి నను, రసగర్భనిర్భర మైన యిది పుట్టినది మొదలుగా నేఁటివఱకుఁ బాఠకలోకమున కమృతము మాడ్కి నాకర్షక మగుచునే యున్నది.

దీనికి, ఏకనాథుఁడు జోనరాజు నరహరి మొదలగు వారు వ్యాఖ్యలు రచి యించి రని యందందుఁ గనవచ్చును గాని మల్లినాథుని ఘంటాపథ మేర్పడిన పిద పనే యిది పాఠక లోకమునకు సుఖగమ్య మయినది. ఈ కావ్యమునకుఁ గవి పెట్టిన పేరు కిరాతార్జునీయ మైనను, ఇది లోకమునఁ గవిపేర భారవి గానే వ్యాపించినది. ఈ మహాకవి, ప్రతిసర్గ తుదనుండు శ్లోకమునను 'లక్ష్మీ' పదము తప్పక కూర్చుటం బట్టి దీనికి లక్ష్మీపద లాంఛన మనెడి మఱియొక పేరు వచ్చినది. సర్వశాస్త్రజ్ఞుఁడైన భారవి యీ కావ్యమున శాస్త్రవిజ్ఞానమును సర్వత్ర చూపుటయే కాక, చిత్ర యమకబంధ కవిత్వప్రియుఁడై పదియేనవ సర్గయం దధికముగా నట్టికలను జూపి యున్నాఁడు.

పేరునుబట్టి యీ కావ్యమునఁ గిరాతార్జును లిరువురు నాయకులని తోఁచ వచ్చును గాని, ఇందర్జునుఁ డొకఁడే ప్రధాన నాయకుఁడు అతని యుత్కర్షము వెల్లడింప వర్ణింపఁబడిన కిరాతుఁడు ప్రతిఘటనాయకుఁడు. దండ్యాచార్యుఁడు దీనిని జదివియే—

"వంశవీర్య ప్రతాపాదీన్ వర్ణయిత్వా రిపో రపి,
తజ్జయా న్నాయకో త్కర్షకథనం చ ధినోతి యఃఁ"

అను లక్షణము చెప్పి యున్నాఁడు. ఇందితర రసములు గూడ సంచర్వోచితముగా వర్ణింపఁబడినను, వీరము ప్రధానము, అర్జునుని దివ్యాస్త్రలాభమే కావ్య ఫలము. ఇందలి ఋతుగిరి కాననాదిరూప ప్రకృతి వర్ణనములును సురాంగనల జల క్రీడా పుష్పావచయాది వర్ణనలును గ్రమముగాఁ గొంచెముగాను గొప్పగాను శృంగార రసము చిలుకుచు మనోహరము లగుచున్నవి. కాళిదాసు కుమారసంభవారంభమునఁ గావించినట్లే భారవి పంచమసర్గారంభమునఁ బదియేను శ్లోకముల హిమాలయ వర్ణనము గావించి యున్నాఁడు. వర్ణిత విషయములు రెంటియందును జాలవఱ కేకీభవించును గాని వర్ణనరీతులు వేఱు. అర్థాలంకారములు రెంటను గలవు కాని, ఇందు యమకానుప్రాసలు గూడఁగలవు. వేఱువేఱుగాఁ జదివినపుడు దానివలె నిదియును హృద్య మగును గాని పోల్చి చదివినపుడు మాత్రము దానిరుచికిని దీని రుచికిని పోలిక యుండదు. ఇందుకుఁ బ్రసాదగుణభేద మొక కారణము. రెండవది శబ్దాలంకారము. మల్లినాథసూరి, యిందలి సప్తమ శ్లోకమైన "దధత మాకరిభిఃకరిభి" రిత్యాది శ్లోకమునకు వ్యాఖ్య వ్రాయుచు "యమకస్య వృత్త్యను ప్రాస భేదత్వా త్స్వయ మే వాలంకారః. అర్థాలంకార స్త్వభ్యుచ్చయః. త స్యాతిదుష్కరత్వా ద్రసపోషోఽపి నాద్రియతే. త దుక్తమ్. ప్రాయ శో యమకే చిత్రే రసపుష్టి ర్న మృగ్యతే." అని యిచ్చిన యభిప్రాయము గూడఁ బైయభిప్రాయమును బలపఱుచుచున్నది. మొత్తముమీఁద గావ్యమంతట యమకాదు లెక్కవగాఁ గనవచ్చుటంబట్టి భారవినాఁడు శబ్దాలంకారప్రీతి హెచ్చని తోఁచుచున్నది. అట్లని కావ్యము నీరసము కాదు. మల్లినాథుఁడు చెప్పినట్లు రసగర్భనిర్భరమే. పైగా నర్థగంభీరము. "ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవ' మ్మని లోకోక్తి. అందుచేతనే మల్లినాథుఁడు దీనిని నారికేళ ఫలముతోఁబోల్చియున్నాఁడు. దీనివలెనే యర్థగంభీరమై కావ్యపంచకమునఁ జేరిన —

శిశుపాలవధకావ్యము గూడఁ జిత్రయమకప్రియమై క్రీ. ఐదాఱుశతాబ్దుల లోని శబ్దాలంకార ప్రీతిని ధ్రువపఱుచుచున్నది. మాఘకవికృత మైన యిది యతని పేర మాఘ మని ప్రసిద్ధి గాంచినది. మాఘుఁడు క్రీ. ౫౫౦ ప్రాంతము వాఁడు. గూర్జర దేశీయుఁడు. శ్రీవర్మలరాజు నాస్థానమున సర్వాధికారి యగు సుప్రభదేవుని పౌత్రుఁడు విఖ్యాతగుణుఁ డైన దత్తకుని పుత్రుఁడు. ఈ విషయము గ్రంథాంతశ్లోకములఁ దెలియుచున్నది. శబ్దతర్క-వేదాన్తశాస్త్ర నిష్ణాతుఁ డైన యితఁడు, శ్రీకృష్ణుఁడు శిశుపాలుని జంపుట యను పురాణగాథను గైకొని యిరువది సర్గల మహాకావ్యము రచియించెను. ఇందు నాయకుఁడు కృష్ణుఁడు, శిశుపాలుఁడు ప్రతినాయకుఁడు. వీరము ప్రధాన రసము; శృంగారాదులంగములు. ఇందు, గుణాలంకార రసభావధ్వని ప్రముఖము లైన కావ్యధర్మములు మూర్తీభవించి యున్న వని మల్లినాథసూరి తెలిపి యున్నాఁడు. దీనికిని, ఏకనాథ రంగరాజ వల్లభదేవ చారిత్రవర్ధనాదులు పెక్కండ్రు వ్యాఖ్యలు వ్రాసిరి గాని మహోపాధ్యాయుని సర్వంకష ముందర నవి ప్రకాశింపలేక పోయినవి. "ధన్యో మాఘ కవిర్వ్యయం చ కృతిన స్తత్సూక్తి సంశీలనా" త్తని ప్రశంసించిన సూరి 'మాఘే మేఘే గతం వయః' అని పలికినట్లు పెద్దలు చెప్పుదురు. 'నవసర్గ గతే మాఘేనవ శబ్దో న విద్యతే' అను కీర్తికిఁ బాత్రమైన యిందు శబ్దజాలము పూర్ణముగా నుపయోగింపఁబడి యున్నది. ఒకానొక పండితుఁడు చెప్పిన—

"ఉపమా కాళిదాసస్య, భారవే రర్థగౌరవం
దండినః పదలాలిత్యం మాఘే సంతి త్రయో గుణాఃం.

అనుసూక్తికిఁ బాత్రమైన యిందన్ని సర్గలలో నొక్కొక విశేష వర్ణనము కనవచ్చును. అందును రాజనీతి వర్ణనముతోడి రెండవసర్గవిశేషించి పండితులనెక్కువగా నాకర్షించినది. ఇందలి యుపమానములును దృష్టాంతములును లోక జ్ఞానదాయకములై మనోహరముగా నున్నవి. బౌద్ధులకు స్కంధపంచకముకంటె వేఱయినయాత్మ లేనట్లే రాజుల కంగపంచకము కంటె వేఱయిన మంత్రము లేదు. రసభావవేత్త యగు కవికి, ఓజోగుణ మనియు—ప్రసాదగుణ మనియు నియమమెట్లు లేదో, అట్లే రాజునకు క్షాత్ర మనియు క్షాంతి యనియు నియమము లేదు. సందర్భమునుబట్టి రెండును గావలసినవే — ఇత్యాదిగా నిది యనేక విషయములను బోధించును.

నైషధము—జగ మెఱిఁగిన నైకావ్యపంచకము తరువాతఁ బఠనపాఠ వ్యవహారమున జగమునందు వ్యాపించినది నైషధము. ఇది, ఇరువదిరెండు సర్గల మహాకావ్యము. దీని కర్త చింతామణి మంత్రోపాసకుఁడును మామల్లదేవీ శ్రీహీర పుత్రుఁడు నైన శ్రీహర్షుఁడు. ఇతఁడు క్రీ. ౧౧౬౯—౧౧౯౯ నడుమఁ గాన్యకుబ్జమేలిన జయచంద్రభూపాలునికి సమకాలికుఁడు. ఈ కవిసార్వభౌఁముడు స్థైర్యవిచారప్రకరణము శ్రీవిజయప్రశస్తి నవసాహసాంక చరితము ఖండనఖండము మొదలగు ననేక కృతులు నిర్మించిన ట్లిందలి చదుర్థాది సర్గాంతిమశ్లోకములఁ గనవచ్చును. కాని నైషధీయ చరితమువలె మఱేదియు దేశ మాక్రమింపలేదు. నలదమయంతుల చరితమైన యిది 'నైషధం విద్వదౌషధ' మ్మున్నఖ్యాతి గాంచినది, ఇతర రసములంగములుగా శృంగార మంగియైన యీ కావ్యమున, రాజహంస నలదమయంతుల కనురాగము కలిగించుట మొదలుగా వారి దాంపత్య సుఖమువఱకుఁ గలయనేక విషయములు తత్తద్రసోపేతములు గా వర్ణింపఁబడినవి. కాళిదాసు కుమారసంభవమందువలెనే యిందును శృంగారము కొంత మితిమీఱుట యనున దాకాలమున కారోపింపఁ దగిన విషయము. ఇందలి శృంగార మాధారముగా వెలసినదగుటచేతనే శ్రీనాథుని దీనియాంధ్రీకరణము శృంగారనైషధ మైనది. పదియేడవసర్గలో నీయాయిక మీమాంసక పౌరాణిక స్మృతి ప్రామాణికాది బహుమతఖండన మొనరించిన యీ మహాకవి తన సర్వశాస్త్ర పారంగతత్వ మావిష్కరించుకొనుచు, ఇరువది యొకటవసర్గలోఁ దాను శ్రీరామభక్తుఁ డైన యద్వైతుఁ డయినట్లు సూచించియున్నాఁడు. నైషధకవిత్వశైలి కఠినమైనను మనోజ్ఞములైన వర్ణనలతో నిండిన దగుటచే రసభావధ్వన్యలంకార గుణవిజ్ఞానదాయక మగుచున్నదని మల్లినాథసూరియే చెప్పియున్నాఁడు. దీనికి నారాయణ శేషరామచంద్ర విశ్వేశ్వరభట్టాదు లనేకులు వ్యాఖ్యలు రచియించిరి గాని, వానినెల్ల మించిమన సూరిజీవాతువే జీవాతువైనది. ఇఁక నీకావ్యషట్కము విడిచి చరిత్రకావ్యము లవలోకింతము.

చరిత్రకావ్యములు—తొల్లి వెలసిన చారిత్రకము లైన పద్యకావ్యములలో, అశ్వఘోషనిబుద్ధచరితమును సౌందరనందమును గొంత వ్యాప్తిగాంచినవి. ఇందు మొదటిది బుద్ధజీవితమును బౌద్ధమతతత్త్వమును దెలుపు పదియేడు సర్గల కావ్యము. రెండవది బుద్ధుని పిత్రవ్య పుత్రుఁడగు నందుని వృత్తాంతము తెలుపు నిరువది సర్గల కావ్యము. ఇందు గౌతమబుద్ధుని యుపదేశమునకుఁ గట్టుపడి నందుఁడు సన్యాసియై తనభార్య నెడఁబాసినందుకు దుఃఖించుట, అతనిపత్ని యగు సుందరి పతి

వియోగమునకుఁ బరితపించుట మొదలగు విషయములు వర్ణింపఁబడినవి. అందుచే నిది బుద్ధ చరిత్రకంటె నెక్కువగా లౌకిక కావ్యలక్షణమునకు దగ్గఱ యైనది.

క్రీ. శ. ౭౦–౧౫౦ నడుమఁ గొంతకాలము పురుషపురమును (పెషావర్) పాలించిన కనిష్కమహారాజునకు బౌద్ధమత గురువుగా నున్నట్లూహింపఁబడెడి యశ్వఘోషుఁడా కాలమునఁ బైకావ్యములు రచియించి యుండును. కాని, కొందఱు కాళిదాసును, క్రీస్తుశకము నాల్గవ శతాబ్దిలోఁ జేర్చుటకు సేకరించిన కారణా భాసములలో బుద్ధచరిత్రలోని కొన్నిమాటలు వర్ణనలు నట్లే సరిగా రఘువంశ మేఘసందేశములలోఁ గనవచ్చుచున్న వనుట యొకటి. దీనినిబట్టి యశ్వఘోషుఁడు పూర్వుఁడనియుఁ గాళిదాసతనికిఁ బరుఁడనియు వారి సిద్ధాంతము [1]. కవితా ప్రపంచమునఁ గాళిదాసెక్కడ అశ్వఘోషుఁడెక్కడ? జగదేకవిఖ్యాత స్వతంత్ర కవితామూర్తి యైన కాళిదాసు ప్రయత్నపూర్వకముగా నెట్లో బయటఁ బడిన బుద్ధ చరిత్రలోని మాటలు గ్రహించె ననుటకంటె హాస్యాస్పద మైన మాట వేఱుం డునా? కాళిదాసత్రయమునుండి కొన్నివర్ణనలను బుద్ధచరిత్ర గ్రహించిన మాట సత్యమై యుండఁ గొందఱు విమర్శకులు దానిని దలక్రిందు కావించి యున్నారని పై కావ్యములు పరామర్శించిన వారికిఁ దెలియకపోదు. రఘువంశ మేడవ సర్గలోని పురంధ్రీ వర్ణనము బుద్ధచరిత మూఁడవసర్గలోను కుమారసంభవము మూఁడవ సర్గలోని కామవర్ణనము బుద్ధచరిత పదుమూఁడవ సర్గలోను బ్రతిఫలించినట్లు కనఁబడుచున్న మాట నిజము. ఈ సత్యమును మఱుఁగుపుచ్చి కాళిదాసు క్రీ. చతుర్థ శతాబ్దిప్రాంతమువాఁ డనెఱి తమ యభిప్రాయము బలపఱుచుకొనుటకు ముడిపెట్టిన పైమాట యెట్లు విశ్వసనీయ మగును? కావున బుద్ధచరిత్ర రఘువంశాదుల తరు వాతిదే యనుట సమంజసము.

బుద్ధచరిత్ర మొదటి పదమూఁడు సర్గలుమాత్రమే, అశ్వఘోషుఁడు రచి యించిన వనియు, తక్కిన నాలుగుసర్గలు నేపాలదేశీయు డైన యమృతానందుఁడు తరువాత నిర్మించిన వనియుఁ దెలియుచున్నది. అశ్వఘోషుని కవిత్వము కాళిదాస కవిత్వమునకు సాటి గాకున్నను దక్కిన కొందఱి కవిత్వమునకుఁ దీసిపోదు.

శైలియు—

---

1. చూ. కీతుపండితుని C. S. Lit. Ch. II.

"జరా వ్యాధిశ్చ మృత్యుశ్చ యది న స్యా దిదం త్రియమ్,
మమా పి హి మనోజ్ఞేషు విషయేషు రతి ర్భవేత్"

అనురీతిని మృదువుగానే యుండును. అయిన నేమి? బౌద్ధమత గ్రంథ మగు టచే గాఁబోలు నిది యెక్కువవ్యాప్తి గాంచినది కాదు.

బుద్ధఘోష నిర్మితమైన పద్యచూడామణీ యను పదిసర్గల కావ్యమొకటి పై దానివలెనే మృదుమధురశైలి వెలసినదిగాని, అదియును దేశమునఁ బఠనపాఠ వ్యవహారము గాంచక యట్లే యుండియుండి మొన్న మొన్న రంగాచార్య పండితు లచే నుద్ధరింపఁబడి ముద్రిత మైనది. కాళిదాసాది పూర్వ మహాకవి కృతులలోఁగవి విషయమేదియుఁ గనరాదు. సర్గాంతములందు "కాళిదాసకృతౌ" ఇత్యాదిగా గద్యము మాత్రము కనవచ్చును. అట్లే దీనియందును 'బుద్ధఘోషవిరచితే పద్యచూడామణౌ' అను గద్యము మాత్రమే యున్నది. అయిన నివి యితఁడు నిర్మించిన దను విషయమున నెవరును సందేహించుటలేదు.

బుద్ధఘోషుని కాలమును గూర్చి రెండుమూఁడు మతములు కలవు. గ్రేపందితుఁ డితఁడు క్రీ. ౩౩౯ లో బౌద్ధమత గ్రంథములు తెచ్చుటకు సిలోను వెళ్ళెనను చున్నాఁడు. ళలా౩ లో వెళ్ళెనని నవరత్నే పండితుఁడను చున్నాఁడు. మఱి కొందఱు ఱఁం ప్రాంతము వాఁడను చున్నారు [1]. పద్యచూడామణిలోని నవమసర్గ బహువిధ ముల శిశుపాలవధలోని రెండవసర్గను బోలియుండుట చూడ ఱఁం ప్రాంత మందలి మాఘునికంటె నితఁడు పరుఁడై క్రీ. ఓంం ప్రాంతమున నున్న వాఁడని కొందఱను చున్నారు. శా. ళంఱ ప్రాంతము వాఁడను మతము సముచితమని తోఁచుచున్నది.

పద్యచూడామణి నిర్దుష్టమై ధారాళమైన శైలిచే వెలయుచు మనోహర ముగా నున్నది. ఇందు గౌతమబుద్ధుని జననాది వృత్తాంత మంతయు విశదీకరింపఁ బడినది.

క్షేమేంద్రుఁడు రాజావళి యను పేర నొక కాశ్మీరరాజు చరిత్ర రచి యించెను గాని,

"అంశోఒపి నాస్తి నిర్దోషో క్షేమేంద్రస్య నృపావళా"

---

1. చూ. మ. మ. కుప్పుస్వామి శాస్త్రిగారి పద్యచూడామణి పీఠిక.

అని కల్హణపండితుడు దానిని నిరాకరించి యున్నాడు. క్రీ. గగళ లో నున్న యీ పండితుడు రచియించిన రాజతరంగిణి యను మహాగ్రంథము సంస్కృత భాషలో జరిత్ర గ్రంథములు లే వనెడి యాక్షేపము నణచుచు నిప్పటి హిందూ దేశ చరిత్రకారుల కత్యంతోపకారకమై వెలయుచున్నది. ఇందలి కడపటిశ్లోకమును బట్టి సుసలభూపాలుని కుమారుడగు జయసింహుని కాలమందు రాజతరంగిణి యుద యించినట్లు తెలియగలదు [1]. ఇది యెనిమిది తరంగముల మహాకావ్యము. ఇది పేరుకు గాశ్మీర రాజచరిత మైనను, ఇం దనేకము లైన యితరదేశ రాజుల చరిత్ర ములు గూడ సందర్భోచితముగా వర్ణింపబడినవి.

తనకు బూర్వము, సుప్రతుడు హేలరాజు పద్మమిహిరుడు నీలముని క్షేమేంద్రుడు మొదలగు కొందఱు కాశ్మీరరాజ చరిత్రలు నిర్మించినను, అందు కొన్ని జీర్ణము లగుటచేతను గొన్ని దోషభూయిష్ఠము లగుటచేతను, పూర్వకావ్య నాదులు పరిశోధించి సుబోధకముగా నిర్దుష్టముగా దా నీగ్రంథము నిర్మించినట్లు కల్హణుడవతారికలో దెలిపియున్నాడు. తరువాత జైనోల్లాబదీను రాజుకాలమున జోనరాజకవి ద్వితీయ రాజతరంగిణిని దీని కనుబంధముగా రచియించెను [2]. అందు జయసింహుడు మొదలుగా జైనోల్లాబదీనువఱకు గల కాశ్మీరరాజుల చరితము వర్ణింపబడినది. పిదప జోనరాజు శిష్యుడు శ్రీవరపండితుడు ఫతిహాహా రాజపర్యంతము గల రాజుల చరితములు తృతీయ రాజతరంగిణిగా నిర్మించెను [3]. అనంతరము ప్రాజ్యభట్టు ఫాతిహాహి అక్బరు జల్లాలదీను రాజపర్యంతము గల కాశ్మీర పాలకుల చరితమును జతుర్థ రాజతరంగిణిగా రచియించెను [4]. అటుపిదప మఱెవరును రాజతరంగిణిని బూరించినట్లు కనబడదు. పై నాలుగు విధము లైన గ్రంథమును ముద్రితమైనది. కల్హణ గ్రంథమున నాలుగైదు చోట్ల గొన్నిమాటలు పోయినవి. అది కొంత యనర్థహేతు వైనను, రాజతరంగిణి సజీవ మగుటయే యిప్పటి పరిశోధకులకును విమర్శకులకును మహోపకారక మైన దనుట తెల్లము. పెక్కుండ్రు కవులను రాజులను, పెక్కు గ్రంథములను స్మరించిన యీకృతిరాజము సంస్కృత వాఙ్మయ పరిశోధకులకు బట్టుగొమ్మ యగుచున్న దనుటకంటె జరిత్ర

---

1. సుత స్సుసలభూభర్తుః సంప్ర త్యప్రతిమక్షమః
   నన్వయ మేదినీ మాన్తే జయసింహో మహీపతిః.
2. శ్రీజైనోల్లాభదీనే క్ష్మాం సంప్ర త్యక్షతి రక్షతి—
3. ఫతిహాహారాజ్యప్రాప్తి ర్నామ చతుర్థ స్తరంగః—
4. ఇతిఫాతిహాహి అక్బరజల్లా లదీనస్య కాశ్మీరప్రాప్తి వర్ణనమ్—

విషయమున దీనిని వేఱుగా నుతింపఁ బనిలేదు, ఇది నిజ మైనను గొందఱు పాశ్చాత్య విమర్శకులు మాత్రము దీనిఘనత నంగీకరింపలేదు. ఇందలి కాలనిర్ణ యము వాస్తవము కా దని వారియభిప్రాయము [1]. ఈగ్రంథ మర్థము చేసికొనుటలో వచ్చెడి పొరపాటును బట్టి దీని నంత చులకనగాఁ జూచుట భావ్యముకాదు. విమర్శ కులు తమయూహాల కనుగుణముగా నిందలి శ్లోకములను సమన్వయించు కొనుటలో భేదభావ ముదయించుచున్న మాట సత్యము. ఇందుకొక యుదాహరణము.

"శతేషు షట్సు సార్ధేషు త్ర్యధికేషు చ భూతలే,
కలే ర్గతేషు వర్షాణా మభూవ౯ కురుపాణ్డవాఃౕ,
లౌకికేఽబ్దేచతుర్వింశే శకకాలస్య సాంప్రతమ్,
సప్త త్యాభ్యధికం యాతం సహస్రం పరివత్సరాఃౕ" [2].

అను కల్హణుని శ్లోకముల కిద్దఱు ముగ్గురు వేఱువేఱు విధముగా నర్థము చేసికొనుట మన మాయా విమర్శనములలోఁ జూచుచున్నాము. మొదటి శ్లోకము లోని గీత మీఁది మాటలకు, కలిగత వత్సరములు ౬౫౩ అని కొందఱును, ౯౦౩ అని మఱికొందఱు నర్థముల్రాసిరి [3]. రెండవ శ్లోకములోని లౌకికాబ్దము కాశ్మీరములో వాడుకలో నున్నదని కొందఱి వాదము. కాదని కొందఱివాదము. వివాదా స్పదము లైన యిట్టిఘట్టము లిం దింకను గలవు. అవి తమవాదముల కనుకూలము లైనపుడు సముచితము లనుటయు, కానపు డనుచితము లనుటయు విమర్శకలోక మునఁ గనవచ్చును. ఇతర చరిత్ర గ్రంథములందును వాయుపురాణాదులందును గన వచ్చెడి చారిత్ర కాంశములను బోల్చి పరీక్షించి లోకమందలి వివిధశకములను బోల్చి పరిశీలించి నిగ్గుతేల్చఁ గల చరిత్ర పండితు లీరాజతరంగిణీ నోపికతోఁ బఠించి పరి శీలించినచో దీనియౌచిత్యము వెల్లడియగును. కాని, ఆపనికిఁ బూనుకొన్నవారు కనరారు. ఆపని జరిగినపిదప రాజతరంగిణిలోని కాలనిర్ణయము సరి యనియో కాదనియో చెప్పవలెను గాని, అంతవఱకును దీనిని నిరసించుట మాత్రము తగదని చెప్పక తప్పదు.

---

1. చూ. కీతుపండితుని సంస్కృత వాఙ్మయ చరిత్ర. పుటలు. 66-69.
2. చూ. కల్హణరాజతరంగిణి. ప్రథమరంగము. 51, 52, శ్లో.
3. చూ. 1917 ముద్రణము, మహాభాష్య ప్రథమ సంపుటములోని పీఠిక.

చరిత్రకథనము గీర్వాణ వాఙ్మయమునఁ గ్రొత్తకాదు. సంహితాబ్రాహ్మణ ములం దట్టి వెన్నో కలవు. చరిత్రదృష్టితోఁ జూచిన రామాయణ మహాభారత ములు చరిత్రలే యగును. రఘువంశ కిరాతార్జునీయ శిశుపాలవధ హర్షనైషధాది మహాకావ్యములును జరిత్ర లగును. రామాయణ మందలి సూర్యవంశ రాజక్రమ వర్ణనమును భారతమందలి చంద్రవంశ రాజక్రమమును వాయుపురాణాదులలోని వివిధరాజవంశక్రమ వర్ణనమును జరిత్ర లగును. కాని, వానిని మనము చరిత్ర దృష్టితోఁ జూచుటలేదు. ప్రకృతమైన రాజతరంగిణి కావ్య మైనను జరిత్రమనియే భావించుచున్నాము. కల్హణుఁడును, కాశ్మీర రాజ్యపాలకుల నిజచరిత్రమునే వర్ణించి నట్లు చెప్పియున్నాఁడు. తనపూర్వు లీచరిత్ర విషయమునఁ గావించిన దోషములను దాను సవరించి కావలసిన సాధన సామగ్రి సమకూర్చుకొని కాశ్మీరరాజుల సత్య వృత్తాంతము బయటఁ బెట్టినట్లు పలికి యున్నాఁడు. అట్టియెడ నంచలి తత్త్వము నెఱుంగుటలోఁ గలిగిన మనదోషమును దాని కారోపించుట తగ దని నాయభి ప్రాయము. ఇఁక—

రాజతరంగిణి వంటివి కాకున్నను, దానికి ముందును వెనుకను గూడ నెన్నో చరిత్రకావ్యములు పుట్టినవి. ప్రసిద్ధము లైన యట్టివానిలో హర్షచరిత్ర యొకటి. క్రీ. ఔఁఔళ నడుమఁ గాన్యకుబ్జము రాజధానిగా నుత్తర హిందూదేశ మేలిన ద్వితీయ శిలాదిత్యుఁ డనఁబడు హర్షవర్ధనుని యుదంతమే యిది[1]. దీనికర్త లోక ప్రసిద్ధుఁడు కాదంబరీకర్త యు నగు బాణభట్టు. ఎనిమిది యుచ్ఛ్వాసముల యీగ్రంథ మున మొదటి మూఁడింటను బాణకవి యుదంతమును, తక్కిన యైదింటను, యశో వతీ ప్రభాకరవర్ధనుల పుత్రులగు రాజ్యవర్ధన హర్షవర్ధనులకును, వారిపుత్రిక యగు రాజ్య శ్రీకిని సంబంధించిన వృత్తాంతమును సమగ్రముగా వర్ణింపఁబడినవి. అందుచే నిది బాణహర్షుల సత్యచరిత్ర మఁనదగి యున్నది. ఆయినను, దీనికి మహాగద్య కావ్యమనెడి యశస్సే యెక్కువగా వచ్చినది. ఇది కవిత్వమును బట్టి యట్లుత్తమ కావ్యఖ్యాతి గడించినను, విషయమును బట్టి యథార్థ చరిత్రము కాకపోదు. ఇందలి రాజ్యవర్ధనుని శౌర్యమును శాంతియు హర్షవర్ధనుని పరాక్రమాది గుణసంపదయు వారి సోదరీప్రేమయు మాలవరాజు నిర్మూలనమును రాజ్యశ్రీకష్టములును ఈగ్రంథము చదివినవారికిఁ గన్నులఁ గట్టి నట్లుండును. కావుననే దీని కట్టిఖ్యాతి వచ్చినది.

---

1. ఈప్రకరణమునఁ గొన్ని గద్యకావ్యములు చంపువులు సందర్భమును బట్టి వచ్చుచుండును.

రెండవది నవసాహసాంకచరితము—ఇది పదునెనిమిది సర్గల మహాకావ్యము. దీనికర్త పద్మగుప్తుఁడు పరిమళ కాళిదాస బిరుదాంకితుఁడు. మృగాంకదత్తుని పుత్రుఁడు, ఇతఁ డుజ్జయిని రాజధానిగా నవంతీదేశము పాలించిన వాక్పతిరాజదేవుని యాస్థాన కవియై యుండి, ఆరాజు స్వర్గ మలంకరించిన పిదప, నుజ్జయినీ రాజయిన యతని తమ్ముఁ డగు విక్రమార్కు నాదరము గాంచి నవసాహసాంక బిరుద విరాజితుఁడైన యతనిచరితము నీకావ్యముగా రచియించి నట్లీ క్రింది శ్లోకములవల్లఁ దెలియును.

"దివం యియాసు ర్మమ వాచి ముద్రా మదత్త యాం వాక్పతిరాజదేవః,
త స్యానుజన్మా కవిబాన్ధవస్య భినత్తి తాం సంప్రతి విక్రమార్కః"
నిర్వ్యాఢనానాద్భుతసాహసం చ రణే వృతం చ స్వయ మేవ లక్ష్మ్యా,
నామ్నా య మేకే నవసాహసాఙ్కకుమారనారాయణ మాహురన్యే"

ఈ కృతికర్తయుఁ గృతినాయకుఁడును గూడఁ గ్రీ. తొమ్మిదవ శతాబ్ది కడపటి వారని తెలియుచున్నది.

"తత్త్వస్పృశస్తే కవయః పురాణాః శ్రీభర్తృమేంఠ ప్రముఖాజయన్తి,
నిస్త్రింశధారాసదృశేన యేషాం వైదర్భమార్గేణ గిరః ప్రవృత్తాః"

అను దానినిబట్టి, ఈకవికిఁ బూర్వము భర్తృమేంఠుఁడు మొదలగు మహా కవులు కొందఱు వైదర్భీరీతి నాశ్రయించి కావ్యములు రచియించి రనియు, ఇతని కాలమందును వారి వాక్కులే మార్గకవుల కాశ్రయమయ్యె ననియుఁ దెలియు చున్నది. విషయముచేతను గవిత్వ సంపదచేతను గూడ నీచరిత్ర మాకాలమందే విద్వల్లోకము నాదరము గాంచిన దని యితని బిరుదమే చెప్పుచున్నది.

విక్రమార్క శబ్దము పూర్వరాజులలోఁ గొందఱికి బిరుదముగాను మఱి కొందఱికి సంజ్ఞగాను గూడ నున్నట్లు విదితము. విక్రమార్క విక్రమాదిత్య శబ్దములు పర్యాయములుగా నయ్యాకవు లాయారాజులకు వాడియున్నారు. కాని, నవసాహసాంక బిరుదము గల విక్రమార్కుఁ డితఁడుగాక మఱియొకఁడు కానరాఁడు. ఇతనికి మఱియొకపేరు కనఁబడదు. అందుచే నితఁ డొనరించిన శౌర్యసాహస కృత్యములే తరువాతఁ దరువాత లోకమున నత్యద్భుతములుగాఁ బరిణమించి వెల్లి విరియుట కారణముగాఁ గేవల పద్యాత్మకము పద్యగద్యాత్మకము నైన రెండు విక్ర మార్క చరిత్ర లర్వాచీన కాలమున వెలసినవి. విక్రమార్క నామము తప్ప, వాని

లోని విషయమునకును మన నవసాహసాంక చరితములోని విషయమునకును సంబంధ మేమీలేదు. వానిలోని విక్రమార్కుని సాహసకృత్యము లత్యద్భుతములు మహిమాస్పదములు. ఇందలివి సహజములు. వానిలోని విక్రమార్కుని సోదరులు వేఱు ఇందలి విక్రమార్కుని సోదరుఁడు వేఱు. ఇందు కాగ్రంథములలోని యీ క్రింది మాటలే ప్రమాణము.

"అనుజే విక్రమాదిత్యే యువరాజేఽనువర్తిని,
రాజా భర్తృహరి ర్నామ కాన్తాజనమనోరమః"

"అస్తి...ఉజ్జయినీ నామనగరీ. తత్ర చంద్రగుప్తో నామ
బ్రాహ్మణో రాజాభూత్, స రాజా బ్రాహ్మణ క్షత్రియ వైశ్య
శూద్రకులానాం కన్యకావివాహ మనుగృహ్య స్థితః...తాసాం పుత్రాః
క్రమేణ వరరుచిభట్టః విక్రమార్కః భట్టిః భర్తృహరిః"

ఇట్టి యసందర్భోక్తులతోడి కల్పితకథలు చరిత్ర లగునా? ఇట్టి వానిని బట్టి సత్యచరిత్రలు గూడ నిట్టివే యనుభ్రాంతి కలుగకుండుటకై వీనిప్రసంగ మెత్తవలసి వచ్చినది. ఇఁక—

మూఁడవది విక్రమాంకదేవ చరితము—పదునెనిమిది సర్గల యీపద్య కావ్యము చరిత్రవిషయమున హర్షచరిత్రను బోలియున్నది. దీనికర్త యగు బిల్హణుఁడు కాశ్మీర దేశీయుఁడైన మహావిద్వత్కవి. ఇతఁడు కలశభూపతి కాశ్మీర మేలుచున్న కాలమున దక్షిణ దేశమునకు వచ్చి చాళుక్యరాజుల రాజధాని యగు కల్యాణపురము చొచ్చి పాఱ్మాడి భూపతియుఁ ద్రిభువన మల్లాపర నామధేయుఁడు నైన యాహవమల్లు నాస్థానమున విద్వత్కవియై విద్యాపతి బిరుదము నందిన వాఁడని రాజతరంగిణివల్లఁ దెలియుచున్నది.

"కాశ్మీరేభ్యో వినిర్యాన్తం రాజ్యే కలశభూపతేః,
విద్యాపతిం యం కర్ణాటశ్చక్రే పాఱ్మాడిభూపతిః"

ఈ యాహవమల్లుని కుమారుఁడగు విక్రమాంకదేవుఁడే యీచరిత్రకు నాయకుఁడు బిల్హణుఁడు చాళుక్యవంశ రాజుల వర్ణనముతో విక్రమాంకుని చరితము సవిస్తరముగా వర్ణించి కడపటి సర్గలో స్వీయచరిత్ర వర్ణించుకొని యున్నాఁడు. ఇతఁడు

కల్యాణపురము చేరక ముందు దాహలపుర రాజగు కర్ణభూపాలుని యాస్థానమున గొంతకాల ముండి, అత డు నాయకు డుగా గర్ణసుందరీ నాటికను రచియించెను. విక్రమాంకదేవు డు కడపట ననాదరము చూపిన కాలమునందు చోరపంచాశిక [1]. నిర్మించెను. ఈ విషయ మందలి యీ క్రింది శ్లోకమున విదిత మగును.

"సర్వస్వం గృహవర్తి కుంతలపతి ర్గృహ్ణాతు త న్మే పునః,
భాండాగార మఖండ మేవ హృదయే జాగర్తి సారస్వతమ్,
రే ఋద్ధి స్త్యజత ప్రమోద మచిరా దేష్యన్తి మన్మందిరమ్,
హేలాందోళితకర్ణతాలకరటిస్కన్ధాధిరూఢశ్రియః"

రాజతరంగిణిని బట్టి చూచినను, ఈ చరిత్రను బట్టి చూచినను, బిల్హణు డు క్రీ. ౧౦౪౦–౧౧౩౦ నడుమ నుండి చిరకాలము జీవించిన వాడని తెలియ గలదు. చోళచాళుక్య రాజుల సంగ్రామవర్ణన మీచరిత్రలో నుండుటంబట్టి యిది క్రీ. ౧౦౮౮–౧౧౦౦ నడుమ నుదయించిన దని విదిత మగును. ఈ చరిత్రమున మధురా బృందావన కాన్యకుబ్జ కాశీప్రయా గాయోధ్యా దాహల గూర్జర సోమనాథాది పురముల వృత్తాంతము వర్ణిత మైనది. బిల్హణు డు భోజరాజు సభకు బోకున్నను, అతని సమకాలికు డై యానరేంద్రు నిందు సందర్భోచితముగా వర్ణించి యున్నా డు, చక్కగా బరిశీలించిన వారి కీగ్రంథము క్రీ. పదునొకండవ శతాబ్దినాటి సత్యచరిత్ర మని తోచకపోదు. కవిత్వవిషయమున గూడ నిది యానాటి యుత్తమకవితకు దీసిపోక సహృదయరంజక మగును.

సంస్థాన ప్రభువుల చరిత్రము లింక ననేకములు కలవు. వానిలో, కంపణా భ్యుదయ మొకటి. దీనికర్త భట్టశివస్వామి. ఇది యిరువది సర్గల మహాకావ్యము.

రెండవది యైన యచ్యుతరాయా భ్యుదయము రచియించినవా డు రాజనాథ కవి, యిత డరుణగిరినాథుని పుత్రు డు. ఈకృతినాయకు డైన యచ్యుతరాయ డు (అచ్యుతరామ) విజయనగర సామ్రాజ్యపాలక వంశమునకు జెందినవా డు, తిమ్మ భూపతి మునిమనుమ డు. చిక్కమాంబేశ్వర రాజుల పౌత్రు డు. నరసరాజుపుత్రు డు.

---

1. క్రీ, ౧౭౯౮ లో, రామతర్కవాగీశ భట్టాచార్యు డు రచియించినది చౌరపంచాశిక. ఆందొక రాజపుత్రు డు సుందరు డను వా డు కాశీపూజకు డొక రాజకన్య నపహరించిన కథ యందు వర్ణింపబడినది,

కృష్ణరాయల యనంతరము విజయనగర ప్రభువైనవాఁడు. పండ్రెండు సర్గల యీ కావ్యమునం దచ్యుతరాయల ప్రాభవమే హెచ్చుగా వర్ణింపఁబడినది.

పై రాజనాథకవియే సాలువాభ్యుదయ మనెడి నరసింహదేవరాయాభ్యుదయ మను పదమూఁడు సర్గల మహాకావ్యము మఱియొకటి రచియించెను. సాలువవంశము లోని వాఁడును, కల్యాణపురీనాథుఁడును, సురత్రాణుని (సుల్తాను) జయించినవాఁడు నగు గుండదేవుని మునిమనుమఁడగు గుండదేవునికిని మల్లమాంబకును బుట్టిన నరసింహదేవరాయఁ డీకావ్యమున నాయకుఁడు. ఇతనికి మేదినీ మీసరగండ గుర్జం డయ – కటారిసాలువ – సాహిత్యమల్ల – ఘుర్జరీసట్టవిభాట – చంబురాయస్థాపనా చార్య–మండలీకమల్ల వరగండ–ధరణీవరాహ–భువనైకవీర–ఇత్యాది బిరుదములు పెక్కు–కలవు. రాజనాథకవికి దశరూపనారాయణ–డిండిమకవి–చతుర్వ్యుత్తిసార్వ భౌమ–చేరచోళపాండ్య ప్రథమారాధ్య–సరసకవితా సార్వభౌమ–ఇత్యాది బిరుదము లిందు కనఁబడుచున్నవి.

చంద్రగిరి పాలకుఁడైన యీ నరసింహదేవుని ప్రతాపవితరణాది సుగుణము లును, ఇతని పూర్వపురుషుల కృత్యవిశేషములు నిందు వర్ణింపఁబడినవి. ఈ రెండు గ్రంథము లేక కవికృతము లగుటచే నీరాజు లిద్దఱు నేకకాలము వారని తెలియ వచ్చును గాని, వీరిలో నరసింహరాజ ర్వాచీనుఁడు. రాజనాథుని కవితాధార నిరర్గ ళము సరళము మృదుమధురము. ఈ రెండును గేవలము రాజచరిత్ర లగుటచేఁ బఠన పాఠ వ్యవహారమున విస్తరిల్లినవి కావు గాని, భాషనుబట్టియు రసోచిత వర్ణనము లను బట్టియు నివి ప్రాచీనకావ్యముల కీడగుచున్నవి.

తంజావూరు పాలకులైన నాయక రాజులలో ఖ్యాతిగన్న రఘునాథనాయకుని చరిత మతనిభార్యయైన రామభద్రాంబ రఘునాథాభ్యుదయ మనుపేరఁ బన్నెండు సర్గల మహాకావ్యముగా నిర్మించినది. ౯౦౦ శ్లోకములతో వెలయు నీకృతి మహా ప్రబంధమువలె హృదయంగమ మగుచున్నది–అష్టభాషాకల్పిత చతుర్విధ కవితాను ప్రాణిత సాహిత్య సామ్రాజ్య భద్రపీఠారూఢ రామభద్రామ్బా విరచితే-ఇత్యాది గద్యను బట్టి యీమె పాండిత్య కవిత్వసంపదలు తెలియవచ్చును. రఘునాథ నాయకుని జీవిత మిందు ప్రతిఫలించి శాశ్వత మైన దనవచ్చును. కవిత్వము రుచి చూచుట కొకటి—

"అధికశ్రియ మచ్యుతేన్ద్రిసూనుం, రఘునాథంరఘునాథమేవ సాక్షాత్,
హృదయే కలయన్తి యే మహాన్తఃపరమానన్దభరా త్తఏవ ధన్యాఃఁ"

ఈమెవలెనే గంగాదేవి మధురావిజయము రచియించి ఖ్యాతిగాంచినది.

క్రీ. పదియేనవ శతాబ్ది మొదటి భాగములోని వామన భట్టబాణుఁడు నిర్మించిన వేమ భూపాలచరితము గద్యము. కాని, అది చరిత్ర గ్రంథములలో నుత్తమ స్థానమున కర్హమై యున్నది. బాణునిగద్యతోఁ దులఁ దూఁగునట్లు తా నీగద్యము రచియించినట్లు గా నిట్లు చెప్పుకొనియున్నాఁడు.

"బాణకవీంద్రా దన్యే కాణాఃఖలు సరసగద్యసరణీషు,
ఇతి జగతి రూఢ మయశో వామనబాణోఽపమూర్ధ్ని వత్సకులఃఁ"

ఇందుకుఁ దగినట్లే, యీవామనుని కభినవ భట్టబాణబిరుదము వచ్చియున్నదని యీ క్రింది శ్లోకమునఁ దెలియును.

"కవి రభినవబాణఃకావ్య మత్యద్భుతార్థం
భువనమహిమభూమా నాయకో వేమభూపఃఁ"

ఈ చరితమునందు, అద్దంకి రాజధానిగాఁ ద్రిలింగదేశ మేలిన ప్రోలయవేమ భూపతి మొదలుగా వీరనారాయణాపర నామధేయుఁడును, పెదకోమటీంద్రుని పుత్రుఁడు నయిన వేమభూపాలుని వఱకుఁ గల రాజుల యుదంతము వర్ణింపఁ బడినది. అమరుక శతకమునకు శృంగార దీపికావ్యాఖ్య రచియించిన యీవేమభూపుఁ డందలి యవతారికలోఁ దనవంశమును వర్ణించికొని యున్నాఁడు. అందు, తన పితామహుని వర్ణనముతో నారంభించుచు,—

"ఆసీ చ్చతుర్థాన్వయ చక్రవర్తి వేమక్షితీశో జగదేకవీరఃఁ,
ఏకాద శేతి ప్రథయన్తి శఙ్కాం యే నావతారాఃప్రథమస్య పుంసఃఁ"

అని వేముని, పదపడి, తదగ్రజుఁడగు మాచరాజును, తత్పుత్రుఁడగు (పెద) కోమటీంద్రుని, అనఁగాఁ దండ్రిని, తమ్ముఁడగు మాచభూపుని వర్ణించెను. కవులతోఁ గలసి తాను గావ్యామృతాస్వాదన పరుఁడై యమరుకశతక ప్రసంగమున దాని సత్యంతము ప్రేమించినట్లు గూడ నితఁడు వ్రాసికొనెను గాని వామన భట్టబాణాదులలో నొక కవిపేరు గూడఁ దెలుపలేదు.

ఆంధ్ర దేశీయుఁడైన యీవామన భట్టబాణుఁడు వేమభూపాలచరితములోఁ దన్నెక్కువగాఁ బ్రశంసించుకొని యహంకారము చూపినమాట సత్యము. అంతగా

నాత్మస్తుతి యొనర్చుకొనుట మంచి దనఁ జాలము గాని, ఆయత్యుక్తికిఁ దగిన వైదుష్యము మాత్ర మితనికి లేదనఁజాలము.

సుప్రసిద్ధ శివాజీ మహారాజ పుత్రుఁడైన రాజారామ భూపాలుని చరితమును 'రాజారామచరిత' మను పేర నతని యాస్థానకవి యగు కేశవపండితుఁడు రచియించి యున్నాఁడు. ఇది పద్యకావ్యమే. ఇంద్దైదు సర్గలు కల.వు ఈ క్రింది శ్లోక మతని ముఖ్యచరిత్ర తెల్పును.

"ఏవం శ్రీ భవశాల వంశతిలకః శ్రీరామరాజప్రభుః,
ఢిల్లీశేన మహాబలైః పథి కృతాన్ పరిత్యూహశైలా నివ,
సర్వాన్ మ్లేచ్ఛగణా న్విమథ్య మహసా శ్రీవైష్ణవే నాధునా,
తేషా మేవ పరాభవాయ విజయా వర్వర్తి కర్ణాటకే"

తంజావూరు పాలకుఁడును భోసలవంశ విఖ్యాతుఁడునగు శహాజీమహారాజు నలువది యార్వురకు వసతు లేర్పటచి శహాజీరాజపురము కట్టించి యున్నాడు. అట్లు సత్కరింపఁబడినపండితులలోఁ గొందఱు శహాజీ చరిత్రమును వర్ణించి యున్నారు. అందు, అయ్యావా లనఁబడు శ్రీధర వేంకటేశపండితుని శాహేంద్రవిలాస మను నైదుసర్గల కావ్యమును, నల్లదీక్షితులు నిర్మించిన నాలుగు స్తబకముల ధర్మవిజయ చంపువును, గంగాధర పండితుని భోసలవంశావళియు, శేషాచలపతి కృతకోసలభోసలీయమును, శ్రీనివాసకవి శాహరాజాష్టపదియు, లక్ష్మణకవి శాహరాజసభాసరోవర్ణనియు, సుమతీంద్రకవికృత జయఘోషణయుఁ గనవచ్చుచున్నవి. ఈ శహాజీరాజు క్రీ. ౧౬౮౪–౧౭౧౦ నడుమ రాజ్యము చేసినవాఁడు. ప్రజానురంజకుఁడైన యితనివలెఁ గవులస్తుతికిఁ బాత్రమైన రాజాకాలమునలేఁదు.

సర్వదేశ వృత్తాన్త సంగ్రహము—ఈపేర నొక చరిత్రము కలదు. ఇది, అక్బరు చక్రవర్తి రాజ్యము చేయుకాలమున మహామహోపాధ్యాయ మహేశ్వరా కూరు రచియించినట్లు కనఁబడు చున్నది. కవి—

"అథ వంశావళీ లిఖ్యతే. ఏతస్య హజరతిశాహన శాహీకస్య పూర్వజా స్సర్వేఽపి సమ్రాజో బభూవుః" అని యారంభించి పెక్కండ్రు మహమ్మదీయ ప్రభువులను బేర్కొని యున్నాఁడు. ఆయారాజుల కాలములకు సంబంధించిన దేశ వృత్తాంతము లిందు సంగ్రహముగా వర్ణింపఁబడినవి. అయిన నిది నిజమైన దేశ చరితము కాకపోవుట చేతనే యణఁగి యున్న దనవచ్చును. ఇది యముద్రితము.

విజయపురకథ — అనుపేర బీజపూర్ వృత్తాంత మొకచరితముగాఁ బాండు రంగకవి కూర్చియున్నాఁడు. ఇందు —

"...శాకే ౧౪౦౨ ప్లవనామ సంవత్సరే ఆషాఢవద్యసప్తమ్యాం రవివాసరే చోత్తరాభాద్రపదా నక్షత్రం తస్మి న్దినే యవనమతే జకీముహూర్తే అమృతవేలా యాం విలక్షణ శాహరాంతర్దుర్గమధ్యే ఇసూఫపాదశాహానాం సింహాసనే ప్రతిష్ఠాపనం జాతం" అనుగద్య మున్నది. ఇది విజయపుర మేలిన మహమ్మదీయుల చరితము ప్రధానముగా వర్ణించినది.

రత్నసేనవంశముక్తావళి — ఇది సేనకులమునకుఁజేరిన సామంతరాజుల చరితము. ఇందు రత్నసేనుఁడు మొదలుగా రణవిహారసేనునివఱకుఁ గల సేనులు వర్ణింపఁబడిరి. కడపటివానితండ్రి రణబహదూర్సేను. దీనిని రచియించిన భవదత్త పండితుఁడు దీనికాలము నిట్లు తెలిపియున్నాఁడు.

"శాకే చతుర్భుజ ధరాధర భూమియుక్తే —
ముక్తావళీం గ్రథితవాఁ భవదత్తధీమాఁ"

శా. శ. ౧౭౨౪ అగునిది క్రీ. ౧౮౦౨ అగుచున్నది.

వంశలత — అనుపేర నుదయనాచార్యుఁడొక చరిత్ర రచియించెను. పురాణముల నుండి సూర్యచంద్రవంశ రాజుల పట్టికలను సంగ్రహించి యొకచోఁ గూర్చినట్లున్నయిది యుగయుగాంతర రాజుల క్రమమెఱుఁగుట కుపయోగించును.

పైరాజచరిత్రలవలెనే మహాపురుషుల జీవితములుగూడఁ జరిత్రలుగా నిర్మింపఁబడినవి. అందు పెక్కింట మహత్త్వాపాదకములైన కల్పనలు గనవచ్చును గాని, వానిలోఁగూడఁ గొంతసత్యము గోచరింపకపోదు. మహామహేశ్వరజయద్రథ పండితుఁడు నిర్మించిన హరచింతామణి మహిమాపాదకమే కాని, అందు, పాణిని వరరుచి పతంజలుల చరిత్రములుకలవు. అందేకాక, పాణిని చరితము పతంజలి చరితమును వేఱుగాఁ గూడనున్నవి. రామభద్రదీక్షితవిరచితమైన పతంజలిచరిత మెనిమిది సర్గల కావ్యము. దీనికిఁ గనిశిష్యుఁడైన వేంకటేశ్వర పండితుఁడు వ్యాఖ్య నిర్మించెను. కాని మూలము మాత్రమే ముద్రితమైనది.

సంక్షేపశంకరవిజయము. ఇది వ్యాసాచలమహాపండితుఁడు సంతరించిన గురు శంకరవిజయమునకు సంగ్రహరూప మని దీనికర్తయగు విద్యారణ్యులు గ్రంథాదిని

దెలిపి యున్నారు. ఈ విద్యారణ్యుఁడు సాయణాచార్యుల సోదరుఁ డగుమాధవా చార్యుఁడు కాఁ డని కొంద అందురుగాని, యిందలి—

"ఇతిశ్రీమాధవీయే తదుపోద్ఘాతకథాపరః
సంక్షేపశఙ్కరజయే సర్గో ఒయం ప్రథమోఒభవత్"

ఇత్యాది సర్గాంతశ్లోకములనుబట్టి మాధవుఁడే విద్యారణ్యుఁడని విదితమగును. ఇందు పదునాఱుసర్గలు కలవు. లోకప్రసిద్ధమైన యీ కావ్యమున శంకరాచార్యుల జనన విద్యాభ్యాస స్వమతప్రచార మతాంతర విజయాధి బహువిషయములు రసోచిత ముగా వర్ణింపఁబడినవి. ఇది గాక, శంకరాచార్య చరితము శంకరవిజయ విలాసము ననెఁ బఱీరెండు గ్రంథములుగూడ శంకరాచార్యచరిత్రముఁ దెల్పునవి కలవు గాని, వానికి వ్యాప్తికలుగలేదు. ఇందు రెండవది ముప్పది యధ్యాయముల మహాకావ్యము. ఇది చిద్విలాసయతి విజ్ఞానకంద తపోధనుల సంవాదరూపముననున్నది. ఇందలి—

"కృత్వా బౌద్ధనిబర్హణం మృడపురే గోకర్ణ మాసేదివాన్"

ఇత్యాది వాక్యముల శంకరుని దిగ్విజయయాత్ర తెలియవచ్చును. ౭౪ ప్రకరణ ములతోడి శంకరవిజయ మను గద్య ప్రభంధ మొకటికలదు. అది, అనంతానందగిరి రచియించినది. ఇతఁడు శంకరభాష్యమునకు వ్యాఖ్య రచియించిన యానందజ్ఞానుని కంటె వేఱేమో యని తోఁచుచున్నది. ఇం దాచార్యుల విజయయాత్ర పరమత దమనము అద్వైతప్రతిష్ఠ మొదలగు బహువిషయములు వర్ణింపఁబడినవి. ఈ గ్రంథ మచ్చుపడి నట్లు కనఁబడదు. ఇది తప్పక వ్యాపింపఁ దగిన గ్రంథము.

"అనంతానందగిరిణా గురో ర్విజయ ముత్తమమ్,
రచితం యే ఒనుగృహ్ణన్తి తే ముక్తా స్న్యా ర్న సంశయః"

ద్వైతమత గురువుల చరిత్రములను దెల్పెడి మధ్వవిజయము అణుమధ్వవిజ యము జయతీర్థవిజయము తీర్థప్రబంధము మొదలైనవియు, విశిష్టాద్వైతమతప్రవర్త కులగు రామానుజ వేదాన్తదేశికాది గురువుల చరిత్రలు తెలుపు దివ్యసూరి చరితము నిగమాంతాచార్యచరిత్ర వల్లభాచార్యచరిత్ర-మొదలైనవియు లోకమునఁ గొంతవ్యాప్తి గాంచినవి. వీనిలో ద్వైతావలంబనమైన మధ్వవిజయము పదార్థదీపికా వ్యాఖ్యతో వెలయుచున్న యుత్తమ కావ్యము. నిగమాన్తాచార్య చరితమునఁ గవితార్కికసింహ బిరుదాంకితుఁడగు వేంకటనాథ వేదాన్తదేశికాచార్యుఁడు ప్రధాన నాయకుఁడు. పేరు

చంపు వైనను, నాథముని విజయచంపు వొకటి ప్రశంసనీయము. ఇందు, విశిష్టాద్వైత మును బ్రవర్తింపఁజేసిన నాథముని మొదలుగా రామానుజాచార్యులవఱకుఁ గల శ్రీవైష్ణవాచార్యుల జీవితములు వర్ణింపఁబడినవి. దీనికర్త రామానుజదాసుఁడు.

కౌటిల్యార్థశాస్త్రకర్తయగు చాణక్యుని వృత్తాంతము కౌటిల్యకథాసారమను పేర వెలసినది. దీనికర్తయగు రవినర్తకుఁడు, గద్యరూపముగానున్న యాకథను దాను పద్యముగా నిర్మించిన ట్లీవిధముగాఁ జెప్పెను.

"చాణక్యస్య కథా నే యం విద్యతే గద్యరూపిణీ,
అద్య తాం పద్యతాం నేతు ముద్యతో రవినర్తకః"

ఇతని కాలము తెలియరాదు గాని గ్రంథస్థితినిబట్టి యర్వాచీనుఁడనియుఁ బేరునుబట్టి యౌత్తరాహుఁడనియు నూహింపవచ్చును. కవిత్వము సరళమై చదువ నింపుగానున్నది. ఇందుకొక యుదాహరణము.

"బుద్ధి రేవ జయ త్యేకా పుంస స్సర్వార్థసాధనీ.
యద్బలా దేవ కిం కిం న చక్రే చాణక్యభూసురః"

వర్ధమానచరితము యశోధరచరితము ధన్యకుమారచరితము మొదలగుకొన్ని జైనపురుషచరిత్రకావ్యములు కనవచ్చుచున్నవి. ఇందు, పదునెనిమిది సర్గల మొదటి దానిలో జైనమతస్థాపకుఁడగు వర్ధమానుని చరిత్ర వర్ణింపఁబడినది. దీనికర్త అస గుఁడు. చరిత్రము ప్రాచీనమే కాని, యితఁడర్వాచీనుఁడు. మతాభిమానమును బట్టి దేశమున వ్యాపించిన వర్ధమానుని మానవాతీతమైన మహత్త్వాతిశయముతోడిచర్యలను వర్ణించుటయే యిందుకు నిదర్శనము. కాని, కవిత్వము మాత్రము రసవంతమై ప్రౌఢముగా నున్నది. కవియగువాఁడు వేశ్యాలోలునివలెనే యేమియుఁ జూడ బోఁడని యిద్దఱిని బోల్చియిట్లు వర్ణించియున్నాఁడు,

"నాపీక్షతే ఽర్థాపచయం న కష్టం నవృత్తభఙ్గం భువి నాపశబ్దమ్,
మూఢీకృత స్సన్ రసికత్వవృత్త్యా కవిశ్చ వేశ్యార్పితమానసశ్చ"

రెండవదానిని రచియించినవాఁడు వాదిరాజసూరి యనఁబడు షణ్ముఖుఁడు. ఉజ్జయినీ నివాసియు, చంద్రమతీయశోధ్రుల పుత్రుఁడునగు యశోధరుఁడను జైన రాజు నాయకుఁడు. నాలుగుసర్గల యీ కావ్యమున యశోధరుని బాల్యయౌవన రాజ్య

లాభశత్రువిజయాదులు వర్ణింపఁబడినవి. ఈ క్రింది శ్లోకము నాయకుని గుణసంపద కుదాహరణము.

"గురుషు వినయవృత్తిం బన్ధుషు ప్రేమబన్ధం,
రిపుషు కరకృపాణం దర్శయన్నాహవేషు,
అధిగతనయసిన్ధుః సత్యసన్ధః స రాజా,
రణముఖజయసింహో రాజ్యలక్ష్మీం బభార"

మూడవది యేడధికారముల మహాకావ్యము. భట్టారక శ్రీసకలకీర్తి విరచితము, ఇందలి నాయకుఁడు జైనమతావలంబి. వైశ్యులైన ప్రభావతీ ధనపాలుర యష్టమ పుత్రుఁడు, ఉజ్జయినీ నివాసి, పరతత్త్వజిజ్ఞాసు వైనజైనయోగి, ధన్యకుమారాహ్వాయుఁడు.

పైసకలకీర్తియే యిరువది నలుగురు తీర్థంకరులలో మొదటివాఁడగు వృషభనాథుఁడు నాయకుఁడుగా వృషభనాథచరిత మను మఱియొక కావ్యము నిర్మించియున్నాఁడు. పదునైదవ తీర్థంకరుఁడగు ధర్మశర్మ వృత్తాంత మంతయు గ్రహించి హరిచంద్రకవి ధర్మశర్మాభ్యుదయ మనుపేర ౨౧ సర్గల మహాకావ్యము నిర్మించెను.

ప్రభంజన గురుచరిత మనుపేర యశోధర విరచిత మైన జైనచరిత్రము మఱియొకటి కనఁబడుచున్నది. కాని, ఈ యశోధరుఁడు పూర్వోక్త యశోధరుఁడు కాఁడని తోఁచుచున్నది. ఇది యైదుసర్గల కావ్యము. ఇందు, జయావతీదేవసేనుల పుత్రుఁడగు ప్రభంజన గురువను జైనరాజు జీవితము వర్ణింపఁబడినది. దేవసేనుఁడు తన జ్యేష్ఠపుత్రుఁడైన ప్రవరసేనుని వేణ్ణాతటీపురాధీశుని గావించియు, ద్వితీయ పుత్రుఁడైన ప్రభంజనుని బమ్మాపురాధీశుని గావించియు గృహము విడిచి తపోవనమునకు వెడలినట్లు మొదటి సర్గలోఁ గనఁబడుచున్నది. ఈ పురము లిపు డేపేళ్ళఁ బిలువఁ బడుచున్నవో తెలియకున్నది గాని, ప్రభంజనుని కొడుకైన సరళుఁడు విశాలానగరమున రాజ్యలాభము గాంచెనని మఱియొకచోట నున్న దానిని బట్టి యవి విశాలా ప్రాంతములోని వని మాత్ర మూహింప నయ్యెడి.

భద్రబాహుచరిత మనెడి మఱియొక జైనచరిత కావ్యము కలదు. దీనికర్త ఆచార్య శ్రీరత్ననంది. మతల్లికా పద్మధరుల పుత్రుఁడును, కోడీపురపాలకుఁడు నగు భద్రబాహువను జైనరాజు వృత్తాంత మిందు వర్ణింపఁబడినది. ఇతఁడు జైనులలో

శ్వేతాంబరమతము ప్రతిష్ఠించినవాఁడు. నాలుగు పరిచ్ఛేదముల యీ గ్రంథము, మగధదేశములోని రాజగృహము నివాసముగాఁగల చీలినీ శ్రేణిక రాజులకు వీరసేన ముని చెప్పి నట్లున్నది. దీనినిబట్టి రత్ననంది తననాఁటికిఁ గర్ణాకర్ణికగా వినవచ్చిన శ్వేతాంబర మతోద్ధారక భద్రబాహుని చరితము తరువాత గ్రంథముగా నిర్మించె నని విదిత మగును.

ఇట్లే మల్లిసేన విరచితమగు నాగకుమార చరితము మొదలగు మఱికొన్ని జైనచరిత్రలు కనవచ్చును గాని, యిందలి పాత్రములు సత్యము లైనట్లుగా వృత్తాంత మంత సత్యమైన దనుటకు వీలు లేకుండ నద్భుతములు మహిమో పేతములు నై కనఁబడుచున్నవి. అందుచే నివి పూర్వోక్తము లైన హర్షచరిత్రా దుల వంటివి కావఁజాలవు.

అయోధ్యాపాలకుఁడును లోడీవంశము లోనివాఁడునగు లోడీఖాను నవాబు సంతోషమునకై కల్యాణమల్లకవి రచియించిన నాలుగుపటలములసులైమచ్చరిత (సులైమాన్) మను పద్యకావ్యమును, పండితరాజ జగన్నాధకవి రచియించిన అసఫ విలాస మనెడి అసఫ్‌ఖాన్ చరిత్రమును, శహజహాన్ దారాశాహల వర్ణనములతో నిండియున్న జగధాభరణ కావ్యము నను మూఁడును మహమ్మదీయ ప్రభువుల చరిత్రలను దెల్పుచునున్నవి. స్వాశ్రయులైన ప్రభువుల వర్ణనము లగుటచే వీనియం దించుక యతిశయోక్తులు కనిపించినను, ప్రధానవిషయము సత్యదూరము కాదని యితర చరిత్ర గ్రంథములలోని విషయమునుబట్టి తెలియ నగును. అసఫవిలాస మాఖ్యాయిక. దీనిచివర నున్న గద్యమున శహజాను సార్వభౌముఁడు తనకుఁ బండిత రాజబిరుదము ప్రసాదించినట్లు జగన్నాధకవి చెప్పికొని యున్నాఁడు. ఇఁక లోక మునఁ జక్కఁగా వ్యాపించిన భోజచరిత్రమును గూర్చి యించుక—

భోజచరిత్రము ధారానగరాధీశ్వరుని నాయకుని గావించి యుదయించిన దను విషయము మాత్రము సత్యము. దీనికర్త పండిత వల్లభదేవుఁడు. ముద్రితపుస్తక ములం దీ పేరు 'బల్లాల' యైనది. ఇతఁడు మిక్కిలి యర్వాచీనుఁడు. కాళిదాసాది మహాకవులను గూర్చియు విక్రమార్కాది మహారాజులను గూర్చియు లోకమున నద్భుతము లైన కొన్నికథలు కర్ణాకర్ణికగా వ్యాపించినట్లే భోజునిఁ గూర్చియుఁ గొన్ని వ్యాపించినమాట సత్యము. అట్టివానిని జేర్చియుఁ గొన్ని కల్పించియుఁ జమత్కారకారిగా వల్లభుఁడు రచియించిన యిది పుక్కిటి పురాణగాథగాఁ జదివి యానందింపఁదగినదే కాని సత్యమైన చరిత్ర యని నమ్మఁదగినది కా దనుట కొక యుదాహరణము.

భోజుని యాస్థానమందలి ధనపాలకవి తిలకమంజరి యవతారికలో ముంజు డనెడి వాక్పతిరాజు భోజుని పెత్తండ్రి యనియు, అత డు పుత్రసంతాన హీనుడై తమ్ముడైన సింధురాజు పుత్రుడగు భోజుని సింహాసన మెక్కించె ననియు వర్ణించి యుండగా, వల్లభపండితుడు, ముంజుడు భోజుని పినతండ్రియైనట్లును, అన్న యనంతరము రాజ్య మపహరింప దలచి భోజునిఁ జంప నంపినట్లును వర్ణించి యున్నాడు. క్రీ. పూ. ౫౭ లో నున్న కాళిదాసును, క్రీ. ౭౩౦ ప్రాంతములోని భవభూతిని, అట్లే వివిధకాలములలోని మఱికొందఱు కవులను క్రీ. ౧౦౩౦ ప్రాంతము లోని భోజుని సభకుఁ జేర్చి వర్ణించి యున్నాడు. దీనినిబట్టి యిది సత్యచరిత్రము కాదని తెలిసికొని యిఁక గథాకావ్యములు కొన్ని చూతము,

కథాకావ్యములు—ఈ పేరు విన్నంతనే ముందు బృహత్కథ స్మృతికి వచ్చుట నైజము. అది సంస్కృతము గాకపోయినను, సంస్కృతములోని పెక్కు కథా కావ్యములకుఁ దల్లి. కావున ముందు దానిం గూర్చి తెలిసికొందము.

బృహత్కథ. ఇది పైశాచీ ప్రాకృతభాషలో నుదయించిన కథాకల్పతరువు. దీనికర్త గుణాఢ్యుడు. ఈ మహాకవి కాలమిది యనుటకుఁ దగిన యాధారములు లభింపకున్నను, ఎవరికిఁ దోచినట్లు వా రితనికాలము నిర్ణయించుచు వచ్చిరి. కాళి దాసును, క్రీ. నాల్గవశతాబ్ది కీవలఁ బెట్టిన కొందఱు పాశ్చాత్యులు, గుణాఢ్యుని, క్రీ. మూఁడవ శతాబ్దిలోఁ జేర్చిరి [1]. వారి యూహలను గూర్చి యంత విచారింపఁ బనిలేదు గాని, భాసమహాకవిని క్రీ. పూ. రెండుమూఁడు శతాబ్దులలోఁ జేర్చుట కుద్యమించిన గణపతిశాస్త్రిగారు, భామహుని క్రీ. ప్రూ. మొదటి శతాబ్దిలోఁ బెట్టి అతని యలంకారమున బృహత్కథ పేరు కనఁబడ లేదని గుణాఢ్యుఁ డతని తరు వాతి వాఁడనుటయు, భాసుని స్వప్నవాసవ దత్తాదులనుండియు లోకమునుండియుఁ గొన్ని కథలు గ్రహించి వానికిఁ దోడు కొన్ని కథలు కల్పించి గుణాఢ్యుఁడు బృహ త్కథ యల్లె ననుటయు [2], ప్రాచీన సంప్రదాయ విరుద్ధములై యనుచితము లగు చున్న వని మాత్రము చెప్పక తప్పదు. పురాణేతిహాసాదులలోని కథలకుఁ గాక తక్కిన యెల్ల కథలకును దల్లి బృహత్కథ యనెడి విశ్వాసము నేఁటిది కాదు.

---

1. చూ. కీతుపుడితుని సంస్కృత నాటక చరిత్రము. పుట 52.
2. చూ. స్వప్నవాసవ దత్తపీఠిక. అనంతశయన ముద్రణము.

రత్నావళీ కాదంబర్యాదులలోని యట్టికథలు గాంచిన ధనంజయాది పూర్వులు రామాయణాదుల మాడ్కి బృహత్కథయుఁ గావ్యరచన కుపయోగించు వస్తువిచ్చు మహా గ్రంథమని పొగడి యున్నారు. దండివంటి మహాకవి—

"భూతభాషామయీం ప్రాహు రద్భుతార్థాం బృహత్కథామ్"

అనుచు బృహత్కథ నెక్కువగాఁ బ్రశంసించి యున్నాఁడు. కాళిదాసు వంటి మహాకవి—

"ప్రా ప్యావన్తీ ముదయనకథాకోవిదగ్రామ వృద్ధాన్,
పూర్వోద్దిష్టా మనుసర పురీం శ్రీవిశాలాం విశాలామ్"

అనుచు బృహత్కథలోని వాసవదత్తా వత్సరాజులకథ లవంతీదేశములోని పెద్దలు ప్రాచీనము లైన యితిహాసముల మాడ్కిఁ జెప్పుకొనుచుండెడి వారని సూచించి యున్నాఁడు. ప్రాచీను లిట్లు బృహత్కథ యపూర్వతను ప్రాచీనతను ఘోషించుచుండ, తొలుత నేడు లక్షలగ్రంథముగా నుదయించిన బృహత్కథ కేడు వందల గ్రంథమైనఁ గాని స్వప్నవాసవదత్తా కథాలేశము దిక్కయ్యే ననుట సాహసము కాదా?

మహామహేశ్వర జయద్రథుఁడు రచియించిన హరచరిత చింతామణి యను మహాకావ్యమునఁ గొన్ని యద్భుతోక్తులు నతిశయోక్తులు నున్నమాట సత్యమే కాని, హరమహత్త్వ ప్రశంసాపరము లైనవానిని బరిశోధించినచో నందు సత్యము లైన చరితాంశములు కొన్ని బయటఁ బడకపోవు. అందలి యిరువదియేడవ పరికాశము శబ్దశాస్త్రావతారము దెల్పునది. అందు గుణాఢ్యునికి సంబంధించిన కథ యిట్లున్నది.

"పార్వతి యొకప్పు డపూర్వమైన కథ చెప్పవలసిన దని పరమేశ్వరునిఁ గోరఁగా నతఁ డామెకు సప్తవిద్యాధరులకు సంబంధించిన కథలు చెప్పెను. వారి భక్తుఁడగు పుష్పదంతుఁడు తుమ్మెదయై వారున్నచోటఁ బ్రవేశించి, ఆ కథలువిని, పిదప నిజరూపముతో నింటికి వచ్చి, అద్భుతమైన వానిని దన భార్యయగు జయకుఁ జెప్పెను. తరువాత నొకనాఁడు పార్వతి చెలికత్తెల కా కథలు వినిపించు సమయమున జయ యంతకుమున్నే యాకథలు విని యున్నట్లు తెలిసికొని పుష్పదంతుని రావించి నిజము చెప్పించి, యతనిని మర్త్యుఁడవై పుట్టు మని శపించి, అతనియెడఁ బక్షపాతము గల మాల్యవంతుఁడను వానిని గూడ నట్లే శపించెను.

అపుడు జయ పార్వతీదేవిని బతిమాలుకొనఁగా, కుబేరశాపహతుఁ డైన సుప్రతీ కుఁడు వింధ్యాటవిలోఁ గాణభూతి యనుపేరఁ దిరుగుచున్నాఁడు. వానికి నీభర్త యీకథలు చెప్పి శాపవిముక్తుఁ డగు ననియు, వానివలన నీకథలు విని మాల్య వంతుఁడు శాపవిముక్తుఁ డగు ననియు ననుగ్రహించెను.

పుష్పదంతుఁడు కౌశాంబీనగరమున వసుదత్తా సోమదత్తులకు వరరుచి యను పేరఁ బుట్టి, నందరాజపాలిత మగు పాటలీపుత్రమున వర్షోపాధ్యాయునివద్ద సకలవిద్యలును, ముఖ్యముగా వ్యాకరణ శాస్త్రమును బఠించి పరమేశ్వర శిష్యుఁడై శబ్దశాస్త్రము పఠించి వచ్చినపాణిని నోడించెను. ఇది తెలిసి భగవంతుఁ డైన శంకరుఁడు హుంకరించినంతనే పాణిని వరరుచి నోడించెను. అంత వరరుచి మూర్ఖుఁడై వింధ్యాటవి కేగి కాణభూతి యనువానిని జూచి స్వజాతిస్మృతి గలుగ నతనికిఁ బూర్వోక్తము లైన కథలు చెప్పి శాపవిముక్తుఁ డయ్యెను. ఇది యిట్లుండ—

మర్త్యలోకమున గుణాఢ్యుఁడను పేరఁ బుట్టిన మాల్యవంతుఁడు సకలవిద్యా పారంగతుఁడై సుప్రతిష్ఠిత దేశమును పాలించు సాతవాహన భూపాలుని మంత్రియై కొంతకాల ముండి, తరువాత సంస్కృత ప్రాకృత దేశభాషలు మూఁడును బరిత్యజించి మౌన మవలంబించి వింధ్యాటవికి వచ్చి, మూఁడుభాషలకు వేఱై యక్కడి పిశాచములు మాట లాడుకొనుచున్న క్రొత్తభాష విని దాని నభ్యసించు చున్నంతలోఁ గాణభూతి కనఁబడి యతనికిఁ బుష్పదంతుఁడు చెప్పినకథలు చెప్పెను. గుణాఢ్యుఁ డత్యాశ్చర్యకరము లైన యాకథ లానందముతో విని పరవశుఁడై యడవిలో వ్రాఁతసాధనములు లభింపమిచే భూర్జపత్రములమీఁద దననెత్తుటితోఁ బిశాచ భాషలోనే, ఆయేడు విద్యాధర కథల నేడులక్షల గ్రంథ మగునట్లుగా రచియించి లిఖించి బృహత్కథ యను పేరుపెట్టి దానిని వ్యాపింపఁజేయునను తలంపుతో నొక భృత్యునిచేతి కిచ్చి సాతవాహన భూపాలునికిఁ బంపించెను. మదమత్తుఁడైన యారా జాపత్ర సంపుటము లందుకొని చూచి చీ యని విసరివేసెను. ఆ భృత్యుఁడు నాపత్రము లన్నియుఁ జేర్చి మూటగట్టుకొని వచ్చి గుణాఢ్యుని కిచ్చి జరిగిన సంగతి విన్నవించెను. అంత గుణాఢ్యుఁడు విచారించి యొక యగ్నికుండ మేర్పఱిచి యొక్కొక పత్రములోని గ్రంథము నాయడవిలోని పశుపక్షులు గూడ వినునట్లు బిగ్గరగాఁ జదువుచు దాని నగ్నిలో హోమము చేయుచుండెను. ఇట్లీహోమము జరుగుకాలమున నయ్యడవిలోని జంతువు లెల్ల నిరాహారములై యాకథలు వినుచు నట్లే యుండి శుష్కించుటచే సాతవాహనునికి మంచిమాంసము లభింపలేదు.

అందుచే నతనికి జబ్బు వచ్చినది. మృగఖగములు శుష్కించిపోవుటకు గుణాఢ్యుఁడు చేయు గ్రంథహోమము కారణ మని తెలిసినది. అంత నతఁడు పశ్చాత్తప్తుఁడై వెంటనే యాయడవికి వచ్చి గుణాఢ్యునికి నమస్కరించి గ్రంథహోమము మానవలసిన దని ప్రార్థింపఁగా నతఁడయ్యో! ఇప్పటి కాఱు కథలుగల యాఱులక్షల గ్రంథ మగ్ని పాలయినది. ఇంక లక్షగ్రంథ మగు నరవాహన దత్తునికథ యొకటియు మిగిలియున్నది. దీనిఁ గొనిపోయి లోకమునఁ బ్రవర్తింపఁజేయు మని యతని కిచ్చెను. సాతవాహనుఁడు సంతోషముతో దానిఁ గొనిపోయెను. గుణాఢ్యుఁడైన మాల్యవంతుఁడు శాపవిముక్తుఁడై శివసన్నిధి కేగెను. ఆకథలు విన్న పిశాచ గణములు దివ్యత్వము చెందెను."

ఈ కథలోని మహత్త్వపర మైన శివసంబంధ కల్పన మటుంచి చూచినచో గుణాఢ్యుఁ డనెడి మహాకవి తనకాలమునఁ దనదేశమందు వాడుకలో లేని పైశాచీ ప్రాకృతభాషలో నపూర్వమైన బృహత్కథ రచియించి నాఁడనుట యసంగతము కాదుగదా! ఇఁక దక్కిన విషయములను ద్రోసి పుచ్చి గుణాఢ్య సాతవాహన సంబంధము మాత్రము గ్రహించి, ఆసాతవాహనుఁడే శకకర్త యైన శాలివాహనుఁడను నిశ్చయమునకు వచ్చి, గుణాఢ్యుఁడు క్రీ. శ. ప్రాంతమందలి వాఁడని యిప్పటి విమర్శకులు కొందఱు చెప్పుట యెట్లుచితమో చూడుఁడు. ఇందు మూఁడాక్షేపములు గలవు.

ఒక రాజునకే సాతవాహన శాలివాహన సంజ్ఞలు స్థిరపడినవా? గుణాఢ్య వర్ణిత సాతవాహనుఁడేనా శకకర్త యైన శాలివాహనుఁడు? పైకథవల్లఁ బాటలీపుత్రరాజగునందుఁడును సుప్రతిష్ఠిత దేశపాలకుఁడైన సాతవాహనుఁడును సమకాలికులైనట్లు గోచరించుచుండ, ఆసాతవాహనుఁడే క్రీ. శ లో శకము స్థాపించిన శాలివాహనుఁ డనవచ్చునా? వీనికి సమాధానములు సులభసాధ్యములు కావు. కావున నపమార్గము విడిచి సరియైన త్రోవకు వత్తము. క్రీ. పూ. ౫౬ ప్రాంతమందలి కాళిదాసు వత్సరాజకథను బేర్కొనుట చేతను, అంతకుఁ గొంచెము పూర్వుఁడైన భాసుఁడు బృహత్కథలోని వాసవదత్తా వత్సరాజుల కథను దనరూపకముల వర్ణించుటచేతను, వారిద్దఱికిని బృహత్కథ రచియించిన గుణాఢ్యుఁడు పూర్వుఁడై క్రీ. పూ. రెండవ శతాబ్ది మొదటనో మూఁడవశతాబ్ది కడపటనో యుండియుండు నని భావించుటయే యిప్పటికి సముచితము.

"సముద్దీపిత కందర్పా కృతగౌరీ ప్రసాధనా,
హరలీ లేవ నో కస్య విస్మయాయ బృహత్కథా"

అనురీతిని భట్టబాణాది మహాకవుల ప్రశంసకుఁ బాత్రమైన యీ బృహత్కథ క్రీ. పన్నెండవ శతాబ్దివఱకును గూడ సజీవమై యున్నట్లు తెలియవచ్చును గాని, ప్రాకృతభాషలు, దేశమునందు మిక్కిలి మాఱురూపము చెందిపోవుట కారణముగా నిది వ్యవహారభ్రష్టమై యంతట నంతరించి యుండును. ఐనను దీని సంగ్రహాను వాదముల మూలముగా నిది దేశ దేశాంతరముల స్మరింపఁబడుచుఁ దనయునికిని జాటుచునే యున్నది. ఈ యనువాదములో మొదటి దగు బృహత్కథా శ్లోక సంగ్ర హము ౪౫౨౪ శ్లోకములతోడి యిరువది యెనిమిది లంబకముల గ్రంథము, దీని కర్తయగు బుధస్వామి క్రీ. ఎనిమిది లేక తొమ్మిదవ శతాబ్దిలోని వాఁడయినట్లును నేపాల దేశీయుఁ డైనట్లును, ఈ గ్రంథము సజీవమై యున్నట్లును, ఏ. బి. కీతు పండితుఁడు తెలుపుచున్నాఁడు [1]. ఇది నాకు లభింపనందున దీనిని గూర్చి యింత కంటె వ్రాయఁజాలను. రెండవది యగు బృహత్కథామంజరి ముద్రితమై యున్నది. ఇది మొదటి దానికంటెఁ జిన్నది. విషయ మంతకంటెను సంగ్రహము. దీనికర్త ప్రసిద్ధుఁడగు క్షేమేంద్రుఁడు. ఇతఁడు కాశ్మీర రాజైన యనంతవర్మ యాస్థానకవి. క్రీ. ౧౦౬౦ ప్రాంతమువాఁడు. మూఁడవ దగు కథాసరిత్సాగరమును ముద్రితమై బహుదేశముల వ్యాపించినది. పదునెనిమిది లంబకముల యీ గ్రంథ మున ౧౨౪ తరంగములు కలవు. దీనికర్త యగు సోమదేవభట్టు కూడఁ గాశ్మీర రాజయిన యనంతవర్మ యాస్థానములోని వాఁడై ఆనందేంద్రుని భార్యయైన సూర్య వతీదేవి కోరికచే నీగ్రంథము నిర్మించినట్లు గ్రంథాంత శ్లోకమునఁ దెలియుచున్నది. దీనినిబట్టి క్షేమేంద్రుఁడు బృహత్కథామంజరి రచియించిన పిదపనే యీగ్రంథ ముదయించి నట్లును దీనికాలము క్రీ. ౧౦౭౦ ప్రాంత మైనట్లును, ఊహింపఁ బడుచున్నది.

ఈ మూఁటింటిలో గొప్పఖ్యాతి గడించినది కథాసరిత్సాగరమే. బృహ త్కథా వృత్తాంతమును గ్రంథారంభణ సమర్థనమును దెల్పెడి యిందలి మొదటి కథా పీఠలంబకములోని—

---

1. See. A. B. Keith's Classical Sanskrit Literature. P. 91.

యథామూలం తథైవైత స్నమనా గప్యతిక్రమః
గ్రన్థవిస్తర సంక్షేపమాత్రభాషా చ భిద్యతే"

అను శ్లోకమును బట్టి, సోమదేవభట్టు మూలమైన బృహత్కథను జూచుచునే, అందందు విపులమైన వర్ణనాదికమును సంగ్రహించుచు, మూలము నెంత మాత్ర మతిక్రమింపక యీభాషాంతరీకరణము కావించిన వాఁడని విదితమగును. సంస్కృతభాషనుండి యితరభాషల కెన్నో గ్రంథము లనువదింపఁబడినవి. అనువదింపఁబడు చున్నవి. కాని, పూర్వకాలమున దేశభాష యైన యొక ప్రాకృతము నుండి సంస్కృతమున కనువదింపఁబడిన యేకవిషయకము లైన గ్రంథములు మాత్ర మీమూఁడే యనియు, వీనిలోఁ గథాసరిత్సాగర మిపుడెల్ల భాషలకుఁ జేయుచున్న యుపకార మపార మనియుఁ జెప్పవచ్చును.

సోమదేవుని మఱియొక కృతి కనఁబడదుగాని, క్షేమేంద్రునివి మాత్రము సుమారు ముప్పది యున్నవి. అందు మునిమతమీమాంస నీతికల్పతరువు మొదలైనవి కొన్ని నామమాత్రావ శేషములు. ఇతని యౌచిత్య విచార చర్చను గూర్చి యలంకార ప్రకరణమునఁ గలదు. ఇతఁడు బృహత్కథను సంగ్రహించినట్లే రామాయణ భారత కాదంబరీ వాత్స్యాయన సూత్రాదులను గూడ సంగ్రహించి పద్య కావ్యములుగా రచియించి యున్నాఁడు. వ్యాసదాసుఁ డనఁబడు నితనిముద్రిత కృతులలో, కలావిలాస మను పదిసర్గల చిన్న కావ్యము మిక్కిలి మనోహరముగా నుండును. కామ మోహ దంభాదుల దుర్లక్షణములను విశదీకరించు నిది లోకానుభవమునకు దర్పణముగా నున్నది. అతని దర్పదళనము గూడఁ జదువ నింపై వ్యాప్తి గాంచినది.

పంచతంత్రము—సకలజగ మెఱిఁగిన మహాగ్రంథ మిది. దక్షిణ దేశమందలి మహిళాపురము పాలించిన యమరశక్తి రాజు నానతిచే నతని పుత్రులకు నీతి గఱపవిష్ణుశర్మయను మహాపండితుఁడీ గ్రంథమును నిర్మించినట్లు తెలియుచున్నది. భర్తృహరి నీతిశతకములోని పద్య మిందుండుటను బట్టియు, ఆఱవశతాబ్ది మధ్యకాలమం దౌషరువానను పారసీకరాజు రాజ్యము చేయుచుండ నీకావ్యము పారసీక భాషలోనికి మార్చఁబడినట్లు తెలియుటను బట్టియు నితఁడు క్రీ. ఆఱవశతాబ్ది మొదటివాఁడని తోఁచుచున్నది గాని, ఎనిమిదవ శతాబ్దిలోని దామోదర గుప్తాదుల కొన్ని శ్లోకములిందు కనవచ్చుటం జేసి యిది యాశతాబ్ది కడపటిదేమో యని కొంద ఱనుమానించుచున్నారు. సి. పి. బ్రౌను పండితుఁడు జర్మనీలోను ఇంగ్లండులోను ముద్రిత

మైన పంచతంత్రమునకును నేటి భరతఖండమందలి పంచతంత్రమునకును గొన్ని చోట్ల భేదము కనవచ్చు చున్నదని తెలుపుటంబట్టియు, దామోదరగుప్తాదుల శ్లోకములు తరువాత నిందు ప్రక్షిప్తములై యుండు ననుట కవకాశ ముండుటంబట్టియు, నిది, యీఅవశతాబ్ది మొదటి దనుటయే సముచిత మని భావించుచున్నాను.

విష్ణుశర్మ గ్రంథాదిని వ్రాసిన శ్లోకములను బట్టి మను బృహస్పతి శుక్ర పరాశర చాణక్యాది పూర్వుల గ్రంథములంగలి యైహలౌకిక పారలౌకిక రాజకీయనీతుల సారము ముద్ద గావించి బృహత్కథలోని చక్కని కథలలో నిమిడ్చి పాఠకలోకమున కమృతపాయసము మాడ్కినా స్వాదింప నతడొసగి నాడని తెలియగలదు. ముద్దు లొలుకు చక్కని వాక్యములతోను మృదువైన శైలితోను మనోహరము లైన సందర్భోచిత పద్యములతోను విలసిల్లు నీ గ్రంథము సంస్కృతాక్షరాభ్యాసము గావించినంత బాలుర కైనను సులభముగా దెలియునట్లున్న దనుటకంటె సారస్వతమున దీనికిగల యున్నతస్థానమును వేఱుగా వర్ణింప నక్కఱలేదు. మిత్రభేదము మిత్రలాభము కాకోలూకీయము లబ్ధనాశనము అపరీక్షితకారకము, అనెడి యైదుతంత్రముల విరాజిల్లు నిది పాఠకలోకమునకు గురువై ప్రభువై మిత్రమై కళత్రమై వేదశాస్త్ర పురాణాది కల్పమై ప్రాపంచిక జ్ఞానమును గరతలామలకము గావింపఁ జాలియున్నది.

"సకలార్థ శాస్త్రసారం జగతి సమాలోక్య విష్ణుశర్మేదమ్,
తన్త్రైఃపఞ్చభి రేత చ్చకార సుమనోహరం శాస్త్రమ్"

అనుచు నిది సకలశాస్త్రసార మని కవీంద్రుఁడు చెప్పినమాట యెంతయు సత్యము.

హితోపదేశము—పంచతంత్రమువలె లోకప్రసిద్ధమైన యీ పద్యకావ్య మెల్ల విధముల దాని ననుకరించియు ననుసరించియుఁ బుట్టినది. ఇదియు విష్ణుశర్మ రాజపుత్రులకుఁ జెప్పిన దని యవతారిక చెప్పును గాని యిది విష్ణుశర్మ ప్రణీతము కాదు. అర్వాచీనుఁ డొకఁడు విష్ణుశర్మయందలి గౌరవముచే నతనిపేర దీనిని నిర్మించె ననుట నిజము, దీని ప్రయోజనమును గ్రంథకర్త యిట్లు చెప్పియున్నాఁడు.

"శ్రుతో హితోపదేశోఽయం పాటవం సంస్కృతోక్తిషు,
వాచాం సర్వత్ర వైచిత్ర్యం నీతివిద్యాం దదాతి చ"

మిత్రలాభాది ప్రకరణములతోడి యిది పాఠకలోక విదితము. దీని ననుసరించి ధవళచంద్రరాజు నాదరముగాంచిన నారాయణ పండితుఁడు హితోపదేశము రచియించినట్లు తెలియుచున్నది. రచన భేదించును గాని విషయభేదము లేదు.

"తావన్నారాయణేన ప్రచరతు రచిత స్సంగ్రహోఽయం కథానామ్"
శ్రీమా న్ధవళచంద్రోఽసౌ జీయా న్మాండలికో రిపూన్
యే నాయం సంగ్రహో యత్నా ల్లేఖయిత్వా ప్రచారితః"

హితోపదేశ మనెడి యర్వాచీన నీతికావ్యము మఱియొకటి కలదు [1]. కర్త పేరు తెలియదు. ౩౧ అధ్యాయముల దాని యవతారికలో—

ఇస్రాయేల్ రాజదాయూద తనయేన సులేమనా,
అయం హితోపదేశానా మభిప్రాయః ప్రదర్శ్యతే"

అను దానినిబట్టి సులేమనే దీనిని రచియించె ననియు, లేక సులేమనుహితోపదేశముల యభిప్రాయ మిట్లు ప్రదర్శింపఁబడె ననుచు మఱియొకఁ డీగ్రంథము నిర్మించె ననియుఁ గూడ భావింపనగుచున్నది. ఇందలి హితోపదేశములు బైబిలులోని కొంత గ్రంథము ననుసరించిన దని యొక రనిరి. ఎట్లయిన నిది నవీనమైన నీతికావ్యము గాని కథాకావ్యము కాదు.

వేతాలపంచవింశతి—ఇది వేతాలుఁడను పిశాచరాజు విక్రమార్కునకుఁ జెప్పినట్లు కల్పింపఁబడిన యిరువదియైదు కథల కావ్యము. దీనికర్త శివదాసుఁడని యొక వ్రాఁత ప్రతిలోను వల్లభదాసుఁడని యింకొక వ్రాత ప్రతిలోను గద్యలవల్లఁ దెలియుచున్నది. శివదాసుఁడు కర్త యని తెలిపెడి ప్రతులలోఁ గూడ గ్రంథారంభాదికము కొంచెము భిన్నముగాఁ గనఁబడుచున్నది. వల్లభదాస నిర్మితమని చెప్పెడి ప్రతిలోఁగూడఁ బైప్రతులలో నున్నట్లే 'ప్రణమ్య శిరసా దేవ' మిత్యాదిమంగళాచరణాదిక మీషద్భేదముతో నట్లే యున్నది. పరిశీలించి చూడఁగాఁ దరువాతఁ దరువాత గ్రంథలేఖకులు చేసినమార్పులు ప్రక్షిప్తములు పైభేదములకుఁ గారణ మనియు, వల్లభదాసుఁడే శివభక్తుఁ డగుట శివదా సనఁబడె ననియుఁ దెలియుచున్నది.

1, మద్రాసు ప్రాచ్య పుస్తకాగారము-అముద్రిత గ్రంథపట్టిక 21—-$(_1{}^8)_{61}$

"శివదాసవిరచితాయాం వేతాలపఞ్చ వింశతికథాయామ్"
"శ్రియాన్వయ ప్రసూతేన కాయస్థకులశూలినా,
కృతా వల్లభదాసేన జగదానన్దకారిణీ"

పైశ్లోకములోని శూలిశబ్దము శివవాచకమై వల్లభదాసు శివదాసనఁబడె ననెడి పైయూహను బలపఱుచుచున్నది. ఇది యిటులుండ—జంభదత్త విరచితమైన వేతాలపంచవింశతి మఱియొకటి కనఁబడుచున్నది. దీనియారంభమే వేఱు. "సన్ధి శ్రీవర వక్త్రకమలా దాకర్ణ్య" యనియు, "సన్ధి శ్రీజమ్భదత్త విరచితకథాపీఠే" యనియుఁ గనవచ్చు మాటలను బట్టి సంధి శ్రీవరదేవుని శిష్యుఁడో పుత్రుఁడో యైన యితఁడీకృతి పూర్వవేతాల పంచవింశతి చూచి తరువాత రచియించె నని తెలియుచున్నది.

ఈ రెంటియందును శృంగార వీరాద్భుతాది రసములతోడి జీమూతవాహనాది మహాపురుషుల గాథలు కనవచ్చుచున్నవి. వీనిలో మొదటిది బృహత్కథామంజరి ననుసరించిన దనుట కొకప్రతిలోఁ గనవచ్చెడి "ఇతి బృహత్కథా మంజర్యాం పంచ వింశో వేతాళః" ఇత్యాది వాక్యములే ప్రమాణము. దీని ననుసరించినదే—

విక్రమార్కచరితము—ఇదియే ద్వాత్రింశత్సాలభంజిక యనఁబడుచున్నది. ఇది ముప్పది రెండుకథల గ్రంథమని యీ పేరే చెప్పును. ఈ పేరఁ బద్యకావ్య మొకటియు గద్యకావ్య మొకటియుఁ గనవచ్చును. పద్యకావ్యకర్త నందికేశ్వరుఁడు, నందీశ్వరయోగి, యని వ్రాఁతప్రతుల రెండువిధములఁ గనవచ్చుచున్నాఁడు. గద్యకావ్య కర్త పేరు కనఁబడదు. ఈరెంటియందలి విషయము మాత్రము సమానమే. కాలయాపనార్థము పార్వతికిఁ బరమేశ్వరుఁడీ కథలు చెప్పె ననుమాట రెంటియందును గలదు. దీనిని బట్టి పద్యకావ్యమును జూచి తరువాత గద్యకావ్య ముదయించె ననవచ్చును.

భోజమహారాజు తనకు లభించిన విక్రమార్కుని సింహాసన మెక్కుట తథ్యమించినపుడు 'విక్రమార్కుని శౌర్యసాహసౌదార్యాది సుగుణములు లేకయే యతని సింహాసన మెక్కఁ దలఁచితివా? నిలు' మని యాఁపి యందలి ముప్పదిరెండు బొమ్మలు క్రమముగా నొక్కొక్కకథ చెప్పినట్లున్న దీనికిఁ బైరెండుపేళ్ళ సముచితములగు చున్నవి. ఈ కథలు దేశప్రసిద్ధములు. దీనికి. సింహాసన ద్వాత్రింశిక యను మఱియొక పేరు గూడఁగలదు.

శాలివాహనకథ—ఈ పేర ఁఁఁ సర్గల గొప్పకావ్య మొకటికలదు. ఇందు మొదటి సర్గలో ఁ గొంత వచన మున్నది. అది యిట్లు చెప్పుచున్నది,

దేవేంద్రుని పుత్రుఁడు గంధర్వసేని యనువాఁడు శాపవశమున భూలోకమునకు వచ్చి మదయంతి యను పామరజాతి రాజకన్యను పెండ్లాడి యవంతీ రాజ్యపాలకుఁడై యుండెను. అతనికి విక్రమాదిత్యుఁడను కొడుకు పుట్టెను. యుక్తవయస్సు రాఁగానే యతనికి రాజ్య మిచ్చి గంధర్వసేని తపస్సునకుఁ బోయెను. విక్రమార్కుఁడు దిగ్విజయ మొనర్చుచు నొకనాఁడు సకలసైన్య సమేతుఁడై నర్మదా తీరమందలి తపోవనమునకు వచ్చెను. అక్కడ సుధీనామకుఁడగు బ్రాహ్మణుఁడు తపోనిష్ఠుఁడై యుండెను. రాజ్యమత్తుఁడైన విక్రముఁ డతనికి నమస్కార మైనఁ జేయలేదు. అందుచే నామునికిఁ గోపము వచ్చినది. అంతలో దైవవశమున నర్మదేశ్వరునిఁ బూజించుటకై నాగలోకమునుండి వాసుకి కూఁతురు భానుమతి యచ్చటికి వచ్చెను. ఆముని యాకన్యను జూచి మనసులో 'ఈమెకు మహావీరుఁడైన పుత్రుఁడెపుడు పుట్టునో యపుడు విక్రమార్కునికి మరణము సంభవించును" అని తలఁచుకొనెను. వెంటనే యా కన్యకు గర్భ మైనది. ఆమెకుఁ బుట్టినవాఁడే శాలివాహనుఁడు. అతఁడే విక్రమార్కాంతకుఁడు"

ఈకథ సత్యమా యసత్యమా యను విచారణ యనావశ్యక మని కథా సరణియే చెప్పుచున్నది. కాని. శ్రీహర్ష విక్రమాదిత్యుఁడు శకకర్తయైన శాలివాహనునికిఁ బూర్వుఁ డనెడి యొక సత్యలేశము మాత్రము దీనినుండి గ్రహింప వచ్చును, దీనికర్త గూడ వేతాలపంచవింశతి నిర్మించిన శివదాసే యని సర్గాంత గద్యలవల్లఁ దెలియును. మిక్కిలి యర్వాచీనుఁడైన యతఁడిట్టి యద్భుత కథలు వ్రాయుట కలవాటు పడినవాఁడే.

విక్రమసేనచరితము—ఇందు ప్రతిష్ఠానపుర రాజగు విక్రమసేనునకు వేతాలుఁడు కథలు చెప్పుట కనవచ్చును. విక్రమసేనుఁడు సకలజన రంజకముగా దేశము పాలించు కాలమున క్షాంతిశీలుఁడను నొక శ్రమణసన్యాసి యతనివద్దకు వచ్చి యచ్చటికి దగ్గఱగా నున్న యొక శింశుపావృక్షము చెంతకుఁ బొమ్మని చెప్పెను. ఆ రాజట్లు వెడలఁగా నందు వేతాళుఁడు కనఁబడుట మొదలగు విషయముతోఁ గథాకథన మారంభ మగును. అందుకు మూల మేమో తెలియఁజాలము గాని, విక్రమ-విక్రమార్క—విక్రమ సేనాది నామములతోడి యొకరాజునకు సంబంధించిన కథలు మాత్ర మనేకము లనేకవిధముగా దేశమున వ్యాపించి గ్రంథరూపము దాల్చినవి.

శుకసప్తతి—ఇది యొక చిత్రమైన కథాకావ్యము. ఇందు నీతిమార్గ ముప దేశించు డెబ్బదికథలు కలవు నందభూపాలుని పుత్రుఁడగు వినయకందర్పుఁడు, తన సేవకుఁడైన దేవదాసును జంద్రికాగిరికిఁ గార్యార్థము పంపించి, అందకత్తె యగు నతనిభార్యతోఁ గ్రీడింప యత్నించి ప్రభావతి యను పేరుగల యాతన్వి యింటికి నిరంతరము రాత్రికాలమున వెళ్ళుచుండ, దేవదాసు పెంచిన చిలుక ప్రతి దిన మొక్కొక్క నీతికథ చెప్పుచు నతని నింటికిఁ బంపివేయుచుండును. ఇట్లు డెబ్బది దినములు చెప్పిన కథలే శుకసప్తతి యనుపేర వెలయుచున్నవి. ఆకథలు—ముని వైరాగ్యము స్త్రీసాహసము శ్రీశైలమాహాత్మ్యము రజకీగాథ విప్రకథ పితాపుత్ర సంవాదము శూద్రికామాహాత్మ్యము మొదలగునవి. ఇందలి ప్రతికథయుఁ జివరకు నీతిబోధక మగును. ఇందలి జ్ఞానోపదేశ బ్రహ్మోపదేశ యతిధర్మయోగమార్గాదులగు కడపటి కథలు విజ్ఞానదాయకములై యెట్టిదుర్మతి నైన సన్మార్గమునకుఁ ద్రిప్పుఁ జాలియున్నవి. తుదకు రాజు ప్రభావతిని జెఱచకుండ శుకమామె శీలము కాపాడి, రాజునకు హితము గఱపుటయే యిందలి పరమార్థము. ఒకనాఁడు రాజు వచ్చి ప్రభావతి యర్పించిన యున్నతాసనముపైఁ గూర్చుండి యుండ, ఒకపిల్లి తన్నుఁ దినవచ్చి యాపని సాధ్యము గాక క్రింద మూలుగుచుండుట తెలిసి దాని నుద్దేశించి యన్యాపదేశముగాఁ జిలుక యిట్లు పలికెను.

"కిం త్వం రోదిషి మార్జార! న చారి ర్నచ తస్కరః
నన్దభూపకుమారోఽయం పరనారీసహోదరః"

ఈ మాటలు విని వినయ కందర్పుఁడు మౌనముతోఁ దనయింటికిఁ బోయెను. ఇట్టి నీతిచేతనే కాక భాషచేఁ గూడ నిది హృద్యముగా నున్నది.

పౌరాణిక కావ్యములు—ఇవి లెక్క కెంత యెక్కువగా నున్నవో, ప్రచారమున నంత తక్కువగా నున్నవి. అట్టని యివి యన్నియు నిర్గుణములు కావు వీనిలో రఘువంశాదులను బోలినవి గొన్ని లేక పోలేదు. క్రీ. పదియేనవ శతాబ్ది మొదట నున్న వామనభట్టబాణుఁడు నలాభ్యుదయ మను పదిసర్గల కావ్యమును రఘునాథచరిత మను ముప్పదిసర్గల కావ్యమును నిర్మించెను. రెండవ దానిలో రామాయణ కథ యంతయు సంగ్రహముగా నున్నది. కవిత్వము పేశలమై మనోహరముగా నున్నది. దీనివలెనే శరభోజీరాజు పన్నెండుసర్గల రాఘవచరితమును, ౧౬౭౫ లోని వేంకటేశ పండితుని ముప్పదిసర్గల రామచంద్రోదయమును, విష్వక్సేన విరచిత మైన పందొమ్మిదిసర్గల రామచరితమును, జినవల్లి వీరమాంబా యిమ్మడి

వేంకటాద్రిరాజుల పుత్రుడైన గోపాలరాజు నిర్మించిన యమకప్రధాన మైన యైదుచ్ఛ్వాసముల రామచంద్రోదయమును, ఉత్తమకావ్యము లైనను వీథికి రాలేదు. ఇట్టి బహువిధ రామాయణ కథాకావ్యములలో ననేకము లముద్రితములు.

పైవానిలో రాఘవచరితమును, తంజావూరు పాలకులైన మహారాష్ట్ర రాజు లలో మూడవ వాడగు శరభోజీ రచియించి నట్లవతారికాదులవల్ల దెలియుచుండ, నొక వ్రాతప్రతి ద్వితీయ సర్గతుదను–పంచరత్న కవికృతౌ రాఘవచరితే–అను మాటలు కనబడుచున్నవి. దీనినిబట్టి పంచరత్న కవియే దీనిని నిర్మించి శరభోజీ పేరు పెట్టెనేమో యని తోచుచున్నది. డాక్టరు ఆఫ్రెట్ పండితుడు గూడ నిట్లే యభిప్రాయపడి యున్నాడు.

రాఘవపాండవీయము—రాజశేఖరుని కవి విమర్శనము లోనిదిగా సూక్తి ముక్తావళిలో గనబడుచున్న—

"ద్విసంధానే నిపుణతాం సతాం చక్రే ధనంజయః,
యయా జాతం ఫలం తస్య సతాం చక్రే ధనంజయః"

అను శ్లోకములోని ద్విసంధానకావ్యము నామాంతరము రాఘవపాండ వీయ మనియు, దానికర్త ధనంజయుడనియు దెలియుచున్నది గాని, ఆ గ్రంథము ముద్రితము కాదు. లభింప లేదు. ఆ ధనంజయుడు రాజశేఖరునికి బూర్వు డగు టచే దశరూపక కర్త కాడనవచ్చును–అది గాక, కదంబవంశ రాజులలోని వీర కామ దేవరాజు ప్రోత్సాహమున[1]. కవిరాజ పండితుడు రచియించిన రాఘవపాండ వీయము మఱియొకటి ముద్రితమై యున్నది. ఇది పదుమూడు సర్గల ద్వ్యర్థి కావ్యము. గ్రంథకర్త పేరిందు కవిరాజని యున్నది గాని, ఇది బిరుద నామమై వాడుకలో స్థిరపడినట్లు కనబడుచున్నది. కవి యీ నామమునే గ్రంథమున వాడు కొని యున్నాడు.

"సుబన్ధు ర్బాణభట్టశ్చ కవిరాజ ఇతి త్రయః,
వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో విద్యతే నవా"

---

1. కదంబరాజ్యములోని జయన్తిపురము నేలిన మయూరవర్మ చరిత మొక గ్రంథముగా నున్నది. చూ. లండన్ లైబ్రరీ—Vol. VII. P. 1570.

ఇందు వక్రోక్తి మార్గమున, దాను మూఁడవ వాఁడనని చెప్పుకొనుటయు, ఇతని కవిరాజసంజ్ఞయే తరువాత రాజశేఖరాదుల కవిరాజ బిరుదమునకు మూల మైనట్లు కనఁబడుటయుఁ జూడఁగా నితఁడు రాజశేఖరునికిఁ బూర్వు ఁడనియు, క్రీ. నవమశతాబ్ది కడపట నుండి యుండుననియుఁ దోఁచుచున్నది. గ్రీపండితుఁ డితనిని ౧౨౦౦ ప్రాంతమున జేర్చెను గాని, అందుకుఁ దగినప్రమాణములు చూపలేదు [1].

రామధర్మరాజులు ప్రధాన నాయకులుగాను, రావణ దుర్యోధనులు ప్రతి నాయకులుగాను రామాయణ భారతార్థములు రెండు నిందు చక్కఁగా నడపఁ బడినవి. రామయుధిష్ఠిరుల మూర్ధాభిషేకములతోఁ బదమూఁడవసర్గ సమాప్త మైనది. దీనికి గోజాదత్త సూరిపుత్రుఁడగు లక్ష్మణపండితుఁ డుత్తమమైన వ్యాఖ్య రచియించి రెండర్థములను జక్కఁగా విశదీకరించెను, ఈ వ్యాఖ్యతోడి యీ గ్రంథము ముద్రిత మైనది. ఇది గాక సారమంజరి స్థూలతాత్పర్యార్థము ననుమఱి రెండుటీకలు కలవు.

రాఘవపాండవ యాదవీయము—పైకృతి ననుకరించిన యీకావ్యము రచియించిన యతఁడనంత నారాయణ పుత్రుఁడగు చిదంబర సుమతి. మూఁడర్థముల యీ కావ్యమున కితని పుత్రుఁడైన యనంతనారాయణ సుమతి దివ్యమైన వ్యాఖ్య నిర్మించెను. చిదంబర సుమతి, సర్గాంతములందు నైషధకర్తయగు శ్రీహర్ష ననుకరించి పద్యములు రచియించి యున్నాఁడు.

"ఆద్యః స్వాద్య రసోఽగమ త్సకలతా ముద్దామరామాయణ
శ్రీమద్భారతసార కృష్ణచరితే సర్గో నిసర్గోజ్వలః"

ఈ యను కరణమును బట్టి యీ కవి క్రీ. ౧౨ శతాబ్ది కీవలి వాఁడగుట తెల్లము—నలయాదవరాఘవ పాండవీయ మను నాలుగర్థముల కావ్య మొకటి యున్నట్లు వినవచ్చును గాని, అది నాకు లభింపలేదు.

పైకావ్యమును బోలినది కథాత్రయి యను కావ్యమొకటి. దీనికర్త శ్లేష చింతామణి శబ్దార్థ చింతామణి మహాకావ్య చిదంబరవిలాస కర్తయైన చిదంబరకవి. ఇది మూఁడు సర్గల కావ్యము. ఇందు రామాయణ భారత భాగవతసారము వర్ణితము. కవిపుత్రుఁడైన యనంతనారాయణుఁడు దీనికి మంచిటీక రచియించెను. ఇతఁడు సూర్యనారాయణ దీక్షితుల వంశములోనివాఁడు. ఈవంశము వారందఱును మహా పండితులే.

---

1. చూ. L. H. Gray పండితుని యాంగ్లవాసవదత్త పీఠిక.

ఆలంకారిక ప్రకరణమున౦ బ్రశంసింప౦బడిన యానంద వర్ధను౦డు అర్జున చరిత పంచబాణ లీలాది కావ్యములను, కావ్యతత్త్వ మను విమర్శ గ్రంథమును గాక, దేవీశతక మొకటి రచియించెను. ఇది చిత్ర యమక శ్లేషాదులతో నిండినది. ఇది కైయట వ్యాఖ్యతో ముద్రితమైనది. ఇతనికి సమకాలికు౦డైన రత్నాకర పండితు౦డు హరవిజయ మనెడి యే౦బదిసర్గల మహాకావ్యమును గాక, కుంతకుని వక్రోక్తి జీవితమునకు మార్గదర్శక మైన వక్రోక్తి పంచాశిక యొకటి నిర్మించెను. ఏ౦బది శ్లోకముల యీ కావ్యము భవానీభవులసపరిహాస వక్రోక్తుల హృదయాహ్లాదకారి యగు చున్నది. శిశుపాల వధాదివ్యాఖ్యాత యగు వల్లభదేవు౦డు దీనికి వ్యాఖ్య నిర్మించెను. ఇతని పౌత్రు౦డే పైదేవీశతక వ్యాఖ్యాత కయ్యటు౦ డని దేవీశతకటీక చెప్పుచున్నది.

"వల్లభదేవాయనిత శ్చంద్రాదిత్యా దవాప్య జ న్మేమామ్,
కైయటనా మారచయ ద్వివృతిం దేవీశతకస్తోత్రే
వసు ముని గగ నోదధి సమకాలే యాతే కలే స్తథా లోకే
ద్వాపంచాశే వర్షే రచి తేయం భీమగుప్తన్పపే"

ఈ భీమగుప్తరాజు క్రీ. శ౭౫ మొదలుగ నాలుగేండ్లు కాశ్మీర మేలినవా౦డు. దేవీశతక వ్యాఖ్య క్రీ. శ౭౮ లో నిర్మింప౦బడినది. కాని, ఈకైయటు౦డు మహా భాష్య కైయటునికంటె వేఱనియు, ఈ వల్లభదేవు౦డు, సుభాషితావళి సంగ్రహించిన పదియేనవ శతాబ్దిలోని వల్లభదేవు౦డు కా౦డనియు, మల్లినాథునికంటె౦ బ్రాచీను౦డైన యిత౦డు క్రీ. శ౯౦ ప్రాంతము వా౦డనియు౦ దెలియునది.

పార్వతీ రుక్మిణీయము—ఇది యొక యుత్తమ కావ్యము. చాళుక్య వంశ రాజులలోని సోమదేవుని యాస్థానమున విద్వత్కవి యైన విద్యామాధవు౦డు దీనిని రచియించెను. ఈకవి యవతారికలో—

"బాణ స్సుబన్ధుః కవిరాజసంజ్ఞః, విద్యామహామాధవ పణ్డితశ్చ,
వక్రోక్తిదక్షాః కవయః పృథివ్యాం, చత్వార ఏతే నహి వఞ్చమోక్షితి"

అనుచు, రాఘవ పాండవీయకర్త కవిరాజు తనతో వక్రోక్తినిపుణులు ముగ్గు రన౦గా, వారు తనతో నలుగు రని యాత్మస్తుతి గావించికొని యున్నా౦డు. అయి నను, అతని కృతివలెనే యితనిదియు నర్వాముగా నుండుటంబట్టి యీ స్తుతియంత యాక్షేపణీయము కా౦జాలదు. ఒక యముద్రిత పుస్తకమున౦ దొమ్మిదిసర్గలు

మాత్రమే కనఁబడు చున్నవి. ఇఁక నెన్ని యున్నవో తెలియదు. ఇందలి విషయము విదితము. కవియు నిట్లు చెప్పియున్నాఁడు.

"హిమాద్రికన్యాసహితం మహేశం, లక్ష్మీసమేతం మధుసూదనంచ,
స్తోతుం తదుద్వాహకథైక్యచిత్ర పరిబన్ధలక్ష్యా దహ ముత్సహిష్యే"

రాఘవయాదవీయ మనులోమ విలోమ కావ్య మొకటి వేంకటాధ్వరి నిర్మించి నది కలదు. ఇందు మూఁడువందల శ్లోకము లున్నవి. పైనుండి క్రిందికిఁ గ్రిందినుండి పైకిని జదివిన నొకటే పాఠము వచ్చును. రామకృష్ణ కథలు రెండును సంగ్రహముగా నిందు వర్ణింపఁ బడినవి, విశ్వగుణాదర్శ కర్తయై ఖ్యాతి గన్న వేంకటాధ్వరియే యితఁడు. సీతాంబా శ్రీనివాసధీక్షితుల పౌత్రుడైన యితఁడు కాంచీపుర నివాసి. వీరియింటిపే రరిశాణఫాలమువారు. ఆత్రేయ గోత్రుఁడు. చంద్రగిరి రాజైన వేంకటపతిరాయల గురువగు తిరుమల తాతాచార్యుని మేనల్లుఁడైన రఘునాథ దీక్షితుని పుత్రుఁడు. వ్యాఖ్యావిశిష్ట మైన యిది ముద్రిత మైనట్లు కనఁబడదు. దీని వంటిదే—

రామకృష్ణవిలోమ కావ్యము. దీనికర్త దైవజ్ఞసూర్యపండితుఁడు. ఇదియు క్లిష్టచిత్ర కవిత్వప్రాయము. ఇందు రామకృష్ణుల యిద్దఱి చరితములు సంగ్రహముగాఁ దెలుపఁబడినవి. శ్లోకము మొదటినుండి చివరకును, చివరనుండి మొదటికిని, ఒక్కరీతిని నడచును. రమారమి నలువది శ్లోకముల వెలయునిది ముద్రిత మైనది. ఇందలి దొక్కపద్యము—

"తం భూసుతా ముక్తిముదారహాసం,
వన్దే యతో లవ్యభవం దయాశ్రీఃశ్రీయా దవం భవ్య లతో య దేవం,
సంహారదా ముక్తి ముతా సుభూతమ్"

ఈ శ్లోకము తలక్రిందుగాఁ జదివిన నిట్లే నడచును. ఇట్టి కవిత్వము చూచుటకు రమ్యమే కాని, చదువుటకుఁ గాని యర్థము చేసికొనుటకుఁ గాని క్లేశకరము. పైఁగా నిట్టికవితలో రసము మృగ్యము. ఇది కేవలము పాండిత్యప్రకర్ష చూపుటకు మాత్రమే యుపయోగించును. గణకానంద కర్తయైన యీ సూర్యపండితుఁడు క్రీ. పదునాల్గవ శతాబ్ది కడపటివాఁడు.

ఘటకర్పరీయము—ఇది యొక చిన్న యమక కావ్యము. మేఘావృతకాల మిందు ప్రిధానముగాఁ వర్ణింపఁబడినది. ఇది భాసుఁడు రచియించిన దనియు, ఘటకర్పరుఁడను వాఁడే నిర్మించిన దనియు, కాళిదాసు వ్రాసిన దనియు మూఁడు మార్గములు కలవు. ఇందే మార్గమునకును దగిన యాధార మంతగాఁ గనరాదు, అయిన నొకింత విచారణ.

"భాషాసు రమ్యా గైర్వాణీ, తస్యాం కావ్యం మనోహరమ్,
త త్రాపి రూపకం రమ్యం, తత్ర భాసకవేఃకృతిః. ౧

ధావకాపరనా మాయం భాసో భాసయతే జగత్,
తత్తై్వ రివాదిపురుష, శ్చతుర్వింశతి రూపకైఃౖ" ౨

"జీయేత యేన కవినా యమకైఃౖ పరేణ,
తస్మై వహేాయ ముదకం ఘటకర్పరేణ
శృ త్వేతి భాసకవి నోక్త మమృష్యమాణాఃౖ
ప్రాహూ స్త మన్యకవయో ఘటకర్పరాఖ్యమ్" ౩

"భావా నురక్తవనితాసురతై శ్శపేయ
మాలంబ్య చామ్బు తృషితఃౖ కరకోశపేయం,
జీయేత యేన కవినా యమకైఃౖ పరేణ,
తస్మై వహేాయ ముదకం ఘటకర్పరేణ" ౪

"ధావకేన కృతం రమ్యం యమకాద్యై రలంకృతమ్,
ఘటకర్పరకావ్యం హి సన్తోషాయ న కస్య చిత్." ౫

ఇందు మొదటి మూఁడు శ్లోకములును గడపటిదియుఁ గవిపండిత సంప్రదాయ సిద్ధము లైన చాటువులు. నాల్గవది యీఘటకర్పర కావ్యము చివర నున్నది. వీటిని బట్టి భాసుఁడే ధావక ఘటకర్పర సంజ్ఞల వ్యవహరింపఁ బడినట్లు తెలియును గాని, భాసుని నాటకములలో యమకప్రధాన పద్యములు కనరామించేసి యీచాటు శ్లోక వర్గము పుక్కిటిపురాణ మన వలసి యున్నది. ఒకటి రెండుచోట్ల నేదో యొకటి యున్నను, అది యతని యమకప్రియత్వమునకు విదర్శనముకాదు. అదిగాక, ఆకాలమున నిట్టి చిత్ర కవితాభిలాషయే కనరాదు. ఈ కారణములను బట్టియే కాళిదాసు గూడ నేతత్కర్త కాఁడనియు, ఘటకర్పరుఁడను కవి యొకఁడు

వేఱుగా నుండె ననియు భావించుట సముచితము. మఱియు, పేరు మఱియొకటియై యుండఁ బ్రతిజ్ఞా శ్లోకములోని ఘటకర్పరశబ్ద మితనికి వేళాకోళపుఁ బేరై స్థిరపడి యుండు ననియు నూహింపనగును.

దీనికి శంకరుఁడు తారాచంద్రుఁడు ననువారు టీకలు నిర్మించిరి ఇది యిరువది రెండు శ్లోకముల చిన్నకావ్య మైనను రమ్యముగా నుండును. దేశమందున్న పెక్కు ప్రాత ప్రతులలో నిది కాళిదాసకృత మని యున్నమాట సత్యము. ఇట్టి కింవదంతులు మన వాఙ్మయమున నెన్నో యున్నవి.

యమక రత్నాకరము—ఇది పదునాఱాశ్వాసముల కావ్యము. ఇందలి విషయము వాసుదేవుఁడు కంసుని సంహరించుట. అపరపరాశర బిరుదాంకితుఁడగు శ్రీవత్సాంకుఁడు దీనికర్త. తొలుత యామున రామానుజాచార్యులకు నమస్కరించిన యితఁడు శ్రీవైష్ణవుఁడు. కురుత్తాళ్వా రనఁబడు శ్రీవత్సాంకుని పౌత్రుఁడు. ఇతఁడు స్వయముగానే దీనికి వ్యాఖ్య నిర్మించెను. ఆర్యాఛందోబద్ధ మయిన యీ కావ్యము గూఢార్థ మైనను జదువ నింపుగా నుండును—

"పరమోఽక్షరో మహీయా న్నాగాధ్యాసీ సమేతు నరకాన్తఃపరమోక్షరో మహీయాన్ నాగాధ్యాసీ సమేతు నరకాన్తః"

యమకభారతము—అను భారతకథతోడి యమకకావ్యము చిన్న దొకటి కలదు. ఇది. ఆనందతీర్థకృతము. ఇతఁడు సన్యాసి. దీని కితఁడే వ్యాఖ్యానము గూడ నిర్మించెను. ఒక యుదాహరణము—

"యస్య కరాలోలం చక్రం కాలః పరస్య హి కరాలోఽలం చక్రమ్"

ఈ మధ్వాచార్యుఁడు ౩౭ కృతులు నిర్మించె నందురు.

చిత్రబంధ రామాయణము—ఇది చెరుకూరి వేంకటేశ్వర పండితుఁడు నిర్మించిన యాఱుసర్గల కావ్యము. ఇతఁ డాంధ్రుఁడు. స్తోత్రరత్నాకరము చూడామణి మొదలగు కృతులు నిర్మించిన యజ్ఞనారాయణ పండితుని పుత్రుఁడు. మున్నూట యేఁబది సంవత్సరముల క్రిందటివాఁడు ఈ గ్రంథము పెద్దది కాదు గాని యిందాఱు కాండలలోని కథయు సంగ్రహముగా నున్నది. చిత్రబంధయమక కవిత్వప్రీతి యాంధ్రదేశీయుల కొకకాలమున మిక్కిలి హెచ్చెను. ఆలంకారిక గ్రంథములు రచియించి కృతులిచ్చిన వారందఱును బంధచిత్ర కవిత్వములు చెప్పినవారే. ఇతని నాగబంధ మొకటి యుదాహరణము—

"అయ కాయ చయ ధ్యేయ భయహేయ వరశ్చయ
వ్యయ క్షయ నయ శ్రేయ జయ మాయ ద మన్న య"

ఇత్యాదిగా బహుబంధములతోను యమకముతోను జిత్రముగా నున్న దీనికి గవితండ్రి యజ్ఞనారాయణ పండితుడే వ్యాఖ్య నిర్మించెను.

"స్వపుత్రరచితం చిత్రబంధ రామాయణాహ్వాయమ్,
వ్యాకరోతి మహాకావ్యం యజ్ఞనారాయణ స్సుధీః"

క్రీ. శ. ౧౮౦౦–౧౮౩౦ నడుమ వాడైన యాంధ్రదేశ విద్వత్కవి శిష్ట కృష్ణ మూర్తిశాస్త్రి కంకణబంధ మను పేర నొక యానుష్టుభశ్లోకము రచియించెను. అది యెక్కడ ప్రారంభించినను ముప్పది రెండక్షరము లగునట్లు ముందుకో వెనుకకో చదువుచు బోయిన నొక శ్లోక మేర్పడును, అట్లేర్పడిన యఱువది నాలుగు శ్లోకములలోను రామాయణకథ యిమిడి యున్నది, ఆ శ్లోకమిది.

"నేతా దేవాశీనా మాశా ధానాధీనానే కాలోకీ,
మాస్థానా భాఖ్యాయోగీశం, పాయాదేతం రామోరాజా"

కవికర్ణటిక–అను నొక చిత్రకావ్యము కలదు. దీనికర్త వాదీంద్రకవి. ధీని దేశకాలములు తెలియవు కాని, ఇది యర్వాచీనమే. దీనిప్రయోజనము కవి యిట్లు తెలిపి యున్నాడు.

"యత్నా దిమాం కంఠగతాం విధాయ
శ్రుతోపదేశా ద్విదితోపదేశః,
అజ్ఞాతశబ్దార్థవినిశ్చయోఒపి
శ్లోకం కరో త్యేవ సభాసు శీఘ్రమ్."

ఈ గ్రంథములో జూపిన పద వాక్యములను వల్లించి యున్నచో, ఆయా ఛందస్సులలో శ్లోకము చెప్పవచ్చును. ఆపద వాక్యముల క్రమము జ్ఞప్తియం దుంచుకొన్నచో జాలును. ఇందుకు జంద్రోదయవర్ణనకు వల్లించవలసినవి–ఐదక్షరముల పదములు–కర్పూరపూర–డిండీరపిండ–రజనీకర–ఇత్యాదులు–వీనితరువాత చేర్చ దగినట్లు వల్లించవలసిన మూడక్షరముల పదములు – నీకాశమ్ – సంకాశమ్– ఇత్యాదులు – ఇపుడు, కర్పూరపూరనీకాశమ్ – అని యనుష్టుప్ఛందస్సులో నొక

పాదమువచ్చినది. ఇట్లే నాలుగుపాదములకుఁ దగిన పదముల పట్టిక లిందుఁ గలవు. ఈవిధముగా శార్దూల విక్రీడితాది వృత్తములకును గలవు. విఖ్యాతో గుణశాలినాం—విద్వా నయం రాజతే—ఇద్యాదులు.

ఇట్లే వేంకటేశపండితుఁడు రచియించిన యాఋసర్గల రామకథాశ్రయ మైన యమకార్ణవమును, వాసుదేవకవి నిర్మించిన యెనిమిదాశ్వాసముల యుధిష్ఠిరవి జయమును జటిలముగా నున్నవి. ఇందు రెండవది కేరళదేశ రాజగు కులశేఖరుని కాలమున నుదయించినది. దీనికవి. భారత గురుశిష్యుఁడు విప్రసత్తమ (బాపనల్లూరు) గ్రామనివాసి. ఇతనికావ్యము నముద్రితమే. ఇందలి శ్లోకములు పదవిభాగపద్ధతిని వ్రాయఁబడుట యను నొక విశేషము కనఁబడుచున్నది. దీనివలన నర్థము సులభముగా స్ఫురించును. ఇందు కొకయుదాహరణము.

"తరవః భూరిచ్ఛాయాః సమానఫలదాయినీ చ భూః ఇచ్ఛాయాః"

దీనికి, అచ్చియాంబా సుదర్శనభట్టుల పుత్రుఁడైన సౌక్కనాథుఁడు బాల వ్యుత్పత్తికారిణి యనుపేర వ్యాఖ్య వ్రాసెను. ఇతఁడు చోళరాజ్యములోని కావేరీ ప్రాంతమందలి సాత్తనూరు గ్రామనివాసి.

నలోదయ మనెడి నాలుగాశ్వాసముల కావ్య మొకటి దేశప్రసిద్ధము. ఇది కాళిదాసకృత మని యిందలి గద్యలు చెప్పుచున్నవి. దీనికి మల్లినాథుఁడు మైథిల శ్రీప్రజ్ఞాకర మిశ్రుఁడు కృష్ణపండితుఁడు తిరువేంగళసూరి మొదలగు పెక్కండ్రు విద్వాంసులు రచియించిన వ్యాఖ్యలు కలవు. వీరందఱు గూడ వ్యాఖ్యాగద్యలలో, "ఇతి శ్రీకాళిదాసకృతౌ నలోదయే—" అను మాటలు వ్రాయుటచే, కాళిదాసను నొకకవి దీనిని నిర్మించియుండు నని విశ్వసింపవచ్చును గాని, ఈ కాళిదాసు రఘువంశాదికర్త కాళిదాసు గాక, ఈ పేరుగల తరువాతికవులలో నొకఁడై యుండునని యూహింపవలసి యున్నది. శాకుంతలకార కాళిదాసు నలోదయకావ్యము రచియించె ననుటకు విశ్వసింపఁదగిన ప్రమాణములు కనరాకపోవుటయే పైయూహకు మూలము. ఈకృతి యమకాను ప్రాసభూయిష్ఠ మగుట మఱియొక హేతువు. రఘువంశాదు లందీ యలంకారములు లేవనియే చెప్పవచ్చును. విక్రమోర్వశీయములో నొకచో—'సర్వక్షితి భృతాంనాథ' ఇత్యాది పూర్వార్ధము పునరా వృత్తమైనదిగాని, ఆది యక్కడ మిక్కిలి సందర్భోచితము. ఇందలి మొదటి మంగళాచరణ శ్లోకము కృష్ణపర మగుట కూడ నింకొక హేతువు. ప్రసిద్ధ కాళిదాసు కృతులలో నున్నంతవఱకు మంగళాచరణ శ్లోకములు శివపరములు. ఈ కారణములను బట్టి

యమకప్రధాన మగుటచే నంత రసజనకము గాకయున్న యీ కావ్యము విఖ్యాత కాళిదాసు రచియించినది కా దని చెప్పవలసి వచ్చుచున్నది. ఇది యతని కవిత్వము కా దనుటకు మొదటి శ్లోక మొకటే చాలును.

"హృదయ సదా యాదవతః, పాపాటవ్యా దురాసదా యాదవతః
అరిసముదా యాదవతః, త్రిజగన్మాగాః స్మరేణ దాయాదవతః"

ఇట్లు శ్లేషయమక వైచిత్ర్యములతోడి కావ్యములు మఱికొన్ని కలవు. కాని, యెట్లయిన వీనిసంఖ్య మిక్కిలి తక్కువ. వీనిప్రచార మంతకంటెను దక్కువ. కావ్య మంతయు దన్మయమగుటయే యందుకు గారణము. భరతాచార్యుడు తొలుత యమకము నొక యలంకారముగా బేర్కొని యున్నమాటయు, దరువాత దండ్యాచార్యాదులు శ్లేషానుప్రాసాదులను బేర్కొనుటయు సత్యమే. కాని, అవి తక్కిన యలంకారములతోపాటు కావ్యమున నుండ దగునని వారి యాశయము కాని, కావ్య మంతయు దన్మయముగానే యుండదగు నని కాదు. అంతకు మున్ను శ్లేషయమకచిత్రకవిత్వ ముండీ యుండనట్లు బీజరూపమున నున్నది గాని పైకి బాగా అంకురించలేదు. భారవి నాడిది చక్కగా మొలకెత్తినది. మాఘుడు దానిని బోషించి యున్నాడు. బాణసుబంధు కవిరాజాదులు పెంచి పెద్దదానిని జేసినారు. అయినను వారికావ్యములు కేవలము తన్మయములు కావు.

శబ్దాలంకారము పై మెఱుగే కాని, అది యర్థాలంకారమువలె మనస్సు నాకర్షింప జాలదని యాలంకారికు లందఱి యభిప్రాయములను బట్టియు, దెలియ వచ్చును. కవిత్వమునకు జీవమైన రసము బోషింప గొన్ని యర్థాలంకారములు తోడ్పడు ననవచ్చును గాని శబ్దాలంకార మెన్నటికి నట్టిది కాజాలదు. అట్టియెడ గావ్య మంతయు రెండుమూడునాలు గర్థములు వచ్చునట్లు రచియించుట శ్లేశాహవ మైనను గవి పాండిత్యమును బ్రకటించునే కాని, సహృదయుల మనసు రంజింప రస మెట్లు పుట్టించును? రసోత్పాదకముగాని యట్టి కవిత్వము 'హేయా శబ్దార్థ గుంఫనా' అను రాజశేఖరుని మాటకు గుఱియగును గాని పాఠకుల యాదరమున కెట్లు పాత్ర మగును? అదియే యీ కావ్యముల యరుచికి మూలము.

హర్షనైషధము తరువాత మొన్న మొన్నటి వఱకు బుట్టుచు వచ్చిన వానిలో బౌరాణిక కావ్యములు వే యుండు ననుట యతిశయోక్తి కాదు. అముద్రిత గ్రంథపట్టికలలోని వానిపేళ్లు వ్రాయుట కైన నిందు చోటు చాలదు. అం దెన్న దగిన వానిలో గొన్ని—

యాదవాభ్యుదయము—ఇరువది నాలుగు సర్గల యీ మహాకావ్యమును సర్వ తంత్ర స్వతంత్రకవితార్కిక సింహాత్యాది బిరుదములు గల వేదాంతదేశికుడు వేంకటనాథ పండితుడు రచియించెను. తర్కనిశిష్టాద్వైత మతగ్రంథము లెన్నో రచియించి కీర్తి గాంచిన యీవిద్వన్మణి క్రీ. ౧౩ వ శతాబ్ది యుత్తరభాగములోని వాడు. ఇతని గ్రంథములు సుమారు నూఱు. హరివంశము ననుసరించి శ్రీకృష్ణుని జననాది వృత్తాంత మంతయుఁ బూర్తిగా నిందు వర్ణించియున్నాఁడు. ఇది నిజముగా నెల్ల విధముల రఘువంశమును బోలి యున్న దన వచ్చును. అప్పయ దీక్షితులవంటి మహావిద్వాంసుని కాహా పుట్టించి యతనివల్ల వ్యాఖ్య గన్న యీకావ్య మిట్టి దని వేఱే ప్రశంసింపఁ బనిలేదు.

అపర శంకరాచార్యుఁడన్న ఖ్యాతి గన్నవాఁడును, కాంచీమండలములోని యదెపోల గ్రామమున నివసించినవాఁడును, విశ్వజిద్యాజి రంగరాజమఖి పుత్రుఁడును, క్రీ. ౧౬౨౨—౧౬౭౪ నడుమఁ జంద్రగిరి నేలిన వేంకటపతి రాయలమన్నన లందిన వాఁడు నయిన యీ యప్పయదీక్షితులు, అద్వైత శైవమత గ్రంథములును మధ్వ మతఖండన గ్రంథములును, వృత్తివార్తిక సిద్ధాంతలేశ సంగ్రహోద్యుత్తమ గ్రంథము లును సుమారు నూఱు రచియించిన విద్వత్కవిరత్నము. ఇతని యలంకారగ్రంథము లలోఁ గువలయానందము సకలదేశముల వ్యాపించినది. భారత తాత్పర్య సంగ్రహము రామాయణ సారస్తవము మొదలగు నితని మహాకావ్యము లెన్నో కలవు. కాని, అవి ప్రఖ్యాతికి రాక యణఁగి పోయినవి. ఇతఁడు నిర్మించిన వ్యాఖ్యలలో గోవింద మంత్రికృత హరివంశసార చరితవ్యాఖ్య సర్వంకషముగా నున్నది.

యదునాథచరితము—భాగవత సంగ్రహ మను నామాంతరము గల యిది పదిసర్గల కావ్యము. దీనికర్త పేరు కనఁబడదుగాని, యిది మలయాల దేశములోని కూపక రాజవంశమునకుఁ జెందినరాణి యైన యన్నపూర్ణేశ్వరి యాదరణమున నుద యించి న ట్లవతారిక తెలుపుచున్నది. ఇందు శ్రీకృష్ణచరితము చక్కఁగా వర్ణింపఁ బడినది. ఇటీవలి—

గోవిందచరిత్ర—ఇది మలయాల దేశములోని యొక రాజగు రవివర్మ యాదరమున వాసుదేవుఁడను కవి రచియించిన పదిసర్గల కావ్యము. ఇది పైయాద వాభ్యుదయము ననుకరించి నట్లున్నది. ప్రద్యుమ్నోత్తర చరిత మను ౧౧ సర్గల యొక కావ్య ముద్రితమై యున్నది. దానికర్త యగు మృత్యుంజయ కవి సుప్ర

సిద్ధుఁడగు రత్నఖేట శ్రీనివాస దీక్షితుని సంతతివాఁడు. ఘటికాశతగ్రంథ కర్తయైన యయ్యదీక్షితుని పుత్రుఁడు. ఈకవి శబ్దార్థచిత్రములనిట్లు పొగడియున్నాఁడు.

"కాన్తేవ సూక్తిఃకుసుమప్రవాలై శ్శబ్దార్థచిత్రై రపి యాతి శోభామ్"

బాలభారతము—అను పన్నెండు సర్గల కావ్య మొకటియముద్రిత మైనది తంజావూరు పుస్తకభాండాగారమున నున్నది. ఇది రచియించినవాఁడగస్త్య పండితుఁడని మాత్రము సర్గాంతగద్యలు చెప్పును. రుద్రమదేవీ గణపతిదేవుల దౌహిత్రుఁడును, క్రీ. ౧౨౯౬–౧౩౨౩ నడుమ నోరుగల్లు రాజధానిగా నాంధ్రదేశ మేలిన వాఁడు నగు ప్రతాపరుద్రుని యాస్థానకవియై విద్యానాథబిరుద మందిన యగస్త్యుఁడే యీయగస్త్యపండితుఁడని తోఁచు చున్నది. ఈ విషయ మేమియు వ్యాఖ్యానమున లేదు కాని, దీనికి మనోహర యను పేర గొప్పవ్యాఖ్య నిర్మించిన సాలువతిమ్మయ దండనాథుఁడు శ్రీకృష్ణదేవరాయల యాస్థానమునలోని వాడనని చెప్పుకొనుట చేతను, అతని నాఁటికే యిది పాఠకుల నాకర్షించిన పూర్వ కావ్యముగా గణన కెక్కుటచేతను, అప్పటి కొక శతాబ్దివెనుక నిది పుట్టి యుండు ననుట యసంభావ్యము కాదు. అది గాక, ఆకాలమునందు అగస్త్యుఁడను పేరుగల మఱియొక కవి ప్రసిద్ధుఁడైనట్లును గనఁబడదు. కావున నీయగస్త్యుఁడు ప్రతాపరుద్రీయ కర్తయగు విద్యానాథుఁడే యను ప్రతీతిని విశ్వసింతము. గ్రంథము మహాభారత సంగ్రహము, కవిత్వము రసవంతము. వ్యాఖ్యానము కూలంకషము. విద్వద్రంజకము లైన యీ మూలవ్యాఖ్య లముద్రితము లగుట విచార్యము.

దీనివలెనే రామాయణ కథ యంతయు సంగ్రహింపఁబడిన విశేషణ రామాయణ మను కావ్య మేడుకాండల వెలసినది. కవి వీరరాఘవుఁడు. కాలము సరిగాఁ దెలియరాదు గాని పదునాఱవశతాబ్ది కీవలివాఁడు కావచ్చును, ఇతఁడు నెల్లూరి రంగమంత్రి పౌత్రుఁడు. వీణవేంకటపతి పుత్రుఁడు శ్రీమచ్చాటు కథాకుకావ్య రచనా చాతుర్యవాగ్వైఖరీ శ్రీవైచిత్ర్య ధురంధరుఁడు. ఈ విషయము గ్రంథాన్త శ్లోకముల దెలియవచ్చినది.

అప్పయదీక్షితుల సోదరుని బౌత్రుఁడును భూమిదేవీ నారాయణ దీక్షితుల పుత్రుఁడు నగు నీలకంఠదీక్షితు లనేకకృతులు రచియించెను. వానిలో నితఁడు నీలకంఠవిజయము రచించినట్లు వ్రాసికొని యున్నాఁడు. ఇతని శివలీలార్ణవ మిరువదిరెండు సర్గల మహాకావ్యము. శివకథా కావ్యములలో నిది యత్యుత్తమ మనఁదగి నట్లున్నది.

V.R. NARLA MEMORIAL LIBRARY R.P.R. ACC. NO.

కృష్ణవిజయము—ఇది పన్నెండు సర్గల కావ్యము. కేరళ దేశమందు విహారాచలమను క్షేత్రము కలదు. అం దంబికారాధన తత్పరుడైన రాఘవపండితుడను సర్వవిద్యావేత్త యుండెను. అతడు కేరలవర్మ యనెడి కోలాధిపునకు కుల గురువైనవాడు. ఆ పండితుని శిష్యుడు శంకరుడు. కోలభూపాలుడొకప్పుడు కృష్ణచరిత్రము కావ్యముగా రచియింపు మని కోరగా శంకరుడీకావ్యము రచియించెను. ఈవిషయ మిందలి యవతారికవల్ల దెలియుచున్నది. ఈశంకరుడు గూడ యమకాను ప్రాసాలంకార ప్రియుడైనట్లు కావ్య వర్ణనవల్ల విదిత మగు చున్నది. కవిత్వము రసవంతముగానే యున్నది.

కృష్ణాభ్యుదయ మనెడి మఱియొక కావ్య మిట్టిదే కలదు, దీనికర్త యగు వరదదేశికుడు వాదిహంసాంబుద వంశావతంసుడైన కారికాదర్పణ కర్త యగు నప్పయార్యుని పుత్రుడు. ఇతడును, ఇతని తండ్రియు గూడ ననేకకృతులు నిర్మించిన ట్లవతారికవల్ల దెలియును గాని యవి కనరావు. ఈకృతి యైన నచ్చుపడినట్లు కనబడదు.

కృష్ణాయన మను పేర నొక పెద్దకావ్య ముదయించినది. ఇపు డిందలి కొంత భాగము మాత్రమే సజీవమై యున్నది గాని, దీనియెత్తుగడ చూడ నిది వాల్మీకి రామాయణము నన్నివిధముల ననుకరించినట్లు కనబడుచున్నది. కర్త భరద్వాజుడు. కావ్య మార్షము; తదనంతర కావ్యము (అనగా నాదికావ్య మైన రామాయణము తరువాత బుట్టిన దని భావము); ముఖ్యభాగములు కాండలు. అవాంతర భాగములు సర్గలు. ఇందుకు—"ఇత్యార్షే శ్రీమత్కృష్ణాయనే తదనన్తర కావ్యే భగవదనుగ్రహలబ్ధే భరద్వాజప్రోక్తే ద్వితీయకాణ్డే లక్షణాకుమారోదయో నామ షష్ఠః సర్గః"

ఇత్యాది గద్యలే ప్రమాణము. కాని,

"సమస్తాన్ వేదాన్తా నతినిపుణ మాలోచ్య వివిధైః,
పురాణై ర్గీతాభిః స్మృతిభి రితరాభి శ్చ బహుధా,
వినిర్ణీతాం రామానుజమునిభి రాలమ్బ్య సరణిం
జగత్ప్రాదుర్భావం వివిధ మహ మిచ్ఛామి భణితుమ్"

అనెడి యవతారికలోని శ్లోకమును బట్టి రామానుజాచార్యుల శిష్యప్రశిష్య సన్తతిలోని యొక భక్తుడు రామాయణము వంటి కావ్యము నిర్మింప గుతూహల

పడి, అది పురాతన మనిపించు కొనుటకు భరద్వాజుని పేరుపెట్టి దీనిని రచియించెనని తెలియవచ్చును. లేక, కవిపేరు భరద్వాజుఁ డైనను గావచ్చును. ఎట్లయిన నిది యర్వాచీనమే.

ప్రసన్న రామాయణ మను నిరువదిరెండు సర్గల కావ్యము సరిగా రామాయణము ననుసరించి యున్నది. దీనికర్త, ఆంధ్రుఁడు. శ్రీపతిపుత్రుఁడు. దేవయార్యుఁడు. హరితసగోత్రుఁడు. ఈ కావ్యము పూర్వోక్త మైన వామన భట్టబాణుని రఘునాథ చరితముతో సాటి యగుచున్నది. ఇట్లు పౌరాణిక పురుషులు నాయకులుగాఁ గల కావ్యములలోఁ గీర్తింపఁ దగిన వెన్నేని కలవు. మఱియుఁ బురాణప్రసిద్ధ లైన పార్వతీ, సీతా, రుక్మిణీ, జాంబవతీ త్యాది మహానాయికలను శివరామ కృష్ణాది నాయకులు పరిణయ మగుట యను విషయముతో వెలసిన, పరిణయ కావ్యములు నసంఖ్యముగా నున్నవి. అందు జాంబవతీ పరిణయ మను మహాకావ్యము నేకామ్ర నాథుఁడు వర్ణించి యున్నాఁడు, ఇతఁడు రాణా వంశరాజులలో జగదేకరాయల ద్వితీయ పుత్రుఁడైన యంకుశరాజు రెండవకుమారుఁ డిమ్మడి యంకుశరాజు నాశ్రితుఁడు. ఇందలి మొదటి సర్గలో రాణారాజుల క్రమము చూపఁబడినది. శిథిలావస్థలో నున్న యీ కావ్యమునఁ గొంతభాగము మాత్రమే పంచమ సర్గవఱకుఁ గనఁబడుచున్నది [1]. ఇట్టిదే సీతాపరిణయ మను నైదుసర్గల కావ్యమొకటి సూర్యనారాయణ కవికృతము నముద్రితమై యున్నది. ఇందు బంధకవిత్వము కూడఁ గొంత కలదు. ఈశ్వర సుమతి రచియించిన పార్వతీ పరిణయ మెనిమిది సర్గల కావ్యముగాఁ గనవచ్చును. అదియుఁ బైవానివలెఁ గవిత్వరమ్యమై యున్నది.

రాజచూడామణిదీక్షితుఁడను నొకదాక్షిణాత్యకవి రుక్మిణీకల్యాణ మను పదిసర్గల యుత్తమ కావ్యము నిర్మించి యున్నాఁడు ఈ దీక్షితుఁడు తంజావూరు పాలకుఁడైన రఘునాథ భూపాలుని యాస్థానమున విద్వత్కవియై బహుకృతులు రచియించినవాఁడు. మూర్త్యంబికాచ్యు తేంద్రుల పుత్రుఁడైన రఘునాథుఁడును, పారిజాతహరణ వాల్మీకిచరితనలాభ్యుదయాదికృతులు రచియించిన వాఁడని యతని కృతుల యవతారికలలోను, ఆనందరాఘవ ప్రస్తావనలోను గనఁబడుచున్నది. గ్రంథకర్తయైన దీక్షితుఁడు కామాక్షీసత్య మంగళరత్నఖేట శ్రీనివాసదీక్షితుల పుత్రుఁడు, అర్ధనారీశ్వర గురుని శిష్యుఁడు.

---

1. చూ. మద్రాసు ప్రాచ్య పుస్తకాగారమందలి లిఖితపుస్తక పట్టిక 20–(1918)

ఈకవి యవతాకరిలో వాల్మీకి ప్రభృతి కవులను బ్రశంసించుచుఁ బదునాల్గవ శతాబ్దిలోని వామన భట్టబాణుని అగస్త్యుని (విద్యానాథుఁడు) వర్ణించి యున్నాఁడు. ఇతనికవిత తీఁగసాగినట్లు సరసశైలీ విలసితమై మధురముగా నుండును.

రుక్మిణీ పరిణయము మఱియొకటి చక్రకవి రచియించెను. అమ్మాలోక నాథుల తృతీయ పుత్రుఁడైన యితఁడు తనయన్నలగు పతంజలి రామచంద్ర పండితుల వద్దనే విద్య నభ్యసించినవాఁడు. సర్గాంత శ్లోకరచనమున నితఁడు గూడ శ్రీహర్షు ననుకరించినవాఁడు. కవిత్వము రసవంతముగానే యుండును. కాని, యిట్టి వానిని లోక మెఱుఁగదు గదా!

అముద్రిత గ్రంథపట్టికలోఁ గనవచ్చు పై గ్రంథములవంటి కావ్యము లపారముగా నున్నవి. వానిలో నేది చూచినను విడువఁదగినది గాఁ గనఁబడదు. ఒక్కొక్క శాస్త్రమందు పరిపూర్ణ పాండిత్య మార్జించిన శాస్త్రపండితుల వలెనే సాహిత్యవిద్యలో నిపుణులైన పండితు లందఱు గూడ నేదో యొక కావ్యమో రూపకమో అలంకార గ్రంథమో రచియించుచునే వచ్చిరనుట సత్యము. అందును దక్షిణ దేశమందును, ఆంధ్రదేశమందును గూడ వందలకొలఁది గ్రంథము లుద యించినవి. కడచిన యేడువందల సంవత్సరములలో నందును బదియేడవ శతాబ్ది కడపటివఱకు సంస్కృతమున బహువిధకృతు లుదయించి కొంతకాలము దేశమున సంచరించి సుమారు నూఱుసంవత్సరములుగా వాడుక లేక యణఁగి యున్నవి [1].

క్రీ ౧౨ వ శతాబ్దిలోని కాశ్మీర దేశీయుఁడు గాశ్మీర చరితతంత్రపతియు నైన కవిరాజ రాజానకమంఖకుఁడు నిర్మించిన యిరువదియైదు సర్గల శ్రీకంఠచరితము భట్టనోన రాజపుత్రుఁడగు జోనరాజు వ్యాఖ్యానమున విలసిల్లుచున్నది. కవిశేఖరుని యెనిమిది సర్గల హరవిలాసమును, లోలంబరాజు నైదుసర్గల హరివిలాసమును గూడ సవ్యాఖ్యములై మనోహరము లగుచున్నవి. లోలంబరాజు హరిహరమహా రాజు నాశ్రితుఁ డఁట. ఈరా జెక్కడివాఁడో తెలియదు [2]. త్రివిక్రమపండితుని యుషాహరణమును, శివానందుని దేవావతరణమును, మాధవార్యుని నరకాసుర

---

1. చూ. మద్రాసు – తంజావూరు – బొంబాయి – కలకత్తా – లండన్ లైబ్రరీలలోని లిఖిత సంస్కృత గ్రంథ పట్టికలు.
2. నానాగుణై రవనిమండలమండనస్య, శ్రీసూర్యసూను హరిభూమిభుజో నియోగాత్, త్రైలోక్య కౌతుకకరం క్రియతేస్మ కావ్యం, లోలంబరాజకవినా కవినాయకేన— అవతారిక —

విజయ కావ్యమును, కృష్ణకవి భారతవంశ కావ్యమును భాషయందుఁ గాని శైలి యందు గాని ప్రసిద్ధ కావ్యములకుఁ దీసిపోవు. ఉత్ప్రేక్షావల్లభుని భిక్షాటనకావ్యము కొంతకాలము దేశాటనము చేసి యున్నది. శృంగారప్రధాన సుందరీశతక కర్తయైన యితని మొదటిపేరు గోకులుఁడని యాశతకము తుద తుస్నది.

"శ్రీగోకులస్య సుకవే రుత్ప్రేక్షా వల్ల భేత్యభిధా"

భిక్షాటనమున విచిత్రవిషయకము లైన యిరువది పద్ధతులు కలవు, అందలి యవతారికలోని రెండు శ్లోకములు—

"వృత్తం వసన్తతిలకం విషయ శ్శివస్య
భిక్షాటనం కవి రహో శివభక్తదాసఃr
శృంగార ఏవహి రస స్తదిహ ప్రిబన్ధే,
శ్రద్ధా న కస్య యది సూక్తివినోద శీలఃr"
వాణై శ్శివార్చనవిధౌ మమ వాణవాచం
కాదంబరీకృతి చమత్కృతి మప్యుదారామ్,
ఉత్ప్రేక్షయా జగతి వల్లభకీర్తి మస్మిన్
భిక్షాటనే తిలకయన్తు కవీంద్ర చంద్రాఃr"
భిక్షాటనేన పురుహూతపురాంగనానా
మాకస్మికోత్సవ విధాయిని చంద్రమౌళౌ,
తాసా మనంగశరజర్జరమానసానాం
నానావిధాని చరితాని వయం వదామఃr"

వీటినిబట్టి యీ గ్రంథవిషయ మంతయు విదితము. త్రివిక్రమ పండితుని పుత్రుఁడగు నారాయణపండితుఁడు పారిజాతాపహరణ మను మూఁడుసర్గల కృతి రచించెను. దీనికి, క్రీ. ౧౬౩౫ లో, చింతామణి పండితుఁడు వ్యాఖ్య రచియించెను. ఇంక నిట్టి వెన్నేని కలవు. ఆపుస్తకములయు, తత్కవులయు, తత్పోషకులయుఁ బేళ్ళయినఁదెలుపుద మన్న గ్రంథవిస్తర భీతి పీడించుచున్నది. అందుచే నిఁకఁ గావ్యముల యితర విభాగము లొకింత చూతము.

సందేశకావ్యములు—ఇవియును సారస్వతమున హెచ్చు కలవు. వీనిని గూర్చి కొంద ఱీదివఱకు విపులముగా వ్రాసియున్నారు [1]. కావున నీవిషయ మిందు సంగ్రహముగా ముగింతము.

సందేశ కావ్యములకుఁ దొలుత దారి చూపినది వాల్మీకి రామాయణములోని హనుమత్సందేశము. ఆదారి ననుసరించి మొదట నడచినది మహాకవి కాళిదాసు మేఘసందేశము. తరువాతి వన్నియు దీని ననుకరించి యనుగమించిన వనుట నిర్వివాదము. ఇప్పటికిఁ గనవచ్చిన వైతే నేమి వినవచ్చిన వైతేనేమి, సుమారు డెబ్బది సందేశ—దూత—కావ్యములు కలవు గాని వానిలో నెల్ల సహృదయుల హృదయమున నిల్లుకట్టుకొన్న దీమేఘసందేశ మొకటియే. వానిలో ముప్పాతిక మువ్వీసము కావ్యములు దీనితో సరివత్త మని కాఁబోలు మందాక్రాంతనే వరించి నవి కాని, ఆవేషము వేసినంతమాత్రమున నవి మేఘసందేశము లైనవా? అందుచే సందేశకావ్యము కాళిదాసోపజ్ఞ మనక తప్పదు. ఇదే కాదు, పాశ్య కావ్యములలో స్వకపోలకల్పనము కాళిదాసోపజ్ఞ మన్నను సాహసము కాదు

ఇందలివస్తు వందుమా, అత్యల్పము. కుబేరశప్తుఁడైన యక్షుఁడు భార్య నెడఁబాసి చిత్రకూట రామగిర్యాశ్రమమునఁ బరితపించుచుఁ దన ప్రియురాలికిఁ దనయవస్థ తెలుపు మని మేఘునితోఁ జెప్పుట. ఈ చిన్నవిషయము భావప్రపంచమునఁ బడి కాళిదాస ప్రతిభచే బహుభంగుల విస్తరించి ౧౧౫ శ్లోకముల కావ్యమైనది [2]. ఇందు పూర్వమేఘమునఁ జిత్రకూట శిఖరమునుండి యలకాపురమునకుఁ బోవు మార్గమును. ఉత్తర మేఘమున నలకాపుర యక్షగృహములును వర్ణింపఁబడినవి. ఇందలి ప్రతివర్ణనము కథతోఁ జక్కఁగా నతుకుచు రసోచిత మగు ననుటయే యిందలి విశేషము—ప్రధానవిషయ మభూత మపూర్వము. తద్వర్ణనము లోకానుభవ సిద్ధము. రసము రసిక జనరంజనము. ఈ కావ్యరంగమునఁ బ్రత్యక్షమైనవి సచేతన యక్షుఁడు, అచేతన మేఘుఁడు నను రెండుపాత్రములు. ఇందు మాటలాడున దొకటే. కాని, యీ కావ్యము చదువునపుడు మన మున్నచోట

---

1. చూ. శ్రీచింతాహరణ చక్రవర్తి పండితులు కలకత్తా భారతీయేతిహాసత్రైమాసిక పత్రికలో (1927 సంచికలు) వ్రాసియున్నారు. వారి వ్యాసములను బట్టి శ్రీయాయుణ్ణి వీరరాఘవాచార్యులుగారు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో (1930—31— సంచికలు) తెలుఁగున వ్యాసములు వ్రాసియున్నారు.
2. మేఘదూత శ్లోక సంఖ్య 110 మొదలుగా 121 వరకు వివిధపుస్తకములలో వివిధముగా నున్నది.

మన ముండము. ఎన్నో పుణ్యనదులు కన్నులార గాంచి యందలి జలము త్రాగుదుము. ప్రకృతిరమ్యము లైన యెన్నో గిరు లెక్కి విహరింతుము. పుణ్యక్షేత్రముల లోని దేవతల నెందఱినో దర్శింతుము. మహానగరములు జనపదములు నెన్నో కనువిందుగా గాంతుము. ఎన్నో ప్రకృతిలీలల నుల్లము రంజిల్ల నోలలాడుదుము. ఇంతయేల? ఉత్తర హిందూదేశ మంతయుఁ గలయఁ దిరుగుదుము. మనమే యఱుల మగుదుము. మనమే మేఘుల మగుదుము. ఆహా! ఇది గదా కవితాశక్తి! అట్టి యనిర్వచనీయమైన శక్తి కాలవాల మీమేఘసందేశము.

ఇది సుమా రేఁబదిమంది వ్యాఖ్యాతల నాకర్షించిన దనుటయే దీని మహిమకు నిదర్శనము. వారిలో వ్యాఖ్యాతృ చక్రవర్తియైన మల్లినాథసూరికి వ్యాఖ్యా రచనము నల్లేరుమీఁద బండి. అట్టి మహనీయుఁడు "మాఘే మేఘే గతం వయః" అన్నాఁ డనుట కంటె దీనిభావ గాంభీర్యమును సారస్యమును వర్ణింపఁగలమా? ఉపాధ్యాయులు దీని సారస్యమునకు మరఁగి దీనిని బంచకావ్యములలోఁ జేర్చి బాల్యము నందే విద్యార్థులకుఁ బాఠము చెప్పుచు వచ్చుట యొక విధముగా మేలే యైనది గాని, నిజమున కిది కావ్యజ్ఞానముతోఁ బ్రాపంచిక జ్ఞానము గూడఁ గొంత యలవడిన పిదపనే పాఠము చెప్పవలసిన గ్రంథమని మాత్రము చెప్పక తప్పదు.

సందేశ కావ్యమైన యిందలి సందేశ మేమి యను విషయమును వ్యాఖ్యాతలు చర్చింపలేదు నిర్ణయింపలేదు. చెప్పవలసిన సందేశము నాయకునిచేఁ జెప్పింపకయే కవి విడిచియుండునా యని యాలోచించి, యుత్తర మేఘములోని నలువది రెండవ శ్లోకమందలి విషయమే సందేశమై యుండు నని నా సంస్కృతకవి జీవితమున మున్ను ప్రాసియున్నాను. అది యిది—"ప్రేయసీ! ప్రణయకుపిత వైన నీరూపమును శిలాఫలకమున ధాతురాగములతోఁ జిత్రించి నీపాదములమీఁదఁ బడినట్లు నారూప మును జిత్రింపఁ దలఁచునంతలోఁ బొరలి వచ్చు కన్నీళ్ళచే నాదృష్టి జడమై పోయి నది. అకటా! పాడుదైవము చిత్తరువులోఁ గూడ మనసమాగమము సహింపక పోయెను గదా! [1]."

"వాగింద్రియము లేనివి, అవ్యక్తవాగింద్రియములు నగు మేఘశుకాదులను దూత్యకర్మకుఁ బ్రయోగించుట యయుక్తిమద్దోషము. విరహపరవశు లగువా రున్మత్తులవలె నట్లు సంభాషించుట కల దని సుమేధసులగు కవులట్టి దూత్యమును

---

1. త్వా మాలిఖ్య ప్రణయకుపితాం ధాతురాగై శ్శిలాయామిత్యాది—

వర్ణించుట యుక్తియుక్తము కాదు" అనుచు మేఘదూత శుకదూతాది సందేశ కావ్యములను భామహుఁడుదాహరించి యున్నాఁడు [1]. అతని మతమున నిట్టి దూత్య వర్ణన మయుక్తిమద్దోష మైనను, కవులు దీనిని వర్ణించుట యనుచితము కాదు. మేఘము మాటలాడునా? హంస మనుష్యవాక్కుతో సందేశము చెప్పఁ గలుగునా? అనునది విచారణీయ మైన పరిస్తుతవిషయమే కాదు. యుక్తాయుక్త వివేక శూన్య లగు కామార్తుల విరహావస్థను వర్ణించునెడ వారిమాటలకు వారిపనులకుఁ దగిన కల్పనము గావించి తదవస్థను సహృదయహృదయాహ్లాదకారిగా వర్ణించుటయే కవులపని. అంతే కాని, యట్టి కల్పనము గావించినారు గదా యని కవులుగూడ వివేకశూన్యులు గారు. ఇట్టి యాక్షేపము వచ్చునని శంకించుకొనియే కాళిదాస మహాకవి యిట్లు గ్రంథాదియందు సమాధానము చెప్పియున్నాఁడు.

ధూమ జ్యోతి స్సలిల మరుతాం సన్నిపాతః క్వ మేఘుః
సందేశార్థాః క్వ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః
ఇత్యౌత్సుక్యా దపరిగణయన్ గుహ్యక స్తం యయాచే
కామార్తా హి పరికృతికృపణా శ్చేతనాచేతనేషు" [2]

అచేతన మైనమేఘు మెక్కడ? మనుష్యుఁడు గొంపోఁదగిన సందేశ మెక్కడ? అయినా, యీ విషయ మాలోచింపకయే యక్షుఁడు మేఘుని యాచించెను. కామాంధులు యుక్తాయుక్తవివేక శూన్యులు గదా! అనెడి యీ యాక్షేప సమాధానము లెఱిఁగియు విమర్శకుఁడైన భామహుఁడిట్లాక్షేపించుటకుఁ గారణ మేమో యూహ్యము. ఇతఁడిట్లనెను గాని. కాళిదాసు నాక్షేపసమాధానములను, ఇతని యాక్షేపమును జూచిన మహాకవి భవభూతి మేఘదూతయౌచిత్యము మనసార ననుభవించి యందలి తనివి దీఱక కాళిదాసపద్యచ్ఛాయ ననుసరించి యీ క్రింది విధముగా మాలతీమాధవములో మాధవునిచేఁ దనవార్త మాలతికిఁ దెలుపు మని మేఘునితోఁ జెప్పించెను.

"దైవా త్పశ్యే ర్జగతి విచరన్ మత్ప్రియాం మాలతీం చే
దాశ్వా స్యాదౌ తదను కథయే ర్మాధవీయా మవస్థామ్,
ఆశాతన్తు ర్మచ కథయ తాత్యన్త ముచ్ఛేదనీయః
ప్రాణత్రాణం కథ మపి కరో త్యాయతాక్ష్యా స్స ఏకః"

---

1. భామహుని కావ్యాలంకారము. పరి. 1. శ్లో 42–43–44 —
2. మే. సం. 1–5.

ఇందలి యుత్తరార్ధము సరిగా మేఘదూతలోని యాక్రింది యుత్తరార్ధము ననుకరించి యున్నది.

"ఆశాబన్ధః కుసుమసదృశం ప్రాయశో హ్యఙ్గనానాం
సద్యఃప్రాతిప్రణయి హృదయం విప్రయోగే రుణద్ధి"

ఇఁక వ్యాఖ్యాతలును బాఠకులును మేఘదూత ననుకరించిన కవులును దీని యౌచిత్యము నెంత పొగడిరో లోకమునకుఁ దెలియనిది కాదు. ఇది యిటులుండ, దేవఋని యైన సరమ శత్రువుల స్థితిగతులు తెలిసికొని వచ్చి దేవతలకుఁ జెప్పుట ఋగ్వేదమునఁ గలదు. సీతకు శ్రీరామవార్త గొనిపోయిన హనుమంతుఁడు సంస్కృతభాషా పరిపూర్ణుఁడని కవి వర్ణించినను, అతఁడు వానరుఁడే. భారతములో నలదమయంతులకు దౌత్యము నిర్వహించినది హంస. వీటినిబట్టి కాళిదాసుకుఁ బూర్వమే యిట్టికల్పన ముండె ననియుఁ దెలియుచున్నది. అయితే, అవి ప్రాణులు; మేఘుఁడపాక్తిణి యనవచ్చును. అవి చేతనము లైనను దౌత్యము నిర్వహింపఁ దగిన మనుష్యవాక్కు వానికిఁ దెచ్చి పెట్టవలసినదే కదా! ఆ తెచ్చిపెట్టుట చైతన్య ముతోఁ గూడ మేఘునికిని దెచ్చి పెట్టవచ్చును. కావున, తేజో వాయు సలిల రూపమహాభూతమయుఁడును సంచరణశక్తియుక్తుఁడును సకలభువన శ్రేయస్కరుఁ డును సర్వప్రాణిహితుఁడు నగుమేఘుని గామార్తుఁడగు యక్షునిదూతఁ గావించిన కాళిదాసు కల్పనము పాఠకాహ్లాదకరమే యని చెప్పవచ్చును. ఈశ్వరునికి హిమా లయునిమామఁ గావించిన పౌరాణికకల్పన మాహ్లాదకరము కాలేదా? అట్టి వెన్ని గలవు? వానివంటిదే మేఘదూత్యకల్పనము—

మేఘసందేశ ముపజీవ్యముగా వెలసినవానిలో ముందు గణింపఁదగినది పవనదూత—ఇది ధోయీకవిరాజు నిర్మించినది. ఇతఁడు వంగదేశాధీశ్వరుఁ డగు బల్లాలసేనుని కుమారుఁడు లక్ష్మణసేనుని సభయందలి పంచరత్నములలో నొకఁ డని, లక్ష్మణసేనుని సభామందిర ద్వారముమీఁది శిలాఫలకమున వ్రాయఁబడిన యీ క్రింది శ్లోకము చెప్పుచున్నది.

"గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః,
కవిరాజశ్చ రత్నాని సమితౌ లక్ష్మణస్య చ"

ఇందలి కవిరాజు ధోయీకవిరా జని పవనదూత గద్యమును బట్టియు, ధోయీకిఁ గవిరాజబిరుద మున్నట్లు దీనికడపటి శ్లోకములలోని కవిక్ష్మాభృతాం

చక్రవర్తి—కవినరపతిః—ఇత్యాది విశేషణములను బట్టియుఁ దెలియుచున్నది. ఈ గ్రంథమును బ్రకటించిన చింతాహరణ చక్రవర్తిగారు నిట్లే వ్రాసియున్నారు. చరిత్ర కారుల మతమునుబట్టి లక్ష్మణసేనుఁడు క్రీ. ౧౧౭౦–౧౧౪౦ నడిమివాఁడు కావున గీతగోవిందకార జయదేవ గోవర్ధనాచార్యాదులకు సమకాలికుఁ డైన యితఁడును బైకాలమందా రాజసభలోనుండె ననుట విదితము.

లక్ష్మణసేనుఁడు భువనవిజయము గావించినతఱిని, మలయాద్రి మీఁదికనక నగరిలో నివసించు కువలయవతి యను గంధర్వకన్య యతనిఁ జూచి ప్రేమించి తదేక మనస్కయై కొన్ని వాసరము లట్లే కడపి విరహవేదన సహింప లేక మల యపవను నాతనియొద్దకు దూతగాఁ బంపుట యిందలివిషయము. మేఘసందేశము లోనిది నాయకవిప్రలంభము. ఇందలిది నాయికావిప్రలంభము. అంతేభేదము. పవను నికి మార్గము చెప్పుట మొదలగు తరువాతివిషయ మంతయు దాని యనుకరణమే.

క్రీ. పదియేడవ శతాబ్దిలోని సూరివాదిచంద్రుఁడు రచియించిన పవనదూత కావ్యము మఱొకటి కలదు. ఇదియుఁ బరిమాణమందును వృత్తమునందును విషయ మందును బైవాని ననుకరించినదే. ఉజ్జయినీ రాజగువిద్యాధీశుఁడు ఖగపతి యపహరించిన తనభార్య యగు తారాదేవి చెంతకుఁ బవనుని దూతఁగాఁ బంపుట యిందలియితివృత్తము.

హంససందేశము హంసదూత యను నామములు గలవి యైదాఱు కనఁ బడుచున్నవి. అందు పూర్వోక్తులైన వేదాంతదేశిక వేంకటనాథాచార్యుల దొకటి. లంకలో నున్న సీతవద్దకు శ్రీరాముఁడు హంసను బంపుట యిందలి కథ. ఈ కవి కాళిదాస మేఘసందేశములోని శ్లోకములఁ జక్కఁగా ననుకరించి దానికంటె నెక్కువ రుచిగా నుండవలె ననుతలంపుతో దీనిని రచియించినట్లు కనఁ బడును. ఒకరిద్దఱు దీనిలోని కొన్ని శ్లోకము లందలి శ్లోకములకంటె రసవంతములుగా నున్న వనిరి. కాని, అది వేదాంతదేశికుల యందలి గౌరవముతో నన్నది గాని రస పరీక్షణ మూలకము కాదు. ఇందు కొకటి—

"కాన్తోదన్త స్స్నేహ్యదుపనతః సంగమా త్కించి దూనః"—కాళిదాసు.

"కిం న స్త్రీణాం జనయతి ముదం కాన్తవార్తాగమోఽపి" } వేదాంత
"కాన్తాశ్లేషా దధికసులభః కామినాం దూతలాభః" } దేశికులు

ఇందు మూఁడవదాని నటుంచి మొదటిరెంటిని బోల్చి చూతము. "మిత్రుని వల్లఁ దెలియవచ్చిన ప్రియునివార్త ప్రియసమాగమముకంటెఁ గొంచెము తక్కువ"- అనఁగా, అట్టివార్త సాక్షాత్ప్రియసమాగమానందము కలిగింపదు గాని, తత్తుల్యమైన యానందము కలిగించు నని భావము, ఇది మొదటి పాదమందలి సారస్యము- "మిత్రునివల్ల—తెలియవచ్చిన ప్రియునివార్తయు స్త్రీలకు సంతోషము కలిగింపదా? అనఁగా సమస సంతోషము కలిగించునని భావము. ఇది రెండవ పాదమందలి సారస్యము. ఈ రెంటిలో నేది యుచితతరమో, ఏది లోకానుభవసిద్ధమో విద్వల్లోకము నిర్ణయించుఁగాక.

భట్టవామనకృత హంససందేశమున, శాపహతుఁడగు నొకయక్షుఁడు తన ప్రియురాలికి హంసచే వార్త నంపుట విషయము. మేఘునిస్థానమున హంసను బ్రవేశపెట్టినయిది సర్వవిధములఁ గాళిదాసు సందేశమును బోలిన దనవచ్చును. ఈ భట్టవామనుఁడు నలాభ్యుదయాది కర్తయగు వామనభట్టబాణుఁడని మొక రనిరి గాని, అందుకుఁ దగిన యాధారములు లేవు. అతనికృతులలోని గద్యలలో సర్వత్ర వామనభట్టబాణసంజ్ఞ కనవచ్చును. ఇందు భట్టవామనసంజ్ఞ కనఁబడుచున్నది. కావున సరియైన ప్రమాణము లభించువఱకు నితఁడతనికంటె వేఱని భావించుటయే యుచితము.

క్రీ. పదునాఱవ శతాబ్దిలో గోరూపస్వామి రచియించిన హంసదూతయందు శ్రీకృష్ణుఁడు రాధకు వార్త నంపుట విషయము. ఇది కాళిదాస కృతిబిడ్డయే కాని, యిందలి వృత్తము శిఖరిణి. ఇట్లే కవీంద్రాచార్య సరస్వతి నిర్మించిన మేఘదూతయు, రఘునాథదాసు రచియించిన మేఘసందేశమును వినవచ్చును. మఱియొక హంస సందేశము వేదాన్తవిషయక మైన దున్నది. దానికర్త యెవరో తెలియరాదు. వారణాసి ధర్మసూరి యను ప్రసిద్ధ పండితకవి కూడ హంస సందేశ మొకటి నిర్మించెను గాని, అది ప్రాకృతభాషలో నున్నది. నవీనపతంజలి బిరుద మందిన శ్రీధరవేరుభట్టు చకోరసందేశము శృంగారప్రధానమై సరసముగా నున్నది.

శుకసందేశములు నాలు గైదున్నవి. అందు లక్ష్మీదాసు రచియించిన దొకటి. ఇది పన్నెండు ప్రకరణముల గ్రంథ మనియు దీనికి, కాలికట్టు ప్రభువని యూహింపఁబడెడి మానవేదరాజు విలాసిని యను వ్యాఖ్య రచియించె ననియుఁ దెలియుచున్నది [1]. ఇందు విరహావస్థలోని యొక పురుషుఁడు భార్యకుఁ దనవార్త

---

1. చూ. ప్రాచ్యపుస్తకభాండాగారము—అముద్రిత గ్రంథపట్టిక-20-మద్రాసు 1918—

నంపుట విషయము. క్రీ. ౧౭ వ శతాబ్దిలోనివాఁడును, అద్భుతదర్పణ మను నాటకము రచియించినవాఁడును దక్షిణదేశీయుఁడు నగుమహాదేవకవియు; క్రీ. ౧౭౮౬ లోనివాఁ డగు యాదవచంద్రవిద్యారత్నకవియు; రంగాచార్యకవియు నిర్మించిన శుకసందేశములు సజీవములై యున్నట్లు తెలియవచ్చును. దేవులపల్లినరసింహ శాస్త్రినిర్మిత మైన దాధునిక మొకటి గలదు. అందు, సింహాచలనివాసిని యగు నొకరాజపత్ని జూదములో రాజ్యము పోఁగొట్టుకొన్న తనప్రియునిగూర్చి విచారించుచుఁ జెన్నపురిలోనియొకన్యాయవాదికడకు శుకమును బంపుట యనువిషయము వర్ణితము. కీరదూత మనునొకటి రామగోపాలుఁడు నిర్మించిన దున్నది. నవద్వీపరాజును వివాదార్ణవసేతుకర్తయు నగుకృష్ణచంద్రునియాస్థానములోనివాఁడీకవి యని తెలియుచున్నది. ఇందు గోపికలు మధురలో నున్న కృష్ణునియొద్దకుఁ గీరమును బంపుట వర్ణింపఁబడినది.

చంద్రదూత మనుపేరఁ గృష్ణచంద్రతర్కాలంకారుఁడు, జంబూకవి, వినయప్రభువు, ననుముగ్గురు రచించినకావ్యములు కలవు. మొదటిదానిలో సీత రాము నికడకుఁ జంద్రుని బంపుట విషయము. వినయవిజయగణి యనుజైనకవి రచియించినయిందుదూతమున యోధపురప్రాంతములందలిజైనక్షేత్రములు వర్ణింపఁబడినవి.

కృష్ణుడు గోపికలకడ కుద్ధవుని బంపుట యనువిషయముతో శ్రీరూపగోస్వామి రచియించిన ట్లొకయుద్ధవదూతమును, ఈవిషయముతోనే మాధవశర్మ నిర్మించినయుద్ధవదూతము మఱియొకటియుఁ గలవు. కడపటిది వ్రాఁతప్రతిలోని సమయమునుబట్టి క్రీ. ౧౭౦౦ ప్రాంతమునఁ బుట్టిన దని తెలియుచున్నది. కుక్కుట క్రోడ (కాలికట్టు) ప్రభువు లైనరవివర్మ గోదవర్మలయాశ్రితుఁడై పేరుపొందిన వాసుదేవకవి యనునతఁడు భృంగసందేశము నిర్మించి తనకుఁ బంపఁగా దానిని జూచి యుద్దండకవికుంజరుఁడు కోకిలసందేశము రచియించి యాతనికిఁ బంపె నని యొకకింవదంతి కలదు. ఇం దొకకాముకుఁడు కేరళదేశములో నున్నతనకాంతకు గోకిలచే సందేశ మంపుట వర్ణితము. ఈయుద్దండకవియే మల్లికామారుత మను ప్రకరణము రచియించినవాఁ డనుసభిప్రాయమును వీరరాఘవాచార్యులుగారు సమర్థించియున్నారు. అందుచే నితఁడు క్రీ. ౧౪౦౦ ప్రాంతమున నున్నవాఁ డని తోఁచుచున్నది. నృసింహకవియు, తాతయకుమారుఁ డగువేంకటాచార్యుఁడు ననువారు గూడఁ గోకిలసందేశములు రచియించి రని తెలియుచున్నది.

కాళిదాసు మేఘసందేశములోనిశ్లోకములనాల్గవపాదములు గ్రహించితక్కిన మూఁడేసిపాదములు పూరించి కొందఱు సందేశకావ్యములు రచియించిరి. అందు

మేఘదూత సమస్యాలేఖ యొకటి. దీనికర్త మేఘవిజయకవి. "క్రీ. గఉఉ లో సమాప్తి గాంచినహైమకౌముది యను నితనివ్యాకరణగ్రంథమే భట్టోజీదీక్షితుల సిద్ధాంతకౌముది కాదర్శ"మని కొందటనిరి గాని, యది భ్రాంతిమూలకము. ఇతఁడు హైమకౌముది రచియించెనా లేదా యనువిచారణీయవిషయ మటుండ క్రీ. గఒం ప్రాంతమంచలిభట్టోజీదీక్షితులకు, క్రీ. గఒగ లో మేఘదూతసమస్యాలేఖ పూర్తి గావించినయితఁడు పూర్వుఁ డనుట పొసఁగదుగదా! కావున నితఁడు దీక్షితుల కించుకసమకాలికుఁడై యతనితరువాతఁగూడ నున్నవాఁ డని చెప్పవచ్చును. గఒఉ శ్లోకములతోడి చేతోదూతయు, విక్రమకవి నిర్మించిననేమిదూతయు, చారిత్ర సుందరగణి రచియించిన శీలదూతము నిట్టివే. ఇట్టివానిలో—

క్రీ. ఎనిమిదవశతాబ్దిలోని జినసేనుఁడు రచియించినపార్శ్వాభ్యుదయము మొదటిది. ఇది సందేశకావ్యము కాదు. ఇందు పార్శ్వనాథుఁ డనుజైనాచార్యుని చరిత్రము వర్ణింపఁబడినది. పైగ్రంథములు దీని ననుకరించి కాళిదాసశ్లోకతురీయ పాదములను స్వీకరించుట యారంభించినవి.

ప్రబంధచింతామణికర్తకంటె వేఱైనమేరుతుంగకవి జైనమేఘదూతము నిర్మించెను. ఇందు సంసారవిముఖుఁడై లేచిపోయిన నేమినాథునికడ కతనిసతి మేఘుని దూతఁగాఁ బంపుట విషయము. క్రీ. గఒంఉ లో వైద్యనాథభట్టు శ్రీకృష్ణునిచెంతకు గోపికలు తులసిదళమును బంపుట యనువిషయముతోఁ దులసీ దూతము నిర్మించెను. గఒఎఅ లో, నవద్వీపరాజయిన రఘురామరాయమహో దయునియాస్థానకవి యైన మహోపాధ్యాయ కృష్ణకవి సార్వభౌముఁడు పదాంగ దూత నిర్మించెను. ఇందు గోపికలు శ్రీకృష్ణపదచిహ్నము నర్థించుట విషయము. శ్రీకృష్ణునకు దూత నంపుట యనువిషయముతో, పాంథదూత పికదూత మొద లైన వింకను గలవు. నైయాయికశిఖామణియు వార్తికాకారుఁడును విద్యావాచ స్పతిపౌత్రుఁడును విద్యానివాసపుత్రుఁడు నగు రుద్రన్యాయవాచస్పతి భ్రమర దూతము రచియించెను. ఇందు జానకీరాములవృత్తమే వర్ణింపఁబడినది.

మనోదూతకావ్యములు నాలుగు కనఁబడుచున్నవి. ఇవి భక్తిరసప్రధాన ములు. ఇం దొకటి వంగదేశీయుఁ డైనవిష్ణుదాసుఁడు నిర్మించినది. మఱొకటి యితనివంశములోనివాఁ డయినరామకవి కల్పించినది. తక్కినరెంటికర్తలనామ ములు తెలియరావు. ఇట్లే వింజమూరివీరరాఘవాచార్యుఁ డొకమానససందేశ మును మహామహోపాధ్యాయలక్ష్మణసూరి యొకమానససందేశమును రచియిం

చిరి. ఈసూరిమహాశయుఁడు విప్రసందేశమునుగూడ నిర్మించెను. ఇట్లాథునికులు రచియించినవియుఁ గొన్ని గలవు. వానిలో —

యక్షసందేశము లేక యక్షోల్లాసము — కాళిదాసమేఘసందేశపూరణపర మైనయీకావ్యమును నిర్మించిన యతఁడభినవకాళిదా సనఁబడు శిష్టకృష్ణమూర్తి మహాకవి. ఆంధ్రగీర్వాణములందును సంగీతశాస్త్రమందును, అందెవేసినచేయి యగునీవిద్వత్కవి పీఠికాపురసంస్థానాధీశ్వరు లగు శ్రీరాజా రావుగంగాధరరామా రావుబహదరువారిసత్కృతి నందినవాఁడు. హరికారికా సర్వకామదాపరిణయాది బహుగ్రంథకర్త యగునితఁడు క్రీ. ౧౮౭౦ ప్రాంతమున స్వర్గస్థుఁడయ్యెను. కోస లేయవైదికుఁడు సర్వశాస్త్రిపుత్రుఁడు నైనయీమహావిద్వాంసుఁడు లంకావిజయ కర్త యైనపిండిప్రోలులక్ష్మణకవికి సమకాలికుఁడు. యక్షునిప్రార్థనము విన్న మేఘుఁడు దయతో మారుతప్రేరితుఁడై యలకాపురము వెళ్ళివచ్చుట మొదలుగా యక్షుఁడు శాపావసానమున స్వపురమున కేగి భార్యతోసుఖముగా నుండుట యనునంతవఱకుఁ గలకథ యీయక్షోల్లాసమున వర్ణింపఁబడినది. ఇందు కుదా హరణములు —

"సానుక్రోశ స్సపది స ఘన స్సమ్య గాలోచ్య కార్యమ్
నిర్యా యాగ న్నిజపథగతో మారుతప్రేరితోఽగాత్"
"క్రీడ త్ఖేటం పునరపి కృతీ ప్రాప తం చిత్రికూటమ్"
"వధ్వా సాకం చిర మనుభవన్ వాసవ శ్రీనిధానం,
ప్రాసాదం స్వం సురగిరిసదృ గ్భాస మాసాద్య రేజే"

దూతగా వచ్చినమేఘునితో యక్షకాంత తనస్థితిగతులు చెప్పుట యను విషయముతో మేఘప్రతిసందేశ మనుపేర మండికల్లు రామశాస్త్రి నిర్మించి నదియు, యక్షునిభార్య తనభర్త విధించినశాపము తొలగింపు మని కుబేరుని ప్రార్థించుట, అతఁడట్లుచేయుట భార్యాభర్తలసమాగమము ననెడివిషయము లతో మేఘదౌత్య మనుపేరఁ ద్రైలోక్యమోహనగుహానియోగికవికీర్తి రచి యించినదియు గలఁవు. వీటిని బోలినదే —

ఘనవృత్తము—ఇది రచియించినమహాపండితుఁడు సుప్రసిద్ధనామధేయుఁ డగుకోరాడ రామచంద్రశాస్త్రి. ఆంధ్రగీర్వాణసాహిత్యనిధి యైనయీవిద్వత్కవి యుభయభాషలందును బెక్కుగ్రంథములు నిర్మించెను. ఏబదిసంపత్సరముల

క్రిందటియీవిద్వన్మణి యక్షయాచితుఁ డైనమేఘుఁ డలకాపురము వెళ్ళి వార్త చెప్పుట యక్షకాంతస్థితి తెలిసికొనివచ్చుట యక్షీయక్షులసమాగమము ననువిష యములతో నీకావ్యము నిర్మించెను. ఈ క్రిందియారంభశ్లోకమువల్లదీనిశై లియుఁ గవిత్వరుచిఁయు దెలిఁగలవు.

"ఇత్యుక్తోఽసౌ సపది జలద స్తేన దీనాత్మ నాలం
శ్రుత్వా కామం సరసహృదయప్రాగ్రణీత్వా త్ర్పహృష్టః
లోకే దీనావన మనుపమం పుణ్య మాదత్త ఏవం
సంతః ప్రోచు స్తదిహ హి నుయా తోషణీయ స్సఖా మే."

ఇంతకు మున్ను పేర్కొన్నసందేశకావ్యములలోఁ జాలావఱకుఁ గల్పిత ములే. వీనివలెనే కల్పితములు నీతిదాయకములు నైనమఱికొన్నిటిని జూతము.

కల్పితకావ్యములు-క్రీ. శం ప్రాంతమునఁ గాశ్మీర మేలినజయాపీడుని యాస్థానమున ముఖ్యమంత్రియు విద్వత్కవియు నైన దామోదరగుప్తుఁడు రచి యించిన ౬౨౭ ఆర్యాశ్లోకములతోడికుట్టనీమత మనెడికావ్యము లోకజ్ఞాన దాయకమై వెలయుచున్నది, కాశీనివాసిని యగుమాలతి యను వారాంగన యొక నాఁడు మేడపై నుండి వీథిని బోవునొకగాయకుఁడు పఠించిన—

యౌవనసౌందర్యమదం దూరే ణాపాస్య వారవనితాభిః,
యత్నేన వేదితవ్యాః కాముకహృదయార్జనోపాయాః.

అనుశ్లోకము విని మేడ దిగి యాపురమున దూతీకృత్యము నిర్వహించు వికరాల యను కుంటెనకత్తెయింటి కేగి విటుల వశపఱుచుకొనునుపాయములు తెలుపు మని వేఁడఁగా, అది సోదాహరణముగా వాని నుపదేశించుట యిందలి వస్తువు. ఈగ్రంథము చదివినవారు వారకాంతలమాయ లెఱిఁగి వారికి లోఁబడ కుండుట కవియభిప్రాయము. సరసశై లితోడియీకావ్యము చిరకాలము మఱుఁగు పడియుండ, పేటర్సనుపండితుఁడు ౧౮౮౩ లో దీని నుద్ధరించి కావ్యమాలవారి కిచ్చి ప్రకటింపఁజేసెను.

క్రీ. ఎనిమిదవశతాబ్దిలో నుదయించిన 'అమరుశతకము' దీనివలె నీతి గఱ పునది గాకున్నను, శృంగారప్రధానమై రసికరంజక మగుచున్నది. శంకరాచా

ర్యుఁడు కార్యవశమున, అమరుకరాజు దేహమునఁ బ్రవేశించి దీనిని రచించె ననికింవదంతి. కాని, దీనివ్యాఖ్యాతలలో, సెదకోమటీంద్రునిపుత్రుఁడగువేమభూపాలుఁడును, అర్జునదేవవర్మయుఁ గూడ నమరుకుఁడే దీనికర్తయని తెలిపియున్నారు. ధనికాదిలాక్షణికులు పెక్కుసందర్భముల నిందలిశ్లోకము లుదాహరించుటయే దీనియుత్తమత్వమును దెలుపఁగలదు. మమ్మటాదిమహాలాక్షణికులు వ్యంగ్యమున కుదాహరించినయీశ్లోక మిందలిదే—

"నిశ్శేషచ్యుతచన్దనం స్తనతటం నిర్మృష్టరాగోఽధరో
నేత్రే దూర మనఞ్జనే పులకితా తన్వీ త వేయం తనుః,
మిథ్యావాదిని దూతి! బాన్ధవజన స్యాజ్ఞాతపీడాగమే
వాపీం స్నాతు మితో గతాసిన పున స్త స్యాధమ స్యాన్తికమ్"

ఇందలి ఁంఽ శ్లోకములలోను బ్రతిశ్లోక మిట్లురస మొలుకుచు మనోహరమగును. లోకప్రసిద్ధమైనవేమభూపాలవ్యాఖ్య దీని ఖ్యాతిని మఱింత విస్తరింపఁజేసినది.

సంగీతచింతామణి యనుమఱియొకకృతి నిర్మించినవీరనారాయణుఁడనఁబడునీ వేమభూపాలుఁడు వ్యాఖ్యావతారికలో స్వీయవంశవర్ణనకొంతగావించియున్నాఁడు. తదనుగుణముగానే యితనికనిష్ఠపితామహుఁ డైనవేమభూపునిద్వితీయపుత్రుఁడన వేమభూపతి, లోహితగోత్రుఁ డైనయిమ్మడీంద్రునకిమ్మడిలంకగ్రామమగ్రహారముగా నిచ్చుచు వ్రాయించినతామ్రశాసనమందును వేమవంశవర్ణన కలదు [1]. ఆశాసనములోనికాలబోధక శ్లోక మిది—

"శాకాబ్ధే గగనాభ్రవిశ్వగణితే సిద్ధార్థిసంవత్సరే,
మాఘే కృష్ణచతుర్దశీశివతిథౌ వీరాన్న వేమప్రభుః"

ఇందలి 'గగనాభ్రవిశ్వ' శబ్దములకు శా. శ. ౧౩౭౦ అర్థమని, త. గణపతిశాస్త్రిగారు నలాభ్యుదయ (అనంతశయనముద్రణము) పీఠికలోనిర్ణయించిరి. వా రెట్లు నిర్ణయించిరో తెలియదు గాని, ఇది సిద్ధార్థిసంవత్సరమునకు సరిపడదు. అనలేమభూపాలునిజీవితకాలమునకును సరిపడదు. ౧౩౬౧, ౧౩౦౧, ఇవి

---

1. చూ. శృంగారదీపికావతారిక. మద్రాసు ప్రాచ్యలిఖితపుస్తకపట్టిక నం. 20
చూ. కావ్యమాలాప్రకటితప్రాచీనలేఖమాల. నం. 143 శాసనము

సిద్ధార్థికి సరిపడును. కాని ౧౩౬౧ లో నీ రాజున్నట్లు ప్రమాణము కనఁబడదు. శా. శ. ౧౨౯౮ అగునలసంత్సరమాఘపూర్ణిమాదినమందు, అనవేమభూపాలుఁడు తమకులదేవత యగుమూలగూరమ్మకు మూఁడుగ్రామము లిచ్చినట్లు అమీనుబాదాశిలాశాసనములోనిసీసము చెప్పుచున్నది [1].

"శాకాబ్దములు సహస్రమును నిన్నూటతొంబదియెనిమిది యగుభవ్య
సంఖ్య, కలిగి యొప్పారెడి నలవత్సరంబున మాఘమాసము
పూర్ణిమాదినమున, విశ్వోత్తరుం డనవేమభూపాలుండు—" ఇత్యాది —

ఈరెండుశాసనములలోని యనవేమభూపాలుఁ డొకడేకాని, యిద్దఱును వేఱుగారు. కావున, శా. ౧౩౦౦ ప్రాంతమున రాజ్యముచేసిన యనవేమభూపాలుఁడు శా. ౧౩౭౦ లోఁ బైతామ్రశాసనమువ్రాయించె ననుట పొసఁగదు. అందుచే శాసనములోనియక్షరములు పఠించునపుడు కలిగినప్రమాదమువల్ల 'గగనాభ్రవిశ్వ' పాఠము వచ్చెనేమో యనియు, ఇది సరియైనపాఠమే యైనచో నర్థము సందిగ్ధ మనియు సిద్ధార్థికి సరిపడ దనియుఁ జెప్పవలసియున్నది. అనవేముఁడు తప్పక శా. ౧౩౦౮ ప్రాంతమువాఁ డనుటకు, అతనిపెత్తండ్రిమనుమఁడైన మనగ్రంథకర్త యగువీరనారాయణుఁ డనఁబడువేమభూపాలునికాలమంచలి యొకధర్మశాసనము ప్రమాణ మగుచున్నది [2]. ఫిరంగిపుర శాసన మనఁబడెడి యీక్రిందిధర్మశాసన కావ్యము సంస్కృతాంధ్రముల రచియించినవాఁడు శ్రీనాథ కవి సార్వభౌముఁడు. వీర శ్రీవేమభూనతి సభలో విద్యాధికారి, తటాక ప్రతిష్ఠా రూపధర్మకర్త వీరనారాయణ వేమభూపతి ధర్మపత్ని సూరమాంబ, శాసనభాగము కొంత —

"శాకాబ్దములుసహస్రమును మున్నూటముప్పదియొక్కడును నైనభవ్యసంఖ్య,
వఱలు విరోధిసంవత్సరంబున ఫాల్గునంబున బహుళపక్షంబు విదియ...,
వీరనారాయణుఁడు వేమవిభు నిదే విభూరి సద్గుణనికురంబసూరమాంబ—"

ఈశాసనకాలమైన, శా. ౧౩౩౧ విరోధిసంవత్సరము.సరియగును.కావున, అనవేముఁడు క్రీ. ౧౩౯౮ ప్రాంతమున రాజనియు, మనవ్యాఖ్యాత వేమభూపాలుఁడు క్రీ. ౧౪౧౦ ప్రాంతమున రా జనియు విశ్వసింపనగును. శా. శ. ౧౩౩౪ లో,

---

1. చూ. ఆంధ్రసాహిత్యపరిషత్తుశాసనపద్యమంజరి. శాసనము 68.
2. చూ. పై. శాసనము 73.

సమదారి రాయవేశ్యా భుజంగాది బిరుద విభాసితుఁ డైన వ్యాఖ్యాతృవేమభూపాలుని పుత్రుఁ డగురాచవేమభూపుఁడు తల్లి త్రవ్వించినసంతాన సాగరమను తటాకమునకు, కాలువ త్రవ్వించె ననెడి శ్రీనాథ నిర్మిత మైనమఱియొక శాసనము గూడఁ బై విషయమును బలపఱుచుచున్నది. ఈసమయము క్రీ. శ. ౧౪౧౫. ఇఁక నిది యిట్లుండ నిండు —

పూర్వోక్తు డైనగోవర్ధనాచార్యుఁడు ౭౦౦ ఆర్యాశ్లోకములు గల యార్యా సప్తశతిని సహృదయరంజకముగాఁ గల్పించియున్నాఁడు. చదువ నింపైన యీగ్రంథము ముద్రితమైనది. విద్వద్వినోదార్థము తా నీకృతి సృజియించినట్లును దీనిని దనశిష్యుఁ డైనయుదయనుఁడును సోదరుఁ డైనబలభద్రుఁడును జక్కఁబఱిచి వ్యాప్తికిఁ దెచ్చినట్లును, ఈక్రిందివిధముగాఁ గవి చెప్పియున్నాఁడు.

"కవిసమరసింహనాదస్వరానువాదః సుధైకసంవాదః
విద్వద్వినోదకన్దః సందర్భోఽయం మయా సృష్టః,
ఉదయనబలభద్రాభ్యాం సప్తశతీ శిష్యసోదరాభ్యాం మే
ద్వౌ రివ రవిచంద్రాభ్యాం పరికాశితా నిర్మలీకృత్య, ...
అకృ తార్యాసప్తశతీ మేతాం గోవర్ధనాచార్యః"

కాశ్మీరదేశరా జైన శ్రీహర్ష దేవుని వర్ణించుచు ౭౫ పద్యముల రాజేంద్రకర్ణపూర మనుచిన్న కావ్యము నిర్మించినశంభుకవి, అన్యోక్తిముక్తాలత యనునొకశతకము నిర్మించియున్నాఁడు. హర్షదేవునికాలమునుబట్టి యితఁడు క్రీ. శ. ౧౦౮౫—౧౧౦౦ నడుమ నీకావ్యము నిర్మించినట్లు తెలియుచున్నది. రసభావ గర్భ నిర్భర మైనయిది చదువ నింపుగానున్నది. పక్షులమీఁదను, చెట్లమీఁదను, పువ్వులమీఁదను బెట్టి వర్ణించిన యిందలి విషయము లోకజ్ఞానదాయకము. వీరేశ్వరభట్టు నన్యోక్తిశతకమును, మిథిలావాసి యైన మధుసూదనకవి యన్యాపదేశశతకమును బైదానివలెనే హృద్యములై యున్నవి. ఇవి యన్నియు కావ్యమాలలో ముద్రితములు.

ఈ సందర్భమున నెన్నఁదగినది పండితరాయల భామినీ విలాసము. ప్రాస్తావిక శృంగార కరుణా శాంతము లను భాగముల విలసిల్లునిది కల్పితము లైన వైనోదిక కావ్యములకు శిరోభూషణ మనఁదగును. ఇతని చాటువులు వందలు వేలు గలవు. భామినీవిలాసములో లేనివి వంద లన్యాపదేశపరము లైన శ్లోకములు వినవచ్చును. కీర్తిశేషులైన శ్రీతునిరాజావారు పండితరాయల శ్లోకము లన్నియు పమ

కూర్చి ప్రకటింపఁజేసిరి. అందలివిభాగము సముచితము గాలేదు. ఇతరుల శ్లోకములు గూడ నందు కనఁబడుచున్నవి. అట్టివానిని దీసివేసినను జగన్నాథ పండితరాజు శ్లోకములు సహస్రమునకుఁ దక్కువ కా వనవచ్చును.

"దిగన్తే శ్రూయన్తే మదమలినగణ్డాః కరటినః
కరిణ్యాః కారుణ్యాస్పద మసమశీలాః ఖలు మృగాః
ఇదానీం లోకేఽస్మి న్ననుపమ శిఖానాం పున రయం
నఖానాం పాణ్డిత్యం ప్రకటయతు కస్మిన్ మృగపతిః"

ఈ శ్లోకము రాజావారి కూర్పులోని 'సింహః' అను శీర్షిక క్రిందనున్న యిరువది శ్లోకములలో నొకటి. ఇది ముద్రిత మైన భామినీవిలాసమున గ్రంథారంభమున నున్నది.

అప్పయ దీక్షితులు చిత్రమీమాంస రచియించుటయు, ఆకాలముననే పండితరాజు ధానిని ఖండించుటయుఁ బ్రసిద్ధముకదా! ఆసందర్భములోఁ బండిత రాజు, శాస్త్రవాద మొనరింప నప్పయదీక్షితుల యింటికి వచ్చెనఁట. అతఁడు జాతి భ్రష్టుఁడన్న హేతువున నప్పయదీక్షితు లతనికిఁ గనఁబడకుండెనఁట. విదుషి యైన దీక్షితుల కూఁతురును శిష్యులును గనవచ్చినను వారు సంభాషింపఁ దగ రని యెంచి పండితరాయలు తిరిగిపోవుచుఁ బై శ్లోకము చెప్పెనఁట. ఈ కింవదంతి యెంత నిజమో! అతని ప్రాణాభరణ కావ్యము గూడ నవ్వు పుట్టించుచు నీతి గఱపుచు మనోహర మగుట ప్రసిద్ధము. ఇది కామరూపదేశాధీశ్వర ప్రాణనారాయణ రాజ స్తుతిపరము.

పండితరాయల యన్యాపదేశపద్ధతి ననుకరించినవారు మఱికొందఱు గలరు. వారిలో వాంఛేశ్వరుఁ డొకఁడు. ఇతఁడు తంజావూరు పాలకులైన భోసలవంశ రాజుల యమాత్యులలోనివాఁడు ప్రతాపసింహుని యాస్థానమున నమాత్యుఁడు విద్వత్కవి. ఇతనికృతి మహిషశతకము [1]. దీని కితని మునిమనుమఁడైన వాంఛేశ్వరుఁడు క్రీ. శ. ౧౮౧౩ లో, వ్యాఖ్య నిర్మించెను. ఆరెంటినుండి యీ క్రిందివిషయము తెలియుచున్నది.

1, ఘనశ్యాముఁ డనుకవి యొకఁ డాకాలమున వాంఛేశ్వరుని ప్రత్యర్థియై యుండెను. అతఁడు డమరుక మను పేర నిట్టికృతియే నిర్మించెను. దానికి రాజశేఖరుఁడు వ్యాఖ్య నిర్మించెను. కాని, ఆమూలవ్యాఖ్యలు రెండు నణఁగి యున్నవి. చూ. తంజా. లైబ్రరీ.

"శ్రీమద్భోసలవంశదుగ్ధజలధేః సమ్పూర్ణ చంద్రోపమో,
యః శాస్తి క్షితి మక్షతి క్షితిపతి ర్మూర్తః పృతాపః స్వయమ్,
దీర్ఘాయు ర్జితశత్రు రాత్మజయుతో ధర్మ్మ ప్రజారాగవా
నుల్లాఘోఽస్తు స నిస్తులై ర్నిజసభాస్తారై: కృమా దాగతై:"

"నానాజిపృభుశాహజీంద్రశరభేంద్రానందరాయాదయో
విద్వాంసః ప్రభవో గతాః శ్రితసుధీసందోహజీవాతవః,
విద్వాయాం విషబుద్ధయో హి వృషలాః సభ్యా స్త్విదానీ న్తనాః,
కింకుర్వేఽమ్బ! కృపే ప్రజామి శరణం త్వా మేవ విజ్ఞావనీమ్"...

"తత్ర తంజాపురం నామ రాజాస్థాన మనుత్తమమ్,
రాజానః ప్రథితా స్తత్ర భోసలీయాన్వవాయజాః,
తదమాత్యకులోత్పన్నః శ్రీమాన్ వాంఛేశ్వర స్సుధీః,
శిష్టః కర్ణాటజాతీయో వేదవేదాఙ్గపారగః..
మహిషవ్యాజతో రాజబుద్ధిం చక్రే సునిర్మలమ్,
తస్య నప్తా మాధవార్యపౌత్రః శ్రీనరసింహతః,
వాంఛేశ్వరో లబ్ధజన్మా పితృప్రోక్తేన వర్త్మనా,
వ్యాఖ్యాస్యే తం పృణ మ్యైత న్మాహిషం శతకం ముదా,
కాశ్యాం రచితా మాహిషశతక వాఖ్యా సుధీముదే భూయాత్,
బాణాగ్న్య ద్రీందుమితే శకకాలే—"

దీనినిబట్టి ప్రతాపసింహ వాంఛేశ్వరులు క్రీ. శ. ౧౭౨౦ ప్రాంతమున దంజావూరుపురమున నుండిరని తెలియ గలదు నానాజీ మొదలగు రాజులకును, ఆనంద రాయడు మొదలగు విద్వన్మంత్రులకును సదనమైన తంజాపురసంస్థానము నేటికి దురాత్మలగు సభ్యుల కాకర మైన దన్న మూలకర్త మాటలనుబట్టి, ప్రతాపసిం హుడు సభలో దుష్టులకు జో టిచ్చుట కనిపెట్టి యతనిబుద్ధి మార్ప నన్యాప దేశముగా నీశతకము కూర్చె నని విదిత మగును. వ్యాఖ్యాత, అవతారికలో,

"రాజు చిన్నవాడై ఖలులను జేరదీసి వారితో నాటలాడుచు మంత్రిహితవచన ములు వినకుండనుండ, అతనిని సన్మార్గమునకు ద్రిప్పుట కీశతకము కవి నిర్మిం చెను" అని వ్రాసినదియు, బైయభిప్రాయమును బలపఱుచుచున్నది.

ఈవ్యాఖ్యాత వాంఛేశ్వరుఁడే హిరణ్య కేశిశ్రౌతసూత్రమునకు వ్యాఖ్య వ్రాయుచు దానియవతారికలో, తాను శరభమహారాజనికటవర్తి ననియు, సాంబ సదాశివగురుశిష్యుఁడ ననియు, షడ్దర్శనీపారగుఁడ ననియు, కాశీయాత్రచేయఁ బోవుచు దారిలోఁ గృష్ణాతీరమునందు పట్టవర్ధనవంశరాజు లగురామచంద్రహరి మహాదేవగణపతు లనురాజసోదరులయాదరము గాంచితి ననియు వ్రాసికొనెను.

లోక విమర్శనరూపము లోకజ్ఞానదాయకము నైననీలకంఠ దీక్షితునికలివి డంబనమును, అన్యాపదేశమును జిన్నకావ్యములైనను, చదువ నింపుగానుండును[1]. ఈదీక్షితుఁడు గాక, వాంచి (తిరువాన్కూరు) పురనాథుఁ డగురామవర్మయాస్థా నములోనివాఁ డగుమఱియొక నీలకంఠదీక్షితుఁడు వర్ణనాసారసంగ్రహ మనుపెద్ద గ్రంథ మొకటి సమకూర్చియున్నాఁడు. ఇది సుభాషిత రత్నావళి వంటి సంకలన గ్రంథము. ఇందు చంద్రశతకము కీర్తిశతకము ప్రతాపశతకము రాజవర్ణనశతకము అన్యాపదేశశతకము కవీశ్వరవర్ణనశతకము రాజనిందాకవినిందాశతకము — ఇత్యా దిగాఁ బదునెనిమిది ప్రకరణములు కలవు. ఇందు లేనివర్ణన లేదనుట యతిశయోక్తి కాదు. ఈగ్రంథ మముద్రితము[2]. చాటువులును, ఇతర గ్రంథస్థములును, కల్పిత ములు నైనశ్లోకము లిందు గల వందలున్నవి. రామవర్మరా జీగ్రంథనిర్మాతకు బ్రబంధసాగరుఁ డనుబిరుద మిచ్చియున్నాఁడు. ఇందలి తక్కినవర్ణన లెటు లున్నను మొదటియెనిమిదిశతకములు లోకజ్ఞానాకరము లనవచ్చును.

ధర్మదాసుఁ డనుకవీంద్రుఁడు స్వయముగా నిర్మించిన విదగ్ధ ముఖ మండన మనుకావ్యము నిట్లే వైనోదికమై నాలుగుపరిచ్ఛేదముల వెలయుచున్నది. కాని, పొడుపుడు కథలవంటి శ్లోకములతోడియిది చదివినంతనే యర్థస్ఫోరకము కాదు. ఇందలివి రెండు శ్లోకములు.

"అనేకసుషిరం వాద్యం కాన్తం స్త్రీముఖపఙ్కజమ్,
విద్ధి తత్ త్ర్యక్షరం రాజన్ చక్షుశ్శ్రోత్రీ సుఖావహమ్"
"బాణశ్చ పఞ్చబాణశ్చ ద్వా విమౌ హృదయంగమౌ,
యాభ్యాం కాదంబరీహర్షచరితార్థః కృతోజనః"

---

1. ఇందు, కలివిడంబనము నే నాంధ్రీకరించి ప్రకటించితిని.
2. మదరాసు ప్రాచ్యపుస్తకభాండాగారమున నున్నది.

అప్పయదీక్షితుల వంశములోని 'ఆచ్చాన్' అనుకవి రచియించిన యన్యోక్తిమాల యొకటి కలదు. అదియుఁ బైవానివలె హాస్యకరమై నీతిదాయక మగుచున్నది. ఈకవి రచియించినవి, అద్వైతరసమంజరి నరాభరణము ననుమటీరెండు గ్రంథములు కలవు. ఇతడు తన్నుఁ గూర్చి యిట్లు చెప్పుకొనెను.

"గోపాలార్ణవనామ్ని గ్రామే మృదుసూక్తిమల్లికారామే
ఆకలితవసతి రాచ్చా నకరో దన్యోక్తిమాలికా మేతామ్"

ఈగోపాలసముద్రము తంజావూరుజిల్లాలోని మన్నారుగుడికి సంబంధించినట్లు తెలియుచున్నది. ఇది గాక, అహోబల సుధీపుత్రుఁడైన లక్ష్మినరసింహకవి నిర్మించినయన్యోక్తిమాల మఱియొకటి యున్నది. అందు, కోకిల ఘూక గరుడ సింహాదు లయినయన్యోక్తు లనేకములు కలవు. అది పండితరాయల యన్యోక్తి కనుకరణ మనుట స్పష్టము. కవితామృతకూప మనునది పైవాని వంటిదే గౌర మోహనుఁడు కల్పించిన దున్నది. ఇది సుమారు రెండువందలశ్లోకముల కావ్యము. ఇందు చక్కని హిత ముపదేశింపఁబడినది. కవిరాక్షసీయ మనుశతశ్లోకకావ్యము నిట్టిదే. ఇతఁడు తన్నిట్లు తెలుపుకొనెను.

"సాక్షరేషు భవ తీహ జగత్యాం సర్వ ఏవ హ్యది మత్సరయుక్తః,
సాక్షరం కవిజనేషు త మేతం లోక ఏష కవిరాక్షస మాహ"

ఈకృతికి శిష్టపదార్థదీపిక యనువ్యాఖ్య నాగణార్యుఁడు నిర్మించియున్నాఁడు. ఇట్లే శ్రీనివాసకవినిర్మితకవిసంజీవినియు, కవులపేళ్లు తెలియనికావ్యసంగ్రహము కురంగీపంచకము మొదలైనవియు వంద లున్నవి. ఆశ కంతము లే దన్న సామెత కుదాహరణముగాఁ గావ్యసంగ్రహమున నీక్రిందిశ్లోక మున్నది.

"నిస్సోవ్వ వష్టి శతం శతీదశశతం లక్షం సహస్రాధిపో.
లక్షేశః క్షితిపాలతాం క్షితిపతి శ్చక్రేశతాం వాంఛతి.
చక్రేశః పున రింద్రతాం సురపతి ర్బ్రాహ్మం పదం వాంఛతి
బ్రహ్మా శైవపదం శివో హరిపదం హ్యాశావధిం కో గతః?"

పూర్వోక్త కావ్యము లన్నిటిలోఁ బెద్దది చాటుధార యనుగ్రంథము. ఇందు నానాపద్ధతి నీతిపద్ధతి ప్రభుపద్ధతి విద్వత్పద్ధతి అన్యాపదేశపద్ధతి శృంగారపద్ధతి

యనుభాగములు గలవు. ఇందు రమారమి వేయి శ్లోకము లున్నవి. ఇందు ప్రాచీన గ్రంథములలోని నీతిదాయకములై నశ్లోకము లపరిచితముగా నున్నవి. ఇది యొక సంకలనగ్రంథము. చాటురత్నాకరము, చాటుశ్లోకములు. మొదలగున విట్టివే యింకను గనవచ్చును. రమాలోకనాధులపుత్రుఁ డైన చక్రకవి రచియించిన చిత్రరత్నాకర మను కృతి పేరుకుఁ దగినది. ఉబుసుపోకకుఁ జదువఁదగిన గ్రంథ ముల నిది యొకటి. పొడుపుపడు కథలపుట్ట. ఇఁక, శృంగారప్రధానములు హాస్య జనకములు నగు కావ్యములలో గణింపఁ దగినకొన్ని—

విటవృత్త మనుచిన్న కావ్య మొకటి భర్తృహరి కంటఁ గట్టఁబడియున్నది. ఇది హితోపదేశపరముగాఁ బరిణమించినను, శృంగారపూర్ణమే. శృంగారశతకము నిర్మించిన భర్తృహరి మరల దీనిని వ్రాయుట యసంగత మగుట యటుండ, శైలి గాని భావము గాని యతని కారోపింపఁ దగి లేవు. ఇందుకు మొదటి శ్లోకమే చాలును.

"నితమ్బాలసగామిన్యఃపీనోన్నతపయోధరాఃమన్మథాయ నమ స్తస్మై య స్యాయ తన మఙ్గనాఃఇది యిట్లుండ, భర్తృహరి విటవృత్తము రచియించినాఁడు. నేను జడవృత్తము రచియించుచున్నా' ననుచు మాధవుఁ డను నొకకవి యైదు పరిచ్ఛేదముల కావ్యము రచించెను, ఇందు స్త్రీలోలు రైనమూర్ఖుల నడవడి వర్ణింపఁబడినది. విటవృత్తవ్యాఖ్యాత విపరీతముగా వర్ణించిన విషయమే యీజడవృత్త మనుచు దీని నిట్లు కవి తెలిపియున్నాఁడు.

"విటవృత్తవ్యాఖ్యాత్రా విపరీతత యోక్త మేవ జడవృత్తమ్,ఇద మీదృశ మితి తస్య వ్యక్తీకరణే ప్రయాసో నఃయది గుణకణికాభూషిత మేత ద్దోషాయుతేన సహిత మపి,ఆస్వాదయన్తి రసకా జడవృత్తం సాస్థిచూత మివ"

దీనిని బట్టి యిందు స్త్రీలోలమూర్ఖనింద యధిక మని స్పష్టపడుచున్నది.

కాళిదాసున కంటఁగట్టిన పుష్పబాణవిలాస మను శృంగారకావ్య మొకటి యున్నది. లోకములో వ్యాప్తి చెందియున్న 'కాంతే దృష్టిపథం గతే నయనయో' రిత్యాదిశ్లోక మిందలిదే. దీనికి వేంకటపండితరాయఁ డను నాంధ్రుఁడు వ్యాఖ్య నిర్మించి యున్నాఁడు. ఇది కాళిదాస నిర్మితము గాకున్నను మృదుమధుర శైలి నలరుసరసకావ్య మనవచ్చును.

చోరకవి నిర్మితముఁగా గనవచ్చు బిల్హణచరిత మాంధ్రదేశమున మిక్కిలి ప్రసిద్ధము ఇది ౧౦౪, ౫౦, చొప్పున శ్లోకములు గల రెండుసర్గల కావ్యము. ఇందు బిల్హణుఁ డను మహాకవి నాయకుఁడు, యామినీ పూర్ణతిలక నాయిక. చమత్కృతికై కల్పింపఁబడిన యిందలికథ సత్యము గాకున్నను, కవిత్వము మాత్రము రసవంతము. లోక ప్రసిద్ధమైన 'కీ మిందుఃకిం పద్మం కీము ముకురబింబం కీము ముఖ' మిత్యాది శ్లోక మిందలిదే.

కామరాజ దీక్షితుని పుత్రుఁడు వ్రజరాజు రచించిన రసికరంజనమును, విశ్వేశ్వర పండితుని యార్యాశతకమును, కేవల శృంగార రసద్యోతకములు. ఇవి కాళిదాసున కారోపింపఁబడిన శృంగారతిలకము వంటివి. ఇట్టి శృంగారకావ్యములు లెక్కింపఁ దరముకాదు. వీనిలో మిక్కిలి పెద్దదై గుణమునఁ గూడ నుత్తమ మైన శృంగార సప్తశతి మాత్రము విడువఁదగినది కాదు.

ఏడువందల శ్లోకములతోడి యీకృతియందు నాయికానాయకుల వివిధావస్థలు వర్ణింపఁబడినవి. ఇందుకు రెండుదాహరణములు.

"ప్రణయాపరాధ నిర్భరకోపోదయ సాన్త్వవాద కోపశమైఃశృంగారసప్తశత్యాం గ్రథితం శతకం తృతీయ మభూత్"
"చంద్రోదయ మదిరారస సంభోగ తదస్తవాసకారంభైఃశంగారసప్తశత్యాం షష్ఠం శతకం సమగ్రాహి"

ఏడుపద్ధతుల తోడి శృంగారసారసారిణి యను కావ్యము కామవైభవ కామినీ వైభవభూషావయవాదివర్ణనలతో నిండి నూఱు శ్లోకముల వెలయుచున్నది. ఇట్టి వెన్నో! కాని, అర్వాచీన సంస్కృతకవులు శృంగార మన్న నెంత చెవికోసికొనెడి వారో తెలుపుటకు 'స్తనపఞ్చక' మను నైదు శ్లోకముల కావ్యము గూడ నుదయించిన దని చెప్పక తప్పదు. ఈ పంచకమునకు మకుటము—

"కుచద్వయ ముపాస్మహే కుముదబాన్ధవ స్యోదయే"

అనునది, అయిదుపద్యములకు నిదియే చతుర్థపాదము. దీనినిజూచి యది పుట్టెనో, దానిని జూచి యిది పుట్టెనో కాని,

'జలోదన ముపాస్మహే జలజబాన్ధవ స్యోదయే"

అను పాదము మకుటముగాఁ గలజలోదన పంచక మొకటి కూడ మనదేశ మున వాడుకలో నున్నది. అందలిదొకటి—

"వసంతనవమల్లికా కుసుమపుంజవ న్మంజులం,
ససర్ష పరసాలకం లికుచనీరవృగ్నార్ద్రికం,
వరాంగ్యుపరికేళిజ శ్రమనివారణే కారణం,
జలోదన ముపాస్మహే జలజబాంధవ స్యోదయే"

పెక్కు పోలికలనుబట్టి యీ రెండు పంచకముల నర్వాచీనుఁడైన యాంధ్రుఁడు రచియించె నని తోఁచుచున్నది.

నీతికావ్యములు—వీని కాద్యము భర్తృహరినీతిశతకము. దీని ననుకరించి నవి వేలు. వానిలో ౭౫ పరిచ్ఛేదముల శార్ఙ్గధరపద్ధతి పెద్దది. దీనికర్తయైన శార్ఙ్గధరుఁడు, శాకంభరీదేశరాజైన హమ్మీరభూపతియాస్థానకవి యగు రాఘవపండితుని పౌత్రుఁడు, దామోదరపండితుని పుత్రుఁడు. పై రాఘవుఁడే సన్యసించి రాఘవచైతన్యుఁడై మహాగణపతిస్తోత్రము నిర్మించినట్లు కనఁబడుచున్నది. పైహమ్మీరభూపతి క్రీ. శ. ౧౩౫౫ లో మృతి నందినట్లు తెలియవచ్చును. కావున శార్ఙ్గధరుఁడు క్రీ. శ. ౧౩౦౦ ప్రాంతమున నున్నవాఁడనవచ్చును. ఇతనిపద్ధతిలో వివిధములైన నీతిబోధకభాగములు గలవు. ఈక్రిందిశ్లోకములవల్ల దీనివిషయము తెలియఁగలదు. ఇది ముద్రితము.

"ఆనన్దాయ సతాం భూయా త్సుభాషిత మిదం మమ,
ఆద్యైర్మదుదితైః పద్యైః కియద్భి రపరై రపి,
న శార్ఙ్గధరపద్ధతిః ఖలజనస్య యోగ్యా భవేత్,
సుభాషితమహోర్మయ స్సుకృతలోక పేయా యతః"

సూక్తిముక్తావళి యనుగొప్పగ్రంథ మొకటి జల్హణునిపేర నున్నది. అందలి కడపటి శ్లోకములనుబట్టి, యాదవ రాజగుకృష్ణభూపతి రాజ్యము చేయుసమయ మున వైద్యభానుపండితుఁడు జల్హణునిపేర దీనిని రచియించినట్లు తెలియవచ్చును. ఆసమయము క్రీ. శ. ౧౨౫౭. ఈజల్హణుఁడు యాదవరాజ్యమును వృద్ధికిఁ దెచ్చిన జనార్దనమంత్రిపౌత్రుఁడు. అద్భుతవిక్రమశాలియుఁ గృష్ణభూపతిరాజ్యము రక్షించిన

వాఁడు నగులక్ష్మీదేవుని పుత్రుఁడు. తండ్రివలెనే యతని రాజ్యకార్యములు దక్షతతో నిర్వహించినవాఁడు. పూర్తిపేరు భగదత్తజల్హణుఁడు. ఈతనిపేర నీకృతి వెలసినది. గ్రంథావతారికలో జల్హణుఁడు రచియించినట్లును గ్రంథాన్తశ్లోకముల భానుదత్తుఁడు నిర్మించినట్లును గనఁబడునట్టిశ్లోకము లివి —

"సారాసారవిచారణాసు చతురః జశ్రీల్హణాఖ్య స్సుధీః"

"మత్పిత్రా దత్త మస్మై ప్రతిహతబలవద్ద్వేషి వర్గోపసర్గం,
రాజ్యం ప్రాజ్యప్రభావపరిత గుణభృతా కృష్ణరాజాయ భక్త్యా,
సాహిత్యవిద్యాహృదయం జ్ఞాతు మిచ్ఛసి చే త్సుఖమ్,
తత్పఠ్య జల్హణకృతాం సూక్తిముక్తావళీ మిమామ్,
"శాకేఽబ్ధ్యద్రీశ్వరపరిమితే౪౧౧౬-వత్సరే పింగలాఖ్యే,
చైత్రే మాసే ప్రతిపది తిథౌ వాసరే సప్తసప్తేః,
పృథ్వీం శాస త్యతుల మహసా యాదవే కృష్ణరాజే,
జల్హా స్యార్థే వ్యరచి భిషజా భానునా సేయ మిష్టా"

ఇందు ౮౬ పద్ధతులు కలవు. లోకజ్ఞానమున కాదర్శమైన యిది ముద్రితము — కాశ్మీరదేశీయుఁడును శ్రీకంఠచరితకర్తయగుమంఖునినుతి గన్నవాఁడును సోమపాల (ఇతఁడు రాజపురీ పాలకుడు) విలాస మనుమహాకావ్యము నిర్మించినట్లు చెప్పఁబడువాఁడు నగుజల్హణ పండితుఁ డింకొకఁడు ముగ్ధోపదేశము నిర్మించి యున్నాఁడు. అది కామికుల జారవృత్తి మాన్పుట కుద్దేశింపఁబడిన నీతిగ్రంథము. ముద్రితమైనది. ఆకవి ౧౨ వ, శతాబ్దినడిమివాఁడు.

తరువాత వెడలిన యుత్తమనీతికావ్యములలో గణింపఁదగినది సుప్రసిద్ధవేదాన్తదేశికాచార్యుని సుభాషితనీవి. ఇది సర్వజ్ఞసింగభూపాలునికొఱకు నిర్మితమైనదని వైష్ణవసంప్రదాయము. క్రీ. ౧౩౫౦ ప్రాంతమందలివాఁడు సింగభూపతి. వేదాన్తదేశికుఁడును ౧౩౦౦ ప్రాంతమువాఁడని యొకమతము. అందుచే వార్ధకదశలో నీదేశికుఁ డా సింగమహీపతి నెఱిఁగియుండి యట్లు రచియించె నన్నను, అది యసంగతము కాఁగూడదు. ఇందు బహువిధము లైనపద్ధతులు కలవు. దీనితరువాతఁ జెప్పదగిన మహాగ్రంథము సుభాషితసుధానిధి. దీనికర్త సకల జగత్ప్రసిద్ధుఁడగు సాయణాచార్యులు. ఇందు ౮౪ పద్ధతులు గలవు. ఉపోద్ఘాతపద్ధతిలో, కంపరాజు

నకు మాయణుఁడు మంత్రి యనియు, ఆతని పుత్రులు మాధవసాయణ లనువా రనియుఁ దెలియఁగలదు. అందలి రెండు శ్లోకములు —

"భారద్వాజాన్వయభువా తేన సాయణమంత్రిణా,
వ్యరచ్యత విశిష్టార్థః సుభాషితసుధానిధిః,...
స కదా చిత్సమాజేఽథ కంపభూపం కలానిధిః
అశ్రీవయ దనూనశ్రీః నిశ్రేయసకరం పరమ్"

జైనపండితుఁడగు శ్రీమదాచార్యసకలకీర్తి రచియించిన సుభాషితావలియు, సోమప్రభాచార్యుఁడు నిర్మించిన సిందూరప్రకరమను సూక్తిముక్తావలియుఁ బైవాని వలెనే మనోహరము లగుచున్నవి. విశ్వగుణాదర్శకర్త యైన వేంకటాధ్వరి సుభాషితకౌస్తుభ మర్వాచీన కృతులలోఁ బ్రశస్తి గాంచిన యైదు పద్ధతుల కావ్యము. ఇందు వివేక సజ్జన దుర్జన వద్యాన పిఱున పద్ధతులు గలవు. ఇంకను, సూక్తి సుభాషిత శబ్దములు పూర్వ మందుగల వనేకము లున్నవి. ఆంధ్రదేశీయుఁడును, ఏలేశ్వర పురవర మహోపాధ్యాయ వంశములోనివాఁడు నైనపెద్దిభట్టు రచియించిన సూక్తివారిధి వానిలో నుత్తమము. ఇది పదమూఁడధ్యాయముల గ్రంథము. ఇతఁడు భర్తృహరి నీతిశతకములోని మొదటిశ్లోకము మొదటను రెండవశ్లోకము కడపటను దనగ్రంథమునఁ జేర్చుకొనుటయే యతని ననుకరించి యితఁ డీగ్రంథము నిర్మించెననుటకు నిదర్శనము. కవిత్వము సరసముగానుండు ననుట కొకపద్యము—

"ఆశాయా దాసా యే దాసా స్తే సర్వలోకస్య
ఆశా దాసీ యేషాం తేషాం దాసాయతే లోకః"

ఇట్లు భర్తృహరి సుభాషితత్రిశతి ననుసరించిన శృంగారభక్తిజ్ఞాన వైరాగ్య బోధకము లైనకావ్యము లసంఖ్యముగాఁగలవు. తత్తద్దేవతా స్తుతిపరము లైన యష్టకములు శతకములు లెక్కింపలేము. అయినను గొన్నిటిని గ్రహింతము.

దైవతకావ్యములు — త్రిమతములవారును నిర్మించిన యిని వందలు వేలు నున్నవి. అద్వైతబోధక మైన పుష్పదంతుని మహిమ్నస్తోత్రము జగద్విదితము. శంకరరామానుజమధ్వాచార్యుల భక్తిరస కావ్యములు లోక ప్రసిద్ధములు. వీని కన్నిటికిఁ బ్రాచీనము సూర్యశతకము. ఏతత్కర్త మయూరకవి బాణునితో శ్రీహర్ష వర్ధనునియాస్థానములో నున్న వాఁడని రాజశేఖరుని యీ మాటవల్లఁ దెలియును.

"అహో ప్రభావో వాగ్దేవ్యా యన్మాతంగదివాకరః,
శ్రీహర్ష స్యాభవ త్సభ్య స్సమో బాణమయూరయోః"

సూక్తిముక్తావళిలో, రాజశేఖరుఁ డితనిని బ్రశంసించినపద్య మొకటి యిట్లు కనఁబడుచున్నది.

"దర్పం కవిభుజంగానాం గతా శ్రీవణగోచరం
విషవిద్యేవ మాయూరీ మాయూరీ వా జ్జిహ్మకృన్తతి"

ఇది బాణుఁడు హర్షచరిత్రిలోఁ జెప్పిన 'కవీనా మగల ద్దర్ప' ఇత్యాది శ్లోకమున కనుకరణము–మయూరశతకమునకు వల్లభదేవాదు లైదుగురు టీకలు వ్రాయుటయే దీనిఘనతకు నిదర్శనము. దీనిఫల మిట్లు కడపటఁ గనవచ్చును.

"ఆరోగ్యం సత్క–విత్వం మతి మతులబలం కాన్తి మాయుఃప్రకర్షం,
విద్యా మైశ్వర్య మర్థం సుత మపి లభతే సో ఽత్ర సూర్యప్రసాదాత్"

శంకరాచార్యులవారు, భజగోవింద శ్లోకములు విష్ణుపాదాదికేశాంతవర్ణన స్తోత్రము మొద లగువిష్ణుస్తవములే కాక, త్రిపురసుందరీ మానసికోపచారపూజా స్తోత్రము, చతుష్షష్ట్యుపచారమానసపూజాస్తోత్రము సౌందర్యలహరి మొద లగుప రదేవతాస్తుతికావ్యములును, శివానందలహర్యాదిశివస్తోత్రములు గూడఁ బెక్కు–నిర్మించియున్నారు. ఆయన విష్ణుపాదాదిస్తుతి ననుకరించి, అద్వైతసిద్ధి, భగవద్గీతా మహిమ్నస్తోత్రాదివ్యాఖ్యలును రచియించినమధుసూదనసరస్వతి, ఆనందమందాకిని యనుస్తుతికావ్యము నిర్మించెను. ఇందు శ్రీకృష్ణుని కేశాదిపాదాంతావయవములు వర్ణింపఁబడినవి--మహామహోపాధ్యాయ గోకులనాథుఁడు నిర్మించిన శివశతకము నవీన మైనను బ్రాచీనకావ్యమువలె సరసముగా నున్నది. ఇతఁడు మిథిలాదేశమం దలి మగరౌనీగ్రామమున వసించినవాఁడు. నూటయేఁబదియేండ్ల క్రిందటివాఁడు– పంచస్తవి యను నూటయేఁబది శ్లోకములకావ్య మొకటి ప్రాచీన మైనది కలదు. కవిపేరు తెలియదు. ఇందలి 'లక్ష్మీవశీకరణచూర్ణ సహోదరాణి' ఇత్యాది శ్లోకము సరస్వతీకంఠాభరణమున నుదాహృత మగుటంబట్టి యిది క్రీ. పదియవశతాబ్ది కీవలిది కాదని తెలియుచున్నది. ఇందు లఘు చర్చా ఘ టాంబా సకలజననీ సంజ్ఞలు గలయైదు స్తవము లున్నవి.

దాక్షిణాత్యద్రావిడకవి యైనమూకపండితుఁడు పంచశతి యనుపేర, కంచి కామాక్షీదేవిని స్తుతించుచు నైదువందల శ్లోకముల కావ్యము నిర్మించెను. ఇందు, కటాక్ష మందస్మితపాదారవిం దార్యాస్తుతిసంజ్ఞల శతకము లైదు కలవు. వీనిలో, తత్తద్వర్ణన లతిరమ్యముగాఁ గావింపఁబడినవి. ఈ కవి మూఁగవాఁ డని ప్రతీతి. శ్రీవేదాంతదేశికులత్రింశదధికస్తుతిగ్రంథములలో, పాదుకాసహస్ర మతిప్రశస్తము వేంకటాధ్వరికృతులలో లక్ష్మీసహస్ర ముత్తమ మైనది.

వెనుకఁ బేర్కొనఁబడిన గోవర్ధనాచార్యాదులకు సమకాలికుఁడుగు రాధాదేవీభోజదేవులతనయుఁడును ఉత్కలదేశీయుఁడు, నైనజయదేవుఁడు ప్రహ్లాదునివంటి భక్తుడు. క్రీ. పదియేనవ శతాబ్దిలోని చంద్రదత్తుని భక్తమాలలో ౩౯-౪౧ సర్గల నడుమ నితనియుదంతము వర్ణింపఁబడుటయే యిందుకు నిదర్శనము. పన్నెండు సర్గల యితని గీతగోవిందము రాగలయతాలములకు సరిపడుచు భక్తలోకమును వశపఱుచుకొన్నది. దీనికి బాలబోధినీ భావార్థదీపికాది బహువ్యాఖ్యలు పుట్టినవి. వానిలో రసమంజరి యుత్తమముగా నున్నది. ఏతత్కర్త వ్యాఖ్యావతారికలోఁ దెలిపినమాటలనుబట్టి యీక్రిందివిషయములు తెలియుచున్నవి.

"[1]. కశివారదేశమున గౌతమగోత్ర బ్రాహ్మణజాతియందుబ్రహ్మవేత్తయగు కృష్ణమిశ్రుఁడుదయించెను. అతఁడు ప్రబోధచంద్రోదయనాటకకర్త. అతనివంశమందు సతేజుఁడనువీరపండితుఁడుదయించి బ్రాహ్మ్యక్షత్రములు రెండును వెలయ భార్గవకృపద్రోణులకు సాటియై దుష్టుల నణఁచి ఢిల్లీపతిని సంతోషపెట్టి కాశివారమునకు రాజయ్యెను. అతనికొడుకు కమలావతియు నట్టివాఁడే. అతని కొడుకు హరసింహదేవుఁడు నట్లే ప్రజారంజకుఁడై కాశివార మేలుచు ఢిల్లీశ్వరుని సభలోఁ బొగడ్త గాంచెను, అతనికుమారుఁడు (జగతి విదితశ్చీతమ ఇతి-అను పాఠము కనఁబడుచున్నది) శ్రీతముఁడు బ్రాహ్మణారాధన తత్పరుఁడైన పుణ్యమూర్తి. అతని తనయుఁడు హరిశంకరుఁడు. సర్వగుణసంపన్నుఁడైన యతని యనుగ్రహమున శాలినాథుఁడు వన్నె కెక్కెను. (శాలినాథుని యుదంతము చెప్పలేదు) సర్వమహీసుపర్వముకుటుఁడు నృపకీర్తనీయుఁడు వదాన్యుఁడునైన యా శాలినాథుని యాజ్ఞచే శంకరుఁడు గీతగోవిందటీక రచియించెను".

---

1. జాగర్తి స్మరవైరిపత్తసమధి క్షోణీశిరోభూషణం, దేశ శ్శ్రీకశివార ఇత్యభిహితః స్ఫీతో గుణైరుజ్జ్వలైః —

మహామహోపాధ్యాయ దినేశ్వరమిశ్రతనయుఁ డైన యీశంకర మిశ్రుఁడు ఢిల్లీపతుల నామములు తెలుపలేదు గాని, శాలినాథునితో నితఁడు క్రీ. ౧౭ వ శతాబ్ది యుత్తరభాగమున నుండెనని తోఁచుచున్నది.

ఇట్లు ౧౭–౧౮ శతాబ్దులలో, కృష్ణభవనామృతము వాసుదేవ కాథాకావ్యము కృష్ణలీలాకావ్యము గోవిందలీలామృతము మొదలైన భక్తిరసగ్రంథము లెన్నో యుదయించినవి. రాధావినోద రాధాసుధానిధి చమత్కారచంద్రికా రాధాప్రసాద నాదిసంజ్ఞల రాధా మాధవులచరితమును వర్ణించిన కావ్యము లనేకములు.

కృష్ణలీలాతరంగిణి–ఇది పన్నెండు తరంగముల కావ్యము. శివరామానంద తీర్థునిశిష్యుఁడైన నారాయణతీర్థుఁడు నిర్మించినది.

"కామదా కామినా మేషా ముముక్షూణాఞ్చ మోక్షదా,
శృణ్వతాం గాయతాం భక్త్యా కృష్ణలీలాతరఙ్గిణీ"

అను కడపటి శ్లోకము దీని ప్రయోజనమును దెలుపును. దీనిని మించి దేశ మున వ్యాపించినది కృష్ణకర్ణామృతము. లీలాశుకనిర్మితమైన యీ కావ్యము భక్తుల పాలిటి పారిజాతమై రస మొలుకుచు మనోహరముగా నుండును. ఇది త్రిశతక మనఁబడును గాని యిందు ౧౧౨ శ్లోకము లున్నవి. ఈ కవి మొదటిపేరు బిల్వమంగ శుఁడు. ఇతఁడు పండితుఁ డయ్యుఁ దొలుత వేశ్యాలంపటుఁడై తుద కావేశ్యవల్లనే విరక్తి చెంది కృష్ణభక్తుఁడై లీలాశుకుఁ డయ్యెనని ప్రతీతి. ఈకృతి మొదటి శ్లోక మిట్లున్నది.

"చింతామణి ర్జయతి సోమగిరి ర్గురు ర్మే, శిక్షాగురుశ్చ భగవాన్
శిఖిపింఛమౌళిః
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు,లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః"

దీని కాంధ్రుఁడును, పిసుపాటి యను నింటిపేరుగల కొండమాంబా తిరుమల భట్టోపాధ్యాయుల తనయుఁడు నగుపాపయల్లయసూరి వ్యాఖ్య రచియించుచుఁ బై శ్లోకమందలి చింతామణి పదమున కిట్లర్థము వ్రాసియున్నాఁడు. "చింతామణి యనునది లీలాశుకుఁడు జపించినమంత్ర మగును. లేదా, ఇతనికి మంత్రోపదేశము చేసిన యోగీంద్రుఁడు కావచ్చును. లేదా, చింతామణివలె దానగుణము గల సోమగిరి యను వేశ్య కావచ్చును. లేదా, చింతామణివంటి సోమగిరి యను యోగి కావచ్చును".

ఈ వికల్పములను బట్టి యితనినాఁటికే పైశ్లోకము నకృమవిదిత మని తెలియఁగలదు. రూపగోపాస్వామి శిష్యుఁడైన కృష్ణదాసుఁడు సారంగరంగద యను పేర కృష్ణకర్ణామృతవ్యాఖ్య వ్రాయుచు నవతారికలో నిట్లు చెప్పెను. (దానితెలుగు)

"దాక్షిణాత్యుఁడు కృష్ణవేణ్ణా పశ్చిమ తీరవాసి పండితకవీంద్రుఁడు నగు బిల్వ మంగళుఁడను బ్రాహ్మణుఁడు కలఁడు. అతఁడు పూర్వకర్మవాసనచే, చింతామణి యను పేరుగల వేశ్యయం దాసక్తుఁ డయ్యెను. దాని యిల్లు నది కవతల నున్నది. ఒకనాఁటిరాత్రి మేఘావృతమై కన్ను కనఁబడనిస్థితిలో నుండఁగా నతఁ డే ఱేఁది వెళ్ళి దానియింటిప్రాకారము దాఁటుటకుఁ బడవుకొనుచుండఁగా గోడకన్నములో దూఱియున్న యొక త్రాఁచుతోఁక చేతికిఁ దగిలినది. అది పట్టుకొని గోడ యెక్కి ముంగిలివాకిట నుఱికి మూర్ఛిల్లెను. ఆచప్పుడు విని వచ్చినవేశ్య యతని సేవ తేర్చి తరువాతఁ జేసినపనికి నిందించెను. దానిచే నతఁడు విరక్తుఁ డయ్యెను" గోడ యెక్కి క్రింది కుఱికినపుడు త్రాఁచునెత్తిమీఁదఁ గాలు పడె ననియు, ఆదెబ్బ కది చచ్చె ననియుఁ విరక్తి చెందినపిదపఁ గృష్ణసర్పమును జంపినందువ గృష్ణభక్తుఁ డయ్యె ననియు, ఆంధ్రదేశప్రతీతి.

ఈ వ్యాఖ్యాత గూడఁ బైకథ వ్రాయుచు, 'లేదా—చింతామణివంటి సోమగిరి లీలాశుకుని గురువగును' అనియు నర్థము చెప్పెను. ఎట్లయిన నేమి? చింతామణి సోమగిరి శబ్దముల యర్థము సందిగ్ధమే. కాని, లీలాశుకుఁ డాంధ్రదేశీయుఁడు కృష్ణా తీరవాసి యను ప్రతీతిమాత్రము సార్వలౌకికము. ఇతని కృతి కైదువ్యాఖ్యలు కలవు.

లీలాశుకుఁ డనెడి యీ బిల్వమంగళుని పేర సుమంగలస్తోత్ర మొకటి కనఁబడుచున్నది [1]. కృష్ణుని కౌమారకైశోరతారుణ్యాదుల వర్ణనలతో నిండిన యించుఁ బెలాఁ శ్లోకము లున్నవి. వీనిలోఁ గృష్ణకర్ణామృతములోని శ్లోకములు గూడఁ గొన్ని కలవు గాని, దీనికి భక్తవల్లభావ్యాఖ్య రచియించిన భట్టవనమాలి—

"కృష్ణకర్ణామృత స్యైషా టీకా శ్రీభక్తవల్లభా,
భూనిర్జరేణ భట్టేన క్రియతే వనమాలినా"

అని వ్యాఖ్యాది నని యున్నాఁడు. అయినను రెండు గ్రంథములు పరిశీలించిన—H T Colebrooke—మాటనుబట్టి యిది వేఱనియే నమ్మవలసియున్నది.

---

1. చూ. లండన్ లైబ్రరీ. సంస్కృతాముద్రిత గ్రంథపట్టిక. Vol. VII.

ముద్రితమైన ౧౦౯ శ్లోకములతోడిబిల్వమంగళ కృష్ణస్తోత్రము మొదలఁ గనవచ్చెడి పైవ్యాఖ్యాతమాటకంటె, ఈ మూఁడింటిని సరిచూచిన పైపరిశీలకునిమాట విశ్వాస్యము కదా ! సుమంగలస్తోత్రము కడపటిశ్లోకములలో నిది యొకటి—

"యం శైవా స్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాన్తినో,
బౌద్ధా బుద్ధఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః,
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః,
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనన్దనః"

జయదేవునిగీతగోవిందము ననుకరించినగీతగౌరీశ మొకటి కలదు. దీనికర్త కవిచక్రవర్తి భానుదత్తుఁడు. పదిసర్గలతోడి యీ కావ్యము శార్దూలవిక్రీడితాది వృత్తములతోను, త్రిపాదగీతములతోను వెలయుచు సరసముగా నున్నది. ఇతఁడు గ్రంథాంతమున నిట్లు చెప్పియున్నాఁడు.

"భవానీ వర్తతే యావ దంగలగ్నా పురద్విషః,
విద్వత్కాంతస్థితా తావ ద్భానో ర్వాణీ విరాజతామ్"

గద్య కావ్యములు

ఛందోబద్ధమైన వాక్యము పద్యము, అట్లు కానిది గద్యము. కాని, లోకములోఁ బద్యసంజ్ఞకంటె గద్యసంజ్ఞయే ప్రాచీనము. దానికంటె శ్లోకసంజ్ఞ పురాతనమనుటకు వేదమే ప్రమాణము [1]. పాదబద్ధముఋక్కు, అట్లుకానిది యజుస్సు, అని లాక్షణికులు. దానినిబట్టి ఋక్కు శ్లోక మనియు యజుస్సు గద్య మనియు మనమూహింపవచ్చును. కావున యజుర్వేదముతోనే గద్యము పుట్టిన దనుట విదితము. ఆదికావ్యమైన రామాయణమును భారతాదులును శ్లోకమయములే కాని, ఆనాఁడును గద్యము లేకపోలేదు. లౌకికభాష యైన సంస్కృతము వాడుకలో నున్న యాకాలమున సంభాషణప్రతి సంభాషణములకు గద్యము గాక పద్యము సాధన మయ్యెనా ? అది రచనలో లే దనవచ్చును గాని, అందును గొంచెము కనఁబడుచున్నది. భారతాదిని వైశంపాయనుఁడు జనమేజయునకు వినిపించిన వైశంపాయనీయమహాభారతమును, సూతుఁడు శౌనకాదులకు వినిపించిన సౌతిమహాభారతమును, ఉగ్రశ్రవసుఁడు శౌనకాదులకు వినిపించిన ఔగ్రశ్రవసమహాభారతమును, ఆస్తీకుఁడు జనమేజయునకు వినిపించిన ఆస్తీకమహాభారతమును, ఇవి నాలుగును గద్యపద్యమయములే. ఇవి నాలుగును ఒకటే యనియు, ఒకటియే నాలుగుపేళ్లతో వ్యవహరింపఁబడుచున్నదనియు, ఒకటియే నాలుగుసార్లు వినిపింపఁబడినదనియు, ఒకటియే నాలుగుసార్లు వ్రాయఁబడినదనియు, ఒకటియే నాలుగుసార్లు ముద్రింపఁబడినదనియు, ఒకటియే నాలుగుసార్లు పఠింపఁబడుచున్నదనియు, ఒకటియే నాలుగుసార్లు వినఁబడుచున్నదనియు, ఒకటియే నాలుగుసార్లు వినఁబడఁగలదనియు, ఒకటియే నాలుగుసార్లు వినఁబడఁగోరుచున్నదనియు, ఒకటియే నాలుగుసార్లు వినఁబడఁగోరుచు నుండు

"శంతనుః ఖలు గఙ్గాం భాగీరథీ ముపయేమే. తస్యా మస్య జజ్ఞే దేవ వ్రతోనామ–య మాహు ర్భీష్మ మితి–" ఇత్యాదిగా రెండుపుటలకథయుఁ గనఁ బడుచున్నవి [1]. ఈభాగములు చదివినవారికిఁ జక్కని చిన్నచిన్న వాక్యములతోడి వీని శైలి యా నాఁటి గద్యరుచిని దెలుపఁగలదు. భరతాచార్యుఁడు మొద లగువారు నాట్యశాస్త్రాదులం దింతకంటె నించుక ప్రౌఢముగా గద్యభాగములు చేర్చియు న్నారు. భాసకాళిదాసాది మహాకవులు తమరూపకముల మనోహరవచనము వ్రాయుట విదితము గదా ! అయినను, మహాకవిదండికిఁ బూర్వ మంతయు గద్య మైనకావ్యము లే దనుట నిజము. దీనికి మార్గదర్శి యతఁడే. "పాదబద్ధము కాని పదసముదాయము గద్యము. అది, ఆఖ్యాయిక–కథ–అని ద్వివిధము–నాయకుఁడే స్వయముగాఁ జెప్పున దాఖ్యాయిక. నాయకుఁడు గాని, అన్యుఁడు గాని చెప్పు నది కథ" అనుచు గద్యలక్షణము తెల్పి, కథాఖ్యాయికలకు భేదము లేదు, అది రెండు సంజ్ఞలతోడి యేకజాతి యని నిర్ణయించినాఁడు. భామహుఁ డతనిమతము ఖండించుచు, "నాయకుఁడు చెప్పునిజవృత్తాంత మాఖ్యాయిక యగును. అం దుచ్ఛ్వాసము లనుభాగము లుండును. అన్యులు చెప్పునాయకునిచరితము కథ. అం దుచ్ఛ్వాసము లుండవు" అని నిర్ణయించెను. ఇట్లు నిర్ణయభేద మించుక కన వచ్చినను, అది యంత గణనీయముగా లేదు. దశకుమారచరితములో రెండుపద్ధ తులును గనవచ్చును.

రాజవాహనాదిదశకుమారుల చిత్రచరిత్రలు కలది యగుటచే దీని కీ పేరు వచ్చినది. కథలు పదిమంది వైనను, అన్నిటికి నైక్యము చక్కఁగా నున్నది. మగధదేశరాజగు రాజహంసుఁడు మాలవరాజుచే నోడింపఁబడి యడవిపా లగు టతోఁ గథ ప్రారంభ మగును. రాజవాహనాపహారవర్మాదులు పడినకష్టములు, వారందఱు కలియుట, రాజ్యము మరల సంపాదించుట, రాజహంసుఁడు వాన ప్రస్థుఁడై యుండుట, యనునవి యిందలి ప్రధానవిషయములు. ఈ కథలో ముఖ్య ముగా వామదేవుఁ డనుఋషి కెక్కువ సంబంధము కల్పింపఁబడినది. శైలి మృదుమధురము. కొన్నిచోట్ల దీర్ఘసమాసము లున్నను, చిన్నచిన్నవాక్య ములే యెక్కువగా నున్నవి. కుమారోత్పత్తి ద్విజోపకృతి సోమదత్తచరితము పుష్పోద్భవచరిత్ర అవన్తిసుందరీపరిణయము, అనునైదు విషయములు కలదిపూర్వ పీఠిక.రాజవాహనాదు లెనమండుగురు కుమారులతోడి యెనిమి దుచ్ఛ్వాసములు ప్రధానగ్రంథము. రాజ్యప్రాప్తి యుత్తరపీఠిక. అనువిధమున నిది ముత్తెఱఁగుల

---

1. ఇట్టివింకను భారతాదులఁ గలవు.

నున్నది. ముద్రితములైన దీనివ్యాఖ్యలలో, పదదీపిక పూర్వపీఠికకును, తక్కిన గ్రంథమునకు, పదచంద్రికా భూషణా లఘుదీపికలును గనఁబడుచున్నవి. ఇవి గాక భోసలరాజాస్థానములోని ఘనశ్యాముఁడు రచియించినటిప్పణ మొకటి వేఱుగా నున్నది. దీనిపేరు సంజీవనము. ఇందలియవతారికలోని—

"అథ భోజసభాయాం కాళిదాస భవభూతిప్రముఖవ దఖిల మాననీయోబాణ ఇవ కాదంబరీసంజ్ఞాం, దశకుమారచరితాఖ్యాం ప్రహేళికాం రచయిష్యన్...." అను వాక్యమునుబట్టి యీవ్యాఖ్య భోజప్రబంధములోని కథలు నమ్మి తరువాతఁ బుట్టిన దని స్పష్ట మగుచున్నది. మూలములోని మంగళాచరణమైన బ్రంహ్మాండచ్ఛత్రదండ' ఇత్యాది శ్లోకము నుత్తరార్ధమున, ప్రాసప్రక్రమ భంగము వచ్చినదని యిది యాక్షేపించి, ఇట్టిదోషములు సాయణ మాయణ భాస మల్ల కాళిదాసాదులకుఁ గూడఁ గలవనుచు సమర్థించినది.

ఆరంభమునుండియు దండికవిత్వము పండితలోకము నాకర్షించుచునే వచ్చినది. రాజశేఖరుఁడు దండికావ్యత్రయము త్రిలోకవిశ్రుత మని ప్రశంసించెను. ఇదియుఁ గావ్యాదర్శము గాక మూఁడవది యివ మిత్థ మని యిప్పటికిని దేల లేదు. అం దందు శ్లేష యున్నను వాక్యములు ప్రసాదగుణభాసురములై ప్రవాహ గతి నడచు ననుట యిందలి విశేషగుణము. దీనిని, అప్పయామాత్యుఁ డనునొక కవి దశకుమారకథాసార మనుపేరఁ బద్యకావ్యముగా మార్చెను. అందు పూర్వ పీఠికమాత్రమే కలదు. అప్పయదీక్షితులు దశకుమారచరిత సంక్షేపముగా మార్చి యున్నాఁడు. దీక్షిత చక్రపాణికవి దశకుమారశేష మనుపేర దీని కుత్తరకథను బెంచి యొక పద్యకావ్యము నిర్మించెను. రాజాధిరాజగోపినాథుఁడు గద్యముగానే దశకుమారకథ యనుపేరఁ బెంచి వ్రాసెను.

"గోపీనాథో ద్విజాధీశః సతాం కౌతుకహేతవే
దశానాం చ కుమారాణాం సంశోధయతి సత్కథామ్"

బాణుఁడు ముందా సుబంధుఁడు ముందా యనువిషయము విమర్శకలోకమును గలఁచివైచినది. ఈచర్చ కొట్టినపిండి. తమకు ముం దెందఱో వ్రాసిన విమర్శలు పరిశీలించి ఆర్. వి కృష్ణమాచార్యులుగారు తాము ప్రకటించిన వాసవదత్త పీఠికలోను [1] L. H. గ్రేదొరగారు తా మాంగ్లీకరించిన వాసవదత్త పీఠికలోను [2]

---

1. చూ. శ్రీరంగము ముద్రణము 1906–1908.
2. చూ. L. H. Gray's వాసవదత్త 1924.

విపులముగా జర్చించి తమకు దోచినట్లు సిద్ధాంతీకరించిరి. వీరిలో మొదటివారు సుబంధుని బాణునికి దరువాతను వామనాచార్యునికి ముందును జేర్చిరి. రెండవవారు బాణుని కించుక పూర్వము ఽఽం—ఓం నడుమ జేర్చిరి. నేనీవిషయము నాకు లభించిన ప్రమాణములనుబట్టి నా సంస్కృతకవి జీవితము తొలి ముద్రణలోనే నిర్ణయించితిని[1]. ఇపు డందలి చర్చయంతయు నిందుగ్రహించుట చర్వితచర్వణము. శ్రీకృష్ణమాచార్యులుగారి యభిప్రాయమే నేను ౧౯౧౧ లో దెలిపి యున్నాను.

'కవీనా మగళ ద్ధర్వో నూనం వాసవద త్తయా' [2]

అనుచు బాణుని హర్షచరిత్రలో గనబడు ప్రశంసకు బాత్రమైనది సుబంధువాసవదత్త కా దనియు, పతంజల్యాదులనుతి గన్న యావాసవదత్త తరువాత మృగ్యమైన దనియు విశ్వసించినవారి కిందు వాదమే కనబడదు. కావున బాణుని హర్షచరిత్రయే ముం దను నిశ్చయమునకు వత్తము.

బాణుడు కాన్యకుబ్జరాజహర్షవర్ధనుని యాస్థానకవి. క్రీ. ఓం—ఓళఽ నడుమ నున్నవాడు. హర్షచరిత్ర నింతకు మున్ను పరిశీలించి యున్నాము. ఇక నితని కాదంబరి. 'బాణోచ్ఛిష్టం జగత్సర్వ' మ్మను సూక్తికి నిదానమైన యీ కావ్యము లోకవిశ్రుతము. ఇందలికథ బృహత్కథలోనిది. దానిని బాణుడు మెఱుగుపెట్టి ప్రకాశింపజేసెను. "అస్తి కవిసార్వభౌమో వాత్స్యాయనవంశసంభవో బాణః" అని నిజస్తుతి గావించుకొనఁ దగినవిద్వత్త్వ కవిత్వతముల వెలయునితడుకాదంబరీ రసజ్ఞానా మాహారోఒపి నరోచతే' యనుసూక్తికి నిదానమైన యీ మహాకృతి రచియించి యశఃకాయుడై వెలయుచున్నాడు. కాదంబరీకవిత్వము కఠినమే కాని, కష్టపడి చదివినవారికి సకలశబ్దార్థవిజ్ఞానముతో రసజ్ఞత కూడ సిద్ధించును. చదివిన కొలదిని, కథయే పాఠకుని ముందుకు ద్రోయుచుండును.

ఇం దవాంతరకథ లెన్నేని కలవు గాని పర్యవసానకథ కాదంబరీ చంద్రాపీడులకు సంబంధించినది. ఇందలి ప్రధానరసము శృంగారము. తక్కిన రసములుకొన్ని యంగములుగా వర్ణింపబడినవి. ఈకావ్యములోని కల్పనా చమత్కృతియు వర్ణనా చమత్కారము ననన్యాదృశములు. చంద్రాపీడునికి శుకనాసుడు గావించిన యుపదేశ మెన్నిసారులు చదివినను విసుగుపుట్టదు. అచ్ఛోదసరోవర్ణనమువంటి వర్ణనము మరల గనబడదు. ఇట్టి మహాకృతి సమాప్తము గాకుండగానే బాణుడు దివం

---

1. చూ. మదీయ సంస్కృతకవి జీవితము ప్రథమముద్రణము 1911.
2. ఈశ్లోకము బాణుని దగునా కాదా యను విషయము విచారణీయము.

గతుఁడు కాఁగా, ఇతని కుమారుఁడు భూషణభట్టు తండ్రిమార్గ మనుసరించి దీనిని బూరించెను. అది కారణముగా బాణనిరచన పూర్వభాగము కుమారుని రచన యుత్తరభాగము నని చెప్పఁబడుచున్నవి. విరహపీడిత యగు కాదంబరి మాటలు పత్రలేఖ వచ్చి చంద్రాపీడునికి వినిపించుటతో నుత్తరభాగ మారంభ మగును. ఇందు కాదంబరీ చంద్రాపీడులు మృతి నొంది మరల జీవించుట, వారి వివాహము మహాశ్వేతాపుండరీకుల సమాగమము, వారి మహిమానువర్ణనము, మొదలగు విషయములు కలవు. తండ్రివల్ల రచింపఁదలఁచినకథ వినియున్నవాఁడు గావుననే యీకథ యిట్లు పూర్తిచేయఁగలిగెను గాని, మఱొకఁడైనచో నిది యిట్లు సమాప్తి గాంచియుండదు. ఇతని కవిత్వము తండ్రికవిత్వమువలె నుండదుగాని దానిచాయ కొంత లేకపోలేదు.

ఈకృతికి సంగ్రహముగా, పద్మోద్భరాజు నానతిని, కాశ్మీరీయుఁడైన కాశీనాథ కవి సంక్షిప్త కాదంబరి రచియించెను.

"కాశ్మీరాభిజనో ద్విజ స్సుమతిమాన్ దృష్ట్వాతు కాదమ్బరీం
బాణాఖ్యేన కవీశ్వరేణ రచితాం దీర్ఘాం సుగూఢార్థకామ్,
కాశీనాథసమాఖ్యయా సువిదితః పద్మోద్భనాథప్రభో
రాదేశా దకరో దిమాం సులలితాం సంక్షిప్తకాదమ్బరీమ్"

మణిరామకవి యనునింకొకఁడు కాదంబర్యర్థసార మనుపేర నొక పద్య కావ్యము రచియించెను. నవీనులును దీవిని సంగ్రహించి వ్రాసియున్నా రనుట విదితము.

బాణుఁడు, భాసకాళిదాసులను, ఆఢ్యరాజ హరిచంద్ర ప్రవరసేనులను బృహత్కథా ప్రాచీన వాసవదత్తాదులను బ్రశంసించి, దండినిగాని దశకుమార చరిత్రను గాని పేర్కొనలేదు. ఇందుకుఁ గారణము దండి యితనికి నలువదియేఁబదియేండ్ల లోపలి పూర్వుఁడగుట గాక మఱేమియుఁ గనఁబడదు. తదర్వాచీన మహాకవుల యందఱిమెప్పు గాంచినచండినే స్మరింపనివాఁడు, కొందఱు విమర్శకులమాట నిజమని నమ్మినను, తనకుఁ బూర్వము ముప్పదినలువది యేండ్లలోపలివాఁడయిన సుబంధుని వాసవదత్తను గొండంతచేసి స్తుతించునా? ఎక్కడిమాట!

వామనుని కావ్యాలంకార సూత్రవృత్తిలో నుత్ప్రేక్షాప్రాయమున కుదాహరణముగా [1] వాసవదత్తలోని యొకవాక్య ముదాహరింపఁబడుటయు, భవభూతి నాటకములలోని కొన్ని వాక్యములు చిన్నచిన్న మార్పులతో వాసవదత్తలోఁ గనఁబడుటయుఁ గారణములుగా, వారియిద్దఱికి నడుమను సుబంధుఁడు క్రీ. శ. ప్రాంతమున నుండియుండు ననవచ్చును. ఎట్లయినను వామనునికిఁ బూర్వుఁడు. ఇంతకంటె నితనిఁగూర్చి యేమియుఁ దెలియరాదు. ఇతఁడద్వైతుఁడగు బ్రాహ్మణుఁడని మాత్రము మంగళాచరణ శ్లోకము తెలుపఁగలదు.

వాసవదత్తాకథ బృహత్కథనుండి తీసికొనఁబడి కొన్నిమార్పులతోఁ జక్కఁగాఁ బెరిఁగినది. వాసవదత్తతండ్రి యుజ్జయినీ రాజగు ప్రద్యోతుఁడని మేఘసందేశరత్నావళ్యాదులు చెప్పుచున్నవి. బృహత్కథామంజరీ కథాసరిత్సాగరములు చండమహాసేనుఁడనుచున్నవి. ఇది కుసుమపుర రాజగు శృంగారశేఖరుఁడను చున్నది. వాసవదత్త యువయనుని బెండ్లియాడెనని తక్కిన యన్నిటఁ గలదు. ఇందు, తండ్రి పుష్పకేతున కీయఁదలఁచి యుండ వాసవదత్త కందర్పకేతుని వరించి యతనిచేఁ గొనిపోఁబడె నని యున్నది. ఇట్టిమార్పు లున్నను, సుబంధుఁడు బృహత్కథ నెఱిఁగినవాఁడనుటకుఁ గథామధ్యమున నున్న—అపూర్వా బృహత్కథా మయా శ్రుతా ప్రత్యక్షీ కృతా చ—అను వాక్యము నిదర్శన మగును.

ఇందు, కథానాయకుఁడైన చింతామణిపుత్రుఁడగు కందర్పకేతువు చక్కని యువతిని గలలోఁ గాంచుట మిత్రునితోనడవి కేగుట, అచ్చటి జంబూవృక్షము మీఁదిపక్షులు చెప్పుకొను కథలో, వాసవదత్త కందర్పకేతుని గలలోఁ జూచి యతని వరించియున్న దనుమాటలు వినుట, ఆమె తమాలిక యనుశారికను రాజపుత్రునివద్దకుఁ బంపుట, అదియు నచ్చటికేవచ్చి యుండుట మొదలగు విషయము లతిమనోహరముగా శృంగారరస ప్రధానముగా వర్ణింపఁబడినవి.

ఈకావ్యము క్లిష్ట మనుట కితని మాటలే ప్రమాణము.

"పరిత్యక్షరశ్లేషమయపరిపఞ్చవిన్యాసవై దగ్ధ్యనిధిం పరిబన్ధమ్,
సరస్వతీదత్తవరప్రసాద శ్చకేరి సుబంధు స్సుజనైకబంధుఃవ"

పూర్వోక్తగద్యప్రబంధములవలె నిదియు దేశీయులను విదేశీయులనుగూడ నాకర్షించినది. దీనికిజగద్ధరుఁడు తత్త్వదీపినియు, మేధావికులజాతుఁడగుతివిక్రముఁ

---

1. కులిశశిఖరఖరనఖర ప్రచండచపేటాపాటితమత్తమాతంగికుంభస్థలేత్యాది—

డొక వ్యాఖ్యయు మఱియొకఁడు కవిసింధుసుధాంశు బిందువును, సర్వచంద్రుఁడు టిప్పణమును కాశీరామ వాచస్పతి యొకటీకయు, నిర్మించిరి. ఆకాలమున వెలసిన పైమూఁ డాఖ్యాయికలును పఠనపాఠవ్యవహారమున వ్యాప్తికెక్కి శ్రావ్యమైన కథల చేతను జక్కని కల్పన చేతను రసము చేతను గూడ విద్వల్లోక మాకర్షించినవనుట సత్యము.

క్రీ. ౧౦౦౯-౧౦౫౦ నడుమ భోజుని పెత్తండ్రియగు వాక్పతిరాజువల్ల 'సరస్వతి' యని పిలువఁబడినవాఁడును, భోజదేవుని మన్నన గాంచినవాఁడునగు ధనపాలుఁ డను జైనకవీంద్రుఁడు నిర్మించిన తిలకమంజరి చాలావఱకుఁ గాదంబరిని బోలినప్రౌఢగద్యకావ్యము. ఇం దయోధ్యాపురరాజైన మేఘవాహనునికి మదిరావతి యనుధర్మపత్నియం దుదయించినహరివాహనుఁడు తిలకమంజరి యను విద్యాధరకన్యను మోహించుట వారిపరిణయము మొద లగువిషయములు శృంగారభరితములై వర్ణింపఁబడినవి. ఇది భోజమహారాజు వినోదమునకు నిర్మింపఁబడిన ట్లీక్రిందిశ్లోకము చెప్పుచున్నది.

"నిశ్శేషవాఙ్మయవిదోఽపి జినాగ మోక్తాఃశ్రోతుం కథా స్సముపజాతకుతూహలస్యత స్యావదాతచరితస్య వినోదహేతోరాజ్ఞః స్ఫుటాద్భుతరసా రచితా కథేయమ్"

భారతకథాశ్రయమైన ద్రౌపదీచరిత మనుచిన్న గద్యకావ్య మొకటి యున్నది. అందు ద్యూత మాదిగా ద్రౌపది పడినపాట్లు వర్ణింపఁబడినవి. కవిపేరు తెలియదు—రామాయణకథాశ్రయమైన రామకథ యనుగద్యకావ్యము, ఆదిత్యవర్మయాజ్ఞచే వాసుదేవకవి రచియించెను. వీ రిద్దఱి నివాసాదులుగూడఁ దెలియరావు. వచనశైలి సరసముగానే యున్నది.

వీరనారాయణ చరితాదిగద్యకావ్యములు కొన్ని ప్రసంగవశమునఁ బూర్వప్రకరణములఁ బేర్కొనఁబడినవి. అనిగాక, అగస్త్యకవికృతమై కృష్ణచరిత మనునది యొకటి యముద్రితమైన దున్నది. ఇందలి విషయము భాగవతము ననుసరించిన శ్రీకృష్ణకథ. ఈ యగస్త్యుఁడు మనము పూర్వము తెలిసికొన్న విద్యానాథుఁడేమో. కవిత్వము రసవంతము ప్రౌఢమునై యొప్పుచున్నది. లిఖితపుస్తకములకడపటఁ గొన్నిశ్లోకములు కలవు. వానిశైలియు మనోహరముగా నున్నది.

వీటినిబట్టి ప్రతాపరుద్రీయకర్తయే యీయగస్త్యుఁడను భావము దృఢపడుచున్నది. ఈగ్రంథము ప్రసిద్ధభాగవతకథ నాశ్రయించుటచే వ్యాప్తికి రాక మఱుఁగుపడి పోయినది. దీనితుదిశ్లోకములు వ్రాఁతప్రతిలో నిట్లున్నవి.

"శ్రవశ్శూలస్థూలంకరణభణితిగ్రన్థినిపుణైః
కవింమన్యై రన్యైః కిమిహ బహురోమన్థహరిణైః,
విమర్శాదర్శాన్తః ప్రతిఫలదలఙ్కారరచనై
రగస్త్యః పౌరస్త్యా ననుసరతి సూక్తీ స్సుమనసః"

"అనాదృత్య శ్లాఘ్యాన్ భువి కవినిబన్ధా నభిరతిం
కృతో వైయాసిక్యాం రచయితు రగస్త్య స్యవిదుషః,
వసన్తీ వాగ్దేవీ కృతిని రసనాగ్రే వితనుతే
న పర్యఙ్కే పఙ్కేరుహి మహతి శఙ్కే విహరణమ్"

జైనకవియగు వాదీభసింహుని గద్యమణియు వ్యాప్తికి రాలేదు. దీనిని మొన్న మొన్న వాణీవిలాసముద్రాలయమువా రుద్ధరించిరి. ఈకవికి, ఓడయదేవుఁ డనినామాంతరము.

"స్థేయా దోడయదేవేన వాదీభహరిణా కృతః
గద్య చిన్తామణి ర్లోకే చిన్తామణి రి వాపరః"

జినశాసనముగా ఖ్యాతి గన్నయిది జైనమతకథాశ్రయమై నిర్దుష్టభాషా భాసురమై వెలయుచున్నది. ఇందు పదునొకండులంబకము లనుప్రకరణములు గలవు. ఈకవి క్రీ. పదునొకండవశతాబ్ది ప్రాంతమువాఁడు—మాధవానలకామ కందలానామమున నొకకల్పితకథాగద్యకావ్య మున్నది. కవిపేరు తెలియదు. దీనికి మాధవానలకథ యనునది సంగ్రహనామము. ఇది కొంతకాలము ప్రచార ములో నున్నట్లు భట్టవిద్యాధరునిశిష్యుఁడైన యానందకవి దీనిని సంగ్రహించి రచియించినమాధవానలశృంగార కావ్యమువల్ల దెలియుచున్నది. ఇదియును గద్యమే—విష్ణుశర్మపంచతంత్రమును సంగ్రహించి పంచోపాఖ్యానసంగ్రహ మను పేర ననంతభట్టు గద్యకావ్య మొకటి నిర్మించెను.

"పదవాక్యపరిమాణజ్ఞో ఒనన్తభట్ట ఇతిశ్రితః
భట్టశ్రీనాగదేవస్య తనూజః కాణ్వశాఖినః.
కౌతుకా త్తన్యతే తేన పంచోపాఖ్యానసంగ్రహః"

చంపుకావ్యములు.

రఘువంశాదికపద్యమునకును దశకుమారచరితాదిక గద్యమునకును విలక్షణమై తరువాత దదుభయాత్మక మైనకావ్య ముదయించినది. అదే చంపువు. దీనిని బెక్కండ్రు పెక్కువిధముల వర్ణించిరిగాని భోజవేంకటాధ్వరులచంపూప్రశంస యెంతయు సమర్థమగుచున్నది.

"గద్యానుబంధరసమిశ్రితపద్యసూక్తి,
ర్హృద్యాహి వాద్యకలయా కలితేవ గీతిః"
"ఆధత్తే హి తయోః ప్రయోగ ఉభయో రామోదభూమోదయం,
సజ్జః కస్యహి న స్వదేత మనసే మాధ్వీకమృద్వీకయోః"

మన కిపుడు తెలియవచ్చినంతలో నీకావ్యముల మొదటిది త్రివిక్రమభట్టు నలచంపువు. ఈకవి క్రీ. శ. ౯౧౫ ప్రాంతమువాడు. ఇతడు దవతారికలో సారస్వత కవివాక్కుల నిట్లు స్తుతించియున్నాడు.

"అగాధాన్తః పరిస్పన్దం విబుధానన్ద మన్దిరమ్.
వన్దే రసాన్తరప్రౌఢం స్రోతఃసారస్వతం మహత్
పరిసన్నాః కాన్తిహారిణ్యో నానాశ్లేషవిచక్షణాః,
భవన్తి కస్య చి త్పుణ్యై ర్ముఖే వాచో గృహే స్త్రియః"

ఏ డుచ్ఛ్వాసములయీగ్రంథమున నలదమయంతులచరితము వర్ణింపబడినది. దీనికి మూలము భారతములోనినలకథ. దమయంతీచంపూకథ యని దీని నామాంతరము. దీనికి జైనపండితుడగుగుణవినయగణి వివృతి నిర్మించెను. అందలి యవతారికలోని—

"శ్రీచణ్డపాలోఒత్ర కియత్పదానాం, యద్యప్యనిన్ద్యాం వివృతిఞ్చకార,
తథాపి తచ్ఛేషపదార్థసార్థ, ప్రకాశనా త్తాం వివృణోమి చమ్పూమ్"

అనుదానినిబట్టి చండపాలునిగచ్ఛద్వ్యాఖ్య నిత:డు మటికొంత వివరించె నని తెలియుచున్నది. ఈటీకతోడిమూలము ముద్రితమై వ్యాప్తిలో నున్నది.

క్రీ. శ౫౮ లో, జైనసోమదేవు:డు రచియించినయశస్తిలక చంపువుగూడ: బ్రసిద్ధ మైనదే. ఇది యజ్ఞకర్మనిరాసముతో జైనమతమును వ్యాపింప:జేయునుద్దే శమున జనించినది. దీని కించుకపూర్వమో లేకపరమో తెలియ నవకాశములేదు గాని, జీవంధరచంపువు గూడ, ఆకాలమందలి దనవచ్చును. దీనికర్త హరిచంద్రు: డను జైనకవి. ఇత:డు, బాణభట్టుహర్ష చరితావతారికలో స్మరించిన భట్టారహరి చంద్రు:డు కా:ఙ్గాల:డు. పదునొకండులంబకములయాకృతిలో విజయాసత్యంధరుల పుత్రు: డైనజీవంధరరాజుచరిత్ర వర్ణింప:బడినది. ఇదియు: బైదానివలె జైనమత వ్యాప్తి నుద్దేశించినదే.

దీనితరువాత గణనకు వచ్చునది, ఉదయసుందరీకథ. దీనికర్త సోడ్ఢలు:డు. కాయస్థ కులమున: బుట్టిన యీకవి తమవంశమునకు మూలపురుషు:డు శిలా దిత్యునిభ్రాత యైనకలాదిత్య: డనియు అత:డు శివునిసన్నిధి నుండుకాయస్థు: డనుపేరు గలగణ పురుషుని యవతార మనియు గ్రంథాదిని దెలుపుచు: గాయస్థ వంశమహత్త్వమును వర్ణించుకొనియున్నా:డు. కోంకణమునకు: గ్రిమముగా రాజు లైన చిత్తరాజు నాగార్జున:డు ముమ్మణిరాజు, అను రాజసోదరుల సత్కా:రముల నందినవా:డ ననియు, లాటదేశరా జైనచాళుక్య వత్సరాజు నాస్థానమున: దాను గౌరవింప:బడినవా:డ ననియు: దెలుపుకొనియున్నా:డు. ౧౦౭౬ లోని చిత్త రాజుశాసనమును, ౧౦౬౦ లోని ముమ్మణిరాజుశాసనమును, ౧౧౨౫ లోని(చాళుక్య) వత్సరాజపుత్రు: డైనత్రిలోచనపాలుని శాసనమును గనవచ్చుటంబట్టి [1] యీరాజుల నెఱి:గినసోడ్ఢలు:డు క్రీ. ౧౦౦౦-౧౦౭౦ నడుమ జీవించియున్నవా: డని తెలియ వచ్చును.

ఉదయసుందరీకథ యెనిమిదుచ్ఛ్వాసముల గ్రంథము. తక్కినకొన్ని చంపు వులందువలె: గాక యిందు గద్యభాగ మెక్కువ. ఈకవి యవతారికలో బాణ భట్టును అతనిహర్షచరితమును మిక్కిలి ప్రశంసించుటకు: దగినట్లుగా నింపలికచ నము చాలావఱకు హర్షచరిత్రగద్యరచనను బోలి జిగిగా నుండును. ఇందలికథ కల్పితము. ప్రతిష్ఠాననగరరా జగుమలయ వాహను:డు నాగలోకనాథు: డైన శిఖండితిలకునికూ:తు రగునుదయసుందరిని, శ్రీవిష్ణువు సాగరకన్య యైనలక్ష్మిని

---

1. ఉదయసుందరీపీఠిక, బరోడాముద్రణము-ఇండియన్ ఏంటిక్వరీభాగము 5. పు. 277.

వలెనే పరిణయ మయ్యె ననువిషయము సరసముగా వర్ణింపఁబడినది. ఈగ్రంథము చిరకాలము ముద్రితము గాక పడియుండుటవల్ల బాఠకలోకమున కపరిచిత మైనది గాని ప్రసిద్ధము లైనచంపువుల కిది యేవిషయమందును దీసిపోదు. బరోడాసంస్థానమువారు దీని నుద్ధరించి ప్రకటించుట భాషాభాగ్యమే.

తరువాత గ్రహింపఁదగినది చంపూరామాయణము. దీనికవి ధారానగరాధీశుఁడగుభోజమహారాజని చిరకాలప్రసిద్ధి. బహుకవులను బోషించినవాఁడును స్వయముగాఁ బెక్కుకృతులునిర్మించినవాఁడునగు నితనిసరస్వతీకంఠాభరణాదికృతులను బహూకరించినతరువాతిలాక్షణికు లెవరునుగూడ నితని కవిత్వమును శంకించియుండలేదు. దీనికి భోజచంపు వనుపేరే లోకప్రసిద్ధము. ఇందలి యుద్ధకాండము పూరించిన లక్ష్మణకవ్యాదులుగూడ నిది యితని దగునా కాదా యని సంశయింప లేదు. అట్టియెడ నెట్టికారణమును జూపకయే ఏ. బి. కీతుపండితుఁడు "భోజరాజున కారోపింపఁబడిన రామాయణచంపువు మిక్కిలి యరుచికరము గా నున్నది. నిస్సందేహముగా నది యారాజుకంఱె దరువాతను, అనేక చంపువులతరువాతను బుట్టినది"అనుచు నెట్లు వ్రాసెనో తెలియకున్నది [1].

ఆంధ్రదేశమందు సంస్కృత విద్యార్థి చంపువులు చదువ నారంభించునపుడు ముందు చేతఁ బట్టునది రామాయణచంపు వనుట సువిదితము. ద్రవిడ దేశమందును గర్ణాట దేశమందును గూడ నెక్కువగా నిది ప్రచారములో నున్నట్లు తెలియుచున్నది. ఉత్తర హిందూదేశమున నిది మిక్కిలి వ్యాపించిన దనుటకు దీని యముద్రితపుస్తకముల బాహుళ్యమే సాక్షి. అట్టియెడ నిది రుచిహీన మెట్లయినదో! అట్లయినచో లోక మింతగా దీని నేల యాదరించెనో! కావున, కీతుపండితుఁడిది భోజరాజకృతము గా దనుటయు రుచిహీన మనుటయుఁ గూడ నసంగత మని చెప్పవలసియున్నది.

చంపూరామాయణ మాఱుకాండము లైనను భోజునికవిత సుందరకాండాంతమే. ఇతనికవిత్వ ముదాత్తమై రాచఠీవి చూపుచుండును. ఇందుకు ధర్మబోధకము ధర్మశాసనము నైన నమస్క్రియారూప మంగళాచరణమే నిదర్శనము.

---

1. చూ. A. B. Keith's Classical Sanskrit Literature P. 87.

"ఉచ్చైర్గతి ర్జగతి సిధ్యతి ధర్మత శ్చే,
త్తస్య ప్రమాద వచనైః కృతకేతరై శ్చేత్,
తేషాం ప్రకాశనదశాపి మహీసురై శ్చే,
త్తా నంతరేణ నిపతే త్కవ్వను మత్ప్రిణామః"

ఇది రామాయణమున కెక్కువ దగ్గఱగా నున్నను, ఇందలి సరసకల్పన ములు రసోచితవర్ణనములు మృదుపదలాలిత్యము మొదలైన సుగుణములు దీని స్వాతంత్ర్యమును జాటుచునే యున్నవి. సత్కథతో సరస మైన వైదుష్యము నేర్పు నిది గురు వగు ననుటకంటె దీనిఘనతను వర్ణింపఁ బనిలేదు. ఇందలి యుద్ధకాండము నిర్మించిన లక్ష్మణకవి—

"భోజేన తేన రచితా మపి పూరయిష్య
న్నల్పీయసాపి వచసా కృతి మభ్యుదారామ్
న వ్రీడితోఽహ మధునా నవరత్నహార
సంగేన కిం తు హృది ధార్యత ఏవ తన్తుః"

అని చెప్పినమాటలే యిందుకుఁ జాలును. ఈ కవి యెప్పటివాఁడో తెలియ కున్నది. కాని, క్రీ. శ౭౦౦ ప్రాంతము వాఁడును, తంజావూరు భోసలరాజుల యాస్థానములోని వాఁడును, ఇంతకు మున్ను పేర్కొనఁబడినవాఁడు నగుఘన శ్యామునికిఁ బూర్వుఁ డనిమాత్రము తెలియుచున్నది, ఈ ఘనశ్యాముఁడు లక్ష్మణ కవివలెనే తానును యుద్ధకాండము రచియించి. లక్ష్మణకవి యుద్ధకాండముతోఁ గూడ దీని కంతకును వ్యాఖ్య నిర్మించియున్నాఁడు. ఇతని యాకాండము గాని, ఆ వ్యాఖ్య గాని ముద్రితములు కాలేదు. లక్ష్మణుని యుద్ధకాండము కడపటి శ్లోకము నకు వ్యాఖ్య వ్రాయుచు, నాగాంబికా గంగాధర పండితుల పుత్రుఁడైన లక్ష్మణకవి మహారాష్ట్ర దేశమందలి భాగానగర మనఁబడెడి యంశనగరమునకుఁ జేరిన యగ్ర హారమున నివసించిన వాఁడని తెలిపియున్నాఁడు.

ఘనశ్యాముఁడు తన యుద్ధకాండము నవతారికలోఁ దాను బదునెనిమిది యేండ్ల వయస్సున యుద్ధకాండము నిర్మించినట్లును, తనపేరు చౌండాజిపంతుఁ డయినట్లును, ఈ క్రింది మాటలతోఁ దెల్పి యున్నాఁడు.

"తే నాష్టాదశవత్స రేణ కవినా చౌణ్డాజిపంతేన చ
శ్రీమా నారచిత శ్చిరాయ జయతు శ్రీయుద్ధకాండో ముదా"

మఱియు, వ్యాఖ్యావతారికలోని యితని మాటలివి:—

"శ్వాసా యస్య నిబన్ధనా న్యనుపమః కంఠీరవోఽయం కవిః
క్రీడాచంద్రతి బాణతి పృబలతి క్షేమేంద్రతి పౌర్ణతి
శ్రీకంఠ త్యపి భర్తృమేంఠతి పునః శ్రీసార్వభౌమ త్యహో
నై కోవా నవఖండభూమిషు గుణం గృహ్ణన్ విభు ర్భోజతి"

"పంచాశత్కృతయశ్చ సట్టయముఖాభాః కాళిదాసాధిక
స్యా స్యై తస్య మహాకవే ర్మమ ఘనశ్యామస్య వాచే నమః"

దీనినిబట్టి యుద్ధకాండరచన కాలమునందు చౌండాజిపం తనఁబడు నితఁడు చంపూవ్యాఖ్యా కాలమున ఘనశ్యాముఁ డనఁబడె ననియు, బాణాదికవులతోఁ దన్నుఁ బోల్చుకొనుటయే కాక కాళిదాసుకంటె నధికుఁడ నని వ్రాసికొన్న యితఁడు మహా గర్వపరిపూర్ణుఁ డనియు, ఇదే కారణముగా మహిషశతక కర్తయగు వాంఛేశ్వరుఁ డితని నన్యాపదేశముగా దూఱె ననియుఁ దెలియ నయ్యెడి.

కామాక్షీ రత్నఖేట దీక్షితుల పుత్రుఁడైన రాజచూడామణి దీక్షితులు భోజ చంపువుఁ బూరించుచు మఱియొక యుద్ధకాండము నిర్మించెను, కవిపేరు తెలియని యింకొక యుద్ధకాండ మున్నది. ఇవియు సముద్రితములే. ఎట్లయిన నన్నిటికి ముందు లక్ష్మణకవిదే పుట్టిన దనుట సత్యము.

భోజచంపువునకు సాహిత్యమంజూషిక పదయోజన యను మఱి రెండు వ్యాఖ్య లాంధ్రదేశమునఁ బుట్టినవి. ఇందు, మొదటి దన్ని దేశముల మూలముతో ముద్రిత మైనది. దానికర్త పంచాన్వయసంజాతుఁడు శాండిల్యగోత్రుఁడు త్రైలింగదేశి యుఁడు ధన్వంతర్యవతార నిఖిలవిద్యా సార్వభౌమ కొండుభట్టునకును గంగాంబిక కును బుత్రుఁడు రామచంద్రపండితుఁడు. పదయోజనా వ్యాఖ్య పుట్టినపిదపనే యితని మంజూషిక పుట్టి యుండు నని యవతారికలోని మాటలను బట్టి తెలియవచ్చును. ఇది యుత్తమ వ్యాఖ్య యగుట విదితము.

పదయోజన ముద్రితము కాలేదు గాని, అచ్చుపడఁ దగినదని చెప్పఁగలను. దానికర్త మల్లినాథుని వంశములోని నారాయణపండితుఁడు. ఇతఁ డవతారికలో

మల్లినాధవంశ క్రమము వర్ణించి యున్నాఁడు. జగద్విఖ్యాతవ్యాఖ్యాత యగుమల్లినాధసూరివంశ పురుషులవిషయమై చరిత్రకర్తలు కొంతభేదము చూపుట కలదు. ఆ వంశములోని కవి యిచ్చిన యీపురుషక్రమము చరిత్రవిషయమున సత్యము తెలుపఁగల దని యిందు చూపుచున్నాను.

కోలచల మల్లినాధుఁడు శతావధాని వీరరుద్రపూజితుఁడు. అతని కొడుకు కపర్దిశ్రౌతకల్పకారికావృత్తికర్త మంత్రవేత్త–అతని పెద్దకొడుకు మల్లినాధుఁడు. రెండవకొడుకు పెద్దిభట్టు మహోపాధ్యాయుఁడు, మాతులేయుని క్రతువునందు సర్వజ్ఞునిచే సత్కరింపఁ బడినవాఁడు, నైషధము జ్యోతిషము మొదలగువాని వ్యాఖ్యాత – అతనికుమారుఁడు కుమారస్వామి ప్రతాపరుద్రీయ వ్యాఖ్యాత–అతని పుత్రులు మహాదేవుఁడు మొదలగు నలుగురు–మహాదేవుని తనయుఁడు శంభుఁడు విశ్వజిద్యాగకర్త–అతని కొడుకు భాస్కరుఁడు–అతని తనూజుఁడు నాగేశ్వరయజ్వ సర్వతో ముఖయాజి–అతని రెండవకుమారుఁడు వేదవేత్త కవి యగు కొండుభట్టు–అతనికొడుకు నాగేశ్వరయజ్వ. అతనిభార్య నరసక్క–వారి యిద్దఱిపుత్రుఁడు నారాయణుఁడు. అతఁడు చంపూరామాయణవ్యాఖ్యాత–దీనినిబట్టి కపర్దిపుత్రుఁడైన పెద్ది భట్టు తనయన్నపేరఁ బ్రసిద్ధవ్యాఖ్యలు నిర్మించినట్లు తెలియవచ్చును. ఆంధ్రలోకమున నట్టివాడుకయుఁ గలదు. కొన్ని శిశుపాలాది కావ్యముల వ్రాఁత ప్రతులలో వ్యాఖ్యాంతములందు పెద్దిభట్టు పేరుగూడఁ గనఁబడుచున్నది.

భోజలక్ష్మణకవులను స్మరించుచు, ఉత్తరరామాయణకథ నుత్తరచంపువుగాఁ బెక్కండ్రు రచియించినట్లు కనఁబడుచున్నది. వానిలో, తంజావూరు పాలకుఁడైన యేకోజీరాజు మంత్రియైన గంగాధరామాత్యుని కొడుకగు భగవంతరాయఁడును, ప్రసిద్ధవేంకటాధ్వర కవియు, శ్రీశైలాంబా వేంకటార్యపుత్రుఁడు రాఘవుఁడును, మంగాంబా వేంకటాద్రి తనయుఁడు వేంకటకృష్ణకవియు, రచియించినవి చెక్కచెదరక యముద్రిత గ్రంథాలయములఁ దపస్సు చేయుచున్నవి.

చంపుభారతము. అనంతభట్టకృతమైన పన్నెండు స్తబకముల యీకృతిపఠన పాఠవ్యవహారప్రసిద్ధము. దీనికి, కురవిరామకవి నిర్మించినవివరణమును, నరసింహాచార్యుఁడు రచియించిన సరస్వతీ విలాసమును సంపూర్ణ వ్యాఖ్యలుగాఁ గనఁబడుచున్నవి. రెండవదానిలోఁ దాత్పర్యార్థముమాత్రమే వ్రాయఁబడినది. అలంకారములు గాని శబ్దప్రక్రియ గాని నిరూపింపఁబడలేదు. ఈనరసింహాచార్యుఁడు వేదాంతదేశికాచార్యుని పుత్రుఁడు కౌశికగోత్రుఁడు. ఈదేశికాచార్యుఁడు, కవితార్కికసింహ

వేంకటనాథ వేదాంతదేశికునికంటె నన్నఁడు—భోజచంపువులోని యుద్ధకాండము రచియించిన లక్ష్మణసూరి నాలుగాశ్వాసముల భారతచంపు తిలకము రచియించి యున్నాఁడు. అది యముద్రితము. మానవేదరాజు తనపేర నొకచంపు భారతము రచించెను. అది సగము జీర్ణమైయున్నది. భారతచంపువు లింతకంటెఁగనరావు—

భాగవతచంపువు లిప్పటి కైదు గోచరమగుచున్నవి. వానిలో, అభినవ కాళిదాసకృతమైనది విశేషవ్యాప్తి గాంచినది. ఇది యాఱుల్లాసముల కావ్యము. ఉల్లాసముల తుద నితఁ డిట్లు వ్రాసికొని యున్నాఁడు.

"తస్యాసౌ నవకాళిదాసవిదుష ష్షష్ఠోఽపి కావ్యామృతే
చంపూనామని ధీమతాం కృతసముల్లాసో విలాసోఽగమత్"

దీనికి యల్లయార్యుని వంశములోనివాఁడైన మోక్షగుండం అక్కయసూరి రత్నావళియను సరసమైన వ్యాఖ్య నిర్మించెను. అతఁడవతారికలో వ్రాసిన దానిని బట్టి కవి యింటిపేరు వెల్లాలవా రని తెలియుచున్నది. నివాసకాలాదులను దెలుపు మాట లందునులేవు. ఎట్లయినఁ గవియు వ్యాఖ్యాతయుఁ గూడ నాంధ్రులనుట స్పష్టము. దేశప్రసిద్ధమైన యీచంపువు పాఠకలోకము నాకర్షించిన మహాకావ్యము లలో నొకటి–ఇంతకు మున్ను పరిశంసకు వచ్చిన సూర్యనారాయణాధ్వరిపౌత్రుఁ డైన చిదంబరకవి నిర్మించినదియు, అచ్యుతరాయాభ్యుదయకర్త రాజనాథకవి రచి యించినదియు, రామభద్రుఁ డను నింకొకకవి రచించినదియు నగు భాగవత చంపువులు హృద్యము లైనను లోకమున వ్యాపించలేదు. ఇట్లే యముద్రితములైన యీపేరుగల చంపువు లింకను గల వని తెలియుచున్నది. వానిమాట యటుండ, ఆంధ్రుఁడు నిర్మించిన మఱియొక చంపువునుగూర్చి యించుక ప్రశంస—

అవసరాల పద్మరాజను నొక బ్రాహ్మణకవి బాలభాగవత మనఁబడు భాగవత చంపువు నిర్మించెను. దీని కాంధ్రదేశమున, పద్మరాజచంపు వనియే వాడుక. మఱియు, నితని నామములోని పద్మశబ్దమున కంభోజ శబ్దము నాదేశముచేసి, యిత నిని వర్ణాధికభోజరా జని (అంభోజరాజు = పద్మరాజు) యాంధ్రదేశీయులు వ్యవహరించియున్నారు. ఈకృతి వ్రాఁతప్రతు లాధారముగానే చిరకాలము పఠనపాఠవ్యవహారమున నుండఁగా, మన్మిత్రులు, అమలాపుర నివాసులు కర్రా విశ్వనాథశాస్త్రిగారు (బి. ఏ. బి, యల్) ఁఁంఁ లోఁ దెలుఁగులిపిలోఁ బ్రకటించిరి. దీనికి దేవులపల్లి రామసూరిరచియించిన సుధీచంద్రికయు రాఘవాచార్యుఁడు నిర్మించిన కవిరంజనియు

అను వ్యాఖ్యలముద్రితములు. ఇందు, సుధీచంద్రిక యవతారికవల్ల, పితాపుర ప్రభు వైన శ్రీరావు నీలాద్రిరాయల సచివుఁడు, అవసరాల పద్మరాజను ద్విజశ్రేష్ఠుఁడుపండి తుఁడు భాగవతసారమును బాలభాగవత మనుపేరఁ గావ్యముగా నిర్మించెనని తెలియు చున్నది. ఇది యైదు సర్గల కావ్యము. ప్రతిసర్గ తుద నొక శ్లోక మిట్లున్నది.

"మహ త్యముష్మిన్, సరసీవ పద్మ, రాజద్విజోదంచితసూ క్తిహృద్యే
కావ్యేనవే భాగవతేఽయ మగ్ర్య, స్సర్గస్తరంగ స్తబకోపమోఽగాత్"

ఈకావ్యము నూహేండ్లక్రిందటి దైనను, పూర్వకావ్యమువలె నెల్లవిషయ ముల రంజకముగానే యుండునుగాని, కృష్ణుని బాల్యచేష్టలు వర్ణించునెడ శృంగా రము మితిమీఱి మిక్కిలి పచ్చిగా నున్నది. అద్వైతవిద్యా గురుషడ్భాషా చతురాది బిరుదుఁ డైన రత్నఖేటశ్రీనివాసదీక్షితుఁడు భైష్మీపరిణయచంపువు రచియించెను. శాస్త్రదీపికాకర్తయై ఖ్యాతి కెక్కినయితనికవిత్వము రమ్యమై యొప్పుచున్నదిగాని యాకృతి ప్రచ్ఛన్నమై యున్నది-హాలాస్యాభ్యుదయ శైవపురాణ తామసత్వనిరా కరణాదులు నిర్మించిన నీలకంఠదీక్షితుని నీలకంఠవిజయచంపువు ప్రసిద్ధము. దీనికిఁ బూర్వోక్తుఁ డైనఘనశ్యాముఁడు, కథావిషయము సులభముగాఁ దెలియుటకు రచియించిన యనుక్రమణికయు, వేంకటేశ పండితునివ్యాఖ్యయు, పతాక యనెడి యింకొకటీకయుఁ గలవు గాని, అవి యముద్రితములు.

కామాక్షీదాసుఁ డనుకాళహస్తికవి వసుచరిత్రచంపు వొకటి రచియించెను. ఇతఁడు, చంద్రగిరా జయినవేంకటపతిరాయల సత్కార మంది లోకప్రసిద్ధుఁ డైన అప్పయదీక్షితుని శిష్యుఁడు. ఈవేంకటపతిరాయల యన్న యైనతిరుమల దేవరా యలు కృతిపతిగా రామరాజభూషణుఁ డాంధ్రమున వసుచరిత్ర నిర్మించినవిషయము విదితము. కావున నాంధ్రవసుచరిత్రనుజూచి యీకవి సంస్కృతమున వసుచరిత్ర నిర్మించె ననుట సంగత మగుచున్నది. రామరాజభూషణుఁడు క్రీ. ౧౫౫౦-౭౦ నడుమ వసుచరిత్ర నిర్మించియుండును. అప్పయదీక్షితులు ౧౫౫౦-౧౬౨౦ మధ్య నున్నవాఁడు. అందుచే ౧౬౦౦ ప్రాంతమున నిది పుట్టియుండు నని తెలియుచున్నది.

ఈకవి యీక్రింది శ్లోకమునఁ దెల్పినకథావిషయము గూడ నిది యాంధ్ర వసుచరిత్ర యాధారముగా వెలసిన దని తెలుపును.

"వసుప్రభు ర్వాసవధౌతరీత్యా, కోలాహలాద్రీశకుమారికాయాఃఁ,
గీతోజ్జ్వలాయా గిరిజాభిధాయాఃఁ, కల్యాణశా లీతి కథాస్తు పుణ్యా"

దానివలెనే యిదియు నాఖ్యానములకావ్యము. సమకాలికుఁ డిట్లు వసు చరిత్రను సంస్కృతీకరించుట వసుచరిత్ర కాకాల మందున్న గౌరవమునకు నిదర్శన మగును. కాళిదాసు కుమారసంభవము ననుకరించి, క్రీ. ౧౮౦౦ ప్రాంతమువాఁడును, తంజావూరుభోసలవంశమువాఁడును, అగు రెండవశరభోజీరాజు సుబ్రహ్మణ్య జననవృత్తాంతమును కుమారసంభవచంపు వనుపేర వర్ణించెను. నాలుగాశ్వాసముల యీకృతి నతనియాశ్రితుఁ డైనగుండునామకుఁడు శా. శ. ౧౭౩౪ లో లిఖియించి నట్లు వ్రాఁతప్రతిలోఁ గనఁబడుచున్నది. కావున నిది ౧౮౧౨ లో సమాప్తి నొందిన దనుట నిజము. రామచంద్ర దీక్షితుఁడు కేరళాభరణము నిర్మించెను. ఇతఁడు సుప్రసిద్ధ రత్నఖేట శ్రీనివాసదీక్షితుని వంశములోనివాఁ డని యిందలి యవతారిక తెలుపుచున్నది. రత్నఖేట దీక్షితుఁడు పదియేనవ శతాబ్ది మొదటిభాగములోని వాఁడు కావున నతని కైదుతరములతరువాతివాఁ డైనయితఁడు పదియేడవ శతాబ్ది యుత్తరభాగములోనివాఁ డై యుండును. ఈకృతిలోని విషయము భరతఖండ మున నేదేశము రమ్య మైనది? ఎక్కడియాచార ముత్తమ మైనది? అనువానిని వసిష్ఠవిశ్వామిత్రులు చర్చించి కేరళదేశ మన్నివిధముల మంచి దని నిర్ణయించుట. ఇందు కీ క్రిందిశ్లోకము—

"కతమో దేశో రమ్యఃక స్యాచారో మనోహరో మహతామ్,
ఇతి వాదిని దేవపతౌ, సంఘర్షోఽభూ ద్వసిష్ఠగాధిజయోఃఁ"

దీనినిబట్టి యిది స్వతంత్రరచన మనియు, కవి కేరళవాసియై తదభిమానము చూపె ననియుఁ దెలియును-ఇతనివలెనే మాయావర ప్రాంతమందలి కిలయూరు గ్రామమువాఁడును, పదియేడవ శతాబ్ది కడపటివాఁడు నగు అప్పాధ్వరి, గోరిమా యూరమాహాత్మ్య మనుపేర, తంజావూరు మండలములోని మాయవర గ్రామము గొప్పతనము వర్ణించుచు నొకచంపువు రచియించెను-తంజావూరు పాలకుఁ డైన ఏకోజీమహారాజుమంత్రి యైన నృసింహామాత్యుఁడు త్రిపురాసుర సంహారకథను, త్రిపురవిజయచంపువుగా రచియించెను. ఇతఁడు పదియేడవ శతాబ్ది కడపటివాఁడు. నిత్యామృతమతి యనుకవీంద్రుఁ డొకఁడు పైకథనే త్రిపురదహనచంపువుగా రచి యించియున్నాఁడు. ఈరెండింటిలో నేది ముందో తెలియకున్నది.

భాస్కరాచార్య బీజ గణితవ్యాఖ్యాతలలో నొకఁడును, గణకానందాది బహు గ్రంథకర్తయు, మున్ను పేర్కొనఁబడినవాఁడు నగు దైవజ్ఞ సూర్యపండితుఁడు నాలు గుల్లాసముల నృసింహచంపువు సరసముగా నిర్మించియున్నాఁడు. ఇందుభాగవతము లోని ప్రహ్లాదచరిత్ర వర్ణింపఁబడినది. ఈక్రిందిపద్యములు కవివిషయము తెలుపును.

"ఆస్తే త్రస్తసమస్తదోషనివహా గోదావిదర్భాయుతే,
క్రోశే నోత్తరతస్తదుత్తరతటే పార్థాభిధానం పురమ్,
తత్రాసీద్గణకాగ్రణీః పృథుయశాః శ్రీనాగనాథద్విజో
భారద్వాజకులేఽథ తస్య తనయః శ్రీజ్ఞానరాజాభిధః"

"యద్గర్భాన్ సమధీత్య శిష్యనివహోఽప్యాచార్యచర్యా మగాత్
తత్సూనుర్గణితాగమప్రతరణే యత్కర్ణధార స్సుధీః
సంగీతాగమకావ్యనాటకపటు స్సూర్యాభిధానః కవిః,
చమ్పూకావ్య మిదం చకార చతురం లక్ష్మీపతి ప్రీతయే"

సకలకలాకులతిలకుఁ డైనశివదాససూరిపుత్రుఁడు సంకర్షణపండితుఁ డింకొక నృసింహచంపువు నిర్మించెను. ఇతఁ డవతారికలోఁ జెప్పుకొన్నస్వవిషయ మతి గంభీరముగా నున్నది. అందలి దొకశ్లోకము.

"మీమాంసాజన్మభూమిః ఖని రపి నిఖిలన్యాయసాంఖ్యాగమానాం,
వేదాన్తానాఞ్చ వక్తా కవికులతిలకః సర్వసామన్తపూజ్యః,
శ్రీతాద్రే ర్మన్దరాద్రి ప్రతినిధి రతులః శ్రీనృసింహప్రసాదా
చ్చమ్పూకావ్యం రసాలం రసయతి విబుధానన్దసన్దోహహేతుః"

కేశవభట్టను నింకొక కవి మఱియొక నృసింహచంపువు నిర్మించెను. అతఁ డిట్లు నిజవిషయ మెఱిఁగించెను.

"శ్రీలాగాక్షి కులారవిన్దతరణి ర్మాధ్యం దినామ్నాయవి,
న్మీమాంసాయుగతర్కతంత్ర చతురః సాహిత్యరత్నాకరః,
కావ్యం శ్రీనృహరేః కరోతి సుకృతీ గోదాతరఙ్గోల్లస,
త్పుణ్యస్తమ్భనివాసి కేశవసుతానన్తాత్మజః కేశవః"

క్రీ. పదియేడవ శతాబ్దిలోని ధర్మరాజపండితుఁడు, తిరుపతి వేంకటేశ్వర స్వామి నాయకుఁడుగా, పద్మినీ పరిణయాది కథలు వర్ణించుచు వేంకటేశచంపువును, కవివాది శేఖరుఁడు శివుని యనుగ్రహమున మార్కండేయుఁడు చావు తప్పించు కొనుట యను కథతో శివచంపువును, విరూపాక్షకవి శివమహిమ వర్ణనతో శివవిలాస చంపువును రచియించిరి. తంజావూరులోని గంగాధరామాత్యుని తనయుఁడగు నారా

యణరాయఁడు ప్రతిష్ఠానపుర రాజగు విక్రమసేనరాజు చరితము నొక చంపువుగాను, సుధర్ముని కొడుకైన యాకాశవర్మ కథానాయకుఁడుగా నొక కథ కల్పించి శ్రీనివాస పండితుఁడు శ్రీనివాసచంపువుగాను రచియించిరి. ఇవి యెల్ల హృద్యములే యైనను గ్రంథబాహుళ్యము కారణముగా వ్యాపించలేదు. ఇట్లే —

శ్రీకృష్ణునిచరిత మాధారముగా నరసింహకవి కృష్ణభూషణము, నరసింహ సూరి కృష్ణవిలాసము, పేరు తెలియని యొక కవి కాళిందీముకుందము, విష్ణుచిత్త పుత్రి యగు గోదాదేవి కథతో వేదాధినాథమహాచార్యుఁడు గోదాపరిణయము, పేరు తెలియని యింకొకకవి యుషాపరిణయము, లోకనాథపుత్రుఁడు చక్రకవి ద్రౌపదీ పరిణయము, గంగాధరకవి మద్రకన్యాపరిణయము, కందుకూరినాగనాథసూరి మీనాక్షీకల్యాణము, అను చంపువులు వ్రాసిరి. ఇట్టి పరిణయచంపువులు పాంచాలీ స్వయంవరాదు లింకను గలవు. నాథముని రామానుజ వేదాంతదేశికాది మహాపురు షుల చరితములు చంపువులై పెక్కు కనఁబడును. తీర్థయాత్రల చరితములు కొన్ని తీర్థప్రబంధాది నామములఁ జంపువు లైనవి. ఒక్కొక యూరిలోని స్వామి నధికరించి వ్రాసిన చంపువు లనేకములు. ఇఁక వీని నిటుంచి, విశ్వగుణాదర్శ మును గూర్చి యించుక ప్రసంగింతము.

స్వకపోలకల్పితచంపుకావ్యములు లెక్కకు నాలుగైదు కనవచ్చినను విశ్వ గుణా దర్శమువలె సహృదయరంజకమై కీర్తి గాంచినది వేఱొకటి లేదు. మహా పండితుఁడు మహాకవియునై పదియేడవ శతాబ్దినడుమఁ గాంచీమండల మలంక రించిన వేంకటాధ్వరి వరదరాజాభ్యుదయము (కరిగిరిచంపువు) మొదలైనకృతు లనేకములు రచియించెను గాని, ఇతని యుత్తమయశస్సునకు విశ్వగుణాదర్శమే నిదాన మనవచ్చును. ఇందలి పద్య గద్య సంఖ్య ౧౨౦౨. కృశానువిశ్వావసునామక గంధర్వుల సంభాషణమునఁ బ్రపంచమందలి ప్రధానవస్తువుల గుణదోషములు విమ ర్శింపఁబడినవి. ప్రతి పదార్థమందును జివరకు గుణము సిద్ధాంతీకరింపఁబడును. దీనికి మధురసుబ్బాశాస్త్రి భావదర్పణ మను వ్యాఖ్య నిర్మించెను. ఇది యొక విమర్శ కావ్యము.

దీని ననుకరించి శ్రీశైలం అన్నయార్యుఁడు తత్త్వగుణాదర్శ మను చంపు వొకటి వ్రాసెను. ఇతఁడు జిజ్ఞాసాదర్పణ తత్త్వమార్తాండములు నిర్మించిన శ్రీని వాసాచార్యుని సోదరుఁడు, కోసలవేంకటరాజు నాస్థానపండితుఁడు. పదియేడవ శతాబ్ది కడపటివాఁడని తోఁచుచున్నది. శాంభవుఁడు తామసగుణముచేఁ దత్త్వము

తెలియ జాలఁడు, వైష్ణవుఁడు. సత్త్వగుణముచేఁ దెలియుచున్నాఁడు. అను నది యించలి విషయము.

వల్లీసహాయకవి యను నత్యర్వాచీనుఁడు గురుశంకర లఘుశంకర విజయాది గ్రంథము లవలోకించి శ్రీజగద్గురు శంకరాచార్యుల దిగ్విజయమును, ఆచార్యదిగ్విజయ మనుపేర నొక చంపువుగా నిర్మించెను. ఇందు, శివావతార పురుషుఁడైన శంకర భగవత్పాదుఁడు దుర్మతనిరాకరణము నద్వైత మతస్థాపనము గావించి భక్తలోకము రక్షింపఁ బూని, ఆనందగిరి పద్మగుప్త హస్తామలక చిద్విలాసళుద్ధానంద జ్ఞానకంద విష్ణుదర్శన బుద్ధి విష్ణుగుప్త సమిత్పాణిళుద్ధాకృతి వృద్ధవిరించి నామములు గల తొమ్మండుగురు శిష్యులను వెంటఁబెట్టుకొని దిగ్విజయయాత్ర బయలువెడలి మధ్యార్జునక్షేత్రము మొదలుగా, కాంచీనగరమువఱకుఁ గల యిరువదియైదు క్షేత్రములు తిరిగి పాంచరాత్ర వైఖానస భాగవత వైష్ణవ కాపాలిక బౌద్ధ జైనాది మత గురువుల నోడించి యాయాస్థలముల స్వమతము ప్రతిష్ఠించెనను విషయము హెచ్చుగా వర్ణింపఁబడినది.

ఇది, కావ్యనాటకాలంకారచ్ఛందో వ్యాకరణాది బహు
విధవిషయకపంచాశద్గ్రంథకర్తయైన మల్లాది
సూర్యనారాయణశాస్త్రి నిర్మించిన
లౌకిక వాఙ్మయ చరిత్రయందు
సప్తమాధ్యాయము

అ ష్ట మా ధ్యా యము

రూ ప క ము లు

సంస్కృతసారస్వతమునకు సారభూతమైన దృశ్యకావ్యము రూపక మనఁ బడును. విని యానందింపఁ దగినపురాణములకంటెను, చదివి సంతోషింపఁదగిన తక్కిన కావ్యములకంటెను, పండితపామర సాధారణముగా సామాజికు లందఱును నాట్యరంగమున నటు లభినయించు నాయికానాయకులయుదంతము చూచి యానందింపఁ దగిన దగుటచే రూపక ముత్తమోత్తమ మని పూర్వులు ప్రశంసించిరి. అది యట్టిద—

చ. కవిచతురాననప్రతిభఁ గల్పితమైన విచిత్రసృష్టికిం
దవిలినదేశకాలసురదానవమానవవృత్త మెల్ల ని
క్కువ మనునట్లుగా నెదుటఁ గూరిచి చూపఁబ చిత్తమున్ సుఖా
ర్ణవమున నోలలార్చుకృతిరాజము రూపకమే తలంపఁగన్.

దీనిని, నాటకము ప్రకరణము భాణము ప్రహసనము డిమము వ్యాయోగము సమవాకారము వీథి అంకము ఈహామృగము, అని ప్రధానముగాఁ బది విధములుగాను, నాటిక త్రోటకము గోష్ఠి సట్టకము నాట్యరాసకము ప్రస్థానము ఉల్లాప్యము కావ్యము ప్రేంఖణము రాసకము సల్లాపకము శ్రీగదితము శిల్పకము విలాసిక దుర్మల్లిక ప్రకరణిక హల్లీశము భాణిక, అని యప్రధానముగా నుప రూపకసంజ్ఞలఁ బదునెనిమిది విధములుగాను బూర్వులు విభజించిరి. డోంబి మొదలుగా నుపరూపకభేదము లింకను గొన్ని కనవచ్చునుగాని, వీనిలో నాటికను మాత్రము దశరూపకములతో సమానముగా నాదరించిరి. భరతముని ధనంజయాదు లెల్ల రూపకములలో దశవిధరూపకము లెక్కఁ డనుభావము ప్రకటించినను, వీనిలోఁ గొన్నిమాత్రమే యుత్తమకవులవాక్కుల కెక్కినవి. అందును, నాటకము సర్వవిధముల సకలసహృదయరంజకమై 'నాటకాన్తంహి సాహిత్యమ్-నాటకాన్తం కవిత్వమ్' అనురీతిని బహనరచనములకుఁ బరమావధియై తక్కినయన్నిటిని దిగఁ ద్రొక్కి తాను బైకి వచ్చినది. దానంజేసి ప్రపర్శింపఁబడున దేరూపక మైనను, నాటక మనియే వాడుక వచ్చినది.

ప్రపంచ మొక పెద్దనాట్యరంగమై కనవచ్చుచుండ నాట్యధర్మములు వాఙ్మయమున నెపు డుదయించిన వని యన్వేషింపఁ బనిలేదు. ఋగ్వేదమునందు, ఊర్వశీపురూరవులు అపాల వృషఁడు గోతముఁడు మొద లగువారికథ లనేకములు శృంగారవీరకరుణాదిరసోచంచితములై రూపకధర్మముల విలసిల్లుచున్న వనుట వాస్తవము. ఐతరేయబ్రాహ్మణములోని కవషునికథవంటికథ లేకాంకరూపకము లుగాఁ బ్రయోగింపఁ దగియున్నవి. చిన్నచిన్నమార్పులు గావించి యభినయింపఁ దగినఘట్టము లనేకములు రామాయణమహాభారతములందు గలవు. పాణిన్యాచార్యులు పేర్కొన్ననటసూత్రమునుబట్టి నాఁడు నటులు రూపకము లభినయించెడి యాచారము కల దని తెలియుచున్నది. ఇంత యేల? నాలుగువేదముల సారమే నాట్యవేద మన్నభరతమునికిఁ బూర్వమే నటులు నాట్యరంగమున రూపకములఁ బ్రదర్శించుట కల దనుట కతనినాట్యశాస్త్రమే సాక్షి యగుచున్నది. అయితే నేమి? ఆనాఁటిదృశ్యకావ్య మొకటియు నేఁడు లభింపకున్నది. కనిపించినంతలో భాసనాటకములే యీప్రకరణమునకు శ్రీకార మగుచున్నవి.

రూపకసారస్వతమున భాసునికృతు లెంత మొనటివో నేఁటి పాఠకలోకమున కంత కడపటి వైనవి. భాసుఁ డిరువదినాలుగు రూపకములు నిర్మించినవాఁ డని పూర్వకవిపండిత సంప్రదాయ మొకటి వచ్చుచున్నది. రాజశేఖరునివి గా నందందు కనవచ్చు ప్రాచీనకవి ప్రశంసాశ్లోకములు కొన్ని యతని కవివిమర్శనములోని వని కొంద ఱూహించుచున్నారు. ఆగ్రంథము కనఁబడదు గాని, ఈక్రిందిశ్లోక మతనిదిగా సుభాషితావళిలో నున్నది.

"భాసనాటకచక్రేఽపి చ్ఛేకైః క్షిప్తే పరీక్షితుమ్,
స్వప్నవాసవదత్తస్య దాహకో ఽభూ న్నపావకః"

భాసుఁడే ధావకుఁ డని విశ్వసించినయొక పూర్వకవీశ్వరుని చాటుశ్లోకములు రెండు పండిత సంప్రదాయమున నిట్లున్నవి.

"భాషాసు రమ్యా గైర్వాణీ, తస్యాం కావ్యం మనోహరమ్,
తత్రాపి రూపకం రమ్యం తత్ర భాసకవేః కృతిః,
ధావకాపరనా మాయం, భాసో భాసయతే జగత్,
తత్త్వే రి వాదిపురుష శ్చతుర్వింశతిరూపకైః"

వీటినిబట్టి భాసుఁ డిరువదినాలుగు రూపకములు రచియించి యుండె నన వచ్చునుగాని, అనంతశయన మహారాజులసమాదరణమున ముద్రితములైన యితని రూపకము లిప్పటికిఁ బదుమూఁడు మాత్రమే కనఁబడుచున్నవి. ఉదాత్తరాఘవ కిరణావళీనాటకము లితని వనెడిచాటు వొకటి కలదు గాని, ఆగ్రంథములు కన రామిం జేసి యందలిసత్యము నిగూఢ మగుచున్నది. శ్రీహర్షునిపేరఁ బ్రకటితము లైనరత్నావళీప్రియదర్శికానాగానందములకర్త భాసుఁడే యని రాజశేఖరుఁడు కవివిమర్శనములోఁ జెప్పినట్లు కొన్ని చాటుశ్లోకములు వ్యాపించినవి గాని[1] ఆశ్రీ హర్షుఁడు క్రీ. పూ. ౫౭ లోని శ్రీహర్షవిక్రమాదిత్యుఁ డన్నను, భాసుఁ డతనికి సమకాలికుఁడై యతనిసభలో నుండి యతనిపేరఁ బైరూపకములు మూఁడును రచియించి యుండు ననుట కవకాశ మెంతమాత్రము కనఁబడదు గావున నట్టి చాటువులు విశ్వసనీయములు కాఁజాలవు. అందుచే నితని రూపకము లిప్పటికిఁ బదమూఁడే యంద మన్న నిందును గొంత మతభేదము కలదు.

ప్రతిమ స్వప్నవాసవదత్త అవిమారకము చారుదత్తము ప్రతిజ్ఞాయౌగంధ రాయణము అభిషేకము, అనునాఱు నితనివి, బాలచరితము మధ్యమవ్యాయో గము పంచరాత్రము దూతవాక్యము దూతఘటోత్కచము కర్ణభారము ఊరు భంగము ననునేడు నితనివి కా వని కొందఱును, ఇవి యన్నియు నితనివే యని కొందఱు నందురు. ఈ రెండుపక్షముల యుక్తులు పరామర్శింపఁగా, ఒక దానిలోని శ్లోకమో వాక్యమో భావమో మఱియొకదానిలోఁ గనవచ్చుట యనెడి యాంతరప్రమాణమునుబట్టి, ఈనాటకము లన్నియుఁ బ్రకటించిన శ్రీగణ పతిశాస్త్రిగారును, ప్రతిమానాటకము ప్రకటించిన శ్రీపరంజపేగారును జెప్పిన ట్లీపదుమూఁడురూపకము లితని వని విశ్వసించుటయే యిప్పటికి సముచిత మని తోఁచుచున్నది. ఈరూపకము లన్నిటిని దెలుఁగువచనమున రచియించిననాఁటి నాయభిప్రాయముగూడ నిదియే. ఇది యిప్పటి కొకవిధముగా సిద్ధాంత మైనను "ఈరూపకములు భాసుఁ డనుప్రాచీనకవి రచియించినవి కావు. లభించిన వ్రాఁత

---

1. ఆదౌ భాసేన రచితా నాటికా ప్రియదర్శికా,
నిరీర్ష్యస్య రసజ్ఞ స్య కస్య న ప్రియదర్శనా,
తస్య రత్నావళీ నూనం రత్నమా లేవ రాజతే,
దశరూపకకామిన్యా వక్ష స్యత్య న్తశోభనా,
నాగానన్దం సమాలోక్య యస్య శ్రీహర్ష విక్రమః.
అమందానందభరిత స్స్వాసభ్య మకరో త్కవిమ్,

పుస్తకము లం దెందును భాసునిపేరు కనఁబడలేదు. అందుచే వీనిని భాసుని కారోపించుట యుక్తియుక్తము కాదు" అనెడి యేకదేశిమతమును గూడ నీసందర్భమున స్మరింపవలసియున్నది.

కాళిదాసాది మహాకవులు కొందఱు తమ కావ్యముల మొదటఁగాని తుదను గాని తమకర్తృత్వమును దెల్పుశ్లోక మొకటియుఁ జేర్చుకొని యుండలేదు. 'ఇతి శ్రీకాళిదాసకృతౌ' ఇత్యాదిగా వారివారికృతులఁ గనవచ్చుగద్యములు పాఠక సంప్రదాయమును బట్టి లేఖకులు చేర్చిన వని వాని వైవిధ్యమే చెప్పుచున్నది. నేను జూచిన శాకుంతలనాటకము వ్రాఁతప్రతులు కొన్నిట 'ఇతిశ్రీకాళిదాసకృతౌ' అను మాటయే లేదు. ఇట్లే మఱికొందఱి కావ్యముల లిఖితపుస్తకములందును గద్యలలోఁ గవిపేరు కనఁబడదు. అంతమాత్రమున శాకుంతలాదులు కాళిదాసాదికృతములు కా వనఁదగునా ? ఇంతకును, భాసుఁడా, రెండువేలయేళ్ళ క్రిందటివాఁడు, ఉత్తర హిందూదేశమువాఁడు. శ్రీగణపతిశాస్త్రిగారి ప్రథమముద్రణమునకు దొరకిన స్వప్నవాసవదత్తాదిరూపకముల వ్రాఁతప్రతులా, మూఁడువందలయేండ్లనాఁటివి, దక్షిణతిరువాన్కూరుదేశములోనివి. కాలమునఁ గాని దేశమునఁ గాని యెంత యంతర మున్నదో చూడుఁడు. ఈవ్రాఁతపుస్తకములకు మాతృక లైనలిఖిత గ్రంథము లేదేశములోనివో యెప్పటివో యెన్నవసారి వ్రాయఁబడినవో ! గద్యలలో భాసుని పే రెప్పుడు జాఱిపోయినదో! కావున వ్రాఁతపుస్తకములలోనిగద్యలలో భాసునిపేరు కనఁబడలే దన్న కారణమునుబట్టి యీరూపకములు భాసునివి కావనుట సముచితముకాదు. అది గాక, ఇవి యితని వనుట కితరము లైనప్రబల ప్రమాణములు లభించుచుండ నీయాక్షేప మెట్లు గ్రాహ్యమగును ?

బాణభట్టు హర్ష చరితావతారికలో—

"సూత్రధారకృతారంభై ర్నాటకై ర్బహుభూమికైః
సప్తాకై ర్యశో లేభే భాసో దేవకులై రివ"

అనుచు భాసకవిని, అతనికృతులను బొగడియున్నాఁడు. పేళ్లు చెప్పక పోయినను, సూత్రధారకృతారంభాదిలక్షణములతోడి యానాటకములు స్వప్నవాసవదత్తము లనుట విదితము. రాజశేఖరకవిభాసనాటకచక్రమును స్వప్నవాసవదత్తను బేర్కొన్నవాఁ డని యింతకుమున్నే చదివియున్నాము. క్రీ. పన్నెండవ శతాబ్దిలోని హేమచంద్రునిశిష్యు లగురామచంద్ర గుణచంద్రులు తమనాట్యదర్పణమున—

"యథా భాసకృతే స్వప్నవాసవదత్తే శేఫాలికాశిలాతల మవలోక్య వత్స రాజః" అనువాక్యమెత్తి—

"పాదాక్రాన్తాని పుష్పాణి సోష్మ చేదం శిలాతలమ్
నూనం కాచి ది హాసీనా మాం దృష్ట్వా సహసా గతా"

అనుశ్లోక ముదాహరించియున్నారు. ఈశ్లోకము ముద్రిత మైనస్వప్న వాసవదత్తలో గనరానిమాట నిజ మైనను, రామచంద్రగుణచంద్రులు చూచిన ప్రతిలో నిది యున్న దని వారిమాటనుబట్టి నమ్మక తప్పదు. భోజదేవుడు శృంగారప్రకాశమందును, శారదాతనయుడు భావప్రకాశమందును, అభినవగుప్తుడు నాట్యశాస్త్రధ్వన్యాలోక వ్యాఖ్యలందును, సర్వానందు డమరకోశ వ్యాఖ్యయందును, సాగరనంది నాట్యలక్షణరత్నకోశమందును, స్వప్నవాసవదత్తను బేర్కొనియున్నారు. కాళిదాసవాక్పతిజయదేవాదులు భాసకవిని బేర్కొనియున్నారు. దండిభామహవామనులు తమయాలంకారికకృతులందు భాసునిపేరును, కావ్యము పేరును, చెప్పకయే కొన్నిశ్లోకము లుదాహరించియున్నారు. ఆ శ్లోకములు భాస కృతులలో గనవచ్చుచున్నవి.

దండి కావ్యాదర్శములో నుదాహరించిన—లిమ్పతీవతమోఽఙ్గాని వర్షతీ వాఞ్జనం నభః—అనుమాటలు బాలచరితచారుదత్తములు రెంట నున్నవి.

భామహుడు తనకావ్యాలంకారమున న్యాయవిరోధమున కుదాహరించిన వత్సరాజవృత్తాంతమును సాలంకాయననేత్యక మైనకపటగజవృత్తాంతమును సరిగా బ్రతిజ్ఞాయౌగంధరాయణమున గనబడుచున్నవి.

వామనుడు కావ్యాలంకారసూత్రవృత్తిలో నుదాహరించిన—

"యోభర్తృపిణ్డస్యకృతే న యుధ్యేత్"

అనునది ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని 'సవంశరావ' మిత్యాదిశ్లోకము చతుర్థపాదముగా నున్నది[1]. మఱియు—

---

1. ఈశ్లోకము కౌటిల్యార్థశాస్త్రము దశమాధికరణమునగూడ నున్నది.

యాసాం బలి ర్భవతి మద్గృహదేహళీనాం,
హంసై శ్చ సారసగణై శ్చ విబుద్ధపూర్వాః,
తా స్వేవ పూర్వబలిరూఢయవాఙ్కురాసు
బీజాఞ్జలిః పతతి కీటముఖావలీఢః"

అనుశ్లోకము చారుదత్తములో నున్నది. ఈశ్లోకమే దరిద్రచారుదత్తము లోనిదిగా నభినవగుప్తనినాట్యశాస్త్రవ్యాఖ్యలో నుదాహరింపఁబడినది. మఱియు, స్వప్నవాసవదత్తచతుర్థాంకములోని—

"శరచ్ఛాఙ్కగౌరేణ వాతావిద్ధేన భామిని !
కుశపుష్పలవే నేదం సాశ్రుపాతం ముఖం మమ"

అనుశ్లోకము రెండుపదములమార్పుతో వామనుని కావ్యాలంకారసూత్ర వృత్తిచతుర్థాధికరణమున వ్యాజోక్తి కుదాహరింపఁబడినది. ఇంక నిట్టి వెన్నేని యుదాహరణములు కలవు [1]. పైని జూపినవానినిబట్టి బాలచరిత చారుదత్త ప్రతిజ్ఞాయౌగంధరాయణ స్వప్నవాసవదత్త రూపకములు నాలుగును దప్పక భాసకృతము లనుట విశ్వసనీయము కాకపోదు కావున, అన్యోన్యాంతరసంబంధమునుబట్టి తక్కిన తొమ్మిదిగూడ వీనివలెనే భాసనిర్మితము లని నిరాక్షేపముగా భావింప వచ్చును. ఇది, స్వప్నవాసవదత్తాదులకర్తృత్వమునుగూర్చి ప్రాచ్యపాశ్చాత్యవిమర్శకు లనేకులు చర్చించి యావిష్కరించిన యభిప్రాయముల సారాంశమే కావున నిందు వారివారిచర్చ లెత్తి విమర్శించుట యనావశ్యకము. "ప్రథితయశసాం భాససౌమిల్లకవిపుత్రాదీనాం ప్రబన్ధా నతిక్రమ్య వర్తమానకవేః కాళిదాసస్య కృతౌ కథం పరిషదో బహుమానః" అనుమాలవికాగ్నిమిత్రప్రస్తావనావాక్యమును బట్టి కాళిదాసుకంటె భాసుఁడధమ పక్షమేఁబదియేండ్లయినఁ బూర్వుఁడైయుండు ననుట స్పష్టమేకాని, ప్రాచీనసంప్రదాయమువారు కాళిదాసును క్రీస్తుశకారంభమున కవతలను నవీనసంప్రదాయమువా రివతలను జేర్చుటచే నితనికాలము గూడ నటునిటుఁ గదలుచున్నది. కాళిదాసు కాలమునుగూర్చి యెంపఱో యెన్ని విధములనో చర్చించి తమతమ యాశయములను బ్రకటించియున్నారు. ఇపుడాచెడఁదయంతయుఁ ద్రవ్వుట యనావశ్యకము. కాళిదాస కాలవిషయకమతముల నన్నిటిని బరామర్శించిన నేఁటివిమర్శకు లనేకులు కాళిదాసు క్రీస్తుశకారంభమునకుఁ బూర్వ

---

1. చూ. శివరామమహాదేవపరంజపేగారి ప్రతిమానాటక పీఠిక.

పువాఁ డన్ననిశ్చయమునకు వచ్చుచున్నారు. కీతుపండితునివంటి పాశ్చాత్య లౌకరిద్ద ఱింకను గాళిదాసుని బరుని గావింప, 'అశ్వఘోషుని బుద్ధచరిత్రలోని వర్ణనలను గాళిదాసు రఘువంశమున ననుకరించె' ననుటవంటినిస్సారహేతువులను గూడఁజూపుచున్నారు గాని యిఁక నట్టివాదమునకు స్వస్తి చెప్పవచ్చును. ఉభయపక్షవాదములు [1] పరిశీలించినవారికిఁ గాళిదాసు క్రీ. పూ. ౫౭ లోనివాఁడు, లేక మొదటి శతాబ్దిలోనివాఁడు, అనెడివిశ్వాసము కలుగకపోదు. దీని నీక్రిందివిషయముగూడ మిక్కిలి బలపఱుచుచున్నది.

అల్లాబాదునగరమునకు దగ్గఱగా నున్నభీతనామకగ్రామమున మార్షలు పండితుఁడు గుండ్రనిలోహపురేకులు కొన్ని పంపాదించెను. అందు, దుష్యంతుఁడు సారంగమును దఱుముట దానిని జంప వద్దని యిద్దఱుమునులు నివారించుట శకుంతల మొక్కలకు నీళ్ళు పోయుచుండుట, అనెడి శాకుంతల ప్రథమాంకకథ చెక్కఁబడియున్న దఁట. ఆ రేకులు క్రీ. పూ. ౧౮౫–౭౩ నడుమఁ బాలకులుగా నున్న సంగరాజులకాలమునకు సంబంధించిన వని పరిశోధకు లూహించుచున్నారు [2]. మఱియు, మాలవికాగ్నిమిత్రము తుద నున్న–

"ఆశాస్య మీతివిగమప్రభృతి ప్రజానాం
సంపత్స్యతే నభలు గోప్తరి నాగ్నిమిత్రే"

అనెడి భరతవాక్యమునుబట్టి యగ్నిమిత్రునికి సమకాలికుఁడై కాళిదాసతని వినోదము నిమిత్తమానాటకము రచియించినట్లు తెలియుచున్నది. దాని వ్యాఖ్యాతయైన కాటయవేమ భూపాలుఁడు గూడ "సర్వనాటక ప్రయోగాస్తే భరతేన సర్వకాలసాధారణే, ఆశీర్వచనే కర్తవ్యే సతి, అత్ర ప్రజానా మాశాస్యసిద్ధిం ప్రతిగోప్తరగ్ని మిత్రస్య కథనం తత్కాలరాజోపలక్షణ మితి మన్తవ్యమ్" అనుచు, ఆ కాలమందలి రాజైన యగ్ని మిత్రుని బ్రశంసించుటకే కాళిదాసు పై భరతవాక్యము గూర్చినట్లు చెప్పియున్నాఁడు. పుష్య (ష్ప) మిత్రునికొడుకైన యీయగ్నిమిత్రుఁడు తండ్రికిఁ బ్రతినిధియై దశార్ణ దేశరాజధానియైన విదిశాపురమునఁ గొంతకాలమున్నవాఁడు. మౌర్యరాజైన జయద్రథునిఁ జంపి యతని సింహాసన మాక్రమించిన మహాసేనానియగు పుష్యమిత్రుఁడు సంగరాజ్యస్థాపకుఁ డనియు [3] అతఁ డశ్వమేధము

---

1. 2. చూ. రమేశమోహన్ బోసుగారి శాకుంతల పీఠిక.

3. పుష్యమిత్రస్తు సేనానీ రుద్ధృత్యవై జయద్రథం, కారయిష్యతి వై రాజ్యం సమాష్టిం సవైవతు. వాయుపు. ఉత్త. ౫7 అధ్యా.

చేయుచు గుప్తమును రక్షింప దనపౌత్రుడైన వసుమిత్రుని నియమించె ననియు దేశచరిత్రము చెప్పుచున్నది, దీనినిబట్టి, అగ్నిమిత్ర సమకాలికుడైన కాళిదాసు, ప్రాచీనసంప్రదాయమువారు నిర్ణయించినట్లు క్రీ. పూ. ౫౭, లేక ప్రథమ శతాబ్దిలో నుండెనన్న విషయము స్థిరపడుచున్నది గావున, అతనికి పూర్వు డైన భాసుడు క్రీ. పూ. రెండవశతాబ్ది మొదటివాడై యుండు ననెడిమతము విశ్వసనీయము కాదగలదు. ఇక నీసందర్భమున నవీనసంప్రదాయమువారి యొక హేతువును మాత్రము పరామర్శింపవలసి యున్నది.

భాసుని రూపకములలో, ప్రతిజ్ఞాయౌగంధరాయణాదులు కొన్నిట – రాజ సింహః ప్రశాస్తు నః–అనియు, ప్రతిమాదులు కొన్నిట-రాజా భూమిం ప్రశాస్తునః, గాం పాతునో నరపతిః – అనియు, మధ్యమవ్యాయోగాదులు కొన్నిట – తథాప్రభు ర్మో భగవా నుపేన్ద్రః – అనియు, భరతవాక్యములు వివిధముగా నున్నవి. ఇందు కడపటిది శ్రీకృష్ణపరము. తక్కిన రాజాదిశబ్దములు భూపాలపరములు. ఈవాక్య ములు "స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయ్యేన మార్గేణ మహిం మహీశాః" అను దానివంటి స్వస్తివచనము లనియు, రాజనరపతి శబ్దములవంటి రాజసింహ శబ్దములోని సింహపదము శ్రేష్ఠవాచక మనియు స్పష్టమగుచుండ రాజసింహ శబ్దమును, క్రీ. రెండవశతాబ్దితుదనున్న క్షత్రపరుద్రసింహునికి సమన్వయింప జూచుట సాహస మనక తప్పదు[1]. అందుచే నేవిధమున జూచినను భాసుడు పూర్వోక్తకాలమున నుండె ననుటయే యిప్పటికి యుక్తమగు చున్నది.

ఇతడు లోకజ్ఞుడైన మహాకవి, ప్రతిభామూర్తి, స్వతంత్రుడు. ఇతనిరూపక రచనవిధాన మపూర్వము, లోకములోని యితర రూపకములందు మంగళాచరణ రూపనాంది యొనరించి యొకసూత్రధారుడు వెడలిన పిదప మఱియొక సూత్ర ధారుడు ప్రవేశించి ప్రస్తావన జరుపుట కనవచ్చును. ఇతని రూపకములలో నట్టి నాంది కనబడదు. "నాన్ద్యన్తే తతః ప్రవిశతి సూత్రధారః" అను వాక్యముతో రూపక మారంభమగును. దీనినే బాణుడు సూత్రధారకృతారంభ మని ప్రశంసించి నాడు. మఱియు వీనిలో ప్రస్తావనకు బదులు స్థాపన యను మాట యున్నది. అదియైన నే బెడద లేకుండ రెండుమాటలతో ముగియును. ఇది యొక విశేషము. ఇక నంకము లందుమా దీర్ఘములు గాని సుదీర్ఘసంభాషణము గాని వర్ణనలు గాని విసుగు పుట్టించునవి కాకుండుటచే కథ రంగస్థలమునం బరుగెత్తు చున్న ట్లుండును. ఇది యిట్లుండ, కథాపాత్రములనుబట్టి యితని కామాయణ

---

1. చూ. Keith's Sanskrit Drama, P. 94.

NARLA MEMORIAL LIBRARY D. P. E. I. Acc. No.

భారత రూపకములు ప్రఖ్యాత వృత్తము లని తోఁచునుగాని, నిజముగా నవి మిశ్ర వృత్తములే. అందు, ప్రతిమానాటకములోని దశరథాది ప్రతిమాకల్పన మీ కవి కల్పనాచాతుర్యమునకు నిరుపమానమైన యుదాహరణము. నిజముగా దీనిని జూచియే యుత్తరరామచరిత్రనాటకమునఁ జిత్రప్రదర్శన కల్పనము వెలసిన దనుట సాహసము కాదు. ప్రతిమలోని తరువాతికథ యైనను గుడ్డిగా రామాయణము వెంటఁ బడక యితని స్వాతంత్ర్యమునకు నిదర్శన మగుచున్నది. ఇతని భారతరూపకము లలోఁ బెద్దది పంచరాత్రము. అంచలి యితివృత్తము భారతకథ కడ్డము తిరిగి యుద్ధ మక్కఱ లేకుండ దుర్యోధనునిచేఁ బాండవుల కర్ధరాజ్య మిప్పించినది. మధ్యమవ్యాయోగము చూచుటకుఁ జిన్నదై నను గుణమునఁ బెద్దది. అంచలి వృత్త మంతయుఁ గల్పితమే. అందలి యెల్ల పాత్రములు నౌచిత్యమునఁ దీర్చి దిద్దినట్లున్నవి. అవియే యననేల? ఇతని రూపకములలోని పాత్రములలో నొకటియైన నెట్టియవస్థయం దైన నౌచిత్యము నతిక్రమించినట్లు కనఁబడదు. హరివంశ కథను గ్రహించిన బాలచరితము శ్రీకృష్ణుని తత్త్వము చక్కఁగ నుపదేశించుచు నంద బాలచరితము గాక నిజమైన దివ్యబాల చరితమైనది. ఇఁక బృహత్కథ ననుసరిం చిన ప్రతిజ్ఞాయౌగంధరాయణస్వప్న వాసవదత్తలు రెండును సర్వవిధముల రస వంతములు. అందును, పూర్వమహాకవిలాక్షణికు లందఱిమెప్పు గాంచినవాసవద త్త సకలనాటక శిరోభూషణ మనుట కెవరును వెనుదీయరు. లక్షణగ్రంథములు రస స్వరూపమును వినిపించినవి గాని చూపించలేదు. స్వప్నవాసవదత్తయో రస మిట్టి దని ప్రత్యక్షముగాఁ జూపించి చెప్పినది. ఇదే యించలి మహావిశేషము. ఇది యిట్టిది గనుకనే "స్వప్నవాసవదత్తస్య దాహకో ఽభూ న్నపావకః" అని రాజశేఖరుఁడు దీనిమహిమ నావిష్కరించియున్నాఁడు.

నిద్రించుచున్న వత్సరాజు స్వప్నములో వాసవదత్తను జూచి పలుకరించుట, సత్యవాసవదత్త యతని ప్రశ్నలకు బదు లిచ్చుట, రాజు మెలఁకువ వచ్చి లేచి చూచునంతలో వాసవదత్త యదృశ్యురా లగుట, యనుచిన్నకథాభాగములనుబట్టి దీనికి స్వప్నవాసవదత్త మనుపేరు వచ్చినది. ఈకల్పనమునకు రెండు ప్రయోజన ములు; ఒకటి, వాసవదత్త దగ్ధురాలు కాలేదు. జీవించియున్న దనెడియాశ వత్సరాజుమనసునందు కనఁబడీ కనఁబడ నట్లంకురించుట. రెండవది, తాను మృతి చెందినట్లు తెలిసినపిదపఁ గూడఁ దనమీఁద భర్తకు యథాపూర్వముగా ననురాగ మున్న దని వాసవదత్త తెలిసికొనుట. ఇఁక నీచిన్నభాగమును బెద్దప్రయోజన ముతోఁ బ్రధానకథామధ్యమున నతుకుట యందుమా, అది భాసుని ప్రతిభాచాతు ర్యమున కాద్యనిదర్శన మనఁదగియున్నది. ఇఁకనో, వత్సరా జే యవస్థయం దైన

నొక నిమిషమేని వాసవదత్తను మఱచిపోలేదు. అట్లని పద్మావతిని మనసారఁ బ్రేమింకపోలేదు. వాసవదత్త, తనభర్త పద్మావతిని బెండ్లాడినందు కీర్ష్యపడలేదు. అట్లని తనమగనికిఁ దనమీఁదిప్రేమ సన్నగిల్లుచుండెనేమో యని యెడనెడ నను మానించుచు నందలి నిజము తెలిసికొనుచుండక పోలేదు. పద్మావతి, వాసవదత్త సుగుణసంపద తెలిసి యామెను సగౌరవముగా స్మరింపకపోలేదు. అట్లని తనభర్త వాసవదత్తమీఁదనే దృష్టిపెట్టుకొని యున్నాఁడేమో యని నడుమనడుమ సందేహించుచుండక పోలేదు. ఈరీతిగా నీమూఁడు పాత్రముల నెట్టివిరోధము లేకుండ నాద్యంత మొక్కరీతి నత్యుచితముగా రసానుగుణము గాఁ బోషించుట యనునేర్పు భాసునికే చెల్లు నన్న ననవచ్చును. సెబాసు ! భాసా ! నీజన్మము ధన్యము. నీయీ నాటకము భాష కెపుడును నూతనాలంకారము.

ఇతని కల్పితరూపకములు రెండు. అం దవిమారకములోని యద్భుతరసము ప్రధానమైన శృంగారముతోఁ జక్కఁగాఁ గలియుట యెంతయు హృద్యము. అది నాటకముగాఁ గాక, ఆఖ్యాయికగాఁ గూడఁ జదువఁ జవు లొలుకుచుండును. దాని వలెనే హృదయంగమ మైన చారుదత్తము సాంఘికరూపకముల కాద్యోదాహరణ మనఁదగియున్నది. భాసుఁ డిందలి సామాన్యనాయిక యైనవసంతసేన నుత్తమరాజ కన్య నట్లు సౌశీల్యమునఁ బోషించి భావప్రపంచమునకు వన్నెదెచ్చెననుట సత్యము. 'సతి కుడ్యే చిత్ర' మనునట్లు శూద్రకుఁడు దీనినే యలంకరించి మృచ్ఛకటికముఁ జేసెను గాని, అం దతనియుపజ్ఞ యేమియు లేదు. ఐనను, దానివద్ద నిది యంత మనోహరము కాని మాట వాస్తవము. అది సహజమేకదా ! పెరిఁగి పెద్దదైన కన్నకూఁతురిదగ్గఱఁ దల్లి యంత యందముగాఁ గనఁబడునా ?

భాషచేతను శైలిచేతను గూడ భాసునికవిత్వము మృదుమధురము. ఇతని భావములే కాదు, వర్ణనలుగూడ మహాకవికాళిదా సంతటివాఁ డనువరింపఁ గుతూహలము పుట్టించునంతటిమనోజ్ఞములు. ఇతనియభిషేక బాలచరిత స్వప్నవాసవదత్తావిమారకాదులలోని కొన్నిశ్లోకములవంటిశ్లోకములు కాళిదాసు శాకుంతల మాలవికాగ్నిమిత్రములందును, ఇతని చారుదత్తములోని పెక్కుమాటలు శ్లోకములు కొంచె మెచ్చుతక్కువగా నట్లే మృచ్ఛకటికములోను, గనవచ్చుచున్నవి[1]. అభిషేకములోని—

---

1. చూ. స్వప్నవాసవదత్తపీఠిక. చూ. ఆరూపకములు.

"యస్యాం న పి్రయమండనాపి మహిషీ దేవస్య మన్దోదరీ,
స్నేహా ల్లమ్బతి పల్లవా న్నచపునర్వీజ న్తియస్యాంభయాత్" అనునది
"నాదత్తే ప్రియమండనాపి భవతాం స్నేహేన యాపల్లవమ్"

అనురీతిని శాకుంతలనాటకమున, జతుర్థాంకమునం దున్నది. చారుదత్తము లోని "యాసాం బలి ర్భవతి–మార్జారః ప్లవనే–విషాదప్ర స్తసర్వాఙ్గీ–" ఇత్యాది శ్లోకములు కొన్నిపదములమార్పుతో నిట్లే మృచ్ఛకటికమున, గనవచ్చును. కౌటిల్యార్థశాస్త్రప్రథమాధికారమున, బ్రక్షి ప్తము లైనసైనిక ప్రోత్సాహపరము లగునీక్రింది రెండుశ్లోకములు భాసుని వగుట సత్యమే కాని, వీనిలో రెండవది మాత్రము ప్రతిజ్ఞాచతుర్థాంకమున నున్నది. మొదటి దితని రూపకములలో నెందును గనరాకున్నది. ఎపుడు జాటిపోయినదో!

"యాన్ యజ్ఞసంస్థి స్తపసాచవిప్రాః,స్వర్గైషిణఃపాత్రచయైశ్చయా న్తి,
క్షణేన తా నప్యతియా న్తినిరాకాః, ప్రాణాన్ సుయుద్ధేషు పరిత్యజ న్తః"
"నవం శరావం సలిలస్యపూర్ణం,సుసంస్కృతందర్భకృతో త్తరీయమ్,
త త్తస్య మాభూ న్నరకం చ గచ్ఛేత్, యోభ ర్తృపిణ్డస్య కృతే న యు
ధ్యేత్"

కాళిదాసుముందు గుణాఢ్యుని. అతనిముందు భామహుని. అతనిముందు కౌటి ల్యుని, అతనిముందు భాసుని, పెట్టిన గణపతిశాస్త్రిగారు, పై వానిలో రెండవశ్లోకము భాసుని దనుట యు క్తమే కాని, దీనిని గౌటిల్యుడే ప్రతిజ్ఞనుండి సంగ్రహించుకొనె ననుటమాత్రము సముచితము కాదు. దీనివలె సందర్భోచితమైన మొదటిశ్లోకము గూడ భాసునిదేయగుట సత్యమైనను, అది యితని రూపకములలో నిపుడు గనరాక పోవుట విచార్యము. నిజముగా నిది పి్రతిజ్ఞాయౌగంధరాయణములో రెండవ దాని ముందే యుండియుండును[1]. తరువాత—

జగమెఱిగిన బ్రాహ్మణుడగు కాళిదాసు రూపకములు, సంస్కృతమునందే కాదు, సకల భాషలందును బ్రశ స్తి గాంచినకొలది రూపకములలో నగ్రస్థాన మధి ష్ఠించినదియు నాటక మన్నంతనే నోటికి వచ్చునదియు నితని శాకుంతలము. కథా పాత్రరసములు మూడును సమముగా నౌచిత్యపారము గాంచుట యనువిశేషము

---

1. ఈ విషయమున 167, 168 పుటలు చూడనగును.

చూడవలెనంటే యది యిందు గనఁదగును. తనకు ముం దున్న భాససౌమిల్లాదుల రూపకముల నతిక్రమించి చక్కఁగా నుండవలె ననునిగీషతో రచియించిన యితని జగదేకపూజ్యమైన ప్రతిభ కిది యాకరము, పాశ్చాత్య పండితలోకమునఁ గూడ సెబా సనిపించుకొన్న కవితాభద్రపీఠము. దీనిని వర్ణించుట కాఁగడాతో సూర్యుని జూపుట. ఇది విఖ్యాతవృత్తమైనను, అంగుళీయకాభిజ్ఞాన మునిశాపాదికల్పనమున మిశ్రమై యభిజ్ఞానశాకుంతల మైనది. ఈకల్పనము పాత్రశీలము పోషింపసాధనమై కథకు మెఱుఁగు తెచ్చినది. ఈనాటక మాకాలమునఁ బ్రదర్శనరమ్యమై లోకము నాకర్షించిన దనుట కీందలి కథ ప్రతిమారూపమునఁ వెలయుటయే నిదర్శనము,

ఇతని మూఁడు రూపకములందును బ్రధానరసము శృంగారము. ముగ్గురును దక్షిణనాయకులు. ఐనను, రసనాయకపోషణవిధానము వేఱు. మాలవిక నాయకుని పట్టమహిషి కధీనయైనవిదర్భ రాజకన్య. ఊర్వశి దేవర్షి సంజాతయైన యప్సరస. శకుంతల యప్సరస్సంజాతయైన రాజర్షికన్య; బ్రహ్మర్షిపోషిత, అందుచే నాయికా సంవిధానమును వేఱు. మాలవికాగ్ని మిత్రములోని శృంగారము ప్రచ్ఛన్నమై, అయోగరూపమునఁ దహతహలాడి, సంభోగమైనది. విక్రమోర్వశీయ శృంగార మభిలాషాద్యున్మాదాంతములైన యవస్థలఁ బరిణమించి సంభోగ మైనది. శాకుంతల శృంగారమో, ప్రసన్నమై సంభోగరూపమున వెలసి పిదప వియోగమై తరువాత సంయోగ మైనది. వీనిలోని మూఁడు విధములైన యనురాగము స్వాభావిక మైనను మొదటిది తామసము, రెండవది రాజసము, మూఁడవది సాత్త్వికము. ఇదియే యీమూఁడింటిలో శాకుంతలము కడపట రచియింపఁబడిన దని తెలుపఁగలదు.

ఆనాఁడు భరతనాట్య శాస్త్రము వ్యాపించుచున్నను భాసుఁడు దాని ననుసరింపక యథేచ్ఛముగా యుద్ధమును మరణమునుగూడ రంగస్థలమునఁ జూపియున్నాఁడు. ఇందుకు బాలచరితములోని మల్లయుద్ధము చాణూరముష్టిక కంసుల మృతియు, ఊరుభంగములోని గదాయుద్ధము దుర్యోధన పతనమరణములు నుదాహరణములు. మఱియుఁ బ్రతిమా నాటకములోని సీతాపాత్రము నారచీర ధరించుటయు రంగస్థలమున జరిగినదే. ఇట్టి రూపకలక్షణాతిక్రమణము భాసుని రూపకముల సర్వత్ర కనఁబడును. కాళిదా సంతగా లక్షణము నతిక్రమింపకున్నను స్వాతంత్ర్యము చూపకపోలేదు. ఇతని రూపకములలో సంగ్రామసంహారముల ప్రసక్తి లేకపోయినది గాని. ఉండిన నెట్లు చూపియుండునో! ఇతడు నాందిని బాటించెను గాని నాందీపద నియమమును బాటించలేదు. ఎట్లయిన సర్దుకొనుట కనుకూలముగానున్న "అర్థత శ్శబ్దత శ్చాపి మనా క్కావ్యార్థసూచనమ్" అను లక్షణమును

బట్టి వాఖ్యాత లెట్లో కష్టపడి యొక్కలాగిరి కాని, యితఁడు కావ్యార్థ సూచనము నుద్దేశించి నాందీశ్లోకములు నిర్మించినట్లు సూచన యెట్టిదియుఁ గనరాదు. పుష్య మిత్ర వంశవర్ణనము వాయు పురాణమునఁ దరువాతఁ జేరిన దగుటచేఁ గాళిదాసు నాఁటి కిది ప్రఖ్యాతము కాదు. మాలవికా వృత్తాంతమం దేదయినఁ గొంత కల్పన ముండునేమో కాని, నాయకుఁడైన యగ్నిమిత్రుఁడు కవినాఁటి పాలకుఁడు కావున నిది యుత్పాద్యమును గాదు. అందుచే నాటకము ప్రఖ్యాత వృత్తమో మిశ్ర వృత్తమో కావలె నన్న నియమమును మాలవికాగ్ని మిత్రి మతిక్రమించె ననుట స్పష్టము. విక్రమోర్వశీయములోని యితివృత్తము ఋగ్వేదాది ప్రఖ్యాతమే కాని యిది నాటకము కాదు, త్రోటకము. కథ దివ్యమానుష సంశ్రయ మగుటయు, చెప్పిన ట్లంకము లుండుటయు లక్షణమునకు సరిపడుచున్నవి కాని, 'ప్రత్యఙ్కం సవిదూషక' మ్మను లక్షణమునకు మాత్రమిది సరిపడదు. "ఇది ప్రాయో ఽభిప్రాయము. ఏదోయొక యంకమున విదూషకుఁడు లేకపోయినను దప్పుకాదు" అనుచు వ్యాఖ్యాతలు సవరించినను, ఇది లక్షణాత్రికమణమే. పాణినీయ విరుద్ధప్రయోగము లను భాసునివలె నితఁ డెక్కువగా నుపయోగించక పోయినను, కొలఁదిగా వాడక పోలేదు, ఇట్టి వాటినిబట్టి నిరంకుశులైన మహాకవులు వస్తుపాత్ర రసపోషణమునన్నే శ్రద్ధవహింతురు గాని, తూ చా తప్పకుండ లక్షణముల మీఁదనే దృష్టి పెట్టరని తెలియనయ్యెఁ.

ప్రకృతి సౌందర్యవర్ణనము భాసుని రూపకములలోఁ గూడఁ బెక్కుచోట్లఁ గనవచ్చునుగాని, అది కాళిదాసు సొమ్మని లోకమున వాడుక వచ్చినది. ప్రతిమా నాటకమున–సీత, నే నీ నారచీర కట్టుకొన్న బాగుండునా యని యడుగ, 'సర్వ శోభనీయం సురూపం నామ'అని చేటికయైన యవదాతిక బదులు చెప్పినది. అనఁగా, చక్కని రూపమున కేది యైనను శోభ కలిగించునని భావము. ఇట్లే. నారచీర దాల్చిన శకుంతలను జూచి మెచ్చుకొన్న దుష్యంతుఁ డనియున్నాఁడు. ఈక్రింది శ్లోకము నాల్గవపాదమున నీభావ మర్థాంతరన్యాసములోఁ జక్కఁగా నిమిడి యున్నది.

"సరసిజ మనువిద్ధం శైవలే నాపి రమ్యం,
మలిన మపి హిమాంశో ర్లక్ష్మ లక్ష్మీం తనోతి,
ఇయ మధికమనోజ్ఞా వల్కలే నాపి తన్వీ,
కి మివహి మధురాణాం మణ్డనం నాకృతీనామ్."

పైనాల్గవ పాదమందలి 'రమ్యము లగునట్టి రూపములకారయభూషణ మేది కా'దను కాళిదాసు భావమునకుఁ బూర్వోక్తమైన భాసునిభావమే యన్నివిధముల మూల మనుట విదితమైనను, ఈభావము భాసోపజ్ఞ మైనను, పైశ్లోకమునుబట్టి దీని ఖ్యాతి యంతయుఁ గాళిదాసునకే వచ్చినది. స్త్రీవర్ణనము లెంద లెన్ని విధములఁ గావించిరో లెక్కలేదు. అయినను, అస్యా స్సర్గవిధా—చిత్రే నివేశ్య—ఇత్యాదికములైన యూర్వశీ శకుంతలా సౌందర్యవర్ణనముల వంటివి మాత్రము కన రావు. వాని కవే సాటి. ఇఁక నితని యుపమానచాతుర్య మందుమా, అందుకు "ఉపమా కాళిదాసస్య" అనెడి యార్యోక్తియే చాలును. అయిన నీ సందర్భమున భాసకాళిదాసుల భావైక్యమున కొక యుదాహరణము. ఈక్రిందివానిలో మొదటిది బాలచరితములోనిది. వసుదేవుఁడు కృష్ణుని నందునింటికిఁ గొనుపోవునపుడు పిల్ల వానిని విడువలేక గది దాఁటివచ్చి భర్తమాటచే మరల గదిలోనికిఁ బోవు దేవకి వర్ణనము. రెండవది శాకుంతలములోనిది. శకుంతలను విడిచి సేన యున్న చోటి కేగుచున్న దుష్యంతుని వర్ణనము.

"హృదయే నేహ తత్రాజ్ఞైర్విధా భూతేవ గచ్ఛతి,
యథా నభసి తోయే చ చంద్రలేఖా ద్విధా కృతా"
"గచ్ఛతి పురశ్శరీరం ధావతి పశ్చా దసంస్తుతం చేతః,
చీనాంశుక మివ కేతోః ప్రతివాతం నీయమానస్య"

దేవకీదేవి మనస్సు ముందుకు దేహము వెనుకకు. దుష్యంతుని దేహము ముందుకు మనస్సు వెనుకకు. అక్కడ, ఆకాశమందలి నిజచంద్రకల నీటిలోనిప్రతి బింబ చంద్రకల యుపమానములు. ఇక్కడ గాలి కెదురుగాఁ గొనిపోవు జెండాకట్ట, దానికిఁ గట్టిన పట్టుగుడ్డ యుపమానములు. ఈశ్లోకములు వేఱువేఱుగాఁ బరిశీలించు నపుడు దేని కదే రత్న మని తోఁచకపోదు. ఇఁక నీరెంటిలోని ద్వివిధము లైన రెండేసి యుపమానములను బోల్చి పరీక్షించి యిందేది రసవత్తరమో నిర్ణ యించుకొనుట సహృదయులపని.

శకుంతలా దుష్యంతుల గాంధర్వవివాహము భరతుని జననమును దెల్పు ప్రధానకథా భాగము భారతములోనున్నది గాని, ఈషద్వైషమ్యముగా శాకుంతల నాటకములోనున్న యితివృత్తమంతయు, పద్మపురాణస్వర్గఖండమునఁ గనవచ్చు చున్నది. అనసూయ సానుమతి విదూషకుఁడు మొదలగు కొన్ని పాత్రములు లేవుగాని తక్కిన ప్రియంవదా శారద్వతాదిపాత్రము లన్నియుఁ గనఁబడు

చున్నవి. దీనినిబట్టి, పద్మపురాణమునుండి యీ కథను గాళిదాసు యథాస్థితముగా గ్రహించె నని కొందఱు తలంపకపోరు. అందుఱఁ గారణ మీ పురాణము వ్యాస ప్రోక్త మనెడి విశ్వాసమే. కాని, ఇది సరిగాదు. ఇది రచియించిన వ్యాసుఁడే కదా భారతము గూడ నిర్మించినవాఁ డని యూహింపఁ బడుచున్నది. అట్లయిన నతఁడు శకుంతలాకథ భారతములో నొక విధముగాఁ గల్పించి దానినే పద్మ పురాణమున నింకొక విధముగా మార్చి నిర్మించె ననుట విశ్వాస్య మగునా? అందులేని యంగు లీయకాభిజ్ఞానవృత్తాంతము నిందు చేర్చె ననుట పొసఁగునా? ఇంత యేల? ప్రదర్శ నోచిత క్రమమున నతఁ డీకథ మాత్ర మిందే రచియించె ననుట సంభావ్యమా? కావునఁ బద్మపురాణ మందలి శాకుంతలోదంతము ప్రక్షిప్త మనియు, కాళిదాసు నాటకమును మెచ్చుకొన్న యర్వాచీనకవి యొకఁ డిందలి యితివృత్తము నష్టే యనుష్టుప్ఛందోబద్ధము గావించి పద్మపురాణమునఁ జేర్చె ననియు నమ్మవలసి యున్నది. దీనినిబట్టి శాకుంతల నాటకము పుట్టిన యచిరకాలమునసే శ్రవ్యకావ్య రూపముగూడఁ దాల్చిన దని సంతసింపవలసి యున్నది. ఈ రెంటినిబోల్చి చదివిన వారికీ విషయమున ననుమానము కలుగఁబోదు.

భట్టపాద గోవర్ధనాచార్య మల్లినాథాదులవంటి మహామహులు కవితాప్రపంచ మున సార్వభౌముఁ డనునట్లు మనసార స్తుతించిన యిట్టి కాళిదాసు, భాసమహాకవి యందలి గౌరవము ప్రకటించుట కతనిభావములు రెండుమూఁడు గ్రహించినంత మాత్రమున, నితనితోఁ బోల్చినచో నెంత క్రిందివాఁడో యనఁదగిన యశ్వఘోషుని గూడ నితఁ డనుకరించె నన్న పాశ్చాత్యుల మాటలు పాటింపవచ్చునా? కాళిదాసు నెట్లయినఁ గ్రీ. నాలుగైదు శతాబ్దులలోనికి లాగుటకు వా రట్లు భావించినను, కాళిదాస తత్త్వ మెఱిఁగినవా రట్టిమాటలు చెవినిబెట్టరు. తక్కిన యితని కావ్యముల వంటి కావ్యములు లేకపోలేదని యెట్లయిన సమర్థింప వచ్చునుగాని, రఘువంశ మేఘసందేశ శాకుంతలములవంటివి మాత్రము కలవని సాధింపఁజాలము. ఎవరివో యేల? ఇతనివే పోలవు. మూఁడు రూపకములలోని నాయకులు ధీరోదాత్తులే. ఐతే నేమి? విదర్భరాజు వ్రాసినజాబు చదివి వినిపించినంతనే మండిపడి, వానిని నిర్మూ లింప వెంటనే సేనను బంపు మని మంత్రి కాజ్ఞాపించిన యగ్నిమిత్రుఁ డెక్కడ? విరహవేదన వెడలఁబోసికొనుచు వెట్టియెత్తి కొండలఁ దిరిగిపలవరించినపురూరవుఁ డెక్కడ? — శకుంతల నభిలషించునపుడును, ఆమెను వరించునపుడును, మునిశిష్యు లామెను దీసికొనివచ్చి యర్పించునెడ శాపవశమునఁ బూర్వవృత్తాంతము మఱచి పోయి వారితో సంభాషించునపుడును, "ఈమె నీభార్య. ఉంచుకో లేక విడిచి పెట్టుకో" అనుచు దివ్యసుందరవిగ్రహమైన శకుంతలను విడిచి మునిశిష్యులు వెళ్ళు

నపుడును, అట్టిశకుంతలను జూచియు, గర్తవ్యము పురోహితునితో నాలోచించు నపుడును, అంగుళీయకము లభించినపిదప శకుంతలనుగూర్చి చింతించునపుడును, రాజధర్మములు నిర్వహించునపుడును, నిండుకుండవలె దొణకక ధైర్యాదార్య ధర్మమూర్తియై యున్నదుష్యంతు డెక్కడ? ఇట్లాద్యంత మొక్కరీతిగా బోషింప బడిన రూపనాయకులు లెక్కకు మిక్కిలి తక్కువగా నుందురు. కాళిదాసు తన రూపకముల నెల్ల భాసునివలెనే స్త్రీపాత్రములను సముచితముగా బోషించె ననుట విదితము. అందును శకుంతలాపాత్రపోషణ మెంతయునసదృశ్యము. ఇట్లీతని కవిత్వము సర్వవిధముల సహృదయరంజకమైనది కావుననే పూర్వవిద్వాంసు లెల్లరు నితని బహువిధములఁ బ్రశంసించియున్నారు. అందు మీమాంసకభట్టసాదుని మాట లిట్లున్నవి.

"కవయః కాళిదాసాద్యాః, కవయో వయ మప్యమీ,
పర్వతే పరమాణౌచ పదార్థత్వం వ్యవస్థితమ్"

పాశ్చాత్యు డగు లూడెర్సుపండితుఁడు తుర్ఫనుపురమున సంగ్రహించిన లిఖితతాళపత్రగ్రంథములలో మూఁడుబౌద్ధనాటకము లున్నట్లును, అం దొకటి శారద్వతీపుత్రప్రకరణ మనెడితొమ్మి దంకములరూపక మైనట్లును, అందలి యొకగద్య దానికర్త సువర్ణాక్షిపుత్రుఁడైన యశ్వఘోషు డని చెప్పుచున్నట్లును, కీతుపండితుఁడు చెప్పుచు, మౌద్గల్యాయనుఁడు శారిపుత్రుఁడు ననువారికిని బుద్ధునికిని సంబంధించిన బౌద్ధమతవిషయకమైన యందలియితివృత్తమునుసంగ్రహించిరా సెను. తక్కినరెండునాటకములఁ గర్తపేరు తెలుపుగద్యభాగములు లే వనియు, అవికూడ నశ్వఘోషుఁడే రచియించి యుండునేమో యనియు వా రూహించుచున్నారు. ఆ నాటకములు మన కింకను లభింపలేదు గాని, దీనినిబట్టి క్రీ. శ—గం నడుమ సంస్కృతమున బౌద్ధనాటకము లుదయించె ననిమాత్రము విశ్వసింపవచ్చును.

కాశ్మీరరాజైన తుంజీనకునికాలమునందు చంద్రకుఁ డనుమహాకవి నాట్య గ్రంథము నిర్మించినట్లు రాజతరంగిణి చెప్పుచున్నది.

"నాట్యం సర్వజనప్రేక్ష్యం య శ్చక్రే సమహాకవిః,
ద్వైపాయనమునే రంశ స్తత్కాలే చంద్రకో ఽభవత్"

ఈతుంజీనకుఁడు క్రీ. ౧౦౩ లో, సింహాసన మెక్కినట్లు చరిత్రకారుల మతము కావున, ఈకవి క్రీ. ౧౨౦ ప్రాంతమున నున్నట్లు తెలియవచ్చును గాని,

యితనిగ్రంథములు మాత్రము కనరావు. చంద్రకునిపే రెత్తి క్షేమేంద్రుఁడౌచిత్య విచారచర్చలో నాలుగుశ్లోకము లుదాహరించియున్నాఁడు. ధనికుఁడు దశరూపక వ్యాఖ్యలో నొకటి యుదాహరించియున్నాఁడు. సుభాషి తావళ్యాదులలో నొకటి రెండుశ్లోకము లున్నవి. కాని గ్రంథముపేరు తెలియరాదు. క్షేమేంద్రుఁడు గుణౌచిత్యమునకు వ్యతిరేకోదాహరణముగా నిచ్చిన—

"యుద్ధేషు భాగ్యచపలేషు న మే ప్రతిజ్ఞా,
దైవం నియచ్ఛతి జయం చ పరాజయం చ,
ఏషైవ మే రణగతస్య సదా ప్రతిజ్ఞా,
పశ్యన్తి యత్ర రిపవో జఘనం హయానామ్"

అనుశ్లోకము వర్ణితవిషయమునుబట్టి పూర్వోక్తనాట్యములోని దేమో యని తోఁచుచున్నది. ఇతఁడే, అద్భుతరసమున కుదాహరణముగాఁ జంద్రకుని దని చూపిన—

"కృష్ణే నామ్బ గతేన రన్తు మధునా మ్బ దృష్టితా స్వేచ్ఛయా,
సత్యం కృష్ణ క ఏవ మాహ ముసలీ మిథ్యా మ్బ ప శ్యాననమ్,
వ్యాదే హీతి విదారితే ఒథ వదనే దృష్ట్వా సమ స్తం జగ,
న్మాతా యస్య జగామ విస్మయపదం పాయా త్స వః కేశవః"

అనుశ్లోకము 'కృష్ణ స్స పుష్టాతు నః' అనుపాఠభేదముతోఁ గృష్ణకర్ణామృతములోని దని ప్రతీతి. ఇది చంద్రకునినాట్యములోని దైనచో నాందీశ్లోకము కావచ్చును. సుభాషి తావళిలో సంగ్రహింపఁబడిన—

"ప్రసాదే వర్తస్వ ప్రకటయ ముదం సంత్యజ రుషం,
ప్రియే! శుష్యం త్యజ్గా న్యమృత మివ తే సిఞ్చతు వచః,
నిధానం సౌఖ్యానాం క్షణ మభిముఖం స్థాపయ ముఖం
న ముగ్ధే! ప్రత్యేతుం ప్రభవతి గతః కాలహరిణః"

అనుశ్లోకము నాయకుఁడు నాయికను గూర్చి పల్కిన యనురాగోక్తిగాఁ గనఁబడుచున్నది. ఇట్టిశ్లోకము లింకను గలవు. ఇవి యన్నియు నొకదానిలోనివో, వేఱుకావ్యములలోనివో, తెలియరాదు. ఏమైనను, ఉదాత్తరాఘవాదుల వలెఁ జంద్రకుని రూపక మొకటికూడఁ గాలగర్భమున నణఁగిపోయిన దనవచ్చును. తరువాత—

మృచ్ఛకటికము, ఇది పదియంకముల ప్రకరణము. ఇందలి యితివృత్త మభినవము కాదనియు, ఇది భాసుని చారుదత్తమునకు బెరిగినరూప మనియు మున్ను చదివియున్నాము. దీనికర్త శూద్రకరాజు. ఇతనికాల మిది యనుటకు దగిన ప్రమాణములు లేవు. కొంద ఱితని కాలమునుగూర్చి చర్చించిరి గాని, ఆ చర్చలును నిశ్చయజ్ఞానము కలిగించునవి కావు, అందుచే నితడు క్రీ. ౨–౬ శతాబ్దుల నడిమి వాడనుటకంటె వేఱుగా జెప్పుట కవకాశము చాలదు.

ప్రత్యక్ష ప్రమాణము విడిచి యనుమాన ప్రమాణ మంగీకరించుట తగదు. ఇందలి ప్రస్తావన శూద్రకుడు దీనిని నిర్మించినట్లు కంఠోక్తిగా జెప్పుచుండ నెవరో దీనిని రచించి యితనిపేరు పెట్టి యుందు రనెడియూహ గ్రాహ్యము కాజాలదు. వామనాచార్యుడు, 'శూద్రకాది రచితేషు ప్రబంధేషు' అనుచు శూద్రకుని గ్రంథకర్తగా దెలిపియున్నాడు[1]. అతడు మృచ్ఛకటికము పేరెత్తక పోయినను, దీనినిబట్టి యిది యితని దనవచ్చును.

"ద్విరదేన్ద్రగతి శ్చకోరనేత్రిః పరిపూర్ణేన్దుముఖ స్సువిగ్రహశ్చ,
ద్విజముఖ్యతమః కవి ర్బభూవ, ప్రథిత శ్శూద్రక ఇత్యగాధసత్త్వః"
"...రాజానం వీక్ష్య పుత్రిం పరమసముదయే నాశ్వమేధేన చేష్ట్వా,
లబ్ధ్వా చాయు శ్శతాబ్దం దశదిన మధికం శూద్రకోఽగ్నిం ప్రవిష్టః"

ఇత్యాదికమైన ప్రస్తావనా ప్రసంగమునుబట్టి శూద్రకుడను భూపాలుడు జాతకాది గణితమునుబట్టి తన యాయువు తెలిసికొని, శరభంగమహర్షివలె దాను సర్వస్వారయజ్ఞమున నగ్నిప్రవేశము చేయబోవు సమయమును ముందుగా భూతార్థకమైన 'ప్రవిష్టః' అనుపదముచే దెలిపె ననియు, కావున వేదములను జ్యోతిశ్శాస్త్రాదులను జక్కగా నెఱింగిన యీరాజకవియే దీని నిర్మించె ననుట సత్య మనియు విశ్వసింపదగును.

రూపకసారస్వతమున బ్రసిద్ధిగాంచినవానిలో మృచ్ఛకటిక మొకటి యని యెల్లరు విశ్వసింతురు. ఇది భాసచారుదత్తము నెల్ల విధముల ననుసరించిన దైనను, దానికంటె మనోహరమగు రూపమున వెలయుచున్న దనుట నిర్వివాదము. ఇందుకు దగినట్లుగా నిందలి కథాసన్నివేశమున గొంత నవ్యతయు జూపట్టును. చారుదత్తునికొడుకగు రోహసేనునికి రదనిక యనుదాసి క్రీడార్థముగా

---

1. కా. సూ. 3–2–4.

మట్టితో నొకబండి చేసి యిచ్చుట యనుకథాభాగము కల్పించి కవి దీనికి మృచ్ఛ కటిక మను కొత్తపేరు పెట్టెను. ఈ చిన్న విషయము, చారుదత్తుని సంపూర్ణదారి ద్య్రిమును సూచించుచు, తరువాత నది పనికి రాదని యేడ్చెడి యాబాలునికి సువర్ణ శకటము చేయించు నిమిత్తము వసంతసేన తన యాభరణము లిచ్చుట యను విషయమునకు బీజమైనది. అది, నాయికా సౌశీల్యము పోషింప గారణమైనది. కథాపాత్రరసములకు మెఱుగు దెచ్చెడి యిట్టి చిన్న కల్పన లింక నున్నను, చారు దత్తకథ కిది వేఱుకాదు. ఇందలి నాయకుడు లక్షణమునుబట్టి ధీరశాంతుఁ డనఁ దగియున్నను, ఉత్తమలక్షణములనుబట్టి ధీరోదాత్తుడు గాఁ గనవచ్చును. అట్లే జాతిచే నాయిక సామాన్య యైనను, పావన మైన సుగుణసందచే నుత్తమకులకన్య యైనది. ఇందలి తక్కినపాత్రము లిరువదియే డున్నవి. ఇవి యన్నియుఁ దత్తత్కార్యనిర్వహణమున సమక్షములై ప్రధాన కథా సంవిధానమునఁ జక్కఁగా నతుకుకొన్నవి. ఇం దేపాత్రము లేకున్నను, కథ కొఱఁతవడు ననునంతగా మిక్కిలి మెలఁకువతో నిన్నిపాత్రములకుఁ గథైక్యము కలిగించి పోషించుట యను శూద్రకుని ప్రతిభాచాతుర్య మసాధారణము. ఇందుకొక యుదాహరణము.

వసంతసేన కులవృత్తిని నిరసించిన ధనవిరక్త, సుగుణానురక్త. దరిద్రుఁ డైనచారుదత్తునిసౌశీల్యమును వరించినది. దానికిఁ దగినది మదనిక. అది నీచజాతి దైనను శర్విలకునిఁ గామించినది. వాఁడు జాతిచే విప్రుఁడయ్యుఁ జౌర్యవృత్తి నాశ్ర యించినవాఁడు. కాని, లోకసామాన్యుఁ డైన చోరునివలె దుర్జనుఁడు కాడు. భీత సుప్తులను జంపువాఁడుకాడు. చేసినతప్పు తెలిసినవాఁడు. చారుదత్తునింట నగ దొంగిలించి తెచ్చినవానికిని మదనికకును జరిగిన సంభాషణము విన నింపై నీతి దాయక మగుటయేకాక, నాయకునిసుగుణములందు నాయికకు మఱింతగౌరవమును హెచ్చింపఁ జేసి ప్రధానపాత్రపోషణమున కవలంబన మైనది. ఈసందర్భమున శర్విలకుఁడు గావించిన స్త్రీవిషయకోపన్యాసమును, మదనిక యతన్నికిఁ గావించిన హితోపదేశమును, తక్కినతప్పు లావలఁ బెట్టి నిశ్చలమైనవారి యనురాగమును వసంతసేన మెచ్చుకొనుటయు ననునవి యాపాత్రముల యౌచితికిఁ దార్కాణము లగు చున్నవి. ఇట్లే యన్నిపాత్రములు సముచితము లగుట కారణముగా నీరూప కము ప్రదర్శనరమ్యమైన సత్కావ్యముగా గణన కెక్కినది.

శార్ఙ్గధరపద్ధతిలో రాజశేఖరునిదిగాఁ గనవచ్చు "భాసో రామిల సోమిలౌ వరరుచి శ్శ్రీసాహసాఙ్కఃకవి" రిత్యాది శ్లోకములోని రామిలసోమిలులు శూద్రకుని చరితమును శూద్రకకథ యనుపేర వర్ణించి రనియు, వైక్రాన్తశూద్రక మనునొక

నాటకము నొకానొకకవి యితని నాయకునిఁ జేసి నిర్మించె ననియు, పంచశిఖుఁడను కవి ప్రాకృతమున శూద్రికచరితకావ్యము నిర్మించె ననియుఁ దెలియుచున్నది [1].

ఇట్లు కృతికర్తయై కృతిపతియై కృతినాయకుఁడై ఖ్యాతి గన్న యీ శూద్రకుఁడు పత్సరాజచరితము పద్మప్రాభృతకము, అను మఱిరెండుకావ్యములు నిర్మించినట్లు తెలియుచున్నది. ఇందు రెండవది యచ్చుపడిన చతుర్భాణిలో నొకటి.

"వరరుచి రీశ్వరదత్త శ్యామిలక శూద్రక శ్చ చత్వారః,
ఏతే భాణాన్ బభణుః కా శ క్తిః కాళిదాసస్య"

అను చాటుశ్లోకమును బట్టి వరరుచ్యాదులు నలుగురు భాణకర్తలై నట్లును, భాణాంతగద్యములనుబట్టి వీరిలో వరరుచి యుభయాభిసారిక, ఈశ్వరదత్తు ధూర్తవిట సంవాదము, శ్యామిలకుఁడు పాదతాడితకము, శూద్రకుఁడు పద్మప్రాభృతకము, రచియించినట్లును దెలియుచున్నది. ఇవి వీరు రచియించినట్లు సమర్థించుచు, వీరి దేశకాలాదులు తెలుపుచుఁ బ్రకాశకు లొక చిన్న పీఠిక వ్రాసియున్నారు. ఈనలుగురును వాఙ్మయ ప్రసిద్ధులు ప్రాచీనులు. ఐనను, వీరి యీ కృతులలోని రెండుమూఁడుశ్లోకములు భోజరాజున కీవలిలాక్షణికులు గ్రహించినట్లు కనఁబడుచున్నది గాని, అతని కావలిలాక్షణికులలో నొకఁడును గ్రహించినట్లు కనఁబడదు. ఇది యిట్లుండఁ బై చాటుశ్లోకము, కాళిదాసుపేర నర్వాచీను లెవరో నిర్మించిన పుష్పబాణవిలాస శృంగారతిలకాదులు వ్యాపించినపిదపఁ బుట్టినది గాని ప్రాచీన మైనది గాదని దాని ధోరణియే చెప్పుచున్నది. పైగా, పద్మప్రాభృతకాదులందలివస్తువు ప్రాచీన మైనను, లోకములోని తక్కినభాణములను మించి రచనమున వీనిలోఁ గనవచ్చినమహా గుణమును లేదు. అందుచే నివి వీరు రచియించిన వని ప్రబలమైన ప్రత్యక్షప్రమాణము కనఁబడువఱకును వీని కర్తృత్వము సందిగ్ధముగానే యుండును. విమర్శక పాఠకలోక మీ విషయము పరిశీలించుఁగాక.

చోరవేషము వేసిన యవిమారకుఁడు కాత్యాయనీబలిశంబరమహాకాలపురుషులను స్మరించెను. చారుదత్తములోని సజ్జలకుఁడు ఖరపటుని ధ్యానించెను. మ్మచ్ఛకటికములోనిశర్విలకుఁడు, నాలుగువిధము లైన కన్నము లుపదేశించిన పూజ్యుఁడగు కనకశక్తికిని, కుమారకార్తికేయునికిని, దేవవ్రతభాస్కరనందులకును, తన గురువైన యోగాచార్యునికిని మ్రొక్కెను. దీనిని బట్టి భాసునికాలమందు చౌర్యో

---

1. శ్రీమానవిల్లి రామకృష్ణకవిగారి చతుర్భాణీ పీఠిక. 1922 ముద్రణము.

పాయవక్త ఖరపటుఁ డనియు, శూద్రికునినాఁటికి కుమారకార్తికేయునిసంప్రదా యమునుబట్టి కనకశక్తి మొదలగువారి చౌర్యశాస్త్రసూత్రము లుదయించిన వని యుఁ దెలియఁగలదు. కాని, ఆ ఖరపటాదుల గ్రంథము లిపుడు కనరావు. తరు వాత—

రత్నావళీప్రియదర్శికానాగానందములు—ఇందు మొదటి రెండును నాటి కలు. మూఁడవది నాటకము. ఈ మూఁడింటిలోని యితివృత్తముల కాధారము బృహత్కథ యగుటచే నివి కల్పితములు గాకపోయినను, మొదటిరెండును నాటిక లైనవి, ఇవి బృహత్కథలోని వైనను, ప్రఖ్యాతములు పురాణప్రసిద్ధములు గాక పోవుటచే నట్లగుట యుచితమంద మన్న. నాగానందము నాటక మైనది. అందుచే నిని యితివృత్తవిషయమున రూపకలక్షణము ననుసరించినవి కా వన వచ్చును. కల్పితేతివృత్తరూపప్రకరణధర్మమును, ప్రఖ్యాతన్యపనాయకాదికమగు నాటకధర్మ మును గ్రహించి సంకీర్ణ మగునది నాటిక యని లక్షణము. కాని, బృహత్కథేతి వృత్త మొకవిధముగాఁ బ్రఖ్యాతము నింకొకవిధముగాఁ గల్పితము ననుట కవ కాశ మున్నది గావునఁ బై విధాన మర్హ మగు నని సర్దుకోవచ్చును. తక్కినరూపక లక్షణము లన్నియు మూఁడింటియందును సరిగాఁ బట్టినవి.

కౌశాంబీపాలకుఁడైన సహస్రానీకుఁడు పాండురాజువంశమునం దర్జునున కాఱవపురుషుఁ డని విష్ణుపురాణముగూడఁ జెప్పుచున్నది. అతనికి మృగావతి యను దేవియం దుదయించిన యుదయనుఁడే వంశనామమున వత్సరా జనఁబడెను. అతనివృత్తమే బృహత్కథలో వర్ణింపఁబడినది. అతఁడు, ఉజ్జయినీరాజైన చండ మహాసేనునిపుత్రి యగువాసవదత్తను బరిణయ మయ్యెను. అతఁడే బంధుమతియను మఱియొక రాజకన్యను, పద్మావతి యనునింకొక క్షత్రియకన్యను బెండ్లాడెను. ఈ వివాహములవృత్తము, ప్రతిజ్ఞాయౌగంధరాయణము – స్వప్నవాసవదత్తము–తాప సవత్సరాజము–ఉదయనచరితము–రత్నావళి – ప్రియదర్శిక – యను రూపకముల నయ్యాకవులు వర్ణించియున్నారు. భాసుఁడు స్వప్నవాసవదత్తలోఁ బేర్కొన్న పద్మావతియే రత్నావళీనాటికలో రత్నావళి యనుపేర నాయిక యైనది. బృహత్క థలో బంధుమతి యన్నది ప్రియదర్శికానాటికలోఁ బ్రియదర్శిక యైనది. ఇట్లాయా కవులు నాయికలపేళ్ళు మార్చినను, విషయ మంతయు బృహత్కథకు సంబంధించి నదే. కాని, రూపకకవులు బృహత్కథ ననుసరించినను, నాయికాదిసంబంధకల్ప నమునఁ గొంతకొంత మార్పు కలిగించి రని మాత్రము చెప్పకతప్పదు. వారే యట్లు చేసి రననేల ? బృహత్కథకుఁ బరివర్తనము లనఁబడుబృహత్కథామంజరీ

కథాసరిత్సాగరములలోఁ గూడ నట్టి మార్పులు కనఁబడుచున్నవి. అది యిపుడు లేకపోవుటచే నిం దేది దాని నెంతవఱకు సరిగా ననుసరించినదో తెలియకున్నది.

భాసుని స్వప్నవాసవదత్త, వాసవదత్త మృతి చెందినట్లు ప్రవాదము కల్పించి యామెను బద్మావతి మఱుఁగున నుంచి పద్మావతీవత్సరాజులకుఁ బరిణయము కావించినది. హర్షుని రత్నావళి దేవియైన వాసవదత్తచాటునఁ బద్మావతిని రత్నావళి యనుపేర నుంచి, దేవీసమ్మతిని రత్నావళీవత్సరాజులకుఁ బెండ్లిచేసినది. ఇందు పాత్రము లొకటియైన నితివృత్తకల్పనమునఁ బోలిక యున్నదా? అక్కడి వత్స రాజునకు నిక్కడి వత్సరాజునకుఁ బోలిక యున్నదా? అట్లే, మాలవికాగ్ని మిత్ర మందును రత్నావళీప్రియదర్శికలందును స్థూలదృష్టిఇతివృత్తముల ననుకరణ మించుక గోచరించుచున్నను, సూక్ష్మదృష్టి కవి భిన్నము లని పాఠకులు గ్రహింపకపోరు. ఐనను, ఇవి రెండును బూర్తిగా దాని ననుకరించిన వనెడి ప్రవాదము మాత్రము విమర్శకలోకమునఁ బుట్టినది. దేవిచాటున నున్న నాయికలను నాయకులా దేవి సమ్మతిని జేపట్టుట యను విషయము మూఁటియందు నేకము. ఆంతే. తక్కినయితి వృత్తముల మార్గములు వేఱు. మాలవికాగ్ని మిత్రములో నగ్నిమిత్రుఁడు మాలవి కను జేపట్టుటకుఁ గావించిన యుపాయములు వేఱు. రత్నావళిలో వత్సరాజు రత్నావళిని బరిగ్రహించుటకుఁ బన్నిన సాధనములు వేఱు. అక్కడి పాత్రముల కృత్యములకు నిక్కడిపాత్రములపనులకుఁ బోలిక లేదు. ప్రధానరస మన్నిట శృంగారమే కాని, తత్పోషణ విధానము విభిన్నము.

మాలవికాగ్ని మిత్రములో నాయికా నాయకుల యనురాగము వారిహృదయ ముల గాఢమైనను, క్రమక్రమముగాఁ బై కుబికినది. ప్రియదర్శికలోని నాయకుని యనురాగ మాకస్మిక నాయికా వీక్షణమున మొదటనే పై కుబికినది. అక్కడి నాయికస్థితికంటె నిక్కడి నాయిక యవస్థ భిన్నము అందుచే రసపోషణక్రమము భిన్నమైనది. ఇది నిజమైనను, వీనిని రచియించుపట్టున మాలవికాగ్ని మిత్రము కవి హృదయమున స్ఫురించుచున్న దని యది పూర్వ మగుటచేతనే కాక బాహ్య సామ్యమును బట్టియు నంగీకరింపవలసియున్నది.

నాగానందములోని యితివృత్తము ప్రేక్షకుల హృదయము కరఁగించునంతటి సమర్థము. విద్యాధర చక్రవర్తియగు జీమూత వాహనుఁడు రాజ్యము విడిచి పితృ సేవ కరణ్యమున కేగిన వీతరాగుఁడు. నాగజాతిని రక్షింప గరుత్మంతునికి నిజదేహ మర్పించిన ధీరుఁడు, ఉదారుఁడు, కరుణామయుఁడు, దయాదానవీరుఁడు. సత్కుల

ప్రసూతయు సుగుణశాలినియు నైన మలయవతినివరించిన సరసుఁ డనుకూలుఁడు. ఇందలి పరిధానరసము వీరము. శృంగారకరుణము లంగములు. ఏతదర్వాచీనాలంకారికు లందఱును, పైరూపకత్రయములోని శ్లోకములు వాక్యములు పెక్కుసందర్భముల లుదాహరించుటచే వీని యుత్తమత్వము గోచరించుట యటుండ, ధనికుఁడు దశరూపావలోకమున జీమూత వాహనుని ధీరోదాత్తత్వమును జక్కఁగఁ జర్చించి సిద్ధాంతీకరించుట యీపాత్రము నౌచిత్యమును వేనోళ్ళఁ జాటుచున్నది, ముఖ్యముగా మూఁడు విధములైన యవస్థలు కల్పించి నాయకుని శీలమున కించుకయేని భంగము రాకుండ నిట్లు పాత్రమును బోషించుట యరిది యనవచ్చును. ధీరోదాత్త లక్షణము నకును దానమునకును గూడ ధనికుఁడుదాహరించిన యీక్రింది శ్లోకము నాయకుని కుండవలసిన గుణము లన్నియు జీమూత వాహనునియందు మూర్తీభవించినట్లు తెలుపఁగలదు.

"శిరాముఖై స్స్యందత ఏవ రక్త,
మద్యాపి దేహే మమ మాంస మస్తి,
తృప్తిం న పశ్యామి చ తే మహాత్మన్,
కిం భక్షణా త్త్వం విరతో గరుత్మన్"

గీ. రక్తమిదె కాఱుచుండె శిరాముఖముల
మిగిలియున్నది కండ నామేన నింకఁ
గనఁబడదు నీకు సంతృప్తి గలిగినట్టు
లో విహగరాజ! తిన కూరకుంటి వేల?

సుఖావస్థలోనున్న నాయకునిఁబోషించుట సులభమే కాని, కష్టావస్థలోనున్న వానిని బోషించుటయే కష్టాతి కష్టము. అట్లైనను, భాసశూద్రకుల చారుదత్తుఁడును శ్రీహర్షుని జీమూతవాహనుఁడును భవభూతి శ్రీరాముఁడును ఏ వికారము లేకుండ నొక్కవిధమునఁ బోషింపఁబడి రనుట గొప్పవిశేషము.

క్షేమేంద్రుఁడు మొదలుగా నప్పయదీక్షితులవఱకుఁగల మహావిద్వాంసులందఱును స్వభావోక్తి రూపకోత్ప్రేక్షాద్యలంకారములకును, శృంగారకరుణభయానకాది రసములకును, ఔదార్యాది సుగుణములకును, పైరూపకత్రయమునుండి శ్లోకముల నుదాహరించి యున్నారు. భాషావిషయమున నివి కాళిదాసు రూపకములవలె మిక్కిలి మృదులములు, వర్ణనములు స్వభావమధురములు. అన్వయకాఠి

న్యము మందు కైనఁ గనరాదు. ఏ శ్లోకము చదివిన నాపాతమధురమై హాయి గొలుపుచుండును. ఇందుకు ముగ్ధా నవోఢాసమాగమ వర్ణనలు—

"హ్రియా సర్వస్యాగ్రే నయతి విదితా స్మీతి వదనం,
ద్వయో ర్దృష్ట్వాలాపం కలయతి కథా మాత్మవిషయాం,
సఖీషు స్మేరాసు ప్రకటయతి వైలక్ష్య మధికం,
ప్రియా ప్రాయే ణాస్తే హృదయ నిహితాశంకవిధురా"
"దృష్టా దృష్టి మధో దధాతి కురుతే నాలాప మాభాషితా,
శయ్యాయాం పరివృత్య తిష్ఠతి బలా దాలింగితా వేపతే,
నిర్యాంతీషు సఖీషు వాసభవనా న్నిర్గన్తు మే వేహతే,
జాతా వామత యైవ మే ఒద్య సుతరాం ప్రీత్యై నవోఢా ప్రియా"

ఇట్లు భాషచేతను శైలిచేతను, ఇవి మూఁడును సమముగా మనోహరములే యైనను, సర్వవిధములఁ దారతమ్యపరీక్ష గావించినపుడు వీనిలో నాగానంద ముత్తమ మనవలసి వచ్చును. ఇట్టి విద్వజ్జనరంజనములైన రూపకములను రచియించినకవి శ్రీహర్షదేవుఁడని—

"రాజ్ఞ శ్శ్రీహర్ష దేవస్య పాదపద్మోపజీవినా రాజసమూహో నోక్తః,
యథా, అస్మత్స్వామినా శ్రీహర్షదేవే నాపూర్వవస్తురచనాలంకృతా
రత్నావళీ నామనాటికా కృతా—శ్రీహర్షో నిపుణః కవిః"—

ఇత్యాదిప్రస్తావనలలోని వాక్యములవల్ల దెలియుచున్నది. కాని, యితఁడేదేశము నేలినవాఁడు? ఎప్పటివాఁడు? ఇతఁడే వీనిని నిర్మించెనా? లేక, ఇతని యాస్థానములోని యొకకవి రచియించి యితనిపేరు పెట్టెనా? అనుప్రశ్నము లిపుడు విమర్శకలోకమున వివాదాస్పదములై యున్నవి. అందుచే వీనిం గూర్చి సంగ్రహముగాఁ జర్చించి సత్యము తెలిసికొన యత్నింతము.

కవి, పైరూపకములప్రస్తావనలలోఁ దాను శ్రీహర్షుఁడు శ్రీహర్షదేవుఁడు నైనట్లు తెల్పుకొనెను గాని, తాను పాలించుదేశమునుగాని తనరాజధానిని గాని పేర్కొనలేదు, ఈపేరుగలరాజులు ముగ్గురునలుగురు కనవచ్చుటచే నితఁడెవఁడను

విషయమున విమర్శకులు భ్రాంతిపడుటనై జము[1]. విల్సనుపండితుఁడు, రాజతరంగిణీ లోను కథాసరిత్సాగరములోను వర్ణింపఁబడిన సూర్యవత్యనంతరాజులమునిమనుమఁడును కలశభూపతిపుత్రుఁడు నగుశ్రీహర్షదేవుఁడు రత్నావళీనాటిక రచియింపఁజేసె నని[2] వ్రాసెనుగాని, అది ప్రామాదికము. అతని యభిప్రాయమునుబట్టి క్రీ. ౧౧౭౫ ప్రాంతమున రత్నావళి పుట్టును. ఇందలి శ్లోకములు క్రీ. ౯౯౬ ప్రాంతమం దువయించిన దశరూపలోకములో నుదాహరింపఁబడెను. దశరూపకకారయితయు ధారానగరాధీశుఁడు నైనముంజమహీపాలునితండ్రి హర్షవర్ధనుఁడే కాని, అతఁడు గ్రంథకర్త యైనట్లు ధనంజయధనికులుగాని, అతని పౌత్రుఁడైన భోజమహారాజు గాని యెక్కడను సూచించి యుండలేదు. నిజముగా నీరూపకము లతనివే యైన నించలిశ్లోకము లుదాహరించెడిధనికుఁడుగాని భోజుఁడు గాని, యతనిపే రెత్తకుందురా ? ఇంతకును, దామోదరగుప్తనికట్ట నీమతమందు-వత్సేశ్వరభూమికయో ర్వ్యయ మనుకురుతే నరేశ్వరవయస్యః-అనుపద్యము మొదలుగా,-నిపుణపరీక్షకదృష్టం రాజతి రత్నావళీ రత్నమ్-అనుపద్యమువఱకు ౧౪౫ పద్యములలో రత్నావళీ నాటికావృత్తము వర్ణింపఁబడినట్లు స్పష్టముగాఁ గనవచ్చుచుండ, దానినాఁటికిఁ బ్రసిద్ధి గాంచినరత్నావళి క్రీ. ౭౫౫ పూర్వ మనుట కాక్షేప మేమి? అట్టియెడ దాని కీవలిశ్రీహర్షులు దీనికర్తలు కా రనుట కాటంక మేమి ? అయితే, అంతకుఁ బూర్వుఁ డైన యే శ్రీహర్షుఁ డితఁడు ? ఏకాలము వాఁడు? ఈవిషయమున ననేకమతము లుప్పతిల్లినవి. అందుఁ గొన్ని—

"రత్నావళ్యాదులలోఁ గనవచ్చుశ్రీహర్షుఁడు కాన్యకుబ్జరాజు కాఁడు. శకులను జయించినయతఁడు క్రీ. పూ. ౪౪౫ వశతాబ్దిలోనివాఁడు. ధావకుఁ డనఁ బడెడిభాసుఁ డతనియాస్థానకవి. రాజశేఖరకవివిమర్శములోని శ్లోకములనుబట్టి యాభాసుఁడు రత్నావళ్యాదులు నిర్మించినట్లును శ్రీహర్షుఁడు వానిని జూచి యానందించినట్లును దెలియవచ్చుచున్నది. కావున నాశ్రీహర్ష విక్రమాదిత్యుని పేర వెలసిన రత్నావళ్యాదులు క్రీస్తుపూర్వ మాఱవశతాబ్దిలోని"వని శ్రీయుత నారాయణశాస్త్రిగారు తెలిపియున్నారు.[3]

---

1. ఈవిషయము మున్నే సంస్కృతకవిజీవితమునఁ జర్చించియున్నాను.
2. చూ. H. H. Wilson's the Hindu Theatre. ఆంగ్లరత్నావళీ పీఠిక.
3. చూ. మదీయసంస్కృతకవి జీవితము — నారాయణశాస్త్రిగారి విక్రమూర్క-జీవిత కాలనిర్ణయము—శ్రీకృష్ణమాచార్యులుగారి ప్రియదర్శికా పీఠిక—రమేశమోహన్ బోసుగారి శాకుంతలపీఠిక. ఏ. బి. కీతుగారి The Sanskrit Drama.

శ్రీహర్షవిక్రమాదిత్యఁ డుజ్జయినీపాలకుఁడై క్రీ. పూ. ౫౭ లో సంవతు, లేక, మాలవశక మేర్పఱిచె ననియు, అదియే విక్రమార్కశక మనుపేర నేఁటికిని వ్యవహారమునఁ గనవచ్చుచున్న దనియు నొకమతము ప్రసిద్ధమై యున్నది. కాని, "క్రీ. ౫౪౪ లో, విక్రమాదిత్యఁడు కోరూరుయుద్ధమున శకుల నోడించి యేర్పఱిచినయాశకమే, ఆఱువందల సంవత్సరములవెనుకనుండి యారంభింపఁబడినది. అదే క్రీ. పూ. ౫౭ నుండి గణింపఁబడుచున్నశక" మని కొందఱిమతము. "ఈయాఱువ శతాబ్దిలోని విక్రమాదిత్యఁడే కాళిదాసాది నవరత్నముల కాశ్రయభూతుఁ" డని యింకొకమతము. ఇట్లు శ్రీహర్షవిక్రమాదిత్యసంజ్ఞలు కలరాజుకాల మేది యైనను, రత్నావళ్యాదికర్తయైన శ్రీహర్ష వర్ధనుఁడు రెండవశిలాదిత్యుఁడే యని మఱియొక మతము[1]. ఇ ట్లైన్నేని మతము లున్న వనుట పాఠకలోకమునకు విదితము. కాని, యిం దొకటియు స్థిరపడలేదు. ప్రతిమతమును విమర్శనీయ మగుచునే యున్నది. స్థిరపఱుచుటకుఁ దగినయాధారములును లేవు. కావున నెవ రెట్లు చెప్పిన నది యూహయే కాని వేఱు కా దనుట నిజము. అందుచే నింతకు ముందు భాసకాళిదాసులకృతుల సందర్భమునఁ జదివిన మాటలనుబట్టి యొకదారికి వత్తము.

శ్రీహర్షవిక్రమాదిత్యఁ డని ప్రసిద్ధి కెక్కిన యొకమహారాజు క్రీ. పూ. ౫౭ లో, ఉజ్జయినినేలినట్లు చెప్పెడి ప్రాచీనమతమసంగతముకాదు. అతఁడు పెక్కండ్రు కవుల నాదరించిన విద్వాంసుఁ డనుటయు సుసంగతమే. కాని, అతనిపేర భాసుఁడు రత్నావళీ ప్రియదర్శికానాగానందములు రచియించియుండు ననెడియూహ మాత్రము విశ్వసనీయము కాదు. కాళిదా సతనినాఁటివాఁ డనుట విశ్వసనీయ మగునట్లుగా, భాసుఁ డతనికి సమకాలికుఁ డనుట సాధ్యము కాదు. జ్యోతిర్విదాభరణము కాళిదాసకృత మనుట నమ్మరాదు[2]. క్రీ పూ. జీవించియున్న వరరుచిని, క్రీ. మొదటిరెండుశతాబ్దులలోని యమరసింహుని, క్రీ. ౬౦౨ లోని వరాహమిహిరుని, ఇట్లే భిన్నకాలములలోని యితరుల నొక్కచోఁ జేర్చిన—

---

1. చూ. మదీయ సంస్కృతకవి జీవితము — నారాయణశాస్త్రిగారి విక్రమార్క జీవితకాల నిర్ణయము — శ్రీకృష్ణమాచార్యులుగారి ప్రియదర్శికాపీఠిక — రమేశమోహన్‌బోసు గారి శాకుంతల పీఠిక. ఏ. బి. కీతుగారి The Sanskrit Drama.

2. చూ. జ్యోతిశ్శాస్త్రప్రకరణము.

"ధన్వంతరి క్షపణ కామరసింహ శంకు,
వేతాలభట్ట ఘటకర్పర కాళిదాసాః,
ఖ్యాతో వరాహమిహిరో నృపతే స్సభాయాం,
రత్నాని వై వరరుచి ర్నవ విక్రమస్య"

అనెడి నవరత్నశ్లోకమే, యాగ్రంథము మిక్కిలి యర్వాచీన మనుటకుఁ బ్రబలప్రమాణము[1]. ఘటకర్పరునిగూర్చి యెన్నేని చాటువులు కలవు. అవి కొన్ని రాజశేఖరునికవి విమర్శములోని వని కొందఱు విశ్వసించుచున్నారు. భాస ధావకఘటకర్పరసంజ్ఞ లొకనికిఁ జెల్లినవే యనెడికింవదంతి యాధారముగా నట్టి శ్లోకములు పుట్టినట్లే, శ్రీహర్షవిక్రమాదిత్యుని సభలో నవరత్నము లుండెడివా రనుకింవదంతి మూలముగా జ్యోతిర్విదాభరణములోని పైశ్లోకము పుట్టియుండును, కొందఱు విమర్శకు లీశ్లోకము పూర్తిగా నమ్మకున్నను, వరాహమిహిరునితోఁ గాళిదాసు నాఱవశతాబ్దిలోఁ జేర్చుటకు మాత్రము దీనిభాగమును స్మరించుట చిత్రము. ఇది యిటుండనిండు—నిజముగా రత్నావళ్యాదులు క్రీ. పూ. ౫౭ లోని శ్రీహర్షుఁడు రచించినవో లేక యతనిపేర వెలసినవో యైనయెడ, నాఁటినుండి దామోదరగుప్తుని వఱకుఁ గలమధ్యకాలమునఁ గలయాలంకారికులలోనొక్కఁ డైన వీనిలో నొకదాని నైన స్మరింపకుండునా? కాని, అట్టిది కనఁబడదు. కావున నివి యితనివికావనవచ్చును. ఇఁక, కాన్యకుబ్జపాలకుఁ డైనహర్షవర్ధనుఁ డున్నాఁడు. రత్నావళ్యాదులలోని శ్రీహర్షుఁ డితఁడే యని పెక్కండ్రభిప్రాయపడుచున్నారు. కాని, వారిలోఁ గొంద ఱీరూపకములు ధావకుని వనియు, కొందఱు భట్టబాణుని వనియు, మఱికొందఱు హర్షవర్ధనునివే యనియుఁ ద్రివిధముగా వ్రాయుచున్నారు[2].

"కావ్యం యశసేఽర్థకృతే" ఇత్యాదికావ్య ప్రయోజనవివరణావసరమున మమ్మటభట్టు "కాళిదాసాదీనా మివ యశః, శ్రీహర్షాదే ర్ధావకాదీనా మివ ధనమ్" అని యశోధనములప్రాప్తి కుదాహరణముగా నొకవాక్యము వ్రాసియున్నాఁడు. కావ్యప్రకాశవ్యాఖ్యాత యగుమహేశ్వరుఁడు దీని కర్థమువ్రాయుచు, శ్రీహర్షుఁ డనురాజుపేర ధావకుఁడు రత్నావళి రచియించి ధనము సంపాదించె ననివ్రాసెను. ఇట్లే కావ్యప్రదీపప్రభాకరాద్యభిప్రాయము నున్నది. ఈవాక్యమును గూడ నాధారముగా గ్రహించి, ఈధావకుఁడే భాసుఁడు, ఈశ్రీహర్షుఁడే

---

1. సంస్కృత కవిజీవితము రచియించినపు డీశ్లోకము విశ్వసించి నేనును భ్రాంతిపడి యున్నాను.
2. ఈవిషయము నాసంస్కృత కవిజీవితమున మున్నే చర్చింపఁబడినది.

శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు, అని చెప్పుచు, వీరి నిద్దఱిని, క్రీస్తుపూర్వము చేర్చిన వారు వానించుచున్నారు. ఈశ్రీహర్షుఁడు ద్వితీయశిలాదిత్యుఁడే, ఈధావకుఁ డితనియాశ్రితుఁడై ధనమార్జించినవాఁ డని, వీరి నిద్దఱిని, క్రీస్తుపరముచేర్చినవా రనుచున్నారు. ఈవివాద మిటులుండ నిం దంతర్వివాదము మఱియొకటి.

నాగానందము ప్రకటించిన హాలుపండితుఁడు దానిపీఠికలో, తాను సంపాదించినకావ్యప్రకాశ పుస్తకమునందు, ధావకాదీనా మివ ధన" మ్మనుచోట, 'బాణాదీనా మివ ధన' మ్మనువాక్య మున్నదని వ్రాసియున్నాఁడు, అతనివ్రాఁత నూఁతగాఁ గొని, రమేశదత్త దుర్గాప్రసాద మేగ్డోనలుపండితులు బాణుఁడే రత్నావళీకర్త యనునభిప్రాయమునకు వచ్చిరి. ఎన్నో వ్రాఁతప్రతులందు 'ధావకాదీనా' మనుపాఠము కనఁబడుచుండ హాలుపండితుఁడు చూచినయొక ప్రతిలోని 'బాణాదీనా' మనుపాఠము విశ్వసనీయమా యని కొందఱును, ఆప్రతి, కాశ్మీరదేశములోనిది గావున నంచలిపాఠము విశ్వాస్యమే యని మఱికొందఱును భావించుచున్నారు. ఇది యిటులుండ, 'బాణాదీనా' మనుపాఠమే సముచితము గాని, బాణుఁడు రత్నావళిని శ్రీహర్షుని కమ్ముకొని ధన మార్జించె ననెడియభిప్రాయము సముచితము కా దని యిఁక గొంద ఱనుచున్నారు. ఇట్లున్నబహువిధాభిప్రాయములలో నేది సత్యమో నిర్ణయించుట యశక్యమే కాని, రత్నావళికిని, ధావకునికి లేక బాణునికిని ముడిపెట్టిన కావ్యప్రకాశ వ్యాఖ్యాతలమాట మాత్రము సత్యము కా దనుట కింతకు మున్ను చెప్పినకారణములే చాలును. ధావకుఁ డనునొకకవి యేదోకావ్యము నిర్మించి యేశ్రీహర్షునివల్లనో ధన మార్జించినమాట విని మమ్మటుఁడు వాక్యము వ్రాసియుండ, తమనాఁటికి వినవచ్చినకింవదంతినిబట్టి రత్నావళి నతనికి వ్యాఖ్యాతలంటఁగట్టిరి. ఒకరాజుపేర నొకకావ్యము కనఁబడినచో దానిని, తదాశ్రితకవి యొకానొకడు రచియించె ననుట మనవారి కాచారమై యున్నదే కదా! అట్లు వచ్చినకింవదంతినే వ్యాఖ్యాతలు నమ్మిరి. పోనీ! బాణుఁడే రచియించి హర్షవర్ధనుని పేరు పెట్టియుండు నందుమా, అంతకంటె దివ్యమైనకాదంబరి యుండఁగా దానిని విడిచి రత్నావళినే యతని కేల యిచ్చును? ఇచ్చుఁ గాక, ఆగర్భ శ్రీమంతుఁడై నయతనికిఁ గావ్యకన్యను విక్రయించి ధనము పుచ్చుకొనుదుర్గతి యెట్లుపట్టును? సగౌరవముగాఁ బిలిపించి తనయాస్థానమున నిలుపుకొన్నరా జతనికన్న వస్త్రములు గడపకుండె నని రత్నావళి యమ్ముకొనెనా? కావున రత్నావళి కర్తృత్వము బాణునికిఁ గట్టిపెట్టుటయు విశ్వసనీయము కాదు. అందుచే హర్షవర్ధనుఁడే యీమూఁడు రూపకముల కర్త యనుట సముచితము. ఈ పక్షమున నొకటే యాక్షేప

మున్నది. ఇతఁడు వీనిని రచియించినచో బాణుఁడు హర్షచరితమున నితని వర్ణించు నెడ రత్నావళ్యాది కర్త యని యెందుకు వ్రాయఁడు?—అప్పటికి రా జీరూపక ములు రచింపలేదేమో! కాదంబరిలో నెందుకు స్తుతింపలేదు. తమనాఁటి కృతులను దమకృతులఁ బ్రశంసించు నాచార మానాఁడు లేదు సరిగదా! తమ మొదటికావ్యము లనే తమ తరువాతి కావ్యములోఁ గూడ స్మరించునాచార మాకాలము నంచలి కవులలో నెక్కువగాఁ గనరాదు. కాళిదా సేకావ్యమునన్నైనఁ దన యితర కావ్యము మాట యెత్తెనా? భవభూతి యెత్తెనా? భోజరాజు కృతుల నతని యాస్థానములోని కవులు స్మరించిరా?— అందుచేఁ బెక్కు కారణములనుబట్టి క్రీ. ౬౦౬-౬౪౫ నడుమఁ గాన్యకుబ్జ మేలిన విశ్వత్ప్రభువగు హర్షవర్ధనుఁడే పై రూపకత్రయము నిర్మించె నని యిప్పటికి విశ్వసింతము.

శ్రీహర్షుని కించుక సమకాలికుఁడును, కాంచీమండల పాలకుఁడును, పల్లవ రాజగు సింహవిష్ణువర్మ పుత్రుఁడునైన మహేంద్రవిక్రమవర్మ మత్తవిలాసమను ప్రహసనము రచియించెను. క్రీ. సప్తమశతకములోఁబుట్టిన యీరూపకము మొన్న మొన్న, అనంతశయనమున ముదితమై ప్రజలకంటఁ బడినది. భాసుని రూపకము లందున్న ట్లిందును, ప్రస్తావనకు బదులుగా స్థాపన యనుమాట కనఁబడును. చారు దత్తములోని చౌర్యసూత్రకర్తయైన ఖరపటుఁ డిందును స్మరింపఁబడెను. దీనినిబట్టి యిది భాసుని చారుదత్తము నెఱుఁగు ననుట స్పష్టము. ఇది క్రీ. సప్తమ శతకములోని దగుటఁ బ్రాచీన మని ప్రశంసింపఁదగినది గాని యితర ప్రహసనము లలో లేని విశేషగుణ మిం దేదియు లేదు.

"ప్రభావతీ ముకుట తాడితకాద్యాని భూరిశః
రూపకాణి విచిత్రాణి భాసేన రచితాని వై"

అనుశ్లోక ముదాహరించుచు నొకరు, భాసుఁడు ముకుటతాడితక మను ప్రహ సనము నిర్మించె నందురు, చండపాలుఁడు నలచంపూవ్యాఖ్యలో నిది భట్టబాణ విరచిత మని చెప్పినట్లు ఏ. బి. కీతుపండితుఁడు చెప్పుచుండెను. ఈమాట నిజ మైనను, బాణుఁ డీ ప్రహసనము రచియించెననుట విశ్వసనీయము కాదు. చండ పాలుఁడు కూడఁ గింవదంతినిబట్టియే యట్లు వ్రాసియుండును. ఇంతకు, చండపా లుని నలచంపూవ్యాఖ్యయు ముకుటతాడితకమునుగూడ దుర్లభము లగుటచే నిద మిత్థ మని నిర్ణయింప వీలులేదు. సర్వచరితమను ప్రహసనము బాణుఁడు రచియించి

నట్లు రాజా రామశాస్త్రిగారు గ్రంథసూచీపత్రమున సూచించిరిగాని, అదియు నట్లే విశ్వసనీయము కాఁజాలదు. మత్తవిలాసమం దున్న—

"పేయా సురా ప్రియతమాముఖ మీక్షితవ్యం,
గ్రాహ్యా స్స్వభావలలితో వికృతశ్చ వేషః,
యే నేద మీదృశ మదృశ్యత మోక్షవర్త్మ,
దీర్ఘాయు రస్తు భగవాన్ స పినాకపాణిః"

అనుశ్లోకము భాసుని దని సోమదేవభట్టుయశస్తిలకమునఁ జెప్పియున్నాఁడు. కాని. ముద్రితములైన భాసరూపకములలో నిది కనరాదు. ముకుటతాడితకములో నున్నదేమో? తత్త్వము తెలియక కింవదంతినిబట్టి పుట్టినయిట్టి వ్రాఁతలే విమర్శక లోకము నట్టిటు త్రిప్పుచున్నవి. అందుచేఁ బ్రహసనములం దిదే యాద్యమని నిర్ణయింపఁ నెవరును సాహసింపలేరు.

మత్తవిలాసమందలి కపాలిశాక్యభిక్షువు మొదలగుపాత్రముల సంభాషణములను బట్టి యాకాలమునందలి కాపాలిక బౌద్ధమతముల యభివృద్ధి గోచరించును. స్త్రీ సురాపానములవర్ణనలనుబట్టియే యిది మత్తవిలాస మను తనపేరును సార్థకము గావించుకొనుచున్నది. ఇది నవ్వుపుట్టించుచు దుర్వ్యసనములవలని యనర్థమును బోధించుచుఁ దుదకు నీతిదాయక మగుచున్నది. ఇఁక —

భవభూతి రూపకత్రయము. క్రీ. అష్టమ శతకమందలి మహాకవులలో భవభూతి యగ్రగణ్యుఁడు. రాజతరంగిణిలో వర్ణింపఁబడిన లలితాదిత్యనృపాలునికి సమకాలికుఁడై క్రీ. ౭౩౦ ప్రాంతమున నుజ్జయినీ కాన్యకుబ్జములేలిన యశోవర్మ యాస్థానములోని విద్వత్కవి. ఇందుకు రాజతరంగిణిలోని యీపద్యము ప్రమాణము.

"కవి ర్వాక్పతిరాజశ్రీ భవభూత్యాది సేవితః,
జితో యయౌ యశోవర్మా తద్గుణస్తుతివన్దితామ్"

ఈయశోవర్మ కవి యని దీనినిబట్టి తెలియుచున్నది. ఇతఁడు రామాభ్యుదయ మనెడినాటకము నిర్మించె నని కొంద ఱందురు. ఆనందవర్ధనుఁడు "యథా రామాభ్యుదయే. కృతకకుపిత్తై రిత్యాదిశ్లోకః" అనుచు ధ్వన్యాలోకతృతీయోద్యోత మున దీని ప్రసంగమెత్తెనుగాని యిది యశోవర్మకృతి యని చెప్పలేదు. ఇంతయు నిది దుర్లభ మగుటచే నిదమిత్థ మన వీలు లేదు.

భవభూతి, తనపూర్వకవులవలెఁ గాక స్వవిషయము నిజరూపకప్రస్తావన లలో వర్ణించుకొనెను. ఇతఁడు విదర్భదేశమందలి పద్మావతీపురమున శ్రోత్రియ కుటుంబమున జన్మించిన వెలనాటి బ్రాహ్మణుఁడు. వాజపేయయాజి యైనమహాకవి కైదవపురుషుఁడు. భట్టగోపాలుని పౌత్రుఁడు. జ్ఞాననిధిమహోదయుని శిష్యుఁడు. తైత్తిరీయశాఖీయుఁడు. వేదవేదాంగవేత్త. శ్రీకంఠపదలాంఛనుఁడు. ఇతఁడు రచియించినవి మహావీరచరిత్ర, ఉత్తరరామచరిత్ర, మాలతీమాధవము. ఇందు మొదటిదానిలోని యితివృత్తము ప్రఖ్యాతము, రెండవదానిలోనిదిమిశ్రము,మూఁడవ దానిలోని దుత్పాద్యము. మొదటిరెండును శ్రీరామాయణకథాశ్రయములైన నాటకములు. మూఁడవది కల్పితమైన మాలతీమాధవులకథ నాశ్రయించిన ప్రకరణము. మహావీరచరిత్రమునఁ బ్రధానరసము వీరము. ఉత్తరరామచరిత్రలోని కథ శుభాంతముగాఁ బరిణమించుటచేతను, నాటకమునఁ గరుణము ప్రధాన మగు టకు లక్షణ మంగీకరింపకుండుటచేతను, ఇంచలి ప్రధానరసము విప్రలంభశృంగార మని కొందఱు భావించుచున్నారు. సీతావివాసన ప్రసక్తినిబట్టి రామునికిఁ గాని సీతకుఁ గాని పునస్సమాగమ ప్రత్యాశ లేకపోవుట విస్పష్ట మగుటచే నిది కరుణమే యని కొంద ఱనుచున్నారు. ఇతివృత్త మంతయుఁ జక్కఁగాఁ బరామర్శించినచో విప్రలంభ మంగముగాఁ గరుణమే ప్రధానరస మైనట్లు కనవచ్చును. పూర్వకవు లందఱును, కొంచెముగానో గొప్పగానో రూపకలక్షణము నతిక్రమించుచు వచ్చిన ట్లింతకు మున్నే తెలిసికొనియున్నాము గావున నిందు కరుణము ప్రధాన మగుట లక్షణమునకు విరుద్ధ మన్నను హాని లేదు. మహాకవులు తమకావ్యము సహృద యుల మనసు కరఁగించునట్లు రసరంజక మగుట చూతురు కానిగ్రుడ్డిగా లక్షణ ములవెంటఁ బడరు. ఈరూపకములు మూఁడును మూఁడువిధము లైనయితివృత్త ములను స్వీకరించినట్లే మూఁడుతెఱగులైన రసములను వరించినట్లు వస్తువర్ణన ములే తెలుపును. ఇందు వీరచరితమాలతీమాధవములలోని వీరశృంగారములు సర్వ సమ్మతములుగదా ! ఇఁకను త్తరచరితమందలి కరుణమునాంతరదృష్టిఁబరిశీలింతము.

అయోగ విప్రయోగభేదమున విప్రలంభ శృంగారము రెండు విధములు. మాన ప్రవాస భేదమున విప్రయోగము రెండు తెఱఁగులు. కార్య సంభ్రమ శాపములవలనఁ బ్రవాసవిప్రయోగము మఱల మూఁడువిధములు. ఇందు దైవిక మానుషములైన విప్లవములవల్ల నైన సంభ్రమప్రవాసము గూడఁ దుదకు నాయికానాయక సమాగమరూపమునఁ బరిణమించినట్లు కనఁబడునుగాని, లోకాప వాదము నిమిత్తముగా వచ్చిన యుత్తరరామచరిత్రలోని ప్రవాస విప్రయోగము

దానికంటె గూడ నధికమై పునస్సమాగమ ప్రత్యాశలేనిదైనది. అందుచే నిందు విప్రలంభ మంగముగా, కరుణ మంగియైన దనుమత ముదయించినది. ఇందుకు వ్యాఖ్యాత యైనవీరరాఘవపండితుని యీక్రింది మాటలు సహాయపడుచున్నవి.

"యద్యపి కరుణ ఏ వాస్మి న్నాటకే ప్రధాన మితి సార్వజనీనమ్. సూచి తం చమరణస్యాప్రస క్తిపూర్వపరితిషేధో నాటకపరితిపాద్యఇతి సూచ యతా నాందీస్థామృతా మితిపదేన కరుణ ఏవాస్మి న్నాటకే పరిధాన మితి, తథాపి వీరశృంగారౌ పారాయికా విత్యుక్తే రదోషః"

ఇది యిట్లుండ సీత జీవించియున్న దని రాముఁడు తలంచినట్లు గాని నిశ్చ సించినట్లుగాని నాటకమున నెక్కడను గనఁబడదు. అట్లే సీత తాను మరల రాముని జేరఁ గల నని యూహించి నట్లెక్కడను గనఁబడదు. అందుచేతనే శుభాంతముగా నాటకము సమాప్తి నొందింప నూహించిన కవి యంతర్నాటకము కల్పింపవలసి వచ్చినది. మఱియు శ్రీరాముఁడు తమస రామాయణము చదివిన శుశుఁడు జన కుఁడు వాల్మీకిమాటలు చెప్పినయంతర్నాటక సూత్రధారుఁడు మొదలగువారి మాట లన్నియు సీత గతించిన దనుభావమే వెల్లడించుచు నిందు కరుణమే ప్రధాన మని చాటుచున్నవి. వీరివాక్యములను నాయనువాదమునుండి యుదాహ రించుచున్నాను.

"దేవీ! నీపాదపద్మస్పర్శము రాముని శిరస్సున కిదియే కడపటిది"
"జానకీశూన్య మైనట్టిజగతి కిపుడు, వఱలుచున్నది ద్వాదశవత్సరంబు"
"కరుణరస మొక్కఁ డే వేఱుకారణముల, వేఱువేఱు విధంబుల మాఱుచుండు.
"ఆయెను సీత లేని బ్రతు కక్కట! దుఃఖము రాదె తేనికిన్?"
ప్రేయసి పోయినన్ జగము పెద్దయరణ్యము—

"మేము యోగదృష్టితోఁ జక్కఁగాఁ జూచి కరుణాద్భుతరస మిశ్రమును భావసమున్నైన వచనామృతమును సమకూర్చినాము".

"హా సచ్చరిత్రదేవతా! దీనిఁబట్టి నీవులోకాంతరమున విశ్రమించియున్నా వనుట నిశ్చయము. హా దేవీ!—

ఇంక నిట్టి వెన్నేని కలవు. తృతీయాంకషష్ఠాంకములందు నాయికానాయ కుల విరహవ్యథ వర్ణింపఁబడుటచే విప్రలంభము కరుణమున కంగ మనవలసివచ్చి

నది. అదియైనను రూపకాంతములలోని విప్రలంభమువంటిది కాదు. తృతీయాంక మందలిపరిసంగ మంతయు రామునికి సీతయందు గల నిర్వ్యాజనిర్మలానురాగము ప్రకటించుటకు గల్పింపఁబడినది. సీతాకరస్పర్శమున రామునికిఁ గలిగిన యానందములో సహస్రాంశ మైనను రాముని గన్నులార, జూచి చేతులార, దాఁకినసీతకుఁ గలుగలేదు. అందుకుఁ గారణ మతఁడు మరలఁ దన్నుఁ బరిగ్రహించు ననెడియాశ యామెకు లేకపోవుటయే. సీత పన్నెండేళ్ళ క్రిందటనే గతించినద నుమాట యాత్రేయినోటనే వచ్చినది, వాసంతి విశ్వసించినది. రాముఁడను కొన్నాఁడు. సీత జీవించియున్న దనుట కావ్యార్థమైనది. కవి యట్టిభావమును గనఁబఱిచియున్నాఁడు కావున భవభూతి యిందుద్దేశించిన రసము కరుణ మనుట స్పష్టము.

ఇతనికివచ్చిన యశస్సునకంతకుఁ గారణ ముత్తరరామ చరితమే ఇందుకు "ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే" అను నార్యోక్తియే తార్కాణము. చిత్రప్రదర్శనరంగమందలి ప్రతిమాటయు సార్థకము. కథాపాత్ర రసపోషణబీజము అందలి జృంభకాస్త్రదానమే షష్ఠాంకమందు రాముని సమాలోచన నిశ్చయజ్ఞానములకు సాధనమైనది. అందలిగంగావసుంధరలప్రార్థనమే యంతర్నాటకకథ కాధారమైనది. ఇంత యేల? దాని మీఁదనే యితివృత్త మంతయు నిలిచియున్నది. ఇట్టి యభూత కల్పనమున భవభూతి ప్రతిభకు సాటియేది? అరణ్యావాసకాలమున నేవి సీత యెఱుఁగదో, ఏవి సీతయెడ రామునికిఁగల గాఢానురాగమునకు సాక్షులో, ఏవి యుద్దిష్ట రసమునకు సూచకములో, ఏవి యితివృత్తము వికసింప హేతువులో, అట్టి పూర్వ రామాయణములోని వృత్తాంతములను జిత్రప్రదర్శనమునఁ జూపుటయే యితని ప్రతిభను వేనోళ్ళఁ బొగడుచున్నది. ఇతని కిట్టి మహిమ కలదు కావుననే పూర్వులెందఱో యెన్ని విధములనో యితనిఁ గొనియాడియున్నారు, అందలి సీతాహరణ వృత్తాంత సందర్భమందలి 'అపి గ్రావా రోదితి' అనుదానిని జదివి పరవశుఁడై న గోవర్ధనాచార్యుఁడు తాను గొప్పకవి యయ్యు భవభూతిని —

"భవభూతే స్సంబంధా ద్భూధరభూ రేవ భారతీ భాతి,
ఏతత్కృత కారుణ్యే కి మన్యధా రోదితి గ్రావా"

అని ప్రశంసించెను. ఇతని కవితను మెచ్చుకొన్న నీలకంఠ దీక్షితులిట్లు వర్ణించి యున్నాఁడు.

"పా్రచేతసేన యాఽఽనీతా పాలితా భవభూతినా,
సర్వత శ్చర్వ్యతే వాణీ సై వా ద్య కవిమానిభిః"

వీరరసనాటకములలో నితని మహావీర చరితమున కర్హస్థానముకలదు గాని, అది యుత్తరచరితమువలెఁ బ్రసిద్ధిగాంచలేదు. మాలతీమాధవ మితని స్వకపోల కల్పనా చాతురికి నిదర్శన మగుచుఁ బండితుల హృదయ మాకర్షించినది. అందలి శృంగారమో, ఔచిత్యపారము గాంచి లాక్షణికుల పొగడ్త కెక్కినది. ఇతరము లైన యద్భుతబీభత్సభయానకాది రసములను గూడ నితఁ డాయాసంపర్భముల సముచితముగ వర్ణించె ననుట పాఠకలోకవిదితము. సౌజన్యము, అనుకూల దాంప త్యాను రాగము ఆనందవిషాదములు అపత్యస్నేహము మొదలయినవి వర్ణించుపట్టున నితఁడు హృదయము విప్పి చూపినట్లుగా మఱియొకకవి చూపలేఁడనుట యతిశ యోక్తికాదు. నదీగిరితరులతామృగవిహంగముల స్వభావవర్ణన మితనిసొమ్ము. శిఖ రిణీవృత్త మెందఱో వాడిరిగాని, ఇతని వాడుకలో, అందును గరుణరస వర్ణనమున నది యెంతయుఁ జక్కఁగా నడచినది. ఇందుకు క్షేమేంద్ర మహాకవి స్తుతి—

"భవభూతే శ్శిఖరిణీ నిరర్గళతరర్జిణీ,
రుచిరా ఘనసందర్భే యా మయూరీవ నృత్యతి"

ఇతని భావరసపదన్యాసములఁ గాంచి మైమఱచిన తిలకమంజరీకర్త యగు ధనపాలునిమాట లివి—

"స్పష్టభావరసా చిత్రైఃపదన్యాసైఃపరివర్తితా,
నాటకేషు నటస్త్రీవ భారతీ భవభూతినా"

ఇంకొక మహాకవి భవభూతి రసపోషణ విధానమున కచ్చెరువడి యిట్లు పొగడి యున్నాఁడు.

"భవభూతికవే ర్వాచ స్స్వాదన్తే రసరజ్ఞితాఃసుమనోభ్య స్సుధాస్యన్ది బన్ధమాధుర్య బన్ధుర

యెట్లున్నదో యేమి చెప్పుదును?— అని సీత యనఁగా, అమ్మా! నే నెఱుఁగుదు ననుచు, తమస యన్నమాటలు—

"తటస్థం నై రాశ్యా దపిచ కలుషం విప్రియవశా,
ద్వియోగే దీర్ఘే ఒస్మిన్ ఝుడితి ఘటనాస్తమ్భిత మివ,
ప్రసన్నం సౌజన్యా ద్దయితకరుణై ర్గాఢకరుణం,
దవీభూతం పేమ్ణా తవ హృదయ మస్మిన్ క్షణ ఇవ"

సీ. ఎఱిఁగి యూరకయ న న్నెడఁబాసె నిఁక డెంత
వంచనం బని కోపగించినట్లు
నాయాస లడుగంటె నా కెందు కిఁక నంచు
నాస్థ మాని తటస్థ మైన యట్లు
ఘనవియోగమున నాకస్మికఘటనచే
బరవశం బయి మ్రానుపడినయట్లు,
సహజసౌజన్యభాస్వర మౌటఁ బతిభక్తి
నల్క- దేఱి ప్రసన్న మైనయట్లు

గీ, భర్తదుఃఖంబునకు దుఃఖపడినయట్లు
ఘనతరం బగు ననురక్తిఁ గరఁగినట్లు
పాలు పోకున్నయట్లు నీ పట్టునందు,
నీదుహృదయంబు గనవచ్చు నిర్మలాంగి!.

"కవివాక్పతిరాజశ్రీ భవభూత్యాదిసేవితః,
జితోయయా యశోవర్మా తద్గుణస్తుతివన్దితామ్"

అను రాజతరంగిణీశ్లోకమునుబట్టి యశోవర్మ యాస్థానమున భవభూతితోఁ గూడ వాక్పతిరాజకవి యున్నట్లు తెలియును. ఇతఁడు గఉడవహ మనుప్రాకృత కావ్యమురచియించియున్నాఁడు. అందు భవభూతిస్తుతి యిట్లున్నది. ఇది, ర్ణ వ, ప్రాకృతపద్యమునకు సంస్కృతానువాదము—

"భవభూతిజలధినిర్గతకావ్యామృతరసకణా ఇవ స్ఫురన్తి,
యస్య విశేషా అద్యాపి వికటేషు కథానివేశేషు"

ఈస్తుతి, వాక్పతిరాజు భవభూతిశిష్యుఁ డనిసూచించుచున్న దనియు, 'అద్యాపి' అనుమాటనుబట్టి వాక్పతిరాజు ప్రాకృతకావ్యము వ్రాయునాఁటికి భవభూతి యుండియుండఁ డనియు, వల్వల్కారుపండితుని యూహ [1].

రాజశేఖరునినాఁటికి భవభూతిమహత్త్వము మటియు హెచ్చినది. ఈశ్వరావతారములలో భవభూతి తరువాత తానని బాలరామాయణమున వర్ణించుకొనియున్నాఁడు.

"బభూవ వల్మీకభవః కవిః పురా,
తతః ప్రపేదే భువి భర్తృమేణ్ఠతామ్,
స్థితః పున ర్యో భవభూతిరేభయా,
సవర్తతే సంప్రతి రాజశేఖరః"

భవభూతిపేర నీ మూఁడురూపకములు తప్ప మరేవియుఁ గనరావు కాని, శార్ఙ్గధరపద్ధతిలోను రసికజీవనములోను గ్రమముగా నీక్రింది రెండుశ్లోకములును భవభూతివిగా నున్నవి. ఈశ్లోకము లీరూపకములలోనివి కావు, కావున మఱియొక గ్రంథ మితని దంతరించినదో, లేక యివి యితని చాటువులో తెలియరాదు.

"నిరవద్యాని పద్యాని, యది నాట్యస్య కా క్షతిః,
భిక్షుకక్షావినిక్షిప్తః కి మిక్షు ర్నీరసో భవేత్"
"కిం చంద్రమాః ప్రత్యుపకారలిప్సయా,
కరోతి గోభిః కుముదావ బోధనమ్,
స్వభావ ఏ వోన్నతచేతసాం సతాం,
పరోపకారవ్యసనం హి జీవితమ్"

వేదశాస్త్రపారీణుఁడు లోకజ్ఞుడు సత్కవితామూర్తి ప్రతిభాశాలి యైన భవభూతివంటి మహాకవిగూడఁ దనరూపకములయెడ నరుచి చూపు సమకాలికులుండుటచే గాఁబోలు, మాలతీమాధవప్రస్తావనలో "యే నామ కేచి దిహ నఃప్రథయ న్త్యవజ్ఞా" మిత్యాదిగా వ్యాజవినయమును, ఉత్తరరామచరితప్రస్తావనలో సీతాపవాదముతో స్వకవితాపవాదము గూడ సూచించుచు "యథాస్త్రీణాం తథా వాచాం సాధుత్వే దుర్జనో జనః" అనుచుఁ గుజననిందయు నావిష్కరించెను.

---

1. చూ. M. R. Kale B. A. గారి, ఉత్తరరామచరిత్ర పీఠిక.

కాని, తనపాండిత్యకవిత్వములం దితని కెంతేని విశ్వాసము గల దని యీక్రింది శ్లోకము వల్ల దెలియఁగలదు.

"య ద్వేదాధ్యయనం త థోపనిషదాం సాంఖ్యస్య యోగస్య చ,
జ్ఞానం తత్కథనేన కిం న హి తతః కశ్చి ద్గుణో నాటకే,
యత్ప్రౌఢిత్వ ముదారతా చవచసాం య చ్చార్థతోగౌరవం,
త చ్చే దస్తి తత స్త దేవ గమకం పాణ్డిత్య వైదగ్ధ్యయోః"

ఒకపద్యమున నిద్దఱు మాటలాడుటయు, పద్యమధ్యమున భావాంతరముఁ జొనుపుటయు, ఇద్దఱు వేఱువేఱు పద్యముల సంభాషించుటయు ననెడి రచనాచాతుర్య మితనియుత్తర రామచరిత్రమున నత్యుచితముగాఁ గనవచ్చును. మఱియు నిం దున్న "అమృతా మాత్మనః కలామ్-బ్రహ్మణీవ వివర్తానాం క్వాపి విప్రలయః కృతః" ఇత్యాది వాక్యములు విజ్ఞానఘని యగు భవభూతి యద్వైతభావమును దెలుపుచున్నవి. తరువాత —

రెండు పూర్వనాటకములు:— అందు, ఉత్తరరామ చరిత్రవలె నుత్తరరామాయణకథను గైకొన్న యాఱంకముల కుందమాలను ముందు గ్రహింతము. శ్రీయుతులు మానవిల్లి రామకృష్ణకవి రామనాథశాస్త్రిగార్లు 1923 లో సంపాదించిన లిఖితపుస్తకమునుబట్టి శ్రీజయచంద్రశాస్త్రిగారు దీనిని లాహోరునగరమున ముద్రింపించి ప్రకటించిరి. ముద్రితపుస్తకములోని ప్రస్తావనలో "అరారాలపుర వాస్తవ్యస్య కవే ర్దిఙ్నా గస్య కృతిః కున్దమాలా నామ" అనుమాటలు కనఁబడుచున్నవి. ఈ మాటలు ప్రధానాధారముగా దీని కర్త దిఙ్నాగుఁ డనియు, ఇతఁడు కాళిదాసు ప్రతిపక్షుఁ డనియుఁ దెలుపుచు ఆంగ్లమందును సంస్కృతమందును బీఠికలు వెలసినవి—తంజావూరు పుస్తకభాండాగారమునందు లిఖితకుందమాలాపుస్తకములు రెండున్నవి. దురదృష్టవశమున రెంటియందును గూడ సూత్రధారోక్తులతోఁ బ్రథమాంకము మొదటిపుట యొకటి నశించినది. అందుచే స్థాపనలోఁ గృతికర్తను దెలుపుమాట లెట్లున్నవో తెలియకపోయినది గాని, నాటకాన్త గద్యములలో రెంటను గూడ "అనూపురాధస్య [1] కవే ర్ధీరనాగస్య కృతిః కున్దమాలా నామ నాటకం సమాప్తమ్" అనుమాటలు స్పష్టముగాఁ గనఁబడుచున్నవి. ముద్రిత నాటకమందును వీటియందును గనవచ్చుగ్రంథ మంతయు సమానమే కావున

---

1. ఈపద మర్థము గాకున్నది. ఇది నివాసమునో వంశమునో తెలుపునది కావచ్చును. ఇందు కొంత పోయి యుండును.

అముద్రితమైన తంజావూరులోని కుందమాల వే అనుటకు వీలులేదు. బహువిధముల నాలోచింపఁగా దీనికర్త విఖ్యాతుఁడైన దిఙ్నాగుఁడు కాఁడని తోఁచుచున్నది. ఐనను, గ్రంథసంపాదక ప్రకాశకుల యభిప్రాయ మించుక పరామర్శింతము,

దిఙ్నాగుఁడను నొకబ్రాహ్మణుఁడు, కాంచీమండలమునకుఁజేరియున్న సింహవక్త్రనగరమున జన్మించి పండితుఁడై న్యాయవిద్యావిశారదుఁడై బౌద్ధమతావలంబియై నలాందమొదలగు విద్యాపీఠములయందలి విద్వాంసులను వాదమునగెలిచి యనేకులను బౌద్ధమతమునకుఁ ద్రిప్పెనని టిబెట్టుదేశమందలి గ్రంథములలోనున్నట్లు తత్త్వసంగ్రహపీఠికలో వ్రాయఁబడినది. దిఙ్నాగకృతములుగా న్యాయప్రవేశము ప్రమాణసముచ్చయము ఆలంబనపరీక్ష త్రికాలపరీక్ష మొదలగు న్యాయవిషయక గ్రంథములు కనఁబడుచున్నవి. మల్లినాథుఁడు—

స్థానా దస్మా త్సరసనిచులా దుత్పతోదుఙ్ముఖః ఖం,
దిఙ్నాగానాం పథి పరిహరన్ స్థూలహస్తావలేపాన్"

అను మేఘసందేశములోని వాక్యములకు ముఖ్యార్థము వ్రాసి కర్ణాకర్ణికగా వినపచ్చిన తననాఁటి కాళిదాస విషయకకింవదంతినిబట్టి – నిచులుఁడను మహాకవి కాళిదాస సహాధ్యాయుఁడు. కాళిదాసునుగూర్చి యితరులు కావించు దూషణములను బరిహరించుచుండువాఁడు–దిఙ్నాగాచార్యుఁడు కాళిదాసు ప్రతిపక్షుఁడు – అనుచు ధ్వన్యర్థము వ్రాసియున్నాఁడు. దక్షిణావర్తనాథుఁడను మఱియొక మేఘసందేశ వ్యాఖ్యాతకూడ దిఙ్నాగుఁడనెడి యొకయాచార్యుఁడు కాళిదాస శ్లోకముల నాక్షేపించుచుండెడివాఁడని మల్లినాథునికిఁ బూర్వము వ్రాసియున్నాఁడు. ఇట్లు దిఙ్నాగుఁడనెడి యొక గొప్ప పండితుఁడు పూర్వమున్నట్లు తెలియుచున్నను, ఇతఁడే కుందమాల కర్తఐనట్లు ప్రమాణ మేదియుఁ గనఁబడదు. కుందమాల నాల్గవ యంకములో రామని మాటగా నున్న—

"ద్యూతే పణః ప్రణయకేళిషు కంఠపాశః
క్రీడాపరిశ్రమహరం వ్యజనం రతాన్తే,
శయ్యా నిశీథకలహే హరిణేక్షణాయాః,
ప్రాప్తం మయా విధివశా దిద ముత్తరీయమ్"

అనెడి శ్లోకము భోజదేవుని శృంగారప్రకాశమందును, మహానాటక మందును గూడఁ గనఁబడుచున్నది. మఱియు సూత్రధారుని మాటగా నున్న యిందలి....

"లఙ్కేశ్వరస్య భవనే సుచిరం స్థితేతి,
రామేణ లోకపరివాదభయాకులేన,
నిర్వాసితాం జనపదా దపి గర్భగుర్వీం
సీతాం వనాయ పరికర్షతి లక్ష్మణో ఽయమ్"

అనుశ్లోకము సాహిత్యచర్వణమున గనబడుచున్నది. అంతేకాని, భోజ మహారాజునకు బూర్వులైన లాక్షణికులలో నొకరును గూడ నిందలి యొకశ్లోకము నుదాహరించినట్లు కనరాదు. నిజముగా నేతత్కర్త న్యాయశాస్త్ర నిష్ణాతుడు బౌద్ధమత ప్రచారకుడు కాళిదాస ప్రతిపక్షుడు నైన దిఙ్నాగుడే యైనచో నతని యీ కృతిలోని శ్లోకమొకటియైన దండిభామహవామనాదు లెఱుగ కుందురా? రాజశేఖరాదిమహాకవులు మహాకవి యైన యితని పేరు స్మరింపకుందురా? కవిపేరు తెలుపకపోయినను, "కుందమాలా ఽత్ర సుశ్లిష్టా సన్ధిపఞ్చక సంయుతా" అనుచు నాటకముపేరు చెప్పినవాడు భావప్రకాశకర్త యగు శారదాతనయుడు. భోజుని పెత్తండ్రి యైనముంజమహీపాలుని యాస్థానకవి యైనధనంజయుడు కూడ దీని నెఱుగడు. దీనిశ్లోక మెఱుగడు. భోజుడిందలి శ్లోక మెత్తెను గావున ధనం జయుని కీ కుందమాలాకర్త సమకాలికుఁడేమో! అందుచే గింవదంతినిబట్టి మేఘ సందేశవ్యాఖ్యాతలు పేరొక్కన్న దిఙ్నాగుడే యీ కుందమాలాకర్తదిఙ్నాగు డనుమాట ప్రబలప్రత్యక్షప్రమాణరూఢమగువఱకును విశ్వసనీయము కాఁజాలదు. మఱియు——

ప్రస్తావనలో నున్న అరారాలగ్రామము తత్త్వసంగ్రహపీఠికలోఁ జెప్పఁబడిన సింహవక్త్రినగర మనుట కాధారము కనరాదు.

"జంభారిమౌళిమందారమాలికామధుచుంబినః
పిబేయు రంతరాయాబ్ధిం హేరమ్బపదపాంసవః"

అనెడి యిందలి మంగళాచరణశ్లోక మితఁడాపీఠిక చెప్పిన బౌద్ధవిద్వాంసుఁ డనుట కవకాశ మీయదు. కుందమాలాసంపాదకు లా బౌద్ధవిద్వాంసుఁడే యితఁ డనుటకై సింహళద్వీపములోని యనురాధపురమే లేఖకప్రమాదమువలన 'అరా రాల' పురమైన దని తలంచిరి గాని, అదియు విశ్వసనీయముగా లేదు. ఊహల కంత మెక్కడ? ఇంతకును, పూర్వోక్తలిఖిత పుస్తకములలో ధీరనాగుడు ప్రత్యక్ష మగుచుండ నతనిని ద్రోసివేయుట యెట్లు? ఇది లేఖకప్రమాదమో! అదే లేఖక

ప్రమాదమో ! ఏమైనను దీనికర్త ధీరనాగుఁడే కాని దిఙ్నాగుఁడు కాఁ డని నా యభిప్రాయము. ఇఁక విషయము——

ఉత్తరరామచరిత్రికంటె నెక్కువగా నిది యుత్తరరామాయణకథ ననుసరించినది. లక్ష్మణుఁడు సీత నడవికిఁ గొనిపోవుటయందు దృశ్యముకాదు. ఇం దగును, అశ్వమేధప్రసక్తి రెంటను గలదుగాని, దానికంటె నిది విస్తృతము. అందు వాల్మీకి నాటకాంతమునవచ్చి సీతాకుశలవులను రామున కర్పించును. ఇందు ప్రథమాంకమందే వాల్మీకి వచ్చును. అందలి పరిత్యక్త సీతగతికంటె నిందలిది వేఱు. పైగా, అందు విదూషకపాత్రమునకుఁ జోటు లేదు. ఇందు కల్పింపఁబడినది. ఇట్టిభేదములున్నను, చిన్నచిన్న పోలికలును గొన్నికలవు. అందు రాముని యవస్థకు రాళ్ళేడ్చిన వని చెప్పిన లక్ష్మణుఁడే యిందు సీతకష్టమునకు, బఱులేడ్చుచున్న వని చెప్పెను. అశ్వమేధయాగమున నాకు ధర్మపత్ని సీతాప్రతికృతి యని యందు వాసంతితో రాముఁ డన్నమాటనే యిం దతనిమాటగా లక్ష్మణుఁడు సీతతో ననెను. అందు వసిష్ఠుఁడు సీతకుఁ బంపిన 'వీరప్రసవాభూయాఃʼ అనునాశీర్వచనమే యిందు 'వీరప్రసవా భవʼ అను విధమున వాల్మీకినోట వచ్చును. అంతగా గణింపఁ దగనియిట్టి పోలికలు కొన్ని యున్నను మొత్తముమీఁద రచనములు భిన్నములుగానే కనఁబడును. అందుచే నిది దానిని జూచి పుట్టిన దని యెత్తిచెప్పఁ జాలము గాని, గుణ పరీక్ష గావించునపు డుత్తరరామచరిత్ర దగ్గఱఁ గుందమాల నిలవఁ జాల దని మాత్రము చెప్పవచ్చును. ఇఁక——

రెండవ దాశ్చర్యచూడామణి. పూర్వరామాయణ కథాశ్రయమైన యది యేడంకముల నాటకము. ఇది 1926 లో, మహామహోపాధ్యాయ కుప్పుస్వామి శాస్త్రిగారి పీఠికతో మదరాసు నగరమున ముద్రిత మైనది. దీనికర్త శక్తిభద్రుఁడు. ఇతఁడు శంకరాచార్యుల శిష్యుఁ డనెడి వాడుక మఱుమాఱు లేకుఁగలదఁట. క్రీ. శ. ౮౩౫—౮౫౫ నడుమఁ గేరళదేశము పాలించినవాఁడును, తపతీసంవరణము సుభద్రాధనంజయయు ననెడి రెండునాటకములను, ఆశ్చర్యమంజరీకథయు నిర్మించిన వాఁడు నగుకుల శేఖరవర్మ కాలమున సమకూర్చఁబడ్డ త్రిఖండీపక్ష ప్రకరణము. అనెడి సూచికలలోఁ బేర్కొనఁబడిన పదునాఱు నాటకములలో, ఈ యాశ్చర్య చూడామణి కనఁబడుచున్నది గావునను. దీని పరిస్తావనలో——

"ఆర్య! అత్యాహితం ఖల్వేతత్, ఆకాశం ప్రసూతే పుష్పాణీవ నికతాస్తైల ముత్పాదయన్తి. యది దక్షిణస్యా దిశః, ఆగతం నాటక నిబన్ధనమ్" అను నటీ

వాక్యమునుబట్టి దక్షిణదిక్కున నుదయించిన నాటకముల కిది మొదటి దైనట్లు కనఁబడుచున్నది గావునను, కులశేఖరవర్మకుఁ బ్రాచీనుఁడై శక్తిభద్రుఁడు క్రీ.అష్టమ శతాబ్ది కడపటనో నవమశతాబ్ది మొదటనో యుండియుండు నని శాస్త్రిగారు నిర్ణయించిరి. వామనాద్యాలంకారికు లెవరును దీనిని బేర్కొనకపోయినను, ఇతని కాలము నిర్ణయించుటకుఁ దగిన ప్రమాణములు లభించునంతవఱకు నీ మాటయే నిలచును.

వీరకార్యాద్భుతరసభూయిష్ఠమై యాశ్చర్యకరములకీది చూడామణి యగుట నాశ్చర్య చూడామణి యనఁబరఁగుచున్న దని దీని వ్యాఖ్యాత చెప్పుచున్నాఁడు, ఈ వ్యాఖ్యాత పేరు తెలియదు గాని గ్రంథాంత మందున్న శ్లోకమున నితఁడు భారద్వాజ గ్రామవాసి, కుమారిలమతానుయాయియైన బ్రాహ్మణుఁడని మాత్రము తెలియు చున్నది,

ప్రస్తావనలోని మాటనుబట్టి శక్తిభద్రుఁడు, ఉన్మాదవాసవదత్త ప్రభృతికావ్య ముల కర్తయని తెలియునుగాని, అట్టి వింకను బయటికి రాలేదు. పై పేరునుబట్టి యితఁడు భాసుని స్వప్న వాసవదత్త చూచియున్నాఁడనుటకు నిదర్శనముగా నతని పలెనే యితఁడిందు ప్రస్తావన యనక స్థాపనాశబ్దమునే వాడెను. కథ సుప్రసిద్ధము. ఐనను, సంవిధాన మించుక యపూర్వ మని యీక్రింది గ్రంథాంత శ్లోకమునఁ దెలియును.

పర్ణశాలా శూర్పణఖా మాయాసీతా తతఃపరమ్,
జటాయుషో వధోఽశోక వనికా ప్యఙ్గుళీయకమ్,
సప్తమో ఽఙ్క స్తత శ్చేత్థం చూడామణ్యఙ్క కీర్తనమ్,

దీనినిబట్టి యిం దరణ్యసుందరకాండముల వృత్తాంతముమాత్రము సంగ్రహము గాఁ బ్రదర్శనోచితముగా నున్నదని తెలియగలదు. కవిత్వము పూర్వకాల కవిత్వము వలె రసవంతమై హృద్యముగానే యున్నది. తరువాత—

వేణీసంహారము. దీనికాలము సరిగాఁ దెలియరాదు. కాని, ఆనందవర్ధన వామ నాచార్య లిందలి శ్లోకములను దమలక్షణముల నుదాహరించుటచే నిది, ఉత్తరరామ చరితమున కించుక తరువాత, క్రీ. అష్టమశతకమున నుదయించిన దని మాత్రము చెప్పవచ్చును. దీని కర్తయైన భట్టనారాయణ్ణ కవి కాన్యకుబ్జమునుండి వంగదేశమునకు వచ్చినవాఁడని కొంద అభిప్రాయపడిరి గాని, అందుకుఁ దగిన ప్రమాణము కనఁబడదు.

వీరరసప్రధానమైన యీ నాటకము సుప్రసిద్ధ నాటకములలో నొకటి. దుశ్శాస నుఁడు ద్యూతసభలోని కీడ్చుకొనివచ్చినపుడు విడిపోయిన ద్రౌపది శిరోజములను భీముఁడు మహాసంగ్రామమున దుర్యోధనుని తొడలు తెగఁగొట్టి వానిరక్తమునఁ దడిసిన చేతులతో ముడివేయుట యను భారతకథ యిందలి యితివృత్తము. ఇందు, కౌరవశతమును సంహరించుట దుశ్శాసనుని పొట్ట చీల్చి నెత్తురు త్రాగుట యను భీముని ప్రతిజ్ఞలు కూడ నిర్వహింపఁబడినవి. ఈ క్రింది భీమవచన మీనాటకమందలి సారాంశమును దెల్పును.

చత్వారో వయ మృత్విజ స్స భగవాన్ మర్మోపదేష్టా హరిః,
సంగ్రామాధ్వరదీక్షితో నరపతిః పత్నీ గృహీతవ్రతా,
కౌరవ్యాః పశవః ప్రియాపరిభవక్లేశోపశాన్తిః ఫలం,
రాజన్యోపనిమన్త్రణాయ రసతి స్ఫీతం యశోదున్దుభిః''

ఈక్రింది సాభిమాన మైనభీమవచనము వీరరసము వెడలఁగ్రక్కుఁ గావ్య ఫలము సూచించుచున్నది.

''ఊరూ కరేణ పరిఘట్టయత స్సలీలం
దుర్యోధనస్య పురతో ఽపహృతాంబరా యా
దుశ్శాసనేన కచకర్షణభిన్నమౌళి
స్సా ద్రౌపదీ కథయత క్వ పునఃప్రదేశే''

లోకవిఖ్యాత మైనదీనికి సమకాలిక మనఁదగినదియు, వీరరసప్రధాన మయ్యు రాజనీతిప్రయోగబంధుర మైనదియు ముద్రారాక్షస మనెడిచరిత్రాత్మకనాటకము. ఈనాటకము బృహత్కథామూల మని దశరూపక వ్యాఖ్యలో ధనికుఁడు చెప్పియున్నాఁడు. దానినిబట్టి నందమౌర్యవృత్తాంతము బృహత్కథలో నున్న దని తెలియ నయ్యెడి. సామంతరాజైన వటేశ్వరదత్తునికిఁ బౌత్రుఁడును మహారాజైన పృథున్యపాలునిపుత్రుఁడునైన విశాఖదత్తుఁడు నిర్మించిన యీ కావ్య మెప్పటి దనువిషయము నేఁటికిని నిశ్చితము కాలేదు. కావ్యాలంకారసూత్రవృత్తి లోను ధ్వన్యాలోకములోను గూడ నీ నాటకములోనిశ్లోక మొక్కటియు నుదాహరింపఁబడినట్లు కనఁబడకుండుట వాని కిది పరమై యుండు ననుట కొకహేతు వగుచున్నది. ఇది యిట్లుండ, ద్వితీయాంకమున విరాధగుప్తుఁ డమాత్యరాక్షసునితో సంభాషించు సందర్భమునం దున్న—

"ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః
ప్రారభ్య విఘ్న విహతా విరమన్తి మధ్యాః,
విఘ్నైః పునః పున రపిప్రతిహన్యమానాః,
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజన్తి"

అనుశ్లోకము భర్తృహరి నీతిశతకమునఁ గనఁబడుచున్నది. దీనినే ధనికుఁడు దశరూపకావలోకము ద్వితీయప్రకాశమున 'యథా వా భర్తృహరిశతకే' అనుచు నాయకస్థిరత్వమున కుదాహరించియున్నాఁడు. కాని, అందు, కడపటిపాదము "ప్రారబ్ధ ముత్తమగుణా స్త్వ మి వోద్వహన్తి" అనువిధమున నున్నది. సందర్భ మునుబట్టి యీ శ్లోకము ముద్రారాక్షసములోని దనుట నిజము. ఇంక నిట్లే యితర శ్లోకములు కొన్ని ప్రక్షిప్తములైన భర్తృహరిశతకమున నిది దశరూపకోత్పత్తికి మున్నే చేరియుండుటయు నిజము. ఇందుకు ధనికుఁడుదాహరించిన పాఠమే ప్రమాణము. విరాధగుప్తుఁడు మంత్రిరాక్షసునితోఁజెప్పునపుడుచితమగు 'త్వమివ' (నీవలె) అనునది నీతిశతకమున నతుకదు. అయినను, ప్రాచీనమైన భర్తృహరిశతకములో నీపద్యము గాంచినధనికుఁడు ముద్రారాక్షసమున దీనిని జూచియో చూడకయో యిది భర్తృహరిశతకములోని దని యుదాహరించి యుండును. తరువాత నీపాఠము 'నపరిత్యజన్తి' యనువిధమున మాఱినది. అదే లిఖితముద్రారాక్షస పుస్తకములకెక్కి యచ్చులో స్థిరపడినది. దీని నంతను బట్టి చూచినచో ముద్రారాక్షసము పదియవ శతాబ్దికి వెనుకటి దని తెలియకపోదు. కాశీనాథత్ర్యంబకతిలాంగుపండితులు దీని కాలమును గూర్చి సవిమర్శముగాఁ జర్చించి, ఇది మిక్కిలి యర్వాచీన మనెడి పాశ్చాత్యులమతములు ఖండించుచు, క్రీ. ౭–౮ శతాబ్దులలో నిది పుట్టియుండు ననెడియభిప్రాయము సూచించిరి[1]. వామనాదు లిందలిశ్లోకము లుదాహరింపక పోవుట యొకయాక్షేపము గా గణింపకపోయినచో వారియభిప్రాయము సయుక్తిక మన వచ్చును. గణించినచో నిది క్రీ. ౯౦౦ ప్రాంతములోని దని యూహింప వచ్చును. ఇంతకంటె సరిగా నిశ్చయింప గతి లేదు.

చాణక్యుఁడు చంద్రగుప్తుని నందసింహాసనమునఁ బ్రతిష్ఠించి, వివిధోపాయములు పన్ని మంత్రిరాక్షసు నతనిమంత్రిఁగాఁ జేయుట యనెడి యిందలి ప్రధాన వస్తువు లోకప్రసిద్ధము. చందనదాసునింట దొరకినరాక్షసునియుంగరము (ముద్ర) ఆధారముగా నతని వశపఱచుకొనుట సంభవించుటంజేసి యిది ముద్రారాక్షస

---

1. చూ. నిర్ణయసాగరముద్రణము, ముద్రారాక్షసపీఠిక–1908.

మనఁబడినది. కథాకల్పన మత్యద్భుతము, అతిగంభీరము. కవిత్వము మృదుమధురము సరసము. పాత్రరసపోషణము నిరుపమానము. రాక్షసుఁడు నందవంశపక్షపాతి స్వామిభక్తుఁడు ప్రతిభాశాలి కార్యజ్ఞుఁడు రాజ్యతంత్రస్వతంత్రుఁడు. అయితే నేమి? చాణక్యునికపటరాజనీతితోడి కుతంత్రములకు లొంగిపోయి చివరకు మలయకేతువునకుఁ గూడ నప్రియుఁడై ప్రాణమిత్రుఁడైన చందనదాసు తనకై శత్రువఁగుట యెఱింగి యిట్లు విచారించెను.

"కిం గచ్ఛామి తపోవనం, న తపసా శామ్యే త్సనైరం మనఃకిం భర్తృ ననుయామి. జీవతి రిపౌ స్త్రీణా మియం యోగ్యతా,కిం వా ఖడ్గసఖఃపతా మ్యరిబలే, నై తచ్చ యుక్తం భవే,చ్చేత శ్చన్దనదాసమోక్షరభసం రున్ధ్యా త్కృతఘ్నం న చేత్"

రాక్షసుఁడును రాజనీతి కుశలుఁడే. అయిననేమి? అతఁడు చంద్రగుప్తుని జంపఁగావించిన విషకన్యా ప్రయోగాదులు చాణక్యనీతిచేఁ దిరుగఁబడి పర్వతకాదుల వినాశమున ఫలించినవి. చాణక్యుఁడు రాక్షసుని లొంగదీయఁ గావించిన యుపాయములన్నియు నమోఘముగా ఫలించినవి, రాక్షసుఁడు వీరుఁడు మాని రాజ్యతంత్రజ్ఞుడు. కాని, చాణక్యుని వంచనముతోడి రాజనీతి కతనినీతి చాలినదికాదు. విక్రమించి రాక్షసుని బట్టరాదు. అతఁడు బలవంతముగాఁ జావరాదు. బ్రతికియుండి చంద్రగుప్తునికి హాని చేయరాదు. అతఁడు మంత్రికానిచో మౌర్యుని రాజ్యము వృద్ధికిరాదు. తానెత్తిన యెత్తుతో పనగజమువలె నతఁడు వశ్యుఁడు కావలెను. ఇది చాణక్యుని నయపద్ధతి, అట్లే జరిగినది. ఇందు కతనిముద్రలభించుట చందనదాసును బంధించుట పరమసాధనములైనవి. ఇట్లు, ఎత్తుమీఁది యెత్తుగా నెప్పటికప్పుడు ప్రేక్షకుల లాశ్చర్య విషాద సంతోష పరవశులై కథామయ హృదయులయ్యునట్లు విచిత్రములు కల్పించి యితివృత్తము నడపిన విశాఖదత్తుని ప్రతిభ యనన్య సామాన్యము. తరువాత——

అనర్ఘరాఘవము. దీనికర్తయగు మురారి మహాకవి. తండ్రి వర్ధమానభట్టుల పుత్రుఁడు. సర్వశాస్త్రజ్ఞుఁడు బాలవాల్మీకి. బిరుదాంకితుఁడు ఇతఁడు కాళిదాసుని మిది యని నిశ్చయింప వీలులేదు కాని, ఉత్తమమైన మహాకావ్యములోని పద్ధతియొక టియు వామనుఁడుదాహరింపకపోవుటచే నతని కితఁడు పూర్వుఁడనవలసి వచ్చుచున్నది. తొమ్మిదవ శతాబ్దిలోని రత్నాకరకవి తన హరవిజయకావ్యములోఁ జెప్పిన-(౩౯ సర్గ)

V.R.NARLA D.P.R.I. Acc. No.

"అజ్జే్ఞ ఒథ నాటక ఇవో త్తమనాయకస్య,
నాశం కవి ర్వ్యాధిత యస్య మురారి రిత్థమ్"

అను శ్లోకములోని—అంక నాటక కవి మురారి—పదము లప్రకృతార్థములై మురారిని దెల్పుచుండుటచే నతని కితఁడు పూర్వ్ఁ డని యూహింపఁబడుచున్నది. అందుచే నితఁడు క్రీ. శ. ం—ళం నడుమ నున్నవా: డనవలసివచ్చినది. మఱియు "యది ఋణ్ణం పూర్వైరితి జహతి రామస్య చరిత" మ్మనెడి యితని మాటలనుబట్టి యితనికిఁ బూర్వ మనేకులు రామనాటకములు ప్రాసియున్నారనుట విస్పష్టమగు చున్నది గావున, మహావీరచరితో దా త్తరాఘవాదు లనర్ఘ్ు రాఘవమువకుఁ బూర్వము లని భావింపవలసియున్నది.

మహావీర చరితముకంటెఁ దననాటకము చక్కఁగా నుండవలె నన్నతలం పుతో మురారి యనర్ఘ్ు రాఘవము రచియించె ననెడి యభిప్రాయము పూర్వమే వ్యాప్త మైనది. కథాసన్నివేశమునం దట్టి గుణమును గోచరించును. ఇందు కొక పూర్వచాటువుగూడఁ గన:బడుచున్నది. ఇది శ్లిష్టార్థ మైనను బ్రికృతోపయోగి కాఁగలదు.

"మురారిపదచిన్తాయాం భవభూతే స్తు కా కథా,
మురారిపదచిన్తా చే త్తథా మాఘే మతిం కురు"

మఱియు, అనర్ఘ్ు రాఘవ మాకాలముననే మెప్పు గాంచిన ట్లీ క్రిందిశ్లోకము చెప్పుచున్నది.

"దేవీం వాచ ముపాసతే హి బహవ స్సారంతు సారస్వతం,
జానీతే నితరా మసౌ గురుకుల క్లిష్టో మురారిః కవిః"

వీరరసప్రధానమైన యీ నాటకము కథాపాత్రిరసౌచిత్యములఁ బ్రశంస కెక్కినమాట నిజ మైనను, తక్కిన నాటకములవలెఁ గాక, భాషలో దృఢజ్ఞాన మలవఱచుకొనుటకు భాషాభిమాను లెక్కువగా నాదరించి పఠనపాఠవ్యవహారమునఁ బెట్టుటచే నిది మిక్కిలి ఖ్యాతి గాంచినది. అందుచే లోకమున వ్యాపించిన పూర్వ రామాయణకథాశ్రయములైన నాటకములలో నిది యగ్రగణ్య మైనది. భాష క్లిష్ట మైనను శైలి సరళముగా నుండును. కవి తన బహుశాస్త్ర విజ్ఞానము ప్రదర్శించుట కుపయోగించిన పారిభాషికపదము లర్థజ్ఞానమున కడ్డుపడును గాని, అర్థము తెలిసి

కొన్నిపదప నవి మిక్కిలి సముచితములైకనఁబడును, ఐనను, ఇది పఠనపాఠరమ్య మైనట్లు ప్రదర్శనరమ్యము కాఁజాలదు. అందుచేతనే యీక్రింది చాటువు పుట్టినది.

"యే శబ్దశాస్త్రనిష్ణాతా యే శీలితని ఘంటవఃఁ,
తేషా మే వాధికారోఽస్తి మురారికృతనాటకే"

చతుర్థాంకములోని రామజామదగ్న్యసంవాదము చదువునపుడు వీరముకంటె హాస్యము ముందు కనఁబడును. ఈవిషయమున భవభూతికంటె నితఁ డెక్కువ చూపిన చాతుర్యము కనరాదు. పంచమాంకమున రామలక్ష్మణులవద్దకు గుహుఁడు వచ్చినపుడు సుగ్రీవునివిషయమై లక్ష్మణుఁ డన్నమాట లంతగాఁ బాత్రోచితములు కావు, ఆమాటలను "యయాకయాచిద్వాచా సౌమిత్రి రభిదధాతునామ"ఏదో సౌమిత్రి యన్నాఁడు దాని కే మనుచు రాముఁడు సర్దినను, అవి వెగటుమాటలే కాని, ఆ సందర్భములోని యీ క్రింది శ్లోకము మాత్రము లక్ష్మణుని వీరావేశము సూచించుచుఁ జక్కఁగా నున్నది.

"పితా యం రేతోధా స్తవ తరణి రస్మత్కులగురు,
ర్మను ర్వైవస్వాత్రేయ స్త దపి సహజం మిత్ర మసి నఃఁ,

అథాపి జ్ఞాతేయం శిథిలయసి కాపేయతరళ,
శ్శరా స్తన్మే వాలిక్షితజరసలోలాఃఁ ప్రతిభువఃఁ,

ఐనను, సీతారామపాత్రపోషణమునఁ జాతుర్యము చూపిన యీ నాటకము విశ్వద్రంజకమై వెలయుచున్న దనుట వాస్తవము,

కాశ్మీరీయుఁడును, అవంతివర్మయాస్థానములోనివాఁడు నగు శివస్వామి నాఁటి కానాటక ప్రకరణము లనేకములు రచియించినవాఁ డని వినవచ్చునుగాని, అందొక టియుఁ గనఁబడదు. మాయురా జుదాత్తరాఘవము నిర్మించినట్లు ధనికునిమాట వల్లఁ దెలియును గాని, అదియు మాయ మైనది దశరూపకవ్యాఖ్యలో ధనికుఁడు పేర్కొన్న ఛలితరామము, పాండవానందము త్రిపురదాహడిమము మొదలైనవి ప్రచ్ఛన్నము లైనవి. సముద్రమంథన సమవాకారమును భరతాచార్యుఁడు పేర్కొనెను గాని, దానిని భాసకాళిదాసాదులే యెఱుఁగరు. ఇట్లు ప్రాచీనము లైనరూపకము లెన్ని కాలగర్భమున నణఁగిపోయినవో యూహింప శక్యము కాదు. ఎట్ల

యినను మురారిమాటనుబట్టి యతనికిఁ బూర్వ మెన్నో రామనాటకము లుదయిం చినవని మాత్ర మూహింపవచ్చును. తరువాత లెక్కకువచ్చునవి--

రాజశేఖరుని రూపకములు. మాధవాచార్యుని శంకరవిజయమున నాటక త్రయకర్త యని ప్రశంసింపఁబడిన రాజశేఖరుఁ డితనికంటె వేఱు. అతఁడు కేరళ రాజు. మనరాజశేఖరుఁడు కావ్య మీమాంసాదికర్తయై ప్రసిద్ధి గన్నవాఁడు. ఇతని కాల మింతకు మున్నే తెలిసికొనియున్నాము.

అవంతివర్మ రాజునకు సమకాలికులగు నానందవర్ధనరత్నాకరులను స్తుతించి నట్లు కనఁబడుటచే [1] వారి కితఁడు పరుఁడు క్రీ. శ. ౯౫౫ ప్రాంతమంచలి జైనసోమ దేవుఁ డితనిని స్తుతించెను గావున నతని కితఁడు పూర్వుఁడు. బాలరామాయణాదుల లోని ప్రస్తావనలవల్ల నితఁడు యాయావరవంశీయుఁడు సురానందుని సంతతివాఁడు అకాలజలదకవిమునిమనుమనికొడుకు శీలవతీదుర్దుకుల (దుహిక) పుత్రుఁడు రఘు కులచూడమణి యగుమహేంద్రపాలునిగురువు ననియు, ఇతని పూర్వపురుషుఁ డగు సురానందునినాఁ డితని వంశమువారు చేదిదేశవాసు లనియు, అకాలజలదునినాఁడు మహారాష్ట్రదేశవాసు లనియుఁ దెలియుచున్నది. కాని, బిల్హణకవి కాశ్మీరము విడిచి కర్ణాటదేశము చేరినట్లే యితఁడు స్వదేశము వదలి కాన్యకుబ్జము చేరినవాఁడు. కర్పూరమంజర్యాది ప్రస్తావనలలో "మహేంద్రపాలస్యగురుః-నిర్భయరాజస్య తథో పాధ్యాయః" అనుచు నిర్భయ రాజను మఱియొక పేరుగల మహేంద్రపాలునికిఁ దాను గురువైనట్లు వర్ణించుకొని యున్నాఁడు. ఆకాలమందలి రాజగురువులు బ్రాహ్మ ణులగుటచే నితఁడు బ్రాహ్మణుఁడే యనఁదగును. చా ఉహాణకుల మందలి కన్య యైన యవంతి సుందరి తన భార్యయని వర్ణించుకొనుటచే క్షత్రియుఁ డనరాదు. ఆనులోమవివాహవిధినిబట్టి యితఁడామెను బెండ్లాడియుండును. ఆకాలమందాచారమున్నది. ఈచా ఉహాణశబ్దమే చాహువాన- చా హమాన-రూపముల వాడుక కెక్కినది. ఇదే చౌహాణయైనట్లు కనఁబడుచున్నది. హమ్మీరనరపతి మొదలగు కొందఱు చౌహాణరాజులుగా వర్ణింపఁబడియున్నారు.

ఇతఁడు కర్పూరమంజరిలోఁ దనకు నామాంతరముగా రజనీవల్లభ శిఖండ శబ్దమును ప్రయోగించుకొన్నాఁడు.

---

1. ఆనందవర్ధనః కస్య నాసీదానందవర్ధనః---ఇతీవ సక్తులో ధాత్రాకవిరత్నాకరోఽపరః. సూక్తిముక్తావళీ సుభాషితహారావళులలో రాజశేఖరునివిగా నున్నవి.

బాలరామాయణ ప్రస్తావనలోని 'విద్ధి న ష్షట్ప్రబంధాన్' అను మాటను బట్టి యితఁ డాఱుప్రబంధములు రచియించినట్లు తెలియును. కర్పూరమంజరి విద్ధ సాలభంజిక బాలరామాయణము బాలభారతము (ప్రచండపాండవము) ఇవి ప్రసిద్ధములు. కావ్యమీమాంస ప్రబంధములలోఁ జేర దన్నచో నిక రెండుండ వలెను. ఆపర్టుపండితుఁ డితని సవ్యాఖ్యలిఖితసట్టక మొకటి సంపాదించె నని విని కిడి. అది నిజ మైతే, సుభాషితావళ్యాదులలో రాజశేఖరకృతములుగాఁ గన వచ్చెడి కవిప్రశంసాపరములైన బహుశ్లోకములవల్ల నితఁడు కవివిమర్శ మను నొక గ్రంథము రచియించె ననెడి ప్రతీతి విశ్వసనీయ మగును. ఇతఁడు బాలరామాయణ మున భవభూతి భర్తృమేంఠ శంకరవర్మ తరల కవిరాజులను, కర్పూరమంజ రిలో మృగాంకలేఖాకథ రచియించిన యపరాజితకవిని హాలహరిచంద్ర నందిచంద్ర కోటిస కవులను బేర్కొనియున్నాఁడు.

ఇతని రూపకములలో, కర్పూరమంజరి మొదటిది. ఇది ప్రాకృతమున రచి యింపఁబడినసట్టకము. ప్రవేశకవిష్కంభములు లేక, అంకములకు బదులు నాలుగు జవనికాంతరములు కలది సట్టక మనఁబడును. ఇది యితని భార్య సంతో షమునకు రచియింపఁబడిన దని యీక్రింది ప్రస్తావనాపద్యము తెల్పును.

"చాహువానకులమౌళిమాలికా, రాజశేఖరకవీంద్రగేహినీ,
భర్తుఃకృతి మవంతిసుందరీ, సా ప్రయోజయితు మేత దిచ్ఛతి"

సంస్కృతవాక్కులు పురుషులవంటివి, కఠినములు. ప్రాకృత వాక్కులు సుకుమారములు స్త్రీలవంటివి, అని యితని యభిప్రాయము. శృంగార ప్రధానమైన యీ రూపకమున, చండపాలుఁ డనురాజు, వినోదార్థముగా భైరవానందుఁడు మంత్రసిద్ధిబలమునఁ దనయింటికి రప్పించిన తనపట్టమహిషి పిన తల్లి కూతురును, కుంతలరాజపుత్రియునైన కర్పూరమంజరిని బెండ్లాడుట వర్ణింపఁ బడినది. దేశభాషలో వ్రాయబడిన రూపకముల కిదే మొదలు. దీనికిఁ బూర్వము కేవలప్రాకృతమున రచియింపఁబడినరూపకము కనఁబడదు. రూపకము సర్వసా ధారణముగా రంజకము కావలె నన్నయూహ కిది తార్కాణము-బాలరామా యణము పసంకములమహానాటకము. ఇందు రామాయణకథ యంతయు సంగ్ర హముగా వర్ణింపఁబడినది-బాలభారతము కూడ నిట్లే మహానాటకమై భారత కథ యంతయు సంగ్రహించినట్లు తోఁచునుగాని, రెండంకముల గ్రంథము మాత్రమే సజీవమై యున్నది. మొదటియంకములో ద్రౌపదీస్వయంవరము, అర్జునుఁడు

రాధావేధ మనులక్ష్యము గొట్టి పందెము గెలుచుట ; రెండవదానిలో మాయ జూదము, అవమానితులైన పాండవులు ద్రౌపదితో నడవికిఁ బోవుట, అనువిషయములు వర్ణింపఁబడినవి. విద్ధసాలభంజిక నాలుగంకములనాటిక. ఇందు నాయకుఁడు కేరలక్షితీశుఁడైన విద్యాధరమల్లదేవుఁడు. నాయిక లాటరాజైన చంద్రవర్మకూఁతు రగుమృగాంకావళి. వీరిపరిణయ మిందు చక్కఁగా వర్ణింపఁబడినది.

రాజశేఖరుని కవిత్వము మృదులము రసవంతము. ఇందు కితఁడు వర్ణించుకొన్న విద్ధసాలభంజికలోనిమాటలే చాలును.

శ్రోతుం శ్రోత్రరసాయనం రచయితుం వాచ స్సతాం సమ్మతా,
వ్యుత్పత్తిం పరమా మవాప్తు మవధిం లబ్ధుం రసస్రోతసః,
భోక్తుం స్వాదుఫలం చ జీవితతరో ర్యద్యస్తి తే కౌతుకం,
తద్రాఖతః శృణు రాజశేఖరకవే స్సూక్తీ స్సుధాస్యన్దినీః.

రాజశేఖరుఁడు మిక్కిలి శృంగారప్రియుఁ డని, యితరకవులవలెఁ గాక యితఁడు మన్మథుని వామలోచనలను మంగళాచరణపద్యములందు వర్ణించుటయే తెలుపును.

"కులగురు రబలానాం కేళిదీక్షాప్రదానే,
పరమసుహృ దనఙ్గో రోహిణీవల్లభస్య,
అపి కుసుమపృషత్కై ర్దేవదేవస్య జేతా,
జయతి సురతలీలా నాటికాసూత్రధారః"
"దృశాదగ్ధం మనసిజం జీవయన్తి దృశైవ యాఃఁ,
విరూపాక్షస్య జయినీ స్తాఃఁ స్తువే వామలోచనాఃఁ"

కర్పూరమంజరి ప్రాకృతములో నుండుటచే నిపుడు దానికి వ్యాప్తి తగ్గినది గాని, అదియుఁ నిదియు గూడ రత్నావళీ ప్రియదర్శికలవలె సహృదయ రంజకములనుట నిర్వివాదము. రస భావ వస్తు వర్ణనములందు రాజశేఖరుఁడు స్వతంత్రుఁడు. స్వకాలమున ఖ్యాతి గాంచిన కొందఱు కవులలో నితఁడొకఁడు. ఇతఁడు, భీమటకవియైదు నాటకములు నిర్మించె నని వర్ణించినట్లుగా సుభాషితముక్తావళిలో నొకశ్లోకము కనఁబడుచున్నది.

"కాలంజనపతి శ్చక్రే భీమటః పంచనాటకీమ్,
ప్రాప పరిబన్ధరాజత్వం తేషు స్వప్నదశాననమ్"

ప్రయాగనగరమునకు వాయవ్యభాగమునఁ బన్నెండామడదూరమం దున్న కాలంజనగిరినామముతోడిదేశము పాలించిన భీమటుఁడను రాజకవి నిర్మించినయైదు నాటకములలో స్వప్నదశానన మనునది యుత్తమ మని దీనివల్లఁదెలియుచున్నది. కాని, అదియును గనరాదు. ఈ భీమటుఁడితనికిఁ బూర్వుఁడో సమకాలికుఁడో తెలియదు. కాని, ఆ స్వప్నదశాననము స్వప్నవాసవదత్త ననుసరించిన దని పేరును బట్టి చెప్పవచ్చును.

రాజశేఖరునికి సమకాలికుఁడైన యార్యక్షేమీశ్వరుఁడు నైషధానందము చండకౌశికము ననురెండు నాటకములు రచియించెను. కాని, మొదటిది యలభ్యము [1]. ఐదంకములచండకౌశికము ప్రసిద్ధమై యున్నది. ఇందలికథ విశ్వామిత్రునికిని హరిశ్చంద్రునికిని సంబంధించినది. ఈనాటకము మహీపాలదేవునికాలమున రచియింపఁబడిన దని యిందలి ప్రస్తావనాశ్లోకము తెలుపుచున్నది.

"య స్సంశ్రిత్య ప్రకృతిగహనా మార్యచాణక్యనీతిం,
జిత్వా నందాన్ కుసుమనగరం చంద్రగుప్తో జిగాయ
కర్ణాటత్వం ధ్రువ ముపగతా నద్య తా నేవ హస్తుం,
దోర్దండాఢ్య స్స పున రభవ చ్ఛ్రీమహీపాలదేవః"

ఈమహీపాలదేవుఁడు రాజశేఖరుఁడు వర్ణించిన మహేంద్రపాలునికుమారుఁడే. క్రీ. శ. ౯౪౩ లో ఘూర్జరరాజై పిదపఁ గాన్యకుబ్జము గెలిచి యది రాజధానిగా రాజ్యమేలిన ప్రథమభోజుఁ డితనిపితామహుఁడు. ఇతనితండ్రి యైన మహేంద్రపాలుఁడు ద్వితీయభోజుఁ డనఁబడెడివాఁడు. ఈమహీపాలదేవుఁడు క్రీ. శ. ౯౧౭ లో రాష్ట్రికూటవంశమువాఁడును, కర్ణాటరాజ్యపాలకుఁడు నైనధ్రువునితోఁ బోరాడి ఘూర్జరరాజ్యమునఁ గొంతభాగము పోఁగొట్టుకొని, తరువాత మరల నతనిమీఁద దండెత్తఁగోరునపు డీనాటకము పుట్టియుండు నని పైశ్లోకమువలనఁ దెలియవచ్చును.

విజయప్రకోష్ఠపండితుఁడు మునిమనుమఁడైన యీకవి భారమునలోని హరిశ్చంద్రకథనే తీసుకొని యించుక మార్చి, ఉగ్రకోపుఁడైన కౌశికునిపేర దీనికిఁ జండ

---

1. చూ. పేటర్సను రిపోర్టులు III 340

కౌశిక మనుపేరు పెట్టెను. హరిశ్చంద్రుని సత్యపరిపాలనము ప్రధాన విషయము. ఇంపలివర్ణన లతిసరసములు. కవితాశైలి మిక్కిలి సరళము, హరిశ్చంద్రుని సత్య ధైర్యములను దెల్పు ధర్మవచన మిట్లున్నది.

"సుఖంవా దుఃఖంవా కిమివహి జగ త్యస్తి నియతం,
వివేకప్రధ్వంసా ద్భవతి సుఖదుఃఖవ్యతికరః,
మనోవృత్తిః పుంసాం జగతి జయినీ కాపి మహతాం,
యయా దుఃఖం దుఃఖం సుఖ మపి సుఖం వా న భవతి"

పూర్వోక్తుడైన కులశేఖరవర్మ రచియించిన తపతీసంవరణ మాఱంకముల నాటకము. భారతాంతర్గతమైన యంచలికథ సుప్రసిద్ధము. ప్రస్తావననుబట్టి యీరాజు కేరళదేశముపాలించినవాఁడనియు మహోదయపురమున నివసించిన వాఁడనియుఁదెలియుచున్నది. ఈనాటకమం దితని యాశ్చర్యమంజరీకథ ప్రశంసింపఁబడినది. ఇఁక మతవిషయకరూపకములలోఁ బ్రసిద్ధి కెక్కినది—

ప్రబోధచంద్రోదయము. అద్వైతమత మందఱికి సుబోధ మగునట్లు దృశ్యకావ్యముగా రచియించినదీనికర్త కృష్ణమిశ్రుఁడు. ఇతనికాలము సరిగాఁ దెలియరాదు కాని, క్షేమేంద్రునివఱకుఁ గల యాలంకారికులలో నొకఁడును గూడ సుప్రసిద్ధమైన యీనాటకమందలి శ్లోక మొకటియు నుదాహరింపకపోవుటనుబట్టి యితఁడు క్రీ. ౧౧౦౦ ప్రాంతమువాఁడై యుండు నని యూహింపఁబడుచున్నది. ఇతఁడు గోపాలమంత్రి కానందసంధాయకముగా దీనిని నిర్మించినట్లును, అతఁడు తనమిత్రుఁడును, చంద్రవంశపురాజునగు కీర్తివర్మమూర్ధాభిషేకకాలమందు దీనిని ప్రయోగింపఁజేసినట్లును దెలియును [1]. దీనికి వ్యాఖ్యానము ప్రాసినఘనశ్యాముఁడు "చేదిపతి యైన కర్ణరాజు నోడించి మరల నతనిరాజ్యమునకుఁ బట్టము గట్టిన గోపాలమంత్రి పరశురాముని వంటి విప్రవీరుఁడు" అని తెలిపియున్నాఁడు.

ఇది యాఱంకములనాటకము. ఇందు మతినివేశులు కథానాయికానాయకులు. ప్రబోధోదయము ఫలము. ఇందలిషడ్వర్గనిరసనము శమదమాదిషడ్కసంపత్ప్రశంస యెక్కువగా విశదీకరింపఁబడినవి. బౌద్ధకాపాలికాదిమతఖండనము గావింపఁబడినది. కవిత్వధార నిరర్గళము. రసోచంచితము. ఇందు కీ క్రిందిప్రబోధోదయవచన మొక్కటే చాలును.

---

1. కీర్తివర్మ క్రీ. ౧౦౯౮ లో నున్నవాఁడని దేశచరిత్ర.

"కిం వా ప్తం కి ముపోహితం కి ముదితం కిం వా సముత్సారితం,
స్యూతం కిన్న విలాయితం ను కి మిదం కిం చి న్న వా కించన,
యస్మి న్నభ్యుదితే వితర్క-పదవీం నై వం సమారోహతి,
తై్రలోక్యం సహజప్రకాశదళితం సోఽహం ప్రబోధోదయః"

దీని ననుకరించినవానిలో వేంకటనాథవేదా న్తదేశికాచార్యుని సంకల్పసూ ర్యోదయము కొంత ప్రసిద్ధి గాంచినది. ఇది విశిష్టాద్వైతమత ప్రశంసాపరము. ఇందు పంచవిధమైన శారీరకశాస్త్రార్థము విశదీకరింపఁబడినది. సంసారాంధకార మున నిద్రించువారిని మేలుకొల్పునది కావునను, భగవన్మాయలో మునిఁగియున్న వారికి విమలదృష్టి నిచ్చునది గావునను, ఇది సంకల్పసూర్యోదయ మైనది. ఇది పదియంకముల ప్రకరణము.

విశ్వామిత్ర గోత్రజుఁడు లక్ష్మీభవస్వామిభట్టసూనుఁడు చోళభూవల్లభా స్థానపండితుఁడుషడ్భాషాసార్వభౌముఁ డభినవ భవభూతి బిరుదాంకితుఁడు నగురత్న ఖేటశ్రీనివాసదీక్షితుఁ డద్వైతమతబోధకముగా భావనాపురుషోత్తమ మను నైదంకములనాటకము రచియించెను. ఇది సర్వవిధముల ప్రబోధచంద్రోదయ మును బోలియున్నది.

రామానుజాచార్యుల చెల్లెలి మునిమనుమని కొడుకైన వరదాచార్యుఁడు, రామానుజాచార్యుల జీవితము నతని విశిష్టాద్వైతమత స్థాపనవిశేషములతో వేదాన్త విలాస మనునామాంతరము గల యతిరాజవిజయ మనునాఱంకముల నాటకము నిర్మించెను.

గౌరాంగుఁ డనఁబడు చైతన్యునిధర్మాచరణము నతనియుపదేశములను బోధిం చుచు, కవికర్ణపూరకవి చైతన్యచంద్రోదయమను ప్రకరణమును నిర్మించెను. అదియుఁ బ్రబోధచంద్రోదయము ననుసరించినదే. ఈకవి కపిలేశ్వర దేవపౌత్రుఁడు పురుషోత్తమ దేవపుత్రుఁడు నీలగిరి ప్రభువునైన గజపతిప్రతాపరుద్రదేవుని కాలము లోనివాఁ డగుటచే క్రీ. ౧౫౨౦-౧౫౯౦ నడుమ నున్నవాఁ డని గ్రంథాంత గద్యాదులవల్ల విదిత మగును. సరసశైలీనిబద్ధమైన యిందలియద్వైతోక్తి యిది—

"ధర్మార్థకామేషు పరైవ కుత్సా, లిప్సా న మోక్షస్యతు కర్హిచిన్నః,
ఏభి స్సమస్తై స్తవ దేవలోకై, ర్లోకాంతరే ఒప్యస్తు సదైవవాసః"

న్యాయమతబోధకముగా నృసింహకవి యనునొకతార్కికుఁ డనుమతిపరిణయ మనురూపకము రచియించి యున్నాఁడు. ఇందు, పరామర్శపుత్రిక యైన యనుమితి న్యాయరసికుని వరించుట యనువిషయము న్యాయశాస్త్ర సిద్ధాంతపురస్సరముగా వర్ణింపఁబడినది.

జాతవేదుఁ డనుమఱియొకకవి పూర్ణపురుషార్థచంద్రోదయ మను నైదంకముల నాటకము రచించెను. ఇం దానంద పక్వవల్లీదశాశ్వలపరిణయము మోక్ష పురుషార్థసిద్ధిపరముగా వర్ణింపఁబడినది. దశాశ్వఁ డనగా, దశేంద్రియవిశిష్టుఁడై న జీవాత్మ యని యర్థము. ఈనాటకమునందు చార్వాకజైన బౌద్ధకాపాలిక మీమాంసకాదిమతవిచారములు ప్రవేశపెట్టఁబడినవి. తుదకు సర్వమతసార మద్వైత మనుభావము తేలును. రాజైనదశాశ్వనిమాట యిట్లున్నది.

"ఆనందపక్వవల్లీ సా, నామ్నా ప్రియతమా మమ,
తత్ప్రాప్త్యా పురుషార్థో మే పూర్ణ స్స్యా న్నాతథ్రి సంశయః"

ఇ ట్లింకను గనవచ్చువీనిని విడిచి దేశమున వ్యాపించియున్న మఱికొన్ని రూపకములు చూతము.

ప్రసన్నరాఘవము. రతిమంజరీ చంద్రాలోకములఁ బ్రసిద్ధి గాంచిన జయదేవుఁడు దీనికర్త. వంగదేశీయుఁ డైన యితఁడు సుమిత్రామహాదేవుల తనయుఁడు. కౌండిన్యగోత్రుఁడు. ఇతఁడు పండ్రెండవశతాబ్దిలోనివాఁ డని కొంద ఱందురు. ఈయుత్తమనాటకములోని శ్లోక మొకటియు విశ్వనాథకవిరాజు సాహిత్యదర్పణమున లేక పోవుటచే నతని కితఁడు పరుఁ డని కొందఱందురు. అర్వాచీన నాటకములలోఁ బ్రఖ్యాతి గాంచినదీని కాంధ్రదేశమునఁ బిల్లమురారి యనువాడుక వచ్చినది. దీనినిబట్టి యిది మురారియనర్ఘరాఘవము ననుకరించిన దనుట తెల్లము. కవిత్వము పటువై సరసమై హృదయంగమముగా నుండును. ఇందలి శతానంద రామలక్ష్మణ జామదగ్న్యలసంభాషణము విన నింపై పాత్రోచితముగా నున్నది. ఈ క్రిందిశ్లోక మితని కవిత్వప్రియత్వమును జాటుచున్నది.

"న బ్రహ్మవిద్యా న చ రాజ్యలక్ష్మీ,
స్తథా యథేయం కవితా కవీనామ్,
లోకోత్తరే పుంసి నివేశ్యమానా,
పుత్రీవ హర్షం హృదయే కరోతి"

దేశమున వ్యాపించియున్న పార్వతీ పరిణయ నాటకము భట్టబాణుని దనెడి ప్రవాదముకూడఁ గలదుగాని, పర్యాలోచన చేయఁగా నిది మన మింతకు మున్ను పెక్కు-సార్లు స్మరించిన వామనభట్టబాణునిదే యని తేలినది. ఇది కుమారసంభవ కథ ననుసరించిన యైదంకములనాటకము.

మహానాటక మనుపేరు దేశప్రసిద్ధము. ఈపేర నొక రూపకమును ముదిత మైనది. హనుమంతుఁడు దీనికర్త యగుట హనుమన్నాటక మను వ్యవహారముగల యీమహానాటకము ముద్రిత నాటకముకంటె వేఱైనను, ముద్రితమైన దానికిని హనుమన్నాటక మనెడి వాడుక కలదు. ఈనాటకములో నితరుల కృతులలోని శ్లోక ములు గూడఁ గనవచ్చును. అందుచే నిది సంకలనరూపక మని తోఁచుచున్నది. ఇందు కిందలి యీ క్రిందిమాటలుకూడఁ దోడ్పడుచున్నవి.

"ఏష శ్రీలహనూమతా విరచితే శ్రీమన్మహానాటకే,
మిశ్రశ్రీమధుసూదనేన కవినా సందర్భసజ్జీకృతే."

హనుమంతుఁడు దీనిని రచియించె నఁట. మధుసూదన మిశ్రుఁడు సందర్భో చితముగా సవరించె నఁట. ఇది విశ్వాస్యమా? కావున మధుసూదన మిశ్రుఁడే కొంత రచియించియుఁ గొంత సేకరించియు దీనిని గూర్చె ననుట నిజము. ఇందు పదంకములు కలవు. విదేహతనయాలాభము మొదలుగా శ్రీరాముఁడు స్వర్గమున కేగువఱకును గల రామకథాభాగ మంతయు సంగ్రహముగానున్నది. ఇందలి శ్లోక సంఖ్య సుమారేడువందలు. ఇట్టిరూపకము ప్రదర్శనయోగ్యమా? ప్రయోగసాధ్యమా? ఇందలి సూత్రధారునిమాట లిట్లున్నవి.

"వాల్మీకే రుపదేశతః స్వయ మహో వక్తా హనూమాన్ కవిః,
శ్రీరామస్య రఘూద్వహస్య చరితం సౌమ్యా వయం నర్తకాః,
గోష్ఠీ తావ దియం సమస్తసుమనస్సంఘేన సంవేష్టితా,
త ద్ధీరాః కురుత ప్రమోద మధునా వక్తా స్మి రామాయణమ్"

అచ్చుపడిన మహానాటకములోని నాంది యిట్లున్నది.

"యం శైవా స్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాన్తినో,
బౌద్ధా బుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః,
అర్హ న్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః,
సోఽయం వో విదధాతు వాంఛితఫలం త్రైలోక్యనాథో హరిః"

అముద్రిత మహానాటక పుస్తకములలో, గొన్నిచోట్ల 'మహానాటక సుధానిధి' అనుపేరుగూడ గనవచ్చుచున్నది. దీనినిబట్టి పూర్వరామాయణ నాటకములలోని మంచి పద్యము లేరి కూర్చియు, గొన్ని కల్పించియు మధుసూదనుడే దీనిని గల్పించె ననుట సమంజసము.

ఉత్సన్నములైన వివిధ రూపకములు కొన్నివందలున్నను వానిలో వ్యాప్తికి వచ్చినవి మిక్కిలి తక్కువ. అర్వాచీనములలో, బ్రసన్న రాఘవమువంటివి రెండో మూడో యుండునేమో! తత్త్వమూహించినయెడ ననర్ఘరాఘవమువఱకు నుదయించిన రూపకములలోగూడ నాట్యకలాచాతుర్యము చూపున వెన్నో యుండవు. అవి మాత్రమే దేశము నలుగడల వ్యాపించి విద్వజ్జన మనోరంజనములగుచున్నవనుట పాఠకలోక మెఱుగనిది కాదు. గ్రంథరచనము వేఱు కవిత్వము వేఱు. పద్యాత్మకమో గద్యాత్మకమో, గ్రంథము రచించిన వారందఱు కవులుగారు. కవి యగువాడు వ్రాసిన దంతయు గూడ గవిత్వముకాదు. "యే నాస్మి న్నతి విచిత్రకవి పరమ్పరావాహిని సంసారే కాళిదాస ప్రభృతయో ద్వ్రాఃపఞ్చషావా మహాకవయ ఇతి గణ్యన్తే"- మహా కవులుగా గణింపఁదగినవారు కాళిదాసాదు లిద్దఱు ముగ్గురో ఐదాఱుగురో యుందు రని యానందవర్ధనాచార్యుడు చెప్పినమాట యెంతయు విమర్శన పూర్వకము సత్యము. అట్టి మహాకవుల కావ్యములలోగూడ దారతమ్యము లేకపోలేదు. ప్రాచీన రూపక ప్రపంచ మంతయు గలయ వెదకినచో, భాసరూపకములలో స్వప్న వాసవదత్త ముందు కనబడును. కొందఱికి బ్రతిమా విమారకములు గూడ గనబడవచ్చును. కాళిదాస రూపకములలో శాకుంతలమున కున్న గౌరవము తక్కినవాని కున్నదా? శ్రీహర్షరూపకములలో నాగానందమే మిన్న. భవభూతికృతములలో నుత్తరరామ చరిత్రమే యుత్తమము. ఈచెప్పిన వానివలె మనోహరములైనవి మృచ్ఛకటిక ముద్రారాక్షస వేణీసంహారాదు లింకనైదాఱుండును. ఇంతే కదా! ఇవియేకదా లోకమున బఠనపాఠ వ్యవహారమందు ప్రసిద్ధములైనవి! ఇట్లనుటచే దక్కినరూపక సమూహ మంతయు వట్టిదేనా యనవద్దు. వానికి దగినగుణము వాని కున్నది. ఇది యాంతరపరీక్ష చేసినప్పటిమాట.

క్రీ. ౧౩-౧౮ శతాబ్దుల నడుమ నుత్పన్నములైన రూపకములలో నముద్రితములై ప్రాచీనలిఖిత పుస్తకాలయములఁ బడియున్నవి కొన్నివందలు. అవి యన్నియు, గూడ, గొన్నియేండ్లు దేశమున సంచారము చేసినట్లు వ్రాతప్రతుల కాలమునుబట్టి యూహింపవచ్చును. ఐన నేమి? సుమారు వందసంవత్సరములుగా సారస్వతములోని వివిధజాతిగ్రంథములవలె నవియును నామరూపములులేక యణఁగి

యున్నవి. ఇందుకు సంస్కృతభాషాభ్యాసము దేశమున మిక్కిలి సన్నగిల్లుటయు గ్రంథసంతతి మితి మీఱుటయుఁ గూడఁ గారణములు. కాని, ఒకచిత్రము. అణఁగున దణఁగిపోవుచుండఁ బుట్టునది పుట్టుచునే వచ్చినది. ఇది కవుల సంస్కృత భాషాభిరుచికి సాక్షి. ఈకాలమం దాయముద్రితగ్రంథము లచ్చుపడినను జూచువారు లేరని యవి యుపేక్షణీయములా? కావు. దొరతనమువారు వానిని సంరక్షించుచు రాకపోయిన వానిపేళ్ళుకూడ మనకు దొరకకపోవును. అముద్రిత గ్రంథపట్టికల ధర్మమా యని యిపుడు వందలకొలఁది శాస్త్రకర్తలు కావ్యకర్తలు మనకంటఁ బడుచున్నారు. వారిమాటలు నాలు గైన మననోటఁ బడుచున్నవి. కావున హైందవార్యుల వివిధకలాభిజ్ఞానమునకు సాక్షులైన యా గ్రంథము లన్నియు రక్షణీయములు ప్రకాశయోగ్యములు నని భాషాభిమాను లుద్యమింతురు గాక. ఇఁక నట్టివానిలోఁ గ్రొత్తగా ముద్రితములైన కొన్నిటి నవలోకింతము.

బరోడాసంస్థానమువారు ౧౯౧౮ లో రూపకషట్కమచ్చొత్తించిరి. కిరాతార్జునీయవ్యాయోగము కర్పూరచరితభాణము రుక్మిణీహరణేహామృగము త్రిపురదాహడిమము హాస్యచూడామణి ప్రహసనము సముద్రమథనసమవాకారము, అను నామముల దశరూపకభేదములైన యాఱురూపకములను, అమాత్యవత్సరాజను కవీంద్రుఁడు నిర్మించెను. ఇతఁడు, కాలంజరాధిపతిపరమర్ది దేవునిరాజ్యకాలమం దును, అతనికుమారుఁడైన త్రైలోక్యవర్మదేవుని కాలమునందును గూడ నున్నట్లితనిరూపకములోని ప్రస్తావనావాక్యములనుబట్టి తెలియుచున్నది. కావున, క్రీ. ౧౧౭౦–౧౨౩౦ నడుమ నితఁడు జీవించియున్నవాఁ డనవచ్చును. భరతనాట్యశాస్త్రదశరూపకవ్యాఖ్యలు పేరొక్కన్న త్రిపురదాహసముద్రమథనములు మృగ్యములు. ఆపేళ్ళ వెలసినయివి వే ఱని తెలియునది. ఈరూపకములలోని విషయమును రూపకనామములే తెలుపుచున్నవి. హాస్యచూడామణి తప్పఁ దక్కిన వన్నియుఁ బౌరాణిక కథలనే గ్రహించినవి.

కిరాతార్జునీయమున నీశ్వరుఁడు కిరాతవేషముతోనే కాక, దుర్యోధనవేషముతోఁ గూడఁ బోరుట కల్పింపఁబడినది. ఇది త్రైలోక్య వర్మదేవుని యనుమతినభినయింపఁబడిన దఁట. దీనితరువాత వెలసిన వ్యాయోగములలో వారణాసిధర్మసూరి నరకాసురవ్యాయోగ మెన్నఁదగినవి. సదాశివకవి ప్రచండభైరవమును, కాంచన కవికృతమైన ధనంజయ విజయమును గోవిందపండితుని వినతానందమును సజీవములై యున్నవి.

కర్పూరచరితభాణము చదువుట కింపుగానే కనఁబడుచున్నది. ఇందలి నాయకుఁడు కర్పూరుఁడు. ఇందలి శృంగారము హద్దు దాఁటిలేదు. భాణములపే రెత్తినంతనే పాఠకులకు వసంతతిలకభాణమును, పంచబాణవిజయమును, స్మృతికి వచ్చును. అందుకుఁ దగినగుణ మందు కలదు కావుననే యవి లోకమున నెక్కు-వగా వ్యాపించినవి. ఇవి పదునేడవ శతాబ్దిలోనివి. రామభద్రదీక్షితునిశృంగార తిలకము దానికంటె రసవంతముగా గనఁబడుచున్నను బైకి రాలేదు. శృంగార శబ్దము మొదటఁ గలభాణములు పెక్కు-కలవు. వానిలో, అభినవ కాళిదాసు శృంగారకోశము, ప్రసిద్ధనీలకంఠదీక్షితుని తృతీయపుత్రుఁడగు గీర్వాణేంద్రదీక్షి తుని శృంగారకోశము, అవధానసరస్వతి శృంగారజీవనము, నల్లాబుధుని శృంగార సర్వస్వము, వేదాంతార్యుని శృంగారసర్వస్వము మొదలైనవి ప్రధానములు. వీనికిఁ బూర్వమై వీనిని మించినది వామనభట్టబాణుని శృంగారభూషణము. ఇది మొన్నమొన్ననే బొంబాయిలో ముద్రిత మైనది. తంజావూరుశరభాజీకాలము లోని జగన్నాథకవి రచియించిన యనంగవిజయముగూడ సరసముగానే కనవచ్చును.

వత్సరాజు రుక్మిణీహరణము తప్ప, ఈహామృగరూపకమునకు మఱియొక యుదాహరణము కనఁబడదు. ఇది నాలుగంకములరూపకము. ఇందలి విషయము విఖ్యాతము. ఇందు నాయకుఁడు కృష్ణుఁడు. ప్రతినాయకుఁడు శిశుపాలుఁడు. రుక్మిణీ కన్యను గృష్ణుఁ డపహరించుట కావ్యఫలము.

డిమరూపకమునకుఁ ద్రిపురదాహ మొకటియే యిప్పటి కుదాహరణము. ఇందలికథ శివుఁడు త్రిపురాసురులను దహించుట. సమవాకారము లున్నట్లు విన వచ్చునుగాని ముద్రిత మైనది వత్సరాజు సముద్రమథనమే. భరతనాట్యశాస్త్ర ములోఁ గనవచ్చిన పేళ్ళనుబట్టి యితఁ డీడిమసమవాకారములు నిర్మించి యుండును. ఇఁక నితని హాస్యచూడామణివంటి పరిహాసములా, అనేకములు.

కాళిదాసుపేర నొకప్రహసన మచ్చుపడి యున్నది. దానివలెనే జ్యోతిరీశ్వ రునిధూర్తసమాగమము, వేంకటేశ్వరకవి భానుప్రబంధము, అరుణగిరి నాథుని యోగానందము, శంఖధరునిలటకమేలకము, వాసుదేవకవీంద్రుని సుభగానందము మొదలైనవియు హాస్యరస ప్రధానములై కనవచ్చుచున్నవి. ఇట్టివానిలో ఘన శ్యాముని చండానురంజనము గణింపఁదగినది. ఇతనినిగూర్చియు నితని కవిత్వమును గూర్చియు వెనుకఁ బెక్కు-చోట్లఁ దెలిసికొనియున్నాము. అర్వాచీన స్వతంత్రకవు లలో నితఁడు లెక్కింపఁదగినవాఁడు. ఈప్రహసనముకడపట నితఁ డిట్లు చెప్పుకొని యున్నాఁడు.

"పటుషడ్భాషాకావ్యం నాటకభాణౌ చ సట్టకం చంపూఃం,
అన్యాపదేశశతకం రచితం యే నాఖ ఖేలేన"

ఈశ్లోకమే యితనిడమరుకము చివరఁ గూడ నున్నది. డమరుక మనునది విచిత్రమైన యొకరూపకము. ఇందలి ప్రకరణము లలంకారము లనఁబడును. ఇందు పదియలంకారములు కలవు. అవి, రాజానురంజన కవిదూషణ సుకవిసంజీవన కుకవిసంతాపన అబోధాకర శాబ్దికభంజన పండితఖండన జాతిసంతర్జన ప్రభువర్ణన అఖండానందనామములు కలవి. సూత్రధారపారిపార్శ్వికులు ప్రస్తావన జరిపిన పిదప, కలహంస కలకంఠ లనుపాత్రములు ప్రవేశించి కథ యారంభింతురు. దీనిలో సూత్రధారోక్తిగాఁ గవివర్ణన మిట్లున్నది.

"సరస్వతీ ఘనశ్యామో ఘనశ్యామ స్సరస్వతీ,
ఇత్యేవ యం ప్రతి ప్రాయఃం కింవదంతీ ప్రవర్తతే"

ఇట్లు తక్కినరూపకభేదములు కనవచ్చును గాని, వీథి అంకము, అనెడిభేదములకు మాత్ర ముదాహరణము కనరాదు. ఇఁక వీని నిట్లుంచి ప్రసక్తమైన యర్వాచీననాటకాదివిషయ మెత్తుకొందము. నాటకములు లెక్క లేనన్ని పుట్టినవి. భోజరాజుకాలమునఁ గూడ దేశమున రూపకప్రదర్శనాచారము గనరాక పోయినను, పాఠ్యకావ్యములవలె దృశ్యకావ్యములుకూడఁ బుట్టుచునే వచ్చినవి. వాని నెల్ల నిందు పేర్కొనఁ జోటులేదు. అందు కొన్నిటిని మాత్రము గ్రహింతము.

రామభద్రదీక్షితుని యేడంకముల జానకీపరిణయము పఠనపాఠముల వ్యాప్తిగాంచినది. సీతారామవివాహ మిందు వర్ణితము. ఇతఁడు ప్రస్తావనలో వ్రాసికొన్న యీక్రింది పద్యమునుబట్టి యితనివృత్త మించుక తెలియవచ్చును.

"యస్య స్తౌతి మతిం మనీషిసదసి శ్రీనీలకంఠాధ్వరీ
కోండజ్యోతిషికశ్చ యస్య కురుతే సమ్మాన మార్యా స్సమమ్"
యత్రానుగ్రహదృష్టి మర్పయతి చ శ్రీబాలకృష్ణో గురుఃం
సోఽయం దీవ్యతి చొక్కనాథమఖినా మక్రీతదాసఃం కవిఃం"

వేంకటాధ్వరి ప్రద్యుమ్నానంద నాటకమును, శఠకోపస్వామివాసంతికాపరిణయమును ముద్రితములై యించుక వ్యాప్తికి వచ్చినవి కాని, యచ్చుపడని కారణమున వీనివలె హృద్యము లైనను, నృసింహసూరి ద్రౌపదీపరిణయము చక్ర

వర్తిశఠకోపాచార్యుని భైమీపరిణయము కవితార్కికసింహుని రుక్మిణీపరిణయము వీరరాఘవకవి వల్లీపరిణయము మొదలైన బహురూపము లణఁగియున్నవి. గుహ వంశనభస్తలైకసింహుఁడైన గౌడేంద్రరాజు నాస్థానమున నమాత్యకవిపండితగౌరవము గాంచిన శ్రీహర్షనామకునిపుత్రుఁడైన రామచంద్రకవి యయాతి చరిత్రము నైందవానంద మనుపేర నాటకముగా నిర్మించెను. ప్రతాపసింహుఁడను తంజావూరుపాలకునిపుత్రుఁడైన తులజమహారాజు నాస్థానములోని రామచంద్రశేఖరకవి, ౧౭౬౫–౧౭౮౭ నడుమ, కలావతీనందకమను నేడంకములనాటకము రచియించెను. చొక్కనాథుఁడు కాంతిమతీపరిణయ మనునైదంకములనాటకము నిర్మించెను. ఇందలివిషయము శాహరాజు కాంతిమతిని బెండ్లాడుట. ఘనశ్యాముఁడు కార్తికేయుని వృత్తాంతము కుమారవిజయ మనునైదంకముల నాటకముగా రచియించెను. అప్పయదీక్షితుల తమ్ముని పౌత్రుఁడును నీలకంఠదీక్షితునిసోదరుఁడు నైన అతిరాత్రయాజి, శ్రీరామపుత్రుఁడైన కుశుఁడు కుముద్వతిని బరిణయ మగుట కుశకుముద్వతీయ మనుపేర నైదంకముల నాటకముగా నిర్మించెను. కృష్ణకవి కంసవధ నాటకమును, భోసల శాహరాజు చంద్రశేఖర విలాసమును, రచియించిరి. తంజావూరురాజుల కాలమందు వెలసిన విట్టి వింకను గలవు. ఐననేమి? వీనిలో ననేకములు పాఠకలోక మెఱుఁగదు.

భాస శ్రీహర్ష రాజశేఖరుల నాటికల ననుకరించి యర్వాచీను లనేకులు నాటికలు రచియించిరి. వానిలో రాజచూడామణి దీక్షితుని కమలినీ కలహంసము వ్యాప్తిగాంచినది. కేరళీయుఁడును సంగమగ్రామ (కూడలూరు) వంశీయుఁడును నీలకంఠ పుత్రుఁడునగు నీలకంఠకవి రచియించిన యింకొక కమలినీకలహంసము కలదు. అదియు, పూర్ణసరస్వతి నిర్మించిన కమలినీ రాజహంసము, రుద్రదేవుని యుషారాగోదయము నారాయణసూరి కమలాకంఠీరవము మొదలైన నాటికలును వ్యాపించలేదు.

అర్వాచీన ప్రకరణములలో, ఉద్దండకవి మల్లికామారుతము ఖ్యాతి గాంచినది. మలబారు దేశీయుఁడైన యీకవి పదునాఱవ శతాబ్దిలోనివాఁడు. మహాదేవకవి నిర్మించిన యద్భుతదర్పణము రామకథాశ్రయమై రాజశేఖరుని బాలరామాయణమును బోలియున్నది. క్రీ. పండ్రెండవ శతాబ్ది కడపట జైనకవులలో, ప్రసిద్ధహేమచంద్రునిశిష్యుఁడైన రామచంద్రకవి, కౌముదీమిత్రానంద మనుకల్పితవృత్తమైన ప్రకరణమును, ఆకాలమందే జయభద్రసూరి శిష్యుఁడైన రామభద్రముని పరిబుద్ధ రౌహిణేయ మను ప్రకరణమును రచియించినట్లు తెలియుచున్నది. ఇంకను గొన్ని

ప్రకరణములు కలవేమో కాని మాలతీమాధవ మృచ్ఛకటికములవలె సహృదయ రంజకము లైనవి కనరావు.

సట్టకము లెక్కవగా నుదయించినట్లు కనఁబడదు. కర్పూరమంజరి ననుక రించి ఘనశ్యాముఁ డానందసుందరి యనునాలుగుయవనికలసట్టకము నిర్మించెను. ఇది యముద్రితము. విశ్వేశ్వరకవి శృంగారమంజరీసట్టకము నిర్మించినట్లు తెలియు చున్నది గాని యది నాకు లభింపలేదు.

ప్రతాపరుద్ర మహారాజున కానందము కలుగఁ బ్రదర్శించుటకై విశ్వనాథకవి భీముఁడు ద్రౌపదికై సౌగంధికపుష్పము తెచ్చుట యను కథను సౌగంధికాపహరణ ప్రేక్షణక మనెడి రూపకముగా నిర్మించినట్లు దాని ప్రస్తావనవల్లఁ దెలియుచున్నది. ఇతఁడు విద్యానాథుని సమకాలికుఁ డని తోఁచుచున్నది. ఇందలి సూత్రధారునిమాట లివి—

"రాజ్ఞా ప్రతాపరుద్రేణ సంభావితై....స్మభా సద్భి రాహూయ సబహుమాన మాదిష్టోఽస్మి, విచిన్త్య—

"విశ్వనాథ ఇతి ఖ్యాతః కవి రస్తి యదుక్తయః.
అకాంక్షిత మనుక్తంచ విదుషాం కర్ణ భూషణమ్"

కాంచీపురవాసుఁ డర్వాచీనుఁడు నైన లోకనాథభట్టు కృష్ణాభ్యుదయ మను నొక ప్రేక్షణకము రచియించెను. అది హస్తిగిరినాథుని వార్షిక యాత్రోత్సవమునఁ బ్రదర్శింపఁబడుటకు రచియించిన దఁట. ఇట్టిమాట యర్వాచీన భాణములందంతటఁ గనవచ్చును. ఈకవి, కవిశేఖరబిరుదుఁడైన వరదార్యుని పుత్రుఁడు. శ్రీకృష్ణుని జననశైశవాదిక వృత్తాంతము వర్ణింపఁబడినది.

ఇట్లనేక పాఠ్యదృశ్యకావ్యము లచ్చుపడక పోయినను, పుస్తకభాండాగార ముల సజీవములై కొందఱి కైనఁ గనబడుచున్నందుకు సంతోషించవలసినదే కాని, కొన్ని పూర్వకావ్యములు నామమాత్రావశిష్టము లైనందుకు మాత్రము విషాద పడవలసియున్నది. అట్టివానిలోఁ బూర్వకవులు స్తుతించినవికొన్ని—

రాజశేఖరుఁడు ప్రశంసించినట్లు సూక్తిముక్తావళ్యాదులలోఁ గనఁబడు శ్లోక ములనుబట్టి తెలియు విషయము [1].

---

1. ఈశ్లోకములు 1917 లో, నిర్ణయసాగర ముద్రాలయమున ముద్రింపఁబడిన కర్పూరమంజరీ పీఠికలోఁ గూర్పఁబడినవి.

"జానకీహరణం కర్తుం రఘువంశే స్థితే సతి,
కవిః కుమారదాసశ్చ రావణశ్చ యది క్షమః"

రఘువంశ ముండగా జానకీహరణము గావించుటకు రావణుఁడు సమర్థుఁడు కుమారదాసుఁడు సమర్థుఁ డన్నదీని యర్థమునుబట్టి కాళిదాసు రఘువంశకావ్యము నకుఁ బిదపఁ గుమారదాసుని జానకీ హరణకావ్యము పుట్టినదని తెలియుచున్నది. ఇందలి పెక్కు శ్లోకముల నుజ్జ్వలదత్తుఁ డుణాది సూత్రవృత్తియం దుదాహరించి యున్నాఁడు. క్షేమేంద్రుఁ డౌచిత్యవిచారచర్చలో నుపసర్గౌచిత్యమునకు వ్యతిరేకో దాహరణముగా 'నతు కుమారదాసస్య' అనుచు నీశ్లోక ముదాహరించెను.

"అయి విజహీహి దృఢోపగూహనం, త్యజ నవసంగమభీరువల్లభమ్'
అరుణకరోద్గమ ఏష వర్తతే, వరతను సంప్రవదన్తి కుక్కుటాః"

వ్యాకరణమహాభాష్యములోఁ బైశ్లోకము కడపటిపాద ముదాహరింపఁబడి యున్నది[1]. దానినిబట్టి పతంజలికి మున్నే జానకీహరణ ముదయించిన దని కొం దఱు తలంతురు. కాని, యది సరికాదు. పైశ్లోకములోని రఘువంశ శబ్దమునకుఁ గుమారదాసపక్షమున రఘువంశకావ్య మని యర్థము. అది కాళిదాసు దనుట స్పష్టము. కావున నితఁడు కాళిదాసునకుఁ బరుఁడే. ఐతే మహాభాష్యములో నున్న యీపాదము మాటయేమి? జానకీహరణకావ్యము పుట్టిన తరువాత నిందలి యీపాదము నర్వాచీను లెవరేని మహాభాష్యవ్యాఖ్యలోఁ జేర్చియుం దురు. ఇది పతంజలిదైతే దీక్షితాదు లామాటతెల్పరా?

రాజశేఖరునివృద్ధ ప్రపితామహుఁ డకాలజలదపండితుఁడు వచనచంద్రికాది గ్రంథములు రచియించెనఁట. కాదంబరీ రాముఁడతని శ్లోకములు తనవిగాఁ జూపి గొప్పనాటక కవి యయ్యెనఁట.

"అకాలజలదశ్లోకై శ్చిత్ర మాత్మకృతై రివ,
జాతః కాదమ్బరీరామో, నాటకే ప్రవరః కవిః"

ప్రద్యుమ్నుఁ డనుకవి యొకనాటకము నిర్మించె నని చెప్పుదురుగాని దాని పేరుగూడఁ దెలియకున్నది.

---

1. వ్యక్తవాచాం సముచ్చారణే (1-3-48) ఇతి సూత్రస్యవ్యాఖ్యాయామ్.

"ప్రద్యుమ్నా న్నాపర స్యేహ నాటకే పటవో గిరః,
ప్రద్యుమ్నా న్నాపర స్యేహ పౌష్పా అపి శరాః ఖరాః"

త్రిలోచనుఁ డనుకవి పార్థవిజయమును, కులశేఖరవర్మ ఆశ్చర్యమంజరియు నిర్మించిన ట్లివి చెప్పుచున్నవి.

"కర్తుం త్రిలోచనా దన్యః కః పార్థ విజయం క్షమః"
"కులశేఖరవర్మాఖ్య శ్చకా రాశ్చర్యమంజరీమ్"

కాళిదాసు తరువాత వైదర్భవాక్కులఁ గవిత చెప్పినదానను నేనే యని కర్ణాటరాజపత్నియగు విజయాంకాదేవి చెప్పిన ట్లీక్రిందిశ్లోకమున నున్నది.

"సరస్వతీవ కర్ణాటీ విజయాంకా జయత్యసౌ,
యా వైదర్భగిరాం వాసః కాళిదాసా దనన్తరమ్"

గద్యపద్యరచనయం దీమె సమర్థురా లైనట్లు చెప్పుకొన్న యీక్రింది శ్లోకము చాటువుగా వినవచ్చును.

"ఏకో ఽభూన్మలినా తతశ్చ పులినా ద్వల్మీకత శ్చాపర,
స్తే సర్వే కవయో భవన్తి గురవ స్తేభ్యో నమస్కుర్మహే,
అర్వాఞ్చో యది గద్యపద్యరచనై శ్చేత శ్చమత్కుర్వతే,
తేషాం మూర్ధ్ని దదామి వామచరణం కర్ణాటరాజప్రియా"

ఇంత సమర్థురాలైన రాజస్త్రీ కృతులుగూడఁ గలలోనివార్త లైనవి. ఇంక నిట్లే యెందఱికృతులపేళ్లో యందందు కనిపించును.

ఇది, శృంగారరసవిమర్శన మహాభారతవిమర్శ నాదికృతికర్త యగు
మల్లాది సూర్యనారాయణశాస్త్రి రచియించిన
లౌకికవాఙ్మయచరిత్ర యందు,
అష్టమాధ్యాయము.

న వ మా ధ్యా యము

కో శా దు లు

ని ఘం టు వు లు

ఇవి, అర్థములను స్పష్టపఱుచున వగుట నిఘంటువు లనియు, శబ్దార్థసంగ్ర హము లగుట గోశము లనియు జెప్పఁబడుచున్నవి [1]. సారస్వతమున నిఘంటు శబ్దము సనాతనము, వైదిక నిఘంటువులు నిరు క్తము లనఁబరఁగినవి. యాస్కునినిరు క్తము నైఘంటుక నైగమ దైవత కాండముల విలసిల్లుచు ఋగాదులలోని పర్యా యపదములను శబ్దములనానార్థములను వ్యుత్పత్తులను దెలుపుచున్న దని ప్రథమ భాగమునఁ జదివియున్నాము [2]. వైదికశబ్దరూప తదర్థవిజ్ఞానమునకు నిరు క్తము లును ప్రాతిశాఖ్యలు నెట్లుసహాయపడునో, అట్లే లౌకికశబ్దార్థస్వరూపవిజ్ఞానమునకు వ్యాకరణములును నిఘంటువులును దోడ్పడును. అందుచే నవి ఛందస్సున కం గము లైనట్లే యివి భాష కంగములై పాఠకులకు శబ్దార్థవిజ్ఞానమున నెక్కువ సహాయము లగుచున్న వనుట స్పష్టము.

ధాత్వర్థమును శబ్దరూపనిష్పత్తిని విశదీకరించిన వ్యాకరణము పుట్టినపిద పనే భాషలో నిఘంటువు పుట్టినది. పాణినికిఁ బూర్వము గాని, అతనికిఁ బిదప రెండుమూఁడు శతాబ్దులలోఁ గాని పుట్టిననిఘంటు వొకటియు వినరాదు గాని, ఆ కాలమున నేదో యొకరూపమున నిఘంటు వుండియుండును. పాణినీయమందలి యుణాదిపాఠ మొకక్రమము ననుసరింప లేదుగాని, యదియొకచిన్నశబ్దకోశ మన వచ్చును. అందలిలింగానుశాసనము మిక్కిలి చిన్నదిగాని, శబ్దములలింగములను విశదీకరించుదానియందు నిఘంటులక్షణములు కొన్నికలవు. అందుచే లౌకిక భాషలో వెలసిననిఘంటువులకు నిరు క్తములు నిదియును మార్గదర్శకము లైన వనవచ్చును.

క్రీ. పూ. నాలుగైదుశతాబ్దులలో వ్యాడి వరరుచి కాత్యాయనుఁడు భాగురి మొద లగుమహావిద్వాంసులు కొందఱు నిఘంటువులు నిర్మించినట్లు తెలి

---

1. అర్థా న్నిఘంటయ త్యస్మా న్నిఘంటుఃపరికీ ర్తితఃకోశఃతథాశబ్దార్థసంగ్రహే.
2. చూ. సం. వా. ప్రథ. 282–286 పుటలు.

యుచున్నది. పురుషోత్తమదేవుని హారావళిలోని యాక్రిందిశ్లోకము, వ్యాడి ఉత్పలిని యనుపేరు గల కోశము నిర్మించినట్లు గ్రంథకవిక్రమమునఁ జెప్పుచున్నది.

"శబ్దార్ణవ ఉత్పలినీ సంసారావర్త ఇత్యపి,
కోశా వాచస్పతి వ్యాడి విక్రమాదిత్య నిర్మితాఃఁ"

సర్వానందుఁ డమరకోశవ్యాఖ్యలో "సమాహ్వా త్యాన్యతంత్రాణీ" త్యాది శ్లోకమున కర్థముఁ బ్రాయుచు, త్రికాండము ఉత్పలిని మొదలైనవి నామమాత్ర తంత్రములు, వ్యాడివరరుచ్యాదులు నిర్మించినవో, అవి లింగమాత్ర తంత్రములు, అని చెప్పిన మాటలనుబట్టి[1] వ్యాడి రచియించిన దుత్పలిని కాదని తోఁచుచున్నది. గురుబాల ప్రబోధికాకారుఁ డగులింగాభట్టు, వరరుచి భాగురి వామనాదులు రచియించిన త్రికాండి ఉత్పలిని మొదలైన గ్రంథములను సంగ్రహించి[2] అని యర్థము బ్రాసెను గాని, దానినిబట్టి వరరుచి త్రికాండిని, భాగురి ఉత్పలిని రచియించి రనుట కవకాశము కనఁబడకున్నది. ఎట్లయిన నితఁ డొకకోశము నిర్మించె ననుట నిజము.

పైని బేర్కొన్నవరరుచి కాత్యాయనుఁ డని త్రిలింగశేషకర్తయైన పురుషోత్తమదేవుఁ డనెను గాని, హర్షవర్ధన వామన సర్వానందాదులు కొందఱు వరరుచికృతమైన లింగవిశేషవిధి యనఁబడు లింగానుశాసనమునుండి వాక్యము లుదాహరించుటను, క్షీరస్వామిహేమచంద్రాదులు కాత్యునిపే రెత్తి వాక్యము లుదాహరించుటను జూడఁగా, ఈ వరరుచి కాత్యాయన వరరుచికంటె వే ఱనితోఁచుచున్నది. పైలింగానుశాసనము ప్రకటించిన జర్మనీదేశీయుఁ డగు ఆట్టోఫ్రాంకుపండితుఁడు, వరరుచి శాకటాయనుఁడు హర్షవర్ధనుఁ డనుముగ్గురు మూఁడులింగానుశాసనములు నిర్మించి రని తెలిపియున్నాఁడు. కాత్యకోశముపేరు తెలియదు గాని దానినుండి, వామనుఁడు తనకావ్యాలంకారసూత్రివృత్తిలో—నీవీశబ్దార్థవిచారణ చేయుచు "నీవీ సంగ్రథనం నార్యా జఘనస్థస్య వాససఃఁ" అనెడినామమాలాప్రతీకమునెత్తుటం బట్టి, యది నామమాలయై యుండు నని రామావతారశర్మపండితులూహించినారు[3]. ఈయూహకు, అమరకోశవ్యాఖ్యాతయైన క్షీరస్వామి, "యత్కాత్యఃఁ—నీవి రాగ్రన్థనం నార్యా జఘనస్థస్య వాససఃఁ" అనుచు నీవీశబ్దార్థ

---

1. త్రికాణ్డోత్పలిన్యాదీని నామమాత్రతంత్రాణి, వ్యాడివరరుచ్యాది ప్రణీతాని తు లిఙ్గ మాత్రతంత్రాణి. టీకాసర్వస్వే—
2. వరరుచి భాగురి వామనాదికృతాన్ త్రికాణ్డ్యుత్పలినీప్రభృతీన్—
3. చూ. కల్పద్రుకోశపీఠిక—బకోడాముద్రణము.

వివరణ సందర్భమున, జెప్పుట సహాయపడినది[1]. కావున, వరరుచికోశము లింగాను శాసన మనియు, కాత్యునికోశము నామమాల యనియు, దలంపవలసియున్నది. అపుడీ వరరుచి యెక్కడివాడో యెప్పటివాడో చెప్ప నలవికాదు గాని, అమర సింహునికి, బూర్వు, డని మాత్రము చెప్పవచ్చును.

భాగురిపే రెత్తి క్షీరస్వామి తననామలింగాను శాసనవ్యాఖ్యలో, బెక్కు చోట్ల, గొన్ని శ్లోకపాదము లుదాహరించి యున్నాడు[2]. కాని, యితని కోశముపే రెత్తలేదు. సర్వానందాదులు కొందఱు త్రికాండముపే రెత్తి కొన్ని శ్లోకపాదములు తమవ్యాఖ్యలలో నుదాహరించి యున్నారు కాని భాగురిపే రెత్తలేదు. ఐనను, ఆయుదాహృతశ్లోకపాదము లొకటిరెం డేకీభవించుటంజేసి భాగురి త్రికాండ మను కోశము నిర్మించె నని యూహింపఁబడుచున్నది.

రత్నకోశ మనెడియొక నిఘంటువు స్త్రీపున్నపుంసక కాండవిధానము నవలం బించిన దని సర్వానందుని వ్యాఖ్యవల్ల, దెలియుచున్నది[3]. కాని, దానికర్తపేరు తెలియకున్నది. దీనివలెనే ప్రాచీనమైనది మాల, లేక అమరమాల, అనుపేర వ్యాఖ్యాతల మాటలలో, గనఁబడుచున్నది. ఇది భాగురికోశమునకు, దరువాత, బుట్టినట్లు క్షీరస్వామి వ్యాఖ్యానమున, దెలియుచున్నది[4]. త్రికాండ చింతామణీ కారు, డమరమాలపేరు చెప్పియందలిమాట లుదాహరించి యున్నాడు[5]. హలా యుధు, డమరదత్తునిపే రెత్తి యుదాహరించిన "ద్రప్సం ద ధ్యఘనం స్యాత్" అనుమాటనే క్షీరస్వామి, మాలాకృత్తుపే రెత్తి యుదాహరించి యున్నాడు. వీటిని బట్టి, అమరదత్తు, డనువాడు మాల యనుకోశము నిర్మించెననియు, అది యతని నామైకదేశముతో, గలసి, అమరమాల యనబడె ననియు, దెలియవచ్చును.

వెనుక నుదాహరించిన పురుషోత్తమదేవునిశ్లోకమును బట్టి వాచస్పతి యను పండితుడు శబ్దార్ణవమను కోశము నిర్మించినట్లు తెలియును. హేమచంద్రుని యభి

---

1. అమరకోశక్షీరస్వామివ్యాఖ్య — కాం. 3. 3-213. సంగ్రధనమ్మని వామనపాఠముకన, బడుచున్నది. ఇట్టిపాఠభేదములు, అన్నిగ్రంథముల విషయమునను గనఁబడునవే.
2. యద్భాగురిః. సర్వర్తుపరివర్తస్తుస్మృతస్సంవత్సరోబుధైః. ఇత్యాదులు, కాలవర్గాదులు.
3. అమరకోశవ్యాఖ్య-టీకాస-నను, రత్నకోశాదివత్, స్త్రీపున్నపుంసకవిధానే నైన కథన ముచితమిత్యాది....
4. ఏతచ్చద్రప్సం శరమితిభాగురిపాఠేసర మితి బుద్ధ్వామాలాకృద్భ్రాన్తః అమరకో-క్షీరస్వా-వైశ్యవర్గు.
5. కజ్కతీచ ప్రసాధనీతి త్రికాండే, అమరమాలా—త్రికాండచిం-పుట 70—

ధాన చింతామణీ వ్యాఖ్యలో గూడ నితనిని వాసుకి వ్యాడి మొద లగువారిని బ్రశంసించు శ్లోక మొకటియున్నది[1]. పేరుకు దగినట్లుగా రూపాంతరములతోడి శబ్దములు శబ్దార్ణవమున సమకూర్చబడినట్లు త్రికాండ చింతామణ్యాదులలోని యుదాహరణములవల్ల దెలియుచున్నది[2]. దీనినిబట్టి వాచస్పతి శబ్దార్ణవము నిర్మించె ననవచ్చునుగాని, యితనినిగూర్చి యితరవిషయము లేమియు దెలియ రావు. అయిన నిత డమరసింహునికి బూర్వు డనియే రామావతార శర్మగారి యభిప్రాయము. అమరకోశమునకు బూర్వమే వైద్యశాస్త్రమునకు సంబంధించిన ధన్వంతరినిఘంటువు పుట్టిన దనుట విదితము. జ్యోతిర్విదాభరణము మిక్కిలి యర్వాచీనము, అది ప్రసిద్ధకాళిదాసు నిర్మించినది కాదు, అనువిషయమును బెక్కండ్రు సమ్మతించు చున్నను, కొంద అది శ్రీహర్షవిక్రమాదిత్యునినాటి దని విశ్వసించుచు, అందలి 'ధన్వంతరిక్షపణకామరసింహా' ల్యాదిశ్లోకమునుబట్టి ధన్వంతర్యాదులు విక్రమార్కుని సభలోని నవరత్నములని చెప్పుచు, వీరందఱు క్రీ. పూ. ౫౭ లోనివా రందురు. మఱికొందఱు వీరిలో గాళిదాసాదులు క్రీ. నాలు గైదు శతాబ్దులలోనివా రందురు. ఇపు డీ బెడద మరల ద్రవ్వుట యనావశ్యకము. ఎట్లయినను, పైశ్లోకము ప్రమాణము కాజాలదు. అమరసింహునికంటె ధన్వంతరి పూర్వు డనుట నిక్షేపము. ఇందుకు, ఈక్రిందిక్షీరస్వామి మాటలే ప్రమాణము.

అమరసింహుని నామలింగానుశాసము వనౌషధివర్గులోని "గాయత్రీ బాల తనయః ఖదిరో దన్తధావనః" అనుశ్లోకమున కర్థము వ్రాయుచు, క్షీరస్వామి, "బాలపత్రో యవాసః ఖదిర శ్చేతి ద్వ్యర్థేషు, ధన్వంతరిపాఠ మదృష్ట్వా బాల పుత్రభ్రాన్త్యా గ్రన్థకృత్ (అమరసింహః) బాలతనయ మాహ" అనుచు, ధన్వంతరి చంద్రచెట్టునుగర్థమున జూపిన బాలపత్రశబ్దము, తిన్నగా జూడక, అదిబాల పుత్రశబ్ద మని భ్రాంతిపడి, అమరసింహుడు పుత్రశబ్దమునకు, తనయ శబ్దము పెట్టి బాలతనయశబ్దమును ఖదిరపర్యాయముగా బ్రయోగించె నని గ్రంథకారుని పొర పాటు చూపియున్నాడు. దీనినిబట్టి యమరసింహునికి ధన్వంతరి పూర్వు డనుట స్పష్టము.

---

1. ప్రామాణ్యం వాసుకే ర్వ్యాడేః, వ్యుత్పత్తి ర్ధనపాలతః, ప్రపఞ్చశ్చ వాచస్పతి ప్రభృతే రిహ లక్ష్యతామ్—
2. అపి గంధర్వ గాంధర్వదిక్యగాయనగాతవః, సర్వానం-40.
కృష్ణపాకఫలః కృష్ణఫలపాకో వనాలకః. ఇత్యాది. త్రికాం. చింతా. 99.

ఇట్లు వ్యాడిమొద లగుప్రాచీను లెందఱో లౌకికశబ్దార్థనిరూపణపరము లైననిఘంటువులు రచియించినమాట సత్య మైనను, అవి కొంతకాలము దేశమున వ్యాపించినమాట నిజ మైనను, అమరసింహుని నామలింగానుశాసనము తలయెత్తి భరతఖండమునలుదెసల కెగఁ బ్రాకినంత నవి మఱుఁగుపడి పోయినవి. లోకప్రసిద్ధ మైనయిది త్రికాండాత్మకము. ఇదిలింగభేదము ననుసరించిన పర్యాయపదకోశము. ప్రతికాండమందును గ్రహింపఁబడినవర్గుల నామములు వరుసగాఁ దెలుపు నొకశ్లోకము కాండాంతమునఁ గనవచ్చును. దానినిబట్టి యేవర్గమం దేశబ్దము ండునో గ్రహింపవచ్చును. సంస్కృతభాష నభ్యసించువా రందఱును, కంఠపాఠము గావించెడిదీనిగుణము వర్ణించుట యనావశ్యకము.

అమరసింహుఁడు బౌద్ధుఁ డని మంగళాచరణరూపమైన 'యస్యజ్ఞానదయా సింధో' రిత్యాదిశ్లోకమే తెల్పును. క్షీరస్వామ్యాదివ్యాఖ్యాతలుగూడ నీశ్లోకము జినస్మరణరూపమని వ్రాసియున్నారు. ఆ కాలమున బౌద్ధులు రచియించిన గ్రంథములలో దీనివలె సర్వజనాదరణ పాత్రమైనది వేఱొకటి లే దనుట సాహసముకానేరదు. దీనియందలి సుగుణము మతద్వేషమును మఱిపింపఁజేసి సకల మతములవారి హృదయము నాకర్షించిన దనుటకు దీనివ్యాప్తియే తార్కాణము.

అమరసింహుఁ డెప్పటివాఁడను విషయమును బెక్కండ్రు చర్చించియున్నారు. వారియభిప్రాయములు వివిధముగా నున్నవి [1]. మన మిపుడు తత్తదభిప్రాయసారమునే సంగ్రహింతము. శా. శ. ఐర్ఆలోని జినేంద్ర బుద్ధి తనకాశికా వివరణపంజికలో, తంత్రం ప్రధానే సిద్ధాన్తే" అనెడి యమరసింహునివాక్య ముదాహరించియున్నాఁడు. అమరసింహుఁడు ధన్వంతరికిఁ బరుఁ డనియింతకు మున్ను తెలిసికొనియున్నాము. ఇతఁ డెక్కువగాఁ పాణినీయము ననుసరించె ననుట విదితము. నృపసభ మిత్యాదిసభాంతశబ్దములు పేర్కొనునపుడు —

'శాలార్థాపి పరా రా జామనుష్యార్థా దరాజకాత్'

అనుచు 'సభారాజామనుష్యపూర్వా' అనెడిపాణినిసూత్రమును (౨-౪-౨౩) సరిగా ననుసరించెనుగాని, ఇంతకంటె విశదమును సుగమము నైన 'ఈశ్వరార్థా దరాజ్ఞ స్సభా' అనెడిచాంద్రవ్యాకరణసూత్రమును స్మరింపలేదు. నిజముగాఁ జాంద్రవ్యాకరణ మితనికిఁ బూర్వమే యుదయించి యున్నచోబౌద్ధుఁ డైనయితఁడు బౌద్ధుఁడైన చంద్రగోమిసూత్రమును స్మరింపక యుండఁడు. ఇది

---

1. చూ. పూనా, బరోడా, ట్రావెన్కూరు, అమరకోశముద్రణములు.
బరోడా, కల్పద్రుకోశముద్రణము — పీఠికలు.

యిట్లుండ, అమరసింహుఁ డాప్యము అమ్మాయము ననెడి రెండురూపములు చూపుట యెఱిఁగియే చంద్రగోమి 'ఆప్యంవా' అనుసూత్రమును, ఇతఁడు మందశబ్దము నాలస్యపర్యాయముగాఁ బ్రయోగించుట తెలిసియే యతఁడు 'మదిజాద్యే' అను ధాతువును గల్పించె నని క్షీరస్వామి చెప్పియున్నాఁడు[1]. వీటినిబట్టి చంద్రగోమి కమరసింహుఁడు పూర్వుఁ డని తేలుచున్నది. చంద్రగోమి క్రీ. శ. ౫వ ప్రాంతము వాఁడు. కావున నమరసింహుఁ డతనికిఁ బూర్వుఁడై నాల్గవశతాబ్దిలో నున్నవాఁ డనవచ్చును. దీని కీక్రిందివిషయము ప్రోద్బలక మగును.

అమరసింహుఁడు నానార్థవర్గులో గంధర్వశబ్దము, మరణజననములకు మధ్యకాలమం దగుసత్వమునఁ గూడ (యాతనాశరీరమందు) వర్తించు నని చెప్పి యున్నాఁడు. సాంఖ్యుఁడైన యీశ్వరకృష్ణుఁడు (వింధ్యవాసి) అట్టిదేహము లే దని చెప్పినట్లుగా "అన్తరాభవదేహో హి నేష్యతే వింధ్యవాసినా" అని కుమారిల భట్టు శ్లోకవార్తికములోఁ దెలిపియున్నాఁడు. ఈశ్వరకృష్ణునికపిల సాంఖ్యవివరణము నమరసింహుఁడు చూచియుండె నేని పైవిధముగాఁ జెప్పియుండఁడు గావున, క్రీ. శ. ౫వ ప్రాంతములోని యతనినిబట్టి చూచినను, అమరసింహుఁడు నాల్గవ శతాబ్దిలోనివాఁ డనుట ధ్రువపడుచున్నది.

భరతఖండమందలి యన్నిదేశములలోను నామలింగాను శాసనమునకు వ్యాఖ్యలు పుట్టినవి. ముద్రితములు సముద్రితములునైన దీనివ్యాఖ్యలు సుమారేఁబది. అందు, చిరకాలముగా వ్యాప్తిలో నున్న వైదాఱు. కనవచ్చిన యన్నిటిలోను భట్ట క్షీరస్వామి నిర్మించిన యమరకోశోద్ఘాటనము మొదటిదిగాఁ గనవచ్చును. క్రీ. ౧౧౪౦ లోని వర్ధమానుఁడు తనగణరత్న మహోదధిలో నితనిఁ బేర్కొనుట చేతను, రాజశేఖర భోజమహారాజులనితఁడు పేర్కొనుటచేతను, ఇతఁడుక్రీ.౧౧౦౦ ప్రాంతమున నున్నవాఁ డని తెలియుచున్నది. ఇతఁడు, గౌడుఁడు ఉపాధ్యాయుఁడు భోజుఁడు ననువారు నామలింగాను శాసనమునకు వ్యాఖ్యలు రచియించినట్లు తన వ్యాఖ్యలో సూచించెను. మాలాకారుని స్మరించెను. కాని, ఆ వ్యాఖ్యలు కనరావు. క్షీరస్వామివ్యాఖ్య మిక్కిలి సులభము సవిమర్శము. ఇం దనేకము లైనపూర్వ గ్రంథములలోనిమాట లుదాహరింపఁబడినవి.

గుణమును బట్టియు, కాలమును బట్టియుఁ దరువాత గణింపఁదగినది టీకా సర్వస్వము. దీనికర్తయైన వంద్యఘటీయము సర్వానందుఁడు క్రీ. ౧౧౫౯

---

1. అతఏవఆప్యం వేతి చాంద్రం సూత్రమ్. అతఏవ మది జాద్య ఇతి చాం ద్రోధాతుఃపాఠ. వారి శూద్ర-వర్గములవ్యాఖ్యలు.

లోనివాఁడని, యితఁడు కాలవర్గులోని 'ద్వైవే యుగసహస్రే ద్వే బ్రాహ్మ్యాः' అను శ్లోకమున కర్థము వ్రాయుసందర్భమునఁ జెప్పినమాటలవల్లనే తెలియుచున్నది[1]. తాను, అమరకోశటీకలు పది యెటిఁగినట్లు గా నితఁ డవతారికలో నిట్లు చెప్పెను.

"అథ టీకాసర్వస్వం దశటీకావి త్కరో త్యమరకోశే,
శ్రీమ త్సర్వానందో వంద్యఘటీయార్తిహరపుత్రః"

బహుశాస్త్రమర్మజ్ఞుఁడైన యితని వ్యాఖ్య భాషాజిజ్ఞాసువుల కత్యంతోప కారముగా నున్నది. ఇతఁడు వంగీయుఁ డందురు.

కామధేనువు—దీనికర్త సుభూతిచంద్రుఁడు. క్రీ. ౧౧౭౩ లోని శరణదేవుని దుర్ఘటవృత్తిలో స్మరింపఁబడిన యితఁడు సర్వానందుని సమకాలికుఁ డని తోఁచు చున్నది. ఇతని కామధేనువు పెక్కండ్రు కావ్యవ్యాఖ్యాతల నాకర్షించినది. ఇతఁడు బౌద్ధుఁడు వంగదేశీయుఁడు.

రాయముకుట నామమున వాడుకకెక్కిన బృహస్పతి యను పండితుఁ డమర కోశమునకుఁ బదచంద్రిక యనుటీక నిర్మించెను. రాధాపురవాసి యైన యితఁడు వంగీయుఁడు. క్రీ. ౧౪౩౧ లోనివాఁడు. ఇతఁడు తనపూర్వు లైన వ్యాఖ్యాతలను బదునాఱుగురిని బేర్కొని యున్నాఁడు. ఇతని వ్యాఖ్యలో నుదాహృతము లైన పూర్వగ్రంథములు సుమారు మూడువందలు. ఈవ్యాఖ్యకు వంగదేశమున మంచి ప్రచారము కల దఁట.

అమరకోశపంజిక, లేక పదార్థకౌముది యను పేర నారాయణశర్మ యొకటీక వ్రాసెను. క్రీ. ౧౬౧౯ లోని యితనిటీకయు ముద్రితమై వ్యాప్తిలో నున్నది. ఇతని కించుక సమకాలికుఁడైన రమానాథ విద్యావాచస్పతి త్రికాండవివేక మను టీక నిర్మించెను. వీనికించుక తరువాత, భట్టోజీదీక్షితుని పుత్రుఁడైన భానుజీదీక్షి తుఁడు వ్యాఖ్యాసుధ యను పేర నొకటీక నిర్మించెను. రామాశ్రమి యను నామాం రతముగల యిది, వఘేలరాజవంశమునకుఁ జెందిన మహీధర దేశపాలకుఁడగు కీర్తి సింహరాజు ననుమతిని రచియింపఁబడినట్లు గద్య చెప్పుచున్నది. భరతసేనుఁ డను పండితుఁ డొకవ్యాఖ్య నిర్మించెను. భరతునిపేర ముగ్ధబోధిని యనువ్యాఖ్య కనఁ బడుచున్నది. వోపదేవుని కవికల్ప ద్రుమమునకు వ్యాఖ్య రచియించిన దుర్గాదాస

---

1. ఇదానించ, ఏకాశీతివర్షాధికసహస్రైకపర్యస్తేనశాకాబ్దకాలేన—౧౦౮౧—

పండితుఁడు. "ఇత్యమరటీకాయాం భరతః" అని పేర్కొన్న భరతుఁడు ముగ్ధబోధినీ కారుఁడని తోఁచుచున్నది. అతఁ డెవఁ డైనను, క్రీ. గఉ౩౯ లోని దుర్గాదాసునకుఁ బూర్వుఁ డగుట నిజము.

క్రీ. గఉఉఉ లో, మధురేశ విద్యాలంకారుఁడు నిర్మించిన సారసుందరీ వ్యాఖ్య యొకటి కలదు. ఇం దితఁడు శబ్దములవ్యుత్పత్తులు దెలుపునపుడు 'సుపద్మ వ్యాకరణము' ననుసరించినవాఁడు. ఈ వ్యాకరణ మెవరిదో యెప్పటిదో యెట్టిదో తెలియరాదు [1]. ఈవ్యాఖ్యాత యిదియే కాక, శబ్దరత్నావళి యనునిఘంటు వొకటి స్వతంత్రముగా నిర్మించెను.

అచ్యుతోపాధ్యాయుఁడు వ్యాఖ్యాప్రదీపమును, రంగాచార్యుఁడు, అమరపదముకురమును, ఆశాధరుఁడు క్రియాకలాపమును, గోస్వామి బాలబోధినిని, నారాయణ విద్యావినోదుఁడు శబ్దార్థసందీపికను, రఘునాథచక్రవర్తి త్రికాండచింతామణిని, నిర్మించిరి. ఇట్టివానిలోఁ గొన్నికొన్ని యితరవ్యాఖ్య లందు స్మరింపఁబడినవి. కొన్ని యెందును గనరావు.

అప్పయదీక్షితులు నీలకంఠదీక్షితులు మొదలగు దాక్షిణాత్య పండితులు కొందఱు రచియించిన టీకలును, మల్లినాథసూరిభాను దీక్షితులు మొదలైనయాంధ్ర దేశ పండితులు రచియించిన టీకలును గొంతకాలము వ్యాప్తిలో నున్నట్లు వ్రాఁత ప్రతులను బట్టి తెలియనయ్యెడి.మల్లినాథుని యమరపద పారిజాతముకంటె దీక్షితుని గురుబాల ప్రబోధినికి వ్యాప్తి హెచ్చని తెలియవచ్చును. తాళ్ళపాక అన్నమాచార్యుని పుత్రుఁడగు తిరువెంకటాచార్యులు తాను వ్రాసిన యమరకోశాంధ్ర టీకలో నిట్లు తెలిపియున్నాఁడు.

"ఆలోక్య దీక్షితీయాదిటీకా, బాలప్రబోధికామ్,
టీకా మమరసింహస్య, రచయా మ్యాంధ్రభాషయా"

దీనినిబట్టి భానుదీక్షితుని గురుబాల ప్రబోధినికి దీక్షితీయ మనెడి వ్యవహార మున్నట్లును, దాని ననుసరించి తిరువెంకటాచార్యుఁడు బాలప్రబోధిక యను నాంధ్రటీక నిర్మించినట్లును దెలియఁగలదు. ఈ తెలుఁగుటీక యముద్రిత పుస్తకభాండాగారముల నున్నది కాని, యివుపు ప్రచారములో లేదు.

---

1. చూ. కల్పద్రుకోశపీఠిక—

అమరకోశవ్యాఖ్యాతలలో లింగభట్టు లింగయసూరి యనునిద్దఱు కన వత్తురు. మొదటి యతనిటీకపేరు తెలియరాదు. రెండవయతనిటీక పదవివృతి. దీనికి దేశమున లింగాభట్టీయ మని ప్రసిద్ధి. దీనినిబట్టి లింగభట్టలింగసూరు లిద్దఱు నొకరే యని తోఁచుచున్నది. దృశ్య మగుచున్న పదవివృతికంటె లింగభట్టు టీక వేటని తెలియువఱకు నిట్లే తలంపవచ్చును. పదవివృతి కాంధ్రటీక గురుబాల ప్రబోధిక. దీనికర్తపేరు తెలియరాదు. కాని, తిరువెంకటాచార్యుని బాలప్రబోధి కను జూచియే యిది యుదయించిన దని పేరునుబట్టి చెప్పవచ్చును. తిరువెంకటా చార్యుని తెలుఁగుటీక బాలప్రబోధిక యగుటచేతను, అది దీక్షితీయాదుల ననుస రించుటచేతను, దానికంటె నిది వే అనుట స్పష్టము. పదవివృతితోను, ఈయాంధ్ర టీకతోను గలసిన యమరకోశమే మనదేశమునఁ జిరకాలముగా వాడుకలో నున్నది. ఇట్లనేక వ్యాఖ్యానములకు మూలాధారమై భరతఖండమంతట వెలసిన శాస్త్రకావ్యనాటకాది వ్యాఖ్యానములకుఁ బ్రమాణమై లోకసమ్మత మైన నామ లింగానుశాసనము కోశసారస్వతమున నగ్రస్థానము వహించియున్న దనుట నిర్వి వాదము. ఇఁక దీనితరువాత వెడలినకోశములు సుమారు రెండువంద లుండును. అందుఁ గొన్నిటి నైనఁ బరిశీలింతము.

పాణిన్యష్టాధ్యాయికి భాషావృత్తి రచియించిన పురుషోత్తమ దేవుఁడు త్రికాండశేషము హారావళి వర్ణదేశన యనెడిమూఁడు నిఘంటువులు నిర్మించెను. లోకమున నందందు వ్యాపించిన యేకాక్షరకోశద్విరూపకోశములు గూడ నితనివే యని కొందఱు విమర్శకు లూహించిరి. సర్వానందుఁ డితనికృతులను బేర్కొను టనుబట్టి యతనికిఁ బూర్వుఁ డైన యితఁడు క్రీ. శ. ౧౧౦౦ ప్రాంతములోనివాఁ డన వచ్చును.

త్రిలింగశేషము, అమరసింహుని నామలింగాను శాసనమందలి లోపములను బూరించిన యనుబంధకోశము. అమరకోశమునకు మఱింతవన్నె తెచ్చినయిదియే పురుషోత్తమదేవునికి యశస్సు తెచ్చినది. ఇతని యుద్దేశము నీక్రిందియవతారికా శ్లోకములు తెల్పుచున్నవి.

"అలౌకికత్వా దమర స్యకోశే, న యాని నామాని సముల్లిలేఖ,
విలోక్య తై రప్యమునా ప్రచార, మయంప్రయత్నఃపురుషోత్తమస్య"
"వర్గక్రమస్తథా నామ, లింగయో స్సూపదేశతా,
పరిభాషాదికం సర్వ, మత్రా ప్యమరకోశవత్"

వీటినిబట్టి, అమరుఁడు విడిచినపదముల నితఁడు కూర్చెనని విదిత మగును. ఇది సుమా రెనిమిదివందలశ్లోకములకోశము. ఇతఁడు కవిప్రయుక్తము లైన శబ్దములను మాత్రమే గ్రహించి, అప్రయుక్తము లైన శబ్దము లుత్పలిన్యాదినిఘంటువులఁ గనఁబడుచున్నను, వానిని గ్రహింప లే దని గ్రంథాంతమం దిట్లు చెప్పెను.

"కృతయోగా యే శబ్దాః ప్రాయస్త ఇహ కీర్తితాః,
అప్రయుక్తా స్తూత్పలిన్యాదిదృష్టా అప్యుపేక్షితాః"

హారావళి. ఇది ౨౭౦ శ్లోకములకోశము. ఇందు మొదటిభాగమునఁ బర్యాయపదములు, రెండవ భాగమున నానార్థములు తెలుపఁబడినవి. మహాశాబ్దికుఁడైన యీకవి, శబ్దశాస్త్రము గట్టిగా వచ్చునన్న యభిమానమును మాత్సర్యమును విడిచి కంఠమున ధరించువారికి విదగ్ధగోష్ఠియందు తనహారావళి దివ్యముగాఁ బ్రకాశించు నని చెప్పియున్నాఁడు. ఇతని వర్ణదేశన వచనగ్రంథము. ఇది, లిపిభేదమునుబట్టి ఖ-క్ష, హ-ఘ, హ-డ, ఇత్యాద్యక్షరములయెడఁ గలుగుభ్రాంతిని నివారించునది.

శాశ్వతనిఘంటువు. అనేకార్థ సముచ్చయ మనుమూఁడుపేరు గలయిది సుమా రెనిమిదివందల శ్లోకములకోశము. దీనికర్త శాశ్వతుఁడు. క్షీరస్వామిచేఁ బేర్కొనఁబడిన యితఁడు క్రీ. ఆఱవశతాబ్దిలోనివాఁడై యుండు నని కొంద ఱూహించిరి. ఈనిఘంటువున మొదటిమూఁడుభాగములు శబ్దార్థములను జక్కఁగా విశదీకరించినవి. తక్కినవానిలో నవ్యయాదులరూపములు చెప్పఁబడినవి. దీనివలెనే పెక్కండ్రు కావ్యవ్యాఖ్యాతలకుఁ బ్రమాణ మైనది—

అభిధానరత్నమాల. దీనికర్త హలాయుధుఁడు. అవతారికలోని యీక్రిందిశ్లోకమునుబట్టి యితఁ డమరదత్తాదులకోశము లెలిఁగి యీకోశము రచించినవాఁ డని తెలియును.

"ఇయ మమరదత్త వరరుచి భాగురి వోపాలితాదిశాస్త్రేభ్యఃి,
అభిధానరత్నమాలా కవికంఠవిభూషణార్థ ముద్ధ్రియతే"

ఇందు, స్వర్భూమిపాతాల సామాన్యానేకార్థనామకము లైనయైదుకాండములు కలవు. ప్రతికాండయందును స్త్రీలింగపుంలింగ నపుంసకలింగ నానాలింగార్థవల్లింగాది సంజ్ఞలతో నధ్యాయము లున్నవి. ఇందలివిషయ మీక్రింది శ్లోకమున విదిత మగును.

ఏకార్థో బహుభి శ్శబ్దైః కథితః కథ్యతే ఒధునా,
ఏక స్యైవహి శబ్దస్య బహు ష్వ ర్థేషు వ ర్తనమ్"

హలాయుధుఁడు మాన్యఖేటాధిపతి యగుతృతీయకృష్ణరాజు నాదరణము నకుఁ బాత్రుఁ డగుటచే, క్రీ. శ॥ం ప్రాంతమున నున్నవాఁడని తెలియుచున్నది. ఇతఁడు ధారానగరాధీశుఁ డగువాక్పతిముంజదేవుని సంతుష్టికై పింగళచ్ఛందస్సు నకు మృతసంజీవినీవృత్తి రచియించినవాఁ డని ప్రతీతి కలదు [1].

వైజయంతి–ఇది యొక గొప్ప నిఘంటువు. రామానుజాచార్యుల గురువైన యాదవ ప్రకాశుఁడు దీనికర్త. కాంచీపురవాసియు, యతిరాజపూజితాంఘ్రియు నైన యితఁడు క్రీ. శ॥ం–శ॥ం నడిమివాఁడు. ఇతనికోశము, స్వర్గాన్తరిక్ష భూమి పాతాల సామాన్య ద్వ్యక్షర త్ర్యక్షర శేష సంజ్ఞలు కల యెనిమిదికాండ ముల విలసిల్లుచున్నది. ఈవిభాగమందును, స్త్రీపున్నపుంసకాధ్యాయవిభాగ మందును, ఇది హలాయుధ నిఘంటువువలెనే కనవచ్చును. కాని, యంతకంటె విపుల మైనది. ఈకాలమునందే, కాళిదాసున కారోపింపఁబడిన నానార్థశబ్దరత్నమునకు నిచులకవియోగీంద్రుఁడు తరల యను వ్యాఖ్య వ్రాసినట్లు తెలియవచ్చును గాని యది లభింపలేదు.

విశ్వప్రకాశము–దీనికర్త మహేశ్వరుఁడు. ఇతఁడు క్రీ. శ॥ం లోని వాఁడని కొన్నిప్రతుల తుదఁ గనవచ్చు శ్లోకమునఁ దెలియుచున్నది [2]. ఇది లోక ప్రసిద్ధమైన నిఘంటువు. దీనివిధాన మీ క్రింది శ్లోకమున విదిత మగును.

"ఏక ద్వి త్రి చతుః పఞ్చ షడ్వర్ణానుక్రమోజ్జ్వలైః,
కాన్తాదివర్గై ర్నానార్థ సంగ్రహోఒయం విధీయతే"

ఇందలి శబ్దవిభాగము, కైకక, కద్వికక, కత్రి కేత్యాదిగాను, కాన్త, ఖాన్త, గా న్తేత్యాదిగాను, ఉండును. కవి, తనకుఁ బూర్వము కోశములు వ్రాసిన యమర సింహాదులను బెక్కండ్రను స్మరించియున్నాఁడు. ఇతఁడు గొప్పవైద్యుఁ డనియు, కవిరాజనియు, అనేక పద్య గద్య కావ్యములు నిర్మించిన వాఁడనియు, సాహసాంక

---

1. చూ. కల్పద్రుకోశపీఠిక.
2. రా మానల వ్యోమ రూపై శ్శకకాలేఒభిలక్షితే,
కోశం విశ్వప్రకాశాఖ్యం నిరమాత్, శ్రీమహేశ్వరః.

రాజుచరితము కావ్యముగా వర్ణించిన వాఁడనియు, అవతారికా శ్లోక గ్రంథాంత గద్యలవల్ల దెలియుచున్నది.

"య స్సాహసాఙ్క-చరితాది మహాప్రబన్ధ,
నిర్మాణనై పుణగుణాగతగౌరవశ్రీ:,
యో వైదికత్రయసరోజవనైకబన్ధు:,
బన్ధు స్సతాఞ్చ కవికైరవకాననేన్దు:"

"ఇతి వైద్యరాజచక్ర ముక్తాశేఖరస్య కవిరాజ పరమేశ్వరస్య
వద్యగద్యవిద్యానిధి శ్రీమహేశ్వరస్య విశ్వప్రకాశే...

ఇతఁడే విశ్వప్రకాశమున కనుబంధముగా శబ్దభేదప్రకాశము రచియించెను. అందు శబ్దభేదము బకారభేదము ఉష్మభేదము లింగభేదము, అను భాగములు కలవు. మొత్త మీవిశ్వప్రకాశమందు వాఙ్మయములోని శబ్దజాలము చాలవఱ కర్థభేద లింగభేదాదులతోఁ గనవచ్చును. తత్పూర్వకోశములలో లేని శబ్దములు నర్థములు నిందుఁ గనఁబడును. ఇందు కొక యుదాహరణము.

"భృశం ప్రకర్షే చాత్యర్థేఽవశ్యం నిత్యప్రయత్నయో:,
అయి ప్రశ్నానునయయో:-ఇత్యాది"

భట్టారహరి చంద్రవంశము లోనివాఁడును, చరకవ్యాఖ్యాతయునైన యితఁడు తనకోశము యొక్క గొప్పతనము నిట్లు వర్ణించుకొని యున్నాఁడు.

"సతాం పుస్తకసంభారభారమోక్ష: కృతో మయా,
నామానుశాసన మిదం సంపూర్ణం తన్ను నాద్భుతమ్"

ఈ సంపూర్ణకోశము నిర్మించి తాను బాలుల కితరకోశము లనేకములు మోయవలసిన భారము తగ్గించినాఁడఁట. నిజమే. ఇది పుట్టిన యచిరకాలముననే యీకవి కించుకతరువాతివారిలో వంగీయుఁడు సర్వానందుఁడును, గూర్జరీయుఁడు హేమచంద్రుఁడును దీనిని సగౌరవముగాఁ జదివి రనుటయే యిందుకు నిదర్శనము.

అనేకార్థకోశము-కాశ్మీరీయుఁడు సుప్రసిద్ధుఁడు నైన మంఖుఁడు దీనికర్త, ఇతఁడు చూచిన నిఘంటువుల నిట్లు తెలిపెను.

"భగురి కాత్య హలాయుధ హు గ్గామరసింహ శాశ్వతాదికృతాన్,
కోశా న్నిరీక్ష్య నిపుణం ధన్వంతరినిర్మితం నిఘంటు ఞ్చ"

వీరిలో హగ్గుడు నిర్మించిన కోశ మేదో తెలియదు. ఇతడు మహేశ్వరుని విశ్వప్రకాశమును బేరొక్కనలేదుగాని, యిందలి కాంతాదివిభాగము దానినే పోలి యున్నది. ఇతడు కాశ్మీరరాజగు జయసింహుని కాలమున (క్రీ. ౧౧౭౮-౧౧౯౯.) శ్రీకంఠచరితకావ్యము రచియించినవాడు. ఇతని నిఘంటువు ముఖ్యముగా శబ్దముల బహ్వర్థములను దెల్పునది. కాని, దీనికి వ్యాప్తి తక్కువ.

క్షీరస్వామిసర్వానందులకుఁ బూర్వము పదకొండు పన్నెండు శతాబ్దులలో మఱికొన్ని నిఘంటువులు పుట్టినవి. వానిలోఁ గొన్ని నామావశిష్టములు కొన్ని ప్రాణావశిష్టములు. అజయపాలుఁడను బౌద్ధుఁడు నానార్థసంగ్రహము నిర్మించెను. తంజావూరు పుస్తకభాండాగారమున నీపేరు కలవి రెండు కర్త పేరు లేక శిథిలములై యసమగ్రములై పడియున్నవి. అం దొకదానిలో, "అర్క ఇత్యర్కపర్ణే స్ఫటికే సూర్యే జ్యేష్ఠభ్రాతరి చ" ఇత్యాది గద్యపాఠము కనవచ్చును. రెండవదానిలో "అర్క స్స్యాచ్ఛండతేజనే, ఆఖండలేచ స్ఫటికే జ్యేష్ఠే భ్రాతరి తావుకే" ఇత్యాది పద్యపాఠము కనవచ్చును. సర్వానందుఁ డజయునిపే రెత్తి తనవ్యాఖ్యలో నుదాహరించిన "శంబరో హరిణే దైత్యే శంబరం సలిలే స్మృత" మిత్యాదిపద్యభాగము లనుబట్టి యజయపాలునికోశము శ్లోకాత్మకమే యని స్పష్టమగును. పరిశీలింపఁగా, గద్యాత్మకముగా నున్నది. దీనికే యెవరో యేర్పఱిచినవివరణ మనితోఁచుచున్నది–సర్వానందాది వ్యాఖ్యాతలు కొందఱు తారపాలునిపే రెత్తిరి గాని, అతనికోశము కనరాదు–క్షీరస్వామ్యాదులు కొన్నిశ్లోకభాగము లుదాహరించుచు (సర్వజ్ఞభిషజౌవైద్యావాత్మకామశ్చ హ్యచ్ఛయౌ) పేరొక్కన్నదుర్గుడు, ధాతుపాఠము శబ్దవ్యుత్పత్తులు గూడ నిర్మించిన ట్లందందలి యుదాహరణములఁ గనవచ్చుటంబట్టి కాతంత్రవ్యాకరణమునకు వ్యాఖ్య వ్రాసిన దుర్గసింహుఁడే యని తోఁచుచున్నది. కాని, ఇతనికోశము కనరాదు–ద్విసంధాన కావ్యకర్తయు (శ్రుతకీర్తిత్రైవిద్యబిరుదుఁడు నగు ధనంజయుఁడు నామమాల యనుకోశము నిర్మించినవాఁడు. ఈపేరు గలకోశములు రెండుమూఁడున్నవి. కాశీపురమున ముద్రితమైనద్వాదశకోశసంగ్రహమున నొకనామమాల కనవచ్చును. కొన్ని వ్రాఁతప్రతులలోనివిషయముకంటె ముద్రితనామమాలలోని విషయము వేఱుగా నున్నది. శబ్దసంకీర్ణరూపాదిపరిచ్ఛేదత్రయముతో నొకనామమాల యున్నట్లు తెలియవచ్చును. కావున ధనంజయుని నామమాల సంశయాస్పద మగుచున్నది. కర్ణాటకుఁ డైన

యితఁడు దిగంబరజైన మతమువాఁడు. ౧౧౨౩ ప్రాంతమువాఁడు. ఇట్లే ధరణీదాస ధర్మ ముని రంతిదేవ రభసపాల వోపాలిత విశ్వరూపాదులు పెక్కండ్రు రచియిం చిననిఘంటువులు నిపుడు కనరావు. వీరిపే ళ్ళెత్తి సర్వానందాదు లం దం దొకటి రెండు వాక్యము లుదాహరించుటచే వీరు కోశకర్తలని తెలిసికొనవలసివచ్చినది.

క్రీ. పండ్రెండవశతాబ్ది మొదటిభాగములోనివాఁ డైనజైనుఁ డగుహేమ చంద్రుఁడు, అభిధానచింతామణి అనేకార్థసంగ్రహము నిఘంటుశేషము హేమ చంద్రీయము దేశీనామమాల అనుకోశములు నిర్మించి ఖ్యాతి కెక్కినవాఁడు. ఇందు మొదటిది దేవాధిదేవ దేవ మర్త్య తిర్యక్ నారక సామాన్యసంజ్ఞలుకల యాఱుకాండముల గ్రంథము. ఇందు మొదటికాండము జైనదేవతాది విషయకము. మొత్త మీకోశ మమరకోశము ననుకరించిన దనుట నిజము. రెండవదికూడ నాఱుకాండములకోశమే. అందు, అకారాది కాది క్రమమున శబ్దార్థములు చెప్పఁ బడిన ట్లీక్రిందిశ్లోకమే చెప్పును.

"అకారాగికర్మే ణాదా వతర్ కాదికర్మో ఽన్తతఃఉద్దేశ్యవచనం పూర్వం పశ్చా దర్థప్రకాశనమ్"

మూఁడవది ఔషధిపర్యాయబోధకము. నాల్గవది పన్నెండధ్యాయముల చిన్నకోశము. ఇందు ప్రయోగప్రసిద్ధపదములు చూపఁబడినవి. ఐదవదిప్రాకృత పదనిఘంటువు. వీనిలో మొదటిరెండును దరువాతి కోశకర్తలమెప్పు గాంచినవి. కవికాలసర్వజ్ఞుఁడన విఖ్యాతిగాంచిన హేమచంద్రుఁడుజయసింహకుమారపాలరాజుల యాదరమునకుఁ బాత్ర మైనవాఁడు. మొత్త మితని నిఘంటువులలోని శ్లోకములు రమారమి నాలుగువేలు. అభిధాన చింతామణి యవతారికలోని యాక్రింది శ్లోక మందలి విధానము తెల్పును.

"ప్రణిప త్యార్హతఃసిద్ధసాంగశబ్దానుశాసనఃరూఢయౌగికమిశ్రాణాం నామ్నాం మాలాం తనో మ్యహమ్"

కేశవస్వామి, రమారమి యాఱువేల శ్లోకములతో నానార్థార్ణవసంక్షేప మను నిఘంటువు రచియించెను. ఇం దాఱుకాండము లున్నవి. ప్రతికాండమున స్త్రీ పు న్నపుంసక వాచ్య నానాదిభేదమున లింగములు నిరూపింపఁబడివవి. ఇం దనేకము లైనవైదికశబ్దములు గూడఁ గలవు. ఇది శబ్దముల వివిధార్థప్రదర్శ నమున నుత్తమనిఘంటు వనచ్చును. ఈ స్వామి, చోళరాజైన కులోత్తుంగుని

కుమారుఁడగు రాజరాజు నాశ్రితుఁడైన ట్లిందలి యవతారిక చెప్పుచున్నది. కావున నితఁడు ద్వాదశశతాబ్దికడపటివాఁ డని తెలియుచున్నది. ఇతని శ్లోకములను, ఆరు ణనాథమల్లినాధులు తమవ్యాఖ్యలలో నుదాహరించికొని యున్నారు.

మేదినీకోశము లేక నానార్థశబ్దకోశ మనుదానిని మేదినీకరుఁడు నిర్మించెను. మిక్కిలి వ్యాప్త మైనయిది విశ్వప్రకాశము నెక్కువగాఁ బోలియున్నది. ఇతఁడు తనపూర్వకోశకర్తల ననేకులఁ బేర్కొనియున్నాఁడు. గ్రంథాంతశ్లోకమునుబట్టి యితఁడు షట్భాషాకోశ మనుపేర నాఱువందల నీతిశ్లోకములు నిర్మించినట్లు తెలియుచున్నది.

"షట్భాషాకోశపరిణయనవిఖ్యాతకౌశలే నాయమ్,
మేదినికరేణ కోశః పారిణకరసూనునా విరచితః"

క్రీ. గ౩౭౫ లో, పృషోదరాదివృత్తి రచియించిన పద్మనాభదత్తుఁడు తన భూరిపర్యోగమందును [1] మల్లినాథాదులు తమవ్యాఖ్యలందును మేదినిని స్మరించి యున్నారు. ఒరిస్సారాజులైన గాంగరాజులలో నొకరికి మేదినీకరుఁడు సంరక్షకుఁడుగాఁ గూడ నుండె నని తెలియుచున్నది [2]. దీనినిబట్టి యితఁడు పండ్రెండవ శతాబ్ది కడపటివాఁడై యుండు నని తోఁచుచున్నది.

ఐంద్రనిఘంటు వను నొకటి వరరుచిపేరఁ గనవచ్చునుగాని, అది ప్రసిద్ధ కాత్యాయనవరరుచిది కా దని మొదటి శ్లోకమే తెలుపఁగలదు.

"పూర్వం పద్మభువా ప్రోక్తం శ్రుత్వేంద్రేణ ప్రకాశితమ్
తద్బుధేభ్యో వరరుచిః కృతవా నైంద్రనామకమ్"

ఏకాక్షరనిఘంటు వనుమాఱుపేరు గల యిది పరిమాణమున నెంతచిన్నదో గుణమున నంత కనిష్ఠము. అర్వాచీనుఁ డెవఁడో దీనిని గూర్చి వరరుచిపేరు పెట్టెను— ఇట్లే మండనమిశ్రునిపేర నానార్థశబ్దానుశాసన మొకటి యున్నది. పైదానికంటె నిది కొంచెము పెద్దది. దీని కడపటిశ్లోక మిది—

"ఇతి మండనమిశ్రేణ సాహిత్యరసపోషిణీ,
కృప్తం నానార్థశబ్దానుశాసనం సంగ్రహశ్రియా"

---

1. శాకే శైల నవాదిత్యే చైత్రే మాసి రవేః స్థితౌ,
   ద్విజేన పద్మనాభేన భాషాసూత్రీ మిదం కృతమ్.
2. చూ. శబ్దరత్న సమన్వయకోశపీఠిక — బరోడాప్రతి.

ఆయా నిఘంటులలోని శ్లోకములు సంగ్రహించి కూర్చినయిదియు మిక్కిలి యర్వాచీనము.

తంజావూరు పుస్తకాలయమునందు, ఏకాక్షర రత్నమాల, నానార్థత్నమాల, అను రెండుకోశము లున్నవి. మొదటిదాని కొకప్రతి, రెండవదానికిఁ బదునెనిమిది ప్రతులును గలవు. నామములను బట్టియే వీనిలోనివిషయము తెలియును. ఇందేకాక్షరరత్నమాలా వుస్తకము తుద—

"య స్త్యాగేన సురద్రుమం రఘుపతిం సత్యేన ధర్మాత్మజం,
ధర్మే ణానుకరో త్యసౌ హరిహరో నాను క్షమావల్లభః,
తత్సమ్రాజి ధురంధరో గుణనిధిః శ్రీమాయణామాత్యజో,
మంతీ మారగురో ర్నిఘంటు మకరో న్నానార్థ మేకాక్షరమ్"

అను శ్లోక మున్నది. 'రామాయణాఖ్యాత్మజో' అను పాఠమును గ్రంథపట్టికా ప్రకాశకులు పైవిధముగా సవరించి, ఇరుగపదండాధినాథుఁడు దీనికర్త యని యాంగ్లమున వ్రాసిరి. రెండవదాని యొక ప్రతిలో (నం. 4768) అవతారికా శ్లోకము లేడున్నవి. అందు ముఖ్య మైనవి కొన్ని—గ్రంథాంతశ్లోక మొకటి యు—

"అస్తి శ్రీమా న్నిరుపమదండనాథః ప్రచండధీః,
స...త్తోచ్ఛేదదండేశ వంశముక్తామణి ర్గుణీ.
ద్వితీయ మన్తఃకరణం రాజ్ఞో హరిహరస్య యః,
రాజకార్యం ప్రజారక్షాం ద్వయం ధత్తే కుల...
సోఽయం గృహ్ణాతి నానార్థ రత్నమాలాం గుణోజ్జ్వలామ్
శ్రీమా న్నిరుపమదండేశో నాత్యల్పం నాతివిస్తరమ్,
కాండై శ్చతుర్భి రేకద్విత్రిచతుర్వర్గవర్ణితైః"

"ఇతి జగదుపకారిణ్యాం నిరుపమదండాధినాథరచితాయామ్,
ఏష త్ర్యక్షరకాండః పూర్ణో నానార్థరత్నమాలాయామ్"

తక్కిన ప్రతులలో మొదటికాండము మొదఁటగూడఁ బైయవతారికా శ్లోకములు లేవుగాని "అకారో బ్రహ్మవిష్ణ్వీశకమతే ష్వజ్ఞాణే రణే" ఇత్యాది గ్రంథము మాత్రము సమానముగానే యున్నది. కొన్నిప్రతుల చివర—

"శ్రీజగదుపకారిణ్యాం భాస్కరవిబుధేన సంగృహీతాయామ్,
ద్వ్యక్షరపదకాండోఽయం పూర్ణో నానార్థరత్నమాలాయామ్"

అనురీతి నొక శ్లోకము భాస్కరవిబుధుఁడు కర్త యని చెప్పుచున్నది. ఈ శ్లోకములో మొదటిభాగ మొక్కప్రతిలో "ఇతి జగదుపకారిణ్యా మిరుగప దండాధినాథరచితాయా" మను రీతి నున్నది. ఇట్లు కర్త పేరు వివిధముగా నున్నను గ్రంథ మంతయు సమానమే. ఇరుగపదండనాథుఁడు లేక నిరుపమదండనాథుఁడను వాని మొదటిపేరు భాస్కరుఁ డని వీటినిబట్టి విశ్వసింపవచ్చును. హరిహరునివద్ద ఇరుగపదండనాథుఁ డున్నాఁడనియుఁ జెప్పవచ్చును. కాని, ఇతఁడు మాయణుని పుత్రుఁడను విషయము మాత్రము సందిగ్ధముగా నున్నది, మాధవసాయణులలో నొకరును గూడ భాస్కరుఁడను సోదరుఁడు తమ కున్నట్లు గాని, అతఁడు హరి హరరాజు మంత్రియైన దండనాథుఁ డైనట్లు గాని చెప్పియుండ లేదు. ఆంధ్రలిపిలో ముద్రిత మైన నానార్థరత్నమాల యాద్యంతముల—

శ్రీమా నిరుగపదండేశో నాత్యల్పం నాతివిస్తరమ్—
ఇతిజగదుపకారిణ్యా మిరుగపదండాధినాథరచితాయామ్"

అని మాత్రమే యున్నది. భాస్కరనామము లేదు. మాయణపుత్రుఁడు హరిహరమంత్రి యను మాటలు లేవు. అందుచే నీవిషయ మింకను విచారణీయము.

నానార్థరత్నమాలలో, ఏకాక్షర ద్వ్యక్షర త్ర్యక్షర చతురక్షర సంకీర్ణావ్యయ నామముల నాఱుకాండలు కలవు. ఇందు ప్రతికాండమందును, కకారము మొదలు ఱకారము వఱకుఁగల వర్ణము లంతమందుఁగల శబ్దములు వాని వివిధార్థములును క్రమముగాఁ జూపఁబడినవి. మొత్త మిందు ౧౭౬౫ శ్లోకము లున్నవి. వంద్యభట్టు దీనికి వ్యాఖ్య రచియించినట్లు తెలియుచున్నది. కాని, మూలము గాని వ్యాఖ్య గాని, నాగరలిపిలో నచ్చుపడినట్లు కనఁబడదు. ఆంధ్రలిపిలో నైనను, వ్యాఖ్య యచ్చుపడలేదు. ఈ నిఘంటువు పూర్వనిఘంటువుల ననుసరించిన దైనను, పద్ధతి విశదముగా నున్నది. చక్కని యేర్పాటుతో ముద్రింపవలసిన గ్రంథములలో నిది యొకటి.

నామమాలిక యను చిన్నకోశ మొకటి, అహిరాజనిర్మితముగాఁ గనఁబడును. దీనిచివర—

"ఇతి నామమాలికాయా మహిరాజే నైవ సంగృహీతాయామ్,
భూమ్యాదినామధేయ ప్రకరణ మిద మఖిలసుకవిమతమ్,
భోజనిఘంటు స్సమాప్తః"

అనుమాట లున్నవి. కడపటిమాటను బట్టి బర్నెల్ పండితుఁడు భోజరాజు దీనిని రచియించియుండు నని యూహించెను. కాని, అహిరాజు దీనిని భోజరాజు పేర నిర్మించె ననుటయే సముచితము. ఇది భోజకృతముగాఁ బ్రతీతమై యుండఁ నత్త్వము తెలిసిన యర్వాచీనుఁ డొకఁ డిది యహిరాజకృతమే యనెడి యర్థము వచ్చునట్లు 'అహిరాజే నైవ' అనుచో, ఏవకారము చేర్చి పైశ్లోకము కల్పించెనని తోఁచుచున్నది. కాని, ఇది యెవరి దన్నను, ప్రాచీన మని గౌరవింపఁదగినదే కాని, యిందలివిషయ మంత శ్లాఘ్యముగా లేదు.

బాలబోధిక యనుపేర నాలుగువందల శ్లోకముల చిన్ననిఘంటు వొకటి నతీక్ఱకృతముగాఁ గనఁబడుచున్నది. "జ్ఞానప్రసూనకలికాం నమస్కృత్య మహేశ్వరీమ్" అనెడి ధ్యాన శ్లోకమును బట్టి గ్రంథకర్త కాళహస్తి జ్ఞానప్రసూనాంబనే స్మరించినట్లు తెలియవచ్చును, కాళహస్తి మాహాత్మ్యములో నతీక్ఱుఁడను దర్శివిడ కవి యొకఁడు వర్ణింపఁబడి యున్నాఁడు. అనతీక్ఱుఁడే యీకోశము నిర్మించినవాఁ డేమో యని సంశయము గలుగుచున్నది.

వామనభట్టబాణుఁడు శబ్దరత్నాకర మను నిఘంటువు నిర్మించిన శ్లోక వ్రాఁతపతిలోని 'ఇతివత్సకుల వామనభట్టబాణవిరచితే' అను గద్యమునఁ దెలియు చున్నది. "బాణవిరచితాయాం శబ్దచంద్రికాయామ్" అని మఱియొక గద్య బాణుఁడు శబ్దచంద్రిక రచియించినట్లు చెప్పుచున్నది. ఈబాణుఁడు వామనబాణుఁడే యని కొందఱి యూహ. ఈచంద్రిక అయిదుసర్గలకోశము. శబ్దరత్నాకరము మూడు కాండల నిఘంటువు. విషయము సర్వసామాన్యమే.

శబ్దభేదనిర్దేశము శ్లేషార్థపదసంగ్రహము, అను రెండు నిఘంటువులు శ్రీహ ర్షుఁడు రచియించినట్లు కనఁబడుచున్నది. రెండవదాని కడపటిశ్లోక మిది —

"ఇత్యేవం కవిరాజేన శ్రీహర్షేణ మహాత్మనా,
ఏకాధ్యాయేనరచితః శ్లేషార్థపదసంగ్రహః"

ఈ శ్రీహర్షుఁడు నైషధకర్త శ్రీహర్షుఁడేమో యని తోఁచుచున్నది. ఐన నిది విచారణీయము.

కవిరాక్షసుఁడు షడర్థనిర్ణయ మను కోశము రచియించెను. ఇది, ఆఱేసి యర్థములు గల శబ్దములను జూపును.

"అబ్జే మోక్షే జలే క్షీరే సింహే సూర్యేఽపి చామృతమ్"

ఇది సుమారఱువది శ్లోకముల చిన్నకోశము, చదువ నింపుగా నున్నది,

శ్రీపతిసార్వభౌమ మురారికవికృత మైన సుప్రసిద్ధపదమంజరి యను కోశము కలదు. ఇది సుమా రేఁబదిశ్లోకములకోశము. ఇందు—

బ్రహ్మా విధాతా విశ్వాత్మా తస్య శక్తి స్సరస్వతీ,
వాణీ విశ్వమయీ బ్రాహ్మీ తస్య పుత్రోహి నారదః"

ఇత్యాదిగాఁ బ్రసిద్ధశబ్దములుచూపఁబడినవి. ఈ సార్వభౌమ మురారి యెవరో తెలియకున్నది. ఇది యిట్లుండ—

అక్బరు కాలమున భానుచంద్రగణి యను పండితుఁడు వివిక్తనామసంగ్రహ మును, ముచ్చాఖాను కాలమున మధురేశుఁడు శబ్దార్ణవత్నావళిని, జోధపుర రాజగు సూర్యసింహుని కాలమున వల్లభగణి సారోద్ధారమును (ఇది హేమచంద్రుని యభిధాన చింతామణికి విపులవ్యాఖ్య) ఛత్రపతి శివాజీకాలమున రఘునాథపండితుఁడు రాజవ్యవహార కోశమును (ఇది సంస్కృత పారశీకనిఘంటువు) త్రిపురేశుఁడగు రాజధరుని కాలమున కర్ణపూరకవి వర్ణప్రకాశమును రచియించినట్లు తెలియును. కాని, వీనికి వ్యాప్తి రాలేదు. తరువాత గణింపఁదగిన—

గొప్ప నిఘంటువు కల్పద్రుకోశము. నాలుగువేల శ్లోకముల యీ కృతికర్త కేశవపండితుఁడు. పర్యాయపదనిఘంటువులలో నింత గొప్పది మఱియొకటి లేదన వచ్చును. పాట్నాకలాశాలయందలి సాహిత్యాచార్యులగు రామావతార శర్మగారి యుత్తమపీఠికతో దీనిని బరోడా సంస్థానమువారు ప్రకటించిరి. ఇది భూర్భువస్వర్గ సంజ్ఞలుకల మూఁడుస్కంధముల గ్రంథము. ప్రతిస్కంధము ప్రకాండములుగా విభ జింపఁబడినది. ప్రథమస్కంథముల ౧౮, ద్వితీయమున ౫, తృతీయమున ౪, మొత్తము ౨౭ ప్రకాండములు కలవు. ఇందు భూమిపర్యాయములు ౬౪, అగ్ని పర్యాయములు ౧౧౪, ఉన్న వనుటయే యిది శబ్దములకల్పతరు వనుటకుఁ జాలును. ఈ కవి గ్రంథాదియం దీ క్రిందికోశకర్తలను స్మరించెను.

కాత్య వాచస్పతి వ్యాడి భాగు ర్యమర మఙ్గలాః,
సాహసాఙ్క మహేశాద్యా విజయన్తే జినా న్తిమాః''

ఇందు జినశబ్దము హేమచంద్రపర మని తోఁచుచున్నది. ఇతఁడు తృతీయ స్కంధమున, కాలప్రకాండమున, కలిశబ్దసందర్భమున నిట్లు చెప్పియున్నాఁడు.

"...సాంప్రతంకలిః, తద్గతాబ్దాఃకుతిథిభాఃళఽఒగసంవ ర్తఃపాలయఃక్షయః"—

దీనినిబట్టి కేశవుఁ డీ నిఘంటువు రచించునాఁటికి గతించిన కలియుగసంవత్స రములు తెలియుచున్నవి. కావున నితఁడు క్రీ. గఒఒం లో నున్నట్లు విదితము.

ఈ నిఘంటువునఁబర్యాయపదములసంఖ్య యధికమైనమాట నిజమే. కాని యిందొక విశేషము. అమరసింహుఁడు చూపిన పర్యాయపదములు కొన్ని సమస్త పదము లైనను, అవిసంజ్ఞావాచకములవలెనే కనఁబడును. ఇందుకు, 'ద్వాద శాత్మా ఉష్ణరశ్మిః' ఇత్యాదు లుదాహరణము. ఇందు సూర్యపర్యాయములు గఒఒ ఉన్నవి. వానిలో ననేకములు సమస్తపదములు, ఇందు కొకటి—

"సుగ్రీవ మను కర్ణానాం యమయమ్యో శ్మ నేఃపితా"

అనఁగా, సుగ్రీవపితా మనుపితా, ఇత్యాదిగా నిందు సూర్యవాచకము లాఱై నవి. ఇతఁడు పెంచిన పర్యాయపదరాశి చాలవఱ కిట్టిదే యైనను, తక్కిన కొన్ని కోశములకంఱె నిది మఱికొంత యుపయోగకారి కాకపోదు.

తంజావూరు భోసలరాజైన శహజీ శబ్దార్థసంగ్రహము శబ్దరత్నసమన్వయ కోశము, అను రెండు పెద్దనిఘంటువులు రచియించెను. ఇందు రెండవది బరోడా సంస్థానమువారిచే దివ్యముగా ముద్రింపఁబడినది. మొదటి దచ్చుపడినట్లు కన బడదు. పెక్కండ్రు దాక్షిణాత్యకవిపండితులను బోషించి స్వయముగా విద్వత్కవి యైన యీ మహారాజు భాషకుఁ జేసినసేవ యమూల్యము. ఇతని శబ్దార్థసంగ్రహ మితని తంజావూరులోనే సగము మిగిలియున్నది. కాలము దుర్లతిక్రమము గదా! గ్రంథకర్త రెండవదాని విధానము తెలిపెను.

"కేచి న్నానార్థకాః కేచి త్కాశా స్త్వేకార్థగోచరాః,
ఏకో ఽనేకార్థ యుక్తో ఽయం శబ్దరత్నసమన్వయః"

కేషు చిత్త్వాదినియమః, కృతో ఒన్యతా్ త్ర్యగోచరః,
కోశే ఒస్మిన్ ద్వయ మప్యస్తి కవీనా ముపకారకం"
ఏక ద్వి త్రి చతు ష్పఞ్చ షడ్వర్ణానుక్రమాన్మయా
స్వర కాద్యాది కాద్యన్త వర్ణైః కోశో ఒయ మీర్యతే"

ప్రకాశకు లిందలి శబ్దజాలము నంతను, అకారాది వర్ణక్రమము ననుసరించి నవీనపద్ధతినిగూర్చి దీని కనుబంధముగా ముద్రించి లోకోపకారము గావించిరి.

ఇంక నిట్టికోశములు వంద లున్నవి. వాని వ్యాఖ్యలకు లెక్కలేదు. అం దనేకము లముద్రితములు మృగ్యములు జీర్ణములు. వాని నెల్ల నిందు వర్ణించుట కవకాశము చాలదు. కావున, ప్రత్యేకగుణము గలమటికొన్నిటిని స్మరింతము.

పాణినీయసిద్ధాంతకౌముదితుదఁ గనవచ్చెడి యుణాదిపాఠము ననుసరించి, రామశర్మ ఉణాదికోశమును, ఋభశీలగణి ఉణాదినామమాలను, వేంకటేశ్వరపండి తుఁడు ఉణాదినిఘంటువును నిర్మించిరి. వీరిలోఁ గడపటియతఁడు శహాజీకాలము లోనివాఁడు. ఆకాలముననే నల్లాశాస్త్రి శ్రీధరవెంకటేశ్వరులు పదమణిమంజరి యను కోశము కూర్చిరి. శాకల్యగోత్రుఁడు నాంధ్రుఁడు నైనమల్లుభట్టు అవ్యయసం గ్రహనిఘంటువు నిర్మించెను. ఇట్టి వన్నియు మఱుఁగుపడియున్నవి.

లోకప్రసిద్ధమైన ధన్వంతరి నిఘంటువునకుఁ బిదప వెలసినవైద్యనిఘంటువు లలో మాధవకరుని పర్యాయరత్నమాల మొదటిదిగాఁ గనవచ్చును. ఈ కవి క్రీ. శ లేక ఁ వ, శతాబ్దిలోనివాఁ డని వింటర్నిట్జుపండితు డనెను. ఈ గ్రంథ మున సుమారు రెండువందలశ్లోకములు మాత్ర మున్నవి. దీని ననుసరించియే పర్యాయముక్తావళి పుట్టినది. అందు శబ్దవిభాగ మొకక్రమము ననుసరించియున్నది. హేమచంద్రుని నిఘంటుశేషము వైద్యమునకు సంబంధించిన దనుట తెల్లము. అం దోషధులపే శ్మెక్కువగా నున్నవి. అభిధానరత్నమాల యనునామాంతరము గలషడ్రసనిఘంటు వొకటి రసవిషయకము కలదు. వీని నన్నిటిని మించి మదన పాలుఁ డనురాజు క్రీ. ౧౩౭౪ లోఁ దనపేర రచియించిన మదనపాలనిఘంటువు ముద్రిత మైనట్లు కనఁబడదు. ౧౬౭౭ లో శివదత్తుఁడు శివకోశము నిర్మించెను. అవియును, చక్రపాణిదత్తుని శబ్దచంద్రిక, వేంకటేశ్వరుని దక్షిణామూర్తినిఘంటువు, గుణపాఠముతోడి ద్రవ్యముక్తావళి, నీలకంఠమిశ్రుని పర్యాయార్ణవము మొద లైన వియుఁగూడ వైద్యశాస్త్రాభిలాషుల కుపయోగకరము లనఁ దగియున్నవి.

జ్యోతిషనిఘంటువులలో హరదత్తుని గణితరత్నమాల ప్రశంసనీయము. తరువాతి వానిలో వ్యాప్తికి వచ్చినవి సంఖ్యాకోశము నవగ్రహకోశము రాశికోశము నక్షత్రకోశము మొదలైనవి.

ఇట్లెన్నేని నిఘంటువులు సంస్కృతమున వెలసినవి కాని, యివి యన్నియుఁ బ్యయమయము లగుటచేఁ బూర్వకాలమునఁ గంథపాఠము చేయువారికి మాత్రమే యెక్కువ యుపయోగకరములై తక్కినవారి కంతయుపయోగకరములు గాక పోయినవి. ఈకాలమున బూర్వపద్ధతిని విద్యాభ్యాసమే లేదు. నిఘంటువులు వల్లించి శబ్దార్థములను జ్ఞప్తియం దుంచుకొన, జూచువాఁడు వేయింటికిఁ గాదు గదా, లక్షకుఁ గూడ నొకఁడు కనరాఁడు. అందుచే శబ్దములను వానియర్థములను బుస్తగము తెఱచినంతనే తెలిసికొనుట కనువుగా వర్ణక్రమము ననుసరించిన శబ్దకోశము లిపు డావశ్యకము లైనవి. విల్సనుపండితుఁడు మోనియర్ విలియం పండితుఁడు వామనశివరామఆప్టే మహాశయుఁడు మొనలగు పాశ్చాత్యభారతీయ విద్వాంసులు కొంచఱు విశేషశ్రమ కోర్చి సంస్కృతాంగ్ల నిఘంటువులు నిర్మించి ప్రకటించిరి. అవి, సంస్కృత మభ్యసించు నాంగ్లేయులకును, ఆంగ్ల మభ్యసించిన భారతీయ సంస్కృతపండితులకును. కలాశాలలలో సంస్కృతాంగ్లము లభ్యసించు విద్యార్థులకు మిక్కిలి యుపయోగపడుచున్నవి కానీ ఆంగ్లభాష రానిసంస్కృత భాషాభిజ్ఞులకును సంస్కృత విద్యార్థులకును, ఉపయోగకరములు కావున్నవి. మహామహోపాధ్యాయ పరవస్తురంగాచార్యులుగా రొక గొప్ప నిఘంటువు నిర్మింప నారంభించిరిగాని, యది నెఱవేఱినదికాదు. సంస్కృతభాషాసర్వస్వ మనఁదగినతారానాథతర్కవాచస్పతి నిర్మితవాచస్పత్యము భారతీయగీర్వాణ భాషాభిలాషులపాలిటి కల్పతరు వనవచ్చును. కాని, అమూల్యమైన యామహాగ్రంథము మూలము దరిద్రదేశములోని భారతీయులకు భరింపరాని దైనది. ఐనను, దానిప్రతు లిపుడు లభింపకున్నవి. సుమారు పదివేలపుటల యా కోశమును మహారాజు లెవరైన మరల మంచి యక్షరములతో ముద్రింపించి చౌకగా దేశీయులకు లభించునట్లు చేయుట దేశమునకును భాషకునుగూడఁ బరమోపకార మగును.

ఛందశ్శాస్త్రము

లౌకికసారస్వతమున మిక్కిలి తక్కువగా నున్న ఛందోగ్రంథములకు మూలాధారము పింగళచ్ఛందస్సు. దాని కాధారము ఋగ్వేదమందలి పాదబద్ధ మంత్రములు. ప్రథమభాగమున వేదాంగమైన ఛందస్సునుగూర్చి వ్రాయుసందర్భమున,

ఛందస్సుల యుత్పత్తిని గూర్చియు, పింగళచ్ఛందస్సును గూర్చియుఁ గొంత తెలుపఁ బడినది.

పింగళనాగకృత సూత్రములతోడి యెనిమిదధ్యాయముల ఛందశ్శాస్త్రము ముద్రితమై వ్యాప్తిలో నున్నది. దీనికి హలాయుధభట్టు మృతసంజీవినీటీకయు, సమీక్షచక్రవర్తి మధుసూదన విద్యావాచస్పతులు ఛందోనిరుక్తియు రచియించిరి. అవియు దీనితో నచ్చుపడినవి. ఇది పింగళనాగకృత మని హలాయుధుని యీ క్రింది మాటలు చెప్పుచున్నవి.

"పింగళాచార్యసూత్రస్య మయా వృత్తి ర్విధాస్యతే,
క్షీరాబ్ధే రమృతం య ద్వ ద్ధృతం దేవై స్సదానవైఃr
చన్ద్రోబ్ధేః పింగలాచార్యై శ్ఛందోఽమృతం త ధోద్ధృతమ్,
పింగళాచార్యరచితే ఛన్దశ్శాస్త్రే హలాయుధః,
మృతసంజీవినీం నామ వృత్తిం నిర్మితవా నహమ్"

ఈ మాటలనుబట్టి, ఛందస్సుల (వేదముల) నుండి పింగళుఁడు లక్షణరూప చ్ఛందస్సు నుద్ధరించె నని విదిత మగును. వైదిక చ్ఛందస్సులకు లక్షణ మైన యిదియే లౌకికచ్ఛందస్సులకును మూల మైనది. ఇందు మొదటినుండి నాల్గవ యధ్యాయములోఁ గొంతవఱకును మయాదిగణములు గాయత్ర్యాదిసప్తచ్ఛందస్సులు తదక్షర సంఖ్యలు తద్దేవతాగోత్రములు మొదలైన వైదికచ్ఛందోవిషయములు వర్ణింపఁ బడినవి. అక్కడినుంటి 'అత్ర లౌకికమ్' అను సూత్రముతో లౌకిక చ్ఛంద స్సారంభింపఁబడినది.

ఇది గణచ్ఛందస్సు మాత్రాఛందస్సు అక్షరచ్ఛందస్సు, అని మూఁడు విధములు. ఆర్య మొదలుగా నుద్గీతిపర్యంతము గణచ్ఛందస్సు. వైతాళి మొదలు చూళికాపర్యంతము మాత్రాఛందస్సు. సామాన్య మొదలుగా నుత్కృతిపర్యం తము, అక్షరచ్ఛందస్సు. ఇందలి వృత్తప్రస్తార మార్గము ననుసరించియే తరువాతఁ బ్రస్తారలక్షణము లుదయించినవి. ఇందు సుమారు ౪౦౦ సూత్రము లున్నవి. ఈ సూత్రములు సమన్వయించి వ్యాఖ్య వ్రాయుట మిక్కిలి క్లిష్టము. వీనికిఁ బూర్వ లెవ రైన వ్యాఖ్య రచియించి రేమో తెలియదు. హలాయుధుఁడు గూడఁ బూర్వ వ్యాఖ్యలు తాను జూచినట్లు చెప్పలేదు. అందుచే నతనివల్లనే యీ సూత్రముల యర్థము లోకమునకు విశద మైన దనవచ్చును.

హలాయుధ-డీవృత్తిగాక, అభిధానరత్నమాల, బ్రాహ్మణసర్వస్వ–పండిత సర్వస్వ–శివసర్వస్వ–న్యాయసర్వస్వ – మత్స్యసూక్తతంత్ర–కవిరహస్యము లను గ్రంథములను గూడ రచియించిన వాఁడనియు, బ్రాహ్మణసర్వస్వమునఁ దనవృత్తాం తము నీ క్రిందివిధముగా వర్ణించుకొన్నవాఁడనియుఁ దెలియుచున్నది.

ధారానగరాధీశుఁడు వాక్పతిరా జనఁబడువాఁడు నగు ముంజమహీపాలుని యాస్థానపండితుఁడును దశరూపకకర్తయు నగు ధనంజయునిపుత్రుఁడు భట్టనారా యణుఁ డనియు, అతనివంశమున జన్మించినవాఁడు హలాయుధుఁ డనియు నందు న్నదఁట. మఱియు నితఁడు లక్ష్మణసేనుని యాస్థానమునందుబాల్యమున రాజపండి తపదవిని యౌవనమున మంత్రిపదవిని వార్ధకమున ధర్మాధికారిపదవిని బొందిన మహాపండితుఁ డనియు దెలియుచున్నది. ఇతని మృతసంజీవిని ఛందస్సుపాలిటి సం జీవిని యని చెప్పవచ్చును. ఇది లేకున్న లక్ష్యములనుబట్టి వివిధవృత్తములు పుట్ట వలసినదే కాని, శాస్త్రము తెలియకపోవును. ఆ యనర్థము తొలఁగించినవాఁడు హలాయుధుఁడు.

కావ్యాదర్శము మొదలనున్న 'ఛందోవిచిత్యాం సకల స్తత్ర్పపఞ్చో నిదర్శితః" అనుమాటనుబట్టి దండ్యాచార్యుఁడు ఛందోవిచితి రచియించి యుండునని కొంద ఱును, అది యాపింగళచ్ఛందస్సే యని కొందఱు నందురు. ఎట్లయిననేమి? అది లేదు. ఛందఃకౌస్తుభ మనులక్షణగ్రంథ మొకటి కలదు. దానికర్త పేరు గాని కాలముగాని తెలియదు. అందలిశ్లోకములు కొన్ని ఛందోనిరుక్తి వ్యాఖ్యలో నుదాహ రింపఁబడినవి. అందలి విషయము పరిశీలింపఁగా నది హలాయుధుని తరువాతఁ బుట్టినదని తోఁచుచున్నది. ఇది మగణాదుల శత్రుమిత్రోదాసీన భృత్యత్వములను వాని ఫలములను, ఈక్రిందివిధముగాఁ జూపినది.

"మనౌ సఖాయౌ కథితౌ, భయౌ భృత్యా వుదీరితౌ,
ఉదాసీనౌ తజౌ ప్రోక్తౌ, సరౌ శత్రూ మతావిహ,
సిద్ధి ర్భవే దనఘ్యాం సఖిభృత్యాభ్యాం జయస్థిరత్వంచ,
స్యా ద్భృత్యమిత్రభృత్యై శ్శుభం స్వపీడా తు మిత్రిశత్రిభ్యామ్,
అఫల ముదాసీనాభ్యాం శత్రుసఖిభ్యాంతు త ద్భవతి,
శత్రుభ్యాం తు విరోధో నాయకనాశశ్చ సంపోక్తః"

పింగళచ్ఛందస్సు ననుసరించి యుదయించిన ఛందోగ్రంథములలో బ్రశంస నీయమైనది వృత్తరత్నాకరము, ఇది యాఱధ్యాయముల పద్యగ్రంథము. దీని కర్త కేదారభట్టు, వేదాన్తశైవశాస్త్రజ్ఞుడు శివపూజా ధురంధరుడు కాశ్యప గోత్రుడు నైన పద్యేకపండితుని తనూజుడు. ఇతనిదేశకాలములు తెలియకున్నవి. కాని యితని యీగ్రంథమునకు మాత్రము నలుదేశములవారు టీకలుద్రావిరి. గోవిందభట్టసూనుడగు శ్రీనాథపండితునిధీశోధినియు, నృసింహయజ్వపుత్రుడగు నారాయణపురోహితుని మణినిధియు, భాస్కరపండితుని సేతువు, బౌద్ధాగమచక్రవర్తి యను రామచంద్రకవి భారతిపేంచిక, ఇంకను జ్ఞానదీపము నృసింహభారతీయము మొదలైనవి మూలముతో నందందు ముద్రితము లైనవి. ఇట్టి గ్రంథసంజ్ఞగల యీచిన్న లక్షణమున కన్నిదేశముల వ్యాఖ్యలు, దేశభాషా టీకలు పుట్టుటయే దీని గొప్పతనమును దీని సుగుణమును దెలుపగలదు.

ఇందు ఛందస్సులపేళ్ళు మాత్రావృత్త సమవృత్తార్ధ సమవృత్త విషమవృత్త షట్ప్రత్యయ నిరూపణములు నను విషయములు వర్ణింపబడినవి. గురు లఘు విజ్ఞానము గణవిజ్ఞానము వృత్త యతి వివేకము మొదలగు వివిధచ్ఛందో విషయముల కిది నిజముగా రత్నాకరమే.

కాళిదాసుపేర శ్రుతబోధ యనులక్షణ మొకటి యున్నది. "ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవ" మిత్యాది ప్రసిద్ధశ్లోక మందలిదే. విషయపరిశీలనమును బట్టి వృత్తరత్నాకర శ్రుతబోధలకు సామ్యము కనబడుచున్నది. అందుచే దేనిని జూచి యేది పుట్టెనో నిర్ణయింప నలవిగా కున్నదికాని, అది కాళిదాసుది కాదనుటమాత్రము నిజము. పెక్కుస్థలములందు వృత్తరత్నాకరములోని విషయములను మిక్కిలి వివరించినట్లున్న శ్రుతబోధ పర మనుట కవకాశము కనబడుచున్నది. ఇందు కొక యుదాహరము.

"మో మో గో గో విద్యున్మాలా" అని వృత్తరత్నాకరము చెప్పగా—

"సర్వే వర్ణా దీర్ఘా యస్యాం, మిశ్రామ స్యా ద్వైర్వైర్వైరైః,
విద్వ ద్బ్రువ్నై ర్వీణా వాణీ, వ్యాఖ్యాతా స్యా ద్విద్యున్మాలా"

అని శ్రుతబోధ వివరించినది. ఇట్టి వివరణము లనేకములుకలవు. వీటినిబట్టి వృత్తరత్నాకరమును జూచి శ్రుతబోధ పుట్టిన దనవచ్చును. క్రీ. శ. ౧౬౦౦ లో, పింగళచ్ఛందస్సునకు, తార్కికచక్ర చూడామణి రాయణభట్టపుత్రుడు లక్ష్మీనాథుడొక వ్యాఖ్య నిర్మించెను. ఛందఃప్రదీప మనెడి వ్యాఖ్య ముద్రితమైనట్లు కనబడదు. కాని, అది చక్కని టీక యగును. గంగాదాసుడను పండితుడు ఛందోమంజరి

యను నొక లక్షణము రచియించెను. దీనిప్రాఁతప్రతి యొకటి క్రీ. గఁఁగం లోఁ బుట్టినట్లు కనఁబడుచున్నది. కావున నిది యంతకుఁ బూర్వము కవియవతారికలోఁ జెప్పిన యాక్రిందిమాటలనుబట్టి నాఁటికి ఛందోగ్రంథము లనేకము లున్న వని తెలియును.

"స న్తి యద్యపి భూయాంస శ్ఛన్దోగ్రన్థా మనీషిణామ్"

ప్రస్తారశేఖర మనునొక లక్షణము వృత్తప్రస్తారమును దెల్పుచున్నది. దాని కర్త యగు శ్రీనివాసుఁ డెప్పటివాఁడో తెలియదు. ఆగ్రంథ మచ్చుపడలేదు. ప్రస్తారవిషయమున నిది యుత్తమగ్రంథ మగును. ఇందు, వర్ణ మాత్రా విషమా నుష్టు బార్యా శబ్దప్రస్తారములు కలవు. వృత్తమణికోశ మనులక్షణమును లక్ష్మీ వేంకటేశ్వరులపుత్రుఁ డగు పై శ్రీనివాసపండితుఁడే నిర్మించెను. ఇది ముద్రిత మైనది. ఇందు వివిధవృత్తములలక్షణములు కలవు. అవధానసరస్వతీ పుత్రుఁడైన వేంకటేశపండితుఁడు వృత్తరత్నావళి నిర్మించెను. అది యముద్రితము. అది వృత్తరత్నాకరము ననుసరించినదే కాని, అన్యముకాదు. వృత్తరత్నావళి యను పేరనే సదాశివముని నిర్మించిన లక్షణము మఱియొకటి యున్నది. కాళిదాసు పేర మఱియొక వృత్తరత్నావళి యున్నది. ఇవియన్నియు వృత్తరత్నాకరార్వాచీనములే. ఇట్లు లౌకికచ్ఛందస్సునఁ బుట్టినగ్రంథము లింకను గొన్ని కలవు. వీటి కన్నిటికిఁ బరమాధారము పింగళచ్ఛందస్సే. దాని కాధారము ఛంద స్సను వేదము.

ఇది, శ్రీహరితసగోత్రాధీత సకలతంత్ర రామస్వామిశాస్త్రి పౌత్రుఁడును వేంకమాంబా శ్రీరామావధాని పుత్రుఁడును, ఆంధ్ర విశ్వకలా పరిషత్కళాశాలా సంస్కృ తాంధ్రా ధ్యాపకుఁడును, సంస్కృత కవి జీవితాంధ్ర భవిష్యపర్వాద్యనేక సంస్కృతాంధ్ర కృతికర్తయు, అభినవ వాగను శాసన మహో పాధ్యాయ బిరుదాంచితుఁడునైన మల్లాది సూర్యనారా యణశాస్త్రి రచియించిన సంస్కృత వాఙ్మయ చరిత్రయందు ద్వితీయభాగమున నవమా ధ్యాయము సర్వము.

ఓం తత్సత్. బ్రహ్మార్పణమస్తు.

సంస్కృతవాఙ్మయచరిత్ర

లౌకికవాఙ్మయము

అకారాదిపదపట్టిక

అ.

అకలంకుఁడు 112
అక్బరు 288-446
అగస్త్యమతము 22
అగస్త్యుఁడు 315,21-53-352
అగస్త్యఖ్యాత 52-22
అగ్నిపురాణము 81, 203-204
అగ్నిమిత్రుఁడు 373-378
అగ్నివేశుఁడు 3-4-7
అచ్యుతప్రేక్షుఁడు 139
అచ్యుతరాయాభ్యుదయము 285-360
అచ్యుతోత్తరము 226
అచ్యుతోపాధ్యాయుఁడు 435
అజయపాలుఁడు 440-441
అజయుఁడు 440
అతిరాత్రయాజి 424
అథర్వవేదము 2-13-60-103
అధర్వసంహిత 21
అద్దంకి 287
అద్భుతదర్పణము 326
అద్భుతసాగరము 175
అద్వైతమతము 91
అద్వైతరసమంజరి 336
అద్వైతానందుఁడు 134
అధ్యాత్మవిద్యోపదేశవిధి 134
అనవేముఁడు 330-331
అనర్ఘరాఘవము 409-410-418
అన్యాపదేశము 335
అన్యాపదేశశతకము 332
అనిరుద్ధుఁడు 130
అనుభూతిస్వరూపాచార్యుఁడు 161
అనేకార్థకోశము 441
అన్యోక్తిమాల 336
అన్యోక్తిముక్తాలత 331
అన్యోక్తిశతకము 332
అనంగరంగము 196
అనంతనారాయణ 306
అనంతభట్టు 156-353 359
అనంతభూవరుఁడు 241
అనంతవీర్యుఁడు 112
అనంతాచార్యుఁడు 132
అనంతానందగిరి 290
అన్నంభట్టు 117-128
అపరాజితుఁడు 413
అపరోక్షానుభూతి 134
అప్పయదీక్షితుఁడు 122-134-135-140-258, 314-315-289-333-336-348 361-383-424, 435
అప్పయామాత్యుఁడు 348
అప్పాధ్వరి 362
అభయచంద్రసూరి 149-151
అభయనందిముని 160
అభయానందపూజ్యపాదుఁడు 67
అభిధానచింతామణి 430-441-446
అభిధానరత్నమాల 437-448-451
అభిధావృత్తిమాతృక 241-243
అభిధర్మపేటిక 114

అభినయదర్పణము 15-18
అభినయశాస్త్రము 18-19
అభినవగుప్తుఁడు 14-19-143-236-237-240 244-245-246-260-264-265-370
అభినవభారతి 14,265
అభినవభారతీవ్యాఖ్య 14-15
అమరకోశము; వ్యాఖ్య 15-159-268-429-436
అమరదత్తుఁడు 430
అమరపదపారిజాతము 435
అమరపదముకురము 435
అమరమాల 430
అమరశక్తి 299
అమరసింహుఁడు 70-123-430-431-432 433-436-447
అమరుకము 229
అమరుకశతకము 287-329
అమాత్యవత్సరాజు 421
అమృతస్మృతి 158
అమృతానందుఁడు 278
అమోఘవృత్తి 150-151
అయోధ్య 34-43-44-293
అయోనియా 31
అర్థశాస్త్రము 2-178-183-184-189-291
అర్థశ్లేష 202
అర్జునచరితము 234-239-307
అర్జునదేవవర్మ 330
అర్జునమిశ్రుఁడు 67
అరుణగిరినాథుఁడు 272-285-422
అరారాలగ్రామము 402
అలగ్జాండరు 29-30-31
అల్లాబాదు 372
అలంకార చూడామణి 241
అలంకారమంజరి 253
అలంకారవార్తికము 253
అలంకారవృత్తి 239
అలంకారవివరణము 227
అలంకారశాస్త్రము 224-199
అలంకారసర్వస్వము; వ్యాఖ్య 228-246-253 254
అలంకారానుసరిణి 253
అవధానసరస్వతి 422
అవలోకము 236
అవసరాల పద్మరాజు 360
అవిమారకకథ 193-375-376
అవ్యయసంగ్రహనిఘంటువు 448
అవంతి 53-156-173-222-275-285-303
అవంతివర్మ 144-227-236-243-251-412
అవంతిసుందరి 412
అశ్మకవంశము 226
అశ్వఘోషుఁడు 70-114-204-277-278-372 380-381
అశోకునిశాసనములు 181
అష్టాధ్యాయి 12-144-148-152-157-161-436
అష్టాంగహృదయము 3-6
అసగుఁడు 291
అసఫవిలాసము 293
అహిరాజు 444-445
అహిర్బుధ్న్యసంహిత 87
అహోబలసూరి 56
అళియరామరాజు 17
అక్షపాదుఁడు 103-104-95
అంగలోపము 53
అంతర్వేది 143
అంకమద్భేదము 21

ఆ.

ఆంధ్రసాహిత్యపరిషత్తు 61
ఆగాషి 223
ఆచార్యదిగ్విజయము 365
ఆచార్యశ్రీరత్ననంది 292
ఆచారేందుశేఖరుఁడు 157
ఆచ్చాన్ 336
ఆట్టోఫ్రాంకు 429
ఆఢ్యరాజు 350
ఆణవదీక్ష 98
ఆత్మబోధ 134
ఆత్మషట్కభాష్యము 134
ఆత్మారామయోగీంద్రుఁడు 132
ఆత్రేయభాషితము 3
ఆదిత్యదాసు 173
ఆదిత్యదేవుఁడు 123
ఆదినాథుడు 256

ఆన్వీక్షికి 104
ఆనందకవి 253-335-346
ఆనందగిరి 134-365
ఆనందగిరీయము 134
ఆనందతీర్థుఁడు 139-140-312
ఆనందపూర్ణమునీంద్రుఁడు 67
ఆనందమందాకిని 342
ఆనందరాఘవప్రస్తావన 317
ఆనందవర్ధనుఁడు 227-232-236-237-238
239-240-241-242-245-256-259-263-307
395-398-409-412-420
ఆనందరాయఁడు 334
ఆనందసుందరి 425
ఆపదేవుఁడు 122
ఆపర్టు పండితుఁడు 151-413
ఆపస్తంబధర్మసూత్రములు 37-69
ఆఫ్రటుపండితుఁడు 305
ఆపిశలివ్యాకరణము 148
ఆప్తనిశ్చయాలంకారము 112
ఆప్తేవాశి 449
ఆయుర్వేదము 2-3
ఆరణ్యకములు 236-69-199
ఆర్యభట్టాచార్యుఁడు 166-167-173
ఆర్యభటసిద్ధాంతము 166-170
ఆర్యమంజు శ్రీమూలకల్పము 85
ఆర్యవజ్రుఁడు 148
ఆర్యసూత్రములు 166
ఆర్యాసప్తశతి 270-332
ఆర్యులు 3-7-53
ఆర్హతము 111
ఆర్హతదర్శన చరిత్రము 107
ఆవంచ రామచంద్రుఁడు 206
ఆశాధరగణకుఁడు 169
ఆశాధరుఁడు 236-435
ఆశ్చర్యచూడామణి 405-406
ఆశ్చర్యమంజరి 405-427
ఆహవమల్లుఁడు 284
ఆంగ్లేయులు 31
ఆంధ్రసాహిత్యపరిషత్తు 61
ఆంధ్రులు 19-23-287-311-312-317-341
356

ఇ.

ఇమ్మడీంద్రుఁడు 330
ఇరుగపదండాధిపుడు 443-444
ఇంగ్లండు 299
ఇంద్రాదులు ధానుష్కులు 7

ఈ.

ఈశ్వరకృష్ణభట్టు 129-433
ఈశ్వరదత్తు 385
ఈశ్వరప్రత్యభిజ్ఞాహృదయము 144
ఈశ్వరసుమతి 312
ఈశ్వరసంహిత 87-88
ఈశ్వరరాజు 285
ఈశ్వరానందుఁడు 156

ఉ.

ఉక్తిగర్భుఁడు 202-242
ఉగ్రశ్రవనుఁడు 61-72
ఉజ్జయిని 53-143-232-283-291-324-354
395-386-391
ఉజ్జ్వలదత్తుఁడు 151-157-426
ఉణాదికోశము 4'8
ఉణాదినామమాల 448
ఉణాదినిఘంటువు 448
ఉత్తరమీమాంస 101-107-108-132
ఉత్తరరామచరిత 229-374-396-398-401
405-406-420
ఉత్పలపరిమళ 174
ఉత్పలాచార్యుఁడు 142
ఉత్పలిని 429
ఉత్ప్రేక్షావల్లభుఁడు 319
ఉదయన చరితము 386
ఉదయనాచార్యుఁడు 127-128-129-137-289
332
ఉదయసుందరీకథ 243-355-356
ఉదయాకరసూనుఁడు 142
ఉద్భటుఁడు 215-226-227-228-231-234
238-239-263

ఉద్భటవివేకము 227
ఉద్భటాలంకారవివృతి 228-229-237
ఉదాత్తరాఘవము 410-412
ఉదాత్తరాఘవకిరణావళీనాటకము 368
ఉద్యోతకరుఁడు 128
ఉద్యోతము 157
ఉద్యోతప్రభాభావప్రదీపిక 159
ఉద్వంశవర్ణి 326-424
ఉద్దండకవి 406
ఉన్మాదవాసవదత్త 57-70-79
ఉపపురాణములు డిటో పట్టిక 79
ఉపనిషత్తులు 68-108-132-138-200
ఉపమన్యుఁడు 202-158-242
ఉపవర్షవృత్తి 115
ఉపవర్షుఁడు 114-134-154
ఉపవేదములు 2
ఉపవేదగణనము 2
ఉపాధ్యాయనిరపేక్ష 189
ఉభయాభిసారిక 385
ఉమాస్వాతివాచకాచార్యులు 112
ఉలూకమహర్షి 104
ఉవ్వటుడు 155
ఉషాపరిణయము 364
ఉషాహరణము 318
ఉషారాగోదయము 424

ఋ.

ఋగ్వేదము 2-4-6-13-34-44-60-83-86-88 163-199-200-323-367-378-449
ఋజువిమలాప్రకరణపంచికలు 121
ఋతుసంహారము 274

ఎ.

ఎవలిన్ ఆర్థరు 87-92
ఏకనాథుఁడు 274-274
ఏకశిలానగరము 257
ఏకావళి 249
ఏకాత్రనాథుఁడు 317
ఏకాక్షరరత్నమాల 443
ఏకోజీ 359-362
ఏలేశ్వరపురవరమహోపాధ్యాయ-పెద్దిభట్టు 341

ఐ.

ఐతరేయబ్రాహ్మణము 3 367
ఐందర్నిఘంటువు 442

ఒ.

ఒరిస్సా 442
ఓరుగల్లు 315
ఔక్తికము 202-242
ఔచిత్యవిచారచర్చ 382-251-260-299-421
ఔద్దాలకి 190

క.

కంకణబంధము 311
కంచం యల్లయ్య 176
కందళి 128
కందర్పచూడామణి 195
కందాళ రామానుజాచార్యులు 56
కందుకూరి నాగనాథసూరి 364
కంపనాభ్యుదయము 285
కంబతి 17
కణభక్షి 226
కణాదసూత్రము 129
కణాదుఁడు 104-108
కథాకావ్యము 294
కథాత్రయి 366
కథాసరిత్సాగరము 299-390
కన్నమాచార్యుఁడు 23
కన్యాకుబ్జము 287
కన్యాసంపర్తియుక్తకము 190
కనుపర్తిబసవాచార్యులు 23
కపిలముని 105-106
కపిలవస్తు 113
కపిలసాంఖ్యము 109
కపిలసూత్రము 129
కపిలాచార్యుఁడు 108
కపిలాక్షపాదుఁడు 91

కపింజలసంహిత 87
కమలా కంఠీరవము 424
కమలినీ కలహంసము 424
కమలినీ కలహంసము 424
కయ్యటుఁడు 156-157-212-307-308
కరణకుతూహలము 167
కరణపద్ధికాశము 171
కరవీర్య 3
కర్ణపూరకవి 446
కర్ణసుందరీ నాటకము 285
కర్ణమీమాంస 116
కర్ణాటక దేశము 412-190-20
కర్రా విశ్వనాధశాస్త్రి 360
కర్పూరచరితభాణము 421-422
కర్పూరమంజరి 274-412-413-414-425
కలకత్తా 67
కలశభూపతి 284
కల్లటుఁడు 228
కల్పద్రుమకోశము 446
కల్పద్రుమము 148-175
కల్పలతావివరణము 168
కల్పసూత్రము 86-88-124
కల్హణపండితుఁడు 280-281-282
కలాపరిచ్ఛేదము 223
కలాపతీనందకము 424
కలావిలాసము 197-299
కళ్యాణపురము 284
కల్యాణమల్లకవి 196-293
కలివిడంబనము 335
కల్కిపురాణము 80
కళింగదేశము 222
కళింగులు 32
కవికర్పటిక 311
కవికల్పద్రుమము 148-431
కవికంఠాభరణము 250
కవితామృతకూపము 336
కవితార్కికసింహుఁడు 138-424
కవికర్ణపూరకవి 417
కవిరహస్యము 202-451
కవిరంజని 360
కవిరాక్షసీయము 336
కవివాదిశేఖరుఁడు 363
కవివిమర్శము 305-360-392
కవిశేఖరుఁడు 318
కవిసంజీవిని 336
కవిసింధుసుధాంశుబిందువు 352
కవిహృదయము 223
కవీంద్రాచార్యసరస్వతి 325
కశ్యపుఁడు 17

కా.

కాంచనకవి 421
కాంచీ 112-137-391-403
కాంచీనాథుఁడు 196
కాంభోజులు 32
కాంతము 217
కాంతిమతీపరిణయము 424
కాకతిప్రతాపరుద్రుఁడు 257
కాటయవేముఁడు 372
కాణభూతి 291
కాణాదరహస్యము 129
కాణే 204-213-214-219-225-226-235 237-249-250-265
కాత్యాయనుఁడు 4-31-144-152-153-212 268-447-428-429
కాత్యుఁడు 429
కాదంబరి 229-234-270-282-295-299 350-352
కాదంబరీరామము 426
కాపాలికము 90
కామకళావిలాసస్తోత్రము 87-91-96-98
కామధేనువు 230-434
కామదేవుఁడు 76-242-202
కామరూప 333
కామశాస్త్రము 190-197-229
కామసూత్రములు 191-192
కామందకము 189-229
కామాక్షీదాసు 361
కారికాదర్పణకర్త 289
కారికావళి 128

కాలటి 133
కాలార్ణవస్తోత్రము 87
కావేరి 223-312
కావ్యకౌతుకము 244
కావ్యప్రకాశము 244-257-251-253-264 272-393
కావ్యప్రకాశసంకేతవ్యాఖ్య 253
కావ్యమీమాంస 202-203-242-243-413-414
కావ్యాదర్శము 203-204-214-215-219-223 224-249-251-310-451
కావ్యానుశాసనము 241-244-245-256
కావ్యాలంకారము 204-210-214-224-226 371
కావ్యాలంకారసూత్రవృత్తి 229-231-232-351 371-407-429
కాశకృత్స్నవ్యాకరణము 148
కాశికావృత్తి 149-157-159-231
కాశికావివరణపంజిక 432
కాశీ 75-78-112-113-149-152-175-195 285-440
కాశీఖండము 78-91-94
కాశీనాథకవి 350
కాశీనాథభట్టు 75
కాశీనాథత్र्यంబకతిలాంగు 408
కాశీరాజదివోదాసుడు 3
కాశీరామవాచస్పతి 352
కాశ్యపుడు 203
కాశ్మీరదేశము 15-143 *to* 145-282-318-340 393-412
కాశ్మీరరాజచరిత్రము 280
కాళహస్తి 445
కాళిదాసు 31-51-54-70-175-193-200 201-239-253-270*to*273-275292--293-299 310--312-313-321-322-323-325-326 328-337-347-348-350-360*to*375-377-379 382-388-394-403-404-420-422-425-426 427-438-452
కాళీవిలాసస్తోత్రము 87
కాళీస్తోత్రము 87

కి.

కిరణావళి 129
కిరాతజాతి 53
కిరాతార్జునీయము 234-270 274-275-281
కిరాతార్జునీయవ్యాయోగము 421
కిష్కింధాకాండము 46-53

కీ.

కీతుపండితుడు 7-11-120-192-214-273-356 3-372-381-391-394
కీరదూతము 326
కీర్తివర్మ 137
క్రియాకలాపము 435

కుం.

కుంకుమవికాసము 158
కుందమందపకౌముది 21
కుందరత్నాకరము 21
కుందసిద్ధి 21
కుంతకుడు 239-247-307
కుంతేశ్వరదౌత్యము 274
కుందమాల 405-406-408
కుంభకర్ణనరేంద్రుడు 17-18
కుంభో 23

కు.

కుచమారుడు 191-202-203-242
కుట్టనీమతము 197-235-332-399
కుతూహలవృత్తి 126
కుప్పుస్వామిశాస్త్రిమహామహోపాధ్యాయ 119 405-406
కుమారకవి 23
కుమారదాసుడు 426
కుమారపాలుడు 441
కుమారవిజయము 424
కుమారసంభవము 229-270-274-275-255 419
కుమారస్వామి 160-161-249-255-257-359

కుమారస్వామి ఉదయము 272
కుమారిలభట్టు 81-117-118-120-121-122 212-433
కుమారిలుఁడు 114-116-117-118-119-120 126 212-406-430
కుమారీభూతబోధిసత్వుఁడు 85
కురవి రామకవి 359
కురుపాంచాలదేశములు 63
కురువంశము 57
కులశేఖరుఁడు 312-405-416
కువలయానందము 157-256-314
కుశకుముద్వతీయము 424
కుసుమపురము 351
కూచిమారతంత్రిము 197
కూపికాసూర్యప్రకాశము 168
కూర్పరగ్రామము 67
కూర్మపురాణము 28-72-78

కృ.

కృశాశ్వుఁడు 7
కృష్ణకవి 319-327-424
కృష్ణకర్ణామృతము 344-383
కృష్ణగణకుఁడు 168
కృష్ణచరితము 352
కృష్ణచంద్రుఁడు 326
కృష్ణదాసుఁడు 345
కృష్ణదేవుఁడు 116
కృష్ణద్వైపాయనుఁడు 27-35-36 42-69-102 103-132
కృష్ణపండితుఁడు 169-312
కృష్ణభవనామృతము 344
కృష్ణభూపతి 339-438
కృష్ణభూషణము 364
కృష్ణమాచార్యుఁడు 7-8-87-348-349
కృష్ణమిత్రపండితుఁడు 157-158
కృష్ణమిశ్రుఁడు 137-343-416
కృష్ణయజ్వ 122
కృష్ణలీలాకావ్యము 344
కృష్ణలీలాతరంగిణి 344
కృష్ణవిజయము 316
కృష్ణరాయలు 286
కృష్ణవిద్యావాగీశభట్టాచార్యుఁడు 91
కృష్ణవిలాసము 364
కృష్ణాభ్యుదయము 316-425
కృష్ణానందభట్టాచార్యుఁడు 88
కృష్ణాయనము 316
కృషిపద్ధతి 21

కె.

కెర్నుపండితుఁడు 174

కే.

కేదారభట్టు 452
కేరళచంద్రిక 176
కేరళజ్యోతిషము 176
కేరళదేశము 23-134-316-416
కేరళాచార్యుఁడు 176
కేరళాభరణము 361
కేరళులు 94
కేశవపండితుఁడు 176-288-441-446
కేశవభట్టు 363
కేశవమిశ్రుఁడు 127-254
కేసరి నరసింహుఁడు 256

కై.

కైవల్యదీపిక 74

కొ.

కొక్కోకము 196
కొక్కోకకవి 196
కొల్లాపురము 91

కో.

కోంకణము 169
కోకిలసందేశము 326
కోటిఫలి 160
కోదండరామస్వామి 7

కోరాడ రామచంద్రశాస్త్రి 328
కోల్‌బ్రూక్ 347
కోలాచలమల్లినాథుడు 359
కోలాధిపుఁడు 316
కోశాదులు 422
కోసల 43-112
కోహల, కోహలుఁడు 13-14-18-257-258
క్రోధీశభైరవ 83

కా.

కౌటిల్యుఁడు 82-180 181-182-183-184 192-274 376
కొండభట్టు 159—359
కౌణపదంతుఁడు 186
కౌమారభృత్యకము 5
కౌశాంబి 154-296
క్షీరస్వామి 15
క్షేత్రిరాజు 17
క్షేమేంద్రుఁడు 221

ఖ.

ఖండఖాద్యవ్యాఖ్యానము 173
ఖండదేవుఁడు 123-125-126-127-258
ఖండనఖండఖాద్యము 135-137
ఖండనఖండనము 277

గ.

గంగాదేవి 286
గంగాధరపండితుఁడు 168-288-364
గంగాధరభక్తికింకరుఁడు 134
గంగాధరమిశ్రుఁడు 117
గంగానాథఝా, మహామహోపాధ్యాయ 118 119
గంగారాముఁడు 17
గంజాంజిల్లా 122
గంగేశపండితుఁడు 127
గఉడవహ 400
గజపతిప్రతాపరుద్రదేవుఁడు 417
గణపతిదేవుఁడు 315
గణపతిశాస్త్రి మహామహోపాధ్యాయ 179 182-184 294-332 369-376
గణితచూడామణి 169
గణితతత్త్వచింతామణి 168
గణితరత్నమాల 449
గణితసారము 169
గణితాధ్యాయము 168
గణితామృతలహరి 168
గణితామృతసాగరీవ్యాఖ్య 168
గణేశపండితుఁడు 168
గదాతంత్రిము 3
గదాధరభట్టాచార్యుఁడు 128
గద్యమణి 353
గద్యవిద్యాధరకవి 197
గయ 114
గయాశాసనము 113
గరుడపురాణము 72-77
గర్గమతము 21
గర్భోపనిషత్తు 10
గ్రహజ్ఞానము 169
గ్రహసారణి 169

గా.

గాంగరాజులు 442
గాంధర్వవేదము 2-8-10-201
గాంధర్వవేదసారము 14
గాణాపత్యమతము 79
గాయత్రీరామాయణము 39
గార్లపాట లక్ష్మణాచార్యుఁడు 23

గీ.

గీతగోవిందము 270-343-344-345
గీతగౌరీశము 345
గీర్వాణేంద్రదీక్షితుఁడు 422
గ్రీకులు 30-31-32

గు.

గుంటూరు 7
గుణచంద్రుఁడు 369-370

గుణవినయగణి 354
గుణాఢ్యుఁడు 376 294-275-297
గురుబాలప్రబోధిని 429-435-436
గురుశృత్తి 151

గూ.

గూఢార్థదర్పిని 155
గూఢార్థ ప్రకాశకము 165
గూర్జరదేశము 255-276

గే.

గేర్పిండితుఁడు 279-306 348

గో.

గోకులనాథుఁడు 342
గోజాద త్తసూరి 306
గోజాదేవీ బల్లాలుఁడు 165
గోణికాపుత్రుఁడు 190
గోదాపరిణయము 364
గోనర్దీయుఁడు 190
గోపాలగురుఁడు 56
గోపాలభట్టు 234-117
గోపాలరాజు 305
గోపాలసముద్రము 336
గోపేంద్రత్రిపురహర భూపాలుఁడు 230
గోరక్షనాథుఁడు 132
గోరూపస్వామి 325
గోవర్ధనుఁడు 127-324-332-343-380-398
గోవర్ధనసుధి 128
గోవిందచరిత్ర 314
గోవిందమంత్రి 314
గోవిందదీక్షితుఁడు 17-207
గోవిందరాజు 56
గోవిందలీలామృతము 344
గోవిందసూరి 67-421
గోస్వామి 435

గౌ.

గౌడపాదుఁడు 130-134
గౌతముఁడు 103-104-107
గౌతమభాష్యము 127
గౌతమబుద్ధుఁడు 109-153-277
గౌరపాదుఁడు 129
గౌరమోహనుఁడు 336
గౌరీకాంతుఁడు 127
గౌరీమాయూరమాహాత్మ్యము 362

ఘ.

ఘటకర్పరుఁడు 309-310-389
ఘనవృత్తము 328
ఘనశ్యాముఁడు 348-358-361-422-424-425
ఘోటకముఖుఁడు 190

జ్ఞ.

జ్ఞానశ్రీ 114
జ్ఞానరత్నావళి 141
జ్ఞానేంద్రభిక్షు 258

చ.

చండకౌశికము 415
చండపాలుఁడు 355-394
చండానురంజనము 422
చంద్రకుఁడు 381-382
చంద్రగిరి 286-308-314-361
చంద్రగుప్తుఁడు 153-180-181-182
చంద్రగోమి 162-163-432
చంద్రదత్తుఁడు 343-433
చంద్రదూతము 326
చంద్రమతి 291
చంద్రశేఖరవిలాసము 424
చంద్రాలోకము 256
చంద్రిక 239-240
చంపుకావ్యములు 354
చంపుభారతము 360
చంపూరామాయణము 356-359
చకోరసందేశము 325
చక్రకవి 337..364
చక్రపాణిదత్తు 448

చక్రవర్తిపండితుఁడు 58
చక్రవర్తిశఠకోపాచార్యుఁడు 424
చతురకల్లినాథుఁడు 17
చతుర్వేదపృథూదకస్వామి 167
చమత్కారచంద్రిక 344
చరకము 2
చరకసంహిత 3 5
చరకసుశ్రుతములు 5
చరకుఁడు 2-4
చరణవ్యూహము 2-21 36

చా.

చాంద్రవ్యాకరణము 148-162-225-432
చాణక్యనీతి 189
చాణక్యనీతిసారసంగ్రహము 186
చాణక్యుఁడు 180-181-183-192-291-300
చాపవంశము 167
చార్వాకము 100-109-145
చార్వాకుఁడు 91-106-107
చారిత్రవర్థనుఁడు 271-272-276
చారుచర్య 6
చారుదత్తము 223-371-371-375-376-385 391
చాణక్యప్రతాపచక్రవర్తి 17
చాణక్యసోమదేవుఁడు 307

చి.

చింతామణి 111-150-151
చింతామణిపండితుఁడు 176-319
చింతాహరణచక్రవర్తి 324
చిక్కదేవరాజు 189
చిత్రబంధరామాణము 310
చిత్రమీమాంస 333
చిత్రరత్నాకరము 337
చిత్రప్రభ 160
చిదంబరకవి 306 360
చీనా 84-114-204

చు

చుఖలపండితుఁడు 143
చూడామణి 310
చూడామణికేరళి 176

చె.

చెన్నపురి 237-248-326
చెన్నుభట్టు 127-128
చెరుకూరి వెంకటేశ్వరపండితుఁడు 310

చై.

చైతన్యచంద్రోదయము 417
చైతన్యుఁడు 417
చొక్కనాథుఁడు 424
చోరకవి 338
చోళరాజ్యము 222-312
చోళసూరి 165

చౌ.

చౌండాజిపంతు 357-358
చౌహణుఁడు 412

ఛ.

ఛందశ్శాస్త్రము 449-450
ఛందోనిరుక్తి 450-451
ఛందోవిచితి 451-221-229
ఛలితరామము 411

ఛా.

ఛాందోగ్యోపనిషత్తు 2-10-20-55-104
ఛత్తరాజుశాసనము 355

జ.

జంబూకవి 326
జంభదత్తుఁడు 302
జగదీశుఁడు 128
జగదీశతర్కాలంకారుఁడు 129
జగదేకమహేశ్వరుఁడు 17
జగద్ధరుఁడు 351

జగన్నాధము 133-138
జగన్నాధపండితుఁడు 258
జగన్నాధపండితరాయలు 123
జటి 53
జడవృత్తము 337
జనమేజయుఁడు 30-36
జనార్దనమంత్రి 339
జపాను 114
జయఘోషణ 288
జయచంద్రశాస్త్రి 402
జయతీర్థ భిక్షువు 140
జయదేవుఁడు 127-256-324-343-346-418
జయద్రథుఁడు 372-411
జయనారాయణుఁడు 129
జయమంగళ 214
జయమంగళుఁడు 210-212
జయమంగళవ్యాఖ్య 193-195-207-212
జయరథుఁడు 245-246-249-254-255
జయరాముఁడు 128
జయసింహసూరి 127
జయసింహుడు 255-280-440-441
జయాఖ్యసంహిత 87-91
జయాదిత్యుఁడు 157-231
జయాపీడుఁడు 227-232-238
జర్మనీ 42-174-181-299-429
జల్హణుఁడు 339-340

జా

జాంగులీ 84
జాంబవతీపరిణయము 268-317
జాకకోపిద 4
జాకోబీ 42-219
జాజలి 4
జాతక కామధేనువు 176
జాతక చంద్రిక 175
జాతక స్కంధము 175
జాతక ముకుటావలీ పద్ధతి 176
జాతక సంహితాస్కంధము 173-174
జాతకాభరణము 176
జాతకార్ణవము 176
జాతవేదుఁడు 418
జాతూకర్ణుఁడు 35
జానకి నవరత్నే పండితుఁడు 279
జానకీపరిణయము 423
జానకీహరణము 426
జాబాలి 54
జామదగ్న్యరాముఁడు 7
జావా 114
జ్వాలాముఖి 84

జి

జిజ్ఞాసాదర్పణతత్వమార్తాండము 364
జిన 91
జినసేనుఁడు 327
జినదత్తసూరి 42
జినవర్ధనుఁడు 256
జినవిజయము 121-122
జినేంద్రబుద్ధి 158-231-432
జినేంద్రబుద్ధిన్యాసము 158
జీమూతవాహనుఁడు 302
జీవంధరచంపువు 355
జీవదేవపుత్రనృసింహుడు 155

జై

జైనమతము 107-121-133-149
జైనవర్ధమాన స్తవము 152
జైనసోమదేవుడు 355
జైనులు 22-101-124
జైనేంద్రవ్యాకరణము 148-160
జైనోల్లాబదీను 280
జైమిని 9-60-68-72-90-105-107-108 116-123-126-249
జైమినిభారతము 60-67-102
జైమినీయన్యాయమాలావిస్తరము 122
జైమినిసూత్రము 102-173
జైమినీయము 175
జైయటుఁడు 156-251

జో

జోల్లీ 181

జోనరాజు 274-318
జ్యోతిరీశ్వరుఁడు 422
జ్యోతిర్విదాభరణము 175-275-393-431
జ్యోతిశ్శాస్త్రము 163-166
జ్యోతీశ్వరాచార్యుఁడు 197
జ్యోతిషదర్పణము 176
జ్ఞాపకాయనుఁడు 202-242

ట.

టర్కీ 176
టిబెట్టు 84-403
టీకాసర్వస్వము 433
టుప్టీక 116

డ.

డమరుకము 423
డే పండితుఁడు 433

త.

తంజావూరు 84-209-286-288-305-333
334-336-357-422-440-443-447
తండుదత్తిలుఁడు 13
తంత్రచూడామణి 116
తంత్రప్రదీపము 158
తంత్రరత్నము 91-117
తంత్రరాజస్తోత్రము 87
తంత్రవార్తికము 116-117
తంత్రశాస్త్రము 4
తంత్రసారము 88
తంత్రాభిధానస్తోత్రము 87
తత్త్వగుణాదర్శము 364
తత్త్వచంద్రప్రకాశము 158
తత్త్వచింతామణి 128
తత్త్వదీపిక 56
తత్వదీపిని 351
తత్వప్రకాశిక 140
తత్త్వబోధిని 158
తత్త్వముక్తాకలాపము 138
తత్త్వముక్తావళి 138

తత్త్వవిమర్శిని 158
తత్త్వసంగ్రహము 403
తత్త్వసంగ్రిహరామాయణము 56
తత్త్వోద్యోతము 140
తపతీసంవరణము 405-416
తరల 249-256-438
తరుణవాచస్పతి 215-224
తర్కభాష 127
తర్కసంగ్రహము 128

తా.

తాంత్రికవిద్య 80
తాజ్‌మహలు 20
తాత్పర్యపరిశుద్ధి 127
తాపసవత్సరాజము 386
తార 84
తారాచంద్రుఁడు 310
తారాదేవి 84-324
తారానాథతర్కవాచస్పతి 449
తాళ్ళసాక ఆస్థమాచార్యుఁడు 435
త్యాగరాజు 20

తి.

తిక్కన 58
తిజన్తసంగ్రహము 157
తిరుపతి 138
తిరుపతిరాయలు 8
తిరుమల తాతాచార్యుఁడు 308
తిరుమలదేవరాయలు 361
తిరువాన్కూరు 335
తిరువేంకటాచార్యులు 435-436
తిరువెంగళసూరి 312
తిలకమంజరి 243-294-352
త్రింశికాతత్త్వవివరణము 143
త్రికాండము 429
త్రికాండచింతామణి 430-431-435
త్రికాండవివేకము 434
త్రికాండశేషము 436
త్రికాండి 429
త్రిపదీదీపిక 205-206

త్రిపాఠరుద్రిముని 176
త్రిపురదాహడిమము 411-422
త్రిపురవిజయచంపువు 362
త్రిపురసుందరీమానసికోపచార పూజా స్తోత్రము 342
త్రిలింగదేశము 20-287
త్రిలింగశేషము 429-436
త్రిలోచనదాసుఁడు 161
త్రిలోచనపండితుఁడు 137
త్రిలోచనపాలుడు 355
త్రిలోచనుఁడు 427
త్రివిక్రమభట్టు 351-354
త్రివిక్రమపండితుఁడు 140-318-319
త్రివేది 213-218-223-225-226
త్రిసూత్రీపరికాశము 127

తు.

తుంజీనకుఁడు 381
తునిరాజా 332
తుర్ఘనుపురము 381

తే.

తేజోకుఁడు 196

తై.

తైత్తరీయశ్రుతి 144
తైత్తరీయారణ్యకము 35-36-37
తైత్తరీయోపనిషత్తు 28
త్రైలోక్యమోహనగుహానియోగికవికీర్తి 328

తౌ.

తౌతాతితమతతిలకము 117-119

ద.

చండమాహాత్మ్యము 189
దండ్యాచార్యుఁడు 216-451
దండి 193-200-203-204-214-215 219-220-223-224-225-226 228-229-234-246-249-295 347-370-404
దండిభట్ట ఈశ్వరాధశాస్త్రి 159
దత్తకసూత్రిము 197
దత్తకుడు 190
దధిమథి 158
దర్పదళనము 299
దర్శనములు 100
దశకుమారకథాసారము 347
దశకుమారచరిత్ర 193-223 224-270-347 348-352
దశరూపకము 12-18-241-248-249-305 383-407-408-451
దక్షిణామూర్తినిఘంటువు 448
ద్రవ్యముక్తావళి 448

దా.

ధాదాబాయి 165
దామోదరగుప్తుడు 235-299-300-332-390 392
దామోదరసిద్ధాంతి 171
దాహలపురము 285
ద్వారక 133
ద్వాత్రింశత్పాలభంజిక 302

ది.

దిగంబరులు 113
దిఙ్నాగుఁడు 405-406-407
దినకరభట్టీయము 128
దినకరుఁడు 128
దిలీపుఁడు 273
దివాకరుడు 19
దీధితి 128
దీపిక 56-138-196-205

దు.

దుర్గసింహుఁడు 161-440

దుర్గాదాసు 393-434
దుర్గాప్రసాద్ 393
దుర్గాభక్తితరంగిణీ 88
దుర్ఘటవృత్తి 434
దుర్జనముఖచపేటిక 75
దుర్జనముఖపద్మపాదుక 75
దుర్బలాచార్య 157
ద్యువాక్యవృత్తి 134

దే.

దేవగిరి 17-76
దేవజనవిద్య 20-55
దేవదాసు 304
దేవనందిముని 160
దేవయార్యుఁడు 317
దేవనేనుఁడు 292
దేవావతరణము 318
దేవీభాగవతము 70-75-77
దేవీరహస్యతంత్రము 90
దేవీశతకము 239-307
దేవీశతకవ్యాఖ్య 307
దేవులపల్లి నరసింహశాస్త్రి 326
దేవులపల్లి రామసూరి 360
దేశీనామమాల 441
దైవజ్ఞవల్లభ 174
దైవజ్ఞవిలాసము 164-171
దైవజ్ఞసూర్య పండితుడు 308 309
దైవతకావ్యములు 343
ద్వైతము 145
ద్వైతవేదాంతభాష్యటీక 140
ద్వైపాయనుఁడు 28-34

దో.

ద్రోణపర్వము 27
ద్రోణాచార్యుడు 63

దౌ.

దౌలతాబాదు 17
ద్రౌపదీపరిణయము 364-423

ధనంజయుఁడు 248-260-261 262 295 305-390-407-440-459

ధ.

ధనంజయవిజయము 421
ధనపాలకవి 294
ధనపాలుఁడు 354-399
ధనికుఁడు 248-383-407-408-411
ధనుర్వేదము 2-6 ?
ధనుర్విద్యావిలాసము 8
ధనేశపండితుఁడు 76
ధన్యకుమారచరితము 291
ధన్యకుమారుఁడు 292
ధన్వంతరి 431-432
ధరణీనేనుఁడు 443
ధరనేనుఁడు 209-212-213
ధర్మకీర్తి 109-114-116-204
ధర్మదాసు 335
ధర్మమీమాంస 116
ధర్మరాజపండితుఁడు 363
ధర్మవిజయచంపువు 288
ధర్మశర్మ 292
ధర్మసంగ్రహము 129
ధర్మసూరి 266
ధర్మోత్తమ 242
ధవళచంద్రరాజు 300
ధ్వన్యాలోకము 204-239-284-395-408
ధ్వన్యాలోకవ్యాఖ్య 370
ధ్వనికాతిక 234-239-240
ధ్వనిమతము 240-246
ధాతుకల్పితంత్రము 90
ధాతుపాఠవృత్తి 157
ధాతుపారాయణము 157
ధాతువృత్తి 159
ధాతూణాదిఫిట్సూత్రవిశేషలింగానుశాసనము 158
ధారానగరము 21-160-293-357-451
ధావకుఁడు 369-392-393
ధుండిరాజు 176
ధూర్తవిటసంవాదము 385
ధోయీకవిరాజు 323

V.R. MEMORIAL LIBRARY V.R.NARLA D. P. R. I. Acc. No.

ధ్రువరాజు 415
ధ్రువసేనుఁడు 213

న.

నంజుండబుధుఁడు 187
నందభూపాలుఁడు 304
నంది 2-15-190
నందికేశ్వరభరతము 15
నందికేశ్వరుఁడు 13 202-242 302
నందిచంద్రుఁడు 413
నందిస్వాములు 203
నకుల ?
నకులీశుఁడు 131
నఖకుట్టకుఁడు 14
నన్నయభట్టు 58-60-61
నమిసాధువు 232-234-267
నయప్రకాశము 189
నరకాసురవిజయము 318
నరకాసుర వ్యాయోగము 421
నరసింహకవి 364
నరసింహదేవుఁడు 286
నరసింహపండితుఁడు 128
నరసింహయ్యంగారు 221-224-225
నరసింహాచార్యులు 224
నరహరిభట్టు 21
నరహరి 274
నరాభరణము 336
నరేంద్రుఁడు 210
నర్మద 223
నర్మదామాహాత్మ్యము 72
నలంద 121-403
నలచంపువు 355
నలచంపూవ్యాఖ్య 394
నలాభ్యుదయము 304-316 325-330
నలోదయము 312
నల్లదీక్షితులు 288
నల్లాబుధుఁడు 422
నవగ్రహకోశము 449
నవద్వీపము 90
నవరత్నమాల 274
నవసాహసాంకచరితము 283-284-285
నక్షత్రకోశము 449

నా.

నాగ 4
నాగణార్యుఁడు 336
నాగానందము 337-384-385-386-387-393 420
నాగార్జునుఁడు 197
నాగేశభట్టు 158-156-157-259
నాగేశవైద్యనాథుఁడు 159
నాగేశ్వరయజ్వ 359
నాగోజీభట్టు 132
నాటకమీమాంస 253
నాట్యకలానిధి 18
నాట్యచూడామణి 18
నాట్యదర్పణము 369
నాట్యవేదము 10-13-14-19
నాట్యశాస్త్రము 14-18-200-201-220-244 370-377
నాట్యలక్షణరత్నకోశము 370
నాధమునివిజయచంపువు 291
నాన్యదేవుఁడు 17
నానాజీ 334
నానార్థార్ణవసంక్షేపము 441
నానార్థరత్నమాల 443-444
నానార్థశబ్దరత్నము 438
నానార్థసంగ్రహము 440
నామమాల 229-233-429-440
నామమాలిక 444
నామలింగానుశాసనము 148-431 *to* 433 436
నారదుఁడు 9-13-17-72
నారదీయము 71-72-196
నారాయణుఁడు 359
నారాయణతీర్థులు 3'4-56
నారాయణపండితుఁడు 143-171-272-301 358-319
నారాయణవిద్యావినోదుఁడు 435
నారాయణశర్మ 434
నారాయణశాస్త్రి 390
నారాయణశేషుఁడు 155

నారాయణసూరి 424
నాస్తికమతము 121
నాస్తికులు 80
న్యాయకణిక 122
న్యాయకుసుమాంజలి 128
న్యాయతత్త్వాలోకము 127
న్యాయదర్శనము 107
న్యాయభాష్యము 127-191
న్యాయభాస్కరము 148
న్యాయబోధిని 128
న్యాయబిందువు 112-148
న్యాయవార్తిక తాత్పర్యటీక 136
న్యాయసర్వస్వము 451
న్యాయసూచీనిబంధము 136
న్యాయసిద్ధాంజనము 138
న్యాసము 149-225-230
న్యాసోద్ద్యోతము 158

ని.

నిగమాన్తాచార్యచరితము 290
నిఘంటువులు 428
నిర్ణయసాగర— 209
నిర్మలకృష్ణభాష్యము 134
నిర్మలకృష్ణుడు 134
నిర్మలాచార్యుడు 140
నీతికల్పతరువు 299
నీతికావ్యములు 340
నీతిప్రకాశిక 187
నీతివాక్యామృతము 187
నీతిశతకము 299-342-343
నీలకంఠభట్టు, కుండోద్ద్యోతము 21
నీలకంఠదీక్షితులు 315-335-398-422-425 435
నీలకంఠపండితుడు 67-128-175
నీలకంఠమిశ్రుడు 448
నీలకంఠవిజయము 315-361
నీలకంఠుడు 128
నీలకంఠీయము 67
నీలముని 280

నృ.

నృగమహారాజు 136
నృత్తతాల లక్షణము 18
నృత్తతాలకపూర్తనము 423
నృసింహకవి 326-418
నృసింహగణకుడు 165
నృసింహచంపువు 362
నృసింహదైవజ్ఞ 168
నృసింహాచార్యులు 224
నృసింహామాత్యుడు 362
నేపాలము 280
నేమిదూత 328
నైయాయికులు 114
నైయాయికము 145
నైషధము 270-277
నైషధానందము 415
నైష్కర్మ్యసిద్ధి 135
నౌక 266

ప.

పంచతంత్రము 184-235-270-299-300
పంచవరక్షేత్రము 2
పంచపాదిక 134
పంచబాణవిజయము 422
పంచవటి 45
పంచశతి 344
పంచశిఖుడు 384
పంచస్తవి 342
పంచసాయకము 197
పంచార్థభాష్యము 141
పంచీకరణము 134
పండాబు 30
పండితరాజజగన్నాథుడు, పండితరాయలు 159-230-264-265 266-293-333-336-414
పండితభాష్యాచార్యుడు 153
పండితవల్లభదేవుడు 293
పండితసర్వస్వము 424
పట్టాభిరాముడు 128

పతంజలి 12-32-101-106-109-131-144
150-151-152-205-208-214
266-289-318-349-426
పతాక 361
పదచంద్రిక 348-434
పదదీపిక 348
పదమంజరి 158-446
పదమణిమంజరి 448
పదయోజనము 358
పదాంగదూత 327
పదార్థకౌముది 434
పదార్థధర్మసంగ్రహము 129
పద్మగుప్తుడు 283
పద్మనంది 111
పద్మనాభగణకుడు 171
పద్మనాభదత్తుడు 442
పద్మనాభమిశ్రుడు 121
పద్మపాదాచార్యుడు 134
పద్మప్రాభృతకము 385
పద్మపురాణము 72-78-81-120-379-380
పద్మమిహిరుడు 280
పద్మనాభుడు 175
పద్యకావ్యములు 270
పద్యచూడామణి 279
పరమలఘుమంజూష 157
పరమాగమసారము 112
పరమాదీశ్వరుడు 166
పరమార్థసారము 229
పరమార్థసారసంగ్రహము 144
పరవస్తు రంగాచార్యులు 449
పరశురామ కల్పసూత్రము 87
పర్వతరాజు 82
పరశురాముడు 87
పరాశరసంహిత 87
పరాశరుడు 28-35-102-166-177-184-172
300
పర్యాయముక్తావళి 448
పర్యాయరత్నమాల 448
పర్యాయార్ణవము 448
పరితోషమిశ్రుడు 116
పరిమళ కాళిదాసు 289
పరిమళము 134
పవనదూత 324
పల్లవులు 30-32-325
పల్లికాశిక (టీక) 272-128-196
ప్రకాశానందుడు 135
ప్రక్రియాంజనము 156
ప్రక్రియాకౌముది 157
ప్రక్రియాసంగ్రహము 149
ప్రచేతాయనుడు 202
ప్రతాపరుద్రీయము 257
ప్రతాపరుద్రుడు 425
ప్రతాపసింహుడు 333-334-424
ప్రతిజ్ఞాయౌగంధరాయణము 167-370-371
374-382
ప్రతిపదపంచికావ్యాఖ్య 184
ప్రతిమానాటకము 51-373-377
ప్రతిష్ఠానపురము 303
ప్రతీహారేందురాజు 228-239 263
ప్రత్యక్తత్త్వచింతామణి 135
ప్రత్యభిజ్ఞావిమర్శిని 240
ప్రత్యభిజ్ఞరనేశ్వరము 145
ప్రదీపటీక 156
ప్రదీపవివరణము 156
ప్రదీపము 155
ప్రదీపోద్యోతము 155-156
ప్రద్యుమ్నానందనాటకము 428
ప్రద్యుమ్నుడు 426
ప్రద్యుమ్నోత్తరచరితము 314
ప్రపంచసారతంత్రము 87
ప్రపంచమిథ్యాత్వానుమానఖండనము 140
ప్రబంధచింతామణి 327
ప్రబోధచంద్రోదయము 137-343-417
ప్రభంజనగురుచరితము 292
ప్రభంజనుడు 292
ప్రభ (టీక) 128
ప్రభాకరుడు 117-118-119-120-123-282
ప్రబుద్ధరౌహిణేయము 426
ప్రమాచంద్రుడు 111
ప్రయోగసరణి 157
ప్రవరసేనుడు 292-350
ప్రశస్తపాదుడు 129

ప్రశ్నజ్ఞానము 175
ప్రశ్నలక్షణము 175
ప్రశ్నవిషయము 175
ప్రశ్నశాస్త్రము 175
ప్రశ్నార్ణవప్లవము 175
ప్రశ్నోత్తరమాల 274
ప్రసన్నరాఘవము 418-420
ప్రసన్నరామాయణము 317
ప్రసాదము 158

పా.

పాంచరాత్రము 81-82-88-89
పాంచరాత్రమహోపనిషత్తు 88
పాంచరాత్రసంహిత 88
పాంచాలదేశము 2
పాంచాలరాజులు 64
పాంచాలుఁడు 191
పాండవానందము 411
పాండురంగకవి 289
పాటలీపుత్రము 154-175-296-297
పాణిని 411-31-32-33-37-89-100-106-107
109-150-153-226 234-267-268-289-296
366 376-428-436-444
పాణినిసూత్రములు 12-110-230-432
పాణినీయదర్శనము 144
పాణినీయము 33-145-148-150-151-162
154-157-160-162-204-428-432
పాణినీయులు 100
పాతంజలము 154
పాతాళవిజయము 234-267-268
పాదతాడితకము 382
పాదుకాసహస్రము 343
పాద్మసంహిత 88-89-90-81-82
పారదారికము 190-193
పారశీకులు 32-33
పారాశర్యుఁడు 36-103-106
పారాశరీహోర 177
పారాశరీయము 175
పారాశర్యవ్యాసుఁడు 27-35-36
పారాశర్యోపపురాణము 39-55-70
పారిజాతాపహరణము 319-321
పార్థవిజయము 427
పార్థసారథిమిశ్రుఁడు 116-120-122
పార్వతీజననము 272
పార్వతీపరిణయ నాటకము 419
పార్వతీపరమేశ్వర పరిణయము 272
పార్వతీరుక్మిణీయము 307
పార్శ్వదేవుఁడు 15-17-18
పార్శ్వనాథుఁడు 111-327
పార్శ్వాభ్యుదయము 327
పాశుపతులు 115
పాశుపతము 145-146
పాషండులు 39
ప్రాజ్యభట్టు 280
ప్రాణనారాయణరాజు 333
ప్రాణాభరణకావ్యము 333
ప్రాతిశాఖ్యము 151
ప్రాభాకరమతము 116
ప్రాసభారతము 270

పి.

పింగళుఁడు 450-234
పింగళచ్ఛందస్సు 451-452-435-450-449
పింగళ నాగుఁడు 450
పిండిప్రోలు లక్ష్మణకవి 328
పిశునుఁడు 186
పీతాంబర 56
ప్రియదర్శిక 337-385-386-389

పు.

పుండరీకుఁడు 139
పుణ్యరాజు 206
పుణ్యానందయోగి 98
పురాణములు 2-27-73-57-70
పురాణముల పట్టిక 70
పురుషపురము 272
పురుషార్థదశకము 206
పురుషోత్తమదేవుఁడు 417-429-430-436
పుష్పదంతుఁడు 295-346
పుష్పబాణవిలాసము 274-337-385

పుష్పమిత్రుఁడు 182
పుష్యమిత్రుఁడు 372-378
పూనా 16
పూర్వమీమాంస 101-107-108-116-127-137
పూర్ణపురుషార్థచంద్రోదయము 418
పూర్ణ సరస్వతి 424
పూర్ణానందుఁడు 136
పూర్ణానది 134

పె

పెదకోమటీంద్రుఁడు 287-330
పెద్దనాచార్యుఁడు 23
పెద్దిభట్టు 359-339
పేటర్సన్ 329
పేథక్ 219-224
ప్రోలయవేముఁడు 287
పౌరాణిక కావ్యములు 304
పౌలిశరోమకము 166
పౌష్కర సంహిత 88
ప్రౌఢమనోరమ 158
ఫిరంగి పురశాసనము 331

బ.

బర్నెల్ 224-445
బరోడాసంస్థానము 22-86-87-189-326-421 443
బలభద్రపండితుఁడు 165-171
బల్లాల పండితుఁడు 169
బల్లాలసేనుఁడు 204-296
బహూరూపమిశ్రుఁడు 12

బా.

బాణభట్టు 282-355-356
బాణుఁడు 239-282-348-349-350 373-393-394-395
బాదరాయణుఁడు 100-101-102-107-108 132-200
బాభ్రవ్యుఁడు 190-191
బార్నెట్ 224
బార్హస్పత్యము 179
బాలకాండ 55-38-39-40-42
బాలక్రీడ 179-180-181-165-166
బాలచరితము 379-374-224-370-375-376 377
బాలప్రబోధిక 435-436
బాలభాగవతము 360
బాలభారతము 413-243-315
బాలబోధ 156
బాలబోధిని 134-314-435-445
బాలమనోరమ 158
బాలరామాయణము 401-413-424-414
బాలవలభీభుజంగుఁడు 119
బాలవ్యుత్పత్తికారిణి 312
బాహుదంతీపుత్రుఁడు 176

బి.

బిందురాజు 17
బిల్హణచరితము 338
బిల్హణుఁడు 285-412
బీజగణితము 168
బీజవ్యాకరణము 89
బీజపూర్ 259-265
బుధస్వామి 299
బుద్ధగయ 164
బుద్ధఘోషుఁడు 114-279
బుద్ధచరితము 277-278-374
బుద్ధముని 99
బుద్ధరూపజనార్దనుఁడు 84
బుద్ధివిలాసిని 168
బుహ్లరు 129-143
బృందావనము 285
బృహజ్జాతకము 173-174-175
బృహట్టీక 116
బృహత్కథ 223-234-270-294-295-299 298-299-300-374
బృహత్కథామంజరి 386-302
బృహత్సంహిత 172-173-178
బృహతి 117-253
బృహద్ధర్మపురాణము 71-75
బృహదారణ్యకము 36-110

బృహద్దేశి 15-16
బృహద్బ్రహ్మ సంహిత 87
బృహన్మానసము 176
బృహస్పతి 106-140-178-179-180-181 190-300-434
బృహస్పతి మిశ్రుడు 272

బె.

బెంగుళూరు 224
బెల్గాము 7
బైబిలు 301
బొంబాయి 74-422
బోధాయనుఁడు 109
బోధిచిత్తవివరణము 114
బోధిసత్వపిటకావతంసము 85
బోధిసత్త్వులు 83
బౌద్ధము 145
బౌద్ధతాంత్రిక గ్రంథములు 83
బౌద్ధనయము 114
బౌద్ధపండితుడు 159
బౌద్ధమతము 54-83-113-121-134
బౌద్ధమతవిద్యాపీఠము 120
బౌద్ధాలయము 54
బ్రహ్మవైవర్తము 72-78
బ్రహ్మగుప్తుఁడు 167-168
బ్రహ్మతత్త్వసమీక్షాన్యాయకణిక 136
బ్రహ్మదత్త — 203
బ్రహ్మపురాణము 78
బ్రహ్మమీమాంస 108
బ్రహ్మవిద్యాధ్వరి 56
బ్రహ్మవిద్యా భరణము 134
బ్రహ్మవైవర్త — 71-78
బ్రహ్మవైవర్త పురాణము 4
బ్రహ్మసూత్రపదయోజనము 134
బ్రహ్మసూత్రభాష్యము 133-135-140
బ్రహ్మసూత్రములు 103-110-134-138-252
బ్రహ్మసూత్రవృత్తి 1
బ్రహ్మసిద్ధాంతము 167-169
బ్రహ్మాండపురాణము 81-78-39-55-70-73
బ్రహ్మానందసరస్వతి 134-156
బ్రహ్మామృతవర్షిణి 134
బ్రహ్మోత్తర ఖండము 81
బ్రాహ్మణములు 2-4-6-35-69-199
బ్రాహ్మణసర్వస్వము 451

భ.

భక్తమాల 343
భక్తవల్లభావ్యాఖ్య 345
భగవంతరాయఁడు 359
భగవతీవంచాజ్ఞతంత్రము 89
భగవద్గీత 62-65-138
భటదీపిక 166
భటప్రకాశము 166
భట్టకల్లటుఁడు 142-242
భట్టకుమారిలస్వామి 116
భట్టతౌతుఁడు 242 267
భట్టనాయకమతము 244-264
భట్టనాయకుఁడు 240-245
భట్టనారాయణకవి 393-395-406-416-451
భట్టపాదుఁడు 380.381
భట్టభవదేవుఁడు 117-119
భట్టబాణుఁడు 239-392-419
భట్టభాస్కరుఁడు 124-125
భట్టభూపాలుఁడు 18
భట్టజయరాముఁడు 175
భట్టవామనుఁడు 273-325
భట్టశివస్వామి 285
భట్టస్వామి 182
భట్టసోమేశ్వరుఁడు 117
భట్టాచార్యుఁడు 87-88
భట్టి 205-212-213-300
భట్టికావ్యము 214-215-218-219-221-270
భట్టిమోక్షిణి 206
భట్టోజిదీక్షితులు 75-157-158-258-327-434
భట్టోత్పలుఁడు 173-174-178
భద్రబాహుచరితము 292
భద్రయానము 82
భరతఖండము 16-19-23-53-58-66-68-77 80-87-114-176
భరతనాట్యశాస్త్రటీక 240
భరతనాట్యశాస్త్రము 18-200-245-265-425
భరతపండితుఁడు 201

MADRAS GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY MEMORIAL V.R.NARLA D.P.R.I. Acc. No.

భరతముని 200-11-12-259-260
భరతాచార్యుఁడు 200-215-219
భరతార్ణవము 15-18-19
భరతార్థచంద్రిక 18
భరతుఁడు భరతాచార్యుఁడు 12-13-14-16-17 19-201-202-215-220-222-234-234 239-242-244-263-265-347-379-380
భరతసేనుఁడు 272-434
భరద్వాజుడు 3-4-24-316
భర్తృమేంఠుడు 283-414
భర్తృహరి 123-154-205-209-212-213 214 234-299-331-342-343
భవదత్త పండితుఁడు 289
భవనాథమిశ్రుఁడు 129
భవభూతి 37-197-213-239-249-294-322 350-352-388-393-267-395-397-403-411-400-404-405-413-416-420
భవానందుఁడు 128
భవిష్యత్పురాణము 24-71-78
భవిష్యపురాణము 78
భవేశుఁడు 189
భ్రమరదూతము 327
భాగవతము 60-71-72-75-76-77-80-81-92 96-247
భాగవతప్రకాశము 77
భాగవతసందర్భము 77
భాగవతామృతము 77
భాగవతులహరిశాస్త్రి 160
భాగురి 428-429-430
భానుదత్తుఁడు 256-346
భానుచంద్రగణి 446
భానుదీక్షితులు 435
భానుజీదీక్షితులు 158-439
భామతి 134-137
భామహుఁడు 204-205-210-215-216-217-218-220-224-225-229-230-231-234-239-270-246-254-264-294-322-350-376-377-378-407
భామినీవిలాసము 259-333
భారతము 2-26-27-29-30-31-32-34-35 36-37-39-58 60-62-63-84-89 179-186-270-290-324-104 379
భారతవంశకావ్యము 348-354-356
భారద్వాజసంహిత 87
భారద్వాజుఁడు 148-178-179
భారవి 214-274-275-276-313
భార్గవమహోపాధ్యాయ 85
భార్గవుఁడు 27
భావప్రకాశము 35-10-19-260 370-406
భావదర్పణము 365
భావదీపము 67
భావార్థదీపిక 344
భాసర్వజ్ఞుఁడు 127
భానుఁడు 51-54-70-183-184-193-200-369 224-294-298-309-310-350-371 372-374-370-375 to 379-382 to 384-385-386-411-387-389 to 392-402-409-420-424
భానునాటకములపట్టిక 369
భాస్కరనరసింహశాస్త్రి 195
భాస్కరపండితుఁడు 17-159
భాస్కరభట్టు 123
భాస్కరాచార్యుఁడు 167 to 170
భాస్కరవిబుధుఁడు 444
భాస్వతీకరణము 170
భాషావృత్తి 439
భాష్యసూక్తి 129
భిషగ్వరకేశవుఁడు 76
భిక్షాటనకావ్యము 319
భీమఖండము 78
భీమసేనపండితుఁడు 156
భీమగుప్తరాజు 307
భీమేశ్వరభట్టు 258
భూతభైరవ 87
భూధరుఁడు 165
భూపతిరాజు 206
భూమిదేవి 316
భూషణభట్టు 350
భూషణము 349
భూషణసారము 159

భృంగసందేశము 326
భృగుమహర్షి 71
భృగుసంహిత 177
భైమరథి 269
భైమీపరిణయము 424
భైష్మీపరిణయచంపువు 36
భైరవమిశ్ర 157
భైరవుఁడు 189
భోజచంపువు 357-358
భోజచరిత్రము 291
భోజరాజు 6-17-22-132-140-156-159-248
249-262-302-354-356-357-370
406-423-433-445
భోసలవంశము 288-333
భోసలవంశావళి 288
భోసలశాహరాజు 424
భోసలీయము 288

మ.

మంఖుఁడు 254-255-341-439
మంగోలియా 114
మంజుకేశి 13
మంజులాచార్యుఁడు 171
మంజుశ్రీ 86
మంజూష 128-157
మండనమిశ్రుఁడు 122-136-442
మండనుడు 23
మండికల్లు రామశాస్త్రి 328
మందర 216
మందసార 214
మగధరాజ్యము 187
మణిమండపము 79
మణిమంజీర 56
మణిమేఖల 56
మతంగముని 15-16-17
మత్తవిలాసము 393-943
మత్స్యపురాణము 78-77-74-71-72-73
మత్స్యసూక్తతంత్రము 451
మదనపాలనిఘంటువు 448
మదరాసు 17-406
మధుర 111-170-285
మధురసుబ్బాశాస్త్రి 364
మధురాంతకుఁడు 128
మధురావిజయము 286
మధురేశవిద్యాలంకారుఁడు 435
మధుసూదనమిశ్రుఁడు 419
మధుసూదనసరస్వతి 135-342
మధుసూదనుఁడు 450-332-420
మద్రకన్యాపరిణయము 280
మధ్యకౌముది 159
మధ్యమటీక 116
మధ్వతంత్రముఖమర్దనము 140
మధ్వముఖభంగము 140
మధ్వవిజయము 290
మధ్వవిధ్వంసనము 140
మధ్వాచార్యుఁడు 139
మధ్యమనోరమ 159
మనువు 34-300-179
మనుస్మృతి 33-34-35-37-38
మనోరంజనము 169
మనోరథగుప్తుఁడు 143
మనోరథుఁడు 232-237-238
మనోరమ 13
మనోరమాకుచమర్దనము 159
మమ్మటకావ్యప్రకాశవ్యాఖ్య 156
మమ్మటుఁడు 230-246-250-251-252
253-256-259-259-260
261-262-265-273-330-392
మయమతము 21-23
మయూఖము 128
మయూరకవి 342
మరీచివ్యాఖ్య 169
మలయాలదేశము 304
మల్లటసూరి 252-253
మల్లమాంబ 287
మల్లికామారుతము 326-424
మల్లినాథసూరి 129-160-188-196-224
249-257-272-275-274
312-321-380-369-435-442
మల్లుభట్టు 448
మహాదేవశర్మ 176
మహాదేవుఁడు 326-359-424
మహాచీనక్రమాచారతంత్రము 84

మహాదేవీభాగవతము 71
మహానాటకము 419-420
మహానాటకసుధానిధి 384-420
మహానిర్వాణతంత్రము 87-92
మహాభారతము 8-10-21-56-57-59-61
62-66-67-68-69-80-258
మహాభాష్యము 11-96-97-133-152-153
156-157-158-252-246
426
మహాభాష్యవ్యాఖ్య 188-426
మహాభాష్యత్రిపది 154
మహాభాష్యదీపిక 154
మహామహోపాధ్యాయగోకులనాథుఁడు 342
మహామహోపాధ్యాయగంగాధరశాస్త్రి 259
మహామహోపాధ్యాయవింధ్యేశ్వరీప్రసాదు 160
మహామేరుతంత్రము 90
మహాయానము 84
మహారాష్ట్రిదేశము 65
మహావీరచరితము 229-396-399-408
మహావీరుఁడు 111
మహావృత్తి 160
మహాశ్రమణసంఘము 111
మహింజోదారో 20
మహిమభట్టు 239-240-250
మహిష్మతీకము 333-358
మహీపాలుఁడు 243-248
మహేంద్రిపర్వతము 13
మహేంద్రపాలుఁడు 243-412
మహేంద్రవిక్రమవర్మ 393
మహేంద్రుఁడు 243-258
మహేశతాకూరు మహామహోధ్యాయ 288
మహేశ్వరజయద్రథపండితుఁడు 289
మహేశ్వరతీర్థులు 56
మహేశ్వరుఁడు 203-396-438-439-440

మా.

మాగ్ధోనలుపండితుఁడు 30-43-74
మాఘుఁడు 232-276-279-313-409
మాచరాజు 287
మాణిక్యచంద్రుఁడు 156-244-246-249-252
మాతృగుప్త — 17
మాత్యగుప్తుఁడు 143
మాధవకరుఁడు 452
మాధవదేవుఁడు 127
మాధవనాగనాథ — 4
మాధవనిదానము 5
మాధవపండితుఁడు 176
మాధవశర్మ 326
మాధవాచార్యులు 109-119-122-142-159
412
మాధవానలశృంగారము 353
మాధవార్యుఁడు 318
మాధవుఁడు 110-151-157-290-338
340-444
మాధ్యమికులు 84
మాధ్వము 121-139-145
మాధ్వుడు 7
మాధ్వులు 100-115
మానవల్లి రామకృష్ణకవి 402
మానవల్లి గంగాధరశాస్త్రి 160
మానవేదరాజు 325-360
మానసపూజ 82
మానసరంజనీ 158
మానసారమతము 22
మానసారము 21-22
మాన్యఖేటము 438
మామల్లదేవి 279
మాయణుఁడు 342-444
మారీచి 84
మార్కండేయపురాణము 72-78
మార్తాండతిలకస్వామి 137
మార్షలు 372
మాల (అమర) 430
మాలతీమాధవము 193-234-322-396-398
401-400-399-425
మాలవికాగ్నిమిత్రము 371-375-378-379-387
మాల్యవంతుఁడు 295-298
మాహేశ్వరులు 114

మి.

మితభాషిణి 169

మితాక్షరి 168
మిత్రలాభము 300
మిథిలాపురము 17-41-385
మీననాథుఁడు 197
మీనరాజజాతకము 172
మీనరాజయవనాచార్యుఁడు 172
మీనాక్షీకల్యాణము 364
మీమాంసాభాష్యము 121
మీమాంసాపరిభాష 122
మీమాంసామతము 120
మీమాంసాన్యాయప్రకాశము 122
మీవాడు 17

ము.

ముంబమహీపాలుఁడు 248-294-390-407-451
ముక్తాకణకవి 143
ముక్తాఫలప్రకరణము 77
ముక్తాపీడుఁడు 206
ముక్తావళి 305-128
ముకుందముని 135
ముకుటతాడితకము 393-394
ముకులకపండితుఁడు 228
ముకుళపండితుఁడు 230 241
ముకుళభట్టు 243
ముగ్ధబోధిని 206-209-212 213-434
ముగ్ధోపదేశము 340
ముచ్ఛాను 451
ముజుందారు 214
ముద్రారాక్షసము 407-408-420
మమ్మణిరాజుశాసనము 355
ముర 53
మురచి 53
మురారి 418-409-411-412
మురారిమిశ్రుఁడు 136
ముహూర్తదర్పణము 175
ముహూర్తదీపకము 175
మూకపండితుఁడు 343
మృగాంకదత్తుఁడు 284
మృచ్ఛకటికము 223-224-229-234-375-385 376-383-384-420-425
మృతసంజీవిని 438-450-451
మృత్యుంజయకవి 314

మే.

మేగ్ధోనలుపండితుఁడు 31-393
మేఘదూత 231 234-322-325-327
మేఘదౌత్యము 328
మేఘప్రతిసందేశము 328
మేఘవిజయకవి 327
మేఘసందేశము 229-270-273-278-323-326 327-380
మేదపాటపురము 23
మేధావి 216-226 234
మేదినీకరుఁడు 442
మేదినీకోశము 442
మేదినీపురము 121
మేరుతుంగకవి 327
మైత్రేయరక్షితుఁడు 158
మైథిల— 191-312
మైసూరు 112-137
మోనియరువిలియమ్ 454
మోక్షగుండం అక్కయసూరి 360
మౌనికృష్ణచక్రపాణి 158
మౌర్యులు 192-193

య.

యంబెరుమానారు 138
యజుర్వేదము 2-13-60-83-163 348
యదునాథచరితము 314
యదువంశము 74
యమకభారతము 310
యమకరత్నాకరము 310
యమలాష్టక తంత్రము 10
యమరాజు 4
యయాతిచరిత్రము 424
యల్లయార్యుఁడు 165-166-171
యవద్వీపము 32
యవనహోర 172
యవనులు 31-32
యవనేశ్వరుఁడు 172
యశస్తిలకచంపువు 355-395
యశోధరచరితము 291

యశోధరరాజు 188
యశోధరుఁడు 195-291-292
యశోవర్మ 234-400-395
యక్షవర్మ 111-149-151-151
యక్షసందేశము 330
యజ్ఞనారాయణపండితుఁడు 311
యజ్ఞనారాయణయజ్వ 175
యాదవచంద్రవిద్యారత్నకవి 326
యాదవప్రకాశ— 191
యాదవప్రకాశుఁడు 438
యాదవాభ్యుదయము 314-304
యాదవవంశము 17
యామలాష్టకతంత్రము 10
యాస్కుఁడు 200-428
యాష్టికుఁడు 17
యాజ్ఞవల్క్యసంహిత 189
యాజ్ఞవల్క్యస్మృతి 179-180
యుధిష్ఠిరవిజయము 312
యోగయాత్ర 174
యోగవాసిష్ఠము 135
యోగాచారులు 83
యోగాధికారము 197
యోగానందము 422

ర.

రంగనాథగణకుఁడు 169
రంగనాథుఁడు 50-134-169-165
రంగరాజు 276
రంగాచార్యులు 56-224-279-326-435
రక్కిలగోమి 225
రఘుదేవుఁడు 128
రఘునాథపండితుఁడు 446
రఘునాథచరితము 1304-317
రఘునాథతార్కికశిరోమణి 128
రఘునాథదాసు 325
రఘునాథదీక్షితుఁడు 308
రఘునాథనాయకుఁడు 286-283
రఘునాథభూపుఁడు 15
రఘునాథరాయఁడు 17
రఘునాథాభ్యుదయము 286
రఘునాథుఁడు 158-317
రఘువంశము 51-229-267-269-270-271-278-280-304-312-354-425-429
రణబహదూర్సేను 289
రతిమంజరి 418
రతిరత్నప్రదీపిక 197
రతిరహస్యము 196
రత్నకోశము 430
రత్నఖేటశ్రీనివాసదీక్షితుఁడు 361-117
రత్నప్రభ 134-266
రత్నసేనవంశముక్తావళి 289
రత్నాకర 158-412
రత్నాకరపండితుఁడు 307
రత్నాపణము 249
రత్నావళి 234-295-352-370-386-865-386-393-418
రత్నార్ణవ— 158
రమలశాస్త్రము 176
రమలతంత్రము 176
రమలప్రశ్నసంగ్రహము 176
రమలేందుప్రకాశ— 176
రమేశదత్త 393
రమేశమోహన్‌బోసు 391
రవినర్తకుఁడు 291
రవివర్మ 314 326
రసగంగాధరము 258-259-260-264
రసమంజరి 256
రసతరంగిణి 234-256
రసనిర్వచనము 246
రసాధికారికము 202
రసికజీవనము 400
రసికరంజనము 270-338
రహస్యత్రయసారము 138

ర.

రాగవర్ణనిరూపణము 16
రాగసాగరము 9 16
రాఘవచరితము 304-305
రాఘవపండితుఁడు 316-339
రాఘవపాండవీయము 305-306-308
రాఘవభట్టు 127
రాఘవపాండవయాదవీయము 306

రాఘవయాదవీయము 308
రాఘవాచార్యుఁడు 360
రాఘవుఁడు 359
రాఘవేంద్రాచార్య 157
రాచవేమభూపుఁడు 332
రాచూరు 7
రాజచూడామణి 127
రాజచూడామణిదీక్షితులు 317-358-424
రాజతరంగిణి 22-153-166 227-228-231
244-246-270 280-281-282
285-381-390-395-400
రాజనాథకవి 285-286-360
రాజమార్తాండము 132
రాజమిత్రము 226
రాజవల్లభమండనము 23
రాజవ్యవహారకోశము 446
రాజశేఖరుడు 202-239-242 243 256
267-268-305-306-313
369-370-374-390-392
393-401-412-414-415
424-425-426-433
రాజానకతిలకుఁడు 226
రాజానకమంఖకుఁడు 318
రాజానకయోగరాజు 144
రాజానకరామకంఠుఁడు 143
రాజానకరాముఁడు 143
రాజానకరుయ్యకుఁడు 251-253-262
రాజానకక్షేమరాజపండితుఁడు 144
రాజానకాభినవగుప్తుఁడు 143
రాజానకుఁడు 238
రాజానకోత్పలదేవుఁడు 143
రాజారామచరితము 288
రాజారామశాస్త్రి 395
రాజావళి 279
రాజేంద్రకర్ణపూరము 332
రాజేంద్రలాల్‌మిత్ర 174-175
రాజ్యవర్ధనుఁడు 282
రాణాయని 9
రాణారాజులు 303
రాధాప్రసాదము 344
రాధావినోదము 344
రాధాసుధానిధి 344
రామకృష్ణగణకుఁడు 168
రామకృష్ణదేవుఁడు 169
రామకృష్ణవిలోమకావ్యము 308
రామగోపాలుఁడు 326
రామచంద్రకవి 370-369-424-425
రామచంద్రదీక్షితుఁడు 362
రామచంద్రబుధేంద్రుఁడు 196
రామచంద్రాచార్యులు 158
రామచంద్రుఁడు 76
రామచంద్రోదయము 304-305
రామచరితము 32-304
రామదేవపండితుఁడు 143
రామనాథశాస్త్రి 402
రామపండితుఁడు 176
రామభద్రదీక్షితులు 289-423-425
రామభద్రుఁడు 360
రామభద్రాంబ 286
రామభూపాలుఁడు 157
రామరాజభూషణుఁడు 361
రామవర్మ 335
రామశర్మ 216-226-448
రామానందసరస్వతి 132-134
రామానుజాచార్యులు 89-109-122-137-291
310-316 313-417-438
రామానుజీయము 56-101-136-137-145-146
రామానుజీయవ్యాఖ్య 56
రామానుజుఁడు 132
రామాభ్యుదయము 395
రామాయణము 2-7-10-23-24-25-30
31-32-33-34-35-36
37-39-41-51-53-54
56-67 68-69 80-108
178-200-270-271-281
295-304-319-322-373
రామాయణభారతములకాలము 30
రామాయణమహాభారతములు 24-77
రామాయణవిశేషములు 50
రామాయణాన్వయి 56
రామావతారశర్మ 446-429-431
రామామాత్యుఁడు 17

రామాశ్రమపండితుఁడు 74
రామిలుఁడు 388
రాశికోశము 449
రాష్ట్రికూటవంశము 417
రాహుల — 225-17
రాక్షసకావ్యము 274

రీ.

రీతినిర్ణయము 202

రు.

రుక్మిణీకల్యాణము 317
రుక్మిణీపరిణయము 318-424
రుక్మిణీహరణము 423
రుక్మిణీహరణేహామృగము 422
రుచిదత్తుఁడు 128
రుద్రటుఁడు 17-220-227-234 236 237-238-254-262-267
రుద్రటాలంకారము 234-235
రుద్రదేవుఁడు 234-424
రుద్రన్యాయవాచస్పతి 327
రుద్రభట్టు 17-234-235
రుద్రమదేవి 314
రుద్రీయామలమహాతంత్రము 82-90
రుయ్యకుఁడు 240-245-254-255-557-259
రూపకనిరూపణీయము 202
రూపకములు 368
రూపకషట్కకము 421
రూపగోస్వామి 345
రేచర్లగోత్రము 258
రైభ్యుఁడు 82
రోమకసిద్ధాంతము 175
రోహిణీనదీ 113
రౌమహర్షిణి 59 61 72

ల.

లంకావిజయము 329
లండను 174
లంపాక 175
లకులీశ 114
లఘుశబ్దేందుశేఖరము 158
లగధముని 163
లఘుకౌముది 149-159
లఘుఖేచరసిద్ధి 169
లఘుజాతకము 147
లఘుదీపిక 348
లఘుపారాశరి 176
లఘుమానసము 171
లఘువృత్తి 151
లఘుశబ్దరత్నము 160
లఘుసారము 159
లఘ్వీబృహతీవ్యాఖ్య 124
లటకమేలకము 422
లక్షణదీపిక 176
లక్షణావళి 129
లక్షాభరణము 67
లక్ష్మణకవి 288 356-357
లక్ష్మణపండితుఁడు 366
లక్ష్మణసూరి 326-360
లక్ష్మణసూరి, మల్లాది 266
లక్ష్మణసేనుఁడు 324-325-451
లక్ష్మీదాసు 168-325
లక్ష్మీదేవుఁడు 340
లక్ష్మీనరసింహకవి 336
లక్ష్మీనాథుఁడు 452
లక్ష్మీపతి 189
లక్ష్మీసహస్రము 343
లక్ష్మీతంత్రము 87
లాహోరు 153-179-403
లింగపురాణము 78-141
లింగభట్టు 429-436
లింగానుశాసనము 428
లీలావతి 129-168
లీలావత్యుదాహరణము 169
లీలాశుకుఁడు 344-349
లూడెక్సు 381

లొ.

లొల్లటుఁడు 246-260-261
లొల్లలక్ష్మణార్యుఁడు 171

లోకనాధ 83
లోకనాధభట్టు 425
లోకాయతము 107
లోచనము 245
లోచనకారుఁడు 236
లోచనావతారిక 236
లోడీఖాన్ 293
లోలంబరాజీయము 6
లోలంబిరాజు 318
లౌకికవాఙ్మయము 1-9

వ.

వంగదేశము 90-324
వంద్యభట్టు 444
వంశలత 289
వక్రోక్తిజీవితము 239-246-306
వక్రోక్తిపంచాశిక 306
వచనచంద్రిక 426
వజ్రటుఁడు 156
వజ్రితార 82
వజ్రి 6
వత్సరాజు 195-295-355-422
వత్సరాజుకథ 298
వత్సరాజచరితము 385
వత్సరాజుసముద్రమధనము 422
వనముభవానీనృసింహుఁడు 56
వనౌషధిపర్యాయబోధకము 441
వరదరాజపండితుఁడు 159
వరదరాజాభ్యుదయము 364
వరదాచార్యుఁడు 417
వరరుచి 4-150-152-202-268-289-296-385-391-428-429-430-442
వరరుచికాత్యాయనుఁడు 4-153
వర్ధమానచరితము 291
వర్ధమానపండితుఁడు 128
వర్ధమానమహావీరుఁడు 111-112
వర్ధమానోపాధ్యాయుఁడు 189
వర్ణదేశన 436-437
వర్ణనాసారసంగ్రహము 335
వరాహగుప్తుఁడు 145
వరాహపురాణము 72-78
వరాహమిహిరుఁడు 123-164-165-168-171-172-173-174-175-178-180-393
వర్షోపాధ్యాయుఁడు 116-154-296
వరుణ 6
వలభీపురము 212-213-215
వలభీశాసనము 212-213
వల్లభగణి 446
వల్లభదాసు 301-302
వల్లభదేవుఁడు 268 275-307-308 342
వల్లీపరిణయము 424
వల్వాల్కరు 405
వశీకరణతంత్రము 197
వసుదత్త 154-296
వసంతతిలకభాణము 422
వసిష్ఠసిద్ధాంతము 165
వసుగుప్తుఁడు 142
వసుచరిత్రము 361
వసుమతిపాపయల్లయసూరి 345
వృత్తమణికోశము 453
వృత్తరత్నాకరము 452-453
వృత్తరత్నావళి 453
వృద్ధగర్గుఁడు 166
వృద్ధపారాశరీ 176
వృద్ధభరతుఁడు 10-11-12-260
వృద్ధయవనజాతకము 172
వృద్ధవసిష్ఠసంహిత 172
వృషభనాధచరితము 292
వృషభనాథుఁడు 292
వ్రజరాజు 338
వ్యక్తివివేకము 250
వ్యక్తివివేకవాఖ్య 253

వా.

వాంఛేశ్వరుఁడు 333-334-335
వాక్పతిముంజదేవుఁడు 438
వాక్పతిరాజు 294-352-400-451
వాక్యపదీయము 154-205-213-214
వాక్యార్థచంద్రిక 160
వాగ్భటాలంకారము 235
వాగ్భటుఁడు 3-4-256-262

వాగీశ్వరుఁడు 162
వాచస్పత్యము 449
వాచస్పతి 430-431
వాచస్పతిమిశ్రుఁడు 12-21 130-134-135-136 137-138-432-433
వాత్సాయనకామసూత్రము 190-203-242
వాత్సాయనమల్లనాగుఁడు 192
వాత్స్యాయనుఁడు 127-129-192-194-195-196 197-298
వాదిరాజసూరి 291
వాదీంద్రకవి 311
వాదీభసింహుఁడు 353
వామదేవుఁడు 82-164
వామనము 72
వామనభట్టబాణుఁడు 287-288-304-318-325 419-422-445
వామనాచార్యుఁడు 230-234-255-271 349-381
వామనుఁడు 157-224-231-232-10-236 237-238-241-249-263-353 370-402-403-406-429
వామనశివరామఆప్టే 449
వాయవ్యపురాణము 71
వాయవీయసంహిత 75
వాయుపురాణము 28-29-35-70-71-73-74 153-181-182-282-378
వాయుస్తుతి 139
వారణాసి ధర్మసూరి 266-325-421
వార్తికము 150-152
వాల్మీకి 24-25-34-38-40-41-43-44-45-48 51-53-55-107-222-267-272-397
వాల్మీకిచరితము 318
వాల్మీకిరామాయణము 21 34 56-272-317-320
వాల్మీకిహృదయము 56
వావిళ్ళవారు 61
వాషింగ్టన్‌హాప్కిన్సు 25-37
వాసంతికాపరిణయము 423
వాసనాభాష్యము 163-165-168-169
వాసనావార్తికము 169
వాసవదత్త 270-348-350-351-420
వాసుకి 260-432
వాసుదేవకథాకావ్యము 344
వాసుదేవకవి 312-314-326-422
వాసుదేవదీక్షితులు 127-158
వాస్తుపురుషుఁడు 20
వ్యాకరణములు 148
వ్యాఖ్యానరత్నము 67
వ్యాఖ్యాప్రదీపము 435
వ్యాఖ్యాసుధ 434
వ్యాఘ్రముఖుఁడు 168
వ్యాడి 154-429-430-432-433
వ్యాసాచలమహాపండితుఁడు 289
వ్యాసుఁడు 28-35-56-70.74-131

వి.

వింజమూరి వీరరాఘవాచార్యులు 327
వింటర్నిట్జ్ 181-448
వింధ్యాటవి 298
విక్రమసేనచరితము 303
విక్రమాంకదేవచరిత్రము 285
విక్రమాదిత్యుఁడు 116-123-303
విక్రమార్కచరితము 302
విక్రమార్కుఁడు 205-213-283-293-301 302-303-431
విక్రమోర్వశీయము 312-377-378
విజ్ఞానభిక్షువు 130
విజయధ్వజాచార్యులు 77
విజయనగరసంస్థానము 160
విజయనగరసామ్రాజ్యము 286
విజయపురకథ 289
విజయరక్షితుండు 6
విజ్జలవిడగ్రామము 167
విటవృత్తము 197-337
విఠలదీక్షితుఁడు 21
విఠలపండితుఁడు 158
విత్తస్తాపురము 144
విదగ్ధముఖమండనము 335
విద్వజ్జనమనోహరము 134
విద్యాచక్రవర్తి 254-269
విద్యాధరమల్లదేవుఁడు 414
విద్యాధరుఁడు 235

విద్యాధిరాజు 134
విద్యాధీశుఁడు 324
విద్యానాథదీక్షితులు 56
విద్యానాథుఁడు 257-425
విద్యాపతి 88
విద్యాభూషణుఁడు 203
విద్యామాధవుఁడు 209
విద్యారణ్యుఁడు 135-289-290
విద్యావాచస్పతి 328-434-450
విద్యాసాగరుఁడు 67
విదేహ— 256
విద్ధసాలభంజిక 413
విధిభావనావిభ్రమవివేకము 123
వినతానందము 421
వినయకందర్పుఁడు 304
వినయపేటిక 114
వినయప్రభువు 326
విమర్శిని 254
విమర్శినీవ్యాఖ్య 231
విరాధగుప్తుఁడు 402
విరూపాక్షకవి 363
విరోధభంజని 56
విల్వనుపండితుఁడు 390-449
విలాసము 158
విలియమ్సు సర్ మోనియరు 213-449
వివరణము 272
వివక్తనామ సంగ్రహము 446
వివేకవిలాసము 114
వివేకసింధువు 135
విశ్వకర్మప్రకాశము 21-22
విశ్వకర్మమతము 21-23
విశ్వగుణాదర్శనము 270-308-364-365
విశ్వనాథకవిరాజు 203-257-418
విశ్వనాథద్వివేది 21
విశ్వనాథదేవుఁడు 21
విశ్వనాథభట్టు 127
విశ్వప్రకాశము 165-438-439-440-442
విశ్వరూపపండితుఁడు 169
విశ్వరూపాచార్యుఁడు 180
విశ్వవిద్యాభరణము 23
విశాఖదత్తుఁడు 409-411
విశాఖిలుఁడు 17
వికాలాజుఁడు 178-179-180-181-182
విశ్వామిత్రుఁడు 7
విశిష్టాద్వైతము 137-145
విశేషణరామాయణము 315
విశ్వేశ్వరపండితుఁడు 338
విశ్వేశ్వరభట్టు 278
విషకన్య 81
విషమబాణలీల 239
విష్ణుగుప్తుఁడు 173-183-191
విష్ణుతిలకతంత్రము 85
విష్ణుదాసుఁడు 327
విష్ణుపాదాదికేశాంతవర్ణనస్తోత్రము 342
విష్ణుపురాణము 21-27-28-35-71-72 77-78-110-153
విష్ణురుద్రభేదము 89
విష్ణుశర్మ 235-299
విష్ణుసంహిత 87-300

వీ.

వీటరుపండితుఁడు 12-29
వీరకామదేవరాజు 305
వీరనారాయణచరితము 352
వీరనారాయణుఁడు 288-331
వీరభద్రుఁడు 195
వీరరాఘవకవి 315-397-424
వీరరాఘవాచార్యులు 326
వీరేశ్వరపండితుఁడు 169
వీరేశ్వరభట్టు 332
వీరేశ్వరశాస్త్రి 260

వు.

వుడ్రాఫ్‌సర్ జాన్ 87

వె

వెంకటసూరి 56
వెల్లాలరాయఁడు 137
వేంకటకృష్ణకవి 359
వేంకటగిరిసంస్థానము 258

వేంకటపతిరాయలు 308-314-361
వేంకటవంశితరాయఁడు 337
వేంకటాచార్యుఁడు 304-311-312-361-326
వేంకటాద్రి 81
వేంకటాధ్వరి 308-343-365-423
వేంకటేశచంపువు 363
వేంకటేశపండితుఁడు 453
వేంకటేశ్వరకవిభానుప్రబంధము 422
వేంకటేశ్వరుఁడు 448
వేంకటేశ్వరపండితుఁడు 175-289-448
వేణీసంహారము 229-234-407-420
వేతాలపంచవింశతి 301-303
వేదములు 10-52 79-272
వేదవ్యాసుఁడు 28-29-35-69-71-103-104 116-132
వేదవేదీమధ్యగేహభట్టు 139
వేదాంగభిక్షువు 140
వేదాంగ జ్యోతిషము 163-179
వేదాంతకల్పతరుమంజరి 134
వేదాంతకల్పద్రుమము 134
వేదాంతదేశికుఁడు 138-290-301-302 340-343-417
వేదాంతపంచదశి 135
వేదాంతపరిభాష 135
వేదాంతమీమాంసాశాస్త్రము 132
వేదాంతముక్తావళి 134
వేదాంతసారము 135
వేదాంతార్యుఁడు 422
వేదాంతాధికరణమాల 134
వేమభూపాలచరితము 287-288
వేమభూపాలవ్యాఖ్య 330
వేమభూపాలుఁడు 281-331-332

వై.

వైక్రాన్తభూద్రికము 384
వైజయంతి 438
వైతరణి 3
వైద్యచింతామణి 6
వైద్యపండితుఁడు- సి. వి. 36
వైద్యనాథుఁడు 134-157-327
వైద్యభానుపండితుఁడు 339
వైదికవాఙ్మయము 1-9
వైన్యదత్తుఁడు 196
వైయాకరణకారిక 157
వైయాకరణభూషణము 157-159
వైయాకరణసిద్ధాంతచంద్రోదయము 159
వైయాసికీసంహిత 56
వైవర్తపురాణము 3
వైశంపాయనుఁడు 36
వైశాలి 111-113
వైశికాధికరణము 197
వైశేషికదర్శనము 104
వైశేషికమతము 106
వైశేషికము 129-145
వైశేషికులు 115
వైష్ణవతోషణి 77
వైష్ణవమతము 70-140

వో.

వోపదేవుఁడు 74-75-76-77-434
వ్యోమవతి 129
వ్యోమశివాచార్యుఁడు 129

శ.

శంకరభట్టు 157
శంకరభాష్యము 134-135-252
శంకరమిశ్రుఁడు 123-129-346
శంకరవర్మ 246-378
శంకరవిజయము 117-134-289-412
శంకరవిజయవిలాసము 290
శంకరాచార్యచరితము 290
శంకరుడు, శంకరాచార్యులు 77-81-104-109 113-114-115-118-121 122-125-128-130-133 266 268-310-316-331 342 345-405
శంకుకుఁడు 246-260
శంఖధరుఁడు 422
శంభుకవి 332
శక్తిసంగమతంత్రము 80-83

శక్తిభద్రుఁడు 405-406
శకుంతల 192
శకునార్ణవము 175
శకులు 31-32
శఠకోపదేశికుఁడు 56
శఠకోపస్వామి 423
శతఘ్ని 6
శతానందుఁడు 233
శబరస్వామి 116-123
శబ్దకల్పద్రుమము 81
శబ్దకౌస్తుభము 158-159
శబ్దచంద్రిక 445-448
శబ్దనిబంధనవ్యాఖ్య 255
శబ్దనిబంధనము 254
శబ్దభేదపరిచ్ఛేదము 439
శబ్దభేదనిర్దేశము 445
శబ్దరత్నము 157
శబ్దరత్నాకరము 445
శబ్దరత్నావళి 435
శబ్దసాగరము 158
శబ్దార్థచింతామణి 306
శబ్దార్థరత్నావళి 446
శబ్దార్ణవము 430-431
శబ్దార్థసందీపిక 435
శబ్దేందు శేఖరము 157-158
శరభాజీ 422
శరభోజీరాజు 304-305-362
శర్వవర్మ 161
శహజహాన్ 293
శహాజీ 288-417-448

శా.

శాంకరమతము 135-137-146
శాండిల్య 18
శాంతిపర్వము 35-66
శాకటాయనమతము 150-160
శాకటాయనము 148-150-151
శాకటాయనుఁడు 30-31-107-111-112 150-151-429
శాకల్య 148-151
శాకల్యసంహిత 166
శాకల్యుఁడు 167
శాక్యసింహుఁడు 153
శాకుంతల (ము) 229-247-375-379-389-420
శాక్తమతము 79-90
శాక్తేయులు 77
శాబరభాష్యము 116-118-119-124
శారదాతనయుఁడు 19-20-260-370-401
శారదాతిలకతంత్రము 87
శారికాకవచతంత్రము 89
శారీరకమీమాంసాభాష్యము 266
శార్ఙ్గదేవుఁడు 16-17-18-217
శార్ఙ్గధరుఁడు 339
శార్ఙ్గధరపద్ధతి 339-394
శార్ఙ్గధరసంహిత 5
శాలిక నాథమిశ్రుఁడు 123
శాలినాథుఁడు 343-344
శాలిభద్రసూరి 234
శాలివాహనకథ 297-303
శాలివాహనుఁడు 297
శాశ్వతనిఘంటు 437
శాశ్వతుఁడు 437
శాస్త్రదీపికాన్యాయరత్నమాల 122
శాస్త్రములు 149
శాహరాజు 288
శాహరాజాష్టపది 288
శ్యామలాదండకము 276
శ్యామాశాస్త్రి 186
శ్యామిలకుఁడు 385

శి.

శింఘణుఁడు 15
శిరోమణిభట్టాచార్యులు 129
శిల్పవేదము 2-20
శిల్పరత్నము 23
శివకోశము 448
శివగురువు 134
శివచంపువు 363
శివదత్తశర్మ : మహామహోపాధ్యాయ 153
శివదత్తుఁడు 448

శివదానసూరి 363
శివదాసుఁడు 301
శివపండితుఁడు 176
శివభట్టు 158
శివపురాణము 141
శివరామానందతీర్థుఁడు 344
శివలీలార్ణవము 315
శివవిలాసచంపువు 363
శివశతకము 342
శివాదిత్యుఁడు 129
శిశుపాలవధ 229-231-234-270-276 279-281
శివసర్వస్వము 451
శివస్వామి 411
శివాజీ 288-446
శిదానందలహరి 342
శివానందుఁడు 318
శిష్టపదార్థదీపిక 329
శిష్టుకృష్ణమూర్తి 311-328

శు

శుకదూత 322
శుకసప్తతి 304
శుకసందేశములు 326
శుక్రనీతిసారము 179-180 187
శుక్రుఁడు 81-178-179-300
శుభశీలగణి 452
శుద్ధకేరళులు 88
శుద్ధోదనుఁడు 114
శ్రుతకీర్తి 173
శూద్రకకథ 385
శూద్రకుఁడు 373-383-384-385
శృంగారకోశము 423-424
శృంగారజీవనము 424
శృంగారతిలకము 234-235-273-338 385-422
శృంగారదీపిక 196
శృంగారదీపికావ్యాఖ్య 287
శృంగారనైషధము 279
శృంగారప్రకాశము 249-370-406
శృంగారభూషణము 422
శృంగారరసాష్టకము 274
శృంగారసప్తశతి 338
శృంగారసర్వస్వము 422
శృంగారసారసారిణి 338
శృంగేరి 134
శృతబోధ 274-452
శేషరామచంద్ర 278
శేషాచలవతి 288
శేషచింతామణి 306
శేషార్థపదసంగ్రహము 445
శ్వేతకేతువు 190-191
శ్వేతాంబరులు 113

శ్రీ.

శ్రీలాలులు 10
శ్రీవదర్శనము 142
శ్రీవపురాణము 72-73-78
శ్రీవపురాణములపట్టిక 78
శ్రీవమతము 7
శ్రీవము 141-145
శ్రౌతసూత్రము 336
శ్రౌతులు 336

శ్రీ.

శ్రీకంఠచరితకావ్యము 440
శ్రీకంఠచరితము 255-318
శ్రీకృష్ణచరితము 67
శ్రీకృష్ణదేవరాయలు 316
శ్రీగుహ్యసమాజతంత్రము 84
శ్రీచక్రము 94-95
శ్రీచక్రసంభారము 84
శ్రీదరదాసు 268
శ్రీధరపేరుభట్టు 325
శ్రీధరపండితుఁడు 129-206
శ్రీధరవేంకటేశపండితుఁడు 288
శ్రీధరవెంకటేశ్వరులు 448
శ్రీధరసూనుఁడు 209
శ్రీధరసేనుఁడు 209
శ్రీధరాచార్యుఁడు 129-169

శ్రీనాథపండితుఁడు 254-331-452
శ్రీధరార్యపుత్రుఁడు 171
శ్రీధరుఁడు 171-209-211
శ్రీనివాసకవి 288-336
శ్రీనివాసదీక్షితుఁడు 364-366-456
శ్రీప్రజ్ఞాకరమిశ్రుఁడు 312
శ్రీపతిపండితుఁడు 174-175
శ్రీపరంజపే 369
శ్రీప్రశ్నసంహిత 87
శ్రీభాష్యము 109-137
శ్రీమూలవ్యాఖ్య 184
శ్రీరంగము 89-138
శ్రీరాజారావుగంగాధరరామారావుగారు 328
శ్రీరావునీలాద్రిరాయలు 360
శ్రీవత్సాంకుఁడు 310
శ్రీవత్సాచార్యుఁడు 129
శ్రీవర్మలరాజు 276
శ్రీవిజయప్రశస్తి 277
శ్రీశైలం అన్నయార్యుఁడు 364
శ్రీసకలకీర్తి 292
శ్రీసూక్తము 90
శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు 175-303-393-431
శ్రీహర్షుఁడు 135-137-239-277-306-313
332-368-388-390-392-420
424-445

స.

సంకర్షకాండ 124
సంకర్షకాండవ్యాఖ్య 125
సంకర్షణపండితుఁడు 363
సంకల్పసూర్యోదయము 417
సంఖ్యాకోశము 449
సంగమేశ్వరక్రోడ — 128
సంగమేశ్వరశాస్త్రి 128
సంగీతచూడామణి 17
సంగీతదర్పణము 16
సంగీతచింతామణి 330
సంగీతమకరందము 17
సంగీతమేరువు 14
సంగీతరత్నాకరము 16-19
సంగీతవిషయము 16-19
సంగీతసమయసారము 15-17
సంగీతసుధా 15
సంగీతాకరసూరి 18
సంజీవనము 348
సంజీవిని 254-272
సంస్కృతవాఙ్మయము : చరిత్ర 1-2-99
సంహితలు 69-35
సంహితావివృత్తి 173
సంక్షేపశంకరవిజయము 289
సకలోపనిషత్సారోపదేశసహస్రి 134
సదానందయోగీంద్రుఁడు 135
సదానందసరస్వతి 134
సదానందుఁడు 135-170
సదాశివుఁడు 155
సదాశివముని 453
సదుక్తికర్ణామృతము 264
సనత్కుమారసంహిత 21
సనత్కుమారుఁడు 21
సమరాంగణసూత్రధారము 22
సముద్రబంధుఁడు 254-255
సముద్రమథవము 422
సముద్రీమథనసమవాకారము 421
సమీక్షాచక్రవర్తి 450
సయాము 114
సరయూనది 41
సరఱఁడు 292
సరస్వతీకంఠాభరణము 22-248-342
సరస్వతీవిలాసము 359
సరస్వతీహృదయాలంకారము 17
సర్వజ్ఞనారాయణుఁడు 67
సర్వజ్ఞాత్మమహాముని 135
సర్వచంద్రుఁడు 352
సర్వచరితము 394
సర్వదర్శనసంగ్రహము 109
సర్వసిద్ధాన్తరహస్యము 119
సర్వసిద్ధాన్తసంగ్రహము 116-128
సర్వానందుఁడు 370-429-430-433-434
436-439-440-441-445
సర్వార్థచింతామణి 175
సర్వేశ్వరశాస్త్రి 195
సర్వోపకారిణీటీక 104

సహదేవ 4
సహదేవపండితుఁడు 230
సహస్రసాక్షుఁడు 202
సహ్యాద్రి 167
సత్ప్రక్రియావ్యాకృతి 158
స్కందపురాణము 77-78
స్పందసూత్రము 142
స్మరదీపిక 197
స్వచ్ఛందనయము 144
స్వచ్ఛందోద్యోతము 144
స్వప్నదశానన 415
స్వప్నవాసవదత్త 294-373-374-369-370 375-376-377-378-379 386-387-415-420
స్వరనిర్ణయము 17
స్వరమేలకలానిధి 17
స్వరూపనిరూపణము 134

సా.

సాంఖ్యతత్వకౌముది 130-137
సాంఖ్యపరివచనభాష్యము 130
సాంఖ్యప్రవచనయోగదర్శనము 108
సాంఖ్యము 129
సాంఖ్యయోగసూత్రములు 82
సాంఖ్యసూత్రములు 105
సాంఖ్యులు 102
సాంగవైయాకరణసిద్ధాంతనిరూపణము 155
సాంప్రయోగికము 190-203
సాంబసదాశివగురువు 335
స్కాందము 69-71
స్కాందపురాణము 78-79-141
స్కాందవచనము 85
సాగరనంది 370
సాతవాహనభూపాలుఁడు 296-297-299
సాత్తనూరు 312
సాత్త్వతసంహిత 87
సాధకేశ్వరసేవితుఁడు 85
సాధనమాల 84
సాధారణ్యాధికరణము 190
సామగానము 9
సామవేదము 2-9-13-14-16-60
సాయణభాష్యము 252
సాయణమాధవుఁడు 159
సాయణుఁడు 157-290-340-444
సారంగరంగద 345
సారకౌముది 159
సారమంజరి 306
సారసుందరీవ్యాఖ్య 435
సారస్వతవ్యాకరణము 161
సారార్థదర్శని 77
సారోద్ధారము 446
సార్వభౌమముకారి 446
సాలువతిమ్మయ 315
సాలువాభ్యుదయము 285
సాహసాంకరాజు 438
సాహిత్యకౌముది 208
సాహిత్యచూడామణి 253
సాహిత్యదర్పణము 203-257-370-418
సాహిత్యనిధి 229
సాహిత్యపరిశోధనము 230
సాహిత్యమంజూషిక 358
సాహిత్యరత్నాకరము 244-265-266
స్థాపత్యవేదము 20
స్వాతి 13-17
స్వాద్వాదమంజరి 111

న.

సింగభూపాలుఁడు 258
సింఘణభూపాలుఁడు 17
సిందూరప్రకరము 342
సింహగుప్తుఁడు 4
సింహభూపాలుఁడు 17
సింహళద్వీపము 398
సింహళీయుఁడు 197
సింహలపాటలీయుఁడు 196
సిద్ధనంది 148
సిద్ధసిద్ధాంతపద్ధతి 132
సిద్ధాన్తకౌముది 149-152-158-159-161 169-327-448
సిద్ధాంతదీపిక 159
సిద్ధాంతభట్టాచార్యుఁడు 176
సిద్ధాంతముక్తావళి 135
సిద్ధాంతరత్నప్రకాశము 155

సిద్ధాంతలక్షణి 126
సిద్ధాంతశిరోమణి 167-168-169-170
సిద్ధాంతశేఖరము 170
సీతాపరిణయము 317

సు.

సుకేశి 13
సుధన్వుడు 7-121
సుధాకరభాష్యము 163-177
సుధీచంద్రిక 360-361
సుప్రభదేవుఁడు 276
సుబోధిని 77-116-134-158
సుభగానందము 422
సుభద్రాధనంజయము 405
సుభాషితకౌస్తుభము 312
సుభాషితత్రిశతి 154-213-205-206-207
సుభాషితముక్తావళి 414
సుభాషితరత్నావళి 268-335
సుభాషితావళి 307-343-383
సుభూతిచంద్రుఁడు 434
సుమంగలస్తోత్రము 345
సుమతిచంద్రకవి 288
సుమనోత్తరము 158-260
సుమిత్రా 114
సురేశ్వరాచార్యుఁడు 135-179
సులేమను 301
సులైమచ్చరితము 290
సువర్ణనాభుఁడు 190-202-203-242
సుప్రతుఁడు 280
సుశీలకుమారడే — 237
సుశ్రుతమతము 2
సుశ్రుతసంహిత 3-5
సుశ్రుతుఁడు 3-4-6
సుసలభూపాలుఁడు 280

సూ.

సూక్తిముక్తావళి 304-339-342-425
సూక్తివారిధి 340
సూక్తిసారము 155
సూచీనిబంధకర్త 137
సూతసంహిత 81
సూత్రపేటిక 114
సూత్రవివృత్తి 129
సూత్రార్థచంద్రిక 132
సూర్యదాసు 168
సూర్యదేవపండితుఁడు 166
సూర్యదేవయజ్వ 166
సూర్యదేవుఁడు 166
సూర్యనారాయణకవి 317
సూర్యనారాయణదీక్షితులు 306
సూర్యవంశము 49
సూర్యశతకము 3 2
సూర్యసిద్ధాంతవ్యాఖ్య 169
సూర్యసిద్ధాంతము 164-170
సూరివాదిచంద్రుఁడు 324
స్థూలతాత్పర్యార్థము 306

నే.

నెండర్ 66
నేతుబంధము 223-274
నేతువు 129
నేశ్వరసాంఖ్యప్రవచనము 105

నై.

నైబేరియా 114

సో.

సోఢలదేవుఁడు 17
సోడ్ఢలుఁడు 355-356
సోమదత్త 154
సోమదేవభట్టు 295-296-394
సోమదేవసూరి 189-190
సోమదేవుఁడు 412
సోమనాథపురము 285
సోమనార్యమతము 15
సోమశంభువు 138
సోమసిద్ధాంతము 175
సోమిలుఁడు 387
సోమానందనాథుఁడు 142-154
సోమేశ 17

సోవనీపండితుఁడు 237
స్ఫోటవాదము 159
స్తోత్రరత్నాకరము 310

సౌ.

సౌందరనందము 276
సౌందర్యలహరి 342
సౌమదత్తి 197
సౌరమతము సౌరసంహిత 79
సౌరసారచంద్రికిరణావళి 165
సౌరసిద్ధాంతము 165

ష.

షట్చక్రనిరూపణతంత్రము 809
షడధ్యాయి 104
షణ్ముఖుఁడు 291
షవాయణము 174
షహజహాను 259

హ.

హంసదూత 325
హంసభూపాలుఁడు 17
హంససందేశము 325
హగ్గుఁడు 440
హఠప్రదీపిక 132
హనుమంతుఁడు 419
హమ్మీరనరపతి 412
హరచరితచింతామణి 253-295
హరచింతామణి 289
హరదత్తుఁడు 158-449
హరవిజయము 307
హరవిలాసము 318
హరసింహదేవుఁడు 314
హర్షచరితము 295-297-298-355-356-394
హర్షనైషధము 313
హర్షవర్ధనుఁడు 389-393-395-429
హరికృతవాక్యపదీయము 144
హరిచంద్ర 123-355
హరిచంద్రకవి 293
హరిప్రబోధము 229
హరిదీక్షితుఁడు 158-159-169
హరిరామపండితుఁడు 160
హరిరాముఁడు 156
హరివంశము 61 67-70-77
హరివంశసారచరితవ్యాఖ్య 311
హరిహరగణకుఁడు 169
హరిహరరాజు 444
హలాయుధుఁడు 430-437-438-450-451
హస్తగిరినాథుఁడు 425
హస్తినపురము 29
హృదయదర్పణము 246
హజీకాల్పా 176
హారావళి 429-436-437
హారీతసంహిత 3-6
హారీతుఁడు 3-4
హాలుపండితుఁడు 393
హాస్యచూడామణి 422
హాస్యచూడామణిపరిహసనము 421

హి.

హిందూదేశము 51-134-280
హితోపదేశము 270-301-320
హిమాలయము 112
హిరణ్యకేశి 335

హే.

హేమచంద్రిసూరి 111
హేమచంద్రుఁడు 191-239-241-244-245
249-250-258-369-389-429-430-439
440-441-446-447-448
హేమచంద్రీయము 441
హేమాద్రి 76
హేరంబ 4
హేలరాజు 155-206-280
హేలరాజీయము 155-206

హై.

హైమకౌముది 327

హో

హోరాశాస్త్రము 171-174

క్ష.

క్షత్రపరుద్రసింహుఁడు 373
క్షాంతిశీలుఁడు 303
క్షీరస్వామి 15-429 *to* 433-437-438-439-440
క్షేమేంద్రకవి 404
క్షేమేంద్రుఁడు 197-239-250-268-279-280
296-297-382-388-399-426

BC1.

AOUA 105B 157

BC

ముఖము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA105B157
పుస్తకం పేరు	సంస్కృత వాఙ్మయచరిత్ర02
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	515
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	9001D